7872

ఆనందాశ్రమ గ్రంథరత్నమాల

భాస్కర రామాయణము

బుక్కపట్టణము రామానుజయ్యగారిచే

[illegible]

1926

వేమూరు వేంకటకృష్ణమ సెట్టి అండ్ సన్సుచే

[illegible]

[illegible]

[illegible] సెట్టి అండ్ కంపెనీవారిచే

[illegible]

286, [illegible]

Copyright Registered.

[illegible] ముద్రితము.

యని తిక్కన వర్ణించిన యతనితాత యగుమంత్రిభాస్కరుఁ డఁట. 'సారకవితాభిరాముఁ' డని తిక్కనవంటిమహాకవి యిచ్చినబిరుదవిశేషణముం బట్టి యామంత్రిభాస్కరుఁడు రామాయణమును రచించియుండె ననియుఁ, గావుననే తాను రామాయణమును రచింపక తిక్కన యుత్తరరామాయణమునే రచించె ననియు, మంత్రిభాస్కరుని రామాయణ మేకారణముననో యొక యారణ్యకాండము తక్కఁ దక్కినవెల్ల నుత్సన్నములు కాఁగా హుళక్కిభాస్కరాదులు వానిని బూరించి రనియుఁ జెప్పఁబడుచున్నది. ఈయభిప్రాయమున కెల్ల మొదటిమూలమారణ్య యుద్ధకాండగద్యములభేద మనఁబడుచున్నది. కాని యాగద్యములభేదమును జక్కఁ బరామర్శింపఁగా నిందులకు సాక్ష్య మియ్యకున్నది. ఆరెండుగద్యములలో భాస్కరుఁడు రచించినగద్య, మతఁ డేభాస్కరుఁ డయినను, 'సకలసుకవిజనవినుతయశస్కర భాస్కర' యనెడి యారణ్యకాండపుగద్య మొకటియే. యుద్ధకాండమున భాస్కరునిరచన మున్నను దానితుదిగద్యమందలికడమను బూరించినయయ్యలార్యునిది. కవులభేదముచే గద్యములు భేదించుట సహజము. ఈ యుద్ధకాండపుగద్యమునుగూడ భాస్కరుఁడే రచించియుండెనేని యారణ్యకాండగద్యమునకును దీనికిని గలభేదముం బట్టి భాస్కరులు భిన్ను లనవచ్చును. ఈరెండుగద్యములను వరుసగా భాస్కరుఁడును నయ్యలార్యుఁడును రచించుటచే వీనిభేదమువలన భాస్కరుఁడు వేఱు అయ్యలార్యుఁడు వే ఱని తెలియుచున్నదే కాని యారణ్యకాండభాస్కరుఁడు వేఱు యుద్ధకాండభాస్కరుఁడు వే ఱని తేటపడుట గలుగదు. కాన యీగద్యభేదముం బట్టి భాస్కరులు భిన్ను లనుట యుపపత్తి లేదు. ఇది యటుండ నారణ్యకాండముగద్యమున 'సకలసుకవిజనవినుత యశస్కర భాస్కర' యని యున్నది. ఇందు భాస్కరశబ్దమున కేయుపపదమును లేదు. ఆకాండమునకు ముందటిబాలకాండముగద్యమునను వెనుకటికిష్కింధాసుందరకాండములగద్యములను 'అష్టభాషాకవిమిత్ర భాస్కరపుత్ర' యని యున్నది. ఇందలిభాస్కరశబ్దమునకు నేయుపపదమును లేదు. యుద్ధకాండముగద్యమున 'భాస్కరసత్కవిమిత్ర' యని యున్న దందును. అట్లేని యిందలిభాస్కరశబ్దమునకు నుపపదము లేదు. అయ్యలార్యుఁడు చెప్పిన 'హుళక్కిభాస్కరమహాకవి' యను పద్యముం బట్టి 'భాస్కరమిత్రుఁ' డగునతనిని హుళక్కిభాస్కరమిత్రునిఁగాను 'భాస్కరపుత్రుఁ' డగుమల్లికార్జునుని హుళక్కిభాస్కరపుత్రునిఁగాను గ్రహించియుండుట చూపట్టుచున్నది. ఇట్లారణ్యకాండము మొదలు నున్ననిరుపపదభాస్కరులెల్ల హుళక్కిభాస్కరుఁడే యని చెప్పఁబడునేని, నడుమ వ్రాసినవలె నిరుపపదముగానే యున్నయారణ్యకాండభాస్కరుఁడును హుళక్కిభాస్కరుఁడగుట సత్యమునకంతగా దూరము గానేరదు. కనుక నీగద్యములం దఱచి చూడఁగా నాయిరువురు భాస్కరులు భిన్ను లనుటకంటె నొక్కరే యనుట మఱింత యుపపన్నముగా నున్నది.

ఇఁకఁ గాండాదిపద్యములకు వత్తము. ఆరణ్యకాండమున,

క. 'శ్రీహితనయవిలసనవా,ణీహితమృదువచన ధారుణీహితగుణసం
దోహ యసహాయవిక్రమ, సాహసనవసాహసాంక సాహిణిమారా! ౧. ఆశ్వా.

క. శ్రీరామాకుచయుగళీ, హారిద్రోల్లసితవక్ష హరిచరణసరో
జారాధ్యుఁడు మారయధర, ణీరమణోత్తముఁడు సాహిణీతిలక మిలన్. ౨.ఆ.

అనియు యుద్ధకాండమున

క. 'శ్రీకరకరుణారుచిరవి, లోకనలీలావికాస లోల విపక్షి
ల్లోక వివేకకలాశి,తూకుశలా మేరుధీర సాహిణిమారా.

యనియు నున్నది. ఈరెండు నేకకృతిపతినే గుఱించుటంబట్టి యీరెండు కాండములకర్తృత్వము నొకభాస్కరునికే చెల్లుచున్నది. భాస్కరుఁ డొకఁడే యనుటకు నింతకంటె బలీయమైనప్రమాణ మేమి కావలయును? మఱి యీయొకభాస్కరుఁడు మంత్రిభాస్కరుఁడా? హుళక్కిభాస్కరుఁడా? యనువిషయమున నయ్యలార్యుని 'అమర హుళక్కిభాస్కర' యనుపద్యము హుళక్కిభాస్కరుఁడే యని సిద్ధాంతము సేయుచున్నది. అయ్యలార్యుఁడు

'అమర హుళక్కిభాస్కరమహాకవి చెప్పఁగ నున్నయుద్ధకాం
డముతెగువాయి'

అని యుద్ధకాండమును హుళక్కిభాస్కరుఁడు చేసినట్లు చెప్పెనుగాని యరణ్యకాండమునుగూడఁ జేసినట్లు చెప్పలేదే యన్నచో నిది సరిగాదు. భాస్కరుఁడు యుద్ధకాండమును రచింపఁగా మిగిలినభాగమును దాను బూరించిన ట్లయ్యలార్యుండు చెప్పినాఁడే కాని భాస్కరుఁడు యుద్ధకాండమునుమాత్రమే రచించెనని చెప్పలేదు. తన పూరణమునకుఁ బాలుపడిన దతనియుద్ధకాండమే కాన పూరించుటకై దానిం జెప్పవలసి చెప్పినాఁడింతే కాని తక్కినకాండములు చెప్పనవసరము లేదు. కనుకఁ దక్కిన వానిని జెప్పనంతమాత్రకు భాస్కరుఁడు వానిని రచింపలేదనుట సిద్ధింపదు. ఇట్లు, గ్రంథస్థనిదర్శనము లగు నాద్యంతపద్యగద్యములంబట్టియు నయ్యలార్యుని పద్యముంబట్టియు నారణ్యకాండయుద్ధకాండములు హుళక్కిభాస్కరుఁడు రచించె ననుటయే యుక్తముగా నున్నది. ఇఁకఁ

2. చరిత్రాద్యాధారము.

కృతిపతి యగుసాహిణిమారుని కాలముంబట్టియు మంత్రిభాస్కరాదులకాలములంబట్టియు నీవిషయము పరామర్శింతము. సాహిణిమారుఁడు, ఓరుగంటి రెండవప్రతాపరుద్రునియాస్థానమం దున్నట్లు సోమదేవరాజీయము దెల్పుచున్నది. అందుఁ బ్రతాపరుద్రునిసభలో 'హుళక్కిభాస్కరుఁడు మొదలుగాఁ గలప్రబంధకవీశ్వరు లిన్నూఱుగురును......అశ్వంబుల కధికారి యైన సాహిణిమారనయు నున్నట్లు చెప్పఁబడియున్నది. ఈప్రతాపరుద్రుఁడు క్రీ. శ. 1295 వ సంవత్సరము మొదలుకొని 1321 వఱకు రాజ్యముచేసెను. ఇతనికాలమందు సాహిణిమారనయు హుళక్కిభా

స్కరుఁడు నుండుటచే వీరిరువురు సమకాలికు లై యున్నారు. మొదట సాహిణిమారుఁడు ప్రతాపరుద్రునికొలువున దండనాథుఁడుగా నుండెను. ఆరాజును మహమ్మదీయులు పట్టుకొని కారాబద్ధునిఁ జేసినపిదప నాతనిక్రిందిసేనాపతులు మొదలగువారు స్వతంత్రులై యతనిరాజ్యమును బంచుకొని రాచఱికముతో నేలి రని తెలియుచున్నది. అతనిసేనాని యగుపోలయవేమారెడ్డి వినుకొండరాజ్యమును స్థాపించెను. సాహిణిమారుఁడును స్వతంత్రుఁడై కొండసీమకు (కొండవీఁడు కాఁబోలు) రాజయ్యె. ఇతఁడు దండనాథుఁడును రాజును నయ్యె ననుటకు

'మారయధర, ణీరమణోత్తముఁడు సాహిణీతిలక మిలన్. ఆరణ్య.

అనుట ప్రమాణము. మఱియు నప్పకవీయమం దుదాహరింపఁబడిన

క. "అప్పు లిడునతఁడు ఘనుఁడా?
యప్పు డొసఁగి మరలఁ జెందునాతఁడు రాజా?
చెప్పఁగవలె సాహిణిమా
రప్పను దానమున ఘనుఁడు రాజు నటంచున్.

అనెడి యీ హుళక్కి భాస్కరుని పద్యమువలన సాహిణిమారుఁడు రా జగుటయు హుళక్కి భాస్కరుఁడు నతనికాలమువాఁడే యగుటయు స్థాపితమగుచున్నవి. ఇట్లు పదునాలుగవ శతాబ్దమందు సాహిణిమారనయు హుళక్కి భాస్కరుఁడు నుండి రనియు నప్పుడే రామాయణము రచింపఁబడె ననియుఁ దెలియుచున్నది.

ఇఁక మంత్రి భాస్కరునికాలమును విచారింతము. దీనిని దిక్కనకాలమును బట్టిగాక మఱొకవిధమున నిర్ణయించుట కవకాశ లేదు. సోమదేవరాజీయమందుఁ దిక్కన కాకతీయగణపతిదేవుని దర్శింపవచ్చి నట్లున్నది. గణపతిదేవుఁడు పదుమూఁడవ శతాబ్దము మధ్యమువఱకు రాజ్య మేలి నట్లున్నది. ఆనాఁటికే తిక్కన సోమయాజి యై భారతాదులను రచించియుండెను గాన యప్పటికిఁ జాలవయస్సు చెల్లినవాఁడై యుండఁగూడదును. కాన యతఁడు పండ్రెండవశతాబ్దమునఁగూడ నుండ వచ్చును. మఱియు మెకంజీదొరగారు సంపాదించి చెన్నపురి రాజకీయపుస్తకనిలయమం దుంచినవ్రాఁతప్రతులలో నొకట

క. 'అంబరరవిశశిశాకా
బ్దంబులు చనఁ గాళయుక్తి భాద్రపదపుమా
సంబున నంబరమణిబిం
బం బనఁదగు తిక్కయజ్వ బ్రహ్మముఁ జేరెన్.

అని యున్నది. ఇది శాలివాహనశకము 1120 సం॥ లు చనఁగా, అనఁగా 1121వ సం॥న తిక్కన మృతినొందినట్లు చెప్పుచున్నది. ఈశకవర్షము 1121 కాళయుక్తియే యగుచున్నది. ఇందులకు హూణశకము 1199 వ సం॥ మగుచున్నది. దేశచరిత్ర 1199 సం॥ మే గణపతిదేవుఁడు రాజ్యమునకు వచ్చె ననుటచే నా

సంవత్సరమే తిక్కన గణపతిదేవునిఁ జూచి పిదపఁ గొన్నిమాసములకు మృతి నొంది యుండవచ్చును. అయినను బ్రహ్మశ్రీ - వీరేశలింగము పంతులవారు తిక్కన కాశ్రయుఁడైన మనుమసిద్ధి పదుమూఁడవశతాబ్దముమధ్యమువాఁడుగాఁ గొన్నిశాసనముల నుదాహరించియున్నారు. దానింబట్టి తిక్కన పదుమూఁడవశతాబ్దమున నుండె నని తోఁచుచున్నది. మఱియు మనుమసిద్ధి తిక్కనను 'ఏనిన్ను మామ యనియెడి, దనికిఁ దగ నిమ్ము భారతీకన్యక' నన్నట్లు మామా యని పిలుచుటచేఁ దిక్కన రాజుకంటెఁ బెద్దవాఁడనియుఁ గాన మనుమసిద్ధి తిక్కనపిదపఁ గూడ బ్రతికియుండవచ్చు ననియుఁ దోఁచెడిని. కనుకఁ దిక్కన మనుమసిద్ధితోఁ బాటిగాను గణపతిదేవునితోఁ బాటిగాను బదుమూఁడవ శతాబ్దముమధ్యమువఱకు నుండ నక్కఱలేదు. ఆశతాబ్దముతొలుత నుండవచ్చును. మఱి మాంకినదొరగారు సంతరించిన ప్రతిలోని 'అంబరమణి' యనుపద్యముంబట్టియు ప్రతులలోనే మఱియొకటఁ బ్రతాపరుద్రుని ప్రేరణమునఁ దిక్కన భారతమును రచించినట్లు తెలుపఁబడి యుండుటంబట్టియు, సిద్ధాంతకుఁ డాల్కుణముగ నతఁడు భారతమున 'ఈదృశంబు లగుపుణ్యప్రబంధంబులు దేవసన్నిధిఁ బ్రశంసించుటయు నొక్కయారాధనవిశేషం బగుటం జేసి' యన్నవాక్యముచొప్పున నొకగ్రామం దొకకదిలో నతఁడు గూర్చుండి భారతమును వ్రాసిన ప్రతులలోన చెప్పంబడి యుండుటంబట్టియు, మొట్టమొదటి ప్రతాపరుద్రుని కాలమువాఁ డని తేలుటచే పండ్రెండవశతాబ్దమందున్నవాఁ డని తెలియుచున్నది. శివ్వలచరిత్రమునుబట్టి పదుమూఁడవశతాబ్దమునందు నున్నవాఁ డని తెలియుచున్నది. ఈరెండుపక్షములకును సామరస్యముగాఁ బండ్రెండవశతాబ్దముతుదను బదుమూఁడవశతాబ్దము తొలుతను నున్నవాఁ డనుట యన్నిపక్షములకుఁ జేరికగా నున్నది. తిక్కన పండ్రెండవశతాబ్దముతుదివాఁ డనుటచే నతనితాతయగు మంత్రిభాస్కరుఁడు పండ్రెండవశతాబ్దమునవాఁ డనియుఁ గొమ్మనను నాలుగవతరముగాఁ బట్టినయెడల మంత్రిభాస్కరుఁడు పండ్రెండవశతాబ్దముతొలుతను బదునొకండవశతాబ్దముతుదను నుండవచ్చు ననియుఁ దేలుచున్నది.

సాహిణిమారునికడకు వత్తము. ఇతఁడు పదునాలుగవశతాబ్దమువాఁడు. ఇతనికిఁ బదునొకండవ పండ్రెండవ శతాబ్దములం దుండిన మంత్రిభాస్కరుఁడు కృతి నెట్లియ్యఁగలఁడు? పదునాలుగవశతాబ్దమువాఁడగు హుళక్కి భాస్కరుఁడే యియ్యఁ గూడును గాక. ఇట్లు కృతిపతి కృతికర్తలచరిత్రాంశములంబట్టి పరిశీలించినను సాహిణి మారన కంకితము సేయఁబడిన యారణ్యకాండమును రచించిన భాస్కరుఁడు హుళక్కి- భాస్కరుఁడే కాని మంత్రిభాస్కరుఁడు కాఁ డని తేలుచున్నది.

చాటువులు-ప్రతీకలు-పుక్కిటిగాథలు.

తిక్కనయు నతనితాతను 'సారకవితాభిరాముఁ' డన్నపద్యమున నతనిని గవి యని

చెప్పెనే కాని రామాయణమును రచించె నని చెప్పలేదు. కాఁబట్టి తాత రామాయణము రచించుటచే మనుమఁడుత్తరరామాయణము రచించియుండునని, తిక్కన యుత్తరరామాయణరచనముఁ బట్టి యతనితాతను రామాయణరచనమునకుఁ బట్టము గట్టరాదు. తిక్కన తనతాత రామాయణమును రచించియుండుటంబట్టి తాను మిగిలినయుత్తరరామాయణము వ్రాసినవాఁడయ్యెనేని, యిప్పుడు నన్నయభట్టు వ్రాయఁగా మిగిలినభారతమును తాను రచించినట్లు చెప్పుకొన్న రీతినే తాత రామాయణము రచించియుండుటచేఁ దానుత్తరరామాయణమును రచించినట్లు తెలిపియుండును. భారతమునందుంబోలె రామాయణమునందు నట్టికారణము చెప్పవలయు ననుట యనావశ్యకము గాదన్నను, నిజమునకుఁ గారణమదియే యైనయెడల, దానిం జెప్పకపోవుటకు కారణ మేమి? మఱియొక కారణమును జెప్పఁడు. అట్లు గాక తనయుత్తరరామాయణరచనకుఁ గారణము

క. ఏ తత్తఱ మనుగునను స్ఫూ
దాత్తస్ఫూర్తి మునిని రామధరణీపతిని
గ్వృత్తము సంభావ్య మగుట
నుత్తరరామాయణ క్రియ క్రిందఁ జేతున్.

అని మఱియొకటిని చెప్పియున్నాఁడు. ఇందుఁ దానుత్తరరామాయణమును వ్రాయుటకు ... సంభావ్యమగుట ... రామాయణము రచింపఁగా మిగిలినది యగుటచే నని చెప్పలేదు. ... కారణ మగునేని దీనిం జెప్పఁ బ్రసక్తి కలిగినప్పుడు చల్లకు వచ్చి ముంత దాఁచినట్లు చెప్పక విడుచునా? చెప్పక విడిచినను మఱియొకటిని జెప్పునా? తిక్కన, మంత్రిభాస్కరుఁడు కవితాపరిపాటియు గుంటూరివిభుత్వమును గలవాఁడగుటం జూచి తనతాత యగుటచే గొప్పగా వర్ణించుకొన్నాఁడు. ఇంతేకాని నిజముగాఁ గవిబ్రహ్మయు లోకైకశిరోమణియు నగునతనికవితకు వన్నె దెచ్చునట్టి పేరుగన్న మహాకవి యై మంత్రిభాస్కరుఁ డయిన యెడల నితని సమకాలికవులు తమకృతులందు దిక్కనను బోలె నేల స్తుతింప రయిరి? మంత్రిభాస్కరుఁడును మహాకవిత్వఖ్యాతిగలవాఁ డనుటకు రావిపాటి తిప్పరాజు చెప్పిన

మ. 'సరిబేసై రిపు డేల భాస్కరులు భాషానాథ, పుత్రా వసుం
ధరయం దొక్కఁడు మంత్రి యయ్యె, వినుకొండన్ రామమాహాత్మ్యభా
స్కరుఁడన్', యౌరా, నయినన్ సహస్రకరశాఖల్ లే, వవే యున్నవే.
తిరమై దానము సేయుచోఁ రిపులహేతిన్ ద్రేయుచోఁ వ్రాయుచోన్.

అనుపద్యము నుదాహరింపఁబడియున్నది. ఇందు, రాయన భాస్కరుని ఖ్యాతి తెలియుచున్నది గాని యది దాతృత్వముచేతను శౌర్యముచేతను వచ్చినఖ్యాతి

యేకాని తిక్కన మెచ్చుకొనునంతటికవిత్వాతిశయమునుబట్టి వచ్చినది కాదు. కాన దీనివలన నీభాస్కరుఁడు మహాకవిగాఁ దోఁపలేదు. ఇతఁ డెట్టివాఁడయినను గానీ. ఈ రాయనభాస్కరుఁడు మంత్రిభాస్కరుఁడు గాఁడు. ఎట్లన, సునందాపరిణయమును రచించిన చింతకుంట కోదండరామకవి

సీ. ఘనతరౌదార్యదీక్షాకల్పితానల్ప,కరనిబద్ధసువర్ణకంకణుండు
ఆసేతుశీతనగాంతరరాట్సభా,మధ్యవిశ్రుతకీర్తిమండలుండు
కొండపల్లివినుకొండదుర్గద్వయీ, దేశప్రజావనధీయుతుండు
సకలావనీపకసంతానయాచిత,వస్తుప్రదానప్రవర్తనుండు
అన్నవేమమహీశదత్తాగ్రహార
మదకలాందోళికాశ్వసన్మణివిశేష
భూషణాద్యష్టభూతివిభూషితుండు
భానుతేజుండు రాయనభాస్కరుండు.

అని రాయనభాస్కరుని వర్ణించియున్నాఁడు. నందవరీకుఁ డగుకోదండ రామకవి యితనిని దనవంశమువాఁడుగాఁ జెప్పుకొనుటచే నితఁడును నందవరీకనియోగిబ్రాహ్మణుఁడు. మంత్రిభాస్కరుఁ డాంధ్రనియోగికబ్రాహ్మణుఁడు. రాయన భాస్కరునింటిపేరు రాయనవారు. మంత్రిభాస్కరు నింటిపేరు కొఠరువు వారు లేక గుంటూరివారు. రాయని భాస్కరు నివాసస్థలము వినుకొండ. మంత్రి భాస్కరునిది గుంటూరు. రాయన భాస్కరుని కుమారుఁడును మనుమఁడును,

సీ. కవులిచ్చి భూపతి గాచిపట్టఁగ నిల్పెఁ, బ్రజలకై రాయన భాస్కరుండు
వరదాతయై మణివలయముల్ కవి కిచ్చె. గండిభాస్కరునూతి కొండమంత్రి
భాస్కరువలెఁ గీర్తిఁబడసెఁ దత్పుత్రుఁడౌ,ఘనరామలింగ భాస్కరుఁ డొకండు'

అను ముప్పదియిద్దఱు మంత్రులపద్యముంబట్టి వరుసగాఁ గొండనయు రామలింగన్నయు నగుదురు. మంత్రిభాస్కరునికొడుకును మనుమఁడును వరుసగాఁ గొమ్మనయుఁ దిక్కనయు నగుదురు. రాయనభాస్కరుఁడు మొదట నుదాహరింపఁబడిన పద్యముంబట్టి యనవేమరాజుకాలమువాఁ డని తెలియుచున్నది. అనవేమారెడ్డి హూణశకము 1340 మొదలుకొని 1366 వఱకు రాజ్యము చేసినట్టు చెప్పఁబడి యున్నది. కనుక రాయన భాస్కరుఁడు పదునాలుగవశతాబ్దమువాఁడు. మంత్రి భాస్కరుఁడు పండ్రెండవ శతాబ్దాదివాఁ డని ముందె నిరూపింపఁబడి యున్నది. కాన రాయన భాస్కరుఁడు మంత్రిభాస్కరుఁడు కానేరఁడు. కనుక మంత్రి భాస్కరుఁడు కవిత్వమున ఖ్యాతి గాంచఁడయ్యె నని తెలియుచున్నది. మఱియుఁ దిక్కకవిశిష్యుఁ డగు మారన, రామాయణకర్త మంత్రి భాస్కరుఁడేని, తనగురు వంతగొప్పగాఁ జెప్పికొన్నయతనితాతగారిని దానును గవిస్తుతిలోఁ జేర్కొనకుండునా? అతఁడు

ఉ. సారకథాసుధారస మజస్రము నాగళపూరితంబుగా
నారఁగఁ గ్రోలుచుం జనులు హర్షరసాంబుధిఁ దేలునట్లుగా
భారతసంహితం మును త్రిపర్వము లెవ్వఁ డొనర్చె నట్టివి
ద్యారమణీయు నంధ్రకవితాగురు నన్నయభట్టుఁ గొల్చెదన్.
చ. ఉభయకవిత్వతత్త్వవిభవోజ్జ్వలు సద్విహితాధ్వరక్రియా
ప్రభు బుధబంధు భూరిగుణబంధురు భారతసంహితాక్రియా
విభుఁ బరతత్త్వకోవిదు నవీనపరాశరసూను సంతత
త్రిభువనకీర్తనీయయశుఁ దిక్కకవీశ్వరుఁ గొల్తు భక్తితోన్.

అని నన్నయ్యతిక్కనలను మాత్రమే స్తుతించియున్నాఁడు. మారనకు సమీపకాలపువాఁ డయినమడికిసింగనయు

'సారమతిం భజింతు ననిశంబును నన్నయతిక్కనార్యులన్'

అని యాయిరువురనే పేర్కొనియున్నాఁడు. ఈతనికిఁ దరువాతివాఁ డగు నెల్లనయు నాయిద్దఱుకవులనే స్తుతించియున్నాఁడు. తిక్కన 'సారకవితాభిరాముఁ' డనుటం బట్టియుఁ, గేతన దశకుమారచరితమునందు

శా. శాపానుగ్రహశక్తియుక్తుఁ డమలాచారుండు సాహిత్యవి
ద్యాపారీణుఁడు ధర్మమార్గపథికుం డర్థార్థిలోకావన
వ్యాపారవ్రతుఁ డంచుఁ జెప్ప సుజనవ్రాతంబు గౌరీపతి
శ్రీపాదప్రవణాంతరంగు విబుధశ్రేయస్కరుం భాస్కరున్.'

అని 'శాపానుగ్రహశక్తియుక్తుఁడు' గను 'సాహిత్యవిద్యాపారీణుఁడు' గను జెప్పి యుండుటంబట్టియు, మంత్రిభాస్కరుఁడు మంచికవి గావచ్చును గాని కవిస్తుతుల కెక్కనంతటి మహాకవిగాఁడని తెలియుచున్నది. మఱియుఁ గేతన యతని నట్లు వర్ణించియు రామాయణమును రచించినట్లు చెప్పమిచే దాని నతఁడు రచింపలేద నియుఁ దేటపడుచున్నది.

* ఇది యిట్లుండఁ దిక్కనశిష్యుఁ డయినమారననుబట్టి తిక్కనకాలము మఱింత నిర్ణీతముగాఁ దెలియుచున్నది. మారన 1295 వ సం॥ మొదలుకొని 1328 సం॥ వఱకుఁ బరిపాలనము చేసిన రెండవప్రతాపరుద్రుని సేనాపతులలో నొక్కం డగు నాగయగన్నమంత్రికిఁ దన విష్ణుపురాణము సంకితము చేసియున్నాఁడు. కనుక మారనగురుం డయినతిక్కన 1290 వ సం॥వఱకు జీవించి యుండవచ్చును. దీనింబట్టి చూడఁగా 'అంబరవీథి'యను పద్యముమొదలయినవి యవిశ్వసనీయములుగాఁ జూపట్టుచున్నవి. తిక్కనయాకాలముంబట్టి మంత్రిభాస్కరుఁడు పండ్రెండవశతాబ్దముతుదివాఁ డని తెలియుచున్నది. దీనింబట్టి చూచినను మంత్రి

* కవులచరిత్రము భాస్కరోదంతము మొదలగువానినుండి యించుకవిషయములు కొన్ని గయికొనంబడినవి. విజ్ఞానచంద్రికవారి 'ఆంధ్రులచరిత్రము' నుండియుఁ గొన్నివిషయములు గ్రహింపబడినవి.

2

భాస్కరుఁడు సాహిణిమారున కంకితముగా రామాయణము రచించె ననుట యసంబద్ధముగా నున్నది.

పదునాలుగవశతాబ్దముమధ్యమువఱకుఁ గవిస్తుతులందు భాస్కరుఁ డను మాటయే కలుగదు. ఆ శతాబ్దముతుదినుండి భాస్కరుఁడు శ్రీనాథుఁడు భీమన రంగనాథుఁడును గవిస్తుతులం గనుపట్టుచున్నారు. ఈభాస్కరుఁడు, పదునాలుగవశతాబ్దపు హుళక్కి భాస్కరుఁడే కావలయును; పండ్రెండవశతాబ్దపు మంత్రి భాస్కరుఁ డైనయెడల నతఁడు నడుమ నున్నశతాబ్దములం దెల్లఁ బేర్కొనంబడక పదునాల్గవశతాబ్దమునంతమునఁ బేర్కొనంబడె ననుట యనుపపన్నముగా నున్నది. మఱియు మధ్యకవులలోనివాఁ డగు అంగర నృసింహకవి తనరాజరాజాభిషేకమందు

ఉ. 'ఇద్ధగుణుం బ్రబంధపరమేశ్వరు నెఱ్ఱనప్రగ్గడన్ మనః
పద్ధతి నిల్పి సూక్తిరుచి భాస్కరుఁ డైనహుళక్కిభాస్కరున్
బుద్ధి ఘటించి సంతతము పూని భజింతు వచఃప్రసాదసం
సిద్ధునిఁ జిమ్మపూడికులశేఖరు నయ్యమరేశసత్కవిన్.'

అని స్పష్టముగా హుళక్కిభాస్కరుఁ డని తెల్పినాఁడు. కనుక ననంతామాత్యుని భోజరాజీయమందు,

'నన్నయభట్టుఁ దిక్కకవినాయకు భాస్కరు రంగనాథు'

ననియు, వెన్నెలకంటి సూరన విష్ణుపురాణమున

'ఎన్నికగాఁ బ్రబంధపరమేశ్వరుఁ దిక్కనసోమయాజినిన్
నన్నయభట్టు భాస్కరుని నాచనసోముని రంగనాథునిన్'

అనియు, ప్రౌఢకవి మల్లన రుక్మాంగదచరిత్రయందు

'నన్నయభట్టుఁ దిక్కకవి నాచనసోముని భీమనార్యుఁ బే
రెన్నికఁ జిమ్మపూడియమరేశ్వరు భాస్కరు శంభుదాసునిన్'

అనియు నిట్లే యిటీవలికృతులయందునుం గలభాస్కరుఁడు హుళక్కిభాస్కరుఁడే కాని మంత్రిభాస్కరుఁడు గానేరఁడు

పదేనవశతాబ్దమునుండి భాస్కరుఁడు భీముఁడు రంగనాథుఁడు శ్రీనాథుఁడు మొదలగుకవులు కవిస్తుతులం గానిపించుటంబట్టి వీర లొండొరులకాలములందో యొండొరుల యంత్యకాలములందో, యొండొరులకుఁ బిదప దాపటికాలములందో యున్నవారు గావచ్చును. కాన భాస్కరునితోఁ బాటిగాఁ దఱచుగాఁ గవిస్తుతులందుఁ గానిపించుభీమన యతనికాలపువాఁడో యతనికి సమీపకాలమువాఁడో కావలయును. ఇందులకు నిదర్శనముగా భీమకవి సాహిణిమారననుగూర్చి

'చక్కఁదనంబుదీవి యగుసాహిణిమారుఁడు మారుకైవడిం
జొక్కపడం గలండు చలమున్ బలముం గలయాచళుక్యపుం

చోళనృపాలుఁ దుర్గుఁ డయి చూడ్కుల మంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరునిమీఁదికి వచ్చిన రిత్తవోవునే.

యని చెప్పినట్లు వదంతి కలదు. దీనింబట్టి యతఁడు సాహిణిమారునికాలమునం దుండవలయు నని తెలియుచున్నది. దీనిచేత నితనితోఁ బాటిగా స్తుతులం గానిపించుభాస్కరుఁడు, సాహిణిమారునికాలమువాఁ డగుహుళక్కిభాస్కరుఁడె కావలయును. మఱియు భీమకవి రాయకళింగగంగునుగూర్చి,

'వేములవాడభీమకవి వేగమ చూచి కళింగగంగు తా
సామము మాని కోపమున సందడి దీఱిన రమ్ముపొమ్మనన్
మోమును జూడ దోష మిఁక ముప్పదిరెండుదినంబులోపలన్
జామున కర్ధమం దతనిసంపద శత్రులఁ జేరుఁగావుతన్'

అని శాప మిచ్చినట్లును నాచొప్పుననే కళింగగంగు పరులచే రాజ్యము పోఁగొట్టుకొని దీనుఁడై యుండఁగా మరల భీమకవి యతనిని జూచి

'వేయిగజంబు లుండఁ బదివేలతురంగము లుండ నాజిలో
రాయల గెల్చి సజ్జనగరంబునఁ బట్టము కట్టుకో వడిన్
రాయకళింగగంగుఁ గవిరాజు భయంకరమూర్తి చూడఁ దాఁ
బోయిన మీనమాసమునఁ బున్నమ పోయిన షష్ఠినాఁటికిన్'

అని యాశీర్వదించినట్లు చాటువులు కనుపట్టుచున్నవి. ఇందు 'రాయల గెల్చి' యనుటచే నారాయలే కళింగగంగును జయించియుండె నని తెలియుచున్నది. ఈరాయలు, శ్రీనాథుఁడు 'చంద్రశేఖరక్రియాశక్తిరాయలయొద్దఁ బాదుకొల్పితి సార్వభౌమబిరుద' మని చెప్పిన రాయలే కావలయును. శ్రీనాథునకుఁ గవిసార్వభౌమబిరుద మిచ్చినయాంధ్రరాయలే యితఁ డగును. ఎట్లన భీమకవి,

'ఘనుఁడన్ వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నాపేరు వినంగఁ జెప్పితిఁ దెలుంగాధీశ కస్తూరికా
ఘనసారాదిసుంగధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.'

అని తెలుంగాధీశుని – అనఁగా ఆంధ్రరాయలను–గస్తూరికాదులం దెమ్మని యన్నాఁడు. శ్రీనాథుఁడు నీతెలుంగురాయలనే

అక్షయ్యంబుగ సాంపరాయని తెలుంగాధీశ కస్తూరికా
భిక్షాదానము సేయరా సుకవిరాడ్బృందారకశ్రేణికిన్
దాక్షారామపురీవిహార వరగంధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయకుంభికుంభములపై వాసించుఁ దద్వాసనల్.'

అని కస్తూరికాదానము సేయు మన్నాఁడు. మఱియు నీకవియే 'రంభఁగూడెఁ దెనుంగురాయరాహుత్తుండు కస్తురి కేరాజుఁ బ్రస్తుతింతు' నని కస్తూరి

విషయమై తెనుంగురాయ లని యున్నాఁడు. ఈ తెనుంగురాయలనే భీమన 'రాయల గెల్చి' యనియు శ్రీనాథుఁడు 'రాయలయొద్దఁ బాదుకొల్పితి'ననియుఁ గేవల రాయశబ్దముచేఁ బేర్కొనియున్నారు. దీనింబట్టి తెలుంగురాయలకాలమున భీమకవియును శ్రీనాథుఁడు నున్నవారని తెలియుటచేత వీరిద్దఱించుమించుగా నేకకాలము వారని తెలుచున్నది. శ్రీనాథుఁడు తిక్కనాదులను బూర్వకవులుగా స్తుతించియుండుటచే నతఁడు వారలకాలమువాఁడు గాఁడనుట నిర్వివాదముగదా. కాన శ్రీనాథునికాలమువాఁడగు భీమకవియుఁ దిక్కన కిటీవలివాఁడగును. కనుక నతఁడు చాటువుచెప్పిన సాహిణిమారనయుఁ దిక్కన కిటీవలివాఁడే యగును. తిక్కన కిటీవలిసాహిణిమారునకుఁ దిక్కనకు మును పుండినమంత్రిభాస్కరుఁ డంకితముగా రామాయణము చెప్పె ననుట యసంగతముగా నున్నది.

ఇంతవఱకును మంత్రిభాస్కరునిఁ దిక్కనకు మునుపటివానినిగా నెంచి యతనికిం గూర్చిన రామాయణకర్తృత్వమునుగూర్చి విచారముచేయుచుంటిమి. ఇప్పుడామంత్రిభాస్కరుఁడు, తిక్కన కిటీవల, మునుమూరుసంస్థానపుబుద్ధరాజుకడ మంత్రియై రంగనాథునకుఁ బ్రతిపక్షిగా నునికిని జెప్పియుండుట విచారింతము. ఈకథయందుఁ గృతిపతి యగు సాహిణిమారయ కొండసీమరాజు గాఁడు; గుఱ్ఱపువాఁడయ్యెను. ఎట్లన ద్విపదరామాయణమును జేసినరంగనాథుఁడు గోన బుద్ధరాజునకు బంధుఁడు. భాస్కరుఁ డతనియాస్థానపండితుఁడు. రంగనాథుఁడు రాజాజ్ఞనుబొంది ద్విపదరామాయణమును రచింపఁబూని రచించుచుండెను. అతఁడు చాలవఱకు రామాయణమును రచించియుండఁగా, భాస్కరుఁ డసూయవలనఁ దా నతనికంటె ముందుగా గద్యపద్యాత్మకముగా రామాయణము రచించి రాజుమెచ్చు వడయవలయు నని మల్లికార్జునాదు లగుముగ్వురసాహాయ్యముచేఁ ద్వరితముగా ముగించి యాస్థానమునకుఁ గొనిపోయెను. అప్పటికి రంగనాథుఁడు దనరామాయణమును ముగించి యాస్థానమునకుఁ దెచ్చియుండెను. రా జాయిరువురవృత్తాంతము నెఱింగి రంగనాథునితట్టు కుడిచేతిని భాస్కరునితట్టడమచేతిని జాఁచెను. భాస్కరుఁ 'డది యేమి'యని యడుగఁగా, రాజు 'నేను రంగనాథునకు మునుపే కుడిచేతి నమ్మితి'ననెనఁట. అంతట భాస్కరుఁడు కోపించుకొని 'నీవంటిపక్షపాతి కిచ్చుటకంటె నీగుఱ్ఱపువాని కిచ్చుట మే' లని పలికి కొలువు విడిచి వచ్చుచుండఁగా నారాజుగుఱ్ఱపుదళవాయి యది విని సభాద్వారమున భాస్కరునితో 'కవిసార్వభౌమా! ఆడినమాట తప్పవల' దని యడ్డపడి మ్రొక్కఁగా భాస్కరుఁడు గ్రంథాది నున్నరాజవంశవర్ణనాదుల నెల్ల నొత్తివైచి 'సాహిణిమారా' యని ముగియునట్లొకపద్యము మొదటఁ జేర్చి దీనిని వాని కంకితముఁ జేసెనఁట. కొందఱీబుద్ధరాజునకు మంత్రిభాస్కరుఁడు మంత్రిగా నుండె ననియు నతఁడు రంగనాథునిచే ద్విపదరామాయణమును వ్రాయించుటను జూచి యీసుచేతఁ దాను రాజుతోఁ బద్యకావ్యమును వ్రాయించి తెచ్చి

యిచ్చినట్లు చెప్పి హుళక్కి భాస్కరాదులచేత దానిని జేయించినట్లును, రాజు రంగనాథునే సత్కరించినట్లును దానిపయిని దక్కినవిషయములు జరిగినట్లును జెప్పుచున్నారు. మఱికొందఱీకథయందు మంత్రిభాస్కరునిప్రసక్తియే లేక యంతయు హుళక్కిభాస్కరపరముగాఁ జెప్పుచున్నారు. మఱికొందఱు మంత్రిభాస్కరుఁడు బుద్ధరాజుకుమారుఁ డయినసాహిణిమారునికాలమందు మంత్రిగాను నాస్థానకవిగాను నుండె ననియు నితఁడే మొదట రామాయణము నంతయు నారాజున కంకితముగా రచించె ననియు, నీగ్రంథ మేకారణముననో యత్యల్పకాలమున శిథిలము కాఁగా నపుడు కృతిపతి యగుసాహిణిమారునికుమారుఁడు కుమారరుద్రదేవుఁడు తనతండ్రికాలమునుండి యాశ్రితుఁడై యున్నహుళక్కిభాస్కరునిగ్రంథము నుద్ధరింపు మనఁగా నతఁ డాసంపుటమును శోధించి యం దారణ్యకాండము తప్పఁ దక్కిన దంతయు శిథిల మగుటం జూచి యక్కాండమునం దందంద చెడినభాగములను సరిపఱచి వార్ధకమును బట్టి తక్కినకాండములను దానే రచింపఁ బూనఁజాలక మల్లికార్జునాదులసాహాయ్యమున దానిని బూరించె ననియు, నం దెవ్వరు నయోధ్యాకాండమును బూరించుటకుఁ బూనకుండుటను జూచి రాజయిన కుమారరుద్రదేవుఁడు తానే దానిని సంగ్రహముగా రచించె ననియుఁ జెప్పెదరు. పూర్వము రూపింపఁబడినసాహిణిమారాదులయు మంత్రిభాస్కరాదులయు కాలములను బట్టి చూడఁగా నివి యన్నియుఁ గొన్ని కల్పితములును గొన్ని నిరాధారములు నగుట తెలియుచున్నది.

ఆరణ్యకాండము తక్కినకాండములవలెఁ గాక యాశ్వాసములుగా విభక్తమగుటంబట్టి యిది తక్కినకాండములకవులచేతం గాక వేఱుకవిచే రచిత మగు నందురు. మఱియు నారణ్యకాండాంత్యపద్యములును తిక్కనయుత్తరరామాయణమునందలియాశ్వాసాంతపద్యములును నొక్కరూపై యుండుటచే నారణ్యకాండకర్తకును దిక్కనకును గొంతసంబంధము సూచిత మగుచున్న దందురు. ఇట్లాశ్వాసవిభజనమును బట్టి యుద్ధకాండభాస్కరుఁడు గాక మఱియొక భాస్కరుఁడనియు నాశ్వాసాంతపద్యములనుబట్టి యాభాస్కరుఁడు తిక్కనతాత యగు మంత్రిభాస్కరుఁడే యగు ననియుఁ జెప్పఁబడుచున్నది. హుళక్కిభాస్కరుఁడు యుద్ధకాండముకడవఱకును రచింపక నడుమనే విడుచుటచే దాని నాశ్వాసములుగా విభజించుట కయితిలేదు. అయిన నతఁడు రచించినంతవఱకు ౧౧౩౩ పద్యము లుండుటచే నాశ్వాసవిభాగము చేయఁగూడు దనవచ్చును. మఱి యాశ్వాసాంతపద్యములగమనికం బట్టి యారణ్యకాండభాస్కరుని తిక్కనకుఁ దాతఁగాఁ జేయుటయు యుక్తమైనం గావచ్చును. కాని యీవిషయములను, మంత్రిభాస్కరుఁడు రామాయణము రచించె ననుటకుఁ గవిప్రస్తావాద్యుపపత్తి లేమిం జేసియు, నతఁడు సాహిణిమారునికాలమువాఁడు గామిం జేసియు, నంగీకరింప వలను గాకున్నది. వీనినెల్లఁ జూడఁగా నాశ్వా

సాంతపద్యములను మంత్రిభాస్కరుని ననుకరించి తిక్కన వ్రాసె ననుటకంటెఁ దిక్కన ననుసరించి హుళక్కిభాస్కరుఁడు రచించె ననుట మఱింతయుపపన్నముగా నున్నది.

ఇంతవఱకును నీరామాయణమందు మంత్రిభాస్కరునిరచనము లే దని నిరూపిత మయ్యె. ఇఁక హుళక్కిభాస్కరుఁడే దీనిని రచించినవాఁడేని యన్నికాండములను దానే రచింపక యొక రెండుకాండములే రచించుటకును దక్కినవి మల్లికార్జునాదులు రచించుటకును నిట్లు నలుగురుకవులచే రచితమై యుండఁగా నిది భాస్కరునిపేరనే వెలయుటకును గారణములు విమర్శింపవలసియున్నది. అందు భాస్కరుఁడు వృద్ధుఁ డగుటచేఁ దానే యన్నికాండములను రచింపఁజాలక తక్కినపుత్రమిత్రాదులం గొని రచించె ననియుఁ బ్రధానుం డతఁడే యగుటంజేసి యతనిపేర నీగ్రంథము వెలసె ననియుఁ గొందఱును, నతఁడు సపుత్రమిత్రచ్ఛాత్రముగాఁ దాను రచింపఁగోరి యట్లు రచించినాఁ డనియు, రంగనాథరామాయణమునకును దీనికిని నెఱ్ఱనరామాయణమునకును దీనికిని భేదము దెలుపుటకై దీని కవులలో ముఖ్యుండగుభాస్కరునిపేర నిది పిలువంబడె ననియుఁ గొందఱును, జెప్పెదరు. మల్లికార్జునుఁడు 'భాస్కరసత్కవిపుత్ర' యన్నట్లు భాస్కరునిపుత్రుం డై యతనియాదేశముచొప్పున బాలకాండాదుల రచించినవాఁడేని, తండ్రివలెనే కృతిపతి యగుమారనను బాలకాండముతొలుత నేల సంబోధింపఁడయ్యె? మఱి బాలకాండముతుదను శివునే సంబోధించి యున్నాఁడు గాని మారనను గాదు. బాలకాండమునఁ దొలుతఁ గాని తుదను గాని బొత్తిగా సాహిణిమారునిప్రస్తావమే లేదు. మఱి యతఁడు రచించినకిష్కింధాకాండమందో తొలుత

క. 'శ్రీరమణీ ప్రియరమణీ, శ్రీరమ్యోరుకుచకుంభ సేవాలోల
స్ఫారదృగాశ్రయనేత్రాం,భోరుహ పూజాప్రహృష్ట పురుషవిశిష్టా'

యని యున్నది. ఇది విష్ణువునకుఁగాని వలయునేని విష్ణుభక్తుఁ డగునొకపురుషవరునికిఁగాని సంబోధనము గావచ్చును. కాన యిందుఁ గంఠోక్తముగా సాహిణిమారునికి సంబోధనము లేదు. ఈకాండముతుదినో శివసంబోధన మున్నది. తొలుతటిసంబోధనము విష్ణుపరముగాను తుదిసంబోధనము శివపరముగాను నుండుట మిక్కిలియుఁ జింత్యము. మఱియు నిందుఁ దుదిని

'లాటీచందనచర్చ చోళమహిళాలావణ్యసామగ్రి...
పాటింపందగు నీదుకీర్తి రథినీపాలాగ్రణీ సాహిణీ'

అని సాహిణిమారునిసంబోధనముగూడఁ వ్రాఁతప్రతులందుఁ జెక్కట లేదు; అచ్చుప్రతులందు శివసంబోధనముతోడ నీమారనసంబోధన సైత మున్నది. ఈరెండుసంబోధనములను దుది నుంచుట క్రమ మెట్లు? ఇతఁడు రచించిన సుందరకాండముతొలుతనో, బాలకాండకిష్కింధాకాండముల తొలుతను లేని

సాహిణిమారునిసంబోధన మున్నది. ఇందులకుఁ దుదనో కేవలశివసంబోధనమే
కానిపించుచున్నది. వీని నెల్లంబట్టి చూడఁగా నితఁడు రచించినమూఁడుకాండ
ములతుదలందును దప్పక శివసంబోధనము లుండుటచే నివి యితఁడు రచిం
చినవియే యగు ననియు, వానితొలుత నొక్కట బొత్తిగా లేకయు నొక్కట
సందిగ్ధముగాను మఱొక్కట మాత్రము గలిగియు నున్న మారనసంబోధనము
నిటీవల నెవరో తక్కినకాండములం జూచి కల్పించి చేర్చి రనియుఁ దోఁచుచున్న
ది. కావుననే కిష్కింధాకాండముతుదమాత్ర మున్న 'లాటీచందన' యనుమారన
సంబోధనమును గల్పితమే కావలయును. అట్లు కానిచో నట్టిది తక్కినకాండముల
తుదలందును శివసంబోధనముతోఁగూడ నేల చెప్పఁబడకున్నది? ఆపద్యమును వ్రాఁత
ప్రతులం జెక్కింట చూపట్టకుండుటయు నది కవిరచితము గాదనుట కొకనిదర్శనము
గా నున్నది. మఱియు సుందరకాండముతొలుత నున్న మారనసంబోధనము శివ
భక్తుఁ డగుమల్లికార్జునుఁడే రచించినదేని యతఁడు సాహిణిమారుని శివభక్తునిఁగా
సంబోధించియుండునుగాని విష్ణుభక్తునిఁగా సంబోధింపఁడు. అందు విష్ణుభక్తుఁడుగా
నే యతఁడు సంబోధింపఁబడుటయు 'హరిచరణసరోజారాధ్యుఁ' డని యారణ్య
కాండమం దుండుటను జూచి యట్లితరులచేఁ గావింపఁబడె నని యూహింప నగు
చున్నది. మల్లికార్జునుఁడే యారణ్యకాండమందలియాసంబోధనమును జూచి యట్లే
సుందరకాండమందును సంబోధనమును నిబంధించి యుండవచ్చు నన్నచోఁ దన
తక్కినకాండములతొలుత సాహిణిమారనసంబోధనమును మానుటకే తెగించిన
యతఁడు సుందరకాండమున విష్ణుభక్తునిని శివభక్తునిఁగా మార్చుట మాత్ర
మునకుఁ జాలఁడా? ఇట్లు భాస్కరుని దయినయీరామాయణమునందుఁ జాల
భాగము రచించియుండుటఁబట్టియు, గద్యమున భాస్కరునిపుత్త్రుఁ డని చెప్పికొని
యుండుటఁ బట్టియు, మల్లికార్జునుఁడు భాస్కరునిపుత్త్రుఁడగునం గావచ్చును గాని
సాహిణిమారునిసంబోధనము లేనందున నతఁడు దీనిని సాహిణికాలమున రచించె
ననుట సందిగ్ధముగా నున్నది. అయోధ్యాకాండమును రచించినకుమారరుద్రదేవుఁడు
కాండముతొలుతను దుదను సాహిణిమారునే సంబోధించి యున్నాఁడు.
మఱి యితఁడు 'బుద్ధయకుమార సాహిణిమారా' 'కాచమాంబాకుమారా'
యనుటచే సాహిణిమారుఁడు బుద్ధయకును గాచమాంబకును బుత్త్రుఁ డని
తెలియుచున్నది. గద్యమున 'మారయకుమార కుమారరుద్రదేవ' అను
టచే నితని నా సాహిణిమారునికుమారుఁ డందురు. దీనింబట్టి బుద్ధరాజుకుమా
రుఁడు సాహిణిమారుఁ డతనికుమారుఁడు కుమారరుద్రదేవుఁ డని చెప్పఁబడు
చున్నది. ఈ కుమారరుద్రదేవుఁ డయోధ్యాకాండమును రచించుటకు భాస్కరుని
శిష్యుఁ డగుట కారణ మని కొందఱును, దాని నెవ్వరును రచింపకుండఁగాఁ దానే
రచించె నని కొందఱును, జెప్పెదరు. ఇం దేది నిజమో తెలియరాదు. సాహిణిమా

రునితండ్రి యగుబుద్ధయ రంగనాథరామాయణకర్తగా నున్నగోనబుద్ధరా జందురు. అప్పు డుత్తరరామాయణమును ద్విపదగా రచించిన యితనికొడుకులు విఠ్ఠలరాజును గాచవిభుఁడును సాహిణికిఁ దోఁబుట్టువులు కావలయును. సాహిణి తన తండ్రియుఁ దోఁబుట్టువులును రామాయణమును రచించియుండఁగాఁ దా నేల యా రామాయణమును రచింపింపవలసెనో తెలియరాకున్నది. దీనినిబట్టి చూడఁగా 'మారయకుమార' యనుచోఁ గల కుమారరుద్రుతండ్రి మారయ, సాహిణిమారుఁ డగుట సందిగ్ధముగా నున్నది. యుద్ధకాండముకడమను బూరించినయయ్యలార్యుఁడు తుదను శివునే సంబోధించియున్నాఁడు. ఇతఁడును దాను బూరించిన యుద్ధకాండముతొలుత సాహిణిమారునిసంబోధన ముండియుఁ, దాను దుదను శివునే సంబోధించుటంబట్టియు ౧౧౩౮ పద్యముకడ 'ఈఘట్టమువఱకు హుళక్కిభాస్కరకవివిరచితము. ఇది మొదలు వేదగిరి నాయనింగారిప్రేరణమున నయ్యలార్యుఁడు రచించినది' అని వ్రాఁతప్రతులం దెల్ల నుండుటంబట్టియు, నతఁడు సాహిణిమారన కాలమువాఁడు గాఁ డని తెలియుచున్నది. మఱియు నితనిగద్యమున 'శ్రీశాకల్య మల్లకవి రవిరాహు నృసింహావరజాప్పలార్య వరసుత' యని యున్నది; కాని భాస్కరమిత్త్రుఁడని కానిపింపదు, మఱి వేదగిరినాయనిప్రేరణముననే యితఁ డీగ్రంథమును రచించెనుగాని భాస్కరకవితోడిమైత్త్రింబట్టి కాదు; కాన యితఁడు భాస్కరమిత్త్రుండనుటకు నుపపత్తి లేదు. ఇవియన్నియు భావిపరిశోధనమునంగాని యిప్పుడు తెల్లము గాకున్నది. కాన యిదమిత్థ మ్మని నిర్ణయింప నింతకు నయితి లేదు.

ఆరణ్యకాండమున 'శ్రీరామాకుచయుగళీ హారిస్రోల్లసిత వక్షు హరిచరణ' యని యున్నది. ఇందు, వక్షశ్శబ్ద మకారాదివలె సమాసమున నుంపఁబడియున్నది. మఱియు 'హరివాకవేధాదులకు' (౨. ఆశ్వా. 33. ప.) ననియు వేధశ్శబ్దము నకారాదివలెనే సమాసమునఁ జూపట్టుచున్నది. ఏతద్దోషసామ్యమునుబట్టి కృతిపతిసంబోధనకర్తయే కాండమునకుఁగూడ కర్త యగు నని నిర్ణయింపఁ దగియున్నది. ఇవియన్నియు నట్లుండ, నారణ్యకాండమున వ్రాఁతప్రతులఁ జూపట్టుపాఠము మిక్కిలియు సంగ్రహముగా నుండ నచ్చుప్రతులందలిపాఠ మ దేమి కారణమో యంతకంటెఁ జాల నధికముగాను బెక్కుచోట్ల మిక్కిలియు భిన్నముగాను జూపట్టుచున్నది. కొన్నిచోట్ల వ్రాఁతప్రతులయొక్క పద్యమునకు నచ్చుప్రతులం బెక్కుపద్యములు చూపట్టుచున్నవి. అచ్చుప్రతులం గానిపించునధికపద్యములుగాని భిన్నపద్యములుగాని మాకు దొరకినన్ని వ్రాఁతప్రతులందును బ్రాచ్యలిఖితభండారమందలి ప్రతులందున్ను గానిపింపవు. ఈగ్రంథమును దొలుత ముద్రణము గావించినకరాలపాటి రంగయ్యగారు మంచికవి యగుటచే సంగృహీతములుగాను గ్రంథపాతములుగాను నున్నయెడల సొంతకవనముచేఁ బెంచియుఁ బూరించియు నుందురేమో యని సందేహము గలుగుచున్నది. మంత్రిభాస్కరునిదా హుళక్కిభాస్కరునిదా

యని వివాదగ్రస్తమై యున్నయీయారణ్యకాండపుఁగవనము మొదలే చాల భాగము మఱియొకకవిదిగాఁ దోఁచుచున్నది.

ఒక యారణ్యకాండమునసే కాదు; అయోధ్యాకాండముతుదను గూడ ౨౭౩ వ పద్యము మొదలుకొని ౩౨౮ వ పద్యమువఱకు నచ్చుప్రతులం గలపాఠము వ్రాఁతప్రతులం గానరాదు. ఆపాఠమున కెల్ల మాఱుగా వ్రాఁతప్రతులందు,

సీ. అంత నక్కడ రాముఁ డచటికి భరతుండు, క్రమ్మఱ వచ్చి సామ్రాజ్యమునకుఁ
దన్ను రమ్మనుచుఁ బ్రార్థన సేయునో యని, చింతించి యాత్మలోఁ జిత్రకూట
మున నలమునిజనంబుల వీడుకొని మార్గ, తరువీక్షణంబునఁ గరము వేడ్క
దనర సీతాసుమిత్రాపుత్రసహితుఁ డై, దండకావనమహీస్థలికి నరిగె
ననఁగ నీయయోధ్యాకాండ మభిమతముగ, వినిన వ్రాసినఁ జదివిన విస్తరించి
చెప్పినను వారలకు సుఖసిద్ధి యెసఁగు, సంపదాయురారోగ్యముల్ సంభవించు.

నని యొక్కసీసపద్యమే యున్నది. ఇందుఁ గలకవులకవనమంతయు రసవంతమును మధురమునుగానే యున్నది. అందు భాస్కరునికవనము ప్రౌఢము. మల్లికార్జునుని కవనము వీరభయానకరసములం దంగఱకవితకంటె నొకవన్నె యెక్కుడనవచ్చు. కవిత్రయముచే నవ్యయములుగాఁ బ్రయుక్తము లగు 'అట ఇట ఎట' యనునవి యిందు విశేష్యములుగాఁ జూపట్టుచున్నవి. * అయ్యలార్యునికవనమున ఋకారమున కుత్వముతోను దన్మిత్రములతోను యతిమైత్రి గానిపించెడిని.

ఈ భాస్కరుని హళక్కి భాస్కరుఁ డందురు. ఇటీవల హుళిక్కి భాస్కరుఁ డని గ్రంథములం దితని వాడుచున్నను బ్రాఁతవ్రాఁతప్రతులందు హళక్కి యనియే యున్నది. ఈ యుపపదము వచ్చినవిధ మెట్లన, భాస్కరునింటిపేరు మొదట 'మంగళపల్లి' యఁట. ఇది యిట్లుండ నొకనాఁ డితని కాశ్రయభూతుఁ డయినరాజు రత్నఖచిత మగుబంగారుపళ్లెరమున నమూల్యాభరణాదికలితం బగుకర్పూరతాంబూలము నిడి యెక్కుడురసవంతముగాఁ గవిత్వము చెప్పుకవికి నమూల్యమయిన యావిడియము నిచ్చెద నని చెప్పినట్లును, భాస్కరుఁ డందఱికన్న నతిశయముగాఁ గవిత్వమును జెప్పి యాయగ్రతాంబూలము నందినట్లును, దానంజేసి భాస్కరుని కిని దర్వాతఁ దత్సంతతివారికిని హళక్కి యనునుపపదము గలిగె ననియు, నిప్పటికిని దద్వంశీయులచేఁ జెప్పఁబడుచున్నదఁట. ఇది నిజముగా నుండవచ్చును. హళక్కి యనఁగాఁ గన్నడమునఁ దాంబూల మని యర్థము. సామాన్యముగాఁ దెనుఁగుస బిరుదులందుఁ గన్నడపదములను గౌరవార్థ ముంచుకొనుట చూపట్టుచున్నది. ఇందలితప్పులొప్పులను దెలుప నెల్లరును బ్రార్థితులు.

తం. తే.

---

* చూడు 575 పుట.

విషయసూచిక.

బాలకాండము.

అయోధ్యాపురవర్ణనము. 6
దశరథుం డశ్వమేధయాగము సేయఁ బూనుట. 8
ఋశ్యశృంగమునిచరిత్రము. 10
దశరథుండు ఋశ్యశృంగు నయోధ్యకుం దోడితెచ్చుట. 12
బ్రహ్మేంద్రాదిదేవతలు నారాయణుని భూమి నవతరింపం బ్రార్థించుట. 16
ప్రాజాపత్యపురుషుండు దశరథునకుఁ బాయసాన్నం బిచ్చుట. 18
శ్రీరామ భరత లక్ష్మణ శత్రుఘ్నుల జననము. 20
విశ్వామిత్రుండు దశరథుం గానవచ్చుట. 21
రామలక్ష్మణులు విశ్వామిత్రువెంట నరుగుట. 24
అంగదేశవృత్తాంతమును రామలక్ష్మణులకు విశ్వామిత్రుఁడు సెప్పుట. 25
శ్రీరాముఁడు తాటకను సంహరించుట. 27
విశ్వామిత్రుండు రామచంద్రునకు నానాస్త్రశస్త్రము లిచ్చుట. 29
వామనునిచరిత్రము. 30
రాముఁడు మారీచాదులచేఁ జెడకుండఁ గౌశికునియాగంబుఁ గాచుట. 32
కుశనాభుం డనురాజర్షి వృత్తాంతము. 34
కుమారస్వామిజననము. 38
సగరునివృత్తాంతము. 40
సగరసుతులు యజ్ఞాశ్వంబు వెదకుట. 41
కపిలమహాముని సగరసుతుల భస్మీభూతులం జేయుట. 43
భగీరథుండు గంగను భూమికిం దెచ్చుట. 45
గంగ జాహ్నవి యైనప్రకారము. 46
క్షీరసాగరమథనము. 48
విశ్వామిత్రుండు రామలక్ష్మణసహితుండై మిథిలాపురంబున కరుగుట. 53
విశ్వామిత్రునిచరిత్రము. 54
త్రిశంకుమహారాజుచరిత్రము. 59
శునశ్శేఫునికథ. 62
విశ్వామిత్రుండు రంభను శపించుట. 64
శ్రీరామచంద్రుండు శివునివిల్లు విఱుచుట. 67
దశరథుండు మిథిలాపురంబున కరుగుదెంచుట. 68
శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులవివాహమహోత్సవము. 71
శ్రీరామునిఁ బరశురాముఁ డడ్డగించుట. 73
దశరథుం డయోధ్యకు వచ్చుట. 75

అయోధ్యాకాండము.

దశరథుండు శ్రీరామునకుఁ బట్టాభిషేకం బొనర్ప నిశ్చయించుట. 77
మంథర కైకను దుర్బోధనలు చేయుట. 79

కైక రాముని వనంబునకుఁ బంప దశరథు నడుగుట. 80
శ్రీరాముఁడు సీతను వనంబునకుఁ దోడ్కొనిపోవ నియ్యకొనుట. 82
శ్రీరామసీతాలక్ష్మణులు వల్కలవసనాదులు దాల్చుట. 84
కౌసల్య రామునివనగమనవృత్తాంతం బెఱింగి యడలుట. 85
సీతారామలక్ష్మణులు కౌసల్యాసుమిత్రలచే వనవాసంబున కనుజ్ఞ గొనుట. 87
సీతారామలక్ష్మణులు వనంబున కరుగఁ బౌరులు వెంబడించుట. 89
దశరథుండు రామునరణ్యగమనంబునకు విలపించుట. 90
గుహుండు సీతారామలక్ష్మణులను గంగ దాఁటించుట. 92
శ్రీరామమూర్తి చిత్రకూటంబు చేరుట. 94
దశరథుఁడు కౌసల్యతోఁ దనకుఁ గలిగినమునిశాపంబు చెప్పుట. 96
దశరథుండు పరలోకగతుం డగుట. 100
భరతశత్రుఘ్నులు రామునివనగమనాదులు విని యడలుట. 102
భరతుఁడు చిత్రకూటంబున కరుగుదెంచుట. 106
రామచంద్రుండు దశరథునకుఁ దిలోదకంబు లిచ్చుట. 107
భరతుఁడు రాముపావలు గొని నందిగ్రామంబున వసియించుట. 108
రాముఁ డత్రిమహామునియాశ్రమంబు చేరుట. 110
సీతాదేవి యనసూయతోఁ దనవివాహవృత్తాంతము చెప్పుట. 112

అరణ్యకాండము - ప్రథమాశ్వాసము.

శ్రీరాముఁడు విరాధునిఁ జంపుట. 116
శరభంగమహామునిదర్శనము. 119
మందకర్ణిమహామునికథ. 121
అగస్త్యమహామునిమాహాత్మ్యాభివర్ణనము. 124
లక్ష్మణుఁడు జంబుకుమారునిం జంపుట. 128
శ్రీరామలక్ష్మణులకడకు శూర్పణఖ వచ్చుట 130
లక్ష్మణుఁడు శూర్పణఖముక్కుచెవులు గోయుట. 132
ఖరదూషణాదిరాక్షసులు రామునిమీఁద యుద్ధమునకు వచ్చుట. 135
శ్రీరాముండు రాక్షససైన్యంబుల నుఱుమాడుట. 138
ఖరదూషణాదులు రామునితోఁ బోర వచ్చుట. 142
త్రిశిరుండును ఖరుండును రామునిచేఁ జచ్చుట. 145
అకంపనుఁడు రావణునకు రామువృత్తాంతంబు చెప్పుట. 148
శూర్పణఖ రావణునకు నిజపరిభవంబు తెఱం గెఱింగించుట. 150
శూర్పణఖ రావణునకు సీతారామలక్ష్మణులవృత్తాంతముఁ జెప్పుట. 152
సీతను దెచ్చుటకు రావణుఁడు ప్రయాణమై పోవుట. 154

అరణ్యకాండము - ద్వితీయాశ్వాసము.

రామునిజోలికిఁ బోవల దని మారీచుఁడు రావణునితోఁ జెప్పుట. 156
మారీచుఁడు మాయాకురంగమై రామాశ్రమమునకు వచ్చుట. 158
శ్రీరామమూర్తి మాయాకురంగంబుం బట్ట నరుగుట. 160
శ్రీరాముఁడు మారీచుని రూపుమాపుట. 163
రావణుఁడు సన్న్యాసివేషంబున సీతకడకు వచ్చుట. 165

రావణుఁడు సీతను దొంగిలి కొనిపోవుట.	168
జటాయువు రావణునితోఁ బోరి నేలం గూలుట.	170
రావణుఁడు సీతను లంకయం దుంచుట.	176
సీత రావణునిం బదరుట.	178
లక్ష్మణుఁడు సీతను విడిచి వచ్చినంగులకై రాముఁడు చింతించుట.	,,
రాముఁడు పర్ణశాలయందు సీతం గానక పలవించుట.	181
రాముఁడు సీత నరణ్యంబులందు వెదకుట.	188
జటాయువు సీతావృత్తాంతము రాఘవులకుఁ జెప్పుట.	194
శ్రీరాముఁడు మృతుం డైన జటాయువున కగ్నిసంస్కారము నొనర్చుట.	197
రామలక్ష్మణులు కబంధునిం గాంచుట.	199
శ్రీరాముఁడు శబరిం గరుణించుట.	204
పంపాసరోవరవర్ణనము.	205
పంపాతీరంబున రాముండు విరహవేదనచే విలపించుట.	,,

కిష్కింధాకాండము.

శ్రీరామసుగ్రీవులకు హనుమంతుండు సఖ్యంబుచేయుట.	211
సుగ్రీవుండు దెచ్చియిచ్చిన భూషణోత్తరీయంబులం గని రాముండు వగచుట.	212
సుగ్రీవుండు రామునితో నిజవృత్తాంతంబు చెప్పుట.	215
మాయావి యనుదనుజునివృత్తాంతము.	217
దుందుభి యనుదనుజునిచరిత్రము.	220
శ్రీరాముఁడు సప్తతాళంబులం గూల్చుట.	222
వాలిసుగ్రీవులప్రథమయుద్ధము.	223
సుగ్రీవుఁడు రెండవమాఱు వాలితో యుద్ధము సేయఁబోవుట.	224
వాలికిఁ దార హితోపదేశంబు సేయుట.	226
వాలిసుగ్రీవులద్వితీయయుద్ధము.	228
శ్రీరాముఁడు వాలిం గూల నేయుట.	229
వాలిరాఘవులసంవాదము.	,,
రామబాణహతుం డగువాలిం జూచి తార లోనగువారు దుఃఖించుట.	232
తారావిలాపము.	233
తార రాఘవుని శపించుట.	235
వాలి తారాంగదులను సుగ్రీవునకు నొప్పగింతలు పెట్టుట.	236
వాలి యంగదుని రామున కొప్పగించి మృతుం డగుట.	237
సుగ్రీవుఁడు వాలికి దహనాదికృత్యంబు లాచరించుట.	240
సుగ్రీవునిపట్టాభిషేకము.	242
వర్షాకాలవర్ణనము.	243
హనుమంతుండు సుగ్రీవుని సీతాన్వేషణంబునకుఁ బురికొల్పుట.	244
సుగ్రీవుండు తన్నుఁ గానరామికి రాఘవుండు చింతించుట.	245
రాఘవుండు కిష్కింధకు లక్ష్మణు నంపుట.	246
రామప్రేషితుఁ డై లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ గానఁబోవుట.	247
లక్ష్మణుండు సుగ్రీవునితోఁ బరుసంబు లాడుట.	251
తార లక్ష్మణునకుఁ గోపోపశమనంబు సేయుట.	253

సుగ్రీవుఁడు లక్ష్మణసహితుం డై మాల్యవంతంబునకు వచ్చుట. 256
వానరబలంబులు సుగ్రీవుం జేరవచ్చుట. 258
సుగ్రీవుఁడు వినతునిఁ దూర్పునకు సీతను వెదకం బుచ్చుట. 259
హనుమంతుండు మొదలగువానరుల దక్షిణదిక్కునకుఁ బుచ్చుట. 261
సుగ్రీవుఁడు సుషేణునిఁ బశ్చిమదిక్కునకుఁ బుచ్చుట. 264
సుగ్రీవుఁడు శతవలి నుత్తరంబునకుఁ బుచ్చుట. 266
హనుమజ్జాంబవదాదులు స్వయంప్రభగుహలోఁ బ్రవేశించుట. 273
హనుమదాదులు సీతం గానమికిఁ జింతిల్లుట. 275
ప్రాయోపవిష్టు లయినహనుమదాదులకడకు సంపాతి వచ్చుట. 277
సంపాతి కపులతో నిజవృత్తాంతముం జెప్పుట. 281
సంపాతి వానరులకు సీత యుండుచో టెఱింగించుట. 283
అంగదాదులు సముద్రంబు దాఁటఁ దమకొలఁదు లెఱింగించుట. 286
జాంబవంతుండు హనుమంతుం గొనియాడుట. 288
హనుమంతుండు నిజజన్మవృత్తాంతంబు వానరులతోఁ జెప్పుట. 290

సుందరకాండము.

హనుమదాదివానరులు మహేంద్రగిరిం జేరుట. 293
సముద్రము దాఁటుహనుమంతునకు మైనాకం బెదురగుట. 295
సురసాసింహికలనిరాకరణము. 297
హనుమానుఁడు లంకం బ్రవేశించుట. 298
హనుమంతుఁడు లంకయనునిశాటిని నిగ్రహించుట. 300
హనుమంతుండు లంకాపురంబున సీతను వెదకుట. 302
హనుమంతుఁడు సీత కానరామికిఁ జింతించుట. 305
హనుమంతుఁ డశోకవనంబుఁ బ్రవేశించుట. 307
హనుమంతుఁడు సీతను గాంచి దుఃఖించుట. 309
రావణుఁ డశోకవనమునకు వచ్చి సీతతో దుర్భాష లాడుట. 312
సీత రావణు నిరాకరించి పలుకుట. 314
రాక్షసాంగనలు సీతకు దుర్బుద్ధులు గఱపుచు బెదరించుట. 316
త్రిజటాస్వప్నవృత్తాంతము. 319
మారుతి సీతకు రామాదులవృత్తాంతంబు వినిపించుచుం దన్నెఱింగించుట. 321
హనుమంతుఁ డానవా లిచ్చినయుంగరమును బుచ్చుకొని సీత చింతించుట. 325
సీత హనుమంతునితోఁ గాకాసురునివృత్తాంతము చెప్పుట. 327
సీత హనుమంతునికి శిరోమణి యానవా లిచ్చుట. 328
హనుమంతుఁ డశోకవనభంగంబు చేయుట. ,,
ఆంజనేయుఁడు జంబుమాలిని మంత్రిసుతసప్తకంబుం జంపుట. 331
హనుమంతునితోఁ బోరి సేనానాయకపంచకంబు మడియుట. 332
అక్షకుమారుఁ డాంజనేయునితోఁ బోరి చచ్చుట. 334
హనుమంతుఁడు తనవృత్తాంతంబును రామునిప్రభావంబును రావణుతోఁ జెప్పుట. 339
రక్కసులు రావణునాజ్ఞ చే హనుమంతునితోఁకఁ గాల్చుట. 341
హనుమంతుఁడు లంకఁ గాల్చుట. 342
హనుమంతుఁడు మరలి సముద్రంబు దాఁటివచ్చుట. 346

హనుమత్ప్రముఖవానరులు మధువనఫలాదులం దృప్తిఁబొంది శ్రీరాముకడకు వచ్చుట. 349
హనుమంతుఁడు సీత యిచ్చినశిరోరత్నము రామున కిచ్చుట. 352

యుద్ధకాండము.

రాముఁడు వానరబలంబుతోడ లంకకుఁ బ్రయాణ మగుట. 354
రావణుండు మంత్రులతో మంత్రాలోచనము సేయుట. 357
విభీషణుండు రావణునకు నీతి చెప్పుట. 360
రావణుఁడు విభీషణుఁ బరిభవించుట. 366
విభీషణుఁడు రాముని శరణుచొచ్చుట. 370
రావణుఁడు శుకుం డనుదూతను బంపుట. 371
శ్రీరాముఁడు దర్భశయనము చేయుట. 373
సముద్రుఁడు రామునకుఁ బ్రత్యక్ష మగుట. 374
వానరులు సేతువు గట్టుట. 376
రాముఁడు సేతువు దాఁటి వచ్చుట విని రావణుఁడు మంత్రులతో నాలోచించుట. 381
రావణుఁడు శుకసారణు లను వేగులవాండ్ర వానరసేనఁ బరీక్షింపఁ బంపుట. 382
రావణుఁడు శార్దూలాదిచారులను వానరసేన నరసి రా నంపుట. 389
మాల్యవంతుఁడు రావణునకు నీతిమార్గము చెప్పుట. 393
విభీషణమంత్రులు రావణువృత్తాంతంబు రామునకుం జెప్పుట. 395
సుగ్రీవరావణులమల్లయుద్ధము. 398
అంగదునిరాయబారము. 401
మొట్టమొదట వానరులకును రాక్షసులకు నయినసంకులయుద్ధము. 404
ఇంద్రజిత్తు మాయాయుద్ధం బొనర్చుట. 408
ఇంద్రజిత్తు నాగపాశములచేత రామలక్ష్మణుల బంధించుట. 411
నాగపాశబద్ధు లగురాఘవులఁ జూచి వగచుసీతను త్రిజట యూఱడించుట. 413
నారదమహాముని రామచంద్రునొద్దకు వచ్చుట. 416
గరుత్మంతుఁడు రామునిసన్నిధికి వచ్చుట. 418
ధూమ్రాక్షునియుద్ధము. 419
అకంపనునియుద్ధము. 421
మహాకాయుండు యుద్ధమునకు వచ్చుట. 422
అంగదుఁడు మహాకాయుం జంపుట. 427
ప్రహస్తుండు నీలునితో యుద్ధముచేసి చచ్చుట. 431
రావణునకు మందోదరి నీతి చెప్పుట. 433
రావణుఁడు యుద్ధసన్నద్ధుఁ డై వానరసేనం గవియుట. 436
రావణహనుమంతులయుద్ధము. 439
రావణలక్ష్మణులయుద్ధము. 440
రామరావణులప్రథమయుద్ధము. 441
కుంభకర్ణుని మేల్కొలుపుట. 443
కుంభకర్ణుఁడు రావణునకు నీతి చెప్పుట. 446
కుంభకర్ణునియుద్ధము. 449
శ్రీరాముఁడు కుంభకర్ణుం జంపుట. 454
దేవాంతక నరాంతక మహాపార్శ్వాదుల యుద్ధము. 456

లక్ష్మణుం డతికాయునిం జంపుట.	462
ఇంద్రజిత్తు రెండవయుద్ధము.	465
హనుమంతుండు సంజీవని తెచ్చుట.	469
వానరులు లంకం గాల్చుట.	472
కంపనుఁడు మొదలగురాక్షసులు వానరవీరులతోఁ బోరి చచ్చుట.	476
సుగ్రీవుండు కుంభునిం జంపుట.	479
హనుమంతుండు నికుంభునిం బరిమార్చుట.	482
మకరాక్షుఁడు రామునితో యుద్ధముచేసి చచ్చుట.	483
ఇంద్రజిత్తుమూఁడవయుద్ధము.	485
ఇంద్రజిత్తు మాయాసీతను జంపుట.	488
లక్ష్మణుఁడు వానరసైన్యముతో నికుంభిలకుఁ బోవుట.	492
ఇంద్రజిల్లక్ష్మణులయుద్ధము.	495
ఇంద్రజిత్తుచావునకు రావణుండు దుఃఖించుట.	500
రావణుఁడు సీతను జంపఁ బోవుట.	502
మూలబలములయుద్ధము.	504
శ్రీరాముఁడు మూలబలంబుల నుగ్గాడుట.	507
లంకాపురస్త్రీలు శ్రీరాముపరాక్రమంబు గని చింతించుట.	509
రావణుఁడు రెండవమాఱు యుద్ధమునకు వచ్చుట.	511
సుగ్రీవుఁడు విరూపాక్షమత్తులఁ జంపుట.	514
సుపార్శ్వుఁ డంగదునిచే మడియుట.	516
రామరావణులద్వితీయయుద్ధము.	517
రావణునిశక్తిచేత లక్ష్మణుఁడు మూర్ఛఁ బొందుట.	521
రావణుఁడు రామశరవిద్ధుండై కాందిశీకుం డగుట.	522
మండోదరి రావణునకు హితము చెప్పుట.	524
హనుమంతుఁడు రెండవసారి సంజీవని దేఁ బోవుట.	527
మారీచసుతుం డగుకాలనేమి రావణుపంపున మాయాతపస్వి యగుట.	529
హనుమంతుఁడు ధాన్యమాలిని యున్నకొలఁకునకుఁ బోవుట.	531
ధాన్యమాలిని తనపూర్వవృత్తాంతము హనుమంతునకుఁ జెప్పుట.	534
కాలనేమి హనుమంతునిచేఁ జచ్చుట.	538
హనుమంతునితో గంధర్వులు యుద్ధముచేయుట.	541
భరతునిదుస్స్వప్నము.	542
మాల్యవంతుఁడు రాక్షసబలంబులుం దానును హనుమంతుని నడ్డగించుట.	543
రాముఁడు ద్రోణాద్రిప్రభం గాంచి యరుణోదయకాంతి యని శంకించి చింతించుట.	546
విశల్యకరణిచే లక్ష్మణుండు పునర్జీవితుం డగుట.	548
స్థూలజంఘాదిరాక్షసులతో హనుమంతుఁడు యుద్ధము సేయుట.	549
రావణుఁడు శుక్రాచార్యులతో యోజించుట.	552
రావణుఁడు పాతాళహోమము చేయుట.	553
అంగదాదివానరులు రావణుహోమము చెఱుచుట.	555
అంగదుఁడు రావణునొద్దకు మందోదరి నీడ్చి తెచ్చుట.	557
మందోదరి రావణునకు రామునిమహత్త్వము చెప్పుట.	560
రావణుఁడు యుద్ధమునకు వెడలుట.	564

ఖడ్గరోముఁడు హనుమంతునిచేఁ జచ్చుట. 570
సర్పరోమవృశ్చికరోములయుద్ధము. 571
అగ్నివర్ణుఁడు రామునితో యుద్ధము చేసి కూలుట. 572
రామరావణులతృతీయయుద్ధము. 575
శ్రీరామునకు నింద్రుఁపంపున మాతలి రథము దెచ్చుట. 576
శ్రీరామునియొద్దకు నగస్త్యమహాముని వచ్చుట. 582
రావణుమరణమునకు విభీషణుండు శోకించుట. 596
రావణాంతఃపుర స్త్రీలవిలాపము. 601
మండోదరీవిలాపము. 602
విభీషణుఁడు రావణునకు నగ్నిసంస్కారాదులు చేయుట. 606
విభీషణపట్టాభిషేకము. 607
హనుమంతుఁడు సీతకు రామునివిజయంబు చెప్పుట. 609
విభీషణుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పించుట. 612
సీత యగ్నిప్రవేశము చేయుట. 616
ఇంద్రాదిదేవతలు రాముని స్తుతించుట. 618
బ్రహ్మ రాముని స్తోత్రముచేయుట. 620
అగ్నిదేవుఁడు సీతమహత్త్వము చెప్పి రామున కొప్పించుట. 621
శివుండు రాముని స్తుతించుట. 623
ఇంద్రునివరంబున మృతవానరులు పునర్జీవితు లగుట. 625
రాముఁడు పుష్పకం బెక్కి యయోధ్యకుఁ బోవుట. 628
రాముఁడు పుష్పకాధిరూఢుఁడై పూర్వవృత్తాంతములు సీతకుఁ జెప్పుచుం బోవుట. 629
శ్రీరాముఁడు భరద్వాజాశ్రమంబు చేరుట. 634
రాముఁడు హనుమంతుని భరతు నొద్దకుఁ బంపుట. 636
హనుమంతుఁడు భరతునితో రామువనవాసాదివృత్తాంతంబు చెప్పుట. 637
భరతుఁడు రాము నెదురుకొనుట. 640
శ్రీరామచంద్ర పట్టాభిషేకమహోత్సవము. 649

భాస్కర రామాయణము.

శ్రీరామస్తవము.

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామణ్డపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్
అగ్రే వాచయతి ప్రభఞ్జనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాన్తం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్.

చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.

రామాయ రామభద్రాయ రామచన్ద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః.

శ్రీ ర స్తు.

భా స్క ర రా మా య ణ ము.

బా ల కాం డ ము.

రఘురాముచరిత్రము

నారదుఁ డెఱిఁగించుటయును నలువయనుజ్ఞన్

శారదకృప వాల్మీకి యు

దారత రామాయణముగఁ దా రచియించెన్. 1

క. రామునిశుభచరితంబును, రామాయణముగ రచించి [1]ప్రాచేతసుకై
ప్రేమ నెఱిఁగించి తగ నిజధామమునకు నారదుం డుదారతఁ జనియెన్. 2

వ. తదనంతరంబ. 3

క. వాల్మీకిభరద్వాజయుతుఁ డై గంగ కనతిదూరమున లతా
గుల్మాంచితతీరయు ని, ష్కల్మషజలయు నగుతమసకడ కేఁగి తగన్. 4

వ. వాల్మీకి తనశిష్యుం డగుభరద్వాజునిచేతివల్కలంబులు పుచ్చుకొని ధరియించి
యాపుణ్యవాహిని నవగాహంబు సేసి వెడలి నిలువంబడు నెడ. 5

క. అంచితగతిఁ దత్తటమునఁ, గ్రౌంచంబులు రెండు లీలఁ గ్రాలుచు నుండం
బొంచి యొకశబరుఁ డం దొక, క్రౌంచముఁ బడ నడిచె రక్తకణములు దొరఁగన్.

క. శిరమున రక్తము వెడలఁగఁ, బొరలెడుతనవిభునిఁ జూచి పొడమినవగతోఁ
బరుషధ్వని వాపోవుచుఁ, గరము విషాదించు క్రౌంచిఁ గనుఁగొని కరుణన్. 7

వ. కటకటంబడి వాల్మీకి యధికరోషసంఘటితకుటిలభ్రుకుటి యగుచు నిషాదుం
గనుంగొని. 8

ఉ. ఓరి మహోగ్రపాతకుఁడ యోరినిషాదుఁడ క్రౌంచయుగ్మ మిం
పారఁగఁ గామకేళిమెయి నాడఁగ నం దొకపక్షి నిల్గ ని
ష్కారణ మేల చంపి తటు గావున నీవును వేగ చావు పో
రోరి దురాత్మ యంచుఁ గడునుగ్రత నమ్ముని పల్కెఁ బల్కినన్. 9

---

1 ప్రాచేతసుఁడు.

క. ఆకరుణానిధి యగువా, ల్మీకులశాపాక్షరములు । మితసమవర్ణ
శ్రీకరపాదచతుష్కం, శ్లోకం బయి జగతిఁ బరఁగె । సుశ్లోకం బై. 10

వ. అంత నమ్ముని వెఱఁగందుచుఁ దనశిష్యు భరద్వాజుం జూచి యోతపోధన యిట్లే
నలిగి నిషాదు శపియించినరోషాక్షరంబులు సమవర్ణచతుష్పాదశ్లోకం బయ్యె నని
పలుకుచు నభిషేకంబుసేసి యుచితానుష్ఠానంబులు నాహ్నికవిధులు నాచరించి.

క. తనవెనుక భరద్వాజుఁడు, దనరఁగ జలపూర్ణకలశ।ధరుఁ డయి యేతే
ర నిజాశ్రమమున కొనరఁగఁ, జని తగఁ గూర్చుండి యోగ।సమ్మితబుద్ధిన్. 12

క. ధ్యానంబు సేయు నెడఁ జతు, రాననుఁ డేతేర లేచి । ప్రాంజలి యయి స
మ్మానముతోడుత మ్రొక్కుచు, నానావిధపూజ లిచ్చి । నలినజుచేతన్. 13

క. అనుమతుఁ డయి యుచితాసన,మున నుండఁ బితామహుండు ।ముదితాత్ముం డై
కనుఁగవలను గారుణ్యం, బెనయఁగ వాల్మీకిఁ జూచి । యి ట్లని పలికెన్. 14

ఉ. పూని సమాధియోగయుత।బుద్ధిఁ దలంపఁగ నీకు నెమ్మెయిన్
మానుగ రామలక్ష్మణుల।మానితవిక్రమసచ్చరిత్రముల్
జానకిపుణ్యశీలము ని।శాచరనాయకయాతుధానసం
తానరహస్యబాహ్యచరి।తంబులు సర్వము గాననయ్యెడున్. 15

ఉ. జానుగ నీముఖాబ్జమున । శారద యున్నది నాయనుజ్ఞ వి
జ్ఞానముతోడ మున్ను సుర।సంయమి చెప్పినవాక్యపద్ధతిన్
సూనృతభాషణార్థముల । శ్లోకనిబద్ధముగాఁ గవిత్వసు
శ్రీ నొగి విస్తరించి తగఁ । జెప్పుము రామకథాప్రపంచమున్. 16

క. భూమిన్ నీవు రచించిన, రామాయణ మావసుంధ।రాదిక్కరిగం
గామకరాకరగిరిరు,గ్ధామసుధాధామతార।కం బయి వెలయున్. 17

వ. అని పలికి బ్రహ్మ యంతర్హితుం డయిన నరు దందుచు నమ్మునియుఁ బూర్వ
శ్లోకంబు మనఃప్రేరితం బయిన. 18

శ్లోకము॥ మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః।
య త్క్రౌఞ్చమిథునా దేక మవధీః కామమోహితమ్॥

క. అని యని యాసుశ్లోకం, బనుమోదించుచుఁ బ్రవీణు । లయి పలుమాఱుం
దనశిష్యులు చదువంగా, మనమున నెంతయుఁ బ్రమోద।మగ్నుం డగుచున్. 19

క. ప్రేమన్ వాల్మీకిముని,గ్రామణి దనశిష్యగణముఁ । గనుఁగొని యింకన్
రామాయణకావ్యం బభి,రామముగా శ్లోకములను । రచియింతుఁ దగన్. 20

వ. అని పలికి జలోపస్పర్శంబుఁ జేసి ప్రాచీనాగ్రంబు లయినదర్భలపయిం బద్మాసనా
సీనుండును ముకుళితకరకమలుండును నిమీలితనయనుండును నయి పరమయో
గధ్యానంబు సేయం దాఁ జెప్పం బూనినరామాయణప్రపంచం బంతయుం గరత
లామలకంబుగాఁ గానంబడిన. 21

రామునిజన్మంబు ॥ రమణీయశీలంబు, కౌశికాగమనంబు ॥ కార్ముకంబు
చేవఁ ద్రుంచుటయును ॥ సీతావివాహంబు, భార్గవరఘురామ॥భాషణములు
రామాభిషేకంబు ॥ రాజ్యవిఘాతంబు, రాముప్రవాసంబు ॥ ప్రజలవగపు
దశరథుశోకంబు ॥ ధరణీశుమరణంబుఁ, దనర భరద్వాజు॥దర్శనంబు
చిత్రకూటప్రవేశంబు ॥ సేయుటయును
భరతుఁ జేతెంచుటయు ధాత్రి॥వరుఁడు దెగుట
విని జలక్రియచేఁతయు ॥ ననుజు భరతు
మగుడఁ బుచ్చుటయును నంత ॥ మనుజవిభుఁడు. 22

మఱియు దండకారణ్యాగమనంబును విరాధువధమును శరభంగుదర్శనంబును సుతీక్ష్ణసమాగమంబును ననసూయాసమాలోకనంబును నంగరాగార్పణంబును శూర్పణఖావివాదంబును జుప్పనాక విరూపినిం జేయుటయును ఖరదూషణత్రిశిరుల మరణంబును రావణురాకయును మారీచువధమును సీతాహరణంబును రామువిలాపంబునుజటాయువధంబును గబంధుదర్శనంబును బంపావలోకనంబును ఋశ్యమూకగమనంబును సుగ్రీవసమాగమంబును సుగ్రీవసఖ్యంబును వాలిసుగ్రీవవిగ్రహంబును వాలిప్రమథనంబును సుగ్రీవుపట్టంబును దారావిలాపంబును వర్షాకాలనివాసంబును రామునికోపంబును గపిబలంబులం గూర్చుటయును సీతాన్వేషణంబు సేయఁ గపినాయకుల దిక్కులకుం బుచ్చుటయును నంగుళీయకదానంబును గపులప్రాయోపవేశంబును సంపాతిం గాంచుటయును సముద్రలంఘనంబును మైనాకదర్శనంబును సింహికం గనుటయు [1]సువేలాచలదర్శనంబును లంకాప్రవేశంబును లంకినీదర్శనంబును పానభూమిగమనంబును నవరోధదర్శనంబును నశోకవనికాయానంబును సీతాదర్శనంబును రావణదర్శనంబును రామాదులవృత్తాంతంబు సీతకెఱింగించుటయును సీత యానవాలిచ్చుటయును వనభంగంబును రాక్షసులం దోలుటయును గింకరనిబర్హణంబు నక్షవధమును వాయుసూనుండు పట్టువడుటయు రావణుదర్శనంబును లంకాదహనంబును [2]మగుడ మహోదధి దాఁటి మధువనంబుసొచ్చుటయు రాఘవదర్శనంబును రామునకు మణి యిచ్చుటయును సముద్రసమాగమంబును సేతుబంధనంబును [3]విభీషణునాగమనంబును రాక్షసవధోపాయంబుఁ జింతించుటయును గుంభకర్ణమేఘనాదనిధనంబును రావణయుద్ధంబును దన్మరణంబును సీతాప్రాప్తియును విభీషణాభిషేకంబును బుష్పకాధిరోహణంబును నయోధ్యకు మరలి వచ్చుటయును భరతసమాగమంబును రామాభిషేకంబును సైన్యంబుల వీడుకోలుపుటయును రామునిరాజ్యంబును నుత్తరకాండకథయునుం గూడ నేడుకాండంబులు నేనూఱుసర్గలు నిరువది

1 లంకావలయదర్శనంబును. 2 మగుడ సీతం గాంచుటయు మహోదధి. 3 విభీషణసంగమంబును.

నాలుగువేలశ్లోకంబులునుగా వాల్మీకిమునీంద్రుండు రామాయణమహాకావ్యంబు
సెప్పెం దత్కథాభ్యుదయం బెట్టు లనిన. 23

అయోధ్యాపురవర్ణనము.

క. సరయువుతీరంబున బహుళతరధనధాన్యములు గలిగి ధరణికిఁ దొడవై
పరఁగెడుకోసలదేశం, బరుదారఁగ మెఱసి యుండు నద్దేశమునన్. 24

క. అమరఁ ద్రియోజనవిస్తీర్ణము దగఁ బండ్రెండుయోజనంబులనిడుపై
కొమరారునయోధ్యానగ,రము మును నిర్మించె మనువు ప్రాభవ మొప్పన్.

ఉ. దానులు రాజ్యవర్ధనులు దత్త్వవిచారు లుదారు లింగిత
జ్ఞానులు మంత్రకోవిదులు సత్యవచస్కులు విద్విషత్తమో
భానులు ధీయుతుల్ చతురుపాయసమర్థులు రాజకార్యసం
ధానపరాయణుల్ వినయతత్పరు లాపురి మంత్రు లెంతయున్. 26

క. స్వామిహితశక్తిమంతులు, ధీమంతులు చండధామదీధితిమంతుల్
భీమాహవభుజవిజయ, శ్రీమత్కృతిమంతు లాపురిసి సామంతుల్. 27

చ. దురితహరుల్ స్వకర్మనిరతుల్ విజితేంద్రియు లంచితవ్రతుల్
సరసులు సత్కళావిదులు శాస్త్రమతజ్ఞులు సద్గుణాకరుల్
సురుచిరపుణ్యు లవ్యయులు సూనృతవాదులు చిత్ప్రదీపని
స్తరితబృహత్తముల్ సుజనసత్తము [1]లప్పురి భూసురోత్తముల్. 28

చ. తరళితదంతకాంతిసము దంచితబృంహితనీలదేహముల్
పరఁగఁ దటిల్లతాస్తనిత భాసురవారిధరంబులో యనం
బొరిఁబొరి నేనుఁగుల్ దిరిగి పుష్కరశీకరదానధార ల
ప్పురమునఁ జెల్లుగాఁ గురియు భూతల మంతయుఁ బంకిలంబుగన్. 29

చ. జవమున భంజళిన్ మురళిఁ జౌకమునన్ నడ [2]నైదుధారలన్
వివిధవిచిత్రవల్గనవివేకములన్ బొలపంబునన్ శుభ
ధ్రువముల దూరభావముల రూపబలంబుల రూఢి కెక్కి యా
హవజయశీలముల్ గలుగు నశ్వము లెన్నఁగఁ బెక్కు లప్పురిన్. 30

చ. అలఘుతరప్రభావమున నంతకుఁ దేజమునన్ దివాకరున్
బలమున శేషునిం గడిమి భార్గవరాముని వైభవంబునన్
బలరిపు సాటిసేయఁ దగి బాహుబలార్జితశత్రుమండలో
జ్జ్వలధనవంతులై మహిమ [3]వాలుదు రప్పురి రాజసత్తముల్. 31

చ. కులగిరు లెత్తనైన వడిఁ గుంభినిఁ గ్రుంగఁగఁ ద్రొక్కనైన వా
ర్ధులఁ గలఁపంగనైన జము దుప్పలుదూలఁగఁ దోలనైన ది

---

1. లందుల భూసురోత్తముల్. 2 నడభేరిధారలన్. 3 వ్రాలుదు రంగులరాజవర్గముల్.

గ్వలయమదేభకుంభములు వ్రక్కలు సేయఁగ నైనఁ జాలుదో
ర్బలముల గెల్తు రాజిఁ బరిపంథుల నందఱువీరసద్భటుల్. 32

చ. మణిఘృణివిస్ఫురత్కనకమండితకుండలహస్తమస్తభూ
షణములుఁ దారహారములు సారసుగంధవిలేపనంబులుం
బ్రణుతదుకూలచేలములుఁ బ్రాభవశోభితపుష్పదామముల్
గుణగణదానకీర్తులును [1]గోరిక మీఱినవారె యప్పురిన్. 33

చ. పదములు చారుపద్మములు భాసురకంఠము లొప్పుశంఖముల్
రదములు కుందముల్ కచభరంబులు నీలము లట్లు గాన స
మ్మదమునఁ గాంత లై నిధులు మానుగ నున్నవి యైన నాపురిన్
సుదతులతుచ్ఛమధ్యములఁ జొచ్చినలేములు వాయ వెన్నఁడున్. 34

క. అని యెన్న లికుచకుచములు, ఘనకచములు మెడలుఁ దొడలుఁ గౌనులు మేనుల్
పెను పగుకన్నులు వెన్నులుఁ, దనరఁగ నొప్పుదురు లీలఁ గస్తురికాంతల్. 35

వ. మఱియు నప్పురవరంబు మృగమదమలయజమిళితజలంబులం గలయంపు లిచ్చి వివిధమౌక్తికతతులుం గుసుమవిసరంబులుం గలయ నెఱపినరాజమార్గంబులును, మణిఖచితకవాటతోరణంబులును, గనకమాణిక్యముఖ్యసకలవస్తుసంపూర్ణాపణంబులును, విచిత్రాతపత్రధ్వజపతాకలును, గరవాలభిండివాలశూలాయసదండకోదండబాణతూణప్రముఖనిఖిలాయుధంబులును, నంబరతలంబునం గ్రాలుఖేచరవిమానంబులో యనం బొలుచునాభీలాట్టాలకజాలంబులును, రసాతలగతపరిఖాజాలంబులును, యంత్రవ్రాతంబులును, శుభాకారసహకారవనాభిరామారామంబులును, ననల్పశిల్పికల్పితాకల్పభాసురగోపురంబులును, నుత్తాలవిశాలసాలంబులును, నానారత్నప్రభావిపులవప్రంబులును, నైరావతాంజనకుముదవామనసార్వభౌమపుష్పదంత పుండరీకవంశజ మందమృగ భద్రమదమత్తసామజంబులును, గాంభోజవనాయుజపారసీకబాహ్లీకసముత్పన్న సముత్తుంగతురంగంబులును, ననేకవర్ణ పుణ్యాగోగణంబులును, బరరాష్ట్రాయాతసమున్నతోష్ట్రంబులును, గణికాగణనృత్యసంచారాంచితకాంచనాగారంబులును, బహువిచిత్రకర్మనిర్మితధర్మహర్మ్యంబులును, గగనోల్లేఖశిఖరసౌధప్రాసాదంబులును, నానాదేశవ్యవహారులును, శాలితండులంబులును, నిక్షుకాండంబులును, రసవదుదకంబును, ఘంటాకాహళశంఖదుందుభిపణవడిండిమాది బహువాద్యభీషణఘోషంబులును, సూతవందిమాగధ నటచేటకపాఠకవాంశికవైణికవైణవికమారజికవైతాళికాదివిద్యలవారును, సకలగాణిక్యమాణిక్యవిలసితవిమానగృహంబులును గలిగి; జారులుఁ జోరులు ననాచారులు నజ్ఞులు నకృతజ్ఞులు నయోగ్యులు నదానులు ననభిమానులు నభాగ్యులు ననారోగ్యులు నసూయకులు నయోజకులు నన్మృత

1 గోరికఁ బూనినవారు శే రటన్.

భాషులు నవద్యాభిలాషులు నమంగళులు ననధీతులు ననధ్యాపకులు నల్పజీవులు నవగుణులు నవలక్షణులు నవిచక్షణులు లేక; పగలు వగలు జగడంబులు తిరిపంబు లీతిబాధలు దురితంబులు లేక; గానవిద్యలయందు మూర్ఛనలు, వల్మీకంబులయందు ద్విజిహ్వసంచారంబు, లానందంబులయందు బాష్పోద్గమంబులు, ఛత్రచామరంబులయందు కనకదండంబులు, తరుణులయందు బంధంబులు,ననంగపీడలయందు యధరపానంబులు, నిద్రలయందు యజ్ఞానంబులు, కామినీఘనకుచంబులయందు కఠినత్వంబులు, నయనంబులయందు చాపలంబులు, చూపులయందు పక్షపాతంబులు,బొమలయందు వక్రతలు, రదనంబులయందు దంశితంబులు, గతులయందు జాడ్యంబులు, ప్రణయంబులయందు విప్రయోగంబులు, ఘననితంబంబులయందు మేరగడచుటలు, మధ్యంబులయందు యధికక్షామదశలు, గాని యొగ్గు లొండెడ లేక; సదాశివుని దేహంబునుంబోలె దుర్గావరణభూషితం బయి, గగనతలంబునుంబోలె వినుతబుధకవిరాజమిత్రపరివృతం బయి,భానుమండలంబునుంబోలెఁ బ్రభాభాసురం బయి, యలకాపురంబునుంబోలె నిధానధనేశాశ్రితం బయి, లంకాపురంబునుంబోలెఁ బుణ్యజనసేవితం బయి, మదనతూణీరంబునుంబోలె నసమాయుధభరితం బయి, రత్నాకరం బయ్యును భంగరహితం బయి, విబుధాప్సరస్సంతానహరిచందననిలయం బయ్యును ధరణీతలవిలసితం బయి, యినకులీనపాలితం బయ్యును భీమవిజయధర్మరాజసుయోధనయువరాజవిరాజితం బయి, పద్మాకరం బయ్యును విషపంకవర్జితం బయి, సకలగుణాకరం బయి వెలయు. 36

మ. జనలోకైకమహారథుండు ద్విజరక్షాదక్షుఁ డాజిం ద్రిలో
చనుఁ డుద్యచ్చతురంగసైన్యుఁడును భాస్వద్రూపపంచాస్యుఁ డ
న్యన్యపక్రాంచషడాననుండు ఘనసత్త్వాశ్వాన్వయుం డష్టమం
త్రినవద్రవ్యనిధీశుఁ డై దశరథాఖ్యాధీశుండు పెంపొందుచున్. 37

క. శశిసదృశుం డసదృశతర,దశదిక్కీర్తియశుండు ధరణీరక్షా
కుశలత జనలోకము దన,వశముగ నానగర మేలె వైభవ మొప్పన్. 38

—దశరథుం డశ్వమేధయాగము సేయఁ బూనుట.—

వ. ఇట్లయోధ్య సకలజనులుం బుత్రమిత్రకళత్రాదులతోడ ధనధాన్యసంపన్నులయి సకలసుఖంబుల ననుభవింపఁ బెద్దగాలంబు రాజ్యంబుసేసి దశరథుం డొక్కనాఁడు. 39

క. తనకుం గులవర్ధను లగు,తనయులు జనియింప కునికిఁ దలపోసి మనం
బున సంతాపముఁ బొందుచుఁ, దనమది నూహించి మఱియుఁ దజ్జ్ఞతవాడమన్.

క. సుతులం గాననివారికి, గతి లేదు ముదంబు లేదు గావున నింకన్
సుతులం గనియెదుకొఱకును, గతివడ హయమేధ మేను గావింతుఁ దగన్. 41

వ. అనుచు దశరథుండు విజయుండును ధృష్టియు మంత్రపాలుండును సిద్ధార్థుండును రాష్ట్రసాధకుండు నశోకుండును జయంతుండును సుమంత్రుండును ననునెన మండ్రు మంత్రులం బిలిపించి యందు సుమంత్రుం గనుంగొని. 42

తే. మనపురోహితు లగుచున్న మహితమతుల, ఘను వసిష్ఠుని వామదేవుని సుయజ్ఞ ననఘుజాబాలిఁ గశ్యపు మునులమఱియుఁ, దగినవారినిఁ గొనిసమ్మదమునఁ దెమ్ము.

వ. నా విని సుమంత్రుండు వేగ ప్రియ మెసంగం బిలిచి యమ్మునులం దోడ్కొని [1]వచ్చిన. 44

క. జనపతి వారల నుచితా, సనములఁ బెంపెనయ నునిచి సమ్మద మొందన్ [2]గొనకొని పూజించి నయం, [3]బెనయంగా మ్రొక్కి వారి కిట్లని పలికెన్. 45

క. సుతులు మును నాకు లేమిని, మతి నెంతయు వనటఁ బొందిమత్కులహితులన్ సుతులఁ గన నశ్వమేధము, చతురతఁ జేయంగఁ గోరి సమ్మతి మిమ్మున్. 46

మ. ఇటు రప్పించితి నాదుయాగము మనం బింపారఁ జేయింపుఁ డా దట నన్నున్ ముక్క మంది యామునిపతుల్ ధాత్రీశ పెం పొంగ నీ విటు లూహించినబుద్ధి లెస్స తగ నీయిష్టం[4]బ పుష్టంబు గా ఘటియింపం గల నధ్వరోద్యమము వే కావింపు మిం కీ వనన్. 47

వ. దశరథుండును మనోరథసంతోషభరితుం డయి మంత్రుల నాలోకించి. 48

సీ. ఒనరంగ సరయువునుత్తరతీరంబు, నను యజ్ఞవాట మొనర్పుఁ డోలి [5]సంభారువులు దెండు శాంతులు సేయింపుఁ, డధ్వరవైకల్యమరయుచుండు బ్రహ్మరాక్షసకోటి క్రతువిఘ్న మొనర్చు, క్రతుకర్త చెడిపోవుఁ గాన క్రతువు గురువులయానతిఁ బరిపూర్తి వొందఁగా, విధ్యుక్తగతిఁ జేసి వెలయ వలయు మంత్రకోవిదులార సమర్థు లగుచు, మానితాశ్వము విడువుఁ డేమఱక యుండుఁ డశ్వమేధముసేసి యన్వయము పరఁగఁ, దగినపుత్రులఁ గాంచెద ధర్మ మెనఁగ.

వ. అని పలికి యమ్మునుల మంత్రుల వీడుకొల్పి యంతఃపురంబున కరిగి యభిమతం బెసంగ. 50

చ. తనప్రియపత్నులం గడుముదంబునఁ గన్గొని కాంతలార వేఁ దనయులఁ గాంచఁ గోరి యుచితం బగునేమముతోడ నధ్వరం బొనరఁగఁ జేయుచుండెద శుభోన్నతి మీరును దీక్షఁ గైకొనుం డనవుడు సంతసిల్లిరి ముఖాంబుజముల్ వికసిల్ల నత్తఱిన్. 51

సీ. ఏకాంతమున సూతుఁ డిట్లను దశరథుఁ, గనుఁగొని భూమీశ కశ్యపునకుఁ దగ విభండకముని తనయుఁడై పుట్టెడి, నమ్మునీశ్వరునకు ననఘమూర్తి చిరపుణ్యుఁ డగుఋశ్యశృంగుఁడు పుట్టెడు, రోమపాదుం డనుభూమివిభుఁడు

1 వచ్చి యుండటం దెచ్చిన. 2. గనుకనిఁ బూజించి. 3. బెనయఁగ మధురోక్తి వారి. 4 బద్ధ ష్టంబు సంఘటి. 5 సంభారములు.

జనియించి కూఁతు నే|మ్మునికిచ్చి నెమ్మదిఁ, దనయింట నిడుకొని|తనరఁ గలఁడు
నీవు రోమపాదునిపొత్తు|నెఱయఁ జేసి, యతనిఁ బ్రార్థించి యారాజు|నల్లుఁడైన
ఋశ్యశృంగునిఁ దోడ్తెచ్చి|ఋషులు మెచ్చఁ, బుత్రకామేష్టి సేయించి|పుణ్యమహి
క. కులపాలకు లగుపుత్త్రుల, నలువురఁ గనియెదవు నీవు | నను వొందఁగ నం [మ.
చలఘుఁడు సనత్కుమారుఁడు, వెలయఁగ ఋషులసభఁ జెప్పె|విజ్ఞానముతోన్.
వ. అని యిట్లు సనత్కుమారుండు సెప్పినయనాగతవృత్తాంతంబు సూతుండు సెప్పిన
విని మనంబున విస్మయానందభరితుం డగుచు దశరథుండు. 54
క. సూతుఁడ నా కెట్లు తనూజాతులు గలిగెదరు పుత్ర|సంభవభాగ్యం
బేతపము సేసి పడసెద, నాతతమతి విస్తరించి | యంతయుఁ జెపుమా. 55

—ఋశ్యశృంగమునిచరిత్రము.—

క. నావుడు దశరథుఁ గనుఁగొని, భూవర మును రోమపాదు|భూమికి నానా
జీవభయావహ మగుఘోరావగ్రహవిగ్రహం బు|దగ్రం బయినన్. 56
క. పెను పయినయనావృష్టికి, జననాథుఁడు వనటఁ బొంది | సచివుల మఱియున్
జనువారిఁ బురోహితులను, దనసభకుం బిలువఁ బంచి | తగ నిట్లనియెన్. 57
క. మనయంగదేశమునకుం, జనఁగ ననావృష్టిదోష|శాంతులు సేయం
బొనరినయత్నము లేమిటఁ, దనరారఁగఁ జేయుఁ డీరు | దక్షత ననినన్. 58
వ. వార లయ్యంగదేశాధీశు నుద్దేశించి. 59
క. అనఘుఁడు కశ్యపుఁ డన్ముని, తనయుండు విభండకుండు | తత్పుత్త్రుఁడు పా
వనమూర్తి ఋశ్యశృంగుం, డనఘాత్ముఁడు బ్రహ్మచారి | యతులుం డెందున్.
క. తరుణియిదియతఁడుపురుషుఁడు, పురమిదియనియెఱుఁగఁడెపుడుఁ | బూతాత్ముండై
పరమస్వాధ్యాయతపోనిరతిం జరియించుచుండు | నిర్జనవనికన్. 61
ఉ. భూరమణేశ [1]యాఘనతపోవ్రతసంగుని ఋశ్యశృంగునిం
దేరఁగఁ బంపి యాతనికి | ధీనుత నీసుత శాంత నిచ్చినన్
భూరిసువర్షముల్ గలిగి | భూమి సమృద్ధి వహించు నన్న నిం
పారఁగ మీరు వేగ నని | యామునిపుంగవుఁ డెందు నావుడున్. 62
చ. స్థిరమతి ఋశ్యశృంగు నిట | దేరఁగ భూవర యేము చాల మ
ప్పరమతపోధనోత్తముని|పాలికిఁ గాంతలఁ బంపు పంపినన్
సరసతనోక్తి నేఁగి ముని|సత్తముఁ జిత్తము వచ్చునట్లుగా
వరఁకులఁ బెట్టి తెచ్చెదరు | వారవిలాసిను లెన్నిభంగులన్. 63
క. అన విని వారస్త్రీలన్, జనపతి రావించి మీరు | చతురతతోడం
జని ఋశ్యశృంగుఁ గొని రం, డని పుచ్చిన వార లరిగి | యభినవగతులన్. 64
సీ. తరలహారద్యుతుల్ | దంతకాంతులుఁ బర్వ, తరులకు నవపుష్ప|తతులు గాఁగ

---

1 యాఘనతపోవ్రతభంగుని - వారితతపోవ్రతభంగుని.

నధరమరీచులు ♦ హ_స్తరోచులుఁ గ్రమ్మి, వరశాఖులకుఁ బల్ల ♦ వములు గాఁగ
[1]రుచిరదృష్టిప్రభల్ ♦ కచరుచులుఁ బొగలి, కాంతారమునఁ దేఁటి ♦ గములుగాఁగ
సుకుమారతనువులు ♦ సురుచిరబాహులు, [2]బలసి కానకు లతా ♦ వలులు గాఁగ
వారకామిను లావుణ్య ♦ వనము సొచ్చి, మధురమంజులరవము ♦ మనము లింప
రాగములు సేసి పాడుచు ♦ [3]రమణవచ్చి, ఋశ్యశృంగుఁడు మెలఁగెడు ♦ వృతువాటి.
వ. చెంతల నిలిచి కెలంకులఁ బరికించు నెడ. 66
చ. వరముని ఋశ్యశృంగుఁ డట ♦ వచ్చినవారివిచిత్రమూ_ర్తు ల
చ్చెరువడి చూచుచుం జెవులు ♦ సేరిచి గానము వించు నుండె న
_త్తరుణులుఁ జేరి యోపరమ ♦ తాపస యోమునిపట్టి యేల యొ
క్కరుఁడవుఁ జొచ్చి యీవిజన ♦ కాననభూమిఁ జరించె దీ వనన్. 67
క. వినుఁ డేఋగ్యజ్ఞాంగుం, డను పేరను ఋశ్యశృంగుఁ ♦ డనియెడునామం
బున మహిలోఁ బరఁగుదు మ, జ్జనకుండు విభండకాఖ్య ♦ సంయమి యొప్పన్. 68
చ. వెలయఁగ వచ్చినార లిట ♦ వింతతపస్వులు మీరు మానసీ
యులు మిముఁ బూజసేసి సుకృ ♦ తోన్నతిఁ బొందెద నంచు నిష్ఠతోఁ
దలకొని యర్ఘ్యపాద్యములు ♦ దర్భలు నాదట నిచ్చి యోలిమై
ఫలములు కందమూలములు ♦ భ_క్తి నిడం గొని వారు నవ్వుచున్. 69
క. అమృతరుచు లారఁ బాకము, లమరించినమోదకంబు ♦ లాదిగ బహుభ
క్ష్యము లొగి నిచ్చిన నానం, దముతో నందుకొని నమలి ♦ తనిసినమదితోన్.
క. ఈపగిదిఫలము లెన్నఁడు, నేపాలములఁ దరులఁ గాన ♦ మెందుల వివి యీ
తీపులు నిట్టివిచిత్రపు, రూపులు నీఫలము లింత ♦ రుచ్యము లగునే. 71
వ. అని పలుకుచు నమ్మగువలు వీనులు సొగియింపం బాడ నగ్గానంబు విని విని
యెలమిని. 72
క. ఈమధురస్వర వేదం, బే మెన్నఁడు వినము మీకు ♦ నేముని సెప్పెన్
వేమఱు మీతోఁ జదివెద, నోమునివరులార చెప్పుఁ ♦ డొప్పగ నాకున్. 73
క. అని పలికి మఱియు నమ్ముని, తనముందట నిలిచి యున్న ♦ తరుణులవృ_త్త
_స్తనములు హారంబులుఁ జం, దనచర్చలుఁ బోలఁ జూచి ♦ తగ ని ట్లనియెన్. 74
ఆ. నాకుఁబోలెఁ గావు ♦ మీ కురంబున రెండు, వలుఁదగుజ్జుఁగొమ్ము ♦ లలరుచున్న
వఱుతితులసిపూస ♦ లతిసితములు మేనఁ, దనర నలఁదినారు ♦ తావిభూతి. 75
క. [5]ఈకట్టినవల్కలములు, మీ కెంతయు లెస్స లింత ♦ మృదువులు గలవే
యేకుజములనారలొ యివి, మాకును నివి యొసఁగవలయు ♦ మానుగ మీరల్.

1 రుచిదృష్టులఁ గచరుచులును బొదివి కొంతారమునకుఁ దేఁటిదాఁట్లుగాఁగ. 2 బెరసి కానకుఁ దీఁగతురుము గాఁగ. 3 రమణఋశ్య, శృంగు మెలఁగెడి చెంతలఁ ♦ జెలులు నిలిచి. వ. కెలంకులఁ బరికించు నెడ. 4 వలఁతితులసిపూస ♦ లతిశీతలంబులు, దనర. 5 'మీకట్టినవల్కలములు, మే కెంతయు' వనియే

వ. అని యిట్లనేకప్రకారంబుల ముగ్ధాలాపంబు లాడుచుం దమతోఁ గలసి యునికిఁ బరికించి, 77

క. ఒడలెంతయుఁ బులకింపఁగఁ, బుడుకుచు మేలముల మోసఁపుచ్చుచు నమ్మ్రొ
[1]బెడఁగుసిలుగులం బెట్టిరి, పడఁతుక లాఋశ్యశృంగుఁ బార్థివముఖ్యా. 78

వ. ఇట్లమ్ముగ్ధతపోధనుం దమవలలకు లోఁబఱిచి యుచటం దడయ వెఱచి పురంబునకుం జని రంత ఋశ్యశృంగుండును జింతాకులమానసుం డయి తిరుగుచు నెప్పుడు వీరు వచ్చెదరో యనుచు వారు వోయినత్రోవ వారిరాక కెదురుచూచుచు నుండ నమ్మఱునాఁడు. 79

క. మణిఘృణిగణయుతరశనా, ఝణఝణితాగణితరణితచరణాంచితభూ
షణఘోషణరణనవిచ,క్షణకంకణకింకిణీకఝంకృతు లారన్. 80

ఉ. అంగన లేఁగుదెంచి ముని మారఁగఁ గాంచి రధీతవేదవే
దాంగుని సర్వసంయమిముఖాబ్జపతంగుని నిర్జితేంద్రియా
నంగుని లిప్తభూతిలసదంగుని సద్గుణసంగునిన్ వ్రతా
భంగుని [2]సంతతోదితతపఃకృతిచంగుని ఋశ్యశృంగునిన్. 81

క. కనుఁగొని మునిపుంగవ మా,వనమున కేతెంతు గాక వరదుఁడ వై నీ
వనవుడు ననుమతి సేసిన, వనితలు సంతసముఁ బొంది వాంఛలు సెల్లన్. 82

ఉ. మచ్చికఁ గౌఁగిలించి పలుమాఱుఁ గుచంబుల నెత్తి యొత్తుచున్
మెచ్చుగ ముద్దు లిచ్చుచును మేలము లాడుచు బాహుపాశముల్
సెచ్చెరఁ గంఠలగ్నములు సేయుచు మోహితుఁ జేసి నేర్పుతోఁ
దెచ్చిరి దీమముల్ మృగముఁ దెచ్చినకైవడి ముగ్ధసంయమిన్. 83

క. పురమున కమ్మునిఁ దేరఁగ, నురుతరవర్షములు గురిసె నుర్వీశుఁడు స
త్వరగతి నెదురుగఁ జని యా,దరమునఁ గొనివచ్చి యిచ్చెఁ దనసుత శాంతన్.

వ. తగ నిచ్చి బహుప్రకారంబుల మన్నించి. 85

క. [3]తనయల్లునిఁ దనకూఁతుం, దనయింటనె యునిచికొని ముదం బందుచు న
మ్మునివరుని ప్రసాదమ్మునఁ, దనయులఁ గని యున్నవాఁడు తద్దయుమహిమన్.

ఉ. కావున రోమపాదమహికాంతునిపాలికి వేగ మేఁగి సం
భావన లాచరించి తగ మైత్రి యొనర్చి ప్రియంబుతోడ న
బ్భూవరు నీవు వేఁడికొని పుణ్యచరిత్రు బహుక్రియాకలా
కోవిదు ఋశ్యశృంగు నిటకుం గొనివచ్చి [4]మనోహరంబుగన్. 87

తే. పుత్రకామేష్టి సేయించి పుణ్యమహిమఁ
దగినపుత్త్రులఁ బడయుము దశరథేశ

---

1 'బుడికి బిడుంగులఁ గట్టిరి. వ్రా.ప్ర. 2 సంతతోదిత తపఃకృతభంగుని; సంతతోర్జిత తపఃకత్రి చంగుని; సంతతోద్ధిత తపఃశ్రుతిచంగుని. 3 తనయల్లును దనకూఁతుం. 4 మనోరథంబుగన్.

యింతవృత్తాంతమును మున్ను యెఱుఁగఁ గంటి
మును సనత్కుమారుఁడు సెప్ప మునులయెదుర. 88

క. అమ్మునియధ్వర్యుఁడు గా, సమ్మతి హయమేధ మీవు సనఁ జేసి ప్రమో
దమ్మున నలువురఁ గొడుకుల, సమ్మానితగుణులఁ గనుము జగతీనాథా. 89

—దశరథుండు ఋశ్యశృంగు నయోధ్యకుం దోడితెచ్చుట.—

వ. అనవుడు సంతోషభరితమానసుం డయి తనగురుం డగువసిష్ఠుఁ బూజించి యమ్మునీంద్రుననుమతిం జతురంగబలసమేతుం డయి ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ సచివులుం దాను నెడనెడ నదులు వనంబులు గిరులుం గడచి యంగ దేశంబు సొచ్చి రోమపాదునిసమీపంబున దీప్తాగ్నియుంబోలెఁ దేజరిల్లుచున్న ఋశ్యశృంగుని దర్శించి పదంపడి రోమపాదునిఁ బూజించి యతనిచేతఁ దానును బూజితుండయి తదనుమతి నా ఋశ్యశృంగు నతిభక్తి నారాధించి యప్పురంబునఁ గొన్నిదినంబు లుండి యొక్కనాడు రోమపాదుం గనుంగొని. 90

క. జనవర నీసుత శాంతను, మునిపుంగవు ఋశ్యశృంగు ముద మారంగాఁ
బని గలిగి పిలువ వచ్చితిఁ, జనవునఁ బుత్తేర వలయుఁ జన నాపురికిన్. 91

క. అన విని [1]యల్లునిఁ గూఁతుం, జనుఁ డని తగఁ బనిచి యంగజగతీశుఁడు దా
నును దశరథుఁడుఁ [2]గృతాలిం,గనుఁ డయి చన నీడుకొలిపెఁ గాకుత్స్థవిభున్.

వ. అంత నప్పురంబు వెడలి యొక్కదూతుం జూచి నీవు సని నారాక యెఱింగించి పట్టణం బలంకరింపుఁ డని పౌరులకుఁ జెప్పఁ బొమ్మంచుఁ బనిచి రయంబున దశరథుండు నిజపురంబుఁ జేర వచ్చునెడ. 93

ఉ. లాజలు నక్షతంబులు దళత్కుసుమంబులు మీఁదఁ జల్లి నా
నాజయవాదులై జనులు నల్గడ మ్రొక్కుచు వేడ్కఁ జూడఁగా
రాజనిభాననల్ మహితరత్నసమాజవిరాజమానన
రాజనరాజితో నెదురు రాఁ గడుసొంపున వచ్చి మోసలన్. 94

క. భీకరతరభేరీఘం, టాకాహళతూర్యఘోషణములు సెలఁగ న
స్తోకశ్రీకానేకా,నీకంబులు బలసి కొలువ నిజపురి సొచ్చెన్. 95

క. చొచ్చి యట ఋశ్యశృంగుని, నచ్చుగఁ బూజించి తత్ప్రియాంగన శాంతం
జెచ్చెర నంతఃపురికిం, బుచ్చిన నారాజుసతులు పూజించి రొగిన్. 96

వ. ఇట్లు శాంతాసహితుం డగుఋశ్యశృంగునకు నుచితసత్కారంబు లొనరించు చుండఁ బెక్కుదినంబులకుం దనమనోరథం బార వసంతసమయం బాసన్నం బయిన దశరథుండు. 97

సీ. అభివందనము సేసి యతిభక్తిఁ బూజించి, ఘను ఋశ్యశృంగుని ననఘ నీవు
పుత్త్రులు నా కింకఁ బుట్టెడునట్లుగా, హయమేధ మొనరింపు మని వరించి

---

1 యల్లును గూఁతుం. 2 'కృతాలింగను లయి' వ్రా. ప్ర.

వినతుఁడై [1]యాతని § వేదపారగులైన,విప్రుల నర్చించి § విహితగతుల
సకలమునీంద్రులు § సంభావనలు సేయ, నానందభరితులై § యఖిలజనులుఁ
గ్రతువు సేయ నుద్యోగింపు § కడఁకతోడ, నీమనోరథమార ను§ద్దామబలులఁ
దగినపుత్త్రులఁ బడయుము § దశరథేశ,యనిన ముదమంది తనమంత్రి § జనులఁ జూచి.

సీ. ఒనరంగ సరయువు § నుత్తరతీరంబు,నను యజ్ఞవాట మొ § నర్పుఁ డోలి
[2]సంభారములు దెండు § శాంతులు సేయింపుఁ, డధ్వరవైకల్య § మరయుచుండు
బ్రహ్మరాక్షసకోటి § క్రతువిఘ్న మొనర్చ, క్రతుకర్త చెడిపోవుఁ § గాన క్రతువు
గురువులయానతిఁ § బరిపూర్తిఁ బొందఁగా, విధ్యుక్తగతిఁ జేసి § వెలయవలయు
మంత్రకోవిదులార స § మర్థు లగుచు,మానితాశ్వంబు విడువుఁ డే § మఱకయుండుఁ
డశ్వమేధము సేసి య § న్వయము పరఁగఁ,దగినపుత్త్రులఁ గాంచెద § ధర్మ మెసఁగ.

వ. అనిన మంత్రులు నధిపునానతిని సర్వంబు నిర్వహించి విహితక్రమంబున నశ్వంబు విడిచి యెదురుసూచుచుండ సంవత్సరంబు నిండి క్రమ్మఱ [3]వసంతసమయం బాసన్నం బయిన నంతయు దశరథున కెఱింగింప నలరుచు వసిష్ఠు నాలోకించి. 100

చ. ధరణివిభుండు మ్రొక్కి యుచి § తక్రమపూజ లొనర్చి నీవు మ
ద్గురుఁడవు మాకు నెంతయు హి § తుండవుఁ గావున విఘ్న మెద్దియుం
బొరయక యుండ నధ్వరము § పూర్ణముసేయు క్రియాంగకౌశలం
బరుదుగ యజ్ఞభారము స § మస్తము నీయది సుమ్ము నావుడున్. 101

క. సకలమఖకార్యములఁ దక్షక చేసెద ననుచుఁ బలికి § ఖనకులఁ గార్తాం
తికులను శిల్పకరులఁ దక్షకులను నర్తకుల నటుల § గణికాతతులన్. 102

క. క్రతుకర్మనిపుణులు బహుశ్రుతులును మంత్రజపపరులు § శుచులును నియత
వ్రతులును నగువిప్రవరుల, నతికర్మఠు లయినజనుల § నార్యుల మఱియున్.

వ. తగినవారలం గ్రమంబునం జూచి మీరు రాజునాజ్ఞ నిష్టకాసహస్రంబులు దెండు కుండమండపవేదికాదులు నిర్మింపుఁడు వివిధశిల్పంబులు రచియింపుఁడు మహాసనంబులు సత్త్రాగారంబులు పందిళ్లు మఱియునుం దగినగృహంబులు గట్టుఁడు గీతవాద్యనృత్యంబు లొనరింపుఁడు రాజునకు మేలుగా జపశాంతులు సేయింపుఁడు నానాదేశంబులవారికిం బౌరులకు సర్వవర్ణంబులకుం గామక్రోధవశంబున నవజ్ఞలు సేయక భక్ష్యాన్నపానాదులు [4]గడప వలసిన వన్నువలుగాఁ బెట్టుఁడు పనులయెడ నాయాసపడినవారల మిగుల మన్నింపుఁ డే వెంటం గొఱంత లేక యుండ నందఱు నన్నిదెఱంగులఁ బనులుసేయుండనిన నాసకలజనులు మీయానతి యెట్లట్ల సర్వంబు నిర్వర్తించితి మన నమ్మునీంద్రుం డలరుచు సుమంత్రుం బిలిచి యి ట్లనియె. 104

మ. అతిపుణ్యుల్ మిథిలేశుఁడై నజనక § క్ష్మాధీశ్వరుం గేకయ

క్షితిపాలాగ్రణి సింధుదేశవిభుఁ గాశీనాథు సౌవీరు న
ప్రతిమస్నేహుని రోమపాదమహిపుం బ్రాచీనసౌరాష్ట్రభూ
పతులం దక్కినదాక్షిణాత్యనృపులం బాశ్చాత్యభూమీశులన్. 105

క. ధరణి నతిధార్మికుల భూ,వరులఁ దదీయానుచరుల వలసినబంధూ
త్కరముల దశరథునానతి, సరగునఁ గొనిరమ్ము నీవు సమ్మద మారన్. 106

చ. అనవుడుఁ బెక్కురత్నము లుపాయనముల్ గొని యమ్మునీంద్రుశా
సనమున వేగ మేఁగి తగ సర్వమహీశుల నాదరించి తో
కొని యధికప్రమోదమునఁ గొన్ని దినంబుల కేఁగుదెంచి సం
గనుఁగొని యవ్వసిష్ఠుఁ డధికప్రమదంబున జేని కిట్లనున్. 107

క. ధరణీశు లెల్ల వచ్చిరి, [1]వెరవున మన్నించి వారి విడియించితి భూ
వర యజ్ఞము సేయంగా, నరుదె మ్మచట సకలంబు నాయిత మయ్యెన్. 108

క. అనుచు వసిష్ఠుఁడు వలుకను, సునిశితమతి దశరథుండు శుభదినమున శాం
తను ఋశ్యశృంగునిం గో, డ్కొని క్రతువాటంబు సొచ్చెఁ గోరిక లారన్.

తే. ఇట్లు సొచ్చి యద్దశరథుఁ డింద్రుకరణిఁ, బావనస్నానుఁడయి దీక్షఁ బరఁగఁ బూని
తనకుల స్త్రీలు దాను సంతసము లార, నలరుచుండ నానాఁటి కయ్యజ్ఞభూమి.

ఉ. బాలురు వృద్ధు లంధులు విపన్నులు రోగులు యోగు లోలి భూ
పాలురు ఋత్విజుల్ మునులు బ్రాహ్మణు లార్యులు బంధు లుత్తమ
స్త్రీలు సమస్తజాతులును జేరి తగం దమయిండ్లకై వడిఁ
మే లగునన్నపానములు మెచ్చొదవంగ భుజించుచుండఁగన్. 111

క. కలయఁగ నయ్యాయిజనములు, వలసినవంకల సువర్ణవస్త్రాభరణా
దులు వెండి లబ్ధసంపద, లొలయఁగఁ జిత్తమునఁ దనివి నొందుచు వెలయన్.

క. మండితమణిమయకాంచన, కుండలమండనవిశిష్టగురుతరరోచుల్
గండస్థలముల నెరయుచు, నుండఁగ నయ్యజ్ఞయాజకోత్తము లొప్పన్. 113

వ. సకలమఖకలాకోవిదు లగువసిష్ఠప్రముఖులును భూసురోత్తములును ఋశ్యశృం గునిం బురస్కరించుకొని యజ్ఞకర్మారంభసంరంభం బెసంగ విహితక్రమంబున గరుడోభయపక్షంబులుగా నిష్టకాచయనంబు లొనర్చి యందగ్నులు ప్రవృద్ధం బులు సేసి ప్రవర్గ్యోపసవప్రాతస్సవనమధ్యందినసవనతృతీయసవనంబు లను ష్ఠించి యేకవింశత్యరత్నిప్రమాణంబు లయిన యాతేసిబిల్వఖదిరపలాశయూపం బులును రెండు దేవదారుయూపంబులు నొక్క శ్లేష్మాతకయూపంబునుంగా ని రువదియొక్కయూపంబు సంస్థాపించి వస్త్రభూషణమాల్యగంధాలంకృతంబుఁ జేసి శోభనార్థంబుగాఁ గొన్ని కాంచనయూపంబులు తిరిగిరా నిడి చతుష్పాదం బులుం బక్షులుం జలచరంబులుఁ గా మున్నూఱుపశువులు పరివేష్టింపఁ బూర్వ

1 మఱియును మన్నించువారి మన్నించితి; "మరియాదల నెల్ల వారి మన్నించితి" అ. ప.

విస్పష్టసమానీతాశ్వరత్నంబు నడుమ నిడి యుక్తక్రమంబున మున్నా యుపశువుల విశసించి యేయే దేవతల కేయేమంత్రంబుల నేయేపశువులపలలంబు లర్హంబు లాయాదేవతల కాయామంత్రంబుల నాయాపశువులపలలంబు లాహుతులు సేసి మఱియుం గౌసల్యాదేవి చేతిఖడ్గత్రయంబునం బక్షిసహితంబుగా నశ్వంబు విశసించి యధ్వర్యూద్గాతృహోతలు హయంబు యజనంబుకడకుం జేర్ప యాజకు లాయశ్వంబువప వెలికి వేదోక్తక్రమంబున నాహుతులు సేయ నావపాధూమగంధంబు లాఘ్రాణంబు సేసి యఖిలభూపాలురుం బాపంబులం బాయ నున్న యయ్యశ్వంబు సర్వాంగంబులు విహితమంత్రపూతంబులుగా నగ్ని కాహుతులు సేయుచుం బ్రథమచతుష్టోమద్వితీయోక్తతృతీయాతిరాత్రజ్యోతిష్టోమాయురభిజిద్విశ్వజిదప్తోర్యామాదిక్రతుసమేతంబుగా నస్ఖలితమంత్రతంత్రంబుల నయ్యశ్వమేధం బహూపక్రియాకలాపంబుగాఁ బరిసమాప్తిఁ బొందింప దశరథుండు మనోరథలభ్యమానమానసుం డగుచు నధికానందంబుతోడ నధ్వరదక్షిణల కొఱకు. 114

క. చన హోతకుఁ బ్రాగ్దేశం,బును బ్రహ్మకు దక్షిణంపుఁ బుడమియు నధ్వ
ర్యునకుం బశ్చిమదేశం,బును నుద్గాతకు నుదీచ్యభూమియు నిచ్చెన్. 115

తే. ఇచ్చి మఱియుఁ దక్కినవారి కి[1]కిట్ల యోధ్య,యొకఁడు దక్కంగఁ దక్కిన సకలభూత
లమును నందంద యిచ్చినఁ బ్రమద మంది, వార లాదశరథమహీశ్వరునితోడ.

క. ఏ మెన్నఁ డనుష్ఠానము, నేమంబులు దీర్తు మెప్పుడు నియమితవేదో
ద్దామాధ్యయనము సేయుదు, మే మెక్కడ భూమి యేలు టెక్కడ మాకున్.

క. భూమికిఁ దగుమూల్యముగా, హేమము లొండె మణు లొండె నీప్సితధేను
స్తోమము లొండెను నిమ్మా,భూమండల మీవ యేలు పోఁడిగ ననినన్. 118

వ. అగుఁ గాక యనుచు ముదితాత్ముం డయి దశరథుండు పదిగోట్లు సువర్ణంబులును నలువదిగోట్లు రజతంబులును వసిష్ఠఋశ్యశృంగాదిఋత్విజులకు నొసంగి మఱియుం దక్కినభూసురోత్తములకుఁ గోటిసువర్ణంబులు ననేకదివ్యాంబరాభరణంబులు నిచ్చి యమ్మునులకు దండప్రణామంబు సేసి సకలభూసురోత్తములు నాశీర్వాదంబులు సేయ సంతోషభరితమానసుం డయి. 119

క. జనవిభుఁడు ఋశ్యశృంగునిఁ, గనుఁగొని యనఘాత్మ పుత్రకామేష్టి ప్రియం
బునఁ జేయుఁడు మీ రనవుడు, మునివరుఁ డౌఁగాక యనుచు ముదితాత్ముండై.

వ. నానామంత్రపూతంబులుగా నాహుతుల నగ్ని నిడుచుం బుత్రకామేష్టి సేయం దొడంగిన. 121

—బ్రహ్మేంద్రాదిదేవతలు నారాయణుని భూమి నవతరింపం బ్రార్థించుట.—

క. అంత హవిర్భాగంబుల, నెంతయు సంతసము నొంద నేతెంచి నభా
భ్యంతరముననుండి సురల్, చింతించిరి రావణుండు సేసినబాధల్. 122

తే. అట్లు చింతించి యాసుర ౹ లజునితోడ, ధాత నీప్రసాదంబు త౹ద్దయును బడసి
యఖిలజనులకు నవిజయ్యుఁ౹డగుచు నిపుడు, రావణుం డనువాఁడు గ౹ర్వంబు మె
క. వాసవసురమునిగంధ,ర్వాసురయక్షావనీసు౹రావలి నెపుడుం [ఱసి.
¹గాసిల నలఁచుచు నుండఁగ, వేసరితిమి వాఁడు సేయు౹వికృతుల కెదలన్. 124
వ. వానిం బేర్కొన్న. 125
క. కడ లెత్తి మ్రోయ వెఱచును, జడనిధు లినుఁ డెండ గాయ ౹ శంకిలు వానిం
బొడఁగను నెడ వాయువు లుర,వడి వీవక యడఁగు గిరులు ౹ వడవడ వడఁకున్.
క. నీవరకారణమున నా,రావణుచే ముజ్జగములు ౹ ప్రలయము వొందుం
గావున వానిఁ వే ని, ర్జీవునిఁ జేయంగ నీవు ౹ చింతింపు మజా. 127
వ. అనవుడుఁ గమలాసనుం డనిమిషులం గనుంగొని. 128
క. సురయక్షాసురగజనీ,చరకిన్నరసిద్ధసాధ్య౹చారణవిద్యా
ధరగంధర్వాదులచే, మరణము నొందండు వాఁడు ౹ మావరశక్తిన్. 129
క. నరులనలనఁ జాకుండఁగ, వర మడుగఁగ మఱచె నన్ను ౹ వాఁ డవమతిమై
ధరలో నటు గావున సం,గరమున నరుచేతఁ జచ్చు ౹ గర్వం బడఁగన్. 130
మ. నరసింహాకృతిఁ బూని భీకరగతిఁ ౹ నారాయణుం డుద్ధతో
ద్ధురబాహాబలుఁ డై హిరణ్యకశిపుం ౹ దున్మాడి సంప్రీతి నా
దర మారఁగ సురకోటిఁ బ్రోచెఁ దగ నా ౹ దైత్యాధినాథుండ యి
ద్ధర జన్మించెను రావణుం డనఁ బుల౹స్త్యబ్రహ్మకుం బుత్రుఁ డై. 131
క. దురమున దశకంఠుని వెసఁ, బరిమార్చి సమస్తసురలఁ ౹ బాలించు ధరన్
నరుఁడయి విష్ణుఁడు మన మా,హరి శరణము సొత్త మనఁగ ౹ నంతటిలోనన్.
లయగ్రాహి. వక్షమున శ్రీసతియు ౹ నక్షులశశాంకజగ౹దక్షులుఁ ద్రిలోకకర౹ణాక్షముఁడు నాభిం
గుక్షి భువనంబులును ౹ బక్షిపతి కేతువున ౹ లక్షితకరంబుల వి౹పక్షకులశిక్షా
దక్ష మగుచక్రమును౹ఋక్షపసదృక్షసువ౹శక్ష మగుశంఖమును౹నీక్షకులకుం బ్ర
త్యక్షములుగాఁగఁగమ౹లాక్షుఁడరుదెంచెను స౹మక్షదివిజావలికి౹నీక్షణము లార
క. హరి కప్పుడు మ్రొక్కుచు సురు,చిరమతి సన్నుతులు సేసి ౹ చెప్పంగఁ దొడం[న్.
గిరి గీర్వాణులు దశకం,ధరుచేతం దమకు నయిన౹దారుణబాధల్. 134
సీ. అఖిలేశ రావణుం ౹ డనురాక్షసేశుండు, బ్రహ్మవరంబునఁ ౹ బ్రబలుఁ డగుచు
నందనవనమున ౹ నలువొంద విహరించు,నప్సరస్సంఘంబు ౹ నదరి త్రుంచె
మునుల విదారించెఁ ౹ గనలి గంధర్వులఁ, బరిమార్చె దనుజులఁ ౹ బరిభవించె
²నమరుల నిర్జించె ౹ నసురుల భంజించె, యక్షులఁ దోలె గు౹హ్యకులఁ బఱపె
వానిదాడి కోడి ౹ వచ్చితి మిచటికి, నిను శరణుసొరఁగ ౹ నీవు కరుణ

---

1 గాసిలి నలంపుచుండఁగ; గాసిఁగ నలంపుచుండఁగ.

2 'అహికోటి మర్దించె ♦ యాతుధానుల దక్క,నఖిలభూతంబుల ♦ నాక్రమించె' అని పా.

నభయ మిచ్చి మమ్ము | నాదరింపుము మాకు, దేవ గతియు నీవ | దిక్కు నీవ.

క. నరుచేతఁ దక్క వాఁ డొం, డొరుచే నీల్గండు దశర|థోర్వీశసతుల్
[1]సిరికిన్ వాణికి గౌరికి, సరి యయి యున్నారు పుణ్య|సదమలమతులన్. 136

క. చతురంశంబుల మనుజా, కృతు లలవడఁ బూని యధిక|కృపఁ బంక్తిరథ
క్షితిపతిసతులకు నలువురు, సుతు లయి జనియింపవలయు | సురహిత మెసఁగన్.

ఉ. కావున మర్త్యరూప మిలఁ | గైకొని పావనుఁ డైన రాఘవ
త్మావరపుత్త్రుఁ డై పోడమి | చండపరాక్రమలీల లోకవి
ద్రావణు రావణుం దునిమి | ధర్మ మెలర్ప సమస్తదేవభూ
దేవగణంబులన్ మనుపు | దిక్కుల నీనిజకీర్తి వర్ధిలన్. 138

చ. అన విని మీర లింక భయ | మందక నెమ్మది నుండుఁ డే నిలన్
మనుజుఁడ నై జనించి సుత|మంత్రిసహోదరవాహినీసుహృ
జ్జనసహితంబు గాఁగ సుర|శత్రుని రావణుఁ ద్రుంచి కీర్తి గై
కొని తగ వర్షముల్ పదునొ|కొండుసహస్రము లుర్వి నేలెదన్. 139

వ. అని పలికి సర్వలోకేశుం డగులక్ష్మీశుండు నిజలోకంబున కరిగెఁ దదనంతరంబ.

క. అతినుత మగు నాక్రతువున, వితతోద్గతహోమధూమ|వితతులు నానా
తతఘృతధారాహుతివ,ర్ధితపావకశిఖలు గలయ | దీప్తంబులుగన్. 141

—ప్రాజాపత్యపురుషుండు దశరథునకుఁ బాయసాన్నం బిచ్చుట.—

వ. అప్పు డప్పావనహోమాగ్నివలనం గృష్ణవర్ణుండును రక్తాంబరధరుండును రక్తాననుండును దుందుభిస్వనుండును స్నిగ్ధహర్యక్షసదృశరోముండును దివ్యభూషణభూషితుండును దివాకరసమాకారుండును దీప్తానలశిఖోపమానుండును నగు నొక్కదివ్యపురుషుండు గలధౌతమయపాత్రాంతరితపవిత్రహేమపాత్రంబు హస్తంబున నమర వెడలి దశరథు నీక్షించి యేను బ్రాజాపత్యపురుషుండ దేవనిర్మితంబును నారోగ్యవర్ధనంబును బుత్త్రోత్పత్తికరంబును నగు నిప్పాయసంబు నీప్రియపత్నుల కొసంగు మంచుఁ బలికి. 142

క. తన కవ్విభుఁడు ప్రదక్షిణ, మొనరించి నమస్కరింప | [2]నుజ్జ్వల మగు కాం
చనపాత్ర మిచ్చి వేగం, బున నాపురుషుం డదృశ్య|పురుషుం డయ్యెన్. 143

చ. జనవిభుఁ డంత నెంతయును | సంతస మందుచుఁ గాంక్షతోడ ని
ర్ధనుఁడు ధనంబు గన్నగతిఁ | దత్పరమాన్నసువర్ణపాత్రముం
గొని చని యాత్మపత్నులకుఁ | గోర్కిగ నా వరపాయసాన్నముం
గనుకని రెండుభాగములు | గా నొనరించి తగంగ నందులోన్. 144

తే. సగము కౌసల్య కిచ్చియా | సగములోన, సగముఁ గసుమిత్రకునిచ్చి | చనఁగనున్న
సగముకైకకునిచ్చియా | సగములోన, సగముమఱిసుమిత్రకు నిచ్చె | సమ్మదమున

1 సిరికిన్ హ్రీకిని గిరికి. 2 నొదవ మగు కాం,

క. ఆపాయసానుభవమున, భూపాలునిసతులు గర్భ।ములు దాలుప ధా
త్రీపతి పత్నులఁ గనుఁగొని, యేపారుముదంబుతోడ। నెసఁగుచు నుండెన్. 146

క. అమరులుఁ దమమఖభాగము, లమరఁగఁ గొని యమరపురికి। నరిగెడిచో న
య్యమరుల నందఱఁ గనుఁగొని, యమరజ్యేష్ఠుండు పలికె। నర్మిలితోడన్. 147

క. ఆదట లోకముఁ బ్రోవఁగ, మేమురతరకరుణతోడ। మేదినిపైఁ బ
ద్మోదరుఁ డుదయించుఁ జుఁడీ, యాదేవునకున్ సహాయ।మారఁ గడంకన్. 148

క. ఏ నావులించునెడ నా, యాననమున జాంబవంతు। నతివిక్రమస
మ్మానితు మును పుట్టించితి, మానుగ మీరును నిజాంశ।మహిమలు వెలయన్.

క. కిన్నరవిద్యాధరసుర, పన్నగగంధర్వయక్ష।భామలయం ద
త్యున్నతబలు లగుకపులం, జెన్నుగ మీముఁ బోలువారి।సృజియింపుఁ డిలన్.

సీ. అని పల్కనగుఁ గాక। యని నాకమున కేఁగి, యనురక్తిఁ బాకశా।సనుఁడు వాలి
నర్కుండు సుగ్రీవు। ననిలుండు హనుమంతు, ననలుండు బలవంతుఁ।డైన నీలు
సింధునాథుండు సు।షేణు విత్తేశుండు, గంధమాదను విశ్వ।కర్మ నలునిఁ
బరఁగఁ బర్జన్యుండు। శరభుని సురమంత్రి, తారు నశ్వినులు మైం।దద్వివిదుల
బాఁతిఁబుట్టించి రతిచండ।బలులఁ గపుల, మఱియుఁ దక్కినమునిజనా।మర్త్యయక్ష
గరుడకిన్నరభుజగకిం।పురుషభూత, చారణాప్సరోగణసిద్ధ।సాధ్యతతులు. 151

చ. కులగిరు లెత్త దిక్కరులఁ। గూలఁగఁ గన్నఁగ వీఁక నంబుధుల్
గలఁపఁగ నింగి మ్రింగఁ ద్రిజ।గంబులు గ్రుమ్మరఁ గాలమృత్యువుల్
గెలువఁగ బాడబానలముఁ। గేల నడంపఁగ శేషుఁ బట్టి పెం
దలఁ దలసుట్టు సుట్టికొనఁ। దద్దయు శక్తులు గల్గువారలన్. 152

వ. మఱియుఁ బర్వతాకారులుఁ బర్వతోత్పాటనప్రచండదోర్దండులుఁ బర్వతపాషాణ
పాదపయోధులును నఖదంష్ట్రాయుధులును సుపర్ణానిలబలసంపన్నులుఁ గామ
రూపులు నగువీరవానరుల నాగగంధర్వవిద్యాధరాప్సరస్సంఘగోలాంగూలవాన
రస్త్రీలవలన ననేకలక్షకోటిసంఖ్యలు గలుగువలీముఖోత్తములం బుట్టించి రందుఁ
గొందఱు వాలిసుగ్రీవులఁ గొందఱు నలనీలహనుమంతులం గొలిచిరి గొందఱు
ఋక్షవంతంబున నానాశైలకాననంబుల విహరించుచుండి రయ్యందఱకును
నధిపుండై వాలి వాలుచుండు. 153

క. తనయాగము పూర్ణముగా, జననాథుఁడు సకలజనుల। సంభావన వీ
డ్కొని ఋశ్యశృంగుఁ దోడ్కొని, తననగరికి సతులతో ము।దంబున నరిగెన్.

వ. అరిగి వసిష్ఠాదిమునుల ఋశ్యశృంగు బహుప్రకారంబులఁ బూజించి వీడ్కొలిపి
సుఖంబున రాజ్యంబుసేయుచుం గోర్కులడరం బుత్రోత్పత్తి కెదురుచూచుచున్న
యెడ. 155

—శ్రీరామభరతలక్ష్మణశత్రుఘ్నులజననము.—

సీ. వెలయఁ బండ్రెండవ నెలయందుఁ జైత్రపు, సర్వసుబుధశుద్ధ నవమినాఁడు
పంచగ్రహంబులు పరఁగ నుచ్చస్థాన, గతులుగా గురుసుధాకరులు గూడఁ
గర్కటకాఖ్యలగ్నమునందుఁ గౌసల్య, [1]హరి కర్ధ మగురాము నమరఁ గనియె
గురువారమునఁ జారుతరమీనలగ్నంబు, నను బుణ్యదశమిదినమునఁ గయిక
పద్మనాభునంశంబున భరతుఁ గనియెఁ, గర్కటకలగ్న మాశ్లేష కావ్యవార
మమర నేకాదశిని విష్ణునంశమున సు, మిత్రలక్ష్మణుశత్రుఘ్ను మెఱయఁ గనియె.

క. సుర లపుడు పుష్పవర్షము, గురిసిరి మొగి నప్సరసలు గొమరారఁగ నా
డిరి గంధర్వులు పాడిరి, సురదుందుభు లోలి మొరసె సురుచిరభంగిన్. 157

మ. సతతాకీర్ణము లై పురిం జెలఁగె నిస్సాణౌఘనాదంబు[2]లుం
దతరాగాన్వితమంత్రనాదములు నుద్యత్సూతవందిస్తవో
ర్జితనాదంబులు గీతనాదములు యోషిన్నృత్యభూషాసమం
చితవాద్యస్ఫుటనాదముల్ బుధజనాశీర్వాదనాదంబులున్. 158

వ. ఇట్లనేకప్రకారంబుల సకలజనులు నభినందింపఁ బుత్రమహోత్సవంబు నిర్వర్తించి దశరథుండు పరిపూర్ణమనోరథుండై సూతవందిమాగధులకుం బసదనంబు లొసంగి భూసురోత్తములకు బహుసువర్ణంబులుఁ బెక్కుగోవులు ననేకరత్నంబులు దానంబులు సేసి సకలజనుల నిష్టాన్నపానాదులం దృప్తులం జేసి పదంపడి వసిష్ఠునిం బిలిపించి పండ్రెండవదినమునం బుణ్యాహవాచనపూర్వకంబుగా జాతకర్మంబులు సేయించి నామకరణంబు లొనరింపు మనుచుం బలికిన నమ్మునివరుండు.

ఆ. ఘను నగ్రతనయు రాముం, డనుచుం గైకసుతు భరతుఁ డనుచు సుమిత్రా
తనయులఁ గ్రమమున లక్ష్మణుఁ, డనుచును శత్రుఘ్నుఁ డనుచు నాఖ్యలు సేసెన్.

సీ. అంత బాలక్రీడ లాదిగాఁ దమలోనఁ, గవగూడి రామలక్ష్మణులు భరత
శత్రుఘ్నులును [3]బాల్యసఁగ వేదశాస్త్రముల్, చన ధనుర్వేదంబు సకలకళలు
నభ్యసించుచు నాయుధాభ్యాసములు వాహ, నారోహణాదులు నాస్థతోడ
నలవరించుచు వార లన్యోన్యరాగు లై, యమర నేకగ్రీవు లగుచు గురుల
కెలమి శుశ్రూష సేయుచు నెల్లజనులుఁ, బొగడ ధీరులు శూరులై బుద్ధి నీతిఁ
బుణ్యమునఁ దేజమునఁ బేర్మిభూతి నఖిల, సుగుణముల నొప్పుచుండిరి సొంపు లెసఁగ.

వ. అంత నొక్కనాఁడు. 162

క. గుణకర్షజనితపరుష, వ్రణకిణపటుబాహుయుతుల వాజిగజారో
హణకఠినాంగుల సతతో, ల్బణశస్త్రాభ్యాసకలితలఘుతరతనులన్. 163

ఆ. తనయులఁ గనుఁగొని జనపతి, మునుకొని వేడుక వివాహములు సేయఁగ యౌ
వనకాల మయ్యె ననుచుం, దనమదిఁ దలపోయుచుండెఁ దత్సమయమునన్. 164

---

1 హరికంశమగు. 2 లుద్ధతదాసాన్విత. 3 'నోలి సరి వేద' వ్రా. ప్ర.

—❀ విశ్వామిత్రుండు దశరథుం గానవచ్చుట. ❀—

మ. ధరణీశుం గన గాధిపుత్రుఁడు సము।ద్యత్పుణ్యగాత్రుండు భా
సురచారిత్రుఁడు సర్వసంయమిజన।స్తోత్రైకపాత్రుండు సు
స్థిరసంపూర్ణతపఃపవిత్రుఁ డురుసం।దీప్తప్రభామిత్రుఁ డ
ధ్వరసంపూజితవీతిహోత్రుఁ డగువి।శ్వామిత్రుఁ డేతెంచినన్. 165

క. కని ద్వారికుఁ డురవడిఁ జని విశ్వామిత్రుఁ డిటకుఁ । జనుదెంచినవాఁ
డనుడుఁ బురోహితయుతుఁ డై, జననాథుఁడు వాసవుండు । చతురాస్యునకున్.

క. ఎదు రేఁగినగతి నమ్ముని, కెదురుగఁ జని మ్రొక్కి యర్ఘ్య । మిచ్చి ప్రమోదం
బొదవఁగ నుండం గనుఁగొని, హృదయం బలరఁగ మునీంద్రుఁ । డి ట్లని పలికెన్.

క. దశరథ నీకుం బ్రజలకుఁ, గుశలమె సుతబంధురాష్ట్ర।కోశంబులకుం
గుశలమె వసిష్ఠ నీకుం, గుశలమె మునులార మీకుఁ । గుశలమె యనినన్.

క. అందఱుఁ గుశలము లన న,య్యందఱుఁ దోడుకొని వచ్చి । యర్హాసనులై
యందఱు గృహమున నుండఁగ, నందఱుఁ బూజించె నృపతి । యనురాగమునన్.

వ. అప్పుడు దీప్తాగ్నియుంబోలెఁ దేజరిల్లెడువిశ్వామిత్రు నవలోకించి. 170

సీ. అమృతంబు సంప్రాప్త । మైనచందంబున, మరుభూమి నురువృష్టి । గురిసినట్లు
[1]నిఱుపేద కర్థంబు । నెఱయఁ గల్గినభంగి, నంబురాశికిఁ బర్వ । మైనకరణి
ననురూపసాధ్వియం।దనపత్యునకుఁ బుత్ర,జనన మబ్బినమాడ్కి । మునివరేణ్య
నీశుభాగమనంబు । నేఁడు నా కిటఁ గల్గెఁ, గాన ధన్యుఁడ నైతిఁ । గంటిఁ గీర్తి
యెల్లపుణ్యభోగములు నా । కెదురువచ్చె, శుభచరిత్రుండ వతితప।శ్శుద్ధమతివి
పరమపాత్రుఁడ వగునీకు । భక్తితోడ, నేమి యడిగిన నిచ్చెద । నెలమి వేఁడు.

క. అనవుడు వసిష్ఠశిష్యుఁడు, వనఘుఁడ వతిసత్యధనుఁడ । వర్కాన్వయసం
జనితుఁడవుఁ గాన యిటకుం, జనుదెంచితి నాదుకోర్కి । సమకూర్పు తగన్. 172

చ. ఇరువురు రక్కసుల్ సవన । మెప్పుడు నే దొరకొంటి నంతలోఁ
బరిగొని వచ్చి వేదికల।పై రుధిరంబులు నల్లి మాంసము
ల్నెరపుచు యజ్ఞవిఘ్న మవ।లీల నొనర్తురు సారెసారెకుం
గెరలి శపింప వారిఁ బరి।కించి తపోవ్యయ మోర్వలేమిచేన్. 173

క. [2]దశరాత్రసవనమునకుం, గుశలత సేయంగ వలయుఁ । గుటిలనిశాటుల్
భృశగతిఁ జెఱుపక యుండను, దశరథ నీసుతుఁడు వారి । దక్షతఁ దునుమన్.

క. కావున నప్పాపాత్ముల, వేవేగ వధించి లోక।వినుతులు పొందన్
నీవరపుత్రుని రాముని, భూవర ప్రియమార నాకుఁ । బుత్తెమ్ము తగన్. 175

ఉ. బాలుఁ డశక్తుఁ డీతఁ డను।భావము మాను మితండు సర్వది
క్పాలకపాలనక్షమనృ।పాలుఁడు [3]నానతవిద్విషత్క్ష్మా

1. 'నిఱుఁపేద' వ్రా. ప్ర. 2 దశరాత్రము సవనమునకుఁ. 3 'దారితదేవవిద్విషత్పాలుఁడు' వ్రా. ప్ర.

పాలుఁడు లోకపాలుఁడుఁ గృ§పాళుఁడు సజ్జనపాలుఁ డన్యభూ
పాలుర యజ్ఞపాలనకుఁ § [1]బాడిగ నేనిటు గోరి వత్తునే. 176

చ. అలఁతిగఁ జూడ కీతనిమ§హాత్త్వ మెఱుంగు వసిష్ఠుఁ డీమహా
బలుఁడు మదీయయాగపరి§పాలనదక్షుఁడు దుష్టరాక్షసా
వలిమెడ నిర్భయుండు మది § వందకు నీసుతు వజ్రవర్మ మై
యలవడఁ గాచి తెచ్చెద స§మగ్రతరం బగుమేలు నిచ్చెదన్. 177

వ. అని యిట్లు విశ్వామిత్రుండు పలికిన. 178

క. కువలయపతి కపుడు తనూ,భవుఁ బుత్తె మ్మనుమునీంద్ర§భాషణము ఘన
శ్రవణవిదారణదారుణ, రవ మై వినిపింప మూర్ఛ § [2]గ్రక్కున ముంపన్. 179

వ. సింహాసనచలితుం డగుచు దశరథుం డల్లన తెలిసి. 180

క. ఉల్లము జల్లన నెంతయుఁ, దల్లడ మందుచు విషాద§తప్తుం డగుచుం
బెల్లుగ భయమును బ్రేమయు, మల్లడిగొన మౌనిఁ జూచి § మనుజేశుఁ డనున్.

క. బాలుఁ డకృతాస్త్రుఁ డబలుం, డాలంబుల తెఱఁగు లెఱుఁగఁ § డరుల జయింపం
జాలునె నిశాటవికటా,భీలాకారములు చూచి § బెగ్గిలకున్నే. 182

క. పరనిజశక్తు లెఱుంగఁడు, గురుతరశస్త్రప్రయోగ§కుశలుఁడు గాఁడు
ద్ధురరిపుసాధనహేతులకుఁ, దెరలఁగ సైరింపఁ గలఁడె § దృఢదేహుం డై. 183

క. అఱువదివేలబ్దంబులు, నెఱయఁగ మని సుతులఁ గనని§నెవ్వగ చేతన్
మఱుఁగుచు జర మేనం గ్రి,క్కిఱియఁగఁ దటి దప్పి సుతుల § [3]ని ట్లేఁ గంటిన్.

వ. ఆసుతులలోన. 185

క. రాముం డగ్రతనూజుఁడు, రాముఁడు కులవర్ధనుండు § రాముఁడు ప్రియుఁ డే
రామునిఁ బుత్తేఁ జాలను, రాముని నేఁ బాసి క్షణము § బ్రదుకఁగ నోపన్.

క. పదియేనేఁడులబాలుని, సదమలగుణుఁ గాకపక్ష§సంయుతు ని ట్లే
నదయతఁ బుత్తేఁ జాలను, సదయుఁడ వగు రామువలన § సంయమివర్యా. 187

క. అక్షౌహిణిసామంతుల, నీక్షణమునఁ గొనుచు వేగ § మే వచ్చెద నా
రాక్షసుల కెదిరి నీమఖ,రక్ష యొనర్చెదను ధరను § బ్రదికినదాఁకన్. 188

వ. అట్లు గాకున్న. 189

క. నానందను నొక్కనిఁ జను,నా నామది నోరదు గాన § నందనుతోడన్
నానాసేనలతో నట, కే నేతెంచెదఁ గడంక § నేఁగు మునీంద్రా. 190

వ. అని పలికి. 191

శా. ఆరాత్రించరు లెవ్వ రెవ్వఁడు మఖా§పాయంబుఁ బొందింపఁగా
వారిం బంచినవాఁడు వారలబల§వ్యాపార మేచంద మా
క్రూరాఘాన్వితవృత్తు లెవ్వనిసుతుల్ § ఘోరాజిలో వారి నా

1 బాలుగ; బాలుర. 2 గ్రిక్కున. 3. నెట్లో.

కేరూపంబున నోర్వ శక్యము మనం। బింపారఁ జెప్పం డనన్. 192

క. వారలు రావణుఁ బంచిన, వారలు మఖహర్త లగుచు। వర్తింతు రిలన్
మారీచసుబాహులు వా, రారయ సుందోపసుందు। లనువారిసుతుల్. 193

వ. అని పలుక నతిభీతుం డగుచు దశరథుం డంతర్గతంబున. 194

క. అక్కట నాశిశు వెక్కడ, రక్కసు లెక్కడ మహోగ్ర। రణ మెక్కడ నా
రక్కసుల గెలుచు టెక్కడ, నిక్కార్యము లేల పొసఁగు। నిట్టివి గలవే. 195

వ. అని వితర్కించి. 196

ఉ. రావణచోదితప్రబల। రాక్షసు లీక్షణభీషణాకృతుల్
దేవగణోగ్రయుద్ధములఁ। దేఱినవీరు లుదగ్రులై నమా
యావులు గామరూపులు భ। యంకరకోపులు లోకభైరవా
రావు లుదగ్రవిగ్రహక। రద్విషదాక్రమవిక్రమక్రముల్. 197

క. ఆరావణచోదితు లగు, మారీచసుబాహు లుగ్ర। మనుజాహారుల్
వారల మనుజులు మార్కొను, వారా దేవేంద్రుఁ డాజి। వారికి వెఱచున్. 198

క. ఏ మున్ను వెఱతు నట రా, రాముఁడు శిశు వంతకంటె। రాముని వెఱతున్
మామీఁదఁ గరుణసేయు సు, ధీమయ మగ్గురుఁడ విష్ట। దేవత వరయన్. 199

చ. అనవుడు నగ్నిలోన ఘృత। మాహుతి వోసినమాడ్కి మండి నె
క్కొనుఁ బెనుఁగిన్కతోఁ బలికెఁ। గోరిక లిచ్చెద నంచు నిచ్చతోఁ
జన మును వల్కి బొంకెదు మృ। షావచనుల్ నినుఁ జూడఁ గాదు పెం
పొనరఁగ నీవు నీహితులు। నున్నతి నుండుఁడు పోయి వచ్చెదన్. 200

క. అని కౌశికుఁ డలుగఁగ మే, దిని గంపించెను సమస్త। దేవతలు భయం
బునఁ బొందిరపుడు లోకము, మునుకొని బెగడుట వసిష్ఠ। ముని గని నృపుతోన్.

ఉ. ప్రాకటధర్మమూర్తి వతి। బంధురసత్యయశోధనుండ వి
క్ష్వాకుకులప్రసూతుఁడవు। సమ్మతి నిచ్చెద నంచుఁ బల్కి నీ
వాకృతి నీకు బొంకు టది। యర్హమె బొంకిన సర్వధర్మముల్
వే కడతేఱి పోవె యురు। విశ్రుతకీర్తియు మాసి పోవదే. 202

సీ. ధరణీశ దక్షుని। తనయలు జయయు సుప్రభయు నాఁగ భృశాశ్వ। పత్నులందు
జయ కామరూపులు। సత్వసంపన్నులు, నసమాస్త్రరూపులు। నైనసుతులఁ
బరఁగ నేఁబండ్ర సు। ప్రభ శస్త్రరూపులై, భాసిల్లుసుతుల నేఁ। బండ్రఁ గనిరి
దైత్యవధార్థమై। తనర నాశస్త్రాస్త్ర, వితతి నీతఁడు రాజ్య। వేళఁ బడసె
మఱియు నన్యశస్త్రాస్త్రముల్। మది సృజింప, నేర్చు నిర్జరాదులకంటె। నిఖిలలోక
సకలశస్త్రాస్త్రజాలముల్। సాల నెఱుఁగు, నితఁ డెఱుంగనియస్త్రంబు। లెందు లేవు.

చ. అనలముచేత గుప్త మగు। నయ్యమృతంబునుబోలె నీతపో
ధనపరిరక్షితుం డగుచుఁ। దద్దయు నొప్పెడునీతనూభవుం

డని నకృతాస్త్రుఁ డైనను నిరాయుధుఁ డైన నిశాటకోటికిం
జెనకఁగ రాదు కౌశికుఁడు చెప్పఁగఁ గేవలసంయమీంద్రుఁడే. 204
చ. అతులతపంబునందు బలమందు మతిన్ ఘనభూతి లోకవి
శ్రుతుఁ డితఁ డానిశాచరులఁ ద్రుంప సమర్థుఁడ యీమిషంబునన్
హితమతి నీతనూభవున కెంతయు మేలొనఁగూర్పఁ గోరి నీ
సుతుఁ గొనిపోవ వచ్చె నిటు సూనృత మొప్పఁగ నింక నెమ్మదిన్. 205
క. వేవేగ నీతనూజుని, భూవర కౌశికున కిచ్చి పుచ్చుము వేడ్కన్
నావుడు ముదితుం డగుచున్, భూవినుతుల రామలక్ష్మణులఁ జీరి తగన్. 206

—రామలక్ష్మణులు విశ్వామిత్రు వెంట నరుగుట.—

క. పుణ్యాహవాచనంబులు, పుణ్యమునివసిష్ఠమంత్రభూసురనానా
పుణ్యాశీర్వాదంబులు, పుణ్యోత్సవఘోషణములుఁ బోరిఁబోరిఁ జెలఁగన్. 207
క. తనకులకాంతలుఁ దానును, గనుఁగొని దీవించి మస్తకఘ్రాణము లిం
పెనయఁగఁ జేయుచుఁ గౌశిక,మునిచేతికి నిచ్చె సుతుల మోదం బెసఁగన్. 208
తే. అపుడు సుఖవాయువులు వీచె నమరు లోలిఁ, బుష్పవర్షము గురిసిరి భూరిదివ్య
శంఖదుందుభిస్వనములు చదలఁ జెలఁగె, ముదితులై రెల్లసురలు సన్మునులు జనులు.
మ. అతులోత్సాహధురీణు లై పటుతరజ్యాంతర్ధనుఃపాణు లై
తతగోధాంచితభర్మనిర్మితభుజత్రాణాంగుళీత్రాణు లై
యుతబాణోన్నతతూణు లై బిరుదకేయూరాఢ్యదోస్స్థాణు లై
ప్రతతస్ఫీతకృపాణు లై త్రిభువనత్రాణైకపారీణు లై. 210
వ. ఆరాజన్యకుమారులు మణిగణాలంకారశోభితాకారు లై శివునివెనుకం జనువినా
యకకుమారులుం బోలె నవ్విశ్వామిత్రువెనుక సార్ధయోజనం బరిగి సరయువు
దక్షిణతీరంబు సేర నెలమి నచ్చటఁ గౌశికుండు రామచంద్రు నవలోకించి. 211
ఉ. ఆఁకలి నీరువట్టు శ్రమ మంగవిపాటన మార్తి జూర్తి నిం
జోఁకక యుండ విద్య లొగి సొంపుగ నీ కుపదేశ మిచ్చెదం
దేఁకువ వారిపూరమున దిగ్గన శుద్ధి యొనర్చి రమ్మనన్
వీఁక రఘూద్వహుండును బవిత్రజలంబుల వార్చి వచ్చినన్. 212
క. బలయు నతిబలయు ననువి,ద్యలు సన నుపదేశ మిచ్చి యమ్ముని యావి
ద్యలు కమలాసనునితనూ,జలు మార్గము లేఁగుచోట జపియింతు రొగిన్. 213
క. ఇవి జపియించిన రఘుసం,భవ సుప్తుఁడ వైన మఱి ప్రమత్తుఁడ వైనన్
భువి రాక్షసభయములు చెం,దవు దుర్దశ లెల్లఁ బాయుఁ దద్దయు నీకున్. 214
వ. మఱియు నివ్విద్యలవిశేషంబులు. 215
క. అమరఁ బఠించిన సౌభా,గ్యమున నెఱుక బుద్ధినిశ్చయంబున దాక్షి
ణ్యమున బలంబున భుజశౌ,ర్యమునఁ ద్రిలోకముల నీకుఁ బ్రతి లేకుండున్.

క. అని పలుక సంతసిలి యా, ఘనవిద్యాకలితుఁ డగుచుఁ | గౌసల్యానం
దనుఁడు శరత్కాలోదిత, దినకరుచందమున వెలిఁగెఁ | దేజం బెసఁగన్. 217

వ. అంత నమ్మునికి గురుశుశ్రూష లాచరించి తానును దమ్ముండును గౌశికుండును దృణశయ్యల నిద్రించి యారాత్రి వేగిన. 218

క. తనసుతులఁబోలె నుపలా, లనముల మేల్కొలుప రామ | లక్ష్మణులు రయం
బున మేల్కని యాహ్నికవిధు, లొనరిచి మునిపతికి మ్రొక్కి | యుత్సవ మెసఁగన్.

అంగదేశవృత్తాంతమును రామలక్ష్మణులకు విశ్వామిత్రుఁడు చెప్పుట.

వ. గమనోద్యుక్తులై చని ముంగట జాహ్నవిఁ గనుంగొని యచట సరయూసంగమంబున ననేకదివ్యసహస్రవర్షంబు లత్యుగ్రతపంబు లాచరించినపుణ్యతపోవనాలయంబు నొక్కటిఁ గనుంగొని కౌశికుం జూచి యిప్పుణ్యాశ్రమం బెవ్వరియాశ్రమం బిం దెవ్వరు తపంబు సేసిరి మా కెఱుంగ నానతిం డనుడు దరహసితముఖుండై కౌశికుండు రాఘవులతో నిట్లనియె మున్నిచ్చటఁ గందర్పుండు మూర్తిమంతుఁడై కాముం డనఁ బరఁగె నిది కామాశ్రమం బీయాశ్రమంబున. 220

క. హరుఁడు దప మాచరింపఁగ, హరుతప ముడిగించి మించి | యద్రితనూజన్
హరునకుఁ బెండిలిచేసెద, వెరవుగ సురహితముఁ జేసి | వెలసెద ననుచున్.

క. దర్పకుఁ డెంతయు భుజబల, దర్పంబున హరుఁ గలంపఁ | దలకొని చేరన్
దర్పకుని నుగ్రదృష్టిని, దర్ప మడంపంగ హరుఁ డుదగ్రతఁ జూడన్. 222

క. అంగములు దొలఁగి కాముఁ డ, నంగుఁ డనం బరఁగె నతని | యంగంబులు భూ
రంగమున నెరయఁ బడఁ టె, త్సంగతి నాదేశ మంగ | సంజ్ఞన్ వెలసెన్. 223

వ. ఇప్పుణ్యాశ్రమంబున మదీయశిష్యు లయినతపోధను లున్నవా రిక్కడ నివాసయోగ్యం బగు నీయుభయనదీమధ్యంబు పుణ్యదేశం బిచ్చటఁ బూతస్నాతుల మై జపహోమాదు లైనయాహ్నికకృత్యంబు లాచరించి యీరాత్రి యిచ్చట వసియించి యెల్లి యిమ్మహావాహిని దాఁటి [1]పోద మన నంత నక్కడిమును లేతెంచి నమస్కారపూర్వకంబుగా విశ్వామిత్రున కర్ఘ్యపాద్యప్రముఖాతిథిసత్కారంబు లాచరించి పదంపడి రామలక్ష్మణుల నుచితక్రమంబుల సన్మానించి [2]నిజమందిరములకుం గొనిపోవ విహితసాయంకాలానుష్ఠానంబు లాచరించి యారాత్రి పుచ్చి మఱునాఁ డమ్మునులు గొలిచివచ్చి నావ వెట్టించి యింక విచ్చేయుం డన నగుం గాక యని యమ్మునుల వీడ్కొని నావ యెక్కి యమ్మువ్వురు నెలమి. 224

తే. నావ నానది దాఁటుచో | నడుమ రామ
లక్ష్మణులు మునిఁ జూచి యుల్లాస మొదవ
భంగసంఘాతభంగురాం | భః ప్రభూత
తుములఘోషంబు లధికాద్భుతముగఁ బర్వ. 225

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయము
నమోదు సంఖ్య 44772
10-9-77

1 పోదం డన. 2 నిజశిబిరంబులకుం గొని.

వ. వీతెంచుచున్న వివి యెందుల ఘనధ్వను లన నమ్ముని యక్కుమారులతో నిట్లనియె.

చ. చను రజతాద్రిమీఁద నొక చారుసరోవర మబ్జగర్భుచే
మనమున నిర్మితం బగుట మానసనామము నొంది రూఢిగా
ననువుగఁ దత్సరః ప్రసృత యై సరయూనది యయ్యయోధ్యచు
ట్టును బ్రసరించి జాహ్నవిఁ గదుర్ వడిఁ గూడఁగ నేఁగుదెంచినన్. 227

క. గంగాసరయూసంగమ, భంగము లొండొంటిఁ దాఁకి ప్రభవించినయు
త్తుంగధ్వను లివి యని ముని, పుంగవుఁ డెఱిఁగింగఁ జెప్ప భూవరసుతులన్.

క. కనుఁగొని మ్రొక్కుఁడు వినయం, బున ననవుడు భక్తితోడ మ్రొక్కుచు నావా
హిని దాఁటి దక్షిణతట, మ్మున నిల్చి రఘూద్వహుండు మునిపతితోడన్.

సీ. కకుభాశ్వకర్ణతిందుకబిల్వఖదిరమ, ధూకపాటలసాల దుర్గమంబు
కంకఝిల్లీబక క్రౌంచఘూకానేక, కాకకులస్వన కలకలంబు
సూకరహర్యక్ష శుండాలశార్దూల, శరభాదిమృగకుల సంకులంబు
నాయతబహుతర చ్ఛాయానిరస్తస, మస్తతీవ్రాంశుగభస్తిచయము
నంధకారీకృతాశాంత రాంతరంబు, దుర్నిరీక్ష్యంబు జనలోక [1]దురవగాహ
మఖిలవనమృగగణశరణ్యంబు [2]నీయ, రణ్య మారయ నెవరియరణ్య మనిన.

వ. మునిపతి రఘుపతితో ని ట్లనియె. 231

సీ. అమరనాయకుఁడు వృత్రాసురు వధియించి, యధికపాపబ్రహ్మహత్యఁ బొంద
సురలు మునీంద్రులు సరభసంబున వచ్చి, సుత్రాముగాత్రంబు శుద్ధిఁ బొందఁ
గమనీయపావన కలశోదకంబులఁ, గడుగుచు నెమ్మనఁ గలయ నున్న
మలకరూశంబులు లలిఁ బుచ్చి యిలమీఁద, వైవంగ నప్పుడు వాసవుండు
విపులనిర్మలతరదేహ వినుతశుద్ధిఁ, బొంది యెంతయు విలసిల్లి భూమి నాదు
మలకరూశంబు లివి రెండు మహిమతోడఁ, బూనెఁగావున నింకనీ భూమియందు.

క. మలకలిత మైనదేశము, మలదంబుఁ గరూశయుక్త మహి గలదేశం
బలవడఁ గరూశనామము, నిలఁ గాని మ్మనుచు సంజ్ఞ లింద్రుఁడు సేసెన్. 233

వ. అది యాదిగా మలదకరూశదేశంబులు రెండును ధనధాన్యసంపన్నంబులై చె
న్నొందుచుండఁ గొంతకాలంబునకు. 234

క. తాటక యనియెడునొక్కని, శాటి సహస్రగజబలసమన్విత యయి యు
గ్రాటవిఁ జరించు సుందుని, జోటి యది తదీయసుతుఁడు శూరుం డెపుడున్.

క. అలఘుఁడు మారీచుం డా, మలదకరూశములు రెండు మానక నాశం
బుల్లు సేయుచుండుఁ దాటక, చలమున మార్గములు గట్టి జనులం జంపున్.

వ. అవ్వి…పాత్ముల నిమిత్తంబున నిప్పురంబులు నిర్జనంబులై యుండుట మార్గం బిట్లు
దుర్గమారణ్యం బై యుండు నిచటికి నర్ధయోజనమాత్రంబునం దాటక యు

1 దుర్గమంబు నఖిలజనహింసమృగశరణ్యంబు. 2 నీకురాక్రమారణ్య మెవరియరణ్య మనిన.

న్నది యచ్చటికి మన మరిగి యప్పాపాత్మురాలి నాపంపునఁ దునిమి యద్దేశం
బులు నిష్కంటకంబులు సేయుము నీకుఁ దక్క నన్యులకు నాతాటక యున్నదే
శంబు గమింప నశక్యంబు. 237

క. అన విని విశ్వామిత్రుం, గనుఁగొని యారాముఁ డనియెఁ గామిను లబలల్
గనుఁగొన నీయక్షికిఁ, బెం, పెసఁగ సహస్రగజసత్త్వ మేక్రియఁ గలిగెన్.

చ. అనుడు సుకేతునాముఁ డగుయక్షుఁ డొకం డనపత్యుఁ డై చిరం
తనతప మాచరించి తగ ధాతవరంబునఁ గూఁతు నొక్కతం
దనర సహస్రనాగబలఁ దాటకఁ గాంచి వివాహవేళయం
దు నలువు నొందుజంభునిసుతుం డగుసుందున కిచ్చెఁ బత్నిఁగన్. 239

క. సుందుఁడుఁ దాటకయుం దొక, నందన మారీచుఁ గాంచి నాశము నొందన్
నందనుఁడుఁ దాను నాఁకటఁ, గంది యగస్త్యముని మ్రింగఁగదియఁగ వారిన్.

క. కనుఁగొని కనలి యగస్త్యుఁడు, ఘనరాక్షసమూర్తు లీరు గం డని శపియిం
చిన రక్కసులై యిక్కా, ననమునఁ జరియింతు రెపుడు నగవరముఖ్యా. 241

క. రణశూరత నీదుశ్చా, రిణిని దునుము పాపమతిని స్త్రీ నైనను ని
ర్ఘృణతం జంపఁగ నగు బ్రా, హ్మణచాతుర్వర్ణ్యరక్షణార్థము గాఁగన్. 242

క. జగదపకారిణి యగునా, భృగుపత్నిం దునిమె శౌరి పృథ్వి హరింపం
దెగినవిరోచనసుత యగు, మగువఁ బురందరుఁడు దునిమె మఱియు ననేకుల్.

క. జనహంత్రు లయినకాంతలఁ, దునుమాడిరి భూమిపతులు దుర్జనతాభం
జనమున నగునది దోష, మ్మనక ప్రజారక్షచేఁత యది ధర్మ మగున్. 244

చ. అన విని కౌశికోక్తులకు నారఘురాముఁడు సంతసించి మ
జ్జనకునియట్ల నీవు మునిసత్తమ నా కటు గాన నెమ్మి నా
జనపతిపన్పు నీపనుపు సమ్మతిఁ జేసెద దుష్టతాటకా
హననముఁ జేసి భూసురగవామరలోకహితంబు సేసెదన్. 245

—శ్రీరాముఁడు తాటకను సంహరించుట.—

వ. అని పలికి. 246

ఉ. అంతఁ గడంక రాముఁడు [1]సమగ్రభుజాబలవిక్రమోత్సవం
బెంతయుఁ బర్వ మౌర్వి మొరయించె దిగంతరదంతికర్ణరం
ధ్రాంతరసాగరాంతరధరాభ్రతలాంతరచక్రవాళశై
లాంతరసర్వభూధరగుహాకుహరాంతరపూరితంబుగన్. 247

క. ఆతతచాపధ్వని విని, యాతంకముతో వనాటు లందఱుఁ బఱవన్
భీతియుఁ గోపముఁ బెనఁగొన, నాతాటక యున్నినాద మగుచక్కటికిన్. 248

చ. ఉరుతరపాదఘట్టనల నుర్వి చలింపఁగ మేనిగాలి ను

---

1 'శరాసన మెక్కిడి విక్ర' వ్రా. ప్ర.

ధూరతర రేణువుల్ నెఱయఁ [1]దూల శిలాతరువృష్టు లుద్ధతిం
గురియుచు బాడబజ్వలనఘోరతరక్తనిషిక్తవక్త్రగ
హ్వర మెసఁగన్ దిశల్ వగుల నార్చుచు నుగ్రత నేఁగుదేరఁగన్. 249

ఉ. పాటితదుష్టసత్త్వ[2]వనవాటక నిర్ధబలావరుద్ధశృం
గాటక గ్రంథిలభ్రుకుటిగాఢలలాటకఁ గ్రూరతారకా
నాటక నాంత్రకాంచిపరిణద్ధశవప్రపతత్క్రిమిచ్ఛటా
కీటక రక్తసిక్తపటుఖేటకఁ దాటకఁ గాంచి రయ్యెడన్. 250

వ. ఇట్లు గాంచి రఘుపుంగవుం డనుజునితో ని ట్లనియె. 251

చ. కనుఁగొను దీని ఘోరఘనకాయము లక్ష్మణ యీనిశాటిఁ జూ
చినజను లాత్మలన్ బెగడి చేష్టలు దక్కరె యైన నాయెడం
గనికర మయ్యెడున్ మగువ గావునఁ జంపఁగఁ జాల దీని ము
క్కును ఘనకర్ణముల్ దునిమి క్రొవ్వఱఁ జేసెద నాఁగ నంతలోన్. 252

చ. జవమున నానిశాచరి భుజంబులు సాఁచుచుఁ గిన్క రామభూ
ధవుపయి నేఁగుదేరఁ గడుఁదట్టన హుంకృతితోడ సంయమి
ప్రవరుఁడు భూరివాక్యముల భర్జనసేయుచు నాత్మలోన రా
ఘవులకు సేమమున్ జయము గావుత మంచును గోరుచుండఁగన్. 253

వ. ఆరాఘవులమీఁద నానిశాచరి రజో, మేఘంబు గావించి మించి రజము గడఁగి
గురియుచునాయగ్గికొనిముహూర్తముదాఁకఁ,గడుమోహపఱుపరాఘవుఁడు
మాయాస్త్ర మేసి యమ్మాయ నివారింప, నది శిలావృష్టిపై నడరి కురియ
నలిగి సాయకవృష్టి నాశిలావృష్టిరూపడఁగించి యారాముఁ డానిశాటి
కరము లురుశరములఁ ద్రుంప గరముడస్సి, చేరి తనసమీపమున గర్జిల్లుచుండఁ
గనలి సౌమిత్రి యయ్యాతికర్ణయుగము,నగ్రనాసయుఁ దెగనేసె నంత యత్తి.

వ. మఱియుఁ గామరూపంబులు గైకొని యనేకమాయలు పరఁగించుచు నంతర్ధాన
గతయై యారాఘవుల ననేకాస్త్రవర్షంబుల ముంపఁ గౌశికుండు రామచంద్రుం
జూచి దయ చాలు నింక ముందట సంధ్యాకాలం బగుచున్నది యింక మాయలం
బ్రవర్తింపఁ గలదు యజ్ఞవిఘ్నకారిణియు మాయావినియుఁ బాపచారిణియు
నగునీయత్తి వినుము. 255

క. రఘువర సంధ్యావేళల, లఘులీలల యాతుధానులను గెలువఁగ రా
దఘురహిత దీని వేగమ, మఘవత్ప్రియ మెసఁగఁ దునుము మహిమ మెలర్పన్.

మ. అని పల్కన్ రఘునాయకుం డధికబాణాసారఘోరంబుగాఁ
గనదుగ్రాశనికైవడిం దనపయిన్ గర్జిల్లుచుం బాఱుదేఁ
గని యత్తాటకపెన్నురం బురవడిం గాఁడంగఁ గ్రూరాస్త్ర మే

2 ఘంటిశిలా... గురియఁగ. 3 తనుపాటక.

సిన నారక్కసి నేలఁ గూలి వడిఁ జచ్చెన్ భీమగాత్రంబుతోన్. 257

క. ఘోరతరాకారముతో, ధారుణిఁ బడి యున్న తాటకఁ గని బృం
దారకయుతుఁ డై యింద్రుం, డా రాముని వినుతిచేసి యర్చించి తగన్. 258

క. ఘనుఁ డగువిశ్వామిత్రుం, గనుఁగొని 1మన కిష్ట మైన కార్యము సేసెన్
జననీ రాముఁడు సంతసమునఁ బొందితి మేము నీవు మునివర యింకన్. 259

—విశ్వామిత్రుండు రామచంద్రునకు నానాశస్త్రాస్త్రము లిచ్చుట.—

క. నీకుఁ గలయస్త్రశస్త్రము, లీకాకుత్స్థునకు నెమ్మి నిమ్మని దివిష
ల్లోకుఁడు నిజలోకమునకు, నా కౌశికుఁ బూజచేసి యరిగెం బిదపన్. 260

శా. సంధ్యాకాలము చేరఁగా నపుడు విశ్వామిత్రుఁ డాశ్చర్యసం
బంధ్యారూఢజయాఢ్యుఁ డై నరఘుభూపాలాగ్రణిన్ మానసా
వంద్యప్రీతి శిరంబు మూరుకొని భాస్వద్వంశ యీ రాత్రి నీ
వింధ్యారణ్యమునందు వర్తిలి తగన్ వెల్వెల్లగా వేగినన్. 261

వ. మదీయాశ్రమంబునకుఁ 2బోవుద మనిన రామలక్ష్మణులు సంతసించి ముక్తనిశా టం బగునవ్వనంబున నారాత్రి వసియించి యంతఁ బ్రభాతం బైన రాజపుత్రుల మేల్కొలిపి విహితానుష్ఠానంబు లాచరించి సస్మితముఖుం డై విశ్వామిత్రుండు రామచంద్రుం జూచి నీవలన నెల్ల దేవతలును దేవేంద్రుండును ఋషులును సంతోషించిరి నీపరాక్రమం బొప్పు నీకు సురాసురగంధర్వయక్షరాక్షస గరుడోరగాదులను మఱియు నానాశత్రురాజులం దృణలీల గెలువం జాలు దివ్యాస్త్రశస్త్రంబు లిచ్చెద ననుచు దండచక్రంబును ధర్మచక్రంబును గాలచక్రంబును విష్ణుచక్రంబును నైంద్రాస్త్రంబును వజ్రాస్త్రంబును శైవం బగుశూలంబును బ్రహ్మశిరోస్త్రంబును నిషీకంబును బ్రహ్మాస్త్రంబును మోదకియు శిఖరిణియు నను రెండుగదలును ధర్మపాశంబును గాలపాశంబును వరుణపాశంబును వారుణాస్త్రంబును శుష్కార్ద్రం బగునశనిద్వయంబును బినాకాస్త్రంబును నారాయణాస్త్రంబును నాగ్నేయాస్త్రంబును శిఖరాస్త్రంబును వాయవ్యాస్త్రంబును బ్రథనాస్త్రంబును హయశిరోస్త్రంబును గ్రౌంచాస్త్రంబును శక్తియుగంబును గంకాలంబును ముసలంబును గాపాలంబును గింకిణియు విద్యాధరాస్త్రంబును నందకాస్త్రంబును నసిరత్నంబును గాంధర్వాస్త్రంబును మోహనాస్త్రంబును బ్రస్వాపనప్రశమనంబులును ధర్షణశోషణసంతాపనవిలాపన మదన కాందర్ప పైశాచమోహనతామసంబులును సౌమనస్యంబును సంవర్తనంబును మౌసలంబును సత్యాస్త్రంబును మాయాధరంబును సర్వమాయాదమనంబును దేజఃప్రభంబును దేజోపకర్షణంబును సౌమ్యాస్త్రంబును ద్వాష్ట్రంబును సుదామనంబును గభస్త్యస్త్రంబును శీతేషువును మానవాస్త్రంబును గంకణంబును నను కామరూ

1 మాహితమ యైన కార్యము. 2 బోదం డనిన.

పంబులు నధికబలంబులు నైనయాయుస్త్రంబులు శస్త్రంబులు నాదిగాఁ గల ముఖ్యసాధనంబులు పరిగ్రహింపు మనుచుఁ బ్రాఙ్ముఖుం డై శుచియై మునివరుండు సంప్రీతితో దేవదానవులకు దుర్లభంబు లైనదివ్యాస్త్రంబులు రామునకు నొసంగ నవ్విశ్వామిత్రుం డిచ్చినయస్త్రశస్త్రంబులు రామచంద్రుం గొలిచి ప్రాంజలు లగుచుఁ బ్రియవాక్యంబుల నేము నీకింకరులము మమ్ముం బరిగ్రహింపుము నీమనోవృత్తి వర్తించెద మనిన రామచంద్రుండు సంతోషించి యవుంగాక యని విశ్వామిత్రునకు నభివందనంబు సేసి యయ్యస్త్రశస్త్రంబులు పరిగ్రహించి గమనోద్యుక్తు లై పోవుచు రాఘవుండు మునీంద్రా మీయనుగ్రహంబున సురలకు దనుజులకు దుర్ధర్షంబు లైనయస్త్రశస్త్రంబులు గలిగె వీని నుపసంహరించు తెఱంగు లెఱుంగవలయు ననిన విశ్వామిత్రుండు శుచిభూతుం డై యుపసంహారక్రమంబు లెఱింగించి సత్యవంతంబును సత్యకీర్తియు ధృష్టియు రభసముం బ్రతిహారతరంబును బరాఙ్ముఖంబు నవాఙ్ముఖంబును లక్ష్యాక్షివిషమంబును దృఢనాభంబు ననునాభంబును దశాక్షంబును శతవక్త్రంబును దశశీర్షంబును శతోదరంబును బద్మనాభంబును మహానాభంబును సునాభంబును దుందునాభంబును జ్యోతియుఁ గృతంబును నైరాశ్యంబును విమలంబును యౌగంధరంబును వినిద్రంబును మత్తంబును బ్రశమనంబును సార్చిమాలియు ధృతిమాలియు వృత్తిమంతంబును బిత్ర్యసౌమనమ్ములును విధుతంబును సుకరంబు నుగరవీరకరటియును ధనధాన్యంబులును గామరూపంబును గామరుజయు మోహనంబు నావరణంబు జృంభకంబు సర్వనాభంబు సంధానంబు వరణంబు నను భృశాశ్వతనయులం గామరూపంబులు గలయాయుస్త్రంబులం బరిగ్రహింపు మందుఁ గొన్ని దివ్యభాస్వరదేహంబులు మూర్తిమంతంబులు శుభప్రదంబులుఁ గొన్ని యంగారసదృశంబులుఁ గొన్నిధూమసదృశంబులుఁ గొన్ని చంద్రార్కసదృశంబులు నని యమ్ముని యిచ్చుటయు నవి కృతాంజలు లగుచు మునీంద్రశిష్యుం డైనరాఘవుం గనుంగొని రఘువరా నీ కేమి సేయుదు మనిన రాఘవుం డి ట్లనియె. 262

క. ఎప్పుడు మిము నేఁ దలఁచెద, నప్పుడ యేతెంచి నాకు ♦ నభిమతసిద్ధుల్
చొప్పడఁ జేయుఁడు పొం డన, నప్పలుకుల కలరి మ్రొక్కి ♦ యరిగె వేడ్కన్.

వ. తదనంతరంబ రాఘవుండు పయనమై పోవుచుండి ముందట నొక్కఘనశైలంబును దాని కనతిదూరంబున మేఘసంకాశం బగువృక్షషండంబును బొడగని కౌశికుం జూచి యి ట్లనియె. 264

—వామనచరిత్రము—

క. వృక్షులతాకుంజంబులఁ, బక్షులబహువిస్వనముల ♦ భద్రద్వీపహ
ర్యక్షాదిమృగంబులచే, నీక్షింపఁగ నొప్పుచున్న ♦ యీవన మరయన్. 265

ఉ. ఎవ్వరిదాశ్రమం బిచటి ♦ కెక్కడ నెప్పుడు యజ్ఞవిఘ్నముల్

గ్రొవ్వనఁ జేయు రక్కసులు | గ్రుమ్మరుచుండుదు రద్దురాత్ములన్
నివ్వటిలంగ నీక శిత | నిష్ఠురబాణములన్ వధించెదన్
నెవ్వగ లెల్లఁ బాసి నను | నిర్జరు లెంతయు సంస్తుతింపఁగన్. 266

వ. అని పలికినం గౌశికుండు రామచంద్రుం గనుంగొని యిది వామనునిపూర్వాశ్ర
మంబు వినుము. 267

క. ఈయాశ్రమమున విష్ణుఁడు, పాయక యుగశతము లైన | బహువర్షము ల
త్యాయతతప మొనరించి త, పోయుక్తిం గామ్యసిద్ధిఁ | బొందుచు నుండున్.

చ. బలి యనుదైత్యనాయకుఁడు | బాహుబలోద్ధతి సర్వదేవతా
బలముల నింద్రునిన్ గెలిచి | ప్రాభవ మొప్పఁగఁ బట్టబద్ధుఁ డై
యలరి తదీయరాజ్యము స | మస్తముఁ జేయుచుఁ బేర్మితోడ ది
క్కులఁ దనకీర్తి పెంపెసఁగఁ | గోరిక యజ్ఞము సేయుచున్నెడన్. 269

క. దనుజారిఁ గానఁ బోవుదు, మనయాపద లుడిపి ప్రోచు | మసలక మధుసూ
దనుఁ డంచు నలువ మొదలుగ, ననిమిషు లీయాశ్రమమున | కరుదెంచి తగన్.

చ. కడుముగ మూర విష్ణుఁ బొడ | గాంచి జనార్దన భూరివైభవం
బడర విరోచనాత్మజుఁడు | యజ్ఞము సేయుచు నెవ్వ రేమి త
న్నడిగిన వారి కెల్ల న | ఖిలాభిమతంబుల నిచ్చుచున్నవాఁ
డడఁకువ లేక యాఘనుని | యజ్ఞసమాప్తికి మున్న వంచనన్. 271

క. వామనరూపము గైకొని, మామే లొడఁగూర్చి దేవ | మముఁ బ్రోవు కృపా
ధామ యని సురలు వేఁడఁగ, నామెయిఁ గశ్యపుఁడు దాను | నదితియుఁ గోర్కెన్.

క. చనుదెంచి యీశుభాశ్రమ, వనమున వ్రతనిష్ఠ దివ్య | వర్షసహస్రం
బనుపమతర మైనతపం, బొనరించి తపంబు పూర్తి | నొందఁగ భక్తిన్. 273

మ. కలితశ్రీశుభవత్స దేవవర నీ | గాత్రంబునన్ ముజ్జగం
బులు [1]పెంపొందుచు నుండు శోభనమహా | మూర్తిం గనుంగొంటి నిం
పలరన్ నీశరణంబు గంటి వరదా | యంచుం బ్రశంసించి ని
శ్చలమోదంబునఁ దాను బత్నియును జం | చద్భక్తితో మ్రొక్కినన్. 274

క. కరివరదుఁడు ప్రీతుం డై, కరుణం గశ్యపునిఁ జూచి | కశ్యప నను నే
వర మడిగె దడుగు నీ కా, వర మిచ్చెద ననిన మ్రొక్కి | వాంఛిత మారన్.

క. అదితికి నాకు సుతుఁడ వై, యుదయించి నిలింపపతికి | నున్నతవిభవం
బొదవఁగ ననుజన్ముఁడ వై, ముదమున నేలింపు లోక | ములు మీ యన్నన్.

క. సిద్ధాశ్రమ మిది యభిమత,సిద్ధుఁడ వై తెన్నఁడేని | శ్రీవర నిన్నున్
బుద్ధిఁ దలంచినవారికి, సిద్ధముగా సర్వకార్య | సిద్ధులు గలుగున్. 277

1 'పెంపొందెడు నీతపోమయుఁ దపోమూర్తిం దపోరాశి ని,శ్చలభక్తిం దప మాచరించి నిఖిల స్వామిం గనుంగొంటి నిం, పలరన్ నీశరణంబు గంటి వరదా యంచుం బ్రశంసించినన్.

కావున నదితియు నేనును, దేవహితముఁ గోరుచున్న త్రిజగద్ధితముల్
వేవేగ సిద్ధిఁ బొందఁగఁ, గావింపుము దేవదేవ కారుణ్యనిధీ. 278

అని ప్రార్థన సేసిన వా, మనుఁ డై యదితి కుదయించి మఖవేళ విరో
చనసుతుఁ డగుబలిపాలికిఁ, జని పుడమిఁ బదత్రయంబు సమ్మతి వేఁడెన్. 279

ఉ. క్రమమున నిట్లు వేఁడికొని గ్రక్కున భూతల మెల్ల నేకవి
క్రమమున నాక్రమించి బలిఁ గట్టి యుదగ్రత నాజ్ఞ వెట్టి సొం
పమర జగత్త్రయంబు వశ మై చన నింద్రున కేల నిచ్చి లో
కములఁ ద్రివిక్రముం డనఁ బ్రకాశయశంబులఁ బొందె రాఘవా. 280

ఇది సిద్ధాశ్రమ మని ముని, విదితంబుగఁ జెప్పె నాఁడు విశ్రుతపుణ్యా
స్పద మగునీయాశ్రమమున, సదమలమతి నేను దపము సలుపుదు నెపుడున్.

పాపాత్ము లైనరక్కసు, లేపున వచ్చెదరు వారి హింసింపుము ర
మ్మీపుణ్యాశ్రమమునకును, నే పోవుద మనుచుఁ బలికి వేడుకతోడన్. 282

వ. చనిచని యమ్మునీశ్వరుండు నీహారంబుఁ బాసి పునర్వసునక్షత్రసమేతుం డైన చంద్రుండునుం బోలె నాయాశ్రమంబు ప్రవేశించు నెడ నచటిమునులు విశ్వామిత్రుం బొడగని యుబ్బున గంతులు వైచుచు నెదు రేఁగుదెంచి యర్ఘ్యక్రమంబునం బూజించి యంత రామలక్ష్మణుల నతిథిసత్కారంబుల నాదరింప నచట ముహూర్తమాత్రంబు విశ్రమించి రప్పుడు రామలక్ష్మణులు ప్రాంజలు లగుచుఁ గౌశికుం గనుంగొని మునివరేణ్యా మీ రిప్పు డిచట. 283

క. దీక్షవహింపుఁడు మీమఖ, రక్ష యొనర్చెదము దుష్టరాక్షసభటులన్
శిక్షించెద మన నమ్ముని, దీక్షితుఁ డై నియతి నుండె దృఢతరనిష్ఠన్. 284

—రాముఁడు మారీచాదులచేఁ జెడకుండఁ గౌశికునియాగంబుఁ గాచుట.—

వ. ఆరాత్రి రాఘవులు సమాహితులై యుండి మఱునాఁడు ప్రభాతంబున సంధ్యాదికృత్యంబులు సలిపి యగ్నిహోత్రంబు లాచరించుచున్నవిశ్వామిత్రునకు నమస్కరించి మునీంద్రా యేకాలంబున రాక్షసులు ప్రచరింతు రెందాఁక యజ్ఞరక్ష సేయువార మనవుడు నమ్మాటలకు సంతోషించి యాసిద్ధాశ్రమవాసు లైనమును లారాఘవులం గొనియాడి కౌశికుండు దీక్ష వహించి మౌనంబున నున్నవాఁడు మీ రిమ్మునీశ్వరుని నిదిమొదలుగా నాఱుదినంబులు సావధానుల రై కాచి యుండుం డనిన నగుం గాక యని. 285

క. నేత్రము లెప్పుడు మొగుడక, ధాత్రీశు లధిజ్యాచాపధరు లై విశ్వా
మిత్రునియాగము షడహో,రాత్రము రక్షించి రతిధురంధరలీలన్. 286

వ. అంత నాఱవదివసంబున రాముండు లక్ష్మణుం గనుంగొని శరశరాసనసన్నద్ధుల మై యేమఱక యుండుద మని యిరువురును యుద్ధోన్ముఖు లై యుండ నవ్విశ్వామిత్రుండు నిఖిలమంత్రతంత్రంబులను విధ్యుక్తక్రమంబున నాచరింపఁ గుశనమి

త్రిసవస్రుక్స్రువచరువు లనలార్పితంబులు చేసినయంత నాకసంబంట యజ్ఞవేది
ఋత్విగ్విశ్వామిత్రసహితంబుగాఁ బ్రజ్వలింప మింట నొక్కమహాఘోషంబు
ఘోషించె నాసమయంబున. 287

క. మారీచసుబాహులు నా, నారాత్రించరులతోడ § నభమున మాయా
నీరదములు పన్ని యసృ, గ్ధారలు వేదిపయిఁ గురిసి § గర్జన లెసఁగన్. 288

క. తనమీఁదఁ బాఱుదేరఁగ, జననాథుం డనుజుఁ జూచి § సౌమిత్రి కనుం
గొను మీదుష్టనిశాటుల, ఘనమారుతబాణ మేసి § కౌతుక మెసఁగన్. 289

వ. తదీయవాతూలంబుచేత జీమూతజాతంబులుంబోలె విధూతులం జేసెద ననుచుం బలికి. 290

క. ఆలోనన మారీచుని, శాలం బగువక్షమేయ § శతయోజనముల్
తూలముగతిఁ దచ్చరవా, తూలముచేఁ దూలి వాఁడు § తోయధిఁ గూలెన్.

శా. కీలాజాలము మింటఁ బెల్లెగయ నా§గ్నేయాస్త్రి ముగ్రద్విష
త్కాలాభీలముగా సుబాహుఘనవ§క్షం బేసి యారక్కసుఁ
నేలం గూలిచి యున్నరక్కసులపై § నిస్సీమదోశ్శక్తి వా
తూలాస్త్రం బడరించి త్రుంచె నృపశా§ర్దూలుండు దుర్వారుఁడై. 292

ఆ. అలుక నట్లు సకల§యాతుధానులఁ ద్రుంచి, విజయ మొంది దివిజ§విభునికరణి
నఖిలమునులుఁ దన్ను § నగ్గింప నొప్పారె, రాజవృషభుఁ డైన§రామనృపుఁడు.

క. అంత మునీంద్రుఁడు దనమఖ, మంతయు సంపూర్ణ మైన § నారామునిఁ దా
సంతసమున నిట్లను న, త్యంతప్రియ మొందితిం గృ§తార్థుఁడ నైతిన్. 294

క. పితృవాక్యము చెల్లించితి, క్రతురక్ష యొనర్చి తధ్వ§రప్రతిపక్ష
ప్రతతిఁ దునుమాడి సురముని, హితములు చేసితి సుకీర్తి § నెసఁగితి వత్సా.

వ. అనిన. 296

క. మునివర మీకింకరులము, పను లేమిటి మమ్ముఁ బంపు § భవదాజ్ఞం జే
కొని కావించెద మనవుడు, మనమున నమ్ముని ప్రమోద§మగ్నుం డగుచున్.

క. అనుపమపుణ్యచరిత్రుఁడు, జనకుఁడు గావించుమఖము § సమ్మద మారం
గనుఁగొన నేనును నిమ్ముని, జనములుఁ బోయెదము వినుము § జనవర యచటన్.

క. వరగంధమాల్యదీపో, త్కరదూర్వార్చితము దేవ§దత్తంబును నై
సురరాక్షసగంధర్వా, సురనరదుర్ధరము నగుచు § సురుచిరమహిమన్. 299

ఉ. ఒక్కశరాసనంబు దగ § నున్నది యెక్కుడు లావు చూడ్కికిన్
వెక్కస మైనరూపమును § బ్రేఁకదనంబును గల్గి చేవమై
నెక్కడ దివ్వ నెవ్వరికి § నేగతి మానము గాక లీల నీ
[1]వక్కఠినోగ్రకార్ముకము § నక్కడఁ జూడఁగ రమ్ము రాఘవా. 300

---

1 వక్కఠినంపుఁగార్ముకము.

భూపతు లనేకు లాఘన,చాపములా వెఱుఁగ వేఁడి చనుదెంచి భుజా
టోపముల నెక్కువెట్టఁగ, నోపక వే పోదు రరుదు నొందుచు మరలన్.

అని పలికి మునిగణసహితుండై రామలక్ష్మణులు తనవెంట నేతేర వనదేవతలార యీసిద్ధాశ్రమంబునం దపస్సిద్ధుండనైతి మీకు భద్రంబు గానిమ్ము పోయి వచ్చెద ననుచుం బలికి జాహ్నవియుత్తరతీరంబున హిమగిరిం గని ప్రదక్షిణపూర్వకంబుగా నమస్కరించి యుత్తరాభిముఖుండై చన వెనుక సిద్ధాశ్రమవాసులైన మృగపక్షిజనంబులు చనుదేరం గడుదూరపథం బరిగి యస్తమయసమయంబున శోణనదీకూలంబున సంధ్యాద్యనుష్ఠానంబులు సలిపి యొక్క నివాసంబు ప్రవేశించి యాసీనులై యుండ విశ్వామిత్రు నచటిమునిజనులు పూజించి రప్పుడు రామచంద్రుండు కౌశికుముందటఁ గూర్చుండి యోమునివరేణ్యా యీసమృద్ధవనశోభితం బైనదేశం బెవ్వరిదేశం బెఱింగింపు మనిన విశ్వామిత్రుండు రామచంద్రున కిట్లనియె. 302

—కుశనాభుం డనురాజర్షి వృత్తాంతము.—

కుశుఁ డన నొకమునిసుతుఁ డస,దృశమతి వైదర్భియందు ధీగుల రత్నా
కుశలుల వసువుఁ గుశాంబుం, గుశనాభు నమూర్తరజునిఁ గోర్కెం గనియెన్.

కని తనయులఁ గనుఁగొని నం,దనులార సధర్ము లగుచుఁ దనరఁ బ్రజాపా
లనపరులై యుండుఁడు మీ, రనవుడు నాతండ్రిమాట కనుమతు లగుచున్.

కుశాంబుండు కౌశాంబీనగరంబును గుశనాభుండు మహోదయాఖ్యపట్టణంబు నమూర్తరజసుండు ధర్మారణ్యంబును వసువు గిరివ్రజం బనుపురంబును రచియించిరి వసువుపేర నిబ్భూమి వసుంధర యనం బరఁగె నీశైలంబు లీభూమిచుట్టును బ్రకాశించుచుండు నీపంచశైలమధ్యంబున నొప్పెడుమాగధీనది మగధదేశంబుపైఁ బాఱుచుండుట నీభూమి మగధ యనంగ సుక్షేత్రయు సస్యమాలినియు నై విలసిల్లుచుండు నిది వసుదేశంబు వినుము. 305

నరవర కుశనాభుం డనఁ, బరఁగెడురాజర్షి గనియెఁ బ్రమదంబున న
చ్చర యగుఘృతాచివలన, న్సురుచిరరూపవతు లైన నూర్వురు సుతలన్.

ఆరాజకన్య లభినవ,చారువిలాసంబు లారఁ జతురతరాలం
కారములు దాల్చి ఘనలీ, లారామము గాంచి చొచ్చి యనురాగమునన్.

ఉ. జంగమవల్లులో యమృతసాగరవీచులొ రత్నమూర్తులో
యంగజమోహనాస్త్రములొ యంచితహేమశలాకలో మహీ
రంగనటత్తటిల్లతలొ రాజకళాసఖులో యనంగఁ ద
న్వంగులు వాద్యసంగతుల నాడుచుఁ బాడుచు నుండ నత్తఱిన్. 308

చ. అనిలుఁడు వచ్చి వారిరుచిరాకృతు లచ్చెరువారఁ గాంక్షతోఁ
గనుఁగొని మాన మేది తమకం బొదవన్ నృపకన్యలార నా

కనుమతి నిష్టభార్య లగుఁ డండఱు నిప్డు మీ కనూనయా
వనము సదామరత్వ మనవద్యచిరాయువుఁ గల్గి యుండెడిన్. 309

చ. అన విని వారు నవ్వి సకలాత్మలయందుఁ జరించు దేవతా
తనుఁడవు నీ వెఱుంగనియు దంచితధర్మము లెందుఁ గల్గునే
యనుచితభంగి నీకు నిటు లాడఁగఁ గూడునె తండ్రి మీఱి ని
న్నెనయ వరింప మాకుఁ దగునే కులశీలము దాఁటవచ్చునే. 310

క. బ్రాఁతిగ నొడయఁడు దేవుఁడు, మాతండ్రియ మాకుఁ గాన మము నెవ్వరికిన్
మాతండ్రి యిచ్చుఁ బ్రియమున, నాతఁడు మారమణుఁ డంచు నండఱు వల్కన్.

క. కనలి యనిలుఁ డావనితల, తనువులు భంజించి క్రూరతఁ గుజ్జులు చే
సిన నిండ్లకేఁగి లజ్జా, వనతముఖాబ్జముల బాష్పవారి దొరంగన్. 312

క. వనటం బొందెడితనయలఁ, గనుఁగొని కుశనాభుఁ డాత్మఁ గలఁగుచు నానం
దనలార యకట మీ కే, చినకుబ్జత లెట్లు గలిగెఁ జెప్పుఁడ నాకున్. 313

వ. అనుచుఁ జింతాక్రాంతుం డై యున్నతండ్రికిఁ బ్రణమిల్లి వాయుదేవునివలనం
దమకు నైనపరిభవక్రమం బెఱింగించిన నాకుశనాభుం డాకన్యలతో ని ట్లనియె.

ఉ. నాసుతలార మీకతన నాకుల మున్నతిఁ బొందె నేఁడు నా
చేసినపుణ్య మొప్పె మదిఁ జింత తొలంగె ముదంబు నొందితిన్
మీసుగుణంబులున్ ధృతులు మిక్కిలి యొప్పును దేవకార్యమై
యీసునఁ దెంపు సేయక సహించితి రీక్షమ యొప్పు నెంతయున్. 315

తే. క్షమయ జనుల కాభరణము క్షమయ కీర్తి
క్షమయ ధర్మంబు క్షమయ సజ్జనగుణంబు
క్షమయ యజ్ఞంబు క్షమయ మోక్షంబు క్షమయ
సకలదానంబు క్షమయందె జగము నిలుచు. 316

వ. కావున క్షమావతు లైనమీకు క్షమయం దన్యకన్యలు సమానలే యనుచు గౌ
రవించి వీడ్కొలిపి మంత్రులతో మంత్రాలోచనంబు సేసి దేశకాలపాత్రంబు లె
ఱింగి నాతనయలం దగినవరుని కీవలయు ననుచుం బలికి. 317

తే. వినుతచరితుండు చూళియన్మునివరుండు, పరఁగనూర్ధ్వరేతస్కుఁడై బ్రాహ్మ్యమైన
తపము సలుపంగ నటకు గాంధర్వి యైన, యూర్మిళాపుత్రి సోమద సేర్మి వచ్చి.

క. వేమఱు పరిచర్యల మది, కామోదము సేసి యాతఁ డట వరదుఁడు గా
సోమద యామునివలనం, దా మానసపుత్త్రు బ్రహ్మదత్తునిఁ బడసెన్. 319

క. ఘనుఁ డైనబ్రహ్మదత్తుఁడు, చనఁ గాంపిల్యపురి కరిగి జగతిన్ బుధు లా
నన నేలెం గావున నా, జనపతికి మదీయదుహితృశతకము నిత్తున్. 320

వ. అని బ్రహ్మదత్తుని రావించి సంభావనతోడ. 321

చ. అహిమరుచిప్రతాపుఁ డగు నాకుశనాభుఁడు బ్రహ్మదత్తుకై

దుహితృశతంబు నీ నతఁడు ♦ దూకొని వారిఁ గ్రమంబునం గర
గ్రహణము సేయ నావిభుక♦రం బటు మోపినయంతలోన న
మ్మహిళలు కుబ్జరూపములు ♦ మానఁగ నొప్పిరి చారుమూర్తులై. 322

ఉ. [1]తనయలగుజ్జు మానుటకుఁ ♦ దండ్రి గనుంగొని సంతసించి యా
తనయలఁ గూర్మిఁ గౌఁగిట ము♦దంబునఁ జేరితి సన్నుతించి యా
జనపతి యల్లునిన్ సుతల ♦ సంతస మొందఁగ నాదరించి నే
ర్పులఁ బయనంబు సేయ నట ♦ పోయిరి వారును వేడ్క నయ్యెడన్. 323

క. పుత్రప్రీతిం గమలజ, పుత్రుండు కుశుండు దనదు ♦ పుత్రునకుఁ దగం
బుత్రులు గలుగక యునికిని, బౌత్రునిఁ గలిగింపఁ జేసెఁ ♦ బౌత్రక్రతువున్. 324

క. చన నయ్యజ్ఞము వర్తిలఁ, దనయునిఁ గుశనాభుఁ జూచి ♦ తనయుఁడ నీకుం
దనయుండు గాధి గలిగెడు, ననుపమపుణ్యైకలోలుఁ ♦ డవ్విభుకతనన్. 325

క. వినుతయశంబును బొందెద, వని పలికి కుశుండు వారి♦జాసనలోకం
బున కరుగఁ గొంతకాలము, సనఁ గుశనాభునకు గాధి♦జనపతి పుట్టెన్. 326

క. ఘనుఁడైనగాధి నాకున్, జనకుఁడు నా కగ్రభగిని ♦ సత్యవతి దపో
ధనుఁడైనరుచికుసతి పతి, చన వెనుకన్ బొందితోన ♦ చనియెను దివికిన్. 327

వ. అట్లు నాకంబున కేఁగి పుణ్యావశంబున. 328

క. సత్యమయమూర్తి యగునా, సత్యవతీదేవి తుహినశై♦లంబున సం
స్తుత్యగతిఁ బుట్టె లోకను, కృత్యున్నతికొఱకుఁ గౌశి♦కీనది యనఁగన్. 329

క. అనిశము భగినీస్నేహం, బున నీనదిపొంతఁ దపముఁ ♦ బూని చరింతున్
విను మిది సిద్ధాశ్రమ మిటఁ, దనరఁ దపస్సిద్ధుఁడైతిఁ ♦ దగ నీకతనన్. 330

వ. రఘువరా కుశికవనంబున నుదయించి యేను కౌశికుం డన నాయగ్రజ కౌశికి
యన విఖ్యాతిం బొందితిమి నీ వడిగినదేశక్రమంబును మాకులాగతక్రమంబును
వినిపించితి నిపుడు. 331

క. రక్షోయక్షవిహారన,మక్షంబు నిలీనమృగచ♦యంబు నిమీల
త్పక్షికులాక్షము నిశ్చల,వృక్షమ్ము నిశాటభూత♦విహృతిస్థలమున్. 332

వ. అగుచు నివ్వనం బున్నయది మఱియును. 333

చ. గగనము తారకాగ్రహవి♦కాసవిభాసితమై వెలింగెడున్
మొగిసినచీఁకటిం జెఱిచి ♦ ముంగలిదిక్కులు తెల్లఁజేయుచున్
జగముల కుత్సవం బొదవఁ ♦ జంద్రిక గాయుచు భాసమానుఁడై
నెగడెడు నింగిఁ జందురుఁడు ♦ నిద్దురవోయెడి నెల్లజీవులున్. 334

క. విను మర్ధరాత్ర మయ్యెన్, జనవర నిద్రింపు మీవు ♦ సౌమిత్రియు నిం
కని పలికి యూరకుండెన్, మునివరుఁ డపు డఖిలమునులు ♦ మోదముతోడన్.

---

1 తనయ లకుబ్జ లై మనుట తండ్రి గనుంగొని. 2 సుకృతవశంబున.

వ. కౌశికుం బూజించి నీవంశం బతిపుణ్యప్రకాశంబు నీవంశసంభవరాజన్యులు నతి పుణ్యధనులు నీవందఱకంటె మహాతపోధనుండవు పుణ్యగణ్యుండవు నీయగ్రజయై నకౌశికి లోకపావని నదీవరేణ్యయనుచుం బ్రశంసింప సంతుష్టహృదయుండగుచు విశ్వామిత్రుండు నిద్రించి యస్తమితభానుండునుంబోలె నొప్పె రామచంద్రుండును లక్ష్మణుండును విస్మితు లగుచు గాధిపుత్త్రు నగ్గించుచు శయనించి రంత మఱునాఁడు విశ్వామిత్రుండు ప్రభాతసమయంబున మేలుకొని కదిసి యుచితోక్తుల మెల్లన.

క. ప్రాతఃకాలము సనియెదు, బాఁతిగ సంధ్యాదివిధులు § పరిపాటిగ నీ
వాతతమతిఁ జేయుము యా, త్రాతత్పరబుద్ధి వగుము § ధరణీనాథా. 337

క. అని తనుఁ గౌశికముని మే, ల్కనుపంగా లేచి ప్రథమ§కాలవిధులు దీ
ర్చి నృపతనూజులు సంయమి, జనములకుఁ మ్రొక్కి వేగ § ననుచో నడుమన్.

క. రాముఁడు మేచకజలద,శ్యాముఁడు సుగుణప్రభావ§సంయమివినుతి
స్తోముఁడు గిరిజాధిపనుత, నాముఁడు వాక్ప్రచ్చెఁ గుశిక§నందనుతోడన్. 339

చ. తరళతరంగరంగసము§దగ్రము [1]విస్తృతవారిసైకత
స్ఫురితము సత్యగాధజల§పూర్ణము దీర్ఘతర ప్రవాహస
త్వరమును నైనయీనదిని § దాఁటెడిరే వది యెద్ది యంచుఁ బెం
పరుదుగ దాఁటి దూరపథ § మర్ధదినంబున కేఁగి ముందఱన్. 340

క. సురుచిరసరిదురుకమలా, కరనిర్ఝరశిశిరసలిల§కణగణయుతభా
సురతరసరసిజకువలయ, పరిమళపరిమిళితమలయ§పవనము లోలయన్. 341

వ. అలరుచు మునిజనంబులతోడం జనుచు. 342

మ. స్ర. ఘను లారాజన్యసూనుల్ § గని రెదురఁ గృతా§కాశగంగాపరిష్వం
గను రంగత్తుంగభంగం § గలితజలవిహంగ§గ౯ సదాశంభుసంగ౯
మునిగేహోపాంతరంగ౯ § మురహరపదసం§భూతపూతాంబుసంగ౯
జనతాంహోభంగచంగ౯ § సగరనృపసుత§స్వర్గసోపానగంగన్. 343

క. కని రాముఁడు సంతోషం, బున విశ్వామిత్రుఁ జూచి § పుణ్యప్రద యై
తనరెడుగంగ జగత్పా,వనజనన క్రమము వినఁగ§వలయు౯ మాకున్. 344

క. లోకజ్ఞ లోకహితముగ, లోకపవిత్ర యగునాక§లోకాపగ ము
ల్లోకములఁ బాఱె జలనిధి, నేకరణిం గలిసె మాకు § నెఱిఁగింపు తగన్. 345

వ. అనవుఁడుఁ గౌశికుం డిట్లనియె. 346

క. కనకాద్రితనూభవ యై, తనరుమనోరమకుఁ దుహిన§ధరణీధరనా
థునకును గంగయు నుమయును, ననునిరువురు సుతల వేడ్క§నజుఁడు సృజించెన్.

క. హిమవంతుఁడు లోకహితా, ర్థము తనయగ్రసుత గంగఁ § దగ నమరుల కీ
నమరపథంబున నాసతి, యమరులతోఁ గూడ జనియె § నమరావతికిన్. 348

1 [illegible]

కుమారస్వామిజననము.

క. పరఁగ నుమాదేవి మహే,శ్వరుఁగూర్చి మహోగ్రతపముసలుపఁగ హిమభూ
ధరపతి యయ్యుమ నఖిలే,శ్వరుఁ డగునీశ్వరున కిచ్చె సమ్మద మారన్. 349

చ. ఎనయ వివాహయుక్తుఁ డగునీశ్వరుఁ డెంతయు వేడ్క నొక్కెడం
దనసతిఁ జూచి కామశరదర్పితుఁ డై తమకంబుఁ గాంతయుం
దనరఁగఁ బ్రేమతో నుమయుఁ దానును దివ్యసహస్రవర్షముల్
చన రతి సల్పఁగా సుతుఁడు జన్మము నొందక యుండ నయ్యెడన్. 350

క. ఉమకు మహాదేవునకుం, బ్రమదంబునఁ గ్రీడ లొదవఁ బ్రభవించినభూ
తము నెవ్వఁడు సైరింపను, క్షముఁ డనుచుం గమలజాదిసర్వామరులున్. 351

సీ. హరుపాలి కేతెంచి యానమ్రులై దేవ, దేవ మహాదేవ దేవవంద్య
నీమహాతేజంబు నిఖిలలోకములును, భరియింపఁ జాలవు భక్తవరద
నీదు తేజమునంద నీ తేజమును దాల్చి, భూలోకజాలంబుఁ బ్రోవు దేవ
పార్వతితోఁగూడ బ్రహ్మచర్యతపంబు, సలుపంగ నేఁగుము చంద్రమౌళి
మమ్ముఁ గరుణఁజూడు మామ్రొక్కు గైకొను, సకలలోకహితము సమకొనంగ
విన్నపంబు సేయుచున్నారు సుర లెల్ల, నవధరించి ప్రోవు మంబికేశ. 352

వ. నావుడు సురలం గనుంగొని హరుం డిట్లనియె. 353

క. వినుఁడు స్రవియించుచున్నది, కనుఁగొనుఁ డీయెడల వెడలుఘనతేజము మీ
రనువున నెవ్వరు దాల్చెద, రన విని యిలఁ దాల్చు ననుచు నమరులు వలుకన్.

క. మృడుఁ డప్పుడు తనతేజము, విడువఁగ నిల దాల్చె సురలు వెండియు ననలుం
బుడమికి నీవు సమీరుఁడుఁ, గడుఁ దోడ్పడి తాల్పుఁ డీశుఘనతేజంబున్.

వ. అనవుడు వాయుసమేతుండై యగ్నిదేవుం డమ్మహాతేజంబుఁ దనయందుఁ బ్రవే
శింపం జేసిన. 356

క. అనలప్రాప్తం బై యా, ఘనతేజము సూర్యపావకప్రభతో శ్వే
తనగంబు గమించి పడ, ననజన్మస్థానశరవణంబున వెలిఁగెన్. 357

వ. అంత సంతోషించి నిఖిలదేవమునిగణమ్ములు నమ్మహాదేవు నుమాదేవిం బూజిం
చి రయ్యెడ నాసురల నాలోకించి. 358

మ. అతికోపంబున నద్రినందన యమర్త్యశ్రేణితో నాకు సం
తతి లే కుండఁగఁ జేయ వచ్చి యిట యత్నం బార విఘ్నంబు చే
సితి రిట్లుం గిది యాది మీసతులకుం జిత్తోద్భవం బైనసం
తతి లే కుండెడుఁ బొండటంచుఁ గడఁకం దా శాప మిచ్చెన్ వెసన్. 359

క. అనిమిషుల కట్లు కోపం,బున శాపం బిచ్చి పిదప భూమిన్ నానా
జనులకు బహురూపంబుల, ననుభవపత్ని వగు మంచు నలిగి శపించెన్. 360

క. క్షితిధరసుతశాపంబున, నతిలజ్జితు లైనసురల నందఱఁ గొంచున్

శతమఖుఁడు పశ్చిమాశా, న్వితగమనుం డయ్యె నంత § నీశుఁడు నుమయున్.

క. హిమవంతమునుత్తరశ్శృం, గమునకుఁ దగ నేఁగి తపము § గైకొని యట నే
మములు సలుపంగ నయ్యెడ, నమరులు సైన్యపతి తమకు § నబ్బెడికొఱకున్.

క. మునిగణయుతులై కమలా, సనుపాలికి వచ్చి మ్రొక్కి § చతురానన మా
కును సేనాధ్యక్షుఁడు లేఁ, డని వేఁడఁగ వచ్చినార § మమరుల మెల్లన్. 363

క. సేనాపతి మా కొసఁగు ము,మానాథుం డుమయుఁ దాను § మహితతపంబుం
బూనినవారలు గావున, సేనాపతి మాకు లేఁడు § సృజియింపు మజా. 364

వ. అనిన విని వారిజాసనుండు వారల కిట్లనియె. 365

క. ఉమ యిచ్చినశాప మమో,ఘము గావున సురల కింకఁ § గలుగదు సంతా
నము మీకును సేనాపతి, యుమపుత్త్రుఁడు దక్క నన్యుఁ § డొక్కఁడు గలఁడే.

క. సురలార యగ్నిదేవుఁడు, గిరిసుత తేజంబువలనఁ § గృతమతి రిపుసం
హారుఁ డగుసేనాపతి నొ, క్కరు నతివిక్రము సృజింపఁ § గలఁ డాపుత్త్రున్. 367

క. ఈగగనగంగ యత్యను,రాగమునఁ గారవించుఁ § బ్రమదము లారన్
వేగమ యనలునిఁ దోడ్కొని, యాగభుజులు చనుఁడు శంక § రాద్రికిననుడున్.

వ. కృతార్థు లగుచుం బ్రియం బంది నలువకు నమస్కరించి యనిమిషు లయ్యనలుం బురస్కరించుకొని కైలాసంబున కేఁగి యచట నగ్నిదేవు నాలోకించి నీవు దేవహితార్థంబు సుతోత్పత్తికొఱకు నుమా తేజంబుఁ గొనిపోయి గంగాతరంగంబున విడువు మనవుడు నయ్యనలుండును గంగకడ కరిగి దేవీ దేవప్రియంబుగా నాపూనినయీ తేజంబు ధరియింపు మని వేఁడ నాగంగ దివ్యరూపంబు ధరియింప నామహిమంబు చూచి యంతట నా తేజంబు చిలికించి యద్దేవి నభిషేకంబు సేసె నాసమయంబున. 369

క. క్షితివర సకలస్రోతః, ప్రతతులఁ బరిపూర్ణ మగుచు § భారముచేయన్
ధృతి సెడి గంగానది యా, హుతవహుతో నిట్లు లనియె § నురుగర్భిణి యై. 370

క. గురుతర మగునీగర్భము, భరియింపఁగ నేను జాలఁ § బావక యం చా
తురపడ నప్పుడు వైశ్వా, నరుఁ డాగర్భంబుఁ దుహిన § నగపాదమునన్. 371

క. భ్రాంతిగ వెడలింపు మనన్, స్రోతోమార్గమ్మువలన § సురలోకాతి
ప్రీతిగ వెడలించెను గం,గా తటిని నిజాంతరంగ § గర్భం బమరన్. 372

వ. అప్పుడు గంగానిర్గతసౌమ్యతేజంబువలన సువర్ణంబు పుట్టె. సువర్ణతైక్ష్ణ్యంబువలనఁ దామ్రకృష్ణాయసంబులు పుట్టె నాసువర్ణమలంబునం ద్రపుసీసంబులు పుట్టె నాగంగావిక్షేపంబువలనం బొదలుసువర్ణప్రభలం దృణవృక్షలతాగుల్మకాననప్రభృతిసర్వవస్తువులు సువర్ణంబు లయ్యెం గావున సువర్ణంబునకు జాతరూపం బనునామంబు గలిగె నాసమయంబున. 373

క. తనరఁ గుమారుఁడు పుట్టినఁ, గొనకొని [1]కృత్తికల కిచ్చి § కూరిమితో బా
లునిఁ బ్రోవుఁ డనుచు నగుఁగా, కని కుచదుగ్ధములు గుడిపి § యమునలతోడన్.
క. మాకుచదుగ్ధముఁ గుడుచుట, నీకొమరుఁడు మాకుఁ బుత్త్రుఁ § డింద ఱకు ననన్
నాకౌకసు లగుఁ గా కన, నాకొమరుఁడు గార్తికేయుఁ § డనఁ జెన్నొందెన్.
క. మనమునఁ బ్రమదం బొదవఁగఁ, జనవుమెయిం గృత్తికాకు § చము లొగిని షడా
ననములఁ గుడిచి తదాఖ్యన్, జనులు షడాననుఁ డనంగ § జగతిం బరఁగెన్.
క. ధరఁ గార్తికేయభక్తిం, బరఁగెడుపుణ్యుండు పుత్ర § పౌత్రులతోడం
జిరజీవి యగుచు నతిభాస్వరుఁ డై పడయుం గుమారు § సాలోక్యగతిన్. 377

—✤ సగరునివృత్తాంతము. ✤—

వ. అని చెప్పి. 378
క. చిరపుణ్యుఁ డైనసగరుఁడు, వరపత్నులు గాఁగ మొదల § వైదర్భనరే
శ్వరుపుత్త్రి సుకేశిని మఱి, యరిష్టనేమిసుత సుమతి § నమర వరించెన్. 379
వ. ఇట్లు వరించి. 380
క. పత్నులు దానును బ్రియసుత, రత్నంబులఁ బడయ హిమధ § రంబున కుద్య
ద్యత్నముల నేఁగి నియతిన్, నూత్నతపం బచటఁ జలిపె § నూతేండ్లు తగన్.381
వ. అట్టియెడ. 382
మ. భృగుఁ డన్పుణ్యతపోధనోత్తముఁ డతి § ప్రీతాత్ముఁ డై చేరి యా
సగరుం జూచి నృపాల నీవు వర మి § చ్ఛన్ వేఁడు మే నిచ్చెదం
దగ నీ కన్న మునంబుతో నృపతి నం § తానంబు నా కిందు నా
నగుఁ గా కయ్యెడు నీకు సంతతి సము § ద్యత్కాంక్ష సిద్ధింపఁగన్. 383
క. వఱలెడునీపత్నులలో, నుఱవుగఁ గులపాలుఁ డొక తె § కొక్కసుతుండున్
మఱియొక్కత కాతతబలు, లఱువదివేవురును దనయు § లయ్యెద రనినన్.384
వ. సగరుండు మునివరుం జూచి యిం దెవ్వతె కొక్కపుత్త్రుండు మఱియెవ్వతెకుఁ బె
క్కండ్రు పుత్త్రు లనిన నీసతు లడిగినయట్ల యిచ్చెద ననిన. 385
క. ఎలమి సుకేశిని దనకుం, గులపాలకు నొక్కసుతునిఁ § గోరిక నడిగెన్
వెలయ సుమతి పటుబలములు, గలషష్టిసహస్రసుతులఁ § గాంక్షన్ వేఁడెన్.
వ. ఇట్లు వేఁడి యమ్మునీంద్రువలన లబ్ధవరు లై ప్రదక్షిణపూర్వకంబుగా నతనికి న
మస్కరించి పతితోడంగూడ నగరి కేతెంచి రటఁ గొంతకాలంబునకు. 387
తే. మహితగుణసుకేశినియస § మంజుఁడనఁగ, సుతునిఁగాంచెను వెనుక నా § సుమతి గర్భ
తుంబ మొక్కటిఁగాంచె నా § తుంబ మవిసి, సొరిదినఱువది వేవురు § సుతులఁ గనియె.
క. జతనముగా ఘృతపూర్ణా, తతబహుకుంభముల నునిచి § [2]దాదులు పెనుపం
బ్రతిదినముఁ బెరిఁగి యౌవన, యుతు లై విలసిల్లుచుండి § రురుసత్త్వములన్.

1 కృత్తులకు నిచ్చి. 2 ధాత్రులు పెనుపం,

క. భూనాయక విను సగర, క్ష్మానాథునిపుత్రకుఁ డస౹మంజుఁడు పాపా
నూనసమాచారుఁడు దు, ర్మానుఁడుఁ గుజనప్రియుండు ౹ మత్తుఁడు నగుచున్. 390
క. బాలుర సరయువునం దా, భీలగతిన్ మునుఁగ వైచి ౹ బెగడునఁ దేలన్
లీలఁ గనుంగొని నవ్వుచు, నోలిన్ బుధజనుల కప్రి౹యుం డగుచుండన్. 391
క. సగరుఁడు దనయగ్రసుతుం, డగునాయసమంజుఁ జూచి ౹ యతికోపముతో
నగుణుఁడు వీఁ డేటికి నని, నగరము వెడలంగ నడిచె ౹ నాగరు లలరన్. 392
క. ఘనుఁ డగునసమంజునిసుతుఁ, డనఘాత్ముం డంశుమంతుఁ ౹ డతిపుణ్యుఁడు స
జ్జనహితుఁడు ప్రియంవదుఁడును, ననుపమసత్త్వుండు గుణియు ౹ నై పురి నుండెన్.
వ. అంతఁ గొంతకాలంబునకు సగరునకు యజ్ఞంబు చేయ బుద్ధి పుట్టిన. 394
క. హిమశైలవింధ్యగిరిమ, ధ్యము యజ్ఞము సేయఁ బుణ్య౹తల మగుటయు ము
ఖ్యముగా సగరుం డద్దే, శమునను యజ్ఞంబు సేయ ౹ సమకొని నియతిన్. 395
వ. దీక్షితుం డై యజ్ఞీయాశ్వంబుఁ గావ నంశుమంతునిం బంచిన. 396
క. అచ్చుగఁ బటుకార్ముకుఁ డై, మచ్చిగఁ గాచికొని యంశు౹మంతుం డుండం
జెచ్చెర రాక్షసతనుఁ డై, మ్రుచ్చిలి వాసవుఁడు తురగ౹ముం గొనిపోయెన్.
వ. అట్లయ్యశ్వంబు పోవుట యెఱింగి యుపాధ్యాయగణంబు సగరునితో నిట్లనిరి.
క. విశ్వంబు వెదకి వేగమ, యశ్వాపహరున్ వధించి ౹ యాగం బిచటన్
నశ్వరము గాక యుండఁగ, నశ్వముఁ దేరంగఁ బనుపు ౹ మని పలుకుటయున్.

—సగరసుతులు యజ్ఞాశ్వంబు వెదకుట.—

క. అఱువదివేవురు పుత్త్రుల, నెఱయఁగఁ జూచి సుతులార ౹ నియతాశ్వము నే
మఱితిమి రాక్షసకృత్యం, బెఱుఁగఁగ రా దింక మనకు ౹ నెయ్యది దెఱఁగో.
క. ఏనుఁ గ మనుమఁడు దీక్షితు, లై నారము యజ్ఞ మిప్పు ౹ డభిమంత్రిత మై
మా నొందెడు నే మిచటను, బూనిక నెఱపంగ వలయుఁ ౹ బుత్త్రులు మీరల్.
క. అనిమిషలోకములోనికి, ననువుగఁ జని యచట వెదకి ౹ యట లేకున్నన్
జనలోకము శోధింపుఁడు, మునుకొని యీరెండుదెసల౹మొగి లేకున్నన్. 402
క. ఒక్కొకయోజనమాత్రం, బొక్కొక్కఁడు జలధివేష్టి౹తోర్వీవలయం
బెక్కడ నశ్వముఁ గనియెద, రక్కడియుందాఁకఁ ద్రవ్వి ౹ యతిసత్త్వములన్.
క. పాతాళలోక మంతయు, బ్రాఁతిగ శోధించి హయముఁ ౹ బరికించి యతి
ప్రీతిగ నాతురగముఁ గొని, యేతెం డని స్వస్తివాద ౹ మిచ్చుచుఁ బనుపన్.
క. జనకునిపనుపున కలరుచు, మనమున ముద మొదవ సగర౹మనుజపతిసుతుల్
కనుకని బరవసముల గొన, కొని సరభసగతుల నరిగి ౹ గురుధృతు లెసఁగన్.
మ. శతకోటిస్ఫుటకోటికోటిపటుమ౹స్పర్శోగ్రబాహాసము
ద్ధతులం బర్వతభేదనప్రబలవ౹జ్రాభీలశూలంబులన్
శితసీరంబులఁ ద్రవ్వఁ జొచ్చి రనఘుల్ ౹ సేకొంచుఁ జక్రంబుగా

క్షితిచక్రంబు నవక్రవిక్రమబలోద్రేకంబు లేపారఁగన్. 406

వ. మఱియు. 407

శా. అధ్వప్రేక్షితరాక్షసాసురభుజంగాత్యుగ్రసత్త్వావళీ
విధ్వంసంబులు వీఁకఁ జేయుచు మహోర్వీచక్రవిస్ఫారఘో
రధ్వానంబులు దిక్కులం జెలఁగ దుర్వారాసిముఖ్యాభ లి
ద్ధధ్వాంతాద్రులలోనఁ బెల్లెసఁగ నాధాత్రీశపుత్రుల్ వెసన్. 408

చ. [1]గుఱుకొని నేల వ్రక్కలుగఁ గ్రొచ్చియు మన్నులు ద్రుంగియున్ శిలల్
వెఱికియు నోలి నొక్కొకఁడు వేగమ యొక్కొకయోజనంబుగా
నఱువదివేవురుం బుడమి నాఫణిలోకముదాఁకఁ ద్రవ్వఁగా
నఱువదివేలుయోజనము లక్కజ మారఁగ నయ్యె నయ్యెడన్. 409

వ. అప్పుడు సురాసురగంధర్వపన్నగాదులు భీతు లగుచు సంభ్రమంబునఁ బితామహునిపాలికిం జని యమ్మహానుభావుం బ్రసన్నునిం జేసి విషణ్ణవదనంబులతో నిట్లనిరి దేవా సగరపుత్త్రులు సకలభూమియు వ్రక్కలించుచు సర్వభూతహింసలు సేయుచు నున్నవా రక్ష్వంబుకొఱకు నని పలుకం గమలాసనుండు వారివచనంబు లాలించి యి ట్లనియె. 410

క. క్షితి కరయ వాసుదేవుఁడు, పతి గావున నవ్విభుండు పరఁగఁగ లీలా
కృతిఁ గైకొని యీసకల, క్షితియును ధరియించి యుండుఁ జెన్నుగ నెపుడున్.

క. భూభేదనకారణమున, నాభూపతిపుత్త్రు లెల్ల నాకపిలునికో
పాభీలవహ్నికీలల,చే భస్మము గాఁగలారు శీఘ్రమ యనినన్. 412

క. అలరి త్రయస్త్రింశత్త్రిద,శులు దమతమధామములకు సొంపార ముదం
బుల నేఁగి రచట నాభూ, తలపతిసందనులు నధికదర్పము లొప్పన్. 413

మ. నిరతిన్ భూమి నగల్చుచోటను మహానిర్ఘాతసంకాశని
ష్ఠురభూరిధ్వని మ్రోయ మించి మఱియున్ క్షోణీతలం బెల్ల ని
ర్భరతం ద్రవ్వి ప్రదక్షిణం బడరఁ బైపైఁ బేర్చి యచ్చోట నా
తురగంబుం బొడగాన కేఁగి నృపపుత్త్రుల్ దండ్రితోడం దగన్. 414

మ. సగరక్ష్మావర దేవదానవపిశాచస్తోమదైతేయప
న్నగరక్షోగణకిన్నరప్రభృతినానాజీవులం ద్రుంచుచున్
జగతీచక్రముచుట్టుఁ ద్రవ్వితిమి విశ్వంబున్ మఖాశ్వంబుచొ
ప్పు గనం జోరునిఁ గాన నేర మెచటన్ భూమీశ యింకం దగన్. 415

క. పని యేమి గలదు వలసిన,పనిఁ బంపుము మమ్ము ననుచుఁ బలుకఁగ వారిం

---

1 క. అఱువదివేవురు నోలి, న్వాఱలఁగ నొక్కొక్కయోజ♦నము భూవలయం
బఱిముఱిఁ ద్రవ్వఁగఁ జుట్టును, |నఱువదివేల్ యోజనంబు♦లై విలసిల్లెన్. ఇది ప్రక్షిప్త
మని తోఁచెడి.

గనుఁగొని మనమునఁ గోపం, బెనయఁగ నాసగరనృపతి యిట్లని పలికెన్.

క. నాకమున నున్నఁ బన్నగ,లోకంబున నున్న నబ్ధిలోపల నున్నన్
లోకాలోకముకడపటి,లోకంబున నున్న నైన లోకులు మెచ్చన్. 417

క. తురగాపహారునిఁ బొరిగొని, తురగము వేవేగ గొంచు దోర్బలయుతులై
యరుదెం డనవుడు వారలు, నరిగి రసాతలముదాఁక నతిరభసమునన్. 418

వ. తూర్పుదెస నెల్లభూమియుం ద్రవ్వి త్రవ్వి యద్దిక్కున. 419

క. ఏకరి దనకు నపాయము, గైకొనఁగాఁ దనదుమూర్ధకంపము సేయన్
లోకమున కపుడు సకలమ,హీకంపము పుట్టు నట్టియిభరాజంబున్. 420

మ. ఘనశైలాకృతి మేను పూని సకలక్ష్మాభాగముం జేవమై
ననిశంబుం దలఁ దాల్చి యొప్పెడువిరూపాక్షద్విపశ్రేష్ఠముం
గని యాదిక్కరికిం బ్రదక్షిణనమస్కారంబు లాసక్తితో
నొనరం జేసి యనంతరంబ ఖననోద్యోగంబు లేపారఁగన్. 421

వ. వరుసం దక్కినయమ్మూఁడుదిక్కులం గలయుం ద్రవ్వి దక్షిణంబునఁ బర్వతాకారం బై సకలభూమి ధరియించి యున్నయమ్మహాపద్మం బనుదిగ్దంతావళంబును బశ్చిమంబున సౌమనసం బనుదిశాగజంబును నుత్తరంబున భద్రం బనునాశాద్విపంబును నాలోకించి క్రమంబునం బ్రదక్షిణపూర్వకంబుగా నమస్కరించి యట
మీఁద నీశానభాగంబు ద్రవ్వి ముందఱ. 422

—కపిలమహాముని సగరసుతుల భస్మీభూతులం జేయుట.—

క. ఘనుఁ డగుకపిలునిఁదురగముఁ, గనుఁగొనిసగరసుతులితఁడ క్రతుతురగముఁ దెచ్చినమ్రుచ్చని దుర్బుద్ధులు, ఘనతరకోపములు మదులఁ గదురఁగఁ గడిమిన్.

క. తరుశిఖరిఘనశిలాయుధ,ధరులై పఱతెంచి తురగతస్కరుఁడవు నీ
వరయఁగ మాముందట నెం, దరిగెదు నిలునిలువు మనుచు నలుకం బలుకన్.

క. ఆతతహుంకారము ని,ర్ఘాతోగ్రము గాఁగఁ జేసి కపిలుఁడు రోష
స్ఫీతానలమున భస్మీ,భూతులఁ గావించె సగరపుత్రుల నెల్లన్. 425

క. అంతట సగరక్షితిపతి, యెంతయుఁ దనసుతులు దడసి రేమొకొ యనుచుం
జింతించి విక్రమశ్రీ,మంతుని మనుమఁ డగునంశుమంతునిఁ దనరన్. 426

చ. కనుఁగొని చాపబాణములు ఖడ్గముఁ గైకొని వత్స నీవు నీ
జనకులు చన్నమార్గమున సాగుచుఁ దత్పథవిఘ్నకారులం
దునుముచు నేఁగి యశ్వహరుఁ ద్రుంచి మఖాశ్వముఁ గొంచు నమ్మదం
బునఁ జనుదెంచి మత్క్రతువు పూర్ణముగా నొనరింపు నావుడున్. 427

మ. ఘనసత్త్వుం డగునంశుమంతుఁడు ధనుఃఖడ్గాస్త్రముల్ పూని యే
పునఁ దండ్రుల్ మును ద్రవ్వుచుం జనినయాభూపద్ధతిం బోయి తూ
ర్పున దిగ్దంతిని గాంచి యక్కరిపదంబుల్ ముట్టుచున్ మ్రొక్కి మ

జ్జనకుల్ వచ్చిరి వారిఁ గానవె మఖాశ్వంబున్ నిరీక్షింపవే. 428

చ. అనవుడు దైత్యదానవవిహంగభుజంగపిశాచదేవపూ
జనముల నొందునాగజము సమ్మద మారఁగ నంశుమంతుతో
నను [1]జననాథనందన కృతార్థుఁడ వై తురగంబుఁ గొంచుఁ జ
య్యనఁ జనుదెంచె దన్న ముద మందుచు నేఁగి క్రమక్రమంబుగన్. 429

వ. సకలదిగ్గజంబులకుఁ బ్రదక్షిణపూర్వకంబుగా నమస్కరించుచు నాదిగ్గజంబులఁ బితృమఖాశ్వంబులసుద్దు లడిగిన నక్కుంజరములు కృతార్థుండవై వచ్చెద వన్న నట్ల కాక యనుచు నరిగి యమ్ముందటఁ బితృభస్మరాసులు పొడగని యత్యంతదుఃఖంబున శోకించుచు నచ్చేరువం దిరుగుచున్నమఖాశ్వంబుఁ బొడగని వగలం బొగిలి కొంతదడవునకుఁ బితృవర్గంబున కుదకక్రియ లొనరింపవలయు నని యొక్కజలాశయం బరయుచుఁ దనపితృమాతులుం డగుగరుత్మంతుం బొడగనియె నాసమయంబున. 430

మ. గరుడుం డాదట నంశుమంతు నతిదుఃఖశ్రాంతు వీక్షించి స
త్కరుణన్ శోకము మాను పుత్ర సకలబ్రహ్మద్వేషు లై నీపితల్
పరుషోద్యత్కపిలోగ్రకోపశిఖలన్ భస్మంబు లై రస్తేజులఁ
గరయన్ దైవికమున్ జగత్ప్రియము ధైర్యం బొందు మింకం దగన్. 431

మ. సురలోకాపగఁ దెచ్చి యాభసితరాసుల్ ముంచి యాగంగలోఁ
బరఁగం బైతృకకృత్యముం జలుపు నీ పైతృవ్యులన్ నాకమం
దిరసంప్రాప్తులు గాఁగఁ జేయు తురగాన్వీతుండ వై నీవు నీ
పురికిన్ వేచను నీపితామహుని సంపూర్ణక్రతుం జేయఁగన్. 432

క. ఇతరజలక్రియలు సమం,చితగతి నీపితల కొల్లు చేసిన దివి స
ద్గతి లేదు గాన యిప్పుడు, పితరుల కుదక మిడవలదు పితృహితవర్తీ. 433

వ. అని యిట్లు వైనతేయుండు పలుక శీఘ్రంబ యామఖాశ్వంబుం గొని సగరుపాలి కేతెంచి యంతవృత్తాంతంబు నెఱింగింప నాభూపతి విధ్యుక్తక్రమంబున నయ్యజ్ఞంబు సంపూర్ణంబు సేసి తనపురంబున కేఁగి సతులుం దాను ననురాగంబున.

క. సురుచిరభోగము లందుచుఁ, బొరిఁబొరి జను లెల్లఁ దన్నుఁ బొగడఁగఁ గీర్తుల్
పరఁగఁగ ముప్పదివేల్వ, త్సరములు రాజ్యంబు సేసి చనియెన్ దివికిన్. 435

క. జను లనుమతింప సగరుని,మనుమఁడు ధీమంతుఁ డంశుమంతుండు మహీ
జనులకు రాజై వెలయుచు, ఘనుఁ డైనదిలీపనృపతిఁ గనియెం బరఁగన్.

చ. స్థిరమతితో దిలీపు విభుఁ జేసి హిమాచలపార్శ్వకాననాం
తరమున నంశుమంతుఁ డతిదక్షత ముప్పదిరెండువేలువ
త్సరములు నిష్ఠతో నధికదారుణ మైనతపంబు సేసి ని

1 నృపవర్యనందన.

ర్జరపురి కేఁగె నంత సువి§చారి దిలీపనృపాలుఁ డాత్మలోన్. 437

మ. నమితారాతి దిలీపభూవిభుఁడు నా§నాయజ్ఞముల్ సేసి యిం
పమరన్ ముప్పదివేలవర్షములు రా§జ్యప్రాప్తుఁ డై తద్దయుం
బ్రమదం బార సుతున్ భగీరథవిభుం § బట్టంబు వే కట్టి రో
గముచేతం దుదిఁ బొంది పుణ్యవశతం § గాంచెన్ మరుల్లోకమున్. 438

—భగీరథుండు గంగను భూమికిం దెచ్చుట.—

క. ప్రథితమతి భగీరథుఁ డతి,రథుఁడు సుతుల్ దనకు లేమి § రాజ్యంబు మనో
రథ మారఁ జేయుఁ డనుచుం, బృథుమతు లగుసచివులందుఁ § బెట్టె సుబుద్ధిన్.

వ. ఇవ్విధంబునం బ్రధానులందు రాజ్యంబు చేర్చి భగీరథుండు గోకర్ణంబునకుం జని యందు. 440

శా. బాహుద్వంద్వము మీఁది కెత్తి కడఁకం § బంచాగ్నితప్తుండు మా
సాహారుండు జితేంద్రియుండు నతిని§ష్ఠాయత్తచిత్తుండు న
వ్యాహారప్రవణుండు నై బహుసహా§స్రాబ్దంబు లేకచ్ఛల
గ్రాహిత్వం బమరన్ మహాతపము గో§కర్ణంబునం జేయఁగన్. 441

క. జలజాసనుఁ డాతపమున, కలఘుప్రీతాత్ముఁ డగుచు § ననిమిషగణముల్
గొలువ భగీరథుపాలికి, నెలమిం జనుదెంచి యతని § కి ట్లని పలికెన్. 442

క. నీతపమున కెంతయు నేఁ, బ్రీతుఁడ నైతి వర మడుగు § ప్రియమున నన నా
ధాతకు మ్రొక్కి భగీరథుఁ, డాతతసంతుష్టహృదయుఁ § డై యి ట్లనియెన్. 443

క. అస్మత్పితామహబహు, భస్మంబులమీఁద గంగఁ § బఱపుము నాచి
త్తస్మృతి సఫలతఁ బొందఁగ, నస్మద్వంశజుల నాక § మరిగింపు తగన్. 444

క. లోకైకనాథ విను మి,క్ష్వాకుకులం బంతరించి § కడచనకుండన్
నా కీ సంతతి యనవుడు, నాకమలజుఁ డతనితోడ § నయ్యెడు మనుచున్. 445

క. దివిమద్గంగాపాతం, బవని వహింపంగఁ జాల § దానదిఁ దాల్పన్
శివు వేఁడు శివుఁడు దక్కఁగ, నవలీలను గంగఁ దాల్ప § నన్యులవశమే. 446

వ. అని పలికి బ్రహ్మ తనలోకంబున కేఁగ భగీరథుం డచ్చట. 447

శా. అంగుష్ఠాగ్రము నేల మోపి తప మే§కాబ్దంబు నిండంగఁ జే
యంగన్ దర్పకవైరి వచ్చి పరితు§ష్టాత్ముండ నైతిన్ వియ
ద్గంగం దాల్చెద మౌళి నా నపుడు రం§గత్తుంగభంగత్వరన్
గంగాసింధువు నింగినుండి పడియెన్ § గౌరీశుజూటంబునన్. 448

వ. అట్లు హరుజూటంబుఁ బ్రవేశించి యంతర్గతంబున. 449

చ. హరుని నతిక్రమించి గగ§నాపగ పన్నగలోక మేఁగ వే
గిరపడఁ జూచి శంకరుఁడు § గిన్క విరోధము సేసి యూఁప నా
హరునికపర్దకందరము§నందు భ్రమించుచు నుండె నెందుఁ దా

నరుగఁగ లేక నేకగణ్యహాయనముల్ చన నంత వెండియున్. 450

వ. అతినిష్ఠ నమ్మహాదేవునిగుఱించి భగీరథుం డుగ్రతపం బాచరింప రఘువరా
విను మమ్మహాదేవుండు సంతుష్టహృదయుండై జటాకుహరంబున నున్నగంగను
బిందుసరోవరం బుపలక్షించి విడువ నాగంగ యం దేడుప్రవాహంబు లయి పా
డమి హ్లాదినియు నలినియుఁ బావనియు నన మూఁడునదు లై తూర్పుదిక్కు
నకుం జనియె మఱియుఁ జక్షువు సీతయు సింధువు నన మూఁడుపుణ్యనదు లై
పశ్చిమంబున కరిగె నందు సప్తమపుణ్యనదీవరేణ్య యగుగంగ మహారథుం డగు
భగీరథునిరథంబు వెనుక నేతేరం జొచ్చె నానది శివునిజటామండలకుహరంబు వె
లువడి ఘననక్రగ్రాహమకరమత్స్యకచ్ఛపదర్వీకరశింశుమారప్రభృతిజలచరంబు
లతోడ నాశివునిదేహప్రభ తీఁగె సాగి వెడలుకై వడిఁ బ్రవాహంబు నెఱయ మె
ఱయ గంభీరఘనధ్వని మ్రోయుచుం బుడమిం బడి యే నూర్ధ్వలోకగామిని న
ధోలోకంబున కేల పోవుదు ననుమాడ్కి మింటిమీఁది కెగసిన ట్లెగసి తజ్జలావ
గాహంబు చేసి గగనంబున కెగసి చనునుడుగణంబులో యన రంగదుత్తుంగభంగి
భంగురఘనోదకబిందువు లెగయ భగీరథకీర్తివల్లులుంబోలె ఫేనమాలికలు
గ్రాల నిజావతరణాలోకనప్రియాగతామరలోకభూషణమణిగణకిరణంబుల నాకా
శంబు జలదావకాశం బయి శతసూర్యప్రకాశం బగుచు వెలుంగఁ బాపంబున
భూగతు లైనజనులు కృతస్నాను లయి సకలపాపంబులం బాసి యమరు లై గగన
సరణిం దమపుణ్యలోకంబుల కరుగ నమరయక్షగంధర్వనరకిన్నరసిద్ధమునిగణ
ప్రభృతు లీపుణ్యజలంబులు సదాశివపావనాంగసంగతంబు లై వచ్చిన వనుచు
నాజలంబుల నోలలాడి కృతార్థు లై వెలయం గొందఱు దేవర్షిగంధర్వసిద్ధచార
ణాదులు కరితురగవిమానసమారూఢు లై చూచుచుండ మఱియుఁ గొందఱు సు
రాసురకిన్నరయక్షరాక్షసగరుడోరగాప్సరస్సిద్ధసాధ్యవిద్యాధరాదులు తనవెను
వెంట నేతేర నాశ్రితక్లేశనాశంబులు సేయం దోయంబు లై నతోయంబులును
గృతపాపభంగంబు లయినభంగంబులును సురనరమునిగణసేవానుకూలంబు
లై నకూలంబులును నెఱయ మెఱయ విక్రమశాలి యైనభూపాలుండునుంబోలెఁ
బరభూము లొత్తుచు దుష్టశాసనుండునుంబోలెఁ గుజాతజాతంబుల భంగించు
చు భార్గవరాముండునుంబోలె భూభృత్కూటంబులు వీటతాటనంబులు చేయు
చు నదభ్రగంభీరధ్వని మ్రోయుచు నతిత్వరితగతిం బఱతెంచి ముందట. 451

—గంగ జాహ్నవి యైనప్రకారము.—

మ. అమరన్ జహ్నుఁడు నిష్ఠతో మఖము సేయన్ రంగదుత్తుంగభం
గము లుద్యద్గతిఁ బెల్లుగా నడరి వీఁకన్ వచ్చి యయ్యజ్ఞవా
టము సర్వంబును ముంప నప్పు డతిచండక్రోధదుర్వారవే
గమునన్ జహ్నుఁడు ద్రావె నద్భుతముగా గంగాజలం బంతయున్. 452

వ. అప్పుడు. 453

క. సురమునిగంధర్వులు గడుఁ, బరమాశ్చర్యమున జహ్నుఁ బ్రార్థనతో నీ
సురనది వెడలింపుము త, త్పరబుద్ధిని నీకు దుహితృభావముఁ బొందన్. 454

క. అన విని జహ్నుఁడు సమ్మద,మునఁ దనఘనకర్ణరంధ్రమున వెడలింపన్
జనె నదిమొదలుగ జాహ్నవి, యనునభిధానంబు జగతి నభినుతిఁ బొందెన్.

ఉ. ఆగతి జహ్నుకర్ణకుహరాగ్రవినిస్సృత యైనగంగ వే
వేగ భగీరథుండు దనవెంటనె వెండియు నేఁగుదేరఁగా
సాగరవీథిఁ జొచ్చి బలిసద్మము చేరఁగఁ బోయి ముందటన్
సాగినభస్మరాశిమయసాగరులం బొడగాంచి దీనతన్. 456

వ. అత్యంతదుఃఖాక్రాంతుఁడై ప్రపితామహభస్మరాసులు గంగపావనజలంబుల సంసిక్తంబులు సేయునెడ సర్వలోకపితామహుం డగుపితామహుండు వచ్చి భగీరథుం జూచి యిట్లనియె. 457

చ. సగరతనూజు లందఱును స్వర్గముఁ బొంది రమర్త్యమూర్తులై
యగణితపుణ్య నీకతన నన్వయ మెల్లఁ బవిత్ర మయ్యె నా
సగరతనూజు లందఱును సాగరతోయము లుర్విలోపలన్
నెగడెడునంతదాఁక దివి నెమ్మది నుండెద రిచ్చ లారఁగన్. 458

ఉ. గారవ మార నీదివిజగంగ భవత్సుత యై తగంగ భా
గీరథి నాఁగ నొప్పెడు భగీరథభూపతి లోకపావనో
దారసుకీర్తి నొంది త్రిపథంబుల నిట్లు గమించెఁ గాన పెం
పార ధరిత్రిలోఁ ద్రిపథగాహ్వయ యై విలసిల్లెడుం గడున్. 459

క. సగరాంశుమద్దిలీపులు, దగ ధర్మప్రవణబుద్ధి దమవంశజులన్
సుగతులుగఁ జేయుకొఱకును, గగనాపగఁ దేర లేక కడచిరి వత్సా. 460

మ. అతిపుణ్యుండవు వంశపావనుఁడ వుద్యద్గోత్రమిత్రుండ వు
న్నతబుద్ధిం బ్రపితామహప్రతతులన్ నాకంబు నొందంగఁ జే
చ్చితి నాకాపగ నింక నీప్రతిన వచ్చెన్ వ్యక్తపూతాంబున
త్కృతు లొల్లిన్ విరచించి నీపురికిఁ బ్రీతిం బొమ్ము భూనాయకా. 461

వ. అని పలికి బ్రహ్మ దనలోకంబున కరిగె నంత భగీరథుండును దన ప్రపితామహులకు నాగంగలో విహితక్రమంబున ధర్మోదకతంత్రం బాచరించి శుచీభూతుండై తనపురంబున కరిగి సకలజనులు దన్ను సేవింప సర్వార్థసమృద్ధుం డగుచుఁ బరమానందంబున రాజ్యంబు సేయుచుండె గంగావతరణంబు నీకు విస్తరించి వినిపించితి సంధ్యాకాలంబు వర్తిల్లుచున్నది రామచంద్రా నీకు భద్రస్వస్తులు గానిమ్ము గంగావతరణోపాఖ్యానంబు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులందు నెవ్వండు చదువు నెవ్వండు వ్రాయు నతనిపితృదేవతలు ప్రీతాత్ము లగుదు రతం డఖిలపా

పంబులం బాసి యాయురారోగ్యంబులు నైశ్వర్యంబులుఁ బుత్రసంపత్తియు ధన
ధాన్యంబులు సకలకామ్యార్థసిద్ధులుం గలిగి నాకలోకఫలప్రాప్తుం డగు నని వి
శ్వామిత్రుండు వినిపింప ననుజసమేతుం డైనరామచంద్రుం డచ్చెరు వందుచుఁ
గౌశికున కిట్లనియె. 462

క. మునివర గంగాగమనం, బును సాగరపూరణంబు । ముదమున నీచే
వినఁగా క్షణమై రాతిరి, చనియెను మది విమల మయ్యె । సమ్మద మొదవెన్.

క. అని వెఱఁగందుచు నాకథ, మనమునఁ దలపోయుచుం ద।మస్విని వేవే
గినఁ బ్రథమాహ్నికకృత్యము, లనుజుండును దా నొనర్చి । యనురాగమునన్.

క. ఈగంగను దాఁటుద మని, యాగాధిసుతుండు దశర।థాత్మజులు మహా
భాగు లతిపుణ్యభాగిని, భాగీరథి నుత్తరించి । ప్రముదితు లగుచున్. 465

క. లీలాలోలత నుత్తర, కూలంబున నిలిచి కనిరి । కోర్కులతో భూ
పాలక గజహయమణిగణ,జాలను లక్ష్మీవిశాలఁ । జారువిశాలన్. 466

క. కనుఁగొని విశ్వామిత్రుఁడు, జననాయకసుతులతో వి।శాలాపురికిం
జనునెడ రాఘవుఁ డమ్ముని, కను నీపురి కధిపుఁ డెవ్వఁ । డనఁ గౌశికుఁడున్.

క. ఘనుఁ డగురామునిఁ గనుఁగొని, యినకులనాథసుత నీకు । నీనగరిపురా
తనవృత్తాంతము సర్వం, బును జెప్పెద వినుము రామ । పూర్వయుగాదిన్.

క్షీరసాగరమథనము.

చ. సుమతుల నాదితేయదితి।జుల్ దలపోసి సునిశ్చితాత్ములై
యమరుల మై నిరామయుల । మై యజరాంగుల మై వెలుంగ ను
ద్యమమున వార్ధిఁ ద్రచ్చి తగ । నం దమృతం బుదయింపఁ గాంక్ష న
య్యమృతముఁ ద్రావఁగా మనకు । నయ్యెఁడు సర్వమనోరథంబులున్. 469

క. అని నిర్ణయించి వాసుకి, యనుఫణిపతిఁ జేరు మంద।రాద్రిని గవ్వం
బునుగా నొనర్చికొని దితి,తనయులు నయ్యదితిసుతులుఁ । దగ దుగ్ధాబ్ధిన్. 470

మ. ఉరుశక్తిం దరువంగఁ జొచ్చిరి సమి।ద్ధోల్లోలకల్లోలస
త్వరదోలాతతి వేల దాఁటఁగ సము।ద్యద్బిందువుల్ తారకా
పరిషేకంబులు సేయ బుద్బుదతతుల్ । పై నుప్పతిల్లంగ దు
స్తరనిర్ఘాతఘుమంఘుమధ్వనులఁ బా।తాళంబు ఘూర్ణిల్లఁగన్. 471

క. ఉరుబలమున నిట్లిత రే,తరుల మిగులఁగాఁ బయోధి । దరిగొని వేవ
త్సరములు దరువఁగ ధన్వం, తరి దండకమండలువులు । దాలిచి పొడమెన్.

వ. తదనంతరంబ. 473

చ. అఱువదికోటు లప్సరస । లంచితమూర్తులు పుట్టి రోలి న
త్తఱి మఱి వారికిం దగిన।దాసు లసంఖ్యులు సంభవించి ర
త్తెఱవలు దమ్ము నెవ్వరుఁ బ్ర।తిగ్రహణంబులు సేయ కుండుటఁ

వఱలుచు వారకాంత లయి వాంఛితవృత్తుల నుండి రిమ్ములన్. 474

వ. అయ్యప్సరసలు మథితాప్సంభూత లగుట నప్సరస లనం బరఁగిరి మఱియునుం
దరువ వరుణసుత యగువారుణి యనుసుర వొడమె నాసుర దితిసుతులు పరి
గ్రహింప నొల్లక యసురు లనం బరఁగిరి తత్సురఁ బరిగ్రహించి సంతుష్టహృద
యు లై యదితిసుతులు సురపేర సురలు నా వెలసిరి మఱియు నుచ్చైశ్శ్రవం
బనుహయంబును గౌస్తుభం బనురత్నంబు నమృతంబు నావిర్భవించె నయ్యమృ
తంబునకు నై సురాసురులకు మహాయుద్ధంబు ప్రవర్తిల్ల నప్పు డదితిసుతులు దై
త్యుల సమయింప నాదైత్యులు రాక్షసులఁ గూడుకొని సురలతో దారుణర
ణంబుఁ జేయ నుభయకులక్షయంబును బాటిల్లెఁ దదవసరంబునఁ బ్రభవిష్ణుం డ
గువిష్ణుం డొక్క మహామోహిని యై మాయఁ గైకొని వేగ యయ్యమృతం బప
హరించి కొనిపోవ నసుర లభిముఖు లై తలపడ విష్ణునకు నసురులకు మహాహ
వం బద్భుతరసావహంబుగాఁ జెల్ల దితిపుత్రు లప్పు డదితిపుత్రులతో మహాభీ
మసంగ్రామం బుద్దామంబుగాఁ జేయ నింద్రుండు దైత్యులం దునుమాడి రా
జ్యంబు చేకొని సమ్మదం బొదవ లోకంబు లేలుచు సురల మునులం బ్రోచు
చుండె నంత. 475

క. సుతు లందఱు మృతు లైనను, దితి మది శోకించి యధికదీనతఁ దనస
త్పతిఁ గశ్యపుఁ గనుఁగొని నా,సుతులం దునుమాడి రదితిసుతు లతిబలు లై.

క. సుతహీన నైతి నేఁ దప, మతిరయమునఁ జేసి శక్రహరుఁ డగునొకస
త్సుతుఁ బడయఁగఁ గోరెద స,మ్మతి గర్భము నిమ్ము నాకు మహితచరిత్రా.

క. అనుచుం గడుదుఃఖిత యై, మనమున వగఁ బొగులు చున్నమాన్యచరిత్రం
దనసతి దితిఁ గనుఁగొని యిం,పెనయఁగ, గశ్యపమునీంద్రుఁ డి ట్లని పలికెన్.

మ. చన వేయేఁడులదాఁక నీవు శుచి వై సమ్యక్తపోయుక్తి నుం
డిన ముల్లోకములన్ సురేశ్వరునిఁ గడిమిన్ గిట్టి తున్మాడ నో
పినపుత్రుం దగ నిత్తు నీకు ననుచుం బ్రేమంబుతో నంగమా
ర్జన మొందించి మరీచిపుత్రుఁ డరిగెన్ శాంతిం దపఃప్రాప్తికిన్. 479

తే. అట్లు కశ్యపుఁ డేఁగఁగ నధికనిష్ఠఁ, దగఁ గుశాసనమున నుండి దారుణ మగు
తపము దితి సల్పుచుండఁగఁ దల్లిపాలి, కరుగుదెంచి యాఖండలుం డధికభక్తి.

క. ఫలజలదళకుసుమసమి,జ్జ్వలనంబులు మొదలు గాఁగ వలసినయవి ని
చ్చలుఁ దెచ్చియిచ్చుచును మే,సలమట నొందంగనీక యనయముఁ గొలువన్.

క. పూనినతనఘనతరతప, మూన సహస్రాబ్ద మగుచు నొకనాఁ డుండం
గా నపరాహ్ణమున శిర,స్స్థానము కాలుకడ గాఁగఁ దా విరిడలతోన్. 482

క. నిద్దురవోవఁగఁ గనుఁగొని, యద్దిర కడునశుచి యైనయది దితి యనుచుం
దద్దయు ముదమున నింద్రుం, డద్దితిజఠరంబుఁ జొచ్చి యతిదర్పమునన్. 483

చ. కలగొన నేడుఖండములు ǂ గా నతిఘోరభుజార్గళస్ఫుర
త్కులిశకఠోరధార వడిఁ ǂ గోయ నురుధ్వని బిట్టు గర్భ ము
మ్మలికముతోడ నేడువఁగ ǂ మారుద మారుద యంచు వెండియుఁ
నిలువక కోయఁగా నపుడు ǂ నిద్దుర దేఱి సవిత్రి యి ట్లనున్. 484

క. వడి నిటు నలఁపకు చంపకు, వెడలుము నీ వనుడు వెడలి ǂ వినయముతోడం
బొడచూపి తల్లి ననుఁ దుని, మెడిగర్భము ద్రుంచితిఁ ǂ క్షమింపుము నన్నున్.

క. నీ వశుచివి నిద్రితవుం, గావున నీగర్భ మేడు ǂ ఖండంబులుగాఁ
గావించితి ననవుడు దితి, యావిధ మగుగర్భహాని ǂ కతిదుఃఖిత యై. 486

క. వాసవుఁ డసాధ్యుఁ డగుటన్, గాసిల శపియింప రాక ǂ కడువగవై నా
వాసవుతో ని ట్లను నా, చేసినయపరాధ మిట్లు ǂ సేసెం దనుజా. 487

క. నీ వేమి చేయు దింకను, నీవలనన్ సాలయ నేను ǂ నిను వేఁడెద స
ద్భావమున నాదుకోరిక, గావింపుము సమ్మదమున ǂ గారవ మారన్. 488

వ. పుత్రా భవత్కులిశగళితగర్భసప్తఖండంబులు సప్తమారుతంబు లై గగనవాత
స్కంధంబులం జరియింప నిమ్ము మఱియుం బ్రథమమారుతంబు బ్రహ్మలోకంబున
ద్వితీయమారుతం బింద్రలోకంబునఁ దృతీయమారుతంబు గగనంబునం దక్కిన
చతుర్మారుతంబులు నలుదిక్కుల దేవతామూర్తు లై నీయాజ్ఞం జరియింప నిమ్ము
నీవు మారుద మారుడ యనుట మారుతాహ్వయంబులం బరఁగ ని మ్మనిన నిం
ద్రుండు దితి కి ట్లనియె. 489

మ. జననీ నీ విటు నన్నుఁ గోరిన సమస్తంబుం గృతార్థంబుగాఁ
దనరం జేసెద నీతనూజులు సమస్తవ్యాప్తు లై యా జగం
బుననైనం జరియించుచుండెదరు సమ్మోదింపు నీ వంచు నిం
పెనయం బల్కి సవిత్రితో దివికి నయ్యింద్రుండు వోయెం దగన్. 490

క. క్లేశయుతతపము దితి పుత్రాశం జేయఁ బరిచర్య ǂ లొందితికిన్ దే
వేశుం డొనర్చు చుండిన, దేశం బిద్దేశ మఖిల ǂ దేశాధీశా. 491

క. వినుము ఘనుం డగునిక్ష్వాకునకు నలంబసకుఁ బుట్టెఁ ǂ గొడుకు విశాలుం
డన నతఁ డేలుట నిప్పురి, జను లెల్ల విశాల యనఁగ ǂ జగతిం బరఁగెన్. 492

వ. ఆవిశాలునకు హేమచంద్రుండును హేమచంద్రునకు సుచంద్రుండును సుచంద్రు
నకు ధూమ్రాశ్వుండును ధూమ్రాశ్వునకు సృంజయుండును సృంజయునకు సహ
దేవుండును సహదేవునకుఁ గుశాశ్వుండును గుశాశ్వునకు సోమదత్తుండును
సోమదత్తునకుఁ గకుత్థ్సుండును నతనికి సుమతియుం బుట్టి రిప్పుడు విశాలను సుమ
తి యేలుచున్నవాఁ డిక్ష్వాకునందను లందఱు విశాల యేలుటం జేసి వైశా
లికులు నతిధార్మికులును దీర్ఘాయుష్మంతులు వీర్యవంతులు నై పరఁగుదురు
రామచంద్రా యీరాత్రి యీపురిని విశ్రమించి యెల్లి జనకునిం జూడఁ

బోవుద మనునమయంబున. 493

చ. సుమతి మునీంద్రురాక విని సుప్రియుఁడై యెదురేఁగుదెంచి యు
త్తమమతిఁ బూజ లిచ్చి కడుధన్యుఁడనైతిఁ ద్వదీయదర్శనం
బమరపదంబు నాకు నిటు లబ్బె మునీశ్వర యంచుఁ బల్కి సే
మము తగఁ బ్రీతితో నడిగి మానుగఁ గౌశికుతోడ నిట్లనున్. 494

మ. కరిసింహోంచితగాము లశ్విని సమాకారుల్ దళత్పద్మభా
స్వరనేత్రుల్ కమనీయయౌవనులు గీర్వాణప్రతాపుల్ భయం
కరశార్దూలమహోక్షసన్నిభులు లోకత్రాణపారీణు లు
ద్ధురకోదండకృపాణబాణయుతదోస్స్థాణుల్ ప్రవీణుల్ గడున్. 495

క. ధర విహరింపఁగ వచ్చిన, తరణిసుధాకరులొ దేవతావరులొ పర
స్పరసదృశేంగితచేష్టిత, పరిమాణముల సరి యగుచుఁ బరఁగెద రిచటన్. 496

ఉ. ఈసుకుమారు లెవ్వ రిట కేటికి వచ్చిరి పాదచారులై
భాసురపుణ్య నా కెఱుఁగఁ బ్రాజ్ఞతఁ జెప్పుము నాఁగఁ గౌశికుం
డాసుమతిక్షితీశ్వరున కారఘురాముఁడు వచ్చి యాగతిం
జేసినవిక్రమక్రమము చెప్పిన నచ్చెరు వంది వేడ్కతోన్. 497

వ. రామలక్ష్మణులకు నతిథిసత్కారంబు లత్యాదరంబునం జేయంగైకొని యారాత్రి యచ్చట వసియించి మఱునాఁడు మిథిలాపురంబున కేఁగి తదుపవనంబుఁ బొడగని కౌశికునకు రామచంద్రుం డి ట్లనియె. 498

క. అమరుచు నిచటఁ బురాణా, శ్రమ మున్నది మునులు లేక జనశూన్యం బీ
రమణీయాశ్రమ మేయు, త్తమమునియాశ్రమము మున్ను తజ్ఞతఁ జెపుమా.

క. అనవుడు విశ్వామిత్రుం, డినకులనాయకునిఁ జూచి యి ట్లనుఁ దగ నీ
వినుతాశ్రమంబు గౌతమ, మునిపుంగవునాశ్రమంబు మును విను మనఘా.

క. ఈపుణ్యాశ్రమవనమును, బ్రాపించి యనేకగణసహస్రాబ్దము లు
ద్దీపితతప మంచితవి, ద్యాపరుఁడై గౌతముఁడు నహల్యయుఁ జలుపన్. 501

క. ప్రీతిఁ దటి వేచి యింద్రుఁడు, గౌతమవేషంబు పొనఁగఁ గైకొని వేగం
బేతెంచి రూపలావ, ణ్యాతుల్య నహల్యఁ జూచి యతిమోహితుఁడై. 502

క. కోరిక లొప్పారఁగ నా, సారసముఖిఁ జేరి పాకశాసనుఁ డంతం
జారునితంబిని నన్నుఁ, మారసుఖక్రీడఁ దనుపు మక్కువతోడన్. 503

చ. అనుడు నహల్య యింద్రుఁడు ప్రియంబున గౌతమవేషి యైనవాఁ
డని మదిలో నెఱింగి ముద మందఁగ నిక్కడ రమ్ము గ్రక్కునన్
మనసిజునమ్ములం దునిసె మానము చిక్కినమన్మథుండ వై
నను రతిచాతురిం గవిసి నన్నును నిన్నును గావు నావుడున్. 504

క. తరుణి నినుఁ జూచినప్పుడె, పరితుష్టుఁడ నైతి నింకఁ బ్రసవాయుధజి
త్వరుఁడ నయి పోదు నని త, త్పరమతి వాంఛితముఁ దీర్చి తత్తఱపడుచున్.

క. ఉటజము వెలువడి యట ముం, దటఁ దాఁ బొడగాంచె వృత్రదమనుఁడు వికటో
త్కటవిస్ఫుటజటి నతిసం, ఘటితతపఃకృశశరీరకంపనకలితున్. 506

మ. కరసంయుక్తసమిత్కుశాంచితుని గంగాపూతతోయార్ద్రభా
స్వరమూర్తిన్ గతధూమసంజ్వలితసజ్జ్వాలాగ్నికల్పున్ సురా
సురదుర్ధర్షుని నక్షపాదు రచితస్తోత్రార్థవాదున్ వ్రతా
విరళామోదు సుధీయుతుం బ్రతిహతావిద్యాతమున్ గౌతమున్. 507

క. అప్పుడు గౌతముఁ డింద్రుని, నిప్పులు రాలంగఁ జూచి నీవు కపటివై
చొప్పగు నారూపంబునఁ, దప్పొనరించితి దురాత్మ తగ దన కంచున్. 508

క. చండక్రోధంబున నీ, యండంబులు దునిసి దర్ప మడఁగు దురాచా
రుండ యనఁగ నాఖండలు, నండంబులు దునిసి పుడమి నప్పుడ పడియెన్. 509

వ. ఇట్లయ్యింద్రుని శపియించి యహల్య నమాంగల్యం గదిసి యీవనంబున ననేకదివ్యసహస్రవర్షంబులు వాయుభక్షణవు నిరాహారవు భస్మశాయినివియు నై యెవ్వరికిం గానరాక పాషాణంబవై యుండు మని యంతటఁ గరుణార్ద్రమనస్కుండై యెప్పు డివ్వనంబునకు రామచంద్రుండు వచ్చు నప్పుడ శాపవిముక్తవై తదాతిథ్యసత్కారంబున నిజరూపంబు గైకొని ముదం బందెద వని పలికి యీయాశ్రమంబు విడిచి సిద్ధచారణసేవితం బైనహిమగిరిశిఖరంబున కేఁగి తపం బాచరించుచుండె. 510

సీ. అనిమిషేశ్వరుఁ డంత ననలాదిదేవతా, గణముల సిద్ధచారణులఁ జూచి
యమలోగ్రతపము గౌతముఁ డర్థిఁ గావింపఁ, దత్తపం బమరహితంబు గాఁగఁ
జెఱుపంగ నే నేఁగి చిత్తంబుఁ గలఁగింప, ఘనకోపమున నన్నుఁ గనలి చూచి
విఫలుఁగా శపియించె వేగ దానం జేసి, తప మెల్లఁ జెడిపోయె దర్ప మడఁగె
విఫలుఁడగు నన్ను మీరలు సఫలుఁ జేయుఁ, డనినఁ బిత్రుదేవతలఁ జేరి యమరులంత
మేషముష్కముల్గొనివచ్చి మేఘవాహ, నునకుఁ బొందుగ హత్తింపుఁ డనినవారు.

క. దండిం బితరులు వెస మే, షాండంబులు ద్రెంచి తెచ్చి హత్తించిన నా
ఖండలుఁ డది యాదిగ మే, షాండుం డయ్యె నని పలికి యమ్ముని మఱియున్.

క. ఇది యాగౌతమునాశ్రమ, పద మిచ్చట నమ్మహానుభావునిసతి యు
న్నది దగ నహల్య యెంతయు, మద మఱి పతిశాపతప్తమానస యగుచున్.

క. రామ యహల్యకు నీవు ద, యామతి శాపంబు వాప నరుగుము నా నా
రాముఁడు విశ్వామిత్రుఁడు, సౌమిత్రియుఁ దోడ రా వెసం జని యెదురన్.

సీ. జలమధ్యసందీప్తసవితృదీధితిమాడ్కి, నతిదురాధర్షయై యమరుదాని
భూరిహిమవృతపూర్ణచంద్రికవోలె, నశ్రుధారామగ్నయైనదానిఁ

బ్రథితభూమావృత ♦ పావకశిఖభంగి, నురుపాంసుకలిత యై ♦ యున్నదాని
శ్యామమేఘచ్ఛన్న ♦ చారుతటిల్లత, కై వడి జడచేతఁ ♦ గ్రాలుదాని
బ్రహ్మనిర్మితశుభమూర్తిఁ ♦ బరఁగుదాని, విపులశాపభరంబున ♦ వేఁగుదాని
నఖిలలోకభూతాదృశ్య ♦ యైనదాని, నంతికాత్తమాంగల్య నహల్యఁ గనియె.

క. కన రామునిదర్శనమున, మునిశాపవిముక్త యగుచు ♦ ముజ్జగముల కె
ల్ల నహల్య గానఁబడియెను, ఘనవిగమస్ఫురితచంద్ర ♦ కళచందమునన్. 516

వ. అప్పుడు రామలక్ష్మణు లతిపుణ్యకల్య యగునహల్యపాదంబుల కెఱఁగిన నాదరంబున నాయహల్యయు గౌతమువాక్యంబు దలంచి రామలక్ష్మణుల కర్ఘ్యపాద్యంబు లిచ్చి యతిథిసత్కారంబు లాచరించె నాసమయంబున సురదుందుభులు మ్రోసె సురలు పుష్పవృష్టి గురియ దేవగంధర్వాప్సరస్సంఘంబు లేతెంచి సాధువాక్యంబుల నహల్యం బూజించిరి తపోబలశుద్ధాత్మ యైనతనపత్ని నహల్యం జేకొని యత్యానందంబున రామచంద్రునిఁ బూజించి యారామునిచేత నర్హపూజ లొంది పత్నీసహితుం డై గౌతముండు దపోవనంబున కరిగె విశ్వామిత్రుండును రామలక్ష్మణసమేతుం డై మిథిలాపురంబు చేరి యాపురంబున కీశానభాగంబున.

— ✿ విశ్వామిత్రుండు రామలక్ష్మణసహితుండై మిథిలాపురంబున కరుగుట. ✿ —

సీ. మాళవనేపాళ ♦ మగధాంధ్రపాంచాల, భోజకాంభోజాది ♦ భూమిపతులఁ
గరిరథాశ్వశ్రేణి ♦ ఘనసమిత్కుశముల, జీమూతసమహోమ ♦ ధూమతతుల
దర్భాసనంబులఁ ♦ దగినపీఠంబులఁ, బంక్తు లై కూర్చున్న ♦ పరమమునుల
సరసస్వరోదార ♦ సామఘోషంబుల, సురుచిరయాగోప ♦ కరణతతుల
భూరిదధిఘృతక్షీరసం ♦ పూర్ణకుంభ, కనకమయవేదికాసము ♦ త్కరముల మఱి
పశుసమంచితయూపాళిఁ ♦ బరఁగుజనకు, యజ్ఞవాటము సాత్తెర ♦ నప్పు డెఱిఁగి.

క. మానొంద శతానందుఁడుఁ, దానును నర్ఘ్యంబు గొనుచుఁ ♦ ద్వరతో జనక
క్ష్మానాథుఁడు గౌశికమునిఁ, గానఁగ నేతెంచి వినయ ♦ గరిమము లమరన్. 519

క. అర్ఘ్య మొనరించి మ్రొక్కిన, దీర్ఘాయువు నొందు మనుచు ♦ దీవించి లస
న్నిర్ఘోషకలితశుభతర, దీర్ఘము మాధుర్య మెసఁగ ♦ ధృతి నిట్లనియెన్. 520

క. నిరుపద్రవ మై నీయ, ధ్వర మేపారెడినె నీకుఁ ♦ దగ భద్రమె నీ
పరిచరుల కెల్ల సేమమె, పరఁగఁగ నన జనకుఁ డపుడు ♦ భద్రమ యనుచున్.

చ. మునివర నీవు సంయములు ♦ మోదముతోడ మదీయయజ్ఞముం
*గనుఁగొన నిందు వచ్చితిరి ♦ గావున ధన్యుఁడ నైతి యజ్ఞసం
జనితఫలంబు గంటి నిట ♦ సమ్మతి నుండుఁడు ద్వాదశాహముల్

* "కనుఁగొన నిందువచ్చితిరి ♦ గావున ధన్యుఁడ నైతినో మహా, ఘన విను వీర లెవ్వరు త ♦ గ న్వినిపింపుము తచ్చరిత్రముల్, వినియెద నన్న నమ్మునియు ♦ వేగమ చెప్పఁగఁ బూన నయ్యెడన్. వ. మఱియును జనకుండు", అని. పా.

పనుపడ నంతమీఁదఁ గ్రతుభాగము లొందఁగ వచ్చుదివ్యులన్. 522

వ. చూడవలయు నని పలికి మఱియు నతికౌతుకంబున రామలక్ష్మణులం గనుంగొని.

మ. కరిసింహాంచితగాము లశ్వినిసమాకారుల్ దళత్పద్మభా
స్వరనేత్రుల్ గమనీయయౌవనులు గీర్వాణప్రతాపుల్ భయం
కరశార్దూలమహోక్షసన్నిభులు లోకత్రాణపారీణు లు
ద్ధురకోదండకృపాణబాణయుతదోస్స్థాణుల్ ప్రవీణుల్ గడున్. 524

వ. ఈరాజన్యకుమారశేఖరులు పాదచారులై వచ్చుట కేమి కారణం బని యడుగఁ
గౌశికుండు జనకుం గనుంగొని వీరలు రామలక్ష్మణు లనువారలు దశరథనందనులు
వావెనుక సిద్ధాశ్రమంబున కేతెంచి యచట నవక్రపరాక్రమం బడర. 525

ఉ. తాటకఁ ద్రుంచి వైచి యతిదర్పితుఁ డైనసుబాహుసాయకో
త్పాటితుఁ జేసి గీటడఁచి ధర్మ మెలర్ప నహల్య శాప ము
చ్చాటన మొందఁజేసి కడు సమ్మద మారఁగ నీగృహంబునం
జాటఁగ నున్నశంకరునిచాపముఁ జూడఁగ వచ్చి రేర్పడన్. 526

వ. అనవుడు నప్పు డహల్యానందనుం డైనశతానందుం డపరిమితానందుం డై వి
శ్వామిత్రు నవలోకించి మాతల్లిదండ్రులకుఁ గూటమి గలిగె నేము గృతార్థుల
మైతి మనుడు నతని కతం డి ట్లనియె. 527

క. జమదగ్ని రేణుకం బ్రేమమునం గలసినవిధం బమర గౌతమునం
యమియు నహల్యం దనసతి, సముచితగతిఁ గలిసి వాంఛ సలుపఁగఁజనియెన్.

వ. అనినం గ్రమ్మఱ రోమాంచకంచుకితగాత్రుం డై శతానందుం డి ట్లనియె. 529

చ. దినకరవంశదీపకునిఁ దెచ్చి మునీశ్వర మమ్ముఁ బ్రోచి తీ
యనఘునిదర్శనంబున మదంబయు దుస్తరశాపముక్త యై
తనపతిఁ గ్రమ్మఱం గలిసెఁ దద్దయు నున్నతి కెక్కె మాకులం
బనుచుఁ బ్రియంబుతోఁ బలికి యానృపపుత్రులఁ జూచి యి ట్లనున్. 530

వ. రఘురామచంద్రా మత్కులవార్ధిచంద్రా భవద్దర్శనంబున మజ్జననీజనకుల కంచి
తసంయోగంబు గలిగెఁ గౌశికపాలితుండ వగునీకు నెల్లెడల నెందును భద్రంబ
వినుము చెప్పెదఁ గౌశికుపరాక్రమంబును దపఃప్రభావంబును; మున్ను ప్రజాప
తికిం గుశుం డుదయించె నతనికిఁ గుశనాభుం డుదయించె నతనికి గాధి యుద
యించె నాగాధికి విశ్వామిత్రుండు పుట్టి తేజం బెసంగ ననేకసహస్రవర్షంబులు.

—విశ్వామిత్రునిచరిత్రము.—

క. అశ్వద్విపరథభటబల, శాశ్వతలక్ష్మీసమృద్ధిసంకలితుం డై
విశ్వధరిత్రీచక్రము, విశ్వామిత్రుండు నీతి వెలయఁగ నేలెన్. 532

వ. అట్లు రాజ్యంబు సేయుచు నొక్కనాఁ డక్షౌహిణీసేనాపరివృతుం డై నగరంబుల
నానారాష్ట్రంబుల మహానదుల నానాశ్రమవనంబులఁ గ్రుమ్మరుచు బహుళపరిమళ

మిళితకుసుమమధురఫలకలితవివిధతరువిసరవిలసితంబును నిర్వైరినానామృగసం
కులంబును సిద్ధచారణవిరాజితంబును దేవదానవగంధర్వకిన్నరపరివృతంబును
బహుపక్షిరవకోలాహలంబును దపశ్చరణాగతబ్రహ్మర్షివిభ్రాజితంబును దేవర్షి
సమాశ్రితంబు ననిలాంబుజీర్ణపర్ణఫలమూలాశనమునిజనసమంచితంబును శమ
దమాన్వితజితేంద్రియవాలఖిల్యప్రముఖతపోధనసమాకీర్ణంబు నగుచు బ్రహ్మలో
కంబునుం బోలె నుల్లసిల్లుచున్నవసిష్ఠాశ్రమంబుఁ జొచ్చి యమ్మహానుభావునకుఁ
బ్రణమిల్లిన నాశీర్వదించి యప్పుడు. 533

తే. ఒనర నుచితాసనంబున నుండఁ బనిచి, యర్ఘ్యపూజలు గాంచి యధికమధుర
సరసఫలమూలములనుభోజనము పెట్టి, యెలమి నున్నంతఁ గౌశికుం డిట్లులనియె.

క. మీరును నిట మీవా రగు, వారును సేమమున నున్నవారే మీవి
స్ఫారాగ్నిహోత్రతపములు, వారక నిచ్చలును మీఱి వర్తిలుచున్నే. 535

వ. అనిన వసిష్ఠుండు సర్వంబును బ్రవర్తిల్లు ననుచు నతనిం గనుంగొని. 536

మ. నిరతిన్ భృత్యులఁ బ్రోతె దుష్టరిపులన్ నిర్జింతె రాజ్యాంగముల్
పరిపాటిం బరికింతె ధర్మమున భూభాగంబు పాలింతె నీ
కరయన్ సేమమె నీతనూజులకుఁ గల్యాణంబె భద్రంబె యి
ద్ధర నీవారల కెల్ల నన్న నగు భద్రం బన్న నమ్మౌనియున్. 537

క. చన నీకు విందు సేసెద, నని విశ్వామిత్రు నునిచి యంచితచిత్తం
బునఁ దలఁచి కామధేనువు, ననువుగ రప్పించి చూచి యాగవితోడన్. 538

వ. ఈరాజునకు సమస్తబలంబునకు విందు వెట్టవలయు నిష్టాన్నపానాదులు సృజి
యింపు మనుచుం బనుప నాసురభియు షడ్రసోపేతంబులైనఖాద్యచోష్యలేహ్య
పేయాదివివిధవస్తువులును మృష్టాన్నరాసులు నాజ్యప్రవాహంబులును మధుర
దధికుల్యలును వివిధసూపశాకంబులును వలసినవస్తువులు సృజియింప సకల
బలంబులుం దానును బరితుష్టిగ భుజియించి యరుగుదెంచు నవ్వసిష్ఠు నవలో
కించి విశ్వామిత్రుండు నీచేయుసత్కృతుల కెంతయు సంతసించితి నిం కొక్కటి
వినుము. 539

క. లక్షతురగంబులను మఱి, లక్షమదేభముల వేయి లక్షలమణులన్
లక్షల గోవుల నిచ్చెద, దక్షత నా కిమ్ము నీవు తగ నీగోవున్. 540

వ. అనవుడు నవ్వసిష్ఠుం డెంతయు మనంబున వగచి యాకౌశికుతోడ. 541

క. ఈధేనువు నాజీవిత, మీధేనువు నానిధాన మీధేనువు నా
సాధితకర్మముఁ బ్రాణము, నీధేనువ నాధనంబు నెల్లతపంబున్. 542

క. నీవు జగత్త్రయ మిచ్చిన, నీజపహోమార్థసురభి నే నీఁ జాలన్
నావుడు నతికుపితుం డై, యావిశ్వామిత్రనృపతి యామునిసురభిన్. 543

వ. బలిమిం గొనిపోవ నాధేను వతిదుఃఖంబుం బొంది యాత్మలో నిట్లు మేక్షించుచునే

నానాథుం డై నవసిష్ఠముని యనుచుం జింతించి యట పోక తన్నుం బట్టుకొని
పోవు నుద్దండభటశతంబులం . బడఁ దన్ని విడిపించుకొని వాయువేగంబునం బఱ
తెంచి మునివరుమ్రోల నిలిచి. 544

ఉ. నన్ను ననాథఁ బోలె నరనాథునిభృత్యులు చండబాహుద
ర్పోన్నతిఁ బట్టికొంచుఁ జన నూరక చూచెద విట్లు నీకు నే
ము న్నొకయెగ్గు సేసితినె ముందట దుర్దశ నొంద స్వామివై
యున్నమునీంద్ర నన్ను నిటు లొప్పరికింపఁగ నీకుఁ బాడియే. 545

వ. నావుడు మునివరుండు సురభి నాలోకించి. 546

క. నీ వొకయపకృతి నాకుం, గావింపవు నిన్ను పేతు గైకొని విడువన్
భూవరుఁడు బలిమి నినుఁ గొని, పోవఁగ నడ్డపడ లేక పొగిలెద బుద్ధిన్. 547

క. అక్షౌహిణీరథసేనా, ధ్యక్షుండు దక్షిణవిక్రమాధికదక్షుం
డీక్షోణికి నధిపతి వీ, రక్షత్త్రియుఁ డితని గెలువ బ్రహ్మకు వశమే. 548

క. అనవుడు వసిష్ఠమునివరుఁ, గనుఁగొని యాధేను వనియె ఘనతేజుఁడ వీ
వనిమిషులకు దుర్జయుఁడవు, నిను నెవ్వఁడు మిగుల నోపు నిర్మలపుణ్యా. 549

క. తలపోయ నెందు క్షత్త్రియ, బలమునకంటెఁ గడు విప్రబల మెక్కుడు నీ
వలిగిన నతఁ డెంతటివాఁ, డలవున ననుఁ బనుపు మతనియఖిలబలంబున్. 550

క. పరిమార్చెద నా నమ్ముని, వరుఁ డప్పుడు కెరలి నీవ వారితబలకిం
కరుల సృజియించి చెచ్చెర, హరియింపుము వేగ వీనియఖిలబలంబున్. 551

మ. అని పల్కన్ విని కామధేనువు సముద్యత్కోపవేగంబునన్
ఘనహుంకారము సేయఁ దత్ప్రథితహుంకారంబునం బుట్టి రే
పున శస్త్రాయుధపాణులై బహుభటుల్ భూరిప్రతాపంబునం
దునుమం జొచ్చిరి కౌశికోగ్రబలముల్ దుర్వారులై శూరులై. 552

శా. వారిం జూచి యుదగ్రుఁడై కనలి విశ్వామిత్త్రుఁ డుగ్రాశని
క్రూరాస్త్రంబుల నొంచి యాభటుల సంక్షోభంబు నొందించినన్
ఘోరప్రేక్షణుఁడై వసిష్ఠముని యాగోవుం బ్రబోధింప హుం
కారం బప్పటియట్ల చేయ శబరుల్ కాంభోజులుం బల్విడిన్. 553

వ. యోనిప్రదేశంబున యవనులును శకృత్ప్రదేశంబున శకులును రోమకూపంబుల
మ్లేచ్ఛులును హారీతులుం గిరాతకులు నందంద పదిగోట్లవతరించి భీమరూపం
బుల భీమాయుధంబుల భీమనేత్రంబుల భీమవర్ణంబుల భీమహుంకృతుల భీకరు
లగుచు దర్పాటోపంబుల విశ్వామిత్త్రుబలంబులకుం గవిసి హరులతోఁ గరులతో
నరదంబులతోడ సర్వబలంబులం బరిమార్చి విజృంభింప నప్పుడు. 554

క. కౌశికసుతు లురుకోపా, వేశులు నూర్వురు వసిష్ఠు వెసఁ దాఁకిన న
క్లేశంబున నతఁ డందఱ, నాశము నొందించె ఘననినదహుంకృతులన్. 555

వ. అట్లు తనబలంబులుం దనయులుం బొలిసిన నతిదుఃఖితుం డగువిశ్వామిత్త్రుండు.

క. హతదంష్ట్రమహాసర్పము, గతి రాహుగ్రస్తతరణికరణిన్ భగ్నా
తతపక్షపక్షికైవడి, గతవేగపయోధిపగిదిఁ గడు నిష్ప్రభుఁ డై. 557

క. తనసుతు రాజ్యము సేయఁగఁ, బనిచి తగం దుహినశైలపార్శ్వంబునకుం
జని భూరితపము హరునకుఁ, జనఁ జేయఁగ వచ్చి మెచ్చి శంభుఁడు కరుణన్.

క. నరవర నీతపమునకును, వరదుఁడ నైతి మదిలోనివాంఛిత మారన్
వర మెయ్యది యడుగు మనన్, హరునకు నతిభక్తి మ్రొక్కి యతఁ డిట్లనియెన్.

క. సముచితభంగిన్ మత్కా,ర్ముకము నీకృపఁ గలుగునేని నఖిలధనుర్వే
దము నాకును సాంగోపాం,గము గా నుపదేశ మిమ్ము కారుణ్యనిధీ. 560

క. సురమునిగంధర్వనిశా,చరదానవయక్షులందు జైత్త్రము లగుభా
సురతరశస్త్రాస్త్రంబులు, పరఁగఁగ నిమ్మనిన నిచ్చి భర్గుం డరిగెన్. 561

వ. అట్లమ్మహాదేవునివలన ధనుర్వేదంబును దివ్యశస్త్రాస్త్రంబులుం బడసి మహో
త్సాహంబునం బొంది దర్పాతిరేకంబున వసిష్ఠాశ్రమంబున కరిగి. 562

మ. అరుదుంగీలలు గ్రమ్మ నాశ్రమముపై నాగ్నేయబాణావళుల్
పరఁగింపన్ వన మెల్లఁ దీప్తశిఖలన్ భస్మంబుగా సంయమీ
శ్వరులుం బక్షిమృగప్రతానములు సర్వప్రాణులున్ భీతితోఁ
దిరుగంబాఱఁగ నోడకుండుఁ డనుచున్ దీప్తప్రతాపంబునన్. 563

క. చండభుజాదండోద్ధుర,దండధరోద్దండకాలదండక్రీడో
చ్చండగతి బ్రహ్మదండ మ,ఖండత్వర నెత్తికొనుచుఁ గౌశికుతోడన్. 564

ఉ. తక్కక యోరికౌశిక మదంబున వచ్చి చిరప్రవృద్ధమై
యెక్కినసజ్జనాశ్రమము నేల వినాశముచేసె దింక సొం
పెక్కక నాశ మొందఁ గల వీదురితంబున నీవు నీబలం
బెక్కడ నాదుబ్రహ్మబల మెక్కడ క్షత్త్రియవంశపాంసనా. 565

శా. నీక్షత్త్రాఢ్యబలంబు సర్వముఁ జన న్వీక్షింప నీవంశమున్
నిక్షత్త్రంబుగఁ జేయు నాదుబలము న్వే చూపెదన్ నేఁడు సూ
క్ష్మక్షాంతిం బరికించి చూడుము విపక్షక్షత్త్రపక్షావళీ
శిక్షాదండము బ్రహ్మదండము నరిశ్రేణీభిదోద్దండమున్. 566

వ. అనుటయు.

శా. ఘోరక్రోధముతోడఁ గౌశికుఁ డతిక్రూరాగ్నిబాణంబు వి
స్ఫారాభీలవిశాలకీల లడరం బై నేయ నమ్మౌని హుం
కారం బారఁగఁ గిన్క నాశరము నుగ్రబ్రహ్మదండంబునన్
వారించెన్ ఘనవారి యగ్నిజవమున్ వారించుచందంబునన్. 567

వ. అలిగి విశ్వామిత్త్రుండు గ్రమ్మఱ వారుణాస్త్రంబు నుపేంద్రాస్త్రంబును బాశు

పత్రాస్త్రంబు నైషీకంబును మానవంబును మోహనంబును గాంధర్వంబును ప్రస్వాపనంబును జృంభణంబును సంతాపనంబును విలాపనంబును శోషణంబును దారుణంబును జామదగ్న్యంబును బహ్మపాశంబును గాలపాశంబును వరుణపాశంబును బినాకాస్త్రంబును శుష్కార్ద్రంబులును బైశాచికాస్త్రంబును గ్రౌంచంబును ధర్మచక్రంబును గాలచక్రంబును విష్ణుచక్రంబును వాయవ్యంబును మథనంబును హయశిరంబు నశనిద్వయంబును గంకాలముసలంబులును వైద్యాధరంబును ద్రిశూలంబును గాపాలంబును నివి మొదలుగా ననేకాస్త్రంబు లేయ వాని నెల్ల బ్రహ్మదండంబునఁ జక్కాడి వసిష్ఠమునివరుండు బ్రహ్మతేజోమూర్తి వెలుంగ నప్పుడు కెరలి విశ్వామిత్రుండు బ్రహ్మాస్త్రంబు సంధించిన నమ్మహాస్త్రంబు గనుంగొని. 568

క. సకలామరగంధర్వులు, సకలోరగసకలభూత సకలదిశాపా
లకసకలగ్రహతారక, సకలభువనసకలమునులుఁ జలనముఁ బొందన్. 569

క. బ్రహ్మాదులు మదిఁ బొగడఁగ, బ్రహ్మాండము విస్ఫులింగపంక్తుల నిగుడన్
బ్రహ్మర్షివరునిమీఁదను, బ్రహ్మాస్త్రము మంట లెగయ బలువిడి నేసెన్. 570

మ. అటు లేయంగఁ జటచ్ఛటప్రకటఘోషాభీలకీలచ్ఛటా
స్ఫుటధూమాకులవిస్ఫులింగచయవిస్ఫూర్తుల్ వెలుంగన్ విశం
కటవేగంబున బ్రహ్మదండమును సోఁకం దాఁటి రాఁ బట్టి యు
ద్భటరోషంబునఁ జేసి మ్రింగె మునిముఖ్యుం డబ్రహ్మాస్త్రమున్ వీరుఁడై. 571

వ. ఇట్లమ్మహాస్త్రం బుపసంహరించి. 572

మ. స్ర. అతిచండబ్రహ్మదండం బసమశమనదండాకృతిన్ భీమధూమా
న్వితకల్పాంతాగ్నిభంగిన్ వెలుఁగుచుఁ దనచే విస్తరింపం ద్రిలోకా
ద్భుతరూపబ్రహ్మతేజస్స్ఫురణ మెఱయ విస్ఫూర్తిబాణాగ్నికీలా
ప్రతతుల్ దద్రోమకూపప్రభవము లగుచుం బాఱె యగ్గాధిపుత్రున్. 573

వ. చుఱపుచ్చం జొచ్చె నప్పు డఖిలమునులు వసిష్ఠుం బ్రశంసించి నీ తేజం బమోఘంబు నీచే విశ్వామిత్రుండు నిరస్తప్రభావుం డయ్యె నింక నుపశాంతిం బొందు మని పలుక వసిష్ఠుండును బ్రశాంతిగరిష్ఠుం డయ్యె నప్పుడు విశ్వామిత్రుండు దర్పం బడంగి యతిలజ్జితుం డై యంతర్గతంబున. 574

క. అరుదార నమ్మునీశ్వరు, నురుతర మగుబ్రహ్మదండ మొక్కఁడ యతిభీ
కరతమసామర్థ్యంబున, వరదివ్యాస్త్రముల నెల్ల వడిఁ జక్కాడెన్. 575

క. అనివారిత మప్రతిహత, మనుపమ మధికం బజయ్య మభయప్రద మీ
ఘనుబ్రహ్మబలము బల మిలఁ, గనుఁగొన నీక్షత్రబలముఁ గాల్పనె యనుచున్.

వ. వనటం బొంది యవ్వసిష్ఠుబ్రహ్మతేజఃప్రభావంబు నుద్దేశించి. 577

క. ఘన మగుబ్రహ్మర్షిత్వము, తనకుం గా నాత్మఁ గోరి దక్షిణదిశకుం

జని ఫలమూలాశనుఁడై, చనఁ బత్నియుఁ దానుఁ దపము§సలుపుచు నుండెన్.
క. అనఘుఁడు విశ్వామిత్రుఁడు, ఘనవిక్రము లైనసుతులఁ § గనియె హవిష్యం
దుని విభుఁడై నమధుస్యం,దుని ధృతినేత్రుని మహారథుం డనువానిన్. 579
మ. అట వేయేఁడులు నిండ నుగ్రతప ముద్యద్దాంతితోఁ జేయఁగా
నట కేతెంచి పితామహుం డనియెఁ బెం§పారంగ నీచేయువి
స్ఫుటవిస్ఫారతపంబు సర్వభువనం§బుల్ నిండె నీ వింక నా
డట రాజర్షి వి గమ్ము పొమ్మనుచు నా§తం డేఁగ దుఃఖాత్ముఁ డై. 580
క. భూరిగఁ జేసిన నాతప, మూరక యెర వయ్యె నకట § యొనఁగూడదు నా
కారయ బ్రహ్మర్షిత్వం, బీరాజర్షిత్వ మొల్ల § నిం కే ననుచున్. 581
వ. కౌశికుం డతిఘోరతపంబు సేయుచుండె నాసమయంబున. 582

— త్రిశంకుమహారాజుచరిత్రము. —

తే. అనఘుఁడిక్ష్వాకుకులవిభుఁ§డగుత్రిశంకుఁ, డనుమహారాజు తనకు దే§హంబుతోన
దివికిఁ జనునట్టియజ్ఞంబు§తివిరి సేయు, చిత్తమునఁ బిలిపించి వ§సిష్ఠుతోడ. 583
క. నా కీదేహముతోడన, నాకము సన నగుమఖం బొ§నర్పుం డనఁగా
నీ కీదేహముతోడన్, నాకమునకు నేఁగ రాదు § నరవర యనుడున్. 584
చ. తనర వసిష్ఠనందను లు§దగ్రతపం బురునిష్ఠ దక్షిణా
బునఁ జలుపం ద్రిశంకునృప§పుంగవుఁ డక్కడ కేఁగి సమ్మదం
బునఁ గని యమ్మునీంద్రులకు § మ్రొక్కి వసిష్ఠమునీంద్రుఁ డట్లు గా
దనిన తెఱంగు తెల్పి విన§యంబున వారలతోడ ని ట్లనున్. 585
క. సురపురికి నొడలితోడన, యరుగఁగఁ జేయింపుఁ డుచిత§యజ్ఞము నను మీ
గురుకరుణ ధర్మసాధకు, లరయఁ బురోహితుల కారె § యవనీశులకున్. 586
క. అన విని ఘనుఁడు వసిష్ఠుం, డనుమతి సేయంగ లేని§యాపని మాచే
నొనరింప నగునె దుర్మతి, గనుఁగొనఁగా లేవు గాని§కార్యం బగునే. 587
వ. అనవుడు. 588
క. పాయక యీవల నావల, మాయాశ్రితు లగుచు బ్రదికి § మద్వాంఛితముం
జేయనిమీ రేటికి మఱి, మీయాగురుఁ డేల మాకు § మే లొనఁగూడన్. 589
వ. అన్యుచేతం జేయించికొనియెదం గాక యని పలుక నవ్వాసిష్ఠు లలుక. 590
క. చండాలుండవు గ మ్మని, చండక్రోధమునఁ బలుకఁ § జండాలత యు
ద్దండగతి నపుడ వచ్చినఁ, జండాలుం డై త్రిశంకు§జనపతి యంతన్. 591
సీ. ఘనరాజతేజంబు § గాలినగతి నమం,గళకాకసన్నిభ§గాత్ర మమరఁ
బెనుమైల యగునీలి§ప్రేలిక మొలఁ గట్టి, పై నొకయెఱ్ఱని§ప్రాఁత దాల్చి
మును దాను బూనిన § కనకభూషణము ల, యోమయభూషలై § యొప్పుచుండఁ
జెదరినకేశముల్ § చెనుపరిమంటలు, వికృతస్వరంబును§ వెలయఁ గలిగి

యినుపయుంగరములుఁ గేల§నిడినకోల, నేలనందంద మొరయంగ§నెరయనచట
నచటశంబళిశంబళి§యనుజనములఁ, గదియ కావలఁదోలఁగుచు§నోడఁగుచుండె.

క. ఆరాజుఁ జూచి యప్పుడు, పౌరులు భృత్యులు నమాత్య§బంధుజనంబుల్
చేరక విడిచి రతండును, గారవ మెల్లఁ జెడి పోయెఁ § గౌశికుకడకున్. 593

క. కౌశికుఁ డెఱిఁగి యయోధ్యా, ధీశుఁడ వగునీకు నేల § యీచండాల
క్లేశము వచ్చెను నావుడు, నాశాపక్రమముఁ జెప్పి § యతిదుఃఖమునన్. 594

వ. కౌశికునకుఁ బ్రణమిల్లి యతం డిట్లనియె. 595

సీ. ఏను జేసెద నన్న§యిష్టయజ్ఞము సేయ, నొనర నన్నఁడు బొంక§నొకట మున్న
నిట్టియాపద నున్న § నిటమీఁద నైనను, సత్యంబ పాటింతుఁ § జలము మెఱయ
బహుతరాధ్వరములు§బహుదానధర్మముల్, ప్రియముతోఁ గావించి§పెంపుగంటి
గురుల నారాధింతు § గురులు నాపైఁ గృపా, రతిలేమి ధర్మకా§ర్యంబు చిక్కెఁ
దనకు దైవంబు లేకున్నఁ § దాను జేయు, పౌరుషం బపకారమై § పరిభవించుఁ
గాన నాపాలిదైవమై § కావు నన్ను, జనశరణ్య విశ్వామిత్ర§మునివరేణ్య. 596

మ. అనుడుఁ నెమ్మది నుండు భూవర ముదం § బారంగ నిచ్చోటికి
ఘనపుణ్యవ్రతులైనసర్వమునుల § న్రావించి యజ్ఞంబు గ
న్నని జేయించి తగంగ నీపలుకు ని§క్కంబై ప్రకాశింపఁగా
విను నీదేహముతోన నాకమునకుఁ § వేవేగ యేఁ బుచ్చెదన్. 597

క. అని తనశిష్యుల నందఱఁ, గనుఁగొని ఋత్విజుల మునులఁ § గడువేగమునం
గొని రండు త్రిశంకుఁడు వ,చ్చినవాఁ డట్టు గాన మఖముఁ § జేయఁగ వలయున్.

చ. అన విని వార లేఁగి రయ § మారఁగ వచ్చి మునీంద్రచంద్ర నీ
యనుమతి మమ్ముఁ దెమ్మనిన§యందఱఁ దోడ్కొని వచ్చినార మిం
పెనయ వసిష్ఠునాశ్రమము§నింద్రులు దక్కఁగ నవ్వసిష్ఠునం
దను లొకకొన్ని యాడిరి మ§దంబులతో విను వారివాక్యముల్. 599

ఉ. మాలఁడు సోమయాజియట § మాలకు రాజట యాజకుండు చం
డాలముఖంబునం గుడువ § నల్వురఁ బాఱులు వత్తురట్ట ది
క్పాలకు లేఁగుదెంతురట § పైఁబడి తత్క్రతుభాగముల్ గొనన్
వాలి యనామకుండట ది§వంబునకుం జనువాఁడు బొందితోన్. 600

క. విన నివి యెంతయుఁ జిత్రము, లనుచు వసిష్ఠసుతు లాడి § రచ్చోటితపో
ధను లండ జెచ్చటికి రా, మని యుత్తర మిచ్చి రనిన § నతికోపమునన్. 601

మ. నుతనిష్ఠం దప ముగ్రతం జలుపున§న్నుం గ్రొవ్వి దూషించును
ద్ధతపాపాత్ములు నూఱుభేదములఁ గ్ర§వ్యాదత్వముం బొంది దు
స్స్థితిఁ గౌలేయకమాంసముఁ దినుచు వ§ర్తింపంగ నిమ్మూర్ఖు సా
గతి నన్నాడినయామహాధముఁడు వే § కాసీ నిషాదుం డిలన్. 602

వ. అని పలికి తనకడ నున్న ఋత్విజుల మునుల నాలోకించి. 603

క. మఱిఁ దలఁప నీత్రిశంకుం, డతిపుణ్యుఁడు సత్యసంధుఁ డనఘుఁ డనేక
క్రతువులు చేసినవాఁ డీ,క్షితిపప్రియమఖము మనము సేయుద మనినన్. 604

క. మన మిప్పని గాదనినను మనలం, గ్రోధాగ్ని నితఁడు మండి శపించున్
ఘనరోషి యీతఁ డీతని, పనుపునఁ జేయుదము మఖము ప్రాజ్ఞత ననుచున్.

వ. వార లందఱు నానామంత్రపూతంబుగాఁ జేయుచుండ నయ్యజ్ఞంబునకుం దాన
యాజకుం డై విశ్వామిత్రుం డనుష్ఠించుచుండెఁ బ్రసంగం బైన. 606

క. సురల హవిర్భాగము గొన, వరుసను రం డనుచుఁ బిలువ వారలు భూరి
స్వరముల రా మని పేర్కొన, నురుతరరోషమున నలిగి యుగ్రుం డగుచున్.

క. కుశపూత మైనచే నన, దృశగతి నృపు నెత్తి వెన మదీయోగ్రతపో
వశసామర్థ్యము చూడుము, త్రిశంకునృప నిన్ను నిపుడ దివికిం బుత్తున్. 608

వ. అని పలికి దేను బాల్యం బాదిగా నధికపుణ్యతపంబుఁ జేసితి నేని నాతపస్సా
మర్థ్యంబున నింక. 609

మ. సురలోకంబున కేఁగు మీతనువుతో ఖేదీశ నా నానరే
శ్వరుఁడున్ నాకము చేర నింద్రుఁ డలుకం జండాల పొమ్మంచు న
త్వరుఁ డై త్రోచినఁ గావవే కరుణ విశ్వామిత్ర యంచున్ భయం
కరభంగిం దలక్రిందుగాఁ బడు నెడన్ గాధేయుఁ డుద్యద్దయన్. 610

క. శరణార్థి యగుత్రిశంకుని, ధరణీశ్వర నెఱవ కనుచుఁ దారామార్గాం
తరమున నిలువు మటంచున్, నరనాయకు నిలిపి తత్క్షణము చని యచటన్.

క. సురపురికి సురపురంబును, సురలకు మఱి వేఱుసురలఁ జొప్పడ నింకన్
విరచింతు ననుచుఁ దలఁపఁగ, సురలును సన్మునులు వచ్చి శుభవాక్యములన్.

క. సురనాథుతోడఁ బురుడుగ, నరనాయకునకును వేగ నాకం బమరన్
వెరవున రచించి తారో,త్కరముల సప్తర్షి వరులఁ గల్పింపకుమీ. 613

సీ. చిరపుణ్య కౌశిక గురుశాపహతుఁ డైన,చండాలుఁ డద్దివి నుండఁ దగునె
యనిన విశ్వామిత్రుఁ డనియె వారలతోడ, మానుగా నీరాజు మేనితోడ
వెలయ నాకమునందు నిలిపెద నన్నాఁడఁ, గాన నాపలుకు నిక్కంబుగాఁగ
నేను గల్పించిన యీనాకమునఁ దార, కంబులనడుమ నక్షత్రవీథి
కం జెలఁగొడువున నమరసంకాశుఁ డగుచు, శిరము క్రిందుగ వ్రేలుచుఁ బరఁగ నింద్ర
భువనములు చెల్లునందాఁక భూరిమహిమ,దనర నుండెడు ననవార లనుమతించి.

వ. అతనియనుగ్రహంబుఁ గొనియాడుచు నతని వీడ్కొని నిజస్థానంబుల కరిగి రంత
విశ్వామిత్రుండు దనయాశ్రమమునిజనంబులం జూచి యింక నీయాశ్రమం బతి
సమ్మర్దంబు గాఁగలదు తొలఁగి పోద మనుచుఁ గదలి విశాలాపురీసమీపంబునఁ
బొలుచుపుష్కరక్షేత్రంబునం దత్యంతతపంబు సలుపుచునుండె. 615

—శునశ్శేపుని కథ.—

క. అంత నయోధ్యాధిపుఁ డత్యంతఘనుం డంబరీషుఁ | డధ్వర మధిక
స్వాంతమునఁ జేయఁ దొడఁగ బ, లాంతకుఁ డెత్తుకొనిపోయె | నామఖపశువున్.
వ. అప్పు డాయాజకుం డారాజు నవలోకించి. 617
క. నీవు మదంబునఁ బశువుం, గావక యేమఱితి పశువు | గలుగక యున్నన్
వేవే ప్రాయశ్చిత్తము, గావింపఁగ వలయు నట్టి | క్రతువున కైనన్. 618
వ. నరు నైనఁ బశువుఁ గాఁ జేసి యాగంబు సేయవలయు నని పలికి. 619
క. క్రతు వంతరాయ మైనను, గ్రతుకర్త వినాశ మొందు | ఘనపాపముచేఁ
గ్రతు వెడపకుండఁ జయ్యనఁ, గ్రతుపశువుం దేరవలయుఁ | గ్రతుపుణ్యనిధీ.
వ. అనిన రాజు కళత్రపుత్రాదులతోడ. 621
చ. వనములఁ గొండలన్ గుహల | వాఁగుల బావులఁ బల్వలంబులన్
ఘనతృణసీమలం బశుని | కాయములోపల గోష్ఠభూములం
దనరెడునట్టి కందువలఁ | దక్కిన దేశములం బురంబులం
గనుకనిఁ జూచుచున్ వెదకి | కానక చెచ్చెర వచ్చి యొక్కెడన్. 622
క. అనఘాత్ముం డగురుచికుం, గనుఁగొని మఖపశువు వెదకి | కానము నీనం
దను నొకని లక్షగోవులఁ, గొని పశువుం గాఁగ నిమ్ము | కోరిక ననినన్. [దండ్రి,
తే. పెద్దవాఁడు నా కెంతయుఁ | బ్రియతనూజుఁ, డతని నే నీకు నీఁజాల | ననియెఁ
పిన్నవాఁడు నా కెంతయుఁ | బ్రియుఁడుగాన, యాకుమారుని నీఁజాల | ననియెఁ దల్లి.
వ. అట్లయ్యిరువురుం దగ నాడువాక్యంబులు విని శునశ్శేపుం డి ట్లనియె. [డు
తే. పెద్దవాఁడు తండ్రికిఁ జాలఁ | బ్రియసుతుండు, పిన్నవాఁడు తల్లికి ముద్దు | ప్రియసుతుం
వారలిరువురు నొల్లని | వాఁడ నయిన, మధ్యముఁడ నేను వచ్చెద | మానవేంద్ర.
వ. నీ విచ్చెద నని నగోవుల వీరి కిమ్ము నీవెనుక నే వచ్చెద ననిన నతం డాలక్షగోవుల
వారికిచ్చి శునశ్శేపుని రథంబున నిడికొని సంతోషంబున నేతెంచి పుష్కరక్షేత్రం
బున విడిసి యుండ. 627
సీ. అచట విశ్వామిత్రుఁ | డత్యుగ్రతపము సే, యంగ శునశ్శేపుఁ | డచటి కరిగి
భక్తి నామామకుఁ | బ్రణమిల్లి కృతపుణ్య, తమ కతిప్రేమపా | త్రంబు లనుచుఁ
దనపెద్దకొడుకు నా | తండ్రియు మఱి పిన్న, కొడుకు నాతల్లియుఁ | గూర్మి నీక
పాపాత్ము లై యజ్ఞ | పశువుగాఁ గృపమాలి, యంబరీషునకు న | న్నమ్మికొనిరి
తనకు వార లెక్కడితల్లి | దండ్రు లనఘ, నీవ తల్లివి దండ్రివి | నీవ గురువు
క్షితిపుయజ్ఞంబువెలయంగఁ | జేసినన్నుఁ, గావు ప్రాణదానం బిడి | కరుణతోడ.
వ. అనుచు దీనుం డై యభయంబు వేఁడువల్లుని నాదరించి కౌశికుండు దనతనయుల
నవలోకించి. 629
క. సుతులార నాకు నల్లుం, డితఁ డారయ మునిసుతుండు | హితమతి మీలోఁ

గ్రతునిష్ఠ నొకఁడు పశు వై, యితనిన్ రక్షింప వలయు ‡ నెంతయుఁ గరుణన్.

క. పురుషులు దనయులఁ బడయుట, పరలోకముకొఱకుఁ గాదె ‡ పరఁగన్ మీఁ దీ
శరణార్థి నితనిఁ గాచుట, పరలోకము నిదియె నాకుఁ ‡ బరమపదంబున్. 631

వ. అదియునుం గాక యితని రక్షించుట బంధుహితంబును శరణాగతరక్షణంబును యజ్ఞపాలనఫలంబు నగ్నిసంతర్పణంబును దేవతాతుష్టికార్యంబు నగునావచనంబు లాచరించుటయు మీ కతిధర్మం బనిన వార లనుమతింపక యాజనకునితోడ.

క. తనసుతులఁ జంపి యన్యుల, తనయుల రక్షింప నాత్మఁ ‡ దలఁతురె యెటు నే
రనివార లైనఁ గావున, జనకుఁడ నైన నగు వినుము ‡ చన వీమాటల్. 633

వ. అని పలికి వార లనుమతింప కునికి యెఱింగి. 634

క. కడు నలిగి శునకమాంసము, నుడుగక వేయేండ్లు దినుచు ‡ నురుదుఃఖములం
బడుఁ డని శపించి మఱి కృప, యడర శునశ్శేఫుఁ బిలిచి ‡ యాతనితోడన్.

చ. జయముగ రెండుమంత్రములు ‡ సమ్మతి నిచ్చెద వాని నెంతయున్
నియతి జపింపు సేమ మగు ‡ నీకు నృపాలకుఁడున్ నిజాధ్వరా
వ్యయఫల మొందు నంచు ముని ‡ యావరమంత్రము లిచ్చె నంత వే
ప్రియమున నేఁగె రాజు నట ‡ రేయి ననన్ మఱునాఁడు వేడుకన్. 636

క. క్రతువాటమునకుఁ జన నా, యతిసుతు యూపమునఁ గట్టి ‡ యాతని మే నం
చితరక్తగంధమాల్యా, న్వితముగఁ బశుపూజ సేసి ‡ విశసించు నెడన్. 637

మ. అరుదారం జలియింప కమ్మునిసుతుం ‡ డామంత్రముల్ రెండు సు
స్థిరనిష్ఠన్ జపియింపఁగా నచటికిన్ ‡ దేవేంద్రుఁ డేతెంచి యా
ధరణీపాలు విశిష్టయజ్ఞఫల ము‡ద్యత్ప్రీతితో నిచ్చి యా
దర మారన్ మునిపుత్త్రుఁ గాచి చనె నా‡త్మస్థానముం జేరఁగన్. 638

శా. అంతం గౌశికుఁ డెంతయుం దపము నిం‡డారంగ వేయేండ్లతి
శ్రాంతిం జేయఁగ బ్రహ్మయున్ సురలు ని‡చ్చన్ వచ్చి నీవిశ్రుత
స్వాంతం బైనతపంబుచేత ఋషి వై ‡ తం చాడి వా రేఁగఁగా
సంతోషింపక యాతఁ డుగ్రతప మా‡నన్ వెండియుం జేయఁగన్. 639

మ. కరికుంభస్తనభార మున్నతకటీ‡తల్పప్రియాకారమున్
హరినీలోపలవేణియుం బ్రథితదీ‡ర్ఘచ్ఛ్రోణియుం బద్మభా
స్వరరూపాస్యవికాసమున్ శరదుదం‡చచ్చంద్రికాహాసముం
బరఁగన్ మేనక వచ్చి యచ్చటఁ జరిం‡పం జూచి మోహాంధుఁ డై. 640

మ. సుదతీ యుల్లము దూఱుతూపుల మనో‡జుం డేయుచున్నాఁడు స
మ్మద మారన్ రతికేళి సల్పు మని య‡మ్మర్త్యస్త్ర్యుక్తితో వేడుకం
బదివర్షంబులు క్రీడ సల్పి మదిలో ‡ భావించి విజ్ఞాని యై
త్రిదశుల్ నాతప మీనిమిత్తమున వా‡రింపంగ నీయచ్చెరన్. 641

క. పుత్తెంచినవా రని దివి, కత్తెఱవను వీడుకొల్పి యంగజు గెల్వం
జిత్తమునఁ గోరి వేయేం, డ్లుత్తరగిరి వెనుకఁ దపము నుగ్రతఁ జలిపెన్. 642

తే. అట్లు కౌశికుఁ డుత్తరమందు ఘోర,తపము సేయంగ దేవతల్ దలఁకి వచ్చి
యబ్జభవుఁ గాంచి నీవు మహర్షి వనఁగఁ,గౌశికుం డగ్గ్లాఁడన నగుఁగాక యనుచు.

మ. అజుఁ డేతెంచి మహర్షి వైతి వనఁగా నాబ్రహ్మ నీక్షించి య
బ్జజ నీ వారసి నిక్కవంబుగ ననున్ బ్రహ్మర్షి వన్నంతదాఁ
క జయం బొందఁ దపం బొనర్తు నన నాఁ గా కంచు లోకేశనా
కజు లేఁగన్ మఱియుం జలంబు నెఱయన్ గాధేయుఁ డత్యుద్ధతిన్. 644

—విశ్వామిత్త్రుండు రంభను శపించుట.—

మ. అనిలాహారుఁడు నూర్ధ్వబాహుఁడు నిరాహారుండు నై సీతునం
దనరం దోయములందు నేసవిఁ దగం బంచాగ్నిమధ్యంబునన్
ఘనవర్షాగమవేళ బట్టబయలం గా నుండి వేయబ్దముల్
సన నత్యుగ్రతపంబు నోపి సలుపన్ జంభారి రంభం దగన్. 645

చ. కనుఁగొని రంభ దేవహితకార్యము సేయఁగ నేఁగి గాధినం
దనుతప మంతయుం జెఱుపు నావుడు నన్ను శపించుఁ గిన్క న
మ్మునితెరు వేను బో వెఱతు మూర్ఖుఁ డతం డని పల్క నోడ కేఁ
బనుపడి నీకుఁ దో డమరఁ బంపెదఁ జయ్యనఁ బుష్పబాణునిన్. 646

వ. ఏను నీవెనుకన వచ్చెద నని పనిచిన. 647

సీ. చారుచంద్రికతోడిచంద్రబింబముఁబోలె,మందహాసానన మంద మొంద
నింద్రనీలప్రభ నెడనెడ వెదచల్లు, కుంతలకాంతులు కొమరుమిగులఁ
బద్మరాగప్రభల్ పైపయి నిగిడించు,పాదపల్లవరుచుల్ ప్రజ్వలింప
బాలాతపము గాయు పసిఁడికుండలమూడ్కిఁ, గుంకుమపరిలిప్తకుచములమరఁ

తే. గనకరేఖాసమాకృతిఁ దనువు మెఱయ
రాజహంసయానంబున రంభ వచ్చి
చిత్తభవుఁ జేయఁ గోయిల చెలఁగి కూయ
శ్రుతులఁ గూడఁ బాడుచుఁ దనమ్రోలఁ బొలయ. 648

మ. అపు డీక్షించి ననుం దపోవిముఖుఁ జేయన్ వజ్రి పుత్తెంచినం
గపటేచ్ఛం జనుదెంచి యున్నది కదున్ గర్వంబుతో నంచు న
చ్చపలాక్షిం బటురోషవేగమున విశ్వామిత్త్రుఁ డత్యుగ్రుఁ డై
శపియించెం బదివేలవర్షములు పాషాణత్వముం బొందఁగన్. 649

చ. అటు శపియించి శాపవిహితావధికాలము నిండఁ జన్న మీఁ
దట నొకపుణ్యుఁ డైనవసుధామరవర్యునిచేత నీ వతి
స్ఫుటముగ శాపమోక్షణముఁ బొందెదు నా శిల యయ్యె రంభ య

చ్చట నిలువంగ లేక వెఱఁ జయ్యన నేఁగె మరుండు సమ్మోదన్. 650

మ. తనవిస్ఫారతపంబు గొంత దలఁగం దా నాత్మ వేయేఁడు లిం
క నిరాహారుఁడ నిర్జితేంద్రియుఁడ నేకస్వాంతవృత్తుండ నై
చన నుద్యత్తప మూర్ధ్వ వుచ్ఛ కతినిష్ఠం దాల్మితోఁ జేసెరా
నను బ్రహ్మర్షివి నీ వటం చజుఁడు సన్మానంబుతోఁ బల్కఁగన్. 651

వ. అనుచు నుత్తరంబు విడిచి తూర్పుదెస కరిగి సిద్ధాశ్రమభూమియందు. 652

ఉ. ఆరఁ దపంబు వత్సరసహస్రము నిండఁగఁ జేసి యానతోఁ
బారణ సేయ నున్నతఱి బ్రాహ్మణుఁ డై బలభేది వేఁడ నిం
పారఁగ భోజనం బిడఁగ నన్నము సర్వముఁ దా గ్రహించినన్
వారక వెండియుం దపము వర్షసహస్రము సల్పుచుండఁగన్. 653

క. ఆకౌశికునాదల నతి,భీకరగతిఁ బొగలు నెగసి పేర్చి దిశాచ
క్రాకాశంబులు నిండఁగ, నాకము గంపించె దాలె నక్షత్రంబుల్. 654

క. కడు బెగడు గుడిచె భువనము, లుడుగక జలనిధులు గలఁగె నుడుపథమునఁ బె
న్మిడుఁగుఱు లెడనెడఁ బొడమఁగ,వడిఁ బిడుగులువడియెఁ బుడమి వడవడవడఁకెన్.

వ. అట్టియెడ. 656

క. సురలును గంధర్వులు ముని,వరులుం బరమేష్ఠికడకు వాంఛం జని యా
సరసిజసంభవునకు నా,దరమునఁ బ్రణమిల్లి యాపితామహుతోడన్. 657

శా. బ్రహ్మం బైనతపంబుఁ గౌశికుఁ డొనర్పం జొచ్చె నమ్మౌనికి
న్బ్రహ్మర్షిత్వము నైన బ్రహ్మపద మైనన్ వేగ యీఁకుండినన్
బ్రహ్మాండంబులు దత్తపోగ్నిశిఖలన్ భస్మంబు లౌ నాపుడున్
బ్రహ్మణ్యుం డగుబ్రహ్మ సంయమినిలింపస్తోమముల్ గొల్వఁగన్. 658

మ. చన నేతెంచి భవత్తపోమహిమ విశ్వామిత్ర బ్రహ్మర్షి వై
తనిశంబుం దప మింక నేల యన బ్రహ్మం జూచి బ్రహ్మాత్మజుం
డును బ్రహ్మర్షియు నైనపుణ్యుఁడు వసిష్ఠుం డిచ్చ నిక్కంబుగా
నను బ్రహ్మర్షిపదుండ వై తనక నే నమ్మన్ జగద్రక్షకా. 659

మ. అనుడున్ బ్రహ్మయు సర్వదేవతలుఁ గామ్యం బొంద రప్పింపఁ జ
య్యన నేతెంచి తపోమహత్త్వమునఁ దథ్యం బొంద బ్రహ్మర్షి వై
తనుమానింపకు మన్నఁ గౌశికుఁడు నెయ్యం బొప్ప భక్తిన్ వసి
ష్ఠునిఁ బూజించెఁ బ్రియంబుతోఁ జనిరి తోడ్తో నంత బృందారకుల్. 660

వ. అని పలికి శతానందుండు రామచంద్రా కేవలతపోమూర్తి యగు కౌశికుతపస్సా
మర్థ్యంబులు చెప్ప ననేకంబు లనిన రామలక్ష్మణులు నక్కడిసభాసదులు నాశ్చ
ర్యసంతోషంబులం దేలి విశ్వామిత్రుం బ్రశంసించి పూజించి రంత. 661

క. నాకులజుఁ డైనరాముఁడు, శ్రీకంఠునివిల్లు విఱిచి సీతం బ్రీతిం

గైకొను రే పని చెప్పఁగ, నాకమునకు నరుగువిధము గనన్ రవి గ్రుంకెన్. 662

వ. ఆరాత్రి వేగిన జనకుండు రామలక్ష్మణసహితుం డగువిశ్వామిత్రు రప్పించి యర్ఘ్య
సత్కారంబు లాచరించె నప్పుడు విశ్వామిత్రుండు మిథిలేశుం గనుంగొని. 663

క. ఘను లీరాజకుమారులు, దనరఁగ నీయింట నున్నధనువు క్రమమునం
గనుఁగొనఁ గోరెద రిటకున్, జనవర తెప్పింపు మనుడు జనకుం డనియెన్. 664

చ. తనరఁగ యజ్ఞభాగములు దక్షుమఖంబునఁ గ్రొవ్వి దేవతల్
సనఁ దన కీక యున్న నతిచండత నల్గి మహేశుఁ డీశరా
సనమున నెల్లదేవతల జర్జరితాంగులఁ జేయ భీతులై
యనిమిషు లోలి నేఁగి యభయంబులు వేఁడిన నిచ్చి శాంతుఁడై. 665

క. జగతి మదీయకులాగ్రణి, యగునిమి కాఱవతరమున యవనీపాలుం
డగుదేవరాతుచేతికిఁ, దగ నిల్లడ యిచ్చె హరుఁడు తత్కార్ముకమున్. 666

క. చిరకాలం బది మొదలుగఁ, దరతర మత్కార్ముకంబు తగ మాయింటన్
సురుచిరపూజల నొందుచు, నురుతరతేజంబుతోడ నొప్పుచు నుండున్. 667

క. బాఁతిగ నే నాఁగటఁ గ్రతు,భూతలమును దున్నునపుడు పొలఁతుక వెలయన్
సీతాంతంబునఁ బుట్టిన, సీతానామంబు సేసి చెలువుగఁ బెంపన్. 668

చ. పరిణయయోగ్య యైనఁ దగుభర్తకు నాసుత నీఁ దలంచి య
య్యురుతరచాప మెత్తి బల మొప్పఁగ నెక్కిడ నోపువానికిం
బరఁగఁగ నిమ్మహీతనయఁ బత్నిగ నిచ్చెద నంచు నే స్వయం
వర మని చాటఁ బంచినను వాంఛల వచ్చి యనేకభూపతుల్. 669

క. తమముంగటఁ బెట్టినచా, పము గనుఁగొని యెత్తఁ జేరి పటుతరభుజస
త్త్వములఁ గదలింప లేక, క్షమ లై యుండంగ నెఱిఁగి కన్నియఁ దమకున్.

శా. ఏ నీ కుండఁగ నల్గి యెంతయు మదం బేపార నాకోటపై
నానాసేనలతో వడిన్ విడిసిన న్నైన్సరించి యే నుండఁగా
నానాఁటన్ మును సంచితంబు లగు సైన్యవ్రాతముల్ వోయిన
న్మానొందన్ సురలన్ భజించి బహుసైన్యం గాంచి యాసేనతోన్. 671

క. వడిఁ బురము వెడలి విడిసిన, దడములపై నడువ విఱిగి తత్తఱమున మా
ర్పడి కొందఱు బలములు రూ, పడఁగం జెడిపోయి రంత నడరినభీతిన్. 672

వ. అట్టులు గావున. 673

మ. వడి రామక్షితినాయకుండు భుజసత్త్వం బొప్ప నాచాప మె
క్కిడినం జాలు మదీయపుత్త్రిఁ బ్రమదం బేపార నే నిచ్చెద
న్మృడుబాణాసన మున్నమందస దగ న్వే తెండు మీ రేఁగి యి
క్కడ కంచుం బదివేవురం బనిచె వీఁకన్ బాహుసారాఢ్యులన్. 674

—శ్రీరామచంద్రుండు శివునివిల్లు విఱుచుట.—

ఉ. పంపిన వేడ్క లుల్లమునఁ బైకొన వారును నేఁగి యష్టచ
క్రంబు నయోమయంబును ధరాధరమూర్తియుఁ గాలమేఘతు
ల్యంబును నైనమందస బలంబున నందఱు ద్రొబ్బి తెచ్చి చో
ద్యంబునతోడఁ గన్గొనఁగ నాసభముందటఁ బెట్టి నిల్పినన్. 675

వ. జనకుండు కౌశికుం గనుంగొని. 676

క. సురగరుడోరగయక్షా, సురకిన్నరదనుజరాక్షసుల కైనను దు
ర్భర మగునీధను వెత్తఁగ, నరు లెంతటివారు గాధినందన యనినన్. 677

ఉ. ఏపునఁ జూపు మీధనువు నీనృపపుత్త్రుల కంచుఁ బల్కు నా
తాపసపుంగవుండు వసుధావరశేఖరు రాముఁ జూచి యీ
చాపము లీల నెత్తి భుజసత్త్వ మెలర్పఁగ నెక్కు వెట్టు నా
నాపటువిక్రమక్రమసమగ్రుఁడు రాముఁడు చేరి వేడుకన్. 678

క. మందసఁ దెఱచి జనుల్ వెఱఁ, గందఁగ విలు వెడలఁ దిగిచి యాగవుసెన లీ
లం దొలఁగఁ ద్రోచి భూస్థలి, నందముగా నిల్పి మౌర్వి నలవడిచి వెసన్.

మ. కలభం బాతతశుండతుండమున వీఁకన్ శేషనాగేంద్రునిన్
బలిమిం బట్టినభంగి రామధరణీపాలుండు కోదండమున్
బలుముష్టిన్ వడిఁ బట్టి యెత్తి తెగ విస్ఫారంబుగాఁ జేసి ని
శ్చలుఁడై యల్లన లస్తకంబు వదలెం జాపంబు భగ్నంబుగన్. 680

క. నారులఁ బట్టినవారికి, నారయ ధర్మములు గలవె యన నారిఁ గరం
బారంగఁ బట్టి రాముఁడు, పౌరులు చూడంగ ధనువు భగ్నముసేసెన్. 681

మ. ధను వుద్యద్గతి రాముఁ డట్లు విఱువం దద్ఘోరఘోషం బొగిన్
ఘననిర్ఘాతనిపాతజాతనినదోగ్రధ్వానమై మ్రోసినన్
విని యాస్థానమువార లెల్ల వడిఁ బృథ్విం ద్రెళ్లి మూర్ఛిల్లి రా
జనకాధీశుఁడు రామలక్ష్మణులు విశ్వామిత్త్రుఁడుం దక్కఁగన్. 682

చ. కులగిరు లెల్లఁ బెల్లగిలెఁ గుంభిని యల్లల నాడె దిగ్గజం
బులు బెదరెన్ భుజంగపతి బొమ్మరవోయెఁ బయోధు లన్నియుం
గలఁగె దిగంతముల్ వగిలెఁ గన్కనిఁ దారలు రాలె సూర్యచం
ద్రులగతి తప్పె మేఘములు దూలె నజాండము మ్రోసె నయ్యెడన్. 683

మ. జనకుం డచ్చెరు వంది యెంతయు మదిన్ సంతోష ముప్పొంగ న
మ్మునిచూడామణితోడ ని ట్లనియె రాముం జూపి యీరాజనం
దను శౌర్యం బతివిస్మయం బసమ మత్యంతంబు నాకూఁతు నీ
తని కే నిచ్చెదఁ బ్రీతి నాపలుకు సత్యం బై నుతిం బొందఁగన్. 684

వ. అని పలికి మునియనుమతిం దగినమంత్రులం బిలిపించి మీరు దశరథుకడ కేఁగి

యానృపతికి నీవృత్తాంతం బెఱింగించి వివాహంబునకుం దోడ్కొని రం డని పనుప వా రరిగి పుత్రాగమనంబున కెదురు చూచుచున్నదశరథుమనోరథం బారఁ గదిసి దశరథేశ్వరా నీతనయుం డగురామచంద్రుండు సౌమిత్రిసహితుం డయి విశ్వామిత్రువెనుకఁ జనుదెంచి యనేకరాక్షసవీరులం దునిమి కౌశికుయజ్ఞంబు రక్షించి పదంపడి జనకుయజ్ఞంబు చూడం జనుదెంచి యచట సురాసురులకు దుర్భరం బైనహరుచాపంబు నవలీల మోపెట్టి విఱిచిన రామచంద్రునిభుజవిక్రమంబునకు జనకుం డెంతయు నాశ్చర్యసంతోషంబులం బొదలి యాతనికిం దనకూఁతు సీత నిచ్చెద నని కౌశికానుమతి నిన్నుం బెండ్లికిఁ బిలువం బుత్తెంచిన నేతెంచితి మింకఁ దడయక విచ్చేయు మనిన దశస్యందనుం డత్యానందంబునం బొంది వారల కనేకదివ్యాంబరాభరణంబులుం గనకమణిగణంబులు నిచ్చి వివాహమహోత్సవంబు చాటించి యమ్మునినాఁడు వసిష్ఠవామదేవాత్రికశ్యపకాత్యాయనమార్కండేయజాబాలిముఖ్యులతోడ బహురత్నభూషణకనకమయపీతాంబరంబు లలంకరించి మహోత్సవంబున. 685

—దశరథుండు మిథిలాపురంబున కరుగుదెంచుట.—

సీ. రాణ నొప్పారునిస్సాణరావంబులు, కాహళారావముల్ గ్రందుకొనఁగఁ
గమనీయభూషణగణమణిద్యుతులును, శాతాయుధద్యుతుల్ సందడింప
నాతపత్రధ్వజకేతనచ్ఛాయలుఁ, జామరప్రభలును సరసమాడ
ఘనబలోద్ధతరజంబును గడు నొప్పఁ బైఁ, జల్లుసుగంధరజంబు బెరయ
మధురగాననినాదముల్ మఱలఁ గ్రోల్లు
వెలయఁ బూరించునాదముల్ గలయఁ బడఁగ
వందిమాగధజనసూతబృందవివిధ
ఘోషణంబులు నిగుడఁ జెలంగ. 686

మ. కరటిస్కంధము లెక్కి నందనులు ముక్తాచ్ఛత్రసుచ్ఛాయలన్
సరి నేతేరఁ బురంధ్రులున్ బుధతతుల్ సామంతులున్ మంత్రులుం
గరులున్ వాజులుఁ దేరులున్ సుభటులున్ గాణిక్యమున్ గాయకో
త్కరమున్ సూచకసూతవందినటులుం గై వారులున్ నాగరుల్, 687

క. సకలనియోగంబులఁ దనుఁ, బ్రకటితవిభవములఁ గొలువఁ బరమప్రేమో
త్సుకతన్ జనకక్షితినా, యకునగరంబునకుఁ జేర నరుగఁగ నచటన్. 688

సీ. ఎదురుగా మిథిలేశుఁ డేతెంచి ప్రియముతో,దశరథుఁ గొనిపోయి తగినచోట
విడియించి యంగజ వెలయ సన్మానించి, ఘనులు వసిష్ఠాదిమునులు నీవు
నెమ్మి వచ్చితి రిందు నేఁడు నాకుల మొప్పె,నేను ధన్యుఁడ నైతి నృపవరేణ్య
నాచేయుమఖ మొప్పె నలినాప్తకులులతో, సంబంధ మది గల్గె సకలదిశల
యందు నాకీర్తి పెంపొందె నర్హభంగి,యమరఁగాఁ బెండ్లిలగ్నంబు నాప్తబుధుల

నడిగి మనము ప్రవర్తింతు మనినజనకు,పలుకులకు మెచ్చి దశరథుఁ డలరెనపుడు.

క. రాముని లక్ష్మణుఁ గొని వి,శ్వామిత్రుఁడు ప్రేమ మెసఁగ వచ్చినఁ గని య
త్యామోదముతో దశరథుఁ, డామునినాథునకు మ్రొక్కి యభిమత మొసరన్.

చ. అనఘ మునీంద్ర మీకృపఁ గృతార్థుఁడ నైతిఁ దగంగ సర్వశో
భనములు గంటి నావుడు నృపాలక నీ వతిధార్మికుండ వ
త్యనుపమసత్యశీలుఁడ వుదంచితభాగ్యముకల్మి నీమనం
దనుఁ డగురాముని బడసి ధన్యుఁడ వైతి సమస్తభంగులన్. 691

చ. క్రతుపరిరక్షణంబునకుఁ గైకొని పంచిన వచ్చి నామఖం
బతిభుజశక్తిఁ గాచి రయ మారఁగ నెమ్మది నిల్పినారు నీ
సుతులను వీరిఁ జూడు మనఁ జొప్పడఁ బుత్రులు భక్తి మ్రొక్కినన్
హితమతి దీవనల్ పరఁగ నిచ్చుచుఁ గౌఁగిటఁ జేర్చె నర్మిలిన్. 692

క. మఱునాఁడు దొరలుఁ దానును, మెఱయఁగ సభలోన నుండి మిథిలేశుం డ
క్కఱ ననుజుఁ గలఁచి నెయ్యము, వఱల శతానందుఁ జూచి వాంఛితబుద్ధిన్.

క. ఇమ్మగ నాయనుజుం డని,శమ్మును ధర్మపరుఁ డగుకుశధ్వజుఁడు ప్రమో
దమ్మున నిక్షుమతీతీ, రమ్మున సాంకాశ్య మనుపురంబున నుండున్. 694

క. ఆతం డీకల్యాణము, ప్రీతిం జూడఁ దగు నంచుఁ బిలిపింప నతం
డేతెంచి శతానందుని, బ్రాఁతిగ జనకవిభుఁ జూచి భక్తిన్ మ్రొక్కెన్. 695

వ. అనుజుని నుచితాసనంబున నుండఁ బనిచి మంత్రులం గనుఁగొని. 696

ఉ. తోయజమిత్రవంశపతిఁ దోకొని రం డన మంత్రు లేఁగి భూ
నాయక మావిదేహజననాథుఁడు పిల్వఁగఁ బంచె మీయుపా
ధ్యాయులు మీరుఁ బుత్రులుఁ బ్రధానులు రం డన సంతసంబుతో
నాయవనీశ్వరుండు జనకాధిపుకొల్వున కేఁగి సమ్మతిన్. 697

క. మాకులగురుఁడు వసిష్ఠుఁడు, గైకొని కావింప నెల్లకార్యంబులకున్
మాకుం గలవాఁ డనవుడుఁ, గాకుత్స్థునిమాట కలరెఁ గౌశికుఁ డెలమిన్. 698

వ. అప్పుడు జనకుం జూచి దశరథునన్వయక్రమంబు వసిష్ఠుం డి ట్లని చెప్పె నవ్యక్తప్రభవుం డగునాదిబ్రహ్మకు మరీచి మరీచికిం గశ్యపుండును గశ్యపునకు వివస్వంతుండును వివస్వంతునకు వైవస్వతుండును వైవస్వతున కిక్ష్వాకుండు నిక్ష్వాకునకుఁ గుక్షియుఁ గుక్షికి వికుక్షియు వికుక్షికి ననరణ్యుండు ననరణ్యునకు బృథుండును బృథునకుఁ ద్రిశంకుండును ద్రిశంకునకు దుందుమారుండును దుందుమారునకు యువనాశ్వుండును యువనాశ్వునకు మాంధాతయు మాంధాతకు సుసంధియు సుసంధికి ధ్రువసంధియు ధ్రువసంధికిఁ బ్రసేనజిత్తును బ్రసేనజిత్తునకు భరతుండును భరతున కసితుండు నుదయించి రాజ్యంబుసేయ నారాజుపై హైహయులును దాళజంఘులును శశిబిందులు నేతెంచి యుద్ధంబుసేసి

యాక్రమింపం బత్నీసహితుం డై హిమవంతంబునకుం జని మృతుం డయ్యె నా
యసితునిపత్నులు గర్భిణు లై యుండ నందొక్కతె సవతిగర్భంబు చెఱుప గరళం
బిడిన గరళయుక్త యగునాకాంత కాళింది చ్యవనునిం గాంచి పుత్రార్థిని యై
సద్భక్తి మ్రొక్కిన భార్గవకులజుం డగుచ్యవనుండు గాళిందిగర్భంబున నతిశూ
రుండు నధికధార్మికుండును సమస్తగుణసంపన్నుండు నగుకుమారుండు గరము
తోడం గూడం బుట్టెడు నని యాశీర్వదించిన నవ్వనిత యమ్మునికి నమస్కరించి
తనగృహంబునకు వచ్చి యతిసుకుమారుం డైనకుమారునిం గనియె నాకుమా
రుండు గరసహితుండై యుదయించెం గాన సగరుం డను పేరం బరంగె నాసగరున
కసమంజుండు పుట్టె నతనికి నంశుమంతుండు నాయంశుమంతునకు దిలీపుండును
దిలీపునకు భగీరథుండును భగీరథునకుం గకుత్స్థుండు నతనికి రఘువు రఘువునకుం
గల్మాషపాదుండును గల్మాషపాదునకు శంఖణుండును శంఖణునకు సుదర్శనుండును
సుదర్శనునకు నగ్నివర్ణుండు నగ్నివర్ణునకు శీఘ్రగుండును శీఘ్రగునకు మరుండును
మరునకుం బ్రశుశ్రుకుండును బ్రశుశ్రుకునకు నంబరీషుండును నంబరీషునకు నహు
షుండును నహుషునకు యయాతియు యయాతికి నాభాగుండును నాభాగునకు
నజుండు నజునకు దశరథుండును దశరథునకు రామలక్ష్మణభరతశత్రుఘ్నులు ను
దయించిరి రామచంద్రునకు నీకూఁతు సీత నీఁగంటివి నీకులం బతిపావనం బయ్యెఁ
గృతకృత్యుండ వైతి వని వసిష్ఠుండు రఘువంశక్రమం బంతయుం జెప్పిన.

క. అంత శతానందుఁడు సభ, కెంతయు సమయజ్ఞుఁ డగుచు నిట్లనియెను ధీ
మంతుం డగుజనకక్షితి,కాంతునివంశక్రమంబుఁ గడుఁ దెల్లముగన్. 700

వ. అతిపుణ్యచరితుండును నీతివిశారదుండు నఖిలగుణాభిరాముండు నగునిమిచక్ర
వర్తికి మిథి జనియించె నమ్మిథికి జనకుం డారాజన్యున కుదావసుం డానరేంద్రునకు
నందివర్ధనుం డానృపాలునకు సుకేతుం డాభూపతికి దేవరాతుం డాధరణీశునకు
బృహద్రథుం డాధాత్రీనాథునకు మహావీరుం డావసుధేశునకు సుధృతి సుధృతికి
ధృష్టకేతుం డాపృథివీశునకు హర్యశ్వుం డామండలేశ్వరునకు మరుం డాసార్వ
భౌమునకు బ్రతింధకుం డామూర్ధాభిషిక్తునకుం గీర్తిరథుం డాజననాయకునకు
దేవమీఢుం డాజగతీశ్వరునకు సువీరుం డానృపతికి మహీధ్రకుం డామహీక్షితు
నకుం గీర్తిరాతుం డారాజేంద్రునకు మహారోముం డామానవవిభునకు స్వర్ణరో
ముం డాపురుషసింహునికి హ్రస్వరోముండు నతనికి జనకుండును గుశధ్వజుండును
జన్మించిరి పిదప హ్రస్వరోముండు జనకుం బట్టంబు గట్టి తపోవృత్తిని వనంబున
కరిగె. 701

మ. జనకక్ష్మావిభుఁ డెంతయున్ మహిమ రాజ్యం బొప్పఁ గావింపఁగా
ఘనగర్వం బొదవన్ సుధన్వుఁ డనుసాంకాశ్యప్రభుం డెత్తి యే
పునఁ బైవచ్చి మహేశుచాపముఁ దగన్ భూపుత్రి నొప్పింపు నీ

వని దూతల్ మిథిలేశునొద్దకు రయం § బారంగఁ బుత్తెంచినన్. 702

క. దూతం బ్రోపించి భుజా, స్ఫీతబలం బమర వెడలి § పేర్చి సుధన్వున్
వే తాఁకి తునిమి జనకుం, డాతనిసాంకాశ్యపురము §నం దనుజునకున్. 703

వ. కుశధ్వజునకుఁ బట్టంబు గట్టె నని జనకునియన్వయక్రమంబు వినిపించి శతానందుం డాతనికులశీలపరాక్రమంబులు గొనియాడి సీతగుణంబులు వొగడి నీపుత్త్రునకు సకలగుణాభిరాముం డైనరామునకుఁ జారుగుణశీలసమేత యగుసీతం బెండ్లిసేసి జగన్నుతకీర్తిఁ బొందు మని పలుక శతానందునిపలుకులకు దశస్యందనుండమందానందంబు నొంది వసిష్ఠవిశ్వామిత్త్రులం గనుంగొని యి ట్లనియె. 704

—శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నుల వివాహమహోత్సవము.—

క. లక్ష్మణకుమారునకు జన,కక్ష్మాధీశునిసుతం ద§గఁగ నూర్మిళ యన్
పక్ష్మలనేత్రను నడుగఁ డ, సూక్ష్మప్రియమునఁ గుశధ్వ§జునినందనలన్. 705

క. అలఘు లగుభరతశత్రు,ఘ్నుల కడుగుఁ డనంగ నడుగఁ § గోరికిఁ దనకూఁ
తుల జనకుం డిచ్చితి నని, పలికిన నద్దశరథుండు § ప్రమదం బొందెన్. 706

వ. మఱునాఁ డఖిలజనంబులుఁ బ్రమదం బంద లగ్ననిశ్చయంబు సేయించి. 707

మ. జనకుం డప్డు వసిష్ఠకౌశికుల వాం§ఛం జూచి మీ రెంతయున్
ఘనపుణ్యాత్ము లయోధ్యకున్ మిథిలకుం § గర్తల్ వివాహంబు లే
పునఁ జేయింపుఁడు యుక్తభంగుల ననం § బొల్పొంద వా రేఁగి నే
ర్పునఁ జేయింప నృపాలుఁ డాభ్యుదయికం§బుల్ సేసి ప్రీతాత్ముఁ డై. 708

సీ. అనురక్తి దశరథుం § డభ్యుదయార్థమై, నలువురుసుతులకు § నాలుగేసి.
లక్షలుగాఁ బదా§ర్లక్షులసంఖ్యల,గోవులఁ గలధౌత§ఖురము లలరఁ
గనకశృంగమ్ములఁ § గనకపట్టంబులఁ, దామ్రపృష్ఠంబులఁ § దనర నేర్చి
గంధమాల్యాంబర§కలితలఁగాఁ జేసి, వత్సలతోఁ గూడ § వరుసఁ గూర్చి
కాంస్యలోహలములతోడఁ§గరుణభూసు,రోత్తముల కిచ్చి శోభనా§యత్తమతిని
మఱియుఁ బెక్కుసువర్ణముల్ §మహిమతోడ, వేఁడువారలకందంద§వేడ్క నొసఁగి.

వ. తనయులుం దానును వివిధమణిగణభూషణభూషితులును మాల్యాంబరశోభితులును సలలితపరిమళకలితబహుగంధవిలేపనమూర్తులు నగుచుం దనకెలంకుల బంధుమిత్త్రామాత్యవర్గంబులు గై సేసి మాతంగతురంగంబులం గొని వీరభటులును మునిగణంబులు నేతేరఁ బసిండిపల్లెరంబుల మణిమయవిభూషణంబులు నవ్యదుకూలాంబరంబులు మనోహరపుష్పఫలంబులు ననేకసౌభాగ్యద్రవ్యంబులు నిల్పి క్రంతలు గొని పుణ్యాంగనలు సనుదేర సూతవందిమాగధబృందంబులు బహువారంబులు కైవారంబులు సేయఁ బంచమహాశబ్దంబులు మ్రోయ నెలమిని గాయకులు పాడ వారవిలాసిను లాడ నగరద్వారంబు చేర వచ్చి రంత.

చ. నలి నెదురేఁగుదెంచి యెల§నాఁగలు దాఁచినకక్షదీధితుల్

వెలువడఁ బయ్యెదల్ వెడల । వీఁకఁ గుచంబులు నిక్క దీపికా
కలికలు నోష్ఠరాగములు । కాంతుల నీనఁగ లేఁతకౌనుదీఁ
గలు వడఁకాడ బాహులతి।కల్ నిగిడించి నివాళు లియ్యఁగన్. 711

క. చన నగరు సొచ్చి మణిమయ, కనకాసనకలితు లగుచుఁ । గడు విలసిల్లన్
జనకుఁడు సపురోహితుఁ డై, మునుకొని వరుస మధుపర్క।ములు సేసి తగన్.

క. ధాత్రిసుత రామునకు సౌ, మిత్రికి నూర్మిళఁ బ్రియంబు।మెయిఁ గైకేయీ
పుత్త్రునకును మాండవినిన్, శత్రుఘ్నునకు శ్రుతకీర్తి । సమ్మతి నిచ్చెన్. 713

వ. అప్పు డారాఘవు లగ్నిసన్నిధి నిగమోక్తక్రమంబున నాకన్నియలం బాణిగ్రహణంబులు సేసి యగ్నిదేవునకు మునులకు దశరథజనకులకు నమస్కరించి బహువిధభూసురాశీర్వాదంబుల నుల్లసిల్లి రాసమయంబున. 714

క. ధరఁ బుష్పవృష్టి గురిసెను, సురదుందుభు లోలి మ్రోసె । సురకామిను లా
డిరి గంధర్వులు పాడిరి, పరఁగఁగ మోదించి రపుడు । పరమమునీంద్రుల్. 715

క. అన్నిదినంబులశుభములు, కన్నులు దనియంగఁ జూచి । కౌశికుఁడు సుధీ
సన్నుతు దశరథు జనకుని, నున్నతి దీవించి చనియె । నుత్తరగిరికిన్. 716

చ. జనకుఁడు గూఁతులం బిలిచి । సమ్మతి బుద్ధులు సెప్పి వారికిం
గనకవిభూషణాంబరసు।గంధమణిద్రవిణాదిసంపదల్
దనియఁగ నిచ్చి యల్లుర ము।దం బెనయం దగఁ గట్ట నిచ్చి య
య్యినకులనాథుతో ననిచె । నెంతయు నాప్తులు సంతసింపఁగన్. 717

క. తనతనయులుఁ గోడండ్రును, జను దేరఁగ బంధుమిత్ర।సచివులతోడన్
ఘనసేనతోడ దశరథ, జననాథుఁ డయోధ్య కేలమిఁ । జను నెడఁ ద్రోవన్. 718

క. ఖగములభయదస్వరములు, మృగతతులప్రదక్షిణములు । మేదురగతులన్
జగతి వినఁ గానఁబడియెను, జెగడొందెడు నాకు నెడఁద । పెనుపుగ ననుచున్.

వ. దశరథుండు వసిష్ఠున కెఱింగించిన నమ్మునివరుం డెఱింగి పక్షులఘోరస్వనంబుల వలన నొకమహాభయం బొదవు మృగంబులశుభప్రదక్షిణంబులవలన నాభయం బడంగు శీఘ్రంబ యన నంతలోనం బ్రతికూలవాయువులు వీచె నభంబునం బెంధూళి గప్పె భానుమండలప్రభ దూలె సేనలు చీకాకుపడియె నఖిలదిక్కులం దిమిరంబు గప్పె సకలజనులు నిశ్చేష్టితు లగుచుండి రంత. 720

మ. ప్రళయాదిత్యునికై వడిం ద్రిపురభి।త్ఫాలాక్షుచండంబునన్
విలయజ్వాలవిశాలకీలికరణిన్ । వృత్రఘ్నునిర్ఘాతసం
కులదంభోళిధరాకృతిన్ లయకృత।క్రూరాంతకప్రక్రియ
న్బలిబంధక్రమకృత్త్రివిక్రమగతి । న్రౌద్రం బుదగ్రంబుగన్. 721

మ. అరుదేరం బొడగాంచి రాతతపిశం।గాంచజ్జటాసోమునిన్
ధరణీదేవకులాబ్ధిసోముని సమ।ద్యద్విక్రమోద్దామునిం

గరచాపాశుగభీమునిఁ మదయుతక్షత్రాద్రిసుత్రామునిఁ
హారశ్రీదారకుతారవారితవిపక్షారామునిఁ రామునిన్. 722

చ. అటు పొడగాంచి యందఱు భయాపహమంత్రము లుచ్చరించుచుం
బటుగతి నర్ఘ్యపాద్యములు భక్తిమెయిం గొనిపోవ వాని నా
దట వరియింప కమ్మునుల దాఁటి మహోగ్రత రాజరాముముం
దట భృగురాముఁ డెంతయును దర్పమెలర్పఁగ వచ్చి నిల్చినన్. 723

—శ్రీరామునిఁ బరశురాముఁ డడ్డగించుట.—

క. ఆరామున కతిభక్తిఁ, దారాముఁడు మ్రొక్కి యతని రాజసతేజో
గౌరవముల కరు దందఁగ, నారాముని కనియె నాద్యుఁ డగురాముఁ డటన్.

క. ఫాలాక్షునిచాపము బాహాలఘుసత్త్వమున విఱిచి తని జను లెన్నం
బోల మహేంద్రాద్రిని విని, వాలిననీలాంవు చూడ వచ్చితి నిటకున్. 725

శా. స్ఫీతాక్షీణబలంబు పెంపెసఁగ నాచే నున్నయీచాపముం
జాతుర్యంబున నెక్కు వెట్టి విపులజ్యావల్లి కర్ణాంచలా
న్వీతాకృష్టిఁ దనర్పఁ జేసి శరముం నేర్పార సంధించినం
నీతో ద్వంద్వరణంబు సేసెదఁ గడు స్వీగక్రియానైపుణిన్. 726

వ. అనవుడు దశరథుం డతిభీతచేతస్కుండును విషణ్ణవదనుండు నగుచుఁ గరంబులు
మోడ్చి వినయంబున జామదగ్న్యునితో ని ట్లనియె. 727

సీ. మఖవేళఁ గశ్యపముఖమహీసురులకు, ధర యెల్ల నిచ్చిన ధర్మనిధివి
స్వాధ్యాయపరుఁడవు జమదగ్నిసుతుఁడవు, బ్రహ్మవర్చసమూర్తి భాసురుఁడవు
నత్యంతనియతితో నడవిఁ దాపసవృత్తి, విజితేంద్రియుండవై వెలయుసుకృతి
వింద్రుని ప్రార్థన నెనఁగి క్షత్రియహింస, ననఁ జేయ కుండిన శాంతమతివి [ల
బాలుఁడీరాముమీఁదఁ గోపంబు దగునె, యీకుమారుండు ప్రాణమిక్ష్వాకుకులుల
కెల్లఁ గావున రక్షింపు మీతనూజు, భద్రకారుణ్యగుణధామ పరశురామ. 728

వ. అనుదశరథుపలుకు లాదరింపక పరశురాముండు రామునిం జూచి. 729

ఉ. రా జటంచు యంతమీఁద మఱి రాముఁడు దా నటు భీకరాజులం
రాజులఁ ద్రుంచి తత్పితృసృతరక్తములం బితృతర్పణక్రియల్
రాజిలఁ జేసి యున్నభృగురాముఁడు తుచ్ఛమదాంధు లైనయీ
రాజుల గీజులం వెడఁగురాముల గీములఁ జూచి సైఁచునే. 730

చ. అదియును గాక నాకు గురుఁ డైనమహేశ్వరుదివ్యచాపము
న్మదమునఁ బట్టి వే విఱిచి నాఁడ వొకింత సహింపు మీవు నా
యెదురను నిల్చి భక్తు లిటు లెన్ని యొనర్చిన నేను నింతతోఁ
దుది నన నిన్ను నుక్కడఁగఁ ద్రుంపక చంపక పోవ నీ నవన్. 731

వ. రామచంద్రుం డి ట్లనియె. 732

క. మునిసుతుఁడవు బ్రాహ్మణుఁడవు, ఘనతపోనిధివి వృద్ధుఁ | డగువాఁడవుఁ గా
వున మ్రొక్కితిఁ గాని రణం,బునకున్ మది వెఱచి కాదు | మ్రొక్కుట యార్యా.
క. అదె నీచేతికుఠారం, బదె నామెడ జామదగ్న్య | మెయ్యది యుచితం
బది సేయుము గోబ్రాహ్మణు,లెదురను శౌర్యంబు చూప | రిల రాఘవులున్.
క. అనవుడు నన్నున్ బ్రాహ్మణుఁ, డని పలికితి నీవు క్షత్రి | యత్వము పోలం
గనుఁగొని నాబ్రాహ్మణ్యము, ననిఁ జూపఁగ నీవ చూచె | దవుడనిమఱియున్.
మ. ధర నే నిర్వదియొక్కమా ఱాగి సమ | స్తక్షత్రజాతంబులం
బరశుస్ఫారకఠోరధారఁ గొని పై | పైఁ ద్రుంచి యత్యున్నత
స్ఫురణం బారఁగఁ దత్కళేబరములన్ | సోపానముల్ సేసి ని
ర్జరలోకంబున కేలి మామకపితృ | వ్రాతంబులం బుచ్చితిన్. 736
క. కడఁక విలువిద్య శివుతో, నెడపక కావించునప్పు | డీసున నాతోఁ
దొడరి కుమారుం డోడిన, మృదుఁడు మదీయబల మిచ్చ | మెచ్చఁడె పరఁగన్.
చ. వెరవున విశ్వకర్మ తగ | విండులు రెండు సృజించె నందులో
హరునకు నొక్కవిల్లు త్రిపు | రాసురులం గెలువంగఁ బోవుచోఁ
బరఁగఁగ నిచ్చి యున్నవిలు | పంకజనాభున కిచ్చె నొక్కనాఁ
డిరువురలావులుం దెలియ | నిచ్చల వేల్పులు బ్రహ్మపాలికిన్. 738
చ. అరిగిన వారికోర్కి చతు | రాస్యుఁ డెఱింగి కడున్ విరోధముల్
హరునకు విష్ణుదేవునకు | నాత్మలఁ బుట్టఁగఁ జేయ నల్గి వా
రిరువురు చాపముల్ గొని య | నేకవిధంబులఁ బోరఁ జూచి యా
హరిబల మెక్కుడంచు సుర | లాతని మానిచి కూర్చి పోయినన్. 739
క. ప్రియ మెడలి శివుఁడు దనవిలు, రయమునఁ గొను మనుచు దేవ | రాతున కిచ్చెం
బయిపై నాచాపం బ,న్వయపరిపాటిమెయి జనకు | నకుఁ దగ వచ్చెన్. 740
క. హరుఁ డుగ్రబలమున బహుసం, గరముల లావెల్లఁ గొని త | గన్ విడిచినయా
చిరకాలజీర్ణచాపము, వెర వారఁగఁ బట్టి నీవు | విఱుచుట యరుదే. 741
క. రుచిరప్రీతిని విష్ణుం, డచలప్రతిమానసార | మగునీధనువున్
రుచికునకు నిచ్చెఁ బదపడి, రుచికుఁడు జమదగ్ని కిచ్చె | రూఢప్రీతిన్. 742
క. జమదగ్ని నాకు నిచ్చెం, గ్రమమున నిది విష్ణుదేవు | కార్ముక మీచా
పము నెక్కువెట్టి పటువే, గముతోఁ దెగఁగొనక పోవఁ | గానీ ననుడున్. 743
చ. ప్రళయతరోగ్రకోపమున | రాముఁడు భార్గవరాముచాపమున్
బలువిడిఁ బట్టి రాఁ దిగిచి | బాహుబలోద్ధతి నెక్కువెట్టి య
త్యలఘుశరం బమర్చి తెగ | నాశ్రవణాంతము సేసి నీపదం
బులు తెగ సేసి పుచ్చెద న | మోఘము నావిశిఖంబు నావుడున్. 744
వ. అప్పుడు బలదర్పంబు లడంగి యున్న పరశురాముని నవక్రవిక్రమాభిరాముం డగు

శ్రీరాముని నవలోకింపం బితామహపురస్సరంబుగా సురలు గరుడోరగగంధర్వ యక్షరాక్షసప్రభృతులును జనుదెంచి చూడఁ బరశురాముండు శ్రీరామునిం గనుంగొని. 745

క. నావి ల్లెక్కిడినప్పుడ, నీవు చతుర్భుజుఁడ వౌట నిక్కము మదిలో
భావించి కంటి నితరుల, కీవిక్రమబాహుశక్తు లెందును గలవే. 746

ఉ. కావున నీవు రాఘవ జగత్త్రయకర్తవు సర్వదేవతా
దేవుఁడ వైన విష్ణుఁడవు తెల్లము నాకిటు లౌట నింద గా
దీవిజయంబు నావిజయ మేనును నీవును వైష్ణవాంశసం
భావితభద్రమూర్తులము పంకజనాభునిలీల లిన్నియున్. 747

క. సకలధరిత్రిం గశ్యపు, నకు నే మును దాన మిచ్చినాఁడ నిలఁ గని
ల్వకు మనియె నతఁడు గావునఁ, బ్రకటంబుగ నిల్వరాదు రాత్రులఁ బుడమిన్.

వ. నాకు మహేంద్రాద్రికి ననుదినంబు నరుగవలయుం గావున నాచరణంబు లేయక నాపుణ్యలోకమార్గంబు లేయు మనుడు నా శ్రీరాముం డట్ల చేయం బ్రియంబునఁ బరశురాముండు రఘురామునకుం బ్రదక్షిణం బాచరించి మహేంద్రాద్రికి నరిగె నాసమయంబున సుఖవాయువులు వీచె దిశలు ప్రసన్నంబు లయ్యె సేన కుత్సాహం బొదవె దేవత లభినుతులు సేసిరి రాముండు దనచేత నున్నజామదగ్న్యచాపంబు వరుణున కిచ్చి మహోత్సాహంబునం జనుదెంచి వసిష్ఠదశరథులకు మ్రొక్కి పరశురాముండు వోయె నని తండ్రిభయంబు వాపి యింక సేనాసమేతుండ వై విచ్చేయు మనవుడుఁ దెలివొంది దశరథుం డక్కుమారు నక్కునం జేర్చి మూర్ధఘ్రాణంబు సేసి యత్యంతసంతోషంబున నఖిలజనసమేతుం డయి యయోధ్యాపురంబుఁ జేర నరిగె. 749

తెలుగు విశ్వవిద్యాలయము
గ్రంథాలయం
నమోదు సంఖ్య 48721
తేది 10-9-99

—దశరథుం డయోధ్యకు వచ్చుట.—

చ. సురుచిరతోరణంబులఁ బ్రసూనవిరాజితమందిరాంగణో
త్కరముల నుద్ధతధ్వజనికాయని కేతనకేతనంబులన్
వరమణిచిత్రచిత్రితనివాసవిభాసితసౌధవీథులం
బరఁగుచు నున్నపట్టణము ప్రాభవ మొప్పఁగఁ జొచ్చి ముందటన్. 750

క. డంబుగఁ బంచమహాశబ్దంబులు మ్రోయంగ నర్థితతు లొగిఁ గైవా
రంబులు సేయ సుధాకల్పంబులు గానికలుఁ గొనుచుఁ బ్రభువులు డాయన్.

క. లాజలు లలితాక్షతములు, రాజితనూత్నప్రసూనరత్నములు పురం
ధ్రీజనములు సల్లఁగ నీ, రాజనములు సేయఁ బంక్తిరథుఁ డతిమహిమన్. 752

మ. నగరింపారఁగఁ జొచ్చె నప్పు డధికానందంబు లుప్పొంగఁగాఁ
దగఁ గౌసల్యయుఁ గైకయున్ మఱి సుమిత్రాదేవియున్ వచ్చి యి
మ్ముగఁ గోడండ్రఁ దనూజులున్ వరుసతో మ్రొక్కంగ దీవించుచున్

మొగి నాలింగనకేళిఁ దేలిరి మనో§మోదంబు లింపారఁగన్. 753

క. కొడుకులుఁ గోడండ్రును దన, పడఁతులు ముద మంద సేన§పతులును సచివుల్
దడములుఁ గొల్వఁగ ధర్మం, బడరఁగ దశరథుఁడు రాజ్య§మలవడఁ జేసెన్.

క. నుతదివిజయక్షరాక్షస, శతమఖముఖదివిజమకుట§సన్మణిగణరం
జితనఖకిరణపదాంబుజ, శ్రితభక్తక్లేశనాశ§శివగిరిజేశా. 755

మా. సకలసురశరణ్యా§సర్వదేవాగ్రగణ్యా
ముకుటనిహితగంగా§ముక్తితాత్పర్యచంగా
శకలితవినతాఘా§సాధుసస్యౌఘమేఘా
ప్రకటితనమదింద్రా§భక్తవారాశిచంద్రా. 756

గద్యము. ఇది శ్రీమదష్టభాషాకవిమిత్రకులపవిత్ర భాస్కరసత్కవిపుత్ర మల్లికార్జున
భట్టప్రణీతం బైన శ్రీమద్రామాయణమహాకావ్యంబునందు బాలకాండంబు సర్వం
బును నేకాశ్వాసము. 757

శ్రీ ర స్తు.

భాస్కర రామాయణము.

అయోధ్యాకాండము.

రమణీరమణసుధా
ధారాళదయాకటాక్షధామస్మితదృ
క్కైరవవితరణకరణవి
శారద బుద్ధయకుమార సాహిణిమారా. 1

వ. అవధరింపుము. 2

*క. ఉల్లమున మనోరథములు, మల్లడిగొన నవ్విభుండు మధురస్ఫుటవా
గ్వల్లిక సఫలతకై సభ, కెల్లం జిత్త మిగురొత్త నిట్లని పలికెన్. 3

—దశరథుండు శ్రీరామునకుఁ బట్టాభిషేకం బొనర్ప నిశ్చయించుట.—

క. మిక్కిలి భోగము లందితి, నెక్కుడు సంపదలు గంటి నెల్లగుణములం
జక్కనికొడుకులఁ బడసితి, నిక్కంబినిఁ బెద్దగాల మేలితి నింకన్. 4

క. రాజ్యభరం బఖిలగుణ, ప్రాజ్యుం డగురామునందఁ బ్రాపించెద సా
మ్రాజ్యపదంబున కెంతయుఁ, బూజ్యుం డతిచతురుఁ డతఁడు పుత్త్రులలోనన్.

శా. ధీరోదారుఁడు నిర్వికారుఁడు జగద్వీరుండు సౌజన్యవి
స్తారుం డుత్తమశీలుఁ డర్కకులవిస్తారుండు శూరుండు గం
భీరుం డిద్ధవిచారసారుఁ డగుటం బెంపార విశ్వంభరా
భారం బెల్ల భరింప రాఘవు మహాభాగుం నియోగించెదన్. 6

వ. అని పలికి వసిష్ఠవామదేవాదిపురోహితులును సుమంత్రాదిమంత్రులును సమస్త
బంధురాజలోకంబును ననుమతి సేయ రామచంద్రుం బిలువం బనిచి యుచి
తాసనంబున నుండ నియోగించి కొండొకసేపునకు నక్కుమారు నవలోకించి. 7

ఉ. ఏను సమస్తదానములు నెల్లవ్రతంబులు సర్వధర్మముల్

*ఇచట భరతశత్రుఘ్నులు యుధాజిత్పురంబునకుఁ బోయి రనువృత్తాంత మీరామాయణమున లేదు. ఇది గ్రంథపాతముగ నుండును. కాదే నీవిషయము బాలకాండముకొనను గొందఱు నయోధ్యాకాండము మొదటఁ గొందఱును జెప్పుటఁబట్టి యీగ్రంథప్రణేతలు భిన్ను లగుటచేఁ బరస్పరప్రత్యయము వలనఁ జెప్ప రయి రనియుఁ దోఁచుచున్నది.

మానుగఁ జేసి జన్మములు మానక చేసి వివస్వదన్వయాం
భోనిధిపూర్ణచంద్రుఁ డగు పుత్త్రనిధానము నిన్నుఁ గంటిఁ బెం
పూనఁగ నింక నిన్ను మహిసమున్నతిఁ బట్టము గట్ట ధన్యతన్. 8

మ. విను మెల్లుండి దినంబు లెస్స నిఖిలోర్వీచక్రరత్నాభరం
బున కీ వెల్లి ధరాసుతాసహితుఁడై పుణ్యోపవాసంబు గై
కొని నేమంబున నుండు పొమ్మనుచు వీడ్కొల్పెన్ గుణాలంకరి
ష్ణుని భూయిష్ఠవరిష్ఠనిష్ఠురరణానుష్ఠాననిష్ఠాపరున్. 9

వ. అంత నక్కుమారుండునుం దననగరి కరిగి యథోచితాచారంబుల నియతుండై యుండె నప్పు డప్పురంబునం జతురశిల్పంబులు నెరయం గనకసాలభంజికలం దగినయెడలం దీర్చి వింతరచనలు గూర్చి వివిధమణిరాజితానేకమకరతోరణాలంకృతం బగుచుం దేజరిల్లురాజమార్గంబులును నారాజమార్గంబుల రఘురాజన్యవిజయశ్రీలాంఛనంబులు లిఖియించినరమ్యహర్మ్యతలంబుల నమర్చినం గల్యాణసమయం బగుచు వచ్చె నీరాజు నీరాజనకరణంబులకు రం డనుచు నమరకాంతలఁ బిలుచునోజం గ్రాలు నూతనకేతనంబులును గమనీయహేమదండంబుల రామణీయకంబులం దొంగలిగొను కాంచనకల్హారంబును నెలకొల్పఁ గలయ నెత్తిన నభోభాగంబునం బెడం గడరు కలువడంబులును గెలంకులం దరుణరంభాస్తంభంబులు నెలకొల్పి విలసదశ్వత్థచూతపత్త్రదామంబుల నభిరామంబులుగాఁ గట్టి పై రుచిరముకురశ్రేణులఁ గీలించినం జెన్నొందు మందిరద్వారంబులును జందనకస్తూరికాకుంకుమజలంబులం గలయంపు లిచ్చి ముక్తాఫలంబుల రంగవల్లికలు దీర్చి కుసుమవిసరంబులు నెరపినం బోలు పెసంగు నకలంకరత్నాంకితాంగణంబులును నానావిధవిచిత్రవిలాసంబు లొనరించి మనోహరప్రాకారంబులం బాటించినం జెలు వొలయు భవనవాటికలును నభినవాభరణంబులఁ గై సేసి గంభీరసౌభాగ్యరేఖ లొదవినముదంబునం బొదలుచుఁ బసిండిపళ్లెరంబుల శుక్తిజాతంబులును మాణిక్యదీపకళికలు లోనుగాఁ బరమమంగళోపకరణంబులు చేకొని యున్న పుణ్యాంగనాజనంబులును బ్రసాధికలునై పుణ్యాంబులం గావించు శృంగారభంగులు గలవిభ్రమంబులంకుం గనుఁబాటు దోఁపకుండఁ జేయు తెఱంగునం బొలుచు నవ్విశేషలావణ్యకలాకలాపంబుల జగన్మోహనంబు లగుచుం బొలయు విలాసినీగణంబులును సమస్తభూషణభూషితంబు లగుకరితురగాదులును జెలంగు పంచమహాశబ్దంబులునుం గలిగి యునికిఁ గైకేయీపరిచారిక యగుమంథర యనునది యొక్కసౌధం బెక్కి చూచి యిది రామచంద్రునిపట్టాభిషేకమహోత్సవంబు గాఁబోలు దీనికి విఘ్నంబు గావింపవలయు నని విచారించి తొల్లి కౌసల్యాతనయుచేతం దనకు నైనచరణతాడనభంగంబు వైరకారణంబుగాఁ గొని యక్కేకయరాజపుత్త్రిపాలికిం జని యి ట్లనియె. 10

మంథర కైకకు దుర్బోధనలు చేయుట.

శా. కైకా నీకు విభుండు గూర్చు ననుచుం । గర్వింతు మున్నిప్పుడుం
శోకైకప్రకటంబుగా నిదిగొ దా । లోలాక్షి, కౌసల్య క
స్తోకప్రేమభరంబు చూపుటకు రాజుం జేయుచున్నాఁడు నేఁ
డాకాంతాతిలకంబుపుత్త్రు భరతుం । డ ట్లుండ ని ట్లిమ్ములన్. 11

తే. సవతితల్లికొడుకు । సకలభూభాగంబు, ననుభవించుచుండ । నకట భరతుఁ
డధికదీనవృత్తి । నాతనియడుగులు, గొలిచి యుండ వలసెఁ । బలుకు లేల. 12

శా. పాటించుం బతి నిన్ను నీ వడిగినం । బ్రాణంబు వంచింపఁ డీ
వీటం బట్టముగట్ట నీతనయుని । న్నే రాము నుగ్రాటవీ
వాటిం బోయి చతుర్దశాబ్దము లొగిం । వర్తింపఁ నీరెండు మా
మోటం గోరక వేఁడు మన్న మదిలో । నూహించి యక్కైకయున్. 13

ఉ. బంధులు మంత్రులుం భరతుఁ । బట్టఁగ రాముఁడు పెద్దవాఁడు స
ద్బంధురదోర్బలుండు గుణ । భాసియు నా సుతుఁ డుండ నా సుతుం
సింధుపరీతధాత్రి కభి । షిక్తునిఁ జేయున భూవిభుండు సం
బంధము గాదు చిక్కితి ను । పాయ మెఱింగినఁ జెప్పు మంథరా. 14

వ. అనిన నది యి ట్లనుం దొల్లి జయంతపురంబునం బురందరశంబరులకుం గయ్యంబయిన నయ్యింద్రునకుం దోడరిగి దశరథుండు భండనంబు సేయునవసరంబున నారాక్షసుం డనేకమాయలు గావింప నీవు ధవళాంగుం డనుమునివలనం బడసినమంత్రవిద్యచేత వానికిం బ్రతీకారంబు లొనర్చుటకు మెచ్చి నాఁడు నీకు రెండు వరంబు లిచ్చినవాఁడు నేఁ డవి దలంపించి నాచెప్పినయిరుదెఱంగులు వేఁడికొను మవ్విభుండు నీయందు నెయ్యుండును సత్యసంధుండును నగుట నీయడిగినయట్ల యొసంగు ననుచుం బాపోపదేశంబు చేసినం గైకేయి సంతోషించి దానికిం బసదనంబు లొసంగి యొక్కగొంది సొచ్చి ముసుంగు వెట్టుకొని నేలం బరుండి యాలిగిన ట్లుండె నాసమయంబున. 15

సీ. జననాథుఁ డచటికిఁ । జనుదెంచి యట్లున్న, కైకేయిఁ బొడగని । కడుఁ గలంగి
చిత్తంబు మదనార్తిఁ । జిడిముడిపడి యుండ, నేమికారణమున । నిట్టు లునికి
యెవ్వరు నీదెస । నెగ్గు చేసిరి నీకు, నహితవాక్యము లెవ్వ । రాడి రిచట
నడిగినఁ బ్రాణంబు । లాదిగా నెవ్వియే, వంచింప కిత్తును । వనజవదన
ముసుఁగు పుచ్చవేల । మొగమేల యలరింప, వకట నెపము లేక । యలుగ నేల
పలుక నేల మృదుల । పర్యంక మటులుండ, నొడలు నొవ్వ నేల । నుండ నేల. 16

క. నావుడుఁ బతిమదనాతుర, భావం బవ్వనిత చూచి । పార్థివవర నాఁ
డీ విచ్చినవరములు నేఁ, డీవలయును రెండు ననుడు । నిచ్చితి ననుచున్. 17

—కైక రాముని వనంబునకుం బంప దశరథు నడుగుట.—

క. పలికిన భరతునిఁ బట్టము, నిలుకుం గట్టుటయు రాము ¦ నీరేడబ్దం
బులు కానకుఁ బొమ్మనుటయు, నిలువేల్పులు సాక్షి గాఁగ ¦ ని ట్లీరెండున్. 18

ఉ. వేఁడిన వేఁడిమాట నృప ¦ వీరుఁడు సైఁపక కర్ణరంధ్రముల్
సూఁడినభంగిఁ దాఁకుటయు ¦ స్రుక్కి మనంబున నొచ్చి నిన్ను నే
నాఁడు నృపాలపుత్త్రి వని ¦ నమ్మి వరించితిఁ గాక యిమ్మెయిన్
నేఁ డొకకాలసర్ప మయి ¦ నీ విటు సేయుట నాకుఁ దోఁచెనే. 19

ఉ. కీడున కోడ కించుకయుఁ ¦ గేకయభూపతియింటఁ బుట్టి చొ
ప్పాడక పాపజాతి వయి ¦ తక్కట యి ట్లని వేఁడ నెట్లు నో
రాడెఁ ద్రిలోకపూజ్యుఁ డగు ¦ నాకొడు కేమిట నీకు నొప్పఁడే
పాడిదలంప కీపలుకు ¦ పల్కితి దోసము నాక నాకడన్. 20

ఆ. భరతుకంటె నీకు ¦ భక్తుండు తమ్ముల, ముగుర నొక్కభంగి ¦ ముద్దుసేయుఁ
దల్లు లెల్ల నరియ ¦ తగునె యాపుత్త్రుని, ధానమునకుఁ గీడు ¦ దలఁప నకట. 21

క. విడుతుం బ్రాణము లయినను, విడుతున్ మహీరాజ్య మెల్ల ¦ వేఁడిన రామున్
విడుతునె యాగుణరత్నము, విడువను దత్పాపచింత ¦ విడువుము తన్వీ. 22

సీ. అనవుడు నక్కైక ¦ జననాథుతో నను, నిక్ష్వాకువంశమ ¦ హీశు లెల్లఁ
బలికి తప్పరు నీవు ¦ కులధర్మ మొల్లక, కౌసల్యాదిక్కునఁ ¦ గరము వెఱచి
సడికోర్చి సత్యంబు ¦ విడువఁగఁ దలఁచెదు, భూపాల యిదియొక్క ¦ పురుషగుణమె
బొంకుదురే రాజు ¦ లింక నీముందర. విష మాని ప్రాణముల్ ¦ విడుచుదాన

తే. నంతభరతునిసమయించి ¦ యనుఁగుఁదనయు, రామునిష్కంటకంబుగా ¦ రాజ్యమునకు
నధిపుఁ గావించి నీవు నీ ¦ యగ్రసతియు, విభవమున నుండుదురుగాక ¦ వేయు నేల.

చ. తలఁ పొడఁగూడెఁ బొమ్ము వసు ¦ ధావర నావుడు నొక్కమాటయుం
బలుకక మిన్ను వచ్చి పయిఁ ¦ బడ్డ తెఱంగునఁ దూలి నెమ్మనం
బలఁగ మొగంబు వంచుకొని ¦ యశ్రులు రాలఁగ శోకవహ్నికిం
గొలువగు చుండె భూరమణ ¦ కుంజరుఁ డంతఁ గ్రమక్రమంబునన్. 24

చ. అళికుల మల్లనల్ల నవ ¦ హల్లక మొల్లక కేసరోల్లస
ద్దళదరవిందమందిరవి ¦ తానము చేర నగాధదీర్ఘికా
జలజనవీనగంధములు ¦ చల్లుచుఁ జల్లనిగాడ్పు లిమ్ములం
బొలయ గృహప్రదీపముల ¦ పోఁడిమి దూలఁ బ్రభాత మొప్పినన్. 25

సీ. వివిధమంగళతూర్య ¦ రవము లొప్పఁగ వంది, సూతమాగధజన ¦ స్తుతులు గలయఁ
జెలఁగఁ బుణ్యోదకం ¦ బుల రామచంద్రుండు, జనకపుత్త్రియుఁ దాను ¦ జలకమాడి
మహితాంబరంబుల ¦ బహురత్నరాజిత, మండనంబుల రమ్య ¦ మాల్యతతుల
సురభికస్తూరికా ¦ గురుచందనాదుల, లలితాంగ రేఖావి ¦ లాసకళలఁ

దగ నలంకరించి జగదమందానంద,కారు లగుచు సహజగౌరవమున
సరసభంగు లమర నిరువురు శచియు నిం,ద్రుండుఁబోలె నలరుచుండి రెలమి.

వ. అపుడు వసిష్ఠుండు సకలమునిజనంబులతో నభిషేకమండపంబున కేతెంచి నానా
దేశంబులరాజులను సమస్తమంత్రివరులను నరుంధతి మొదలయినపురంధ్రీజ
నంబులను రావించి సర్వధాన్యంబులు వివిధరత్నంబులు ననేకదివ్యాంబరంబులు
నశేషభూషణంబులుం గల్యాణపల్లవంబులుం గల్హారాదిమంగళకుసుమంబులుం
జందనకర్పూరకస్తూరీగోరోచనాదిసుగంధద్రవ్యంబులును గంగాయమునాదిమ
హానదీసముద్రోదకపూర్ణంబు లగుసువర్ణకుంభంబులును రాజయోగ్యంబు లగు
కరితురగస్యందనంబులును ధవళచ్ఛత్రచామరంబులును దానార్థంబుగాఁ గన్య
కాధేనువృషభంబు లొక్కొక్కలక్షయుం దెప్పించి మాణిక్యఖచితంబు లగునౌ
దుంబరభద్రపీఠంబులు మణిమండపమధ్యంబునం బెట్టించి సింహచర్మంబు పయి
నమర్చి బహుగీతనృత్తవాద్యంబులుం బ్రశస్తహోమంబులుం బుణ్యశాంతులుం
జేయం బంచి శుభలగ్నంబు సాధించి సుమంత్రునిం బిలిచి నీవు దశరథుం
దోడ్కొని రమ్మని నియోగించిన నతం డంతఃపురంబునకుం బోయి కైకేయీ
గృహద్వారంబున నిలిచి యి ట్లనియె. 27

తే. దేవ యుదయాద్రి కినుఁ డేఁగుదెంచుచున్న
సమయ మభిషేకలగ్న మాసన్న మయ్యె
నర్హ మగుభంగి రాము రాజ్యాభిషిక్తుఁ
జేయవలయును నటకు వేంచేయవలయు. 28

క. అని విన్నపంబు సేయుట,యును నిద్దురపోయినట్టు లూరక యుండెన్
మనుజపతి కైక యప్పుడు, జననాయకుపలుకు గాఁగ సాహసబుద్ధిన్. 29

క. అభిషేకోత్సవలీలా, విభవం బలరారఁ గొడుకు వేడుకతోడన్
విభుఁడు గయిసేయఁ గోరెడు, రభసంబున నీవు పోయి రఘురత్నంబున్. 30

మ. ఇటకుం దోకొని రమ్ము నావుడు నతం డేతెంచి విచ్చేయు మ
చ్చోటికిన్ నిన్ను విభుండు రమ్మనియె నంచుం జెప్ప నాశీర్వచ
స్స్ఫుటనాదంబులతో సుమిత్రకొడుకున్ భూపుత్రియుం దాను నొ
క్కొటఁ దే రెక్కి నృపాలఫాలముల మ్రొక్కుంగేలుదో యొప్పఁగన్. 31

క. పంచమహాశబ్దంబు లు,దంచితగతి మొరయ జయజయధ్వను లులియం
జంచన్నానాసేనా, సంచయములు బలిసి కొలువ సమ్మదలీలన్. 32

ఉ. మంగళపుష్పసంఘములు మౌక్తపుసేసలు నింతనంతఁ బు
ణ్యాంగన లోలిఁ జల్ల నగ రల్లన డాయఁగ నేఁగుదేరఁ ద
న్వంగులు రత్నదీపకళికావళి నివాళు లొనర్పఁ జేసె ను
త్తుంగరథావరోహణము తోరణపంక్తుల నొప్పుమోసలన్. 33

వ. ఇట్లు రథారూఢుండై వచ్చి రాజమందిరద్వారంబున రథంబు డిగ్గి రామచంద్రుం
డుచితప్రకారంబునఁ గేకయరాజనందనగృహంబునకుం జనుదెంచి బాష్పాకుల
లోచనుండును దీనాననుండు నయి యున్నతండ్రిం జూచి భీతుండగుచు నత
నికిం గైకేయికి నమస్కరించి యద్దేవి నుద్దేశించి. 34

క. జననీ రాజు వివర్ణాననుఁ డై యిట్లుండఁ గారణం బేమియొకో
జననాయకునాజ్ఞోల్లంఘన మే నవినీతబుద్ధిఁ గావింపఁ గదా. 35

చ. అనవుడుఁ గైక రామునిభయంబు గనుంగొని నీకు నప్రియం
బని పలుకండు దా మును రణావని నిచ్చినయావరద్వయం
బును దగ వేఁడితిన్ భరతు భూమికిఁ బట్టము గట్ట నొక్కటన్
నినుఁ బదునాలుగేఁడులు మునిస్థితిఁ గానకుఁ బుచ్చ నొక్కటన్. 36

క. జనకునిసత్యము నెరపెదు, తనయుఁడ వయితేని నీవు తాపసవృత్తిం
జను వనమున కన నగుఁ గా, కని మొగమునఁ దొంటికంటె ననువొప్పారన్.

వ. రామచంద్రుం డిట్లనియె. 38

చ. జననివి నీవు వేఁడుటకు సత్యము తండ్రికి నెక్కు నట్టి నా
యనుజుఁడు నేల యేలునటె యక్కడ సన్మునిపాపపన్మవం
దనమటె కృత్య మిట్లగుట ధన్యుఁడ నేఁగెదఁ గాన కేను మీ
పనిచినయట్లనే భరతుఁ బట్టముగట్టు పవిత్రధాత్రికిన్. 39

—శ్రీరాముఁడు సీతను వనంబునకుఁ దోడ్కొని పోవ నియ్యకొనుట.—

ఉ. నావుడు సీత రాముఁడు వనంబున కేఁగుతలం పెఱింగి ల
జ్జావనతాననంబు విరహాతిశయంబున శీతధాముధా
మావలి గప్పనంబుజముఁ నాకృతి వెల్లఁదనంబు పొంద లోఁ
జేవ గొనంగ లేక ధృతి చీలఁగ మానము దూలఁ దూలుచున్. 40

ఉ. గద్గదకంఠి యై పలుకుఁ గానకు నీవు సనంగ నేను శ
శ్వద్గుణధామ నీవెనుక వచ్చెద నిచ్చట నుండ నొల్ల న
స్మద్గమనంబు మానుచు విచారము మాను మయోధ్య రాజయో
షిద్గణసన్నిధిం గరముఁ జేడ్పడి యొంటిఁ జరింప నేర్తునే. 41

క. నీవు వెలి యైనభోగము, లేవియు నే నొల్ల నిన్ను నెప్పుడుఁ గొలువం
గావలయు నాకు ననుపలు, కావిభుఁ డొకభంగి నోర్చి యాసతితోడన్. 42

ఉ. ఏనును నీవియోగము సహింతును నా కిది సత్యశాసనం
బైన తెఱంగు మజ్జనకునాజ్ఞయు నక్కట నీకు నేటికిం
గాన తెఱుంగ వీవు బలుగాములుఁ బాములుఁ గ్రించుచెంచులున్
దానవమాయలుం గలపథంబులు దుర్గమభంగు లంగనా. 43

ఉ. నీకుఁ జరింప శక్య మగునే శరభోత్కటచండగండకా

నీకతరక్షురంకురురు।నిష్ఠురఫేరవదంతిదంతిభి
ద్భీకరఘోటకారిశల।భిత్కిటిమర్కటపుండరీకభ
ల్లూకవృకాదిఘోరమృగ।లోకములోపల లోలలోచనా. 44

వ. అదియునుం గాక వనవాసం బధికాయాసం బభ్యాగతుల కిడి మిగిలినకందమూల ఫలంబు లాహారంబుగాఁ గొనుచుఁ బర్ణశాలల వసియించుచుఁ గుశతల్పంబుల శయనించుచు విషమస్థలంబులఁ జరియించుచు శీతాతపవర్షంబుల కోర్చుచు నివ్విధంబున దినంబులు గడపవలయు నీ వత్యంతసుకుమారాంగివి దురంతక్లేశంబు లనుభవింపఁ జాల విచ్చట నాయమలకు బ్రియాచరణంబు లొనర్చుచుండుము నీవు రా వలవ దన నద్దేవి కోపించి యి ట్లనియె. 45

ఆ. నన్ను నీకు నిచ్చి। నరనాథ నాతండ్రి, సంతసించి యుండు। నెంతయేనిఁ
జనునె యగ్నిసాక్షి। సహధర్మచారిణి, నయిననన్ను నిలువు। మనుట నీకు. 46

క. దనుజమృగోరగభయములు, ననుఁ జెందునె నీవు గలుగ। నాథా నాకున్
నినుఁ బాసి మనుటకంటెను, మనమునఁ దలపోసి చూడ। మరణం బొప్పున్.

తే. అనిన సీతరాకకు రాముఁ।డనుమతించె, నపుడుసౌమిత్రి కోపర।క్తాస్యుఁ డగుచు
బొమలు గీలించి విస్ఫులిం।గములు చెదర, నతులఖడ్గంబు నంకించి।యన్నతోడ.

చ. తలఁపఁగ నీ వశక్తునివి।ధంబున నాడెదు రామచంద్ర నీ
కొలఁది యెఱుంగఁ డీతఁ డతి।కుత్సితుఁ డై మతిఁ దప్పి యాలిమా
టలు విని యింత తెంపున కో।డంబడెఁ దా నొకసత్యవాది యై
పలుకఁడె నిన్న నేఁడు నినుఁ। బట్టముఁ గట్టెద నంచు బొంకొకో. 49

క. నిను నభిషిక్తునిఁ జేసెద, ననుచు వసిష్ఠాదిమునులు। నఖిలమహీశుల్
విన నాడె నీవరంబులు, తనయాలును ధానుఁ గా కి।తరు లెఱుఁగుదురే. 50

క. మదనాతురతం బలికిన, యది సత్యం బఁట మహాస।భాంతరమునఁ దా
విదితంబుగాఁగఁ బలికిన, యి ది బొం కఁట దీని కింక। నే మన వచ్చున్. 51

క. జనకుఁడు నీతిజ్ఞుం డై, పనిచినఁ బుత్రులకు నెన్ని।భంగులఁ జేయం
జనుఁ గాక తగవు దప్పిన, విన నేటికి ధర్మమార్గ।విరళవిధంబున్. 52

క. నీకినుకకు నే వెఱతుం, గా కెవ్వరు గలరు దీనిఁ। గా దన నాచేఁ
గేకయులును గీకయులును, గైకేయికిఁ బూని రేనిఁ। గనియెదరు బలే. 53

శా. అస్మత్కార్ముకముక్తబాణవిసరం। బాభీలదంభోళిసం
ఘస్మరాగ్రము గాఁగ యుష్మదభిషే।కప్రాతికూల్యంబు దా
నస్మార్యం బటు గాక తక్కిన నయో।ధ్యాపట్టణం బంతయుం
భస్మీభూతము సేసి పుచ్చెద మహీ।పాలాన్వయగ్రామణీ. 54

వ. అనిన విని రామచంద్రుండు సౌమిత్రిం గనుంగొని నీవు నాకు భక్తుండ వగుటయు నెంతకైనం జాలుటయు నే నెఱుంగుదు మనకులాచారగౌరవంబులు నుత్త

మశీలంబులును విచారించి పలుకు మేను గురువచనంబు చెల్లింపఁ గలవాఁడ
నాపూనికి నిర్వహింపం జేయునదియు నీకు సర్వకృత్యంబు నావలనిభక్తియు
నట్లుం గాక. 55

ఆ. దశరథేశ్వరుండు § తండ్రి కేకయమహీ, పాలపుత్రి తల్లి § భరతుఁ డనుజుఁ
డిందులోన నితరు § లెవ్వరు వీరొక్క, లేల నోడువ నుడుగు § మీతలంపు. 56

క. ఒరులు దలలెత్తి చూడఁగఁ, గరకరి మనలోన వలదు § గాని మదాజ్ఞన్
భరతుకడ నుండి యతిసుస్థిరమతి రాజ్యంబు నీవు § సేయింపు మనా. 57

సీ. అనవుడు సౌమిత్రి § యన్నమాటలు విని, మాఱాడ కిట్లను § మనుజనాథ
యిక్కడిభోగంబు § లెవ్వియు నే నొల్ల, వనభూములను జటా § వల్కలములు
నెమ్మితో ధరియించి § నీపాదపద్మముల్, గొలిచి వచ్చెదను నే § వలవ దనిన
నొల్లఁ బ్రాణము లన్న § నుడుప నేరక రాముఁ, డనుజునిరాకకు § ననుమతించె
నపుడు దశరథేశుఁ § డారాఘవేశ్వరుఁ, డడవి కేఁగునిశ్చ § యం బెఱింగి
భరితశోకజనిత § పరితాపదందహ్య, మానహృదయుఁ డై సు § మంత్రుఁ జూచి. 58

మ. తురగస్యందనమత్తసామజభట § స్తోమంబులన్ మంత్రులన్
వరకాంతాజనులం బురప్రజల స § ర్వస్వమ్మునుం గొంచు నిం
క రఘూత్తంసముఁ గొల్చి నీవు సనఁగాఁ § గైకేయికిం జెల్లదే
భరతుం బట్టము గట్టి రిత్త యగుభూ § భాగంబు భోగింపఁగన్. 59

ఆ. రాము వెనుక సకల § రాజ్యసంపదలతో, నరుగు మీవు శూన్య § మైనపురము
భరతుఁ డేల నిమ్ము § పాపమ్ము సిద్ధించెఁ, గైక దీన నేమి § గట్టుకొనియె. 60

—శ్రీరామసీతాలక్ష్మణులు వల్కలధసితాదులు దాల్చుట.—

చ. అన విని కైక కోపమున § నజ్జనవల్లభుఁ జూచి మేదినీ
తనయయు లక్ష్మణుండు సయి § తంబుగ రాముఁడు నారచీర లేఁ
గనుఁగొనుచుండఁ గట్టుకొని § కాననభూమికి సర్వశూన్యుఁ డై
చనక వరంబు లొల్లను మృ § షావచనుండవు గమ్ము నెమ్మదిన్. 61

ఆ. రఘుకులేశు లైన § రాజు లెవ్వరు నాడి, తప్ప రొకఁడ వీవు § దప్ప ననుడు
మగుడ మూర్ఛ మునిఁగె § మనుజేశుఁ డప్పుడు, జననిఁ జూచి రామ § చంద్రుఁ డనియె.

క. గురుఁడును దండ్రియు రాజును, బరికింప నితండ యితఁడు § పనిచినఁ దల్లీ
గరళంబేఁ గొనియెద నా, గర మైనం జొత్తుఁ జొత్తుఁ § గార్చిచ్చైనన్. 63

ఉ. నాకు నసాధ్యముల్ త్రిభువ § నంబులయందును లేవు గావునన్
వే కొనితేరఁ బంపు ముని § వేషము గైకొన వల్కలాదు లం
చాకొమరుండు వల్కుటయు § నాతనిముందటఁ బెట్టఁ బంచె న
కైకయు నప్డు రాముఁడు వి § కాసవిభాసిముఖారవిందుఁ డై. 64

సీ. కస్తూరికాపుష్ప § గంధబంధురమణీ, బంధ మూడిచి జటా § భార మూని

కోమలచారుదు।కూలంబు లెడలించి, కర్కశవల్కాంశు।కములు గట్టి
పరిలిప్తచందన।పంకంబు పోఁజేసి, నిర్మలభసితంబు । నిండ నలఁది
మహనీయబహురత్న।మండనంబులు పుచ్చి, లీలమై నక్షమా।లికలు దాల్చి
రాజజూటునోజ । రమణీయ తేజోవి, రాజమానమూర్తి । రాజకీర్తి
రఘుకులాబ్ధిజనిత।రత్నంబు రాజన్యచక్రవర్తి రామ।చంద్రుఁ డొప్పె. 65
వ. తదనంతరంబ జనకరాజపుత్త్రియు సౌమిత్త్రియుం దపోవేషంబులు గైకొని రప్పు
డారాజపరమేశ్వరుం డగురాఘవేశ్వరుం డన్నరేశ్వరుం గనుంగొని. 66
సీ. పదునాలు గేఁడులు । పదునాల్గు దినములు,గాఁ బుచ్చి వచ్చెదఁ । గాననమున
వర్తించు టిది యెంత । వసుధేశ దీనికి, మదిలోన నీ కింత । మఱుఁగ నేల
భరతుఁడు నాకంటె । భక్తుఁడు గాన నీ,యాజ్ఞ దప్పక చేయు । ననుచుఁ బలికి
వలగొని తత్పాద।వనజంబులకు మ్రొక్కి, కైకకుఁ బ్రణమిల్లి । కడిఁది మూర్ఛఁ
దన్ను మఱచి యున్న।తండ్రి వీడ్కొని సుమి,త్రాసుతుండు జనక।రాజసుతయుఁ
దోడ రాఁగ ముదము।తోఁ దల్లిపాలికి, నరుగుదెంచె రాముఁ । డంత నచట.
వ. కౌసల్యాదేవియుఁ బట్టాభిషేకంబునకు విఘ్నంబు గాకుండ విహితవ్రతోపవా
సంబులు గైకొని సమస్తదేవతాప్రార్థనంబు సేయుచుఁ బుత్త్రాగమనంబు విని
సంతోషించి విశేషాక్షతాదిమంగళద్రవ్యంబులు గైకొనుచు నీరాజనకరణంబు
లకుఁ బుణ్యాంగనలు తోడరా నెదురేఁగుదెంచి యారాజర్షిరత్నంబుఁ గనుంగొని.
క. ఉల్లము గలఁగఁగ మొగమున, వెల్లఁదనం బొలయఁ దాల్మి । వీడంగఁ గడుం
దల్లడ మందుచు నుండఁగఁ, దల్లికిఁ బ్రణమిల్లి యతఁడు । దగ ని ట్లనియెన్. 69
ఉ. రాజు మహోజి నిచ్చినవ।రద్వితయంబునఁ గైక నేఁడు వి
భ్రాజితలీలమై భరతు।పట్టము నే వనభూమిలోన నీ
రోజఁ జతుర్దశాబ్దము ల।నూనతపస్స్థితి నుక్కి వేఁడె ని
ట్లాజనయిత్రికోర్కియు నృ।పాగ్రణిసత్యముఁ జెల్లు వేడుకన్. 70
క. ఏ నిట్లు తపోవేషముఁ, బూని నరేంద్రుండు వగలఁ । బొగులుచు నుండం
గా నేఁ జెంచితి నిటకును, మానసమున దీని కింక । మఱుఁగకు మనినన్. 71
క. మూలంబు దెగినతరువును, బోలెం బెనుమూర్ఛ నొంది । భూస్థలిమీఁదన్
వ్రాలి యనంతరమున ను, న్మీలితనయనాబ్జ యగుచు । నృపరత్నంబున్. 72

—కౌసల్య రామునివనగమనవృత్తాంతం బెఱింగి యడలుట—

మత్త. లిప్తనిర్మలభూతిభాసురు । లేమ చూచి విషాదసం
తప్తచిత్తముతోడ ని ట్లనుఁ । దమ్ముఁడా నిను మేదినీ
గుప్తికై కని యెట్టకేనియు । గొడ్డు వీఁగితి నంచు నే
సప్తవింశతివత్సరంబులు । సంతసంబున నుండితిన్. 73
శా. ఇంకం దొల్లిటినోము లి ట్లగుట కే । నే మందు నోపుత్త్ర ని

శ్వంకం గేకయరాజపుత్త్రి ధరణీ।సామ్రాజ్యభోగంబు దా
నంకం బైనని జేసుచేఁ బడయుఁ గా। కన్యాయబుద్ధిన్ గుణా
లంకారున్ నినుఁ గాన కేఁగు మన నే।లా కోర్కి సిద్ధించినన్. 74

మ. పతి నెయ్యుం డని కైక కిట్టుడుగఁ జో।ప్పా పూన్కిఁ ద న్నేల ని
చ్చితి విన్నేలను నిన్ను నేల వనవా।సిం జేసె నిక్లైనవో
నతఁడుం గా దన కూరకుండె నఁట కా।మాంధుండు నై నీకు ని
ట్టితెఱం గక్కట కైకొనం దగునె తెం।డ్రీ తండ్రి మధ్యస్థుఁ డై. 75

సీ. ముదముతో దీవించి । నుదుట వసిష్ఠుండు, గట్టినయభిషేక।పట్ట మమర
బంధురలీల న।రుంధతీముఖ్యయో,షిజ్జన ముంచిన।సేస లొప్పఁ
గెలఁకుల మంగళ।లలితగీతాదుల, రవములసొగయింపు। చెవుల నాలయఁ
బంకజాక్షులరత్న।కంకణక్వాణనముల్, రాజిల్లువీచోపు। లోజ మెఱయ
నెలమి ధవళాతపత్త్రంబు। లెసక మెసఁగ, మస్తకన్యస్తరాజన్య।హస్తకమల
ములును దృక్చంద్రికావీథి।మొగుడుచుండ, నాకునిది మ్రొక్కనే తెంచు।టే కుమా

క. ఈవార్తకు మును దైవము, చావోసఁగదె యెట్టిపాప।జాతినొ నాకుం [ర.
బోవునె యిడుమలఁ గుడువం, గావలసినకర్మ మొకటి। గలుగఁగఁ బుత్త్రా. 77

మ. భరతుం బట్టముగట్టి యెక్కటి మహీ।భాగంబు భోగించుచుం
బరమానందముతోడఁ గైక తనసౌ।భాగ్యంబు శోభిల్లఁగా
సిరి పెంపార విభుండుఁ దాను మనఁగాఁ। జేడ్పాటుతో నేను బా
హిరమై యుండెద నొంటి నీ వకట న। న్నేకాకినిం జేసితే. 78

క. నాసవతి యైనకైకకు, నీసును జల మెక్కఁ దల్లి। నీఱు వాసి చనన్
దోస మనక వనవాసా, యాసమునకు నియ్యకొనఁగ।నగునే నీకున్. 79

శా. నాచేతం దొలుమేన నిష్ఠురగతిన్। నానావిషాదోన్నమ
ద్వీచీదుస్తర మైనపుత్త్రవిరహా।బ్ధిం ద్రోవఁ బడ్డా రొక
ళ్లీచందంబున నిప్పు డాఫలము నా। కేభంగులం దప్పునే
వేచెం గీడు విధాత యేల పలుకుల్। వేయుం గుమారోత్తమా. 80

క. ఏమని దైవము దూఱుదు, నే మని శోకింతు నడవి। కేగతిఁ జనఁగా
నే మని ధైర్యము నిలుపుదు, నే మని పల।వింతు నింక। నెక్కడఁ జొత్తున్. 81

సీ. భరతున కభిషేక।పట్టంబు వలసిన, నేఁ డేల పతి మున్న। వేఁడఁ గాదె
మనుజేశుఁ డిచ్చిన। మహిమతో నిన్నేల, నాలుగుచెఱఁగుల। నేల రాదె
మగఁడు వాటించిన।మాకంటె నెక్కుడు, దొడుగఁ గట్టఁగఁ బూయ।నడుగరాదె
యన్న నీవనవాస। మది దక్క నాథుచేఁ, గడలేనిమన్ననల్। వడయరాదె
యింత తెంపుసేయ।ని క్లైందు నెవ్వతె, నేర్చె దీని కట్టు।లోర్చె రాజు

కనికరం బొకింత § గలదె దానికిఁ బాప, మొక్క పాదవుచూడ § నక్కటకట.

తే. అనుచుఁ బెక్కుదెఱంగుల § నడలుచున్న
జనని నూరార్చి యాతల్లి § సవతితనము
కై కదెసఁ జూపి యాడెదు § గాని నీదు
కులము శీలముఁ బరికించి § పలుక వేల. 83

క. పతివాక్యాతిక్రమణము, సతులకు నెబ్భంగిఁ జేయఁ § జన దని ధైర్య
స్థితి నిలుతురుగా కెందును, సుతులం బాయంగ లేని § సుదతులు గలరే. 84

ఆ. భార్గవుండు తండ్రి § పనుపున రేణుకా, దేవి తల్లి యనక § తెంపుసేసెఁ
గుండినుం డొనర్చె § గోహింస జనకాజ్ఞఁ, గాన పితృనియుక్తిఁ § గడవఁ జనదు.

క. జననీ యిట్లగుటను మ, జ్జనకుపలుకు మీఱఁ గాదు § సమకొల్పు ధృతిన్
మనమున వగవకు మిట్టి, ట్టని సొలవకు రాజువలనఁ § గైకేయిదెసన్. 86

క. అని పలికిన నద్దేవియుఁ, దనయుని తెం పెఱిఁగి యెట్లుఁ § దప్పదు దైవం
బును బగవారిం గూడెను, నను రాముఁడు విడిచె నే మ § నం గల దింకన్. 87

వ. అనుచు వగలం బొగులుచున్న సమయంబున నక్కుమారుండు. 88

—సీతారామలక్ష్మణులు కౌసల్యాసుమిత్రలచే వనవాసంబున కనుజ్ఞ గొనుట.—

ఉ. మ్రొక్కినఁ గౌఁగిలించి మది § ముట్టినమోహము డ్రెంప లేక లోఁ
బొక్కుచు వేఁడియూర్పుఁ దగఁ § బుచ్చి తొడింబడఁ గొంతసేపు వే
ల్పెక్కనభంగి నుండి ధృతి § నెట్టకు నేనియుఁ బూని కుత్తుకం
జిక్కడలించి పుత్త్రుఁ గని § చిత్తములోనఁ దలంపు గూడినన్. 89

సీ. వినయంబుతో నెల్ల § వేల్పులఁ బేర్కొని, దక్షిణకరమున § రక్షఁ గట్టి
నీరాజనం బిచ్చి § నృపవర దనుజులఁ, బరిమార్చి రక్షింపు § సురల మునుల
నఖిలదేవతలు వృ § త్రాసురు గెలువఁ బో, నెసఁగంగ నింద్రున § కొసఁగుశుభము
నమృతంబునకు నేఁగు § నప్పుడు వినత వి, హంగాధిపతి కిచ్చు § మంగళంబు
లింపు సొంపారఁ బుత్త్ర గా § నిమ్ము నీకు
ననుచు దీవించి సౌమిత్రి § వినతుఁ డైన
నన్న లక్ష్మణ నీవు మా § యన్న వెనుకఁ
జనియెదే పట్టి సుఖివి గ § మ్మనుచుఁ బలికి. 90

ఉ. కోడలు మ్రొక్కినన్ మదిని § గుందుచు నక్కున నక్కుఁ జేర్చి నిన్
వేడుక నిచ్చునప్డు రఘు § వీరుఁడు రాముఁడు వార్ధి మేరఁగా
నీడితకీర్తితోఁ బుడమి § యేలెడు నంచుఁ దలంచెఁ గైకచే
మూఁడఁగ నున్నదీని మును § ముట్ట భవజ్జనకుం డెఱుంగునే. 91

ఉత్సాహ. రాజబింబవదన జనక § రాజు నిన్ను నిమ్మహా
రాజపుత్త్రుఁ డైనసుగుణ § రత్నమునకు నిచ్చితిం

దేజ మెసఁగు మంచు సమ్మతించి యున్నచోట నోం
ఓజ నిచట దైవఘటన మున్న నేమి సేయుదున్. 92

క. అతివలు ధనవిరహాతు లగు, పతులను దిగవిడుతు రెన్నిభంగుల ధర్మ
స్థితిఁ దలఁపరు తాదృగ్విధ, సతులను నినుఁ జెప్పి చెప్పఁ జనునే సాధ్వీ. 93

క. నిర్ధనుఁడు గాఁడు రాముఁడు, వర్ధిష్ణుఁడు పడయఁ జాలు వాసవభోగ
స్పర్ధి యగువిభవ మితఁడు ధ,నుర్ధరుఁ డై యమ్ముదెసఁ గనుంగొనుమాత్రన్.

వ. అని వెండియు. 95

చ. దశరథువాక్యశాసనము తప్పట తప్పని నిశ్చయించి యీ
దశను ధరించి లోకవిదితంబుగఁ గానలలో శరచ్చతు
ర్దశకముఁ బుచ్చి వచ్చి రఘురాముఁడు నిర్మలకీర్తిచంద్రికల్
దశదిశలన్ వెలుంగ వసుధాపరిపాలన కేళి సల్పెడిన్. 96

వ. అని పలికి నందనువదనారవిందం బవలోకించి తెప్పలు ప్రాలవైచి మనంబునం
బొగులుచుండె నప్పు డారాఘవేశ్వరుండు తల్లి నామంత్రణంబు చేసి సీతాలక్ష్మణ
సమేతుం డయి సుమిత్రాదేవిపాలి కేతెంచి యంతవృత్తాంతంబు నెఱింగించి
నమస్కరించి వీడ్కొనుసమయంబున నజ్జననియు శోకదందహ్యమానమానస
యగుచు ని ట్లనియె. 97

క. అక్కట కైకకుఁ దగునే, యిక్కొడుకున కెగ్గు సేయ నిటు గలదే రా
జిక్కొడున కోర్చెఁ గదే, నిక్కము కృప గలదె కామినీమగ్నులకున్. 98

వ. అని పలికె నంత లక్ష్మణుండు నమస్కరించుటయు దీవించి యక్కుమారువదనం
బాలోకించి. 99

క. మనమున రాముని దశరథ, జననాయకుఁగాఁ దలంపు జనకతనూజన్
ననుఁగాఁ దలఁపుము కాననము నయోధ్యగఁ దలఁపు మేఁగుముదమునఁ [illegible].

ఉ. భూమితనూజ ముగ్ధ వనభూములఁ బెక్కులు దైత్యమాయ లు
ద్దామబలాఢ్యుఁ డై సుగుణధాముఁడు రాముఁడు నిద్రవోవుచో
నేమఱ కెప్డు నీవు శర మేర్చి యధిజ్యశరాసనుండ వై
సేమ మెఱింగి యుండు మని చెప్పఁ బదంపడి సీత మ్రొక్కినన్. 101

ఉ. అక్కున నక్కు సేర్చి ముద మారఁగ దీవన లిచ్చి తల్లి నీ
వెక్కుడుపుణ్యశీలమున నిష్టమతిం బతి కానుకూల్యమున్
దక్క కొనర్చుచుండు మని తత్పరతం దగ బుద్ధు లిమ్ములం
బెక్కులు చెప్పి వీడ్కొలిపెఁ బేర్చినశోకముఁ దాల్మి నాఁగుచున్. 102

వ. అంత రామచంద్రుండును సౌమిత్రియు ధరిత్రీపుత్రియుం దోడరా నాతపత్ర
ధ్వజచామరశూన్యుండును బాదచారియు నై రాజమార్గంబునం గ్రందుకొని
తమ వేషంబులకుం బొగులుచున్నపురజనంబులం జూచి నవ్వుచు నిజమందిరంబు

నకుఁ జనుదెంచి వసిష్ఠపుత్త్రుం డైనసుయజ్ఞునకుం బదికోట్లసువర్ణంబులు ననేక రత్నాంబరంబులును సమర్పించి వసిష్ఠాదిమునులకు నానాదీనజనంబులకు సమస్తధనంబు లిచ్చె నంత జనకాత్మజయు నాత్మీయమందిరంబున కేతెంచి భూషణంబులు హేమరాసులును వసిష్ఠవాసిష్ఠపత్నుల కొసంగె నాసమయంబున నరుంధతి వసిష్ఠుం గనుంగొని. 103

తే. నీ కుపేక్షింపఁ దగునె యిక్ష్వాకుకులము, లోన నింతలు నొప్పము । లైనచోట
ననిన నమ్మునియధికసమాధియుక్తి, నయ్యనాగతవృత్తాంత । మరసి చూచి.

వ. ఇది దైవికం బయిన తెఱంగు దీనిం గనుంగొనుచు నూరకుండు మని పలికె నప్పు డారామచంద్రుండు సమస్తమునులకు గృహదేవతలకు నమస్కరించి శరశరాసనసన్నద్ధుం డయి నగరు వెడలి చనిన జనులయార్తరావంబు వీతెంచె నపుడు దశరథుండు శోకవివశుం డగుచు సుమంత్రుం గనుంగొని. 105

—సీతారామలక్ష్మణులు వనంబున కరుగఁ బౌరులు వెంబడించుట.—

తరల. రథము వే కొనిపొమ్ము రాముఁ డరణ్యభూమికి నేఁగెడుఁ
శిథిలతం దనువల్లి దూలఁగ । సీత మెల్లన పాదముల్
పృథివి మోపుచు నింత కెంత చలించుచుండునొ నావుడుం
బృథులరత్నమరీచు లారఁ గభీరనేమిరవంబుతోన్. 106

ఉ. ఆతఁడు తేరు దెచ్చి వసుధాధిపునానతి రత్నకాంచన
స్ఫీతరథాధిరోహణము । సేయుఁడు నావుడు సీతయుఁ సుమి
త్రాతనయుండుఁ దానును రథంబు రఘూద్వహుఁ డెక్కి పోవ నా
నాతురనాదముల్ సెలఁగె । నప్పుడు తత్పురిరాజవీథులన్. 107

వ. మఱియు. 108

ఉ. కొందఱు కైక నాడ నృపుఁ । గొందఱు పేర్కొని యెగ్గు లెన్నఁగాఁ
గొందఱు రామచంద్రుఁ దనకుం జన నేటికి నాఁగ మంథరం
గొందఱు తిట్టఁగా సొలసి । కొందఱు దైవము దూఱ రాఘవ
స్యందనవీథి నిట్లు జనశబ్దపరంపర నిండె వెండియున్. 109

వ. మఱియుం బెక్కుతెఱంగుల. 110

మ. కులనిస్తారకుఁ డీతఁ డిట్లరుగఁ గాకుత్స్థాన్వయం బింతతోఁ
బొలిసెన్ మంథర యింత సేసె నది దుర్బోధంబుగాఁ జూడ కి
మ్ముల నక్కైకయు నావరంబు లడిగెన్ । మోహాంధుఁ డై రాజు ను
గ్మలికిం బాపసహాయుఁ డయ్యె నకటా । కౌసల్యకుం బండెఁ బో. 111

సీ. సంతానసిద్ధికి । సకలమునీంద్రులఁ, బితృదేవగణములఁ । బ్రీతిఁ గొలిచి
బహుకాలతపమునఁ । బరిపక్వ మగుపుణ్య, ఫలమునఁ గశ్యప । బ్రహ్మమనుమఁ
డశ్వమేధంబున । నధ్వర్యుఁ డయి పుత్ర, కామేష్టి గావింపఁ । గాఁ బ్రసక్తి

మై నగ్ని దేవుఁడు మహనీయచరు వటు, దయసేయఁ బుత్రరత్నములఁ బత్ను
లందుఁ బడసి యున్న యట్టిసంతోషసం,వర్ధనకము లెల్ల వమ్ము గాఁగఁ
గైకకొఱకు నకట గానకు నీరఘూ,త్తముల నరుగు మనియె దశరథుండు. 112

శా. స్వచ్ఛందస్థితిఁ గీర్తి దిక్తటములన్ వర్తింప నేకాతప
త్రచ్ఛాయంబుగ భూమి నేల రఘురత్నం బున్నచో ధర్మముం
బ్రచ్ఛాదించి విభుండు గూర్చు నని నిర్బంధించి యిబ్భంగిఁ దు
చ్ఛేచ్ఛం గైక వరంబు వేఁడె విధితో నెవ్వాఁడు నేర్చుం గటా. 113

సీ. మంథర తగ వేది మతకంబు లూహించి, కైకకుఁ జెడుబుద్ధి గఱపె నకట
తగదని కినియక దానిమాటలకు నా,చేడియ గడుఁ దెంపు సేసె నకట
పాపంపువరములు పత్ని వేఁడినయట్టు, లోఁడఁబడి వసుధేశుఁ డొసఁగె నకట
యభిషేకవేళ నట్టడవికిఁ బొమ్మన్నఁ, గొడుకు దానికి నియ్యకొనియె నకట
యన్నమనసు నొచ్చు నని సుమిత్రాపుత్రుఁ, డొండు మదిఁ దలంపకుండె నకట
ధర్మపథము విడిచి దైవంబు పగవాఁడు, దలఁచినట్ల కీడు దలఁచె నకట. 114

వ. అని యిట్లనేకప్రకారంబుల శోకించుచు నెడనెడ నిలువ కప్పురజనంబులు తద్రథంబుపిఱుందం జనుదేరం జూచుచు రామచంద్రుం డయోధ్యాపురగోపురంబు వెడలె నాసమయంబున. 115

ఉ. ఆనగరంబు వెల్వడి ధరాత్మజ ముందటఁ గానవచ్చును
ద్యానముఁ జూచి కోమలకరాబ్జమునన్ భుజ మప్పళించుచున్
లేనగ వొప్ప నల్లతరులే మనయోఁగెడుకాననంబు నా
నాననపద్మ మెత్తె వసుధాధిపుఁ డశ్రువితానపంక్తితోన్. 116

వ. అంత నక్కడ దశరథుండును గౌసల్యాసుమిత్రలకరంబు లవలంబించి యంతఃపురంబుచేడియలు తోడరా నధికవిషాదంబుతో నగరు వెలువడి నేత్రంబులం దొరఁగుబాష్పంబులకతన రామురథమార్గంబు గానరామికిం బెక్కుదెఱంగుల విలపించుచుం బోవుసమయంబున. 117

దశరథుండు రామునరణ్యగమనంబునకు విలపించుట.

సీ. దినకరప్రభ దప్పె దిశలఁ జీఁకటి గప్పెఁ, బొగయుచు నగ్నులు పొనుఁగుపడియె
గృహశారికాకీర కేకిహంసావళి, వికృతముల్ విపరీతవిధము లయ్యె
నిభములమదధార లింకె నుత్తమతురం,గములకన్నుల నశ్రుకణము లొలికెఁ
బురజను లెలుఁగెత్తి పొరిఁబొరి శోకింప, నిగిడి హాహాధ్వనుల్ నింగి ముట్టె
విబుధతతులయడలు వీతెంచెఁ బౌరుల, కిట్లమంగళంబు లెసఁగుచుండ
నప్పురంబు వెడలి యరదంబు గని నృపా,లుఁడు సుమంత్రునకు నెలుంగు సూపి.

శా. కూడం జాల రథంబు నిల్పు మని యాక్రోశించుచుం గూడ రాఁ
జూడం దండ్రియవస్థఁ జూచి మదిలో శోకం బధైర్యంబుతోఁ

గూడం దోడని తెంపు గూడుటయు నశక్యం బిన్యధీశాగ్రణీ
చూడారత్నము తేరు వే నడపు మంచుం జెప్పె నయ్యాజ్ఞకున్. 119

క. హరుల సుమంత్రుఁడు వో ని,చ్చె రయంబున నప్పు డావసిష్ఠుఁడు నిలు మో
నరనాథ వెనుక నడలుచు, నరుగం జన దనఁగ నిలిచి యధికాతురతన్. 120

ఉ. పంబినపుత్రమోహమునఁ బార్థివుఁ డారథ మేఁగఁగా విషా
దంబునఁ జూచి చూచి యరదం బటఁ గానక తద్రథాపరా
గం బటు సూచి చూచి యది గానక కొండొకసేపు దా నిరా
లంబనదృష్టి యై కడుఁ గలంగి మనోభ్రమ నిండ వెండియున్. 121

వ. నిజనందనస్యందనంబు ముందటం దోఁచిన ట్లయిన. 122

చ. అదె రఘువీరుఁ డున్నరథ మల్లదె పోయెడి రాము తేరు పో
మ్మదె యదె పోయె నయ్యరద మక్కడఁ దోఁచెఁ దదీయభూరజం
బదియు నడంగెఁ బో మ్మకట హా గుణరత్నమ హా కుమార హా
సదమలకీర్తిహార నృపసత్తమ హా ననుఁ గూడ నీఁ గదే. 123

శా. ఓపట్టీ నను డించి నీ వరిగదే యుగ్రాటవీవాటికిన్
నాపుణ్యం బిటు లయ్యెనే వినఁ గదే నా కేది దిక్కెంచు నా
భూపాలుం డతిదుస్తరవ్యథఁ బడుం బోకున్న గళద్బాష్పుఁడై
చూపాడిక్కున దవ్వు గాఁగ నిగిడించుం దూలు దైన్యంబునన్. 124

వ. ఇట్లంతికంతకు మోహావేశం బడరి మూర్ఛాపరవశుం డగుచు నేలంబడి పొరలి ధూసరితాంగుం డై కొండొకసేపునకుం దెలిసి కైకేయిం గనుంగొని. 125

ఉ. పాతకవర్తి వై ననినుఁ బత్నిఁగఁ గైకొని యున్న నేనునుం
బాతకవర్తి నింక నతిపాతకవర్తిని ముట్టఁ గాదు వి
ఖ్యాతిగ నిట్లు నింద కొడిగట్టితి సంతస మందు దీన దు
ర్నీతి దురాత్మురాల వగనీక చనుం గులనాశకారిణీ. 126

క. అని పతి పలుకఁగఁ గనుఁగొని, వనితలు నిందింపఁగా నవనతానన యై
వినుచుండెం గైకేయియుఁ, దనయంతన మగిడెఁ బురికి ధరణివిభుండున్. 127

తే. అరుగుదెంచియు నిర్జనం బయినపురము, విన్నఁబోవుటఁ జూచినిర్విణ్ణుఁ డగుచు
నగరుసొత్తెంచి చిత్తంబువగలఁ బొగుల, శయ్యపై మేను వైచి కౌసల్యఁ జూచి.

సీ. ఇంతకు రఘురత్న మెంతద వ్వరుగునో, యకట యప్పుణ్యుఁ డేయంఘ్రిపముల
నీడల నుండునో నేఁ డెట్లు కందమూలము లారగించునో లలితచరిత
భూపుత్రి యేగతిఁ బొందునో రాముఁ డమ్ముద్దియ వాడినమోముఁ జూచి
హృదయంబు గందంగ నే మని వగచునో, సౌమిత్రి నాదుష్టచరితములకు
నొచ్చి యెన్ని వల్కునో యంచు వగవఁ గౌ, సల్యలోనుగాఁగ సతులు గూడి
పాపజాతిఁ గైకఁ బలుమాఱు దూఱుచుం, దండ నడలుచుండి రచట నంత.

ఉ. పౌరసమేతుఁ డై రఘునృపాలకుఁడుం దమసాతరంగిణీ
తీరము సేరఁగా నరిగి తే రట డిగ్గి పితృప్రసూచితా
చారవిధంబు లత్తటినిఁ జల్పి జలంబులు ద్రావి ధైర్యవి
స్తారత విశ్రమించె మృదుతల్పసమస్థితిఁ బర్ణశయ్యపై. 130

క. పురజనులు దిరిగి వచ్చియుఁ, దరతరములు రాముఁ గొల్చి తద్గుణగణనా
పరవశతం దమతమమం,దిరములదెసఁ దలఁపు మఱచి నిద్రించుటయున్. 131

క. ఎప్పుడు విడువక తిరిగెద, రిప్పౌరు లడించి చనఁగ నిది తఱి నా కం
చప్పుడు విభుఁడు సుమంత్రుం, జప్పుడు గాకుండ గూఢసంజ్ఞం దెలిపెన్. 132

ఆ. తెలిపి రథ మయోధ్యదెసకుఁ బోవఁగ నిచ్చి, తప్పు తెరువునందుఁ ద్రిప్పి తెచ్చి
తమసనదియు వేగ దాఁటింపు మనవుడు, నర్ధరాత్ర మతఁడు నట్ల చేసె. 133

వ. రామచంద్రుండును నన్నది నుత్తరించి తత్తీరవనభూములు భూమిజకుం జూపుచు
నయ్యయిజనపదంబులవిలాసంబులను వినుచు వేగవతియు సరయువునుం దాఁటి
దివసావసానసమయంబునకు గంగాతీరంబుఁ జేరి యొక్కయింగుదీతరుప్రాంతం
బున విడిసె నిక్కడఁ దమసానదీతీరంబున. 134

ఉ. పౌరులు మేలుకాంచి నరపాలకుఁ గానక విన్నఁబాటుతో
నారథమార్గ మారసి నృపాగ్రణి క్రమ్మఱఁ బోవఁబోలు నిం
పార నయోధ్య కంచుఁ జని యప్పురలక్ష్మి యమంగళంబులం
గోరుట చూచి గేహములఁ గొందల మందుచు నుండి రిక్కడన్. 135

—•• గుహుండు సీతారామలక్ష్మణులను గంగ దాఁటించుట. ••—

క. గుహుఁ డనునిషాదనాథుఁడు, మహితాంబరరత్నఖచితమండనసుమన
స్సహితోపాయనములతో, విహితంబుగ రామవిభుని వేడుకఁ గనియెన్. 136

సీ. కని మ్రొక్కి యల్లునిఁ గనుఁగొని వెఱఁగంది, యేమి యో దేవ నీవీతపస్వి
వేషంబు ధరియించి విగతసైన్యుండ వై, కానకు విచ్చేయుకారణంబు
మీబంట నే నుండ మి మ్మింత సేసిన, ద్రోహి వాఁ డెవ్వఁడు తులువ నాదు
బాణాసనార్చులపాలు కావించెద, ననిన నవ్వుచు రాముఁ డంత తెఱఁగు
నోలిఁ దెలియంగఁ జెప్పి వీరోక్తు లుడుప, శబరపతి యప్పు డైకదోషంబునకును
రాజునవివేకమునకు నారాఘవులకు, నయినదురవస్థకును దుఃఖితాత్ముఁ డయ్యె.

వ. అంత నమ్మహీపతియుం గిరాతపతిని బోధించి సంధ్యానియమంబులు దీర్చి నిద్రించె
నాసమయంబున. 138

ఉ. ఆపదునాలుగేఁడులు నహర్నిశముం దననిద్ర దప్పి యా
రోపితచాపుఁ డై రఘువరుం గొలువం బరమాద్భుతప్రతి
జ్ఞాపరుఁ డై నలక్ష్మణుఁడు జానకివిన్నఁదనంబు చిత్తసం
తాపము సేయ నాశబరనాథున కద్దెసఁ జూపి వెండియున్. 139

వ. కౌసల్యాసుమిత్త్రలశోకంబుఁ జెప్పి రామధైర్యంబు గర్హించుచు నర్ధాం బగు నెడ గుహుండును దానును గూర్చుండి వగలం బొగులుచుండె నంతఁ బ్రభాతం బేఁగుదెంచిన. 140

ఆ. సమయవిధులు దీర్చి § సౌమిత్త్రిసహిత మీఁ, రేడువత్సరములు § ధృతి గరిష్ఠ
నిష్ఠఁ దపముసేయ § నేమంబు కైకొని, మనుజనాయకుఁడు సు§మంత్త్రుఁ జూచి.

చ. అనుచిత మింక మాకు రథ§యానము గావునఁ దే రయోధ్యకుం
గొని చని మా తెఱంగునకు § గుండెలు గ్రుళ్లుచు నున్నయన్న రేం
ద్రునకును ముప్వురమ్మలకు § మొ్రక్కితి మే మని విన్నవింపు నీ
వనునయభంగి వారిహృద§యంబులశోకము లార్పనేర్పనన్. 142

ఉ. నావుడు గద్గదస్వరము§నం బతితో నను రామచంద్ర ని
న్నీవనభూమి డించి చని § యే మని పౌరుల కింకఁ జెప్పుదుఁ
భూవిభునొద్ద కెట్లు గొని § పోవుదు శూన్యరథం బవశ్యముం
దావకసేవకుండ భవ§దంఘ్రిల నే నిటఁ గొల్చివచ్చెదన్. 143

ఉ. ఆనతి యిమ్ము నావుడు ర§యంబున నీ వటు వోయి వారు గం
గానది దాఁటిపోయి రని § కైకకు నమ్మిక పుట్టఁ జెప్పినం
గాని నిజంబుసేయ దటు § గాన యయోధ్యకు నేఁగు మన్న దీ
నాననుఁ డై యతం డరిగె § నారథ మెక్కి విషాద మందుచున్. 144

వ. తదనంతరంబ గుహుండు కర్ణధారుండుగా నావ యెక్కి సీతాసమేతంబుగా నక్కుమారనిధానంబులు. 145

మ. ఘనబాహాపరిఘాభిరాములు కన§త్కాండప్రచండాశుగా
సను లుత్తుంగవిశాలవక్షులు విరా§జత్పంకజాక్షుల్ సుధాం
శునిభాస్యుల్ గమనీయమూర్తులు రఘు§క్షోణీశు లప్పుణ్యభా
గిని భాగీరథి నుత్తరించి రకలం§కీభూతచేతస్కులై. 146

తే. ఇత్తెఱంగున నాగంగ§నుత్తరించి, గుహునిచేఁ ద్రోవఁజూపించు§కొని ప్రియమ్ము
తోడ నక్కురాతాగ్రణి § వీడుకొలిపి, యమ్మహారణ్యపథమున § నరుగునపుడు.

క. హతవిధి కృతి ని ట్లతికఠి, నతరస్థలి నడుగు లిడుచు § నడు మసియాడం
గతిపయమృదుపదగతి నా, క్షితిసుత డయ్యుటయుఁ జూచి § చిత్తం బవియన్.

చ. నడు మిసుమంత మీఁదఁ గఠి§నస్తనభారము తోర మంతకుం
దడఁబడు లేఁతనెన్నడ ప§దమ్ములు నూతనపల్లవంబులం
గడచినకోమలంబు లని § కాదె తనుల్ నిలు మంటి నింట నేఁ
బడియెడు నెన్నిపాటులనొ § పక్ష్మలలోచన చూడు లక్ష్మణా. 149

క. నడవం జాలక యడుగులు, తడఁబడఁ బొగులుచును నోరు § దడుపుచు నకటా
కడుఁ దూలె ననుచు విభుఁ డెడ, నెడ నీడల నిలిచి నిలిచి § యిభనిభగమనన్.

వ. అలయకుండఁ దోకొని నాఁడు మూఁడుయోజనంబులు సని సుదర్శనం బను స
రోవరంబు గాంచి తత్తీరవటమూలంబునవిడిసి మృణాళఖండంబు లాహారంబుగా
గొని యారాత్రి యచ్చటనుండి మఱునాఁడు యోజనత్రయం బరిగి. 152

క. అమితాఘభంగరంగ,త్క్రమచంగము మృదులతుంగతరతరళతరం
గము గంగాయమునాసం,గము చేరి ప్రయాగవటము గని దాశరథుల్. 153

ఆ. అందు మునివరేణ్యుఁ డగుభరద్వాజుఁ ద్రి,కాలవేది శిష్యగణసమేతు
మహితమూర్తిఁ గని నమస్కరించుటయు దీ, వించివారిఁగాంచి వెఱఁగునొంది

క. యోగసమాధి నతీతా,నాగతవృత్తాంత మరసి యాఘనులకు నా
నాగుణధనులకుఁ గరుణా,సాగరులకుఁ జేసె నతఁడు సత్కారంబుల్. 154

క. ఇత్తెఱఁగున నాసంయమి,సత్తముచే నుచితకృతుల సత్కృతులై భూ
పోత్తములు రాత్రి మహిమో,దాత్తస్థితి నచట నిలిచి రట దివసమునన్.

మ. ఘనదుర్గం బగుచిత్రకూటనగమార్గం బాభరద్వాజుచే
విని తత్పాదసరోరుహంబులకు నావీరోత్తముల్ మ్రొక్కి పే
డ్కొని వేడ్కం జని రప్డు రాముఁడు కనత్కోదండశుంభద్గుణ
ధ్వని మ్రోయించి మృగావళుల్ బెదర సీతం బ్రీతిఁ బొందించుచున్. 156

శా. ఆలోలాక్షికిఁ దద్విలోకనవినోదాసక్తి రెట్టింప ను
త్తాలాభీలవిశాలసాలవిచలద్వాతూలదూరాగ్రశా
ఖాలీలాభ్రము లోలిఁ జూపుచు మహాకల్లోలినీరత్నముం
గాళిందీనది దాఁటి సిద్ధవటముం గన్గొంచు నమ్ముండటన్. 157

వ. మఱియు నానావిధంబులైనవినోదంబుల నమ్మేదినీసుతకు దుర్గగమనపరిశ్రాంతి
దోఁపకుండం జేయుచుండె నాసమయంబున. 158

— శ్రీరామమూర్తి చిత్రకూటంబు చేరుట. —

చ. అటఁ జని కాంచి రంత వసుధాధిపు లారతిలోలకిన్నరీ
ఘటితగుహాకుటీకనకకమ్రకవాటము సన్మణిప్రభా
హాటదురుశృంగజూటము సమావృతమాల్యవతీతరంగిణీ
తటతరువాటముం బహుళతాపసకూటముఁ జిత్రకూటమున్. 159

సీ. మహనీయతరహోమమంత్రస్వరంబులు, గంధర్వమంజులగానతతులు
విలసితకిన్నరీవీణారవంబులు, శారికోపన్యాసచతురతలును
రాజకీరాలాపరచనాకలాపముల్, కలహంసనిస్వనకలకలములు
కమనీయకోకిలకలనినాదములు రో,లంబఝుంకారకోలాహలములు
గలుగుదాని వేదగంభీరఘోషముల్, గలయఁ జెలఁగుదాని గాలి నోలి
మొరయువేణురంధ్రములదానిఁ జేరఁగ, నేఁగుదెంచి యన్నగేంద్ర మెక్కి.

మ. దళదంభోజపరాగరాగవిలసత్కల్లోలకేళీనట
త్కలహంసవ్రజచక్రసారసబకక్రౌంచభ్రమద్భృంగసం
కులనానారవశిక్షణద్బహుసరఃకూలానుకూలక్రియా
లలితాలోలసమీరకంపితలతాలాస్యంబు లీక్షించుచున్. 161

తే. వచ్చి సంయమీంద్రుల కభివందనంబు, చేసి సత్కారములు వారిచేతఁ గాంచి
యమ్మహాత్ములయనుమతి నచటఁ బర్ణ, శాలఁ గట్టించుకొని తపశ్చరణనియతి.

క. నెఱసిన రాజ్యసుఖంబులు, మఱచి మహామునులగోష్ఠి మచ్చిక లలరం
గిఱికొనుచిత్తంబులతో, నుఱు తెఱఁగుల నుండి రంత నొకనాఁ డలమిన్. 163

సీ. అవనిజ దేవోపహారఫలంబులు, చెలువార నలవాటు సేయుచోట
నుపహతిగావింప నొకకాక మేతెంచి, సుడియంగఁ బలుమాఱుఁ జోఁపిచోఁపి
కడు డయ్యుటయు దానిఁ గనినృపాలుండిషి, కాస్త్రంబు మంత్రించి యలుక వైవ
నదియు వెన్నడి నస్త్రమై తోల నక్కాకి, త్రిజగంబు గ్రుమ్మఱి దిక్కు లేక
మగుడ నేఁగుదెంచి మనుజేంద్ర యపరాధిఁ, గావుమనుడు విభుడు గరుణఁ జూడ్కి
నొలయ నల్ల నగుచు నోపక్షి నావిశిఖంబు రిత్తపోదు గాన వినుము. 164

క. నీయం దొకనయనము నా, సాయకమున కిచ్చి బ్రతికి చను మనవుడు నా
వాయసము నొకయరబక, మాయంబకమునకు నిచ్చి యరిగెం బెలుచన్. 165

ఆ. అంత వారు సపహ్నాతావశిష్టము లగు, నాఫలంబు లెలమి నారగించి
మునులఁ గొలిచి మిగులముదముతోఁ జిత్రకూ, టాచలమున నుండి రతులగతుల.

వ. అంత నిక్కడ సుమంత్రుం డయోధ్యానగరంబు సొచ్చి దీనాననుం డయి రాజమార్గంబునం జనుదేరఁ దేరిచప్పు డాలించి రామచంద్రుండు రాఁబోలు ననుచుఁ బురజనంబులు సంభ్రమంబునం బఱతెంచి రామలక్ష్మణవిరహితస్యందనుం డగు నాసుమంత్రునిం బెక్కుదెఱంగులం దిట్టుచు నధికశోకంబునం బొగులుచుండి రంత నప్పలుకు లాలించుచు నతండు నగరివాకిట రథావతరణంబు సేసి యంతఃపురంబులోనికిం బోయి దశరథేశ్వరునడుగులం బడి గద్గదికతోడం దొడరు నెలుంగున. 167

తే. దేవ రాముఁడు గంగానదీతటమున, జడలు గైకొని సీతను జనులకును
నలఘుమతి మ్రొక్కు నన్ను వీడ్కొలిపి చనియె, నత్తటిని దాఁటి చిత్రకూటాద్రికనిన.

ఉ. రామయుఁ దమ్ముడుం గొలువ రాజశిఖామణి చిత్రకూటచూ
డామణి యైనవార్త చెవి డాసిన నొచ్చితి నింక నారఘు
గ్రామణి యున్నచోటి కనఘా ననుఁ దోకొని వేగ పోఁ గదే
రామవియోగవేదనను బ్రాణము లుండక తల్లడిల్లెడిన్. 169

క. అనిన సుమంత్రుం డిట్లను, జనవర వనమునకు నీవు చనఁగాఁ బౌరుల్
వెనుకను వత్తురు వచ్చినఁ, గనుఁగొని యది కైక యొండుగా భావించున్. 170

క. అది గావున సిద్ధింపదు, హృదయంబున నిచటిసుఖము । లెల్ల మఱచి న
మ్మది రాముఁడు మునిసన్నిధి, సదమలమతి నున్నవాఁడు । చరితార్థుం డై. 171

వ. అని పలికిన దశరథుండును సుమంత్రుని వీడ్కొలిపి రామచంద్రునిం బేర్కొని
బహుప్రకారంబుల శోకింపఁ గౌసల్యాదేవి యన్నరేంద్రుం గనుంగొని. 172

సీ. మదిలేనిశోకంబు । మనుజేశ నీవు నా,యెదుర నటించెద । వెఱుఁగనట్లు
బహుకాలతపమునఁ । బడసినసుతు రామ,చంద్రుని లోకంబు।నడికి నోర్చి
కడుఁ బూన్కి పట్టంబు।గట్టెద నని యెల్ల,నృపతులు విన నాడి । నిజముపోలె
నొకమహాసంభ్రమ । మొనరించి యటఁబోయి, కైకేయితోఁ గూడి।కపటవృత్తి
నక్కుమారుఁ బిలిచి । యడవుల కనుపఁగఁ, జాలినట్టిపరుష।సాహసునకు
నేటికరుణ నీకు । నెక్కడిపరలోక, మేటిసూనృతంబు । నేటితగవు. 173

క. నావుడు నిన్నియుఁ గలవే, నావలనం బరుషభాష।ణము లిం కేలా
జీవం బేగతి నిలువదు, పోవదు తనకర్మఫలము । పొందక తప్పీ. 174

వ. అది యెట్లం టేనియుం జెప్పెద నాకర్ణింపుము. 175

—దశరథుఁడు కౌసల్యతోఁ దనకుఁ గలిగినమునిశాపంబు చెప్పుట.—

శా. ఆలోలాక్షి నాఁ డొక।నాఁ డేను నడురేయి, సరయూతటంబునఁ । జండచాప
ధ్వని నై కాపుండి । దంతావళక్రోడ, భల్లూకమహిషాది।బహుమృగంబు
తాలాభీలవి లయ్యేట । నొగిఁ ద్రావఁగా వాని,చప్పుడు లక్షించి । శబ్దవేధు
ఖాలీలాభ్రమ ములేసి।యుండంద హింసించు, నెడనొక్కమహితాత్ముఁ।డేఁగుదెంచి
గాళిందినది దాఁ ప । ఘుమఘుమధ్వని విని, కుంభినినదబుద్ధిఁ । గోలఁ దొడిగి
।మడలింప వీతెంచె, హా నమ శ్శివాయ।యను నెలుంగు. 176

వ. మఱియు నానావిధ ఒది వెఱఁ।గందుచు వెండియు వింటి నొంటి నీ
నోఁపకుండం జేర ంచి కతిన ప్రదరాహతి నొచ్చితిం గదే
ాతకం బనక । యెవ్వఁడొకో యిటు లేసె నేగతిన్

చ. అటఁ జని ంక నన్ను నతి।వృద్ధులు సంధులు నైనమద్గురుల్. 177
ఘటితగులఫలమూలము, లుపవాసము లుండి తినుచు । నొగిఁ బితృసేవా
హటతత నుండెడినే నే, యపరాధముఁ జేసినాఁడ । నాయుధవృత్తికిన్. 178
మునికుమారుఁ డై నశముగ్ధు నన్నిటు నేసి, కాంచులాభ మేమి । గలుగవలసి
బాణ మేసినాఁడు । ప్రాణంబులకు నేను, వగవఁ దల్లిదండ్రు।లగతు లగుట. 179

క. కన్నులు లే వనునవ్వగ, యెన్నఁడు మదిఁ దోఁపకుండ । నిమ్ముల నే నే
కన్నులమాత్రై యుండితి, నన్నివిధములందు నింక । నెయ్యది గతియో. 180

సీ. జలములు దెమ్మన్నఁ । జనుదెంచి యిచ్చోటఁ, బడితి నే నిష్ఠుర।బాణనిహతి
నెఱుఁగరు మద్గురు । లీఘోరదురవస్థ, దడసె వీఁ డనుభీతి ।దగిలి నన్ను
నెంత కోపింతురో । యేమని వగతురో, ధృతి నెట్లు దూలిరో । దిక్కుమాలి

రింకెవ్వ రుదకంబు § లిచ్చెద రెవ్వరె, ట్లరసెద రే నిట్టు § లైనవార్త
వినినయప్పుడ ప్రాణముల్ § విడువఁగలగు, మువ్వురముగూడ నీశిలీ § ముఖమునందుఁ
దెగితి మేమని దైవంబు § తెంపుఁ జెప్ప, నకట హాతల్లి హాతండ్రి § యనుచు నడలె.

చ. అడలఁగ నీతఁ డొక్కముని § యక్కట పాపముఁ జేసితిం గదే
తొడిఁబడ బాణ మేయుటయుఁ § దూఱఁగ నాటెనె యెప్పు డీతమం
బెడలునొ చూడ నయ్యెడకు § నెప్పుడు వోదునొ నాఁగఁ జంద్రుఁ డ
ప్పుడ పొడతెంచె నామనసు § పొల్కఁ బయోజము లుబ్బడంగఁగన్. 182

వ. ఏ నత్తరంగిణి దాఁటి తత్తీరంబున. 183

చ. విరిసినయజ్జటాభరము § విన్ననిమోము దురంతవేదనం
బొరల ధరాపరాగమున § బ్రుంగినయంగము గల్గి యమ్మహా
శర మటు దూఱ దుస్సహద § శం గలశంబున నొత్తగిల్లి నె
త్తురు దొరఁగంగ నాతురతఁ § దూలుచు నున్నమునీంద్రనందనున్. 184

క. కనుఁగొని యుల్లము జల్లన, ధనువును బాణములు వైచి § తడయక జలముల్
గొనివచ్చి మోము దుడువఁగఁ, గనుఁగవ దెఱచుటయుఁ జూచి § కడుభీతుఁడనై.

చ. అనఘ యెఱుంగ నేను మృగ § యాపరతంత్రుఁడనై విధాతృనా
సనమున నింతఁ గంటి నిది § సాహసకర్మము సంభవించె నా
ఘనతిమిరంబునప్పు డుద § కంబుల నీ విటు కుండ ముంప నా
నినదము హస్తినాద మని § నెట్టన నేసితిఁ దప్పు సేసితిన్. 186

వ. అనిన నమ్మునికుమారుం డల్లన యి ట్లనియె. 187

మ. అడవిం దాపసవృత్తి నున్ననను నే § యం గారణం బేమి నీ
యెడ నేయె గ్గొనరించినాఁడ నది దా § నె ట్లుండె నావార్తకుం
గొడు కొక్కండును బోయెనే యనుచు నా § క్రోశించుచుం జత్తు ర
క్కడ నయ్యంధులు మూఁడుపాతకము లిం § కం జెందు నిన్నుం బలే. 188

వ. అయినను నెఱుంగమిం జేసి చేసి తింతియ కాదు పశ్చాత్తాపంబునుం గలదు గావున నిమ్మహాపాతకంబు నీకుం గాక యుండు ననుచుం బలికి పదంపడి. 189

క. బాణవ్యథచే మేనం, బ్రాణంబులు నిలువ లేవు § బాణముతోడం
బ్రాణములు విడువఁ జన దో, క్షోణీశ్వర దీనిఁ బెఱుకు § కొంకకు మింకన్.

చ. మహితసమాధియోగమున § మద్గురు లిత్తెఱఁ గెల్లఁ గాంచి దు
స్సహ మగుచున్నశోకమునఁ § జాలఁ దపించి శపించి రేని యా
గ్రహపటురోషవహ్నిఁ గొని § కాల్చు భవత్కుల మన్మహాటవీ
దహనము పేర్చునర్చుల ను § దగ్రతఁ గానన మేర్చుచాడ్పునన్. 191

సీ. అదిగాన మునుముట్ట § నచటికి నీకుండ, నుదకంబు గొనిపోయి § మొదల వారి
తృషఁ దీర్చి యిబ్భంగిఁ § దెగియు మీకొడు కట్టె, తప్పు సేసితి నని § చెప్పు మింక

నీగతోదకబంధ ఽ మేటికిఁ బో నిమ్ము, కడచన్న దానికి ఽ నడల వలవ
దనుమాటలకు నేను ఽ నాఘోరసాయక, మతిభీతిఁ బెలుక నఽయ్యతిసుతుండు
మేనుదొఱఁగె నతనిఽమృతి కేను శోకించి, కుండతోడ నీరు ఽ గొనుచుఁ దపసు
లున్నవనము చేర ఽ నోగిఁ బోయి సుతురాక, గోరు చున్నయట్టిఽవారిఁ గంటి.

క. అక్షివిహీనుల వృద్ధుల, నక్షములఁ దృషాతురుల నఽనన్యగతికులం
బక్షములు విఱిగి యొరగిన,పక్షులగతి నున్నవారిఁ ఽ బరమవ్రతులన్. 193

క. కని యల్లన కదియఁగ న, య్యనఘులు నాకాలిచప్పు ఽ డాలించుచు నో
తనయుఁడ నీ విటు తడయం, జనునే యీయున్న యేటిఽసలిలంబులకున్. 194

ఆ. ఏల రాఁడొ యనుచు ఽ నేను మీతల్లియుఁ, గలఁగఁబడితి మెచట ఽ నిలిచి తకట
మధ్యరాత్రి మిట్లు ఽ మసలుదురే మాకుఁ, గన్ను లన్న నీవ ఽ గతియు నీవ. 195

క. జలతృష్ణ నీదురాకయు, తలపోయుచు నుండె నింకఁ ఽ దల్లికి నుదకం
బులు వోయు బుద్ధిచెప్పిన, నలిగినయ ట్లేల పలుక ఽ వని పల్కుటయున్. 196

ఉ. దేహము దాహముం బొరయఁ ఽ దెంపునఁ జెప్పఁ దలంచి పుత్త్రుపై
స్నేహముఁ జూచి చెప్ప నసి చెప్పకఽపో దని నిశ్చయంబుతో
సాహసబుద్ధిఁ జేసి మునిఽసత్తమ మీతనయుండఁ గా మహా
ద్రోహగరిష్ఠుఁడన్ దశరఽథుం డనుపేరిటిపాపకర్ముఁడన్. 197

ఉ. ఎక్కడఁ జూడఁ జెప్ప నిటు ఽ లెవ్వరుఁ జేయనియట్టిపాప మే
నొక్కడఁ జేసి మీకడకు ఽ నోడక వచ్చితి నేమి సెప్ప నీ
యెక్కుడుచీఁకటిం జలము ఽ లిమ్ముగఁ ద్రావురవంబునిక్కకుం
దెక్కలితూపు లేయుచు మఽదించుమృగంబులఁ జంపు చున్నెడన్. 198

వ. మీతనయుండును సరయువునం గుండ ముంప నాచప్పు డాలించి విధివశంబున.

క. అంజక తత్తటమున నొక,కుంజంబునఁ బొంచి యుండి ఽ కుంభధ్వనికిం
గుంజర మని యేసితి ముని,కుంజర నీకొడుకు నేలఁ ఽ గూలం గోలన్. 200

వ. అప్పు డక్కుమారుండు. 201

క. బాణహతి నెలుఁగుసేసినఁ, బ్రాణంబులు గలఁగఁబాఱి ఽ బాణము పెఱుకం
బ్రాణములు విడిచె నప్పుడుఁ, బ్రాణంబులు జల్లనంగఁ ఽ బడి మూర్ఛిల్లెన్. 202

క. ఏమని చెప్పుదు ని ట్లను,నామాటయుఁ దెగకమున్న ఽ హాపుత్త్రా యం
చాముని పత్నియు నప్పుడు, భూమిం బడియుండె రిత్తఽబొందియపోలెన్. 203

వ. ఇత్తెఱంగున మూర్ఛాపరవశు లయి యున్నయత్తపస్వులం జూచి చిత్తంబు గలంగి యే నల్లన బోధింప నెట్టకేనియుం దెప్పిఱి వారు నాదెసకు దీనవదనంబు లెత్తి నోళ్లు దెఱచుచుం బెగవులు దడుపుచు డగ్గుత్తికలు వెట్టుచు నెలుఁగులు రాల్పడ ని ట్లనిరి. 204

సీ. ఏమయ్య మాపట్టి ఽ నింతపాపము సేసి, తేమి చేసినఁ జావ ఽ నేసితయ్య

తగునయ్య వనమునఁ దపసులమై యుండ, దయమాలి యీతెంపు దలఁతురయ్య
చీకులు వట్టినచేఁ గోల యది పోయెఁ, జీకుల మెచ్చోటఁ జేరువార
మప్పుణ్యు నేసినయమ్మున మమ్మును, బడనేసి దీవన బడయవయ్య
నీదునిష్ఠురబాణంబు నెఱఁకు దూఱఁ, గాఁడి పరవశుఁడై వ్రాలుకడఁక నపుడు
తండ్రి నేమని యెలుఁగిచ్చెఁ దల్లడంబుఁ, జెంది తల్లి నేమని పిల్చెఁ జెప్పుమయ్య.

ఉ. ఆగురుభక్తితత్పరత నాపరమవ్రతనిష్ఠ నాతపో
యోగవిభూతి నొప్పెడుగుణోన్నతుఁ డుత్తమచర్యుఁ డమ్మహా
భాగుఁడు పుణ్యగర్హితవిపద్దశ కర్హుఁడె యట్టివాని కి
ట్టీగతి సంభవించె నఁట యేమని పొక్కుదు మింక నక్కటా. 206

క. మతిఁ దలఁప నొడ లనిత్యము, మృతుఁ డవుఁ గాకేమి మఱి నిమిత్తము లేదే
యతిసుతుఁ డఁట నిర్ఘాతా,యతభీకరబాణపాత మఁట బాపు విధీ. 207

వ. అనుచుం బెక్కుదెఱంగుల శోకించుచు నప్పు డత్తపోధనుండు నన్ను నుద్దేశించి.

శా. వానప్రస్థునిఁ జంపి యొక్కవడితో స్వర్ణాఘుఁడుం ద్రుంగు ధా
త్రీనాథుం డన నెంతవాఁ డట విచారింపంగ నీ కెంత నే
ర్పేనిం బోవు శిరంబు వ్రక్కలయి తప్పేని దప్ప నికృత్య మ
జ్ఞానంబుం గడు నోడి చెప్పితివి పశ్చాత్తాపతప్తుండవై. 209

క. కావున నిన్నే మన నిది, దైవాధీనంబ యింక ధరణీశ మమున్
వేవేగ యచటికిం గొని, పోవుట పురుషార్థ మనుడుఁ బొగులుచు వారిన్.

వ. ఏ నక్కమారుం దున్న యెడకుం గొనిపోయి వీఁడె మీతనూజుం డనుటయుం దడఁబాటుచేతులతోడ ధరఁ దడవి కొడుకుమీఁదం బడి మూర్ఛిల్లి కొంతదడవునకుం దెలిసి విలపింపం దొడంగి రంత నత్తల్లి యుల్లం బెఱియ నెలుంగెత్తి హా యజ్ఞదత్తా యనుచుం దనూజుం బేర్కొని. 211

సీ. అక్కట నాతోడ నలిగిన ట్లున్నాఁడ, వెన్ని చీరినఁ బల్క వేల పుత్త్ర
ప్రాణమై యుండియుఁ బాసిపోయితి వీవు, ప్రాణంబు నన్నేల పాయ దనఘ
యంధుల మగుమాకు నాధార మగుచున్న,నిన్నేల నేసె నీ నృపుడు వత్స
కడలేనిదైవంబు కన్నుల కిదియును, ఘన మయ్యె నే మనం గలదు తండ్రి
కూన యెట్లు నీదుగుణములు మఱతు నిం, కేమి సేయుదాన నెందుఁ జొత్తు
నిషువు నాటఁ నప్పు డెంతభీతాత్ముండ, వైతొ పాపజాతి నయితిఁ దనయ.

చ. కొడుక శిలీముఖం బెచటఁ గూర్కొనె నిన్ను నటంచు నెత్తుటం
దడసినయక్కుచేఁ దడవి తత్ప్రదరక్షత మంటి కాలితిం
బొడవఱి పొక్కితిం బొలిసి పోయితిఁ బొమ్మని కూర్చి పుత్త్రుపైఁ
బడి కనుమూసి కొంతవడి పల్కులుఁ జేష్టయుఁ దక్కి వెండియున్. 213

వ. విధివశంబునం దెలిసి పెక్కువిధంబుల విలపించుచుండె నంత నత్తపోధనుండు.

సీ. ననుఁ జూచి యాలింగనముసేయు మలుగంగ, నిన్ను నే నేమని యన్నవాఁడఁ
జీఁకటి నేటికి శిశువు నిన్నొక్కనిఁ, బట్టి పాపమ్మున్నట్టిఫలము గంటి
నేతనూజున కింక నేవేదశాస్త్రంబు, లనఘ చెప్పెదుఁ బ్రజ్ఞ కలరి యలరి
ఫలమూలజలములు భక్తితోఁ గొనివచ్చి, తనయ మమ్మెవ్వరు దనుపువారు
కుశసముచ్చయంబు కొడుక యెవ్వరు దెత్తు, రగ్నిహోత్రకలన మట్టు లుండె
నధికవార్ధకమున నాత్మజశోకంబు, ననుభవింప వలసె నక్కటకట. 215

క. నిర్ఘృణతఁ గడంగి మదా,శీర్ఘటితఫలంబు నేఁడు సేసెనొ విధి యే
దీర్ఘాయు వనుట కర్థము, నిర్ఘాతపటిష్ఠబాణనిహతియె పుత్రా. 216

వ. అనుచుం బనవి పనవి. 217

ఉ. హా యను నోకుమార యను నక్కట పల్క వదేమి పుత్ర పు
త్రా యనుఁ దల్లిఁ జూడు మనుఁ దమ్ముఁడ తూరఁగ నాటెనే యహో
ఘూయతసాయకం బను నృపాధముఁ డేటికి నేసెఁ బట్టి ప
ట్టీ యను నీకు నీగతి ఘటించెఁ గదే యను దైవమా యనున్. 218

వ. ఇట్లనేకప్రకారంబుల శోకించి కొడుకుం బేర్కొని వేదవేదాంగపారగులు నశ్వమేధాదిసమస్తాధ్వరకర్తలును నానాధర్మకర్మనిరతులునగునట్టియుత్తముల కేలోకంబులు గలుగు నట్టియుత్తమలోకంబులు నీకుం గలుగుంగాక యని పలికి విహితాగ్నిసంస్కారంబులు సేసి తిలోదకదానం బాచరించుటయు నయ్యజ్ఞదత్తుండును నొక్కదివ్యవిమానం బెక్కి దివ్యదేహప్రభలు వెలుంగ నింగిం బొలిచి తలిదండ్రులం గనుంగొని యోగురులార మీకుం బరిచర్య సేయుటంజేసి నాకుం బుణ్యలోకంబులు గలిగె మీ రింక వగలం బొగుల కుండుం డవశ్యం బయ్యెడు నది యగుంగాని యొండు గానేరదు గావున నీరాజువలన నెగ్గు లేదు వీనిం గరుణింపుం డని పలికి దివంబునకుం జనియె నప్పు డత్తపోధనుండు నన్ను నుద్దేశించి యేము నిదె మాపుత్త్రుం గూడం బోవుచున్నారము నీవును బుత్త్రవియోగంబున మృతిఁ బొందఁగలవాఁడ వని నాకు శాపంబిచ్చి పత్నీసమేతుండయి ప్రాణంబులు విడిచె నే నత్తపస్వుల సంస్కరించి చింతాక్రాంతుండ నయి యయోధ్యకేతెంచితిఁ దత్ఫలంబు నేఁ డాసన్నం బయ్యె న ట్లంటేని 219

—దశరథుండు పరలోకగతుం డగుట.—

క. కన్నులఁ జీఁకటి గప్పుచు, నున్నది వినరావు పలుకు లుల్ల మదరఁ జొ
చ్చె న్నిలువదు మే నెలుఁగును, సన్నం బై వచ్చె నెఱుక సాలదు నాకున్.

క. దురవస్థం బ్రాణంబులు, తిరుగుడువడఁ జొచ్చె రామదేవునిలీలా
దరహాసవికాసశ్రీ, కరముఖకమలంబుఁ జూడఁ గానను గంటే. 221

వ. అని పలికి. 222

క. హా కులవర్ధన హా కరు,ణాకర హా ధర్మలోల హా గుణనిధి హా

శ్రీకర హా జయవరల, క్ష్మీకర హా రామ యనుచు । మేను దొఱంగెన్. 223

వ. ఇత్తెఱంగునం బ్రాణంబులు విడుచుటయు నతం డలసి నిద్రించుటగాఁ దలంచి కౌసల్యాదేవియుం గనుమొగిచి యుండెఁ బదంపడి సూతవందిమాగధస్తోత్రంబులును మంగళతూర్యంబులునుం జెలంగ దాసదాసీపరిచారకులు తమతమపనులు నిర్వర్తింపం బ్రభాతవేళకుం జేరి సూర్యోదయావసరం బతీతం బగుటయు నిది యేల మేల్కాంచరో యీరాచవా రనుచుం జింతించుచున్నంత సర్వాకాంత లంతఃపురంబునకుం జనుదెంచి యన్నరేంద్రుపడియున్నచందంబు గని భయాతురతం గదిసి కరతలంబు లీక్షించి వక్షస్తలం బంటి యూర్పు లరసి విగతాసుం డగుట నిశ్చయించి మొగంబు లడుచుకొనుచు మహారోదనంబు సేయఁ బెదరి నిద్ర దేఱి కౌసల్యాసుమిత్రలు పతి నేర్పడం జూచి హా రాజకుంజర హా నాథ హా భర్త యనుచు నార్తరవంబు లొలయ నాక్రందనంబు సేయుచున్న నావిధంబు విని శోకసంభ్రమంబులతోడం గైకేయియు రా నక్కడ నున్న యువిదలుం దారు నయ్యింతిమీఁదం బడి మోఁదికొనుచుఁ గైకా నీకోర్కి సఫలం బయ్యె రామచంద్రు నడవికిం బో నడిచి మగనిం జంపి తింక నీవలసినట్లు భోగింపు మనుచుం బలుక నప్పరుషభాషణంబులకుఁ దల వాంచికొనుచు వచ్చి యచ్చెలువయుం బ్రియునిపయిం బడి విలపింపం దొడంగె నాసమయంబున. 224

సీ. పతిఁ జూచి కౌసల్య । పనవుచు దశరథ, క్షోణీశ నీయట్టి । సుకృతి కిట్టి
మరణంబు సిద్ధించె । మది దీని కేమందు, నకట నాసుతుఁ బాసి । నైన నీకుఁ
బరిచర్య సేయుచుఁ । బదునాలుగేఁడులు, జీవంబు నొకభంగిఁ । జిక్కఁబట్టి
యొకనాఁడు కడగాంతు । నోకో యంచునుంటి, నదితప్పెఁ బుత్రమో । హమునఁ గీడు
పలుకు లప్పు డన్ని । పలికితి నిన్నట్లు, వెడఁగ నయితిఁ గోలు । పడితిఁ జుమ్ము
రాజమౌళి వీర । రత్నంబు లోకాభి, రాము గుణసముద్రు । రామభద్రు. 225

చ. వనమున కేఁగి నీపలు క । వంధ్యము గాఁ బితృభక్తుఁ డై చిరం
తన మగుకీర్తి గాంచె గుణ । ధాముఁడు రాముఁడు సత్యసంధుఁ డీ
జనపతి నాఁగ నీవును బ్ర । శంసకు నెక్కితి నాథ నాకు ని
న్ననుచితభంగి నిష్ఠురము । లాడినపాపము దక్కెఁ జూచితే. 226

వ. అని యనేకప్రకారంబులం గౌసల్య శోకింప సుమిత్రలోనుగా నంతఃపురకాంత లెల్ల నడలుచుండి రంత నుదయసమయంబున వసిష్ఠవామదేవాదిపురోహితులును సుమంత్రపురోగము లయినమంత్రులును నధికసంభ్రమంబుతోఁ జనుదెంచి నానాప్రకారంబుల దుఃఖించిరి పదంపడి రఘువంశగురుం డైనవసిష్ఠుండు సర్వజనసమ్మతిం గాలోచితంబు నిశ్చయించి దశరథేశ్వరుదేహంబు తైలపక్వంబు సేయించి సింహాసనంబునం గూర్చుండఁ బెట్టి జయంతుండు మొద

లుగా నలువురుమంత్రులం బిలిచి మీరు వస్త్రాభరణంబులు గైకొని గిరివ్రజపురంబున కరిగి భరతుం దోడ్కొని రండని నియోగించిన వారును నయోధ్య వెడలి యేడవరాత్రి నక్కేకయరాజునగరంబు సొచ్చి రంతకు మున్న సముద్రంబింకిపోవను జంద్రమండలంబు నేలం బడియుండనుం గలగని యాదుస్స్వప్నంబును సుహృజ్జనంబులతోడం జెప్పుచున్నభరతుం గాంచి మ్రొక్కి తమ తెచ్చిన యుపాయనంబు లిచ్చి దేవా వసిష్ఠుండు మహాకార్యంబు గలిగి మమ్ముం బుత్తెంచె నీ వయోధ్యకు విచ్చేయవలయు నని విన్నవించుటయు నాదూతలచేష్టలకు భీతిల్లుచుఁ గేకయనాథుకడకుం జని యత్తెఱం గెఱింగించి యన్నరేంద్రు వీడ్కొని శత్రుఘ్నసహితుం డయి కదలి సప్తరాత్రంబులకుఁ బురంబున కేతెంచి యంతిపురంబు సొత్తేరం దల్లి యెదురుగాఁ బఱతెంచి యాలింగనంబు సేయుటయు నద్దేవికి నమస్కరించి కేకయపతి పుత్తెంచినయాభరణంబు లిచ్చి వారిసేమం బెఱింగించి పదంపడి యిది యేమి రాజమార్గంబు లమంగళావృతంబు లై యున్నయవి నగ రేల శూన్యం బై యున్నది సంతోషనాదంబు లేల వీతేవు నామనంబు గలంగెడు నెల్లవిధంబుల భద్రంబుల కదా యిట్లునికికిం గారణం బేమి యనుటయు నక్కైక యిట్లనియె. 227

—భరతశత్రుఘ్నులు రామునివనగమనాదులు విని యడలుట.—

సీ. వసుమతీపతి రెండు।వరములు మును నాకు, నిచ్చినయవి గల। వేను వాని
నొకట నీపట్టంబు। నొక్కట రాముని, విపినవాసముఁ బోల। వేడికొంటి
సంతసంబునఁ దండ్రి।సత్యంబు పాలింప, జానకీలక్ష్మణ।సహితుఁ డగుచు
నారాఘవుం డేఁగె। నడవికి మృతుఁ డయ్యెఁ, బుత్రశోకంబున। భూవిభుండు
నిష్ఠురంబు లెల్ల। నీకొఱ కిట్లేను, గట్టికొంటి నింక। గారవమునఁ
బట్టి పూను రాజ్య।పట్టంబు నా మూర్ఛ, వచ్చి ప్రాలి కొంత।వడికిఁ దెలిసి.
క. కనుఁగవ నిప్పులు రాలఁగఁ, గనలుచు భరతుండు గైకఁ। గనుఁగొని యారా
మునిఁ గాంతారంబునకుం, జను మన నెట్లాడె నోరు। చయ్యన నీకున్. 229
చ. అడవుల రామచంద్రుఁడు జ।టాజినముల్ ధరియించి యుండ నేఁ
బుడమి భరించి భోగములు। పొందఁ గలాన నెట్టిచొప్పు లే
యెడఁ గల వింక నన్ను మొగ। మేమి తెఱంగునఁ జూతుఁ బాపపుం
గడుపునఁ బుట్టి యీభువన।గర్హకుఁ బాత్రుఁడ నైతి రాక్షసీ. 230
క. నాచిత్తవృత్తి యెఱిఁగియు, నాచరితము గనియు రాము।నకు ద్రోహంగా
నీచమతి యెగ్గుసేసితి, వేచెల్ల మనంబు నొచ్చె।నో రఘుపతికిన్. 231
వ. దీనికి సుమిత్రాపుత్త్రుండు నామీఁద నెంత కోపించెనో నీనిమిత్తంబున నిన్ని చేటులు పుట్టె నీ వొక్క రక్కసునకుం బుట్టఁబోలుఁ గేకయరాజబీజం బింత కేల తొడంగు నీవు పాపజాతివి పతిహంత్రివి నీతో సంభాషింపం దగ దని పలుక

నప్పలుకులు వాకిటం బొంచి వినుచున్నమంథర నంతఃపురకాంతలు శత్రుఘ్ను
నకుం జూపి దీనిదుర్మంత్రంబున నీయనర్థంబు లిన్నియుం బాటిల్లె ననవుడు
నతండు రోషావిష్టుం డగుచుఁ బెలుచ దానిం బడఁదాఁచి కేలం గడకాలు వట్టి
మీఁది కెత్తి జిఱజిఱం ద్రిప్పి నేలతో వ్రేసి ఖడ్గంబు దిగిచి యంకించుచుం దొలం
గుం డిద్దురాత్మురాలితల ద్రుంచెద ననుచుఁ గైకకుం గవిసినం దత్పరిచారికలు
వాఱి కౌసల్యాదేవిమఱువు సొచ్చి రప్పు డాభరతుం డోహో శత్రుఘ్న
మన మీపాపజాతిం జంపిన మాతృహంత లని రామచంద్రుండు మనమొగంబులు
సూడండు గావున నీపుణ్యహీన తనదురితంబునఁ దాన పోవుంగాక దాసీవధం
బును నర్హంబు గాదు దీన నేమి గలుగుఁ బోవ నిమ్మనుచు నలుక వారించి య
తం డనుజసహితంబుగాఁ బోయి కౌసల్యాసుమిత్రలయడుగులం బడి రోదనంబు
సేయుటయు నయ్యగ్రసవిత్రియుఁ బుత్రులం గనుంగొని. 232

తే. భరత మీతల్లి పతి బందెవట్టి నీకు, రాజ్యపట్టంబునకు వేఁడి రాము నడవి
కనిచెఁ దద్వియోగమున గతాసుఁడయ్యె, నృపుఁడు నీ వింక నెమ్మది నేలయేలు.

సీ. అనవుడుఁ గడు నొచ్చి యతఁడు కౌసల్యతో, నారామునకు ద్రోహి నైతినేని
నభిషేకలక్ష్మికి నాస సేసితి నేనిఁ, గైక గావించినకపటకర్మ
విధ మెఱింగితి నేని విప్రుఁ జంపినవాని, గతికి గుర్వంగనాగామిగతికిఁ
గల్లు ద్రావినవాని గతికి సువర్ణాపహరణంబు సేసిన యతనిగతికి
భండనమున నోడి పాఱినయాపంద, గతికిఁ బోదు నాడు కడిఁది శపథ
ములకు సాక్షు లఖిల మునులు దివ్యులు భూజ, లానిలాంబరానలార్కశశులు.

వ. అని పలికినం బృథివ్యాదిమహాభూతంబు లితనిపలుకులు సత్యంబు లనునెలుం
గులం జెలంగెఁ గౌసల్యాసుమిత్ర లప్పు డప్పుత్రులం బట్టుకొని సంకులాక్రంద
నంబులు సేయ నప్పుడు వసిష్ఠుండు వారి వారించి యంతఃపురంబునకుం దోడ్కొ
నిపోవుటయు నప్పు డక్కుమారులుం దండ్రికళేబరంబు సూచి మూర్ఛ వొంది
వసుంధరం బడి రంతఁ గొంతసేపునకుం దెలివొంది భరతుం డెలుఁగెత్తి యోరా
జకుంజర యోదివాకరాన్వయరత్నాకరసుధాకర యోదశరథేశ్వర కేకయరాజు
మీకుఁ బుత్తెంచినభూషణంబులు దెచ్చినాఁడ వీని నేల కైకొనవు నాతోడం
బలుక వేను గైకకొడుకఁ గాన సంభాషణార్హుండఁ గానో యిదె చూడు శత్రు
ఘ్నుండు ధరిత్రిం బడి పొరలుచు ధూళిధూసరితాంగుం డయి యున్నవాఁ డితని
నాలింగనంబుసేసి లీలం గేల సమ్మార్జనంబు సేయవేల నేము రామునకు ద్రోహు
లము గామేల యనాదరణీయుల మయితి మనుచుం బనవి పనవి హాహాకారంబు
లెసఁగ రోదనంబు సేయ ననేకభంగుల బోధించి యాసమయంబున. 235

తే. భరతుఁ జూచి యారఘువంశగురుఁడు నీవు, తండ్రి కగ్నిసంస్కారాదితంత్ర మింక
ననఘ నడపంగవలయు శాస్త్రార్థసరణి, ననుడు నగుఁగాక యని లక్ష్మణాగ్రజుండు.

వ. మఱునాఁడు సకలమునులను రాజులను రప్పించి వసిష్ఠుం బురస్కరించుకొని దశ
రథేశ్వరుని కళేబరంబు దివ్యాంబరాభరణగంధమాల్యంబుల నలంకరించి కోటి
సంఖ్యాకంబు లగుమహిషగోగజాశ్వాదిదానంబు లొనర్చి సువర్ణవిమానంబునం
బెట్టుకొని యారాజశవంబుపిఱుందం గౌసల్యాదికాంత లాక్రందనంబు సేయుచుం
జనుదేర ముందట నగ్నిహోత్రాగ్నిఁ గొని భరతుండు వసిష్ఠాదిపురోహితులు
తోడం గూడిరా శత్రుఘ్నసమేతుం డయి నడచి యయోధ్యానగరంబు వెడలి
సరయూతటంబున సొద పేర్చి యం దారాజశవ మిడి త్రేతాగ్నుల నయ్యయి
మంత్రంబుల విహితావయవంబులఁ బెట్టి స్రుక్స్రువాదియజ్ఞాంగంబుల నర్హాంగ
కంబులఁ జేర్చి వేదోక్తమార్గంబున దహించి తిలోదకదానం బాచరించి నగరి
కేతెంచి విహితద్వాదశాహకృత్యంబులు నిర్వర్తించి కృతకృత్యుం డయ్యె నంత
ననంతరదివసంబున. 237

తే. సకలనృపమంత్రిమునిలోక సమ్మతమున
భరతుఁ గనుఁగొని రఘువంశ గురుఁడు రాష్ట్ర
మి ట్లరాజక మై యున్న నెగ్గు దొడరుఁ
గాన నీ వింకఁ బట్టంబు గట్టికొనుము. 238

చ. అనవుడు సైఁప కి ట్లనియె నక్కట ప్రాకృతుఁ డాడునట్లు లో
మునివర నీవు మత్కులసముజ్జ్వలధర్మముఁ జూడ కాడె దే
మని విననేర్తు వీఁ డల దురాత్మకురా లగుకైకనందనుం
డనునది దక్క నాదుమన మారసి యొండొకతప్పు చెప్పుమా. 239

శా. రాముం బుణ్యగుణాభిరాము నెలమిం బ్రార్థించి తోడ్తెచ్చి ది
క్సీమాతిక్రమణక్షమాన్వయులసత్కీర్తుల్ వెలుంగొంద ను
ద్దామశ్రీ కభిషిక్తుఁ జేయుదు రఘూత్తంసంబు రాకున్న నా
భూమీశాగ్రణిఁ గొల్చి నిల్తు నటవీభూమిం దపోవేషి నై. 240

వ. అని పలుక సభాసదులు శిరఃకంపంబు సేయ నక్కుమారుండు. 241

ఉ. మాతలు మువ్వురున్ సకలమంత్రులుఁ బార్థివులుం బురోహిత
వ్రాతము నవ్వసిష్ఠమునివర్యుఁడు దమ్ముఁడుఁ దోడ రా గజా
శ్వాతతసర్వసైన్యయుతుఁ డై పురి వెల్వడి యేఁగుదెంచి గం
గాతటినీతటిన్ విడియఁ గా భరతుం డనువార్త వ్రాసినన్. 242

వ. వినిగుహుండు సంభ్రమంబున శృంగిబేరపురంబు వెల్వడి తత్సైన్యంబుగనుంగొని.

సీ. క్రూరతఁ గైకేయి కొడుకట్లు తమతల్లి, చేసినయది మున్ను చెల్లెఁ గాన
యంతనె యుండక ఇట్లారాజపరమేశు,పై నెత్తిపోయెడిఁ బాపచింత
ననుబుద్ధిఁ దనసైన్య మాయితమై యుండఁ, గావించి రేవులు గట్టఁ బనిచి
యేతెంచి భరతుతో ని ట్లని పలికె న,క్కట మహారాజ్యభోగములు విడిచి

తండ్రిపనుపు నెఱపఁ దపసివై యడవికి, నేఁగి యున్నరాఘవేంద్రువెనుక
సకలసేనతోడఁ జనుదెంచుచున్నాఁడ, వింత సేయ నాతఁ డేమి సేసె. 244

ఉ. తమ్ముఁడుఁ దాను నొంటిఁ బడి తాపసులై వనభూమి నుండఁగా
నిమ్ములఁ గిట్టి పట్టి వధియింపఁగఁ బోవుచు నున్నవాఁడ వా
యమ్మకుఁ బుట్టినాఁడ వఁట యక్కట నీతలఁ పేమి సెప్పని
న్నిమ్మొనతోడఁ బోవిడుచునే గుహుఁ డిప్పుడు సూడు మంతయున్. 245

క. నీసేన విఱిగి పోవఁగ, నాసురగతి నెత్రువఱద లడరఁగఁ బటుబా
ణాసారము చూపెద బాణాసన మనుఘోషభీషణాభ్రమువలనన్. 246

తే. ఏను సమసిన వెనుక నీ వేఱు దాఁటు, మనినరోషోక్తులకు సస్మితాస్యుఁ డగుచు
రాముఁ బట్టముఁగట్టఁ గిరాతనాథ, తోడితేఁ బోయెదనుగాని ద్రోహిఁగాను.

వ. అనిన విని సంతోషించి గుహుండు మ్రొక్కి రామచంద్రుండు విడిసినయింగుదీ
తరువును బర్ణతల్పంబును జడలు ధరించినచోటునుం జూప భరతుండు సూచి
విలపించుచుఁ బదంపడి శత్రుఘ్నసమేతుం డయి తానును జటాభారంబు గై
కొని గంగాతరంగిణి దాఁటి యక్కిరాతపతిచేతఁ ద్రోవఁ జూపించుకొనుచు
నతని వీడ్కొని భరద్వాజాశ్రమంబునకుం జని యమ్మునీంద్రునకు నమస్కరిం
చుటయుం గోపంబున నత్తాపసోత్తముం డిట్లనియె. 248

శా. క్షోణీరాజ్యము నీకు నిచ్చి మునివై ఘోరాటవీవాటి న
క్షీణక్షాంతి వహించి యుండఁగ మహాసేనాసమేతుండవై
ప్రాణద్రోహము సేయ నేఁగెద వోకో పాపాత్మ యిట్లాజగ
త్త్రాణుం డల్పుఁడె కైక తల్లియఁట నిందం బొంద నీవోడుదే. 249

చ. అనవుడు నప్పుడాభరతుఁ డమ్మునిపుంగవుకోపచిహ్నముల్
గనుఁగొని భీతుఁడై నృపశిఖామణి రాముని దోడితెచ్చి భూ
వనితకు నాథుఁ జేయుటకు వచ్చుట గాకిటు ద్రోహచింత నా
మనమున లేదు నాకు నిట మార్గము సూపు తపోధనోత్తమా. 250

తే. అనిన ముద మంది మునినాథుఁ డతనిఁ గాంచి
తగినవిందులు సేయ నద్దాశరథియుఁ
జిక్కి యారాత్రి మఱునాఁడు చిత్రకూట
శిఖరితెరువు భరద్వాజుచేత నెఱిఁగి. 251

వ. అమ్మునీంద్రు వీడ్కొని చనియె నంత నక్కడ సీతాసమేతుండై రామచంద్రుండు
చిత్రకూటాద్రియందు విహరించుచుండి తత్సేనాకలకలంబునకు బెదరి కనుకనిం
బాఱుగజమహిషవరాహశార్దూలాదిమృగంబులం జూచి యవ్వల నాలోకించి
ధరాపరాగపటలంబునుం గాంచి లక్ష్మణా యిది యేమొకో మృగంబు లాకులార్త
రవంబులతోడం బఱవం దొడంగె నద్దిక్కునం బెంధూళి యెగసెం జూడు మన

నతండును సధికసంభ్రమంబున నొక్కయుత్తాలపాదపశిఖారోహణంబు సేసి యుత్తరపథంబునం జతురంగబలాకీర్ణం బగుమహాసైన్యంబు గనుంగొని మఱియు నేర్పడం బరికించి. 252

—భరతుఁడు చిత్రకూటంబున కరుగుదెంచుట.—

చ. తరణికులప్రధానబిరుదధ్వజపంక్తులఁ జూచి సేనతో
భరతుఁడు దాడివెట్టి తముఁ బట్టఁగ వచ్చుటఁ గాఁ దలంచి ని
ష్ఠురగతి లక్ష్మణుండు ఘనచుంబిమహీరుహశాఖనుండి య
గ్గిరి యగలంగ డిగ్గ నుఱికెం గులిశాతతపాతమో యనన్. 253

వ. ఇట్లుఱికి యోరామచంద్రా భరతుండు సేనాసమేతుం డయి మనమీఁద వచ్చుచున్నాఁడు నీవుం గవచంబు ధరియించి బాణాసనసన్నద్ధుండవు గమ్ము కాదేని వైదేహిం దోడ్కొని గిరిగహ్వరాంతరంబున కరుగుము నీశాంతియు నిన్నింత చేసె నింక సైరింప నతనిప్రాణంబులు గొందు ననిన విని రాఘవేశ్వరుండు కోపించి నాకుఁ దమ్ముండ వై యుండియు నింతవినయశూన్యుండ వై నీచోక్తు లేల యాడెదవు నీకంటె వాఁడు నాకు భక్తుండు మనల నయోధ్యకుఁ గొనిపోవు తలంపున వచ్చువాఁ డయ్యుత్తమునిచిత్తవృత్తి యెఱుంగవు సంభ్రమం బుడుగు మనిన నమ్మాటలకు వెఱచి సుమిత్రాపుత్త్రుండు లజ్జావనతవదనుం డయి యుండె నాసమయంబున. 254

తే. దూరమున సేన నిల్పి శత్రుఘ్నుతోడఁ
బాదచారి యై చనుదెంచి పర్ణశాలఁ
గాంచి భరతుండు విపులశోకమునఁ దనదు
హృదయ మెరియుచు నుండంగ నిట్టు లనియె. 255

సీ. మహనీయమణిమయమందిరంబుల నుండు, ప్రభుఁడు నేఁ డున్నాఁడు పర్ణశాల
మెత్తనిపాన్పున మే నొత్తుసుఖి నేఁడు, తనువు సేర్చినవాఁడు దర్భశయ్య
లలితమాల్యంబులు లలిఁ బూనుపతి నేఁడు వలనొప్పఁ గయికొన్నవాఁడు జడలు
మృదులాంబరంబుల మెఱయుపుణ్యుఁడు నేఁడు, వలనొప్పఁగట్టెను వల్కలములు
కోరిరాజన్యలోకంబుఁ గొల్చురాజ, మౌళిమణి నేఁడు మునిసేవ మరగినాఁడు
వలసె నా కిప్పు డీదురవస్థ చూడఁ, గైకకడుపునఁ బుట్టినకారణమున. 256

వ. అనుచుఁ బర్ణశాల సేరం జనుదెంచి రామునిం గని తదంఘ్రిపురోభాగంబున ననుజసమేతుం డయి దండప్రణామంబులు సేసిన నారఘుపుంగవుండు నక్కుమారయుగళంబునుం గ్రుచ్చి యెత్తి యక్కునఁ జేర్చి యాలింగనంబు సేసి గారవించెఁ బదంపడి. 257

క. జనకజకు సుమిత్రానం, దనునకుఁ బ్రణమిల్లి సముచితస్థితిదర్భా
సనముల నుండఁగ రఘుపతి, యనుజన్ములఁ జూచి సేమ మారాజునకున్.

—✿ రామచంద్రుండు దశరథునకుఁ దిలోదకాదు లిచ్చుట. ✿—

వ. అనిన విని డగ్గుత్తిక వెట్టుచు దేవా మీరు విచ్చేసినయేడవదివసంబున భవద్వియోగశోకాతురుం డయి భూలోకపతి లోకాంతరంబు నొందె నని పల్కుటయు నప్పలుకు లశనిపాతఘోషంబునుం బోలెఁ గర్ణపథంబునం బడిన రామచంద్రుండు మూర్ఛాపరవశుం డయ్యె జనకరాజపుత్రియు సౌమిత్రియు మృతిఁ బొందిన యట్లుండి రంతఁ గొంతదడవునకుం దెలిసి లక్ష్మణాగ్రజుం డనేకప్రకారంబుల విలపింపం గనుంగొని. 259

క. భరతుం డి ట్లనియె నరేశ్వర ప్రాకృతునట్ల తాల్మి వ్రయ్యఁగ శోకా
తురతం బొందక ధర్మస్థిరతం బితృఋణము నీవు దీర్పఁగ వలయున్. 260

వ. అనినం దెలివొంది మందాకినియందు సీతాలక్ష్మణసమేతంబుగా స్నానంబు లాచరించి తిలోదకంబు లిడి విహితద్వాదశాహకృత్యంబులు నడపి బదరీఫలమిశ్రితంబు లగునింగుదీయవపిణ్యాకంబులం బిండంబులు వెట్టి కృతకృత్యతం బొంది పర్ణశాల కేతెంచి తమ్ములం బట్టికొని రోదనంబు సేయఁ జిత్రకూటాశ్రయు లైనమునులును యక్షగంధర్వకిన్నరకింపురుషులు నేఁగుదెంచి వారిశోకంబులు వారించి రాసమయంబున వసిష్ఠుండు కౌసల్యాదిమాతలం దోడ్కొనివచ్చిన వసుధాపుత్రీసమేతుం డయి రఘువరేణ్యుండు సవిత్రులయడుగులం బడి దెస లద్రువ రోదనంబు సేయుటయు నచ్చటియతులధృతులు గలంగఁ గౌసల్య కొడుకులం గోడలి నెత్తి కౌఁగిలించుకొని యత్తలోదరితో రోదనంబు సేయ నచ్చట నున్నగరుడగంధర్వకిన్నరకింపురుషాదికాంతలు దురంతదుఃఖంబులం బొగులు చున్నసీతం గనుంగొని. 261

క. జనకుండు తండ్రి దశరథ,జననాథుఁడు మామ రామచంద్రుఁడు విభుఁ డ
య్యును నీయబల విపద్భా,జన మైనది దైవగతి కసాధ్యము గలదే. 262

క. అని శోకించుచుఁ గైకం, గనుఁగొని యిప్పాపజాతి కారణమున ని
వ్వనితారత్నమునకు ని,వ్వనవాసాయాస మొందవలసె నటంచున్. 263

వ. పలుకుచుండి రనంతరంబ వసిష్ఠువచనంబుల వారు శోకం బుడిగి చిత్రకూటాచలవాసు లగుమునీంద్రకిన్నరకింపురుషగరుడగంధర్వవిద్యాధరులతోడ యథోచితాసనంబులం గొలువుండి రప్పుడు సభామధ్యంబున నున్నయన్న నవలోకించి కేలు మొగిచి భరతుం డి ట్లనియె. 264

సీ. ఒకపాము మోవంగ నోపునా భూమిని, బార్థివుముం జేతిబలిమి గాక
యిల కెల్ల దలదండ చెలియలికట్టయే, రాజాజ్ఞ నబ్ధి పై రాదు గాక
వేదంబులా వర్ణవృత్తి కాధారంబు, జనపతిపాలనశక్తి గాక
యినరశ్ములా వెలుం గీలోకమున కీశు, దీప్రతేజోదీప్తి గాక
గొడుగు విఱిగిన ధారుణి గూలు నబ్ధి, మేర దప్పు వర్ణాశ్రమాచార మడఁగు

గలయ దిఙ్నాథ మగు నట్లుగాక యుండ, భూరిధారుణీభారంబు పూను మధిప.

తే. దేవ కైకేయి కీడు చింతించి పాప
నింద కింతయు రోయక నిన్ను నడవి
కరుగు మని యన్నమాటకు నరుగ ధర్మ
మగునె విచ్చేయు మీతెంపు దగునె సేయ. 266

ఉ. నీ దగురాజ్యలక్ష్మి ధరణీవర యేను ధరింపఁ జాల ని
త్యోదయసంపదల్ వొదలు చుండఁ బ్రజాపరిపాలనక్రియా
పాదనలీలతో భువనభారము పూనఁగ నేఁగుదె మ్మయో
ధ్యాదయితత్త్వ మన్యులకు నర్హము గాదటు గాక తక్కనన్. 267

—భరతుఁడు రాముపావలు గొని నందిగ్రామంబున వసియించుట.—

వ. ఇదె మీముందటఁ బ్రాయోపవేశంబు సేయుదు నని దర్భాస్తరణశాయి గా
నున్న నన్నరేంద్రుం డెత్తి యాతమ్మునిం గౌఁగిటం జేర్చి యిది యేమి భరతా
మనకులాచారధర్మంబులు విచారింపక యాడుచున్నావు నాయట్టికొడుకు దశ
రథునట్టితండ్రిసత్యంబు పాలింపఁడేని లోకం బెట్లు నడచు నేను వ్రతంబు సం
పూర్ణం బైనమీఁద నయోధ్యకు వచ్చెద నీచలం బుడుగు మనవుడు రావణవధం
బు గోరుచున్నకిన్నరకింపురుషగరుడగంధర్వమునీంద్రాదు లనాగతవృత్తాంతం
బెఱింగి యవ్వాక్యంబులకు సంతోషించి రక్కుమారుండును జింతాక్రాంతుం డ
గుచు మొగంబు వాంచిన వసిష్ఠుండు రామచంద్రునితో ని ట్లనియె. 268

చ. భరతుఁడు భక్తియుక్తి నినుఁ బ్రార్థనసేయుచు నున్నవాఁడు నీ
వరయఁగ భక్తవత్సలుఁడ వట్లగుటం గృపతోడ మేదినీ
భరము భరింప నీతొడుగుపాదుక లానతియిమ్ము నావుడున్
గురువచనంబు మీఱక రఘుప్రవరుం డటు సేసి తమ్మునిన్. 269

చ. ప్రియ మడరంగ వీడుకొలిపెన్ మది నప్పుడు రామచంద్రుని
శ్చయము తెఱంగెఱింగి రఘుసత్తముచిత్తము నొచ్చు నంచుఁ దా
భయమున నొత్తి యొండొకటి పల్కక సానుజుఁడై దివాకరా
న్వయపతికిం బ్రదక్షిణము వచ్చి నమస్కృతిసేసి భక్తితోన్. 270

వ. భరతుం డుచితప్రకారంబున వీడుకొని మస్తకంబున నప్పాదుకలు ధరియించిచని
శత్రుంజయం బనుపట్టపేనుంగుకుంభస్థలంబునం బెట్టి తానును శత్రుఘ్నుండును
నిరుగెలంకుల ఛత్రచామరంబులు ధరియించి సమస్తపరిజనంబులుం దానును
జిత్రకూటంబు వెడలి భరద్వాజుని కంతవృత్తాంతంబునుం జెప్పుచు గుహుని
కెఱింగించుచు నేతెంచి యయోధ్యానగరంబు సొచ్చి తల్లుల నంతఃపురంబునకుం
బుచ్చి మూలబలంబు నగరికాపు వెట్టించి రామశూన్యం బగునప్పురంబున నుండ
రోసి సమస్తమంత్రిజనానుమతంబున నందిగ్రామంబున. 271

చ. అఖిలనృపాలలోక మరు దండ నిజాన్వయకీర్తిచంద్రికల్
నిఖిలము గప్పి యొప్ప నయనిర్భరతన్ భరతుండు పాదుకా
ముఖమున రాజ్యభారము సముజ్జ్వలభంగి వెలుంగ భూప్రజా
సుఖము లొనర్చుచుండె గుణసుందరుఁ డగ్రజుశాసనంబునన్. 272

వ. అక్కడ రామచంద్రుండును జిత్రకూటాశ్రమవాసు లయినమునులం దగ నా
శ్రయించి సమాధానంబున నుండి భరతుండు మగిడి పోయినవెనుక నచ్చటిము
నులు నయనభ్రుకుటిసంజ్ఞలం దనవల నుపలక్షించుచు నొండొరులం గదిసి మంత
నంబు లాడం గడంగినం దలంకి యీసంభ్రమచేష్టితంబుల కేమికారణం బొకో
యని విచారించి వితర్కించి కృతాంజలి యగుచుం గులపతి యగుమునివరుం
గనుంగొని. 273

చ. అనఘ మదీయవర్తనమునం దొకదోషము గన్నవారొ నా
యనుజుఁడు లక్ష్మణుండు తన కర్హము గానిగతిం జరించెనో
జనకతనూజ నాకుఁ బరిచర్యలు సేయుతఱిం దపస్విని
జనపరిచర్య లేమఱెనొ సంభ్రమకారణ మేమి సంయముల్. 274

క. అనుడుఁ దపోవృద్ధుం డ, మ్మునివర్యుఁడు రాముతోడ ముదిసినచందం
బునకుం దగ వడఁకుచు ని, ట్లను నోహో నీచరిత్ర మట్టిదె తలఁపన్. 275

శా. నీయం దింతయుఁ గీడు లేదు ముని వై నీ విమ్మునిశ్రేణితో
ధీయుక్తిం జరియింతు నీయనుజుఁడుం ధీరుండు సౌమిత్రి దా
నాయుష్మంతుఁడు సర్వసాధుజనసమ్యక్చారుచారిత్రుఁ డా
ర్యాయత్తం బగువర్తనంబు గలకల్యాణాకరుం డారయన్. 276

చ. రఘువర యివ్వనాంతమున రాక్షసు లుండుదు రిమ్మునీంద్రుల
మ్మఘువదరాతిబాధ లిట మాన్చువిచారము సేయుచున్నవా
రఘచరితుండు గర్వితసహాయుఁడు రావణుతమ్ముఁ డెంతయున్
లఘుమతి భీకరాకృతి ఖలుండు ఖరుం డన నొక్కఁ డిక్కడన్. 277

వ. అద్దురాత్ముండు జనస్థానంబున నుండుఁ దదీయనియోగంబున నిశాచరు లాశ్ర
మాంతగహనాంతరతరుమూలంబుల నొదిఁగి హోమకాలంబుల హుంకార
భయంకరాట్టహాసంబు లెసంగ ఘోరాకారంబులు సూపి యనేకప్రాణిహింస
లుసేయుచుఁ గర్ణమూలంబుల బిట్టార్చుచు స్రుక్స్రువమృద్భాండంబులు పాఱవై
చుచు హవిర్భాగంబుల శోణితంబు గలుపుచుఁ గుశకుసుమసమిత్కలశాదు లె
త్తికొని పోవుచు నిట్లు తపోధనబాధ లొనర్చుచుండుదు రిది కారణంబుగా ని
చ్చోటు పాసి యొండెడకుం బోవుతలంపున నాతో నాలోచనంబు సేయుచున్న
వారు నానావిధకందమూలఫలంబులం బొలిచి యనతిదూరంబున నొక్కపురా
తనతపోవనం బున్నది యవ్వనం బాశ్రయించెద మిది రాక్షససమీపంబు నీ

వృనుం జనుదెంచు టొప్పఁ గళత్రంబుతోడ నిట నొంటి నిలుచుట యుచితం
బు గా దని పలికి తమ్ముం డగువాక్యంబులం బెక్కుదెఱంగుల నిలువఁ దలంపు
గొన్న రఘునందనుల నొడంబఱిచి కులపతి మునిగణసమేతుం డయి చనియెం
దదనంతరంబ. 278

క. మఱగినబాలమృగంబులు, దిరుగుడువడు తెఱఁగుఁ జూచి § ధృతి గలఁగఁగ న
న్నరపతి బహువిధముల నచ, టెఱవయి మునిశూన్య మగుట § నింపక యున్నన్.

క. భరతుఁడుఁ దల్లుల బంధులఁ, బురజనులం గూడి వచ్చి § భూపతి లోకాం
తరగతుఁ డగు టెఱిఁగించిన, నెరి సెడినది దలఁప ధైర్య § మెడలెడి నిచటన్.

—రాముఁ డత్రిమహామునియాశ్రమంబు చేరుట.—

క. నాకంటెను సౌమిత్రికి, నీకంజాక్షికి రుచింప § దిక్కడ భరతా
నీకనివేశనమున న, స్తోకాశ్వద్విపకరీష § దూషిత మగుటన్. 281

వ. అని విచారించి రామభద్రుండును జిత్రకూటంబు విడిచి యత్రిమహామునియా
శ్రమంబునకుం జనుదెంచి సీతాలక్ష్మణసమేతుం డగుచు నమ్మునీంద్రునకు నమ
స్కరించిన. 282

క. అత్రియుఁ బ్రేమ నటించుచుఁ, బుత్రునిగతిఁ జూచి యధిక § పూజలఁ దగ న
మ్మిత్రకులాగ్రణి కొసఁగి సు, మిత్రాసుతు సీతఁ గరుణ § మెయి మన్నించెన్. 283

తే. విహితకృతు లి ట్లొనర్చి స § న్మహితచరిత, సిద్ధ సహవృద్ధఁ బత్ని నీ § క్షించి రాజ
పత్ని యగునీయశస్విని § బరమసాధ్వి, సీతమన్నింపు కోర్కులు § సెలఁగ నెలమి.

వ. అని పలికి రామచంద్రుం గనుంగొని. 285

సీ. ఏకమానమున నీ § రేడువేలబ్దంబు, లత్యుగ్ర మగుతప § మాచరించి
యనసూయ మనువ్రత § మతినిష్ఠఁ జరియించి, తదభిధానంబుచేఁ § దగ వెలింగెఁ
బదియేఁడు లిలఁ జిక్కు § పడకున్న ఫలమూల, కందముల్ గల్పించి § గంగఁ బఱపె
వేల్పులు దగ వచ్చి § వేఁడిన వర మిచ్చి, రాత్రులు పది యొక్క § రాత్రి చేసె
నీమహాతపస్విని భూత § హితచరిత్ర, బ్రహ్మచారిణి యీపుణ్య § భాగ నింక
రామ కౌసల్యఁబోలె నీ § రాజతనయ, గొలుచుఁ గా కన్న రాఘవ § కుంజరుండు.

మ. మునివాక్యంబులు వింటె జానకి మనో § మోదంబు సంధిల్ల నీ
వనసూయన్ భజియింతుగాక భవదీ § ష్టావాప్తికై నావుడుం
జని వాతూలవిధూయమానకదళీ § స్తంభంబుచందంబునం
దనుకంపంబున నొప్పు దుస్తరతప § స్తప్తాంగి నత్తాపసిన్. 287

క. కని యేను జనకనందన, ననుచుం బ్రణమిల్లి తల్లి § యడిగెదఁ గుశలం
బనిన నగుఁ దల్లి సేమం, బున జనకుం డున్నవాఁడె § ముదమే నీకున్. 288

ఆ. బంధుజనుల విడిచి § సింధురగామిని, రాము వెనుక ని ట్లరణ్యమునకు
వచ్చి తిచట సుఖమె § నిచ్చలు ధర్మని, రీక్షణంబు సేయు § దే మృగాక్షి. 289

వ. అని వెండియు. 290

తే. ఒక్కమన్ననతో నున్న § నొల్లకున్నఁ, గరము నెయ్యుఁడై యున్నను § గాకయున్న
మగఁడు ప్రియతముఁడనియుండు § మానవతికి, నెల్లలోకసుఖంబులు § నెదురువచ్చు.

క. నడవడి యొప్పక యుండినఁ, గడునిర్ధనుఁ డయినఁ బతియె § గతియును విను మె
క్కుడుబంధుండును బ్రియుఁడుం, బడఁతులకుం బరమగురుఁడుఁ § బరదేవతయున్.

తే. ఇంతి శీలదోషంబుల § నిట్టిపతికి, నతివ లెవ్వరు ప్రతికూల § లయి చరింతు
రమ్మహాపాపవతులు దు § ర్యశము నొంది, కూలి కాంతు రధోలోక § ఘోరగతుల.

క. పతిపరిచర్యాపరిణత, గతి లోకము మేలు కీడు § గనియుండు పతి
వ్రతలు నినుఁబోనిగుణవతు, లతులితసుఖకీర్తు లెందు § నందుదు రబలా. 294

ఉ. నావుడుఁ బత్నికిం బతియ § నమ్మినబంధుఁడు నిష్టదైవముం
గా వివరించి మజ్జనని § గారవ మారఁగ మున్ను సెప్పె నా
కీవిధ మత్తగారుఁ గృప § యేర్పడ నానతియిచ్చి రిష్టు మీ
చే విని ధన్యనైతి విల § సిల్లె మనంబు మహాతపస్విని. 295

ఉ. సత్యము లైనజన్మములు § నూఱును వేమఱు సేసినం దప
స్సత్యశమక్షమాదిగుణ § సంపదతోడ వనైకవాసు లై
నిత్యసమాధియోగమున § నిల్చిన నేరికిఁ బొందవచ్చునే
పత్యనుకూల లైనకుల § పాలిక లందెడుపుణ్యలోకముల్. 296

చ. పతియెడ రెండు లేక కుల § భామలు తా రతఁ డెట్టిఁ డైన న
న్మతిఁ జరియించు టొప్పు నని § నం గమనీయచరిత్రుఁడుం గృపా
న్వితుఁడు జితేంద్రియుండు నతి § నిర్మలధర్మయుతుండు సూనృతో
ర్జితుఁడును రాముఁ డీరఘువ § రేణ్యుని నేగతిఁ గొల్చు టొప్పదే. 297

క. విను కౌసల్యకుఁ దక్కన, జననుల కతిభక్తి నొక్క § సరి యై నడచుఁ
జనపతి యొకపరి ముట్టిన, వనజాక్షులఁ దల్లి నొక్క § వడువునఁ జూచున్. 298

వ. అని వెండియు. 299

క. గుణవతి సావిత్రియు సత్ప్రణుత యరుంధతియు ధర్మ § పరిణత రో
హిణియుఁ గనుట పతిశుశ్రూ, షణమునన కదా సదాయ § శస్సౌఖ్యంబుల్. 300

వ. మఱియుం గొంద ఱిట్టిపతివ్రతలు పతుల నచలమతుల నారాధించి తమతమధర్మం
బుల నుత్తమలోకంబు లందుచుండుదు రిదియును మాయత్త యెఱింగించినట్టిది
యనిన ననసూయ సీతతోఁ బతిభక్తిమాహాత్మ్యవిషయం బై నీచెప్పినవాక్యంబు
లొప్పు నీధర్మనిర్మలచరితంబునకు సంతోషించితి నీకుం బ్రియం బయ్యెడివరం
బిచ్చెద ననుటయుఁ గరంబులు మోడ్చి యచ్చెలువ నిల్చుటయుం బదంపడి. 301

చ. ఇదె యొకకుంకుమంబు కమ § లేక్షణ యిచ్చెద సర్వమంగళా
స్పద మగు నిర్విలేపనము § శశ్వదలంకృతి మేని కంచుఁ జెం

పొదవ వినూతనాంబరస|ముజ్జ్వలభూషణపూర్వకంబుగా
ముదమున నిచ్చి యిం పలర | ముద్దియతోఁ మునిపత్ని యి ట్లనున్. 302

—✽ సీతాదేవి యనసూయతోఁ దనవివాహవృత్తాంతము చెప్పుట. ✽—

క. నిను రాముఁడు వరియించుట, విని యుండుదుఁ గొంత యంత|వృత్తాంతంబుఁ
జనకజ నీచే నిప్పుడు, వినఁ గోరెదఁ జెప్పు మనుడు | వేడుకతోడన్. 303
తే. రాజధర్మంబు మెఱయ భూ|రక్షణంబు, సలుపుచుండి మజ్జనకుఁడు|జనకుఁ డెలవి
సకలసహధర్మచారిణీ|సహితుఁ డగుచు,నుచితకర్మంబునకు నేఁగి|యొక్కనాఁడు
క. ఝణఝణితకనత్కంకణ, మణిమయమంజీరజనిత|మంజులశింజా
రణితనభోభాగనిరీ,క్షణ మల్లన సేసి మేన|కం బొడగాంచెన్. 305
క. కని యయ్యచ్చరరూపం,బున కచ్చెరు వంది యధిక|పుణ్యుఁడఁ గానే
యనపత్యుఁడ నగునే ని, వ్వనజాననయం దపత్య|వంతుఁడ నైనన్. 306
తే. అనుచుఁ దలపోయ నీకు ని|త్తనులతాంగి,వలన సమరామణీయక|వైభవంబు
వెలయుమానసాపత్యంబు|గలుగునిప్పు, డనుచువీతెంచెనొకవాక్య|మాకసమున
క. జనపతియును నవ్వాక్యము, విని యలరుచు బీజముష్టి|విక్షేప మొన
ర్చునెడం బృథ్వీగర్భం,బునఁ బుట్టితిఁ దదనురాగ|భూషిత నగుచున్. 308
వ. ఇవ్విధంబున మేదిని భేదించుకొని జనియించిననన్నుం గనుంగొని మజ్జనకుండ
విస్మితుఁ డగుచు నెత్తికొని యపత్యస్నేహానందంబు నంద మఱియు నాకాశ
వాణి యి ట్లనియె. 309
క. సీతాపద్ధతి నీసుత, భూతలమునఁ బొడమెఁ గాన | భూతి దలిర్పన్
సీత యనుపేరు భువి వి,ఖ్యాతంబుగ నుల్లసిల్లు | నని పల్కుటయున్. 310
ఆ. కురిసెఁ బుష్పవృష్టి|సురదుందుభులు మ్రోసె, జనకుఁ డప్పు డధిక|సంభ్రమమున
మహితచరిత యగ్ర|మహిషిచేఁ గూఁతుఁగా, బెంపనిచ్చె నన్నుఁ|బ్రియముతోడ
వ. అంత నొక్కనాఁడు. 312
క. ఏనును బరిణయయోగ్యం, బై నవయౌవనాంతరముఁ బొందు|నప్పుడు నాకున్
మానవనాథుఁడు తగువరుఁ, గానక చింతించి బుద్ధిఁ | గని మంత్రులతోన్. 313
క. సీతాస్వయంవర మ్మని, భూతలమునఁ గలుగుసకల|భూపాలురకుం
బ్రీతి నెఱిఁగింపఁ బుచ్చుట, నీతి యనుచుఁ జేసెఁ గార్య|నిశ్చయము మదిన్.
వ. ఇట్లు కార్యంబు నిశ్చయించి సమస్తరాజన్యుల రప్పించి తాను ను మున్ను జన్నఁ
బొనరించునమయంబున నధికసత్త్వసంపన్ను లగువారు పదివేవురు మోచి తె
చ్చినయొక్కమహనీయకోదండంబును నక్షీణబాణతూణీరంబులును వరుణని
త్తంబు లయి నిజమందిరంబునం దేజరిల్లువాని నమ్మనుజపతులకుం జూపి యిక్కా
ర్ముకం బొక్కచేత నెత్తి యెక్కిడి తెగఁ దిగువం జాలుభూపాలున కిత్తు నాకూ
తు నని పలుకుడు నచ్చాపం బుపలక్షించి యిది ధరాధరదుర్ధరం బని ప్రొక్క

చుందు రంతఁ గతిపయదినంబులకు విశ్వామిత్రసహితుం డయి యిమ్మహాభాగుం డేఁగుదెంచి దశరథసఖుం డైనమజ్జనకునకు నమస్కరించినం గుశలం బడిగిన యనంతరంబ యుచితకథాప్రసంగంబు లాడి మంత్రులం గనుంగొని. 315

ఉ. ఒక్కశరాసనంబు వినియుండుదు మిచ్చట నెట్టిచాపమో
యెక్కిడఁ దివ్యలోకమున నెవరికి రాదఁట చూచువేడ్క మా
కెక్కుడు నావుడున్ విని నరేంద్రుఁడు సంతస మంది మంత్రులుం
దక్కినబంధులోకము ముదంబునఁ బొందఁగ నీరఘూత్తమున్. 316

ఉ. తోడ్కొని వచ్చి శక్రగజతుండమహాపరిఘాభిరామ మై
చూడ్కికి వింత యైనవిలుఁ జూపుడు నయ్యురుశింజినీకముఁ
వేడ్కయుఁబోలె లీల రఘువీరుఁడు దాపలికేల నెత్తె న
మ్మాడ్కి ధరింప నెవ్వరికి మానము గానిధనుర్లలామమున్. 317

తే. ఎత్తిచూపఱు వెఱఁగందనెక్కుద్రోచి, వేడ్కఁ దెగ దివ్వ నవ్విల్లువిఱుగుచప్పు
డశనిగతి యైన మూర్ఛిల్లి రచటిజనులు, జనకకౌశికరామలక్ష్మణులు దక్క.

వ. తదనంతరంబ మాతండ్రి సంతోషంబునం బొదలి రఘుపతిభుజబలంబు ప్రశంసించి నీ వింక నిక్కన్యం బరిగ్రహింపు మని పలికిన దశరథానుమతంబు వలయు ననుటయు నమ్మహీపతి రావించి నన్నిరాజన్యునకు ధర్మపత్నిం జేసి నాచెలియలి నూర్మిళ నీసుమిత్రాపుత్రునకు నిచ్చె నని యిట్లు స్వయంవరప్రకారంబు సెప్పిన నమ్మునిపత్ని సీతపలుకు లాలించి పడంపడి భానుమండలం బపరశిఖరిశిఖరతిరోహితం బగుటయుఁ గనుంగొని. 319

చ. చెలఁగఁ దొడంగె నీడములఁ జేరి విహంగము లాశ్రమాంఘ్రిపం
బుల కుదకంబు వోసి మునిపుత్రులు వచ్చెద రోలి వేదికా
తలములఁ బొందెదుర్ మృగవితానము లబ్జిని నిద్రవొందెడిం
దెలువుల మ్రింగుచుం దమము దిక్కులఁ గప్పెడి నంత కంతకున్. 320

క. కలయ నిశాచరసత్త్వం,బులు దిరిగెడు హోమధూమపుణ్యామోదా
మిళితానిలములు మెలఁగెడు, వెలిఁగెడుఁ జుక్కలును దోఁచె విధుమండలమున్.

ఉ. ఇంక లతాంగి రాముకడ కేను గనుంగొనుచుండఁ గుంకుమా
లంకృత వై వినూతనవిలాసముతోఁ జను మన్న నంగరా
గాంకితకాంతి నొప్పెసఁగి యమ్మునిపత్నియుఁ జూచుచుండ న
ప్పంకరుహాక్షి వచ్చి జనపాలున కంత తెఱంగు చెప్పినన్. 322

క. విని సతి నవసౌందర్యముఁ, గనుఁగొని మది నలరి నృపశిఖామణి యయ్యా
మిని నచటఁ బుచ్చి వేగినఁ, జనుదెంచి కృతాగ్నిహోత్రసమయం బయినన్.

చ. మునిచరణాంబుజంబులకు మ్రొక్కిన దీవన లిచ్చి తండ్రి యి
వ్వనభువి ఘోరరాక్షసులవారితు లై చరియింతు రిత్తపో

ధనులు పలార్థ మై చనుపథంబున నేమఱ కేఁగు మన్యకా
ననమున కన్న నత్తపసినాయకు వీడ్కొని సమ్మదంబునన్. 324

ఉ. రాజకిరీటకీలితవిరాజితనూతనరత్నరాజినీ
రాజనమంగళాచరణరంజితపాదసరోజ ఖడ్గధా
రాజయలభ్యమానరుచిరద్యుతిమన్మణిశాతకుంభ వి
భ్రాజితసద్వితీర్ణ రిపుపార్థివఖండన కీర్తిమండనా. 325

క. భూరిభుజార్గళలసదసి, ధారాచలితప్రతాప దహనమహాదు
ర్వారశిఖాంతరనిపత, ద్వీరారికుమారశలభ విక్రమసులభా. 326

మా. వినయగుణవిశాలా విశ్రుతాచారలోలా
వినుతశుభచరిత్రా విద్వదంభోజమిత్రా
ఘనవిజయధురీణా కామినీపంచబాణా
కనకకుధరధీరా కాచమాంబాకుమారా. 327

గద్యము. ఇది సకలకలావిశారద శారదాముఖముకురాయమాణసారస్వత భట్ట
బాణనిశ్శంక వీరమారయకుమార కుమారరుద్రదేవప్రణీతం బైన శ్రీరామా
యణంబునం దయోధ్యాకాండంబు సర్వంబు నేకాశ్వాసము. 328

శ్రీ ర స్తు.

భా స్క ర రా మా య ణ ము.

ఆ ర ణ్యా కాం డ ము.

శ్రీహిత నయవిలసితవా
ణీహితమృదువచన ధారుణీహితగుణసం
దోహ త్రివిక్రమవిక్రమ
సాహస నగధైర్యసార సాహిణిమారా. 1

ఉ. పుణ్యచరిత్రుఁ డత్రిమునిపుంగవు వీడ్కొని రాముఁ డంచితా
గణ్యగుణాభిరాముఁ డుపకంఠమునం జని కాంచె దండకా
రణ్యము సిద్ధసంయమివిరాజితచారుతపోనుజాతస
త్పుణ్యము నిర్మలాంబువరపుష్కరపూర్ణసరోవరేణ్యమున్. 2

మ. కని బాణాసన మెక్కుడించి ధరణీకాంతుండు కాంతారమం
డనకల్పం బగునాశ్రమాంతతరువాటం బట్టు సొత్తేరఁగా
మును లేతెంచి నమస్క్రియామహితులై మోదంబుతో మీర లీ
దిన మిచ్చో వసియింపుఁ డన్నఁ జని రాతిథ్యార్థ మప్పార్థివుల్. 3

వ. తదనంతరంబ తపోధను లుచితసత్కారంబుల వారలం బూజించి వినయంబున.

ఆ. నృపతి దలఁపఁ బూజనీయుండు మాన్యుండు, దండధరుఁడు గురుఁడు ధర్మనేత
పతియు శరణదుండు బంధుండు గావునఁ, దండ్రి మమ్ముఁ బ్రోవఁదగుదు వీవు.

క. జననుతుఁడై జనవల్లభ, జననాయకుఁ డింద్రునందుఁ జతురంశములం
గొని ప్రజలం బాలింపను, ననుపమభోగంబు లంద నర్హుం డెందున్. 6

తే. ఊర నున్న వనంబున నున్నఁ బ్రజల, నియతి రక్షింప శిక్షింప నృపుఁడె కర్త
యేము నీయేలునిలను నింపెసక మెసఁగ,నునికి నీచేత రక్షణీయులము వినుము. 7

వ. అనుచు నభినందింప రఘువరుం డారాత్రి యచ్చట నిలిచి మఱునాఁడు మునుల
నామంత్రణంబు సేసి వారిచే నెఱింగినపథంబున. 8

*క. కాకోలవ్యాకులమును, ఘూకాకులభీకరంబు ఘోరమృగవ్యా
ళాకరమును ఝిల్లీనిన,దాకర్ణనదుస్సహంబు నగుపేరడవిన్. 9

---

*క. నృపచూడామణి రాఘవుఁ, డపరిమితక్రోడమహిషవారిభల్లూక
ద్వీపశరభచండగండక, విపులమహావిపినములఁ బ్రవేశించి తగన్. అని పా.

చ. అనుజుఁడు సీతయుం మిగుల హర్షమునం జనుదేరఁ బద్మలో
చనుఁడు రఘూద్వహుండు మృగసంఘములం నిజచాపశింజినీ
ధ్వనులఁ దొలంగఁ దోలి సుపథంబుగఁ జేయుచు నేఁగి ముందటం
గనియె మహామునీశ్వరనికాయనివాసతపోవనంబులన్. 10

తే. కనియుఁ దమ్ముఁడు దానును గార్ముకంబు
లెక్కు లటు డించి వినతులై యేఁగి మ్రొక్కి
చేరి మును లెల్లఁ బూజింప గారవమున
నచట నా రాత్రి నిలిచి యహర్ముఖమున. 11

క. జనపతి ప్రియ మెసలారఁగ, మునివరులకు నెల్లఁ జెప్పి మ్రొక్కుచుఁ దగ వీ
డ్కొని జనకరాజపుత్రియు, ననుజన్ముఁడు గదిసి తోడ నరుదేరంగన్. 12

చ. చని చని దట్టమై యిసుము చల్లిన రాలనిఘోరకాననం
బునఁ గని రొక్కచో నెదుర భూధరసన్నిభకాయు నుగ్రలో
చను నతిదీర్ఘదంష్ట్రుఁ గరసంభృతశూలుఁ గఠోరనాదగ
ర్జనభయదాట్టహాసు మునిసంఘవిరోధు విరాధు నుద్ధతున్. 13

—శ్రీరాముఁడు విరాధునిఁ జంపుట.—

సీ. శరభసింహవ్యాఘ్రచయములగుదులు భు,జాభీలశూలమునందుఁ గ్రాల
దాడల నిరుదెసఁ దనరి వక్రములైన, బలితంపుఁగోఱలు తెలుపు నిగుడఁ
దపనరథాంగవృత్తములైన కన్నుల, నెండ చండంబుగా నిండి పర్వఁ
*గహగహ యనియెడు కటికిచప్పుడు పర్వ, చప్పుడు బ్రహ్మాండ మప్పళింప
సమదభంగిఁ గదిసి జానకిఁ బట్టి శీ,ఘ్రముగఁ జంకఁ దాల్చి రభసగమన
చరణఘాతచలితసర్వంసహాచక్రుఁ, డగుచు రాముఁ గదిసి యార్చి మఱియు.

వ. క్రోధంబున విరాధుం డిట్లనియె. 15

క. ధనురస్త్రఖడ్గధారుల, వనితాసహచరుల ధర్మవర్తనుల మిముం
దునుముదు నెత్తురుద్రావుదు, నను వినరె విరాధు ననుచు నవ్వుచు మఱియున్.

క. మునిమాంసభోజినై యి, వ్వనమునఁ జరియింతు నేను వచ్చినమాయా
మునులం మిమ్ము సహింతునె, వనితారత్నంబు మనుజవర యర్హంబే. 17

వ. అని పలుకునిశాచరునంకోపరిభాగంబునం బవనవేగంబునం గదలుకదళివి
ధంబునం బులిబారిం బడి బెగడుహరిణికరణిఁ గంపంబు నొందునక్కురంగన
యనం గనుంగొని దీనవదనుం డయి కౌసల్యానందనుండు సుమిత్రానందనున
కిట్లనియె. 18

చ. ఘనతరకార్ముకంబుఁ బటుకాండచయంబును గేల నుండ నా
తనువునఁ బ్రాణముం గలుగఁ దమ్ముఁడ యిద్దశ పొందెఁ జూచితే

* కహకహ యనియెడు ♦ కంఠనిర్గత మైన, చప్పుడు బ్రహ్మాండ ♦ మప్పళింప.

జనకతనూభవం బరమ§సాధ్వి నిరంతరభాగ్యలీలలం
దనరినమత్ప్రియన్ దశరథ§క్షితినాథునముంగుఁగోడలిన్. 19

క. అని పలికి వినుము లక్ష్మణ, జనకజదైన్యంబు సూడఁ § జాలుటకంటెన్
ఘన మగుశోకము నాకెం,దును లేదంబ ప్రియ మందఁ § దొఱఁగెదఁ దనువున్.

తే. ధరణిరాజ్యముగోల్పోటుఁ § దండ్రిచావు, నిష్టబంధువియోగంబు § దుష్టయాతు
నిష్ఠురారణ్యవాసంబు § నేఁడు నాదు, దేహదాహంబు సేసె వై§దేహికతన. 21

మ. అని బాష్పాకులలోచనుం డగుచు దై§న్యం బొందుచున్నం గనుం
గొని సౌమిత్రి మహాభుజంగముగతిం § గ్రోధోగ్రనిశ్వాసము
ల్దనరం గంపముతోడ ని ట్లనియె నే§లం గూల్చెదన్ వీని నే
విను మీతుచ్ఛుఁడు నీకు నెంత తలఁపన్ § వీరోత్తమగ్రామణీ. 22

తే. నాఁడుభరతుపైఁ బుట్టిన§వేఁడికోప, మగముపై వజ్రవజ్రంబు § నిగుడఁజేయు
నట్లు నేఁడు వుచ్చెద నిద్దు§రాత్ముమీఁదఁ, దఱచుకీలాలధారలు § ధరణిఁ దొరఁగ.

చ. కనలుచు రుక్మపుంఖవిశి§ఖంబుల నే డిట వానివక్షమే
సిన నవి యుచ్చి పాఱి తద§సృక్పరిషిక్తము లై వెలింగ వాఁ
డును వడి వైచె నార్చుచుఁ గ§డుం బెనుమంటలు మింట నెక్కొనం
గనదురువిస్ఫులింగములు § గ్రక్కుమహాశనిఁ బోలుశూలమున్. 24

తే. అదియు సౌమిత్రి కభిముఖం § బగుచు నిగుడఁ
గనలి రాముఁడు దాని ము§క్తునియలుగను
రెండుబాణము లెడ నడ§రించి యొక్క
కడిఁదివాలమ్ము వానివ§క్షమున గ్రుచ్చె. 25

వ. మఱియును. 26

శా. సక్రోధుం డయి రాముఁ డప్పుడు భుజా§సంరంభ మొప్పార వ
జ్రక్రూరాస్త్రము లైదు శీఘ్రముమెయిన్ § సంధించి నానామను
ష్యక్రవ్యాదు విరాధు నేయుటయు వ§క్షం బుద్ధతిం గాఁడి ని
ర్వక్రక్రీడఁ బగిల్చి యుచ్చి చనినన్ § వాఁ డంతఁ బో కుద్ధతిన్. 27

వ. జానకి డించి. 28

మ. కదియం బాఱి నృపాలసూనులభుజా§గర్వంబు గైకోక బ
ల్లిదుఁ డై డగ్గఱి యుగ్రరోషమున దో§ర్లీలాసముల్లాసి యై
పొదువం బట్టి వహించె మూఁపుల మహా§భూమీధ్రశృంగంబులం
దుదయాదిత్యుఁడు నిండుఁదున్ వెలుఁగున§ట్లొప్పారి రయ్యుద్ధతున్. 29

ఉ. అత్తఱి మిన్ను ముట్టినమ§హాసురుమూఁపులు గ్రుంగ లావు మై
నొత్తిన వాఁడు నొచ్చియు మ§హోద్ధతితో నతిఘోరమూర్తి యై
యెత్తుకపోవఁగా నృపతి § యేఁగఁగ నిమ్మొట కేఁగెనేని వీఁ

డెత్తెరు వేఁగ నత్తెరువ యిష్టము పో మన కంచు నుండఁగన్. 30

క. కనుఁగొని జానకి దానవు,ఘనబలమునఁ జిక్కె ననుచుఁ గాకుత్స్థునిఁ ద
మ్మునిఁ బనవి యధికశోకం,బున మూర్ఛిల్లుటయుఁ జూచి పొగు లొందవి వెసన్.

స్ర. సంభూతక్రోధఘోర జ్వలనపరిగత స్వాంతుఁడై విస్ఫురత్సం
రంభం బేపార రామ ప్రభుఁడు ననుజుఁడున్ రాక్షసాధీశుబాహు
స్తంభంబుల్ ద్రుంచి ఖడ్గోగ్రతరుచు లెసఁగన్ దాఁటి రవ్వైరి గూలెన్
శుంభద్దంభోళిధారా చ్యుతవిపులగురు క్షోణిభృత్పాతభాతిన్. 32

వ. ఇవ్విధంబునం గూలియు ననేకజంతువులతోడం గూడ నచ్చెరువ భూరుహంబు
లును బోదలును జదియం బొరలునయ్యసురం బొలియింపమి కర్జంబు గా దని
కదిసి నిర్ఘాతపాతవజ్రప్రహారంబులం బోనిపిడికిళ్లను జానుకూర్పరఘాతంబులను
నొప్పించినం బ్రాణవ్యయసమయంబున వాఁడు తలయెత్తి రఘునందనుం గనుఁ
గొని పేరెలుంగున మీ రెవ్వ రెచ్చోటి కరుగుచున్నవారు నావుడు నన్నరేం
ద్రుం డేము సూర్యకులవరేణ్యుం డగుదశరథునితనయులము రామలక్ష్మణు లను
వార మని చెప్పి నీ వెవ్వండ విట్లు ఘోరాకారంబు గైకొని యీమహారణ్యం
బునం జరియింపఁ గారణం బేమి మా కెఱింగింపు మనిన నారాక్షసుం డి ట్లనియె.

క. జననాథ యేను దుంబురుఁ, డనుగంధర్వుఁడను రంభ కనురక్తుఁడ నై
యెనసి తనుఁ గొలువ మఱచిన, ధనదుఁడు శపియించె నంతఁ దనువిదియయ్యెన్.

మ. పటుశాపాహతి యస్మదీశుఁడు భవ ద్బాణంబు ప్రాణంబు లో
క్కొటఁ దూలించిననాఁడు గల్గు ననుచుం గోపోపశాంతిం బరి
స్ఫుటనాదంబునఁ బల్కె నాఁ డది రఘు క్షోణీశ సిద్ధించె నా
డట నేఁ గ్రమ్మఱ నీనిమిత్తమున గం ధర్వత్వముం బొందెదన్. 35

చ. ఇచటికి సార్ధయోజన సమీపమునన్ శరభంగుఁ డున్నవాఁ
డచలతపోవిభూతి గల యమ్మునిముఖ్యుఁడు గారవించి మి
మ్ముచితవిధంబులం బ్రియము లొందఁగఁ జేయుఁ దదాశ్రమంబునం
బ్రచురకుతూహలంబు జన పాలతనూభవ మీకుఁ జేకుఱున్. 36

ఉ. ఏను మదీయలోకమున కేఁగెద నింక నరేంద్రచంద్ర యీ
మే నధికప్రయత్నమున మేదిని నొక్కెడఁ బాఁతిపెట్టఁగా
నానతియిమ్ము లక్ష్మణుని కంచుఁ గరంబులు మోడ్చి మ్రొక్కుచున్
ఫేనిలరక్తపూరములు పెల్లుగ ముక్కున నోరఁ గ్రక్కుచున్. 37

శా. రక్షోదేహము వీడి తుంబురుఁడు పూ ర్వస్థానముం బొంద రా
మక్షోణీపతిపన్పునన్ వనమహీ మధ్యంబునం దొక్కచోఁ
నిక్షేపించె వృకాదిసత్త్వములకు న్భేదింప రాకుండఁ ద
ద్రక్షోగాధకృతావటంబున సుమి త్రాపుత్త్రుఁ డగ్గాత్రమున్. 38

వ. తదనంతరంబ రఘువరుండు జనకనందనం దేర్చి లక్ష్మణుం గనుంగొని. 39

చ. ఇది కడుఘోర మైనవన మిక్కడ నక్కడఁ దాపసోత్తముల్
మెదలరు దుష్టరాక్షససమీపము గావున నింక నిందు ని
ల్చెద మనరాదు తుంబురుఁడు సెప్పినయాశరభంగునాశ్రమం
బది మనకున్ నివాస మగు నందుల నేఁడు వసింత మిమ్ములన్. 40

వ. అని పలికి. 41

మ. ధరణీపుత్త్రిఁ బ్రమోదపూరభరితాత్మం జేసి నానావిధా
ధ్వరసంగున్ శరభంగుఁ జూచుటకుఁ జిత్తం బుత్సవం బొంద భా
స్కరవంశాగ్రణి యేఁగి కాంచె నచటన్ జంభారి రంభాదిని
ర్జరనారీకరచామరోద్భవమరుత్సంచారలోలాలకున్. 42

సీ. హరితవర్ణము లగునశ్వసహస్రంబు, పూనినవరదివ్యయాన మొప్ప
నిరువదియేనువత్సరములప్రాయంబుఁ, గాయనిసురకోటి బలసి కొలువ
సాంద్రచంద్రాతపచ్ఛాయలఁ జల్లుచు, ధవళాతపత్త్రంబు దనరి మెఱయఁ
గనువెప్పవెట్టని తనవేయికన్నులు, నెఱివిరిదమ్ములనెరసు దెగడ
నమరనయ్యింద్రుఁ జేరంగనరుగఁ దలఁచు, రాము నెన్నికయెఱిఁగి సుత్రాముఁ డరిగె
నధికవనవాసపరిగతాయాసఖిన్ను, నిమ్మహాత్ముని నిటు చూడ నేల యనుచు.

తే. అంత శరభంగుఁ జేరంగ నరిగి రామ, చంద్రుఁ డమ్మునిపుంగవుచరణములకుఁ
బ్రణతుఁడై నన్మునీంద్రుండు ప్రణుతితోడ, నర్చనములీయఁగై కొని యతనిఁ గొలిచి.

—— శరభంగమహామునిదర్శనము. ——

వ. ఉన్నయెడ నమ్మునీశ్వరుం డతనితో ని ట్లను సురేశ్వరుండు దన్నుఁ బరమతపో
లబ్ధం బైనయుత్తమలోకంబునకుం దోడ్కొని పోవం జనుదెంచుటయు నేను
భవదీయాగమనం బెఱింగి నీకు నాతిథ్యం బొనరింపం దలంచి నిలిచితి నిఖిలలోక
పూజ్యుండ వగునిన్నుం బూజించుటకంటెఁ గర్తవ్యం బెయ్యది యెయ్యది గోరిన
మత్తపోబలంబునం గల్పించి నీకు సమర్పించెద ననుటయు రామచంద్రుండు. 45

క. మునివర నీవు కరుణ ననుఁ, గనుఁగొనుటయ చాలు నింతకంటె శుభం బెం
దును గలదె మీయనుగ్రహ, మున సర్వము నాకు సులభములయె ప్రొద్దున్.

క. ఇయ్యడవిలోన నిలువఁగ, నెయ్యెడ తగు మాకు నచ్చో టెఱిఁగింపుఁడు నే
నయ్యెడన నిలిచి కొలిచెద, నెయ్యంబున నచటిమునుల నిచ్చలు ననినన్. 47

క. ఘనపుణ్యుండు సుతీక్ష్ణుం, డనుముని యెఱిఁగించు మీకు నర్హం బగున
వ్వన మమ్మునియావాసం, బును నిన్నది దాఁటి యరుగఁ బొడగాన నగున్. 48

చ. అని యెఱిఁగించి యయ్యనఘుఁ డగ్నిముఖంబున నింద్రుపీటికిం
జనియె రఘూద్వహుండు నిట జాహ్నవి దాఁట నెదుర్కొనెం దపో
వనవనజాకరప్రకరవారిరుహోత్పలసౌరభావలీ

వనరుహవల్లరీకుసుమవాసితమందసుగంధవాయువుల్. 49

వ. తత్సమయంబున. 50

సీ. అక్కానఁ గలిగినయఖిలతపస్వులు, చనుదెంచి శ్రీరామచంద్రుఁ గాంచి
యమ్మహీపాలుండు ననుజుండు సీతయు, మ్రొక్కిన దీవించి ముద మెలర్పఁ
గొనియాడి యోరామగుణధామ మమ్ము నీ, వరయంగ వలదె యీయడవిలోనఁ
దాపసవర్యులఁ బాపాత్ము లగుదైత్యు, లుడుగక చంపఁగఁ దొడరి రనినఁ
జాల శోకించి యమ్మహీపాలుఁ డనియె
నెచట దైత్యులు మెలఁగెద రచటఁ గదిసి
నీచ మడఁగింతు మీ కెట్టుఁ బ్రియము సేయఁ
గనుటఁ బోలునె వే ఱొక్కపనియు మాకు. 51

క. అని పలికిన ముని లందఱు, ననుపమమోదమునఁ బొంది రమ్మాటలు మా
నినపిదప సీత రాముని, వినయంబునఁ జేరి యొరులు వినకుండంగన్. 52

క. ఘోరముగ నిట్లకారణ, వైరముఁ బూనంగఁ దగునె వసుధాధిప యీ
యారణ్య లయినదనుజుల, తో రాయిడిఁ గొనుట మేలె దోర్గర్వమునన్. 53

క. పగ యెట్టివారిమనముల, వగఁ బుట్టింపంగఁ జాలు వలవని వైరం
బగునే పూనఁగ నెందును, జగతీశ్వర హింస దలఁప సద్ధర్మంబే. 54

సీ. మునిపతి యొక్కండు ముదమునఁ దప మర్థి, నాచరింపఁగ విఘ్నమాత్మలోఁ
నూహించి సురపతి యొకరాజరూపుఁడై, యడిదంబుఁ జేకొని యరిగి మ్రొక్కి
యిదె యేను బోయి వచ్చెద ఖడ్గ మందాఁక, నిది పట్టుఁ డని చేతి కిచ్చి చనిన
నతఁ డూర కుండక యయ్యసి జళిపించి, వేడ్కఁ దీఁగలు చెట్లు వ్రేయఁదొడఁ
నంతకంతకుఁ దద్వ్యసనాతిశయతఁ, గ్రూరమతి జీవహింసావిహారలీలఁ
దిరిగి దుర్జయుఁడై పోయె నరవరేణ్య, వింటి నీకథ నొకవృద్ధవిప్రుచేత. 55

ఉ. నీవు కృపావిధేయుఁడవు నిష్ఠమెయిం దప మాచరింపఁగా
నీవనభూమి సొచ్చి యిటు లేటికిఁ గ్రూరత నీకు మున్ను దై
త్యావళి కీడు సేసెనె జనాధిప యన్న నతండు ప్రీతి న
ద్దేవిహితంబు భక్తియు నుతించి సతీ విను మేను జెప్పెదన్. 56

ఉ. శిష్టహితంబు దుష్టజనశిక్షయుఁ జేయనిరాజు రాజె యు
త్కృష్టతపస్వికోట్లను వధించునిశాటులఁ జంపకుండినం
గష్టత రాదె నాకు గుణగణ్యావు ధర్మపథంబు నీకు న
స్పష్టమె యిట్టు లేల యనఁ బంకరుహాయతచారులోచనా. 57

క. అని యొడఁబడఁ జెప్పి మహా, మునిసంఘముతో సుతీక్ష్ణమునిపాలికిఁ దా
జనపతి చని మ్రొక్కినఁ ద, ద్వినతికి దీవించి యతఁడు వికసితముఖుఁ డై. 58

ఉ. ఎంతయుఁ బ్రీతితోఁ గదిసి యెత్తియుఁ గౌఁగిటఁ జేర్చి నిర్మల
[1]స్వాంతుని నమ్మహీవిభుని సంభ్రమ మొప్పఁగఁ బూజసేయ న
త్యంతముదంబునన్ నిలిచి తద్దిన మమ్మునియింట విందు లై
రంతఁ బ్రభాత మైన మును లందఱుఁ గ్రంకుగఁ జేరి రామునిన్. 59

ఉ. రామ శమాభిరామ రఘురామ యశోధనకామ దోర్బలో
ద్దామ యనేకనామ నృపతారకసోమ సమగ్రశౌర్యసు
త్రామ పటుప్రతాపబలధామ వినిర్జితకామ సద్గుణ
స్తోమ తపోవనస్థలులఁ జూడఁగ రమ్మిటు మాకు విందవై. 60

క. అని యొక్కొకదిన మొక్కొక,ముని తమతమ నెలవులకుఁ బ్రమోదంబునఁ దో
డ్కొని చని సంభావింపఁగ, ననఘుఁడు చరియించె సతియు ననుజుఁడుఁ దానున్.

చ. పరమతపస్వు లిమ్మెయిఁ దపఃఫలదాయకుఁ డైనయమ్మహీ
శ్వరుఁ గని యిట్లు సంతతము సంభ్రమముం దళుకొత్త నన్నరే
శ్వరుఁ గొని యాడి రవ్విభుఁడు సన్మునికోటుల నెల్లఁ గొల్చుచుం
దిరిగి యనేకదైత్యుల వధించుచుఁ బేర్మిఁ జరించె నెల్లెడన్. 62

మందకర్ణి మహాముని కథ.

క. ఇత్తెఱఁగునఁ దిరుగుచు రాజోత్తముఁ డొకచోటఁ గనియె యోజనదీర్ఘా
యత్తమగుకొలఁకుఁ గనుఁగొని, యత్తోయములందు వినియె నంచితరవముల్.

వ. [2]మఱియును. 64

శా. వీణానిక్వణనం బవార్యనినదావిస్పష్టభూషామణి
శ్రేణీమంజులశింజితంబును సుధాసిక్తోల్లసద్గానముల్
వేణుక్వాణముఁ దా నదృష్టజన మై వీతేరఁగా నారఘు
క్షోణీనాథుఁడు విస్మితుం డగుచుఁ దత్కోలాహలం బారయన్. 65

---

1. స్వాంతమతిన్ మహీపతికి సంభ్ర.

2. 64...70-వ పద్యములకు మాఱుగా వ్రాఁతప్రతులపాఠము—

మ. 'విని యన్నిటికి నెట్లు గల్గెనొకొ యీవీణానినాదంబు గా
యనినాదంబును నన్న నానృపునితో నచ్చోట వర్తించుస
న్మును లిచ్చో మును మందకర్ణుఁ డనుపుణ్యుం డొప్పి చేసెం దపం
బు నిరాహారుఁడుఁ బంచతప్తుఁడును నంభోమగ్నదేహుండు నై.

చ. అనిమిషకన్య లేగురమరాధిపుపంపున వచ్చి కొల్చి ర
మ్మునివరు నాతఁడుం గడుఁ బ్రమోదమునన్ విహరింపఁ గోరి యీ
ఘనసలిలాశయం బిచటఁ గల్గఁగఁ జేసె జలాంతరంబునం
దనుపమరమ్య మై తనరుహర్మ్య మొనర్చెఁ దపోబలంబునన్.

క. ఈనీటినడుమ బయల నమానుషతేజంబుతో నమర్త్యస్త్రీలుం

వ. తదుపాంతతపోవనంబునకుం జని యందు ధర్మభృతుం డనుమునీంద్రునకు నమ
స్కరించి విహితసత్కారంబులు గైకొనుచు నమ్మునీంద్రుం గనుంగొని. 66

చ. ఇది కడునద్భుతంబు జను § లెవ్వరుఁ గానరు తూర్యనాదముల్
ముదముగ నంబుమధ్యమున § మ్రోయుచు నుండుట కేమి కారణం
బది యెఱిఁగింపు నా కనుడు § నమ్ముని యి ట్లను మందకర్ణి య
న్సదమలపుణ్యుఁ డొక్కముని§సత్తముఁ డిందుఁ దపోబలంబునన్. 67

క. కుహరీకృతసలిలాంత, ర్గృహమున నచ్చరలతోడఁ § గ్రీడాపరతన్
విహరించుచుండు నీవిధి, మహిళాజనజనితవివిధ§మంజులరవముల్. 68

వ. ఇట్లగుటకుం గారణంబు విను మిమ్మునీంద్రుండు వాయుభోజనుండును శిలాశ
యుండు నగుచుం బదివేలవత్సరంబు లుగ్రతపంబు సేయుచున్న నగ్నిదేవుం
డాదిగా నఖిలదేవతలును నీతపంబు మనయం దొకనిపదంబున కొదవుచున్న
యది వీని కేప్రత్యూహం బొనర్ప నగు ననుచు నేవు రచ్చరలం బనుప నచ్చెలువ
లేతెంచి మదనపరతంత్రునిం జేసినం దదీయాలాపవినోదంబు లనుభవించుచు
నిజనిర్మితం బగునీసరోవరంబున నున్నవాఁ డది మొదలిదియును బంచాప్సరసం
బను పేరం బరఁగుననుచు నమ్మందకర్ణివృత్తాంతం బెఱింగించిన సంతోషించుచుఁ
బదంపడి యాశ్రమాంతరంబులకుం జని చని. 69

శా. మాసార్ధం బొకచో దినం బొకయెడన్ § మాసద్వయం బొక్కచో
మాసం బొక్కెడ వత్సరార్ధ మొకచో § మాసత్రయం బొక్కెడన్
మాసత్రిద్వయ మొక్కచో నొకయెడన్ § మాసాష్టకం బొక్కచో
నాసల్ మీఱ వసించుచున్ రఘువరుం § డయ్యైతపోభూములన్. 70

వ. మఱియు నెడనెడం బరమతపం బాచరించుచు దయాళువు లగుమహామునుల
చరణారవిందంబులకు వందనం బొనర్చుచు వారలచేతం బురాతనపుణ్యపురుష
ప్రవర్తనకీర్తనకథావితానంబులు వినుచుఁ గ్రించు లగునక్తంచరులఁ ద్రుంచుచు
నుత్తుంగంబు లగుగిరిశృంగంబు లెక్కి విహరించుచుఁ జల్లఁదనంబు వెదచల్లుచుం
దోలంకుకోలంకులకు డిగ్గుచు నాతపభయసంహారంబు లగుగహ్వరంబులం బ్ర
వేశించుచు విశాలంబు లగునదీకూలంబుల విడియుచు మధుశీకరంబు లగుకమ
లాకరంబులం గేలిసలుపుచు ఖగమృగశరణ్యంబు లగునరణ్యంబులం జొచ్చుచు న
మావృతాంతరిక్షంబు లగువృక్షంబులం జూచుచు నుత్ఫుల్లపల్లవమంజరీపుంజంబు

దాను విహరించె నతఁ డీ, గానం బాదివ్యసతుల ♦ గానం బధిపా.

క. అంచితముగ నిక్కొలనును, బంచాప్సర మందు రనినఁ ♦ బతి ముని నభినం
దించుచు వీడ్కొని యచ్చా, సంచరితుం డయ్యె నిట్లు ♦ సమ్మదలీలన్.

తే. ఎలమి నొకటియుఁ బది పది ♦ యేనుతిథులు, నాలు నాలుగు మూఁడు రెం ♦ డయిననెలలు
నొండు రెండును నేండ్లుగా ♦ నోలి మునిత, పోవనంబుల నుండె సీ ♦ తావరుండు.

లగునికుంజంబుల నిలుచుచు నడవం జనఁ ద్రోవయీక వీఁకమీఱం బెరిఁగినయీఱంబులు దూఱిపోవుచుఁ బావనంబు లగుతపోవనంబుల నిద్రించుచు నతివ్యాళంబు లగుశుండాలంబులం దోలుచు నసహ్యంబు లగుసింహంబులం దెరల్చుచు నుగ్రప్రసభంబు లగుశరభంబుల నదల్చుచుఁ బ్రచండంబు లగుభేరుండంబులం బఱపుచు నొక్కొక్కయెడఁ గఠినంబు లగుముదురువెదుళ్లఁ దొంటిం గ్రిక్కిఱిసి బెట్టొరసి పెట్లి పొగ లెగసి పేర్చినకార్చిచ్చులు రాజద్ద్రోణంబు లగువరుణబాణంబులు ప్రయోగించి యార్చి యచ్చెరువఁ దపస్వులభయంబులం దొలంగించి ప్రియంబు సేయుచుఁ గ్రొవ్వు గలమృగమాంసంబుల నిత్యంబు నాహారకృత్యంబులం దీర్చుచు నతిమనోహరస్థలంబులం బర్ణగృహంబులం గట్టి వసియించుచు ముగ్ధ లగుచెంచులం బొడగని యనురూపసల్లాపంబులు సేయుచుఁ బెరలు పగిల్చి వారలకుం దేనియ లాస నిచ్చుచు నతిదూరశాఖాశిఖలం బొల్చుపరిపక్వఫలగుచ్ఛంబులం బడనేసి మునికుమారులకుం బెట్టుచు నానావిధవిహారంబుల నానావిధవిశేషంబులు సూచుచు వనవాసనియమవ్రతవత్సరంబులలోనం బదియేండ్లు వర్తించి వెండియు సుతీక్ష్ణమునిపాలికిం బోయి. 71

చ. అం దొకకొన్నివాసరము లమ్మునిఁ గొల్చుచు నుండి యుల్లస
చ్చందనపారిజాతఘనసారకుమారకదంబనింబమా
కందతమాలతాలతిలకక్రముకార్జునభూర్జతిందుక
స్యందనసర్జఘూర్జరకసాలవిశాలవనాళిఁ జూచుచున్. 72

క. ఉన్నయెడ రామచంద్రుఁడు, విన్నప మొనరించె నుచితవినయవచనసం
పన్నత మెయి నొకనాఁడు ప్రసన్నుం డగునమ్మునీంద్రచంద్రునితోడన్. 73

చ. కమలభవప్రభావుని నగస్త్యమహామునిఁ జూడఁ బూని చి
త్తము గడు వేడ్క నూనెడు నతండు తపం బొనరించు నెందు సం
యమివర యెంతదవ్వు గల దానతి యిం డెఱుఁగంగ నన్న భూ
రమణునితోడ నమ్ముని కరంబు ప్రియం బెసలార నిట్లనున్. 74

చ. సులభవివేక కుంభజునిఁ జూడఁగ నిన్నట పుచ్చువాఁడనై
తలఁపఁగఁ గోరి తీవు గురుధర్మవినిర్మలు నుల్లసత్తపో
బలరిపుహేతిభగ్నపటుపాతకపర్వతు నమ్మునీశ్వరుం
దలఁచిన విన్నఁ బేర్కొనినఁ దత్క్షణమాత్రన పాయుఁ బాపముల్. 75

సీ. మేర చెప్పఁగరాని వారాశిజలములు, వడిఁ గ్రోలి యుదరాగ్ని నడఁగఁజేసెఁ
దపనుమార్కొని మిన్ను దాఁకినవింధ్యభూ, ధ్రముఁ గాలనేలమట్టముగఁ ద్రొక్కె
నాకాధిపతి యైననహుషునిఁ దేజంబు, గుదిచి పాముగ భూమిఁ గూలవైచె
మునులమేనులు వ్రచ్చి తినుక్రూరదైత్యును,క్క.అ మ్రింగి వాతాపి నఱుగఁ ద్రేఁచె
నక్కజంబుగ దక్కినదిక్కునందు, దివిజులకు నెల్లఁ దుల యయి తివిరి నిలిచె

నద్భుతావహ మగునమ్మహాత్మమహిమఁ, బూని వర్ణింప గోచరమే నరేంద్ర.

చ. [1]అని కొనియాడి యివ్వనమునం దనిశంబు నిశాచరుల్ తపో
ధనులకుఁ గీడు సేయుదురు తద్వ్యథ మీ కొనరించి మమ్ముఁ జే
కొను మనుచుం గఠోరతరఘోరశరోజ్జ్వలరత్నతూణముల్
ఘనతరచాపముం నిశితఖడ్గయుగంబును నిచ్చె వేడుకన్. 77

తే. అనుచు వినిపించి కుంభజునాశ్రమంబు, తెరువు సంజ్ఞాభియుక్తిమైఁ దెలియఁ జెప్పి
వీడుకొల్పినఁ గదలి భూవిభుఁడు నాల్గు, యోజనము లేఁగి ముందట నొక్కచోట.

వ. [2]రామచంద్రుండు సౌమిత్రిం గనుంగొని యిట్లనియె. 79

—అగస్త్యమహామునిమాహాత్మ్యాభివర్ణనము.—

సీ. ఇవ్వనంబునఁ దొల్లి యిల్వలవాతాపు, లనువుగ్రరాక్షసు లధికపాపు
లుండు భూసురహింస లొనరింతు రెట్లన్నఁ, బితృకార్య మొక్కటి పేరు సెప్పి
యగ్రజుం డిల్వలుం డనుజుని వాతాపిఁ, గపటమేషాకృతిఁ గైకొనంగఁ
బంచి హింసించి తత్పలల మామంత్రిత, ద్విజులకు వడ్డించి తృప్తులైన
పిదప భుక్తశేషమునకుఁ బిల్చుకరణి
నింక వాతాపి రమ్మని యిట్లు పిలువ
వాఁడు నవ్విప్రజఠరముల్ వ్రచ్చికొనుచు
నిలుకు నేతెంచుఁ జంబోతు నెలుఁగు సెలఁగ. 80

వ. ఇత్తెఱంగున ధరామరోత్తముల ననేకుల వధియించుచుఁ దత్పిశితభక్షణంబు సేయుచు నుండ నప్పాపాత్ములదుశ్చరిత్రంబులు విని యగస్త్యుం డొక్కనాఁడయ్యాశ్రమంబున కేతెంచి కపటక్షణంబు గైకొని తాదృశం బగుభోజనవిధానంబును జలిపి హస్తావసేచనానంతరంబునఁ దొల్లింటివిధంబునం దమ్మునిం బిల్వ నిల్వలుం గనుంగొని నవ్వుచుం గడుపు నజిమికొనుచు జీర్ణుం డయ్యె వాతాపి యనుచుం బలికి కృతకవిప్రుం డగునారాక్షసుం గ్రోధనిరీక్షణంబున భస్మీభూతుం గావించె నిట్లన్నిశాచరయుగళంబును బొలియించినయమ్మహాపురుషుననుజుం డిమ్మునీంద్రుండు గావున నిమ్మహాత్మునిదర్శనంబు మనకు నభ్యుదయహేతు వను

1. 77...78-వ పద్యములకు మాఱుగా

'అనుచుఁ గొనియాడి కుంభజువాశ్రమంబు, తెరువు సంజ్ఞాభియుక్తిమైఁ దెలియఁ జెప్పి
... ...' వ్రా. ప్ర.

2. 79...98-వ పద్యములకు మాఱుగా

చ. అనఘుఁ డగస్త్యుతమ్ముని మహామునిఁ గాంచి తదీయ మైనయ
వ్వనమున నాఁడు నిల్చి జనవల్లభుఁ డమ్మునిముఖ్యు భక్తి వీ
డ్కొని యట కొంచెఁ గుంభజుఁ బ్రఘూర్ణితపూర్ణమహార్ణవాంతరాం
బునివహసర్వపూరపరిపూరితవిస్తరహస్తపంకజున్.

చు లక్ష్మణానుచరుండై చనుదెంచి కుంభసంభవానుజునకుం బ్రణమిల్లి తదాచరితసత్కృతుం డగుచు నారాత్రి యచ్చట నిల్చి మఱునాఁడు ప్రయాణోచితసమయంబున. 81

తే. అమ్మునీంద్రు వీడ్కొని యగ♦స్త్యాశ్రమంబు
గదియ నేతేర రాముని ♦ నెదురుకొనియెఁ
గుసుమపరిమళోపాయన ♦ మొసఁగి హోమ
గంధబంధురుఁ డగుచున్న♦గంధవహుఁడు. 82

మ. ధరణీనాయకుఁ డప్పు డి ట్లను సుమి♦త్రాపుత్రుతో నిమ్మునీ
శ్వరుసామర్థ్యము సెప్పెదన్ విను వివ♦స్వన్మండలంబుం దనుం
దిరుగం జేయుదు నంచు మేరుగిరితో ♦ ద్వేషించి వింధ్యం బవం
ధ్యరయం బారఁగ మింటికిం బెరిఁగి య♦య్యాదిత్యు తే రాఁగినన్. 83

క. అమరహితంబుగ నీసం,యమివరుఁ డద్దెసకు వచ్చు ♦ నప్పుడు పాతా
ళమునకు దిగఁబడ నయ్యాచ,లముఁ జరణాంగుష్ఠమున న♦లఘుగతి నదిమెన్.

క. అదిమొదలు వింధ్య మిమ్ముని,పదశిక్షం బెరుఁగ వెఱచుఁ ♦ బగ లే కిచ్చో
మదవద్గజములు సింగపుఁ,గొదమలు హరిణములు పులులు ♦ గూడి చరించున్.

క. సురయక్షసిద్ధవిద్యా,ధరగంధర్వాదిదివ్య♦తనువులు మనుజుల్
ధరియించి విమానంబుల, నరుగుదు రిట దపము సలిపి ♦ యమరావతికిన్. 86

క. సురకిన్నరవిద్యాధర, గరుడోరగసిద్ధసాధ్య♦గంధర్వాదుల్
పరమప్రీతిం జనుదెం,తురు పొరిఁబొరి నిమ్మునీంద్ర♦ధూర్జటిఁ గొలువన్. 87

క. వనవాసశేష మే ని,వ్వనమున నీయనఘుపాల ♦ వర్తించెద నిం
పెనయ మనరాక లక్ష్మణ, మునిపతి కెఱిఁగింప నరుగు ♦ ముందట ననినన్. 88

వ. అరిగి తదాశ్రమద్వారప్రదేశంబున నిల్చి లక్ష్మణుం డగస్త్యశిష్యు నొక్కనిం గాంచి నిజాగమనాభిధానంబులు సెప్పి మునీంద్రునకు విజ్ఞాపనంబు సేయు మనవుడు నక్కుమారుం డగ్నిశరణంబునకుఁ బోయి ముకుళితకరకమలయుగళుం డగుచు నమ్మహాత్మున కి ట్లనియె. 89

క. మునిజనవల్లభ దశరథ, జననాయకసుతుఁడు రామ♦చంద్రుఁడు మిమ్ముం
గనుఁగొనఁ జనుదెంచెఁ దపో,వనికాద్వారమున నున్న♦వాఁ డయ్యనఘున్. 90

వ. కొలిచి సీతాలక్ష్మణు లేతెంచినా రని విన్నపంబు సేయుటయుఁ దన కచట నిలు

చ. కని కడుభక్తి మ్రొక్కుటయు ♦ గారవ మొప్పఁగఁ గౌఁగిలించి తా
మును దనుఁ గొల్చియున్న ముని♦ముఖ్యుల కెల్లను రామచంద్రుస
ద్వినుతగుణావలుల్ ప్రకట♦విస్తరభంగిఁగఁ జెప్పుచుం బ్రియం
బునఁ గొనియాడుచున్ వివిధ♦పూజలఁ దృప్తులఁ జేసె నెమ్మితోన్.

వ నేటి కరుగుదెంచుఁ గాఁ గనుచుఁ బలుక నమ్మునిశిష్యుండును మగిడి వచ్చి సౌ
మిత్రిం బురస్కరించుకొని చనుదెంచు రామచంద్రుం గనుంగొని. 91

క. జననాయక మిమ్ముం దోడ్కొని రమ్మని మమ్ముఁ బనిచెఁ । గుంభజుఁ డింకం
జనుదెం డనుడుఁ దదాశ్రమవనముఁ బ్రవేశించి యద్ది। వాకరతేజున్. 92

క. కని యప్పుడు కౌసల్యాతనయుఁడు సౌమిత్రితోడఁ । దత్సామర్థ్యం
బనురక్తిం గొనియాడుచుఁ, జని యాసంయమివరేణ్యు। చరణంబులకున్. 93

వ. నమస్కారంబు సేయుటయు నమ్మహాభాగుం డాశీర్వదించుచు నక్కుమారుల
నెత్తి కౌఁగిటం జేర్చి మూర్ధాఘ్రాణంబు నొనరించి పురోభాగంబునం బ్రణత
యైనసీతాదేవి నభినందించి యమ్మువ్వుర నుచితప్రకారంబులఁ గూర్చుండ నియో
గించి కుశలం బడిగి ముదితహృదయుం డగుచు నిజశిష్యునిం గనుంగొని. 94

క. సురవరులకంటెఁ బూజ్యుం, డరయఁగ నీపురుషవృషభుఁ । డట్లగుట గృహో
త్తరునకు నీహావి వేల్చిన, చరుశేషముఁ దెచ్చి పెట్టు । సంభావనతోన్. 95

క. విను మతిథి గృహంబునకుం, జనుదెంచినఁ దనకు దొరకు। శక్తిం బూజిం
పనిదుర్మతి నిజమాంసాశనుఁ డగుఁ బరలోకమున న। సత్సాక్షిగతిన్. 96

వ. అని పలికి నియమింప నమ్మునికుమారుం డవ్విధం బాచరించెఁ దదనంతరంబ
వానప్రస్థవిధిప్రకారంబున నమ్మునిపుంగవుండు పూజించి. 97

చ. కలశభవుండు రామునకుఁ । గౌతుక మొప్పఁగ దివ్య మైనయు
జ్జ్వలఘనఖడ్గయుగ్మమును । వైష్ణవ మైనశరాసనంబుఁ బెం
పలరునమోఘసాయకము । లక్షయతూణయుగంబు నిచ్చి నీ
వలసినవానిఁ గోసు మని । వారణ నిత్తు నరేంద్ర నావుడున్. 98

క. అన్నియు మీకృపఁ గడుసం, పన్నంబుల మాకు నునికి। పట్టుగ నిట మీ
రెన్నల వానతియిచ్చెద, రన్నెలవున నిలుతు మేను । ననుజుఁడు సతియున్. 99

క. అనుటయు నిచటికి దక్షిణమునఁ బంచవటం బనంగ । మోదావహ మై
తనరుచు గౌతమిచేరువ, వన మొప్పగు నందు నిలువు । వసుధాధీశా. 100

—జటాయుదర్శనము.—

క. అని పలికినఁ దగ వీడ్కొని, జనపాలుఁడు లక్ష్మణుండు । జనకాత్మజయుం
జనఁ జన నొక్కెడ ముందటఁ, గని రద్భుతమూర్తి యైన। ఖగపతి నొకనిన్.

సీ. బలితంపుఱెక్కలు । గలిగినమైనాక,కుధరంబు మీఱిన। గొప్పమేను
గండభేరుండాది। ఖగములఁ గబళించి, వ్రక్కలు గావించు। వలుఁదముక్కు
నుదయార్కబింబంబు। నురుదీప్తిఁ గప్పెడు,ఖరదృష్టిఁ బెంపారు। కన్నుఁగవయు

క. జనవరునకు లక్ష్మణునకు, జనకసుతకుఁ గందమూల। శాకాదిక మై
మునిమాననీయ మగుభో, జనమునఁ బరితుష్టి సేసి । సముచితభంగిన్.

చ. కలశభవుండు రామునకుఁ ... ... వ్రా. ప్ర.

వజ్రాయుధంబుఁ గ్రొవ్వాఁడిమి మెచ్చని, ఖరనఖంబుల నొప్పు చరణయుగముఁ
దనదుసత్త్వంబు దెలుపంగఁ దనరునట్టి, యమ్మహాఖగము నృపాలుఁ డంతఁ జూచి
యేను మీ తండ్రిసఖుఁడ రాజేంద్రచంద్ర, యరుణపుత్త్రుండ నన్ను జటాయువండ్రు.

క. అనుడు నెదుర్కొని రాఘవుఁ, డనుజన్ముఁడుఁ దాను నుచితమగు మాటలఁ బెం
పునఁ బక్షినాథు నెయ్యము, వినయముఁ గొనియాడె నతఁడు వెండియు భక్తిన్.

చ. వితతగిరీంద్రశృంగముల వేడుకఁ జూడఁగఁ గోరి నప్పు డ
ద్భుతముగ మిమ్ము మోచికొని పోయెద జానకి కాపు వెట్టినన్
సతతముఁ గాచియుండెద వెసం జని చేసెద నెంత దవ్వునం
దతిశయ మైనయట్టి పని యైనను బొచ్చెము గాదు రాఘవా. 104

క. అఱువదివేలేండ్లిద్ధర, మెఱయంగా నేలినట్టి మీ తండ్రికి నే
నఱలేని సఖుఁడ నెమ్మెయి, మఱతునె యీ రాజసుతుల మాన్యుల మిమ్మున్.

తే. అరిది యగు మేలు వినఁగఁ దా ననుభవింప, నేను వెలిగాఁగ నొల్లని వాని కీర్తి
ధన్యు నా సఖు దశరథుఁ దలఁపఁగంటిఁ, బరమపుణ్యుల మిముఁ జూడఁ బడయఁగంటి.

వ. [1]అనవుడు. 107

క. క్షితిపతి విహంగపతి నం, చితమతిఁ బూజించి తముఁ జేసిన యూన
త్కృతిఁ గైకొని తజ్జననం, బతికౌతుకబుద్ధి నడుగ నతఁ డిట్లనియెన్. 108

క. విదితంబుగ విను మెఱిఁగిం, చెద మజ్జననక్రమంబు సృష్టికి మొదలం
బదునెనమండ్రు ప్రజాపతు, లుదయించిరి వారు సలఘు లుజ్జ్వలతేజుల్. 109

వ. వా రెవ్వ రంటేనిఁ గర్దముండును విక్రీతుండును శేషుండును సంశ్రయుండును బహుపుత్త్రుండును స్థాణుండును మరీచియు నత్త్రియుఁ గ్రతువును మహాబలుండును బులస్త్యుండును బులహుండును బ్రచేతసుండును దక్షుండు నాంగిరసుండును వివస్వంతుండు నరిష్టనేమియుఁ గశ్యపుండు ననువార లందు దక్షప్రజాపతి కఱువండ్రు దుహితలు జన్మించి రక్కన్నియలందుఁ బదుమువ్వురను గశ్యపుండు పరిగ్రహించె నున్నవారల ధర్ముండును సోముండు ననుమహాపురుషులు వరియించి రక్కశ్యపపత్న్ను లగువార లదితియు దితియు దనువును గాళియు నరిష్టయుఁ గపయు సురసయు సురభియు వినతయుఁ గద్రువయు వ్యాఘ్రియుఁ గ్రోధవశయుఁ దామ్రయు ననువార లందు నదితికి నాదిత్యులును రుద్రులును దితికి దైత్యులును దనువునకు నశ్వగ్రీవుండును గాళికి నరకకాలకులును గంధర్వులు నప్సరసలు నరిష్టకు సిద్ధులును గపకు రక్షుండును ననం బుత్త్రు లుదయించిరి సురభికి రోహిణియు గంధర్వియుఁ గ్రోధవశకు మృగియు మృగమందయు హరియు భద్రయు మనువును భూతయుఁ గపియు దంష్ట్రయు శ్వేతయు సురసకు నిరయు వనస్పతియు వనస్పతికి వృక్షలతావీరున్మాతలు మువ్వురును దామ్రకు శ్యే

1. 107 మొదలుగా 111 వఱకుఁ గలపాఠము వ్రాఁతప్రతులందుఁ గానిపింపదు.

నియు భాసయుం గ్రౌంచియు ధృతరాష్ట్రియు శుకియు ననుకూఁతులుం బుట్టిరి
కద్రువకు నాగసహస్రంబులును సురసకు నేకశిరంబు లగుసర్పంబులు నూఱు
నుద్భవించె వినతకు నరుణుండును గరుడుండు ననువిహంగమప్రముఖు లుద
యించి రందు. 110

క. ఏనును సంపాతియునుం, గా నరుణున కుదితుల మగుఖగముల మనుజుం
డైనజటాయు వనెడువాఁ, డేనును బుత్త్రులము శ్యేని కే మిరువురమున్. 111

ఉ. బాంధవ మొప్ప నిట్లు తగఁ బల్కినపక్షిపతిం బ్రియోక్తిసం
బంధ మెలర్ప వీడుకొని బాహుబలోద్భటశక్తిశౌర్యగ
ర్వాంధవిరోధిభూభృద్భిదురాయుధుఁ డావిభుఁ డేఁగె నల్లతా
గ్రంథులకుంజపుంజములు గల్గినపంచవటంబుచెంతకున్. 112

క. చని యచ్చట ననుజన్మునిఁ, గనుఁగొని యొకపర్ణశాల గావింపు మనా
మన మిచ్చట నిటమీఁదట,వనవాసదినంబు లుండవలయుం బ్రీతిన్. 113

మ. అనినన్ వాస్తువిధిజ్ఞతం బరశుదాత్రాదిద్రుమచ్ఛేదసా
ధనముల్ గైకొని భూరిపర్ణతృణసంతానంబు ఛేదించి చ
య్యన సంధించి యమర్చి కట్టినతదీయాగార మున్నంతఁ జూ
చి నరేంద్రుండు నిజానుజుం బొగడి చేర్చెం గౌఁగిటం జిక్కఁగన్. 114

క. ఆమందిరంబుచెంతను, రామానుజుఁ డొక్కయిల్లు రచియించి నయ
శ్రీమహితుం డై సేవగ, లేమఱక మహీశుఁ గొల్చె నెంతయు భక్తిన్. 115

చ. బహుమృగమాంసఖండములు పక్వఫలంబులు తేనియల్ రఘూ
ద్వహునకు గోరుభూరుహలతాకుసుమాదులుఁ దెచ్చి యిచ్చుచున్
మిహిరసమానతేజుఁడు సుమిత్రతనూజుఁడు గొల్వఁగా ముదా
వహముల యయ్యెఁ దత్సమయవాసరముల్ గురువంశభర్తకున్. 116

వ. [1]అంత నొక్కనాఁడు. 117

లక్ష్మణుఁడు జంబుకుమారునిం జంపుట.

సీ. రామభూనాథుండు రామానుజునిఁ గని, యెంతయుఁ బ్రేమతో నిట్టు లనియె
నివ్వనంబున కేఁగి యింతికి ఫలములు, వేగ దెమ్మన్న నవ్విభునిపాద
పద్మంబులకు మ్రొక్కి భక్తిమై లక్ష్మణుం, డవ్వని కేఁగి విహారలీలఁ
గొమరొప్ప ఫలములు గోయుచు నుండ నా,పొంత విద్యుజ్జిహ్వపుత్త్రుఁ డైన
ఘోరదైత్యుండు జంబుకుమారుఁ డుగ్ర
తపము నలుపంగ నెఱిఁగి సుత్రాముఁ డాది
సురలు వుత్తెంచి రవుడు భాసురకఠోర
చంద్రహాసంబు నది వాఁడు నరకుగొనక. 118

---

1. 117 మొదలుకొని 132 వఱకుఁ గలపాఠము వ్రాఁతప్రతుల లేదు.

క. ఉన్నయెడ లక్ష్మణుం డది, క్రన్ననఁ బరికించి కేలఁ గైకొని యట య
త్యున్నతతరువుల వ్రేయఁ బ్ర, సన్నానను లగుచు మౌనిసత్తము లెలమిన్. 119
తే. ఓమహారాజపుత్ర నీ కుచిత మగునె, పూచి కాచి తనర్చిన భూరుహముల
వ్రేయఁ బూనెదు వలవ దవ్వెదురుపొదరు, నొక్కవ్రేటున నఱకు మత్యుగ్రగతిని.

వ. అని మునీంద్రులు సెప్పిన సుమిత్రానందనుండు తనకరంబున నున్ననూతనచంద్రహాసంబు జళిపించి ప్రచండబాహుదండం బెత్తి యవ్వెదురుపొద నొక్కవ్రేటునం బడ నఱకిన నచ్చటిమునీంద్రులు సంతసంబునం గొనియాడి రందుఁ దెగిన రక్షోవీరుని వీక్షించి లక్ష్మణుండు మహాతాపసోత్తముం జంపి పాపంబుఁ గట్టికొంటి నింక భూపాలున కెఱింగింప వలయు ననుచు భయంబున ఫలంబులు గొంచు నత్యంతచింతాక్రాంతస్వాంతుం డై యమ్మహీకాంతుపాలికిం బోయి తచ్చరణారవిందంబులకు వందనం బాచరించిన నక్కుమారు నెత్తి కౌఁగిటం జేర్చి నీ వతిఖిన్నుండ వై విన్నంబోయి యున్నవిధం బే మన్న నయ్యన్నకు నున్నతెఱం గెఱుంగం జెప్పిన రామచంద్రుండు కటకటంబడి యిమ్మహాఘోరపాతకం బేరూపంబునం బాయునో యని విచారించుచున్నసమయంబున. 121

తే. మునులు రఘురాముఁ గానవచ్చిన విభుండు
నమ్మహాత్ముల కెదు రేఁగి యధికభక్తిఁ
బుడమిఁ జాఁగిలి మ్రొక్కి సంపుటకరాబ్జుఁ
డగుచు వినయంబు దోఁప నిట్లనియెఁ బ్రీతి. 122

వ. మహాత్ములారా మాసౌమిత్రి యెఱుంగమి నొక్కమునివరుం జంపె మీయనుగ్రహంబున నిమ్మహాపాపం బితనిం బొందకుండునట్లు చేసి రక్షించి యతనిప్రాణంబు లోసంగుం డని ప్రార్థించిన వారలు మందస్మితవదనారవిందు లై రఘునందనున కిట్లనిరి. 123

తే. మిహిరకులనాథ యిపుడు సౌమిత్రిచేతఁ
ద్రుంగినాతఁడు తాపసేంద్రుండు గాఁడు
దనుజవరవీరుఁ డతనివృత్తాంత మెల్ల
నెఱుఁగఁ జెప్పెద మని రాఘవేంద్రుఁ జూచి. 124

వ. విద్యుజ్జిహ్వనందనుం డగుజంబుకుమారుండు తండ్రిపగ తీర్చుటకు నై యాఖండలుం గూర్చి యఖండితతపంబు సలుపుచున్న నత్తపంబునకు మెచ్చి యింద్రాదులు సాంద్రద్యుతిభాసురం బగుచంద్రహాసం బంపిన నవ్వీరుండు మదీయతపోబలంబున కిది యేటికిం బనిచి రని యొల్లకున్న నల్లన గగనంబున మెలంగుచున్న దాని నీరాజనందనుం డందికొని జళిపించి ఫలవృక్షంబుల వ్రేయ సమకట్టిన నేము వల దని యవ్వెదురుగుమి సూపినం బడ వ్రేసె నావ్రేటున నారాక్షసుండు దెగిన లక్ష్మణకుమారుండు చూచి యాకులితమానసుం డై మీకడ కేఁగుదెంచినవాఁ

డతనియందు దోషంబు లేదు మహాపుణ్యంబు సంభవించె మీ రింక వగవకుండుం
డని యారాఘవుల నాశీర్వదించి యమ్మునులు నిజాశ్రమస్థానంబుల కేఁగి సుఖం
బున్నంత. 125

—శ్రీరామలక్ష్మణులకడకు శూర్పణఖ వచ్చుట.—

క. బోనంబు దెచ్చి యట నిజ, సూనుఁడు దెగి యున్నఁ జూచి । శూర్పణఖ విష
ణ్ణానన యై నేలం బడి, హా నందన యనుచు దుఃఖి । తాత్మక యగుచున్. 126
క. మౌనవ్రతుఁ డై పరమ, ధ్యానంబునఁ దపము సలిపి । తండ్రివిరోధిం
బూని జయింపఁ దలంచిన, నానందనుఁ డిట్లగుట మ । నం బెటు లోర్చున్. 127
వ. అని చింతించి. 128
చ. కనదురువిస్ఫులింగములు । కన్నుల రాలఁగఁ జుప్పనాతి య
మ్మునిజను లున్నచోటికి స । మున్నతి నేఁగియు నమ్మహాత్ములం
గనుఁగొని యున్నరూపు నెఱుఁ । గన్ వినిపింపుఁడు లేకయున్న మి
మ్మును బరిమార్తు నన్న ముని । ముఖ్యులు తల్లడ మంది రందఱున్. 129
తే. అప్పుడొక్కమహాత్ముఁ డి । ట్లనియె దాని, తోడ నో కాంత యిచటి క । స్తోకభుజబ
లాఢ్యుఁడొకరాజువచ్చినీ । యాత్మభవునిఁ, దునిమె నెఱుఁగ మతండువో । యినపథం
క. ఇక్కరణిఁ జెప్పినన్ విని, వెక్కసపడి వనమునందు । విహరింపఁగ నం [బు.
దొక్కదినంబున నక్కడ. నక్కరుణాకరుఁడు సీత । యనుజన్ముండున్. 131
వ. విలాసంబునఁ బర్ణశాలయందు వసియించుచు నమ్మహీకళత్రుండు జనకరాజపు
త్రితో సరససల్లాపంబు లాడుచున్నంత. 132
ఉ. అత్తఱిఁ బఙ్క్తికంఠుచెలి । యల్ కఠినాత్మక చుప్పనాక దా
నెత్తినవేడ్క నచ్చటికి । నేనియు [1]నాఁ డటు వోయి పోయి రా
జోత్తము రాముఁ జూచె నసి । తోత్పలవర్ణు వినీలకుంతలుం
జిత్తజసన్నిభున్ నృపతి । సింహు మనోహరదీర్ఘలోచనున్. 133
క. కనుఁగొని యెంతయు మెచ్చుచుఁ, దనివి సనక మఱియుఁ జూచి । తద్దయు రాగం
బునఁ దలయూఁచుచు నెద న, య్యనఘునియొప్పునకు [2]విస్మి । తాత్మిక యగుచున్.
సీ. రేకు లన్నియు విచ్చి । రేయెండ జిగి నిండి, కర మొప్పు తెల్లదా । మరలకంటె
నఱలేనినెఱదీప్తి । మెఱుఁ గెక్కి పరిమింటఁ, జరియించుసంపూర్ణ । చంద్రుకంటె
నునుఁదీఁగజిగి దోఁగి । నునుపారి నిగ్గారి, తనరుదిక్కరులహ । స్తములకంటె
నిగిడి చేరువ లెల్ల । నీలోత్పలద్యుతుల్, పచరించుహరినీల । రుచులకంటె
నితనికన్ను లొప్పు । నీరాజుమో మొప్పు, నితనికరము లొప్పు । నితనిమేని
కాంతి యొప్పుననుచుఁ । గడువేడ్క నన్నిశా, చరిణి చూచె రామ । చంద్రుఁ దవిలి.
ఆ. చూచి చేర నరిగి । సురుచిరాకార నీ, పేరుఁ గులముఁ జెప్పు । ప్రియము పుట్టె

---

1. నేడ్తెఱఁ బోయి పోయి. 2. 'వలచి । యతివిస్మిత యై' అ. ప్ర.

నాకు వినఁగ ననినఁ గాకుత్స్థుఁ డున్నరూ, పెఱుఁగఁ జెప్ప నెల్ల తెఱఁగుఁ దెలియ.

క. విని నీవు నన్నుఁ జెప్పితి, నను విను మెఱిఁగింతు ననుచు నరవరుతో న
ద్దనుజాంగన యి ట్లనుఁ దన, కనుఁగొనలం గలికిచూపు గమి పొలుపారన్. 137

చ. బలిమి జగత్త్రయంబుఁ బలు బాములఁ బెట్టుచు దేవతావళుల్
పెలుకుఱఁ బంక్తికంఠుఁ డను పేరఁ దనర్చినదైత్యభర్తకుం
జెలియలఁ బేరు శూర్పణఖ చెప్పెడి దేమి మహీశ నీకు నేఁ
గలసితి నిన్నుఁ దక్క నొరుఁ గైకొన నీవును బాయు మీసతిన్. 138

తే. తనరు నిచ్చేరువన జనస్థాన[1]మున ఖ,రాసురుఁడు మత్సహోదరుఁ డధికసేన
తోడనున్నాఁడు నను నీవు గూడియున్న, నతఁడు నినుఁ గాచు వేడ్క వియ్యంబ వనుచు.

క. కొఱమాలినదుర్లక్షణ, కొఱ గా దిది నీకు నాలె గుత్తంబుగ ని
జ్జఱిభి వధించెద నీతో, నఱ లేనిమనోజకేళి నలరెద నెలమిన్. 140

చ. ఇది నను బోలునే వెడఁగ యే నినుఁ బొందినఁ బెక్కురూపులన్
మదనకళాకలాపము లమందగతిన్ వెలయింతు దీని ప్రిం
గెద నిటు సూడుమీ పిడపఁ గేళికిఁ జొచ్చినయప్డు మత్స్వగ
ద్గదమధురోక్తులన్ హితరతంబును బంధవినోదగీతులున్. 141

క. మన మిచ్చట నెచ్చో నై, నను గేళిం దేలవలయు నరవర తమ్ముం
డని చూడకు వీనిం బొరి, గొనియెద నేకాంత మొప్పగుం జతురతకున్. 142

చ. అన విని యల్ల నవ్వి వసుధాధిపుఁ డద్దురితాత్మఁ జూచి యి
వ్వనితకు నేను గూర్తుఁ జెలువా సవతా లన నోర్తు గల్గునీ
మను విది యేల లక్ష్మణకుమారు వినిర్జితమారుఁ బొందు వే
చను సుఖ మందు నీకుఁ దగు జాణఁ డతం డని చూపి [2]వెండియున్. 143

క. వరవర్ణిని యగు నీకుం, బురుషుఁడు బలుదిట్ట యతనిఁ బొందుము లీలన్
సురధరణీధరము దివా,కరదీధితి పొందునట్టి కరణిం దరుణీ. 144

వ. అని యిట్లు చెప్పిన. 145

క. నగ వగు టెఱుఁగక యిది యురి,తగులున సౌమిత్రిఁ జేరి దానవి దనకున్
మగఁడ వగు మనిన నాతఁడు, నగ వొదవిన నగక శూర్పణఖ కిట్లనియెన్.

చ. త్రిజగములందు నేర్పులకు దిట్ట యనం దగు రాముఁ డుండ వా
రిజముఖి బేల వై చెలువు రిత్తగ నవ్విభుదాసు నన్ను శౌ
ద్ధజదుని బొంది నీవు నొక దాసివి గాఁ దలపోసె దేల స
ద్గజగతి నేఁగు మీసరసుఁ గన్గొని కైకొను నిన్ను నెమ్మెయిన్. 147

క. ఈము క్కుచెవు లీమొగ, మీమెలుపుం బొలుపుఁ గలదె యీచెలువకు నీ
కోమలిక మెఱుఁగుటకు నై, రాముఁడు మెలఁగించి చూచె రమణీ నిన్నున్.

---

1 మవఁగ, నదె ఖరాసురవరుఁడు దా నధిక. 2 'చెప్పినన్. క. నగ వగు టెఱుఁగక' వ్రా. ప్ర.

క. నినుఁ గనినప్పటఁ గోలెను, దనమది సుడివడఁగ రాము । ధరణీశుఁడు నీ
గనుఁగొనఁ గోరెడుఁ దడయం, జన దియ్యెడ వదినె వైతి । చను మయ్యెడకున్.

చ. అనవుడుఁ బొంగి దానవి ర । యంబున నయ్యెడ [1]కేఁగుదెంచినం
గనుఁగొని సీత నవ్వుటయుఁ । గన్నులఁ గోపము వేర్చి నన్నుఁ గై
కొన కిది నవ్వె నాసవతి । కోఱడ మెట్లు సహింతు దీనితో
మను విది యేల యీచెడుగు । మానిసి మ్రింగెద నంచు నుగ్రతన్. 150

చ. [2]కొఱవులభంగి మండుమిడి । గ్రుడ్ల నిప్పులు రాల దీప్తి గ్రి
క్కిఱియ మహోల్క రోహిణి ప । యిం బఱతెంచినమాడ్కిఁ జూడ్కికిన్
వెఱవు జనింప సీతపయి । వే పఱతేర నృపాలుఁ డొక్కచే
బిఱుసునఁ బట్టె నయ్యబలఁ । బెల్కుఱ రాక్షసిఁ బట్టె నొక్కటన్. 151

వ. ఇట్లన్నిశాచరిం బట్టి లక్ష్మణుం గనుంగొని. 152

—లక్ష్మణుఁడు శూర్పణఖముక్కుసెవులు గోయుట.—

క. క్రూరులు దుష్టాత్ములు నగు, వారలతో నగవు లెపుడు । వలవదు కంటే
నేరమి మనదెసఁ గల్గుట, నీరక్కసి జనకతనయ । కిమ్మెయిఁ దొడరెన్. 153

వ. కావున దీని నింక విరూపిం జేయు మనుటయు నాసుమిత్రాపుత్రుండు. 154

క. ఘోరక్రోధంబున న,వ్వీరోత్తమునాజ్ఞ నొక్క । వెస నన్నక్తం
చారిణి నప్పుడ పట్టి కు,ఠారంబున ముక్కుసెవులు । డగ్గఱఁ గోయన్. 155

ఉ. భంగము నొంది యద్దనుజ । భామిని దిక్కులు మ్రోయ రోఁజుచున్
నింగికి మ్రొగ్గుచున్ నెగసి । నీలవలాహకభంగిఁ బాఱి యు
త్తుంగసభాస్థలిన్ ఘనకు । తూహలతిన్ దనుజాళి గొల్వఁగా
ముంగలఁ బేర్చి యున్నఖరు । ముందటఁ గూలి భుజంగిచాడ్పునన్. 156

క. పొరలుచు నేడ్చిన: గని య,చ్చెరువును గ్రోధంబుఁ గదుర । శీఘ్రగతిన్ వి
స్ఫురదుగ్ర భ్రూకుటిభీ,కర మగుబలు మొగముతోడ । ఖరుఁ డిట్లనియెన్. 157

ఉ. ఎవ్వఁడొకో లయాంతకుని । నే నని మార్కొని కోఱ మీఱె వాఁ
డెవ్వఁడొకో పురాంతకుని । యెక్కుడుకన్నఱ కాలఁ దన్నెఁ దా
నెవ్వఁడొకో సమిత్రముగ । నిప్పుడ చావఁ దలంచె నింతవాఁ

1 'కేఁగినం గనుంగొని మహీజాత నవ్వుటయుఁ । గోపము రేఁగ నిడేల నన్నుఁ దాఁ, గనుఁగొని నవ్వె నాసవతి । కావల మెట్లు'. అ. ప్ర.

2. 151 మొదలుకొని 155 వఱకుఁ గలపాఠమునకు మాఱుగా
"చ. అవని చలింప నైజవికృ । తాకృతిఁ గయికొని పేర్చి సీతపైఁ
గవిసినఁ జేయి మాటిడుచు । గ్రమ్మన లక్ష్మణ దీనిఁ బట్టి యం
గవికలఁ జేయు మన్న నురు । గాఢరయంబునఁ గోసె ముక్కునుం
జెవులును గ్రూరధార విల । సిల్లుకుఠారమునం గఠోరతన్." వా. ప్ర.

డెవ్వఁడొ వానిపై [1]రెటిఁగి యిప్పుడ చెప్పుము నాకు ఖ్రింగెడన్. 158

క. అని పలికిన ఖరుతో న,మ్మనుజేంద్రులపోలువుఁ బలువు మహిఁ బంచవటం
బున నున్న తెఱఁగు సెప్పిన, విని కన్నుల నిప్పు లురుల విస్ఫురితగతిన్. 159

వ. [2]మండుచు ఖరుం డంతకాకారులఁ బదునలువుర రాక్షసులం గనుంగొని. 160

చ. ఇరువురు మర్త్య లోక్కహారిశేక్షణతోఁ జనుదెంచి దండకాం
తరమున నున్నవా రఁట రణంబున వారి వధించి యిన్నిశా
చరికిఁ బ్రియం బొనర్పుఁడు వేసం జనుఁడీ యని పంప నట్ల వా
రరిగిరి చుప్పనాతి ముద మందుచు ముందఱఁ ద్రోవ వెట్టఁగన్. 161

క. చనుటయు దనుజుల దవ్వులఁ, గని రాఘవుఁ డనుజుతోడఁ గంటే మనపైఁ
గొనివచ్చె వికృతదానవి, తనవా రగువారిఁ గ్రూరదైత్యులఁ ననుచున్. 162

చ. కరమునఁ జూపి శాతవిశిఖంబులుఁ జాపముఁ బుచ్చికొంచు భీ
కరముగఁ గొంతద వ్వెదురుగాఁ జని యి ట్లను మీకుఁ బ్రాణముల్
గరముఁ బ్రియంబు లేనిఁ దొలఁగం జనుఁ డుర్గతి మాని పూని సం
గరమున నిల్చిరేని బ్రదుకం గా వశమే యని తెల్పి పల్కినన్. 163

వ. (అద్దానవు లి ట్లనిరి.)

శా. [3]రక్షోనాయకుఁ డల్గెనేని వశమే రా రామ ప్రాణంబు లా
జిక్షోణిన్ మెయి నిల్పనీ కనుచు సాక్షేపించుచున్ శూలముల్
రూక్షప్రేక్షణు లన్నిశాటభటవీరుల్ వైచి రీరేడు వి
శ్వక్షోభంబుగ నార్చుచున్ సురవిపక్షగ్రామణుల్ పెల్లుగన్. 164

తే. వైచుటయు నొక్కటెగఁ గత్తిగవాతియమ్ము
లతఁడు పదునాల్గు నిగిడించి యద్భుతముగఁ
దునిమెఁ బదునాల్గు శూలమ్ములను మహోగ్రు
లగుచు వా రంతఁ బోక పై నడరుటయును. 165

ఉ. వెండియుఁ జండకాండములు వే పదునాల్గు సమగ్రశక్తి ను
ద్దండరయంబునం దొడగి దైత్యుల నేసినఁ దూలి కూలి రా
ఖండలుఁ డేచి తెక్కలు దెగన్ వడి వ్రేసిన నోలిఁ గూలుపె
న్గొండలభంగిఁ బాదహతిఁ గుంభిని గంపము నొంద దండడిన్. 166

---

1 రు వెటితెగింపుము మున్నిడి నాకు; రటిఁగి యేర్పడఁ జెప్పుము నాకు.

2. 160 మొదలుగా 161 వఱకుఁ గలపాఠమునకు మాఱుగాఁ

క. మదనాగాయుతసత్త్వులఁ, బదునలువుర దనుజభటులఁ బనిచె ఖరుం డ
మ్మదిత వెసఁ దెరువు వెట్టఁగ, నదయులు చని రసురు లుగ్ర రఘురథసమునన్.

వ. [1]ఆ సమయంబున. 167

శా. రక్తాలక్తము లుర్విపై నరయఁగా ♦ రాజన్యబాహాధను
ర్ముక్తక్రూరశిలీముఖంబు లడరం ♦ దోస్త్రోడఁ దగ్ధాత్రముల్
రిక్తప్రాణము లైనఁ గన్గొని భయా♦ర్తిం గ్రమ్మఱం బాఱె నా
నక్తంచారిణి దిక్కులం జెలఁగ నా♦నారోదనధ్వానముల్. 168

వ. ఇత్తెఱంగునం బాఱి ఖరునిముందట నిలిచి పేరెలుంగున నేడ్చిన నతండు నచ్చె
రు వందుచు నన్నిశాచరిం గనుంగొని. 169

మ. పడఁతీ క్రమ్మఱ నేల యేడ్చెదవు నీ♦బన్నంబు నీఁగం గడుం
గడిమిం బేర్చినవీరులం బనుపనే ♦ కార్యం బెఱింగింపు మా
ఱడు శోకింపకు వారు వారి నని మీ♦ఱం జూని తా రేఁగి రే
ర్పడ దేచందము నీమనోరథము దీ♦ర్పం జాలరో ప్రేల్మిడిన్. 170

క. అనవుడు నది యి ట్లను నీ, పనిచినయారజనిచరులఁ ♦ బదునలువుర న
మ్మనుజాగ్రణి యొక్కట వే, తునుమాడె నిశాతశరచ♦తుర్దశకమునన్. 171

సీ. ఇంక రక్కసు లెంద ♦ ఱేఁగిన మిడుతలు, కార్చిచ్చుపైఁ జన్న♦కరణి నతని
మార్గణార్చులఁ బడి ♦ మ్రంది పోఁగలవారు, గావున బాహువి♦క్రమము నరయ
రాత్రించరేశ్వర ♦ రయమునఁ జని వారిఁ, బరిమార్చి నాపరి♦భవము నీఁగఁ
జాలవేనియు జన♦స్థానంబు విడిచి నీ, వెందేనిఁ బాఱి పో ♦ మ్మిచట నునికి
పొసఁగ దే నిపుఁ డంతయుఁ♦బోల వింటి, రజనిచరవధార్థము దాశ♦రథులు వచ్చి
నారు మనచూచుసామాన్య♦నరులుగారు, వారు రామలక్ష్మణు లను♦వారు వినుము.

చ. మగఁటిమి నేఁగి రాక్షసులు ♦ మ్రగ్గిరి నీపెనుఁబ్రాపు నమ్మి నా
పగకొఱ కైన నీవు నిజ♦బాహుబలోద్ధతి మీఱి మార్కొనం

1. 167 మొదలుకొని 189 వఱకుఁ గలపాఠమునకు మాఱుగా
క. ఒక్కఁడ పదునలుగుర ని, ట్లక్కజముగఁ గూలి నిహతు ♦ లైనఁ దలఁకుతో
మిక్కిలి రక్కసి పఱచెను, గ్రక్కున ఖరుఁ డున్నయెడకుఁ ♦ గడుశోకమునన్.
చ. చని ఖరుముందటన్ దనుజ♦సంఘము చూడఁగఁ గూలి కోరి నీ
పనిచినవారు రాముపటు♦బాణములం బడి రోపితేని నీ
పనికి నెదిర్చి రమ్ము ప్రథ♦నాంతకు నారఘువీరుఁ బోరిలోఁ
జెనయఁగ నీవశంబె నసఁ ♦ జేరుము లంకకు నొండె నావుడున్.
ఉ. భీమరథంగిఁ బొంగి తను ♦ బిట్టుగఁ బల్కిన గోఁజుచున్ మహా
రోషకఠోరవాక్యముఖ♦రుండు ఖరుండు మహోగ్రఘోషణున్
దూషణుఁ బిల్చి సైన్యములు ♦ దుర్దమలీల నమర్పు కింకిణీ
భూషణశస్త్రివర్మరథ♦భూరిమదద్విరదాదికంబుగన్.
క. వాలినఘనసేనలఁ బదు, నాలుగువే లమరఁ బేర్చి ♦ నడపింపుము నా
నాలఘుకంఠఘనకర, వాలాభీలముగ నొక్క♦వడి నని కడిమిన్.

దగదె యడైన నీ విట వృ§థాకథ లెన్నుచు బంట నంచుఁ బ
న్నుగ నిదె యిప్పు డిద్దఱుమ§నుష్యుల కోడెద వెంత యాడినన్. 173

ఉ. తక్కడు రే నిశాచరవ§ధం బొనరింపక వారు వారిపై
నెక్కొన పేదతాపసుల § నేఁచుమదోద్ధతు లెల్లఁ జెల్లునే
యెక్కడు గంటి నింకఁ గథ § లిన్నియు నేటికిఁ జావు దక్కనే
దిక్కన నొందు లే దనుచు § దిక్కుల మాఱుసెలంగ నేడ్చుచున్. 174

క. ధరణిఁ బడి భుజగివిధమునఁ, బొరలుచు నట్లున్నఁ జూచి § భుగ్నభ్రుకుటీ
స్ఫురదురుఫాలతలంబునఁ, గర మలుకం జెమట వోడమఁ § గా ఖరుఁ డనియెన్.

మ. ఇటు శోకింపఁగ నేల రాముఁ డనఁగా § నెవ్వాఁడు మీయన్నముం
దట దిక్పాలుఁడొ పన్నగాధిపుఁడొ గం§ధర్వేంద్రుఁడో నేల న
త్తుట జొత్తిల్లఁగ నింక నన్నరులఁ ద్రుం§తుం నాదు బాహాజయ
స్ఫుటనాదంబుల నింతు దిక్తటనభో§భూభాగమధ్యంబులన్. 176

క. నీపరిభవమునఁ బుట్టిన, కోపము గంగాప్రవాహ§ఘూర్ణత్వరతో
నేపారెడు లెమ్మనవుడు, నాపలుకుల కలరి నిల్చి § యది యి ట్లనియెన్. 177

—ఖరదూషణాదిరాక్షసులు రామునిమీఁద యుద్ధమునకు వచ్చుట.—

చ. రజనిచరాధినాథుఁ డగు§రావణునట్టిమహాబలుండు న
క్కజ మగునీదుభూరిబల§గర్వము సర్వముఁ జూపఁ గాదె ది
గ్విజయము చేసి లోకములఁ § గీర్తికి నెక్కొట వీరవర్య నీ 178
భుజమ కదా సహాయ మగుఁ § బోర సురారుల కెల్ల నెల్లెడన్. 178

ఉ. ఏపున దండనాయికున ♦ కిమ్మొయిఁ జెప్పి యతండు మున్నుగా
నాపదునాల్గువేలు దను♦జాగ్రణులుం దనతోడ రా సమా
టోప మెలర్ప నల్లన ప♦టుత్వమునం దనతేరు గ్రాల ను
ద్దీపితకోపుఁ డై ధను వు♦దీర్ణరుచిం మెఱయంగ నుగ్రతన్.

సీ. ఘనవిక్రములు సేన♦గామియుఁ బురుషుఁడు, యజ్ఞశత్రుండు వి♦హంగముండు
కరవీరనేత్రుఁడు ♦ కాలకర్ముకుఁడు మ,హాకపాలుఁడు రుధి♦రాశనుండు
రక్తమాలియు ద్విశి♦రప్రభూతుండును, సర్వాననుండును ♦ జలదమాలి
వజ్రఘోషుండును ♦ వజ్రదంష్ట్రుండును, నగ్నినేత్రుండు బ్ర♦హ్మకనుండు.
గాయముఖస్థూలనేత్రదు♦ర్జయులు మఱియు, జంబుకాసురుఁడును బృథు♦గ్రీవదూష
ణాదిదైత్యులు గదిసి రా ♦ నమితగర్వ, పరుషభాషణపరుఁ డై వ♦ఖరుఁడు నడిచె.

ఉ. అత్తఱి రాలెఁ జుక్కలరు♦ణాభ్రము లెల్లెడఁ బెల్లు వన్నె క్రొ
న్నెత్తురు నెమ్ములుం గురిసె ♦ నేల వడంకె సృగాలఘూకముల్
మొత్తము గట్టి క్రోసెఁ గడు ♦ మ్రొగ్గె హయాదులు వానిఁ జూచియుం
జిత్తములం గలంగ కవి ♦ సేయఁ దొడంగిరి సంకటంబునన్.

వ. అనుచు నగ్గింప నప్పు డతండు దనచేరువం గొలిచి యున్నతమ్ముని దూషణుం దనుసేనానాయకుం గనుంగొని నీ వింక వేగ మరిగి మహాభీకరాకారులు నేకమనస్కులుఁ బవనబలసంపన్నులుఁ గాలమేఘగర్జాడంబరులు నఖిలప్రాణిహింసాపరాయణులు మాయావారిణులు నగుమేటిరక్కసులం బదునాల్గువేవురను శరశరాసనాదిసాధనభరితంబుగా నొక్కరథంబును నాయితంబు సేసి కొని రమ్మని పనిచినం జని వాఁడు నట్ల కావించి యుద్ధసన్నద్ధసేనాసమేతుం డై మగుడ నేతెంచి యన్నిశాచరేశ్వరున కి ట్లనియె. 179

క. అరద మిదె వచ్చె వచ్చిరి, దురమునకుం గడఁకఁ గదలి ♦ దోర్బలగర్వ
త్వరితు లగుచు నిదె నక్తంచరవీరులు గలని కరుగ ♦ సమయం బనినన్. 180

వ. అప్పుడు ఖరుండును సమరసన్నాహంబు మెఱయం జనుదెంచి బహురత్నకీలితంబును గనత్కనకమయంబును బతాకాభిశోభితంబును వైదూర్యఖచితకూబరంబును నానావిధచిత్రరచనావిరాజితంబును గాంచనాచలశృంగోన్నతంబును శబలవర్ణాశ్వకలితంబును శరశరాసనాదిసాధనభరితంబును నగునారథోత్తమం బెక్కి తోడన దూషణుండును త్రిశిరుండును దమతమయరదంబు లెక్కి వెలుంగునుత్సాహంబును సేనాసంభ్రమంబునుం గనుంగొని యులరుచుఁ గ్రూరభటపరివేష్టితుం డై శూర్పణఖ ముంగలగా జనస్థానంబు వెడలె నాసమయంబున. 181

సీ. కుంభిని గంపించె ♦ ఘూకారవంబులు, వీతెంచెఁ గీలాల♦వృష్టి గురిసెఁ
బిడుగులు వడిఁ గూలె ♦ భీకరోల్కలు రాలె, నతిఘోరపరివేష ♦ మర్కుఁ బర్వెఁ
బొరిఁజుక్క లినుచుట్టుఁ♦బొడసూపెఁ బడగపైఁ, జెదుగ్రద్ధ గూర్చుండె♦సిడమువిఱిగె
దేరివాజులు మ్రొగ్గె♦దెసలఁ గావిరి గప్పె, బహుచిత్రమేఘము♦ల్బయలనిండె
వాయు వెదురువీచె♦నాపోయె వఱదులు, ధూమకేతువితతి ♦ దోఁచెఁ దిమిర
మడరె నన్నిశాచ♦రాధీశుడామూఁపుఁ, గన్ను నదరె నశ్రు♦కణము లొలికె.

వ. మఱియు మహోత్పాతంబు లి ట్లనేకంబులు వొడమినం గనుంగొని నవ్వుచు నవ్వీరుండు రాక్షసులతో ని ట్లనియె. 183

క. ఇవి చూచి మగిడి పోము నె, బవరంబున దాశరథుల♦పై నాశరముల్
కవిసిన నుడుతతి వడు మృత్యువునకు మృతి గలుగుఁ బల్కు♦లొం డేమిటికిన్.

ఉ. పంచవటంబుకై నడువఁ ♦ బంచె నుదంచితలీల సేన న
క్తంచరకోటి దోఁచుటకుఁ ♦ దాఁ గర మొప్ప నిమిత్తభంగు లూ
హించి సుమిత్రపట్టికి న♦రేంద్రుఁడు ఘోరరణంబు గల్గు నేఁ
డం చట వల్కె దక్షిణము♦నం దట పర్వె ధరాపరాగముల్.

మ. కని కాకుత్స్థవరుండు లక్ష్మణునితోఁ ♦ గం టే మహోత్సాహవ
ర్ధనదుర్వారగజేంద్రవాహభటబృం♦దవ్యూహసేనాప్రవా

ఆ. అమరగణము గొల్వ నైరావతము నెక్కి
వజ్ర మలుకఁ బూని వాసవుండు
వచ్చెనేనిఁ బోరఁ జచ్చు నాచే నన్న
వెడఁగునరులు పోరఁ దొడఁగువారె. 185

వ. అని వీరాలాపంబులు సెలంగ సప్వాలస్త్యుండు సమరకేళీకుతూహలి యై శ్యేనగామియుఁ బృథుగ్రీవుండును యజ్ఞశత్రుండును విహంగముండును దుర్జయుండును గరవీరాక్షుండును బరుషుండును గాలకార్ముకుండును మేఘమాలియు మహామాలియును సర్పాస్యుండును రుధిరాశనుండు ననుమేటిరక్కసులు పన్నిరువురు దనకెలంకులను ముంగటం ద్రిశిరుండును బృష్ఠభాగంబున దూషణపురస్సరంబుగా స్థూలాక్షుండును మహాకపాలుండును బ్రమాథియు ననువారు మువ్వురుం జనుదేర సేనామధ్యంబున నిజస్యందనంబు మెఱయ నిల్లు నడచి పంచవటి సాత్త్వేర మునీంద్ర దేవగంధర్వసిద్ధచారణులు రణంబు చూచు వేడ్క నంబరంబున నుండి గోబ్రాహ్మణులకు లోకంబులకు శుభంబులు నిమ్మహోత్పాతంబులం గలుగుదోషంబులు నిశాచరులకు గోచరించుంగాక యనుచుండ నప్పుడారజనీచరకలకలం బెఱింగి రఘుపుంగవుండు సౌమిత్రిం గనుంగొని. 186

సీ. ఇదె చూడు మిడుఁగుఱు లీనుచున్నది విల్లు, కీలితబహురత్నకీల లెసఁగఁ
దూఁపులు దమయంతఁ దూణముల్ వెలువడి, రాఁజుచున్నవి భీకరంబు లగుచుఁ
బోరిఁబోరి నపసవ్యభుజమును గుడికన్ను, నదరుచున్నవి గాన కదన మిపుడ
సిద్ధించు జయమును జేకుఱు నాకు నీ, దైవసూచకము నిక్కయును మేలు
మనసుదిరమయియున్నది మత్తిలగుచు, వరుసనిటు గూడి మనమీఁద వచ్చుచున్న
యిన్నిశాటుల నందఱ నేన పూని, విశిఖములపాలు సేసెద వివిధగతుల.

చ. జనకజ మున్న భీరువు ప్రచండనిశాచరఘోరరూపముల్
గనుఁగొని యెంత బెగ్గిలునొ కావున నీవును బాణిపాణి వై
ధనువు ధరించి మీవదినెఁ దమ్ముఁడ యీగిరిగహ్వరాంతరం
బున నొకగొంది దాఁపు మనుముట్టఁ దొలంగుట మేలు లక్ష్మణా. 188

ఆ. అరుగు మధికబలుఁడ వగుట నే నెఱుఁగుదు
నెంత కైనఁ జాలు దెన్న సమర
కాంక్ష యొందు సెప్పఁ గడఁగిన నీకు నా
యాన యనిన నాతఁ డపుడ కదలి. 189

హనిశాటేశచమూపమాహవసమీహాలోలమై వచ్చె నీ
దనుజవ్రాతము నేన త్రుంచెద మహీధ్రం బెక్కి నీ వక్కడన్.
క. సీతారక్షణతత్పర, చేతోగతి నుండు మనుము శీఘ్రము మదిలో
భీతహరిణాక్షి దైత్యవ్రాతము గని బెదరు ననిన వడిఁ జని యతఁడున్.

క. ధరణీధరగహ్వరమున, గురుభామిని నుండఁ బనిచి । ఘోరాసిధను
ర్ధరుఁ డై యచ్చెరువ భీ,కరగతి సౌమిత్రి నిలిచెఁ । గడుభక్తిమెయిన్. 190

వ. [1]అప్పుడు గ్రహమధ్యంబున వెలుంగునంగారకు తెఱంగునఁ గ్రూరరక్షోభటపరివేష్టితుం డై ఖరుండు ఘోరసైన్యంబుతోడ నాశ్రమంబు దఱియం జొచ్చి వచ్చి ముందటం దోఁచిన రఘుపుంగవుండు. 191

చ. కవచలలామముం దొడిగి । కాంచనసూత్రనియంత్రితంబుగాఁ
గవదొన లూని చైత్ర మగు । కార్ముక మెక్కిడి ఘోరశింజినీ
రవము దిగంతరంబున ని । రంతరపూర్ణముగా నొనర్పఁ బైఁ
గవిసిరి విస్ఫులింగములు । గైదువులం జెదరంగ రాక్షసుల్. 192

చ. పొరిఁబొరి నార్చుచుం గవిసి । భూరితరంబుగ గర్జదభ్రముల్
ఖరకరుఁ గప్పినట్లు రణ । కర్కశు నారఘువీరుఁ గప్ప న
య్యురవడి చూచి యప్పుడు నృ । పోత్తముఁ డొక్కఁడు వీండ్రు పల్వురి
ద్దుర మెటు లౌనొ యంచు మది । దూలఁగ నుండిరి నింగి నిర్జరుల్. 193

వ. అయ్యవసరంబున. 194

—✿ శ్రీరాముండు రాక్షససైన్యంబుల నుఱుమాడుట. ✿—

సీ. అమరేంద్రుమీఁద దం । డై పేర్చి యేతెంచు, కొండలఁ బోలు వే । దండతతులు
ప్రకటప్రభంజను । పై నెత్తివచ్చు కా,రంబినిఁ బోలు ర । థవ్రజంబు
కుంభజుమీఁద మా । ర్కొనవచ్చు సంభోధి, తరఁగలగమిఁ బోలు । తురగచయము
పంచాననముమీఁద । బలువిడి నడచు వే,దండయూథముఁ బోలు । దైత్యభటులు

---

1. 191 మొదలుకొని 198 వఱకుఁ గలపాఠమునకు మాఱుగా

క. అంత మహాగగనాంతర, మంతయుఁ గరిగాల ♦ [illegible]నపరిఘా
కుంతక్షురికాపరశు,క్రాంతముగా వచ్చుసేన ♦ గని రఘుపతియున్.

ఉ. కాంచనరత్నదీప్త మను ♦ కంకటముల్ ధరియించి శాతబా
ణాంచిత మైనతూణయుగ ♦ మందముగా బిగియించి మించి దీ
పించుమహోగ్రకార్ముకము ♦ భీమగతిం బెసలార నారి యె
క్కించి గుణస్వనంబుఁ బరఁ ♦ గించుచు నుండెఁ బ్రచండమూర్తి యై.

ఉ. ఆసమయంబునన్ సురవి ♦ యచ్చరసిద్ధసముత్కరంబులున్
వాసవలోకవాసినృప ♦ వర్గము దివ్యవిమానదీధితుల్
భాసురభంగి నింగిఁ గను ♦ పట్టఁగఁ జూడఁగ వచ్చె నోలి భీ
మాసురకోటితోడ నస ♦ హాయత మార్కొనురామభద్రునిన్.

సీ. అమరేంద్రుమీఁద వం ♦ డై పేర్చి యేతెంచు, కొండలఁ బోలు వే ♦ దండతతులు
ప్రకటప్రభంజను ♦ పై నెత్తి వచ్చు కా, రంబినిఁ బోలు ర ♦ థవ్రజంబు
కుంభజుమీఁద మా ♦ ర్కొన వచ్చు వంభోధి, తరఁగలగమిఁ బోలు ♦ తురగములును
బంచాననముమీఁద ♦ బలువిడి నడచు వే,దండయూథముఁ బోలు ♦ దైత్యభటులు

కులిశసమమార్గణుండును । నలఘుబలుఁడు
నుగ్రతేజుండు రాజసిం।హుండు నైన
రాముఁ గని యార్చి నడచె ను।ద్దామగమన
గాఢవిభ్రాంతి మెఱయంగ । ఖరునిబలము. 196

సీ. అంత రక్కసు లనే।కాస్త్రంబు లొక్కటఁ, గురియుచు నంకంద । పరశుఖడ్గ
పట్టిస తోమర । పరిఘ గదా చక్ర, దండ ముద్గర శక్తి । భిండివాల
శూలాదులను భూమి।పాలు నిరీక్షించి, వైచిరి వైచిన । వాని కోర్చి
కుసుమితాశోకంబు।కొమరున నమరుచుఁ, గ్రేఁగంటిచూపునఁ । గెంపు దోఁప
నన్నిశాటకోటి । నతఁ డతినిశితశ, రముల నుక్కడంచి । రయము మెఱయ
మఱియు వాఁడితూపు।లఱిముఱిఁ బెనుమంట, లెగయఁ బెక్కులొక్క। తెగనిగిడ్చె.

చ. మఱువులు సించుచుం బెలుచ । మర్మము లూడ్చుచు నోలిఁ గైదువు
ల్వ్రీఱుచుచుఁ దలుదోయి విద।ళించుచుఁ గండలు చెక్కుచుం దల
ల్నఱకుచు రక్తపూరము లి।లం దొరఁగించుచుఁ బ్రాణవాయువుల్
పెఱుకుచు నన్నిశాచరులఁ । బెక్కుతెఱంగులఁ జంపె నేపునన్. 197

ఉ. పైకొని వెండియున్ వివిధ।బాణపరంపర లేయ వాని బ
ల్వీకునఁ దున్మి కట్టలుకఁ । బేర్చినఁ జెచ్చెర సప్త రాక్షసా
నీకము పెల్లు గాఁగ ధర।ణీస్థలిఁ గూలె గరుత్మదుత్పతి
ద్భీకరపక్షమారుతహ।తిం దరుషండము గూలుచాడ్పునన్. 198

ఉ. అట్టియెడన్ శరావళి ఖ।రాసురుఁ డేసె మహీశు నెంతయున్
బెట్టుగ నార్చి దానవులు । పెల్లు నిగిడ్చి రనేకబాణముల్
దట్టము గాఁగ వైచిరి గ।దాముసలాదులు వింగి చూడ్కికిం
బట్టెడ లేక కైదువులు । పందిరికైవడి నిండి క్రమ్మఁగన్. 199

క. ఇమ్మెయిఁ బఱపినఁ దనపైఁ, గ్రమ్మెడుశస్త్రాస్త్రతతులు । గాకుత్స్థుఁడు చా
పమ్మునఁ బొడమినఘోరపు, టమ్ములపెనువెల్లిఁ బఱపి । యడఁగం జేసెన్. 200

చ. ఘనరభసమ్మునన్ నిగుడు।కైదువులన్ నుఱుమాడి మీఱి తాఁ
కినశరపంక్తిచేతఁ దొరఁ।గెన్ రుధిరంబు నిశాటసేన న

కులిశసమమార్గణుండును ♦ నలఘుబలుఁడు, నుగ్రతేజుండు రాజసిం♦హుండు నైన
రాముఁ గని యార్చి నడచె ను♦ద్దామభీమ, గమనవిభ్రాంతి మెఱయంగ ♦ ఖరునిఁ గడచి.

ఉ. అఖిలంబుగ నిట్లు దైత్యఘనసై♦న్యం బుద్ధతిం ద్రోవఁ బై
పై భూరేణువుఁ బర్వ బాణమున కు♦ద్యద్భంగిగాఁ జాఁచినన్
శోభిల్లెన్ రఘురామహస్తము దిశా♦శుండాలశుండాభ మై
భూభృద్విఘ్నవధూధరావహమహా♦భోగీంద్రభోగాభ మై.

ద్దనుజశరాదు లప్రతిహతంబయి బల్విడి మీఱి వచ్చి తాఁ
కిన నిట రాముమేనఁ దొరఁగెఁ రుధిరంబు మహాద్భుతంబుగన్. 201

చ. వెసఁ బదునాల్గువేలబలువిండ్లను దానవు లేయుబాణముల్
ప్రసభరయంబునం దునిమి పార్థివుఁ డొక్కఁడు నేయుబాణముల్
మసలక యొక్కఁడై సిగిడి మాడుచుఁ బాఱి యనేకఘోరరా
క్షసులయురంబు లుచ్చి చని కాఁడు రణాంచలమేదినీస్థలుల్. 202

క. మును గైదువులం బొరిగొని, చని జోళ్లను నుఱుము సేసి సర్వాంగములం
గొని వ్రచ్చు రామశరములు, దనుజానీకములఁ బొదివి తరతరమ వడిన్. 203

సీ. మదగజేంద్రంబులనుదురులు గాఁడి తోఁకల నుచ్చిపోవును గ్రందుఁగాఁగ
రథసముద్ధతు లగురథికసారథు లొక్కఁ,గుది యయి ధారుణిఁ గూలఁ దాఁకు
నద్భుతాటోప మై యాశ్వికవ్రాతంబుఁ, దునుముఁ దురంగాలితోఁక తునియఁ
బటుసముద్ధతి వీరభటుఁ దాఁకి యవ్వలి, భటుఁ దాఁకి పేసగాఁ బాఱి గ్రుచ్చు
బిరుదుపడగల గొడుగులపిండు నుగ్గు
నూచముగఁ దాఁకు రామధనుర్విముక్త
నిష్ఠురోత్పాతనిర్ఘాతనిభనిశాత
చండసంపాతకాండప్రకాండసమితి. 204

వ. ఇవ్విధంబునం బ్రళయకాలోద్దండదండధరునందుఁ జెలువం గలుగు నుద్దండరేఖయుఁ గల్పావసానసమయసముదీర్ణప్రతాపదీపితుం డగుతపనువలనం గలుగు వేఁడిమియును సంవర్తవేళాప్రవర్తితదారుణసంహారవిహారుం డగురుద్రునందలి రౌద్రంబును దనయందుఁ దోఁప నతిఘోరాకారుం డై యశనిసదృశంబు లగుతీక్ష్ణశరంబులు నిగిడించునారాఘవేంద్రుం గనుంగొని యల్గి ఖరుండు ఖరస్వరంబున నార్చుచుం జేయి వీచి కదియుండు పొడువుండు పోకుండ మ్రింగుం డొక్కమనుష్యున కనేకమనుష్యాశనులు దెరలనేల యని పురికొల్పినం బై పైం బడురక్కసులం బెక్కండ్రరూపుమాన్పుచు మాయల సందండ కదియురథయూథగజవ్రజహయచయసైనికనికరసూతవ్రాతభటపటలస్ఫుటచటులనిశాటసేనాకాననంబు నఱకం దొడంగిన బాణంబులుఁ గృపాణంబులుఁ గరిదంతంబులుఁ గుంతంబులు శూలంబులు ఫాలంబులుఁ గపోలంబులు శిరంబులు నసిచయంబులు రథావయవంబులు భగ్నంబులుగ బహువిధనాదంబు లెసంగఁ జరణజంఘోరుమధ్యజానుస్కంధకంధరాధరాదిప్రదేశంబులు వ్రెస్సి పరశుపట్టిసప్రాసశరాసనతోమరముద్గరకుఠారక్షురికాదిసాధనంబులతోడ నేపఱి రూపఱి పడుపదాతులును గళంబులుం బాదంబులు ఖలీనంబులుఁ బుచ్ఛంబులుఁ బక్కెరలుఁ బల్యాణంబులు నాశ్వికులతోడన పొడిపొడి యై నేలం గలయునశ్వంబులును వరూథంబులుఁ గూబరంబులు యుగ్యంబులు రథికులు సారథులుఁ గేతువులుం జక్రంబులుం జక్కు

డిచినట్లు పెక్కుతునియలై యోలిం గూలురథంబులును సంకుశంబులు రాలియు మావంతులు గూలియుఁ దుండంబులు దునిసియు సంగంబులు వ్రస్సియుఁ గుంభంబులు పగిలియు బొందులు నొగిలియు నవగ్రహంబులు వాహిత్థంబులు నీషికలు నిర్యాణంబులుం జాలికలు నాపుంఖసృత్వాతంబు లయ్యును బుచ్ఛంబులు దునిసియుఁ గులిశనిహతగిరినికరంబులుంబోలెఁ బొలియుకరినికరంబులును నానావిధంబుల బలువిడిగాఁ జతురంగబలంబుల బారిసమరినం దెగిపడియును బండ్లు గొఱుకుచు నార్చువికటదంష్ట్రిలతోడితలలును దలలు దెగినం బడక తిరుగుకబంధంబులు ద్రెళ్లి పైఁబడినం జదియురథంబులును రథంబులు విఱిగి కూలునెడఁ దొడిఁబడి తునియుపదాతులును బదాతులచేతులు హేతులతోన తెగి మిట్టిమిట్టి పడుచోటులును రామశరంబులు కన్నులం గాఁడినఁ దిరిగి తమవారిన చదుపునేనుంగులును గోలలు గుప్పలుగూర నాటిన నిలువున వికటాసులై యమ్ములదిమ్ములుంబోలె వ్రాలుదానవులును గాలు సేలు తొడ మెడ ప్రక్కడొక్క కోఱ దాడ యనునివి రూపఱం ద్రవ్వినం బర్వతఖండంబులభంగిం బడి యున్నదితిజవ్రాతంబునై యాసైన్యంబు కించిదవశిష్టంబుగాఁ గూలి తెరలుటయును. 205

చ. తెరలినసేన నిల్పి సముదీర్ణరయంబున రాము నేయుచుం
బురికొనఁ జేసె దూషణుఁడు పొంగుచు సేనలు దండనాథుతో
నురవడిఁ బేర్చి యార్చుచును నొక్క మొగంబుగ దైత్యు లమ్మహీ
వరు నలయించి పట్టుకొనువారయి చేరిరి దాశరథిన్. 206

క. చేరి మహావృక్షంబుల, భూరిశిలల నస్త్రశస్త్రపుంజంబుల న
వ్వీరుని నొంపఁ గడంగిన, నారాజన్యుండు గ్రోధ మగ్గల మగుడున్. 207

ఉ. స్థూలకపాలముల్ వగులఁ దోరపుమేనులు వ్రయ్య నాయుధా
భీరభుజావళుల్ దునియ భీమముఖంబులు నాట నుగ్రదం
ష్ట్రాలి మహీస్థలిం బడ భయంకరనేత్రము లుచ్చిపోవ ను
త్తాలవిశాలవక్షములు దండడిఁ గూల నిగిడ్చె బాణముల్. 208

మ. వడిఁ దూణమ్మున నమ్ము గైకొనుట తీవ్రస్ఫూర్తి సంధించు టే
ర్పడ లీలం దెగవాపు సేయుట మదిన్ భావింపఁగా రాక వి
ల్లుడు సై యుండుటయుం బ్రచండగతి రక్షోవక్షముల్ వ్రయ్యుచ
ప్పుడు వా రొక్కటఁ గూలుమ్రోఁతయు నభోభూభాగముల్ గప్పఁగన్. 209

క. ఇంచుకతడవున కాన, క్తంచరసంఘములఁ బలుచ గాఁ జేసినఁ గో
పించి పతిమీఁదఁ బఱపెం, జంచద్గతి దూషణుండు సాయకపంక్తుల్. 210

క. దార యమ్మొయిఁ దఱిమిన నొ, క్కరవడిఁ జేయంగఁ గలుగుయోధతతి రిపుం
బరిమార్పుఁడు పొడువుం డను, పరుషోక్తులతోడఁ గదిసెఁ బటురౌద్రమునన్,

వ. *ఇట్లు కవిసిన. 212

శా. జ్యానాదంబు చెలంగఁ జిత్రతరవేగాలక్షితాధానసం
ధానాకర్షణమోక్షితుం డగుచు గంధర్వాస్త్రపూర్వంబుగా
నానాబాణము లేసె నవ్వసుమతీనాథుండు దద్బాణసం
తానం బుద్ధతిఁ బర్వె నల్లెడ మహాధ్వానంబుతో నత్తఱిన్. 213

క. శరములు బలువిడి నిగుడుచుఁ, బరువడి నయ్యాతుధానభటముక్తశిలా
తరుశస్త్రపరంపర లెడఁ, దొరఁగించుచు వారిఁ దోన తునుమాడు నెడన్.

చ. వికటవిభూషణావలులు విస్ఫురితాంగదబాహుఖండముల్
శకలితసాధనంబులు విశంకటకంకటకాంశుకంబులు
న్మకుటవికీర్ణరత్నములు నూతనకుండలచారుమస్తక
ప్రకరములున్ విచిత్రతరభంగి వెలింగె రణాంగణంబునన్. 215

—దూషణాదులు రామునితోఁ బోరి చచ్చుట.—

వ. అప్పుడు రఘువరువివిధవిశిఖంబుల బడలువడం బడిననిశాచరకళేబరంబులం గనుంగొని ఖరుండు రెట్టించినకోపంబునం గదలి రామున కభిముఖంబుగా నరదంబు వోని మ్మనుచు సారథి నియోగించి శింజిని మ్రోయించుచు సేనాపురస్సరంబుగాఁ దఱిమి కేతుమధ్యంబున వెలుంగుసైంహికేయుండునుంబోలె ఘోరరాక్షసపరివృతుం డై వెలుంగుచుఁ బోరికిఁ గడంగు నెడ నెడసొచ్చి తలకడచి సమస్తపౌలస్త్యులు గర్జిల్లుచుం బెల్లు గురియునీలమేఘంబుల విడంబించుచు సాయకాసారంబు ఘోరంబుగాఁ గురిసి యుర్వీరుపై ఖడ్గముద్గరశూలపరశుచక్రాదిసాధనంబులు వైవ వాని కతం డొక్కింతయుం దలంకక తదీయాస్త్రవేగంబులు సముద్రంబుం జొచ్చిననదీప్రవాహంబులకరణిం దనశరపరంపరల నడంగ మాడ

* ఈవచనము మొదలు 244 పద్యమువఱకు వ్రాతప్రతులయందుఁ గనఁబడుపాఠము.

మ. కదియం జూచి మహీవిభుండు నగుచున్ ♦ గాంధర్వబాణంబు బె
ట్టిదుఁ డై యేసిన నంపవెల్లువలమా♦డ్కిం బొంగి పైఁ బేర్చినం
జదిసెన్ వారణపంక్తి కూలె రథముల్ ♦ సర్వంబుఁ జచ్చెన్ హరుల్
సాగు లై కూలిరి దైత్యవీరులు సమి♦ద్భూభాగ మల్లాడఁగన్.

మ. బల మెల్లం దుమురైన దూషణుఁడు కో♦పంబున్ సమాటోపముం
జలమున్ శోకముఁ గప్ప నవ్విభునిపైఁ ♦ జండాశుగంబుల్ వెసం
గలయన్ నాటిన నొచ్చి వాని విరథుం ♦ గాఁ జేసె రా జుగ్రతన్
విలసద్బాణపరంపరాప్రతతిచే ♦ విస్ఫారదోశ్శక్తిమై.

మ. విరథుం డయ్యును బీఱువోక ఘనదో♦ర్విన్యాస మొప్పారఁగాఁ
బరిఘం బుద్ధతిఁ బుచ్చుకొంచుఁ గదియం ♦ బాఱంగ వే త్రుంచెఁ ద
త్కరయుగ్మంబును బాణయుగ్మమున న♦ల్కన్ వ్రచ్చెఁ దద్వక్షము
ద్ధురబాణంబునఁ గూలె వాఁడు భువనో♦ద్బోధంబుగా కోఁజూచున్.

లీకృతకోదండుం డగుచు విజృంభించి మఱియుఁ గాలపాశసంకాశంబు లగుననే కశిలీముఖంబులు నిగిడింప నాకాశంబున ధూమాగ్నిపగిది మండుచు నడరి వారి నానావిధంబుల వధియింప నయ్యాతుధానులు మెండుకొని వెండియుం బోవక.

క. ఇషువులు గురియఁగ నారఘు, వృషభుం డని సైఁచి నిలిచె వెస నప్డు మహా
విషధరములు వర్షింపఁగ, వృషభంబు దలంక కున్నవిధ మొప్పారెన్. 217

ఆ. ఇట్లు మెఱసి మెఱుఁగు లీనువాలమ్ములఁ, బఱపి వివిధగతుల బారిసమర
సమర ముడిగి విగతశస్త్రులై ధరణి గంపింపఁ బాఱి రా నిలింపరిపులు.

ఉ. అప్పుడు దూషణుండు వసుధాధిపునమ్ములచేతఁ బైపయిం
గుప్పలు గాఁగ రక్కసులు గూలినచందము చూచి కన్నులన్
నిప్పులు రాలఁ బెల్లడరి సింగిఁ జెలంగెడునార్పుతో వడిం
గప్పె నఖండచండతరకాండపరంపర నారఘూత్తమున్. 219

మ. పెలుచం గప్పిన నన్నిశాచరుపయిన్ స్ఫీతాగ్నిపాతిం బెసం
దలఁపింపం దగునస్త్రపంక్తిఁ గినుకం దా నేసె నస్త్రీయ న
బ్బలుబాణంబుల కోర్చి వాఁడు మఱియుం బంటెంపు కాశీవిషో
జ్వలశస్త్రంబు లనేకముల్ వఱపె నాతన్మాపాలుపై నేపునన్. 220

సీ. పఱపె నవ్వీరుండు పంద్రెండుకోలల, బ్రహ్మాండంబులఁ బగిదివాని
నొక్కటఁ దొడిగియుం దొక్కటఁ బడగయు, నొకశరంబున విల్లు నొకట సూతు
మస్తకంబునుఁ జతుర్మార్గణి నరదంబు, మాపుల రెంట మైమఱువు నొకట
నాతపత్రము రెండుశాతశరంబుల, ఘనరయంబునఁ ద్రుంచి మొనసి మఱియు
విస్ఫులింగతతులు వివిధముఖంబుల, వెడలునట్లు గాఁగ నడుగుమెఱుఁగు
టంపగముల మిగులునన్నియు నఱికిన, నప్డు విరథుఁడగుచు నవని కుఱికి. 221

చ. మఱియు మహాకపాలుఁడఁ ద్రిమూర్ధుఁ బంచసహస్రయోధులుం
బఱిమి నరేంద్రు నుగ్రశర ♦ ధారల ముంచిన వారి నందఱం
బఱియలు నుగ్గునూచములు ♦ భాగశతంబులునై ధరిత్రిఁ బె
ల్లాఱలుచుఁ గూలి క్రందుగను ♦ నొక్కటఁ బ్రోవులుగట్ట నేసినన్.

క. స్థూలాక్షుఁ డార్చి కదిసిన, వాలమ్ములు నిగుడఁ జేసి ♦ వ్రచ్చెను వసుధా
పాలుం డర్కరథాంగ, స్థూలం బగువానికన్ను ♦ దో యుగ్రగతిన్.

ఉ. వ్రచ్చిన నమ్మహాసురుఁడు ♦ వాలినవేదన గూరి ఱోలుచుం
జచ్చిన శ్యేనగామి యను ♦ సైనికుఁ డాదిగ నాప్తకోటితో
వచ్చి ఖరుండు దాఁకె ననివారణమైఁ ద్రిశిరుండు దాను గా
ర్చిచ్చున కగ్గమై యుఱుకు ♦ సింగముసట్లతిరౌద్రభంగిగన్.

ఉ. తాఁకినఁ బేర్చి యేసె వసు ♦ ధావరుఁ డార్చి శరాలి నుగ్గుగాఁ
దాఁకఁగఁ జండదీప్తి దివి ♦ దాఁకెడునమ్ముల గుండె వ్రయ్యఁగాఁ
దాఁకినఁ గూలుదానవులు ♦ దండడి నొండొరులోడ పీడ్వడం

క. గద దిగిచి వైచె వైచిన, నది నడుమన తునిసి తొరఁగ ♦ నందంద పటు
ప్రదరంబులు పఱపియు నెని, మిదినారాచములు వాని ♦ మేనం గ్రుచ్చెన్. 222

వ. అంత నప్పాలస్త్యుండును గనలి కనకపట్టవేష్టితంబును నాయసశంకుకీలితంబును నశనిసమస్పర్శంబును నాదిత్యఛత్రనిభంబును గుపితోరగఘోరంబును గాలదండప్రచండంబును ననేకప్రాణిశోణితమలినంబు నగునొక్క మహాపరిఘంబు గరంబున నమర్చి మెఱుంగులు సుడివడం ద్రిప్పుచుఁ బతంగంబు కార్చిచ్చు మొగంబునకు వచ్చువిధంబునం గడంగి నప్పు డెడసొచ్చి మహాకపాలప్రమాథిస్థూలాక్షు లార్పులు నిగుడ శూలపరశుపట్టిసంబు లంకించి వైచిన రఘుపుంగవుండు వానిం దెగనేసి యమ్మహాకపాలు నొక్కభల్లంబునం దల డొల్ల నేసి విశిఖదశకంబునం బ్రమాథిం బంచత్వంబు నొందించి యాస్థూలాక్షు మేనం బెక్కంబకంబులు నించి వధించిన నత్తెఱంగుం గనుంగొని దూషణుండు రెట్టించినకోపంబున నతనిం జేర్కొని. 223

ఉ. ఇమ్మహనీయసాధనము ♦ నింక సహించెదు గాక నీవు ని
క్కమ్ముగ నంచుఁ బూని పరి♦ఘం బిరుచేతుల నెత్తె నవ్విభుం
డమ్ముల రెంటఁ జెక్కలుగ ♦ నాభుజయుగ్మము ద్రుంప వాఁడునుం
గొమ్ములు ద్రుంపఁబడ్డసవ♦కుంభివిధంబునఁ గూలెఁ గుంభినిన్. 224

క. దూషణుఁడు వడిన మఱియును, దోషాచరశేష మెల్లఁ ♦ ద్రుంచుటకు మహా
రోషంబునఁ జాపజ్యా, ఘోషం బొసరించి మునుము ♦ గొని తునుము నెడన్.

దాఁకఁగ నత్కబంధముల ♦ తాఁకున ధాత్రికి వ్రేఁగు దాఁకఁగన్.

క. ఖరుఁడును ద్రిశిరుఁడుఁ బెక్కఁగ, నొరలును సైన్యంబు నపుడు ♦ గ్రుంగిన వెస నా
ఖరుతోఁ ద్రిశిరుఁడు నన్నుం, దిరమై యిటు నూడు మనుచుఁ ♦ దీవ్రస్ఫురణన్.

ఉ. లావు వలిర్వ నాఁడుతల♦లం ద్రిజగంబు చలింప నార్చుచున్
వావిరిఁ దేరు దోలుకొని ♦ వచ్చి రఘూద్వహుఁ దాఁకి యేసె నా
నావిధచండకాండగమ♦నస్ఫుటజాతసమీరకంపితా
శావలయక్షమావలయ♦సామజభూధరభూరుహంబుగన్.

వ. ఇట్లేసిన.

మ. కని యత్యుద్ధతి రాముఁ డవ్విశిఖముల్ ♦ ఖండించి తత్సూతుఁడుం
దునియన్ వాజులు గూల వాఁ డవశుఁడై ♦ తూఁగాడి వ్రాలంగ నే
సిన నాలోనన మూర్ఛదేఱి యలుకన్ ♦ శీఘ్రంబుమై ఖడ్గముం
గొని యంకించుచుఁ బెల్చఁబై నడరినం ♦ గోపించి భూపాలుఁడున్.

మ. తల లోలిం దెగ నొక్కయేటునను దో♦ర్దర్పంబుమై నేసినం
గులిశాఘాతవిభిన్నపక్షవిపుల♦క్షోణీధ్రముంబోలె భూ
స్థలిఁ గూలెం దనుజేంద్రు మొండెము వడిం ♦ దత్పాతముం జూచియుం
దలఁకొక్కించుక లేక పేర్చి నృపతిం ♦ దాఁకెన్ ఖరుం డుద్ధతిన్.

వ. శ్యేనగామి శక్తియుఁ బృథుగ్రీవుండు భిండివాలమ్మును యజ్ఞశత్రుండు శూలంబును మహారథుండు పరశ్వథంబును దుర్జయుండు తోమరంబును కరవీరాక్షుండు కరవాలంబును బరుషుండు పరిఘంబును గాలముఖుండు ముసలంబును మేఘమాలి ముద్గరంబును మహాబాహుండు గదయును సర్పాస్యుండు పట్టిసంబును రోహితాంబరుండు కుంతంబును గొని చదల నదరులు చెదర నంకించుచుం గవిసినఁ దత్కరంబులతోన శిరంబులు దునియం బండ్రెండు పటుభల్లంబులు నిగిడించి మఱియు వివిధవిశిఖంబుల నిరవశేషంబుగా రక్కసులను నుక్కడంచి దక్షాధ్వరధ్వంసంబు సేసినధూర్జటికిం బాటియగుచు సంగరాంగణంబున వెలుంగుచున్నరఘుపుంగవుం గనుంగొని ఖరుండు గోపంబు దీపింపం గడంగునెడఁ ద్రిశిరుం డతని కిట్లనియె. 226

—త్రిశిరుండును ఖరుండును రామునిచేఁ జచ్చుట.—

చ. నను విను రాక్షసేశ్వర ర‡ణంబున నీతనిఁ ద్రుంచివైచి నీ
మన మలరింతుఁ జొచ్చి పటు‡మార్గణసంపదసొంపు సూపెదం
దునిసెద నొండె నవ్విభుని‡తూపుల నిశ్చలభంగి నింక వే
యును బనిలేదు నీ వొకము‡హూర్తము తప్పక చూడు మేర్పడన్. 227

ఆ. అనుచు నతని నుడిపి ‡ ధనువుమ్రోయించుచు, నంపగములు వఱప ‡ నవ్విభుండు
వాని నెల్ల వింట ‡ వడిఁ బాఱఁజదుపుచు, లెక్కసేయకుండె ‡ నుక్కుమెఱసి. 228

క. ఉన్నఁ గనుంగొని మఱియుం, గ్రొన్నారాచములు మూఁడు ‡ గొని నుదు రేయం
జెన్నగుకుసుమాభరణం, బున్నతెఱంగైన దాని ‡ కొయ్యన నగుచున్. 229

తే. శరచతుష్టయమున రథా‡శ్వములు మ్రొగ్గ
నంబకాష్టకమున సూతుఁ ‡ డవని నొఱఁగ

వ. ఇట్లు దలపడి.

మ. ఖరదైత్యాధిపుఁ డేయుబాణములు నా♦కాకుత్స్థుబాణౌఘముల్
సరి నాకాశము నిండి తాఁకుదలలం ♦ జండాగ్నికీలాసము
త్కర ముగ్రంబుగఁ జేయఁ దద్గతఘన♦ధ్వానంబు బ్రహ్మాండక
ర్పరముం దాఁకి తెరల్చి రాల్చె నురుతా♦రామౌక్తికశ్రేణులన్.

క. సేవలతోఁ బెనఁగుట ని, మ్మానవపతి డస్సె నింక ♦ మర్దితుఁ దగు నా
చే నని ఖరుఁ డాసాసల, నానరపతితోడఁ బెనఁగె ♦ నాగ్రహభంగిన్.

క. ఖరుఁ డించుక రొడ గని యా, ధరణీశ్వరువిల్లు దునుమ ♦ దందడి నృపశే
ఖరుఁడును గుంభజుఁ డిచ్చిన,వరచాపం బెత్తి యేసె ♦ వడి నాఖరునిన్.

చ. అలయక పోరుదానవుస♦మగ్రత సైఁపక సూతు నేసి వా
జులఁ బటుచాపముం దునిమి ♦ శోణితపూరితగాత్రుఁ జేసినం
బ్రళయవిజృంభమాణయమ♦భాతి దలిర్పఁగ విస్ఫురద్గదా
కలితకఠోరబాహుబల♦గర్వ మెలర్ప నెదిర్చి యార్చుచున్.

నొక్కకోలఁ గేతువు దెగ నొకట వాని
యురము దూఱి పాఱఁగ నేసి విరథుఁ జేసి. 230

క. ధర కుఱుచ మూఁడుశరముల, శిరములు దునుముటయు భగ్నశృంగం బగుభూ
ధరముగతి నన్నిశాచరుఁ, డురుతరకీలాలధారలొలుకం గూలెన్. 231

వ. ఇత్తెఱంగునఁ ద్రిశిరుండు గూలినం గనుంగొని ఖరుండు కోపాటోపంబున శింజిని మ్రోయించుచు శరపరంపరలు పరఁగించుచు నరదంబు చిత్రగతుల మెఱయ రఘువరుం దలపడియె నప్పు డవ్వీరుండును వివిధవిశిఖాసారంబు ఘోరంబుగా నదుర్కొనియె న ట్లయ్యిరువురమార్గణంబుల నంతరిక్షం బలక్షితం బగుచుండె నాసమయంబున. 232

క. బరిగోలచేత మదసిం, ధురముం గనలించినట్లు దూపుల నాభూ
వరుఁ గనలించుచుఁ గవచము, మురియలుగా నేసి విల్లు ముష్టికిఁ ద్రుంచెన్.

ఉ. త్రుంచిన నన్నరేంద్రుఁడు విధూమహుతాశనుభంగి మండుచుం
గాంచనరమ్యమైనవిలు గ్రమ్మఱ నొండు ధరించి విక్రమో
దంచితలీలఁ దుత్తునియలై పడ భల్లములం బతాక ఖం
డించి కడిందితూపులు వడిం బదుమూఁ డఱిఁబోసి వెండియున్. 234

క. ఒగి విల్లు సూతుతలయుం, దెగిపడ నొకటొకట హరులు ద్రెళ్ళ నిరుగవన్
మొగి రెంట మూఁట నిరుసులు, నొగలు విఱుగ నొకొటవానినో నేయుటయున్.

వ. అతండు గదాపాణి యగుచు నిలాతలంబున కుఱికి నిలిచినం గనుంగొని. 236

క. 1. రాఘవు యిప్పాటునఁ, జేరుగు జము నంచు ఘోర♦శీఘ్రసమగ్రో
దారత నైచిన మంటలు, పూరించుచు నడరె నది న♦భోభాగమునన్.

చ. అడరిన నుజ్జ్వలాస్త్రనిచ♦యంబు రయంబున నేయ నంత బ
ల్పిడుగును బోలు చుల్కలను ♦ జెల్లఁగ రాల్చుచుఁ బేర్చుమంట న
ల్గ్యడవి ననేకభూరుహచ♦యంబులఁ గాల్చుచుఁ దూలి మేదినిం
బడియె మహోగ్రమంత్రబల♦భగ్నభుజంగమపుంగవాకృతిన్.

మ. గద నుగ్గై పడినం గడంక నొకవృ♦క్షం బుద్ధతిం గొంచు వే
కదియన్ వచ్చిన మ్రాను ద్రుంచి పటుదో♦ర్గర్వంబు మై నొంచినన్
మది శంకింపక చొచ్చి పట్టుకొన నా♦త్మం గోరి డాయంగ వే
పదినాఱుల్ శరముల్ నిగిడ్చి ఖరుశుం♦భద్దేహముం దూఱఁగన్.

క. ఉరుశరము లవయవమ్ముల, సరభసముగ నాటి యుచ్చి ♦ చన నైరికభూ
ధర మట్టు లెదురుసను నా, ఖరుతో వరపాలుఁ డనియెఁ ♦ గలుషం బెసఁగన్.

తే. ఇంచుకేనియు దయలేక ♦ యేపు రేఁగి, మునులఁ బెక్కండ్ర నమలితి ♦ వ్వనమునందు
నేఁడు జముఁ గూడఁ బుచ్చెద ♦ నీచకష్ట, చరిత నిలు మని రోషసం♦భరితుఁ డగుచు.

క. పలికి యమోఘాస్త్రం బుజ్జ్వలతేజం బెసఁగ వింట ♦ సంధించుటయుం
గలఁగె మహీవలయనభో, వలయంబులఁ గలుగుభూత♦వర్గం బెల్లన్.

ఉ. ఓరి నిశాచరాధమ మదోద్ధతిఁ దాపసవిప్రకారముల్
వారక చేసి తా ఫల మవశ్యముఁ బొందక పోవునే యమా
గారగతుండ వై కుడువఁ గాలము నీ కిదె చేరె నింక నా
ఘోరశరంబులన్ జమునికోర్కులు దీఱఁగ నిన్నుఁ ద్రుంచెదన్. 237

కవిరాజవిరాజితము.

అన విని నవ్వుచు నావసుధేశున కాతఁడు గ్రమ్మఱ నిట్లను నీ
వని మొన నిప్పుడు గొందఱ దుర్బలు లైనయలంతనిశాచరులం
దునిమితి నంచు మదింపక విక్రమధుర్యుఁడ వేని మదీయగదా
ఘనహతిఁ గూలక చక్కనిబంటవు గమ్ము వృథాకథ లేమిటికిన్. 238

చ. అనుచుఁ బ్రదీప్తహేతివలయం బగునగ్గద ద్రిప్పి వైవఁ జోఁ
కినవనభూరుహంబులను గీలల నీఱుగఁ జేయుచున్ మహా
శనిగతి విస్ఫులింగములు చల్లుచుఁ బెల్లడరంగ దాని ము
త్తునియలు గాఁగఁ గ్రొమ్మెఱుఁగుతూపుల నవ్విభుఁ డేసె నేసినన్. 239

ఆ. మరల నొక్కసాల మిరుగేలఁ బెఱికియు, దీనఁ దెగితి వంచుఁ దిగిచి వైవ
నలిగి నేడుభల్లములఁ ద్రుంచి వేవేగ, మంగళముల వేయు నంట నేసె.

వ. అట్లేసినం దొరఁగు నెత్తుటం జొత్తిల్లి యున్మత్తునివిధంబున. 241

చ. బలువిడి ముష్టియుద్ధమునఁ బట్టి వధించెద నంచు భూరిదో
ర్బలమదరేఖ బిట్టెసఁగఁ బైఁ బఱతేర నగస్త్యదత్తమై
పొలిచినవైష్ణవాస్త్ర మరిఁబోసి లసన్మణిపుంఖదీధితుల్
వెలుఁగుచు నుండ నిండుతెగ వేకొని కూలఁగ నేసె నాఖరున్. 242

వ. ఇట్లు రాక్షసవీరు వధించి వృత్రాసురవధం బొనరించిననాఁటిసురేంద్రుండునుం
బోలె నన్నరేంద్రుండు దేజరిల్లె నాసమయంబున. 243

మ. కురిసెం బెల్లుగఁ బుష్పవర్షములు గాకుత్స్థాన్వయాధీశుపై
మొరసెం గ్రందుగ దేవదుందుభులు సమ్మోదాతిరేకంబునం
బొరసెన్ దేవమునీంద్రసంఘములు సంపూర్ణంబుగా దిక్కుల
న్బరసెన్ మెండుగ రామచంద్రుసుగుణోన్మేషప్రభాజాలముల్. 244

మ. అతిఘోరాస్త్రము నిమ్మెయిం దొడిగి గాఢాకర్షణాపూర్ణసం
గతి గావించి నరేంద్రుఁ డేయ నది వీఁకం దాఁకి కూలెన్ సము
ద్గతిమైఁ బేర్చి ఖరాసురాంగము మహేంద్రక్రూరబాహావిని
ర్గతవజ్రచ్యుతపక్షతిక్షతకులక్ష్మాధ్రంబుచందంబునన్.

వ. ఇట్లారాక్షసవీరు వధించి వృత్రాసురవధం బొనరించిననాఁటిసురేంద్రుండునుంబోలె నన్నరేం
ద్రుండు దేజరిల్లె నాసమయంబున.

వ. తదనంతరంబ యచ్చేరువతపోవనంబుల మునిగణంబులు చనుదెంచి రామచం
ద్రు ననేకాశీర్వాదంబుల నాదరంబు లెసంగం గొనియాడి రంత లక్ష్మణుండు
జానకిం దోడ్కొని వచ్చి యారాజపరమేశ్వరుపాదంబులకుం బ్రణామంబు చేసి
సంతోషసాగరంబునం దేలె నమ్మునీంద్రు లారాజేంద్రు నభినందించుచు వీడ్కొని
నిజనివాసంబులకుం జని రవ్విభుండును బరమహర్షభరితాత్ముం డగుచు సీతాల
క్ష్మణసమేతుం డై విశాలం బగుపర్ణశాలకుం జని యం దిష్టవినోదంబుల నుండె
నంత నిఖిలరాక్షసక్షయంబునకు భయం బంది జనస్థానంబునం గలహతశేషదో
షాచరనికరంబు వికలంబై పలుదెసలకుం జనియెఁ గయ్యంబునం జావక తక్కిన
వాఁ డొక్కరుం డకంపనుం డనువాఁడు రావణుం డున్నయెడకు నతిత్వరితగతి
నరిగి యేకాంతంబున నన్నిశాచరపతిం గదిసి శంకించుచుం జెప్ప నోడినం
దలంకక కలరూపెఱింగింపు మనిన నభయంబు వేఁడి వాఁ డిట్లనియె. 245

—•• అకంపనుఁడు రావణునకు రామవృత్తాంతంబు చెప్పుట. ••—

చ. దశరథరాజనందనుఁడు తమ్ముఁడు భార్యయుఁ దోడరాఁ దపో
వశగతి దండకాటవికి వచ్చి ఖరాదినిశాచరావళిన్
మశకములన్ హరించుపెనుమంటయుఁబోలె నడంచి మాఱు లే
క శరశరాసనోగ్రుఁ డయి క్రాలెడుఁ బంచవటీస్థలంబునన్. 246

మ. అనినం గన్నుల నిప్పు లుప్పతిల రోషావేశముం బొందున
ద్దనుజేంద్రుం బ్రణుతించి చెప్పెద సమాధానంబుమైఁ గార్యముం
గనుఁగొ మ్మాహవభూమి రాముఁ జెనయం గా రాదు గల్పాంతవ
ర్తనరౌద్రోద్ధతరుద్రకోటి కయినం దథ్యంబు లంకేశ్వరా. 247

సీ. ధరణీతలంబు పాతాళంబునకుఁ గ్రుంగ, నడుమ నింగికి నెత్తు నతఁడె చాలు
గ్రహతారకౌఘంబు మహిఁ గ్రందువడ రాల్చి, నవి పొందుపడ నిల్పు నతఁడె చాలు
జలధు లన్నియుఁ బాఱఁజల్లి యుంకింపంగ, నవి నిండఁ బూరింప నతఁడె చాలుఁ
ద్రిజగంబు మార్పడఁ ద్రిప్పి మున్నటియట్ల, యలవడఁ జేయంగ నతఁడె చాలుఁ
జండశతకోటిశతకోటి సారఘోర, నిశితనిష్ఠురశరసముల్లసితచాప
దీపితాటోపనిర్జితత్రిభువనుండు, ఘనుఁడు కాకుత్స్థతిలకుండు దనుజనాథ.

చ. అతనియనుంగుఁదమ్ముఁ డసహాయపరాక్రమశాలి నిర్భరా
ద్భుతభుజసారుఁ డుగ్రవనభూముల నన్నకు భక్తిసేయుచున్
సతతముఁ దాఁ జరించు సువిచారుఁడు లక్ష్మణనామధేయుఁ డ
య్యతులబలుండు నా నృపునియట్టిఁడ సంగరరంగభూములన్. 249

ఉ. కావున వారలం దొడరఁ గాఁ దలపోయుట దుర్నయంబు నీ
కేవిధి నైన వారి నమయింపఁగ నిష్టమ యేనిఁ బూని రా
మావనినాథుభార్యఁ గుటిలాలక సీత హరింప దాన శో

కావిలుఁ డై వెసం బొలియు ‡ నాతఁడు దమ్ముఁడుఁ జచ్చు నన్నతోన్. 250

క. అని పలికిన నక్కపటము, దనుజవిభుఁడు పొగడి నీవు ‡ తగుహితుఁడవు నా
కని వాని నాదరించుచుఁ, దనమది పొంగంగఁ గదలి ‡ తద్దయుఁ గడఁకన్.

తే. నీచు తనపూర్వమంత్రి మారీచుకడకు
నేకతమ యేఁగ నతఁ డెదు ‡ రేఁగుదెంచి
ప్రియము సేసినఁ గైకొని ‡ నయముతోడ
నతని కిట్లని పలికె నెయ్యంబు దనర. 252

క. ఖరుఁ డాదిగ మనవారలఁ, బొరిగొని రఘురాముఁ డనఁగఁ ‡ బోటరి యై దు
ర్నరుఁ డొకఁడు దండకాటవిఁ, దిరిగెడు ననుజుండుఁ దానుఁ ‡ దీవ్రస్ఫురణన్.

ఉ. వాని వధించియుండె బల‡వంతపుమాయల ముంచి యుండె నా
కానరనాథుదేవి కుటి‡లాలక సీత యనంగ నొప్పున
జ్జానఁ దెచ్చికోవలయు ‡ నన్నుఁ గడుం భయ మంది యాతఁ డ
ద్దానవనాథుతోడ నుచితం బగునీతి దలిర్ప నిట్లనున్. 254

చ. హరిహరపద్మజాదులకు ‡ నారఘురాముఁ డసాధ్యుఁ డమ్మహా
పురుషునిభార్య నేమిటికిఁ ‡ బుణ్యవిహీనతఁ గోరెదెందునుం
బరసతిఁ గోరువాఁ డధిక‡పాతకుఁ డీచెడుబుద్ధి నీకు నె
వ్వరు మది కింపుగాఁ బగతు‡వా రయి చెప్పిరి రాక్షసేశ్వరా. 255

చ. అరదెగ గొన్నఁ గోటునఁ గుల‡లాచల మైన హిమాద్రి యైన మం
దరగిరి యైన హేమవసు‡ధాధర మైన నజాండ మైన ని
ష్ఠురతఁ బగుల్చు నక్కడిఁది‡జోదు పురాంతకువిల్లు లీలమైఁ
బొరిగొని కొన్నభార్య యది ‡ పోలవు రావణ నీవిచారముల్. 256

తే. అని యనేకవిధంబుల ‡ నతనియాగ్రహంబు డిగువడఁ జెప్పి రా‡మావనీశు
నతులదివ్యాస్త్రమహిమయు‡నల్లఁ దెల్పి, వైర ముడిపిన రాక్షస‡వరుఁడు మగిడి.

క. పురమునకు నరిగి విభవ,స్ఫురణంబు దలిర్పఁ బెంపు ‡ పొల్పొంద నిశా
చరకోటులు గొల్వఁగ మి, న్నొరసినయాపసిఁడిమేడ ‡ నున్నట్టియెడన్. 258

వ. 1అక్కడ శూర్పణఖయు సంగ్రామాంగణంబున నత్తెఱంగున రఘుపుంగవునుగ్రశి
లీముఖంబులం దెగి బడలువడం బడినఖరదూషణాదిసమస్తపౌలస్త్యులకళేబరం
బులను గనుంగొని పొడమునాశ్చర్యభయశోకంబులు మనంబునం బెనంగొన న
వ్విధం బంతయు లోకవిద్రావణుం డగురావణున కెఱింగింతు నను మహానా
దంబున రోదనంబుసేయుచుం బాఱి లంకానగరంబు సొచ్చి పుష్పకమధ్యంబున

1. 259 మొదలుగా 262 వఱకుఁ గలపాఠమునకు

చ. పొలుపఱ ముక్కునుం జెవులుఁ ‡ బోయిన మోటమొగంబుమీఁద న
స్రులు దొరుఁగంగ రక్కసులు ‡ చూచి కడుం బెఱఁ గంద నార్తి ది

నఖిలమంత్రిజనసేవితుం డై మరుద్గణపరివృతుం డగువాసవుని ధిక్కరింపందగి
సముంచితకాంచనవేదికాతలంబున వెలుంగుననలునోజఁ దేజరిల్లుచు దేదీప్య
మానం బగుమణిమయభద్రపీఠంబున. 259

సీ. వజ్రాదిసాధన§వ్రణకిణాంకిత మగు, మేనఁ జందనచర్చ § మెఱయుచుండ
భువనభయంకర§భ్రూకుటి యగుముఖ, శ్రేణి దంష్ట్రారుచుల్ § చెలువు మిగులఁ
బర్వతోత్పాటన§ప్రౌఢంబు లగునిరు,వదిచేతుల విభూష§లు దనరారఁ
గుంఠితాఖండల§కుంభిదంతం బగు,నురము విస్తార మై § యోలిఁ గ్రాల
రుచిరకోటీరదశకంబు § రోహణాద్రి
శిఖరముల నవ్వ నుద్వృత్తిఁ § జెఱలుగొన్న
సురవిలాసిను లొరసి వీఁవోపు లిడఁగ
నెలమిఁ గొలువున్నయారాతి§సేంద్రుఁ గనియె. 260

—✿ శూర్పణఖ రావణునకు నిజపరిభవంబు తెఱం గెఱింగించుట. ✿—

క. కని తనవికృతాకారము, గనుఁగొని పౌలస్త్యు లెల్లఁ § గడునాశ్చర్యం
బునఁ బొంద సభామధ్యం,బున నేడ్చుచుఁ బరుషవాక్య§ముల ని ట్లనియెన్.

క. నీవును నీప్రియమంత్రులు, నీవిధమున నున్నఁ జాలు § నింతియ నీవా
రేవిధిఁ బోయిన నే మగు, నా విని రావణుఁడు శూర్ప§ణఖఁ గనుఁగొనినన్.

సీ. కైలాస మెత్తిన§నీలావుకరములుఁ, గరములఁ గలపెంపు § గాసి గాఁగ
ముల్లోకములయందుఁ § జెల్లెడునీయాజ్ఞ, నీయాజ్ఞ తేజంబు § నెరసు దఱుఁగ
దెస లెల్ల గెలుచుట§నెసఁగు నీవిజయంబు, జయలబ్ధ మగుప్రకా§శతయు నడఁగ
నిఖిలంబు నిండిన§నీయశంబును నీయ,శంబునఁ గలవికా§సంబుఁ గంద
నీసహోదరి నని చెప్ప § నీసుతోడ, నుఱక నన్నొకఁ డిమ్మెయిఁ § బఱిచి నామ
మణఁగ కున్నాఁడు నేఁడు నే § మందు నిన్నుఁ, 'బ్రథననూతనశితికంఠ§పంక్తికంఠ.

వ. [1]అనిన విని. 264

మహా. స్ఫుటకోపాటోపభుగ్న§భ్రుకుటిగళకముల్ § భూరిదృఙ్నిర్గతోల్కా
చ్ఛటలున్ ఘర్మోదబిందు§స్ఫురణకృతతను§క్షాళనంబుం బ్రవాళో
ద్భటబాహాచంద్రహాస§ప్రభలుఁ గ్రకచవి§స్ఫారదంష్ట్రాసముద్య

గ్వలయము మ్రోయ నేడ్చుచును ♦ వచ్చి సభాస్థలిఁ గూల వ్రాలి పే
రెలుఁగునఁ బేర్చి శూర్పణఖ ♦ యి ట్లని యేడ్చెఁ గరంబు దీనతన్.

1. 264 మొదలుకొని 277 వఱకుఁ గలపాఠమునకు

చ. అని తనభంగపాటు రిపు♦నాగ్రహవృత్తియుఁ దోఁపఁ బల్కినన్
గని విని రోషవర్తనవి♦కారఘనభ్రుకుటీకఠోరరా
ద్రనిటలపట్టికాప్రకర♦దారుణదృక్ఛటవిస్ఫురోగ్రదం
ష్ట్రానిశితదంతఘట్టనద♦శాముఖుఁ డయ్యె దశాస్యుఁ డయ్యెడన్.

త్తటిదావిర్భ్యాతిభూతత్రసనముగ సభాస్థాన మెల్లం గలంగన్. 265

క. కటములుఁ బెదవులు నాసా,పుటములు నదరంగ మేను పొరిఁ గంపింపం
జిటిలిపడి మండి యెవ్వం, డిటు నిన్నుం జేసె ననిన నిట్లను నదియున్. 266

సీ. రాముఁ డనఁగ నొక్క రాసుతుం డతివతో, ననుజసహాయుఁడై యరుగుదెంచి
దండకాటవి సొచ్చి తా నుండునచ్చటి, కే నుండఁ బోయిన నిట్లు సేసెఁ
గడఁగి నాకై వచ్చి ఖరదూషణాదులు, పదునాల్గువేవురు ప్రధనభూమి
నతనిమహాస్త్రానలార్చుల మ్రందిరి, పలుమఱు వేయును బలుకు లేల
యక్షగంధర్వసిద్ధవిద్యాధరాది, సకలదివిజులతోఁ బగ సాలఁ గొనియు
నీవు రాజ్యమదంబున నిన్ను మఱచి, వేగు లరయింపకున్న నీవెతలు వచ్చె.

క. దూరస్థు లయ్యుఁ గార్యము, చారులచేఁ గనుటఁ జారచక్షులు రాజుల్
వా రని చెప్పఁగ విన వె వి, చారము దోఁచునె కుమంత్రిసహితున కెందున్.

వ. అని వెండియు. 269

శా. ఏకాంగుష్ఠము నేల మోపి తప మొల్లనూఱువే లబ్ధముల్
గోకర్ణాశ్రమవాసి వై సలిపి రక్షోనాథ యవ్వేధచే
నీకై కొన్నవరంబు లెన్నఁటికొకో నేఁ డిట్లు గా నాఁడు గ్రీ
వాకండూతికి వేల్చితో శిరముల న్వైశ్వానరజ్వాలలన్. 270

క, బంధుజనక్షేమములు మ,దాంధుఁడ వై యరయ కునికి నపకీర్తి మరు
ద్గంధర్వాదులు నగ దశ, కంధర నినుఁ జెందె నేటి గర్వం బింకన్. 271

ఉ. నా విని రాముఁ డెవ్వఁడు వనంబున కేటికి వచ్చినాఁడు యు
ద్ధావని నెట్టు లొక్కరుఁడ యట్టిఖరాదులఁ జంపె నెట్టివాఁ

క. కనుఁగొని దానవు లందఱు, దనుజాధిప యభయ మిమ్ము ♦ దశముఖ యనుచుం
గొనియాడి రతఁడు దగ శూ, ర్పణఖం గని పల్కె నిట్లు ♦ భంగము నీకున్.

ఉ. ఎవ్వఁడు సేసె వానినెల ♦ వెక్కడ వాఁ డేట వోయె వానిపై
రెవ్వఁడు వాని కిట్టిమద ♦ మెవ్వనిచేఁ గలిగెఁ వధింతు వాఁ
డవ్వల నెట్టివాఁ డయిన ♦ నత్తెఱఁ గేర్పడఁ జెప్పు మన్న మో
మవ్వల వాంచి శూర్పణఖ ♦ యన్నకుఁ జెప్పఁ దొడంగె నంతయున్.

సీ. దశరథుం డనుధరా♦ధవునిపుత్రుఁడు తండ్రి, యాజ్ఞచేఁ దమ్ముండు ♦ నాతిఁ దాను
మునివేషములు దాల్చి ♦ వనములఁ బదునాల్గు, వర్షంబు లుండంగ ♦ వచ్చి నిల్చి
దండకాటవిఁ జొచ్చి ♦ తాపసప్రీతిగా, దనుజులఁ ద్రుంచెద ♦ ననుచుఁ బూని
విహరించుచుండ న♦వ్వీరునికులకాంత, త్రైలోక్యసుందరి ♦ ధరణిజాత
తోన వర్తింపఁ గన్గొని ♦ యేను నీకు, నవ్వధూమణిఁ దెచ్చెద ♦ ననుచుఁ జేరి
మెలఁగుటయుఁ బట్టి యిటు సేసె ♦ నలుకతోడ, నసురపతితోడఁబుట్టువ ♦ ననిన నుఱక.

వ. మఱియు నానరపాలుండు.

డావసుధేశుతమ్ముఁ డగు§నాతఁడు నెట్టఁడు నామ మేమి రూ
పేవిధ మానితంబినికి § నెయ్యది నా కెఱిఁగింపు మాఖ్యయున్. 272

—✿ శూర్పణఖ రావణునకు సీతారామలక్ష్మణులవృత్తాంతముఁ జెప్పుట. ✿—

వ. అనిన నది యిట్లను నతండు దశరథుం డనునరేంద్రునందనుండు దమతండ్రి పనుపునం దపోవేషంబు గైకొని శస్త్రాస్త్రంబులు ధరియించి దండకారణ్యంబున కేతెంచి తదాశ్రమవాసు లైనమహామునులసన్నిధి వారికిం బ్రియంబుగా రాక్షసవధం బొనర్చుటకుఁ బ్రతిన పూని పంచవటియందు వర్తించుచుఁ గృతప్రతిజ్ఞుం డగుట జనస్థానంబునం గలుగుసమస్తపౌలస్త్యులం బరిమార్చె నప్పు డసహాయుం డై విక్రమంబున విజృంభించినయవ్వీరవరుకోదండపాండిత్యవిశేషం బెట్టి దనిన. 273

క. వడి దొనఁ దిగుచుట దొడుగుట, వెడలం దిగఁగొనుట శరము § విడుచుట గానం
బడక విలు గుడుసువడుటయు, నుడుగక రక్కసులు వడుట§యును గానఁబడున్.

ము. పొరి నుద్వేలకరాళకీల లడరం § బుంఖానుపుంఖంబు లై
శరజాలంబులు భూనభోంతరము నా§చ్ఛాదించుచుం బెల్లు పైఁ
గురియం గూలె నిశాచరావలి రఘు§క్షోణీంద్రుచే నింద్రుచేఁ
గరకావృష్టిపరంపరం బడుపతం§గశ్రేణిచందంబునన్. 275

ఆ. ఆఁడుదానిఁ జంప § నర్హంబు గా దని
నను వధింప కునికి § నల్లఁ జేరి
నీకు నిత్తెఱంగు § నిక్క మే నెఱిఁగింప
దిక్కు గల్గె నింకఁ § బెక్కు లేల, 276

తరల. అతనితమ్ముఁడు లక్ష్మణుం డను§నాతఁడుం బరికింపఁగా
నతనియట్టిఁడ సాహసంబున § నంచితాకృతి నగ్గుణా
న్వితుఁడు దక్షిణబాహుసన్నిభుఁ § డెందు నన్నకు సీత య
య్యతివ పేరిల నేతలోదరు§లందుఁ గల్గరు తాదృశల్. 277

క. అలిగి జనస్థానంబునఁ, గలదానవు లెల్ల మీఁదఁ ♦ గవిసిన లీలం
బొలియించె నాఖరాదుల, నలవోకయపోలె మదభ♦రాలసుఁ డగుచున్.

ఉ. ఆనరముఖ్యుఁ డప్పు డసు♦రావలిఁ జంపఁగ నేను జూచితిం
గానఁగ వచ్చు నప్డు తెగ♦గైకొన వట్రువ యైనవిల్లుఁ బె
ల్లైనధ మెల్లఁ గప్పుచు మ♦హాధ్వనితోఁ జనుదెంచునమ్ములున్
మేనులు ద్రెవ్వి మిట్టిపడి♦ మేదినిఁ గూలునిశాటకోటులున్.

క. అని పలికి యన్నచిత్తము, జనపాలకుదేవి యైన♦జానకిదెసకుం
జను టెఱిఁగి విను దశానన, వినిపించెద సీతలలిత♦విభ్రమభంగుల్.

సీ. విదియచందురుఁ డైన § వెలఁదినెమ్మోమునఁ, గలిసిన సంపూర్ణ § కాంతి వడయు
వడగాలి యైన స § ప్పడఁతియూర్పులచెంతఁ, బరఁగిన మలయాద్రి § పవనుఁ బోలు
నమవనయిరు లైన § [1]నయ్యింతిచిఱునవ్వు, సొలపున వెన్నెల § చెలువుఁ బూను
నలరి యేఋతువుల § నయిన నాసతిమేని, ప్రభ గన్నవనములు § పల్లవించు
బట్టబయ లైన నాసిత § పద్మనేత్ర
కన్నుఁగవయొప్పు జిగిసొంపు § గడలుకొనిన
విమలకమలషండంబుల § విధము నొందు
నెందు నరి వోల్పఁ గలరె య § య్యిందుముఖికి. 278

వ. [2]మఱియును. 279

సీ. మణిమయమంజీర § మంజురుతమ్ములఁ, గలహంసికలఁ బిల్చి § గతులు నేర్పుఁ
గమ్మయూర్పులఁ దేఁటి § గముల నాకర్షించి, లలి గానలీలల § నలవరించు
హస్తపల్లవకాంతి § హరిణుల నెలయించి, దృష్టివిభ్రమముల § తెఱఁగుఁ జూపు
రుచిరబింబాధరారుణదీప్తిఁ జిలుకల, రావించి మధురోక్తి § రచనఁ గఱవు
నన వితర్కింపఁదగుచు న § య్యలరుఁబోఁడి, యనుపమానవిలాసంబు § లలర నమరు
నమరగంధర్వయక్షవి § ద్యాధరాది, జాతులం దెందుఁ జూడ నీ § చంద మొఱుఁగ.

క. అంగవిలాసమ్మును గ, న్వంగికిఁ జెలువారు తెఱఁగు § లవి యే మని చె
ప్పంగల దయొప్పిగము గ, నుంగొన మగువలకు నగు మ § నోభవవికృతుల్.

క. ప్రమదాజను లొరు లేటికి, నమరాంతక లంక దోటి § కారామార
త్నము సిద్ధించినవారికి, నమరేంద్ర పదంబు గోరు § నది గొమిటికిన్. 282

ఉ. కావున రామలక్ష్మణులఁ § గయ్యమునం బరిమార్చి లోకవి
ద్రావణ మైననీదుభుజ § దర్ప మెలర్పఁగ సీతఁ దెచ్చి సం
భావన నిష్టభోగఫల § భాగినిఁ జేయుదుగాక యన్న నా
రావణుఁ డష్ప మన్మథశ § రంబులఁ జిత్తము దూల లోలతన్. 283

---

1 నయ్యింతిచిఱునవ్వు, పొలపిన వెన్నెల ♦ వెలుఁగుఁ గడచు.

2. 279 మొదలుకొని 289 వఱకుఁ గల వ్రా. ప్ర. పాఠము.

క. అని కొనియాడిన దనుజుని, మనమంతన మరుఁడు సొచ్చె ♦ మారీచతపో
వనమున కరిగె రయంబునఁ, గనకరథం బెక్కి గగన ♦ గతి నట్టియెడన్.

చ. గరుడుఁడు తొల్లి లీల గజ ♦ కచ్ఛపయుగ్మముతోడఁ గూడ నే
తరువునశాఖ నూనె విది ♦ తంబుగ నప్పెనుమఱ్ఱిముందటం
దెరువునఁ జూచుచుం దనమ ♦ దిన్ వినతాసుతులావు మెచ్చుచున్
సరభసభంగి నేఁగియును ♦ సాగరతీరతపోవనంబునన్.

క. మారీచుఁ గాంచుటయు నతఁ, డారక్షోవిభునిఁ జూచి ♦ యర్చించి ప్రియం
బారఁగఁ గ్రమ్మఱ వచ్చిన, కారణ మే మనినఁ బంక్తి ♦ కంధరుఁ డనియెన్.

—❀ సీతను దెచ్చుటకు రావణుఁడు ప్రయాణమై పోవుట. ❀—

వ. శూర్పణఖపలుకులకు సంతోషించి మంత్రులం జూచి ఖరదూషణాదుల వధిం చినయారఘువరువిక్రమవిశేషంబులు వితర్కించి వంచనోపాయంబున సీతం గొనివచ్చుట కార్యంబుగా నిశ్చయించి కొలువు విడిచి రథంబు సారథిం దెమ్ము నుచుఁ బ్రచ్ఛన్నమార్గంబునం బురంబు వెలువడి రత్నకాంచనమయంబును బిశా చముఖాశ్వకలితంబును గామగమనంబును వివిధాయుధభరితంబు నగునిజస్యంద నంబు పిలుపించి యచ్చటయు నెక్కి రయంబున నయ్యరదంబు గగనగమనంబున మెఱయ నానావృక్షలతాదులం బొల్చు వేలావనంబు నెడనెడ ననేకద్వీపంబులుం గనుంగొనుచు నబ్ధిమధ్యంబునం జనిచని బహువిహగకులసంకులంబును విటపి విటపాక్రాంతరోదోంతరాళంబు నగునొక్కపురాణవటోత్తమంబు నాతునికిం జూపి తొల్లి వైనతేయుం డమృతంబునకుం బోవుచుండి గజకచ్ఛపంబుల భక్షింప శతయోజనవిశాలం బగు దీనిశాఖ నిడిన నది విఱుగ నం దున్నవాలఖిల్యాదిమ హామును లాక్రోశించిన విని యక్కొమ్మ నగ్గజకచ్ఛపంబులరెంటినిం జరణమండం బులం బట్టికొని జవంబునం బఱచి తండ్రి కెఱింగించిన నక్కశ్యపుండును వారిం బ్రార్థించి తగవతరణంబు సేయించినం బగంపకీ జనకనిర్దిష్టం బగునిషాదమండ లంబున నాశాఖ వైచి హిమాచలతటంబున నక్కరటికమఠంబుల నాహారంబు గొనియె నిమ్మహీరుహంబుపేరు సుభద్రం బనుచు సముద్రంబు గడచి మారీ చునాశ్రమంబు సొచ్చి రథంబు డిగ్గి జటావల్కలధరుం డైనయున్నిశాచరుపాలి కిం బోయి కనుంగొనుటయు. 284

క. మారీచుఁడు గనుకని యప్పు, డారక్షోవిభునిఁ బ్రీతి ǁ నర్చించి నయం
బారఁగఁ గ్రమ్మఱ వచ్చిన, కారణ మే మనినఁ బంక్తికంఠుం డెలమిన్. 285

వ. శూర్పణఖ తనకుం జెప్పినవృత్తాంతం బతనికి సవిస్తరంబుగాఁ జెప్పం దలంచిన వాఁ డై వెండియు నద్దశకంధరుం డిట్లనియె. 286

సీ. నక్తంచరోత్తమ ǁ నారాకవిను రాముఁ, డనువాఁడు దమతండ్రి ǁ యలిగి పురము
వెడలఁద్రోచిన దపోǁవేషి యై పత్నియు, ననుజుండుఁ దోడ రాǁ నరుగుదెంచి
దండకాటవి నుండి ǁ దర్పించి మనశూర్ప, ణఖఁ బట్టి ముక్కుఁగǁర్ణములుఁ గోసి
దాన నిల్వక జనǁస్థానంబునం దున్న, ఖరదూషణాదిరాǁక్షసులఁ గడఁగి
నిరవశేషంబుగాఁ జంపె ǁ నిఖిలలోక, జయుఁడ నగునాకు నెగ్గిట్లు ǁ సలిపెఁగాన
యేను నాక్షత్రియాధముǁనింతి సీతఁ, దెత్తు నీసహాయతఁ బగǁదీర్తు నేఁడు.

చ. పరమహితుండ వార్యుఁడవు ♦ బంధుఁడ వాప్తుఁడ వెల్లభంగి నీ
వరయఁగ నీసహాయమున ♦ నంబుజలోచన రాముదేవి న
ద్ధరణిజ నేను గైకొని ముǁదంబునఁ దేలుదు నాబలంబు నీ
కరవును మాయయుం గలుగ ♦ సేయువిధంబుల నబ్బు నింతియున్.

శా. [1]మాయావిద్యల నెవ్వఁడుం దలఁపఁగా । మారీచ నీయంతవాఁ
డీయజ్ఞానసృష్టి లేకునికి ని । న్నేఁ బంచెదన్ రాఘవా
పాయం బేగతి మేదినీతనయకుం । బాటిల్లు నవ్వంచనో
పాయం బొక్కఁ డొనర్తుగాక యన మే । నాకంపముం బొందఁగన్. 288

క. హృదయ మదరంగ సంధులు, ప్రిదులఁగఁ జిత్తము గలంగఁ । బెంజెమ టొదవం
బెదవులు దడుపుచు నాదశ, వదనునితోఁ గొంతవడికి । వాఁ డిట్లనియెన్.

శా. పుణ్యుం డూర్జితశౌర్యధైర్యమహిమ । స్ఫూర్తిస్ఫురద్వైభవా
గణ్యుం డార్యజనానురంజితమహా । కారుణ్యుఁడున్ శ్లాఘ్యసౌ
గుణ్యుం డన్వయవార్ధిచంద్రుఁడు రిపు । క్షోణీశ్వరస్థాపితా
రణ్యుం డార్తశరణ్యుఁ డుజ్జ్వలయశో । రమ్యుండు సౌమ్యుం డిలన్. 290

క. మతివిజితసురాచార్యుఁడు, చతురత్వచతుర్ముఖుండు । సకమలవృత్తా
[2]యతపంకజలోచనుఁడును, శ్రితవినుతగుణప్రథాధు । రీణుఁడుఁ బేర్మిన్. 291

మాలిని. వితరణఖని యుద్య । ద్వీర్యశౌర్యప్రభావో
న్నతుఁడు భుజబలాత్యు । న్మాదవిద్విడ్ధరిత్రీ
పతిహరణసమిద్భ్యా । భాగగమ్యుండు సంభా
వితపరిణతచిత్తో । ర్వీసురుం డుర్వి నెందున్. 292

గద్యము. ఇది సకలసుకవిజనప్రణుతయశస్కర భాస్కరప్రణీతం బయిన శ్రీరామా
యణంబునందు నారణ్యకాండంబునం బ్రథమాశ్వాసము. 293

---

1 తే. ఎన్నివిధముల నైన న ♦ య్యాగుఁ బోఁడి, నాకుఁ జేరనుపాయంబు ♦ నీకు నెట్లు
పోలు నట్లుగ నొనరించి ♦ భూపసుతుల, మొఱఁగి మాతుల యొంతయుఁ ♦ దెఱఁగుపఱుపు.
క. అనిశం జిత్తము జల్లనఁ, దనమదిలోఁ గలఁగి వణఁకి ♦ దనుజేశ్వర రా
ముని విక్రమంబు నీకును, వినిపించెద నన్న రూపు ♦ విను తెలియంగన్.

2 యాతచిత్తపంకజుఁ డాశ్రితరక్షణగుణమహాధు ♦ రీణుఁడుఁ.

శ్రీరస్తు.

భాస్కర రామాయణము.

ఆరణ్యకాండము - ద్వితీయాశ్వాసము.

శ్రీరామాకుచయుగళీ
[1]హారిద్రోల్లసితవత్సహరిచరణసరో
జారాధ్యుఁడు మారయధర
ణీరమణోత్తముఁడు సాహిణీతిలక మిలన్. 1

వ. శ్రీరామచంద్రు(ఁడు మహామహిమాభిరాముం డాత)నిమాహాత్మ్యంబు చెప్పెద
విను మని మారీచుండు దశకంధరున కిట్లనియె. 2

రామునిజోలికిఁ బోవల దని మారీచుఁడు రావణునితోఁ జెప్పుట.

మ. సమదాటోపత రాముఁ డైకొనక విశ్వామిత్రుయజ్ఞంబు వి
ఘ్నము సేయంగ ననేకదైత్యతతి రాఁగా నేఁగి యేఁ దొల్లి కం
టి మహానాగములట్లు సింహములమాడ్కిం దీవ్రదంభోళిసం
ఘముచందంబున దైత్యకోటిఁ బొలియం గాఁ జేయ రామాస్త్రముల్. 3

చ. సమదసహస్రదంతిసమసత్త్వని నన్నొకయమ్మ దాఁకి శీ
ఘ్రము శతయోజనంబు లతిగాఢరయంబున నెత్తి తెచ్చి పె
ల్లెముకలు పెల్లగిల్ల వడి నియ్యెడ వైచిన మూర్ఛఁ బొంది భా
గ్యమున సజీవి నైతి దనుజాధిప రామునిసత్త్వ మే మనన్. 4

ఆ. అతనిపిన్ననాఁటియస్త్రబలం బిది, యిపుడు లావు మెఱసి యేఁపు మిగిలి
యున్నవాఁడు మునిగణోజ్జ్వలఘనతపో,బలముచేతఁ దనదుబలము దనర. 5

క. [2]వినువక మఱియుం జని య, వ్వసుధేశుఁడు దండకమున వర్తింపఁగఁ దా
పసహింసాపరు లగురా,క్షసు లిరువురు నేను గూడి కపటాకృతులన్. 6

చ. ఉరుతరచిత్రగాత్రములు నుజ్జ్వలశాతవిషాణముల్ భయం
కరముఖగహ్వరంబులును గల్గుమృగంబుల మై వధింపఁ బై

---

1. “హారిద్రోల్లసితవత్సహారి” అనియే వ్రా. ప్ర.

2. 6 మొదలుకొని 18 వఱకుఁ గలపాఠము.

క. ఈనడుమ రామచంద్రుని, నేను దొరలు మువ్వుర మున్గనియతిఁ బులులమై
వూని వధింపఁగఁ జని చని, యానరపతి నింతనంత నట చేరుటయున్.

[1]సురవఁడిఁ బాఱ నట్లతఁడు § సుగ్రశరంబుల నేయఁ దోడివా
రిరువురుఁ జావఁగాఁ బఱచి § యే నిట వచ్చితి నేమి సెప్పుదున్. 7

మత్త. నాఁటఁగోలెను నామనంబున § నాటుకో వెఱ నాకు నిం
కేటిజీవన మంచు సీతప § మిట్లు వన్నితిఁ గాక దో
నాఁట నే నియతవ్రతస్థుఁడ § న న్నెఱింగియు నిట్టినా
బోఁటిభీతుని నీకుఁ దో డనఁ § బోలునే దశకంధరా. 8

క. ఎద్దెసఁ జూచిన రఘువరుఁ, డద్దెసఁ బొడసూపినట్టు § లగుఁ దద్భీతిన్
నిద్దుర లే దది కల్గిన, నద్దశరథసుతున కాంతు § నక్కలలందున్. 9

క. రణరథముఖరేఖాదిక, ఫణితిప్రారంభణములఁ § బరహృదయభిదా
చణ మగురామాఖ్యోచ్చా, రణమో యని బెగడు పుట్టు § రావణ నాకున్. 10

వ. అని వెండియు. 11

క. ఇచ్ఛావాదము లాడెదు, తుచ్ఛులు పెక్కండ్రు గలరు § దుర్లభుఁడు విభు
స్వచ్ఛందోక్తులకుం జొర, కచ్ఛలముగఁ బలుకునతఁడు § నది వినునతఁడున్. 12

చ. త్రిదశులు వెట్టిసేయ నిటు § దివ్యపదంబుగ లంక నేలుచున్
మదిమది నుండలేక యొక § మానుషసత్త్వముఁగాఁ దలంచి దు
ర్మదమున రాముపై నలిగి § మాయల నమ్మహితాత్ము దేవిఁ ద
చ్చెద నని చూచెదే చెడుగుఁ § జేఁతలకుం జొర రాక్షసేశ్వరా. 13

ఉ. ఈకొఱగానికార్య మిటు § లెవ్వఁడొకో యనుకూలశత్రుఁడై
నీకుఁ బ్రియంబుగాఁ బలికె § నీవును నిత్తెఱఁ గాచరింపఁగా
రాక తలంచి చూడ నిది § రాక్షసవంశవినాశకాలమో
కా కిటుగాను దీకొనున § కా దన కీదృశ మెవ్వఁ డేనియున్. 14

క. దినకరునిఁ బాపి తత్ప్రభఁ, గొనివచ్చెద నను నె యట్టి § కుమతియు నారా
మునిశరశిఖఁ బడ నరిగెదు, పని వలవదు సీత నీకు § బయలం గలదే. 15

క. లోకము రక్షించుటకై, కైకేయివరంబు నెపము § గా నప్పుణ్య
శ్లోకుఁడు తండ్రికి ననృతము, రా కుండఁగ వచ్చెనాఁ డ § రణ్యంబునకున్. 16

క. రక్షోవధ మొనరింపఁగ, నాక్షత్రియవరుఁడు పూను § టది వినవొ జగ
ద్భక్షణు లైనఖరాదుల, శిక్షించుట వినియు వినవు § చెప్పినబుద్ధుల్. 17

క. కాలము సేరిన రోగికి, మే లగునౌషధము లెందు § మెయికొనునె మదిన్
బేల చెడనున్నతఱి వినఁ, బోలునె దగుబుద్ధు లల్ప § బుద్ధుల కెందున్. 18

క. మిడుతలు కార్చిచ్చుపయిం, బడఁ బోయినయట్ల చూవె § బల్లిదుఁ డగునా
పుడమిపతిమీఁద బల్విడి, నడరఁగ మనతలఁచు టెల్ల § ననినం గినుకన్. 19

1 క. శరములు మూఁడొకముష్టిం, దిరముగఁ దొడి యేయ వారు ♦ ద్రెళ్లిరి వెస నే
సురిఁగి యిట వచ్చి ఘనభయ, పరవశగతి నున్నవాఁడఁ ♦ బటుశౌర్యనిధీ.

క. ఖరుఁ డాదిగఁ గలహితులం, బొరిగొని శూర్పణఖ నట్లు । పోఁడిమి చెడ ను
ద్ధురభంగి భంగపెట్టిన, దురితాత్మునితోడ నెట్లు । దొడరక పోదున్. 20

ఉ. మానము దూల బుద్ధి పలు । మాఱును జెప్పఁట మాను మెట్లు న
న్మానవుభార్యఁ దెత్తు నవ । మానము లే దిదె నీవు రాక దు
ర్మానముఁ బొంది యున్న నభి । మానముఁ బ్రాణముఁ గొందుఁ జాల స
న్మానము సేసి మెత్తు నవ । మానము సేయక తోడు వచ్చినన్. 21

క. అని తెంపు మీఱఁ బల్కిన, దనుజుండు దశాస్యునెదురఁ । దాఁ బలుకక చ
య్యనఁ గదలి యతనితోడన, చనియెం బతికినుక కులికి । చతురుం డగుచున్.

వ. అమ్మారీచుండు దనమనంబున నిన్నీచుచేతం జచ్చుటకంటె రఘురాముచేతఁ జచ్చి
నం బరమగతిగలదు కావుననిదియ మేలుకార్యం బనిపూని రావణునకనేకమాయో
పాయంబు లుపన్యసించి చూపుచుం జనియె నతండు నీవు నాకుం బ్రాణమిత్రుండవు
పూర్వామాత్యుండ వికార్యంబు సిద్ధించిన నర్ధరాజ్యం బిత్తు నని యుపచరిం
చుచు (నెడనెడ గిరులు నదులు వనంబులుఁ గనుంగొనుచుఁ బెక్కుదేశంబులు
గడచి దండకారణ్యంబు సొచ్చి నానాతరుశోభితం బగుచున్న పంచవటీతీరంబునం
దేరు డిగ్గి మారీచుం జూచి మనవచ్చినకార్యం బనుష్ఠింతువు గా కని నియోగిం
చిన వాఁడును.) 23

—మారీచుఁడు మాయాకురంగమై రామాశ్రమమునకు వచ్చుట.—

సీ. రుచిరనైదూర్యంబు । రూపార నచ్చున, వచ్చినవిధమున । వదన మమర
ధర్మవినిర్మితపద్మ । పత్త్రంబు లలవడ, నొత్తిన యఁ గర్ణ । యుగము మెఱయ
లలితమాణిక్యశ । లాకలలాగు మై, కొన నమర్చినభంగిఁ । గొమ్ము లొప్ప
నింద్రనీలములబా । గేర్పడ ద్రచ్చివై, చినగతి గొరిజలు । చెలువు మిగుల
నుదర మిందుబింబద్యుతి । నుల్లసిల్లఁ, గనకకేసరాంకురరోమ । కాంతి నిగుడ
నొక్క మాయాకురంగమై । యొయ్యనొయ్యఁ, జనియె నిలుచుచు నాపర్ణ । శాలకడకు.

సీ. నెలలోనియిఱ్ఱికి । నీలకంఠునిచేతఁ, బొలుపారు లేడికిఁ । బుట్టె నొక్కొ
యజుఁ డన్నిరత్నంబు । లందునుం గలుగుక్రొ, మ్మించుల దీనిఁ గ । ల్పించె నొక్కొ
రోహిణాచలము మే । రువుఁ గూడి యురుతర, ప్రభల నీహారిణంబుఁ । బడసె నొక్కొ
క్రొక్కారు మెఱుఁగులుఁ । జుక్కలరొఱపును, గలసియీమృగమయి । వెలసె నొక్కొ
దీనిఁబోలంగ జంతువుల్ । త్రిభువనముల, యందు మఱి కలవొకొ యని । యాత్మ మెచ్చి
ప్రీతి వనదేవతలు చూడ । సీతదృష్టి, మార్గమునఁ గల్లఁ జనియె న । మ్మాయయిఱ్ఱి.

---

23 మొదలుగా 25 వఱకుఁ గలపాఠమునకు మాఱుగా

తే. ఇవ్విధంబున నరిగి రా ♦ జేంద్రచంద్రుఁ, డున్నకదలీవనంబున ♦ కొయ్యఁ జేరి
యచట రావణు నిలిపి మా ♦ యాకురంగ, మయ్యె మారీచుఁ డురుదీప్త ♦ లతికయిట్లు.

ఉ. అత్తఱి నెమ్మొగంబుజిగి నచ్చపువెన్నెల గాయ నింపు ద
ళ్కొత్తుసమీపభూజముల నొయ్యనఁ బువ్వులు గోయుచున్న రా
జోత్తముదేవి చూచెఁ జిగు [1]రొత్తెడువేడ్కలు సందడింపఁ గ
న్గ్రొత్తమెఱుంగు లేణమునకుం దనరార నడు మెల్ల నిండఁగన్. 26

మహా. ధరణీసంజాత ప్రీతిం దనుఁ గనుఁగొన నుద్యద్గతిం బాఱుఁ దాఱుం
బొరి డాయుం బారిమేయుం బొలుపుగ నిగుడుం బొంగుఁ గ్రుంగుం జెలంగుం
దిగుగుం గుప్పించు మించున్ దెసల నెసఁగ వర్తించు వే చౌకళించున్
గర మొప్పన్నిల్చుఁ బొల్చుం గనకహరిణ మక్కాననాంతంబులోనన్. 27

క. (మరగినవిధమునఁ జేరువఁ, దిరుగుం బసిగొనుచుఁ గలయఁ దృణములు వెదకున్
ఖురపుటమునఁ గడుపొయ్యన, బరికికొనుచుఁ జక్కసిలుచు బలుమఱు నెదురన్).

క. ఈలీలం బొలయఁగ నా, లోలాక్షి విలోలయై విలోకించి మహీ
పాలుని లక్ష్మణుఁ బిలిచినఁ, జాలఁగ వెస నేఁగి కనిరి సారంగంబున్. 29

తే. అపుడు లక్ష్మణుఁ డేర్పడ నామృగంబు, నద్భుతాకారవిలసన మధికసంశ
యాత్ముఁడై చూచి నిజబుద్ధి నసురమాయ, గా నిరూపించి యనియె నగ్రజునితోడ.

మ. మనలం బిల్చుట భూమిపుత్త్రి మది నిమ్మాయామృగంబున్ నిజం
బని భావింపఁగఁ బోలు వీఁ డసుర మాయారూపుఁ డెందేని నొ
క్కనెపం బిమ్మెయిఁ జూపి చిక్కువఱుపం గాఁ జూచె మోహంబునన్
జననాథోత్తమ పట్టఁ జూచెదు సుమీ చర్చింప కుద్యద్గతిన్. 31

క. అని పలుకఁగ నాలోనన, జనకజ పతి డగ్గఱంగఁ జనుదెంచి కనుం
గొను రాజముఖ్య యొప్పుల, గని యగునీమృగవిలాసకమనీయగతుల్. 32

క. కరువున గండరువునఁ జి, త్తరువున నినచంద్రరుచులఁ దారలరుచులన్
[2]హరిహరధాత్రాదుల కీ, హరిణముసరిరూపు వడయ నలవియె యెందున్. 33

వ. అనుచు సాభిలాషంబుగాఁ బెక్కుచందంబులం గొనియాడి. 34

చ. అలఘుచరిత్ర దీని వెర వారఁగ నెమ్మెయి నైనఁ బట్టి తే
వలయు నరేంద్ర మిమ్ముఁ బనిఁ బంపెదు దాన నె దీనిమీఁద మీ
రలరుచుఁ జూచుభంగిఁ గని యాడితిఁ గన్నులపండు వెప్పుడున్
గలుగదె యెల్లనాఁడు నధికంబుగ [3]నీమృగరత్న మబ్బినన్. 35

చ. అని కడువేడ్కతోఁ బ్రియుని నామృగలోచన వేఁడినన్ మనం
బునఁ గడునుత్సవం బొదవఁ బోయెద నిప్పుడ పట్టి తెచ్చెదం
గనుఁగొను మంచుఁ బూన నిజకాంతునితో ననురాగభావసం
జనితవికాసభాసి యయి జానకి యిట్లనుఁ గౌతుకంబునన్. 36

1 రొత్తెడునంఘ్రులు...... మెఱుంగు లామృగముకుం దనరున్.
2 'హరిహరవేధాదుల' అనియే వ్రా. ప్ర. 3 నీమృగచర్మ మబ్బినన్.

తే. [1]ఎట్లు గ్రుంకులు వెట్టుచు నేచి పట్ట, నీక యెట పాఱెనేనిఁ బో నీక శరము
పాలుపడఁజేసి తెమ్ము భూపాల యొప్పఁ, జారుతర మైనయీమృగచర్మ మైన.
వ. అని పల్కు నవసరంబున సౌమిత్రి విన్నఁబోవుచు నింత యెఱుంగమి గలదె య
సురమాయం దగిలి రామచంద్రునకు హరిణరూపం బైనకలంకం బొందె నను
చుఁ దద్విఘ్నవచనంబు లాడ నోడి వెఱచుచు నుండె నెండియు రఘువరుండు.
క. సౌమిత్రిఁ బిలిచి లక్ష్మణ, యీమృగముం దనకుఁ దెచ్చి యిమ్మనియెడు నీ
భూమిజ విలునమ్ములుఁ దె, మ్మేమఱకుము వచ్చునంత కిట మీావదినెన్. 39
క. అన విని యతఁ డన్నకు ని, ట్లనుఁ దాపసహింస చేయు నలమారీచుం
డనువాఁడు కనకమృగ మై, చనుదెంచెం బొసఁగ విట్టిచందము లెందున్. 40
క. వసుమతి మన మింతకు మును, వసుధాధిప కంటిమే సువర్ణమృగము రా
క్షసకృత్య మ్మిది వలవదు, మసలుఁడు నతు లతులచపలమతులు దలంపన్.

—శ్రీరామమూర్తి మాయాకురంగంబుం బట్ట నరుగుట.—

వ. అనిన విని కౌసల్యానందనుండు సుమిత్రానందనున కిట్లనియె. 42
క. అడిగినవస్తువు లెప్పుడు, నెడపక గలిగించుకతన నీయబల మనం
బాడఁబడి పురి నున్నట్టుల, కడు ముదమునఁ బొందియుండుఁ గాంతారమునన్.
తే. పసిఁడిమృగము నిక్కం బైనఁ బట్టి తెచ్చి, జనకసుతకోర్కి దీర్చెద సమ్మదమున
లేక మాయామృగం బైన నీలఁ ద్రుంచి, హితమొనర్చెద మునులకు నెల్లలెస్స.
క. అని పలికి విపులబాణా, సనమును గవదొనలు పూని సౌమిత్రిఁ గనుం
గొని జనకతనయ సుమిత్రా, యని పలుమఱు నప్పగించి యట నన నదియున్.
చ. నిలువక మెల్ల దాఱు నటు నిల్చినమెల్పు నటించుఁ బట్టఁ జే
యలఁతికిఁ జేరినం జిదిమినట్టులు దూరము దాఁటుఁ గ్రమ్మఱం
గొలఁదికి డాసినం బొదలు గొందులు సొచ్చు నడంగె నన్న న
వ్వలఁ బొడసూపు మాటుగొని వచ్చిన వెండియు నుండు నొండెడన్. 46
వ. అప్పుడు రఘువరుం డపరభాగనిరూఢశరాసనుండును నాకుంచితాంగుండు నగు
చు నొయ్యన. 47

---

1. 37 మొదలుగా 50 వఱకుఁ గలవ్రాఁతప్రతులపాఠము.

క. కనకపుమేనును రత్నపుఁ, గనురుచులును గలుగుమృగము ధరణిం గలదే
జనవర యిది మాయామృగ, మని యెఱుఁగఁగ రాదె మీాకు వసురులమతముల్.
చ. అన విని యల్ల నవ్వుచు ధరాధిపుఁ డెంతయుఁ బ్రీతిఁ దమ్మునిం
గనుఁగొని యామృగంబుపయిఁ గౌతుక మెక్కుడు పట్టి తేరఁ గాఁ
జన కిట యూరకున్న మది జానకి యెంతయుఁ జిన్నఁబోద చ
య్యనఁ గొని యేఁగుదెంచెద గుణాకర యేమఱ కుండు మియ్యెడన్.

క. మునివ్రేళ్లు నేల మోపుచు, వెనుకదెసం జప్పుగాక § వెరవునఁ గదియం
దనుఁ జూచియు ఱెప్పలకద, లును లే కటు నిలుచు నిలిచి § లోఁబడుకొలఁదిన్.

క. పిఱిఁదికిఁ బో నిచ్చినవి, ల్లఱితికి నై యల్లఁ జాఁప § నది గనుఁగొని పె
ల్లుఱికి చను లతలు పులువడఁ, జఱుముం గడు నాసపుట్ట § శృంగాగ్రములన్.

వ. ఇవ్విధంబునం బెక్కుదూరం బరిగి యెండమావు లుదకంబు లని తలంచుచుఁ దృష్ణాతిరేకంబునం దగులుమృగపతియునుంబోలె నారామచంద్రుండు. 50

సీ. పొదదండగాఁ జేరి § యుదరిపాటునఁ బట్టఁ, బొంచెద నంచును § బొంచిపొంచి
మొక్కలంబున నున్న § ముట్టి పర్వున దయ్యఁ, బాఱి పట్టెద నని § పాఱిపాఱి
దొడ్డికట్టై యున్న § తోరంపుటీరంబుఁ, జొరఁ జొచ్చి వెనువెంటఁ § దిరిగితిరిగి
పొరకలు మెయినిండఁ § బూరించుకొని పచ్చ, చెట్టుచందంబునఁ § జేరిచేరి
మడుఁగులకు నల్ల దార్చుచు § నడుసు గలుగు
[1]కొలఁదిఁ బట్టంగ నగు నని § వెలిచి వెలిచి
యలమృగమువెంట నొయ్య నా § సాసఁ దిరిగె
నామృగవ్యాధరుద్రుండొ § యనఁగ విభుఁడు. 51

వ. మఱియు నందంద తఱుముచుం బ్రదిలి పోవుచు నిత్తెఱంగునం దార్చునసమ
యంబున. 52

సీ. సిరాకయెఱుఁగుదు § నిక్కంబునను మాడ్కి, నోరచూపునఁ జేరి § యొయ్య గిఱువుఁ
జందురునిత్త్రితో § సమరంబునకు నేఁగు, పగిదిఁ గుప్పించి యు § ప్పర మెగయును
సురిఁగిపోయెద నన్నఁ § జొరఁ జోటు లేదింక, నీవె దిక్కనుభంగి § నెదురువచ్చుఁ
దనయకోర్కికి నుర్వి § తనుఁ బట్టు ననుగతి, నవనిపై నిలువ కం § దంద దాఁటు
మరలిచూచుఁ దిరుగు § మఱియు నద్దెసఁ బాఱు, నలసినట్ల నిలుచు § నల్లబెదరు
మెలఁగి దెసలు వెదకు § మెడయెత్తిగాలిది, క్కరయు నక్కురంగ § మచటనచట.

క. ఇది దనుజమాయ యని మీ, మది సంశయ మేల మాయ ♦ మాయించి శిత
ప్రదరంబులఁ దునిమెద నని, కదలెం బతి ఖడ్గతూణ ♦ కార్ముకధరుఁ డై.

చ. కదలి రఘూద్వహుండు చనఁ ♦ గా నది ముందటఁ గొంతచేరువన్
మెదలుచు డాసినన్ బెదరి ♦ మీఁదికి న ట్లది దాఁటుచున్ మృగం
బది యిదె నాఁగఁ బెంపొదల ♦ నవ్వలఁ దోఁచుచుఁ బాయుచున్ రయం
బొదవఁగ డాయడాయఁ గొని ♦ పోయె మహాగహనంబులోనికిన్.

1. పొలఁతిపట్టుగ నని పెల్చి ♦ నిలిచినిలిచి, యామృగము సేయకయె పట్టు ♦ నాసఁ దిరిగె.
2 52 మొదలుగా 60 వఱకుఁ గలవ్రాఁతప్రతులపాఠము.

క. తిరిగి తిరిగి కడుఁదడవున, కరయఁగ నిది దనుజమాయ ♦ యగు నని కోపో
ద్ధరుఁ డై యమోఘశరమున, ధరణీశ్వరుఁ డేసె శీఘ్ర ♦ దారుణభంగిన్.

క. నిలువక తరుగుల్మాంతర,ములలో వడిఁ బాఱునపుడు మొగుళులు వాఱం
దలతల వెలుఁగుచు నెడనెడఁ, బలుమఱుఁ జందురుఁడుఁ దోఁచుపగిదిం దోఁచున్.
వ. ఇట్లు దోఁచిన విస్మితుం డగుచు. 55
మ. కదియం జొప్పడ కంతకంత కట యాకాంతారమధ్యంబునం
దది యొందుం గమియించినం బిదప దయ్యంబాఱుచుం బట్టలే
కిది మాయామృగ మచ్చుగా ననుచు నింకే దీనిఁ బోనీక చం
పెద దూరం బెలయించె నంచు నలుకం బృథ్వీశుఁ డేతేరఁగన్. 56
క. మాయాహరిణము మిగులుదు, వాయువు దెగఁబఱతు ధరణివలయము గడతుం
దోయధి దాఁటుదు నను క్రియఁ, గాయద్యుతు లడర నొక్కగతిఁ దెగి నిగిడెన్.

—✿ శ్రీరాముఁడు మారీచుని రూపుమాపుట. ✿—

క. నిగిడి కడునలసి యట యొక, మృగయూథముఁ జొరఁగఁ బోవు మెయిఁ దోడనె వెం
గగిలి యగపాటు గని యొఱ, పగు వెరవున నిచ్చి రాముఁ డయ్యేణంబున్. 58
శా. చంచత్కాంచనకంకపత్త్రము ధనుర్జ్యావల్లి సంధించి ర
త్నాంచత్పుంఖముఁ గర్ణచుంబితముగా నాకృష్టిఁ గావించి క్రొ
మ్మించుంగీలలు గ్రమ్మ నేయ నదియున్ మే నుచ్చి హాలక్ష్మణా
యంచుం గూలె నిజాకృతిం బుడమిపై నయ్యస్త్రపాతంబునన్. 59
వ. అట్లు గూలి గతాసుఁ డగు నమ్మారీచుఘోరాకారంబు సూచి విస్మితుం డగుచు
రఘువరుం డంతర్గతంబున. 60
ఉ. తమ్ముఁడు సెప్పినట్ల బలుదానవుఁ డయ్యెఁ గురంగ మక్కటా
యిమ్మెఱ కమ్మహాత్ముఁడు మహీజయు నెంతఁ దలంకిరో కదే
యిమ్మెయిఁ గీడు సేయువిధి కెవ్వ రసాధ్యులు నేఁడు వారలం
గ్రమ్మఱఁ జూడఁ గందునొకొ కాననొకో ధృతి దూలె నెట్లొకో. 61
క. నను మాయామృగ మై వడి, దనుజుం డిట దెచ్చె నచటఁ దమ్ముని నెమ్మె
ఘనదైత్యులు పొదివిరొకో, జనకజ యే మయ్యెనొ మది శంకించెఁ గడున్.
తే. అనుచు వేగంబ రఘురాముఁ డచట మాయ
మెగము వధియించి కైకొని వగలు వొదువ

చ. అది మును మాయ మ్రింగి దనుజాంగము సొచ్చి పగుల్ప వాఁడు బె
ట్టిదుఁ డయి మీఁదికిన్ నెగసి డెప్పర మై యిలఁగూలి వ్రాలెఁ బె
ల్లదరుచు లక్ష్మణా యనుచు హా యని రాము నెలుంగుభంగి రై
య్యదురఁగ నన్నిదిక్కులు మహాధ్వని సీత గలంగునట్లుగన్.
క. అని ఘోరంబుగ నఱచుచు, దనుజుఁడు పుడమి నిజరూపధరుఁ డై పడియెం
బెనుమేనితోన రాముఁడు, గనఁగొని విభ్రాంతి పొలఁ గదిసెడుమదితోన్.

నంతరంగంబుతో నేఁగె నప్పు డచట
నార్తరవ మట్లు మ్రోసిన నాత్మఁ గలఁగి. 63

వ. [1]ఉల్లంబునం దల్లడం బొదవ ధాత్రీపుత్రి సుమిత్రాపుత్రుం బిలిచి దీనవదన యగుచు ని ట్లనియె. 64

శా. వింటే లక్ష్మణ రామునార్తరవ మై వీతెంచె నే నొంటి పా
మ్మంటిం దమ్ముఁడ యేమి పుట్టెనొ కదే హా లక్ష్మణా యంటగా
వింటిం దాలిమిఁ బట్టఁ జాల నటవీవీథిం గురంగంబువె
న్వెంటం బోక దలంపఁ గీడు సనవే వేగంబ నీ వేఁడెదన్. 65

క. కుడికన్ను దరఁ దొడంగెను, దడయం దొకకీడు లేక ధరణీశుం డె
య్యెడ నైన నిన్నుఁ బిలిచెనొ, వడిఁ జేకొనవయ్య భ్రాతృవత్సల రామున్. 66

చ. అని పలుమాఱు దైన్యమున నశ్రులు గ్రమ్మఁగఁ బల్కునట్టియ
వ్వనితకు నాతఁ డిట్టు లను వాసవపద్మజరుద్రు లైన నా
ఘనున కెదుర్ప నోడుదు రకగణ్యపరాక్రముఁ డమ్మహాత్ముఁ డే
దనుజుల నైనఁ ద్రుంచి వెసఁ దా నిట వచ్చుఁ దలంక నేటికిన్. 67

తే. మాయరక్కసుఁ డొక్కఁడు డీమాడ్కిఁ జేరె
నన్ను నెలుఁగెత్తి యెలుఁగ నే నాకసంబు
విఱిగి పైఁబడ్డ నాత్మలో వెఱవఁ డెపుడు
నమ్మహాత్ముని నీవు సేయ నవనిఁ గలరె. 68

క. [2]నిను ని ట్లూఱడిపోయెను, మనుజేంద్రుఁడు నాకుఁ దగునె మానిని యిచ్చో
నిను డించి పోవఁ బోయిన, ననుమానము లేదపాయ మగు నీ కిచటన్. 69

వ. [3]అని వెండియు. 70

క. దెప్పర మప్పురుషాగ్రణి, కెప్పటను గలుగ నేర దెందును నోహో
నిప్పుఁ జెద లంట నేర్చునె, తప్పఁ దలఁచితి వి టేల తలఁకెద వకటా. 71

ఉ. అట్టిద యైన నింతక యహర్పతి తప్పఁ జరించు మేరు వి

---

1. 64 మొదలుగా 66 వఱకుఁ గల వ్రాఁతప్రతులపాఠము.

ఉ. భూపతి యార్తిఁ బొందె నని ♦ భూమిజ దల్లడ మొంది లక్ష్మణా
పాపము వొందె దెమ్మి వెసఁ ♦ బాఱుము రాక్షసబాధఁ బొందఁగా
నోపు రఘూద్వహుండు నిను ♦ నొత్తిలి చీర నిశాటకోటిచే
నే పడఁ బోలుఁ బోయి వెస ♦ నేఁగు జవంబునఁ బొమ్ము క్రమ్మనన్.

2. నను నిల్లూరిడి పోయెను; నిను నిల్లడ యిడి పోయెను.

3. 70 మొదలుకొని 74 వఱకుఁ గల వ్రాఁతప్రతులపాఠము.

క. అనవుడుఁ బెర్చినశోకం,బునఁ బె ల్లేడ్చుచు మహాత్ముఁ ♦ బుణ్యచరిత్రుం
మనుజేంద్రుఁ గావఁ దగవే, చను నే రామునకుఁ దోడు ♦ చనవు రయమునన్.

ట్టుగఁ దొల్లి భూవలయ । మల్లలనాడ సురాసురాదులం
దొట్టి జయింపఁ జాలు నృప । ధూర్జటి కెక్కుడిచిక్కు గల్గు నీ
వెట్టని చూచె దా నినద । మెట్లును రాక్షసమాయ నావుడున్. 72

క. రాముని దెస కళ్లఁగిన, ప్రేమావేశమున మనసు । బెగడి వివేకం
బేమియుఁ దోఁపక తగవును, మోమోటము దక్కి యలుక । ముద్దియ పలికెన్.

క. దిగు లంది యే ను బనిచిన, మగుడం జెప్పెదవు గాని । మది నించుకయున్
బెగడవు సవతులకొడుకులు, పగవా రని నీతివిదులు । పలుకుట బొంకే. 74

తే. అనుచు సంతాప మందుచు । నతనికడఁక, లేమి గనుఁగొని కోపించి । లెక్క సేయ
వగ్రజునిచేటు గని ప్రియం । బాత్మఁ గదిరి, నట్ల యున్నాఁడ వధికపా । పాత్ర నీవు.

చ. అనుజుఁడ నంచు ము న్నొకదు । రాత్ముఁడు రాజ్యవిభూతి యెల్లఁ జే
కొని యటు సేసె నీవుఁ గడుఁ । గ్రూరత రామునిచావు వేచి తే
మనఁ గల దింక నిన్నుఁ గుటి । లాత్మక నా కని కాచినాఁడవే
నినుఁ గయికొందునే నిలువు । నీ యయి కూలుదు గాక దుర్మతీ. 76

క. [1]అనవుడు నవు డప్పలుకులు, సునిశితవిషలిప్తదీప్త । సూచీముఖభే
దనగతిఁ జేయుఁడు శివశివ, యనుచుం గరగుప్తకర్ణుఁ । డై కట్టెదురన్. 77

ఆ. అశ్రుకణము లొలుక । నాకంపితాంగుఁడు, నవనతాననుండు । నగుచుఁ గొంత
సేపు మనసునందుఁ । జింతించి యద్దేవి, తోడ ననియెఁ గేలు । దోయి మొగిచి.

క. పరదేవతవును దల్లివి, గురుపత్నివి నీవు నీకుఁ । గూడునె నన్నీ
పరుసములు వలుక నింకన్, నరపతిపను పైనఁ దగునె । నా కిట నిలువన్. 79

క. నీకు మహాభూతంబులె, పో కాఁపిక నేను నిదిగో । పోయెద రక్షో
భీకరమృగకులసంకుల, మీకానన మింత నీవ । మెలఁగుము తల్లీ. 80

---

1. 77 మొదలుగా 91 వఱకుఁ గలపాఠము.

వ. అనిన నమ్మాటలకుఁ దప్తలోహంబు చెవులం బోసిన ట్లయినం దల్లడిల్లి వివశుం డై సౌమిత్రి ధాత్రి నొరిగె నదియు వైశికంబుగాఁ గైకొని మఱియుం బరుషంబులు పలుకుచు నంతం బోక శోకాకుల యై.

తే. అకట నామాట విన వని । యానవంబు, వ్రేసికొనుచు మహాభయ । వివశ యగుచు
యేడ్చుసతిఁ గని తల్లడం । బెడఁదఁ గలిగి, కదలి సౌమిత్రి యక్కాంత । కెదుర నిలిచి.

క. ఎల్లదెఱంగుల నిన్నుం, దల్లింగాఁ జూతు నిట్లు । తగునే యిమ్మై
నుల్లంబు గాలఁ బలికెదు, తెల్లము నాపోక కీడు । దేవి నీకున్.

చ. అనుచుఁ బ్రదక్షిణించి ఘనుఁ । డాసతియంఘ్రులు చూచి మ్రొక్కుచుం
జనుచు సమస్తభూతములు । సాక్షిగ నాదెసఁ బాపబుద్ధి లే
దని పలుమాఱుఁ బల్కుచు ని । జాగ్రజుపోయినవంకఁ బోయినం
దనమదిఁ బొంగి రావణుఁడు । తాపసవేషముతోడఁ జెచ్చెరన్.

ఆ. అనుచు నక్కుమారుఁ డవనతుం డై దృష్టి, నిగుడునంతదాఁక మగిడి మగిడి
పర్ణశాలదిక్కు పలుమఱుఁ గనుఁగొంచు, నరిగె నంత నిట దశాననుండు.

—రావణుఁడు సన్న్యాసివేషంబున సీతకడకు వచ్చుట.—

సీ. తుదిఁ వ్రేల నెగననఁ ద్రోచినపుదియబొ, ట్టురుఫాలపట్టిక నుల్లసిల్లఁ
దులసీదళాంకితతుచ్ఛశిఖాపుచ్ఛ, మలవడ నునుఁదల నందఁ బొంగఁ
గావిగోఁచియుఁ గుశగ్రంథులుఁ బెనఁచిన, ముక్కోల వలపలిముష్టి నమర
నిర్మలజలములు నిండ నించినకమం, డలువు డాకేల బెడంగు మిగుల
నిట్లు భిక్షువేషము ధరియించి కపట, వార్ధకంబు నటించుచు వచ్చి పర్ణ
శాలవాకిటఁ బథిపరిశ్రాంతి నొంది, యల్ల మెల్లన హరిహరి యనుచు నిలిచె.
వ. ఇట్లు నిలిచి కెలంకు లరయుచుం దొంగి చూచి పర్ణశాలాభ్యంతరంబున. 83
మ. హరిణం బిక్కడ కేల వచ్చె విభు నేన ల్లేల పొమ్మంటి నా
త్తరవం బేటికిఁ బుట్టె నట్టిమఱందిం దప్పాడి నొప్పించి యీ
దురితం బేటికిఁ గట్టికొంటి ననుచుం దోఁతెంచుకన్నీటితోఁ
గరపద్మంబును నక్కుఁ జేర్చి వగలం గందంగ నయ్యంగనన్. 84
క. కనుఁగొని యలరుందూపులు, దనచిత్తము దూరఁ గాఁడఁ దాలిమి దూలన్
మనసిజవికృతిం బొందుచు, మునుమిడి కొనుకపటమంత్రమును వాతప్పన్. 85
సీ. వలరాజు పాటించువాలారుటమ్ములు, గామినీరూపంబుఁ గాంచె నొక్కొ
ధర్మనిర్మితసాలభంజిక దియ్యంపుఁ, జెయ్వులు దగ నభ్యసించె నొక్కొ
మహితసమ్మోహనమంత్రాధిదేవత, సురుచిరాకృతిఁ బొడసూపె నొక్కొ
లసితసరోవరలావణ్యసంపద, సీతాభిధానంబుఁ జెందె నొక్కొ
యనుచు నడరుకోర్కు లనురాగసాగర
వీచు లగుచు ధైర్యవేలఁ గడవ
నుండి యుండి మఱియు నొకమాయఁ బొందె నా
ననిమిషత్వ మొందె నాత్రిదండి. 86
ఉ. అప్పుడు సీతయుం బొడముకన్నులు దెప్పల నప్పళించుసొం
పొప్పఁ గుచద్వయంబుపయి నుండక జాఱిన నున్నకొంగు చే
నెప్పటియట్ల కాఁ దిగిచి యెవ్వరొ వీ రొకపెద్ద లంచు న

ఉ. మానిత మైనదండముఁ గమండలువున్ ధరియించి రక్తశా
టీనము నొప్పఁ దాల్చి జరఁ బెద్దయు వ్రాలినమేనితోడ న
చ్చో నటు విచ్చి యుల్లసిలుచున్ హరినామము లుగ్గడించుచున్
జానకి యున్నమందిరముచక్కటిఁ జే యెలయించి పట్టుచున్.
తే. అరిగి నారాయణా యంచు నల్లపర్ణ, శాలలోపలఁ జొచ్చిన జనకతనయ
యతివరుండు మహావృద్ధుఁ డనుచు దర్భ, పీఠ మిడి యర్ఘ్యపాద్యముల్ ప్రియముతోడ.

చొప్పున నున్నరావణునిఁ జూచెఁ దృణావృతకూపసన్నిభున్. 87

వ. చూచి వినయంబుతో నర్ఘ్యపాద్యాదు లిచ్చినం గైకొని యమ్మాయాపరివ్రా
జకుం డి ట్లనియె. 88

శా. ఇంతీ యెవ్వరిదాన వెందునికి ము న్నే మందు నీనామ మి
క్కాంతారంబున కేల వచ్చితి జగత్కల్యాణ మీదేహ మ
త్యంతాయాసముఁ బొందఁ జేసిననిమిత్తం బేమి నీ వేటికిన్
వంతం బొందినదాన వి ట్లనుడు నవ్వామాక్షి దా ని ట్లనున్. 89

క. చిరపుణ్యుఁడు జనకుం డను, నరపతిసుత సీత యండ్రు నన్ను నయోధ్యా
వరుఁ డగుదశరథధరణీ,శ్వరుకోడల నేను రామచంద్రునిభార్యన్. 90

వ. అని చెప్పి తమవనవాసవృత్తాంతంబును గనకమృగంబుపిఱుంద రామలక్ష్మణు
లు నన్నుతెఱంగు నెఱింగించి. 91

క. మునినాథ విశ్రమింపుఁడు, జననాథుం డిపుడ వచ్చి సత్కారము మీ
కొనరించు ననిన రావణుఁ, డనియెను భూపుత్త్రిఁ జూచి యధికప్రీతిన్. 92

క. నీతెఱఁగుఁ బతితెఱంగును, జేతోముద మొదవ నాకుఁ జెప్పితి వనితా
నాతెఱఁగు నాబలంబును, నీతో నెఱిఁగింతు వినుము నెయ్యం బొదవన్. 93

చ. కమలభవుండు తాత గుణగణ్యుఁడు విశ్రవసుండు తండ్రి హే
మమయవినూత్నరత్నమయమండిత మాత్మపురంబు లంక వి
క్రమము త్రిలోకభీకర మఖండశుభాకర మైనదైత్యరా
జ్యమునకు నేను భర్తఁ బటుశౌర్యుఁడ రావణనామధేయుఁడన్. 94

సీ. మృత్యువునైనను మృత్యువుఁ బొందింతు, నగ్నినైనను సమగ్రాగ్ని నోర్తు
యమునైన లయకాలయముఁడనై శాసింతుఁ, దపనునైనను నేఁ బ్రతాపతీవ్ర
తపనుఁడనై మింతు ధనదునినైనను, ఘనధనదుండనై గర్వ మడఁతు
వజ్రినైనను మహావజ్రినై వధియింతుఁ, బవనునైనను జండపవనుఁ డనఁగ
నెదిరిభంజింతుజగముల నెందుఁ బరఁగు,సుందరులఁదెచ్చిభోగింతుసుందరాంగి
నీవిలాసంబు విని యాత్మ భావభవుని,చేత నలఁగి వచ్చితి వేయుఁ జెప్ప నేల.

చ. గురుమతి నిచ్చినం బ్రియము ♦ గూరఁగఁ గైకొని యింత యొప్పునే
హరిహరి యీనివాస మని ♦ యల్లన నాసతియొప్పు నూచుచున్
పురుఁడు గలంచినం దరుణి ♦ మాటలు కొన్ని వినంగఁ గోరి నీ
చరితము నూరుఁ బేరుఁ బతి ♦ చందము చెప్పుము నాకు నావుడున్.

వ. ఇమ్మహాత్మునికిం జెప్పిన నేమి కొఱంత యని యమ్ముగ్ధ మొదలుకొని సవిస్తరంబుగా.

క. జనకునిమహిమయు దశరథు, పెనుపును దత్సుతులవిధముఁ ♦ బ్రీతి యొసంగన్
వనమునకు రామచంద్రుఁడు, చనుదెంచినతెఱఁగుఁ జెప్పె ♦ సముచితభంగిన్.

వ. చెప్పిన విని రావణుం డి ట్లనియె.

వ. [1]అని వెండియు. 96

చ. నిను విని కోర్కు లుల్లమున ♦ నెక్కొన ధైర్యము నుజ్జగించి నే
వనితలపొందు నొల్ల కిట ♦ వచ్చితి నచ్చెరువాయెనీవిలో
కనములు గాముబాణముల ♦ కంటె మనంబును దూఱఁ జొచ్చె నం
గన నను దక్కనేలికొనఁ ♦ గాదె ముదంబున వేయు నేటికిన్. 97

సీ. కుసుమితవనలతా♦కుంజపుంజములను, వరుసఁ జెన్నగునుప♦వనములందు
మకరందమత్తాళి♦మధురగానంబులఁ, గొమరారు నెత్తమ్మి♦కొలఁకులందు
సమయసూచకయంత్ర♦సాలభంజిక లొప్పు, కృత్రిమాచలమహా♦గృహములందు
రమణీయబహుచిత్ర♦రచనావిశేషంబు, లమరు నుత్తుంగహ♦ర్మ్యములయందు
నబల నాతోడ నీ వింక ♦ ననుదినంబు, లంక నకలంకలీలల ♦ లలితరతులు
నలుప నేతెంతుగా కొక్క♦చపలుఁగూడి, ఘోరకాంతారభూములఁ ♦ గుందనేల.

క. అన విని రోషము మనమునఁ, బెనఁగొనఁ గంపంబుతోడఁ ♦ బృథ్వీసుత యి
ట్లను నట్టికమలజునకున్, మనుమఁడవై తగునె యిట్టి♦మాటలు నీకున్. 99

క. రామునకు నీకు హాస్తికి, దోమకుఁ గలపాసి యతని♦దుర్వారశర
స్తోమమునఁ బొలియఁ దలఁచితొ, కో మదిమది నుండి యుండి ♦ కుత్సితచరితా.

మ. అనుచుం వెండియు రోషవిస్మయభయ♦వ్యాలోలయై పీతధ
ర్మ్మని దుష్కర్మ్మని నిన్ను నే మునియకా ♦ మోసంబునం బూజ సే
సినపాపంబున నిట్లు లాడి తకటా ♦ శీఘ్రంబ కాకుత్థ్సను
గ్రనిశాతాస్త్రమహాగ్నిలో మిడుతవై ♦ కాలం దలం పెత్తెనే 101

మ. గరళం బెత్తుక క్రోలఁగాఁ దలఁచితే ♦ కష్టాత్మ కందర్పసం
హారుఁ జక్రాయుధుఁ బద్మజుం గడచు ను♦ద్యత్తేజు శ్రీరాము ని
వ్వానిఁగాఁ జూచెద వాఖురాంతకునితీ♦వ్రక్రూరబాణాగ్నిచే
ధరణిం గూలెద వేల ప్రేలెదవు బ♦ద్ధస్పర్ధ దుర్వాక్యముల్. 102

వ. [2]అనిన విని సక్రోధంబుగా నవ్వుచు నద్దశాననుం డిట్లనియె. 103

చ. పెఱుకుదునే ఫణీంద్రవిష♦భీకరదంష్ట్రలు నేలఁ గ్రుంగఁ జే

1. 96 మొదలుకొని 101 వఱకుఁ గల వ్రాఁతప్రతులపాఠము.

తే. ఏను మన్నించు సుందరుల్ ♦ వేన వేలు, నిన్నుఁ గొలువంగ ధన్యవై ♦ నన్నుఁ జెంది
మనెదు గాకింక నీపేద♦మనుజు తోడి, మనువు నీకేల చనుదెమ్ము ♦ వనజవదన.

మ. అనినన్ భూసుత రోషసంభ్రమభయ♦వ్యాలోలయై

... ...

2. 103 మొదలుగా 109 వఱకుఁ గలపాఠము.

అనిన నవ్వెమిగాఁ జూచి ♦ యాడి తనుచు, నసుర వింశతిబాహాలు ♦ నతిశయోగ్ర
వదనదశకంబు మెఱయంగ ♦ వామనయన, యెదుర నిలిచినఁ గంపించి ♦ యదరికొనుచు.

సఱితును నింగి మ్రింగుదును చండదిశాగజదండకాండము
ల్వ్రిఱుతును వారిధుల్ పుడిసిలింతును మందర మంగుటంబునం
జిఱుముదునే జగంబు లఱచేతికిఁ దెత్తును మత్తకాశినీ. 104

—రావణుఁడు సీతను కౌఁగిలిఁగొనిపోవుట.—

చ. మదమున నింద్రుఁ డాదిగ సమస్తనిలింపుల వెట్టిగొన్న నా
యెదుర మృగాక్షి నీ వకట హీనపరాక్రము రాము గీముఁ జె
ప్పెద విటు సూడు నన్ననుచు బిట్టునిజాకృతితోడ నిల్చె ని
ర్వదిభుజశాఖలుం బదిశిరంబులు నోజ యొనర్పఁ జూడ్కికిన్. 105

వ. ఇట్లు నిలిచి తనదుభయంకరాకారంబునకు మూర్ఛం బొంది పుడమిం బడి యున్న జనకతనయం బొదివి పట్టి రథంబుపయిం బెట్టి లంకాభిముఖుండై గగనగమనంబునం జన నయ్యింతియుం గొంతతడవునకుఁ దెలిసి దెసలు గలయం గనుంగొని.

చ. ననుఁ జెఱగొంచు రావణుఁడు నానొకరక్కసుఁ డేఁగుచున్నవాఁ
డినకులరాజరత్నమ శుభేక్షణ లక్ష్మణ తేరు వేగమై
చనియెదు రాఁగదే యెఱుక సాలక తమ్ముఁడ నిన్ను నప్పు డే
ననుచితభంగి నిష్ఠురము లాడినపాపఫలంబు గాంచితిన్ 107

ఉ. ఓనరనాథ యుద్ధగతి నొక్కనిశాచరుఁ డాననంబు లీ
రేను ధరించినాఁడు నను నెక్కటిఁ గైకొని పోవుచున్నవాఁ
డే నొకదిక్కు లేక యిదె యేడ్చుచుఁ జీరుచు నున్నదాన నీ
వేనన రాఁగదే నిఖిలలోకశరణ్య మదీయరక్షకున్. 108

శా. ఓహో నామొఱ యెవ్వరుఁ విననియట్లున్నా రొకం డైన మీ
బాహాదర్ప మెలర్పఁ దాఁకఁ దగదే బందీవిమోక్షంబు మీ
కాహా పుణ్యము గాదె కీర్తి యగుదే యాలింపరే యోరి వై
దేహిం దెత్తువె యంచు నడ్డపడరే దిక్పాలు రీద్రోహికిన్. 109

ఉ. వెండియు సీత శోకమున విహ్వలభావము తల్లడంబు నొం
డొండ మనంబునం గదుర నోరఘువల్లభ యోనృపాల యు
ద్దండత నన్ను నొక్కబలుదైత్యుఁడు వే కొని పాఱెఁ జొచ్చెఁ గో
దండభుజుండ వై కదిసి దానవుఁ ద్రుంపఁ గడంగవే వెసన్. 110

క. తియగుడు వడి వెనువెనుకకు, నరుగఁగ వడిఁ బొదివిపట్టి యరదముపైఁ జె
చ్చెర నిడి యంబరపథమున, నరిగె దశాననుఁడు వికసితాననుఁ డగుచున్.

ఉ. అత్తఱి సీత దల్లడిలి హా రఘునాయక హా నరేంద్ర న
న్నిత్తఱిఁ గావ రమ్మనుచు నెత్తిలి యేడ్వఁగఁ బంక్తికంధరుం
డత్తరుణిన్ నయం బతి భయంపడునట్లుగ బిట్టదల్చుచుం
దత్తఱపాటుతో నిజరథంబు నభంబునఁ దోలె నుద్ధతిన్.

శా. అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే । నజ్ఞాననై పల్కితిన్
నన్నాపాపము వచ్చి ముట్టకొనియెన్ । నాపాలిదైవంబవై
యున్నీచుం బరిమార్ప వేగ పఱతే । వే నన్ను రక్షింప మీ
యన్నం గ్రన్ననఁ జీరవే [1]యరుగవే । యత్యుగ్రశీఘ్రంబునన్. 111

ఉ. (హా యను నోనరేంద్ర యను । హా రఘుకుంజర నీవు వేగ రా
వే యను నెంతదూరమున । కేఁగితొకో యను నాయెలుంగు విం
టే యను విన్న నీశరము । లీతల లింతకుఁ ద్రుంచి వైవకు
న్నే యనుఁ గైకకోర్కి ఫలి । యించె బళీ యను దైవమా యనున్. 112

ఉ. రాఘవుదేవిఁ దేరఁ దగుఁ । రా యన రెవ్వరు నోర నిత్తెఱం
గాఘనబాహువిక్రమున । కైనను జెప్పరు దన్నిరంతరా
మోఘశరాళి నీనిశిర । ముల్ దునుమాడువిధంబు సూడరో
మేఘములార వేగ చని । మీ రయినం బతితోడఁ జెప్పరే.) 113

వ. అని యనేకవిధశోకాలాపంబులతోడ నందంద యాక్రందనంబు సేయుచు నలు
దిక్కులు సూచి. 114

సీ. పావనాకార గో । దావరీదేవి నీ, వెఱిఁగింపవమ్మ రా । జేంద్రుతోడ
నోమాల్యవంత పు । ణ్యోన్నత గిరినాథ, చెప్పంగదే రాజ । సింహుతోడ
నోజనస్థానమ । హీజములార యీ,విధ మెఱిఁగింపరే । విభునితోడ
నో దండకాటవి । నున్నతాపసులార, నాపాటు చెప్పుఁడీ । నాథుతోడ
నేను శ్రీరాముభార్య మీ । రెవ్వరైన, నడ్డపడి తాఁకి విడిపింప । రయ్య కావ
రయ్య సురలార మునులార । యక్షులార, యఖిలదిక్పతులార పు । ణ్యాత్ములార.

క. అని ఘనశోకాతుర యై, పనవఁగ నయ్యేడ్పు వినియెఁ । బక్షీంద్రుఁడు శా
తనఖాగ్రకులిశధారా, వినిహతభేరుండవిహగ । విగ్రహుఁ డంతన్. 116

వ. [2]విని యోహో వెఱవకు మే నున్నవాఁడ నిన్నీచుం బొరిగొని నిన్ను విడిపింతు
నని పలుకుచుం బెలుచ. 117

సీ. తనయున్నగిరి బెట్టు । తాఁచి బిట్టెగసిన, నది శేషుపడగలఁ । గుదియ నదుము
జవమువై నెఱకలు । జాడించువడిఁ బుట్టు,ధూళి మేఘంబులఁ । దూలఁదోల
నిలునిలుమీ దైత్య । నిను వ్రత్తు నని పేర్చు,నదలుపు బ్రహ్మాండ । మద్రువఁజేయ
విపులకోపోద్రేక । వృత్తము లైననే,త్రములరశ్ములు రవి । రశ్మి నగువ
శరభసింహాదిమృగరక్త । సాంద్రశోణ, ఘోరచంచుప్రభాఘన । క్రూరవక్త్ర
నఖరకులిశప్రచయసము । న్నతశరీరుఁ, డగుజటాయువు గదిసె । నయ్యసురవీరు.

---

1 మగుడవే. 2 ఇందులకు "విని యోహో వెఱవకు వెఱ, వను నీకే తెఱుగ నున్నవాఁడన యి న్నీ, చునిఁ బో నీ కిపుడ వధించి నినుఁ జ విడిపింతు ననుచుఁ జెచ్చెరఁ బెలుచన్" అని వ్రాఁతప్రతులం బద్య మున్నది.

—❀ జటాయువు రావణునితోఁ బోరి నేలం గూలుట. ❀—

చ. కదిసి దశాస్యు డేఁ గలుగఁ । గా రఘువీరుని దేవి నెట్లు నీ
కదయతఁ గొంచు నేఁగ వశ । మంచు రథంబున కడ్డ మేఁగి యో
రి దనుజ సీత డించి సుచ । రిత్రతఁ బ్రాణముఁ గాచికొమ్ము కా
కది యిది యాడితేని నుఱు । మాడుదుఁ గండలు రాల్తు మేదినిన్. 119

క. ఓరి నిశాచర త్రిభువన,వీరుం డగు రాము దేవి । విడువుము దనుజ
శ్రీ రాజిల్లఁగ బ్రదుకుము, కోరుదు రే వెడఁగ కాల । కూటము గ్రోలన్. 120

చ. అఱుగు నె యుక్కుగుండు కడు । నంగద మ్రింగిన నూఁచి చూచినన్
విఱుగు నె మేరుభూధరము । వెంగలి వై రఘురాముభామినిం
జెఱగొని పోవఁ జూచెదవు । చెచ్చెర నిప్పుడ యోరి నీచ నా
కఱపినబుద్ధిఁ గైకొనుము । కాచెద జానకి డింపు మిమ్మహిన్. 121

క. అని పలు దెఱఁగులఁ జెప్పఁగ,దనుజుఁడు గైకొనక యరుగఁ । దలఁచి [1]కదలినన్
వినువీథి కెగసి మార్కొని, వెనుఁబడ నందంద బిట్టు । వ్రేయుచుఁ గడిమిన్.

స్రగ్ధర. చండాతిక్రోధగృష్టుల్ । చగలఁ [2]బొదల భా । స్వద్దశాస్యాంగసంధుల్
ఖండించుం జించు నొంచున్ । [3]ఖరచరణనఖా । గ్రంబులం బోఁజుఁ దేరు
ద్దండాటోపంబునన్ భూ । స్థలిఁ బడ నడుచున్ । దండడిం ద్రిప్పు నుద్య
త్సండీనోడ్డీనవృత్తిం । ద్వరితగతి సము । త్సాహసంరంభలీలన్. 123

క. పెనుగాలిఁ దూలుమేఘం,బునుబోలెను బక్షివిభుని । భూరిబలమునం
దన కెట్లు నరుగరాక, ద్దనుజురథము [4]దిరిగె నీఱ । తాఱల నడలన్. 124

సీ. ప్రకటితోద్ధతి డాసి । మకుటముల్ విఱిచిన, జల్లున రత్నసం । చయము దొరఁగ
బెగడొంద నందంద । మొగములు వ్రేసిన,భుగభుగ మని ర । క్తపూర మొలుక
రథ మాక్రమించి ఘో । రంబుగా వీచిన, జిఱజిఱం దిరిగి పె । ల్లొఱఁగఁ బడఁగ
సరభసంబుగ సిత । చ్ఛత్రధ్వజాదులు, విఱిచినఁ బెళపెళ । విఱిగి కూలఁ
జాల సుడివడి దనుజుఁ డా । [5]భీలరౌద్ర, భంగిఁ బదివిండ్లు నెత్తి య । పక్షివిభుని
నూడుకొనఁజేసి తిరిగి వే । ఱొక్క [6]దిక్కు, తెరువుగా నూడఁజూచిన । నరుగనీక.

చ. వెనుకొని పాఱఁ బాఱి నడి । వీఁపు మహోగ్రతఁ దన్నుఁ దన్ని మా
ర్కొని వడి నొంచు నొంచి యిట । కున్ దివికిం జన నిచ్చు నిచ్చి వే
నని వెన నార్చు నార్చి వెగ । డందఁగ దండడిఁ జేరి దుర్దశా
వినిహతు నద్దశాననుని । వ్రేయు జటాయువు పేర్చి వెండియున్. 126

---

1 'కడఁగినన్, ఘన మైన కోపవహ్నియు, వెనుఁబడ' అ. ప్ర. 2 'బొదలఁగా । స్వాంగసంధుల్ దెగంగా.' అ. ప్ర. 3 'ఖరనఖరములన్ । గాత్రముం జొన్పఁ దేరు' అ. ప్ర. 4 విఱిగె. వీఱ । తాటన మగుచున్. 5 భీలభంగిఁ, బదికరంబుల విం డ్లెత్తి । పక్షివిభుని. 6 'జాడ, నరుగఁ జూచినరాక్షసు । నరుగనీక.' ప్రా. ప్ర.

చ. (కడఁగు కడంగు మారి సుర§కంటక పోరికి నొంచె జానకిన్
విడు విడు ధాత్రిపుత్రి యిదె § వీని వధించెద నోడ కోడ కే
పడరఁగ వీఁడు వోవునె జ§టాయువుముందట నంచు వక్త్రముల్
వెడచఱువం బతత్రముల § వ్రేసి బలోద్ధతిఁ బేర్చి వెండియున్. 127

క. దశముఖుఁడు వివిధముఖముల, విశిఖంబులు వఱపఁ బక్ష§విక్షేపములన్
దిశలకు జడియుచు వెస న,ద్దశరథసఖుఁ డసమసమర§సక్షత మెఱయన్. 128

శా. దట్టించుం గెరలించు నవ్వు రథ ము§ద్దండాగ్రతుండంబునం
బట్టుం గ్రిందికి నెత్తు నెత్తి మొగద§ప్పం ద్రిప్పు దర్పంబునన్
గిట్టుం జుట్టిప లార్చు నార్చు నగయుం § గేడించి పో వచ్చినం
జుట్టుం బాఱుచు వ్రేయుఁ బాయు నొడియుం § జూడావళీరత్నముల్. 129

వ. ఇట్లు వక్రవిక్రమంబునం బరిభవించిన నన్నిశాచరుండు. 130

క. నాళీకవిమశిలీముఖ, జాలము పైఁ బఱప నదియుఁ § జరణాహతులం
దూలించిన మఱియుం బది,వాలమ్ముల నేసె నేసి § వడి నార్చుటయున్. 131

లయవిభాతి.

తూణములు వోఁజదిపి § బాణములు సక్కడిచి
§ పాణివలయస్ఫురిత§బాణశితశస్త్ర
శ్రేణి చెదరం జఱిచి § వేణు వెడలించియును
§ రేణువులుగా మకుట§కోణవిలసత్పా
షాణములు రాచి కవ§చాణువులు రాలిచి క
§ రేణుకరిభిత్పలల§శోణతరతుండ
ద్రోణిఁ గొని దిక్కులకు § శోణితముఁ జల్లుచుఁ బ్ర
§ క్షీణబలుఁ జేసి పటు§రాణ చెలఁగంగన్).

మ. వడిఁ జుట్టుం జని యార్చుఁ జేర్చుఁ గదియున్ § వచ్చున్ వెసన్ వ్రచ్చుఁ జే
డ్పడ నొంచుం గబళించుఁ జించుఁ దొలఁగున్ § డాయున్ గదన్ వ్రేయుఁ బో
వడి నొత్తున్ దివి కెత్తుఁ గిట్టుఁ గదియుం § బట్టుం బడం ద్రోయు బ
ల్విడిఁ దాఁచున్ రుధిరంబుఁ బీల్చుఁ బెలుచన్ § వీక్షించుఁ గ్రోధంబునన్. 133

వ. ఇబ్భంగిం బొంగి పోనీక పొదివి యదల్చి మరల్చినం బిశాచవదనహయంబులం గల్గిన యత్తేరు తిరుగుడువడినం బంక్తిముఖుండు తీవ్రనఖుం డగునప్పక్షిపతి నాక్షేపించుచుఁ గ్రోధంబున బిట్టు దలపడియె నట్లయ్యిరువురు దొడరి చలంబును బలంబును గోపంబును నాటోపంబును దీపింపఁ జండగతి నొండొరుల నరకుగొనక కల్పాంతకాలమేఘంబులవిధంబున గర్జిల్లుచు ఱెక్కలు గలబలుకొండలకైవడి నొండొరుం జుట్టుకొని తిరుగుచు నత్యుగ్రవిగ్రహాగ్రహంబులుంబోలెఁ దారాపథంబున ఘోరంబుగాఁ బెనంగు నెడఁ బంక్తిముఖుం డాఖగపతిం గ్రూరనారాచం

బులు పదింట నొప్పించినఁ బ్రచండగతిం గదిసి కోదండంబు తుండంబుచేసి యొక
యు నెడ గదాదండంబు వైచినం దప్పఁ గ్రుంకి లంకేశ్వరునడితలల జొత్తులెగయ
మొత్తినం జిమ్ము దిరిగి దశశిరుండు రౌద్రం బెసంగం గదిసిన నారాచుసవీరు తేరిహ
యంబుల రెంటిని బఱియలై పడం జఱిచి పెల్లార్చినం గినిసి వింశతిబాహుం డి
రువదితోమరంబులం బఱగించి సొలయంజేసినం దూలి వేగంబ తెలిసి పయిం
బడి ముఖంబుల గళంబుల గండంబులఁ గండలు రాల్చుచుం జేరి సారథిం జీరినఁ
బదంపడి రయమ్మున నడిదమ్ము బెడిదమ్ముగా విసరినఁ దొలంగ నుఱికి చనువాని
నక్కైదువునన వైచినం బతత్రిపతి తప్పించుకొని తిరిగి నొప్పించి చను నెడ దట్టం
బగునలుకఁ బెలుచ నరదంబు విడిచి బిట్టుగసి కదిసి తలప్రహారంబుల సొమ్మ
వోవ నడిచి మగుడు నెడ నంతన తెలిసి శకుంతవరుం డాదశవదను విపుల
వక్షంబు నఖకులిశంబుల భేదించిన నాతురుండై యతం డరదంబునకు వచ్చి
నం దోడనె వచ్చి రథచక్రంబు భూచక్రంబునం బడఁ దన్నినం దూలి పొరలంబ
డునాలోనన హతశేషంబులగు రథఘోటంబుల రెంటినిం బొరిగొనియె నట్లు తే
రు వికలంబై యొఱగు నెడ నేమఱక దశకంఠుండు జానకిం జంక నిఱికి సురుఁగం
జూచునాలోనన యతిక్రూరావక్రక్రోధంబున గ్రక్కునం గొని యమ్మేటితనువు
విన్ననం గ్రొన్నెత్తురు దొరఁగునట్లుగా నూరియు నఖంబులం జీరియుఁ గంఠం
బుల నొగిల్చియు శిరంబులఁ బగిల్చియుఁ బార్శ్వంబులం జెండియు రక్తంబును
మాంసంబును బెల్లు దొరంగించిన రక్కసుం డొక్కెడ నక్కొమలి డించి యాగ్ర
హం బెసంగ డగ్గఱి యక్కలిక నయ్యరుణతనయుం గలపడి యరుణపూరంబులు
నిజకరంబుల శిరంబులఁ జరణంబుల నురంబునం దొరంగం బెరిఁగిన యచ్చలంబు
నం బొలివోనిబలిమికలిమి నతిఘోరంబుగాఁ బోరునాసమయంబున. 134

మహా. కినుకం బక్షీంద్రుఁ డుగ్రాకృతిఁ గదిసి దశగ్రీవు నందంద త్రేయన్
ఘనరౌద్రోద్రేకభంగిం గదుము నదుము వేగంబుమైఁ జేరుఁ జీరున్
వెనువెంటం బాఱుఁ దాఱున్ వెస నెడఁగుదియున్ వీచుఁ దాఁచుం గలంచుం
దనుసంధుల్ సించు నొంచుం దలలు నఱచు దుర్దాంతదర్పం బెలర్పన్. 135

క. ఇత్తెఱఁగునఁ దను నొంపఁగ, నెత్తినకోపమున దానవేంద్రుండు విహం
గోత్తముఁ దలపడి కండలు, నెత్తురు బిట్టాలుకఁ బోరె నిష్ఠురలీలన్. 136

సీ. అంతకంతకు నెక్కు నాటోపములు గోప,ములు రౌద్రభావంబుఁ బదనరఁ జేయ
బలుగోళ్లఁ బగిలియు బాహులనొగిలియు, నఖిలాంగకములు వ్రయ్యంగఁ దొరఁగు
శోణితజలమునఁ జొత్తిల్లుమేనులు, జేవురుఁగొండలఁ జెలువు దాల్ప
నొండొరు నొవ్వంగ నుదుగక పెనఁగంగ, నొదవినదప్పుల నుదిలకొనుచుఁ
జలము శోభిల్ల నొండొరుసమయఁ జేయ, వేగపడి పెల్లునొంచుచో వ్రేటుఁ బోటు
నాటు నగపాటు నొండొరు లోటుపడక, దారుణంబుగఁ బోరి రవ్వీరవరులు.

చ. ఇలకు నభస్స్థలంబునకు నేపున డిగ్గుచు నెక్కుచుం బడిం
దలపడి వీఁక నొండొరులఁ దాఁకుచుఁ బాయుచుఁ దోర మైనయీఁ
కలుఁ జెనుఁగండలుం దొరఁగఁగా ఖగదానవవీరు లిట్లు మూ
ర్ఛలఁ బడి సోలుచుం సరభసంబునఁ దేఱుచుఁ బోరి రుగ్రతన్. 138

చ. పొలియుఁడు గాక న న్నరుణపుత్త్రు జటాయువుఁ దాఁకి చాక పో
నలవియె నీకు నంచుఁ దెగటారుదు గాక దశాస్యుతోడుతన్
నిలిచి పెనంగఁగాఁ బులుఁగ [1]నీకు వశంబె యటంచుఁ బల్కుచుం
బలమున నొప్పఁ బోరి రటు పైకొని యొండొరు మీఱునానలన్. 139

క. (ముచ్చిలి రఘునాయకుసతిఁ, దెచ్చినయ ట్లగునె మరము ధృతి చెడి పాఱం
జొచ్చితి విస్సి మగతన, మచ్చుపడియె నిప్పు డంచు నలుకం జులుకన్.)

చ. తడఁబడ మింటితుట్టతుద దాఁక రయంబునఁ బోవుచుం మహిం
బడి పొరలాడుచుం గదిసి పాయక లంకియ లై పెనంగుచుం
విడువిడు మంచుఁ దీవ్రగతి [2]వ్రేయుచు నొంచినచోట నొంచుచుం
బడుపడు మంచు భూస్థలి నభస్స్థలిఁ బోరిరి దారుణోద్ధతిన్. 140

వ. అయ్యవసరంబున. 141

చ. తనువున నెల్లెడం రుధిరధారలు గ్రమ్మఁగ సత్త్వహీనుఁ డై
పెనుదగ యెత్తి యార్తిమెయిఁ బెల్కుఱి చంచువు పెల్లు విచ్చుచుం
గనుఁగవ సోల భూతనయఁ గన్గొనుచుం వగ మానసంబునం
బెదఁగొనఁ జిక్కి పక్షిపతి పెద్దయుఁ దూలుచు నిల్చె భూస్థలిన్. 142

క. అజుఁ డిచ్చినవరబలమున, భుజబలమును నాత్మబలముఁ బోలు పఱక వెసం
రజనీచరవరుఁ డిట్లా, ద్విజవరుబల మఱుట సూచి తీవ్రస్ఫురణన్. 143

చ. అరదము భగ్నమై పడినయప్పుడు మేదినిఁ బడ్డఖడ్గము
ద్ధురగతితోడఁ బుచ్చుకొని తోరపుడప్పి వగర్చుచున్నభూ
ధరసమకాయు నాకసుఖధర్మమహాయు జటాయువుం భయం
కరగతి డాసి వ్రేసె దశకంఠుఁ డకుంఠితవిక్రమంబునన్. 144

క. పక్షియు లయి మేను వ్రస్సిన, నొఱగె మహీతలముమీఁద నుక్కఱి రుధిరం
బఱిముఱిఁ జెనుఁగాలువ లై, పఱవఁగ భూపుత్త్రి డిల్లపడి తల్లడిలన్. 145

వ. [3]ఇ త్తెఱంగునఁ బక్షిపతి భంజించి దశగ్రీవుండు మహానాదం బగుసింహనాదం

---

1 "నీవశమే యనుచుం బలంబున,చ్చలము దలిర్ప సీత మది ♦ సంతసముం దగఁ బెంపం జెనం గొనన్" వ్రా. ప్ర. 2 "వ్రేసినచోటన వ్రేసి నొంచుచుం" వ్రా. ప్ర.

3 ఇదిమొదలు "అమ్ముల వింటు" లను 386-వ పద్యమువఱకుఁ గలవ్రాఁతప్రతులపాఠము.

వ. ఇ త్తెఱంగునఁ బక్షిపతిని భంజించి దశముఖుండు జటాయువు పడుటకు శోకాకులితచిత్త యై తన్నుఁ దాన నిందించుకొనుచు నాక్రందనంబు సేయుచున్నభూపుత్త్రిం బట్టం జనిన నాదేవి

బు సేసిన జనకతనయ సంభ్రమంబునం బఱతెంచి యట్లసిధారాదళితుండై ధరణిం బడి నెత్తుటం జొత్తిల్లి కొఱప్రాణంబులతో నున్నజటాయువుం గనుంగొని వీరోత్తమా యింక నేది దిక్కని పెక్కుతెఱంగుల విలపింప నన్నిలింపారాతియు మగుడ వచ్చినతన్నుం గని భయంబుం బొంది యద్దేవి హారామ హారామ యనుచు నొక్కవృక్షం బిరుగేలం బట్టికొని యీడిగిలంబడి యున్న బెట్టదల్చి తరువు విడిపించి యెత్తుకొని వియత్తలంబున కెగసి పఱవం దొడంగిన నయ్యింతి పంక్తికంఠుని నిందించుచుం దిట్టుచు నిట్లను నోరి పాపాత్మ రామకోపానలంబున సబాంధవంబుగాఁ ద్రుంగెదు ఘోరరౌరవంబున బ్రుంగెదు నిర్మూలం బయ్యెదు వలదు విడిచి చను మని మఱియుం బెక్కువిధంబుల నార్తిమెయిం బలుకుచున్నవాఁడును దక్షిణాభిముఖుండై చనుసమయంబున. 146

ఆ. సకలమునులు శోక | సంతాపములఁ బొంద, నంధకారభరిత | మయ్యె జగము
నలువ బుద్ధిఁ జూచి | నాకారిచే టింక, నిక్క మయ్యె ననుచు | నిశ్చయించె.

ఆ. అంత సకలదిశలు | హా రామ హా నాథ, యను నెలుంగు వినుచు | నడలఁ దొడఁగె
జనకతనయ నీడ | జాడ సింహాదిస, త్త్వములగములు వెంటఁ | దగులుచుండె.

క. పవనచలితశాఖాప, ల్లవము లభయహాసచేష్ట | లం బొనరఁ జెలం
గువిహంగంబులు రుతముల, నవనిసుతను వెఱకు వెఱకు | మన్నట్లుండెన్. 149

తే. ఓలి శృంగంబు లెత్తిన | కేలు గాఁగ, నిర్ఝరంబుల పెనుమ్రోఁత | నిగిడి బెరయ
గిరులు జనకరాజాత్మజ | పరిభవంబు, జగము లెఱుఁగ నాక్రోశించు | పగిదిఁ దోఁచె.

క. జనకజఁ జెఱగొనిపోవుట, జనులకు వినఁ జాటినట్లు | జనితఝుణఝుణ
ధ్వనిఁ గేళిహంసఖ్యా, పనచణ మగుహంసకంబు | పడియె మొరయుచున్.

క. స్మితలక్ష్మి సీతఁ బాసిన, గతిఁ గ్రొవ్వాద విరులు రాలెఁ | గఠినకుచతట
చ్యుతహార మభ్రగంగా, వతరణనైపుణము మెఱసి | వసుధం బొలిచెన్. 152

క. నిజభూరితేజమున న, క్కజముగ వెలుఁగొందు జనక | కన్య యుదంచ
ద్భుజమున మహోల్కఁ బోలెను, రజనీచరుఁ డెత్తికొంచు | రయమున నరుగన్.

క. విలసిత మగుసీతాని, ర్మలవదనము నభమునందు | రావణునంక
స్థలమున మెఱసెను మేచక, జలదము వెడలిచన వెలుఁగు | చంద్రుఁడుఁ బోలెన్.

క. వనజదళాభము శుభకర, మును సితరదనాంశులలిత | మును నగుభూనం
దనముఖ మలరారదు రా, మునిఁ బాసి వినాళపద్మ | మువిధం బగుచున్. 155

క. రామునిఁ బాసినకతమున, రామారత్న మగుసీత | రమ్యాననము
ద్దామవికాసశ్రీకిఁ, ధామము గా కుండె దినసు | ధాకరుభంగిన్. 156

క. సురుచిరపల్లవరుచిసుం, దరతను వగుసీతఁ గదిసి | దశముఖుఁ డొప్పెం

తల్లడించి హా రామ హా రామ యనుచు నొక్కవృక్షంబు బిరుగేలం బట్టుకొని యీడిగిలఁబడియున్న ది ట్టదల్చి చేతులపట్టు వదల్చి తరువు విడిపించి యెత్తి రథంబునం దిడుకొని వియత్తలంబున

బరఁగఁగఁ గాంచనకాంచిన్, నెరవుగఁ దాపించి యున్న నీలముఁబోలెన్. 157

క. అలఘుశ్యామలవర్ణము, గలరావణుతనువుఁ జెంది కనకప్రభ శో
భిలుసీత నీలజలధర, కలితతటిల్లతికభంగిఁ గ్రాలుచు నుండెన్. 158

క. జనకజభూషణగణని,స్వనముల దశకంధరుండు చాలఁగ మెఱసెన్
ఘనపదమున గురుతరగ,ర్జనములఁ దనరారు నీలజలదముకరణిన్. 159

క. రమణీయహేమరుచివి,భ్రమ యగునలసీతచేత రావణుఁ డొప్పెం
గమనీయకనకకక్ష్యం, గొమరారుచు నున్నభూరికుధరముపగిదిన్. 160

క. అతిరమ్యము లగుధరణీ, సుతకనదతిశుద్ధకనకశుభభూషణముల్
క్షితిపైఁ బడియెను నిజస,ద్గతి చెడి భూమిఁ బడుతారకంబులపగిదిన్. 161

క. ఖలుచేఁ జెఱఁబడి భీతిం, గలఁగెడుసీతఁ గని దైన్యకలితుఁడు విగతో
జ్జ్వలతేజుఁడు పాండురమం,డలుఁడును నై భానుఁ డుండె నభమునఁ జూడన్.

క. నలినులు భీతిన్ ముకుళాం, చలలును విధ్వస్తవారిజలును నిరుచ్ఛ్వా
సలు నై యెంతయు నడలుచు, జలజాక్షికి శోక మొందుచాడ్పున నుండెన్.

క. జనకజదైన్యము గనుఁగొని, వనదేవత లధికభీతి వడఁకుచు దుఃఖం
బున శోకించిరి గగనం,బున నాక్రోశించె నఖిలభూతావళియున్. 164

క. క్షోణీసుత యపు డాత్మను, క్షీణవ్రత నైతి శత్రుచేఁ జెఱఁబడితిం
బ్రాణేశుం బాసితి నా, ప్రాణము లేమిటికి నాదుబ్రతు కేమిటికిన్. 165

క. భూనాథుఁడు సౌమిత్రియు, నే నీగతిఁ జిక్కువడుట నెఱిఁగెద రీ
మానసదుఃఖపయోనిధి, నే నెన్నఁడు దాఁటుదాన నెయ్యది గతియో. 166

వ. అని వెచ్చ నూర్చి రోషావేశంబున రావణుం గనుంగొని. 167

ఉ. అచ్చుగ మాయ వన్ని పతి నక్కడఁ బాయఁగఁ జేసి వంచనన్
మ్రుచ్చిలి నన్నుఁ దెచ్చుట సమున్నతశౌర్యముచొప్పె బంట వై
చెచ్చెరఁ బేరు సెప్పి యనిఁ జేవ నెదుర్కొన రాదె కొంతప్రొ
ద్దచ్చట నున్న నిన్ను విభుఁ డప్పుడ యమ్ముల గ్రుచ్చి యెత్తఁడే. 168

క. ఖరదూషణాదిరాత్రిం,చరులం బదునాల్గువేల సంగరభూమిం
బరిమార్చుట యెఱుఁగవె యా, ధరణీశ్వరుఁ గడిమిఁ దొడరఁ దరమే నీకున్.

క. కాలము సేరినమనుజుఁడు, బాలిశచిత్తంబుతో నపథ్యములఁ గొనం
జాలిఁబడుఁ గాని తనకున్, మే లగుపథ్యములు గొనఁగ మెయికొనఁ డాత్మన్.

మ. జములోకంబున కేఁగుచోఁ గనెదు యుష్మత్కంఠముల్ కాలపా
శములం గట్టి ప్రచండభంగిఁ దిగువన్ ఘోరామ్లకల్లోలసం

కని గగనమార్గంబునం బఱవం దొడంగె నప్పు డాయింతి పంక్తికంఠునిం దిట్టుచు నిట్లనియె నోరిపా
పాత్మ రాముని కోపానలంబున నీవు సబాంధవంబుగాఁ ద్రుంగెదు ఘోరరౌరవాదినరకంబులం గూలెదు

భ్రమవద్వైతరణీతరంగిణిని దుర్దాంతాసిపత్రాటవీ
సముదగ్రాయసకంటకోగ్రకనకాంచచ్ఛాల్మలీవృక్షమున్. 171

క. నావిశ్రుతసుకృతము చెడుఁ, గావున నే నిపుడు నిన్నుఁ గనలి శపింపన్
రావణ నన్నుం దగవుగ, భూవిభుకడ కనిచిపుచ్చు పుచ్చక యున్నన్. 172

శా. రక్షశ్శిక్షణదక్షరామవిశిఖవ్రాతంబు లోలిన్ భవ
త్పక్షాపేక్షసమక్షరాక్షసబలాధ్యక్షాక్షయక్రవ్యముల్
పక్షిక్షుద్గతరూక్షవక్త్రములకున్ భక్షింపవే పెట్టి నీ
దక్షప్రక్షిపదక్షికుక్షిగళదోర్గర్వంబుఁ జెండాడెదున్. 173

చ. అని పలుకంగ సీతను దశాస్యుఁడు దోకొని సంతసంబుతో
వనములు భూరిశైలములు వాహినులుం గమలాకరంబులుం
గనుఁగొనుచున్ నరేంద్రుదెసఁ గల్గువెఱన్ దెస లోలిఁ జూచుచున్
ఘనతరచాపముక్తపటుకాండరయంబున నింగి నేగఁగన్. 174

ఉ. ఆయెడ సీత యొక్కవిపులాచలశృంగమునందు లీలమైఁ
బాయక యున్నవీరకపిపంచకముం గని యుత్తరీయకౌ
శేయము భూషణంబులును జేరఁగ వైచెను మీఁద రామభూ
నాయకుతోడ నా తెఱఁగు నమ్మఁగఁ జెప్పుదు రన్ తలంపునన్. 175

క. ఆవరభూషణముల సు,గ్రీవుఁడు దాఁపంగఁ బంచెఁ బ్రియమునఁ బంక్తి
గ్రీవుఁడు సీతాసహితుం, డై వారాశి వడిఁ జేరె నాసమయమునన్. 176

క. జలచరములు తిరుగుడువడ, జలరాశి గలంగ సిద్ధచారణులు నభ
స్థలమున ని ట్లనిరి ఖలుం, డలవఱి యింకన్ గతాసుఁ డయ్యెడు ననుచున్.

క. ధర్మనిధి యైనరాముస, ధర్మిణి నెత్తికొనిపోయె దశముఖుఁ డింకన్
ధర్మంబు మఱి యహింసా, కర్మము నార్జవముఁ దగవుఁ గలవే లంకన్. 178

—✿ రావణుఁడు సీతను లంకయం దుంచుట. ✿—

వ. అనునంత నారావణుండును దనపాలిమృత్యుదేవతయుంబోలె సీత తోడరా సముద్రంబు గడచి లంకాపురంబు సొచ్చి వివశురా లయినసీతను డించి త్రిజట రప్పించి యారక్కసితోడ ని ట్లనియె. 179

చ. మణిగణకమ్రకాంచనసమంచితభూషణతారహారముల్
ప్రణుతదుకూలవస్త్రములు భాసురసౌరభపుష్పమాలికా
గణములు చందనాదిబహుగంధములున్ మఱి యెవ్వి గోరు ను
ల్బణమతి వాని నన్నిటిని బైపయి నీసతి కిందు వేడుకన్. 180

క. తరుణీపురుషులలో నె,వ్వరు విమతులు వారు నూడ వల దీచెలువం

నిర్మూలంబయ్యెడు చలంబు వలదు నన్ను విడిచి మన్నన చను మని మఱియుఁ బెక్కుభంగుల వాత్రి ఘుయిం బలుకుచు నలుదిక్కులు నూచి యొక్కగిరిశృంగంబున నున్నకపుల నేవురం గాంచి తనక

బరుసము లాడకుఁ డెవ్వరు, పరఁగఁగఁ గొలువుండు కదిసి పలుకుఁడు ప్రియముల్.

వ. అని పలుక నాత్రిజటయు సీత నంతఃపురంబులోనికిం గొనిపోయె నప్పుడు రావ
ణుం డాత్మం జింతించి యధికవిక్రము లైనయెనమండ్రు రాక్షసుల రప్పించి వార
లతోడ. 182

క. సమరమున సకలరాక్షస, సముదాయముఁ గడిమిఁ ద్రుంచి సర్వజనస్థా
నము నిశ్శేషజనస్థానముగం జేసి జయ మంది నరుఁ డొకఁ డరిగెన్. 183

శా. ఆకూటవ్రతతాపసుం గలనఁ బోయం ద్రుంచునందాఁకఁ జి
త్తైకాధీనత నిద్ర లేక వగతో నే నున్నవాఁడన్ మదీ
యాకార్యంబు ఫలింప నాచపలుని న్మర్దించి బాహాబలో
త్సేకం బొప్పఁ దదీయమాంసమునఁ బక్షిశ్రేణి రక్షింపుఁడా. 184

వ. మీబలంబు లెఱుంగుదు మీ రింక జనస్థానంబున కరిగి నాపగ దీర్చి యచట
నుండుం డనుచుఁ బలుక నారక్కసులు దండప్రణామంబు లాచరించి రావణు
వీడ్కొని దర్పంబు లెసంగ జనస్థానంబున కరిగిరి. 185

క. అంతం గృతకృత్యుం డై, సంతోషముఁ బొంది రాక్షసవరేణ్యుఁడు భూ
కాంతునికాంతన్ మనమునఁ, జింతించి మనోజదళితచిత్తుం డగుచున్. 186

ఉ. మున్ను లతాంగిఁ బెట్టినసమున్నతగేహము సొచ్చి యచ్చటం
గన్నుల బాష్పపూరములు గాఱఁగ నేడ్చుచు దీనవక్త్ర యై
విన్నఁదనంబుతో వగల వేఁగుచుఁ బల్మఱు వెచ్చ నూర్చుచుం
జెన్నఱి పాణిపల్లవము సెక్కిటఁ జేర్చి కుందుసుందరిన్. 187

తే. భయదరాక్షసభామలు బలసి కొల్వ
వఱలుమృగయూథముఁ దొఱంగి వచ్చి యుగ్ర
శునకసంహతి చేరువఁ జుట్టుముట్టి
యుండుమృగిభంగి నున్నయయ్యువిదఁ జూచి. 188

సీ. హాటకప్రాసాదహర్మ్యసంకులమును, భామాసహస్రవిభ్రాజితంబు
స్ఫటికవిద్రుమరౌప్యబహువజ్రవైడూర్య, శాతకుంభస్తంభసంభృతంబు
కలధౌతకరిదంతకమ్రగవాక్షంబు, భూరితోరణరత్నభూషితంబు
కమనీయతపనీయఖచితభూతలమును, భర్మవిచిత్రసోపానయుతము
వివిధరత్నప్రభాజాలవిభ్రమంబు, చారుదుందుభినిర్ఘోషపూరితంబు
నైనమందిరరాజంబు నడరుకోర్కి, సీతతోఁ గూడఁ జేరి యాసీతఁ జూచి.

క. ఇవె నాదివ్యాంబరతతు, లివె నావరభూషణంబు లివె నారంగ
ద్భవనము లివె నారత్నము, లివె నాధనకనకగృహము లివె నాలక్ష్ముల్.

ట్టినపుట్టంబుకొంగు సించి దానం దనభూషణసంచయంబు ముడించి వారలపడుమఁ బడవైచి చని
రా యివ్విధంబున వియద్గమనంబున నతిత్వరితగతిని రావణుం డనేకగిరిసరిదరణ్యంబులు గడచి చని

క. కల విన్నియు నీయవి నా, నెలఁతలు నీదాసు లేను నీదాసుఁడ న
ర్మిలిఁ గవయుము నీప్రాణం, బులు నాకును జీవితంబు పూర్ణేందుముఖీ. 191

చ. కొలఁకుల సైకతస్థలులఁ గోమలచూతపరీతవల్లికా
విలసితకుంజపుంజముల విభ్రమకేళిగుహాగృహంబులన్
సులలితహర్మ్యసౌధముల శోభితపుష్పవనాంతరంబులన్
వలసినచోటులన్ రతులు వారక సల్పుద మిచ్ఛలారఁగన్. 192

క. యౌవన మస్థిర మెంతయుఁ, గావున యౌవనము వేగ గడచనకుండన్
నీవును నేనును నిమ్ముల, భావజరతి సలుప వలయుఁ బరమప్రీతిన్. 193

క. అనిలముఁ బట్టఁగ నలవియె, కనదనలము మ్రింగఁ దరమె కాలాంతకు గె
ల్వను శక్యమె లాఘవున నె, వ్వనికిన్ లంకాపురంబు వశమే కదియన్. 194

ఆ. కాన రాముఁ డిటకుఁ గడిమితోఁ జనుదేరఁ, గన్నులారఁ జూతుఁ గాంతుతోడ
ననువిచార ముడిగి యంగన నాతోడఁ, గామకేళి సలుపు ప్రేమతోడ.

క. లలన పురాకృతదుష్కృత, ఫలమున వనవాస మొంది బహుతరదుఃఖం
బులు గుడిచి యింక సత్కృత, ఫలమున నిటఁ బొందు సకలభాగ్యశ్రీలన్. 196

చ. పొలఁతుక పుష్పగంధములు పూని సమంచితరత్నభూషణం
బులు మృదులాంబరంబులును బోఁడిగఁ దాల్చుచుఁ జెన్ను మీఱ నే
బలిమిఁ గుబేరునిన్ గెలిచి బాగుగఁ గొన్నరవిప్రకాశ మై
యలరుచు నున్నపుష్పకముసందు రమింపుము కోర్కె లారఁగన్. 197

క. తిరముగ నీపదములు నా, శిరములపైఁ బెట్టు వేగ చేకొను నన్నా
దరమున మ్రొక్కెద నీకుం, దరుణీ వశ్యుండ నైతి దాసుఁడ నైతిన్. 198

మ. సురయక్షాసురపక్షిదానవభటస్తోమాహిగంధర్వకి
న్నరులం దెవ్వఁడు లేఁడు నాకు సముఁ డెన్నం జేవ నాముందటన్
నరుఁడున్ దీనుఁడు రాజ్యహీనుఁడును క్షీణప్రాణుఁడుం గాననాం
తరవాసుండును నైనరాముఁడఁట యుద్ధక్రీడలన్ వాలెడున్. 199

—సీత రావణునిం బదరుట.—

సీ. అని పల్క నిశ్శంక నాసీత తృణ మడ్డముగఁ బెట్టుకొని పంక్తిముఖుని కనియె
దశరథుఁ డనురాజు ధర్మశీలుఁడు సత్యసంధుఁ డౌనమ్మహీశ్వరునిపుత్రుఁ
డమరేంద్రసదృశుండు నతిపుణ్యచరితుండు, పితృవాక్యపాలుండు భీమబలుఁడు
నమ్మహాత్మునిపత్ని నతిసాధ్వి న న్నిటు, వంచనఁ గొనివచ్చి వదరె దీవు

సముద్రముదాఁటి లంకాపురంబుఁ బ్రవేశించి జానకి నశోకవనంబున డించి యనేకదనుజాంగనలఁ గావలియుంచి బహువిధంబులగుమారవికారచేష్టల నాజగత్కల్యాణికిమిగులశోకంబాపాదించుచు నమ్మహాపతివ్రత తన్ను నిరాకరించి పలుకుపలుకులకు మదనునిపూములుకులకు నెరియుచుండె నంత నిక్కడ.

లంక వైధవ్యకలిత మై పొంక మడఁగి
నేలపాలుగఁ జేసి నీ వేల త్రుంగ
దనుజుఁడును దాను నారాముఁ డరుగుదెంచి
యఖిలబలములతోడఁ జక్కాడు నిన్ను. 200

మ. ఉరుగర్వంబున నన్నుఁ బట్టికొని నీ వుద్వృత్తిమై రాఁగ నా
ధరణీనాథుఁడు గన్న నప్పుడ జనస్థానంబునం దుగ్రుఁ డై
ఖరునిం గూల్చినరుక్మపుంఖచయనిర్ఘాతచ్ఛటావిస్ఫుర
చ్ఛరజాలంబుల నీయుదగ్రగళముల్ చక్కాడి తున్మాడఁడే. 201

క. లీలను రామునిపటుశర,జాలము లోలి భవదీయసన్నాహంబుం
దూలించున్ వడి గంగా, కూలము నురుతరతరంగకులములుఁబోలెన్. 202

క. దేవాసురాదులయెడం, జావక మనునిన్ను విభుఁడు చంపెడు నింకన్
రావణ చెడ నున్నది నీ, జీవము యూపగతపశువుజీవము భంగిన్. 203

క. జలజారి నేలఁ గూల్చిన, జలనిధు లింకించినం గృశాను శమింపం
గలిగిన నిన్నున్ రాముఁడు, బలదర్పశ్రీ నడంచి పరిమార్చు వెసన్. 204

క. ప్రీతిఁ బతి నెపుడుఁ బాయని, సీతకు దైవగతి ఖలునిచేఁ బడవలసెన్
వే తనతమ్ముఁడుఁ దానును, భూతలపతి యిటకు వచ్చి పొడమినకిన్కన్. 205

మ. కలనన్ నీబలవిక్రమోచ్ఛ్రయమనోగర్వంబు నింకించి చం
చల మందన్ భవదీయగాత్రముపయిన్ శాతాశుగోదగ్రవృ
ష్టులు చాలం గురియించి నిన్నుఁ బరిమార్చున్ శౌర్య మేపార నీ
ఖలబంధుక్షణదాచరావలులకుం గాలంబు సేరెం జెడన్. 206

సీ. పాపాత్మ నను నీవు బలవంతముగఁ బట్టి, కొని పోవ నేను నాకులతఁ బొంది
పలుమాఱు నాక్రోశములు సేసి యవశగా, నుండు నామూర్తి నీయొద్ద నెట్లు
ద్విజమంత్రపూతయు వినుతస్రుగ్భాండస,మన్వితయును నైనయజ్ఞవేది
చండాలవాటిక నుండఁగా నర్హంబె, కాన నా కిక్కష్టకాయ మేల
యింక బహుభాష లాడంగ నేను జాల, వేగ నామేనిప్రాణముల్ విడుచుదాన
ననుచు నాసీత పరుషవాక్యములు పలికి, యూరకున్న నారావణుం డువిదఁ జూచి.

క. ద్వాదశమాసంబులకుఁ ద, లోదరి నన్నున్ వరింప కుండిన మేనిన్
ఛేదించి పలలములు క్ర, వ్యాదులకున్ నముల నిత్తు నని మఱి కిన్కన్. 208

క. బలిమిఁ బడఁదిగిచి యీతో, య్యలిగాత్రము వ్రచ్చి వేగ నస్రామిషముల్
నలి సేవింపుం డనఁ బ్రాం, జలు లై సతి బలసి రాక్షసస్త్రీ లుండన్. 209

చ. కనలి సమస్తరాక్షసులఁ గన్గొని యాదశకంఠుఁ డిట్లనున్

తే. అన్న కొదురేఁగుతమ్ముని కచట నుండి, వచ్చురఘురామునకు బలవంత మైన
తలఁపుఁ గలఁకయు మనమునఁ దలకొనంగఁ, దొడఁగె దుశ్శకునంబులు వొడమె నంత.

జనకజ మీ రశోకవనసద్మమునం దిడికొంచు నింతిఁ ద
ర్జనముల సాధువాక్యములఁ జక్కటి సెప్పి మహీజ నాకు నిం
పెనయఁగ వశ్యఁ జేయుఁ డని యిమ్ముగఁ బల్కిన నన్నిశాచరుల్. 210

క. భూమిజ నశోకవనికా, భూమికిఁ గొనిపోయి యచటఁ బొలు పగుచోటన్
సేమమునఁ బెట్టికొని వి, శ్రామంబున నుండి రోలి జతనము గాఁగన్. 211

క. అవనిజ లక్ష్మణుఁ దనప్రియుఁ, డవురామవిభుం దలంచి యాత్మను వంతల్
గవియఁగ నుండెను నచ్చట, నవశగతిన్ క్షుత్తృషాకృశాంగంబులతోన్.

వ. అంత నిక్కడ. 213

శా. మారీచుం బరిమార్చి వేగమున రామక్షోణినాథుండు రా
మారత్నం బగుసీతఁ జూడఁగఁ బ్రకామప్రీతి నేతేరఁగా
ఘోరక్రూరదురారవంబు పెలుచన్ భీమంబుగాఁ బర్వఁ ద
ద్భూరిధ్వాన మమంగళం బగుట నాభూనాయకుం డాత్మలోన్. 214

క. తలఁకొందుచు నిట్లను సతి, బలుఁ డగులక్ష్మణుఁడు లేనిపట్టున సుగుణో
జ్జ్వల యగుసీతకు దుర్దశ, గలకొనియెనొ దుష్టయాతుధానులవలనన్. 215

క. ఆమారీచునికృత్రిమ, భీమస్వరము విని సీత బెగ్గిలి వింటే
రామునియార్తధ్వానము, నే మయ్యెనొ వేగ మరుగవే విభుకడకున్. 216

క. అనుచుం గడుదీనతతో, జనకజ పంచినమదీయసన్నిధికి వెసం
జనుదేరఁగ లక్ష్మణు నా, యనుజునిఁ జంపిరొ మహోగ్రులైననిశాటుల్. 217

తే. అశనిసంకాశభీషణం బైననాని, శాతబాణంబు నాటి నాటి చచ్చునపుడు
నాయెలుంగున హాలక్ష్మణా హతోస్మి, యనుచుమారీచుఁ డనునీచుఁ డవనిఁ ద్రెళ్లి.

క. ఆదుస్సహనాదము విని, గాదుర్దశఁ బొందిరో మహీపుత్రియు నా
సోదరుఁడును వారికిఁ గీ, డాదెసఁ గాకుండుఁ గాక యనుచును వగతోన్.

క. సౌమిత్రికి భూపుత్రికి, సేమంబులు గలుగ నాత్మఁ జింతించుచు ను
ద్దామజవం బెసఁగఁగ నా, రామవిభుం డాశ్రమము సారం బోయెడిచోన్.

క. తా మప్రదక్షిణంబుగ, భూమీశునిఁ దిరిగి వచ్చి పోరిఁ బక్షిమృగ
స్తోమము లఱవఁగఁ గనుఁగొని, యాముందట ననుజుఁ గాంచె నతిదీనముఖున్.

క. మనమునఁ గుందుచు ఖిన్నా, ననుఁ డై లక్ష్మణుఁడు గదిసి నన్ వామకరం
బున నల్ల దిగిచి రాముఁడు, దనతమ్మున కిట్లనియె వితర్కము లారన్. 222

ఉ. పంచినవేడ్కతో మరలి పద్ధతి వచ్చుచుఁ జెక్కుదుర్నిమి

ఉ. చింతఁ దలంకువానిఁ గడుఁ ♦ జింతఁ దలంకెడువాఁడు తద్దయున్
వంత దొలంకువాని బల♦వంతపువంత దొలంకువాఁడు దా
నెంతయు వార్త నార్తిఁ గని ♦ యెంతయుఁ దూలెడువాఁడు దుర్దశా
క్రాంతుని దుర్దశామయుఁడు ♦ గాంచె వరానుజుఁ డగ్రసంభవున్.

త్తంబులు గంటి నన్ను వసుధాసుతతో నెడఁబాపి చాల దూ
రం బెలయించి తెచ్చె మృగరాక్షసుఁ డీవును సీత నుగ్రదా
వంబున డించి నాకడకు వచ్చితి గావున భీతి పుట్టెడున్. 223

క. పుడమిసుతఁ బాసి లక్ష్మణ, యెడఁద వ్వల నీవు వేగ మేతేర నినుం
బొడగాంచినయప్పుడ నా, యెడమదెసభుజమును గన్నుఁ హృదయము నదరెన్.

—❀ లక్ష్మణుఁడు సీతను విడిచి వచ్చినందులకై రాముఁడు చింతించుట. ❀—

క. జగతీసుత యట నీల్గెనొ, ఖగమృగరాక్షసచయంబు గ్రహియించెనొ య
మ్మగువ మనశ్శత్రుఁ డొక్కం, డగణితశక్తిఁ జెఱగొంచు నరిగెనొ వత్సా. 225

చ. ఎన యగురాజ్యముం విడిచి యే నతిదీనుఁడనై చరింపఁగా
ననములఁ దాను నావెనుక నా కతిదుఃఖసహాయయై ప్రియం
బునఁ జనుదెంచె సాధ్వి నృపపుత్త్రిక వేగమ డించి వచ్చితా
జనకజ యెట్టు లున్నది ప్రచండతరాటవి నాకుఁ జెప్పవే. 226

క. కమలాక్షి లేని ధరణీ, సముదంచితరాజ్య మేల చనఁగ ధనేశ
త్వము నొందఁగ నేటికి నా, కమరత్వం బేల జీవ మది యేమిటికిన్. 227

క. అమలగుణ నమరకన్యా,సమ నుర్వీతనయఁ బాసి క్షణ మైనం బ్రా
ణముతో మనఁ దగ నన్యా,సము నొందఁగఁ గోరెదను బ్రశస్తము గాఁగన్.

క. ప్రాణములకంటెఁ బ్రియ యగు,ప్రాణేశ్వరి సీతఁ బాసి ప్రాణంబులతో
క్షీణదశ బ్రదుకుఁగొంటెను, ప్రాణంబులు విడుచు టధికధర్మము నాకున్. 229

క. జనకజయు నేను లేమికి, మనమునఁ గౌసల్య వంది మరణము నొందుం
గని కైక వేగ గ్రమ్మఱఁ, జను రాజ్యము సేయఁ బురికి సమ్మద మారన్.

మ. ఖరు నేఁ జంపినయానిమిత్తమున నుగ్రక్రోధి యై రాక్షసే
శ్వరుఁ డుద్దండనిశాటులం బనిచినం వా రుద్ధతిం వచ్చి నా
వరపత్నిం గ్రహియించిరో యడవిలో వైదేహి స న్యాసి యా
తురతం దూలుచు నెంతబెగ్గలముతో దుఃఖించి శోకించునో. 231

క. సుదతి నటు గాచుకొని తగఁ, గదలక యుండు మని నిన్నుఁ గావలిపెట్టం
మది వెఱ కుగ్రాటవి మీ, వదినెను ని ట్టేల విడిచి వచ్చితి చెపుమా. 232

వ. అనిన విని సౌమిత్త్రి యన్నతో ని ట్లనియె. 233

—❀ లక్ష్మణుఁ డన్నతోఁ దాను సీతను విడిచివచ్చినందులకుఁ గారణము నెఱిఁగించుట. ❀—

క. అలమారీచుఁడు దవ్వుల, బల మఱి నీపలుకుగాఁగఁ బటుమతితోడం
బలుకఁగ నజ్జనకజ బె,గ్గల మందుచు నిట్టు లనియెఁ గడు దైన్యమునన్. 234

మ. అలఘుం డారఘురాముఁ డాతురదశం హాలక్ష్మణా భ్రాతృవ

క. కనుఁగొని మ్రొక్కిన రాముఁడు, మనమునఁ దలరుచును బుద్ధిమంతుఁడ వయ్యుం
వనమున జానకి నేమఱి, జనుదే చనుదేర నేల చనుదెంచితనా.

త్సల రక్షింపుము వచ్చి నన్ననుచు న।ర్తార్తశ్రుతిం బల్కె న
వ్వల నే మయ్యెనొ రాముఁ డావిభునిఁ గా।వఁగ వేగ నీ వేఁగవే
కలఁగంబాఱెడుఁ బ్రాణముల్ మనము శం।కం బొందెడిం దమ్ముఁడా. 235

వ. అని సీత పల్కిన నేఁ దలంకక భవత్సామర్థ్యంబు నుద్దేశించి యి ట్లంటి. 236

క. అనిమిషులకు రక్షకుఁ డగు, మనుజేశ్వరుఁ డేల తనదు।మానము సెడి న
న్నను రక్షింపుము లక్ష్మణ, యనునీకష్టంపుమాట। లాడును దన్వీ. 237

క. మూఁడుజగంబులలోపల, వాఁడిమగంటిమిఁ గడంగి। వడి నాలమునన్
వేఁడిమితో మార్కొన నెవ్వాఁ డోపును రామవిభుని। వాసవశౌర్యున్. 238

క. ఇది యొకరాక్షసకృత్యము, మది వెఱవకు మనుచు నెన్ని।మాఱులు దర్పం
బొదవఁగఁ దను బోధించిన, హృదయము పదిలింపలేక। యెడపనిచింతన్.

చ. కనుఁగవ బాష్పముల్ దొరఁగ। గద్గదకంఠముతోడ నేడ్చుచున్
మనమున దుఃఖ మొందుచును। మానము దూలఁగ దీనవక్త్రయై
ననుఁ బలుమాఱు నార్యనుత। నావిభుఁ గావఁగఁ బోఁగదయ్య నీ
వనుచు భయార్తితోఁ బలుక। సజ్జనకాత్మజఁ జూచి వెండియున్. 240

క. కన్నీ రేటికి నించెదు, విన్నఁదనం బేల నీకు। వెఱ పేమిటికిన్
న న్నేటికిఁ బొ మ్మనియెదు, మున్నే మాయన్నశౌర్య।మును నెఱుఁగ నొకో.

వ. అని పలికిన నుపశమింపక రోషారుణనేత్రయై నన్ను ని ట్లనియె. 242

తే. అన్న యాపద నొందంగ। నాత్మ నడల
నేను బనిచిన విభువెన్క। నేఁగ మొగియ
వధిపునార్తఘోషము విని। యటకు నరుగ
వగ్రజునిచేటు గోరి పో। వచటి కీవు. 243

క. పాయక పో నాఁ బోవవు, నాయెడ నేయెగ్గు దలఁచి।నాఁడవొ యిట భూ
నాయకుఁడు లేనిచోటను, దాయాదులచిత్తవృత్తి। తగ వెట్టిదియో. 244

వ. అని సీత నన్నచట నుండరాకుండ నిష్ఠురోక్తులు పల్కిన సైరింపలేక మిమ్ముం
గాన వచ్చితి ననిన రాముండు రోషించి లక్ష్మణుం గనుంగొని. 245

— శ్రీరాముఁడు లక్ష్మణునితో సీత నొంటి విడిచి వచ్చినది తప్పని చెప్పుట. —

ఉ. చారుకులాభిమానమును। సన్నుతధర్మము పీటఁబుత్తురే

మ. అనినం గన్నులబాష్పము ల్దొరఁగ న।య్యబ్జాస్య తన్నట్టు లా
ప్పనివాక్యంబుల నొవ్వఁ బల్కుటఁ బ్రకం।పం బైనదేహంబుతో
ననుజుం డల్లనఁ జెప్పెఁ జెప్పుటయు దుః।ఖావేశ మంతంతకుం
దనుకం బాపఁ దలంచి తాఁ గలఁచె నే।ధైర్యంబు సీతం గటా.

క. ఏ నసురచేతఁ జిక్కుట, గా నాత్మఁ దలంచి నిన్నుఁ। గరకరిమాటల్
మానిని యాడినయంతన, దీనికి నిటు రాఁగఁ దగునె।ధీరవిచారా.

యూరుచిరాంగి వేగపడి § యప్రియవాక్యము లెన్ని యాడినన్
సైరణసేయఁగాఁ దగదె § చండమృగోరగరాక్షసోగ్రకాం
తారములోన నయ్యబలఁ § దమ్ముఁడ యొక్కత డించి వత్తురే. 246

క. ఆయింతి నిన్నుఁ బొమ్మన, నాయానతిఁ దప్పి నీమ§నంబున నతికో
పాయత్తుఁడ వై నీ విటు, నాయొద్దకు నేల వచ్చి§నాఁడవు వత్సా. 247

శా. అన్నా నన్ను బలాఢ్యుఁగా నెఱుఁగు దీ § వన్నాతి శోకార్తిమై
నిన్నుం బల్కిన నంతనంత నయినన్ § నీ వుండ వై తింతకున్
నన్నున్ నిన్నును నేఁచు దానవులు మా§నం బూన మై పోవఁగా
నన్నాతిం గొనిపోవ కుండుదురె § యయ్యబ్జాననం గ్రూరతన్. 248

క. అని పలికియు మృగరూపం, బున నన్నలయించుకొనుచుఁ § బో దూరము పో
యిన నెఱిఁగి యిద్దురాత్ముఁడు, ఘనవంచనశీలుఁ డంచుఁ § గడుఁగోపమునన్.

శా. ఆరాత్రించరు నుగ్రబాణమున నే§యం బల్విడిం దాఁకి వి
స్ఫారోరస్స్థలిఁ గాఁడినంత మృగరూ§పం బేది యస్మద్ధ్వనిన్
ఘోరార్తశ్రుతి దిక్కులం జెలఁగ నా§క్రోశించుచున్ రాక్షసా
కారుం డై ధరఁ గూలి చచ్చె నురుర§క్తం బుర్విపైఁ గ్రక్కుచున్. 250

క. అని పలికి యాత్మలోపల, జనకజఁ దలపోయుచున్ వి§చారముతోడన్
జనవిభుఁడు జనస్థానము, ననుజుండును దానుఁ జొచ్చి § యయ్యెడఁ ద్రోవన్.

చ. ఎడనెడ రామభూవిభుఁ డ§నేకవిధంబుల దుర్నిమిత్తముల్
పొడగని యాత్మలో భయముఁ § బొందుచు లక్ష్మణుఁ జూచి యిట్లనుం
గడు నశుభప్రకారములు § గానఁగ నయ్యెడి నేమి కీడు పొం
దెడునొ కుమార యంచు నతి§దీనత నేఁగెను బర్ణశాలకున్. 252

శా. అన్నా నన్ను బలాఢ్యుఁగా నెఱుఁగు దీ ♦ వన్నాతి శోకార్తిమై
నిన్నుం బల్కిన నింతనంతి నయినన్ ♦ నీ వుండవై తింతకున్
నన్నున్ నిన్నును వేఁచుదానవులు మా♦నం బూన మై పోవఁగా
నన్నాతిం గొనిపోవ కుండుదురె హా ♦ యయ్యో కడుం గ్రూరతన్.

చ. దనుజులచేత జానకి వి♦ధాతృవశంబునఁ బోవు నేనియున్
మనమునఁ గ్రందుశోకమున ♦ గ్రుంగుదు నే నట మున్న చత్తు నీ
వనయము దుఃఖవార్ధి మన♦యమ్మల కింతయుఁ జాల నెక్కు డై
తనరదె కైకగర్వము సు♦ధాకరుఁ డై మును పొంగఁజేయఁగన్.

ఆ. అనుచుఁ బెక్కుదలఁపు ♦ లాత్మలోఁ దలకొనఁ, దల్లడిలుచుఁ జాలఁ♦ దెల్ల నగుచు
నతఁడు నతఁడు వేగ ♦ మరిగియుఁ దమపర్ణ,శాలకడకు రామ♦చంద్రుఁ డంత.

సీ. అల్లంత నెదురుగా ♦ నబ్జాస్య ప్రియముతో, నే తేర కుండుట ♦ యెట్టులొక్కొ
ముంగిట నైన నా♦ముగ్ధ మెలంగుట, యొఱఁగంగ రాదయ్యె ♦ నెట్టులొక్కొ

వ. అట్లేఁగి ముందట. 253

— రాముఁడు పర్ణశాలయందు సీతం గానక పలవించుట. —

సీ. చంద్రిక లేనినిశాగగనముమాడ్కి, శారిక లేనిపంజరముకరణి
నలినసంతతి లేనికొలనికైవడి రేయి, దీపిక లేనిమందిరముపగిది
నూనైకఫలరాజి లేనియారామంబు, గతి నాస లేనివక్త్రంబుభంగిఁ
జెలఁగుకోయిల లేనియెలమావిచాడ్పున, నినదీప్తి లేనిదుర్దినమునట్లు
చారుమౌర్వి లేనిచాపదండమునోజ, లలితతంత్రి లేనియొళగుఁబోలె
నవనితనయ లేనియావాస మంతయుఁ, బాడువాఱి యుండఁ బార్థివుండు.

క. ఉల్లము జల్లన దేహము, దిల్లవడఁగ ధృతి దలంకఁ దెప్పర మొందం
దల్లడముతోడ నుటజం, బెల్ల వెదకెఁ బ్రియను గానఁ డెంతయు భీతిన్. 255

క. పొలఁతుక మెలఁగెడుచోట్లం, గలయంగా వెదకి యెచటఁ గానక కడువి
హ్వలుఁ డగుచుఁ బర్ణశాలకు, లలిఁ గ్రమ్మఱ వచ్చి చూచి లక్ష్మణుతోడన్.

తే. తిరిగి వచ్చినచోటులు దెలివితోడఁ, గలయ వెదకియు నెచ్చటఁ గానలేక
పర్ణశాలలోపల లేదు బాల యంచుఁ, జెప్పి యధికాతురత భ్రాంతచిత్తుఁ డగుచు.

క. ఏమెయి నడుగులు లేనిది, యేమనుదో పర్ణశాల యిది గాదొకొ యే
రాముఁడఁ గానో రాముఁడు, రామం బెడఁబాసి క్షణము బ్రతుకఁగఁ గలఁడే.

వ. అని పలికి. 259

శా. ఏమె ట్టీయది మెట్టు గా దిది వనం బే రాకుమారుండనో
సౌమిత్రీ విను నీవు రాముఁడవె నత్తా నిక్క మే రాముఁడన్

యదె మందిరద్వార ♦ మాలోని బయలుఁ గ, ట్టెగుటను గనఁదోఁప ♦ దెట్టులొక్కొ
యాలోను నూడంగ ♦ నాలుగుమూలల. నింతి లేకుండిన ♦ నెట్టులొక్కొ
యనుచుఁ బెదవులు దడుపుచు ♦ నాననంబు, డిల్లపడఁగను గుండెలు ♦ జల్లనంగ
నమ్మహారాజు పర్ణగృ♦హంబు సొచ్చి, చూచి మూర్ఛిల్లె దుఃఖాబ్ధి ♦ వీచు లడర.

మ. పతి మూర్ఛిల్లిన లక్ష్మణుండును భయ♦భ్రాంతాత్ముఁ డై మెల్పుతో
నతనిం దెల్పుచు నర్థి దేవ మన మీ♦యారణ్యదేశంబులన్
సతి నన్వేషణ మాచరింపక మదిన్ ♦ సంతాప మిట్లేల భూ
సుత యిచ్చేరువ నుండఁబోలు నిట వ♦చ్చుం జీరెదం జూచెదన్.

మ. అనుచుం బెల్లుగ బాష్పముల్ దొరఁగఁగా ♦ నన్నుం గనుంగొంచు గ్ర
క్కున నల్దిక్కులు నేఁగి చూచుచును న♦గ్గోరాటవీవీథులన్
జని యోజానకి యోమహీతనయ రా♦జస్వామి యేతెంచె ర
మ్మనుచుం బల్మఱుఁ జీరుచున్ భరితశో♦కాక్రాంతుఁ డై తూలుచున్.

వ. సముద్భ్రమితుం డయి భ్రమియింప నిట రామభూకాంతుం డత్యంతమూర్ఛాపరవశుం డై వెడ
వెడ దెలిసియుండ నమ్ముందట నై దేహి వచ్చి నిల్చిన ట్లయిన దిగ్గన లేచి.

భూమీశుండవు రామచంద్రుఁడవు హా ∮ భూమీజ చంద్రాననా
యేమే యెక్కడ నున్నదాన విట రావే యుల్ల మల్లాడెడిన్. 260

శా. ఈతిగ్మాంశుఁడు నేఁపఁ జొచ్చె నను రే ∮ యేనాఁట నర్కాన్వయం
బీతం డిందుఁడె యౌనొ లక్ష్మణుఁడ నీ ∮ కే మాదు నేఁ జెప్పమా
నాతోఁ బుట్టువు గావె నాథ మఱి యే ∮ నాథుండ నిక్కంబుగా
సీతానాథుఁడ వెందుఁ బోయితివె యో ∮ సీతామనోవల్లభా. 261

చ. తపనుఁడు నేఁపఁ జొచ్చె ననుఁ ∮ దమ్ముఁడ వృక్షముక్రిందఁ బెట్టు నాఁ
దపనుఁడు రేయి లేఁడు వసుధావర చంద్రుఁడు గాని చంద్రునిన్
నృపసుత యెట్లెఱింగితివి ∮ నీవు మృగాంకము చూడ నున్కి హా
చపలమృగాక్షి చంద్రముఖి ∮ జానకి యెక్కడ నున్నదానవే. 262

వ. అని పలికి మఱియు విభుం డిట్లనియె. 263

చ. పొలఁతుక నొక్కఁ డెత్తికొని ∮ పోయెనొ యొక్కడ బ్రుంగెనో భయా
నలమునఁ గ్రాఁగెనో తరుణి ∮ నాశము నొందెనొ జీవ మూడెనో
యలరులు గోయఁ బోయెనొ ఫలావళి కేఁగెనొ యించువాంఛమైఁ
గొలఁకుల కేఁగెనో నదికిఁ ∮ గోరికఁ బోయెనొ యెందుఁ బోయెనో. 264

ఉ. కన్నులు విచ్చి సీతఁ బొడ ♦ గానక కానన మెల్లఁ గ్రుమ్మరున్
గన్నులు మూసినప్డు పొడ ♦ గానఁగ వచ్చిన సంతసిల్లుఁ దాఁ
గన్నులు విప్పనోడుఁ బొడ ♦ గాననొకో యని విహ్వలించు ని
ట్లన్నివిధంబులం దలఁపు ♦ లేఁపఁగ రాముఁడు దూలు నెవ్వగన్.

వ. ఇవ్విధంబున.

క. అనుజుండును ఘనశోకం, బునఁ దూలుచు నధికశీఘ్ర♦మున నయ్యెడకుం
జనుదెంచి యచ్చటెల్లను, మునుకొని తడవంగ నుల్ల♦మునఁ దలఁచి వెసన్.

వ. అగ్రజున కత్తెఱంగు తగుభంగులం జెప్పి.

మ. వెదకం జొచ్చిరి రామలక్ష్మణులు పృ♦థ్వీజాత గర్తంబులం
బొదలం బుట్టల భూగృహంబుల లతా♦పుంజప్రదేశంబులన్
నదులం గొండల నీరపుంగుహాలలో♦నన్ లోఁచులన్ సానుదే
శదృషత్సంధులఁ గ్రంతలం బటుకులన్ ♦ శాఖిప్రతానంబులన్.

క. అప్పుడు రాముఁడు శోకం, బుప్పొంగఁగఁ దల్లడిల్లి ♦ యుల్లము వగలం
ద్రిప్పుకొనఁ బర్ణశాలకు, నెప్పటి చనుదెంచె నలఁత ♦ యెక్కుడు గదురన్.

వ. తత్సమీపతరుజాలంబులఁ గలయం బరికించి పరిభ్రమించుచు.

సీ. సహకారతరువ మా♦త్సహచరి నతిముక్త,కంబ యనతిముక్తఁ ♦ గాంచనంబ
కాంచనవరవర్ణఁ ♦ గర్ణికారంబ యా,కర్ణాంతలోచనఁ ♦ గ్రముకతరువ
వరనవక్రముకకం♦ధరఁ దిలకంబ స,త్కులతిలకంబు బం♦ధూకకుజమ
బంధూకకుసుమవి♦భ్రాజితాధరఁ బీన,సురకుచ లికుచంబ ♦ చంపకంబ

సీ. తాళంబ కానవే § తాళఫలస్తనిఁ, గుందంబ కానవే § కుందరదనఁ
దిలకంబ కానవే § తిలకరమ్యలలాటఁ, గమలంబ కానవే § కమలవదన
హారిణంబ కానవే § హరిణబాలేక్షణ, సింహంబ కానవే § సింహమధ్యఁ
బికరాజ కానవే § పికమంజులస్వనఁ, గీరంబ కానవే § కీరవాణి
లలితకలభంబ కానవే § కలభగమన, బంధుజీవమ కానవే § బంధుజీవ
మైనజనకనందన సీతననుచు రాముఁ, డచట నచట నీగతి వానినడిగి యడిగి.
క. నాకాంతఁ బాసి యెంతయు, శోకించుచు నున్నవాఁడ § శుభతరకృపతో
శోకాపనుద యశోకమ, శోకము వారింపు నన్నశోకుం గాఁగన్. 266
వ. మఱియు మనోభ్రమ గప్పి యతండు. 267
మ. రమణిం దప్పుల నున్నయట్లు కడుదూరం బార్తితోఁ బాఱి వృ
క్షము లడ్డంబుగ నాకుఁ గానఁబడ కిచ్చన్ డాఁగి నీ వేటికిన్
భ్రమ నొందించుచు దుఃఖపెట్టుచు ననున్ § బాధింపఁ బాలింప వే
గమ రావే పొడసూపవే పలుకవే § కామాతురుం గావవే. 268
తే. ఏను జూడంగ నెందాఁక § నేఁగె దీవు, ప్రేమ నామీఁదఁ గల్గినఁ § బ్రియముతోడఁ
దడవుసేయక వచ్చెదఁ § దమక మొంది, పీతకౌశేయవాసిని § సీత నిలువు.
తే. దీను భగ్నమనోరథుఁ § దీవ్రశోక, తప్తు ననుఁ బాసి లక్ష్మణ § ధరణిపుత్రి
యెందుఁ జనియె నస్తాద్రిసమేతుఁ డైన, జలజహితునిఁ దత్ప్రభ పాసి చన్నకరణి.
చ. ధరణిజ కుంభికుంభలసితస్తనయుగ్మముఁ దివ్యవాతెఱన్
సరసిజశస్తహస్తములఁ § జంద్రనిభాస్యముఁ గంబుకంఠమున్
గరభనిభోరులన్ మృదులగాత్రముఁ జంపకచారునాసికన్
వరసకలాంచితాంగముల § వాంఛ గ్రసించిరి మాంసభక్షకుల్. 271
వ. నావుడు లక్ష్మణుం డేల చింతాశోకంబులం బొందెదు దేవ నీదేవి వెదకం బోదం
డనుచు నచటు వాసి పోవునెడ. 272

చంపకప్రసవన సను ♦ జాగుతమశి, రీమవృక్షంబశ్లిష్టవ్యళి ♦ రీమపుష్ప
సదృశకోమల భూమిజ ♦ జనకతనయఁ, గానరే యంచు రాముఁ ♦ డక్కాననమున.
క. వెదకుచుఁ బ్రేమం దిరుగఁగ, నుదిలకొనుచు లక్ష్మణుండు ♦ నురుతరశోకా
స్పదచిత్తుఁ డగుచు వెడవెడ, గదిసి తిరిగి తిరిగి నెడలఁ ♦ గ్రమ్మఱఁ దిరుగన్.
క. పలుమాఱుం గ్రమ్మఱుటకుఁ, గలఁగంబడ కడవిలోనఁ ♦ గలమృగములు ని
శ్చలగతిఁ దమ నాలించుచుఁ, బోరి మేయఁగ వాని నడుగఁ ♦ బోవుచు మఱియున్.
ఉ. గంధగజంబ గంధగజ ♦ గామిని సింహమ సింహమధ్యఁ బు
ష్పంధయ పుష్పరంజితవి ♦ భాసిలతానివహంబ చారుపు
ష్పంధయపుంజరంజితవి ♦ భాసితనీలకుంతలాంగి నో
బంధురచక్ర చక్రకుచ ♦ పద్మమ పద్మనిభాస్యఁ గానరే.

క. పడుచును లేచుచుఁ బాఱుచు, సుడివడుచును దెసలు గలయఁ § జూచుచుఁ బెదవుల్
దడుపుచు ననుజుని వెన్నడి, నడలుచు నయ్యైవనంబు § లరయుచు వగతోన్. 273
క. ఘన మగు నజ్ఞానాంబుధి, ననుపమవిజ్ఞానభానుఁ § డస్తంగతుఁ డై
నను దుర్భ్రాంతితమిస్రము, మనమునఁ బర్విన విభుండు § మతి సెడి యడవిన్.
సీ. అదె చలత్తన్వంగి § యనుచు నల్లన చేర, నది చూతలత యైన § నట్లు నిలుచు
నదె మంజులాలాప § యనుచు నల్లన చేర, నది కోకిలం బైన § నట్లు నిలుచు
నదె లోలలోచన § యనుచు నల్లన చేర, నది కురంగం బైన § నట్లు నిలుచు
నదె నీలకుంతల § యనుచు నల్లన చేర, నది మయూరం బైన § నట్లు నిలుచు
నదె మహీజ నన్ను § నచటికై చేసన్న, చేసె ననుచు నల్లఁ § జేర నదియు
లలితమలయపవన § చలితపల్లవ మైన, నట్లు నిలుచు రాముఁ § డచట నచట.
ఉ. హా యను సీత సీత యను § నక్కట యెక్కడఁ బోయి తిందు రా
వే యను నిల్వు నిల్వు మను § నీగతిఁ జేరెద నాదుపల్కు విం
టే యను వేగ మో యనఁ గ § దే యను నీశుభదర్శనంబు నీ
వే యను నన్నుఁ బాయఁ జను § నే యను నాడటఁ జూడవే యనున్. 276
శా. ఏలా చిక్కులఁ బెట్టె దియ్యడవిలో § నేలే ననుం జేరవే
యేలే జానకి పిల్చినం బలుకవే § యేలే కృపం జూడవే
యేలే తాలిమిఁ బట్టఁ జాల సరసం § బెందాఁక నీ వాడెదే
యేలే దూరపథిశ్రమాగతుని న § న్నిట్లేల కారించెదే. 277
క. ప్రీతిగ లక్ష్మణ యెక్కడ, సీతం బొడగంటి నాకుఁ § జెప్పుము వేగం
బాతతదుఃఖం బందఁగ, భ్రాతా నాతోడ నేల § పలుకవు వత్సా. 278
ఉ. అంబురుహాస్య నాకడఁ బ్రి § యంబుగ నుండఁగ నాకు దర్భత
ల్పంబులు హంసతూలికల § పానుపు తా ఫలకందమూలభ
క్ష్యంబులు నోలి నాకమృత § కల్పము లౌఁ బరఁగంగ నాకర
ణ్యంబులు నా నయోధ్య యగు § నాకుటజంబులు దివ్యగేహముల్. 279
వ. అని పలికి పురోభాగంబునం బోలుచు భూమిం గీ లెడలి పడినతొడవులు మొగ్గ
లు మాల్యంబులుం బొడగని రాముండు సౌమిత్రితో ని ట్లనియె. 280
ఉ. భూమిజ తప్తకాంచనవి § భూషణబృందములుం బ్రసూనముల్
భూమితలంబునన్ నెరసి § పోఁడిగ నున్నవి పోలఁ జూచితే
యామహిపుత్త్రి నిచ్చట ర § యంబున దైత్యులు ద్రుంచి వైచి తా

తే. అనుచు నేమిటి కైనను ♦ నడిగి యడిగి, యెక్కడికి కైనఁ జని చని ♦ యెందు నైన
మెలఁగి మెలఁగి యెచ్చట నైన ♦ నిలిచి నిలిచి, యెంతయును డమ్మదిరిగె రా♦జేంద్రసుతుఁడు.
సీ. ఇబ్భంగిఁ దిరుగంగ ♦ నబ్భూమిపాలుని, ముందటఁ బిఱుఁదను ♦ గ్రందువోలని
జానకి పెంచిన ♦ చారుకురంగ మా, బకములబడి వాని ♦ భావ మరసి

రామిషమున్ గ్రహించి ముద మందుచుఁ బోయినవారు లక్ష్మణా. 281

—రాముఁడు సీత నరణ్యంబులందు వెదకుట.—

వ. అనుచు ననుజసమేతుం డై క్రోశమాత్రం బాశ్రమంబు గడచి రాముం డగ్రభాగంబున నత్యద్భుతం బై నవిధ్వస్తధరణీపతితరణోపకరణంబులం బొడగని సౌమిత్రిం జూడు మని పలికి. 282

సీ. కనకభూషితము ముక్తామణిసహితంబు, నగుభగ్నధను విదె యనుజ చూడు
శతశలాకము మాల్యచయశోభితవిభిన్న,దండము నగునెల్లి ధాత్రిఁ జూడు
బాలార్కసదృశంబు బంధురహైమంబు, వైదూర్యగుణరాజి వరుసఁ జూడు
మతివిశీర్ణము ధరాపతితంబు నగుతను,త్రము సూడు నుగ్గనైరథము సూడు
కనకవర్మముల్ ధరియించి ఘనపిశాచ,ముఖములును గలవేసడములు ధరిత్రిఁ
బడినవివెచూడుతపనీయబాణతతులు, నెరసియున్నవిగఁజూడుధరణిఁగలయ.

వ. అని లక్ష్మణునకుం జూపి యంతరంగంబున. 284

క. జనకజఁ బాసినదుఃఖం, బున కోర్వఁగఁ జాల కేను బొలిసి దివికి వే
చనిన ననుం గనుఁగొని మ,జ్జనకుఁడు మది రోసి లోన సమ్మతుఁ డగుచున్.

మ. మునివృత్తిం బదునాలుగేం డ్లడవిలో మోదించి వర్తించెదం
జన నే నంచుఁ బ్రతిజ్ఞ నాయెదుర నిశ్చ్చం జేసి యాకాల ము
ర్వి నొగిం బూర్ణముగాఁ జరింప కిటుకున్ వీఁ డేటికిన్ వచ్చెనాఁ
డని నన్నుం గడుఁ గామచారుఁ డనృతుం డత్యంతదోషుం డనున్. 286

మ. హరిణాభేక్షణఁ గుంభికుంభకుచఁ బద్మాస్యం బికోక్తిఁ జిత్ర
స్వర బింబాధరఁ జారునీలకచపాశన్ సీత నీకాన భీ
కరశార్దూలమృగేంద్రకుంజరచరత్కోలరాజీశుకో
త్కరకేకివ్రజముల్ బహుక్రమములం గారించు భీతిల్లఁగన్. 287

తే. అనుచుసీతఁగానకమదివనటఁబొందు, నన్నఁజూచిలక్ష్మణుఁ డాత్మఖిన్నుఁడగుచు
దేవ శోకంబు వలవదు దేవి నెల్ల,యెడల వెదకుద మని పల్కి యిట్టు లనియె.

క. నలినికిఁ బోయెనొ కానకు, నలగులు గోయంగ లీల నరిగెనొ వెన శై
వలినికిఁ జనియెనొ మనమన, ములు సూడఁగ డాఁగి యీరమున నున్నదియో.

క. మనలన్ వెఱపింపఁగఁ గా, ననమున నున్నదియొ డాఁగి నవ్వులకై మా
టున నడఁగియుండఁ బోలును, జనకజ వెదకంగ మనము చనవలయు నృపా.

వ. అని పలికి యన్నతోఁగూడ నొక్కకమలాకరంబు సేరి యప్పుడు. 291

యవి చొప్పుచూపెడు నవియనుబోలె నై, యరిగెడు నని వాని యరుగుజాడఁ
దిరుగంగ దక్షిణదిశకునై యవి చేరఁ, దోడన నృపుఁ డేఁగఁ దోఁచె నెగుర
సీతతలపువ్వులును నవ్వో శేషవినుత, తారహారంబు నిలసిత చారుపాద
కటకమును నంతనంత నక్కాననలోన, వానిఁ గనుఁగొని రామభూవరుఁడు దలఁచి.

క. చలదంబుజసైకత శై, వలచక్రోత్పలతరంగ వరబంధూకం
బుల నడరునలినిఁ బొడగని, కలఁగి నరేంద్రుండు మోహకలితుం డగుచున్.
మ. అదె వైదేహి ప్రసన్నవక్త్ర మదె రమ్యం బైనవేణీభరం
బదె వృత్తస్తనయుగ్మ మల్లదె మనోజ్ఞాకారనేత్రద్వయం
బదె రాజద్వళిపంక్తి సూడు మదె సేవ్యం బైనశ్రోణీభరం
బదె యం దున్నది డాఁగి సీత జలలీలాసక్తిమై నావుడున్. 293
వ. అతం డచ్చట లేదు సీత యొండెడ నున్నది వెదక నటకు మనము వోవలయు.
క. అనవుడు నగుఁ గా కని తన, యనుజుండును దాను నచటియగసానుగుహా
వనముల వెదకి మహీనం, దనఁ గానక రాముఁ డనియెఁ దమ్మునితోడన్. 295
క. చాలఁ బరీక్షించితి మీ, శైలంబున నెచట భూమిజం గాన మయో
లోలాక్షి యేమి యయ్యెనో, నా లక్ష్మణుఁ డనియె వగచునవ్విభుతోడన్.
క. జననాథ నీవు శోకం, బునఁ దూలకు వేగ సీతఁ బొందెదు నయ్యం
బున విష్ణుఁడు భుజశౌర్యం, బున బలి బంధించి భూమిఁ బొందినభంగిన్. 297
వ. అనవుడు రాముండు దుఃఖవాక్యంబుల సౌమిత్రి కిట్లనియె. 298
చ. సరసుల సైకతస్థలుల శైలనితంబములం గిరీంద్రగ
హ్వరముల సింధుతీరముల నాతతమార్గములం వనంబులం
దరువులచల్లనీడల నుదంచితకుంజతలంబులందు ని
ర్ఝరముల భూబిలావలులఁ సానుసమీపనివాసభూములన్. 299
చ. వెదకితి మెల్లచోట్లఁ బృథివీసుతఁ గానమ యింక నేమి సే
యుద మని సొమ్మఁబోవు మతి యొయ్యన దేఱు విషాద మొందు గ
ద్గదనినదంబుతోఁ బలుకుఁ గామిని వోయితి వింక నేగతిం
బ్రదుకుదు నెందుఁ బోదు నినుఁ బాసి శరీరముతోడ మైథిలీ. 300
వ. అని విచారించి రాముం డంతరంగంబున. 301
సీ. చపలదృష్టులఁ గని శార్దూలములు సంపు, నధరంబుఁ గని చిల్కలలమి యేఁచుఁ
జారుమధ్యముఁ గని శరభముల్ మననీవు, నెమ్మోముఁ గని యుళుల్ నెగులు వెట్టు
ఘనవృత్తకుచములఁ గనిసింహములునొంచుఁ, గరములు గనికురంగంబులలఁచు
సురుచిరోరులు గని కరులు బెగ్గిలఁజేయుఁ, గేశపాశముఁ గని కేకు లోడుచుఁ
గోమలశ్రుతి విని కాకకులము లడుచుఁ
గాన కానలో సీతకుఁ గలదె సేమ
మనుచుఁ జింతించు వగఁ దూలు నడలి యడలి
రామ వెదకి కానఁగ లేక రామవిభుఁడు. 302

ఉ. ఆక్కట సీత నొక్కఁడు మహాదనుజుండు భయంకరంబుగా
నిక్కడ [illegible] దొరఁగి యిమ్మెయి రాలిపభూషణంబు లీ

క. వనట నిటులు విలపించుచు, ననుజుఁడు బోధింప మాన । కాతురపడుచుం
గనుఁగవ నశ్రులు రాలఁగ, ఘనబాహులు మీఁది కెత్తి । గగనోన్ముఖుఁ డై.
క. భావజలీలలఁ బ్రియమునఁ, గావించు సుఖోపభోగ । కాలంబుతఱిఁ
నావల్లభ ననుఁ బాసిన, నే వందెదఁ గాకఁ ద్రిభువ । నేశ శచీశా. 304
వ. అని యాక్రోశించి సౌమిత్రిం గనుంగొని. 305
క. మందాకిని కేఁగి మహీ,నందన కమలములు గోసి । నలువున లీలం
జెందఁగ నున్నది లక్ష్మణ, పొందుగ నీ వచటి కేఁగు । భూమిజఁ జూడన్. 306
క. అని పలికిన సౌమిత్రియు, ఘనవేగమునఁ జని యచటఁ । గలయ మహీనం
దనఁ జీరి వెదకి కానక, జనపతితోఁ జెప్ప లేదు । జనకజ యంచున్. 307
తే. అప్పు డఖిలభూతంబులు । నాదశాస్యు, చావుకొఱకు మందాకిని । నీవు పోయి
రామవిభుతోడఁ జెప్పుము । భూమితనయ, వార్త యనవుడు నానది । వచ్చియెలమి.
క. రామునితో దశకంఠుఁడు, భూమిజ నెత్తుకొని వేగ । పోయెను లంకా
ధామంబున కని చెప్పుచు, నామందాకిని నిజాల । యంబున కరిగెన్. 309
వ. అంత రాముండు సౌమిత్రితో నిట్లను మందాకినిని జనస్థానంబునఁ బ్రస్రవణ
గిరులను వెదకితిమి సీత నెక్కడం బొడగాన మనుచు దుఃఖించు చున్నయన్నను
లక్ష్మణుం డూరార్చి యెక్కడ సీతం బొడగనియెదము గాక యనుచుం బలుక
నప్పుడు రాముండు పుష్పదామంబు గని సౌమిత్రి కి ట్లనియె. 310
తే. భూమిసుతశిరంబున నున్న । పుష్పమాల, వేఁబడియున్నయది దీనిఁ । బోలఁ జూడు
మనుజ విరు లివె నెరసిన । వవనిపుత్రి, యుండనోపు నీఘన మగు । కొండమీఁద.
వ. అని పలికి రోషావేశంబున నన్నగంబు మిడుఁగుఱులువాఱం జూచి రాముం
డి ట్లనియె. 312
క. సీతం జూపక యుండిన, నీతరుసానువులు నాదు । నిష్ఠుర బాణ
వ్రాతాగ్నిఁ గాల్చి భస్మీ,భూతంబులు గాఁగఁ జేసి । పుచ్చెదఁ గడిమిన్. 313
క. ఈతటిని నిగురఁజేసెద, శాతోగ్రాస్త్రముల ననుచు । జగతీస్థలి న
త్యాతతరావణుపదములు, సీతపదంబులును గాంచి । క్షితిపతి యచటన్. 314
క. పొడగని సౌమిత్రికి న, య్యడుగులు సూప నవి సూచి । యాలక్ష్మణుఁ డె
క్కుడు భీతిఁ బొందె రాముఁడుఁ, దడయక వి ల్లెక్కువెట్టి । తమ్మునిఁ కనియెన్.
క. నాకడ జానకి యుండఁగ, నాకాలుఁడు సపరివారుఁ । డయ్యును గాంతఁ
వే కదియ లేఁడు రక్కసుఁ, డాకసమున కేఁగినాఁడొ । యవనిజతోడన్. 316

చక్కటిఁ జల్లి యద్దనుజుఁ ♦ జక్కడువం దటి గాన నైతి నిం
కెక్కడిపౌరుషం బనుచు ♦ నెంతయు మూర్ఛను వ్రాలె భూస్థలిన్.
క. అనుజుఁడు ఘనశోకంబున, మునుఁగుచు రఘునాథుఁ దేర్చి ♦ ముద్దియ నీచా
ప్పున వరయుద మని చెప్పఁగ, వినుచుం బలి మతియు శోక ♦ విహ్వాలుఁ డగుచున్.

వ. ఆకాశం బలక్ష్యం బేరికిం బోరా దని పలికి. 317

క. వైదేహిం గొంచు రక్కసుఁ, డేదిక్కున కరిగినాఁడొ § యెంతయు వగతో
నాదిక్కున కేఁగఁగవలె, నేది యుపాయంబు మనకు § నింకం జెపుమా. 318

వ. అనవుడు లక్ష్మణుండు రామునితో ని ట్లనియె. 319

క. అలఘుఁడు దుఃఖముఁ బొందిన, నలఁగక బుద్ధి ధృతిఁ బెంచు § నల్పుఁడు దుఃఖం
బలమిన ధృతి సెడి మునుఁగును, జలములలో శిలలు మునుఁగు § చాడ్పున నధిపా.

క. శోకముఁ బొందినవానిన్, భీకరరోగములు సెందుఁ § బృథులార్థంబుల్
సేకుఱవు వాని కెప్పుడు, శోకము గని విడుచువాఁడు § సుజ్ఞాని నృపా. 321

క. ఓలిం గడు శోకించెద, వేలా యజ్ఞుగతిఁ గార్య § మేమఱి యాప
త్కాలంబునఁ గార్యము సెడి, బాలిశుఁ డత్యంతశోక § పరుఁడై పొలియున్. 322

వ. నావుడు రాముండు లక్ష్మణుం గనుంగొని. 323

ఉ. తమ్ముఁడ నీదువాక్యములు § తప్పక సేసెద నంచుఁ బల్కి క్రౌ
ర్యమ్మున శాంతి వోవిడిచి § యాగ్రహ మొందుచుఁ జంద్రికన్ వినా
శమ్ముగఁ జేసి మించురవి § చండమునన్ వెలుఁ గొంది ఘోరకో
ప మ్మడరంగ రామజన § పాలుఁడు లక్ష్మణుతోడ ని ట్లనున్. 324

మ. ఉరుధర్మాన్వితుఁ డైనమజ్జనకున § ర్థోదారవాక్యమ్మునన్
ధరణీరాజ్యముఁ బాసి దీన యగుమా § తన్ డించి యత్యంతభా
స్వరధర్మంబుఁ బురస్కరించుకొని యు § చ్చన్ దండకారణ్యముం
బరఁగం జొచ్చియు ధర్మవృత్తిఁ దప మొ § ప్పం బూని యే నుండఁగన్. 325

క. సీత మృతిఁ బొందఁ జూచుచు, భూతంబు లుపేక్ష సేసె § భూమీశులు నా
పూతవ్రతఁ గాచి నను, బ్రీతాత్మునిఁ జేయ రైరి § పృథ్వీశసుతా. 326

క. మృదువర్తనుఁ గరుణాన్విత, హృదయుని దాంతియుతు లోక § హితకరు నన్నుం
ద్రిదశేంద్రుఁడుఁ గరుణింపఁడు, మది దుర్బలుఁ డైనహీన § మానవుఁ బోలెన్.

క. ఏ ని ట్లాక్రోశింపఁగ, నూనినకృప నన్ను శోక § మొందఁగ నేలా
మాను మన రెవ్వరును నా, జానకిఁ జూప రటు గాన § సరభస మెసఁగన్.

క. నాలలనఁ జూపకుండిన, నీలోకము లెల్లఁ ద్రుంతు § నేకక్షణమున్
లోలాక్షిం బాసి మనం, గాలేను జగత్త్రయంబు § గల్గిన నేలా. 329

శా. అస్త్రచ్ఛాపవిముక్తబాణముల ను § ద్యద్భూతలం బంతయున్
భస్మీభూతము సేసి యిందుభగణ § ప్రద్యోతనాకాశమున్

ఉ. ఏ నిలఁ బాపకర్ముఁడఁగ § నిమ్మెయి నాసతిఁ గ్రూరకర్ముఁ డై
దానవుఁ డొక్కరుండు ధృతిఁ § దాఁ జెఱవట్టఁగ నూరకుండిరే
భానుఁడుఁ బంచభూతములుఁ § బాపవిచారులు వీరిఁ ద్రుంచినం
గాని మనంబు సెవ్వగలు § గ్రాఁగవు నా కని యుగ్రమూర్తి యై.

విస్మిత్యన్వితబాహుశౌర్యమున సుగ్రీవుం గూల్చి కల్పాంతకో
గ్రస్మర్తవ్యమహోద్ధతిన్ సకలలోకప్రాణులన్ ద్రుంచెదన్. 330

వ. అని వెండియు. 331

మ. ధరణీనందనఁ జూపకుండిన సమస్తర్త్యశ్రేణి బాధించెదన్
వరుసన్ యక్షపిశాచరాక్షసచమూవర్గంబు నుగ్గాడెదం
బోరి గంధర్వుల సంహరించెద మహాభూతంబులం ద్రుంచెదన్
నరులం జంపెదఁ గిన్కఁ గిన్నరులఁ జంపెద క్రీడఁ జెండాడెదన్. 332

చ. వరుస నజాండభాండములు వ్రయ్యలుగా జలరాసు లింక భూ
ధరములు నుగ్గునూచముగ ధారుణి ధూళిపటంబు గాఁగ నం
బర మినచంద్రతారకసమాజముతో నిలఁ గుప్పఁ గూల ది
క్కరిశిరముల్ దెగంగఁ ద్రిజగంబులు చూర్ణము గాఁగఁ జేసెదన్. 333

ఉ. అప్పుడు భీతిఁ బొంది కమలాసనముఖ్యులు సీతఁ దెచ్చి నా
కప్పన సేసి సమ్మదము నందుచు నేఁగెద రింకఁ జేవమైఁ
దప్పక చూడు నాబలము తమ్ముఁడ నీ వని పల్కి కన్నులన్
నిప్పులు రాలఁ గోపమున నిష్ఠురచాపముఁ గేలఁ బూనినన్. 334

చ. గగనము మ్రోసి బిట్టవిసెఁ గన్కని నుల్కలు రాలె నెల్లచో
దిగిభము లోలి వ్రాలె జగతీతల మల్లలనాడె నేడుపె
న్నగములు సంచలించె సురనాయకుఁ డాకులపాటు నొందె ము
జ్జగములుఁ దల్లడిల్లె రవిచంద్రులు దప్పఁ జరించి రయ్యెడన్. 335

వ. అప్పుడు సీతాహరణదుఃఖితుండును నతితప్తుండును నుష్ణదీర్ఘనిశ్వాసుండును నధి
జ్యశరాసనుండును నై లోకంబులు గాల్చుకాలాగ్నియుంబోలె దక్షాధ్వరధ్వం
సనంబు సేయఁ బూనినరుద్రుండునుంబోలె దుర్నిరీక్ష్యుం డై యున్నయన్నం
జూచి ప్రాంజలి యై వినయవాక్యంబుల సౌమిత్రి యి ట్లనియె. 336

క. లోకైకశరణ్యుండవు, లోకత్రాణుఁడవు సర్వలోకేశుఁడవున్
లోకహితంబుగ రాక్షస, లోకముఁ బరిమార్తు గాక లోకారాధ్యా. 337

క. వికృతి యొనర్చినఖలుఁ ద, క్కక శిక్షింపంగఁ జంపఁ గర్తవ్యము గా
కొకఁ డపరాధము సేసిన, సకలజగత్త్రయముఁ జంప జనునే దేవా. 338

క. మును నీవు భూతహితవ, ర్తనమునఁ బెంపొంది యిపుడు తద్దయు రోషం

శ. సముద్దండం బగుకోదండంబు గైకొని రోషభీషణంబుగా గుణనినాదంబు సేయుచు.

మ. అతిరూక్షేక్షణుఁ డై రఘూద్వహుఁడు బ్రహ్మాస్త్రంబు సంధింపఁగాఁ
గుతలం బల్లలనాడెఁ జుక్కలు రాలెన్ గొండల్ వణంకెన్ భయా
హతి సప్తాబ్ధినియశ్వసత్త్వకము మోహభ్రాంతిఁ దూలెన్ దిశా
పతు లెల్లం గలఁగంగఁ బాఱిరి సముద్భ్రాంతాత్మచేతస్కు లై.

బునఁ గడఁగి భూతహింసన, మొనరింపఁగ నాగ్రహించె । దుచితమె నీకున్. 339

క. తరణికిఁ దేజంబు సుధా,కరునికిఁ గళ పవనునికిని । గమనంబు వసుం
ధరకు ధృతి నైజ మగుగతి, నరనాయక నీకు దమము । నైజగుణ మిలన్.

క. సురగంధర్వప్రభృతులు, ధరణీశైలాపగాబ్ధి । ధాత్రీజాదుల్
నరవర నీ కేయపకృతి, యగయఁగ గావించె జగము । లం దెవ్వాఁడున్. 341

వ. జనవర నీకు నప్రియంబు సేయంగలవాఁడు లేఁ డేనును నీవునుం గూడి యధిక ప్రయత్నంబున గిరుల నదుల వనంబుల బిలంబులం గమలాకరంబుల సముద్రంబుల దేవగంధర్వకిన్నరగరుడోరగామరలోకంబుల సర్వదిగంతంబుల వెదకి సీతాపహారునిం గానకున్న మనకు దేవతలు వాని నప్పగింపకున్న మీఁద సచరాచరంబు లైనలోకంబుల నిర్ఘాతసంకాశబాణంబుల నిరవశేషంబుగాఁ జేయుదము మొదట యుక్తక్రమంబున ధర్మంబు నడపి యటమీఁద రాజు నర్హదండక్రమంబున వర్తించు టొప్పు నని పలికి లక్ష్మణుండు మఱియు నిట్లనియె. 342

క. ఆపద సమస్తలోకులఁ, బ్రాపించుఁ దొలంగు నపుడ । పవనముభంగిం
బైపడునాపద సైఁచిన, భూపాలా క్షణములోనఁ । బొందు శుభంబుల్. 343

వ. రఘువరా యల్పతేజుం డైనసామాన్యుండు దుఃఖంబు సహింపనోపునె యార్తుం డైననరునికి విజ్ఞానం బేల కలుగు నెవ్వాం డాపన్నుండు గానివాఁడు గలండు నహుషుం డింద్రసాలోక్యంబు సెడి యధఃపతితుండు గాఁడె మహర్షిశ్రేష్ఠుం డైనవసిష్ఠునికిఁ బుత్రశతంబు విశ్వామిత్రుచేత హతిం బొందదె లోకనేత్రంబు లైనచంద్రసూర్యులు రాహుగ్రస్తులు గారె సర్వభూతంబులు దేవాసురులు వినాశగతులు గారె కాన నినుబోఁటితత్త్వదర్శులు తత్త్వంబు బుద్ధిం దలపోసి ప్రాజ్ఞులై శుభాశుభంబు లొందినఁ బొంగక తలంకక సంతసింపక దుఃఖింపక ధీరులై యుండుదురు నీవు బృహస్పతిసమానబుద్ధిమంతుండవు నీయట్టియధికబలపరాక్రమవిజ్ఞానగరిష్ఠుండు సీతానిమిత్తంబున నజ్ఞునిగతి నుండి దుఃఖించు టుచితం బగునే మన మెవ్విధంబున నేని సీతాపహారునిం బరిమార్చి పుణ్యసమేత యైనసీత సాధించి తెత్త మనిన రాముం డనుజువాక్యంబులకు సంతసించి లోకంబుల సంహరింప నెత్తినకోపం బుడిపి యతని కిట్లనియె. 344

క. ఎక్కడ నున్నది జానకి, యెక్కడఁ బో నగును వెదక । నేది యుపాయం
బక్కామినిఁ గన నెయ్యది, దక్కక సేయుదము సెప్పుమ । తమ్ముఁడ నెమ్మిన్.

వ. ఇట్లు ప్రళయకాలసముద్దీప్తరౌద్రుం డయినరుద్రుండునుంబోలె నున్నయారామభద్రునితోడ జగన్మైత్రీకరణచరిత్రుం డగుసుమిత్రాపుత్రుం డిట్లనియె.

సీ. మును శాంతమతిఁ గృపా ♦ ముగ్ధుండు నా నుండు, నీకు నీవిధమున ♦ శోకమోహ
మునఁ జేసి బుద్ధిమా ♦ లి నిజస్వభావవి, కల్పనం బొనరింపఁ ♦ గణఁగ నగునె
కుటిలమానసుఁ డొక్కఁ ♦ డిటు లెవ్వఁ డే నకృత్యము సేయ నింతకు ♦ నలుగ ధర్మ

వ. అనిన సౌమిత్రి యన్నతో నిట్లను నీజనస్థానంబునం గలగిరిదుర్గవనబిలంబులు
నదులుం గిన్నరగంధర్వనిలయంబులుం ద్వరితగతి వెదకుదము నీయట్టిబుద్ధిసం
పన్నులైననరోత్తములాపదలకుం గంపింపరు వాయువేగంబునకుం జలియింపని
శైలంబులుంబోలె నని పలికిన లక్ష్మణసహితుండై రాముం డాజనస్థానంబునం
గలయన్నిచోట్ల వెదకి సీతం గానక కోపాటోపంబునఁ జాపంబు గ్రహించుచు
నగ్రభాగంబున. 346

జటాయువు సీతావృత్తాంతము రాఘవులకుఁ జెప్పుట.

క. పక్షంబులు దెగి ఘోరా,జిక్షితిఁ బడి యున్నరక్త♦సిక్తాంగు నుద
గ్రక్షోణిధరాకారునిఁ, బక్షీంద్రు జటాయువును నృ♦పాలుఁడు గనియెన్. 347

వ. కని రాముఁడు లక్ష్మణునితోడ. 348

ఉ. వీఁ డొకరక్కసుం డెడరు♦వేచి మహీసుత మ్రింగి యిచ్చటన్
వాఁడిమి వాలుచున్ మనము♦వచ్చు టెఱింగి విహంగవేషి యై
పోఁడిగ నున్నవాఁ డనుజ♦భూరిపరాక్రమ మొప్ప వీనిఁ గ్రొ
వ్వాఁడిశరంబులం దునిమి♦వైచెద నంచు మహోగ్రబాణమున్. 349

క. వడిఁ గొని యేయం బూనినఁ, గడుభయమున రుధిరధార♦గ్రక్కుచు విభు న
ప్పుడు గని జటాయు వనుఁ గృప, యడరఁగ నోరామ రామ♦యార్తశరణ్యా.

క. ఏను జటాయువ దశరథ, భూనాయకుసఖుఁడ రామ♦భూవర మీరల్
లేనియెడ సీతఁ గొంచు ద, శాననుఁ డరుగంగ వాని♦నాఁగి కడంకన్. 351

ఉ. ఏపున వానిఛత్రము మ♦హీస్థలిఁ గూలిచి జోడు సించియుం
జాపము ద్రుంచివైచి బహు♦సాయకముల్ విదళించి వాజుల
న్రూపడఁగించి తద్రథము♦నుగ్గుగ మోఁది నఖాళిఁ జంచువి

మే లోకమున నెల్ల ♦ వెలసి తడవ మన, యాయాస మెఱిఁగియు ♦ నవనితనయ
నఘుఁడు చూప నెఱిఁగి ♦ యాద్రోహిఁ గని పట్టి, పేర్చి యాప్తమిత్ర♦భృత్యపుత్ర
యుతముగా వధించి ♦ యుర్వీజఁ దెత్తము, గాక లోకభయముఁ ♦ గాతుగాక.

క. అని పల్కునతమ్మునివా, క్యనిరూఢి మనంబులోనఁ ♦ గైకొని రోషం
బు నడఁచి ధరణీతలమ్మున, ధను వల్లన యూఁది శాంతి ♦ తనమదిఁ గదురన్.

వ. కౌసల్యానందనుండు సుమిత్రానందనుం గనుంగొని యింక మనకుఁ జేయ వలయుపని యెయ్యది
యని యడిగిన నతం డిట్లనియె.

సీ. తద్భూషణము లున్న♦యీజాడ విడువక, పోవఁ బోన నెఱుంగఁ ♦ బోలు మనకు
నెల్లఁ దెల్లంబుగా ♦ నిది నిశ్చయం బన్న, నట గొంతద వ్వేఁగి ♦ యచట వజ్ర
పటుపాతనక్షత♦పక్షశైలోత్తుంగ, ఘోరాంగుఁ డై ధాత్రిఁ ♦ గూలి యున్న
వాని నీరంధ్రని♦శ్వాసధూసరుని వి,హంగపుంగవుని న ♦ ల్లంత నంతఁ
గాంచి రఘుపతి లక్ష్మణ ♦ కంటె వీఁడు, జనకజను మ్రింగి గ్రద్దరూ ♦ పావరఁ దాల్చి
కార్యమున నున్నవాఁ డుగ్ర♦సాయకమున, వీనిఁ బొలియింతు నన్న మ♦హీసుతశక్తి.

క్షేపములన్ గళద్రుధిరసిక్తశరీరునిఁ జేయఁ జెచ్చెరన్. 352

వ. అలుకఁ గొని యన్నిశాచరుండు. 353

మ. విరథుం డై సతి డించి బెగ్గలమునన్ ♦ వేగంబుతోఁ బాఱఁగా
విరుదారన్ వెనువెంటఁ బాఱి కడు దర్పింపం బొంది యే నుండ భీ
కరఖడ్గంబునఁ బక్షముల్ దెగి పడం ♦ గా వ్రేసి యాపంక్తికం
ధరుఁ డుర్వీసుత నెత్తికొంచుఁ జనియెన్ ♦ దర్పాతిరేకంబునన్. 354

వ. అని పలుకుజటాయువుం బట్టి కౌఁగిలించుకొని సౌమిత్రిసమేతుఁ డై రాముండు మహారోదనంబు సేసి యతిదుఃఖంబున. 355

సీ. రామభూవిభుఁ డప్డు ♦ సౌమిత్రి కిట్లను, రాజ్యంబు తొలఁగు ట♦రణ్యవాస
మును దండ్రిచావును ♦ జనకజ వోవుట, మొదలుగ శోకాబ్ధి ♦ మునిఁగియుండ
నాపక్షమున వచ్చి ♦ యీపక్షినాథుఁ డాతతవజ్రవాగురఁ ♦ దగులువడియెఁ
బున్నమ నుప్పొంగు♦పూర్ణాబ్ధి శోషించె, నక్కట నాయభా♦గ్యంబుకతన
ఘనుఁడు మజ్జనకుసఖుఁడు ♦ ఖగకులేంద్రుఁ
డగుజటాయువు ఱెక్కలు ♦ దెగి మహాహ
వోర్వి రక్తసిక్తాంగుఁ డై ♦ యున్నవాఁడు
పొగులుచును నాదుపుణ్యంబు ♦ పొలిసెఁ గాన. 356

క. అని వగచి జటాయువుతో, జనకజ నాప్రాణదయిత ♦ సద్వ్రత యేది
క్కున కరిగె ననుచు రాముఁడు, ధనువును బాణములు విడిచి ♦ ధరణిం బడియెన్.

వ. పడి యాఖగపతిచేత సీతవృత్తాంతంబు విస్పష్టంబుగా విని రాముం డనుజసమేతుం డై యిరువురు నెలుంగెత్తి వాపోవుచు నేలం బడి పొరలుచు మూర్ఛిల్లి నిశ్చేష్టితు లై యుండి రంతఁ గొంతదడవునకు సౌమిత్రి దేఱి యన్నచరణంబు లొత్తుచు నారాము బోధించి యోరామ దశరథుండు నీగుణంబులం గట్టువడి భవద్వియోగంబు సైరింపఁ జాలక తపోయోగమార్గంబునం బ్రాణంబులు విడిచి నాకగతుం డయ్యె నని భరతుండు సెప్ప నీవు చరితవ్రతుండ వై సీతతోఁ గూడ మరలి పురంబున కేతేర నిన్నుం గన్నులం జూచుజను లతిపుణ్యులు నధికధన్యులు నతిసుముఖులునుంగాఁ బురాభిముఖుండ వై యరుగునిన్నుం జూచి కౌసల్య పరమానందంబునం బొందు. 358

మ. అనుచుం గ్రూరశరంబు వే తొడుగఁగా ♦ నాలించి హీనస్వరం
బునఁ బక్షీంద్రుఁడు రామచంద్రు నను నో♦భూనాథ సీతాసతిం
గొనిపోవన్ దశకంఠుఁ డాదనుజునిం ♦ గ్రూరోద్ధతిం దాఁకి నే
నని నిట్లైతి జటాయు వండ్రు ననుఁ ద♦ర్థ్యం బింతయుం జెప్పితిన్.

క. అనునప్పలుకులకుఁ గృపా, జనితుం డై యేయు టుడిగి ♦ సౌమిత్రియుఁ దా
నునుఁ జేర నరిగి ఖగపతిఁ, గనుఁగొని తదవస్థ చూచి ♦ కడు దుఃఖితుఁ డై.

మ. జనకుం డమ్మెయి సంతసింపఁగఁ దగన్ సత్యప్రతిజ్ఞుండ వై
వనవాసవ్రతశేషముం గడపి సర్వప్రీతితోడం బురం
బున కేతేరఁగ నిన్నుఁ జూచినజనుల్ పుణ్యాత్ము లయ్యెన్ మనం
బున నీరాకకు నుత్సహింత్రు వెస నుబ్బుం దల్లి కౌసల్యయున్. 359

క. అతిపుణ్య యదితి త్రిజగన్నుత యింద్రునిఁ గన్నపగిది నోములు పెక్కుల్
వ్రతనిష్ఠ నోమి సుగుణా, న్వితయగుకౌసల్య గనియె నిన్ను నరేంద్రా. 360

క. కథితాఖిలదానంబులుఁ, బ్రథితాశేషసుకృతములు బహుయజ్ఞములుం
బృథులమతిఁ జేసి యిల దశ,రథభూపతి నిన్నుఁ బడసె రామమహీశా. 361

వ. అని లక్ష్మణుండు పెక్కుదెఱంగుల బోధింపం దెలివొంది రామచంద్రుండు జటా
యువుం గనుంగొని. 362

చ. జనకజ నన్ను నే మనియె జానకి రక్కసుఁ డెందుఁ గొంచు నే
చనియెఁ గడంక వానిబలసంపద యెట్టిది యద్దురాత్ముఁ డె
వ్వనిసుతుఁ డెట్టివాఁడు తగ వాఁ డెట యుండుఁ దదీయనామ మే
మనఁబడుఁ బక్షినాయక సమస్తము నా కెఱిఁగింపు నావుడున్. 363

చ. జనవర రావణుం డనునిశాచరవీరుఁడు భూరిశక్తి దు
ర్వినయత మాయఁ గైకొని పరిశ్రమ మొందిననన్నుఁ జూచి యు
క్కున ఘనపక్షముల్ విఱుగఁ గ్రూరతఁ ద్రుంచి మహీజఁ గొంచుఁ జ
య్యన దివి దక్షిణాభిముఖుఁ డై చనియెన్ బలదర్ప మొప్పఁగన్. 364

క. భూవర సంగ్రామంబున, రావణుఁ బరిమార్చి నీవు రమణీయజయ
శ్రీ వెలయ సీతఁ బొందెదు, వావిరి నాదేవి కాత్మ వగవకు మంచున్. 365

క. ఇర వఱి ప్రాణంబులు నే, దిరుగుడువడఁ జొచ్చె నాదుదేహంబు గడుం
బరవశ మయ్యెడు భ్రాంతిం, బొరసెడుఁ జిత్తంబు మూర్ఛపొదివెడు నంచున్.

క. ధర శిరము వ్రైచి పొరలుచుఁ, జరణంబులు గుదిచికొంచుఁ జంచలమున నె
త్తురుఁ గండలుఁ గ్రక్కుచుఁ బొరి, పొరి నాతురపడి విహంగపుంగవుఁ డీల్గెన్.

వ. ఇట్లు గతాసుం డై శైలంబుపోలెం గూలి యున్నజటాయువుం గనుంగొని
రాముండనుజుండునుం దానును బహువిధంబులశోకించి లక్ష్మణుంజూచి యక్కట

వ. మహాత్మా దశకంఠుం డెట్టివాఁడు వాఁ డేల నాతోడ విరోధంబుఁ బూని వాఁడు మహీతనయ
నట్లు గొనిపోవునెడ నాసాధ్వి యేమని విలపించె నీ వెచటనుండి వచ్చి యి ట్లయితి వింతయుం
జెప్పనోపుదేని జెప్పవే యనుటయు నతం డెట్టకేలకు నొక్కింత యెలుంగు దెచ్చుకొనియిట్లనియె.

శా. ఈవుం దమ్ముఁడు దవ్వుగాఁ జనుడుఁ దా నేతెంచి సీతన్ దశ
గ్రీవుం డుద్ధతిఁ గొంచు నేఁగునెడ ధాత్రీపుత్రి దా నార్తితో
రావం బెల్లెడఁ బెల్లొనర్ప విని దుర్వారోద్ధతిం దాఁకి య
ద్దేవారాతి నెదుర్చ నే నడచి యుద్దీప్తస్ఫురచ్ఛక్తి మై.

పక్షీంద్రుండు రావణు మార్కొని బహుప్రకారంబుల యుద్ధంబు సేసి బలవిక్రమంబులు నెఱపి నాకొఱకు రావణుచేత మృతిఁ బొందె నట్లు గాన జటాయువునకు స్వర్గం బవశ్యంబునుం గలుగు నీజటాయువు మన కిట్టిపురుషార్థంబు సేయుటరయఁ దిర్యగ్జాతులయందు నార్యులు శూరులు శరణ్యులు ధర్మచరితులుఁ గలరని పలికి. 368

—శ్రీరాముఁడు మృతుం డైనజటాయువున కగ్నిసంస్కారాదు లొనర్చుట.—

క. పితృపైతామహ మగుసం,తతరాజ్యము పుత్రమిత్ర♦దారామాత్య
ప్రతతిం బాసి ఖగేంద్రుఁడు, హతుఁ డయ్యెను నాకుఁ బూని♦యకట మహాజిన్.

క. ఆలితనంబునఁ బెక్కుల్, వేలేఁడులు బ్రతికి యధిక♦విక్రమయుతుఁ డై
యాలమునఁ బొలిసె నితఁడుం, గాలము నెవ్వండు గడిమిఁ♦గడవఁగ నోపున్.

వ. సౌమిత్రీ మనకు నిప్పక్షీంద్రుం డుపకారంబు సేయవచ్చి మృతిం బొందినఁ జూచి సీత వోవుటకంటె దుఃఖం బొదవెడు మనకు నిప్పక్షీంద్రుండు దశరథునియట్ల పూజ్యుండును మాననీయుండునుం గాన యగ్ని మథించి కాష్ఠభారంబులు దెమ్ము చితిమీఁద జటాయువుం బెట్టి దహించెద నని పలికి. 371

చ. అనుజ మహీవదాన్యులకు ♦ హాటకదానుల కాహవానివ
ర్తనులకు నాహితాగ్నులకు ♦ ధర్మసమగ్రుల కాపదర్థస
జ్జనశరణార్థిపాలురకు ♦ జానుగఁ గల్గెడుపుణ్యలోకముల్
ఘనుఁ డగునీఖగేంద్రునకుఁ ♦ గావుత నాదుపరిగ్రహంబునన్. 372

వ. అని పలికి చితి పేర్చి యాచితిమీఁద జటాయువుం బెట్టి నాచేత సత్కృతుండయినపక్షీంద్రుం డితండు నాయనుజ్ఞ నుత్తమలోకంబులఁ బొందు ననుచుఁ బలికి జటాయువునుదహించి లక్ష్మణసమేతుండై వనంబున నొక్కహరిణిం జంపి తదీయమాంసంబునం బచ్చనికడిమిడిపట్టునం జటాయువుం దలంచి దర్భపూతంబుగాఁ బిండంబు వెట్టి విధ్యుక్తక్రమంబునఁ బ్రేతత్వనిర్గమనంబుఁ గలుగంజేసి మఱి గోదావరి కేఁగి కృతస్నానుం డై యాపుణ్యనదీజలంబుల ధర్మోదకం బిచ్చిన

తే. రణ మొనర్చితి నాదుప♦రాక్రమమున, దానవుని రథరథ్యకే♦తనశకలము
లవనిఁ జేడ్పడి తొఱఁగి యు♦న్నవి నరేంద్ర, యవధరించెద నవియెల్ల ♦ నచటనచట.

సీ. తడవుగా ననిచేసి ♦ తలఁగిన నన్ను నా,రాచసుం డసిధారఁ ♦ బక్షయుగముఁ
గడువడి ఖండించి ♦ పడఁద్రోచి కొనిపోయె, భూమిజ నది బిందు♦నామధేయ
మగుముహూర్తము గాన ♦ యావేళఁ జే దప్పి, పోయినసొమ్ములు ♦ పోవు పాసి
తత్కర్తఁ జేరు నిం♦తయు నిక్కవము నీవు, శోకింపకుము సీత ♦ నీకుఁ జేరు
వాఁడు విశ్రవఃపుత్రుఁడు ♦ వైశ్రవణుని, యనుజుఁ డని చెప్పి మఱి చెప్ప ♦ నవశుఁ డగుచుఁ
బక్షివల్లభుఁ డుత్క్రాంతి♦పవనుఁ డయిన, మనుజపతి శోకదందహ్య♦మానుఁ డగుచు.

క. మిత్రోత్తముఁ డీపుణ్యచ, రిత్రుండు పతత్రిపతి ధ♦రిత్రిజ కై మ

మహాపుణ్యుం డైనరామునిచేత సంస్కృతుం డగుటను రణనిహతుం డగు
టను జటాయు వత్యంతపుణ్యలోకంబున కరిగె రామలక్ష్మణులు శోకవ్యాకుల
చిత్తు లగుచు. 373

చ. అరుణుఁడు గ్రుంక నప్పుడు ని♦జాశ్రమవాసములోని కేఁగి య
య్యిరువురు నిద్ర లేక చట ♦ నెంతయు వందుచు నుండి యవ్విభా
వరిఁ దరియించి శూన్య మగు♦వాసముఁ బాసి మహీజ యున్నచో
టరయఁగఁ బశ్చిమాభిముఖు♦లై చని రాతత వేగ మారఁగన్. 374

వ. చని శరచాపహస్తు లయి ముందట నప్రతిహతమార్గంబున నడచి కిసలయకుసు
మఫలలతాపరివృతంబును సింహవ్యాఘ్రాదిసత్త్వభీమంబును నతిదుర్గమంబును
నైనమహారణ్యంబు గడచి జనస్థానంబునకుఁ ద్రిక్రోశమాత్రంబున నున్న
క్రౌంచవతిఁ బ్రవేశించి వరపక్షిగణాన్వితంబును నానావర్ణపుష్పఫలశోభితంబును
బహుపర్వతదుర్గమంబును నగునొక్కవనంబు గని యవ్వనంబున సీత నన్వేషిం
చుచుఁ దమసానదిం గని. 375

తే. తత్సమీపావనీస్థలి ♦ దాశరథులు, ఘనులు గాంచి రయోముఖి ♦ యనునిశాటి
నూర్ధ్వకేశి లంబస్తని ♦ నుగ్రగంధిఁ, గుండకుక్షి ఘూకస్వర ♦ ఘోర నెదుర.

క. అగ్గలిక నానిశాచరి, దగ్గఱఁ జనుదెంచి రాము♦తమ్మునికరముం
దిగ్గనఁ బట్టి మనంబున, బెగ్గడిలక వికటసంప్ర♦భీకర యగుచున్. 377

వ. సౌమిత్రి కిట్లనియె. 378

చ్ఛత్రుం దొడరి సుమిత్రా, పుత్ర వినుము దివికి నరుణ♦పుత్రుం డరిగెన్.

వ. ఇంక నేమి సేయువార మనుచు శోకాక్రాంతుం డయి పెక్కువిధంబులం బలవించి యమ్మహీ
కాంతుండు సౌమిత్రిం గనుంగొని.

క. మనజనకుం డాదశరథ, జననాథున కెట్టు లట్ల ♦ సద్విధిఁ బక్షిం
ద్రునకుఁ బితృమేధకార్యం, బొనరింపఁగ వలయు ననుచు ♦ నుల్లము దనరన్.

తే. అచ్చటను గాష్ఠసంచయ♦మనుజుఁ డొయ్యఁ, జేర్ప నన్నిటిఁ జితిగా నొ♦నర్పఁ బనిచి
యందుఁ బ్రజ్వలితాగ్నివి♦హంగనాథు, వినుతదేహంబు సంస్కార♦విధి యొనర్చి.

చ. అనవరతాత్మపుణ్యులకు ♦ నార్తశరణ్యులకుం బ్రశాంతవా
క్యనిరతభవ్యచిత్తులకు ♦ నాప్తనువృత్తుల కెట్టిభంగిఁ బూ
జ్యనియతభోగముల్ గలుగు ♦ నట్టిపదంబులు సౌఖ్యసిద్ధి యి
య్యనఘునకుం జటాయువున ♦ కయ్యెడు మంచు మదిం దలంచుచున్.

వ. గౌతమీగంగకు నరిగి యం దుదకకర్మం బాచరించి కృతకృత్యు లై తదనంతరంబ.

ఉ. భానుకులావతంసములు ♦ పశ్చిమ మై యట యేఁగి యజ్జన
స్థాన మతిక్రమించి మతి ♦ దక్షిణమార్గము కొంతసవ్వ వోఁ
గా నెదురం ధనుర్ధరులు ♦ గాంచిరి సింహతరక్షుసైరిభా
భ్యావమృగోగ్రసంగ్రహముఁ ♦ గ్రౌంచమహాగహనంబు ముందటన్.

ఆ. అర్థి నిన్నుఁ జూచి ♦ నప్పుడ వలచితి, భార్యగా వరింపు ♦ పరమపురుష
నీదురతికిఁ గోరు ♦ నాఁడు పేరడిగదే, విను మయోముఖి యని ♦ వీరవర్య. 379

క. అనుటయు నతఁ డవ్వికృతా,ననఁ బాయం ద్రోచి కదిసి ♦ నాసాకర్ణ
స్తనఖండన మొనరించెను, సునిశితకరవాలధారఁ ♦ జులుకన నలుకన్. 380

తే. ఇట్లు వికృతాంగిగావించి ♦ యిట్టులనియె,నోనిశాటి యీయొప్పుతో ♦ నున్ననిన్నుఁ
గన్న నార్తిని దూలరే ♦ కాముచేత, బేల నీ కింతవలవని ♦ జాలి యేల. 381

క. ఈలీల సుమిత్రాసుతుఁ, డాలిగొనంగ నెత్తు రోడల ♦ నంతటఁ గాఱం
దూలుచు సోలుచు వ్రాలుచు,నోలుచుఁ బాఱివసరుచును ♦ ఉవ్వునఁ గూలెన్.

వ. తదనంతరంబ యాకాశపథం బెల్లం బగిలించునొక్కమహాశబ్దంబు విని యాశ
బ్దంబుచక్కటివనంబున కేతెంచి యమ్ముందట. 383

—♦ రామలక్ష్మణులు కబంధునిం గాంచుట. ♦—

మ. కని రారాజతనూజు లుత్కసము ♦ గ్రగ్రీవు నాభీలసం
హననుం దుంగమహీధరోన్నతు సము ♦ ద్యద్బాహువక్షస్స్థలుం
ఘనభూరిస్వను నీలమేఘసదృశుం ♦ గాలాంతకక్రూరు యో
జనదీర్ఘాయతబాహుయుగ్మకలితుం ♦ జండోరగాభస్థితున్. 384

మహా. సతతాసృక్పానశీలుం ♦ జటులకఠినదంష్ట్రాచయాభీలు నానా

క. ఆవనమధ్యంబునయం, దావీరులు తటమహోర్మి ♦ హస్తను సంస్తు
త్యావర్తనాభి ఫేనా, లీవిలసనఁ గనిరి నుతస ♦ లిలఁ దమసనదిన్.

తే. తదుపగోధవనీస్థలి ♦ దాశరథులు, ఘనులు గాంచి రయోముఖి ♦ యనునిశాటి
నూర్ధ్వకేశి లంబస్తని ♦ నుష్ట్రకంఠి, కుండకుక్షి ఘూకస్వన ♦ ఘోర నెదుర.

క. అగ్గలిక నానిశాచరి, దగ్గఱఁ జనుదెంచి రాము ♦ తమ్ముకరమ్మున్
డిగ్గనను బట్టి కటికిన, వ్రుగ్గడువుగ వికటదంష్ట్ర ♦ లూగి మెఱవంగన్.

తే. అన్నిశాటి సౌమిత్రి కి ♦ ట్లనియె:నర్థి, నిన్నుఁ జూచి నే వలచితి ♦ నన్ను భార్య
గాఁ దలంపుము రతికేళిఁ ♦ గావు నాదు, పే రడిగితే నయోముఖి ♦ వీరవర్య.

క. అని పలికిన నవ్వికృతా, ననఁ బాయఁగఁ ద్రోచి కినిసి ♦ నాసాకర్ణ
స్తనఖండన మొనరించెను, సునిశితకరవాలధారఁ ♦ జులుక న్నలుకన్.

తే. ఇట్లు వికృతిగా నొనరించి ♦ యిట్టు లనియె, నోనిశాటి నీయొప్పున ♦ నున్ననిన్నుఁ
గన్నవా రార్తిఁ దూలరె ♦ కాముచేత, బేల నీ కింతవలవని ♦ జాలి యేల.

క. ఈలీల సుమిత్రాసుతుఁ, డాలిగొనంగ నెత్తు రోడల ♦ నంతటఁ గాఱన్
దూలుచు నంతన సోలుచు, వ్రాలుచు నోలుచును బాఱె ♦ వడి నాసురియున్.

క. ఆనృపసూనులు తమసను, స్నానం బొనరించి ప్రీతిఁ ♦ జనుదెంచిరి శా
ఖానూనతరువ్రజముల, చే నుగ్రాతపముఁ దమ్ముఁ ♦ జేరమిని నటన్.

క. మును భయముఁ బిదప విజయం, బును నగుశకునములు గాంచి ♦ భూపాలకులల్
వన మెల్లఁ గదలుఘనని, స్వన మాలించి యిది యేర ♦ వం బొకొ యనుచున్.

గతసత్త్వవ్రాతమాంసగ్రసనవివృతవక్త్రప్రచండప్రచారుం
దతఘోరస్కంధు భూతత్రసనకరబలోద్యన్మదాంధుం దరత్యూ
ద్ధతదంతివ్యాఘ్రసింహాహరణనిపుణబాహాతిబంధుం గబంధున్. 385

వ. అంత నారాఘవుల జంఘారహితకబంధుం డగునాకబంధుండు యోజనదీర్ఘంబు
లగుతనబాహువుల నిరువురం బొదివి సూర్యగ్రహణకరుం డగుగ్రహణగ్రహం
బునుంబోలె నాగ్రహం బొదవ నదల్చి వారి కిట్లనియె. 386

సీ. అమ్ములు విండులు నడిదమ్ములునుదాల్చి, యెటువోయెదరు మీరలిపుడునాదు
ఘనదీర్ఘతరభుజార్గళయుగ్మమునఁ జిక్కి, పొలిసితి రిం కెందుఁ బోవవచ్చు
నని యంటఁ బట్టిన నారామచంద్రుండు, ధైర్యధుర్యుఁడు గాన దలఁకకుండె
నప్పుడు లక్ష్మణుం డతిదుఃఖితాత్ముఁడై, యవనీశ చిక్కితి మసురచేత
వీని కొకభంగి నను బలిగా నొసర్చి, నిన్ను విడుచు తెఱఁగు గోరి నిశ్చయింపు
మర్థి నిట్టిన బ్రదుకు దీవైన నదియ, యనువు దలఁప మహాపదయైనయెడల.

మ. అనినం దమ్మునిమాట దన్ను ఘనదుఃఖాక్రాంతుఁగాఁ జేయ న
జ్జననాథుండు మహార్తిఁ బొందుచు ననున్ సౌమిత్రి యిబ్భంగి న
న్నును నిన్నున్ దనుజాధముం డొకఁ డదీనుం డై నిరోధించె నె
వ్వని నెబ్భంగుల నెట్లు సేయ దిల దైవం బెప్పు డేపట్టునన్. 388

సీ. అనుచు శోకింపంగ నసుర వారిఁ దిగిచి, ఘనతరనిజవక్త్రగహ్వరంబు
చేరంగఁ దెచ్చుచో నారామచంద్రునిఁ, దప్పక కనుఁగొని తదనుజన్ముఁ
డిట్లను నోరాఘవేశ్వర వీఁడు ని,రాయుధుఁ డని యవధ్యత్వబుద్ధిఁ
దెగ కున్కి నీయందుఁ దెల్ల మై తోఁచె నా, కతిపాపకర్ముఁ డీయధముఁ డేల
యీవిచారంబు వధియింపు మిపుడ యనుడుఁ
దెలిసి ఖడ్గంబు వెఱికి దైతేయుదీర్ఘ
కఠినభుజదండ ముగ్రవేగమున నఱకె
ననుజుఁ డట్టుల చేసెఁ దక్కినభుజంబు. 389

వ. చని ముందట.

శా. శిరముం గంఠము లేక వక్షమునఁ బ్రోత్సీతాంబకంబున్ నిజో
దరదేశంబున వక్త్రముం గలుగు నద్దైత్యాధమున్ శత్రుభీ
కరసాహోగ్రు నుదగ్రవిగ్రహరయోద్దర్పగ్రహగ్రస్తు ను
ద్ధురమోహాంధునిఁ గ్రౌర్యబంధునిఁ గబంధుం గాంచి రారాఘవుల్.

వ. అట్టియెడ శిరోవిరహితమహితకబంధుం డగునాకబంధుండు యోజనదీర్ఘంబు లగుతనబాహువుల నమ్మహానుభావుల నిరువురం బొదివి సూర్యగ్రహనిగ్రహకరం బగుగ్రహణగ్రహంబునుంబోలె నదల్చి వారి కిట్లనియె.

ఉ. ఇమ్మెయి బాహువుల్ దునిసి యే పఱి రక్తజలంబు పైపయిం
గ్రమ్మఁగఁ గూలె రోఁజుచును మ్రాఁకులునుం బొదలుం బ్రపాతవే
గమ్మునఁ జాపకట్టువడఁ గాఁ గులిశక్షతపక్షశైలరూ
పమ్మునఁగా వసుంధరఁ గబంధుకబంధము ఘోరభంగిగన్. 390

వ. [1]ఇట్లు కూలి దైత్యుం డొక్కింతవడికిఁ దెలివొంది మీ రెవ్వరలఘుశౌర్యులార యన సుమిత్రాసుతుం డిట్లని చెప్పె. 391

క. కాకుత్స్థరాముఁ డీతఁడు, నా కగ్రజుఁ డేను లక్ష్మణాఖ్యాకుఁడ మఱి
భూకాంతునిసతి జనకజ, నైకాటవి రాక్షసాపహృత యై పోవన్. 392

ఉ. ఆరమణీలలామ నిట నారయ వచ్చితి మీవు నిచ్చటం
బేరుర మాస్యమై వికృతభీషణభంగి వెలుంగ భగ్నజం
ఘోరుముఖుండ వై వికృతి నొంది కబంధమువోలెఁ గుత్సితా
కారత నున్నవాఁడ వధికప్రభ నెవ్వఁడ వీవు సెప్పుమా. 393

చ. అనవుడు నాతఁ డాత్మ ముద మందుచు రాఘవులార మిమ్ము న
త్యనఘులఁ గంటి భాగ్యమున ధన్యుఁడ నైతి మదీయశాపముం
జనియెడు మీప్రసాదమున సమ్మతిఁ జూడుఁడు హేయ మైనయి
చ్చెనఁటిశరీరమున్ విడిచి చెన్నగుమూర్తి వరింతు నాకమున్. 394

వ. అస్మద్వ్యథంబు చెప్పెద వినుండు. 395

సీ. దను వనియెడునామమునఁ బ్రవర్తిల్లుదుఁ, గాంతిఁ జంద్రునిఁ బ్రభాకరునిఁ దేజ
మునయందుఁ బాకశాసను భోగమునఁ బోలు, నితఁ డనుకీర్తి వహింతు నజునిఁ
[2]దపమున మెప్పించి ధరఁ జిరజీవితత్వము కామరూపంబు వరము గాంచి
క్రౌర్యపరుండ నై కడఁగి హింసారతి, నెలమితోడుత మించి యెప్పుడు సమద
లీలఁ దిరుగుచు నుండుదు స్థూలశిరుఁ డ
నంగ నొక్కఁడు దపము సేయంగ నచటి
కిట్టివికృతాకృతిని దాల్చి యేఁగి యతని
యెదురఁ దిరుగ నాసంయమి యెఱిఁగి యలిగి. 396

క. ఈరూపము కడుఁ బ్రియపడి, గారవమునఁ దాల్చి వేడ్కఁ గ్రాలెద విదె నీ

---

1 తే. ఇట్లు కూలినదైత్యుఁ డొక్కింతవడికిఁ, దెలివి నొంది మీ రెవ్వ రత్యలఘుశౌర్యు
లార యనఁ దమకథల నెల్లనను దెలియ, నంతయును జెప్పె నాసుమిత్రాత్మజుండు.

క. విని రామలక్ష్మణులఁ గని, జనవంద్యులు మీరు మీప్రసాదంబున మ
ద్ఘనదుఃఖ మెల్లఁ బాసెను, వినుఁ డస్మద్వ్యథముఁ దెలియ వినిపింతుఁ దగన్.

2. తపమున మెప్పించి తత్కృపఁ జిరజీవి, కతయును బీరంబుఁ గామరూప
కత్వము నేఁ గాంచి క్రౌర్యపరుండ నై, హింస కాస్పదుఁడ నై యెప్పుడు సమద
లీలఁ దిరుగుచు నొక్కచో స్థూలశిరుఁడ, నంగ నొకముని తపము సేయంగ నచటి

కోరిక సఫలతఁ బొందఁగ, నోరి దనుజ యింక నిట్ల § యుండు మనుటయున్.

తే. తల్లడిల్లియే ముందటి § తనువుఁ దాల్చి, యర్థి మ్రొక్కి ప్రార్థించిన § నత్తపస్వి
కరుణ నిట్లను రామల § క్ష్మణులు నీదు, కరయుగము ద్రుంపఁ దీఱు నీ § కల్మషంబు.

క. మఱి యారఘువీరులు నీ, ముఱుమొండెము వేగ దగ్ధ § ముగఁ జేయఁగఁ జే
కుఱుఁ బూర్వాకారము నీ, కుఱువుగ శాపమున కవధి § యును నప్పు డగున్.

సీ. అని యానతిచ్చె న § మ్మునియంత నీరూప, సహితుండనై వేగ § సమదవృత్తిఁ
జని యింద్రు సంగర § మునకుఁ బిల్చిన వీఁకఁ, జనుదెంచి యతఁడు వ § జ్రమున వ్రేసెఁ
గంఠంబు శిరమును § గాళ్లును బొట్టలోఁ, బలఁ జొరఁ నట్లేసి § బలవిరోధి
మతిఁ గాంచి దీర్ఘజీ § వితుఁడుగా మును వరం, బజ్జగర్భుం డిచ్చె § నట్లు గాన
బ్రదుక వెర వొనర్చెద నొక § భంగి ననుచుఁ
గడుపునందు వక్త్రంబు వ § క్షమునఁ గన్ను
నొసఁగి యోజనబాహువు § లెసఁగ నిచ్చె
నాఁటఁ గోలెను నిక్కాన § మున నుండి. 400

క. ఆమడలోపల మెలఁగిన, సామజభల్లూకసింహ § సైరిభహరిణా
ద్యామిషమృగముల మనుజ, స్తోమంబులఁ బెనఁచి తినుచు § దుర్దాంతగతిన్.

తే. ఎంతయునుగాల మిట్లుండ § నిపుడుమీ ప్ర, సాదమున శాపమోక్షంబు § సంభవించె
ననుచుఁ జెప్పినరాముఁడి § ట్లనుదశాస్యు, నెఱుఁగకుండెడి నేయాతఁ § డెఱుక ననుచు.

సీ. అనుజన్ముఁడును నేను § నజ్జనస్థానంబుఁ, బాసి పోయినచోటఁ § బంక్తిముఖుఁడు
మద్భార్య సద్గుణ § మహిజ వంచనఁ గొని, పోయె వాఁ డట వాని § పోక దక్క
నెక్కడ మనికియు § నెఱుఁగము మీఁబోఁటి, వా రెల్ల నెఱుఁగరే § వానివిధము
నెచ్చోట వసియించు § నెమ్మెయిఁ జరియించు, నెట్లుండు నేభంగి § నేము గందు
మఖిలమును జెప్పి మత్సంశ § యంబు వగయుఁ
జింతయుం బాపవే యార్తిఁ § జెంది పొగులు
చున్నవారము దగుచుట్ట § మొకఁడు లేమి
ననిన దనువు రాఘవున కి § ట్లనియెఁ బ్రీతి. 403

వ. స్థూలశిరునిశాపంబునం జేసి నాకుఁ దెలివియుం దొలంగినయది యీదుర్దేహంబుం గాల్చ నొండుశరీరంబున నెఱుకయు నగు నప్పుడు హితంబు సెప్ప నగు సూర్యాస్తమయంబునకు మున్న క్రన్నన నిమ్మేను దహింపుం డనిన నయ్యినవంశవర్యుం డనుజుండునుం దానును దెచ్చినదారుఖండంబుల నాతుండంబులం బొదిగవైచి తరుమథనానలంబు దరికొల్పిన దగ్ధుండై యప్పుడు దివ్యవస్త్రమాల్యాభరణభూషితంబు లైనసర్వాంగంబులు శోభిల్ల నాకాశంబున దివ్యవిమానారూఢుం డై తనదివ్యతేజంబున దశదిశలు వెలిగించుచు దివ్యుం డైనకబంధుండు రామచంద్రున కిట్లనియె. 404

చ. శతమఖవైరి రావణుఁడు చండమదంబున మీఁగు లేనిచో
క్షితిసుత లీల నెత్తుకొని చెచ్చెర లంకకు నేఁగె నింక మీ
రతిబలుఁ డైనశూరుని సహాయునిఁగాఁ గొని కాని వాని ను
ద్ధతిఁ బరిమార్ప లేరు వసుధావర మీకు హితంబుఁ జెప్పెదన్. 405

క. లలి వాలి వెడల నడిచిన, నలువురు మంత్రులును దాను నలినాప్తసుతుం
డలవడ నున్నాఁడు విని, శ్చలమతితో ఋశ్యమూకశైలాగ్రమునన్. 406

ఉ. ఆకపినాథుతోడఁ బ్రియ మారఁగ సఖ్యము సేయు మాతఁడ
స్తోకబలుండు విక్రమయుతుండు కృతజ్ఞుఁడుఁ గామరూపియై
నీకు సహాయుఁ డై హితము నేర్పునఁ జేయఁ గలండు వానరా
నీకము లోలిఁ బెక్కులు గణింపఁగ నాతని కొప్పు భూవరా. 407

వ. ఆసుగ్రీవుండు దేశకాలజ్ఞుండు వాలివలనిభీతిం బోయి సకలదేశంబులుం జూచినాఁడు గాన మహావీరు లైనవానరుల నెల్లదిక్కులకుం బనిచి యెక్కడ నున్నను రావణుని సాధించి సీతను దెచ్చి నీకు సమర్పింపఁ గలం డని పలికి వెండియు. 408

శా. సుగ్రీవుండు ప్లవంగసైన్యములతో సొంపార నేతేరఁగా
నుగ్రోదగ్రత లంకపై నడచి వీరోత్సాహ మేపారఁ బం
క్తిగ్రీవుం బరిమార్చి రామనృపధాత్రీపుత్రిఁ దోకొంచు నీ
వగ్రియప్రియ మార నేఁగెద వయోధ్యారాజ్యముం జేయఁగన్. 409

వ. రామచంద్రా యీత్రోవం బశ్చిమదేశంబున బిల్వతాళప్రియాళురసాలప్లక్షన్యగ్రోధకింశుకాశ్వత్థకర్ణికారమధూకమంజులరోహితకకుభాదితరువులు విలసిల్లునందు వలసినవృక్షంబులెక్కి ఫలంబులు రాల్చి యమృతకల్పంబు లైనయాఫలంబులు భక్షించి యరిగి ముందట నున్నవిపినంబుల దేశంబులఁ జూచుచుం జారుకమలోత్పలంబుల మెఱసి విలసిల్లుచు హంసక్రౌంచసారసంబులు పలుకుస్వనంబుల నొప్పారుపంపాసరోవరంబున కరిగి యట విశ్రమించి సుగ్రీవునితోడ సఖ్యంబు సేయుండు కార్యసిద్ధి యయ్యెడు నేఁగుం డనుచుం బలికి రామునిచేత ననుజ్ఞాతుం డై తనదివ్యరూపంబుతోడ రెండవసూర్యుండునుంబోలె వెలుంగుచుం గబంధుండు నాకలోకంబున కరిగె నప్పుడు రామలక్ష్మణులు వెఱఁగందుచుం గబంధుండు చెప్పినజాడం బూర్వదిశాభిముఖులై యరుగుచు నక్షుద్రకల్పఫలవృక్షంబులు గలయొక్కశైలంబు గని యాశైలంబువెనుక రాత్రి వసియించి మఱునాఁడు దూరమార్గం బేఁగి విచిత్రవనశోభితం బగుపంపాతీరపశ్చిమదేశంబు సేరి నిల్చి బహుకుసుమఫలభరితతరువిలసితం బగుశబరియాశ్రమంబు గని యయ్యాశ్రమంబు సొచ్చి యేతేర నారామలక్ష్మణుల కెదురుగాఁ గృతాంజలి యై శబరి వచ్చి వినయంబు సేయునప్పుడు శబరిం జూచి రాముం డి ట్లనియె. 410

—శ్రీరాముఁడు శబరిం గరుణించుట.—

చ. ఉరుతరవిఘ్నముల్ దొడర కున్నతి నొందఁ దపంబు సేయుదే
గురువుల భక్తితోఁ గొలుతె కోపము మోహము లేక యుండుదే
యిరవుగ సంయమంబు విజితేంద్రియవృత్తియుఁ గల్గి సౌఖ్యముం
బొరయుదె పుణ్యసంయములు పోఁడిగ నీకడ కేఁగుదెంతురే. 411

క. అనవుడు సర్వము భద్రం, బని యాసతి నృపతితోడ ననియెన్ రఘునం
దన నీశుభదర్శనమునఁ, దనరఁ దపస్సిద్ధిఁ గంటి ధన్యత మంటిన్. 412

చ. జనవర చిత్రకూటమున సమ్మతి మీరు వసించి యుండఁగా
దినపసదృగ్విమానములఁ దేజము లార మహాత్ము లైనన
న్మును లిట కిచ్చ వచ్చినఁ బ్రమోదము లారఁగ నర్చ లిచ్చినన్
మనముల సంతసించి మఱి మచ్చిక ని ట్లని రాతపోధనుల్. 413

చ. ఘను లగురామలక్ష్మణులు గార్యముమై యిట కేఁగుదెంతు రే
పునఁ జన నానృపాలురకుఁ బూజ లొనర్చి సమగ్రపుణ్య వై
యనిమిషలోక మేఁగె దని యాదర మారఁగ నాకుఁ జెప్పి యిం
పెనయఁగ వారు నాకమున కేఁగిరి రామనృపాలశేఖరా. 414

చ. వివిధము లైనవన్యములు వేడుక నే నొనఁగూర్చి మిమ్ముఁ బ్రా
భవమునఁ బూజసేయఁగను బ్రార్థన సేసెద మీరు దీని గా
రవమున స్వీకరింపుఁ డన రాఘవుఁ డారమణీయవన్యముల్
ప్రవిమలబుద్ధిఁ జేకొని తపస్విని కారఘురాముఁ డి ట్లనున్. 415

క. దనుసుతుఁడు నీప్రభావము, మును నాకుం జెప్పె నిపుడు మోదముతోడం
గనుఁగొంటి ననుడు నాసతి, మన మలరఁగ విభునితోడ మఱి యి ట్లనియెన్.

వ. అనఘ యివ్వనంబు మతంగవనం బనంబడు నీపుణ్యస్థానంబునం బులులు మృగంబులుం గలసియుండు నేప్రాణులకు నైన నన్యోన్యవైరంబులు లే వమ్మునులసామర్థ్యంబున నీయాశ్రమంబున దేవతావిరచితవేది యున్నది యావేది నొక్కగృహంబు నిర్మించుకొని కడుం బురాతనకాలంబున. 417

క. ఎలమి మును హోమవేళం, బొలుపుగ మద్గురులు మంత్రపూతంబులుగా
జ్వలనుని నర్చించినపు,వ్వులు వాడవు దర్భ లెండవుం దగ నుండున్. 418

మ. జననాథాగ్రణి యామహాత్ము లుపవాసక్రాంతిమైఁ దీర్ఘముల్
సన లే కేడుపయోధులం దలఁప నాసప్తాబ్ధులుం జేరఁ జ
య్యన నేతెంచినఁ దారు గ్రుంకు లిడి యుద్యద్వల్కలంబుల్ దివం
బునకుం బోవుచుఁ బెట్టి పోయి రిల పైఁ బొల్పారెడుం జూడవే. 419

వ. అని మఱియుం దమగురువులసామర్థ్యంబులు పెక్కులు సెప్పి యే నమ్మునీశ్వరుల పరిచారిణిం గాన వారికి శుశ్రూషసేయ వార లున్నపుణ్యస్థానంబున నీకళేబ

రంబు విడిచి పోవం గోరెద ననుజ్ఞ యిండని యా రామలక్ష్మణులచేత ననుజ్ఞాతయై తన్ను నగ్నిదేవునికి నాహుతి సేసి దివ్యమూర్తి వెలుంగుచుం దమగురువు లున్న స్వర్గలోకంబునకు నాశబరి సనిన రామలక్ష్మణు లాశ్చర్యంబుం బొంది యా శబరిస్థానంబును గడచి పంపాభిముఖు లై యేఁగుచు నాతపస్విలసామర్థ్యంబు దలంచి రాముండు లక్ష్మణునితోడ ని ట్లనియె నియ్యాశ్రమంబునకు సప్తసముద్ర తీర్థంబులం దెచ్చి యధికతపంబులు సలిపి రమ్మహామును లిట్టిపుణ్యస్థానంబు సేరి పితృసంతర్పణంబులు సేసి కృతార్థుల మైతిమి వర్షశతంబు లైన నుండ నర్హం బైనపుణ్యస్థానం బిది యైన మనము గార్యాసక్తులము గాన ఋశ్యమూకాచలంబున కేఁగి రవిసుతునకు హితం బాచరించి సీత వెదకంగఁ బోవలయు ననుచు నయ్యాశ్రమంబు గడచి యేతెంచి ముందట. 420

—•• పంపాసరోవరవర్ణనము. ••—

సీ. కూలచంపకనారి కేలసాలరసాల, తాలహింతాలత క్రోలతరులు
తీరభూజారూఢ హారీతటిట్టిభ, కీరకోకిలకాక కేకికులము
సారసకలహంస చక్రబకక్రౌంచ, కారండవాలాప కలకలంబు
కైరవేందీవర కల్హారకువలయ, పుండరీకాంభోజ పుష్పతతులు
నింగి కుప్పొంగురంగత్తరంగసంచ, యములు నిందిందిరలసిత విమలవారి
మత్స్యకచ్ఛపోరగశింశు మారచటుల, జలచరమ్ముల కలఁకువల్ గలుగుదాని.

మ. ప్రవిలాసాంచితసద్గభీరవిమలాంభఃపూరసంసేవ్యమా
నవిహంగోత్కరసమ్మదావహమహాక్రక్రశ్రితాభ్యంతరః
సవిశేషోర్మితరంగసంకులజన శ్లాఘ్యప్రభావః సరః
ప్రవరంబుం గని రాన్నృపాత్మజులు పంపం బెంపు సొంపారఁగన్. 422

వ. కని యచ్చెరు వందుచుం జేర నరుగునప్పుడు. 423

—✿పంపాతీరంబున రాముండు విరహవేదనచే విలపించుట.✿—

క. [1]సరసిజకువలయపరికర, పరిమళపరిమిళితశిశిర పావనరంగ
త్తరళతరంగాంబుకణో, త్కరధరమలయానిలంబు దనపైఁ బొలయన్. 424

సీ. సౌమిత్రి నామీఁద సారెసారెకు నవ్య, కుసుమముల్ గురిసెడుఁ గుజము లోలి
నవచూతవల్లిక నన్నదె సన్నలు, సేయుచున్నది లీలఁ జిగురుఁగేల
మధురస్వరంబుల మదకోకిలంబులు, సేరెడుఁ బలుమాఱుఁ జెలఁగి చెలఁగి
కరి కరేణువుఁ జేరి కరమునఁ బుడికెడు, హరిణంబు సనియెడు హరిణివెంట

1 సీ. ఆసరోవరమునం దానృపాలాత్మజు, లతిశయస్నానపానాదివిధులు
ప్రియమునఁ జలిపి సంప్రీతాంతరంగు లై, తత్సమీపోన్నతతరుచయంబు
శీతలచ్ఛాయ నాసీను లై కొండొక, యలసట దీఱంగ నచట నిలిచి
సౌఖ్యంబు నొందిరి సత్సేవ్య మైనయా, యారణ్యకాండంబు నర్థితోడ

నల్లవలిగాలి యుల్లంబు దల్లడిల్ల, బహువనప్రసవోదితపరిమళంబు
లలమి తెచ్చిపైఁబొలసెడునళులుగలయ,మధురగీతము వాడెడు మనముగలఁగ.

చ. ఘనతరశైలసానువులఁ గాంతయుఁ దానును గూడి వేడ్కతోఁ
జన రతిలీలఁ బొందుచు వెసం బురి విచ్చి మయూర మోలి న
ర్తన మొనరించుచున్నది ముదంబున నావరపత్త్రికై వడిం
దనప్రియఁ గొంచు రక్కసుఁ డుదగ్రతఁ బోవక యుండఁగాఁ జుమీ. 426

క. సౌమిత్రీ కనుఁగొంటివె, ప్రేమంబున నలినిఁ గూడి పెంపొంది సుఖో
ద్దామత నున్నది మధుపము, గామిని వెనఁ గవసి యున్న కాముకు భంగిన్.

క. వినుతింప సుఖులలోపల, ఘనతరసుఖ చక్రవాకఖగ మొక్కెడ వే
చనఁ దొడఁగె నీడకై వడిఁ, జనఁ బ్రియ వెనువెంటఁ దాను సమ్మతి గనుటన్.

క. భూనాథపుత్ర పర్వత,సానువులం బ్రియలతోడి సంగతి మృగముల్
మానసము లలర నున్నవి, యేనైన మహిజఁ బాసి యిట్లున్నాఁడన్. 429

ఉ. ప్రేయసిఁ బాసి యేగతిఁ జరింతు సరిద్వనభూమిఁ దెమ్మెరల్
డాయఁగ వేఁడివెన్నెలలు డంబుగఁ గాయఁగఁ దావితూపులం
గాయజుఁ డేయఁగా నళులు గన్కని మ్రోయఁగ గండుఁగోయిలల్
గూయఁగఁ బుష్పవార మతిఘోరత మానము నీఱుసేయఁగన్. 430

వ. అని పలికి తమకం బెనంగ. 431

క. మంగళపవనము నాదుప్రి, యాంగనపైఁ బొలసి పొలయు మాదట నాపై
నంగం బలఁపక పంపా, సంగతరంగత్తరంగశైత్యము లొలయన్. 432

వ. అని సీతావియోగభరంబునఁ దాపంబు దీపింపఁ బెక్కుదెఱంగులం బ్రలాపించుచున్న రామచంద్రు నూరార్చి మనము సుగ్రీవుతోడం జెలిమి సేయవలయు ఋశ్యమూకంబునకుఁ బోదం డని లక్ష్మణుండు పలికిన నగుం గాక యనుచు ననుజసమేతుం డై పంపానది యుత్తరించి యవ్వలికూలంబున నిల్చి యగ్రభాగంబున.

ఉ. రాకొమరుల్ గనుంగొనిరి రమ్యగుహాగతకిన్నరీకము
స్వీకృతనాకసింధుజలసేకము సంకులదంతిదంతిభి
ద్భీకరపుండరీకమును దీపితసంయమివేదనాదజ
ల్పాకము సిద్ధసేవితతపఃపరిపాకము ఋశ్యమూకమున్. 434

వ. ఇట్లు కనుంగొని యన్నరవరోత్తములు సంతోషితస్వాంతులై విశ్రమించియుండి రంత. 435

శా. వైరిక్ష్మాతలనాథపర్వతమహావజ్రాయుధుం ఘోరదు
ర్వారాంహఃప్రథితారిదుస్సహతమిస్రప్రస్ఫురద్భాను గం

వినినఁ జదివిన వ్రాసిన విస్తరించి, చెప్పినను వారలకు సౌఖ్యసిద్ధి యగుసు
సంపదాయురారోగ్యముల్ సంభవించు, నఖిలపుణ్యంబు లెప్పుడు ననుభవింత్రు.

భీరాంభోనిధి ధీరతానిమిషభూభృన్నాథు నత్యంతవి
స్తారోదారగుణప్రసిద్ధినవరాథాపుత్త్రు నన్మిత్త్రునిన్. 436

క. లలనాజనవరభద్రుని, బలవద్రణరౌద్రవీరభద్రుని నుదయ
త్సులభతరగుణోన్నిద్రుని, బలవిలసితవినుతరామభద్రునిఁ బ్రీతిన్. 437

మాలి. విభవజితసురేంద్రుఁ విస్ఫురత్కాంతిచంద్రుఁ
శుభతరవరగాత్త్రుఁ సూరిసంస్తోత్త్రపాత్త్రుఁ
బ్రభుజననివహాద్యుం బ్రాజ్ఞవిద్యానవద్యుఁ
సభయరిపుశరణ్యుఁ సంభృతాగణ్యపుణ్యున్. 438

గద్యము. ఇది సకలసుకవిజనవినుత యశస్కర భాస్కర ప్రణీతం బైన శ్రీరామాయ
ణంబునం దారణ్యకాండంబు సర్వంబును ద్వితీయాశ్వాసము. 439

శ్రీ ర స్తు.

భా స్క ర రా మా య ణ ము.

కి ష్కిం ధా కాం డ ము.

శ్రీరమణీప్రియరమణీ
శ్రీరమ్యోరుకుచకుంభ సేవాలోల
స్ఫారదృగాశయనేత్రా
భోగుహాపూజాప్రహృష్ట పురుషవిశిష్టా. 1

చ. ఘను లగురామలక్ష్మణులఁ గార్ముకబాణకృపాణపాణులన్
సునిశితవిక్రమక్రముల సూర్యతనూజుఁడు చూచి భీతుఁడై
మనము గలంగఁబాఱి ధృతి మాయఁగ నచ్చట నుండ నోడి యే
చిన పెనువంతతోడఁ దనుఁ జేరినమంత్రులఁ జూచి యిట్లనున్. 2

తే. ఘోరశస్త్రాస్త్రపాణు లై వీర లున్న,వారు కపటంపుఋషివేషధారు లగుచు
వాలిపంపున వచ్చి యీవనమునందు, వలసినట్లు క్రుమ్మరుచున్నవార లనిన

వ. ఆసుగ్రీవుమంత్రులగువానరవీరులు నారామలక్ష్మణులం జూచి యధికభయంబున
జిత్తంబులు గలంగి. 4

క. తరువులు నఱుముగఁ బుష్పో,త్కరములు రాలంగ ధరణిధరశిఖరంబుల్
చరణప్రహతుల విఱుగఁగఁ, గరిశార్దూలాదిమృగనికాయము బెదరన్. 5

క. గిరిగిరిశిఖరంబులకును, దరుతరుశాఖలకు దావదావంబులకుం
బొరిఁబొరి దాఁటులు వైచుచుఁ, ద్వరితగతిం బాఱి రన్యవననగములకున్. 6

వ. ఇట్లు కలంగి తొలంగినసుగ్రీవసచివులు హనుమంతుం బురస్కరించికొని రొం
క్కడ నోసరించి యున్నసుగ్రీవుపాలి కేతెంచి ప్రాంజలులై యుండ నప్పుడు హను
మంతుం డినతనయు నుపలక్షించి నీ వెవ్వరిం జూచి వాలి పంపినవా రనుభయం
బునఁ దొలఁగ నేతెంచి యున్నవాఁడ విచ్చట. 7

ఉ. వాలి యధీశుఁడై పనుప వచ్చినవారలు గారు వార లా
వాలియుఁ గిల్బిషం బిపుడు వావిరిఁ జేయఁడు మర్కటత్వముం
బోలఁగ నీవు దాల్చుటకుఁ బూర్ణవివేకము లేక చేలవై
యేల మనంబునన్ బెగడె దింగితబుద్ధిఁ దలంచి చూడుమా. 8

క. బుద్ధిం గార్యము దలఁపని, బుద్ధివిహీనులను భూతములె శాసించున్
సిద్ధింప దారయ నస,ద్బుద్ధులకును రాచకార్యభూతులు గలుగన్. 9

మ. అని పల్కన్ హనుమంతుతో ననునయం బారంగ సుగ్రీవుఁ డి
ట్లను బాణాసనబాణతూణయుతబాహాత్యుగ్రులున్ దీర్ఘలో
చనులున్ దేవసుతోపమానులును నై చండప్రభన్ వాలునా
ఘనులం జూచిన నేరికిన్ భయము సంక్రాంతంబు గాకుండునే. 10

ఉ. వారలు వాలిపంపునన వచ్చినవా రనుశంక నామదిన్
వారక నాటి యున్నయది వాలియు నాయెడఁ గ్రించురాజు లే
పార ననేకమార్గముల నప్రియులం దెగఁజూతు రేర్పడన్
వారి నెఱుంగఁగా వలయు నచ్చునె నమ్మఁగ నెందు రాజులన్. 11

వ. మఱియుఁ బ్రచ్ఛన్నవేషధారు లగువారలం జారులవలన నెఱుంగ వలయు. 12

క. నమ్మఁ జన దెదిరిఁ దమ్మును, నమ్మినవారి మదిలోన నమ్మక పరుపైఁ
గ్రమ్మఱఁ దప్పిడి చెఱుతురు, నమ్మ న్నవారి నిపుడు నాహిత మారన్. 13

చ. అనిలతనూజ నీవు ప్రియ మారఁగ వారలఁ జేరి వార లీ
వనమున కేమికారణము వచ్చిరొ నేఁటికి నస్త్రశస్త్రముల్
తనరఁగఁ బూనినారొ రణదర్పమునం జనుదెంచినారొ నే
ర్పునఁ బరికింపు రూపములఁ బోలఁగ మాటల సత్త్వదృష్టులన్. 14

క. వారలు సన్మను లైనం, గోరిక విశ్వాసపఱిచి కూడి ప్రశంసల్
సారెకుఁ జేయుచు సామం, బారఁగఁ గావింపు మనకు నభిమత మొందన్. 15

క. అని పలుకఁగ నగుఁ గా కని, హనుమంతుఁడు భిక్షుకత్వ మలవడఁగాఁ గై
కొని రామలక్ష్మణులకడ, కనుపమతరబుద్ధి నేఁగి యారాఘవులన్. 16

వ. ప్రియోక్తుల నగ్గించుచు హనుమంతుండు వారల కిట్లనియె. 17

మ. ఉరుమత్తద్విపవీర్యు లార్యగుణు లింద్రోపేంద్రతుల్యుల్ ప్రభా
కరతేజస్కు లుదారధీరులు శుభాకారుల్ బహుశ్రీయుతుల్
హరిసంచారులు భూరివక్షులు విశాలాక్షుల్ నిలింపేంద్రభా
స్వరచాపాంచితచాపసంయుతభుజుల్ శస్త్రాస్త్రవిద్యావిదుల్. 18

శా. మీ రీకానమృగంబులం గపులఁ బేర్మిన్ భీతిఁ బొందించుచుం
దీరోపాంతతరుప్రతానముల నర్థిం జూచుచున్ వేడ్కతో
నీరమ్యాపగ చెంత నొప్పెదరు మీ రేపారు తేజంబునన్
గారా మారఁగ నిన్నగేంద్రము వెలుంగం జేయు చున్నా రొగిన్. 19

క. సింహప్రేక్షణు లాతత, సింహపరాక్రములు భూరిసింహస్కంధుల్
సింహసమానబలాఢ్యులు, సింహకృశోదరులు పురుషసింహులు మీరల్. 20

క. కీలితకనకజ్వాలలఁ, గ్రాలెడి మీ కేల ముక్తకంచుకకీలా

జాలకరాళజనాంతక, కాలవ్యాళములువోలెఁ గరవాలంబుల్. 21

క. నరమునివేషము లొందిన, నరనారాయణులపగిది నాకాగతని
ర్జరవరవహ్నులసరణిని, ధరణిం జరియించుచంద్రతరణులకరణిన్. 22

వ. నెరయ మెఱయుచుం బరస్పరసమానరూపయౌవనగుణలక్షణవిక్రమక్రమవిశేషంబులఁ బరఁగుచున్నారని పలికి మఱియును. 23

మ. పరిఘాత్యాయతబాహు లశ్వినిసరూపప్రాప్తు లుగ్రప్రభా
భరితుల్ పార్థివలక్షణాకలితులై భాసిల్లుచున్నారు మీ
రరయన్ వార్ధిపరీతభూభువనరాజ్యం బొంద నర్హుల్ జటా
భరకృష్ణాజినవల్కలంబులు ధరింపం గారణం బేమొకో. 24

శా. సుగ్రీవుం డనువానరేంద్రుఁడు రణక్షోణీస్థలిం దన్ను న
త్యుగ్రప్రక్రియ వాలి దోలినఁ గడున్ దూరస్థుఁడై ఋశ్యమూ
కగ్రావంబున నుండి మీకడకు సఖ్యం బొప్పఁ గావింప బు
ద్ధిగ్రాహిత్వముతోడఁ జెల్మికిని బుత్తేరంగ నే వచ్చితిన్. 25

క. తపనతనూజునిసచివుఁడఁ, గపిమూర్తిని గామరూపిఁ గామగముఁడఁ గా
డ్పుతనయుఁడ హనుమంతుఁడఁ, గపటపుభిక్షుకుఁడ దూతకార్యమ్మునకున్.

వ. మీపాలికి నేతెంచి మీ రేరాజసుతులరో యేమహానుభావులరో యీపంపాతీరదుర్గమారణ్యంబున కరుగుదెంచినకారణం బేమియో యని హనుమంతుండు పలికిన రామచంద్రుండు మందస్మితవదనారవిందుం డై సుమిత్రానందనుతోడ మనవచ్చినవృత్తాంతం బెఱింగింపు మనిన సౌమిత్రి యావాయుపుత్రుంగనుంగొని.

సీ. దశరథుం డనుపేరిధరణిపాలాగ్రణి, కగ్రపుత్త్రుండు నా కగ్రజుండు
సర్వభూతహితుండు జనతాశరణ్యుండు, విక్రమక్రమశాలి విజయశీలి
రాముఁ డీసుగుణాభిరాముండు జనకుని, సత్యంబు నెఱప రాజ్యంబు విడిచి
తనపత్నియును దాను వనమున కేతేర, రక్కసుం డొక్కఁ డీరాజుదేవి
విపులపుణ్య సీతఁ గపటియై కొనిపోయె, నేము లేనిచోట నేము వానిఁ
గాన కెల్లదిశలుఁ గలయంగ వెదకుచుఁ, దిరిగితిరిగి యొక్కసరణి రాఁగ. 28

క. మునిశాపంబున రాక్షస, తను వొందినదనుసుతుండు దనువు మహీనం
దనసుద్ది మీకుఁ జెప్పెడి, నినజుం డని మాకుఁ జెప్పి యేఁగెన్ దివికిన్. 29

క. కావున సుగ్రీవునిచే, నీవసుధేశుసతివార్త యెఱుఁగంగ సుహృ .
ద్భావంబును భానుజుతోఁ, గావింపఁగ నిటకు రాక కపికులవర్యా. 30

వ. అని మఱియు నిట్లనియె. 31

ప్రజలు ప్రసాదంబుఁ బడయఁగోరెడుభర్త, తరుచరేంద్రుని ప్రసాదంబునొంద
సీ. సకలలోకులకును శరణదుం డగురాజు, కర మర్థి సుగ్రీవు శరణు సొరఁగ
వరనాథుఁ డగులోకనాథుండు ప్లవగనాథుం డిచ్చఁ దనకు నాథుండుగాఁగ

నఖిలలోకసహాయుఁ డై యుండుపుణ్యుండు, కపివర్యుసాహాయ్యకంబు వేఁడ
రాజు లెల్లను సేవించు రాజగురుఁడు, వానరేంద్రుని సేవింప వచ్చినాఁడు
రామచంద్రుని కిట్టిదుర్దశలు వచ్చెఁ, జాగుచారిత్ర యగుసీత కారణమున. 32

క. ఏ లక్ష్మణుఁడను రాముడు,హీలలనుం డన్న గాన యీవిభువెనుకం
బోలఁ దపోవేషము నేఁ, దాలిచి వచ్చితి నభీష్టతను గానలకున్. 33

తే. ధైర్యనిధియయ్యుఁ దనపత్నిఁ దలఁచితలఁచి, రామచంద్రుఁడు శోకవారాశిచంద్రుఁ
డగుచు నధికదైన్యంబుతో నాననంబు, విన్న నై యుండ నిచ్చట నున్నవాఁడు.

—❀ శ్రీరామసుగ్రీవులకు హనుమంతుండు సఖ్యంబుచేయుట. ❀—

వ. అనుచు బాష్పాకులలోచనుం డగుచున్న లక్ష్మణుం గనుంగొని హనుమంతుం డూ
రార్చుచు నతని కిట్లనియె. 35

శా. ఆలం బుద్ధతిఁ జేసి చేవ చెడి ధైర్యం బేది యవ్వాలిచే
నాలిం గోల్పడి వీడు వోవిడిచి రాజ్యభ్రష్టుఁ డై సంచిత
శ్రీ లెల్లం జెడి కానలో మఱుఁగుచుం జేడ్పాటుతో నుండుటం
జాలం బోలఁగ మీకు నర్కజునకున్ సఖ్యంబు వే కల్గెడున్. 36

క. మీరును సుగ్రీవుండును, గారవమునఁ బొత్తు సేసి కపిసేనలతో
నారవిజుఁడు దోడ్పడఁగ ను,దారత సాధింపఁ గలరు ధారుణి యెల్లన్. 37

వ. అనవుడు సౌమిత్రి ముదం బంది రామచంద్రుం గనుంగొని. 38

క. చన నామాటల కలరుచు, ననురక్తిం జిత్తగించి యభిముఖుఁ డై యీ
హనుమంతుఁడు వినుచుండుట, నినజునకున్ మనకు మైత్రి యిప్పుడ కల్గున్. 39

వ. అనిన రఘువరుండు హనుమంతుని సంభావించి యతని కిట్లనియె. 40

క. ఉగ్రాంశుకులీనుల మే, ముగ్రాంశుసుతుండు దాను నుచితం బరయన్
సుగ్రీవునకును మాకును, నగ్రియసఖ్యంబు సేయ నర్హము గాదే. 41

వ. అని పలుకుచుండ హనుమంతుండు ముదం బంది కృతకార్యసిద్ధు లయిరి రాఘ
వు లనుచు నారామలక్ష్మణుల సముచితసంభాషణంబులం దేల్చి వారలం దో
డ్కొని ఋశ్యమూకంబు గడచి మలయాద్రి కరిగి యచ్చట రాఘవుల నునిచి
సుగ్రీవునిసన్నిధి కేఁగి సుగ్రీవా నీతోడిసఖ్యంబునకు రామలక్ష్మణులం దోడ్కొని
వచ్చితిఁ గృతార్థుండ వయితి వారామచంద్రుండు ధర్మజ్ఞుండును గృతజ్ఞుండును
సత్యసంధుండును బితృవాక్యపరిపాలకుండు నధికబలపరాక్రముండు నాశ్రితవత్స
లుండును గావున నీమనోరథంబు సఫలంబు సేయ సమర్థుండు జనకాజ్ఞ నడవి కేతెం
చి తనపత్ని రాక్షసాపహృత యైననిమిత్తంబున నిన్నుం గాన నేతెంచె నీవు నమ్మ
హానుభావుని నభివందనపూర్వకంబుగా సంభావింప నర్హుండ వనిన హనుమం
తువాక్యంబులకు సంతోషించి సుగ్రీవుండు వాలివలనిభీతి వాడినపుష్పదామ
బునుం బోలె విడిచి హనుమంతునితోఁ గూడ నధికసమ్మదంబున నేతెంచి. 42

క. మర్కటకులవల్లభుఁ డగు, నర్కతనూభవుఁడు వచ్చి యనురక్తి సమి
త్కర్కశభుజవిక్రమసం, పర్కుని రాముఁ గని మ్రొక్కి ప్రాంజలి యగుచున్.
చ. జనవర నీదుధర్మజయసత్యపరాక్రమశక్తు లొప్పఁగా
ననిలసుతుండు సెప్పె నవి యట్టివ నీశుభదర్శనంబు నా
కనుపమరాజ్యభూతికర మయ్యెడు వానరకోటితోడ నా
మనమున నీకు నాకుఁ దగ మైత్రి యొనర్పఁగ బుద్ధి వుట్టెడున్. 44
క. మనమున నమ్మిక పుట్టఁగ, జనవర చే సాఁపు మనుడు జనపతి యగుఁ గా
కని యితరేతరమస్తక, మనుకూలతఁ బట్టి చేసి రాలింగనముల్. 45
చ. అనిలసుతుండు కాష్ఠయుగ మప్పుడు గూర్చి మథించి యగ్నిసం
జనితము గాఁగ నర్చు లిడి చాలఁ బ్రవృద్ధము చేసి ముందటం
దనరఁగ దెచ్చి పెట్టినఁ బ్రదక్షిణముల్ సని వచ్చి నమ్మ న
య్యనలము సాక్షి గాఁగ మనమారఁగ సఖ్యము సేసి రద్దఱున్. 46
వ. ఇట్లగ్నిసాక్షికంబుగా సఖ్యంబు సేసి యధికానందంబులం దనియ నన్యోన్యముఖావలోకనంబులు సేయుచుండి రప్పు డర్కజుం డర్కవంశజు నాలోకించి.
క. కాకుత్స్థ యింక వగవకు, నీకడకుఁ వేగ దెత్తు నీసతి దివిష
ల్లోకమున నున్నఁ బన్నగ,లోకంబున నున్న నబ్ధిలోపల నున్నన్. 48
వ. అని పలికి మఱియు రామచంద్రు నవలోకించి. 49
ఉ. రావణునంకమధ్యమున రౌద్రభుజంగికతిన్ వెలుంగుచుఁ
బావిరి బాష్పముల్ దొరఁగ వారక గోడ్పుచు రామరామ నాఁ
బోవుచు నున్నదాన గుణభూషణ లక్ష్మణ నీవు వేగ న
న్గావఁ గదయ్య యంచు నధికవ్యథఁ జీరుచు భీతి నేఁగుచున్. 50
వ. ఆసమయంబున. 51
మ. ఘనశైలస్థలి నేను నల్వురకపుల్ గాంచన్ వినోదింపఁగా
జనకాధీశతనూజ మమ్ముఁ గని లజ్జన్ నమ్రవక్త్రాబ్జయై
తనయాకల్పము లుత్తరీయమునఁ బొందం గట్టి మాముందటం
గనుపట్టన్ దిగవైచుచుం జనియె శోకధ్యానముల్ సేయుచున్. 52

— సుగ్రీవుండు దెచ్చి యిచ్చినభూషణోత్తరీయంబులం గని రాముండు వగచుట. —

క. జనవర యాసతితొడవులు, తనరఁగ నే డాఁచినాఁడఁ దద్భూషలు దె
మ్మని యానతిచ్చినన్ వెసఁ, గొనివచ్చెద ననిన వేగ గొని రమ్మనుడున్. 53
క. దినకరతనయుఁడు రయమునఁ, జని గిరిగుహఁ జొచ్చి యందు జతనంబుగ డాఁ
చినభూషణములు ప్రమదం,బునఁ గొనివచ్చి రఘువిభునిముందటఁ బెట్టెన్.
క. ఉల్లము జల్లన ముఖమునఁ, బెల్లుగ బాష్పములు దొరఁగఁ బ్రేమంబున హా
వల్లభ రో యనుచును మది, పల్లటిలన్ రాముఁ డుర్విఁ బడి మూర్ఛిల్లెన్. 55

వ. ఇట్లు మూర్ఛిల్లి యల్లన దెప్పిఱిలి యాభూషణంబుల నుత్తరీయంబును బోలం గనుంగొని. 56

సీ. వాసియున్నవి యిట్లు § మండనంబులు నేఁడు, కాంతమైచాయతోఁ § గలయ లేక
మణిహార మంగన § మధురోష్ఠరుచిఁ బాసి, యురురాగహీనమై § యున్నదిపుడు
భాసురహారముల్ § ప్రభ దప్పి యున్నవి, ముదితముఖజ్యోత్స్న § యొదవకునికిఁ
బ్రియ నెమ్మిఁ బదములఁ § బెట్టక యున్న నో,ళ్లుడఁగి యున్నవి నేల § హంసకమ్ము
లనుచు రాముఁడు ప్రేమతో § నావిభూష
ణములు పలుమాఱు వీక్షించు § నానఁ దూలి
కేల నకున నిడుకొని § సోలు సొగయు
బాష్పములు నించు శోకించుఁ § బలవరించు. 57

వ. మఱియు నాయుత్తరీయంబుం గనుంగొని. 58

సీ. ఘనరతిశ్రమజాతఘర్మాంబు లార్పంగ, నతివకు వీవన § వగుదు గాదె
ప్రణయకోపాన నక్క § బాసి తా నున్నచో, నంబుజాస్యకుఁ దల్ప § మగుదు గాదె
కనుఁబాటు గాకుండ § వనితచన్దోయికి, నంచిత ప్రతిసీర § యగుదు గాదె
తరుణికిఁ బేరెండ § తాఁక కుండంగ సి,తాతపవారణ § మగుదు గాదె
యట్టియవనిజఁ బాసి నీ § వకట దూర, మెట్లు వచ్చితి నాకడ § కెలమి మిగుల
ననుచు నయ్యుత్తరీయంబు § నల్లఁ దిగిచి, కప్పుకొని బాష్పధారలు § గ్రమ్మవగచి.

వ. తనపార్శ్వంబున నిరంతరధారాళబాష్పధారామగ్నుం డగుచు శోకించుచున్నలక్ష్మణుం గనుంగొని. 60

చ. జనకజమేన నేమమున § జానుగ నుండెడునుత్తరీయము
న్వినుతవిభూషణంబులును § నిర్మలకాంతులుఁ జాల లేక నేఁ
డనుజుఁడ నేల నున్నయవి § యక్కట సూచితె సీత యాత్మలోఁ
నెనసినలజ్జ నింక నివి § యేటికి నా కని పాఱవైచినన్. 61

అని పలికి యాత్మ నుర్వీ, తనయం దలపోయుచున్నఁ § దద్దయుఁ జిత్తం
బున భ్రమ గప్పిన నాసతి, తనముందట నున్నయట్లు § తనకుం దోఁపన్. 62

క. అంగన యీతొడవులు నీ, యంగములకుఁ జాల వదలు § లై యుండిన నే
మంగళముగఁ దాల్పఁగ భూ, రంగమునను వైచి చనితె § రయమున నకటా.

క. మక్కువ నేఁ దొడఁ గోరిన, నక్కట యీభూషణములు § హరిణేక్షణ మున్
తక్కువ లై పట్టక యిపు, డెక్కువ లై యున్నకత మ § దేటికిఁ జెపుమా. 64

వ. అని పలికి యధికరోషావేశంబున. 65

క. హాలాహలభీకరబల, కాలవ్యాళంబువోలె § ఘననిశ్వాసా
భీలుం డగుచును రఘుభూ, పాలుం డిట్లనియె నపుడు § భానుజుతోడన్. 66

ఉ. ఎక్కడఁ గంటి సీతఁ బ్రియ § నెక్కడికిం గొనిపోయె రక్కసుం

డెక్కడ నుండు వాఁడు ప్లవగేశ్వర చెప్పుము నాకు నాఖలున్
వ్రక్కలు సేసెదం దనువు వ్రచ్చెద నమ్ముల గ్రుచ్చెదం దల
ల్చెక్కెద నుక్కడంచి విదళించెద నొంచెద సంహరించెదన్. 67

వ. అనవుడు సుగ్రీవుండు ప్రాంజలి యై రామున కిట్లనియె. 68

మ. జనపాలాగ్రణి శోకమున్ విడువు ముత్సాహంబుతో జానకిం
గొనిరా యత్నము సేసెదన్ సకలరక్షోవీరులం బంక్తివ
క్త్రునిఁ జక్కాడి భవత్పరాక్రమసుకీర్తుల్ వృద్ధిఁ బొందింపు మే
వినయప్రాంజలి నై సఖిత్వగతి నావేశించి ప్రార్థించెదన్. 69

చ. ఉరుతరదుస్తరవ్యసన మొందినఁ బ్రాణభయంబుఁ బొందినన్
సురుచిరబుద్ధిసంయుతుఁడు శోకముఁ బొందఁడు దుఃఖపుంజముల్
బెరసిన నజ్ఞుఁ డెంతయును భీతి మునుంగును శోకవారిధి
న్బర మధికంబుగాఁ గలుగు నావ పయోధి మునుంగుకై వడిన్. 70

క. శోకము సుఖముం జెఱుచును, శోకము తేజంబు నడఁచు శోకము బుద్ధిం
బోకార్చుఁ గాన దాలిమిఁ, గైకొని శోకంబు విడువఁ గావలయు నృపా. 71

క. జనవర వయస్యభావం,బున నీ కింతియును హితముఁ బొందించెద మ
న్నన నిన్నుఁ జూచి నాప్రా,ర్థన గైకొని శోక ముడుగు తగ నీ వనినన్. 72

క. ఉరుబాష్పపూరముల నం, బరమున మార్జనముసేసి ప్రమదస్థితిభా
సురుఁ డగుచును సుగ్రీవుని, బరిరంభణకేళిఁ దేల్చి పరమప్రీతిన్. 73

చ. అనుమతి నెయ్యుఁడున్ హితుఁడు నై నవయస్యుఁడు సేయుకృత్యముల్
పొనరఁగఁ జేసి తీవు నినుఁ బోలెడుబంధుఁడు మాకు నిప్పు డెం
దును బరికింపఁగాఁ గలఁడె దుఃఖముఁ బాసితి నీహితోక్తుల
న్మనము గలంకదేఱెఁ బ్రమ నస్థితి నెమ్మదిఁబోనఁ బొంగితిన్. 74

క. మన మేవెరవున ధాత్రీ, తనయన్ వెదకుదము ఖలుని దశకంఠుని నే
యనువునఁ జని నిర్జింతము, మన మారఁగ నాకుఁ దెల్పు మర్కటవీరా.

క. నీకుం గోరిక యెయ్యది, యాకోరిక సేయ నిక్క మగుశపథంబుం
గైకొని చేసెద ననవుడు, నాకపినాథుండుఁ గపులు హర్షించి రొగిన్. 76

క. అంతట సుగ్రీవుఁడు మఱి, యెంతయు సంతోష మొంది యిమ్ముగ రఘుభూ
కాంతుఁడు నను రాజ్యశ్రీ,మంతునిఁ జేయు నని తలఁచి మఱి రామునితోన్

క. నీవును నేనును గూడిన, దేవేశ్వరురాజ్య మైనఁ దృణలీలఁ గొనం
గావచ్చు ననిన నిజసం,భావితరాజ్యములు పోలఁ బడయుట యరుదే. 7

క. వెలయఁగ నీతోఁ జెలిమిం, గలయుట నమరులకు నేను గ్రాహ్యుఁడ నైతిన్
వలసినబంధువ్రాతం, బులకు వయస్యులకుఁ జాలఁ బూజ్యుఁడ నైతిన్. 7

క. నను నేన చెప్పనేరను, జనవర నీ కెనుదగినసఖుఁడ నగుట భూ

జనులవలన నాగుణములు, విని యెఱిఁగెదు గాక నన్ను విశ్రుతపుణ్యా. 80
క. నినుఁబోఁటిమహాత్ములు పో, ల నొనర్చినచెలిమి నిశ్చలం బై యుండున్
వినుతాత్మధ్యానంబులఁ, దనరారెడుయోగిజనులధైర్యముఁబోలెన్. 81
క. అరయఁగ సముఁడు సదోషా,కరుఁడును నగునఖుఁడు పరమగతి చెలికాఁడై
సిరి విడుతురు దేశము విడు,తురు బంధుల విడుతు రెలమితో నార్యజనుల్.

—✿ సుగ్రీవుండు రామునితో నిజవృత్తాంతంబు చెప్పుట. ✿—

వ. అని పలికి సుగ్రీవుండు రామలక్ష్మణులం గన్నులారం జూచుచు నటఁ జని కుసుమవిసరభరితయు లోలంబావృతయు నగుచుం జాల విశాల యగునొక్కసాల శాఖ విఱిచి తెచ్చి రామభద్రునితో నాశాఖపైఁ గూర్చుండె హనుమంతుం డప్పుడు వారిం జూచి మఱియొక్కభూరిసాలశాఖ విఱిచి కొనివచ్చి యాశాఖపై లక్ష్మణుం గూర్చుండఁబెట్టె నప్పుడు సుగ్రీవుండు బాష్పాకులలోచనుం డగుచు శ్రీరామచంద్రున కిట్లనియె. 83
మ. బలిమిన్ నాప్రియపత్నిఁ దోఁచుకొని కోపక్రూరతన్ వీటిలో
పల నన్నున్ వసియింప నీక వెలికిం బాఱంగ నే తోలినన్
బలవంతుం డగువాలి కోర్వక భయభ్రాంతుండ నై చింత లో
నెలయన్ వందుచు నున్నవాఁడ నగతో నిఋశ్యమూకస్థలిన్. 84
క. దేవ యనాథుఁడ నన్నుం, గావుము నామాన మనుచుఁ గాకుత్స్థుఁడు సు
గ్రీవ యుపకార మెఱుఁగుదు, నీవాంఛిత మార నీకు నెయ్యం బెసఁగన్. 85
చ. కనదురురత్నపుంఖములు కాలభుజంగమహోగ్రముల్ మహా
శనిసదృశప్రభావములు షణ్ముఖకాననసంభవంబులున్
ఘనతరకంకపత్త్రములు గల్గినయీశితసాయకంబులం
దునిమెద వాలి లీలఁ ద్వరతో నిల శైలముఁబోలెఁ గూలఁగన్. 86
వ. అనవుడు సుగ్రీవుండు సంతోషితస్వాంతుం డై శ్రీరామభూకాంతుం గనుంగొని.
క. జనవర మర్మవిదారణ, కనదురుశితసాయకములఁ గాల్చుము వాలిన్
దినకరుఁ డుగ్రమరీచులఁ, గనలుచు లయవేళ జగముఁ గాల్చినభంగిన్. 88
వ. అని పలికి వాలి పౌరుషధైర్యయశోజవంబులు వినిపించెద నవధరింపుము. 89
చ. ప్రకటమదోద్ధతిన్ విపులపర్వతశృంగము లెత్తి వాని నిం
గికి నెగయంగ వైచి వెసఁ గేల నడిం బడఁ బట్టుఁ జింత నొం
దక యుదయంబుకంటె మును దక్షిణవారిధినుండి యుత్తరా
బ్ధికి నపరాబ్ధినుండి తొలిదిక్కుపయోధికి నేఁగు నిచ్చలున్. 90
క. తనబల మెఱిఁగెదుతలఁపున, ననిమిషపతిసుతుఁడు వేగ మరుగఁగ నవ్వీ
రునిజవమున బహుతరఘన, వనతరుజాలములు విఱిగి వసుధం ద్రెళ్లున్. 91
సీ. దుందుభి యనుపేరిదుష్టోగ్రమహిషంబు, హిమవంతమున కేఁగి హిమనగంబ

యుద్ధంబు నాతోడ • నొనరింపు మనవుడు, మదిలోనఁ దలపోసి • మత మెఱింగి
తన్నుఁ జంపక యుండఁ • దక్కొరుచే వానిఁ, జంపింపఁ దలపోసి • శైల మనియె
నీతోడ యుద్ధంబు • నెఱిఁ జేయ నేఁ జాలఁ, గయ్యంబు నీతోడఁ • గడఁగి చేయ
వాలి చాలుఁ గిష్కింధ నవ్వాలి యుండు
నేఁగి యావాలిమధువన • మీవు సొచ్చి
మధువుఁ జెఱుపంగ నేతెంచు • మద మడంచు
విజయుఁ డై వాలి నినుఁ గాచి • విడుచునొండె. 92

చ. అనవుడు వాఁడు భీమగతి • నార్చుచు వానరనాథుప్రోలికిం
జని రణకేళికిం బిలువఁ • జండపరాక్రమశాలి వాలి చ
య్యనఁ జనుదెంచి దుందుభి నుదగ్రతఁ బట్టి వధించె వానియా
ఘనధవళాస్థి యున్నది ప్రకాశముగా రజతాద్రికై వడిన్. 93

క. భూనాయక దుందుభి యను, దానికళేబరము నెత్తి • వాలి యొకం డౌ
నే నొకఁడ నగుదుఁ దక్కిన, వానికి నాడొక్క నెత్తి • వచ్చునె జగతిన్. 94

ఉ. ఇట్టిబలోగ్రశౌర్యముల • నేచినవాలికిఁ గోప మాత్మలోఁ
బుట్టినయప్డు పౌరుషముఁ • బూనిన సర్వము సంహరించు ము
న్నట్ట నతండు విక్రమము • నూల్కొన నాజికిఁ జేరకుండ నా
తట్టున నొక్కయమ్మునన • దక్షతఁ జంపుము నీవు నావుడున్. 95

క. లీల నగి లక్ష్మణుఁడు నయ, శీలత నేకార్య మిపుడు • సేసిన నే మ
వ్వాలిం జంపఁగ నోపుట, నీలో నమ్మెదవు నీవు • నిక్కము గాఁగన్. 96

వ. నావుడు సుగ్రీవుం డి ట్లనియె. 97

ఉ. పంబినశక్తి వాలి కడు • బాఁతిగ ముందట నున్నయోడుతా
ళంకుల నోలి నొక్కటిగ • లావున నల్లనఁ బట్టి వానిప
ర్ణంబులు దూసివైచు వడి • రాముఁడు చిత్రము గాఁగ నొక్కయ
స్త్రంబునఁ దత్పలాశములు • సర్వము నుర్విఁ బడంగ నేసినన్. 98

క. ఆలమున వాలిఁ జంపఁగఁ, జాలుపరాక్రమము రామ•చంద్రునకు నతి
స్థూలంబు గాఁగఁ గల దని, నాలో నిశ్చయముగాఁగ • నమ్మెద నెలమిన్. 99

వ. అని పలికి శోకార్తుం డగుచు మఱియు ని ట్లనియె. 100

శా. కాంతం గోల్పడి తద్వియోగశిఖ నంగం బంతయున్ వేఁగ న
త్యంతార్తిన్ విలపించెదన్ నిలువ లే • కస్తోకశోకుండ నై
యంతర్దుఃఖము గాల్చుచున్నది మదీయస్వాంతమున్ దుఃఖసం
క్రాంతిం బొందిననాకు నీవ గతి యింకన్ రామభూనాయకా. 101

ఆ. కరము సాఁచి యగ్ని • కరిగాఁగ సఖ్యంబు, చేసినార మగుటఁ • జెలిమి దలఁచి
నాదుదుఃఖ మార్పు • నాదుఃఖవశమునఁ, బలుకుచున్నవాఁడ • వలసినట్లు. 102

క. అనుచుం బాష్పాకులలో, చనుఁడై దుఃఖమున మనము । చలనం బొందన్
వనజాప్తసుతుఁడు మనుజేం, ద్రునిసన్నిధి మాట పలుకఁ । డోఁపక యుండెన్.

వ. అట్లుండి. 104

క. జనపతి దను నూరార్చినఁ, గనుఁగొనలం దొరఁగుబాష్పకణములు ధైర్యం
బున నాఁచి యున్నయశ్రులు,గొనకొని పోఁదుడిచి యతఁడు । కువలయపతితోన్.

క. తనరాజ్యం బేఁ జేయఁగ, ఘనబలుఁ డగువాలి వచ్చి । కడుఁగోపముతో
ననుఁ గని భర్జించుచుఁ జ, య్యనఁ బురివెడలంగ నడిచె । నతిదుర్మతియై. 106

క. ప్రాణముల కెక్కు డగునా, ప్రాణేశ్వరి దోఁచికొనియెఁ । బట్టి మదాప్త
ప్రాణుల బంధించెను మ, త్ప్రాణంబులు గొనఁగ నెపుడుఁ । బయిఁకొనియుండున్.

శా. నన్నుం జంప ననేకవానరుల యత్నం బారఁ బుత్తెంచినం
గన్నారం గని వారిఁ జంపితిఁ గడంకం గాన నాశంక యా
త్మ న్నిండారఁగఁ జేసి మీ రిచటికిన్ వచ్చి యుండంగ మి
మ్మ న్నెయ్యంబునఁ గానరా వెఱచితిన్ । ము న్నేను భీతుండనై. 108

క. ఈకపు లనిలజముఖ్యులు, నాకు సహాయులుగ బ్రతికినాఁడన్ వీరల్
సేకొని రక్షింతురు విను, పైకొని నే నెచట నున్నఁ । బాయరు నన్నున్. 109

వ. ఈమాటలు వేయు నేల వినుము. 110

శా. కాలాభీలపటుప్రతాపుఁడు నుదగ్రక్రూరదోస్సారుఁడుం
జాలన్ శత్రుఁడు నాకు నెప్పుడు మనశ్శల్యంబునై యుండు న
వ్వాలిం గూల్పక నాదుఃఖ మొకటన్ । వార్యంబు గా దెవ్వఁ డ
వ్వాలిం జంపు నతండు నాసఖుఁడు జీవత్రాయకుండుం జుమీ. 111

క. సుఖదుఃఖము లొందినయెడ, సఖునకు సంతతము సఖుఁడ । సద్గతి గాఁడే
సఖుఁడవు నాకీ వగుటను, నిఖిలముఁ జెప్పితిని దెలియ । నీకు నృపాలా. 112

వ. నావుడు రాముండు సుగ్రీవుం గనుంగొని. 113

— మాయావి యనుదనుజునివృత్తాంతము. —

ఉ. వాలికి నీకు నేమిటికి । వైరము పుట్టె వినంగఁ గోరెదం
బోలఁగఁ జెప్పు మేను విని । భూరిబలాబలచింత సేసి య
వ్వాలి వధించి నీమనము । వంత నడంచెద వేగ నావుడుం
జాలఁగ సంతసించి రెద । సర్వవనాటులు భానుసూనుఁడున్. 114

మ. అటు సంతోషము నొంది భానుతనయుం । డారామునితో ని ట్లనుం
బటుబుద్ధిన్ విను చెప్పెదన్ సకలముం । బాలించి మాతండ్రి యా
దట రాజ్యం బొనరించి చన్నపిదపం । దన్మంత్రు లేపారుమ
ర్కటరాజ్యంబున కెల్ల వాలి నధిపుం । గావించి రర్హంబుగన్. 115

క. వాలియు వానరరాజ్యముఁ, బాలించుచు నుండెఁ గరము । ప్రమదంబున న

వ్వాలియు ననుఁ బంచినపని, యోలిం బ్రియ మందఁ జేయుచుండుదు నంతన్.

మ. తనకున్ వాలికిఁ గామినీకరవిరోధం బాత్మ నత్యంత మై
యునికిన్ దుందుభియగ్రపుత్రుఁడు బలోత్యుగ్రుండు మాయావి యన్
దనుజుం డుద్ధతి రాత్రి యై జనులు నిద్రం బొందఁ గిష్కింధకున్
ఘనగర్వంబున వచ్చి వాకిట మహాగంభీరుఁ డై యార్చుచున్. 117

క. ఆలం బుద్ధతిఁ జేయఁగ, వాలిని ర మ్మనుచుఁ బిలువ వాలియుఁ గోపా
భీలముఖుండును సత్త్వవిశాలుఁడు నై వానిమీఁదఁ జనుసమయమునన్.

చ. మునుకొని యేను గాంతలును మ్రొక్కుచు నడ్డపడంగ నందఱం
గనుఁగొని పాయఁ ద్రోచి యధికత్వరఁ బోవఁగ నన్ను గాన యే
పున వెనువెంట నేను నటఁ బోవఁగ నిద్దఱఁ జూచి భీతుఁ డై
దనుజుఁడు పాఱఁ జొచ్చె వడి దట్టపువెన్నెల గాయ నయ్యెడన్. 119

క. తెరువునఁ బోడగనవచ్చినఁ, ద్వరితగతిం బాఱె వాఁడు తల్లడమున మే
దురతరతృణవృతభూకం, దరము వడిం జొచ్చె నేముఁ దడయక వెంటన్.

వ. ఆబిలద్వారంబుఁ జేరితి మప్పుడు తనముందట నున్ననన్ను నవ్వాలి యి ట్లని
నియోగించె. 121

శా. ఈమాయావి వధించి గెల్పుసిరితో నే వచ్చునందాఁక నీ
వీవై నేమఱ కీగుహాముఖమునం దేపారఁగా నుండు మం
చామోదంబున నన్నుఁ బెట్టి బిల ముగ్రచ్ఛక్తిమైఁ జొచ్చె సు
త్రామాత్మోద్భవుఁ డంత నేఁడు గడవం దా రాక యున్నన్ మదిన్. 122

వ. ఇది యేలొకో రాఁ డని భీతిం గలంగుచున్నంత. 123

ఉ. ఫేనిలరక్తపూరములు పెల్లుగఁ గ్రమ్మెఁ గుహాముఖంబునన్
దానికి దుఃఖ మందుచును దారుణగర్జితభూరినాదము
ల్దానవుఁ డార్వ వింటి మఱి లావఱి కూలినవాలియాతుర
ధ్వానముఁ బోల వింటి విని తద్దయుదుఃఖము నన్ను ముంచినన్. 124

క. తాలిమి సెడి మతిలేమిని, వాలి హతుం డయ్యె ననుచు వైరులు నాపై
నోలిఁ జను దేరకుండఁగ, శైలము గుహవాతఁ బెట్టి సముచితభంగిన్. 125

క. వాలికిఁ దిలోదకము లిడి, వాలినవగతోడఁ బురికి వచ్చిన నంతన్
వాలి మృతుఁ డయ్యె నన విని, పోలఁగ రాజ్యమునకుం బ్రభుఁడు లే కునికిన్.

క. పౌరులు మంత్రులు నన్నున్, గారవమునఁ బట్టభద్రుఁ గావించిరి పెం
పారఁగ నేనును ధర్మా, చారంబున రాజ్య మఖిలసమ్మతిఁ జేయన్. 127

మ. ఘనసత్త్వంబున వాలి వాలి కుహరాగారంబునం దున్నయా
దనుజుం బట్టి వధించి తద్బిలమువాతన్ రాయి త్రోపాడి యే
పునఁ గిష్కింధకు వచ్చి రాజ్యమహిమం బొ ల్పొందునన్నుం గనుం

గొని రక్తాయతనేత్రుఁడై పలుమఱుం గ్రోధించి భర్జించుచున్. 128

ఉ. తప్పులు వెట్టి నాకడఁ బ్రధానుల బద్ధులఁ జేయ ధర్మముం
జొప్పు దలంచి యగ్రజుఁడు సూడఁగఁ దండ్రిసమానుఁ డంచు నే
మప్పుడు వాలిఁ జంపఁగ సమర్థుల మయ్యును సైఁచి గౌరవం
బొప్ప నమస్కరించి యుచితోక్తులు పల్కుచు సంభ్రమంబునన్. 129

మ. కర మొప్పారఁగఁ బట్టినాఁడ నిదె ముక్తాకీలితచ్ఛత్రచా
మరముల్ గైకొని నీవె రాజవు మముం మన్నింప నాథుండవుం
బరిపాటిం దగ నీవు లేనియెడ నీపట్టంబు నీమంత్రు లి
చ్చిరి నా కింతయు నీదురాజ్య మిది వే చేపట్టు నేఁ బోయెదన్. 130

ఉ. మండితబుద్ధి నన్నుఁ గృప మానుగఁ జూడుము రిత్త నాపయి
న్మండకు మాగ్రహం బుడుగు నాథ యనాథుఁడ నైననాకు నా
థుండవు నీవ నీకు జయ దుందుభిపుత్రుని గ్రూరశత్రు ను
ద్దండతఁ ద్రుంచి తెంతయు ముదంబునఁ బొందితి నీకు ద్రోహిగాన్. 131

క. ననుఁ గనుఁగొని కోపంబునఁ, గనలెడునిన్నుం బ్రసన్నుఁ గావించెద మ
జ్జనకుండవు నగ్రజుఁడవు, నను మన్నింపు మని పెక్కునయమార్గములన్. 132

వ. ఏ నెంత వేఁడిన లెక్కగొనక. 133

క. సచివులఁ బ్రజలను బంధుల, నుచితగతిం జేరఁ బిలిచి యుక్తముగా నా
వచనములు మీరు వినుఁ డని, యచలచరాధీశుఁ డనియె నందఱు వినఁగన్.

సీ. మాయావి యనువాఁడు మత్సరి కేతెంచి, కయ్యంబు నాతోడఁ గడఁగి చేయఁ
గడిమి ర మ్మని పిల్వఁ గడు నల్గి వానిపై, నేఁగంగ నావెన్క నినసుతుండు
తానును జనుదేర దనుజుఁ డిద్దఱఁ జూచి, భీతుఁడై వడిఁ బాఱి బిలముసొచ్చె
బిలమువాకిటి కేము పృథువేగమునఁ బోయి, నేవచ్చునందాఁక నిచటనుండు
శత్రుఁ బరిమార్చి వచ్చెద శౌర్యమెసఁగ, ననుజ నీవని పల్కి తన్నచట నునిచి
బిలమువెసఁజొచ్చి మాయావిఁ గలయ వెదకి, కాన కేఁడుకాలమునకుఁ గంటి నతని.

చ. కని దనుజున్ సహాయులను గ్రన్ననఁ జంపి తదీయశోణితం
బున గుహ నిండుటం బురికిఁ బోవఁగ వాకిలి గానరాక నా
మనమున దుఃఖ మంది తను మాటికిఁ బేర్కొని చీరి చీరి యో
యనుతగుమాట లేక భయ మారఁగ నల్గడఁ జూచి యాత్మలోన్. 136

క. నారాజ్యము గొన నెప్పుడుఁ, గోరుచు మది నుండు వీఁడు కుటిలుఁడు భ్రాతృ
స్ఫారస్నేహము దలఁపం, డారయ ననుఁ జిక్కఁ దలఁచి యరిగెం బురికిన్.

మ. అని యూహించితి నట్ల న న్నిటకుఁ బాయం జూచి వేగం బురం
బునకున్ వచ్చి మదీయరాజ్య మెలమిన్ భోగించుచున్నాఁడు దు
ర్జనశీలుండు ఖలుండు వీఁ డనుచుఁ దుశ్చస్వేచ్ఛ భర్జించుచున్

నను నేకాంబరుఁ జేసి పాఱ నడిచె న్నంకింప నుద్దండుఁ డై. 138

వ. అట్లు వెడల నడిచిన. 139

మ. అమరేంద్రాత్మజుచేత నాదుప్రియభార్యన్ రాజ్యముం గోలుపో
యి మదీయాగ్రజుచెంత నిల్వక భయాన్వితుండ నై చాల దుః
ఖముతో భూస్థలి నెల్లఁ గ్రుమ్మరుచు శంకం బొంది యీఋశ్యమూ
కమునం దుండుదు వాలి కీనగము వీఁకం జేర రాకుండుటన్. 140

వ. రఘువరా నీ వడిగినవృత్తాంతం బంతయుఁ జెప్పితి ననపరాధి నైననాకు వచ్చిన దుఃఖంబు చూడు మఖిలలోకభయనివారకుండ వైననీవు నాదుఃఖంబు వాపి నన్ను రక్షింపం దగు దనిన సుగ్రీవుం జూచి యల్లన నగుచు రామచంద్రమహీవల్లభుం డి ట్లనియె. 141

క. మదిలో వగవకు దినకర,సదృశము లగునియ్యమోఘశాతాస్త్రములం
ద్రిదశేంద్రతనూజునిఁ ద్రుం, చెద నీకడ నిలిచినపుడ చేవఁ గపీంద్రా. 142

క. అనవుడు నతఁ డావిభుతో, నను నింద్రసమేతు లైన యమరుల నైనం
దునుమఁగఁ జాలుదు వాసవ,తనయుఁడు నీ కెంతవాఁడు దలఁప నరేంద్రా.

క. మృగములలో సింహంబును, దగఁ బురుషులలోన నీవుఁ దగుశౌర్యమునన్
నెగడుదు జగముల సూర్యుం, డగణితతేజమున వెలుఁగునట్లు మహీశా. 144

వ. అని మఱియు సుగ్రీవుం డి ట్లనియె. 145

—❀ దుందుభి యనుదనుజునిచరిత్రము. ❀—

క. నరవర దుందుభి యనువాఁ, డురునాగసహస్రసారుఁ డుగ్రాసురుఁ డు
ద్ధురవీర్యోత్సేకంబున, వరగర్వమున భయ మేది వాలుచు నుండున్. 146

ఉ. ఆదనుజుండు దర్పమున నంబుధిపాలికి నేఁగి నీవు నా
తో దొరయంగ సంగరము దోర్బల మారఁగఁ జేయు మన్న క్షీ
రోదధి వానితో ననియె యుద్ధము సేయఁగ నేను జాల నీ
కాడట ద్వంద్వయుద్ధము రయంబున నిచ్చు బలాఢ్యుఁ జెప్పెదన్. 147

క. గిరివరుఁడు హరునిమామయు, నురునిర్ఝరకలితగుహుఁడు నున్నతవనభా
సురుఁడును నగుహిమవంతుఁడు, దుర మొప్పఁగఁ జేయు ననిన దుందుభి కడఁకన్.

చ. హిమగిరికాననంబునకు నేఁగి తదీయగజప్రమాణవి
భ్రమధవళాశ్మముల్ దిశలఁ బాఱఁగఁ గొమ్ముల వీఁకఁ జిమ్ముచున్
సమధికఘోరనాదములు సారెకుఁ జేయుచు నుండ నాత్మశృం
గమున హిమాద్రి నిల్చి ననుఁ గట్టలుకం బగిలింప నేటికిన్. 149

క. దానవ ని న్నెదురఁగ లే, నేను దపస్థితుఁడ వెఱతు నేపారఁగ నీ
తో నని సేయఁగఁ జాలెదు,వానిం జెప్పెద బలాఢ్యు వానరవీరున్. 150

క. కిష్కింధ కేఁగు మాహవ, పుష్కలబలశాలి వాలి పృథుతరబాహా

నిష్కర్ష యమర నీతోఁ, దుష్కరయుద్ధంబు సేయు దుర్జయలీలన్. 151

వ. అని పల్కిన. 152

చ. ఘనతరనీలమేఘనిభగాత్రము నాతతశాతశృంగముల్
దనరఁగ సైరిభాకృతి యుదగ్రతఁ దాల్చి భూరిదుందుభి
స్వన మెసఁగించుచుం బ్రథితసత్త్వుఁడు దుందుభి వాలిప్రోలికిం
జని యట వాకిటన్ మలసి సర్వవనాటులుఁ దల్లడిల్లఁగన్. 153

వ. క్రొక్కారుమొగులునుంబోలె గర్జిల్లిన. 154

క. కింకఁ దదీయధ్వని విని, పంకజలోచనలుఁ దానుఁ బ్లవగేంద్రుఁడు ని
శ్శంకఁ జనుదెంచెఁ దారా, సంకలితుం డైనపూర్ణచంద్రునిభంగిన్. 155

వ. అట్లు చనుదెంచి గనుంగొని. 156

క. దుందుభి నిన్నెఱుఁగుదు నేఁ, గ్రందుగ వాకిట నిదేల గర్జించెదు వీఁ
కం దొలఁగుము ప్రాణంబులు, పొందుగ రక్షించుకొనుచుఁ బొమ్మెటకైనన్.

వ. అనిన వాఁడు కోపసంరక్తలోచనుం డై వాలిం గనుంగొని. 158

ఉ. కాంతలముందటన్ మిగుల గర్వము లాడుట పాడి గాదు నీ
పంత మెలర్ప నా కిపుడ భండన మిమ్ము మదీయభూరివి
క్రాంతి యెఱింగె దాజి నటు గాక సహించితిఁ గోప మేను నీ
కాంతలు నీవుఁ గామితసుఖంబులఁ బొందుము రాత్రి నిండఁగన్. 159

ఆ. సైఁప రానియధికశత్రువీరుని నైన, మత్తుఁ డైననుం బ్రమత్తుఁ డైన
సుప్తుఁ డైన రాత్రిఁ జొచ్చినయామీఁదఁ, జేరి చంప రలిగి శూరవరులు.

మ. అని పల్కం బ్రహసించి భీకరబలుం డవ్వాలి యాదైత్యుతో
నను యుద్ధంబున మత్తుఁ డై యతఁడు ప్రత్యర్థిప్రభుప్రాణముల్
గొనఁగా నప్పుడు మత్తుఁ డీతఁ డని నీకున్ భీతి వర్తింపఁగా
నను వీక్షించి యెఱింగ దీ వనుచుఁ జండక్రోధసంరంభుఁ డై. 161

క. తారమొదలయినతనప్రియ, నారులఁ దొలఁగంగ ననిపి నాకేశుఁడు చె
న్నారఁగ నిచ్చిన కాంచన, హారం బటు వుచ్చి పెట్టి యతివేగమునన్. 162

చ. బలువిడితోడ వచ్చి ఘనపర్వతసన్నిభుఁ డైనదుందుభిన్
బల మెఱుఁ గిట్టి శృంగములు పట్టి కుదించి సముల్లసద్భుజా
ర్గళపటుశక్తితో సకలరంధ్రములన్ రుధిరప్రవాహముల్
వెలువడఁ దచ్ఛరీరము భువిన్ జలదధ్వని మ్రోయుచుం బడన్. 163

ఉ. వాలి యుదగ్రసత్త్వమున వానిశరీరము నెత్తి పట్టి వే
తూలముఁబోలె యోజనముదూరము పాఱఁగఁ గాలఁ జిమ్మినం
గ్రాలుతదీయవక్త్రమునఁ గాఱెడునెత్తుటఁ దొప్పదోఁగె ను
త్తాలతపస్సమాశ్రితమతంగమహాశ్రమము ఋశ్యమూకమున్. 164

ఉ. దానికి నాత్మలోపల మతంగమునీశ్వరుఁ డాగ్రహంబునన్
వానరనాథుఁ డై పరఁగు వాలి మదంబున వచ్చి యోట లే
కీనగ మెప్పు డెక్కు నపు డీలుగుఁ బొమ్మని శాప మిచ్చె న
మ్మౌని ననుగ్రహింపు మని మానుగఁ బ్రార్థనచేసె వాలియున్. 165

వ. అది మొదలుగ మునిశాపభయంబున వాలి యీదిక్కు చేర వెఱచుం గావున నిశ్శంక నిగ్గిరిచెంత నేనును నామంత్రులుఁ జరియించుచుండుదు మదె వాలి కాల నెత్తి పాఱం జిమ్మినదుందుభికళేబరం బాడొక్క నీవును బాదంబున నెత్తి పాఱం జిమ్ము పిమ్మట. 166

క. అలమున వాలిఁ జంపఁగఁ, జాలుపరాక్రమము రామచంద్రునకు నతి
స్థూలమ్ము గాఁగఁ గల దని, నాలో నిశ్చయము గాఁగ నమ్మెద ననినన్. 167

క. అమ్మెయి రాఘవుఁ డంగుష్ఠమ్మున లఘులీల నెత్తి శైలప్రతిమా
న మ్మగుదుందుభిఘనకా, యమ్మం బదియోజనమ్ము లరుగం జిమ్మెన్. 168

వ. దానికి నరుదందక సుగ్రీవుండు లక్ష్మణుం గనుంగొని. 169

తే. వాలి యెత్తెడునాఁడు సర్వప్రతీక
ములును మాంసశోణితపూర్ణములుగ నునికి
దనుజకాయ మెంతయుఁ బ్రేఁగు దలఁప నిప్పు
డస్థిమాత్రమ యగుట ప్రేఁ గల్పతరము. 170

— శ్రీరాముఁడు సప్తతాళంబులం గూల్చుట. —

వ. కాన రామచంద్రుం డీడొక్క యెత్తినయంత నీతనిశక్తి వాలిశక్తికెక్కు డని నిశ్చయింపరా దీసప్తతాళంబులు నొక్కశరంబునం దెగనేసిన నప్పు డీతనిశక్తి వాలిశక్తికి నగ్గలం బని నమ్మ వచ్చు. 171

క. అని కపినాథుఁడు పలికిన, జననాథుం డపుడు శైలచరనాథునకుం
దనసత్త్వము ప్రత్యయముగ, ఘనతరకార్ముకము లీలఁ గైకొని కడిమిన్.

చ. ఘనధను వెక్కువెట్టి పటుకాండము నారి నమర్చి భూరిగ
ర్జనఁ దెగ నిండఁగాఁ దిగిచి సాయక మేసిన సప్తతాళముల్
తునిమి నగంబు గాఁడి యిలఁ దూఱి రసాతల మంటి చేతికిం
దనరఁగ వచ్చె హంసగతిఁ దచ్చర మెంతయు నాతతత్వరన్. 173

సీ. అప్పుడు దెగిపడ్డయాతాళములు సూచి, యచ్చెరు వందుచు నర్కసుతుఁడు
శిరమున నంజలిఁ జెన్నారఁ జేర్చి, మణికుండలాంచితమస్తకంబు
ధర మోవ భక్తితో దండప్రణామంబు, తగఁ జేసి సంగరోద్దండబలుని
సర్వాస్త్రకోవిదుఁ జండోరువిక్రమ, శౌర్యుని వరుణేంద్రసదృశు రాముఁ
జూచి సుగ్రీవుఁ డి ట్లను శూరవర్య, రామ యిట్టిది గలదె నీప్రదరశక్తి
బాణ మొక్కటి తాళసప్తకము నురుల, సొరిదిఁ ద్రుంచిపాతాళంబుసొచ్చివచ్చె.

క. జనవర నీఘనసత్త్వము, గనుఁగొంటిన్ వగలఁ బాయఁ గంటిని బ్రీతిన్
మనఁ గంటిని నీముందట, నని నెవ్వఁడు నిలువఁ జాలు నతిశౌర్యనిధీ. 175

వ. అనిన విని సంతోషించి రఘువరుండు సుగ్రీవుం గౌఁగిలించుకొని గారవించి సుగ్రీవా నీ వీవనచరులతోడఁ గిష్కింధాద్వారంబునకు నడువు మిదె నేనును వెనుక వచ్చెద ననుచుం గదలి సౌమిత్రియుఁ దానును సుగ్రీవుండును సకలవానరసహితులై కిష్కింధ చేర నరిగి యొక్కెడ నిలిచి ఘనవృక్షమండంబులు దమకు నావరణంబులు చేసికొని సుగ్రీవుం జూచి నీవింకఁ గిష్కింధాద్వారంబు చేరి వాలిం గయ్యంబునకు నాహ్వానంబుచేసి నాదృష్టిపథంబునకు వచ్చునట్లుగాఁ జేయు మవ్వాలిం దునిమి నీమనోరథంబు గావించెద ననిన ముదం బంది యరవిందమిత్రనందనుండు కిష్కింధాద్వారంబున నిలిచి ప్రళయకుపితభైరవారావంబున నంబరంబు భేదిల్ల నార్చె నాసమయంబున. 176

—వాలిసుగ్రీవుల ప్రథమయుద్ధము.—

ఉ. ఆనినదంబు తత్కుహారమంతయు నిండ మహాభ్రగర్జిత
ధ్వానమొ నాఁగ వాలి విని దారుణరోషవశంబునం గనుం
గోనల నిప్పుకల్ నెఱయఁ గ్రూరత నాగుహ దాఁటి వచ్చి యా
భానుజుఁ దాఁకె బల్విడుగుభంగి దిశల్ వగులంగ నార్చుచున్. 177

వ. అప్పు డయ్యిరువురకును బుధాంగారకులకుంబోలె సంగరం బయ్యె నట్లయ్యిరువురుఁ గోపాటోపం బెసంగ. 178

ఉ. నింగియు నేలయుం బగుల నిష్ఠురభంగిఁ జెలంగి యార్చుచుం
బొంగి పదోగ్రఘట్టనల భూమి చలింపఁగఁ బాఱుతెంచుచున్
జంగమభూరిశైలములచాడ్పునఁ జేరుచు ఘోరమత్తమా
తంగయుగక్రమంబుల మదంబున నొండొరు వీఁకఁ దాఁకుచున్. 179

వ. మఱియు. 180

మ. కడిమిఁ గడంగి ఘోరపవికల్పతలంబుల రక్తపూరముల్
వెడల శరీరముల్ వగుల వ్రేయుచు వజ్రనిపాతముష్టులం
బడ వడి గ్రుద్దుచున్ నఖరపంక్తుల వ్రచ్చుచుఁ బట్టఁ జేరుచుం
బొడుచుచుఁ దన్నుచుం బొడిచి పోవుచుఁ దాఁకుచుఁ బోరుచున్నెడన్. 181

క. ఘనతరకోదండంబున, సునిశితసాయకముఁ బూన్చి శూరత్వమునన్
జననాథాగ్రణి వాసవ, తనయుని రవితనయుఁ బోలఁ దాఁ గనుఁగొనుచున్.

చ. ఇతఁడు సురేంద్రపుత్రుఁ డని యేయఁగ బాణము నారిఁబోసి కాఁ
డితఁడు దినేంద్రపుత్రుఁ డని యేయక క్రమ్మఱఁ జూచి రాఘవుం
డితఁ డగు వాలి యంచుఁ దెగ నేపునఁ దీసి కడంకఁ జూచి కాఁ
డితఁ డితఁ డాతఁ డీతఁ డని యిద్దఱుఁ బోరఁగ సంశయంబునన్. 183

వ. ఇట్లు సంశయంబున నరేంద్రుం డేయకున్నెడ వాలి సుగ్రీవునిఁ బాణితలముష్టి
ప్రహారంబులం జదియ నడిచిన. 184

చ. అనిమొన వాలిచేత బలమంతయుఁ దూలి భయాకులుండు భం
జనయుతుఁడుం బ్రహారచయజర్జరితాంగుఁడుఁ గ్లాంతచిత్తుఁడున్
ఘనతరరక్తసిక్తపటుకాయుఁడునై సుమహాజవంబుతో
నినజుఁడు ఋశ్యమూకమునకేఁగె నరేంద్రునిదిక్కు సూచుచున్. 185

వ. అట్టియెడ. 186

క. అనిలతనూజుఁడుఁ దానును, ననుజుఁడుఁ గూడంగఁ రాముఁ డర్కజుకడకుం
జని సేమంబున వచ్చితె, యనవుడుఁ దల వాంచి యనియె నవ్విభుతోడన్.

క. జనవర నీపలికినవిధ, మునఁ బోరన్ వాలి చావ మోఁది కృపం జే
కొని విడిచిన సేమంబునఁ, జనుదెంచితి నీదుపలుకు సత్యము గాదే. 188

వ. అని వెండియు. 189

ఉ. చెచ్చెర వాలి నాహవము సేయఁగఁ జీరుము వాలి నీపయి
న్వచ్చినఁ జంపువాఁడ నని నాకడ నాడితి నన్ను లావుమైఁ
జొచ్చి యతండు నొంపఁ గని చొప్పడ వచ్చితి వాలిచేతనేఁ
జచ్చినమీఁద వాలి ననిఁ జంపఁగ నేటికి నీవు నావుడున్. 190

వ. శ్రీరాముండతిదీనుండగుచు రవిసూనుంగనుంగొని కోపం బుడిగి వినుము చెప్పెద.

క. స్వరములునురములుశిరములుఁ, గరములుఁబెందొడలుమెడలుఁగన్నులువెన్నుల్
సురుచిరపదములు రదములు, నిరువురకుం జూడ నొక్కయీడై యునికిన్.

క. తొడిగిననాపటుబాణము, కడుఘోర మమోఘ మంతకర మగుటను నే
విడువను దొడిఁబడ నెవ్వనిఁ, గెడపునొ యని సంశయమున గిరిచరవర్యా.

వ. అని పలికి రామచంద్రుండు లక్ష్మణుం గనుంగొని. 194

ఉ. ఈనలినాప్తపుత్త్రునకు నే ననిఁ జూచి యెఱుంగునట్లుగా
జానుగ నానవాలిడుము చయ్యన లక్ష్మణ యంచుఁ బల్కినం
బూనిక గాఁగ నొక్కగజపుష్పపుమాలిక దెచ్చి చిన్నగా
భానుతనూజుకంఠమున బాఁతిగఁ బెట్టె నృపానుజన్ముఁడున్. 195

—సుగ్రీవుఁడు రెండవమాఱు వాలితో యుద్ధముసేయఁ బోవుట.—

వ. అప్పు డాగజపుష్పమాలిక ధరియించి బలాకాంచితమాలాపరివృతజీమూతంబు
నుంబోలెఁ గంజాతాప్తతనూజాతుండు తేజరిల్లె రామచంద్రుండును గాంచన
భూషణభూషితం బగుచాపం బెత్తి యాదిత్యసంకాశంబును మహోరగేశ్వర
ప్రతిమానంబును మహేశ్వరశరసదృశంబును నగునసమశరంబు కేలం గ్రాలఁ ద
నముందట సుగ్రీవుండును వెనుక లక్ష్మణుండును హనుమంతుండును నలనీలతా
రప్రముఖహరియూథపులును బలసి యేతేరఁ గుసుమవిసరభరానతతరులుం బ్ర

సన్నాంబుప్రవాహసాగరగామినీమహానదులును గుహాప్రస్రవణనిర్ఝరంబులును
బలుశైలశిఖరంబులును వైడూర్యసదృశవర్ణపద్మకువలయప్రభృతిజలకుసుమం
బులును హంసకారండవచక్రవాకబకజలకుక్కుటాదిసలిలపక్షులుం గలతటాకం
బులును నానాపక్షికులకోలాహలకలితస్థలంబులును గలిగి గిరిసన్నిభంబు లయి
మదధారలు గండస్థలంబులం దొరఁగ శైలంబుల శితదంతంబులం బగులఁ బొ
డుచు మత్తదంతావళప్రభృతిఘనసత్త్వంబులను వనచరఖేచరశైలచరశకుంతకు
లంబులను జూచుచుఁ ద్వరితగతి నేతెంచి ముందట నొక్కతరుషండంబుఁ బొడ
గని రామచంద్రుండు సుగ్రీవుం గనుంగొని నింగి వెలుంగుమేఘంబునుంబోలెఁ
బరివృతఘనసంకాశకదళీవనశోభితం బయినయీతరుషండం బెయ్యది యెఱుం
గఁ జెప్పు మనిన సినజుండు రఘువరున కిట్లనుఁ గదళీతరువనపరివృతంబును సర్వ
మూలఫలోపభోగంబును జనశ్రమనిరాసకంబును గృతమునిజనవిశ్రమంబును
నగునియ్యాశ్రమంబునందు జననాథ మునులు సప్తరాత్రంబుల నొక్కవారం
బాహారంబు గొనుచు సమీరాహారులు నిర్జితేంద్రియులును నై సప్తశతవర్షం
బులు తపంబులు సేసి శరీరంబులతోన దివంబునకుం జనిరి వారితపఃప్రభావం
బునం దరువులు దుర్గమప్రకారంబునఁ బ్రాకారంబునుంబోలెఁ బరివృతంబులయి
యుండుట నియ్యాశ్రమంబు దేవేంద్రాదిసురలకు దురాధర్షం బయి యుండుం
బక్షులు నన్యవనచరంబులుం బ్రవేశింపకుండు దైవవశంబునం బ్రవేశించినఁ బు
నరావృత్తి లేకుండు నిచటఁ దూర్యగీతస్వనంబులు సకలకథలు మధురాక్షరంబు
లయి వినంబడు పరిమళమందపవనంబు లొలయుచుండు నిమ్ములఁ ద్రేతాగ్నులు
ను గానంబడు నేతదాశ్రమపరివృతవృక్షాగ్రంబులగరుడప్రభంబు లైనకపోతం
బులు గానంబడు నమ్మునుల నుద్దేశించి కృతాంజలి వగుచుఁ బ్రణామంబు సేయు
మని పలికిన నమ్మహాతేజు లయినమునులగుఱించి రాముండు సలక్ష్మణుండై దండ
ప్రణామంబు లాచరించి సంతుష్టహృదయుం డై యాసప్తజనాశ్రమంబులు
దాఁటి యట దూరంబున బహుపాదపగుల్మమధ్యంబును బహువానరపరివృ
తంబును గాంచనతోరణమండితంబును దురాధర్షంబును నాతతధ్వజయంత్ర
ప్రాకారంబును వాలిపాలితంబును నగు కిష్కింధానగరంబు సేరి యచ్చట వృక్ష
షండావృతుం డై వన మెల్ల వీక్షించుచుండె నప్పుడు సుగ్రీవుండు బ్రహ్మాండం
బంటయు నిండ మహానాదంబు సేసి నీలజీమూతసంకాశుం డగురామభద్రు
నాలోకించి యి ట్లనియె. 196

క. నరనాయక కిష్కింధా, పుర మిదె చేరితిమి వాలిఁ బొలియించెద న
న్వరమ ప్రతిజ్ఞ సఫలముఁ, గర మొనరింపంగ వలయుఁ గాలములోనన్. 197

చ. అనవుడు ని న్నెఱింగెద రయంబున నీగజపుష్పమాల లాం
ఛనముగ నీవు వాలిపురిఁ జయ్యనఁ జేరి గుహాముఖంబునన్

ఘననినదంబు భీకరము ౹ గా నొనరింపుము వాలి యామహా
ధ్వని విని సంగరంబున కుదగ్రసముద్ధతి వచ్చునట్లుగన్. 198

క. శూరుఁడు శత్రునిగర్జన, మారఁగ విని సైఁప కలుక ౹ నడరును రిపుపై
నారులకడ బీరము మగ, వారికిఁ గడుఁ బెద్దయగుచు ౹ వాలుచు నుండున్. 199

వ. కావున వాలి యధికశూరుండును దారాదిదారాన్వితుండును నీకు నజయ్యుండు నగుట నీగర్జనంబు విని సైరింపక కోపాటోపంబున నిన్నుఁ బ్రహరింప సంగరంబునకు వచ్చు వచ్చి నాదృష్టిపథంబునం బడిన వాలి నవలీల సమయించి నాప్రతిన సఫలంబుగాఁ జేయుదు నని పలికిన నుత్సహించి రామునానతిఁ గిష్కింధాద్వారంబు చేరి ప్రళయామోఘమేఘౌఘంబు లుఱిమినగతి భూనభోంతరాళంబు పగుల నార్చె నప్పు డమ్మహానాదంబు విని బెగడి గోవృషంబులు పఱచె సకలవనచరులు నాకులమానసు లయిరి మృగంబులు రణంబున జర్జరితాంగంబు లయి విడివడినహయంబులకరణిం బఱచె ఖగంబులు క్షీణపుణ్యగ్రహంబులుంబోలెఁ బుడమింబడియె బిలంబుల మహానాదంబులు సెలంగె నాసమయంబున.

ఉ. ఆనినదంబు వాలి విని ౹ యుగ్రహానిగ్రహచండభూరికో
పానల మాత్మలో నరయ ౹ నగ్నికణంబుల నక్షు లీనఁగా
భానుజుమీఁద వేగమునఁ ౹ బాదహతిన్ ధర గ్రుంగ శారద
స్థానము దాఁటి పోవునెడఁ ౹ జయ్యన నడ్డము వచ్చి భీత యై. 201

—వాలికిఁ దార హితోపదేశంబు సేయుట.—

శా. వాలిం దార గవుంగిలించుకొని జీవస్వామి నిక్కం గడున్
మే లేఁ జెప్పెదఁ గోపమున్ విడువు నెమ్మిన్ నాహితాలాపముల్
పోలంగన్ విను మర్కనందనుపయిం ౹ బోఁ జూచునుగ్రాగ మి
వ్వేళం బథ్యము గాదు నిల్వుము మదిన్ ౹ వీక్షింపుమా కర్జమున్. 202

మ. అని నీచే నటు మోఁదులం బడి కడుం ౹ బ్రాణార్తుఁ డై పాఱి పో
యినసుగ్రీవుఁడు క్రమ్మఱన్ భయము లే ౹ కేతెంచి నిన్నాహవం
బునకుం జీరఁగ రాక సూడ బలవి ౹ స్ఫూర్తిన్ నినున్ గెల్చి వే
తనుఁ గావం గలబల్లిదుం డొకఁడు మీఁదన్ లేక రాఁ డింతలోన్. 203

ఉ. అంగదుచేత వింటి విను ౹ మత్తెఱఁగర్కజుఁ డాత్మవాంఛ దీ
ర్పం గలవీరుఁగా నెఱిఁగి ౹ రామునితోఁ దగ మైత్రి సేసె నా
రంగ దినేంద్రపుత్రునకు ౹ రామవిభుండు మహాసహాయుఁ డై
సంగడి వచ్చినాఁ డతఁడు ౹ సంగరకర్కశుఁడున్ బలాఢ్యుఁడున్. 204

చ. అరిబలసూదనుండు శరణాగతవత్సలుఁడున్ లసద్గుణా
కరుఁడు నజయ్యుఁడున్ విజయకర్మఠుఁడున్ రఘురాముఁ డాసహో
దరుఁడును నట్టివాఁడ రణదర్పమునం బటుచాపహస్తు లై

యిరువురు నిల్చినన్ హరిహరేంద్రులు నడ్డము గారు వారికిన్. 205

క. సుగ్రీవుఁడు రామునకు న, తగ్రీవుం డగుట నీకుఁ దలఁకం డింకన్
విగ్రహ మాగ్రహమునఁ గొన, కుగ్రాంశుతనూజుతోడ నురుతరబుద్ధిన్.

మ. పరఁగన్ భానుజు యౌవరాజ్యమునకుం బట్టంబు వే కట్టు మా
దరణీయుం డగునీసహోదరుని నందం బొంద మన్నింపు సు
స్థిరవైరం బనుజన్ముతోఁ దగదు శాంతిం బొందు రామక్షితీ
శ్వరుప్రాపొందినభానునందను ననిన్ సాధింప రా దేరికిన్. 207

సీ. మనయింటఁ గలసర్వమణిధనంబులు గొంచుఁ, గాకుత్స్థుఁ గాన నంగదునిఁ బుచ్చి
యారాముతో సంధి యతిభక్తిఁ గావించి, కొని నిర్భయంబున మనుట మేలు
కాదేనిఁ గిష్కింధ కడువేగమున డించి, ఘనదూరదేశంబు చనుట లెస్స
యొండేని రఘురామునొద్దకుఁ బ్రాణముల్, పోషించికొన నీవు పొమ్ము బుద్ధి
నీవు దనపాలి కేఁగిన నృపతి నిన్ను, నాదరంబున మన్నించు మోదమెసఁగఁ
జేయు నీ కపకారంబు సేయఁ డాఘ,నుండు శరణార్థిజనరక్షకుండు గాన. 208

క. అని యిట్లు పెక్కుభంగులఁ, దనరఁగఁ బ్రియ మారఁ దార తజ్జ్ఞతఁ బలుకన్
విని వాలి నిరుత్తరుఁ డై, తనలోఁ దలపోసి కొంతతడవున కనియెన్. 209

క. ఈకిష్కింధానగర, మిమ్మకపిరాజ్యంబుఁ బాసి యే మనఁ జాలన్
నాకుం బ్రియ మిటు చెప్పితి, చేకొని హిత మగుట సంతసించితిఁ దరుణీ. 210

శా. ఘోరాజిం బడ మోఁది పొమ్మనిన నాకుం గాక భీతాత్ముఁ డై
దూరాద్రిస్థలి దిక్కు లేక రవిపుత్త్రుం డుండి దైన్యంబుతో
నారాముం బ్రణతాంగుఁ డై కొలిచెఁ గా కజ్జాస్యకై వ్రాలుచున్
వీరత్వంబు దొఱంగి తక్కొరుని సేవింపంగ నా కేటికిన్. 211

మ. ఉరువింధ్యాద్రి కరంబులం బెఱుక నిమ్మూర్వీశుఁ డేపారఁగా
ధరణీచక్రము ద్రిప్ప నిమ్ము కనదుద్యత్పావకస్పర్థిభీ
కరబాణంబులఁ జంద్రతారకయుతాకాశస్థలంబున్ సనా
గరభూలోకముఁ గాల్ప నిమ్ము తుది శంకం బొంద నే నింతయున్. 212

క. రామున కే నపరాధం, బేమియుఁ గావింప నాకు నింతయు నలుగం
డామహితాత్ముఁడు సుగుణో, ద్దాముఁడు సద్ధర్మవిదుఁడు తలఁకకు మబలా.

క. ఉరుతరబలదర్పంబును, బరిపంథిరణంబు సేయఁ బైకొని పిలువన్
బిరు దఱి తొలఁగుటకంటెను, మరణం బెంతయును మేలు మగవారలకున్.

చ. అనిమొనఁ బాఱిపోయి భయ మందక క్రమ్మఱ వచ్చి లజ్జ లే
కినజుఁడు నన్ను మార్కొనఁగ నేపునఁ దా మగవాఁడపోలె గ
ర్జన మొనరించుచున్ మదవశంబునఁ ద్రుళ్లెడు వానిప్రాణముల్

గొని విజయంబుతోఁ బురికిఁ । గోరిక లారఁగ వేగ వచ్చెదన్. 215

చ. మనమునఁ జింత నొందకయు । మానముతోఁ జను తార నీవు నీ
వనితలు నన్ను వందురుచు । వాలినిఁ గౌఁగిటఁ జేర్చి కూర్మి నిం
చినమదితోఁ బ్రదక్షిణము । చేసి నిజేశ్వరు గెల్వు మంచు దీ
వన లిడుచున్ గృహంబునకు । భామలుఁ దానును నేఁగె నయ్యెడన్. 216

వ. అతికుపితమానసుం డగుచుఁ గిష్కింధానగరంబు వెడలి యధికసంరంభంబున.

శా. క్రూరవ్యాళముఁబోలె దీర్ఘభయద । క్రోధోగ్రనిశ్వాసముల్
ధీరోదగ్రతఁ బుచ్చుచున్ రిపుఁ గనన్ । దిక్కుల్ పరీక్షించుచున్
దూరాగ్రస్థలిఁ గాంచె వాలి కనద । త్యుగ్రాగ్నితేజున్ మహో
దారున్ సంగరవిక్రమోన్నమితరుం । దగ్రీవు సుగ్రీవునిన్. 218

చ. అటు పొడగాంచి గాఢముగ । నర్కజుఁ జూచుచు భూరిముష్టి యు
ద్భటగతి నెత్తికొం చరిగి । పైఁ బడ తేరఁగ భానుసూనుఁడుం
బటుబలశాలి వాలిఁ గని । బంధురముష్టి ప్రచండభంగి ముం
దటఁ గనుపట్ట నెత్తికొని । తద్దయు బల్విడి జేరె నేపునన్. 219

—✤ వాలిసుగ్రీవులద్వితీయయుద్ధము. ✤—

క. తనపయి నినజుం డురవడిఁ, జనుదేరఁగఁ జూచి వాలి । చండక్రోధం
బున నోరి దురాత్ముఁడ యీ, ఘనతరముష్టి నినుఁ జంపుఁ । గడువడి ననుచున్.

క. అలుకన్ వాలిఁ గనుంగొని, జలజాప్తసుతుండు వృక్ష । చర నీప్రాణం
బులు గొను వడి నీపిడికిలి, బలువడి నీనెత్తిమీఁదఁ । బడియెడు ననినన్. 221

మ. పిడుగత్యుద్ధతిఁ దాఁకునిర్భరముగాఁ । బెన్ముష్టి నవ్వాలి బల్
విడి సుగ్రీవునిపెన్నురంబు పొడిచెన్ । వే దూలి భగ్నాంగుఁ డై
యొడ లెల్లన్ రుధిరంబునం దడియ ర । క్తోద్గారముల్ సేయుచుం
గడు ఘోరంబుగ నుండె ధాతుజలసి । క్తస్థూలశైలాకృతిన్. 222

వ. అట్లుండి తదనంతరంబ. 223

క. అనమునఁ భానుజుఁ డాగ్రహ, మెసఁగఁగ నొకసాలవృక్ష । మేపునఁ గొని య
య్యసమబలశాలి వాలిని, నస మఱి వసుధఁ బడ వీఁక । వక్షము వ్రేసెన్.

వ. ఇట్లు సాలతాడనంబున వివశుం డై యొక్కముహూర్తంబునకుం దేఱి యధిక
కోపంబున యుగాంతాగ్నియుంబోలె మండుచు నెగసి వచ్చి సుగ్రీవుతోఁ దల
పడియె నప్పు డయ్యిరువురును. 225

క. సరి బాహాబాహిని ని, ర్భరముష్టీముష్టి మఱియుఁ । బాణీపాణిం
జరణాచరణి నఖానఖి, నురుదంతాదంతిఁ బోరి । రుగ్రాకృతు లై. 226

వ. మఱియు నవ్వాలిసుగ్రీవులు సుపర్ణానిలబలవేగులు నితరేతరవిక్రమాక్రాంతుల
ఘోరాకారులు నై బుధశుక్రులుంబోలెఁ బోరుచుండ నప్పు డవ్వాలిచేత బ

దర్పంబు లడఁగి సుగ్రీవుండు చిక్కుటయు వాలిసామర్థ్యంబును బరికించి రామ
చంద్రుం డధికవిక్రమాటోపంబున. 227

—శ్రీరాముఁడు వాలిం గూల నేయుట.—

శా. చండాశీవిషఘోరసాయకము చంచజ్జ్యాసమేతంబు గా
నిండారం దెగ దీసి లోకములు ఘూర్ణిల్లంగ రామక్షితీ
శుం డాస్ఫోటన నేసె దుందుభిఘనశ్రోణీధ్రదంభోళి ను
ద్దండారింధనకీలి నిర్దరణవిద్యాశాలి వాలిం బడన్. 228

తే. అట్లు ఘోరాస్త్రపతితుఁడై యారఁగోర్విఁ, బంకమగ్నద్విపేంద్రంబుపగిది నున్న
వాలి బాష్పముదొరఁగ భూపాలుఁ గాంచి, యార్తరవమున నిట్లనియల్లఁబలికె. 229

క. తామసమునఁ బరుతో సం, గ్రామము గావింపఁగాఁ బరాఙ్ముఖు నన్నున్
భీమామోఘశరంబున, నేమే లొందంగఁ బొంచి యేసితి వకటా. 230

క. అని నీచేఁ జిక్కిననా, కును మదిలో వగవఁ దారకును వగవ సుహృ
జ్జనులకు వగవను నానం, దనుఁ డంగదునకును వగచెదం గాని నృపా. 231

ఉ. అంగదుఁ జారురత్నకనకాంగదు నంగము చల్లగాఁ బరి
ష్వంగము చేసి వక్త్రజలజం బలరారఁగ ముద్దులాడి యు
త్సంగమునందుఁ బెట్టుకొని శైశవ మాదిగ నెత్తి పెంచితిన్
మంగళమూర్తి నాప్రియకుమారునిఁ బాసెద నింక దైవమా. 232

వ. అనుచు శోకించు చున్న సమయంబున. 233

సీ. ఘనరక్తసిక్తమై తనశరీరము పుష్పి, తాశోకముంబోలె నమరువానిఁ
బుణ్యాంతమై దివంబుననుండి ధరకు వ, చ్చినయయాతియుఁబోలెఁ జెదరువానిఁ
బ్రళయకాలమున భూతలపతితుం డైన, భానునికైవడిఁ బరఁగువాని
విలయానిలాహతి నిలఁ దూలి కూలిన, యింద్రధ్వజాకృతి నెసఁగువాని
నింద్రుపగిది దుర్ధర్షుఁ డుపేంద్రుకరణి
నఖిలశత్రుదుస్సహుఁడును నైనవాని
నింద్రపవిఘోరశరహతు నింద్రమూర్తి
నింద్రసుతు హేమమాలిఁ గపీంద్రు వాలి. 234

క. కని రాముఁడు వేగంబున, ననుజుండుం దాను జేర నరిగినఁ గోపం
బున వాలి వారలం గని, యినకులనాయకునితోడ నిట్లని పలికెన్. 235

—వాలిరాఘవులసంవాదము.—

చ. కనుకని నన్నుదమ్ములకుఁ గయ్యము లౌ మఱి యుద్ధచక్కనౌ
శని నపరాధిగాని నను నన్యరణాన్వితుఁ జంపఁ బాతకం
బనక ననున్ వధించినదురాత్ముఁ దృణావృతకూపసన్నిభున్
నిను నతిధార్మికుం డనుట నేరమి గాదె సుధీజనాళికిన్. 236

చ. అనఘుఁడు పుణ్యశీలుఁడు గృ౹పాన్వితుఁ డుత్తమవంశజుండు స
జ్జనహితశీలుఁ డార్యుఁ డని ౹ సర్వజనంబులు నిన్ను నెన్నఁగాఁ
జన విని నమ్మి తార నను ౹ సమ్మతిఁ బోవకు నాఁగ వచ్చి నీ
ఘనవిశిఖంబుపా లయితిఁ ౹ గార్య మెఱుంగక మోసపోయితిన్. 237

క. విను రాజఘ్నుఁడు నన్నకు, మును పెండిలియైనవాఁడు ౹ మ్రుచ్చును గోహిం
సనకరుఁడు విప్రహరుఁడు, జ్జనహంతయు నాస్తికుండు ౹ నరకప్రాప్తుల్. 238

క. తరుచరరాజును నన్నుం, బరిమార్చితి నీవు సత్స౹భాస్థలమున ని
ద్దురితము వాయఁగ నీకుం, బురుషార్థముఁ గాఁగ నెట్లు ౹ బొంకెదు పోలన్.

క. ఇల బ్రహ్మక్షత్రియులకు, నలువుగ భక్ష్యములు పంచ౹నఖములు గలజీ
వు లయిదు శ్వావిత్కూర్మం,బులు మఱి గోధియును శశక౹మును శల్యకమున్.

క. నినుబోఁటిధర్మపరు లగు, ఘనులకుఁ గపితోలు దాల్పఁ ౹ గా దస్థి కరం
బున ముట్టరాదు మాంసం, బు నమలఁ గా దేల నన్నుఁ ౹ బొలియింపంగన్.

క. నీ వొకభూనాథుఁడవే, నీ వేలెడుభూమి యెల్ల ౹ నిష్ఫల గాదే
కేవలషండునకును శ్రీ, లావృత యైనసతి పత్ని ౹ యైనవిభాతిన్. 242

క. జననుతపుణ్యుఁడు దశరథ,జననాథుం డిట్టిపాప౹జాతిఁ గృపాదూ
రుని సాధుబాధకాటో, పుని నిను నేమికొఱ గాఁగఁ ౹ బుట్టించె నొకో. 243

క. అతిగూఢచరితుఁ గపట,వ్రతు నినుఁ గాన కనిఁ బాప౹వశమున ఘనద
ర్పితుఁ డగునీచేతం జ, చ్చితి నిద్రితనరుఁడు పాము౹చేతం బోలెన్. 244

క. ననుఁ గానకుండఁ గపటం, బునఁ జంపితి గాక నీవు ౹ భుజబలమున నేఁ
గనుఁగొన ననిమొన నిలిచిన, నిను నంతకుఁ గూర్చి పుచ్చ౹నే యవలీలన్.

క. ధరణిజఁ జెఱ వట్టినని, ర్జరరిపుఁ డగురావణుఁడని ౹ రాజ్యము గొని నిల్
బురివెడలఁగఁ ద్రోయించిన, భరతుండని నీవు నన్నుఁ ౹ బగగొని చంపన్.

క. విను నృప గోఁ జావకముల్, వినజునకుల్ నాదురాజ్య౹ మేలఁగఁ దగునే
యని వానికినై తగ వఱి, ననుఁ జంపితి గాక నీ వ౹నయమార్గమునన్. 247

చ. జనవర నన్నుఁ బంచినఁ బ్ర౹చండబలంబునఁ బట్టి పంక్తివ
క్త్రుని మెడగట్టి నీకడకుఁ ౹ దోడ్కొని ముంగటఁ దెచ్చి పెట్టనే
జనకజ నబ్ధిఁ బెట్టిన భు౹జంగమలోకమునందుఁ బెట్టినం
బొనరఁగఁ దెచ్చి యశ్వతరిఁ౹బోలె సమర్పణ నీకుఁ జేయనే. 248

వ. అని పలికి బాష్పంబులు దుడిచికొని యల్పచేతనుం డై రామునిం దూఱనాడక
యూరకుండె నప్పుడు. 249

క. కుపితమహాతేజుం డగు,తపనునిపగిది నుపశమిత౹దహనునికరణిన్
వ్యపగతజలమేఘముగతి, విపులబలం బేది యున్న౹విబుధేంద్రసుతున్. 250

క. వాలిం గనుఁగొని రఘుభూ, పాలాగ్రణి యపుడు వేగ౹పాటునఁ జాలన్

బోలఁగ ధర్మార్థసమే,తాలాపములనిటు లనియె | నాతనితోడన్. 251
క. వనచరధర్మముఁ గామం, బునవర్తన లోకసమయ|మును నెఱుఁగక న
న్నును నిందింపఁగ నగునే, యనుజునిభార్య రుమఁ జెఱుప | నగునే నీకున్. 252
క. జాత్యంధులతోఁ గూడిన, జాత్యంధుఁడుఁబోలె నీవు | చపలకపులతో
నిత్యముఁ జపలుఁడవై సాం, గత్యము గావింపఁ దగవు | గానక నన్నున్. 253
క. పలుమఱుఁ గాపేయంబునఁ, దలరక పలికెదవు నీవు | ధర్మాధర్మం
బుల నెఱుఁగవు పోలఁగఁ బె, ద్దలధర్మము లాత్మఁ దలఁపు | తలఁచిన నీకున్.
క. రథసంబున నీచేసిన, యభిమతదుష్కృతము గాన | నయ్యేడుఁ గార్య
ప్రభవము లగుజనులశుభా, శుభములు హృదయాంతరాత్మ|సూచుచునుండున్.
సీ. మృగయుండు మృగముల | నొగిఁ బొంచి వెసఁ జంపుఁ
గానకుండఁగఁ జంపుఁ | గడఁకఁ జంపు
విముఖంబులై యుండ | వే చంపు మఱి సమ్ము
ఖంబున నుండఁగఁ | గడఁగి చంపు
వలబోను లాదిగా | బలుయంత్రములఁ జంపు
వడి మీఱుశునకాలి | పిడిచి చంపు
మఱియొక్కమృగముతో | మలసి పోరఁగఁ జంపు
దీమంబునకుఁ జేర్చి | తెగువఁ జంపు
నెన్నిభంగులనయినమాం|సేచ్ఛమృగము,నరులుచంపుదురిలదాన|దురితమొంద
రఖిలధర్మార్థకోవిదు | లైనరాజ,వరులు మృగయాభిరతులై న|వారు గారె.
క. నీవును శాఖామృగమవు, కావున నే రాజ నయిన|కారుణ్యుఁడ నా
పావకనిభశరమున నీ, జీవంబులు గొనుట నాకు | శీలము గాదే. 257
వ. అదియునుం గాక. 258
క. జను లొనరించినపాపము, పనుపడ జననాథుఁ బొందుఁ | బ్రాయశ్చిత్తం
బున నాదురితము వాయును, జనులకు నృపశిక్ష డాయు | సకలార్థంబుల్. 259
మ. అనుజన్మప్రియపత్ని యైనరుమఁ గా|మాంధుండవై కాంక్షతో
ననిశంబుం రమియించె దీదురిత మిం|పారఁగ వినం గూడునే
యనుజస్త్రీరతుఁ బాపకర్ము నిను దు|ష్టాచారు రాజైనదో
వనిలోఁ జంపినయాయఘంబునకుఁ బ్రా|యశ్చిత్తమే పాడునే. 260
క. ధరలో దివిజులు ధాత్రీ, వరరూపంబులు ధరించి | వర్తింతురు వా
రురుధర్మజీవితసుఖో, త్కరదాయకు లఖిలభూమి|తలవర్తులకున్. 261
తే. కానఁ బ్రత్యక్షదేవత | లైనయట్టి, ఘనుల రాజుల శపియింపఁ | గాదు ధిక్క
రింపఁగాఁ గాదు క్రొవ్వునఁ|జంపఁగాదు, వారి కప్రియములు పల్క|వలనుగాదు.
క. ఘనతరపాపంబులు సే, సినవారలు రాజుచేత | శిక్షితు లయి తా

రనిమిషలోకము గాంతురు, సునిశితధర్మంబుచేత ఽ సుజనులువోలెన్. 263

క. కావున నాశరమునఁ దెగి, నీ వఘముల నెల్లఁ బాసి ఽ నిర్మలతరపు
ణ్యావాసం బగుదివిజేం, ద్రావాసంబునకుఁ బోయె ఽ దంచితమహిమన్. 264

చ. అన విని వాలి రామునకుఁ ఽ బ్రాంజలి యై జననాథ బాణవే
దన సహియింపలేక నినుఁ ఽ దాఁకఁగ నాడితి నీవు వారిజా
సనదివిజేంద్రతుల్యుఁడవు ఽ సమ్మతి నక్షమియింపు మాదరం
బెనయఁగఁ జూడు మంచును సఽమీక్షణతత్పరుఁ డయ్యె నయ్యెడన్. 265

—✿ రామబాణహతుం డగువాలిం జూచి తార లోనగువారు దుఃఖించుట. ✿—

చ. అలఘుఁడు వాలి రామవసుఽధాధిపుఘోరశిలీముఖంబుచే
నిలిగిన వేఁడిమాట విని ఽ యెంతయు నుల్లము జల్లనంగఁ గొం
దలపడి తార యంగదుఁడుఁ ఽ దాను మహిస్థలి వ్రాలి బిట్టు మూ
ర్ఛిలి మఱి యెట్టకేలకు సఽచేతన యై కనువిచ్చి చూచుచున్. 266

క. అప్పుడు చాపధరుం డగు, నప్పురుషవరేణ్యు రాము ఽ నస్త్రహతుం డై
దెప్పర మొందినవాలినిఁ, దప్పక వీక్షించి రచటిఽతరుచరు లెల్లన్. 267

ఉ. ఎంతయు భీతి యూథపవిఽహీనమృగంబులుఁబోలె నార్తు లై
వంతలఁ బొఱుదేరఁ గని ఽ వాలి పరాక్రమశాలి రామభూ
కాంతునిచేతఁ జిక్కఁ బ్లవఽగప్రభు మీపతిఁ బాసి దూరదే
శాంతర మేఁగుఁ డింకను వఽనౌకసులార యనూనదుఃఖు లై. 268

వ. అని తార పలికిన విని యంగదసహచరు లగునవ్వాలిహితయూథపవీరు లేము లుబ్ధకులు దమలో నాలోచనంబు సేయ వింటిమి వాలి రామబాణహతుం డై చిక్కినయెడఁ గొందఱు సమీపకాననంబులం గళత్రవంతులు నిష్కళత్రులు నయి మన కహితు లయినమేటివనచరు లున్నవారు వారలు మనకుం గలగిరిదుర్గ వనంబులను గిష్కింధానగరంబును నాక్రమింపకుండ వలయు మామాటలు వినుమనుచుఁ దారతో ని ట్లనిరి. 269

ఉ. అంగన నీవు సేమమున ఽ నంగదుతో మరలంగ నేఁగు మీ
యంగదు వాలిరాజ్యమున ఽ కారఁగఁ బట్టముఁగట్టు శూరుఁ డై
యంగదుఁ డాప్తవానరసఽహాయత నీపురి యేలనిమ్ము వా
లిం గడతేర్చె నంతకుఁడు ఽ లీల భయంకరరామమూర్తి యై. 270

వ. అనినఁ దార వారల కి ట్లనియె. 271

చ. అకట సురేంద్రపుత్త్రుఁడు మఽహాత్ముఁడు రామశరాభిఘాతుఁ డై
రొకరుఁడ యున్నవాఁడు సమఽరోర్వి శయించి మదీశుఁ డొక్కఁకు
త్తుక యగుచున్నయట్టిపతిఽతో డిద లోకము నాకుఁ గాన హే
యక మగురాజ్య మేమిటికి ఽ నంగదుఁ డేటికి జీవ మేటికిన్. 272

క. అనిపలికి తలయు మొగమును, ఘనకుచకుంభములు నురముఁ గడునొవ్వఁగ లా
వున నడిచికొనుచు నలుచుఁ, గనుఁగవ బాష్పములు దొరఁగఁ గడు వేగమునన్.

వ. రాఘవామోఘశరపాతితుం డైనవాలిపాలి కేతెంచి యచట నున్నరామలక్ష్మణ
సుగ్రీవులం గనుంగొనుచు ముందట బహుప్రహారజర్జరితాంగుండును రక్తసిక్త
ధూళిధూసరితాంగుండు నగుచు నేలంగూలి మహావాతపతితభూజాతంబుచందం
బునఁ గంఠీరవంబు కబళించినశుండాలంబుపోలిక వజ్రివజ్రాయుధంబునం గూలిన
కులశైలంబునుంబోలె రణభూమిం బడి యున్నవాలిం గదిసి పోల నాలో
కించి తార తనయుండునుం దానును బిట్టు నేలం బడి మూర్ఛిల్లి కొంతదడవు
నకుం దెలిసి యత్యంతదుఃఖాక్రాంత యై యక్కాంత ఱొమ్ము ధూళిగా మోఁది
కొనుచు హానాథ హావల్లభ హావానరేశ్వరా హాదేవా హారణవీరా కాలితిం
జెడితి ధూళిం గలసితి ననుచు బహుప్రకారంబులఁ గురరియుంబోలె విలపించుచు
నేలం బడి దీనవదనుం డై యున్నయంగదుని నధికదైన్యంబున శోకించువాలిమం
త్రుల నాలోకించి కడుదుఃఖిత యై యున్నసమయంబున. 274

క. ఘననాదంబుల నేడ్చుచు, వనచరపతిపత్ను లెల్ల వచ్చి మహారో
దనములు దుఃఖమ్ముల గొన,కొనఁ జేసిరి తారఁ బట్టికొని దెస లదురన్. 275

వ. అట్లు శోకించి యుపశమించి యాసవతులు తారం గనుంగొని. 276

చ. అధిపతి యైనవాలి సమరావనిఁ గూలుటఁ జేసి శోకతో
యధి మునుఁగంగఁ బాలయితి మద్భుతరాఘవసాయకంబున
న్విధవల మైతి మంగళము నిక్కముగా వగ మాకు లేదె యి
వ్విధమున నేల గోడ్చెదవు వేమఱు వారక తార నీ వనన్. 277

వ. శోకంబు సైరింపం జాలక యత్తార యధికదుఃఖావేశంబున. 278

—తారావిలాపము.—

ఉ. వాలినిఁ గౌఁగిలించుకొని వల్లభ యంగదు నీకుమారు ని
ట్లేల ప్రియంబుతోఁ బిలువ వేటికి శోకము మానిపింప వి
ట్లేల సుతుండు నేలఁ బడి గోడ్వఁగ నక్కున గ్రుచ్చి యెత్తి వి
బ్బాలకుఁ డింక నెవ్వరికి బంటయి కొల్వఁగ నేర్చు నక్కటా. 279

చ. కదనమునందు జర్జరితకాయుఁడ వై యురురక్తపూరముల్
ప్రదరముఖంబునన్ వెడల బాహుబలం బఱి బాణవేదనం
బొదవఁగ నేలఁ గూలి యిటు లుండఁగఁ జూచుచు నున్నదాన నా
హృదయము వేయివ్రక్క లయి యీల్గను దైవమ యేమి సేయుదున్. 280

క. తగ దనక యనుజుభార్యం, దెగువ మెయిం జెఱిచి తీవు ధృతి సెడి తోఁబు
ట్టువుఁ బురము వెడల నడిచితి, పగగొని యాఫలము నిన్నుఁ బడవైచె నిటన్.

వ. అని విలపించి సుగ్రీవుం గనుంగొని. 28

మ. అని నీయగ్రజు వాలి నర్కసుత నేర్పారంగ శాసించి తిం
క నశంకంబుగ సాధ్య మయ్యె రుమతోఁ గామోపభోగంబు ల
త్యనురాగంబునఁ బొందుచుం బ్లవగరాజ్యం బేలు దుఃఖించుచు
న్ననుం దోడిసపత్నులం గని మదిన్ నందింప కాసక్తితోన్. 283

వ. అని పలికి దుఃఖావేశంబున. 284

చ. తనపతిపాదమూలమున దైన్యముతోఁ బడి తార యేడ్చుచున్
వనచరనాథ నీవెనుక వచ్చెదఁ బాయఁగఁ జాల నిన్ను నా
ఘనతరమాంసఖండములు కాకులు గ్రద్దలు జంబుకాదులుం
దనియ భుజింపఁ బ్రాణములు దద్దయు సమ్మతి నీకు నిచ్చెదన్. 285

చ. తనప్రియపుత్త్రుఁ డంగదుఁడు దైన్యము నొందఁగ డించి నాథుతో
ననుగమనంబు సేయు టిది యర్హము గా దని ప్రాకృతాంగనల్
కనుకని నాడ నిమ్ము చనఁ గాఁ బతితోడిద నాకు లోక మ
త్యనుమతుఁ డైనఁ గాక ఖలుఁ డైనను నాథుఁడ లోక మింతికిన్. 286

క. జనకునితో సోదరుతోఁ, దనయునితోఁ దాతతోడ దగుమైత్రిం జ
చ్చినసతికిం బతితోఁ జ, చ్చినగతిఁ గైవల్యపదము చెందం గలదే. 287

క. జనని యొకయెగ్గు సేసినఁ, దనయుఁడు గోపించుఁ గాంత తనతోఁ గోపిం
చినఁ బ్రియపడుఁ బతి యిటు చెప్ప నిలన్ సతికిఁ బతిఁ బోలుబంధుఁడు గలఁడే.

వ. అని పలికి తనభూషణంబులు పుచ్చి త్రోలంగవైచి యప్పుడు భూషణవిహీన యై
చంద్రునిం బాసినశర్వరియుంబోలె బాష్పసంరుద్ధనయన యై యుపరాగయుక్త
రోహిణియుంబోలె విలసిల్లి దివినుండి పడినట్లు నేలం ద్రెళ్లి పాంసుదూషిత
సర్వాంగి యై యొడ లెల్ల ధూళి బ్రుంగఁ బొరలి యేడ్చుచు మఱికొంతదడవు
నకు లేచి సుగ్రీవునిం జూచి యధికరోషావేశంబున. 289

క. పతివధయ శస్త్రవధ సతి, కతివకుఁ బతి లేనిజీవ మది యేటికి నా
పతిఁ జంపితి నీచేఁ జ,చ్చితి నేనును నీవు బ్రదుకు సేమముతోడన్. 290

క. అని తార పల్క లజ్జా,వనతాననుఁ డై మనంబు వందఁగ నిలఁ గ
న్గొనుచు మఱుమాట వలుకక, యినతనయుం డూరకుండె నెంతయు భీతిన్.

వ. అప్పు డాతార వనచరస్త్రీలు బహువిధంబుల బోధింపఁ గొంత సహించి క్రమ్మఱ
దుఃఖం బెత్తి వాలి నాలింగనంబు చేసి యంతర్గతంబున. 292

క. సంగతజాతాంగపరి, ష్వంగాంచితసుఖముకంటె శవ మై యి ట్లు
న్నం గాంతునియంగపరి,ష్వంగము గావించు టధికసౌఖ్యము నాకున్. 293

వ. అని పలికి. 294

క. నీమానము నీగుణములు, నీమన్ననతోడిచూపు నీమధురోక్తుల్
నీమందస్మితవదనము, నీమోహముఁ దలఁచి మనము నీఱుగఁ జొచ్చెన్. 295

వ. అని విలపించి రామచంద్రు నుద్దేశించి తార యి ట్లనియె. 296

—తార రాఘవుని శపియించుట.—

మ. పరుతోఁ బోరఁగఁ బోంచి నావిభునిఁ జంపం బాడియే నీకు లా
వరి వైనం బొడసూపి కయ్యమున నిల్వం జూచి గోశ్శక్తిమైఁ
బరఁగం జంపఁగ రాదె నీ కహిత మాపాదించెనే యీకపీ
శ్వరు నిష్కారణ మేల చంపి తతిదోషం బిట్లు గావింతురే. 297

క. వనమున వన్యాశను లయి, యొనరఁగ మనువారి రామ | యూరక చంపం
జను నె మహాత్ములు వనితల, వనచరుల నధర్మ మనుచు | వధియింప రిలన్.

తే. ఇత్తెఱఁగు దోష మగుట నీ | వెఱుఁగకునికి, వాలిపాలియభాగ్యంబు | వాలిపత్ని
నయిననానోముఫలము గా | కరసిచూడ, నిజము నీ వేమి సేయుదు | నృపవరేణ్య.

క. నరవర యాకులకొఱకు, న్వరఫలయుతచూతతరువు | నఱకఁగ నగునే
ధరణిజతోడనె నీసురు, చిరపుణ్యగుణమ్ము లెల్లఁ | జెడిపోయె నొకో. 300

ఉ. అక్కట నీవు వానరస | హాయము గోరిన వాలి పంపఁడే
దిక్కుల కెల్ల వానరుల | దిగ్గునఁ దాఁ జని భూరిశక్తిమై
రక్కసులన్ బలాఢ్యుఁ డగు | రావణునిన్ వధియించి సీత నీ
వక్కజ మంది చూచి ముద | మందఁగ ముందటఁ దెచ్చి పెట్టఁడే. 301

క. పోలఁ బతివ్రతఁ గావున, నోలిం బోలియన్ శపింప | నోపుదు నీ వి
ట్లాలిం గోల్పడి వగలం, గ్రాలెదు నిను వేఱ యేల | కడఁగి శపింపన్. 302

చ. నరవర యి ట్లకారణమ | నాపతిఁ జంపితి గాన యీవు బం
ధురభుజశక్తితో మహిజఁ | గొనివచ్చిన సీత నీకడం
జిరతర కాల మింపుగ వ | సింపక నీ వతిదుఃఖపాటుతో
నెరియుచు నుండ భూమిఁ జొర | ని మ్మనుచున్ శపియించెఁ గన్కతోన్. 303

వ. అట్లు శపియించి దుఃఖించుచు నేలంబడి పొరలి యేడ్చుచు బహుప్రకారంబుల.

చ. అడలుచుఁ దార వాలిశిర | మంకమునం దిడి చూడ్కి బాష్పముల్
వడియఁగ నేడ్చుచున్న మఱి | వాలి ప్రియాంగనరోదనంబు లే
ర్పడ విని నేత్రముల్ దెఱచి | పత్నిఁ బ్రియాత్మజు దీనవక్త్రునిం
బొడగని దుఃఖ మంది రఘు | భూపతిఁ జూచి యుదగ్రకోపుఁ డై. 305

వ. అప్పు డధికదుఃఖితుం డై వాలి ప్రాణాంతకరం బైనవేదన సహింప లేక పరుష
వాక్యంబులతో రామచంద్రున కి ట్లనియె. 306

క. శమమును దానము ధర్మము, క్షమయును బటువిక్రమంబు | సత్యంబును శీ
లము దుర్జనశిక్షయు భూ,రమణునకుం గలుఁగ వలయు | రాజితగుణముల్.

వ. వనమృగంబు లగుమాకీగుణంబులు వలదు గాని మీబోఁటిరాజులకు వలవ

నీయందు ధర్మగుణంబు లేశంబును లేదు నిజవ్రతభ్రష్టుండ వై పరహింస సేయం
దొడంగినవాఁడ వని పలికి వెండియు. 308

చ. కనకము వెండియుం బసుసి కాయము భూమియు వైరమూలముల్
వనములఁ గాయ పండు దిను వన్యమృగంబుల మేము మాయెడ
ధనఫలలాభ మొంద దిటు నన్ను నకారణ మేల నిర్దయన్
హననము సేసి తీవు ముని యైనమహాత్ముఁడు హింస సేయునే. 309

సీ. ధర్మక్రమంబున ధరణిఁ బాలించుచు, భరతుండు మృగపక్షినరులఁ గూర్చి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, జేకొని సమవృత్తిఁ జేయుచుండు
నెల్లవానరవీరు లేనును భరతాజ్ఞ, యెడపక వర్తింతు మెల్ల చనఁగఁ
దప్పు గల్గిన మమ్ముఁ దగవుతో భరతుండు, దండింప మాకొడయుండు గాక
నీవు రాజ్యంబు సెడి వచ్చి నిక్కమైన, తపసిగతి జటావల్కలధారి వగుచు
నడవినుండి యర్థపథంబు విడిచి నన్నుఁ, గడఁగి శిక్షింప నీ కేమి కారణంబు.

క. రామావిరహాతురతను, గామాతురచింత నొంది ఘనతరధర్మం
బేమియుఁ గాన కధర్మము, గామించి యొనర్చి తీవు కడు దుర్బుద్ధిన్. 311

వ. అని పలికిన నవ్వాలితో రామచంద్రుం డి ట్లనియె. 312

క. జనకుఁడు జ్యేష్ఠభ్రాతయు, ఘనవిద్యాప్రదుఁడు ధర్మకార్యములయెడన్
జనకసమానులు తమ్ముఁడుఁ, దనయుఁడుఁ బ్రియశిష్యుఁడును సుతప్రతిమానుల్.

క. లౌకికమును ధర్మంబును, గైకొన కీ వనుజుభార్యఁ గామాంధుఁడ వై
చేకొంటి వాయఘంబున, నీ కీవిధి వచ్చెఁ గ్రూరనిశితాస్త్రమునన్. 314

శా. నిన్నుం జంపఁ బ్రతిజ్ఞ వానరసభన్ నిక్కంబుగాఁ జేసితిన్
నిన్నుం దున్మక నాకుఁ బోవ నగునే నెయ్యంబు గావించితిన్
ము న్నే నర్కజుతో వయస్యునిపనిన్ మోదంబుగాఁ దీర్ప కు
న్న న్నా సౌహృద మేల దుష్టచరితు న్మన్నింపఁగా వచ్చునే. 315

వ. అది గావున రాజులకు దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనంబు లర్హకృత్యంబులు నిన్నీ
విధంబున వధించుట యర్హంబు మనఃఖేదంబు విడువు మదియునుం గాక. 316

క. భరతుండు దురాచారులఁ, బొరిగొను మని నన్నుఁ బంపఁ బూని తదాజ్ఞం
బరఁగ నిట వచ్చి తగవునఁ, బరిమార్చితి నిన్ను ననుజభార్యాపహరున్. 317

వ. అని యిట్లు రామచంద్రుండు ధర్మార్థయుక్తంబుగాఁ బలికిన నిరుత్తరుం డై మంద
బుద్ధియు నష్టసర్వేంద్రియవర్తనుండు నవశుండు నై యూర్పులు పుచ్చుచు నం
గదసుగ్రీవులం జూచి యధికరోదనంబు సేయుచు మెల్లనియెలుంగున వాలి
తమ్ములవిందుచూలిం గనుంగొని. 318

—వాలి తారాంగదులనుగూర్చి సుగ్రీవునితో నొప్పగింతలుపెట్టుట.—

క. కంఠగత మయ్యె జీవము, కుంఠిత మయ్యెడును రామ ఘోరప్రదరో

ల్లుంఠితదోషుఁడనై వై, కుంతమునకు నరుగువేళ । గూడెఁ నాకున్. 319

సీ. భానుజ రాజ్యంబుఁ । బ్రాణము సర్వస్వ,మును డించి సురపురం।బునకుఁ బోవు
చున్నాఁడఁ గపిరాజ్య।ము న్నాపుర శ్రీలఁ, గై కొమ్ము కామాంధ।కార మడర
దగవును ధర్మంబుఁ । దలఁపక తమ్ముఁడ, నీ కెగ్గుఁ జేసితి । నీచబుద్ధి
నాతప్పు సైరించి । భ్రాతృసౌహార్దంబు, నామీఁదఁ బాటించి । నడవు మింకఁ
దొరఁగుబాష్పధారలమోము । దొప్పఁదోఁగ
వగలు మిగులంగ నేడ్చుచు । వసుధ వ్రాలి
ధూళిధూసరగాత్రుఁ డై । చాలఁ దూలి
యున్నవాఁ డంగదునిఁ గంటె । యుల్ల మెరియ. 320

శా. ఈతారాసుతుఁ డైనయంగదు సుఖా।న్వితాత్ముఁ గా నిగతిం
బ్రీతిం బెంచితి నింతకాలము కడుం । బెంపొందఁ బ్రాణప్రియుం
డీతం డెంతయు నాకు నర్కసుత నీ । వీపట్టి నామాఱుగాఁ
జేతోదుఃఖము వాయ గారవమునం । జేపట్టి రక్షింపుమీ. 321

క. ఈతఁడు మత్సదృశబలా, న్వితుం డీతనికి నీవ । యెప్పుడు నింకన్
దాతవు నేతవును బరి, త్రాతవు యువరాజుఁ జేయు । తగ నీపుత్రున్. 322

ఉ. రాముఁడు రావణుం గెలిచి । రాజస మొప్పఁ బరాక్రమంబునన్
భూమిజఁ దోడితే నటకుఁ । బోయినయప్పుడు నీవు చూడ సం
గ్రామములోన నీకుఁ గడుఁ । బ్రాపయి ముందట వీఁడు రాక్షస
స్తోమముఁ ద్రుంచి వైచి యతి।దోర్బలసంపద వాలెడుం దగన్. 323

క. ఈతార సుషేణుని సుత, యాతతజపశీల సువ్ర।తాన్విత పరఁగన్
నీతిపరురాలు గావున, నీతార సుబుద్ధి నడపు । మెడపక యెపుడున్. 324

క. రాముఁడు పంచినకార్యం, బేమఱ కటు సేయు వేగ । మెంతయు వేడ్కం
దామసమునఁ దత్కార్యం, బేమఱినను నన్నుఁబోలె । హింసించుఁ జుమీ.

వ. అని యిట్లు పలికి రామచంద్రుం గనుంగొని. 326

క. కరములు మొగిడిచి భక్తిని, శిరమునకుం జేర్చి మ్రొక్కి । సీతేశునితో
వరమతి నంగదుకొఱకుం, దరుచరపతి యైనవాలి । తగ నిట్లనియెన్. 327

—వాలి యంగదుని రామున కొప్పగించి మృతుం డగుట.—

క. ఘనుఁడు సుదారకులుండును, ననుపమభుజబలుఁడు నైన । నతిదుఃఖము పొం
దినఁ గృపణుఁ డగుచు నుండును, జనవర యటు గాన నేను । సమసినమీఁదన్.

క. ఘనతరశోకముపా ల్పడి, యనిశము నాసుతుఁడు గృపణుఁ । డై యుండఁ గలం
డని యెంతయు శోకించెద, మనమున నిట నాదుకొఱకు । మఱుఁగ నరేంద్రా.

క. నానందనుఁ బ్రియమున మును, గానక మన నింకఁ బాప।కర్ముఁడు దివముం
గాననివిధమున నంగదుఁ, గానక పో నకట నాకుఁ । గాలం బయ్యెన్. 330

క. నరవర లోకుల కెల్లను, శరణుండ వగునీవ దిక్కు సమ్మతి నాకుఁ
వరసుతుశోకము వాయఁగఁ, గరుణ రక్షింపుమయ్య కారుణ్యనిధీ. 331

వ. అని తనతనయు నప్పగించి వాలి యన్నరేంద్రుతో మఱియు ని ట్లనియె. 332

క. కనకశతపత్త్రమాలిక, యెనయఁగ నా కింద్రుఁ డిచ్చె నీమాలిక సే
కొను నీవొండెను నీయను,జున కిమ్మొండెఁ దగ నిమ్ము సుగ్రీవునకున్. 333

వ. అని పలికిన రామచంద్రుండు ముదం బంది యింద్రనందనుం జూచి నాశరంబు
నం బావనుండ వైతి వింక మహేంద్రలోకంబున కరుగు మని పలుకఁ దత్ప్రసా
దంబునకుఁ బ్రహర్షించె నప్పుడు రాముండు సుగ్రీవ నీ వీకాంచనమాలిక దాల్పు
మన నారామునియానతియు సుత్రామతనూభవునసుజ్ఞయుం బడసి హేమమా
లిక తామరసాప్తసూనుండు ధరియించె ననంతరంబ వాలి యంగదు నూరార్చి
దుఃఖంబు దీర్చి ప్రియంబున ని ట్లనియె. 334

చ. ఇనజునిచిత్తవృత్తిఁ జరియింపుము నిన్నతఁ డేనుబోలె మ
న్ననఁ దగఁ బ్రోచుఁ దద్రిపుజనంబులసన్నిధి నుండ కర్కనం
దనునకు నర్థసంగ్రహ మొనర్పు మొగిఁ సుఖదుఃఖముల్ క్రమం
బున నిను దేశకాలములఁ బొందినఁ జేకొను మొక్కరూపునన్. 335

వ. కుమారా నీ వింక నామీఁదిభక్తియు మోహంబును జాలించి దుఃఖం బుడుగు
మని యూరార్చె నంత న వ్వాలికి. 336

క. కనుఁగవఁ జీఁకటి గవిసెను, మనమున మఱపొదవె నెలుఁగు మందంబయ్యెన్
విను టుడిగె నవశ మయ్యెం, దను వసువులు సంచలించెఁ దల్లడ మొదవెన్.

వ. అప్పుడు రామునిబాణంబు ప్రాణంబులు వెఱుకఁ గన్నులు తేలగిలవైచి తీక్ష్ణ
రదనంబులు గానంబడ వాలి వివృతాననుం డై జీవంబులు విడిచెఁ దదనంతరం
బ సకలవనచరులును హాహాకారంబులు సేయుచు నధికదుఃఖంబుల విలపించిరి
తార మృతుం డయినపతిం జూచి నేలం బడి పొరలి యాలింగనంబు సేసి ముఖా
స్వాదనంబు సేయుచు నధికశోకంబున హానాథ హావీరవరేణ్య హాకపిశేఖరా
యీవిషమరణతలంబున నీ వొక్కరుండవు పడి యున్నవాఁడవు ఋక్షవానరు లనే
కులు నిన్నుం బరివేష్టించి దుఃఖించుచున్నారు నన్ను నంగదు సుహృజ్జనుల నేల
సంతోషపఱుపవు నీపుత్త్రుం డయినయంగదుండును భృత్యామాత్యులుఁ జు
ట్టాలునధికశోకంబునవిలపించుచున్నారు మమ్ము నెఱుంగవేల లెమ్మనుచుం బలికె.

సీ. అంగదుచే వింటి నధిప సుగ్రీవుఁడు, కాకుత్స్థశరణంబు గనియె నంటి
రాముప్రాపున నిన్ను రవిజుఁ డాజికిఁ బిల్వ, వచ్చినవాఁడు పో వలవ దంటి
నారాముతో సంధి యలవడఁ గావించి, భయ మేది నెమ్మది బ్రదుకు మంటి
రాముండు నీచేత రణమునఁ జిక్కఁడు, శక్రముఖ్యులకు నసాధ్యుఁ డంటి
మనఁగ నాబుద్ధి వినక నా మన్నిగొంటి, వింక నీశోకవారాశి నెట్లు గడతుఁ

దిక్కుమాలితినింక నేదిక్కు సొత్తుఁ,గుటిలదైవంబు నిన్నుఁ ద్రెక్కొనియెనకట.

క. ననిచిన ప్రియుఁడవు భర్తవు, ననుపమబంధుఁడవు నాకు । నయ్యును నిటు న
న్ననాథఁ జేసి యెక్కడికేఁ, జనునే దిగవిడిచి పోవ । శక్రతనూజా. 340

క. తనవిభుఁడు లేనికాంతను, ధనధాన్యసమృద్ధ నైనఁ । దగుపుత్రిణి నై
నను విధవ యండ్రు ధాత్రీ, జను లీకష్టంపుమాట । సైఁపఁగ వశమే. 341

క. ఘనశరము నాటి నీయుర, మున నున్నను నాకు నిన్ను । మోవఁగఁ జన్నుల్
మొనలెత్తఁగ గాఢాలిం, గన మొనరింపంగ రాదు । కామం బొదవన్. 342

సీ. నాదిక్కుఁ జూడవు । నాకంటెఁ బ్రియురాలె,యుర్విఁ గౌఁగిటఁ జేర్చి । యున్నవాఁడ
వీల్గి యుండియు మాన । విలమీఁదిమోహంబు, న న్నేల విడిచితి । నాథ నీవు
తనయుఁ డంగదుఁడు మ్రొక్కినవాఁడు దీర్ఘాయు,వగుమనిదీవింపు । మాదరమునఁ
బరదేశ మేఁగెదు । పట్టి నక్కునఁ జేర్చి, యెలమి మూర్ధఘ్రాణ । మేల సేయ
వకట పైఁబడి తమక మే । పార మున్ను, నన్నుఁ గౌఁగిటఁ జేర్చుచు । నలమికొందు
విప్పఁ డేఁ బయిఁబడి మాన । మేదియున్న,నలమియాలింగనముచేయ । నలర వేల.

వ. అని బహుప్రకారంబుల విలపించుచున్న. 344

క. నీలుం డాలో బలువిడి, వాలియురస్థలము నాటి । వఱలెడునత్యా
భీలశరంబును బెఱికెను, సాలాన్వితమైనక్రూర । సర్పముఁ బోలెన్. 345

క. వనచరపతిమెయి నాటిన,సునిశితశర మపుడు వెలిఁగె । సురుచిరరుచితోఁ
దనరెడు వర్షాగమమున, ఘనగూఢోదిత తటిత్ప్ర । కాశముభంగిన్. 346

క. ఉరుతరబాణక్షతమునఁ, దరుచరపతిమేన రక్త । ధారలు వెడలెం
బొరి వర్షము గురియఁగ భూ, ధరమున వడి వెడలుధాతు । ధారలువోలెన్. 347

చ. తనపతిమోము బాష్పజల । ధారలఁ దోఁగఁగఁ దార యేడ్చుచుం
దనయునిఁ జూచి పుత్ర గుణ । ధామ దివంబున కేఁగెడున్ భవ
జ్జనకుఁడు నీవు మ్రొక్కు మనఁ । జయ్యన లేచి యతండు భక్తి మిం
చినగతి గోత్రనామములఁ । జెప్పుచు మ్రొక్కెఁ బదావలంబియై. 348

వ. అప్పుడు తార వాలి నాలోకించి. 349

ఆ. సంగరాధ్వరంబు । సమ్మతిఁ గావించి, నాథ ధర్మపత్ని । నన్ను డించి
శాతరామబాణ । జలమున నవభృథ, స్నాన మాచరింపఁ । జనునె నీకు. 350

క. మందన్ బెబ్బులి వ్రేసినఁ, గొందలపడి తెగినయట్టి । గోవత్సముపో
లెం దెగిననిన్ను నేనును, నందనుఁడును బలసి నిలిచి । నారము వగలన్. 351

క. శూరునకుఁ గన్య నీఁ జన, దారయ మృతిఁ బొందు శూరుఁ । డన వేగమ యే
శూరునకుఁ బత్ని నై శుభ, గౌరవ మెడలంగ విధవ । గాన కపీంద్రా. 352

తే. సమరమున నీవు మాయావిఁ । జంపినపుడు,చాలనీవిక్రమముచూచి । నంతసమున
విబుధవిభుఁడు నీ కిచ్చెను । విజయశీల, కనకమాలిక నీమెడఁ । గాన నిపుడు.

క. ఆజి న్నీల్గిన నిను, రాజశ్రీ వాయ దనఘ రాజిల్లెదు నం
భోజాప్తుఁ డస్తమించిన, రాజితకనకాచలంబుప్రభయుం బోలెన్. 354

ఉ. ఇక్కడఁ బ్రాణముల్ విడిచి యే దివి కేఁగెదునిన్ను వెన్కొనన్
నిక్కము నీవు నన్ విడిచి నీకృతపుణ్యఫలానుభూతి కిం
పెక్కినయన్యలోకముల కేఁగిన నక్కడ నిట్టు లొంటిమైఁ
జిక్కఁ గదయ్య నన్నుఁ గృపఁ జేకొని పాయక యుండుదే యటన్. 355

క. నీవు నను డించిపోయిన, నీవెంటనె నన్నుఁ బాసి నినుఁ బొందెను నా
లావణ్యశుభశ్రీ లటు, గావున ననుఁ బాయఁ జనదు కపికులవర్యా. 356

ఉ. ఇన్నివిధంబులం బిలువ నే మన వాదటఁ జూడ వప్రియం
బెన్నఁడుఁ జేయ నీకు హిత నే నయి యుండుదుఁ దప్పు గల్గినన్
నన్ను క్షమింపు నాథ సురనాథతనూభవ యింక వేగ మ
త్యున్నతపుణ్యు లొందెడునదుత్తమలోకముఁ బొందు సమ్మతిన్. 357

వ. అని యి ట్లనేకప్రకారంబులం దార విలపించుచున్నసమయంబున. 358

క. వాలి మృతుఁ డవుట పోలఁగ, నాలో లక్ష్మణుఁ డెఱింగి యర్కజుతోడన్
బాలుఁడువోలెం దాలిమి, మాలితి విది యేమి యకట మఱేఁగెద వింకన్.

—❀ సుగ్రీవుఁడు వాలికి దహనాదికృత్యంబు లాచరించుట. ❀—

క. తారాంగదులకు శోకము, వారింపుము వారు నీవు వాలి దహింపుం
డారఁగ నీపురి నేయియు, భూరీంధనవస్త్రగంధపుష్పచయాదుల్. 360

వ. వేవేగ మఱియు వలసినయవి దెప్పింపు మనుచు హనుమంతుం జూచి పావనీ
నీవు వివిధవస్త్రమాల్యఘృతతైలాదినమస్తవస్తువు లెల్లఁ దెమ్ము తారుండ నీవ
శీఘ్రంబ శుభశిబికం గొనిరమ్ము ఘనుం డయినవాలిని మోవంజాలులావరు లగు
మేటివానరు లాయత్తపడుం డని పలుకం దన్నియోగంబునఁ దారుండు గుహ
సొచ్చి శిబిక గొని వేగ మేతేర నప్పుడు వాలిని వస్త్రగంధమాల్యభూషణాలం
కృతుం జేసి యధికదుఃఖంబున శోకించుచు సుగ్రీవాంగదు లాకపీంద్రు నెత్తి
కొని తెచ్చి శిబికయందుఁ బెట్టి కొనిపోవుచు నడుమ భూమిని శిబిక యుక్త
క్రమంబున డించి యెత్తికొనుచు నంగదసహిత లై తారాదికాంతలు రోదనం
బులు సేయ సుగ్రీవుండును సకలభృత్యామాత్యులు నడలఁ దదీయరోదనధ్వా
నంబు లాకర్ణించి సకలవానరస్త్రీలు గుహ లెల్లఁ జెలంగ నధికాక్రందనంబులు
సేయ విహితక్రమంబున వాలివిమానంబు గొనిపోయి పర్వతావృతం బయిన
గిరినదీపులినంబున శుద్ధకాంతస్థలంబున శిబిక డించి రప్పు డాతార పతిం జూచి
యవ్వాలిమస్తకంబు దనతొడలమీఁద నిడికొని యధికదుఃఖంబున. 361

ఉ. అక్కట నన్ను నీసుతుని నంగదు నీప్రియ లైనకాంతలం
దక్కినబంధుమిత్రులఁ బ్రధానుల భృత్యులఁ బట్టణంబుఁ బెం

పెక్కనరాజ్యసంపదల నిక్కడ డించి సురేంద్రపుత్ర నీ
వెక్కడఁ బోయె దొక్కఁడవు నే నెటు పాయుదు నింక వల్లభా. 362

వ. ఏ నెన్నివిధంబుల నిన్నుం బాయఁజాల నంగదుని మిత్రామాత్యభృత్యవర్గంబును వీడుకోలుపు మీయభిరామారామంబుల నీవును నేనును రతిలీలలం దేలుద మనుచు బహుప్రకారంబులం బలవించునత్తారను వానరస్త్రీలు దోలంగం గొని పోవ నప్పుడు సుగ్రీవాంగదులు వాలిం జితిమీఁదం బెట్టి యుక్తక్రమంబున దహించి బంధుమిత్రామాత్యభృత్యవర్గంబులతోడ వాలిపూర్వపరాక్రమంబు లుగ్గడించుచుఁ బంపాసరోవరంబున కేఁగి కృతస్నాను లయి యార్ద్రవస్త్రంబులతోడఁ దిలోదకవిధానంబు లాచరించి రామచంద్రుపాలికిం జనుదెంచిన రాముండు వారినూరార్చి పురంబున కరిగి వాలికి దశాహతంత్రంబులుఁ బారలౌకికాదికృత్యంబులు నడపు మనిన సుగ్రీవుండు రాఘవానుమతి నట్ల చేసి పూతస్నాతుం డయి యంగదుండును దానును నఖిలవానరపుంగవులును భయభక్తులతో రఘుపుంగవుపాలి కేతెంచి దండప్రణామంబులు సేసి కరకమలంబులు మొగిచికొని బ్రహ్మ ముందటిఋషులునుంబోలె నుండి రాసమయంబున. 363

క. బాలార్కముఖుఁడు గాంచన, శైలసమాంగుండు వాక్యచతురుఁడు నగువా
తూలతనూజుఁడు రఘుభూ, పాలున కిట్లనియెఁ బ్రీతిఁ బ్రాంజలి యగుచున్.

శా. శుష్కారింధనదావపావక రఘుక్షోణీశ నీప్రాపునం
గిష్కింధాపురరాజ్యముం బడసె సుగ్రీవుండు లక్ష్మీశుభా
విష్కారం బెసఁగన్ సమస్తకపులున్ వే గొల్వ నుగ్రాంశురో
చిష్ణుం డై విలసిల్ల నర్హపదుఁ డై చెన్నారు చున్నాఁ డిలన్. 365

మ. కృతనిష్ఠం బరలోకసత్క్రియలు భక్తిన్ వాలికిం జేసి స
మ్మతి సుగ్రీవుఁడు మంత్రతంత్రములఁ బూతస్నాతుఁ డైనాఁడు త
త్పితృపైతామహ మైనరాజ్యమునకుం బెంపొంద లక్ష్మీసమ
న్వితుఁగాఁ బట్టముగట్ట నిచ్చఁ బురికిన్ విచ్చేయు భూనాయకా. 366

వ. అని హనుమంతుండు పల్కిన రామచంద్రుండు సుగ్రీవున కిట్లనియె. 367

మ. జనకాజ్ఞం బదునాలుగేండ్లు చన నిష్ఠం గానలం దుండి యే
ప్పున మీఁదన్ మఱికాని గ్రామనగరంబుల్ దూఱ నీ వింక శో
భన మందం బురి కేఁగి పౌరు లలరం బట్టాభిషిక్తుండ వై
మునయుం బారఁగ నర్కపుత్ర యువరాజుం జేయుమీ యంగదున్. 368

క. పోలంగ వానకాలము, నాలుగుమాసములు గడచనక శత్రుని ని
ర్మూలము సేయఁగఁ బయిఁ జనఁ, గాలము గా దింకఁ గార్తికమ్మగుదాఁకన్.

క. సరసిజకువలయపరిమళ, భరితామలసలిలయుతయుఁ బరిహృతపవన
త్వరయు నగునీగిరిస్ఫుర, దురుగుహ లక్ష్మణుఁడు నేను నుండెద పొలమిన్.

—సుగ్రీవునిపట్టాభిషేకము.—

వ. నీవు కిష్కింధ కేఁగు మివ్వానకాలంబు చనునందాఁక నెమ్మది నుండి యంతమీఁద శత్రుని సాధింప సమస్తసేనాసమన్వితుండ వై యే తెమ్ము పొమ్మనుచుం బలికిన రామభద్రునకు దండప్రణామంబులు సేసి సకలవానరవీరులు బలసి తన్నుఁ గొలువ నుద్దీపితధ్వజపతాకాభిశోభితంబును నానావర్ణతోరణాలంకృతంబును వివిధకుసుమవిసరవిలసితరాజమార్గంబును బంచమహాశబ్దభరితంబును బరమమంగళద్రవ్యశోభితంబును నగుకిష్కింధాపురంబు సొచ్చి సకలవానరులు జయజయధ్వనులతో దండప్రణామంబులు సేయ వారి నందఱ నాదరించుచు వాలియంతఃపురంబు సొచ్చి వెడలె నప్పుడు సుగ్రీవుని నఖిలవానరవీరులు నింద్రునికి నమరులుం బోలె నభిషేచనంబుసేసి సింహచర్మంబు నించినభద్రాసనంబుపయి నునిచి భూసురోత్తములను వస్త్రమాల్యాలంకృతులం జేసి మణికనకాదివస్తువులఁ దనిపిన వారునుం గుశపరిస్తరణంబుసేసి యర్చన లెసంగ నగ్నిప్రతిష్ఠాపనంబుసేసి విహితహోమద్రవ్యంబుల మంత్రతంత్రపూతంబుగా హోమంబు సేసి గంధమాల్యవస్త్రలాజసువర్ణాక్షతాలంకృతంబులును బుణ్యనదీనదసముద్రోదకపూర్ణంబులు నగుసువర్ణకలశంబులు రెండు ముందట ధాన్యవేదికల నిలిపి వివిధాశీర్వాదమంత్రపూతంబులుగాఁ బుణ్యాహవాచనంబులు సేయఁ గెలంకుల వారకాంతలాడుచుం బాడుచుండఁ బంచమహాశబ్దంబులు చెలంగ మణిగణకనత్కంకణనిక్వణనంబులు సేయుచుఁ బుణ్యకాంతలు దమకుచకుంభంబుల బెరయుసువర్ణకుంభంబులఁ బుణ్యపావనోదకంబు లందియ్య గజగవయగవాక్షగంధమాదనమైందద్వివిదసుషేణజాంబవంతులు వసువు లింద్రునిం బోలె సుగ్రీవు నభిషేకంబుసేసి రప్పుడు పట్టాభిషిక్తుం డయినసుగ్రీవునకు హేమదండమండితం బైనధవళచ్ఛత్రంబు పవనసుతుండు పట్టె నలుండును దారుండునుం గనకరత్నమయంబు లైనచామరంబులు వీవం దొడంగి రివ్విధంబున రాజ్యాభిషిక్తుం డయినభానునందనుండు వాలినందనుం డైనయంగదుని సమ్మదంబున నాలింగనంబు సేసి రఘుపుంగవు నానతిక్రమంబున యౌవరాజ్యపట్టం బంగదునికిం గట్టె నప్పు డఖిలవానరులు నాతగవునకు సంతోషించి సుగ్రీవుం బ్రశంసించి రభిమతంబున. 371

క. భూపాగ్రణి యగురాముని, ప్రాపునఁ గపిరాజ్యపట్ట§బద్ధుం డై తా
రాపరిణతుఁ డై కిష్కిం, ధాపట్టణ మేలుచుండెఁ § దపనజుఁ డెలమిన్. 372

తే. అంతసౌమిత్త్రితోఁగూడ § సంతసమునఁ, బ్రస్రవణశైలబిలమునఁ § బరఁగుచున్న
రామభూవిభుఁ డానగ § ప్రాంతభూమి, యతిమనోహరలీలల § నలరుచున్న. 373

క. సురుచిరసరిదురుపరిమళ, సరసిజకువలయసరోవి§సరసుమఘనభా
సురవనహిమకరకరశుభ, శరరజనులు పెల్లు వెలయఁ § గామాతురుఁ డై. 374

చ. ధరణిజ నాత్మలోఁ దలఁచి § తద్దయు శోకముఁ బొంది బాష్పముల్

దొరఁగఁగ వెచ్చ నూర్చుచును దుఃఖపరంపర నిద్ర లేక తా
నొరలుచు లేచుచున్ వనట నొందుచుఁ గన్నులు సాము మూయుచుం
బొరిఁబొరిఁ దేటి చూచుచును భూవిభుఁ డుండెను దుఃఖితాత్ముఁడై. 375

వ. ఉన్నయెడ లక్ష్మణుఁ డన్న కిట్లనియె. 376

క. శోకము సర్వార్థంబులఁ, బోకార్చును శోక మాత్మఁ బొందక ముదముం
జేకొని కృతకృత్యుఁడ వయి, కైకొను తేజంబు జయముఁ గడుధర్మంబున్.

చ. ఉరుతరవిక్రమక్రమసముద్ధతిఁ గిట్టి సమస్తలోకము
ల్దిరుగఁగ వైవఁజాలు దవలీలను రక్కసుఁ డొక్కఁ డేఁడ నీ
కరయఁగఁ బంక్తికంఠుని సమస్తసుహృజ్జనపుత్రమిత్రసో
దరపరివారవర్గసహితంబుగఁ ద్రుంపుము కీర్తి వర్ధిలన్. 378

క. నావుడు నతిపథ్యము లగు, నీవాక్యములకు మనంబు నిర్మలమై స
ద్భావముఁ బొందితి శోకముఁ, బో విడిచితి సంతసంబుఁ బొందితి వత్సా.

వ. అనిన సౌమిత్రి తనయన్నను జూచి వర్షాకాలంబు వచ్చె శరత్కాలంబుదాఁక
సైఁచి దండెత్తి పోయి శత్రుని సాధింత మనిన నగుఁగాక యని యనుజనమే
తుండై యగ్గిరి నుండె నంతఁ గతిపయదివసంబులలోన. 380

—వర్షాకాలవర్ణనము.—

మ. ధృతశక్రాయుధ మింద్రగోపయుత మార్ద్రీభూతభూభాగ మూ
ర్జితవాఃపూర్ణసరస్తటాకతటినీశ్రేణీక మానందన
ర్తితకేకిప్రకరం బలక్షితదిశాదిత్యంబు నీలాంబుదా
వృతశైలౌఘము చాతకోత్సవము ప్రావృట్కాల మేపారఁగన్. 381

మ. యమునద్గంగము కృష్ణభూమదిల మబ్జాతున్మనుష్యంబు నీ
లమహీధ్రన్నిఖిలాచలావలి తమాలద్భాజ మిందీవర
త్కుముదశ్రేణి పికద్విహంగము దమస్తోమద్గ్రహార్కప్రభా
సముదాయం బగుచుండె లోక మలఘుశ్యామాభ్రముల్ పర్వినన్. 38

క. తనసుతుపగ నీఁగెడుకొఱ, కనిమిషనాయకుఁడు నిజశరాసనయుతుఁడై
ఘనశరవర్షము గురిసెను, జనపతి యగురాముఁ డాత్మ సంచల మందన్. 38

క. దొరసినక్రొక్కారున భా, సురశాద్వలతలము లోలిఁ జూడఁగ నొప్పెన్
మరకతమణిగణములు భా, స్వరముగఁ దాఁపించి యున్నజగతియుఁ బోలెన్

క. అంతన్ రామక్షోణీ, కాంతుఁడు లక్ష్మణునితోఁ దగఁగ నిట్లనియెన్
సంతసమున దంపతు ల, త్యంతరతుల్ సలుప నీరదాగమ మయ్యెన్. 38

క. ఇనరుచుల సర్వరసములుఁ, బనుపడఁ దిగిచికొని గగనభామిని ధరియిం
చినయష్టమాసగర్భము, గనుపట్టె రసాయనంబు గనియెడు వేళన్. 38

క. ఘనమేఘంబులు వొదివిన, దినమునఁ దేజంబు దూలి దినకరుఁ డున్నాఁ

దనుజుఁడ యురుతరశోక, మ్మొనయంగా మించి యున్న యేనుంబోలెన్. 387

క. తరణికిరణసంతాపిత, ధరణి పయస్సిక్త యగుచుఁ దనరెడుఁ గంటే
విరహపరితాపయుత యై, పొరిఁబొరి బాష్పములు విడుచు భూసుతవోలెన్.

క. లలితశ్యామలజలధర, కలితచలతటిన్మతల్లికలు కడుఁ జూడన్
వెలిఁగెడు రావణునంకస్థలమునఁ జరియించు చున్న జానకివోలెన్. 389

తే. వికసితార్జునకాంచనవిసరభరిత, మైనయిగ్గిరి వర్షధారాభిషిక్త
మగుచునొప్పెడుఁ జాలశాంతారియగుచుఁ, బ్రీతి నభిషిక్తుఁడైన సుగ్రీవుభంగి.

క. నీరదము లావరించిన, మారాక్రాంతజనవిసరమానసహిత లా
నీరాత్రులు నష్టగ్రహ, తారారజనీశ లగుచుఁ దనరెడుఁ జూడన్. 391

క. ఈవర్షాగమమున సు, గ్రీవుఁడు ప్రియసఖులుఁ దానుఁ గ్రీడించుచు ల
క్ష్మీవిభవముతో రాజ్యముఁ, గావించుచు నున్నవాఁడు గతవిమతుండై. 392

క. ఏ నిపుడు రాజ్యహీనుఁడ, నై నాప్రియపత్నిఁ బాసి యస్రులు దొరఁగన్
నానుచు నున్నాఁడఁ గడు, స్దీనత లోఁగొన్నవాహినీతీరగతిన్. 393

వ. అని యిట్లు వగలం బొగిలి పదంపడి రామచంద్రుండు సౌమిత్రిం జూచి సాగ
రం బతివిస్తారంబు గడుదుస్తరంబు మార్గంబులు గడుదుర్గమంబులు రావణుండు
నవార్యశౌర్యుండు వాని సాధింపఁ గడింది వాలిం జంపి సుగ్రీవునితో సఖ్యంబు
సేసితి మాతండు మనకుం బ్రియసఖుండు మనదుఃఖంబునకుం గుందుచుండుఁ
జిరకాలంబు ప్రియపత్నిం బాసి యెట్టకేలకుం గూడినవాఁడు గాన పత్నీసహి
తుండై సుఖంపనిమ్ము మనము చేసినయుపకారంబు చెడ నతని నిప్పుడ బలిమి
రప్పింపవలవదు కాలం బెఱింగి తనయంతన తా నుపకారశీలుండై రాఁగలవాఁ
డనవుడు సౌమిత్రి ప్రీతుండై దేవా మీ రవధరించినట్టిద కార్యంబు భానునంద
నుండు శరత్కాలంబు వోడముటయు నధికసేనాసమన్వితుండై పగఱ సాధింప
మిమ్ముఁ గొల్వ నేతెంచు శరత్సమయంబుదాఁక సైరింపవలయు ననిన నగుంగాక
యని యవ్వనంబున రామచంద్రుండు జానకిం దలపోయుచుండె నంత వానలు
వెలిసె నన్నీరదంబులు శరదాగమనంబు చెప్ప నేతెంచినగతి నతిశుభ్రంబులై
పొడసూపె నాసమయంబున హనుమంతుండు. 394

—హనుమంతుండు సుగ్రీవుని సీతాన్వేషణంబునకుఁ బురికొల్పుట.—

క. ధర్మార్థసౌహృదంబు ల, ధర్మమతిం బోవ విడిచి దర్పకలీలా
కర్మతుఁ డగుచుం గ్రాలెడు, ఘర్మాంశుతనూజుఁ డున్నకడ కేఁగి యటన్.

క. అచ్చరలతోడఁ గ్రీడలు, నిచ్చలు నందనమునందు నెరపుచుఁ బ్రొద్దుల్
పుచ్చు సురేంద్రుఁడుఁబోలెను, మచ్చిక విహరించుచున్నమార్తండసుతున్.

ఉ. రామునిఁ గానఁ బో మఱచి రాజ్యము మంత్రులయందుఁ బెట్టి యు
ద్దామవిలాసకేళిఁ దగఁ దారయుఁ దానును నిచ్చఁ జల్పుచుం

గామసుఖాతిరేకమునఁ గర్జముత్రోవ యెఱుంగకున్నరు
గ్ధాముఁ జేరి మారుతి హితంబును ధర్మముఁ దోఁప నిట్లనున్. 397

ఉ. రాముఁడు నీకు నిత్యచిరరాజ్యము కంటక మాఱ నిచ్చినం
గామితభోగసంపదల గౌరవ మందుచు నున్నవాఁడ వా
రాముఁ డతిప్రభావుఁడు పరాక్రమశీలుఁడు సద్గుణాన్వితుం
డామహనీయకీర్తికిఁ బ్రియం బొనరింపు కృతజ్ఞబుద్ధితోన్. 398

క. మనమున మిత్రుని మఱవక, తనమిత్రహితంబు సేయు తజ్జ్ఞుఁడు రాజ్యం
బును యశముఁ బ్రతాపముఁ గని, జనశేఖరుఁ డై చరించు సర్వశ్రీలన్.

ఉ. కావున నీకు రామమహికాంతుఁడు తద్దయుఁ గూర్చుమిత్రుఁ డా
భూవిభువల్లభ న్వెదకఁ బూనినకాల మతీతకాల మై
పోవఁగఁ జొచ్చె నర్కసుత భూమిసుత న్వెదకంగ వానరేం
ద్రావళిఁ బుచ్చఁగా వలయు నారఘురాముఁడు సంతసింపఁగన్. 400

క. ఇలఁ బాతాళమున నభ, స్స్థలి నంబుధి నాఁకపడక చరియింపఁగ శ
క్తులు గలవానరవీరులు, గల రెన్న ననేకు లేను గల నీపనికిన్. 401

చ. అనవుడు మారుతాత్మజునియాప్తహితోక్తుల కాత్మ నర్కనం
దనుఁడు ముదంబు నొంది నయదక్షుని నీలునిఁ జూచి వానితో
వినతులు దండపాశికులు వేగసమగ్రులు నైనవారి వే
పనుపు ప్లవంగయూథపులఁ బైపయి దిక్కులఁ గూర్చి తేరఁగన్. 402

చ. సరభసవృత్తి నేడుదివసంబులమీఁదటిదాఁక నేవనే
చరుఁ డిట రాక యుండు నతిసాహసుఁ డై మఱి వానిఁ బట్టి ని
ర్భరతరచండదండములపాలుగఁ జేసి వధింతు నంచు నా
తరణితనూజుఁ డేఁగె నిజధామములోనికి నంత నక్కడన్. 403

— సుగ్రీవుండు తన్నుఁ గానరామికి రాఘవుండు చింతించుట. —

శా. సోమస్ఫూర్తికరంబు నిర్మలనదీస్తోమప్రవాహంబు ని
ర్జీమూతంబు నిరస్తకర్దమధరిత్రీకంబు శుభ్రీకృత
వ్యోమాశాంతము ఫుల్లకాశముఁ దుషారోద్గారి యుస్స్రలితో
ద్దామాంభోజసరోవికాసము శరత్కాలంబు గానంబడెన్. 404

క. రాముఁడు వర్షారాత్ర,స్తోమము నొకభంగిఁ గడపి తోయదసమయం
బేమియు లేమియు భూమిజ, రామియుఁ దలపోసి శోకరాగము లెసఁగన్.

క. శరదాగమ మై యున్నది, తరణితనూజుండు రాక తడసెను దారా
తరుణీగురుతరకుచభర, పరిరంభణకామకేళిపరతంత్రుం డై. 406

వ. అని వితర్కించి హేమధాతుభూషితం బైనపర్వతాగ్రంబునం దాసీనుం డై శా
రదశ్రీ నవలోకించి సీతం దలంచి విరహచకితుం డగుచు లక్ష్మణుం గనుంగొని.

క. అలఘుతరవారిధారా, జలముల నిలఁ గలయఁ దడిపి । సస్యావళులన్
ఫలియింపఁజేసి యింద్రుం, డలరెడుఁ గృతకృత్యుఁ డగుచు । నవనీశసుతా. 408
క. హరివానరదర్దురని, ర్ఝరశాఖినినదము లుడిగె । జలధరసమయ
స్ఫురణములు గలయ నడఁగెను, ధరణీపంకంబు లింకెఁ । దటినులు డొంకెన్.
తే. కుసుమితంబులై యొప్పెడుఁ । గోవిదార, పనససప్తపర్ణంబులు । కనకరుచుల
శ్వసనతరళితకాశమం । జరులు గ్రాలు, చున్న వవె మధ్యమదలోల । యువతులట్లు.
క. దళదుత్పలములఁ గుముద, మ్ముల వికసితపుండరీక । ముల సరసులు మం
జులభంగులఁ జెన్నారెడు, లలితశ్రీకలితలై న । లలనలకరణిన్. 411
క. శరదాపగ లల్లనఁ దమ, సురుచిరపులినములు వరుసఁ । జూపెడు నవ్య
స్మరకేళీరంజిత లగు, తరుణులు చూపెడులసన్ని । తంబములగతిన్. 412
చ. దళదరవిందగంధ కుము । దస్మితతారకహార చంద్రికా
మలయజ బంధుజీవకుసు । మస్ఫురితాధర యుల్లసన్నదీ
పులిననితంబబింబ తిల । పుష్పసునాసిక యుత్పలాక్షి ని
ర్మలవిధుమండలాస్య యయి । రమ్యశరన్నవలక్ష్మి యొప్పెడున్. 413
క. అరులపయిన్ రాజులు భీ, కరగతి దండెత్తి పోవు । కాలము వచ్చెన్
హరిసేనతోడ నినజుఁడు, బరవసమున రాక సమయ । భంగము సేసెన్. 414
క. క్షితితనయఁ బాసి శోకా, న్వితమతినై యునికిఁజేసి । యెనఁగినవర్షా
గతమానచతుష్కంబును, శతవత్సరసదృశ మగుచుఁ । జనియెన్ నాకున్. 415
మ. ధరణీరాజ్యముఁ గోలుపోయి ప్రియ । కాంతం బాసి యత్యంతదు
స్తరశోకాగ్ని మనంబు గ్రాఁగఁగఁ బ్రవా । సం బొంది యే నుండఁగా
స్మరకేళీవ్యసనైకచిత్తమున భా । మామగ్నుఁడై నాయెడం
బురుషార్థక్రియ దక్కినాఁడు దినకృ । త్పుత్రుండు కామాంధుఁడై. 41
మ. తరుణిం గోల్పడి రాజ్య మెల్లఁ జెడి చిం । తం బొంది కామార్తుఁడై
పరదేశంబున దుఃఖముం బొదవ నా । పద్యుక్తుఁడై వచ్చి నా
శరణం బొందినఁ గోర్కి దీర్చి నిజరా । జ్యం బిచ్చితిన్ మున్ను నే
శరణం బొందిన నన్నుఁ గైకొనఁడు కీ । శస్వామి దుష్టాత్ముఁడై. 41

—రాఘవుండు కిష్కింధకు లక్ష్మణు నంపుట.—

క. నాలుగు నెలలకు సీతం, బోలఁగ నెల్లెడల వెదకఁ । బుచ్చెద గోలాం
గూలప్రవరుల నని యి, చ్ఛాలాపము లాడి తప్పె । నతిదుర్మదుఁడై. 41
క. కావునఁ గిష్కింధకుఁ జని, నీ వచటం గామకేళి । నిరతుం డగుసు
గ్రీవునితోడను లక్ష్మణ, నావాక్యంబులుగఁ బలుకు । నయనిష్ఠురతన్. 4
ఉ. పాపము సేయ నొండె నతి । బంధురధర్మము సేయ నొండె న
ల్లాపము లాడి సత్కృతి త । లంపక బొంకెడువాఁడు నర్థికిం

జేపడ నంచితోపకృతి చేసినవానికి వాంఛితంబు సం
క్షేపమనస్కుఁ డై తనరఁ జేయనివాఁడును బూరుషాధముల్. 420

క. ఉపకృతుఁ డై యుపకారికి, నుపకారం బిచ్చఁ జేయ కుండుకృతఘ్నుం
డపగతుఁ డైనం దద్గా, త్రపరీతామిషముఁ దినవు క్రవ్యాదములున్. 421

వ. అని మఱియును. 422

శా. ఉద్యజ్జ్వాలత ఘోరఘోషయుత వజ్రోగ్రధ్వనిన్ మ్రోయఁగా
విద్యుత్సంఘముభంగి వ్రాలెదుసమిద్వీరాహితత్రాసనం
పాద్యస్మత్పటుదోర్వికృష్టఘనచాపం బాజిలోఁ జూడఁగా
నుద్యోగింపు యమాలయంబు చొర నీకుత్సాహ మేపారినన్. 423

మ. మదవృత్తిం గడు వాలి వాలి తనకున్ మాఱెందు లే దంచు ను
న్మదుఁ డై యుండఁగ నీకుఁ బూని రఘురామక్ష్మావిభుం డుగ్రుఁ డై
కదనోద్దండత నొక్కయమ్మునన వ్రక్కల్ సేసె నవ్వాలి నా
ప్రదరం బిప్పుడు మొక్కవోదు నినుఁ ద్రుంపం జాలుఁ గ్రొవ్వాఁడిమిన్. 424

మ. జగతీనాథునితోడ నాడిన ప్రతిజ్ఞావాక్యముం జేసి స
త్యగరిష్ఠుండవు గమ్ము రాఘవునమోఘాస్త్రంబునం ద్రెళ్లి వే
గ గతప్రాణుఁడ వై మహోగ్రయమలోకం బేఁగి యచ్చోటఁ బ్రే
తగతిం బొందినవాలిఁ జూడకు సముద్యద్బుద్ధిహీనుండ వై. 425

మ. అని సుగ్రీవునితోడ నాడు చను మం చారాముఁ డుద్వృత్తిఁ బం
చిన సౌమిత్రి మహోగ్రచాపశరముల్ చేఁ దాల్చి యత్యుగ్రుఁ డై
జననాథాగ్రణితోడ ని ట్లనియె నా శాతాశుగశ్రేణిచే
నినపుత్రున్ విదళించెదం దునిమెదన్ హింసించెదం ద్రుంచెదన్. 426

క. అచ్చుగ సీతన్ వెదకం, బుచ్చనియాఖలుని మద్విపులబాణములం
గ్రుచ్చినఁ జచ్చి ప్రియంబునఁ, జెచ్చెర మఱి పుచ్చుఁగాక సీతన్ వెదకన్. 427

క. అనుచును రోషావేశం, బున మండుచు నున్నయనుజు భూవిభుఁడు ప్రియం
బునఁ గనుఁగొని కారుణ్యం, బెనయఁగ శాంతవచనముల ని ట్లని పలికెన్.

క. ఇనజున కె గ్గొనరింపకు, మనుజాఁడ నినుబోఁటిసుజనుఁ డఘముం గావిం
చునె యన్యునిభంగి నఘము, చన నెవ్వఁడు చెఱుచు వాఁడ సత్పురుషుఁడిలన్.

తే. కావునను నీవు సుగ్రీవు గాన నేఁగు, మతనితోఁ దగ సామంబు లాడు నిష్ఠు
రంబు లాడకు మనకుఁగార్యంబుగలదు,ననిన నౌ నని యన్నవీఁడ్కొనియతండు.

—రామప్రేషితుఁ డై లక్ష్మణుఁడు సుగ్రీవునిఁ గానఁబోవుట.—

సీ. దండధరోద్దండదండంబుకరణిఁ గో,దండంబు తనదుహస్తమున నమర
భూరిరోషస్ఫుటభ్రూకుటిభీకర, ప్రళయకాలాంతకుపగిదిఁ గడఁగ
నురుమారుతోద్ధతి నూరు వేగంబున, వృక్షషండంబులు విఱిగి కూలఁ

ప్రబలవజ్రముఁబోలెఁ బదఘాతమున నద్రిశృంగముల్ దునియలై శిలలు రాల
ధరణి గ్రుంగఁబడఁగఁ ద్వరతోడ దవ్వుగాఁ, దుంగభంగి నిడుదచెంగ లిడుచు
ఘోరరౌద్రరూపకోపుఁ డై సౌమిత్రి, రవిజుపురికి నేఁగె రభస మెసఁగ.

ఆ. అవ్విధమున నరిగి యనతిదూరంబున, గిరిగుహాంతరాళభరితకీశ
భూరిసింహనాదములచేఁ జెలంగు కిష్కింధఁ గాంచి కింకఁ జేర నరిగి. 432

మ. అరుదారన్ ఘనశైలశృంగతరువుల్ హస్తంబులం దాల్చి భూ
ధరధారాధరభూరికుంజరసముద్యద్గాత్రముల్ గ్రాలఁ ద
త్పురకాంతారమునందుఁ గ్రుమ్మరుకపిస్తోమంబులం గాంచి భీ
కరకాలాంతకకాలమృత్యుసముదగ్రక్రోధసంరంభుఁ డై. 433

ఉ. అప్పు డుదగ్రకోపవిలయాంతకు కైవడిఁ గ్రాలులక్ష్మణుం
దప్పక చూచి వానరులు తగ్గయు భీతిలి పాఱి సొంపుతో
నొప్పెడుభానుపుత్రునకు రుద్ధతిఁ జొచ్చి నరేంద్రనందనుం
డిప్పుడు వచ్చినాఁడు పురి కెక్కుడులావున నంచుఁ జెప్పినన్. 434

క. ఇనజుఁడు తారయుఁ దానును, మనసిజలీలావిలోలమానసుఁ డగుచుం
దనయంతస్సదనంబున, నునికిన్ రాకొమరురాక యొగి వినకుండెన్. 435

వ. ఆసమయంబున మంత్రినియుక్తులై మేఘగిరికుంజరసన్నిభులు నఖదంష్ట్రాయుధులు వికృతదర్శనులు వికృతాకారులు నైనయనేకవానరయూథపనికరంబులు వృక్షపాషాణపాణులై యప్పురంబు వెడలిన నవ్వానరబలంబులం గనుంగొని సౌమిత్రి వారి లెక్కగొనక పురద్వారంబుసొచ్చిపోవుచు ముందటఁ దప్తకాంచనవేదికంబును గైలాససంకాశంబును నగుసుగ్రీవునినగరు పొడగనితద్ద్వారంబున నిలిచి.

క. రాణించి షడ్జమంజుల, వీణానిక్వాణన మలర విలసితవేణు
క్వాణనధురీణ మగువర, గాణిక్యమనోజ్ఞమధురగానము వినియెన్. 437

వ. తదనంతరంబ. 438

చ. మణిగణకమ్రకంకణసమంచితనూపురముఖ్యచారుభూ
షణములు దివ్యగంధములు సౌరభశోభితపుష్పమాలికల్
ప్రణుతవిచిత్రవస్త్రములు బాఁతిగఁ దాల్చి సురూపయౌవనో
ల్బణమగురేఖలం గలుగుభామల ముందటఁ గాంచె నయ్యెడన్. 439

వ. మఱియును. 440

మ. ఘనపుణ్యుం డగురామభూవిభుని దుఃఖప్రాప్తియున్ భానునం
దనురాజ్యాధికవైభవోన్నతియు సంతతస్తాపముం జేయ నే
పౌనరం గోపముతోడ వేఁడు లగునిట్టూర్పుల్ మొగిం బుచ్చుచుం
గనదుగ్రాక్షులఁ దామ్రరోచు లడరం గాలాగ్నిసందీప్తుఁ డై. 441

వ. మఱియు నతిదర్పితులు నతిమదోద్ధతులు నత్యద్భుతాకారులు నగుసుగ్రీవునివరి

చరులం జూచి రోషావేశంబున. 442

క. శరశల్యాతతజిహ్వం, దురుకార్ముకభోగయుతుఁడు । నుద్ధురతేజ
స్స్ఫురితవిషుండును నై భీ, కరపంచాస్యాహికరణిఁ । గ్రాలుచు నుండన్. 443

క. ధీరుఁడు లక్ష్మణుఁడు గృహ, ద్వారంబునయందుఁ గనియెఁ । దారాసుతుఁ డా
తారాసుతునిన్ లక్ష్మణుఁ, డీరస మెసఁగంగఁ జూచి । యి ట్లని పలికెన్. 444

క. రామునియనుజన్ముఁడ నే, సౌమిత్రిని రామునాజ్ఞఁ । జనుదెంచితి సౌ
త్రామిజ వే చెప్పుము రు, ద్ధామజుతో ననిన నతఁడుఁ । దరణిజుతోడన్. 445

ఉ. అచ్చుగ రామభూవిభుని । యానతి లక్ష్మణుఁ డుగ్రతేజుఁ డై
వచ్చినవాఁడు వాకిటి క । వారితరోషముతోడ నావుడుం
జెచ్చెర భానునందనుఁడు । చిత్తములోనఁ గలంగి చింతిలం
జొచ్చెఁ దదాజ్ఞ నంగదుఁడు । శూరకపిప్రకరంబుఁ బంపినన్. 446

వ. అప్పు డతిసత్త్వసంపన్ను లైనయాకపియూథపులు బరవసంబునఁ బఱతెంచి కోటచుట్టును గవంకులం గలయ నలమి వజ్రసంకాశఘోరఘోషంబులు చెలంగ లక్ష్మణుసమీపంబున సింహనాదంబులు సేయఁ దద్భూరిఘోషంబులం దారవాక్యంబులం బ్రబోధితుం డై నసుగ్రీవుండు తనమంత్రులు వినతనలనీలసుషేణహనుమదంగదప్రముఖబలీముఖులు తన్నుఁ బరివేష్టింప సురగణపరివృతుం డైనసురేంద్రుండునుంబోలెఁ గ్రాలుచుండి మంత్రాలోచనంబు సేయం దొడంగిన మంత్రసిద్ధికొఱకు నమ్మంత్రు లుపన్యసించు ప్రభుమంత్రోత్సాహధర్మార్థప్రపంచప్రకారంబు లుపలక్షించి మంత్రులయనుమతంబున లక్ష్మణాగ్రహాభివ్యగ్రుం డగు సుగ్రీవుం గనుంగొని సర్వామాత్యులును ధర్మార్థయుక్తనీతివాక్యంబుల నాతనిఁ బ్రశాంతుం జేసిరి ధీమంతుం డగుహనుమంతుండు మఱియు ని ట్లనియె. 447

ఉ. ఆతతరాజ్యదాయకులు । నత్యుపకారులు సత్యసంధులున్
భ్రాతలు రామలక్ష్మణులు । రామునిపంపున దారితాహిత
వ్రాతుఁడు లక్ష్మణుం డిటకు । వచ్చినవాఁడు మహోగ్రకోపుఁ డై
యాతనిఁ జూచి భీతిఁ గపు । లార్చెద రెంతయుఁ గంపితాత్ము లై. 448

చ. ముదమునఁ బుత్రమిత్రభట । ముఖ్యులు మంత్రులుఁ దోడఁ గూడి రా
నెదురుగ నేఁగి మస్తకన । మేతకరాబ్జము లొప్ప మ్రొక్కి స
మ్మద మొనరించి లక్ష్మణుని । మానుగఁ దోడ్కొని వచ్చి కామిత
ప్రద మగుచున్ననీసకల । రాజ్యము వర్ధిలఁ జేయు నేర్పునన్. 449

మ. తగ నారాసుతుఁ దెచ్చి నంతసము నొం । దం జేయు రా కుండినన్
మగుడం బుచ్చుము మిన్నకుండు టిది ధ । ర్మం బైనచందంబె నీ
మొగసాలన్ నిలువంగఁ బాత్రమె మహా । త్మం డవ్విభుం డల్గినన్
జగముల్ నీఱుగఁ జేయ నోపు నతిభీ । ష్మక్రోధదుర్వారుఁ డై. 450

క. అని పావని వల్కిన న, ల్లన నతముఖుఁ డై బలాబలంబులు చిత్తం
బునఁ బోలఁ జూచి మంత్రుల, కినతనయుఁడు కొంతవడికి । ని ట్లని పలికెన్. 451
క. రామున కే నపరాధం, బేమియుఁ జేయను దురుక్తు । లేమియు నాడన్
సౌమిత్రి యూర కేలొకొ, నామీఁదం గోపమెత్తి । నాఁ డుగ్రముగన్. 452
తే. మిత్రభేదంబు సేయ నమిత్రుఁ డెవ్వఁ
డట్లు సౌమిత్రికిని గోప । మడర నన్ను
నహితుఁగాఁ జెప్పినాఁడొ నా । యందు దోష
మొండు గావించి యాతఁడు । మండువాఁడొ. 453
క. అతిమిత్రుఁ డగుసుమిత్రా, సుతుఁ డధికక్రోధ మాత్మఁ । జొఁకి యునికి నా
కతిశాతహృదయశల్యము, గతి నున్నది మానసమునఁ । గడుదుస్సహమై. 454
క. మనుజేశుఁడు నాకుం జే, సినయుపకారంబు మఱవఁ । జిత్తం బలరన్
మును చెలిమి చేసి విభుతోఁ, దనరం బలికినప్రతిజ్ఞ । తప్ప కొనర్తున్. 455
వ. అనిన విని హనుమంతుండు సుగ్రీవునిం గనుంగొని. 456
క. నీవలన నెగ్గు గానము, నీవు కృతజ్ఞుఁడవు ప్రతిన । నెఱపెదు మీఁదన్
భూవిభుతమ్ముం డిటకున్, వే వచ్చినకారణంబు । వినుము కపీంద్రా. 457
క. జానకి వెదకం బుచ్చెద, వానలు [1]వెలియంగ ననుచు । వసుధేశునితోఁ
బూనికఁ బలికితి విస్మృతు, వానలు వెలిసెను శరత్తు । వాలఁగఁ జొచ్చెన్. 458
క. కాలం బెఱుఁగక రతిసుఖ, లోలత నీ వునికి నాత్మ । లోనన్ వగలం
దూలుచు లక్ష్మణు రామనృ,పాలుఁడు పుత్తెంచెఁ బ్రణయ । భరరోషమునన్.
ఆ. వాలిఁ జంపి నీకు । వనచరరాజ్యంబు, రామచంద్రుఁ డిచ్చెఁ । బ్రేమ మెసఁగఁ
గాన కృత మెఱింగి । మానవేంద్రునికోర్కి, చెలిమిఁ దడయకుండఁ । జేయవలయు.
వ. అని హనుమంతుండు పలుకుహితోక్తులకు సుగ్రీవుం డెంతయు సంతోషించె నంత సుగ్రీవమంత్రిసమానీతుం డై లక్ష్మణుండు జాతరూపమయంబును గనకసాలభంజికాచిత్రితవైడూర్యస్తంభసంభృతంబును దివ్యరత్నసమాకీర్ణప్రవాళోద్ధూతతోరణంబును బహులఫలదళకుసుమవిసరభాసురోద్యానభాసమానంబును భర్మనిర్మితహర్మ్యప్రాసాదరమ్యంబును దేవగంధర్వసంభూతవానరసంఘాతసమన్వితంబును జందనాగురుకమలకువలయప్రముఖకుసుమమైరేయాదివరాసవవాసితరాజమార్గంబును విమలాప్సరోవరమనోహరంబును దేవతాయతనోపరిశోహితశాతకుంభదేదీప్యమానంబును విశ్వకర్మనిర్మితంబును నగుకిష్కింధానగరంబు సొచ్చి ముంగట నంగదమైందద్వివిదగజగవయశరభశతబలికుముదపనసననీలవిద్యున్మాలిసంపాతివీరబాహుసుబాహుహనుమత్సుషేణరంభజాంబవద్వృషభాదివీరవానరులగృహంబుల నాలోకించుచుఁ దదగ్రభాగంబునఁ గైలాసశిఖ

1 వెలువంగ ననుచు.

సంకాశప్రాసాదశిఖరవిజితంబును సర్వకామప్రదఫలకుసుమవిలసితపాదపాభిశో
భితంబును వివిధాయుధకలితనీలజీమూతసన్నిభవీరవానరపరివేష్టితద్వారంబును
దివ్యపుష్పదామాభిరామకాంచనతోరణసమంచితంబును గనకచిత్రపుత్రికారూ
పానురూపరూపాజీవాసేవితంబును నగుసుగ్రీవునినగరు చేరి తదీయనియోగంబున
ముకుళితహస్తు లగుచు మస్తకన్యస్తహస్తులైనహనుమత్ప్రముఖామాత్యులు
తన్ను నెదుర్కొన్న వారి నుచితోక్తుల నాదరించుచు దివ్యయానాసనసమావృ
తంబులైనసప్తకక్ష్యంబులు గ్రమంబునం గడచి హేమరాజతపర్యంకంబులు
మహాస్తరణోపేతసింహాసనంబులు గలయంతఃపురంబు కట్టెదుర. 461

సీ. మండితమణిమయమండనంబులు దాల్చి, మృదులాంబరంబులు మెఱయఁ గట్టి
సురభిమాల్యంబులు సొంపార ధరియించి, కమనీయగంధముల్ గలయ నలఁది
కంకణక్వాణముల్ గ్రాల నారులు హేమ,చారుచామరములు చేరి పట్టఁ
దారాధిపానన తార దాపలిదెస, రుమ దక్షిణంబున నమరుచుండ
సరసకామినీశతసహస్రములు గొలువ, నప్సరోగణపరివృతుఁడగుచు మహిమ
నమరునమరేంద్రుగతి నున్న హారరత్న,కిరణసంవృతగ్రీవు సుగ్రీవుఁ గనియె.

క. కని యాసుగ్రీవుని పెం,పును నౌదాసీన్యగతియు భూవిభుదైన్యం
బును దలఁచి లక్ష్మణుఁడు బిల, ఘునసంక్రుద్ధాహికరణి గాసిలుచుండెన్. 463

మ. తటిదంచద్గుణచాపబాణధరు సందష్టాధరోష్ఠుం నట
త్కటనాసాపుటసంకటోగ్రముఖు నుద్యద్భ్రూకుటీభంగసం
ఘటనాఘూటలలాటు నుష్ణకరదీర్ఘశ్వాసవేగుం విశం
కటకోపోత్కటవిస్ఫులింగయుతరూక్షప్రేక్షణుం లక్ష్మణున్. 464

చ. కని రవిజుండు భీతిఁ దనకాంతలు మంత్రులుఁ దాను హస్తముల్
వినయముతోడ మోడ్చుకొని వేగ మెదుర్కొని యానరేంద్రపు
త్రుని సదనంబులోపలికిఁ దోడ్కొని వచ్చి తగంగ నంచితా
సనమున నుండు మీ వనిన సమ్మతిసేయక యాతఁ డిట్లనున్. 465

—లక్ష్మణుండు సుగ్రీవునితోఁ బరుసంబు లాడుట.—

క. జనపతి పంచినదూతను, జననాథునిపంపు గాక సత్కారము గై
కొనఁగ భుజింపఁగ నిటఁ గూ,ర్చొని నిలువఁగ నుచిత మౌనె కుమతీ నాకున్.

వ. అనవుడు సుగ్రీవుం డతివ్యథితచిత్తుం డై దండప్రణామంబు చేసి మైత్రి నెరయ
సౌమిత్రి కిట్లనియె. 467

శా. రామక్ష్మాపతి కేను భృత్యుఁడ నుదగ్రస్నేహ మేపార నా
భూమీశాగ్రణియాజ్ఞ సేసెదఁ దగం బూజ్యాననస్థుండ వై
ప్రేమం గైకొను మర్ఘ్యపాద్యములు ధాత్రీనాథసత్పుత్ర నా
రామక్ష్మావిభుతమ్ముఁ డిట్లనియె ధర్మం బొప్ప సుగ్రీవుతోన్. 468

క. మును రామవిభుని యానతి, చనఁ జేసినయంతమీఁద సత్కృతులను జే
కొని యెద విను సీతోడను, జననాథుం డాడు మనినసముచితభాషల్. 469
క. కులబలలలితుఁడు సూనృత, కలితుండు జితేంద్రియుండుఁ గరుణాన్వితుఁడున్
విలసితధర్ముఁడు నగురా, జిలలో నతిపూజ్యుఁ డగుచు నేపారు సిరిన్. 470
క. ఉపకారి యైనమిత్రున, కుపకృతి సేయం బ్రతిజ్ఞ యొనరించి మృషా
లపితుండై యుండెడునా, కపటాత్ముం డధికహింసకతముం డరయన్. 471
సీ. పశువాంఛ బొంకినఁ బంచపశుఘ్నుఁడౌ, గోనృతాత్ముఁడు దశగోప్రహర్త
యశ్వానృతుండు శతాశ్వహింసకదోషి, [1]పురుషానృతసహస్రపురుషహరుఁడు
వసుధకై బొంకినవాఁడు సర్వధ్వంసి, కనకంబుకొఱకు బొంకినఖలుండు
సకలజాతాజాతజనులఁ ద్రుంచినవాఁడు, తనపల్కు మిథ్య చేసినయతండు
దన్ను నాప్తజనులఁ దా వధించినపాపి, భువిఁ గృతఘ్నుఁ డఖిలభూతఘాతి
యని కృతఘ్నుఁగూర్చి యఖిలలోకేశుండు, పరఁగఁ బల్కినట్టిపలుకు వినుము.
క. మతిఁ దలఁప వచోభగ్న, వ్రతునకును సురాపునకు నిరంతరమును ని
ష్కృతి గలదు గాని తగ ని, ష్కృతి లేదు కృతఘ్నబుద్ధికిని విబుధోక్తిన్.
క. ఉపకృతుఁడై యుపకారికి, నుపకారం బిచ్చఁ జేయకుండు కృతఘ్నుం
డపగతుఁడైనను దద్గా, త్రపరీతామిషముఁ దినవు క్రవ్యాదములున్. 474
చ. నృపతికిఁ దోడువత్తు ధరణీసుత నారయఁ బుత్తు నంచు ని
క్కపుగతి [2]ఋశ్యమూకమునఁ గందువ సేయవె యగ్నిసాక్షిగా
శపథము చేసి తప్పి యిట సంతతదారరతానుభూతి మో
హాపడుచు నున్నవాఁడవు నృపాగ్రణిమేలు దలంప వేమియున్. 475
క. రామునిచే రాజ్యముఁ గొని, ప్రేమం గామినులతోడఁ గ్రీడించెద వా
రాముని తెరుఁగు దలంపవు, కామాంధుఁడు గనునె యర్వాకార్యము చేయన్.
క. మును నీ వాడినమిథ్యా, సునయోక్తుల రాముఁ డలరె శుభతరచిత్తం
బున నారసి మండూక, స్వనఫణి వగు టెఱుఁగఁ డకట జనపతి నిన్నున్. 477
మ. మదవృత్తిం గడు వాలి వాలి దనకున్ మాం జెందు లే దంచు ను
న్మదుఁడై యుండఁగ నీకుఁ బూని చని రామస్వామివిభుం డుగ్రుఁడై
కదనోద్దండత నొక్కయమ్మునన వ్రక్కల్ సేసె నవ్వాలిఁ ద
త్ప్రదరం బిప్పుడు మొక్కవోదు నినుఁ ద్రుంపం జాలుఁ గ్రొవ్వాఁడిమిన్. 478
శా. ఉద్యజ్జ్వాలత ఘోరఘోషముల వజ్రోగ్రధ్వనిన్ మ్రోయఁగా
విద్యుత్సంఘముభంగి వ్రాలెడుసమిద్వీరాహితత్రాసనం
పాదృశ్యన్మత్పటుదోర్వికృష్టఘనచాపం బాజిలోఁ జూడఁగా
నుద్యోగింపు యమాలయంబు చొర నీ కుత్సాహ మేపారినన్. 479

1. పురుషానృతుఁడు సహస్రపురుషహరుఁడు. 2. ఋశ్యమూకమున కందువఁ జేయుడి యగ్ని.

మ. జగతీనాథునితోడ నాడినప్రతిజ్ఞావాక్యముం జేసి స
త్యగరిష్ఠుండవు గమ్ము రాఘవునమోఘాస్త్రంబులం ద్రెళ్లి వే
గ గతప్రాణుడ వై మహోగ్రయమలోకం బేగి యచ్చోటఁ బ్రే
తగతిం బొందినవాలిఁ జూడకు సముద్యద్బుద్ధిహీనుండ వై. 480

క. నీచేసినయవమానము, నాచిత్తములోన ననహీనం బై పైపై
నేచుచునున్నది పున్నమ, వీచులచేఁ బొంగుజలధివిధమున నీచా. 481

క. అత్యుపకృతిరహితుండ వ, సత్యుఁడ వకృతజ్ఞమతి వసఖ్యుండ వన
త్ప్రీత్యయుతుఁడవు స్త్రీసాం, గత్యవ్యసనుఁడ వపుణ్యకర్ముఁడవు కపీ. 482

వ. కావున నా బాణంబులం దునిమి నిన్నిపుడ యమలోకంబున కనిచెద నని రోషా
వేశంబునం బలుకుచున్న సమయంబున. 483

—తార లక్ష్మణునకుఁ గోపోపశమనంబు సేయుట.—

క. తారానిభతారాంచిత, [1]హారిణి తారాధరదన యకలంకలస
త్తారాధిపసదృశానన, తారాసతి యనియె నపుడు తారాసుతుతోన్. 484

చ. తరణిసుతుండు లక్ష్మణ కృతఘ్నుఁడు గాఁ డనృతుండు గాఁడు దు
శ్చరితుఁడు గాఁ డవజ్ఞుఁడు నృశంసుఁడుఁ గాఁడు కృతోపకారవి
స్మరణయుతుండు గాఁడు నృపసత్తమునాజ్ఞకుఁ దప్పఁ డేల యీ
పరుసపుమాట లాడె దిటు బంధురకోపము డింపు లక్ష్మణా. 485

క. ఈరాజ్యముఁ గిష్కింధయు, నీరుమతోఁ గూడ నన్ను నీమణికనకో
దారధనధాన్యలక్ష్ములు, నీరవిజున కిచ్చినార లెలమిన్ మీరల్. 486

క. మీపెట్టినచెట్టినజుఁడు, మీపం పొనరింపఁగలఁడు మిత్రత నెరయన్
వే పుచ్చినాఁడు సకలది, శాపథములకుఁ గపిపతుల జయ్యనఁ దేరన్. 487

క. ఇనజుఁడు మీతోఁ బుట్టువు, జనపతి కెంతేయుఁ బ్రియుండు సంపూజ్యుఁడు రా
మునకును గపిబలములతో, ఘనతరసాహాయ్యకంబు గావించుఁ దగన్. 488

క. ఆర్యుఁడవు ధర్మపరుఁడవు, గార్యజ్ఞుఁడ వీవు దప్పు గానక సఖునిన్
సూర్యసుతు మాన్యుఁ జనునె య, వార్యక్రోధమునఁ బరుషవాక్యము లాడన్.

క. యతి యగువిశ్వామిత్రుఁడు, మతి చెడి మేనకకుఁ జిక్కి మన్మథలీలా
రతుఁ డై యుండఁడె పదియేం, డ్లితరుఁడు కార్యంబు నెఱుఁగ నేగతి నేర్చున్.

వ. వినుము లక్ష్మణా దురాత్ముం డైనరావణునకు పారసత్త్వసంపన్నులుఁ గామరూపు
లు నైనరాక్షసవీరులు దశకోటిసహస్రంబులు షట్త్రింశదయుతంబులుఁ గల రా
రక్కసుల నసహాయులై గెలువ నశక్యంబు గాన యతిబలులైనవానరకోట్లతోడ
సుగ్రీవుండు రామునకు సహాయుం డయి లంకపై దండెత్తిపోవుతలంపున సముద్ర
పర్యంతభూమివనచరుల సాగరద్వీపవాసు లైనబుతుకోటిసహస్రంబులఁ దో

1 తారాధనయునవనోష్ఠ ♦ తారావిలస, త్తారా.

డ్కాని తేర బలిమి గలవానరులం బంచినవాఁడు గావునఁ గోపం బుడిగి ప్రస
న్నుండవు గమ్మనుచుఁ బలికి. 491

ఉ. దేవసుతుండు రామజగతీపతి వానరసేనఁ గొంచు సు
గ్రీవుఁడు తోడుగాఁ జని గరిష్ఠవిశిష్టబలాఢ్యుఁడై దశ
గ్రీవు వధించి సీతఁ గొని ప్రేమ మెలర్పఁగ వచ్చు నంచు సం
భావన నాకు వాలి మును ప్రాజ్ఞత యొప్పఁగఁ జెప్పెఁ గావునన్. 492

క. రావణునిఁ దునిమి రామ, త్వద్విభుఁడు మహీజతోడ జయలక్ష్మిసం
భావితకీర్తులు వెలయఁగ, వేవేగ మయోధ్య నేల వేంచేయుఁ దగన్. 493

చ. అని నయ మారఁ దార తగ నాడెడుమాటల కిచ్చగించుచున్
ఘనుఁ డగులక్ష్మణుండు వినఁగా నపు డవ్విభు వెంట నాత్మ నే
చినభయ మెల్ల బోవ విడిచెం గమలాప్తసుతుండు ద్రెంచి వా
డినగజపుష్పదామము తొడింబడఁ బాఱఁగ వైచు కైవడిన్. 494

వ. అట్లు లక్ష్మణునివలనిభయంబుఁ బాసి సుగ్రీవుండు ప్రస్తుతవాక్యంబుల హృద
యం బలర నిట్లనియె. 495

చ. జగతీనాయకునాజ్ఞ నే మఱతునే సైన్యంబులం గూర్చి తేఁ
దగువారిన్ మును సర్వదిక్కులకు నాస్థం బంచి నేఁ డెల్లి క్షి
ప్రగతిన్ వచ్చెద రంచు వానరచమూపాంసుచ్ఛటాసమ్మిళ
ద్గగనాభోగనిరీక్షణోన్ముఖుఁడ నై గాసిల్లెదం గాంక్షతోన్. 496

మ. నను ముబ్బాములఁ బెట్టువాలి ననిలో నన్ లీలఁ దున్మాడి నా
కనుమోదంబుగ సర్వసంపదలఁ బ్రాద్యం బైనరాజ్యంబు ని
చ్చె నృపాలాగ్రణి తత్ప్రసాదమున నీశ్రీ లొంది యున్నాఁడఁ బెం
పెనయన్ నామది నామహాత్మునిఋణం బె నేమిట న్నీఁగెడన్. 497

క. అరుదుగ నేకాస్త్రమునన, ధరణీశుఁడు లీల నేడుతాళంబులు భూ
ధరమును భూతలమును దా, నురవడిఁ గాఁడి చన నేసె నుద్ధురభంగిన్. 498

చ. ధరణి సమస్తమున్ వడఁకె దద్ధను వప్పుడు మ్రోయ రాముఁ డొ
క్కరుఁడ భుజోగ్రశక్తిఁ ద్రిజగంబుల గెల్వఁగ నోపు నానము
ద్ధురభుజశాలి కెవ్వరును దోడ్పడ నేటికి నైన సేనతో
నరిగెద లంకమీఁదికి నృపాగ్రణి కే ననుయాయిమాత్రమై. 499

క. జననాథుఁడు మన్నించుటఁ, జనవు మెఱసి యైన నధికసఖ్యంబున నై
నను నేఁ దడసితి దాసుఁడ, ననుఁ జేకొను మనపరాధి నరనాథసుతా. 500

వ. అనిన ముద మంది సౌమిత్రి మైత్రి నెరయ నమ్మిత్రసూనుం గనుంగొని. 501

క. దైవము నీకును రామ, త్వద్విభునకు నిట్లు మైత్రి గలుగఁగఁ జేసెన్
నీవును నృపతియుఁ గులమున, లావున దొరయఁ దగువారు ప్లవగాధీశా.

క. నీవు సహాయుఁడుగా సు, గ్రీవ దశగ్రీవుఁ దునిమి కీర్తి వెలుఁగఁగా
భూవిభుఁడు సీతఁ దోడ్కొని, వావిరి సాకేతపురి కవశ్యం బరుగున్. 503

చ. ధరణిజఁ బాసి నెవ్వగలఁ దగ్గయు వేఁగుచు నున్న రామభూ
వరుకడ కేఁగుదెంచి ప్రియవాక్యములన్ ముద మందఁ జేయు వా
నరవర దుఃఖ మైననరనాథునిపంపున నల్గి నిన్ను ని
ష్ఠురములు పెక్కు లాడితిఁ గదన్ మది సైఁపుము నన్ను మైత్రితోన్. 504

క. అని లక్ష్మణుండు పలికిన, మనమున సంతోష మంది మర్కటనాథుం
డెనయఁగఁ దనపార్శ్వంబునఁ, దనరెడుహనుమంతుఁ జూచి తగ నిట్లనియెన్.

శా. నీలాస్తోదయసహ్యభూధరముల న్వింధ్యాంజనాగంబులం
గైలాసంబున హేమకూటనిషధగ్రావప్రదేశంబులం
బ్రాలేయాచలమేరుమందరమహేంద్రద్రోణిభృల్లోకలో
కాలోకాద్రుల మాల్యవన్మలయముఖ్యక్ష్మాధరేంద్రంబులన్. 506

చ. ధరఁ గలసర్వపర్వతకదంబనివాసులఁ బూర్వపశ్చిమో
త్తరజలరాశితీరసముదగ్రసరిద్వనభూములం గరం
బిరవుగ నున్నవానరుల నే మును దేరఁగఁ బంచినాఁడ బం
ధురగతి నీవు సత్త్వజవధుర్యగతిజ్ఞులు నైనవారలన్. 507

వ. శతసహస్రకోటిసంఖ్యలు గలవానరవీరులం బుచ్చి సకలదిక్కులకవుల సామ
దానాదుల మన్నించి వేవేగ యిటకు రప్పింపు మని నియోగింప నాంజనేయుం
డును నట్ల పనుపఁ దదీయనియుక్తు లయినవీరమర్కటకోట్లాటోపంబున. 508

చ. ఉరవడి నింగికిన్ నెగసి యుద్ధురవేగము లార నేఁగి తా
రురుగిరులం బయోధుల వనోపవనంబుల సింధుభూములం
బరఁగఁగ నున్న వానరుల భానుజునానతిఁ జెప్పి మీరు స
త్వరగతి వానరేంద్రుఁ గొలువం జనుఁ డంచును జీరి యేఁపునన్. 509

క. తరణిజుదూతలు వనచర, వరులు మధురకందమూలవాంఛితఫలముల్
వరుసం గొని కిష్కింధా, పురమునకున్ వచ్చి రెలమి భూరిత్వరు లై. 510

ఉ. వచ్చి సమస్తవానరులు వన్యఫలంబులు కందమూలముల్
తెచ్చి యుపాయనోచితగతిం దగ నిచ్చి కపీంద్ర మమ్ము మున్
పుచ్చినసర్వదిక్కులకుఁ బోయి వనాటుల నోలిఁ జీరి వే
వచ్చితి మెల్లవానరులు వచ్చెద రిప్పుడ యంచుఁ జెప్పినన్. 511

వ. సుగ్రీవుండు సంతసంబు నొంది తనమనోరథంబు సఫలంబు నొందె రామ
చంద్రునికోర్కిఁ దీర్పం గలిగె నని తలపోసి వచ్చినవారల వీడ్కొలిపి నంతఁ
గపిరాజుశాసనంబున నస్తాచలవాసులు దప్తహేమప్రభగలవారలు మనోవేగులు
మూఁడుకోట్లప్లవంగయూథపులుఁ గైలాసశిఖరంబున నున్న సింహకేసరభాసుర

వర్ణులు సప్తకోటిశతసహస్రశైలచరవీరులును హిమగిరిసమాశ్రితులు సహస్రో
త్తరసహస్రకోటిహరివీరులు వింధ్యాచలవాసులు సంగారనికరాభులు భీమవిక్ర
ములు భీమాకారులు నగుసహస్రకోట్లు మర్కటోత్తములుఁ గిష్కింధకు వచ్చిరి
మఱియు క్షీరోదధివేలానిలయులు నారికేళాశనులును జండాకారులు నైనబలీ
ముఖు లసంఖ్యానీకంబులఁ గూడి మార్తాండమండలంబు నిరోధించుచు నేతెం
చిరి వెండియు. 512

ఉ. దిక్కులు నాకసంబు జగతీతలభాగము నెల్లచోటులుం
గ్రిక్కిఱియంగఁ గ్రందుకొని కీశబలంబులు వెన్కముందటం
బెక్కుపథంబులన్ నడువ భీకరభంగులఁ గ్రొవ్వు లారఁగా
నక్కజ మంద వచ్చి ప్లవగాధిపుఁబట్టణ మెల్ల ముంచినన్. 513

వ. కని మనంబున నుత్సహించి మరుత్పుత్రుతో సుగ్రీవుం డిట్లనియె. 514

శా. నే నీసేనలతోడఁ గూడఁగఁ బ్రియాస్వితుండ నై తన్ను వే
కానం బోయిన నాదుయత్న మతికాంక్షం జూచి నామీఁద నా
భూనాథాగ్రణి కింక దక్కఁ గరుణాపూర్ణాత్ముఁ డౌఁ గా కెదం
దా నెగ్గొండు దలంచినం దలఁపనీ తన్గొల్వ నేఁ బోయెదన్. 515

వ. అనిన విని హనుమంతుం డతని కిట్లనియె. 516

ఉ. రాముఁడు నిత్యసత్యుఁడు శరణ్యుఁడు న్యాయపరుండుఁ ద్రాతయున్
స్వామియు ధర్మవత్సలుఁడు సత్యసమేతుఁడుఁ గాన పాపహిం
సామతి గాఁడు లక్ష్మణుఁడు చాల సహాయుఁడు గాఁగఁ జన్న ని
న్నేమియుఁ జేయఁ డర్కసుత వేఁగుము వేగమ రాముపాలికిన్. 517

వ. నావుడు సంతోషించి మిత్రపుత్రుండు మైత్రి నెరయ సౌమిత్రి కిట్లనియె. 518

క. శూరత వాలిన వాలి, న్దారుణగతిఁ దునిమి యిచ్చె నాకున్ రాముం
డీరాజ్యము నీనగరము, నీరుమ నీతార నీసమృద్ధశ్రీలన్. 519

ఉ. వచ్చి రుదగ్రవేగబలవంతులు నాప్తులు నైనసర్వభూ
భృచ్చరవీరవానరులు పెంపును సొంపును నొప్పఁగాఁ బ్లవం
గోచ్చయముల్ కెలంకులను గొల్వ సముద్ధతి రామభూవిభుం
డెచ్చట నున్నవాఁ డచటి కేఁగుద మవ్విభుఁ దుత్సహింపఁగన్. 520

—•• సుగ్రీవుఁడు లక్ష్మణసహితుం డై మాల్యవంతంబునకు వచ్చుట. ••—

వ. అని పలికి గమనోత్సాహం బెసంగ. 521

స్రగ్ధర. భూరిప్రస్థానభేరుల్ బోరిఁబోరి జయముల్ పొంగ వేయించె నుగ్ర
త్పారావారోగ్రయాదఃప్రకరభయకరస్ఫారఘోరస్ఫురద్ఝాం
కారారావంబు లారన్ గగన మద్రువ దిగ్భాగముల్ వ్రియ్యఁ గిష్కిం
ధారంధ్రక్షోణిభృత్కందరములు వగులన్ ధాత్రి యాకంప మొందన్.

వ. ఇట్లు ప్రయాణభేరులు వేయించి తారాదికాంతల నంతఃపురంబున కనిచి సౌమిత్రి కుచితసత్కృతు లొనరించి వానరులచే నొక్కమణిశిబికం దెప్పించి ముందటం బెట్టించి చేతులు మొగిచికొని రామభూవిభుఁ గొలువం బోదము శిబిక యెక్కు మని ప్రార్థించిన. 523

మ. మణిరాజచ్ఛిబికాధిరూఢుఁ డయి రమ్యచ్ఛత్రముల్ పట్టనీ
తుణాభ్రామలచామరంబు లిడ శంఖస్ఫారభేరీసము
ల్బణరావంబులు పెల్లుగా మొరయఁ బైపై వందిసందోహముల్
ప్రణతుల్ సేయఁగ లక్ష్మణుం డరిగె నారామప్రభుం గానఁగాన్. 524

చ. ఇనతనయుండు దాను నొకహేమలసచ్ఛిబికాధిరూఢుఁ డై
సునిశితశస్త్రపాణు లొగిసూరెలఁ గొల్వఁగ శంఖదుందుభి
స్వనములు దిక్కులం జెలఁగ సైన్యపదాహతులన్ సమస్తమే
దినియుఁ జలింప రామజగతీపతిపాలికి నేఁగె సమ్మతిన్. 525

వ. ఇ ట్లరిగి మాల్యవంతంబు చేరి యనతిదూరంబున. 526

క. లక్ష్మణరవిజులు [1]శిబికలు, సూత్మ్మత్వర డిగ్గి వినయశోభితు లై రాఁ
బక్ష్మలితాక్షుం డై రా, మక్ష్మాపతి వారిఁ జూచె మచ్చికతోడన్. 527

చ. తరణిసుతుండు రామవిభుదవ్వులఁ గన్గొని హస్తపద్మముల్
శిరమునఁ జేర్చి మ్రొక్కుచును జేరఁగ వచ్చి సమగ్రభక్తితో
ధరపయిఁ జక్కఁ జాఁగిపడి దండమువెట్టినఁ గేల నెత్తి భూ
వరుఁడు కవుంగిలించెఁ గపివల్లభునుల్లము పల్లవింపఁగన్. 528

వ. అట్లు గారవించి కృతాంజలు లై ముంగట నిలిచియున్నసుగ్రీవునిం దక్కనవనచరవీరులం గూర్చుండ నియోగించి యాసీనుం డైనసుగ్రీవునిం జూచి ప్రణయకోపావేశంబున ని ట్లనియె. 529

క. సతతము ధర్మార్థార్జన, రతుఁ డయ్యును విహితసమయరక్తిం గామో
చితములు సల్పెడుజనపతి, యతులితరాజ్యంబు నొంద నర్హుం డెందున్. 530

క. సురుచిరధర్మం బెప్పుడుఁ, బరికింపక నీవు కామపరతంత్రుఁడ వై
తరుణీసంగతి నుండఁగ, మరగి ననుం జెలిమిఁ జేర మఱచితి మదిలోన్. 531

క. ఏ నిన్నుఁ బిలువఁ బంచిన, మానుగ నీబ్రదుకుకొఱకు మఱి వచ్చితిటం
గాని తగుమైత్రి నెఱయన్, జానుగ నీయంత రావు చనునే చెపుమా. 532

క. లంకన్ రావణుఁడు నిరా, తంకంబుగ సీత దాఁచి తా నున్నాఁ డా
వంకం జానకి వెదక న,శంకితు లగుకపులఁ బనుపు చయ్యన నింకన్. 533

చ. అన విని భానుసూనుఁడు కృతాంజలి యై ప్రణమిల్లి యాత్మలో
నెనసినభీతిఁ బో విడిచి యెంతయు సంతస మంది యి ట్లనున్

1 శిబికల, సూత్మ్మత్వర లుడిగి వినయ······బక్ష్మవిలాక్షుఁ డై.

జనవర నాకుఁ బ్రాణములు § శాశ్వతరాజ్యము సర్వసంపదల్
చనఁ బ్రియకాంతలుం జిరయశంబును గ్రమ్మఱఁ గల్గె నీకృపన్. 534

క. నీ వతిసఖుఁడవు భర్తవు, దేవుండవు నీకు నుపకృతి యొనర్పనివాఁ
డీవసుధ నధమపురుషుఁడు, నావిన్నప మవధరింపు § నరవరవర్యా. 535

వ. మున్ను నేను సకలదిక్కులకు దూతలం బంచిన వా రేఁగి భూమిం గలసర్వవానరర్క్షగోలాంగూలబలంబులం గొని వేగ వచ్చుచున్నవారు దేవగంధర్వపుత్రులుఁ గామరూపులు నైనవానరవీరులు తమతమబలంబులతోడ. 536

చ. శతములు వేలు లక్షలును § శంఖశతంబులు నర్బుదార్బుదా
యుతములు కోటిశంఖములు § నోఘసముద్రమహాసముద్రసం
హతులును వేయిఖర్వములు § సంత్యపరార్థసహస్రబృందముల్
క్షితితతియున్ మహాక్షితియుఁ § జెప్ప నసంఖ్యవనాటసైన్యముల్. 537

వ. రఘువరా మిమ్ముఁ గొలువ వచ్చెదరు వచ్చి లంకకు నిశ్శంకం జని పుత్రమిత్రామాత్యులతోడం గూడ రావణుం బరిమార్చి కల్యాణగుణసమేత యగుసీతం గొనివచ్చెద రని పలికిన సంతోషించి రామచంద్రుండు సుగ్రీవుని నాలింగనంబు చేసి యతనితో ని ట్లనియె. 538

చ. పరహితవాంఛఁ జీఁకటులు § భానుఁ డడంచుట చందురుండు శ
ర్వరి సలరారఁ జేత సుర§రా జిల వానల నాన ముంచుటల్
ధరణి సమస్తభూతములఁ § దాల్చుట చిత్రమె కావునన్ దివా
కరసుత నాకు నీవు నుప§కార మొనర్పఁగ రాక చోద్యమే. 539

క. తరణితనూభవ సూనృత, పరుఁడవుఁ బుణ్యుఁడవు నాకు § బంధుఁడవు సహో
దరుఁడవుఁ బ్రియుఁడవు సఖుఁడవుఁ, బరమాప్తుఁడ వట్లుగాన § ప్రమదం బెసఁగన్.

—వానరబలంబులు సుగ్రీవుం జేర వచ్చుట.—

వ. సీత వెదకఁ దగినవానరవీరులం బుచ్చు నీవలన నాకోర్కి సఫలం బయ్యెడు నను నంతలోన నదీనదసముద్రతీరపర్వతప్రాంతవాసు లయినసుగ్రీవునిసైనికులు నూఱులు వేలు లక్షలు కోట్లు గము లై సాలతాలశిలాపాణులును నఖదంష్ట్రాయుధులును సితాసితకనకకేసరవర్ణులుఁ గామరూపులుఁ గామగమనులు నీలజీమూతభీమాకారులు నగుమర్కటవీరులు దెసలు నాకసంబును నిండి రాఁ దొడంగి రయ్యెడ. 541

ఉ. వాలువిశాలవాలములు § వావిరిఁ ద్రిప్పుచు సాలతాలహిం
తాలముఖద్రుమంబులు సు§దగ్రశిలాచలభూరిశృంగముల్
కేల ధరించి నల్గడలఁ § గ్రేళ్లుగ దాఁటుచు నార్పులన్ దెసల్
వ్రీలఁగఁ జేయుచున్ బహుబ§లీముఖసేనలు వచ్చె నేపునన్. 542

వ. తదనంతరంబ పదివేలకోట్లవనాటులతోడ శతబలియు ననేకశతసహస్రకోట్లతోడ

సుషేణుండును బహుదశసహస్రంబులతోడ హనుమంతునితండ్రి కేసరియును మహావేగులైనకోటిగోలాంగూలురతోడ గవాక్షుండును శతసహస్రకోటిఋక్ష వీరులతోడ ధూమ్రుండును మహాబలసమానులైనపదికోట్లబలీముఖులతోడఁ బనసుండును పదికోట్లకపులతోడ నీలాంబుదనిభుండును యూథపయూథపుండు నగునలుండును బండ్రెండుకోట్లతోడ సనాథుండు నొక్కొక్కకోటితోడ గజగవయవృషభశరభులు నేడెనిమిదికోట్లతోడ మైందద్వివిదులు నాలుకోట్లతోడ గంధమాదనుండును గోటిఋక్షవరులతోడ ఋమణ్వంతుండునుసహస్రశతశంఖంబులతోడ నంగదుండును సహస్రకోట్లతోడఁదారాధిపద్యుతి గలతారుండును బెక్కు సేనలు గొలువ వేయికోట్లతోడ హనుమంతుండును బద్మకోటిశతంబులతోడ నింద్రజానుండును శతకోటిశతంబులతోడ నీలద్యుతి గలనీలుండును బండ్రెండు కోట్లప్లవగవీరులతోడఁ బ్రజంఘుండును సహస్రఖర్వంబులతోడఁ గుముదుండును నిరువదియొక్కకోటితోడ దధిముఖుండును బొడచూపిరి మఱియును వినతుండును విజయుండును సంపాతియు జాంబవంతుండును వేగదర్శియు మహాహనుండును శతార్చియు శతగుల్మండును సుహోత్రుండు నుల్కాముఖుండును మొదలుగాఁ గలకామరూపులైనప్లవంగపుంగవులు తమతమసైన్యంబులతోడ శైలవనసాగరసహితమైనసర్వంసహ నావరించి గునియుచు నుప్పరం బెగసి దాఁటుచుం దుళ్లుచు గర్జిల్లుచు వచ్చి సుగ్రీవునిం బరివేష్టించిరి తత్సమయంబున సుగ్రీవుండు రామచంద్రున కిట్లనియె. 543

చ. జనవర వచ్చి రిచ్చటికి సర్వదిగంతరకీశవీరులున్
జనకజఁ జూచి వచ్చెదరు చయ్యన నెచ్చట నున్ననైన వే
పనుపుము వీరి నావుడు నృపాలుఁడు సంతస మంది యిట్లనున్
వనచరనాథ నాకుఁ గలవాఁడవు నీవ సమస్తభంగులన్. 544

క. కావున జానకి వెదకం, బోవఁగ రాఁ గలప్లవంగపుంగవులఁ దగన్
నీవ యెఱుంగుదు వారల, వేవేగం బనుపు మహిజ వెదకఁ గపీంద్రా. 545

సుగ్రీవుఁడు వినతునిఁ దూర్పునకు సీతను వెదకం బుచ్చుట.

వ. అని పలుక సుగ్రీవుం డలరి శైలాకారుండై భీమనిర్ఘోషంబు సేయుచున్నవినతుం డనుయూథపుం బిలిచి సోమసూర్యాత్మజులు దేశకాలజ్ఞులు గమనాగమనప్రవీణులు నైనశతసహస్రవానరులతోడం గూడఁ దూర్పునకు వైదేహి వెదక నరుగుము తదీయమార్గంబు వినుము మనుచుం బలికె. 546

శా. రేవాశోణనదోపకంఠముల నర్థిం జాల శోధించి శి
ప్రావాహిన్యభిరామభూమిఁ దమసాప్రాంతంబునన్ గోమతీ
కావేరీనదిపొంతఁ గౌశికికడం గాళిందితీరంబున
న్దేవద్వీపవతీసమీపమున నన్వేషింపుఁ డుర్వీసుతన్. 54

వ. మఱియు నందాసరస్వతీసరయూప్రముఖనదీతటంబుల నంగవంగమగధమాళవకోసలపుండ్రవిదేహాదినగరప్రాంతంబుల వెదకి యటమీఁద సముద్రతీరనదీనదపట్టణవనసమీపంబులఁ జూచి మందరకుధరంబున నున్నమందకర్ణప్రావరణులు నుష్ట్రకర్ణులు గిరాతులు నేకపాదులు నగుయవనులు గాపున్న గేహంబులం బరికించుచు నానారత్నశోభితద్వీపంబును సువర్ణకుంభంబును సువర్ణమరకతమండితంబును నగుజంబూద్వీపంబు దాఁటి గగనోల్లేఖిశిఖరవిలసితం బగుశిశిరబీజపర్వతం బున్నది యీగిరిశృంగమహాగుహానిర్ఝరంబుల శోధించి యటమీఁద బ్రాహ్మణధనాపహారులు ఛాయాగ్రాహకులు నిత్యకాలబుభుక్షితులు నగురాక్షసులు కమలాననుశాసనంబున నిలయంబులు లేక వర్తింతు రచటికిం బోయి కాలోరగకరాళం బగుకాలోదకనామసముద్రంబును రక్తజలఘోరం బైనలౌహిత్యసంగమంబు నతిక్రమించి కైలాససంకాశంబును విశ్వకర్మనిర్మితంబును నగుసువర్ణావాసదేశంబు వెదకి తదనంతరంబ శతసహస్రశృంగంబుల సముద్రంబు వెడలి యెగసి గోశృంగపర్వతంబునందు శంఖనిభకర్ణులును ఘోరాకారులును నానారూపులు నైనమందేహనామరాక్షసులు రవికిరణంబుల వేఁడిమికి నోడి దివాసమయంబుల నెల్ల సముద్రంబులో మునింగి రాత్రులు వెడలి యప్పర్వతశిఖరంబుల వ్రేలుచుండుదురు వారిం గనుంగొని యట దాఁటి ముక్తానిభోదకం బగుక్షీరసాగరంబుకడ కేఁగి యాసాగరమధ్యంబున నంశుమంతఁ బనురజతపర్వతంబు వెలింగెడు నాపర్వతసమీపంబున దివ్యగంధబంధురకమలకువలయహేమకేసరశోభిత మైనసుదర్శననామకనళిని విలసిల్లు నందుఁ గిన్నరచారణయక్షగంధర్వపతంగోరగాదులు సంతతంబును గ్రీడింప నేతెంతు రానళిని వీక్షించి దుగ్ధసాగరంబు గడచి యుదధిశ్రేష్ఠం బగుఘృతోదధి కరిగి యందు హయగ్రీవముఖుం డగుకపిలమహాముని వసించి హవిర్భూతం బగునాఘృతంబు నహర్నిశంబును ద్రాగుచుండు నచట బడబానలముఖంబున నాక్రోశించుజలచరాక్రందననాదంబు వినఁబడుచుండు నాఘృతోదధియుత్తరకూలంబునఁ జతుర్దశయోజనప్రమాణంబున నొప్పారుచు జాతరూపశిలానామకపర్వతంబు గల దాపర్వతశిఖరాగ్రంబున శ్రీకలితుండును సహస్రశిరుండును నీలాంబరుండు నై నయనంతదేవుం డాసీనుండై యుండు నమ్మహాత్ముని కేతువు త్రిశిరం బై కాంచనతూలంబు గలిగి వేదికామధ్యంబునం జెలువారుచుండు దానిం గనుంగొనుచు ముందట బ్రహ్మనిర్మితం బగు నొక్కద్వీపంబు గల దాద్వీపమధ్యంబున హేమమయం బగునుదయపర్వతంబు దీపించుచున్నయది జాతరూపమయంబులు సూర్యసన్నిభంబులు నగుసాలతాలతమాలకర్ణికారంబులచేత శోభిల్లుచు గగనోన్నతంబును శతయోజనాయతంబు నగునాపర్వతంబు వెలుంగుఁ దదీయగుహాదుర్గవనంబుల సీత నన్వేషించుచు యోజనాయుతవిస్తారంబును శతయోజనోన్నతంబును నగుసౌమనశ్శృంగంబు కనకమ

యంబై విలసిల్లు నందు వైఖానసులై నవాలఖిల్యులు సూర్యకిరణాహారులై ప్రాదేశప్రమాణులై యుండుదు రట మేరువు సూర్యప్రభలు సంక్రమింప సంధ్యారక్తవర్ణంబై యుండు నచ్చోటఁ ద్రివిక్రమదేవుండు ప్రథమపాదంబు పెట్టి ద్వితీయపాదంబు మేరుశిఖరంబునం బెట్టె నామేరుశిఖరంబు నాక్రమించి సూర్యుండు తేజరిల్లుచు జంబూద్వీపంబువారి కెల్లఁ గానంబడుచు సకలజీవులకుఁ గన్నులవెలుంగై యుండుఁ దత్పూర్వభాగం బెల్ల నంధకారావృతంబై యుండు నటమీఁద మీకు గమింప నశక్యం బా శైలవనస్థలనదీప్రదేశంబుల సీతారావణుల శోధింపుఁ డని పలికి. 548

మ. ఇట నేఁ జెప్పినచండభానుకిరణాక్రాంతాఖిలక్ష్మాతలం
బటుబుద్ధిన్ మఱి మీకుఁ జెప్పనిమహీభాగంబులం బోల మ
ర్కటవీరుల్ చని జానకిన్ వెదకి వేగ రం డొక్కమాసంబులో
నటమీఁదం దడ వున్నవాని వెసఁ జెండాడించి చంపించెదన్. 549

చ. వనచరవీరులార రఘువల్లభువల్లభ వేగ చూచి వ
చ్చినకపివీరసింహునకుఁ జెచ్చెర నాసగరాజ్య మిచ్చెదన్
జనపతికోర్కె సేయుట యశంబును బ్రాణపదంబు ధర్మవ
ర్తనము నవశ్యకార్యమును దద్దయు లోకహితంబు వెండియున్. 550

క. మన కెల్ల బ్రదుకుఁదెరువును, మనమున కెంతేయుఁ బ్రియంబు మర్కటవీరుల్
ఘనసత్త్వజవము లారం, జని వైదేహిఁ గని రండు సమ్మోద మొదవన్. 551

వ. అని పలికి వినతప్రముఖులఁ దూర్పుదిక్కునకుం బనిచి దక్షిణదిగ్దేశంబునకుఁ దగువారిం బుచ్చుతలంపున. 552

హనుమంతుండు మొదలగువానరుల దక్షిణదిక్కునకుఁ బుచ్చుట.

మ. అనిలతనూజునిన్ గజగవాక్షుల మైందసుహోత్రగంధమా
దనుల సుదారునిన్ ద్వివిదు ధాతృసుతుం డగుజాంబవంతునిన్
వినతుని నంగదప్రముఖవీరుల నగ్నితనూజు నీలునిం
గనుఁగొని భానునందనుఁడు కార్యము చొప్పడ వారి కిట్లనున్. 553

వ. అతిబలులు సర్వకార్యనిర్వాహకులు నైనకపివీరులారా మీరు దక్షిణదిగ్భాగంబున కరిగి యచట నచట సీతారావణుల వెదకుచు సహస్రశృంగం బగువింధ్యంబున కేఁగి నర్మదావేత్రవతీతీరంబుల నావింధ్యపాదవనదుర్గగుహల జానకిని వెదకి వేగవతీకృష్ణవేణీదేవికామేఖలోత్కలాకంబువతీంద్రవతీసమీపంబులవిదర్భఋషికామాహిష్మతీపట్టణంబుల శకపుళిందనిషధదశార్ణకుకురాదిదేశవనగిరికందరంబుల సీత వెదకుచు దండకారణ్యంబున కరిగి యచట గిరివనదుర్గంబుల గోదావరీతీరంబుల నంధ్రపుండ్రకేరళకురుదేశంబులఁ బరికించుచుఁ జిత్రపుష్పితపాదపచందనవనశోభితం బైనమలయపర్వతంబునకుం జని యాపర్వతకందరచందనషండత

మాలవనంబులం జూచుచు నటమీఁద. 554

మ. మలయగ్రావమునందు భానుసమరమ్యస్ఫారతేజస్సము
జ్జ్వలుఁ డై యున్నయగస్త్యతాపసుని నిచ్చం జూచి యాశైలముం
గలయం జుట్టి ప్రసూనమాలికగతిం గావేరి యొప్పారెడున్
నలినాపాంతఁ బులస్త్యుఁ డుండు నతని న్మానొంద వీక్షించుచున్. 555

వ. ఆకావేరి దాఁటి సముద్రమర్యాద యగువేల చేరి యచ్చటఁ గేతకీపున్నాగవనంబుల నవలోకించుచు నావేల యతిక్రమించి ముక్తామణిభూషితంబును గవాటగుప్తంబును నగుపాండ్యులహేమపురంబున కరిగి యప్పురంబుఁ జూచుచుఁ దద నంతరంబ. 556

సీ. ఘనుఁ డగస్త్యుండు పెట్టినయుపహారమ్ము, గడఁగి రంగత్తరంగములచేత
వితథంబు చేసిన మతి నల్గి యమ్ముని, యంతరంగుఁడవు గమ్మని శపింప
నాశాపమున వార్ధి యంతరంగం బెల్ల, నపుడు గానఁగ రాఁగ నంతరంగుఁ
డై యుండె నది మొదలద్దేశ మంతరం,గాఖ్య మా రూఢిచే నచోటు గడచి
జాతరూపశృంగము సిద్ధ[1]సాధ్యచార, ణాప్సరోగణసేవ్యంబు నగుమహేంద్ర
గిరికి నరుగుఁ డయ్యద్రికి సురవిభుండు, వరుసఁ బర్వపర్వంబుల వచ్చుచుండు.

వ. ఆపర్వతంబునం దప్రమత్తుల రై సీతను వెదకి యాగిరిపాదంబున శతయోజనాయతం బగుద్వీపము గల దది మనుష్యుల కగమ్యం బని యచటివనగోచరులు చెప్పుదు రాద్వీపంబునం సీతం గలయ వెదకి యాద్వీపంబు గడచి సాగరోత్థితంబును జంద్రసూర్యసంకాశంబును సాగరాంబుపరిఖంబును నంబరోల్లేఖిశిఖరంబును నగుకనకగిరి గని యాశైలశృంగంబుల నొక్క హేమశిఖరంబున సూర్యుండును మఱియొక్క రజతమయం బైనశిఖరంబునఁ జంద్రుండును వెలుంగుచుండుదురు కృతఘ్నులు నృశంసులుఁ బాపకర్ములు నాశైలంబును గనలే రగ్గిరికి నమస్కరించి సీత నందు శోధించి యగ్గిరి గడచి చతుర్దశయోజనపరిమితం బగుసముద్రాపరభాగంబున కరిగి యచట ఫలమూలాంబుమధువులు తనియ సేవించి యాసాగరంబు దాఁటి సర్వకాలఫలదళవృక్షంబులు గలిగి విశ్వకర్మనిర్మితం బైనవిద్యుద్వంతం బనుపర్వతంబు గల దచటి కరిగి యందు సీతారావణుల వెదకి మఱియు జాతరూపశృంగనానాధాతుశోభితం బైనయుశీరబీజం బనుపర్వతంబు పొడగనుం డప్పర్వతంబు మరణాసన్నకాలు రైనవారికిఁ గానంబడ దన్నగంబు శృంగంబుల సీత వెదకి యన్నగం బతిక్రమించి దుర్దర్శనం బగుమాల్యవంతంబు గని యటకుఁ జతుర్దశయోజనమాత్రంబున శక్రధ్వజాకారం బగుకుంజరపర్వతంబు గల దగ్గిరియందు విశ్వకర్మనిర్మితం బగునగస్త్యభవనం బున్నది యక్కడ నగస్త్యాభిషేకంబుకొఱకు నోషధివనశైవలినీశోభిత యైనయంజనానది యున్నది

1 చారణామ, రాప్సరోగణ.

యచ్చట [illegible]మగస్త్యునిం బూజించి యాకుంజరపర్వతంబు గడచి రక్తచందనసంరక్తయు మణివిద్రుమశర్కరయు దేవర్షిసేవితయుఁ బవిత్రయు నైనసరస్వతీనది వెలయుచుండు నచట యోజనవిస్తారంబును శతయోజనోన్నతంబును బన్నగాభిశోభితంబును నగుకాంచనతోరణంబు దీపించుచున్నది యచ్చట మహావిషోరగరక్షితం బైనట్టిభోగవతీపురి చెలువారు నాపురి వాసుకి యేలుచుండు నదిసర్పనిలయం బాపురి నతిక్రమించి నానావర్ణదివ్యచందనశోభితం బైనమహావృషపర్వతంబు గలదు మోహితులై శైలూషగ్రామణిభిక్షుస్తనబభ్రు లనుగంధర్వు లాపర్వతంబునఁ గ్రీడఁ గాపుండుదురు దేవతలు నప్సరోగణంబులుఁ గ్రీడింతురు దానిం గనుచుఁ ద్రిశృంగమహీధరంబుఁ జేరి తచ్ఛిఖరంబునఁ బ్రభవించి సౌమనసానది విలసిల్లుఁ దత్తీరోత్తరపర్వతంబున నానావర్ణపక్షికులంబులమధురస్వరంబులు చెలంగు నటమీఁద నంధకారాక్రాంతం బైనపితృలోకం బదృశ్యంబు నతిదారుణంబు నై యుండు నందుఁ గాంచనతలంబును వజ్రవైదూర్యవేదికంబు నగుప్రాసాదం బొప్పు దానిమీఁద ధర్మాసనాసీనుం డగుచు నంతకుండు సర్వప్రాణులసుకృతదుష్కృతంబు లెఱింగి యుచితఫలంబు లొందించుచుండు నాలోకంబు గడచి. 558

క. సురుచిరమౌక్తికమణిఫల, భరవిలసితకనకపాదపప్రకరవిభా
సుర మగుతృణాంగిసంయమి, వరునాశ్రమమునకు నరిగి వలసినభంగిన్. 559

చ. జనకజఁ జూచి రండు కపిసత్తములార యభీష్ట మొందు న
మ్మునివరు నాశ్రమంబుకడ ముట్టి వెలుంగుచునుండు దక్షిణం
బున కటమీఁద మీ కరయఁ బోవ నశక్యము భానుదీప్తులుం
జనఁ బ్రసరింప వవ్వలను జానుగ నంచును బల్కె యర్థితోన్. 560

క. హనుమంతునిఁ గనుఁగొని రవి,తనయుం డిట్లనియె బలము దగవు నెరయ రా
మునికోర్కె దీర్చి జగముల,ఘనసన్నుతిఁ బొంద నిదియె కాలము నీకున్. 561

క. అతిజవతేజోలాఘవ,గతివీర్యములందు సాటి గా నీకు సదా
గతి దక్కఁగ నన్యుం డీ,క్షితిలో నీసాటివాఁడె గిరిచరవర్యా. 562

క. సురగంధర్వాసురకి, న్నరఖేచరసిద్ధసాధ్యనరలోకంబుల్
పరఁగంగా నీ వెఱుఁగుదు, ధరణిజ వెదకంగ నీవె దక్షుఁడ వరయన్. 563

క. దివియందు నభమునందును, భువియందును జలములందుఁ బోయెడు నెడ నీ
కవరోధ మెచటఁ గల్గదు, పవమానతనూజ నీవు ప్రబలుఁడ వెందున్. 564

ఉ. కావున భూమిజన్ వెదకి కాంచి రయమ్మున రమ్ము రాఘవ
క్ష్మావిభుచింతఁ బాపు తగ మమ్ముఁ గృతార్థులఁ జేయు లోకసం
భావితకీర్తితో వెలయు పావని నావుడు సంతసించి సు
గ్రీవునితోడ భూపతివరేణ్యుఁడు రామనరేంద్రుఁ డిట్లనున్. 565

—రాముఁడు హనుమంతునిచేత ముద్రిక యిచ్చుట.—

ఉ. ఈహనుమంతునందుఁ గల । వెక్కుడుశక్తియు విక్రమంబు ను
త్సాహము [1]దేశకాలవిహి।తక్రమయుక్తియు సాహసంబు న
రాహితనీతి యున్నతియు । నాతతతేజము వేగ మేఁగి వై
దేహిఁ గనంగ నోపుటయు । ధీరతయుం గృతకార్యసిద్ధియున్. 566

క. ఇనసుత యీతనివలనం, దనర మదీయాభిమతము । ధన్యత నొందున్
విను మని పావనిఁ గనుఁగొని, మనుజేశ్వరుఁ డిట్టు లనియె । మన్ననతోడన్.

క. జానకి వెదకఁగఁ జని కని, యానందముతోడ వచ్చి । యాదట రఘుసం
తానము నాప్రాణంబులు, మానుగఁ గలుగంగఁ జేయు । మారుతపుత్రా. 568

క. మానుగ నీముద్రిక గని, మానసమున సంతసించి । మారుతసుత నిన్
నే నటఁ బుత్తెంచితి నని, జానకి సత్కృతులు నీకు । సమ్మతిఁ జేయున్. 569

క. అని నిజనామాంకితకాం, చనమణిగణకమ్రకిరణ।సదమలశోభా
కనదంగుళీయకము న, త్యనురక్తిం జేతి కిచ్చె । ననిలజుఁ డంతన్. 570

క. శిరమున ముద్రికఁ దాలిచి, నరపతిపదములకు మ్రొక్కి । నలువుగ గంతుల్
పోరిఁబోరి వైచుచు పావని, తరుచరసైనికులనడుమఁ । దద్దయు వెలసెన్. 571

క. [2]ఇనజుఁడు దక్షిణదిశ కి, ట్లనిలజముఖకీశవరుల । నవనిజ వెదకం
జనఁ బనిచి వెనుక సమ్మతిఁ, దనమామ సుషేణుఁ జూచి । తా ని ట్లనియెన్.

—సుగ్రీవుఁడు సుషేణునిఁ బశ్చిమదిక్కునకుఁ బుచ్చుట.—

వ. కపివర నీవు రెండులక్షలవానరవీరులతోడఁ బశ్చిమదిగ్భాగంబునకు నేఁగు తదీయమార్గంబు నెఱుంగఁ జెప్పెద వినుము సౌరాష్ట్రసాహిత్యబాహ్లికశూద్రాభీరజనపదంబుల వకుళాధివాసితంబు లయినపున్నాగగహనంబులఁ గేతకీషండంబుల నారికేళవనంబుల విహరించి యధికప్రవాహనదులఁ దాపసారణ్యంబుల నెమకి కేకయసౌవీరత్రిగర్తదేశంబుల మహాగ్రాహసంకులం బైనపశ్చిమసముద్రద్వీపంబుల వైదేహి వెదకి చైత్రపాదపశోభితం బైనమరీచిపట్టణంబున సరస్సాగరశైలవనస్థలంబుల మఱియును గలపురాణవనంబుల రత్నశోభితపట్టణంబుల సింధుసాగరసంగమంబుల వైదేహి వెదకుచు శతశృంగంబులు గలమహాహేమగిరి చేరి తోయదస్వనమత్తమాతంగంబుల దృప్తసింహంబుల నీడవాసు లైనబలవత్పక్షిగణంబులఁ గని యగ్గిరిసానుతటంబుల వెదకుచు నచట నున్నవిస్తీర్ణకమలాకరంబులఁ దీర్ఘంబులఁ దాపసారణ్యంబుల గిరిస్థలంబుల వనోపవనంబుల సీత వెదకుచు మఱియు గజవనంబులఁ బంచనదశోభితం బైనకాశ్మీరమండలంబున దక్షిణశిలానగరంబున గౌళకేకయాది దేశంబులఁ బట్టణంబుల సాగరద్వీపంబుల

1 దేశకాలహిత॥సంక్రమవృత్తియు. 2 ఇనజుం డతిబలవేగుల, హనుమంతప్రముఖకపుల ॥ నవనీతనయం, జని వెదకఁ బనిచి సమ్మతిఁ.

వెదకి యట గడచి కాంచనమయంబు లగు గగనోల్లేఖశిఖరంబులు గలపారియా
త్రశృంగంబును గదిసి యం దున్న గంధర్వకో ట్లావనఫలమూలంబులఁ గాచి
కొని యుందురు వారిచెంతలఁ జేరక యటఁ జని వైదేహి నరయుచుం జని.

క. జలధికి నాలవపాలై, యలరారెడుచక్రవంత శ్రీ మనుశైలం బు
జ్జ్వలమణిమయశృంగంబుల, ఫలవిలసితకల్పపాదపంబుల వెలయున్. 574

క. అట విష్ణుఁ డయోమయమును, జటులోగ్రసహస్రకోటిసంభృతమును ను
ద్భటదైత్యభంజకము నగు, హటకాంచితవజ్రనాభ మనుచక్రంబున్. 575

వ. చేకొనియె నట మఱియును. 576

క. ఘనశక్తి హయగ్రీవుం, డనుదనుజునిఁ బంచజనుని హరియించి ఘన
ధ్వనిఁ దనరుపాంచజన్యం, బనుశంఖముఁ బుచ్చుకొనియె నసురారి వెసన్.

వ. అటఁ గడచి యగాధం బగుసముద్రమధ్యంబున సువర్ణశృంగంబును జతుష్షష్టి
యోజనవిస్తృతంబును నగువరాహపర్వతంబు గని తద్ద్వీపపార్శ్వనితంబగుహా
వనస్థలంబుల సీత నాలోకించుచు నగ్గిరి దాఁటి సహస్రధారాపరివృతశిఖరంబును
గాంచనశోభితంబును నభ్రంకషంబును గాంచనతరుపరివృతంబును దేవర్షిసేవి
తంబును శుకకోకిలమయూరసింహవ్యాఘ్రకులసంకులస్వనభరితంబును దేవరా
క్షసపరివేష్టితంబును మహేంద్రపాలితంబును సురరాజ్యాభిషేకయుక్తస్థలంబు
ను నగుమఘవత్పర్వతంబును గని యగ్గిరి నతిక్రమించి తరుణార్కవర్ణంబులును
గాంచనమయంబులు నైనయఱువదివేల పసిండికొండలనడుమ దినకరునివరప్ర
సాదమహిమం జేసి తననిజసువర్ణదీప్తుల సన్నిహితవస్తువుల నెల్ల ననిశంబును సు
వర్ణమయంబులం జేయుచుండు మేరుశైలంబున వసురుద్రాదిత్యమరుద్గణంబు
లు పశ్చిమసంధ్యావేళ నగ్గిరికి వచ్చి యాదిత్యునిఁ గొల్చి పూజింతురు ద్వినహ
స్రయోజనపర్యంతంబు నిమిషార్ధంబున గమించునాసూర్యుండు సర్వభూతం
బులకు నదృశ్యుం డై యస్తమించునయ్యస్తాద్రిశృంగంబునందు సూర్యసన్ని
భంబును విశ్వకర్మనిర్మితంబును జిత్రపాదపనానాపక్షిసమాకులంబును శతసా
ధసంబాధంబును నగువరుణునిపట్టణం బొప్పారు నచ్చట రెండవసూర్యుండునుం
బోలెఁ దేజరిల్లుమేరుసావర్ణి యనుమునివరేణ్యునకు నమస్కరించి యయ్యస్తాచల
మేరుమధ్యంబున సువర్ణమయంబును జిత్రవేదికావిరాజితంబును దశశిరంబును
నగుతారాద్రి విలసిల్లుఁ దదీయగుహానిర్ఝరవనప్రదేశంబుల సీతను వెదకి మఱి
తప్తకాంచనవర్ణంబును లోకహితార్థప్రభవంబు నుజ్జ్వలజ్వలితతేజంబు నైనయ
య్యస్తాద్రి నాలోకించి ఖగమృగపన్నగదేవాసురయక్షరాక్షసాదులకు నేరికి
గమింప నశక్యం బవ్వల రవికిరణప్రచారంబు లేక యుండు నంధకారాక్రాంతం
బగుచు. 578

క. అస్తాచలపర్యంతన, [1]మస్తాచలములును నీ కెఱుఁగఁ జెప్పితి నా
కస్తోకపద్ధతిని సతి, నస్తోకసుమతిని వెదక నరుగుము మామా. 579

క. నీ వనఘ నాకు మామవు, కావున మజ్జనకునట్ల కనుఁగొన నురుసం
భావన కర్హుఁడవు తగన్, భూవరుసతి వెదకి వేగ ప్రోవుము మమ్మున్. 580

క. ఎవ్వఁడు మాసములోపల, నివ్విభుసతిఁ గాన వెదకి యేతేకుండుం
గ్రొవ్వాఱ ఘనదండంబుల, నవ్వనచరగిచుఁ జావ నడిపింతు వడిన్. 581

—సుగ్రీవుఁడు శతబలి నుత్తరంబునకుఁ బుచ్చుట.—

క. [2]అనుచు సుషేణునిఁ బడమటి, కనుమతిఁ బుచ్చి మఱి వీరుఁ డగుశతబలిఁ గ
న్గొని రామహితంబుగ నా, తనితో ని ట్లనియె సునయతరవాక్యములన్. 582

క. ధనదుని దెసఁ గలగిరిబిల, వనపురదేశముల నెల్ల వసుధాతనయం
జన వెదకి కాంచి యిటకుం, జనుదె మ్మలవునఁ దదీయసరణి విను తగన్.

వ. కపివరా నీవు సహస్రకోటివానరవీరులం గొని మంత్రిసమేతుండ వై యక్షరాక్షసగంధర్వకిన్నరేశుం డైనకుబేరుండు పాలించు నుత్తరదిక్కునకుఁ జని మత్స్యపుళిందశూరసేనభద్రకకురుగాంధార యవనమాళవబాహ్లికచేదిశకబర్బరకుకురుకాశకాంభోజదేశంబుల నయ్యైపురగిరివనబిలనదీస్థలంబులను భూమిజ వెదకుచు నట దాఁటి లోధ్రపద్మకదేవదారుసాలతాలభూర్జఖర్జూరవనంబులను సిద్ధచారణకిన్నరపిశాచయక్షరాక్షసతాపసగుహ్యకగరుడోరగమృగపక్షుల వనశైలంబులు శతయోజనప్రమాణంబులుగాఁ దిరిగివచ్చి యున్నహిమవంతంబు చేరి యయ్యైస్థలంబుల జానకి వెదకి చని భృగుశృంగం బనుమహాశ్రమంబు పరికించుచు నీలశైలంబు చేరి తదీయశృంగబిలంబులుఁ బద్మాకరంబులు నతిక్రమించి హేమగర్భంబును సుదర్శనంబునుం గడిసి సూపర్వతశృంగంబు ప్రియంగువనంబుల శోధించుచు హేమగర్భంబులును దేవసంభవంబులును నగుగిరులం గడచి శతయోజనంబును బహుపర్వతవృక్షనదీచయంబు నగునాకాశం బనుశైలంబు గల దాశైలాధిత్యకాతలంబున శతయోజనం బైనవనంబు గల దది నిర్జలంబును దరణికిరణతప్తంబును మృగపక్షిగణరహితంబును నై యుండు నటఁ దడయక కదలి కైలాసంబున కేఁగుం డం దరిగి యచ్చటఁ బాండురమేఘసన్నిభంబును జాంబూనదభూషితంబును విశ్వకర్మనిర్మితంబును నగుకుబేరునగరం బున్నది యచ్చటఁ గమలకువలయహంసకారండవచక్రవాకాభిశోభితంబులును ముక్తావైదూర్యవాలుకంబులును నై కమలాకరంబు లలరుచుండు గుహ్యకకిన్నరసమేతుం డై కుబేరుం డాకొలఁకులఁ గ్రీడించుచుండు నాకైలాసగుహానిర్ఝరప్రదేశంబులు సీతారావణుల వెదకి యగ్గిరి దాఁటి త్రిశృంగగిరి కరుగుం డందుఁ దప్తకాంచనభూషితం

1 మస్తస్థానములు నీ కెఱుఁగఁ.
2 వ. అని మఱియును. క. ఇనజుఁడు సుషేణుఁ బడమటి.

బును దివ్యంబును నైనయాగిరిశృంగంబువలన నొక్కమహానది పొడమి యొప్పా
చుండు నానదీహ్రదంబున వెడలి సరయూనది పాఱుచుండు నగ్గిరిశృంగంబు లొ
కటి కాంచనమయంబు నొకటి వైదూర్యమయంబు నొకటి రజతమయంబును నై
యుండు నచట ము న్నేభూతంబులుం బుట్టకమున్న సర్వభూతశ్రేష్ఠుం డైనవిశ్వ
కర్మ యొక్కమహారణి నగ్నిహోత్రంబు కల్పించె నందుఁ ద్రేతాగ్నులు విల
సిల్లె నయ్యగ్నిమహాముఖంబున మహాదేవుండు సర్వభూతంబులం బశువులుగా
వేల్చినమహావేదిక యున్నది యావేది దర్శించి యాత్రిశృంగపర్వతంబునఁ బ్రస
న్నసలిలప్రవాహ మైనకూటమహానది వర్తిల్లు దేవదానవపతంగోరగాదులకు గ
మింపరాక ప్రదీప్తపావకంబునుంబోలెఁ దేజరిల్లు నాపర్వతశృంగమహావనంబుల
సీత వెదకి యాశైలంబు గడచి దేవదానవసేవితం బైనక్రౌంచాద్రి కరిగి యందు
సూర్యప్రభ గలిగి దేవతార్చితులు దేవసన్నిభులు నైనమహామును లున్నవా
రాశైలశిఖరంబున దివ్యం బైనవిహగాలయం బున్నది యక్కడ దేవదానవరా
క్షసాదిసర్వభూతంబులకు గమింప రాకుండు నగ్గిరి గుహానితంబసానువులఁ దదీయ
శృంగంబుల సీత వెదకి యగ్గిరి నతిక్రమించి మైనాకంబున కేఁగి యగ్గిరియం దర్శ్య
మవనం బున్నది యచ్చట జంబూద్వీపజంబూవృక్షం బప్సరోగణంబులచేఁ బూ
జితంబును సతతంబు ప్రభల వెలుంగుచుండు నందలిచిత్రసుగంధవనంబుల నశ్వ
ముఖకాంత లుండుదురు రమ్యం బైనసిద్ధాశ్రమంబు మహర్షియుతంబును ధర్మ
నిలయంబు నూర్ధ్వరేతస్కమునిసమాశ్రితంబును నై దీపించు నాయాశ్రమంబు న
తిక్రమించి వైఖానసులయినవాలఖిల్యులుమరీచిప్రాయులై యుండుదురుగాన వారి
ని సీతావృత్తాంతం బడుగుచు నటఁ జనితరుణాదిత్యసంకాశంబును హేమరసోదకం
బును హేమహంససమాకులంబు నగువైఖానససర స్సున్నయది యందుఁ గుబేరు
సార్వభౌమం బనుదిగ్గజం బాఁడేనుంగులతోడఁ గ్రీడించుచుండు నాకొలను గడచి
నష్టచంద్రదివాకరంబును నక్షత్రగ్రహానిర్మేఘపవనాదికవ్యోమంబును నై సూర్య
దీప్తులుంబోలెఁ దేజరిల్లు నతిశాంతతాపససిద్ధసేవితం బయినమైనాకంబు గడచి సి
ద్ధచారణసేవితంబును దమాలతాలీవనశోభితంబును జతుష్షష్టియోజనపరిమితంబు
ను నగుగంధమాదనంబున కరిగి తదీయశృంగంబునఁ బ్రసన్నసలిలాశయంబును
బుష్పితోపవనశోభితంబును శుద్ధాగురుగంధధూపితంబును నగుదివ్యహ్రదంబుచెం
త దర్శనీయజాతరూపవిలసితంబును సవేదికంబును నగుజంబూవృక్షం బున్నది
యాగంధమాదనశృంగగుహావిపినంబుల సీతం బరికించుచు నటఁ గడచి పితామ
హదేవదానవసేవితంబును దుషారచయసంకాశంబును సితాసితపుష్పవిరాజితం
బును రమ్యాగురుధూపితంబును ఘృతపిండంబును నగుమందరపర్వతంబున కరిగి
యందు మందాకినీతీరంబుననుండి లోకాద్భుతఘోషంబులతో గైరికాంజనసం
యుతమై శిలలు నుగ్గుగాఁ బడ మహాప్రవాహంబులోఁ బాఱుచుండు నమ్మహా

నదిని సకలదేవమునీంద్రులు సన్నుతింతురు పుణ్యమైన కౌశికానదియును నచట విలసిల్లు మఱియు రక్తజలప్రవాహయుఁ గేశమాంసాస్థివాలుకయు నైనవైతరణియుఁ దత్సమీపంబునఁ బాఱుచున్నది యచ్చట యక్షగంధర్వపిశాచోరగపతంగాదులు కాలవశంబున దేహంబులు విడుచుచుందు రచ్చట వారిదేహంబులు గానంబడు భువి మనుష్యులదేహంబులుంబోలె నటఁ గడచి కాలమేఘసంకాశంబును ఘోరగ్రాహసంకులంబు నగునుత్తరసముద్రంబున కేఁగి తదుత్తరతీరంబు చేరి కొండొకసేపు విశ్రమించి తత్తీరంబున నున్నసహస్రశిఖరాయతంబును గాంచనమయంబును సూర్యసంకాశంబును నగుబహుకేతుపర్వతంబు గని యాగిరిమీఁద నున్నదివ్యప్రసన్నోదకహ్రదంబును మహాశరవణంబునుం గని కాంచనమయం బైనయాశరవణంబు చేరి. 584

తే. కాలమేఘసంకాశంబు గ్రాహభీక, రంబు బహురత్నరాజివిరాజితంబు
నైనయుత్తరవారాశి కరిగి యుత్త, రంపుఁదీరంబుఁ జేరి విశ్రామ మొందె.

చ. అలరి యటన్ సహస్రశిఖరావళికాంచనదీప్తమండలిన్
గలబహుకేతునామగిరి గ్రాలుచు నుండును దానిమీఁద ని
ర్మలసలిలహ్రదం బమరు మానుగ నచ్చటఁ గార్తికేయజ
[1]న్మలలితదీప్తిమచ్ఛరవణంబు వెలుంగుఁ దదీయసన్నిధిన్. 586

క. సలిలాశయ మొక టిరవుగఁ, గలదు హయగ్రీవుఁ డను నకపిలుఁ డనంతుం
డెలమిం దద్దీర్ఘికలో, నలవడ జలకేళిఁ దేలి యాడుచు నుండున్. 587

వ. అగ్గిరిశృంగగుహానిర్ఝరంబుల సిద్ధచారణసేవితపుష్పితవనాశ్రమంబుల జనకజ వెదకుచు నద్దేశంబు దాఁటి ముందట నున్నశిలోచ్చయనదిని దత్తీరకీచకవేణువులం దెప్పలు గట్టికొని యాపుణ్యనదీజలస్పర్శనంబు చేసి యానది నుత్తరించి యావల సీతానదిఁ బొడగని యానది నవగాహంబుసేసి శుచిభూతు లై పుణ్యాత్ము లగుచు నటఁ గడచి. 588

క. సురపురసదృశము లగును,త్తరకురుదేశములు గలవు తద్దేశములం
జరియించుజను లుదారులుఁ, దరుణవయోలలితు లధికధన్యులు మఱియున్.

ఉ. ఆగతహర్షభాగులు నిరంతరనిర్జరరాజభోగులుం
జాగులుఁ బుణ్యభాగులును శాశ్వతరాగులు [2]నిష్టసౌఖ్యసం
యోగులు నిర్గతాగులు సమున్ముషితశోకభయార్తిరోగులున్
శ్రీగులు నిత్యదానరతిసేవితకందరకాంచనాగులున్. 590

వ. ఆదేశంబున శీతోష్ణజరామరణంబులు శోకభయామర్షంబులు లేవు సూర్యుండు ప్రసరింపఁడు భూమి వశీకరయు నిస్తృణకంటకయుఁ బాండువర్ణయు సమతలయు విగతబాధయు నారోగ్యవతియు శాద్వలవతియు సర్వకాలఫలవృక్షశోభితయుఁ

1 న్మలలితహేమతచ్ఛరవణంబు. 2 నిత్యసౌఖ్య.

జాఱుకాంచనమణిమండితయు సువర్ణపక్షిగణవిరాజితయు నగుచు నీలవైదూర్య వర్ణోత్పలంబులును మణిమయకనకదండహేమకేసరరక్తోత్పలవనంబులును దప్త కాంచనపద్మంబులుం గలిగి సుగంధబంధురంబు లగుపద్మాకరంబులు మణికాంచన విచిత్రకింజల్కనీలోత్పలషండంబులు గలభూములు మణిరత్నసంకీర్ణకాంచనవాలు కానదులు సువర్ణమణిరత్నగిరులు హేమాభిరామద్రుమచ్ఛాయలుం గలమణి పర్వతంబుల ననర్ఘ్యనిస్తులముక్తాఫలమణిగణరాజితకమలాకరంబుల నదుల నని శంబును గామితఫలంబు లొసంగుచు మధురమధువులు గురియుతరువులుం గలిగి యాభూములు విలసిల్లు నచ్చట సప్తర్షిభవనంబులు మందాకినీనదియును ధనదుని చైత్రరథంబును క్షీరనదులు నాజ్యప్రవాహంబులును బాయసకర్దమంబులును విలసిల్లు మఱియు బ్రహ్మనిర్మితకల్పతరువులు సతతంబును బుష్పఫలాన్వితంబులై నానావర్ణమృదులాంబరంబులు ముక్తావైదూర్యకనకచిత్రభూషణంబులుఁ జిత్రా స్తరణశయనంబులుఁ గామితగంధపుష్పమధురరసంబులు నతిస్వాదుపానంబులు వివిధభక్ష్యంబులును మఱియు స్త్రీపురుషుల కనురూపఫలంబులు నొసంగుచుండు సిద్ధగంధర్వకిన్నరనాగవిద్యాధరులు నచటం దరుణీసహితులై రమించుచుండు దురు వార లెన్నండును వియోగంబులు లేక పరస్పరప్రియులై యుండుదురు కాంతలు కాంతిమతులు లావణ్యవతులు సర్వాభరణభూషితులు నై విలసిల్లు దురు పురుషులు శుభాకారులు రూపవంతులు మహాతేజులు వితంద్రాత్ములును నై యుండుదు రచట నెవ్వరు నసంతుష్టులు నప్రియులు లేక మెఱయుదురు.

చ. తనపురికంటె సద్గుణవిశేషములుం గమనీయలక్ష్మియుం
గనుఁగొన నొప్పుచున్ శుభసుఖంబుల కెల్లను భోగభూమియై
యునికిని నాధరిత్రిఁ గలయోషలు తన్ను గణింప కెంతయు
న్మనసిజతంత్రముల్ దినదినంబును జల్పుచు నున్నదానికిన్. 592

వ. ఇంద్రుం డీసున నక్కాంతల నాగుహాముఖంబునను జరామరణదుఃఖితలై యుం డుం డని శపియించుటయు వార లాశాపంబున నమ్మహాగుహను దినదినంబును ముదిసి చచ్చుచుఁ బుట్టుచు నుండుదురు. 593

క. తిమిరవతి యనఁగ నగ్గుహ, యమరుం దద్బిలములో గుహాగేహసహ
స్రము లుండు వానిలో భూ, రమణునిసతి వెదకి కపులు రభసము లారన్.

వ. దేవసేవితం బగునయ్యుత్తరదేశంబు దాఁటి ముందట నున్నహేమమయం బగు సోమగిరి కరుగుం డింద్రలోకగతులు బ్రహ్మలోకగతులును నగుదివ్యు లప్పురంబు రక్షించుచుండుదురు గగనోన్నతం బైనయాసోమగిరిప్రభ సూర్యుండు ప్రవే శించుచుండునది సూక్ష్మదర్శులకు భానుతేజోమయం బై మెఱుంగం బడు. 595

క. ఆదట నగ్గిరిపై నే, కాదశరుద్రాత్ముఁ డైనశ్రీగౌరీశుఁడు స
మ్మోదమున నుండు నట నజు, గాదిలితనయుండు మనువుఁ గైకొనియుండున్.

వ. అదియుం జతుర్విధభూతసృష్టితోడ నచట వర్తిల్లుట దాని మనుష్ఠానం బంద్రు
దేవదానవుల కది దుర్గమం బాశైలం బన్యులకు గమింప నశక్యంబు కపులార
మీ రాసోమాద్రి వీక్షించి తదీయపార్శ్వకటకగుహావనోద్యానవనగంధర్వభవ
నంబుల రామదేవుదేవిని వెదకి యటమీఁద శమీస్థానంబు నొంది మఱి యమ
రారులు మహోలూఖలమేఖలులు నగురాక్షసులు గల రారాక్షసులఁ గలసి
యేకరాత్రం బక్కడనుండి యెల్లచోట్ల రామునసతి వెదకుండు మఱియును.

మ. అటపై నేరికిఁ బోవరా దినరుచుల్ వ్యాపింప వెల్లప్పుడున్
స్ఫుటమర్యాద మమందసాంద్రతిమిరస్తోమప్రకీర్ణంబు మీ
రట నేఁ జెప్పినచోటులన్ జనకజన్ వ్యక్తంబుగాఁ జూచి మ
ర్కటవీరుల్ నెలలోన రం డతిక్రుతార్థత్వంబు సొంపారఁగన్. 598

క. నెలలోన రానివాని, న్బలువిడిఁ జంపింతుఁ బూని నాహితమును భూ
లలనునిహితముం జేసిన, యలఘున్ రక్షింతు రాజ్యమంతయు నిత్తున్.

క. నావుడు నవ్వుఁ గా కని సు, గ్రీవునకును రామనృపతికిని మ్రొక్కి లస
ద్భావన శతబలి కపిసే, నావృతుఁ డై యుత్తరమున కరిగెం గడిమిన్. 600

వ. అప్పు డొక్కవనచరుం డి ట్లనియె. 601

క. మృత్యుముఖంబునఁ దక్కఁగ, క్షిత్యాత్మజ యెచట నున్నఁ దెచ్చెద లోక
ప్రత్యయము గాఁగఁ దెచ్చెద, నత్యంతబలంబుతోడ నార్యులు మెచ్చన్. 602

వ. మఱియొక్కవానరుం డి ట్లనియె. 603

క. వినుఁ డే నిప్పుడ శతయో, జనముల్ చని కార్యసిద్ధిసహితుఁడ నై వే
చను దేరఁగఁ గల నేటికి, వనచరులను దుఃఖపఱుప వనచరపతికిన్. 604

వ. మఱియొక్కయగచరుం డి ట్లనియె. 605

క. భూతలభూధరసాగర, పాతాళనదీవిపినసభంబులు నాయ
త్యాతతగమనత్వరకు వి, ఘాతంబులు సేయ లేవు కావున బలిమిన్. 606

క. ఏవలన నున్న నైనను, రావణుఁ బరిమార్చి విజయరమ్యశ్రీతో
భూవల్లభుప్రియపత్నిన్, వేవే కొనివత్తు నేన విక్రమ మెసఁగన్. 607

వ. మఱియొక్కవృక్షచరుం డేపున గంతులు వైచుచు ని ట్లనియె. 608

చ. గిరు లగలించెదన్ జముని గెల్చెద బాడబవహ్ని మ్రింగెదన్
ధర విదళించెదన్ దెసలు దాఁటెద సాగరముల్ గలంచెదన్
ఖరకరచంద్రతారకనికాయముఁ గూల్చెద లీలఁ బంక్తికం
ధరుఁ బరిమార్చెదం గడిమిఁ దత్పురిఁ జొచ్చెద సీతఁ దెచ్చెదన్. 609

వ. అని యివ్విధంబున మఱియు ననేకప్రకారంబుల దర్పంబులు పలుకుచు. 610

ఉ. వాలము లెత్తి త్రిప్పుచును వావిరి గంతులు వైచుచున్ దెసల్
వ్రీలఁగఁ జేయుచున్ నెగసి విన్నటు ముట్టఁగ మ్రొగ్గుచున్ ఘన

త్క్ష్వేళలు నుగ్రతర్జనలుఁ జేయుచుఁ బాఱుచుఁ బాఱి వచ్చుచున్
శైలము లెత్తియాడుచును జండగతిం జరియించి వానరుల్. 611

క. మిడుతలలతఱుచునఁ బొడవుగ, నుడుపథ మ్రువంగ నడరి యొండొరుఁ గడవన్
బడిబడి దిశలకుఁ జన న, ప్పుడు రఘుపతి పలికెఁ బవనపుత్రునితోడన్. 612

క. నీ వెన్నఁ డిన్నిభూములు, వావిరిఁ గన్నాఁడ వనిన వనచరనాథుం
డావసుధేశునితో సం,భావన నిట్లనియె నపుడు ప్రమదం బెసఁగన్. 613

క. బలవంతుఁ డైనవాలికిఁ, దలఁకుచుఁ గిష్కింధ వెడలి త్వరతో నల్ది
క్కులకుం బాఱి మహీమం,డల మంతయుఁ జూచినాఁడ నాఁడు నరేంద్రా.

వ. జనవరా జనకజ వెదకఁ దూర్పుదిక్కునకు వినతప్రముఖవీరవానరుల దక్షిణ
దిగ్దేశంబునకు నాంజనేయాంగదతారముఖ్యకపిపుంగవులఁ బశ్చిమంబునకు సుషే
ణాదిప్లవగోత్తముల నుత్తరదిక్కునకు శతబలిప్రముఖయూథపులను బుచ్చితి
నని చెప్పి. 615

క. బల్లిదు లగునక్కపివరు, లుల్లాసము లార నరిగి యొగిఁ దెల్లముగా
నెల్లెడల వెదకి తగ నీ, వల్లభఁ బొడగాంచి వేగ వచ్చెద రనఘా. 616

వ. అని సుగ్రీవుండు పలుక రామచంద్రుం డుల్లసిల్లె నట్టియెడ. 617

క. చని తూర్పుదెసకు నీచె,ప్పినచోటుల నెల్ల వెదకి పృథివీశుసతిన్
జనకజఁ గానక వచ్చితి, నని వినతుఁడు చెప్పె నప్పు డర్కజుతోడన్. 618

క. చెచ్చెర నుత్తరభూముల, విచ్చలవిడి నెల్లయెడల వెదకి వెదకి నే
నచ్చట జానకిఁ గానక, వచ్చితి నని చెప్పెను శతవలి యినజునకున్. 619

వ. మఱియుఁ బశ్చిమదిగ్భాగంబున కరిగి సుషేణుండు బలకలితుం డై మరల నే
తెంచి సుగ్రీవుసన్నిధి మున్ను నీచెప్పినభంగి దేవిం జూచి కానక. 620

చ. పురములఁ బల్లెపట్టులను [1]భూరినికుంజమహోగ్రశైలకం
దరములఁ గానలం దుపవనంబుల సాగరతీరభూములన్
సరసుల నిర్ఝరస్థలుల సైకతచారునదీనదంబులం
దరువులనీడలం బొదలఁ దాపసవర్యులయాశ్రమంబులన్. 621

క. మానక యారసి యెచ్చో, మానినిఁ గానంగలేక మఱి వార్తయు మా
వీనులు సోఁకక మగుడన్, వానరతతితోడ వేగ వచ్చితి నిటకున్. 622

వ. అని పలికి. 623

చ. అమితబలాఢ్యుఁ డైనపవనాత్మజురాకయ కోరుచున్నవా
రము నతిఁ జూడ నాదెసన ప్రత్యయ మయ్యెడు బుద్ధివీర్యవి
క్రమకలితుండు సర్వగుణరమ్యుఁడు నైనమరుత్సుతుండు భూ
రమణునిదేవిఁ జూచి యనురాగముతోఁ జనుదెంచు నర్కజా. 624

---

1 భూవివరంబులలోన శైల.

వ. అని సుషేణుండు ప్రియంబులాడె నట దక్షిణదిగ్భాగంబునకుం బోయినవానరులు.

క. తారాంగదాదివానర, వీరులు వాయుతనయుండు వింధ్యాద్రికి నే
పారఁ జని యచటిగిరిబిల, భూరుహషండవనకుంజపుంజాపగలన్. 626

క. కలయ సతి వెదకి కానక, ఫలజలమూలోపభోగపరు లై కపివీ
రులు చని యొండొకదేశము, నలవడఁ బొడగాంచి యలరి యచ్చటఁ జూడన్.

తే. లీల మైఁ బదియేఁడులబాలుఁ డైన, తనసుతుఁ డరణ్యమునకును జని గతాసుఁ
డైనఁ దండ్రి యామునివరుఁడాగ్రహమున, నావనము శపియించిన నావనంబు.

చ. అలికులపర్ణహీనవికచాంబుజవారిరుహాకరంబు ని
ర్దళఫలపుష్పవృక్షనికరంబును నిర్గతజీవనాపగా
వలికలితంబుఁ బక్షిమృగవర్జితముం జ్యుతమూలముల్ ఘనా
చలగహనంబు నిర్జలముఁ జక్షురసహ్యము నై వెలుంగఁగన్. 629

చ. అటఁ బరికించి యొక్కకనకాచలముం గని తద్బిలంబు ను
ద్భటగతిఁ జొచ్చి యందు ఘనపర్వతసన్నిభుఁ డైనదైత్యు ముం
దటఁ బొడగాంచి యయ్యసుర దాఁటి సమస్తగుహాంతరంబు వి
స్ఫుటముగ నంగదుల్ వెదకి భూమిజఁ గానక దుఃఖితాత్ము లై. 630

సీ. అటఁ బాసి కపులొక్కవిటపిమూలముఁ జేరి, యాసీను లై యుండ నపుడు వారి
కనిలజుఁ డిట్లను నినజుండు చెప్పిన, చోటులఁ జెప్పనిచోటులందు
వెదకితి మెచ్చోట విభుదేవిఁ గానము, వనజాక్షివార్తయు వినఁగఁబడదు
సమయకాలంబును జనఁజొచ్చెఁ గడముట్ట, నిఁక మీఁదఁ జేయంగ నేమిగలదు
రామచంద్రునికామితార్థంబు గలుగఁ, జేసి యానందకీర్తులఁ జెంద లేదు
గాన ప్రాణంబువిడిచెదఁ గాక యన్న, నంగదుఁడు పావనికి నిట్టు లనియెఁ బొసఁగ.

చ. అమితబలాఢ్యు లిందఱు సమగ్రులు నెంతటి కైన రామభూ
రమణునికామితార్థము పరాభవ మొందదు సర్వవానరుల్
క్రమమున నెల్లచో వెదకఁగాఁ దగుఁ గ్రమ్మఱ యుక్తకార్యయ
త్నము ఫలియించు నొక్కెడ దక్కక చేయఁగ వంత యేటికిన్. 632

చ. పతిహితకార్యముం జెఱిచి పందల మై భయలజ్జ లేది యే
గతి దివసేంద్రనందనునిఁ గానఁగఁ బోదము పోయినప్పు డు
ద్ధతి నతఁ డాత్మనాథుప్రియ మాఱడిఁ బుచ్చినయట్టినీచు లం
చతిభయదక్రియల్ మనల నందఱ వధ్యులఁ జేయకుండునే. 633

వ. అనవుడు గంధమాదనుం డంగదుండు చెప్పినట్ల మన మెల్లచోటుల వెదకుదము పదం డనుచు నట లేచి యందఱుం గూడి దక్షిణదిగ్భాగంబున నున్నవింధ్యాద్రిసమీపంబుఁ జేరి. 634

మ. విలసల్లోధ్రకనప్తపర్ణగహనాల్ వీతప్రభావిస్ఫుర

త్కలధౌతాచల మొక్కఁ డెక్కి యతిదక్షత్వంబు లేపార నం
దుల నానాతరుకుంజపుంజవిపినస్తోమాపగాభూములన్
నలినాక్షిం బరికించి కానక విషణ్ణత్వంబునం బొందుచున్. 635

వ. అగ్గిరి డిగ్గి యిలఁ గొంతదడవు విశ్రమించి యుల్లాసంబు దెచ్చుకొని యంగ
దాంజనేయమైందద్వివిదనలతారజాంబవంతులు క్రమ్మఱ వింధ్యాద్రిగుహావనం
బుల మఱియుఁ దగుచోట్ల వెదకుచు నరుగుదెంచి. 636

క. పుడమిసుత వెదకి యెచ్చటఁ, బొడగానఁగ లేక యొక్కభూజముక్రిందం
గడు డస్సి నిలిచి తృష లే, ర్పడ నడరం గపులు దెసలు పరికించునెడన్.

మ. కలయం బెల్లునినాదముల్ చెలఁగ ఱెక్కల్ లీల సారించుచుం
గలహంసవ్రజచక్రసారసబకక్రౌంచాదినానారవ
జ్జలపక్షుల్ వెడలం గనుంగొనుచు వృక్షచ్ఛాదితం బైనయా
బిలముం గాంచిరి తోయపానవిపులాపేక్షాస్థలవ్యాసక్తల్. 638

—✿ హనుమజ్జాంబవదాదులు స్వయంప్రభగుహలోఁ బ్రవేశించుట. ✿—

వ. హనుమంతుం డప్పుడు దవ్వులం గనుంగొని. 639

క. కమలార్ద్రపక్షములతోఁ, గమలరజస్సిక్తరక్తగాత్రంబులతో
నమరుచు జలపక్షిసమూ,హము లోలిన్ వెడలుచున్న వవె గుహావాతిన్.

చ. అరయుఁగ నుండ నోపుఁ గమలాకర మందు జలంబు ద్రావి వే
ధరణితనూభవన్ వెదకు దండు పదండు కపీంద్రులార యం
చరిగి ఘనాంధకారభరితాంతరముం గడుదుష్ప్రవేశముం
హారిరుచిదుర్గమంబు నగునాబిల మందఱుఁ జొచ్చి యచ్చటన్. 641

ఉ. చండఘనాంధకారమున సర్వవనాటులుఁ ద్రోవఁ గాన లే
కొండొరుఁ గౌఁగిలించుకొని యోజన మేఁగి తృషాబుభుక్షలన్
నిండుశ్రమంబునన్ ధృతులు నీఱుగ జీవముతోడివాంఛ లే
కుండిరి మాస మొక్కఁ డటు లుండి జలస్థలిఁ జేరి ముందటన్. 642

వ. వెలిఁగెడునొక్క తెలుపు పొడగని యచటి కరిగి తిమిరం బంతయు నడంగి బిలం
బెల్ల దేదీప్యమానం బై పొడగానంబడ నచటికాంచనమయకిసలయవిసరకుసుమ
స్తబకఫలవిలసితవరపర్ణసువర్ణశాఖలం దచ్ఛాఖాకలితంబులై సలలితకలరవకల
కలంబులఁ బొలుచుజాతరూపసురూపపక్షిచయంబులం గనదనలశిఖోపమాన
కనకలతాహింతాలతక్కోలనారికేళసాలరసాలకకుభచంపకపున్నాగనారంగాది
తరునికరంబుల సురుచిరభూషణభూషితహేమాభిరామధామంబుల నీలవైదూ
ర్య రత్ననిర్మితకనకరజతకువలయంబుల నాస్ఫోటితహాటకమత్స్యకచ్ఛపాదిజల
చరంబులఁ బరివేష్టితజాంబూనదవృక్షజలపక్షికులంబులం బెల్లు విలసిల్లువిమలా
ప్సరోవరంబులఁ జామీకరచారువిమానంబుల ముక్తాజాలాంతరగవాక్షలక్షిత

కలధౌతసమవిరాజద్గృహంబుల రుక్మరౌప్యభాజనంబులఁ బూర్ణస్వర్ణరజతశ్రే
ణూదిదివ్యవస్త్రగంధమాల్యాంగరాగంబుల మధురమధురాహారమధుగపానం
బుల వివిధధాన్యంబుల మణిచిత్రచిత్రితకంబళాజినసంచయంబులఁ దనరారు
హేమధామంబుల నచటనచటఁ జూచుచు నేతెంచి యరుణకాంచనచిత్రాస
నాస్తీర్ణరత్నపటలంబుల మధుస్రావులైనభక్ష్యభోజ్యలేహ్యపానీయఫలవృక్షం
బుల రమణీయమణిగణంబుల హరితవర్ణపక్షంబుల సామస్వరనినాదంబుల విద్యు
త్కాంచనప్రభల శోభిల్లుమధుపంబులు గలవృక్షశాఖాగ్రంబుల నాలోకిం
చుచుం జనుదెంచి యాకపు లగ్రభాగంబున. 643

ఉ. భ్రాజితహేమవిస్తరము • పై నచలస్థితి నుండి చారుకృ
ష్ణాజినముల్ ధరించి సము • దగ్రసమాధిసమేతయై తప
స్తేజము లుల్లసిల్ల విల • సిల్లు స్వయంప్రభఁ గాంచి రా ధరి
త్రీజచరుల్ మరుత్సుతుఁడు • దిగ్గున నప్పుడు మ్రొక్కి యిట్లనున్. 644

చ. నిరుపమపుణ్యవే సతివి • నీ విటు లొప్పుచు నున్నయీగుహా
సురుచిరరత్నహేమవన • శోభితకాంచనమందిరంబు లె
వ్వరివి సువర్ణకూర్మఝష • వారిచరంబులు దేలియాడెడున్
సరసుల విస్మయంబు లివి • సర్వము మా కెఱిఁగింపు మేర్పడన్. 645

క. అనవుడుఁ బావని కాసతి, చన ని ట్లను నేను మేరుసావర్ణితనూ
జను నాపేరు స్వయంప్రభ, యనిశము నుండుదుఁ దపోని • యతి నీగుహలోన్.

చ. ఉరవడి వాసవుం డసుర • యుగ్రమునప్పుడు వజ్రమొత్తి ని
ర్భరగతి వైవ నీనగము • వ్రస్సె బిలంబుగఁ గర్మకౌశల
స్ఫురితుఁడు విశ్వకర్మ మును • భూతహితంబుగ నీమనోజ్ఞకం
దరము రచించె రత్నభరి • తంబు సురాసురదుర్గమంబుగన్. 647

క. ఘనమాయామహిమ మయుం, డనుదానవవిశ్వకర్మ • యమరెడునీకాం
చనవనగృహాదివస్తువు, లెనయఁగ నేర్పున సృజించె • నీగుహలోనన్. 648

చ. అరుదుగఁ గానకాంతమున • నామయుఁ డోపికఁ బెక్కువేలవ
త్సరములు నిష్ఠతోఁ దపము • సల్పఁగ నాతని కబ్జగర్భుఁ డా
దరమున నిచ్చె నీబిలము • దానవనాయకుఁ డిందులోన న
చ్చర యగుహేమతో సురత • సౌఖ్యము లొందుచు వైభవంబునన్. 649

క. మృత్యువు వంచించి మయుం, డత్యాయతకాల మీగు • హను హేమాసాం
గత్యమున నుండఁ గని యా, దిత్యేశుఁడు వచ్చి మయుని • దెంపునఁ జంపెన్.

క. హేమాగృహ మిది నా కా, హేమ ప్రియవయస్య గాన • యేఁ జెడకుండం
బ్రేమంబున నీహేమా, ధామము గాచికొని యున్న • దాన మహీమన్. 651

వ. అని పలికి. 652

క. వలసినఫలమూలాదులు, నలువునఁ జిత్తములు దనియ నమలుఁడు మధురా
మలజలములు ద్రావుఁడు సే, దలువాయఁగ ననుడుఁ బవనతనయుఁడు నతితోన్.

క. లోలమతిఁ జొచ్చి గుహ నా,భీలశ్రమ తృషలు సొడమఁ బేరాఁకటితో
నీలాగువగలఁ జావఁగఁ, బా లై యున్నార మిచటఁ బావనచరితా. 654

క. మా కాహారము లొసఁగి కృ,పాకరమతి మమ్ముఁ బ్రోవు మనఘాత్మ యనన్
వే కందమూలఫలములు, గోకొం డని యొసఁగ నందికొని నమలి కపుల్.

వ. అతిప్రీతు లై మఱియు జలము లాపోవం ద్రావి తృప్తిం బొంది యాస్వయం
ప్రభఁ బ్రశంసించి రవ్వాతపస్విని వారలం గనుంగొని. 656

క. ప్రేమంబుతోడ ని ట్లను, నేమాడ్కిన్ వెదకి కంటి రీబిలమున్ మీ
రేమహిమంబునఁ జొచ్చితి, రేమిటి కిట వచ్చినార రెక్కడి వారల్. 657

వ. అనిన నక్కపు లాతపస్వినికిఁ దమవచ్చినవిధం బెల్లను జెప్పి భాగ్యవశంబున నిన్నుఁ
బొడగని నీప్రసాదంబున మృష్టాహారంబులం గొని మధూదకంబులు ద్రావి పరి
తుష్టింబొంది విగతశ్రాంతుల మైయున్నార మింక మావచ్చినకార్యంబు వినుము.

క. ఇనజుఁడు మాసములోపల, జనకజఁ గానంగ వెదకి చను డెం డనినం
జనుదెంచి మాస మంతయుఁ, జనఁ జెడి యున్నార మెందుఁ జన లే కిచటన్.

క. రాముఁడు పుణ్యశ్లోకుం, డామహితాత్మునతి వెదక నరుగఁగ వలయున్
నేమంబున మము నీబిల, ధామము వెడలింపు కరుణఁ దల్లి యనినన్. 660

క. ఏరికిఁ బ్రాణంబులతోఁ, బోరా దీబిలము సొచ్చి పోఁడిమితో నా
భూరితపఃప్రాభవ మరు, దారఁగ నీబిలము వెడల ననుపుదు మిమ్మున్. 661

క. వృత్తచరులార వేగమ, యక్షులు మూసికొనుఁ డీగుహాదుర్గం బ
ధ్యక్షము మీ రీక్షింపఁగ, దక్షత వెడలింప రా దుదగ్రత ననినన్. 662

మ. బిల మావానరు లందఱున్ వెడలుసంప్రీతిన్ నిజాక్షుల్ గరం
బులఁ గానంబడకుండ మూసికొన నాపుణ్యాత్మ యోగాంచితో
జ్జ్వలశక్తిన్ నిమిషంబులోనన గుహాద్వారంబు దాఁటించి వా
రల కీశైలము వింధ్య మంచు మఱి మార్గం జెప్పి దీవించుచున్. 663

వ. ఆతపస్విని యబ్బిలంబు చొచ్చెఁ దదనంతరంబ. 664

ఉ. ఆరఁ దపోబలంబున స్వయంప్రభ తమ్మటు కేలఁ దాల్చి త
ద్ద్వారబహిఃస్థలిన్ విడువ వానరులక్షులు విచ్చి చూచి యా
చేరువ నున్నసాగరముఁ జెన్నగుపల్లవపుష్పవల్లికా
చారువసంతమానతరుషండముఁ గన్గొన నంగదుం డనున్. 665

—✤ హనుమదాదులు సీతం గానమికిఁ జింతిల్లుట. ✤—

క. ఇనజుఁడు మితిచేసినయా, దినములు పోఁజొచ్చెఁ గాన తిరుగఁగ నెచటన్
జనకజఁ గానమ యటకున్, మన మేఁగిన రవిజుఁ డపుడ మడియంజేయున్.

వ. అని పలుకఁ గపులు తమలోన. 667

తే. అంగదుఁడు చెప్పినట్ల య§య్యర్కసుతుఁడు
ఘనతరక్రూరుఁ డిక్కడి§కార్య మెఱుఁగఁ
డామహీజఁ గానక మన § మటకు నేఁగఁ
గినిసి రామప్రియంబుగా § మనలఁ జంపు. 668

సీ. అని పల్కు వారితో § నంగదుం డి ట్లను, మన మిప్డు వెడలిన§ఘనబిలంబు
బహుపక్వఫలజల§భరితంబు నేరికి, దుస్సాధతరమును § దురధిగమము
మాయావినిర్మిత§మహితదేశముఁ గాన, క్రమ్మఱ నీగుహఁ § గడఁక లారఁ
జొచ్చి కాపుండుద § మిచ్చటఁ గపులార, యీబిలంబున మన § మిప్పు డున్న
నింద్రుఁ డాదిగ దేవత § లెల్ల వెదకి, మనలఁ గానంగ లే రన్న § మనుజు లైన
రామలక్ష్మణులును మఱి § రవిజముఖ్య,వానరప్రవరులు వచ్చి § కానఁ గలరె.

వ. అని పలుకు నంగదువాక్యంబు లాదరింపక హనుమంతుం డి ట్లనియె నీవు వెడఁ
గుబుద్ధి వీకపులం గూర్చుకొని యీబిలంబుచొచ్చి ప్రబలుం డయినసుగ్రీవుతో
మరలంబడఁ జూచెదవు జను లెల్లఁ బ్రబలునిఁ జేపట్టుదురు గాని దుర్బలుని తెరు
వొల్లరు నేనును నీలుండును దారుండును వాలి గలనాఁడు సుగ్రీవునివారలమై
యుండుదుము సుగ్రీవునిఁ బాసి నాకు నుండ నర్హంబు గాదు దక్కినవారును
జపలమతు లై యిక్కపులు దమతమపుత్రమిత్రకళత్రాదులం బాసి నీయాజ్ఞకు
లోనై నీకడ దుఃఖంబు లనుభవించుచుందు రే మేమందఱముఁ దొలఁగిన నీవొక్క
రుండవు నీబిలంబున నె ట్లుండెద వట్లుం గాక. 670

మ. సురరా జుద్ధతి నొక్కవజ్రమున నీ§క్షోణీధ్రముల్ వ్రచ్చి క
న్దర మొక్కం డొనరించె లక్ష్మణునకు § న్వజ్రోగ్రనారాచముల్
పరికింపం గల వెన్నియే ని నతఁ డా§బాణంబులన్ వీఁక ని
గ్గిరిఁ జూర్ణంబుగఁ జేసి నిన్నుఁ దునుముం § గింకన్ మహోదగ్రుఁ డై. 671

వ. కావున దుర్విచారంబులు మాని మమ్ము ముందట నిడుకొని సుగ్రీవునికడ కేఁగు
మతండు సత్యసంధుండును ధర్మయుక్తుండును మీతల్లి కత్యంతానురక్తుండు నగు
టం జేసి పుత్త్రుండ వై ననిన్ను యుక్తక్రమంబునః బట్టంబుగట్టు బోదము రమ్ము
నుచుం బలుక నంగదుండు సుగ్రీవు నుద్దేశించి యి ట్లనియె. 672

మ. చన నీయంగదు యౌవరాజ్యయుతుఁ గా § [1]సంప్రీతితోఁ జేయు మీ
తనికిం దప్పట నాకుఁ దప్పు టని యు§ద్యత్ప్రీతితోఁ బంచినన్
సునయం బారఁగ రామునాజ్ఞ యువరా§జుం జేసెఁ గా కిచ్చమైఁ
దనయుంతన్ యువరాజుఁ జేసెనె సనున్ § ధర్మంబు చెల్వారఁగన్. 673

చ. అరుదారన్ గుహఁ జొచ్చి వాలి రిపుతో § నాసన్నుఁ డై పోర ని

---

1 పాలింపు సుగ్రీవ యీ, తనికిం.

ర్భరసత్త్వంబున వాలికిఁ వెడలి రా । రంధ్రంబు లేకుండఁ దా
నురుశైలంబు బిలంబువాత నిడి రాజ్యోల్లాసి యై వచ్చి వా
నరరాజ్యం బనురక్తిఁ జేకొని కడుం । గర్వాతిరేకంబునన్. 674

క. జనకసముం డగ్రజుఁ డా, తనిసతి ధర్మమునఁ దల్లి । తనయగ్రజుదా
రను దారను వరియించెను, జన దన కినసూనుఁ డతఁడు । సద్ధార్మికుఁడే. 675

క. తనకును రాజ్యం బిచ్చిన, ఘను రాముని గానఁ బోక । కడుఁగిన్కను రా
మునితమ్ముఁడు వచ్చిన మఱి, మనమున బెగ డంది కాదె । మగమఱి వచ్చెన్.

వ. ఆసుగ్రీవుండు కృతఘ్నుండును పాపచిత్తుండును గావున మాతండ్రివలనిపూర్వ
వైరంబుఁ దలంచి మట్టుపెట్టుం గాని న న్నేల పట్టంబుఁ గట్టు నని పలికి. 677

చ. జనకజఁ గాన కే నరుగఁ । జండగతిఁ ననుఁ బట్టి [1]గట్టి త
ర్జన మొనరించి దండముల । జర్జరితాంగునిఁ జేయుఁ గాన గో
నినజునిపొంతఁ బో వెఱతు । నిక్కడఁ బ్రాణములం ద్యజించెదన్
వనచరులార మీ రటకు । వాంఛలతోఁ జని యానతాంగు లై. 678

క. ఏ నిట నీల్గుట విన్నన్, మానసమున దుఃఖ మొంది । మరణం బొందుం
గాన మును దార మొగపడి, మానుగఁ గుశలంబు లడిగి । మఱి నే ర్పమరన్.

వ. నా తెఱం గెఱింగించి యంతమీఁద. 680

క. పతియును సుతుఁడును లేమికిఁ, గతదుఃఖముఁ బొందుజననిఁ । దారను మఱిన
మ్మతి రుమను శోక ముడుగఁగఁ, గ్రతిమతి బోధించి బుజ్జగింపుఁడు మీరల్.

—✿ప్రాయోపవిష్టు లైనహనుమదాదులకడకు సంపాతి వచ్చుట.✿—

వ. అని పలికి యంగదుండు రోదనంబు చేయుచు దర్భశయనుం డయ్యె నప్పుడు
సకలకపులు బాష్పధారలు దొరఁగ నంగదునిం దిరిగివచ్చి జలాచమనంబు చేసి
దక్షిణాగ్రంబు లైనదర్భలమీఁద నుత్తరశిరస్కు లై ప్రాఙ్ముఖు లగుచుఁ బర్వత
సన్నిభు లైనయవ్వనచరు లొఱలుచుఁ బ్రాయోపవేశంబు చేసి రపుడు మందర
పర్వతవినిర్గతుం డై వింధ్యపర్వతశిఖరాగ్రంబున నున్నసంపాతి కడంక. 682

క. తనబిలము వెడలి చేరువ, మునుమిడి ప్రాయోపవేశ । మును వరుసం గై
కొని వగలఁ బొగులుకపులం, గని యాసంపాతి యుత్సు । కత ని ట్లనియెన్.

క. దైవాధీనము లోకము, దైవము సర్వంబు భూత । తతి కొడఁగూర్చుం
గావున నా కాహారము, దైవము ముందఱికిఁ దెచ్చి । తనరఁగఁ బెట్టెన్. 684

క. చిరకాలం బాహార, మ్మిరువుగఁ గొని తిరుగ లేని । యే నింకను జె
చ్చెర ముందట మరణేచ్ఛాపరు లై యీల్గువనచరుల । భక్షింతు వెసన్. 685

చ. అన విని యాత్మ దుఃఖపడి । యంగదుఁ డి ట్లను వాయుపుత్త్రుతో
మనల గ్రసించెదన్ వెసఁ గ్ర । మంబున నం చొకఘోరపక్షి యిం

[1] కట్టి భ,ర్జన లొనరించి.

పెనయఁగఁ బల్కె నిట్లు మన కేరికి ము న్నిటుఁగంగ రాని యీ
ఘనవిపదద్భుతక్రమము గల్గెఁ గదే యని పల్కె వెండియున్. 686
తే. నృపతిసతి సీత వెదకెడు నెపము వన్ని, మర్కటప్రాణములు [1]గొన మదిఁదలంచి
చటులకాలుఁడు మనల నిచ్చటికిఁ దెచ్చె, నినజుఁడును రామచంద్రుండు నేమి సేయు.
తే. రామువనవాసమును దశరథునిమృతియు
ధరణిజాహరణముఁ బక్షివరునిహతియు
వాలిమరణంబు మనకుఁ జావలయుటయును
గలిగెఁ బాపపుఁగైకేయికారణమున. 688
ఉ. కైక వరంబు తన్నడుగఁ గానకు రామునిఁ బుచ్చి యాత్మలోఁ
బైకొనుపుత్రశోకమునఁ బంక్తిరథుండు గతాసుఁ డయ్యె సు
శ్లోకుఁడు రాఘవుం డడవిలోఁ జరియింపఁగ భిక్షువేషముం
జేకొని సీత నెత్తుకొని శీఘ్రమె రావణుఁ డేఁగె నేఁగఁగన్. 689
క. రామహితంబుగ మార్కొని, రామునిసతికొఱకుఁ బేర్చి రావణుచే సం
గ్రామమున నీల్గి నిర్జర, ధామంబు జటాయు వొందె ధన్యత వెలయన్. 690
క. జనపతి కెంతయు హితముగ, జను లెన్న జటాయు వీల్గి సద్గతిఁ గనియెన్
మనము జటాయువుకరణిన్, జనపతికిని హితముగాఁగ సమయుద మింకన్.
క. ధరణిజ వెదకెడుపనికై, తరణిజుతోఁ జెలిమిచేసి తగ రాఘవుఁ డా
తరణిజుకొఱకు వాలిం, బరిమార్చి దినేంద్రపుత్త్రుఁ బట్టము గట్టెన్. 692
వ. పట్టాభిషిక్తుం డై రామునినియోగంబున. 693
మ. మనలన్ జానకిఁ జూచి రం డనుచు నమ్మార్తాండి వే పంచినం
జన నేతెంచి సమస్తదేశములు నిచ్చం బోల వీక్షించి యెం
దును నారామునిదేవిఁ గానక ధృతుల్ దూలంగ ప్రాయోపవే
శనముం గైకొని యెంతయున్ వగల నీశైలాగ్రదుర్గాటవిన్. 694
తే. ఒదవునాఁకటిచిచ్చుచే నుల్ల మెరియ, నెపుడు నాహారములు లేక యిష్టదార
ధనగృహంబులఁ బాసియత్యంతభీతిఁ, బ్రాణములువిడుతురుకపుల్ పతికి వెఱచి.
క. ఘనుఁడు జటాయువు సమయను, వనచరపతి వాలి పొలియ వచ్చి విపత్తిన్
మన మిటఁ జావ దురాత్ముఁడు, దనుజుం డెత్తికొనిపోయె ధరణితనూజన్.
క. ఇల భరతుని నేలింపఁగ, ఖలబుద్ధిం బాపజాతి కైకేయి వరం
బులు వేఁడి విభుని రాఘవ, కులముం గపికులముఁ బక్షికులముం జెఱిచెన్.
క. అని యిట్లు పలుక విని తన, యనుజుండు జటాయు వీల్గె నని యతిదుఃఖం
బున శోకించుచుఁ గపులం, గనుఁగొని సంపాతి పల్కెఁ గడుదైన్యమునన్.
క. ఘనబలుఁడు జటాయువు నా, యనుజుఁడు సంపాతి నే మహాహవమున నె

1 గొనుమతము దలఁచి.

వ్వానిచే జటాయు వీల్గెను, ఘనుఁ డా దశరథసఖుండు । గడచెను యకటా. 699

క. అని పల్కి రాము రాకయు, జనకజపోకయును ననుజు । సమరము మరణం
బును సర్వము నేర్పడఁగా, వినవలయున్ నాకు నింక । విదితము గాఁగన్. 700

క. వృక్షచరులార నాకుం, బక్షంబులు లేవు గాన । పదముల నడచే
నక్షముఁడను భవదీయస,మక్షమునకుఁ గొంచుఁ బోఁడు । మన్నన నన్నున్.

వ. అని యిట్లు పలుకుసంపాతిపలుకులు విని యఖిలకపులుఁ జింతించి యీపక్షి మనల భక్షించునో యెట్లును బ్రాయోపవేశంబు గైకొని మరణేచ్ఛ నున్నారము మనల మ్రింగిన మ్రింగనిమ్ము మృతులమై నాకంబున నుండుద మనునిశ్చయంబుతో నరిగి సంపాతిం బట్టి తెచ్చి తమసన్నిధి నిడుకొని రప్పుడు సంపాతిం జూచి యంగదుండు. 702

ఉ. రాముని వనప్రవాసమును । రావణుఁ డాగతి వచ్చి వంచనన్
భూమితనూజ నెత్తికొని । పోకయుఁ దా మినజుండు పంచినన్
రామునివల్లభన్ వెదక । రాకయు జానకిఁ గానలేక తా
రామెయి నున్నచందము స।మస్తము నేర్పడఁ జెప్పి వెండియున్. 703

ఉ. రాముని దేవి నెత్తుకొని । రావణుఁ డేఁగఁగ వీఁకఁ దాఁకి ని
స్సీమబలంబునన్ విరథుఁ । జేసి మదం బడఁగించి యెంతయుం
బ్రేమముతోడ సీత విడి।పించి జటాయువు వానిచేతి సం
గ్రామములోనఁ జచ్చి పరఁ।గంగ దివంబున కేఁగె ధన్యుఁడై. 704

వ. తదనంతరంబ రాముండు చనుదెంచి రావణునిచేత నసిధారాదళితపక్షుండై పడి యున్నజటాయువుం జూచి శోకించి దశరథునింబోలె సంస్కరించి ధర్మతంత్రం బాచరించి నాకంబునకుం బుచ్చె నని పలుక విని సంపాతి దుఃఖించి యంగదాదులతోడ ని ట్లనియె. 705

మ. ఇనచండాంశులఁ బక్షముల్ గమలి నే । నిచ్చోటికిం బోవ లే
కునికిన్ వార్ధక మొందుటన్ ఘనబలం । బొప్పారఁగా లేమి నా
యనుజుం జంపినరక్కసున్ వినియు ను।ద్యచ్ఛక్తి నారావణుం
దునుమం జొప్పడ కున్నవాఁడ మదిలో । దుఃఖంబునం దూలుచున్. 706

చ. అన విని యంగదుం డనియె । నాఖగనాయకుతోడ వేగ నీ
యనుజునిఁ జంపి చన్నదివి।జారి వధించెద నంచుఁ బల్కి తీ
వనఘ వయోధికుండవు స।మస్త మెఱుంగఁగ నేర్తు మాకు నిం
పెనయఁగఁ జెప్పు పంక్తిముఖుఁ । డెక్కడఁ బెట్టినవాఁడు జానకిన్. 707

వ. అని పలికిన సంపాతి వారి కి ట్లనియె. 708

క. దూరపథ మేఁగి నా కా, హారముఁ దెచ్చుకొనఁ జాల । నటు గావున నా
కూరిమిపుత్త్రుఁడు నా కా, హారముఁ గొని తెచ్చి పెట్టు । నాఁకలి వాయన్.

వ. మఱియు నొక్కనాఁడు. 710

క. తనతల్లిఁ జూచువేడుకఁ, జని యామఱునాఁటిదాఁక సమ్మతి నాకుం
దిన మాంసము లే కేతెం,చిన నాఁకొని చండకోపచిత్తముతోడన్. 711

ఉ. వారక నిష్ఠురోక్తులను వావిరిఁ దూర సుపార్శ్వుఁ బల్కినన్
సైరణచేసి యాసుతుఁడు సమ్మతి నిట్లని చెప్పె నీకు నా
హారము దేర వేగ చని యర్థి మహేంద్రనగంబు చేరి త
ద్ద్వారమునందుఁ గాచికొని తద్దయుఁ గోరిక నున్నయంతటన్. 712

క. రావణుఁడు వచ్చి నన్నుం, ద్రోవ యడిగె నేను జెప్ప దోర్బల మెసఁగన్
వేవేగ న న్నొరసికొని, నావాసనసమీపపథమునం బోవునెడన్. 713

క. ఖలుఁ డగురావణుసన్నిధి, నలఘువిభూషణసమేత యై రామమహీ
తలపతిసతి నీలాంబుద, కలితతటిల్లతికకరణిఁ గానంబడియెన్. 714

చ. ననుఁ బొడగాంచి లజ్జ వదనంబు నతంబుగఁ జేసి యాత్మమం
డనములు వేగ పుచ్చుచు ఘనధ్వని రాముని రామచంద్రుత
మ్ముని నెలుఁగెత్తి చీరుచును మోమున నశ్రులు రాల నేడ్వఁగా
జనకతనూజ నెత్తికొని చయ్యన రావణుఁ డేఁగె లంకకున్. 715

వ. అంత. 716

క. అచ్చట నుండుమునీంద్రులు, వచ్చి నను న్వత్స పంక్తివదనునిచేతం
జెచ్చెరఁ జావక బ్రదికితి, విచ్చట నుండవల దరుగు మెచటికి నయినన్. 717

వ. అని పలికిన నిరామిషుండ నై వచ్చితి నని సుపార్శ్వుండు చెప్పె నిప్పుడు యో
గదృష్టిం జూడ నాకును. 718

క. బలసి భయంకరరాక్షస, లలనలు గాచికొని యుండ లంకాపురిలో
పల నున్నది జానకి బెగ, డలవడఁగా వ్యాఘ్రకలితహరిణియుఁబోలెన్. 719

చ. తరుచరులార గృధ్రములు తద్దయు దూరము గాంచి దూరసం
చరణముఁ జేయు గృధ్రకులజాతవరేణ్యుఁడ నేను గావునన్
వెరవున లావుమై నెగయువేళ దిశల్ పరికించువేళ న
త్యురుతరదృష్టిఁ గాంతు శతయోజనదూరత నున్నసర్వమున్. 720

క. అటు గాన యిచట నుండియు, నట నున్నఖలున్ దశాస్యు నాసీతను వి
స్ఫుటముగఁ గనుచున్నాఁడను, బటుతరదూరప్రసారభాసురదృష్టిన్. 721

వ. కావున మీ రింక. 722

చ. మరణోద్యోగము లెల్లఁ దక్కి బలసామర్థ్యంబు లేపార సా
గరమున్ దాఁట నుపక్రమింపుఁడు కడంకం బూని యుత్సాహత
త్పరు లై వానరవీరులార యనుచుం బ్రాయోపవేశంబు లా
దరణీయోక్తుల మానిపించి పలికెం దా వారితో వెండియున్. 723

క. అనుజుఁడు జటాయువునకుం, దనరఁగ ధర్మోదకములు ♦ తద్దయు నాప్యా
యనముగ నిడవలె నాకును, వనచరులార కొనిపొండు ♦ వారిధికడకున్. 724

—సంపాతి కపులతో నిజవృత్తాంతముం జెప్పుట.—

వ. అని పలుకఁ గపులు సంపాతిని సముద్రతీరంబునకుం గొనిపోయిన నతండు కృతస్నానుం డై జటాయువునకుఁ దిలోదకదానం బాచరించిన వెనుకఁ గ్రమ్మఱం గొనివచ్చి యాసీనుం జేసిన సంపాతి సకలవానరులు హర్షింప ని ట్లనియె వినుం డేకచిత్తంబున నావృత్తాంతం బంతయు దక్షిణసముద్రతీరంబున నున్నవింధ్యపర్వతాగ్రంబున నిశాకరుం డనుమునివరేణ్యుం డెనిమిదివేలేం డ్లత్యుగ్రతపం బాచరింప నేనును జటాయువు నమ్మునీంద్రునాశ్రమంబున వసియించితిమి. 725

క. పూవనికావనితరువులు, లే వమ్మునియాశ్రమమున ♦ లీలఁ నవపు
ష్పావళులఁ బొలసి కమ్మని, తావులు వెదచల్లు మారుతము [1]ప్రసరింపన్. 726

క. సురలోకమ్మున కమ్మని,వరుఁ డిచ్చం జన్న వెనుక ♦ వడి వా దై మ
చ్చరమున నేను జటాయువు, సరభసమున వేగ యాకసంబున కెగయన్. 727

క. ఇనరశ్ముల వేఁడిమి నా, ఘనతరపక్షములు గమరి ♦ కడుఁ దూలి రయం
బున వింధ్యశిఖరిపైఁ బడి, దినషట్కము దాఁక మూర్ఛ ♦ దేఱక యుంటిన్.

వ. మఱి మెల్లన లబ్ధసంజ్ఞుండ నై దిక్కులు చూడ నదులు గిరులు వనంబులు సముద్రంబులు గానక మఱికొంతదడవునకు వింధ్యం బని యెఱింగి ముని చన్నవెనుక నమ్మునియాశ్రమంబున మున్నూఱేం డ్లుండియు మునిం గాననిదుఃఖంబునం బొగులుచు నాపర్వతంబు డిగ్గి దర్భకంటకపరీతం బైనపుడమి నతిదుఃఖంబునం జరించుచు మునీశ్వరు వెదకం బోయి యొక్కవృక్షమూలంబున నుండి దూరంబున భానుప్రభాభాసురుండును గృతాభిషేకుండు నుదఙ్ముఖుండును నై వచ్చుచున్న మునీంద్రుం గని సంతసంబున నటఁ జూడ. 729

మ. [2]పరఁగెఁ లేఁగలు గోవువెంట మరులింపం బోవుభంగిన్ మునీ
శ్వరుఁ డాత్మాశ్రమ మొందఁ బోయెడునెడన్ ♦ వారింపఁ బో కెప్పుడుం
గరిసింహాదిమృగంబు [3]లెల్ల నెడదాఁకన్ వెన్నడిం బోయి మం
దిర మమ్మౌని చొరంగ వే మగిడి యర్థిం బోవు మేవుల్ గొనన్. 730

వ. అట్టియెడ నేనుం బోయి వాకిట నుండ. 731

క. పక్షములు లేనినన్ను ని, రీక్షించియు నెఱుఁగలేక ♦ యేమియు నాతో
దక్షతఁ బలుకక తనగృహ, మక్షీణాసక్తిఁ [4]జొచ్చి ♦ యాదర మొదవన్. 732

వ. క్షణమాత్రం బుండి మగుడ నేతెంచి క్రమ్మఱ నన్నుం జూచి యమ్ముని యిట్లనియె. 733

1 మధురింపన్. 2 పరఁగం బ్రాణము తల్లివెంట మధురింపం బోవు. 3 లాలయము దాఁకం. 4 జొచ్చి ♦ నా సమయమునన్. వ. ఇట్లు క్షణమాత్రం బుండి వెడలి నేతెంచి.

ఉ. భ్రాతలు కామరూపు లతిబంధురసత్త్వు లుదారు లైనసం
పాతిజటాయువుల్ జగతిఁ బ్రాజ్ఞులు వారలఁ జూచినావె య
స్వీతమనుష్యరూపధరు లిద్దఱిలోపల నగ్రజుండు సం
పాతి జటాయు వాతనికి మక్కువతమ్ముఁడు పక్షిశేఖరుల్. 734

క. ఎక్కడ వా రున్నా రీ, వెక్కడివాఁడ విట వచ్చి తేమిటికి నీ
వెక్కుడుదుఃఖముఁ బొందెదు, తక్కక నీతెక్క లేల దగ్ధము లయ్యెన్. 735

వ. అని పలుకునమ్మునిచంద్రునితోడ. 736

క. అనఘాత్మజటాయువు నా, యనుజుఁడు సంపాతి నే నుదగ్రగతిని నా
ఘనతరపక్షద్వంద్వము, చెనఁటిగఁ గాలినవిధంబు చెప్పెద మీకున్. 737

క. ఏను జటాయువు నెంతయు, మానసమున మదము లొదవ మత్సరములతో
భానుని మనలో నెవ్వఁడు, మానుగ మును గదియనోపు మాపటిలోనన్.

క. అతనికి మామారాజ్యము, లతులితగతి నిచ్చువార మనుచుఁ బ్రతిజ్ఞల్
గతివడఁ గైకొని యిరువురు, వితతబలోత్సాహధైర్యవేగము లెసఁగన్. 739

క. ఖగగతి నిరువురమును న,త్యగణితవేగములతోడ నన్యోన్యగతుల్
నిగుడ నెగసి కడుఁబొడువున, గగనంబుననుండి పుడమి గనుఁగొన మాకున్.

క. పురములు రథచక్రంబుల,కరణిని గిరు లూళ్లపగిది ఘననదులు వసుం
ధర హంసగణములగతిని, ధరఁ గలకులగిరులు సౌధతతిగతిఁ దోఁపన్. 741

వ. మఱియుం బొడువుగా నెగసి గగనతలంబున సిద్ధమార్గంబుల ఖచరసహస్రంబుల భూషణభూషితాప్సరోగణంబులఁ జూచుచు నట నెగసి కనుంగొన నానాశాద్వలసస్యంబులు భూమికిఁ దిరిగి వచ్చినకులాచలంబు లావరణంబులుగాఁ బెట్టి నిడినయాభరణంబులుంబోలె నుండ ధరణికిఁ బరివేష్టితసాగరంబులు ముక్తాహారంబులుంబోలె నుండ మఱియుం బొడవున కెగసి యాదిక్కిది క్కని యెఱుంగలేక యతిదూరంబునఁ బ్రళయకాలాగ్నిగతిఁ గ్రాలుచున్నయంబరంబున మహాగ్నిరాశియుంబోలె రక్తవర్ణుం డై భూమండలప్రమాణుం డై దేదీప్యమానుం డైన భానుండు గానంబడియె నప్పు డాదేవునితీవ్రాంశువుల డాహస్వేదశ్రమమూర్ఛాతమంబులు గవియ వివశుం డై జటాయువు తలక్రిందుగా నురవడిం బడుచుండఁ జయ్యన నాయనుజు ఱెక్కలనడుమ దాఁచుకొని దగ్ధుండు గాకుండ డిగంబడుచుండఁ దరణికిరణంబులవేఁడిమి నాపక్షంబులు గమలె నేను వింధ్యగిరిమీఁదం బడి మఱి సముద్రంబులోఁ బడి మునింగితి జటాయువు జనస్థానంబునం బడియె నని వింటి భాగ్యవశంబున గిరిమీఁద సముద్రంబునఁ జావక వెడలి పక్షంబులు చెడి కాష్ఠలోష్టంబుపగిది నున్ననాకు నింకేటిజీవనం బనుచు శైలశిఖరంబుననుండి విఱుగంబడ నుద్యోగించిననన్ను నచ్చటిజనులు నివారింపఁ బడ కున్నాఁడ నిట్లు. 742

క. అని పలికి బాష్పధారలు, కనుఁగవలం గ్రమ్మ దేర ǂ ఘనతరదుఃఖం
బున నున్న నన్నుఁ గనుఁగొని, తనమతిఁ దలపోసి మౌని ǂ తగ నిట్లనియెన్.

సీ. దశరథుం డనుపేరి ǂ ధరణీశునకు రాముఁ, డనురాజు పుట్టెడు ǂ నామహీశుఁ
డనుజసమేతుఁడై ǂ యాత్మపత్నియుఁ దాను, జనకాజ్ఞఁ గానల ǂ సంచరింప
రావణుఁ డారాము ǂ దేవి మ్రుచ్చిలి కొని, పోవ నాచొప్పున ǂ దేవి వెదక
నారాముపంపున ǂ నధికవానరవీరు, లేతేరఁ గలరు వా ǂ రిటకు వచ్చి
యెపుడు సీతోడ భాషింతు ǂ రపుడ నీకుఁ
బక్షములు వచ్చి ప్రాయంబు ǂ బలము జవముఁ
గన్నులును గల్గి క్రాలెదు ǂ మున్నపోలె
నని మునీంద్రుఁడు చెప్పి నెయ్యమున మఱియు. 744

వ. ఖగవర మరణేచ్ఛ మారామదూతలు వచ్చునందాఁక నిచట నుండుము నీకు
ను రామలక్ష్మణులకును సురమునిబ్రాహ్మణులకు నింద్రునకు హితంబై నజానకీ
వృత్తాంతం బెఱింగింపుము రామలక్ష్మణులం జూడ నాకును బ్రియంబు గలదు నీ
విచట నుండు నీకు సర్వంబును మే లయ్యెడు ననుచుం బలికి యమ్మునివరుండు
గ్రమ్మఱ నయ్యాశ్రమంబుఁ జొచ్చె నేను నంత. 745

క. మునివరునానతి చిత్తం,బున నిడికొని యిచట జీవ ǂ మును విడువక య
ల్లనఁ బాదమ్మున వెడలం, జని క్రమ్మఱ బిలముఁ జొచ్చి ǂ సముదితచింతన్.

వ. రే లెల్ల నిదుర గానక కాలంబున కెదురుచూచుచుండ నూఱేండ్లు చనియె నం
త నిశాకరుం డనుమునివరుండు క్రమ్మఱ నాకమ్మున కరిగె నే నతిదుఃఖంబుఁ బొం
ది జీవంబు చిక్కఁబట్టుకొని యుండ నేఁటికి వానరముఖ్యులైన మీర లేతెంచి
తిరి మీతోడ సీతావృత్తాంతంబు చెప్పితి నివె నాకుఁ బక్షంబులు వచ్చె మున్న
పోలెఁ బరాక్రమయౌవనంబులఁ బొందితి నని పలుక వానరులు వానిం జూచి
సంతోషించి సీతాన్వేషణగమనోత్సుకులై యుండ నవ్వానరులం జూచి క్రమ్మ
ఱ సంపాతి యి ట్లనియె. 747

—సంపాతి వానరులకు సీత యుండుచో టెఱింగించుట.—

సీ. రూపింప నిచటికిఁ ǂ గ్రోశమాత్రంబున, దక్షిణాంబుధిచెంతఁ ǂ దనరి యొక్క
యచల మున్నది వీఁక ǂ నయ్యద్రిపై నుండి, శతయోజనం బగు ǂ జలధి దాఁటి
యట లంకఁ గాంచెద ǂ రాలంకలోఁ బుణ్య,శీల యున్నది మీరు ǂ సీతఁ జూచి
కృతకార్యసిద్ధులై ǂ యతిమోదమున మీఱి, వెసవచ్చెదరు రామ ǂ విభునికడకుఁ
దప్ప దమ్మునీంద్రుని ప్రసా ǂ దమున నాత్మ
వెలయఁ జూచిన నంతయుఁ ǂ దెలియఁ గాన
వచ్చెఁ గాన చెప్పితి మీకు ǂ వలయువాంఛి
తార్థలాభంబు లొంద నిం ǂ డనుచుఁ బలికి. 748

క. హిమనగమునందు మలయో, త్తమశృంగముచెంత నాసదన మున్నది నా
రమణియు నానందనుఁడును, నమరఁగ నున్నారు గాన యరిగెద నటకున్.

వ. అని పలుక జాంబవంతుండు సంపాతిం గనుంగొని నీవు రామహితంబును మ
ద్వాంఛితంబు నైనసీతావృత్తాంతంబు చెప్పితి సంతసంబునఁ బొందితి మింక సము
ద్రోల్లంఘనం బెట్లు సేసెదమో యనుచింతం జింతిల్లుచున్నార మివ్వానధి దాఁట
నీవును సహాయంబు గావలయు నన్న సంపాతి జాంబవంతున కిట్లనియె. 750

క. వృక్షచరులార బలజవ, దక్షత నీయంబురాశి దాఁటం జాలం
బక్షములు గలిగి యున్నను, రక్షోనాయకున కెదిరి బ్రదుకఁగ నోపన్. 751

తే. కాన నాసుతుఁ బంచెద ఘనుఁడు వాఁడు
శంక లే కంబునిధి దాఁటి లంకఁ జొచ్చి
సీతఁ బొడగాంచి కృతకార్యసిద్ధుఁ డగుచు
వచ్చు నిట కంచుఁ దనపుత్త్రు వాంఛఁ దలఁప. 752

క. ఎఱకలగాలిం దరువులు, నఱుముగ విఱిగి కుసుమములు నలుగడ రాలన్
నెఱి చెడి వడి మేఘంబులు, పఱవఁగఁ దండ్రికడకును సుపార్శ్వుఁడు వచ్చెన్.

క. వచ్చి తను నచటివానరు, లచ్చెరువడి చూడఁ దండ్రి కతఁ డిట్లను నీ
విచ్చఁ దలంచిన నిటకున్, వచ్చితి నేమిపని చేయవలయుం జెపుమా. 754

వ. అనిన సంపాతి తనయునకు నంతవృత్తాంతంబును జెప్పి సీతం జూచి రమ్మని పనుప
నతం డెంతయు సంతోషించి యంగదుం గనుంగొని. 755

క. పారావారము దాఁటెద, నారావణులంకఁ గొంకక యద్భుతసత్త్వో
దారతఁ జొచ్చెద వచ్చెద, నారాముని దేవిఁ జూచి యతిశీఘ్రముగన్. 756

వ. [1]అని పలుక నతనికడంకకు సంతోషించి యంగదుం డతనిం జూచి సుపార్శ్వ నీ
వధికబలుండ వెంతటికైనం జాలుదు మీతండ్రియు నీవును నెమ్మది సుఖంబున
నుండుండు మీ రాయాసపడ వలవదు సీత లంకలో నున్న దని మున్ను మీ
తండ్రి దివ్యదృష్టిం జూచి చెప్పినప్పుడ మా కత్యంతసహాయసంపన్నత్వంబు మీ
రు చేసినట్టి దయ్యె మే మవలీల సముద్రంబు దాఁటి లంకఁ ద్రికూటాచలంబు
తోఁ బెఱికి పేటాడం జాలుదు మిట మహావీరవానరులు విష్ణురుద్రపరాక్ర
ము లైనమహాకపికోటులు నున్నారు మే మింక సముద్రలంఘనగమనోద్యోగం
బు సేసెద మని పలుక విని సంపాతియు నధికజవంబున మింటికి నెగసె నా
సమయంబున. 757

1. వ. అని పలుక నంగదుండు సుపార్శ్వుం జూచి నీ వధికబలశాలి వవార్యవేగుండవు నగుదు నీవాక్యంబులకు సంతోషించితిమి మీతండ్రియు నీవు నెమ్మది నుండుఁడు మున్నె యేము విన్నారము సీత లంకలో నునికి నవలీల సముద్రంబు దాఁటి లంకఁ ద్రికూటాచలంబుతోడం బెఱికి పేటాడం జాలుదుము...పా. అ.

క. [1]గగనంబున కెగయుచు, ఖగపతి యంగదునితోడ ♦ గ్రక్కున మీరల్
జగతీసుతవృత్తాంతము, నెగడెద రని పలికి చనియె ♦ నిజగృహమునకున్. 758

వ. అని పలికి సంపాతి పోయిన నంగదుండు కపులం గనుంగొని మన మింక సంపాతి చెప్పినమార్గంబునఁ గడలి దాఁటి పోవుద మనుచు సకలవానరవీరులతోడ దక్షిణసముద్రతీరంబున నున్నయగ్గిరి యెక్కి యచట నాసీను లై సింహాసంఘంబులపగిదిఁ గొంతదడ వుండి యట దక్షిణసముద్రంబునుత్తరభాగంబున నవ్వానరవీరులు. 759

సీ. జగములు ముంపంగ ♦ సమకొన్నకై వడి, నుద్వేలముగ నుబ్బు ♦ చున్నదానిఁ
బాతాళనాగముల్ ♦ పైఁ దేలి యాకాశ, గంగలో విహరింపఁ ♦ గడఁగుదాని
నింగి మ్రింగెడుభంగి ♦ నెగయుసముత్తుంగ,భంగసంఘంబులఁ ♦ బరఁగుదానిఁ
గూలంకషాటోప♦కుటిలతరగ్రాహ, బడబాగ్నిఘోర మై ♦ ప్రబలుదాని
నురుఘనధ్వని నుడుగక ♦ మొరయుదాని, నాతతావర్తభీకర ♦ మైనదాని
నిబిడవర్షధారాపూర్ణ♦నిఖిలసింధు,భూరిజలసమున్నిధి నంభోధిఁ జేరి. 760

క. కొందఱు శైత్యము నొందిరి, కొందఱు కూర్చుండి రచటఁ ♦ గొందఱు భయముం
జెంది విషాదము నొందిరి, కొందఱు నిశ్చేష్టు లైరి ♦ కొందఱు ప్లవగుల్. 761

వ. అప్పు డంగదుండు వారలభయం బెఱింగి వెఱవకుం డనుచుఁ బలికి యెల్లి వారిరాశి దాఁటుద మీరాత్రి యిచట నిద్రింపుండు నెమ్మది నని బుజ్జగించి యారాత్రి యచటఁ బుచ్చి మఱునాఁ డరుణోదయంబున సకలవానరవీరులఁ బరివేష్టించి కొలువ నాగిరితటంబునఁ గూర్చుండి విషణ్ణు లైనవానరులం జూచి యంగదుండి ట్లనియె. 762

ఉ. శోకముఁ బొందునే ఘనుఁడు ♦ శోకము కాలవిషంబు శోక ము
ద్రేకముఁ బొంద మానస మతి♦వ్యథపాల్పడు శోకమగ్నునిం
బైకొని చంపుఁ గ్రూరఫణి ♦ బాలునిఁబోలెను శోక మాత్మలోఁ
జేకొనువానికిం బరఁగఁ ♦ జెల్లునె చేయఁ బరోపకారముల్. 763

వ. కావున శోకం బుడిగి వినుండు. 764

ఉ. ఎవ్వఁడు రామమోదకరుఁ ♦ డెవ్వఁడు భానుజవాక్యపాలకుం
డెవ్వఁడు వార్ధి దాఁటఁగలఁ ♦ డెవ్వఁడు లంకఁ జొరంగ నోపువాఁ
డెవ్వఁడు కీశదుఃఖహరుఁ ♦ డెవ్వఁడు జానకిఁ జూచి వచ్చువాఁ
డెవ్వఁడు రామలక్ష్మణకపీంద్రులఁ జేరుచు మమ్ము నెమ్మదిన్. 765

క. వననిధి నవలీలం గడ, చనువాని ప్రసాద మొంది ♦ సతులు గృహంబుల్

---

1 క. గగనంబున కెగసిన, ఖగపతి నంగదుఁడు చూచి ♦ కపుల మనుప నీ
ఖగపతి సీతావృత్తము, నెగడఁగ వినిపించి చనియె ♦ నిజగృహమునకున్.
వ. అని పలికి యంగదుండు వనచరులార మన మింక......నవ్వానరవీరులు. పా. అ.

ధనములు నఖిలసుఖంబులు, మన మారం గాంతు రోలి ♦ మర్కటు లెల్లన్.

వ. అని పెక్కుభంగులం బలుక నఖిలవనచరులు నతనిపలుకుల కిచ్చగింపక యిచ్చవడి యున్న మఱియు నావనచరయూథపులం గనుంగొని. 767

చ. జనపతి సీత కిమ్మనుచు ♦ సమ్మతి ముద్రిక యీఁడె లంకలోఁ
జనకజఁ జూచి రం డనుచు ♦ సారసబంధుసుతుండు పంపఁడే
పనివడి లంకఁ జొత్తు మని ♦ [1]ప్రైఁబడి తా రిట వచ్చి యిప్పు డీ
వననిధిఁ జూచి భీతిగొని ♦ వానరు లూరక యుండఁ బాడియే. 768

—అంగదాదులు సముద్రంబు దాఁటఁ దమకొలందు లెఱింగించుట.—

వ. ఇంక మీర లీసముద్రంబు దాఁట సమర్థులు గారె వనచరపుంగవులగు దృఢపరాక్రములరు నభంగగమనులర నతిప్రఖ్యాతులరు మీ రెంతంతమేర సముద్రంబు దాఁట నోపుదురు చెప్పుఁడు. 769

సీ. అని యంగదుఁడు వల్క ♦ నగచరవీరులు, దమతమసత్త్వముల్ ♦ దలఁచిచూచి
గజుఁడు యోజనదశ ♦ కంబు గవాక్షుఁ డ,త్యున్నతి నిరువది ♦ యోజనములు
శరభుండు గడఁకఁ ద్రిం ♦ శద్యోజనంబులు, ఋషభుఁ డన్కపివీరుఁ ♦ డేపుతోడ
నలువదియోజన ♦ ములు గంధమాదనుఁ, డోపిక నేఁబది ♦ యోజనములు
నురుగతిని మైందుఁ డఱువది ♦ యోజనములు
నోజ ద్వివిదుండు డెబ్బది ♦ యోజనములు
నురవడిని దారుఁ డెనుబది ♦ యోజనములు
జలధి దాఁటఁగఁ గల మని ♦ పలికి రపుడు. 770

వ. అట్లందఱు కపులుఁ బలుక వారలం జూచి మారుతసమానవేగుండును ధాత్రీరాష్ట్రసమజవాధికుండును నతిప్రాజ్ఞుండును శతవృద్ధుండు నైనజాంబవంతుండు నా పూర్వవృత్తాంతంబు వినుం డని యిట్లనియె. 771

క. గరుడుఁడు పుట్టనికాలము,సుర లమృతము ద్రచ్చుటయును ♦ సురలును దైత్యుల్
దురములు గావించుటయును, బరువడిఁ గన్నాఁడ మున్ను ♦ బహువారంబుల్.

వ. అట్లు గాన బహుకాలంబునాఁటివృద్ధను జవసత్త్వంబు లడఁగియున్నవాఁడఁ బిన్ననాఁటిబలపరాక్రమంబు లిప్పుడు చెప్ప వచ్చిన మహాహాస్యాస్పదం బై యుండు నైనం జెప్పెద నాకర్ణింపుఁడు. 773

సీ. విక్రమం బెసఁగఁ ద్రి ♦ విక్రమదేవుండు, విక్రమత్రయమున ♦ విశ్వధరయు
మేదురగతి [2]నాక్ర ♦ మించినప్పుడు భక్తి, యమర నాఱు ప్రదక్షి ♦ ణములు సేసి
వరుస నుపేంద్రుతో ♦ నిరువదియొకసారె, లీలఁ బ్రదక్షిణ ♦ మోలిఁ జేసి
సురలకు మునులకుఁ ♦ జోద్యంబుఁ బ్రీతియు, నమరించితిని బలి ♦ యజ్ఞవేళ
నిచ్చ నోషధుల్ నాచేతి ♦ కిచ్చునప్పు,డమరులను వేఁడి త్రాగితి ♦ నమృత మేను

1 ప్రైఁజాలతో నిట వచ్చి. 2 నాక్రమించిన యామిని, కమర.

గాన నాఁ డతిసత్త్వంబు గలదు నాకు, నిద్దశక్తి నా కెవ్వరు నీడుగారు. 774

క. తరుణవయోవేళను నే, నరుదుగ నుదయాద్రినుండి యస్తాద్రికి న
త్వరగతితోడం జని మఱి, హరుగిరి కేఁగి విబుధాలయమునకుఁ జనుదున్. 775

క. అతివృద్ధ నిప్పుడు జరా, తతభారము నొందినాఁడఁ దరుణత్వసమం
చితబలమును జవమును న, న్మతియును దరుణత్వమంద మఱి యవి గలవే.

వ. ఒక్కనాఁడు కైలాసపర్వతసమీపంబున నగ్నితేజులైన ఋషులు యజ్ఞంబు సేయ నయ్యజ్ఞంబు సూడఁబోయి యమ్మునులతో భాషించి యచటం గూర్చుండితి నంతఁ గుపితమృత్యువుంబోలెఁ జంప నిశ్చయించుబలిపుత్త్రుం గంటి నాపర్వతహంత యగుదైత్యుం డిరుచేత నెత్తి యొక్కపర్వతంబు వైచె నప్పర్వతంబు వడి నేతెర జానువున నాపర్వతంబు వగిలించితి నది గారణంబుగ జానువు భగ్నం బైనం గుంటనై శిథిలవిక్రముండ నైతి నిప్పుడు జరాక్రాంతుండను బలహీనుండనుం గాన మిగుల దాఁటం జాలం దొంబదియోజనంబు లోపుదు నటమీఁద సందేహం బని జాంబవంతుండు పలుక విని నలుండును దొంబదియోజనంబులు దాఁటెద నని పలికె నప్పు డాంజనేయుండు తనపౌరుషం బేమియుం బలుక కూరకుండె నప్పుడు జాంబవంతుం గనుంగొని. 777

క. తనలావు దలఁచి తారా, తనయుం డిట్లనియె నబ్ధి దాఁటెద శతయో
జనమానము వేగమ మఱి, ఘనజవమున మగిడి రాఁగఁ గలనో లేనో. 778

వ. అనిన జాంబవంతుం డంగదున కిట్లనియె. 779

క. లీలను యోజనశతమును, గాలిగతిన్ వార్ధి దాఁటి క్రమ్మఱ వే రాఁ
జాలుదు బలవేగంబుల, వాలికి సరివత్తు వీవు వాలితనూజా. 780

చ. అలవున వాలి యోజనసహస్ర మతిత్వర దాఁట నోపు నా
కొలఁదిబలాధికుండు కపికుంజర భానుసుతుండు నీవు న
య్యలఘునియంతవాఁడవు సమర్థుఁడ వెంతకు నైన వానరా
వలి నిను వాలిఁబోలెఁ గొలువంగల రేల విచార మియ్యెడన్. 781

మ. ప్లవగస్వామివి వాలిపోలెఁ గపులం బాలింప శిక్షింపఁ గ
ర్తవు నీయాజ్ఞఁ జరించువార మతియుక్తప్రేష్యభావంబునన్
భవదిచ్ఛాగతి మమ్ము నెల్లపను లొప్పం బంచి చేయింపు రా
ఘవుదేవిన్ వెదకంగ నేము గలుగం గా నీకుఁ బో నర్హమే. 782

వ. అంగద నీవు పోయిన మా కొడయం డెవ్వఁడు మాకు దిక్కెక్కడిది నీవు మాకు మూలంబు నీ కేము శాఖాపుష్పఫలంబులవంటివారము మూలంబు లేక శాఖాపుష్పఫలంబులు గలవె నీవు మాకు గురుండవు గురుపుత్త్రుండవు రాజవు నీదాసులము నెమ్మదినుండి నిన్నుఁబోనీఁజాలము నిన్నుఁ బురస్కరించికొని సర్వకార్యముల మేము సాధించెదము మేము లేక నీకు లంకాప్రాపణంబు సేయ నశక్యం బనిన

నంగదుం డి ట్లనియె. 783

సీ. ధరణిజ వెదకక తనయాజ్ఞఁ దప్పిన, నినజుఁ డప్పుడ పట్టి మనలఁ జంపుఁ
సతికల్మిలేములు నన నిశ్చయింపక, సంశయంబునఁ బోవఁ జాలఁ గినిసి
పొం డని వెదకంగఁ బుత్తెంచుఁ గ్రమ్మఱ, నింతి లేదని నిశ్చయించి పోవఁ
గరుణఁ గాచినఁ గాచుఁ గాన జానకివార్త, నిజముగా నెఱుఁగక నీరజాప్త
తనయునొద్దకుఁ బోరాదు మనకు నిచట
నొనరఁ బ్రాయోపవేశంబు నొందుటొండె
వనధి దాఁటి జానకిఁ జూచి వచ్చుటొండె
వలయు మఱి యొండుమార్గంబు వలను గాదు. 784

ఉ. ఏను బయోధి దాఁటి బల మింకక లంకకుఁ బోక రాముతో
జానకివార్త నే మనుచు సమ్మతిఁ జెప్పుదు నూర కేఁగి యా
భానుజుచండదండముల పాల్పడి చావఁగఁ జాల వేగ మె
ట్లైనఁ బయోధి దాఁటి వసుధాధిపువల్లభఁ జూచి వచ్చెదన్. 785

క. అన విని ముకుళితకరు లై, వనచరవిభు లెల్ల నపుడు వాలితనూజుం
గనుఁగొని వననిధి దాఁటఁగ, మనకును శక్యంబు గాదు మదిఁ దలపోయన్.

క. నిను వాలిఁబోలెఁ జూచుచు, ననిశము నీతోడఁగూడ నందఱు సుఖు లై
నను దుఃఖు లైనఁ బొందెద, మినజుం డే మైనఁ జేయ నిమ్ము కపీంద్రా. 787

క. అనవుడు జాంబవంతునకు నంగదుఁ డి ట్లను సారబుద్ధి వీ
వనఘ సమస్తకార్యములు నారసి కానఁగ నేర్తు రామభూ
జనపతి యాత్మలో నలర జానకిఁ గన్గొని కార్యసిద్ధితో
ననుపుగ వేగ రాఁ గలయుపాయము మా కెఱుఁగంగఁ జెప్పవే. 788

క. అని పలుక జాంబవంతుం, డను నంగదముఖ్యవానరానీకముతో
మనపూనిక సేయంగల, ఘనుఁ జెప్పెదఁ బలుకు లుడిగి కపు లుండుఁ డొగిన్.

వ. అని పలికి. 790

—✿ జాంబవంతుండు హనుమంతుం గొనియాడుట. ✿—

చ. రామహితంబు సేయఁ గపిరా జగుభానుజుపం పొనర్ప ను
ద్దామజవంబునన్ జలధి దాఁటఁగ లంక సొరంగ దక్షతన్
భూమిజఁ జూచి రాఁ గలుగుభూరిపరాక్రమశాలి వానర
గ్రామణి వాయునందనుఁడు గల్గఁగ నేరికిఁ జింత యేటికిన్. 791

వ. అని పలికి జాంబవంతుండు హనుమంతుం గనుంగొని. 792

ఉ. మారుతి నీదుకృత్యములు మాపయిఁ బెట్టి తొలంగి లీలతో
నూరక యున్నవాఁడవు పయోనిధి దాఁటఁగ మావశంబె వి

స్ఫారతరప్రతాపమున సత్త్వబలంబుల [1]శౌర్యబుద్ధులన్
భూరితరోగ్రతేజమునఁ బోలుదు రాఘవభానుసూనులన్. 793

క. గరుడునికంటెను జవమున, శరనిధి దాఁటంగఁ జెప్ప సాహసులు వినుమ
గ్గరుడునిపక్షములకుఁ గల, పరుషత్వము గలదు నీదు బాహుద్వయికిన్. 794

చ. లలితవిలాసరూపశుభలక్షణశోభిత యైనపుంజిక
స్థల యనునప్సరోవనిత శాపముచేతఁ బ్లవంగకాంత యై
చెలువుగ నంజనాహ్వయము చేకొని కేసరిపత్ని యయ్యెఁ బెం
పలరఁగఁ గామరూపిణి యొకప్పుడు పొల్చు మనుష్యకాంత యై. 795

క. కనకఖచితమణిగణఘృణి, కనదాభరణప్రసూనగంధాంబరశో
భిని యై యొకనాఁ డంజన, ఘనశైలాగ్రమున లీలఁ గ్రాలుచు నుండన్. 796

మ. అనువృత్తోరులు కుంభికుంభనిభరమ్యశ్రోణియున్ సంచల
త్తనుమధ్యంబును నిమ్ననాభియును సుద్యచ్చక్రవాకాంచిత
స్తనభారంబును దర్పణోల్లసితకక్షద్వంద్వముం గాన రా
ననిలుం డంజనమేనిచేలఁ గడుసిగ్గారం దొలంగించినన్. 797

వ. అప్పుడు సర్వాంగలావణ్యగణ్య యైనయంజనాదేవిం గనుంగొని. 798

క. మనసిజశరగోచరుఁ డై, యనిలుఁడు కమకంబుతోడ నంగన నాలిం
గన మొనరింపఁగ నయ్యం,జన సంభ్రమ మడరఁ గోపసంభృత యగుచున్.

క. నాపాతివ్రత్యోన్నతి, చాపలమునఁ జేసి చెఱుప సమకట్టినవాఁ
డేపురుషుం డో యనవుడు, నాపవనుం డుచితభంగి నాసతితోడన్. 800

క. సతి నీతో మానసమం,గతి చేసితి దీన నీకుఁ గల్యాణమ దు
ష్కృతి సెంద దేకపత్నీ,వ్రతహీనవు గావు వెఱకు రాగం బొప్పన్. 801

క. అనుపమబలవేగంబులు, ఘనతరవిక్రమముఁ గామగమనము ధైర్యం
బును మఱియుఁ గామరూపం,బును గలిగెడునట్టిపట్టి పుట్టెడు నీకున్. 802

చ. అని పవనుండు వల్కి చనె నంజనతో భుజశక్తి వాసి కె
క్కినకపిలోకముఖ్యుఁ డగు కేసరి కారయ క్షేత్రజుండ వా
యనిలున కౌరసాత్మజుఁడ వాతతవేగమహాబలంబులం
[2]దనిలునిఁ బోలువాఁడ వనిలాత్మజ వానరవంశదీపకా. 803

సీ. బాలవయోవేళ బాలార్కబింబంబుఁ, గనుఁగొని ఫల మను కాంక్షఁ బెక్కు
వేలయోజనములు వెస మింటి కెగసి చం,డాంశురోచులవేఁడి నంగ మెరియఁ
గడువిషాదించుచు గగనంబుపై నుండి, హనువు భగ్నము గాఁగ నద్రిమీఁద
నతిరయంబునఁ బడి తదిగారణంబుగ, హనుమంతుఁ డనునామ మమరఁగంటి

1 శౌర్యబుద్ధులున్, నారయ సర్వభూతముల యంతటికంటె ఘనుండ వెంతయున్, భూరి
బలోగ్రతేజమునఁ బోలుదు రాఘవభానుజాదులన్. 1 దనిలునితోడిసాటి వనిలాత్మజ.

విద్ధబలుఁడవు ఖగకులాధీశుకంటె, నధికజవసత్త్వయుక్తుఁడ వరయఁ జిత్ర
మైననీవిక్రమముఁ జూడ నానతోడ, నెదురుచూచుచు నున్నవా రెల్లకపులు.

క. క్షోణిజఁ గని వచ్చి జగ, త్ప్రాణజ రఘువంశవరులప్రాణంబులు మా
ప్రాణంబులు సుగ్రీవుని, ప్రాణములుం గావు నీవ ప్రాణము మాకున్. 805

ఉ. కావున నీవు రామహితకార్యము సేయఁగ నబ్ధి దాఁటి యా
రావణులంకఁ జొచ్చి మఱి రాఘవువల్లభఁ జూచి రమ్ము సు
గ్రీవుఁడు సంతసింప మము క్షేమముతోఁ గొనిపొమ్ము లోకసం
భావితకీర్తిఁ బొందు మిఁక బంధురధర్మముఁ బొందు పావనీ. 806

వ. అని పలుకునప్పుడు. 807

మ. గిరిరుద్ధాంఘ్రిలు మింటితో నొఱయ [1]వాక్షేపించులాంగూలముం
దరుణాదిత్యవిధూమపావకసముద్దామాననంబుం గరం
బరు దారంగఁ ద్రివిక్రమక్రమసముద్యన్మూర్తి యై దృప్తకే
సరివిస్రంభవిజృంభణం బెసఁగఁ గీశశ్రేణి యగ్గింపఁగన్. 808

—✿ హనుమంతుఁడు నిజజనవృత్తాంతంబు వానరులతోఁ జెప్పుట. ✿—

వ. పున్నమఁ గడలొత్తి యుప్పొంగుసముద్రంబునుంబోలె మేను వొంగ బలోత్సా
హంబు లంతకంతకెసఁగ హనుమంతుండు వనచరులతో ని ట్లనియె మజ్జననీజన
కులవృత్తాంతంబును మజ్జన్మక్రమంబును వినుండు పశ్చిమసముద్రంబుచెంత ముని
జనసేవ్యం బైనప్రభాసం బనుపుణ్యతీర్థంబు గల దప్పుడు మును లాతీర్థంబున
నవగాహనంబు సేయం జొత్తు రప్పుడు [2]శంఖశబలనామంబులు గలదుష్టగజం
బులు రెండు కోపాటోపంబున దుష్టమానసంబు లగుచు నాఋషులం బొడగని
పడం బొడుచుచు నుండు నవి యొక్కనాఁడు మునిపూజితం బైనపుణ్యవనం
బుఁ జొచ్చి యచ్చట నున్నభరద్వాజుపైఁ గవియ నచటఁ బర్వతకూటంబున
నున్నమజ్జనకుం డక్కుంజరంబుల బొడగని రోషావేశంబున. 809

చ. బలువిడి నార్చుచున్ గజముపై గజముం బడవైచి పెన్నఖం
బుల వడి వానినేత్రములు భూరిరయంబున వ్రచ్చి యంతలో
నిలకు రయంబునన్ డిగి యహీనబలంబున నొక్కసాలమున్
లలిఁ బెకలించి పట్టి కడు లావున వ్రేసి వధించె నొక్కటన్. 810

---

1 సు♦క్షేపించు.

2 ఇట హనుమంతుఁ డొక్కగజమునే చంపినట్లు వ్రాఁతప్రతులఁ గానఁబడుచున్నది. కాన 'శంఖశబలనామకం బగుదుష్టగజంబు......దుష్టమానసం బగుచు నాఋషులం......నది యొక్కనాఁడు మునిపూజితం......డక్కుంజరంబుఁ బొడగని......చ. బలువిడి......గజము♦పైఁ గవియం బటుతీవ్రతన్ నఖం, బుల వడి దాని నేత్రములు♦భూరి......లావున వ్రేసి వధించె నక్కరిన్.

వ. అట్లగ్గజంబులం జంపిన భరద్వాజుండు సంతసిల్లి మునులకడ కేతెంచి మజ్జనకుం జూపి యీకపిరాజు మనధర్మవిరోధులైనకుంజరంబుల వధియించెఁ గుంజరసూదనుండు గావునం గేసరి నాఁ బరఁగు నీతఁ డితనికిం బ్రియంబైనవరం బిం డనిన నమ్మును లతనిం గనుంగొని. 811

క. దురమున భీకరముగ నా, కరులం జంపితివి గాన గరము ప్రియం బే
వర మిట నడుగుము నావుడుఁ, బరమప్రియ మంది నాకుఁ బ్రమదం బెసఁగన్.

క. అనిలబలసముఁడు నవ్యయు, తనుఁడును గామగముఁ డిద్ధతరజవసత్త్వం
డును గామరూపియును నగు, తనయుఁడు గలుగ వర మిందు తాపసవర్యుల్.

వ. అనిన నమ్మును లట్ల వరం బిచ్చి రంత నొక్క నాఁడు. 814

క. కుంజరుఁ డనియెడువానర, కుంజరునితనూజ చారుగుణరూప మనో
రంజన పుణ్య యనం జను, నంజన యాతల్లి లీల యౌవనవేళన్. 815

చ. జలధిజలాభిషేచనము జానుగఁ జేసి జలార్ద్రకేశియై
మలయగిరీంద్రశృంగమున మానస మింపఁ జరింప నంజనా
లలితశరీరయౌవనవిలాసము లారఁగఁ [1]గాఁగిలించి య
త్యలఘుతరానురాగమున నాసతిఁ జూచి సమీరుఁ డిట్లనున్. 816

వ. అంగన నే నఖిలప్రాణులకుఁ బ్రాణుండనై నజగత్ప్రాణుండ నంగజశరచ్ఛిన్నమానసుండనై భవదీయాలింగనంబునుం జేసితి మదీయాంగసంగదోషంబు నీకు లేదు నావలన నీకు వానరరూపుండును మహాజవుండును నధికుండును సౌమ్యుండును నగ్నితేజుండును మదీయసమవేగబలశాలియు నగుపుత్త్రుండు పుట్టెడు నని పలికె నట్లయ్యంజనాదేవికి జనియించితిఁ గేసరికి క్షేత్రజుండ ననిలున కౌరసపుత్త్రుండను గావునఁ బవనగమనవేగంబున నాకు సమానుం డెందును లేఁ డని పలికి వీరరసావేశంబున. 817

సీ. అస్మద్భుజోరువాతాతివేగమున నం, భోనిధిగ్రాహముల్ మూర్ఛఁ బొంద
విఱిగి పాదపశైలవిపులశృంగమ్ములు, నెగసి యాకస మెల్లఁ బగుల నడువ
వడిఁ గులాచలములు వడవడ వడఁకంగ, జగతీతలం బెల్ల సంచలింపఁ
దోయదమాలికల్ దూలి నల్గడఁ బాఱ, సకలదిక్కులు స్రాయ జగము బెగడ
వీఁక జలరాశి యవలీల వేగ దాఁటి, లంక నిశ్శంకతోఁ జొచ్చి లలితపుణ్య
సీతఁ బొడగాంచి కృతకార్యసిద్ధితోడ, నరుగుదెంచెద ముద మొందుఁడఖిలకపులు.

చ. వనధిఁ గలంచెదం బుడమి వ్రక్కలు సేసెద నింగి ప్రింగెదన్
ఘనతరశైలముల్ వెఱికి క్రన్నన నూడ్చెదఁ గాలమృత్యువున్

వ. అట్లగ్గజంబుఁ జంపిన······ధర్మవిరోధి యైనకుంజరంబు వధియించె······క. దురమున· నక్కరిఁ జంపితి గాన నీకుఁ గరము' అని పాఠ మున్నది.

1 జూచి మానసం, బలరఁగఁ గౌఁగిలించికొని యాసతిఁ.

దునిమెద మేరువుఁ బెఱుకఁ ద్రోచెద శేషునిఁ బట్టి నుల్చెదఁ
వనజభవాండముల్ పగుల వైచెద దాఁటెద నేడుదీవులన్. 819

క. సరసిజహితుఁ డురుజవమున, నరుదుగ నొకమాటు దిరుగు నంతటిలో ని
ర్జరనగము వేయిమాఱులు, దిరిగెద నత్తరణిఁ గడచి దృఢగతితోడన్. 820

క. గగనముననుండి యురవడి. ఖగతతి పుడమిఁ బడుచుండఁ గా వేమాఱుల్
ఖగపతిఁ గడవఁగఁ బఱచెద, జగములు నాజవముఁ జూచి సంస్తుతి సేయన్.

క. పారావారము నవ్వలి, పారమునకు దాఁటి నిలువఁబడక మగిడి యీ
పారము మగుడఁ దాఁటి య, పారమతిం బాఱుదేరఁ బటుజవశాలిన్.

మ. అరుదారం బదివేలయోజనము లుద్యచ్ఛక్తిమై దాఁటెదన్
ధరణీపుష్కరచక్రముం దిరిగెదన్ దంభోళివీర్యత్వరం
గరయుగ్మంబున ఋశ్యమూకమును లంకాద్వీపముం బట్టి స
త్వరభంగిం గొనివచ్చి యిచ్చటనె సీతారాములం గూర్చెదన్. 823

క. శరనిధి నున్నభుజంగము, నిరవుగఁ బక్షులనడుమ నిడుకొని గరుడుం
డురుగతిఁ దెచ్చువిధంబున, నురవడిఁ దెచ్చెదను లంక నున్నమహీజన్. 824

వ. అని పలికి. 825

శా. లాటీచందనచర్చ చోళమహిళాలావణ్యసామగ్రి క
ర్ణాటీగీతకలాసరస్వతి కళింగాంతఃపురీమల్లికా
వాటీమంజరి గౌడవామనయనావక్షోజహారాలి ఘో
పాటింపం దగునీదుకీర్తి రథినీపాలాగ్రణీ సాహిణీ. 826

మాలి. సురనుతపదపద్మా శుద్ధవిజ్ఞానసద్మా
హరిణకలితహస్తా యాపగాసిక్తమస్తా
హరిహయసురరమ్యా యంచితధ్యానగమ్యా
స్ఫురదురుగిరిచాపా పుణ్యవీథిస్వరూపా. 827

గద్యము. ఇది శ్రీమదష్టభాషాకవిమిత్ర కులపవిత్ర భాస్కరసత్కవిపుత్ర మల్లికా
ర్జునభట్టప్రణీతం బైన శ్రీమద్రామాయణమహాకావ్యంబునఁ గిష్కింధాకాండము
సర్వంబు నేకాశ్వాసము. 828

శ్రీరస్తు.

భాస్కరరామాయణము.

సుందరకాండము.

శ్రీరమణీహృదయేశ్వర
కారుణ్యసుధాంబురాశికల్లోలభవ
శ్రీరంజితవరవైభవ
సారయశశ్శ్రీవిహారసాహిణిమారా. 1

క. అంతం గపివీరులతో, సంతస మందఁగఁ జండసమరజయశ్రీ
మంతుం డగుహనుమంతుం, డెంతయు బలగర్వ మెసఁగ నిట్లని పలికెన్. 2

చ. ఉరవడి నుప్పరం బెగయ నూఁకుమదీయపదాగ్రఘట్టన
స్ఫురణము సైఁపలేక వడి భూమి దిగంబడుఁ గాన యిమ్మహీ
ధరదృఢభూరిశృంగములు దాఁపలుగా లఘులీల దాఁటి స
త్వరగతితోడ యోజనశతంబునుగూడ నతిక్రమించెదన్. 3

—హనుమదాదివానరులు మహేంద్రగిరిం జేరుట.—

చ. అన విని సంతసంబున సమస్తకపీంద్రులుఁ జేరి యాసురేం
ద్రున కనురక్తి దేవతలు మ్రొక్కువిధంబున మ్రొక్కి వాయునం
దను నవపుష్పమాలిక నుదంచితకాంచనకుండలంబులం
గనకమయాంగదంబులఁ దగంగ నలంకృతుఁ జేసి రత్తఱిన్. 4

చ. అనుపమవిక్రమక్రమసమగ్రభుజార్గళుఁ డైనవాయునం
దనుఁడు నిజాప్తవానరులు దానును నెక్కె మరుత్సురాంగనా
జనకృతసంగశృంగచయసంగతతారకసూర్యచంద్రమున్
[1]ఘనవనమంద్రమున్ సుజనగమ్యనగేంద్రము నమ్మహేంద్రమున్. 5

వ. ఇవ్విధంబున నెక్కి బహుఫలకిసలయకుసుమవిలసితలతాతరువిసరభాసురంబును ఘోరతరరవశరభసైరిభభైరవకంఠీరవచండమదోద్దండవేదండపుండరీకభల్లూక విపులవిషాభీలకాలవ్యాళకోలస్థూల గోలాంగూల ప్రముఖప్రాణికులంబును గాక ఘూకానేకపక్షికులవ్యాకులంబును నభ్రంకషోత్తుంగశృంగంబును సురాసురయ

1 ఘనవరరుంద్రమున్.

క్షగంధర్వసిద్ధవిద్యాధరసేవితంబును గనత్కనకమణిసానుసంతానభాసమానం
బును నానావర్ణద్యుతిరాజివిరాజితంబును నానాసత్త్వమందిరకందరంబును
గామరూపాభిరామంబును మహౌషధీదీపప్రదీపితంబును నగు నన్నగోపరిభా
గంబున. 6

క. మరకతనిర్మలజలభా, సురశాద్వలతలమునందుఁ జూడఁగ నొప్పెం
దరుచరవీరుఁడు గమలా, కరమున విహరించుమత్తకరిచందమునన్. 7

క. మృగపతిపగిదిన్ మృగముల, బెగడం దోలుచు మహీజబృందంబులపై
ఖగముల నెగయం జోపుచు, నగచరవీరుండు ప్రియవిహారము సల్పెన్. 8

క. మారుతసూనుం డక్కజ, మారెడు తేజంబుతోడ నతిధీరుం డై
భూరితరశైలశృంగము,పై రెండవతరణికరణి భాసురుఁ డయ్యెన్. 9

క. విక్రమవిభవము మెఱయఁ ద్రి,విక్రమములు విస్తరించి వెలయంగఁ ద్రిలో
కక్రమణశాలి యైనత్రి,విక్రమదేవుగతిఁ బ్లవగవీరుం డొప్పెన్. 10

వ. ఆసమయంబునం బావనిపాదఘాతంబులం గంఠీరవపాదఘాతంబుల నొఱలుమత్త
ద్విరదంబులకరణి నొఱలుచుం బవనతనయుపదతలహతి శిల లురుల శిఖరం
బులు విఱిగి పడఁ గుప్పించుననిలసుతునిచరణప్రహారణంబుల శిలాంతరాశీవి
షంబులు సధూమస్తోమజ్వాలాభీలజ్వాలనంబుల నుమియుచు నర్ధవినిస్సృతంబులై
నెగయించుఫణావళులచేత నుద్దీపితనూతనకేతనావృతుండునుంబోలెఁ దేజరిల్లు
చు సమీరకుమారాక్రాంతసకలస్థలనిర్గళితపాండురజలధారలు ముక్తాహారంబు
లుంబోలె నలంకరింప నయ్యద్రి నెఱయ మెఱసె నంత ననతిదూరంబున. 11

శా. భూరిధ్వానభయప్రకారము సదాభూయిష్ఠగంభీరతా
కారం బుత్థితతుంగభంగచయ[1]రంగత్తారడిండీరవి
స్తారం బవ్యయవారిపూర మురుమత్స్యక్రూరనక్రానిలా
హారగ్రాహవిహారఘోరతరపారావార మేపారుచున్. 12

చ. తొడరి సురాసురుల్ గడఁకతో మును ద్రచ్చి రగస్త్యుఁ డల్గినం
బుడిసిటిలోనఁ బెంపు చెడిపోయితి వారిమహత్త్వ మారయం
గడు నది నాకు నీచదశ గా దని యుండితిఁ గాక క్రోఁతి యే
వడి నను దాఁటు నన్నగతి వారక నింగి చెలంగ మ్రోయుచున్. 13

చ. పరిచితచక్రవాకకుచభారము నుత్పలదృష్టులున్ దళ
త్సరసిరుహాస్యముం బులినచారునితంబముఁ జూచి వార్ధి ని
ర్ఝరనదిఁ గౌఁగిటం బొదువ జాఁచినచేతు లనంగ నూర్ము లం
బరతల మప్పళింపఁ గని పావని చిత్తములోన నిట్లనున్. 14

క. సాగరముపెంపు చూచిన, నేగతిఁ గడవంగఁబాఱ నెవ్వఁడ నే ని

1 రంగద్వీచికావిస్ఫుర, త్స్ఫురం.

ట్లాగుణనిధికృప గగనా, భోగంబున నెగసి కడచి పోయెదఁ బ్రీతిన్. 15

ఉ. ఇంక విచార మేల జవ మింకక యీజలరాశి దాఁటెదన్
లంకకుఁ బోయెదం గడిమి లావులు సూపిదరాక్షసావలిం
బొంక మడంచెదన్ జనకపుత్త్రి నిజస్థితిఁ జూచి వచ్చెదం
గింకరధర్మవృత్తి పరికింపఁగ వంచన కీర్తిహేతువే. 16

చ. పొరిఁబొరి లంకలో వెదకి భూసుతిఁ గాంచెదఁ గాన కుండినం
గర మమరావతిన్ వెదకి కాంచెద నందును గానకున్న ని
ర్జరరిపుఁ బట్టి కట్టి పెలుచం గొనివచ్చెద నొండె వానితో
నురవడి లంక వే పెకికి యుద్ధతిఁ దెచ్చెద రాముకద్దకున్. 17

క. జానకి వెదకెద నని యూ, భూనాయకునెదుర భానుపుత్త్రుం డలరన్
వానరవీరులు మెచ్చఁగఁ, బూనితి నే రిత్త మగిడి పోయిన నగరే. 18

వ. అనుచు మహోత్సాహంబున. 19

క. ఇనపవనశక్రచతురా, ననసాగరములకు వందనము చేసి మనం
బున రామలక్ష్మణులకున్, వినయంబున మ్రొక్కి బంధువితతిం బ్రీతిన్. 20

క. వలగొని యాలింగనముల, నలరించుచు వారిచేత నాశీర్వాదం
బులు గైకొనుచును జలనిధి, బలువిడి లంఘింపఁ బూని ప్రాఙ్ముఖుఁ డగుచున్.

మ. నరిపాదంబులు పొందుగా నిలిపి దోస్స్తంభంబు లంకించి ని
ర్భరదర్పంబునఁ బొంగి యున్నమితశుంభద్వాల మభ్రంకష
స్ఫురణోగ్రంబుగ లంకదిక్కు గనుఁగొంచుం గ్రోధరక్తాస్యుఁ డై
గిరి గ్రుంగంబడఁ దాఁచి దాఁటెఁ జటులక్రీడాగతిన్ మింటికిన్. 22

క. అగచరుఁ డరిగెడుజవమున, గగనాపగ దాఁక నెగసి క్రమ్మఱి వచ్చెన్
మొగిఁ దరులు గిరులు దూరా, ధ్వగుఁ డగుప్రియు ననిచి మగిడివచ్చినభంగిన్.

క. ఆలోఁ గెలఁకుల లఘుతర, తూలికల తెఱంగు దోఁప దోడన జలముల్
జ్వాలికలు దెరలి చన ను, త్తాలగతిన్ నింగిఁ బవనతనయుం డరుగన్. 24

—సముద్రము దాఁటుహనుమంతునకు మైనాకం బెదురగుట.—

వ. జలనిధి తనచే రక్షితం బైనమైనాకంబుఁ గనుంగొని. 25

చ. అడవిఁ జరింప రాక్షసవధార్థము వచ్చినరాముపంపునం
గడఁగి మహీసుతన్ వెదకఁగా నిదె పావని వోవుచున్నవాఁ
డుడుగణవీథి లంకవల నొక్కఁడు నొక్కనిమేష మాత్రమం
బుడుగ హిరణ్యనాభ తగ నూఁకువ గ మ్మని నెమ్మిఁ బల్కినన్. 26

క. పారావారముపంపున, మారుతి కొక్కింత నడవు మైనాకం బా
ధారం బగుతలఁపున జల, పూరము కడ లడర వెడలి పొడవుగ నెగయున్.

ఉ. వీఁ డాకరక్కసుం డెదురు వేచి వియత్తలవీథి నడ్డము

న్నాఁడు మదాతిరేకమున నా కవరోధము సేయ వేఁడి య
వ్వాఁడిమి మొక్కవుత్తు నని వక్షమునం బఱతెంచి తాఁకినన్
వేఁడిమి విస్ఫులింగములు వెల్వడఁగా ధరణీధరేంద్రమున్. 28

క. కడిమిం దాఁకినయురవడిఁ, బిడుగడిచినభంగి నైన బిమ్మిటితోడన్
సుడివడుచు నుండి కొండొక,దడవునకుం దెలిసి నిలిచి తాలిమికలిమిన్. 29

శా. ఆకాశంబున నొక్కదివ్యపురుషుం డై యాత్మశృంగస్థలిన్
వే కానంబడి పల్కెఁ బేరెలుఁగునన్ వీరోత్తమా యేను మై
నాకంబం బ్రియబంధుకృత్యమునకు న్వారాశి పుత్తేరఁగా
నీ కడ్డం బిటు లైతిఁ గాక కలరే నీ కడ్డ మెవ్వారులున్. 30

క. సగరుం డినకులదీపకుఁ, డగురాముని తాత యనఁగ నవనిఁ బ్రసిద్ధుం
డు గుణాంబుధి యంబుధి యా, జగతీపతిపేరఁ గాదె సాగర మయ్యెన్. 31

చ. అదియును గాక లోకహితుఁ డై యుదయించినరామచంద్రుపం
పిది శతయోజనం బుదధి యిక్కడఁ గావున నీవు నాపయిం
బదయుగళంబు మోపి పరిపక్వఫలాదులఁ దృప్తిఁ బొంది నె
మ్మదిఁ జను పూజనీయుఁడవు మారుతనందన యెన్నిభంగులన్. 32

క. మఱియును నొక్కవిశేషం, బెఱిఁగించెదఁ గృతయుగాది నెఱకలతోడం
బఱతెంచి జనపదంబులు, నఱుముగఁ బడుచుండు నెల్లనగములు ధరణిన్. 33

ఆ. అది యెఱింగి యింద్రుఁ డలుకఁ గొండలఱెక్క, లశనిధారఁ దునుమ నప్పుడేను
భీతిఁ గలఁగి పాఱ మాతండ్రి పవనుండు, జవముతోడ నన్ను జలధిఁ జేర్చె.

క. జలధియు నోడకు మని నను, నెలమిం దనలోన దాఁచె నే నది మొదలా
జలధికిఁ బ్రియ మై యుండుదు, జలధి శరణ్యుండు వృక్షచరవర నాకున్. 35

చ. అనవుడు నంజనాతనయుఁ డగ్గిరిపుంగవుఁ జూచి నాకుఁ బెం
పొనరఁగ నీ వొనర్చుసమయోచితకృత్యము వచ్చెఁ జూచితే
వనరుహబంధుమండలము వాఁడిమి పొన్పడఁ జొచ్చెఁ బ్రొద్దు లే
దనిమిషవైరివీటికి రయంబున నేఁగుట కార్య మారయన్. 36

క. ఈమకరాలయ మిట నూ,ఱామడ కై దీని కేటి కలయఁగ నద్రి
గ్రామణి యారాజన్యశి,ఖామణిపని కై చనంగఁ గాంచితి ననుచున్. 37

క. వానరవీరుం డగ్గిరి, పై నటు గే లూఁది గగనభాగంబునకున్
వే నెగసి చనియె నటఁ జనఁ, గా నిట కింద్రుండు వచ్చి గారవ మారన్. 38

క. గిరివర రఘుపతిదూతకుఁ, బరమాప్తుఁడ వగుట నాకు బంధుఁడ వింకన్
ధర కనురాగం బొనఁగుచు, నురుపక్షద్వయముతోడ నుండుము నెమ్మిన్. 39

క. అని పల్కి పాకశాసనుఁ, డనిమిషనగరమున కరుగ నమరప్రభృతుల్
చని సురసాఖ్యం బన్నగ, జననిం గని యిట్టు లనిరి సమ్మద మారన్. 40

మ. కడుఁ దెంపార సమీరసూనుఁడు మహోగ్రగ్రాహసంచార మై
నడుమన్ వారిధి యుండఁగా నరుగు చున్నాఁ డభ్రమార్గంబునం
గడఁకన్ లంకకు జానకిన్ వెదక నింకం గార్య మె ట్లౌనో యి
క్కడ నిర్వీరవరేణ్యుఁ డొక్కరుఁడు పెక్కం డ్రెక్కడన్ రక్కసుల్. 41
తే. అని విచారించి సుర లెల్ల ననిలసుతుఁడు
సాఁగి యిదె వచ్చె నితఁడు దుర్జయుఁడొ కాఁడొ
నీవు సని వేగ మవ్వీరు నలావుఁ గొలఁది
యరయఁ దగు నన్న నగుఁ గాక యనుచు సురస. 42

—✿ సురసాసింహికలనిరాకరణము. ✿—

ఉ. దారుణ మైనమే సమరఁ దా నొకరక్కసి యై చెలంగుచున్
మారుతవీథి నంబునిధిమధ్యమునం బఱతెంచి పల్కె నో
రోరి వెడంగువానర మదోద్ధతి నెక్కడఁ బోయె దింక నా
హారము గమ్ము నా కని గుహాసదృశం బగునోరు విచ్చినన్. 43
క. ఆరక్కసిఘోరాకృతి, మారుతతనయుండు సూచి మానిని విను మే
నారాముబంట రావణుఁ, డారఘువరుదేవి దండకారణ్యమునన్. 44
క. మాయం జెఱగొని పోయెం, బోయినయాచోటు వెదకఁ బోయెద నాభూ
నాయకుసతిఁ గని వచ్చెద, నీయాఁకలి దీర్చికొనుము నెఱి నటమీఁదన్. 45
ఉ. అట్టనుమాటకుం గెరలి యారజనీచరి భీకరాకృతిన్
నెట్టన దృష్టిజాలముల నిప్పులు రాల మహాట్టహాసనం
ఘట్టన నాకసం బద్రువఁగా వివృతానన యయ్యె నైన నే
నెట్టును జిక్క దీని కిటు లేటికి సంకిలి నాకు నిక్కడన్. 46
మ. అని యూహించుసమీరపుత్త్రుని రయం బారన్ భుజంగాంబ గ్ర
మ్మన మ్రింగన్ దశయోజనాయతముగా నాస్యంబు వే పెంచినం
గని తానున్ దశయోజనాయతమహాకాయుండు గా నింతి గ
న్గొని తా వింశతియోజనాయతముగాఁ గ్రూరాస్యమున్ విచ్చినన్. 47
సీ. అతఁడు త్రింశద్యోజనాయతతనుఁడు గా, సురగాంబ నలువదియోజనముల
యంతనో రెత్తిన నాతఁ డేఁబదియోజ, నములంతవాఁ డైన నాగజనని
వెస షష్టియోజనవివృతాస్య గాఁగ నా, సరుఁడు డెబ్బదియోజనములయంత
ఘనుఁ డైన సురసాఖ్య యెనుబదియోజన, ములయంత వివృతాస్యబిలముఁ బెంప
మారుతి నవతియోజనమానుఁ డగుచు
సమర నాకాంత శతయోజనములయంత
వివృతవక్త్రంబు సూప నవ్వీరవరుఁడు
మఱి పయోదముగతి మేను కుఱుచపఱిచి. 48

తే. చిత్రతరభంగి సంగుప్త✽మాత్రుఁ డగుచు
దానిజఠరాంతరము సొచ్చి ✽ తాన మరలి
వదనమార్గంబు వెలువడి ✽ వచ్చి నగుచు
నోనిశాటి నీయాఁకలి ✽ యుడిగెనోటు. 49

చ. అరుగుట సెప్పి రాకతల ✽ నాఁకలి దీర్చెద నన్నఁ జాల వే
గిరపడుచున్కి నీయుదర✽గేహము సొచ్చితిఁ జక్క వచ్చితిన్
నరపతికార్య మేఁగెద న✽నం దనరూపముతోడ నిల్చి యా
సురసయు ని ట్లనుం బవన✽సూనుఁ గనుంగొని సమ్మదంబునన్. 50

క. అతిబలులు నిశాచరు లని, హితమతి నీలావు సూడ ✽ నేఁ గపివర వ
చ్చితి దివిజులపంపున నూ, ర్జితశక్తివి గాన నీకు ✽ సేమం బెందున్. 51

ఆ. అనుచు సురగజనని ✽ తనలోకమున కేఁగె, నంత నింగి వెలుఁగ ✽ ననిలసుతుఁడు
రఘుకులేంద్రుఁ డలిగి ✽ రాక్షసపురముపైఁ, బఱపుచిచ్చుటమ్ము✽పగిది నిగిడె.

క. ఘనవీథిం జనుహనుమంతుని కాయచ్ఛాయ చూడ ✽ దోఁచెను దశయో
జనవృత్తముఁ ద్రింశద్యో, జనదీర్ఘము నగుచుఁ జాఁగి ✽ జలనిధినడుమన్. 53

శా. ఛాయాగ్రాహిణి యైనసింహిక మహా✽సంరంభ మేపారఁగా
వాయుక్షిప్రతగోగ్రఘట్టనపటు✽ధ్వానంబు దుర్వార మై
మ్రోయం దుంగతరంగభంగ మగున✽మ్మున్నీటిపెన్నీటిపైఁ
గాయచ్ఛాయ నసంగఁ జూచి చులుకం✽గట్టల్క దీపింపఁగన్. 54

క. ఉడువీథి కెగసి యార్చుచు, నొడిసి వడిం బట్టి మ్రింగ ✽ నురవడి నతఁడుం
గడుపు విదళించి నెత్తుటఁ, దడిసినమే నొప్ప వెడలెఁ ✽ దరుణార్కగతిన్. 55

క. జలజహితుఁ డప్పు డస్తా, చలమునకుం జనఁగ వృక్ష✽చరవీరుఁడు నా
జలనిధి గడచి సువేలా, చలమునకుం జనియె నధిక✽జవసత్త్వములన్. 56

వ. ఇట్లు శతయోజనాయతం బగువారాశి ననాయాసంబున దాఁటి యన్నగోపరి
తలంబున నిలువంబడు నెడ. 57

క. తరుచరవీరునిపదహతి, నురవడి గిరి గదలఁ దరువు ✽ లూఁగఁగఁ బుష్పో
త్కరములు రాలెన్ ఖచరులు, గురుతరమతిఁ బుష్పవృష్టి ✽ గురిసినభంగిన్.

—✽ హనుమానుఁడు లంకం బ్రవేశించుట. ✽—

వ. అంత నయ్యద్రిప్రాంతంబునం గొంత విశ్రమించి సమీరనందనుండు గట్టెదుర.

ఉ. సాలకదంబనింబకుట✽జవ్రజకింశుకనారికేళత
క్కోలజటాజటాలవట✽కుంజవిశాలరసాలతాలహిం
తాలతమాలకోలదళ✽దాడిమమంజులవంజులార్జునో
త్తాలమధూకతిందుకవి✽తానవికాసితకాననంబులన్. 60

క. వికసితనుతకేతకిచం, పకతిలకక్రముకపారి✽భద్రకకరవీ

రకరంజకురంటకకురవకవకుళకపిత్థబిల్వవనవాటికలన్. 61

మ. దళదిందీవరకైరవోత్కరలసత్కల్హారబంధూకని
ర్మలరాజీవముఖప్రసూనరసధారాస్ఫారకల్లోలచం
చలలోలాంతరకేళిలోలకలహంసక్రౌంచచక్రవ్రజా
కులకారండవభృంగభాసురసరిత్కూలంబులం జూచుచున్. 62

మ. పరిఘాభీలము వప్రదుర్గము ఘనప్రాకారఘోరంబు గో
పురనానాద్భుతయంత్రభీకరము సంపూర్ణాస్త్రశస్త్రధ్వజ
స్ఫురదట్టాలకజాలభీషణము రక్షోవీరదుస్సాధముం
దురగస్యందనమత్తసింధురభటస్తోమాతిభూయిష్ఠమున్. 63

వ. అయి నెఱయ మెఱయుచు మఱియును గగనోల్లేఖరజతశిఖరిశిఖరంబునుంబోలె నభ్రంకషం బై తనరుచుఁ గ్రూరోరగసంకీర్ణం బగుభోగవతీపురంబునుంబోలె దంష్ట్రికరాళముఖులు నాభీలశూలపట్టిసహస్తులు నైనరక్షోవీరులచేత వెలుంగుచు నానాధనవిరాజితం బై యలకాపురంబునుంబోలె వెలయుచున్నలంకాపురంబు గనుంగొని యరుగందుచు నుత్తరద్వారంబు సేరి. 64

తే. అరసి చూడ సురాసురదురధిగమము, చతురుపాయప్రయోగదుస్సాధతరము
గాన కపులెంతవారలిక్కడిఁదిపురము, సేరియారాఘవుఁడు నేమిసేయఁగలఁడు.

క. రావణుఁడు లోకభయదుఁడు, గావున వాఁడెఱుఁగకుండఁ గనుమొఱఁగి పురం
బేవిధిఁ జొచ్చెదనో మఱి, యే విధమున నేను సీత నీక్షించెదనో. 66

క. జనకజ నేకాంతంబునఁ, గనుఁగొని యెద నేన యొరులు గానకయుండం
దనుమధ్యకలిమి యెట్లొకొ, చని చూచెదఁ గాక యిచట సందియ మేలా.

క. రక్కసులు వెక్కసంబుగ, దిక్కుల నన్నింటఁ గడిమిఁ ద్రిమ్మరుదురు న
న్నిక్కడఁ గనుఁగొనఁ గార్యము, చిక్కును నా కిచట నింత చెల్లదు నిలువన్.

తే. ఏను యాతుధానుఁడ నైన నితరజనుఁడ, నైన నెఱిఁగి నివారింతురపుడ నన్ను
గాలికైన రక్కసులకుఁ గాఁకఁబడక, సురిఁగి యీపురద్వారము సారఁగరాదు.

వ. అనుచు నొక్కముహూర్తమాత్రంబు చింతించి ధీమంతుం డగుహనుమంతుండు తనయద్భుతప్రకారం బగునాకారం బవలోకించి. 70

ఉ. ఈయురుమూర్తితోడఁ బుర మేను జొరంగ వెఱఁగంది చూచుచుం
బోయి నిశాటులాగ్రహము పుట్టఁగ రావణుతోడఁ జెప్ప వాఁ
డాయతశక్తి నన్ను నిట నంకిలివెట్టిన నప్పు రామభూ
నాయకునాజ్ఞ గైకొనిననా పని చెల్లక గాలిపోవదే. 71

ఉ. కావున రామచంద్రుపని గైకొని చేయఁగ నేభయంబు నా
కేవిధి గాకయుండ నను నెవ్వరుఁ గానక యుండ నాత్మర
క్షావిధ మొప్ప సూక్ష్మతరగాత్రము దాలిచి రాత్రివేళ లం

కావరణంబు సొచ్చి కడఁకన్ సతి నంతటఁ జూచి కాంచెదన్. 72
వ. అనుచు సూర్యాస్తమయసమయం బవలోకించు నెడ. 73
క. నా కెంతయుఁ బ్రియశిష్యుం, డీకపివరుఁ డితనిపనికి నెడ గాకుండం
బోక యుచిత మనుకరణి వి, భాకరుఁ డపు డపరశిఖరిపై కరుగుటయున్. 74
క. భానుఁడు నాపగవాఁ డా, భానుకులునిసతిని వెదకుపని వచ్చిన ని
న్నే నేల మహిసుతం బొడ, గానఁగ నిత్తు ననుకరణి ఘనతమ మడరన్. 75
వ. కనుంగొని యమ్మహీధరసన్నిభం బగుతనగాత్రంబు సంకోచించి యణుమాత్ర దేహుం డగుచుఁ దత్పురగోపురప్రాసాదాధిరోహణంబు సేసి సమంచితకాంచన ప్రాకారంబులు నీలప్రవాళముక్తాఫలవైదూర్యరజతకనత్కనకశోభితంబు లగు గృహంబులుం గలలంకాపురంబు గలయం గనుంగొనుచు నమ్ముందట రుచిరవైదూర్యవజ్రోపలతలంబులు నిర్మలస్ఫటికపద్మరాగాంతరసికతాపూరంబులుముక్తామణిదామాభిరామంబు లైనహాటకస్తంభంబులు మణిప్రభాభాసమానజాంబూనదసమున్నతవేదికలు నానారత్నసోపానసంతానంబుల భర్మనిర్మితసాలభంజికలు నింద్రచాపానురూపవివిధమణివిచిత్రచిత్రితతోరణంబులుఁ జారుచామీకరమండితనూతనకేతనంబులు నుద్దామాభిరామక్రీడాద్రిహేమశృంగంబులు నభినవరత్నఖచితసువర్ణపూర్ణానల్పశిల్పాభిశోభితద్వారంబులు వీరభటవారణతురగస్యందనసంచారరణన్మణిగణకింకిణీశింజితమంజుమంజీరాదిభూషణఘోషణంబులు నిరంతరావార్యతూర్యఘోషంబులు నాసన్నజలధిప్రతిఘోషంబులుం గలిగి హంసక్రౌంచమయూరపారావతసేవితంబులు సాంద్రచంద్రికాఘాతమయంబులుఁ బ్రచురలసదిందిరంబులు నగుశుభమందిరంబులుం గలిగి విచిత్రమాణిక్యమయవస్త్రయు గోష్ఠాగారావతంసయు శాతకుంభకుంభస్తనయును రత్నదీపికానిరస్తసదనాంధకారయు నగుచు విలాసినియునుంబోలె వెలయుచున్న రావణునగరంబు గనుంగొని విస్మితాంతరంగుండును సీతాదర్శనోత్సుకుండు నగుచు నాసౌధంబు డిగ్గె 76

— హనుమంతుండు లంక యనునిశాటిని నిగ్రహించుట. —

క. అటు చూచి డిగ్గి తగ ముం, దటఁ జనునెడ లంక పవనతనయునిఁ గని యు
త్కటపటునిటలతటోగ్ర, త్కుటిలతరభ్రుకుటివికటఘోరాకృతి యై. 77
ఉ. ఎక్కడిమర్కటాధముఁడ వెవ్వఁడ వేటికి నోట లేక నీ
విక్కడ వచ్చినాఁడవు సురేంద్రభయంకరుఁ డైనరావణుం
డెక్కుడుచేవ నేలుపుర మేరికిఁ జేరఁగ వచ్చు నిమ్మెయిన్
నిక్కము చెప్పు మే నెఱుఁగ నీతెఱఁ గంతయు విన్నమీఁదటన్. 78
శా. కింకన్ నిన్ను వధించి పుచ్చెద ననం గీశప్రభుం డప్పు డా
లంకన్ నీవు నిశాటి వేమి ధృతి నేలా నన్ను భర్జించె దా

తంకం బొందక యున్నదానవు పురద్వారంబునం దింక ని
శ్చింతఁ బొంకక చెప్పు మన్న నది యాసామీరితో ని ట్లనున్. 79

క. లంక యనుపేరఁ బరఁగుదు, లంకాపురచారవర్తులం గడ తేర్తున్
లంకాపతియానతి నీ, లంకాపురిఁ గాతు నేను లంకామూర్తిన్. 80

వ. ఇంక నీవు వచ్చినపని యెఱింగింపు మనిన నతం డి ట్లనియె. 81

క. ఈపురిఁ గలగృహతోరణ, గోపురఘనసాలసౌధకూటప్రాసా
దాపణవనోపవనజన, వాపీకూపములు చూడ వచ్చితి వేడ్కన్. 82

చ. అనవుడు నన్నిశాచరి భయంకరహుంకృతితోడ నార్చి యి
ట్లనియె వెడంగువానర రయంబున నెక్కడి కేల పోయె దే
పున నిట నన్ను మీఱి మఱి పోదలె నావుడుఁ బోయి వచ్చి నీ
పని మఱి చక్కఁజేసెద నెపంబు సహింపుము వేగ మేటికిన్. 83

క. అని యతఁడు వలుకఁ బరుష, ధ్వని నాతనియురము హస్తతలమున వ్రేయం
గనలి నిశాచరి కేలు, క్కునఁ గమియఁగఁ బట్టి భీతి గొనఁ దిగిచి వడిన్. 84

క. పిడుగుగతిఁ బెడిదం బగు, పిడికిట వక్షంబుఁ బొడువ బిమ్మిటితోడం
బుడమిఁ బడి నోరుదెఱవఁగఁ, గడ తేర్పఁడు దానిఁ గరుణఁ గామిసియనుచున్.

సీ. అంత గద్గదికతో నాలంక హనుమంతుఁ, గనుఁగొని నను గావు కపివరేణ్య
వినుము చెప్పెద మున్ను విన్నవృత్తాంతంబు, వనచరుఁడొక్కఁడు జనకతనయ
వెదక నెప్పుడు వచ్చి వే నిన్ను భంజించు, నది యాదిగా లంక యుడుగఁగలదు
రావణుండును సర్వరాక్షసోపేతుఁ డై, సీతనిమిత్తంబు చేటు నొందు
ననుచు నజుఁడు నాతోఁ జెప్పె నమ్మహాత్ము, పలుకమోఘంబుగావునఁ బలికినట్ల
యగు సమస్తంబు నీవింక నతులబలుఁడ, వెందు వలసిన నేఁగు నీకెదురు గలదె.

వ. అనిన విని యంత నాలంక నతిక్రమించి హనుమంతుండు తద్ద్వారంబు సొరక లంకాప్రాకారంబు దాఁటి మాతంగమదసౌరభవాసితంబును బుష్పమాలికావిరాజితంబును వివిధసౌధాభిశోభితంబును నానాగృహవిలసితంబును నగు రాజమార్గంబున మంజులమంజీరసమంచితకాంచీనినాదంబులుఁ బంచమహాశబ్దంబులును మదభరాలసలైన సుదతులమధురగీతంబులును రక్కసులయట్టహాససింహనాదాదినాదంబులును వినుచు నెడనెడ గృహంబులు గలయఁగనుంగొనుచు మంతనంబు లాడువారివలనను సేరి యరయుచు రావణస్తుతిపరాయణు లగురక్షోవీరుల నాలోకించుచు వచ్చి మధ్యమగుల్మంబున జటిలకేశులు నజినాంబరధారులు స్వాధ్యాయనిరతులు నైనవారలం బరికించుచు మాల్యభూషితుల నేకకర్ణుల నేకాక్షుల నేకపాదుల నేకహస్తుల లంబోదరపయోధరులం గరాళుల భుగ్నవక్త్రుల వికటుల నుత్కటుల వికృతోరఃస్కంధశిరస్కుల నతికుబ్జుల నతిదీర్ఘుల నతిస్థూలుల నతికృశుల విరూపుల సురూపులఁ బరిఘపట్టిసపరశుప్ర

సాసిదండభిండివాలతోమరశూలచక్రగదాముసలముద్గరచాపబాణఖడ్గశతఘ్నీహస్తులను జిత్రవర్మధారులను జూచుచు నర్కసంకాశహేమప్రాకారంబును బద్మకైరవకల్హారాదిపుష్పవిలసితపరిఖావలయితంబును నగునగరంబు వీక్షించుచు హేషాఘోషంబుల బృంహితస్వనంబులఁ గలధౌతనగోన్నతచతుర్దంతదంతావళంబులఁ జాకుతురంగంబుల గజదానధారాపంకిలప్రదేశంబుల వీరభటసంకులాలాపంబుల సేవాగతాంగనాశింజితంబుల ద్వారపాలకు లదలించుచండహుంకృతులఁ జెలఁగురావణునగరద్వారంబుఁ జేరునట్టియెడ. 87

క. చేకొని చూడఁగ నొప్పెం, బ్రాకటముగ లంకమీఁద బహుతారాపూర్ణాకాశం బెత్తినము, క్తాకీలితనీలపటవితానముభంగిన్. 88

క. పావనికి సీత వెదకం, గా విశ్వము గానిపింప ఘనతమ మడఁపన్ దేవత లెత్తినదీపము, కైవడిఁ జందురుఁడు వెలిఁగె గగనతలమునన్. 89

వ. ఇట్లు వెలుంగుచందురుం గనుంగొని హనుమంతుం డలరి యానగరద్వారంబు సొచ్చి యరయుచుం జని ముందట. 90

—హనుమంతుండు లంకాపురంబున సీతను వెదకుట.—

సీ. వరవజ్రగర్భితవైదూర్యతలముల, భాసురస్ఫటికసోపానరాజి
మణిహారచారుహేమస్తంభపంక్తులఁ, జిత్రకాంచనరత్నశిఖరవితతి
విలసితనవరత్నవేదిరంగంబుల, ద్వారచిత్రితరత్నతోరణముల
మహితముక్తాదామమయవితానంబుల, బహుచిత్రశోభితభద్రవలభిఁ
దనరి వీరరాక్షసరక్షితంబు వార,యువతిసేవితమును మంత్రియుతము వివిధ
చిత్రమృగచర్మవర్మరాజితము నగుచు, వెలయునాస్థానసదనంబుఁ గలయ వెదకి.

చ. పరువడి నాపణంబులఁ బ్రభామయభూముల మండపంబులన్
ద్విరదరథాశ్వసద్మముల వీథుల రచ్చల వేశపంక్తులన్
గిరికటకంబులన్ గుహలఁ గేళిగృహంబుల గుళ్ల వప్రగో
పురముల హర్మ్యసౌధముల భూసురశాలలఁ జిత్రశాలలన్. 92

క. నారులసదనంబుల నధి, కారులగేహముల యక్షగరుడోరగబృందారకకిన్నరనారీ, కారాగారోపకారికాభవనములన్. 93

వ. మఱియుం గుంభకర్ణవిభీషణమహోదరమహాపార్శ్వప్రహస్తవిద్యుజ్జిహ్వవిద్యుత్కర్ణవిద్యున్మాలిజంబుమాలిసుమాలిశుకసారణవజ్రదంష్ట్రవజ్రగ్రీవవజ్రకాయకటవికటఘనప్రఘనహస్తిముఖనాగేంద్రజిహ్వైకరాళవిశాలాంత్రాగ్నికేతురశ్మికేతుసూర్యశత్రుసంపాతివిరూపాక్షధూమ్రాక్షభీమాక్షశోణితాక్షయూపాక్షమత్తకమత్తోన్మత్తకుంభనికుంభదేవాంతకనరాంతకాతికాయమహాకాయకంపనాకంపనమకరాక్షమేఘనాదాక్షాగ్నివర్ణత్రిశిరఃప్రముఖయాతుధానగృహంబుల లీలోద్యానంబుల వెదకి యచటం గానక చనిచని పురోభాగంబున నయనాభిరామం బగు

నొక్క మహాహేమధామంబుఁ బొడగని చొచ్చి యచ్చట నొండొరులం గౌఁగి
లించుకొని తమతమవదనంబులు నుదరంబు లూరువులు నారులు నాభిమూలం
బులుం గటిమూలంబులుఁ జన్నులు వెన్నులు బయల్పడం గనువులు మఱచి
నిద్రించువనితాజనంబుల నవలోకించి పరదారమర్మనిరీక్షణభయంబునం గలంగి.

ఉ. అక్కట బ్రహ్మచారి నిటు । లన్యపురంధ్రులగాత్రమర్మముల్
దక్కక చూచితిం గదిసి । ధర్మవిహీనుఁడ నైతి నాకు నిం
కెక్కడిపుణ్యలోక మని । యెంతయుఁ జింతిలి యాత్మలోపలన్
నిక్కముగాఁగ ధర్మపథ । నిర్ణయనిర్మలబుద్ధి దోఁచినన్. 95

క. మన సేమిటిపైఁ దగులమిఁ, దనరం గామించునట్లు । తగ మేలును గీ
డును నగు నేనియింతుల, మనమునఁ గామించి చూడ । మన్మథవశతన్. 96

క. సుదతిని సుదతులలోపల, వెదకక మృగకులములోన । వెదకుదురే యీ
సదనంబులలో నృపసతి, వెదకక యొండెడల నాకు । వెదకఁగ నగునే. 97

వ. అట్లు గాన నే నిక్కాంతల మదనవికృతమానసుండ నై చూడ నింతియ కాదు
పుణ్యశ్లోకుం డగురాముని పంపున వచ్చిననాకు నెందును శుభం బై యగు నని య
చట నచట వెదకుచు నగ్రభాగంబున నొక్కదివ్యవిమానంబు పొడగని. 98

తే. వెలయ నేవిమానంబు దా । విశ్వకర్మ, యర్ధయోజనవృత్తంబు । సార్ధయోజ
నాయతము గాఁగ నజునకు । యమకుబేర,వరుణమందిరములకంటె । వఱలఁజేసె.

. వారిజగర్భునకుం దప, మారఁగఁ గావించి కాంచె । యక్షేశుఁడు దు
ర్వారగతి నతని గెలిచియు, దారుఁడు రావణుఁడు గొనియెఁ । దత్పుష్పకమున్.

. ఉరుతరధర్మనిర్మితము । నుజ్జ్వలరత్నమయంబుఁ బ్రస్ఫుట
స్ఫురణసమాగతంబు గృహ । మధ్యగృహప్రకరంబు లోకసుం
దరమును విశ్వకర్మరచి । తంబును బుష్పసుగంధిదీపన
త్పరిమళితంబుఁ గామగమ । భద్రవితానవిమానరాజమున్. 101

. వరవజ్రవైదూర్య । మరకతవేదియుఁ, జారుమౌక్తికనీల । జాలకంబుఁ
దపనీయమణిమయ । స్తంభవిభ్రమమును, బహుమణిస్ఫటికసో । పానయుతము
మాణిక్యకుట్టిమ । మహితకుడ్యంబును, జిత్రకాంచనరత్న । పుత్రికంబుఁ
బ్రథితవజ్రోపల । ప్రాకారరుచిరంబు, భానునిభప్రభా । భాసురంబు
మేరుమందరసదృశంబు । మేఘమార్గ,చరము నగునవ్విమానంబు । సరగ నెక్కి
యందు వేవురు కాంతల । నారఁ గాంచె, నధికనిద్రాపరాయణ । లైనవారి. 102

అక్కాంతలు మధుపానమదవ్యాయామంబుల నలసి నిద్రాపరవశ లై కొందఱు
తిలకంబులు దుడిచియుఁ గొంద అందియ లూడిచియుఁ గొందఱు వలువలు
విడిచియుఁ గొందఱు పుష్పమాలికలు దలం జుట్టుకొనియుఁ గొందఱు కెలంకుల
హారంబులు వ్రాలం గొందఱు మేఖలలు మొలికలువడం గొందఱు పర

స్వరావయవంబు లాలింగనంబు సేసి పతుల కా నలరుచుం గొందఱు భూషణం
బు లూడి నెఱయఁ గొందఱు తమతమవదనంబులు కమలంబు లని తావులకుం
దేంట్లు ముసర వివృతవదనలు నిమీలితనయనలు వికీర్ణకేశపాశలు నగుచు
మఱియును. 103

చ. అలఘునితంబసైకతచయంబుల నాభిసరోవరంబులన్
విలసదురోజచక్రముల వేణిభరాళులఁ జారులోచనో
త్పలముల భ్రూతరంగముల బాహుబిసంబుల వక్త్రపంకజం
బులఁ దగి సుప్తవాహినుల పోల్పన నొప్పెడువారిఁ జూచుచున్. 104

వ. చని కాంచనచతుస్స్తంభదీపంబులు దశకిరీటమణిదీపంబులు వెలుంగ దుకూ
లాస్తరణశోభితతల్పంబు కైలాసకల్పం బగుచు నమరం గనుంగొని యరుదందు
చుఁ జప్పుడు కాకుండ నల్లనల్లనఁ జేర నరిగి. 105

సీ. కనకాంబరము తటిత్కల్పమై విలసిల్ల, మేచకాభ్రముభంగి మేను మెఱయ
రమణీయతరలిప్తరక్తచందనచర్చ, కలితసంధ్యారాగకాంతిఁ దనర
భ్రుకుటిరేఖాభీలభూరిఫాలము లొప్ప, దంష్ట్రాకరాళాస్యదశక మెసఁగఁ
గుండలమణిరుచుల్ గండభిత్తుల నిండ, మణిముద్రికలు వ్రేళ్ల ఘృణుల నీన
నభ్రగజదంతకులిశవ్రణాంకములను, దనరుబాహుల రత్నాంగదంబు లమర
వారికడ నిద్రవోవురావణునిఁ గాంచె, నమరలోకవిద్రావణుఁ డనిలసుతుఁడు.

మ. అమరేంద్రధ్వజదిక్కరీంద్రకరపంచాస్యోరగశ్రేణిచం
దమునం జేతులు శయ్యపై నమరఁగాఁ ద నొప్పు మంథాచలే
ద్రముభంగిన్ మదశోణితాక్షుఁ డగుచున్ నాగేంద్రపూత్కారఘో
రముగా నూర్పులు పుచ్చు రావణునిపర్యంకప్రదేశంబునన్. 107

వ. కొందఱు కాంతలు నయనాభిరామంబులుగా విచిత్రగతుల నాడియుఁ గర్ణామృ
తంబులుగాఁ బాడియు శ్రుతిసుఖంబులుగా వాయించియు నలసి విపంచివీణా
దులు మురజమృదంగపణవడిండిమాదులు కౌఁగిలించుకొని పరవశలై యుండ
వారలం జేర నరిగి. 108

ఉ. మేదురనీలనీరదసమేతతటిల్లతమాడ్కిఁ బంక్తికం
ఠోదితగాత్రసన్నిధిసముజ్జ్వలకాంచనకాంతి నొప్పుమం
దోదరిఁ గాంచి సీత యని యుబ్బుచు నాడుచుఁ గంటి నింక స
మ్మోదము గంటి నంచుఁ గపిముఖ్యుఁడు గ్రమ్మఱఁ జూచి తజ్జ్ఞుఁడై. 109

మ. అరయంగా నిది నిర్మలాంబర సుగంధాకల్పయుక్తాంగి యా
దరణీయానవవాసితాస్య రుచికృత్తాంబూలరాగాంచితా
ధర యుత్ఫుల్లనవప్రసూనవిలసద్ధమ్మిల్ల కేళీకృత

స్మరముద్రాంకితకంఠగాఢసురతశ్రాంతప్రసుప్తస్త్రీయున్. 110

క. కాన యిది పంక్తికంఠుని, మానిని గానోపు నకట మతిహీనుఁడ నై
యే నొండుగాఁ దలంచితి, భూనాయకుపుణ్యసాధ్విఁ బూతచరిత్రన్. 111

చ. ధరణిజ పుణ్యసాధ్వి వినుతవ్రత పావని సీత లోకసుం
దరి త్రిదశేంద్రవంద్యగుణధాముని రాముని బాసి యన్యకా
పురుషులశయ్యపై నిదుర వోవునె పుష్పసుగంధభూషణో
త్కరములు దాల్చునే మధువు ద్రావునె భోగము లిచ్చగించునే. 112

వ. కాన యిది జానకి గాదనుచు నచ్చోటు వాసి పానశాల కరిగి యందు నొక్కెడ నిర్మలహర్మ్యప్రదేశంబునఁ జందనమృగమదపంకంబులం గలయ నలికి ఘనసార రేణువులు సల్లి వివిధకుసుమవిసరంబులు నెఱపి నలుదిక్కుల ముక్తాఫలంబుల రంగవల్లికలు దీర్చి నడుమ నజమృగవరాహమహిషకుక్కుటమయూర ప్రముఖ ప్రాణిపలలంబులు రాసులుగాఁ బోసి పుష్పమాలికాక్షత వేష్టితంబు లైనయిక్షు రసాసవమధ్వాసవపుష్పాసవపూర్ణంబు లగుస్ఫటికమణిమయకలశాతకుంభ కుంభంబులు దిరిగిరా నిడి వాసనాపూర్ణసుగంధకుసుమంబులు నాల్గులవణాది షడ్రసంబులు ఘృతార్ద్రకాదిమిశ్రితంబు లైనమృగసూకరచ్ఛాగమహిషకు క్కుటమయూరామలకఱుకుల్లు నుప్పఁగండలుఁ బందివాళ్లు నించినకనకరజతస్ఫ టికచషకంబు లెల్లెడల నిలిపి వివిధలేహ్యపేయఖాద్యాదివస్తువుల నానాఫలం బుల మహోపహారంబులు సేసినపానప్రదేశంబులు సూచి వెఱఁగందుచు బహు ప్రకారంబులఁ బానక్రియలు సలిపి మదావేశంబున సొలసి యొండొరులం గౌఁగిలించుకొనియు నితరేతరవస్త్రంబులు పైకిఁ దిగిచికొనియు వికటవసన లై నిద్రించువనితాసహస్రంబులఁ గలయం గనుంగొనుచుఁ గస్తూరికాగంధసార ఘనసారాంగరాగకుసుమవిలసితాసవపరిమళమిళితపవనాఘ్రాణంబు సేసి యరు దందుచు నవ్విమానాధిరాజంబు డిగ్గి యొక్కెడ నిల్చి యంతర్గతంబున. 113

హనుమంతుఁడు సీత గానరామికిఁ జింతించుట.

చ. కొలఁకుల నిష్కుటావళులఁ గుంజతలంబులఁ గేళిమందిరం
బుల నదులం దటాకములఁ బుష్పగృహంబుల సెజ్జపట్లఁ బ
ల్వలముల భూగృహంబుల బిలంబుల రచ్చల దుర్గమస్థలం
బుల గిరులన్ వనోపవనభూముల గొందులఁ బానశాలలన్. 114

క. సాలవక నిలువక మఱియును, గలదిక్కుల నెల్ల లంకఁ గలగుం డిడి యె
వ్వాలనను నెల్లెడ నెడపక, కలయఁగ వెదకితి మహీజఁ గానన యెచటన్. 115

వ. అని వెండియు. 116

క. సురగరుడోరగరజనీ, చరఖేచరసిద్ధసాధ్యచారణవిద్యా
ధరనరకిన్నరయువతుల, సురకాంతలఁ గంటి రాముసుదతిం గానన్. 117

క. వనధిఁ గని హృదయ మవిసెనొ, తనుఁ గైకొనకున్నఁ గనలి । దశకంఠుఁడు మిం
గెనొ వికృతఘోరరాక్షస, జనఘనరూపములు సూచి । సమసెనొ భీతిన్.

మ. సతి నా కెక్కడఁ గానరా దలిగి రక్షస్స్త్రీలు భక్షించిరో
పతి భావించుచుఁ బ్రాణముల్ విడిచెనో । పౌలస్త్యుచేఁ దప్పి యు
ద్ధతి నంభోనిధిఁ గూలెనో దశముఖో । ద్యద్బాహుసంపీడనా
న్వితయై స్రగ్గెనొ పంక్తికంఠుఁ డెడగా । వే యొండుచో డాఁచెనో. 119

సీ. జానకిఁ బొడగాన । కేను వోయినఁ జూచి, మనుజేంద్రుఁ డప్పుడ । మరణ మొందు
నన్నకు శోకించి । యనుజుండు మృతిఁబొందు, వారలిద్దఱు లేని । వార్త యెఱిఁగి
భరతశత్రుఘ్నులుఁ । బ్రాణముల్ విడుతురు, జనను లద్దశ సూచి । చత్తు రోలిఁ
గాకుత్స్థకుల మంతఁ । గడతేఱు రాఘవుల్, దగఁ జూచి రవిజుఁడుఁ । దీఱు నతఁడు
దీఱఁ దత్పత్ని రుమ దీఱు । దినపసుతుని
వాలిఁ దలఁచి తార నశించు । వారి కడలి
యంగదుఁడుఁ జచ్చుఁ గపు లెల్ల । నంతఁ బోగిలి
వివిధగతుల జీవంబులు । విడువఁ గలరు. 120

ఆ. కాన రాముకులముఁ । గపికులంబును ద్రుంప, నేను బోవఁ జాల । నెదుర నన్నుఁ
గాంచి గారవమునఁ । గంటె జానకి నన్న, వెరవు మాలి రామ । విభునితోడ.

క. భూమిజఁ గానన ద్దే నని, భీమానలతప్తసూచి । భేదనబాధో
ద్దామం బగుదుర్వాక్యము, లే మని వినిపింతు నెదుటి । కే మని పోదున్. 122

క. జానకిఁ బొడగని రాఁ గల, నే నని నా కెదురుచూచు । హితవానరసం
తానము నే మని చేరుదు, భానుజుముందటికి నేమి । పని యై పోదున్. 123

క. జానకిఁ గానక యుండిన, వానప్రస్థుండ నగుదు । వనధిం బడుదున్
మేను ఖగావలి కిత్తు మ,హానలముఖశిఖలఁ జొత్తు । హతవిధిఁ జత్తున్. 124

క. నిశితబలదర్పితుం డగు,దశముఖు విదళించి రామ । ధరణీశునకుం
బిశితోపహార మిచ్చెదఁ, బశుపతికిం బశువుఁ జంపి । బలి యిచ్చుక్రియన్.

క. మ్రుచ్చిలి రఘుభూపతిసతిఁ, దెచ్చినదుర్వృత్తికిం బ్ర । తీకారముగా
మచ్చటులముష్టిహతుల వి, యచ్చరకంటకుని దర్ప । మడఁచి వధింతున్. 126

మ. అటు గా కుర్వి సమస్తముం బెఱికికొం । చా రాముఁ డీక్షింప నం
తట శోధించెద సీతఁ జూపు మని వే । ధం బట్టి బాధించెదం
బటురోషమ్మునఁ బాఱ మీటెద వడిన్ । బ్రహ్మాండముల్ వీఁక నొ
క్కట లంకాదినిశాటకోటి నుదధిన్ । గాలించి [1]కాఱించెదన్. 127

వ. అని యిట్లనేకప్రకారంబులఁ దలపోసి నా కిపుడు వేగిరపడ నేల జనకరాజనం
దనం గనుంగొనునందాఁక నిశ్శంక నీలంక నుండి వెదకెద ముందట నొక్కయు

1 కాలించెదన్.

ద్దామారామంబు నయనాభిరామం బగుచు నొప్పారెడు నింతకుము న్నావనంబుం బరికింపఁ బవనుండును దదీయప్రాంతంబున నురవడి మెలంగ వెఱచి మెలుపునం బొలయుచున్నవాఁ డందు జనకనందన యుండ నోపుఁ బరికించెదం గాక యనుచు నిశ్చయించి నిర్మలభావంబున. 128

ఉ. వాయుతనూజుఁ డప్పుడు శి§వాయ రమారమణాయ భారతీం
ద్రాయ సురేశ్వరాయ పవ§నాయ పయోరుహబాంధవాయ చ
న్ద్రాయ వినాయకాయ శమ§నాయ సమీరసఖాయ పాశహ
స్తాయ నమో నమో యనుచు § దతుత వారికి మ్రొక్కి వెండియున్. 129

క. వసురుద్రాదిత్యమరు, ద్వసరములకు నశ్వులకును § విలసిల్లుదివౌ
కసులకు రఘునందనులకు, వసుధాసుత కినజునకును § వరమునితతికిన్. 130

—హనుమంతుఁ డశోకవనంబుఁ బ్రవేశించుట.—

వ. అతినిష్ఠ నభివందనంబులు సేసి మదీయాభిమతంబు సిద్ధింపం జేయుం డని వేడుచు నెప్పఁ డాజగదేకమాత సీతం బొడగాంచెదనో యనుచుం జూపులు తీపులుగొనం జని విశాలసాలచంపకాశోకామ్లవనవేష్టితం బై నతదుపకంఠంబు సేరి కీరమయూరకాకోలూకకోకిలాలికులసంకులకలరవకోలాహలంబు లాకర్ణించుచు ధైర్యం బవలంబించి యశ్రులు దుడిచికొని యం దుత్తుంగాగారప్రాకారమండలమండితంబును మఱియు శారదనీరదావృతంబును నీలజలదమాలికాపరివేష్టితంబును నై నగతి నవధవళసౌధవలయితంబును దమాలపరివృతంబును నగుచు మెఱయునశోకవనంబు గదిసి గదాహస్తు లగుకాలకింకరక్రూరరాక్షసరక్షితద్వారం బగునాయుపవనంబు సొచ్చి యందు నిద్రాముద్రితాక్షంబు లగుపక్షుల నెగయం జోపి తత్పక్షవిక్షేపణజాతవాతవిధూతవృక్షవ్రాతకీర్ణకుసుమవిసరసంకీర్ణుండై పుష్పగిరియుంబోలె మెఱయుచుం దనుం గనుంగొనినభూతంబులు వసంతుం డని సకలదిక్కులం జరియించుచుఁ గంపితతరుపతితకుసుమాలంకృతయై విలాసినియుంబోలె వెలయువసుధ నవలోకించుచు నిజశాఖాలంఘనోత్కంపితపతితఫలకుసుమపలాశంబు లగుమహీరుహంబు లొరులచేత వస్త్రాభరణంబు లొలువంబడినకితవులుంబోలె ఱిచ్చవడి యుండం గనుంగొనుచు మఱియును దనపాదదంతనఖహతులం గంపించి ఫలదళకుసుమంబులు రాలి కొమ్మలు చిక్కి యున్నమహీజంబులు విలేపనాదివిలాసంబు లెడలి నఖదంతరేఖలం గానంబడువేశ్యాయువతులపగిది నుండ వీక్షించుచు లలితశ్యామలతమాలంబులు నీలజలదంబులుఁ గుసుమవిసరంబులు తారకాగణంబులు నరుణపల్లవవృక్షభాగంబు సంధ్యారాగంబునుగా రెండవగగనం బనం జని తనరం జూచుచుఁ గెంజిగురాకులజొంపంబులు మంటలు తేఁటిమొత్తంబు లెగయుట పొగ లెగయుటయు ఖద్యోతంబులు విస్ఫులింగంబులునుగా జనకతనయకోపాస్త్రాకశోకాగ్నులవలనం బురి దరికొని మం

డుదువిధంబునను దా నీరమీఁద లంకాపురమందిరంబులమీఁదఁ జిచ్చు లిడుట సూచించుచందంబునను నుండ నరుదందుచు సాలరసాలతాలహింతాల నారికేళఘనసారఖర్జూరకోవిదారమందారజంబీర తిలక కురవక క్రముక తిందుక చంపకకేతకీపారిభద్రవకుళనిచుళపాటలలవంగలుంగమాతులుంగ నారంగ నింబ కదంబనికురుంబంబుల నరుణసితాసితహరితవర్ణద్రుమంబులఁ గనకకలధౌతపాదపంబుల మణిప్రవాళస్ఫటికనీలసోపానవితానంబులు ముక్తాసికతాతలంబులుఁ గమలకువలయకల్హారాదికుసుమంబులుఁ జక్రవాకసారసహంసక్రౌంచకారండవ ప్రముఖజలవిహంగంబులు మత్తభృంగంబులుం గలకొలంకుల నదులం దటాకంబుల నీక్షించుచు మృగమహిషవరాహభల్లూకపుండరీకవేదండకంఠీరవప్రముఖమృగంబులుఁ గృతకవననదీతటాకంబులుఁ గనత్కనకమణిరజతస్తంభంబులుం గలిగి యనేకశిఖరంబుల శిలాగృహంబుల నొప్పుచు మేఘసంకాశం బగు నొక్కనగోత్తమంబు గని యన్నగశృంగంబుల కెగసి పరుషధ్వని నురవడిం బాఱి ముందట నడ్డపడినవృక్షాగ్రంబులవలన మరలం దొట్టిన నది కోపంబునఁ బ్రియుం బాసి యలిగి చనం జుట్టలు మరలుప మగిడి ప్రసన్నతఁ బ్రియునొద్దకు వచ్చుప్రియకాంతగతి నలరం గనుంగొనుచు నయ్యచలంబు దాఁటి ముందట. 131

చ. ఫలితసువర్ణపాదప।విభాసితకృత్రిమతీరకాననం
బులు సికతీకృతస్ఫటిక।భూరిసుమౌక్తికవిద్రుమంబులున్
లలితసమగ్రశీతలజ।లంబులు హేమమయాంబుజోత్పలం
బులు గలవిశ్వకర్మకృత।పుణ్యతరంగిణిఁ జేరఁ బోవుచున్. 132

క. అంచితశిఖిదీప్తులు గల, కాంచనతరురుచులు పొదువఁ। గపివర్యుఁడు నేఁ
గాంచనమ యైతి నంచుం, గాంచనగిరికరణి నొప్పి। ఘనతేజమునన్. 133

వ. మెఱయుచున్నసమయంబున. 134

క. తెలుపులు దిక్కుల నెఱయఁగ, మలయానిల మల్లఁ బొలయ।మధుపము లొలయన్
జలజంబులు నగఁ గుముదం, బులు మోములు వంప వేగుఁ।బ్రొద్దెతెంచెన్.

క. అంత ఖగంబులు మేల్కని, యెంతయు నెలుఁగింపఁ దొడఁగె। నింపార రతి
శ్రాంతిని నిద్రించినతమ, కాంతలఁ గాముకులు మేలు। [1]కనిపెడుభంగిన్. 136

క. ఇదె జానకి యిక్కడ ను, న్నది రమ్మని పిలుచువిధము।నన్ వీతెంచెన్
మదకోకిలశిఖికులష, ట్పదకారండవమరాళ।బకశుకరవముల్. 137

ఉ. వించుఁ గడంక నేఁగి పరి।వేష్టితహాటక[2]వేదివిస్ఫుర
త్కాంచనశింశుపాతరువుఁ। గాంచె రణచ్ఛతకింకిణీకమున్
సంచితపర్ణపుష్పఫల।సాంద్రలతాకము నంతికాశ్రితో
దంచితహేమవృక్షము ను।దగ్రశిఖాకలితాంతరిక్షమున్. 138

1 కలిపినభంగిన్. 2 జాలవిస్ఫుర.

వ. ఇట్లు కాంచి వడి దాఁటి యక్కాంచనశింశుపావృక్షాధిరోహణంబు సేసి నలుదె
సలు పరికించి కనత్కనకకమలకువలయకలితజలజాకరంబులును సకలర్తుసమయ
సముదితఫలదళకుసుమలసితారుణసితాసితహరితతరునికరంబులు నుదయరాగసం
కాశపుష్పితాశోకకింశుకషండంబులుం గల్పకసంతానపారిజాతాదినిఖిలవృక్షం
బులుం గలిగి నందనచైత్రరథంబుల కెన యనం దగి నానాప్రసూనరత్నరత్నా
కరం బగుచు బహుగంధబంధురం బగురెండవగంధమాదనం బన నెఱయ మెఱ
యుచున్న యశోకవనమధ్యంబున వివిధప్రాకారసౌధావృతంబును భద్రవిద్రుమ
సోపానభాసమానంబును దప్తజాంబూనదసముదితవేదికావిరాజితంబును ననేక
మణిమయభాసురాసనగృహాలంకృతంబును శాతకుంభస్తంభసహస్రశోభితంబును
నగుచైత్యప్రాసాదంబు గని వెఱఁగందుచు నయనానందకరలసదిందిరమంది
రంబున. 139

—హనుమంతుఁడు సీతం గాంచి దుఃఖించుట.—

తే. బాలచంద్రనూతనరేఖపగిది డస్సి, పంకదిగ్ధమృణాళికభంగి మాసి
వాన లేనివల్లికగతి మేను వాడి, నిగుడుచింతాపరంపర నిండ నలమి. 140

సీ. కెంగేలు చెక్కునఁ గీలించి యంగంద, కనుఁగొనలను బాష్పకణము లొలుక
వెండ్రుకల్ జడగట్టి వేఁడినిట్టూర్పుతో, విన్ననై వదనంబు వెల్లఁబాఱ
[1]నుపవాసములఁగృస్సి విపులపీడలవాడి, యురుపంకమున బ్రుంగి యొడలు నలఁగ
దిక్కెవ్వరును లేక దీనతఁ గడుఁ దూలి, వలవంత లోఁ దాఁటి వగలఁ బొగిలి
యుగ్రకోపతర్జనముల నుల్ల మవియ
ఘనభయంకరాకారరాక్షసులనడుమఁ
బగుమతరవృకావృతయైనహరిణికరణి
భయముఁ [2]బొంది యలంతమైఁ బరఁగుదాని. 141

వ. మఱియును. 142

మ. అతినిందాన్వితకీర్తి వడి విహీనార్థోక్తిచందంబునం
దతధూమావృతవహ్నిసంగతిని నభ్రచ్ఛన్నచంద్రప్రభా
కృతిఁ బంకావిలగంగభంగి శిశిరక్లిష్టాబ్జినీరీతి మృ
ద్గతమాణిక్యశలాకమాడ్కి మలినాంగచ్ఛాయతోఁ దూలుచున్. 143

ఆ. చందురుండు లేనిశర్వరిగతిఁ జక్ర,వాకవిరహచక్రవాకికరణి
దినకరుండు లేనిదినలక్ష్మికై వడి, నొప్పు దూలి యొంటి నున్నదాని. 144

మ. గళదశ్రూదకసిక్తవక్త్రఁ గుటిలక్రవ్యాదసంతర్జనా
కులచిత్తఁ విరహాగ్నితప్తఁ గృపణం గ్రూరవ్యథాసంశ్రిత

1. ఉపవాసముల వాడి యురుపంకమున బ్రుంగి, యొలయిక నెంతయు నొడలు డస్సి.
2 బొందినమృగశాబనయనఁ గనియె.

మలినాంగిఁ సతతోపవాసకృశ రామప్రేమచింతానమా
కలితఁ శోకసమేత సీతఁ గనియెం గార్యంబు ధుర్యంబుగన్. 145

వ. ఇట్లు గని యెంతయు సంతసిల్లి యంతర్గతంబున. 146

క. ఏమేమితొడవు లున్నవి, భూమిజ కని మున్ను చెప్పె భూపతి నాతో
నీమెయి నాతొడవుల యీ, రామకు నున్నవి మహాభిరామము లగుచున్.

క. గగనగతి నరుగునప్పుడు, నగచరు లీక్షింప నాఁడు నగశృంగమునం
దగిలినపై చేలయు నీ,మగువ ధరించినదియును సమానాంబరముల్. 148

క. ధారుణిపై దిగవిడిచిన, యారాజోత్తముని దేవియాభరణము లీ
నీరేజాస్యాభరణము, లారయఁగా నొక్కమేనియాభరణంబుల్. 149

క. పతి మును చెప్పినగతి నీ, సతి కున్నవి హేమపట్టసమవస్త్రము సం
చితరత్నకంకణంబులుఁ, దతకాంచనకర్ణవేష్టితములుం దనరన్. 150

వ. కావున నిక్కారణంబు లన్నియుఁ గల్గుటం జేసి యిద్దేవియ రాఘవేంద్రుదేవి
యని కృతనిశ్చయుం డై మఱియును బోలం గనుంగొనుచుఁ దనమనంబున.

క. నరపతి సెప్పినగతి నీ,యురుకుచ కొప్పారు నూరుయుగము మొగము భా
సురతరపదములు రదములుఁ,గరము లురముఁ గౌను మేనుఁగన్నులుఁ జన్నుల్.

సీ. సరసిజసౌందర్యసదనంబు వదనంబు, చారుసుధారసస్రావి మోవి
పరిభూతబిసపద్మభాతులు చేతులు, కదళికాయుగళంబుగడలు దొడలు
ముహురుదంచితకాంతిముచుకులు కుచములు, భూరిసువర్ణవిస్ఫూర్తి మూర్తి
చతురవిలోకనాసాధ్యంబు మధ్యంబు, తీపారుకందర్పతూపు చూపు
లోలభావసూచనములు లోచనములు
ధర్మవతిమతియభిమానధనము మనము
కాన యీసతి కైన యగుమానవతులు
సొరిది మూఁడుజగంబులఁ జూడఁ గలరె. 153

క. ఆరామున కీసతి దగు, నీరామకు నానరేంద్రుఁ డెనగాఁ దగు నీ
చారిత్రం బీసుగుణం, బీరూపము నీసతీత్వ మెంతయు నొప్పన్. 154

సీ. ఈసాధ్వి కై రాఘవేంద్రుఁడు కృత్రిమ,కాకంబు శిక్షించె ఘను విరాధుఁ
జంపె శూర్పణఖానాసాకర్ణములు గోసె, ఖరదూషణాదిరాక్షసులఁ ద్రుంచె
మారీచుఁ బరిమార్చె వీరు వాలి వధించె, నినజుఁ బట్టముగట్టె నెల్లకపుల
నఖిలదిక్కులయందు నరసి రం డని పంచె, నే వచ్చి యీలంక నెల్ల వెదకి
భూమితనయ నిచటఁ గంటి భుజగిఁ బోలె
నిగుడునిట్టూర్పు పుచ్చుచు వగలఁ బొగిలి
భీకరాంగారకగ్రహపీడ నొంది
యున్నరోహిణికైవడి నున్న దాని. 155

తే. రామలక్ష్మణశరతాభి।రక్షచేతఁ, బరఁగునీసాధ్వి యక్కటా । భయదరాక్ష
సీసురక్షిత మై భీతిఁ । జెంది వగలఁ, దాఁలుచున్నది నే మందు । దైవగతికి.

చ. ధనమదసంపదల్ విడిచి । దారుణభూములఁ గందమూలము
ల్గొనుచు విచిత్రహర్మ్యముల।లోపల నుండెడునట్లు ఘోరకా
ననములలోనఁ దాను దన।నాథునిఁ గూడి సుఖించుచుండు నీ
వనిత నిజేశుఁ బాసి వల।వంతలఁ గూరెడు నిప్పు డక్కటా. 157

క. ఈరామమనం బెప్పుడు, నారామునియందు యుండు । నారాముమనం
బీరామయందు యుండును, ఘోరవ్యసనము లిరువురకు సమానంబుల్. 158

క. ఇరువురుఁ జిత్తంబుల నొం, డొరువులఁ బెడఁబాసి యునికి । నొక్కొడఁ దారొం
డొరులఁ గనఁ దివురునాశా,భరముల నున్నారు తెగక । ప్రాణంబులతోన్. 159

క. అతివకుఁ బతియు విభూషణ, మితరంబులు లేక యున్న । నీ సతి యతిభా
స్వతి యయ్యును నెట్లున్నది, పతిఁ బాసినకతన మలిన । భావముతోడన్. 160

క. తనుఁ బాసితి ననువగపున,ననుచరి వోయె నని కరుణ । సంగనఁ బొడగా
నన యని దీనతఁ బ్రియ లే, దని కామవ్యథ నరేంద్రుఁ । డతితప్తుఁ డగున్.

క. ఈకోమలి కీదుర్దశ, నే కరణి విధించె ధాత । తీశుఁ డకట యీ
శోకమునకు మూలం బగు,కైకకు నే మందు దైవ।గతి కే మందున్. 162

క. అని యిట్లు పెక్కువిధముల, మనమునఁ దలపోసి వేగు।మానం బయ్యెన్
జనకజకావలిరాక్షస, వనితలు, మేల్కన్నకతన । వసుధాసుతతోన్. 163

తే. వెలసి భాషింప నిప్పుడు । వేళగాదు, తపనుఁ డుదయించిక్రుంకునం।దాఁక నిల్చి
రాత్రి వచ్చినకార్యంబు । రాముసతికి, విన్నవించెదఁ గాక నే । వెరవుతోడ.

వ. అనుచు నల్పగాత్రుం డై యాతరుశాఖపర్ణంబుల నొదిఁగి చూచుచుండె నప్పుడు ప్రభాతభేరు లులియ రాత్రించరసత్త్వంబులు నిద్రింప దివాచరులు మేల్కని తమతమవిహారంబులకు నేఁగుచు నొండొరులం జీరునాహ్వానస్వనంబులు రావణు నగరివాకిట నెసంగించు ఘంటాకాహళశంఖదుందుభిప్రభృతిస్వనంబులు జయ జయగీతవేణువీణాస్వనంబులు నభ్రస్వనంబులుంబోలె నింగిఁ జెలంగ మారుతో ద్ధూతగంధబంధురహోమధూమంబుల నప్పురవరంబు యజనభూమియుంబోలె నుండె నాసమయంబున. 165

మ. లలిఁ గస్తూరి దొలంగి చందనము లీ।లం దాల్చి సొంపారున
ట్లలఘుధ్వాంతముఁ బాసి శుభ్రతరర।మ్యస్ఫూర్తి నొప్పారుచుం
[1]జెలువొందంగను దూర్పు చెన్నసఁగఁగాఁ । సిందూరికాక్లృప్తవృ
త్తలలామం బనఁ దోఁచె భానునిసము।ద్యద్బింబ మేపారుచున్. 166

వ. ఇట్లుదయించి చండకిరణంబుల భూమండలం బెల్లఁ దపింపఁ జేసి పడంపడి. 167

1 చెలువొందం గడ లింపుఁ జెన్నెసఁగఁగన్ ♦ సిందూరకాంతిన్ సువృత్తలలామం బన.

క. ఘనతనుతాపము లోఁబడ, నెనసినరాగంబుతోడ నినుఁ డపరదిశాం
గనఁ జేర నరిగెఁ దనప్రియ,వనితం జేరంగ నరుగువల్లభుకరణిన్. 168

వ. తదనంతరంబ. 169

చ. కువలయపర్వ మబ్జములగ్రాంగ చకోరమనోరథంబు జ
క్కవకవపాయుత్రోవ కఱకంతునియాఁదలపువ్వు చిత్తసం
భవుదళవాయి దేవతలపారణ మంబుధియుబ్బు లోచనో
త్సవము దమోవ్యపాయము నిశామణి తూర్పునఁ దోఁచె నయ్యెడన్. 170

తే. గగన మొప్పారె నీలోదకంబుకరణిఁ, దారకప్రకరంబులు కైరవముల
పగిది విలసిల్లెఁ జంద్రుండు భాసమానుఁ, డగుచుహంసవిధంబున నమరె నడుమ.

వ. ఇట్లుదయించి యమృతకిరణుండు వెలుంగుచుఁ దనశిశిరకిరణంబులం దనువునకుఁ దనుపుసేయ ననిలసంకనుం డుండె నంత నర్ధరాత్రసమయంబున ననేకబ్రహ్మారాతసులు చదువునధ్యయనబ్రహ్మఘోషంబులు సెలంగం బంచమహాశబ్దంబులు మంగళగీతస్వనంబులుఁ దెలుప మేల్కని కందర్పదర్పాతిరేకంబునం దమకంబొదవ జనకరాజనందనం దలంచి శయ్యావతీర్ణుం డై చంద్రికాధవళదుకూలంబులు గట్టి మృగమదమిళితమలయజాదిగంధంబు లలంది వివిధకుసుమపిసరంబులు ముడిచి మణిమయభూషణాలంకృతుం డై నీలమేఘంబునుంబోలె దేదీప్యమానుం డగుచుఁ దనవెనుకం బ్రియవిలాసినులు సనుదేర నగరు వెలువడి యగ్రభాగంబున. 172

—✿ రావణుఁ డశోకవనమునకు వచ్చి సీతతో దుర్భాష లాడుట. ✿—

ఉ. మంగళతూర్యముల్ మొరయ మానుగ ముందట ధూళి వాయఁ ద
న్వంగులు వారిపూర మొలయంగను జల్లుచు రాఁగ నంతఁ దా
నందన యోగ్యరత్నకలితాసవపూరితపాత్రహస్తలై
ముంగల నేఁగుదేర నొకముద్దియ గేలిడి త్రోవ వెట్టఁగన్. 173

సీ. ఘనకుచంబులు నిక్క గంధర్వకామినుల్, ధవళాతపత్రముల్ దాల్చి నడువఁ
గంకణకింకిణీఝుంకృతుల్ సెలఁగంగ, సురవిలాసినులు వీచోపు లిడఁగ
నెలమిఁ గిన్నరసతుల్ మలయానిలము చల్ల, రమణమై నాలవట్టములు పట్ట
గంధతైలము నించి గరుడకాంతలు సేరి, కెలఁకుల దీపముల్ చెలఁగి పూన
బలసి ఖడ్గాదిసాధనపాణు లగుచు, దనుజకాంతలు దనుఁ గొల్వ దశకిరీట
రుచులు మణిరుచిదీపికారుచుల గెల్వఁ, బొలిచి వెసనశోకారామభూమిసారఁగ.

మ. కరిణీమధ్యగతద్విపేంద్రముగతిం గాంతాసమాపేతుఁ డై
యరుదేరం బొడగాంచె ముందట నరణ్యాటుండు కైలాసదు
ర్భరభారక్షమబాహు నిర్జితనిలింపవ్యూహునిం బంక్తికం
ధరు దోర్గర్వధురంధరుఁ దివిజరక్తస్రావణుఁ రావణున్. 175

వ. కని వీఁడు రావణుం డిద్దురాత్ముండు మనసిజగోచరుం డై వచ్చుచున్నవాఁ డిక్కడ వచ్చి యేమేమిదురుక్తు లాడెడినో చూచెదం గాక యనుచు నొక్కశాఖకు గంతు గొని తఱు చగువిటపపర్ణంబుల నొదిఁగియుండె నిట దశగ్రీవుండు కదియ నేతేర సీతకుఁ గావలియున్న రాక్షసభామినులు సంభ్రమంబున మ్రొక్కుచు నొసరిల జనకతనయాయుం గని ప్రవాతవేగంబునం గదలుకదళిచందంబున వడవడవడంకు చుం జన్నులు చేతులం గప్పికొని వీడినకచభరంబున వెన్నును జఘనంబును మాటువడ నూరుల నుదరం బడంచుకొని యశ్రువు లురుల నున్న నమ్మానినీరత్నంబుఁ జేరి రావణుం డి ట్లనియె. 176

ఉ. మానిని నన్నుఁ జూచి తను♦మధ్యము దాఁపఁగ నేల యోరికిం
గానఁగ వచ్చు నీబయలుఁ♦గా నిది యేటికి నన్నుఁ జూడ వ
జ్జానన నీవిలోకనము ♦ లచ్చెరు వారఁగ నెన్నఁ జేని నా
[1]మానస మాఁడియున్నయవి ♦ మన్మథమోహనసాయకంబు లై. 177

సీ. విమలదుకూలముల్ ♦ వెలయంగఁ గలుగంగ, గడుమైల యీచీర ♦ గట్ట నేల
కస్తూరికాముఖ్య♦గంధంబు లవి గల్గ, భూరిపంకంబున ♦ బ్రుంగ నేల
సారాన్నపానముల్ ♦ చవులారఁ గలుగంగ, నుపవాసముల డస్సి ♦ యుండ నేల
[2]మెత్తనిపాన్పుల ♦ మెఱయుశయ్యలు గల్గఁ, గఠినోర్వి శయనించి ♦ కంద నేల
విజయులబ్ధత్రివిష్టప♦విభవుఁ డైన, ఘనుఁడ నేఁ గల్గ నొకపేద♦మనుజుఁ గూడి
కాయగసరేఱికొని తించుఁ♦గానలోన, ఘోరదుఃఖముల్ గుడువంగఁ ♦ గోర నేల.

మ. జగతీనాథునిఁ జేసి నీజనకునిన్ ♦ సంతోష మొందించెదం
దగురత్నంబులు భూషణంబులు సుగం♦ధద్రవ్యవస్త్రాదులుం
బొగడొందం గల వెల్లలక్ష్ములు వెసన్ ♦ భోగింపు నిస్పర్ధిమ
జ్జగముల్ గొల్వఁగఁ బంచి నీకడ నభీ♦ష్టక్రీడలం దేలెదన్. 179

క. పరసతి యొడఁబడ కుండిన, నరభోజను లాక్రమించి ♦ నలిఁ బొందుట బం
ధురధర్మ మైన నీయను, చరణము లేక నినుఁ బొంద ♦ సమ్మదలీలన్. 180

క. ఎల్లసుఖంబులఁ జేకొనఁ, జెల్లుట యౌవనమునంద ♦ చిక్కిన మఱి పా
టిల్లున వెన్నలదినముల, నల్లోనేరేళ్లు గాక ♦ యావలఁ గలవే. 181

క. కావున యౌవన మాఱడిఁ, బోవఁగ నీ కేల రతులఁ ♦ బ్రోవుము నన్నున్
నావనితలు నీదాసులు, నీ వేలుము లంక యింక ♦ నెమ్మదిఁ దరుణీ. 182

చ. కామిని నీకటాక్షములు ♦ కాయజమోహనబాణముల్ బొమల్
కామునిచాపముల్ మొగము ♦ కంతునిమామ మృదూక్తు లంగజో
ద్దామశరాభిమంత్రము లు♦దంచితబాహులు మారుపాశముల్
కాముకచిత్తముల్ మరుని♦గాఢశరవ్యము లట్లు గావునన్. 183

---

1 మానము నాటియున్న. 2 'మెత్తనిపువ్వుల ♦ మెఱయు. అ. ప్ర.

క. మారుఁడు నిన్నుం జూచిన, వారలమానములఁ గిన్క • వాలమ్ములచేఁ
బారింపక తూలింపక, కారింపక యున్నె యతివ • గైకొన కున్నన్. 184

సీ. వృత్తోరుకుచములు • వీఁక వక్షము గాఁడ, నను వేడ్క నాలింగ • నంబు సేయు
కుంభికుంభస్థల • గురునితంబంబున, రణితమేఖల యొప్ప • రతులఁ దేల్పు
పున్నమచందురుఁ • బోలునెమ్మొగమునఁ గొమరారునమృతంబు • గ్రోలనిమ్ము
మర్మముల్ నాటిన • మరుబాణముల గెల్వ, నీదృష్టి నామీఁద • నిగుడనిమ్ము
వరసకోకిలస్వరయుక్త • చతురకీర
సురుచిరోక్తులు నాచెవుల్ • సొగియఁ బల్కు
కాముకేళిఁ గైకొని నన్నుఁ • గావు మింకఁ
గడచి చన్నయాతపసిపైఁ • గాంక్ష విడువు. 185

చ. వనముల నాకలంబుఁ దిని • వంతలఁ గుందుచు నింత కెన్నఁడే
ననుజుఁడుఁ దాను జచ్చు నడి • యూన లిఁకేటికిఁ జాక తక్కినన్
వననిధి దాఁటి రాఁగలఁడె • వాఁడిమి వచ్చిన నన్ను నేగతిం
జెనకి జయించు నాజి ననుఁ • జేరఁగ నోపునె ముజ్జగంబులున్. 186

క. హరిహరకమలభవామర,వరు లురుబలకలితు లగుచు • వచ్చిన నైనం
బోరిగొందు నేను దశకం,ధరు ననియెనఁ జెనకువారె • నరులుం గిరులున్.

క. బలమునఁ దపమున రూపునఁ, గులమునఁ దేజమునఁ గలిమి • గుణముల నాతోఁ
దులఁదూఁగఁ గలఁడె రాముఁడు, చలమునఁ గైకొవుగాక • సమ్మతి నన్నున్.

క. వారక వంతలఁ గుందియు, భూరేణువుచేతఁ జాల • బ్రుంగియు నాహా
నీరూపి ట్లున్నది శృం,గారించిన నిన్నుఁ జూడఁ • గన్నులు గలవే. 189

—సీత రావణు నిరాకరించి పలుకుట.—

వ. అనుచుఁ గర్ణకఠోరంబులుగాఁ బలుక దీనవదనయు నార్తస్వనయుఁ దామ్రాక్షి యు నాకంపితాంగియు శోకతప్తచిత్తయు నగుచు నద్దేవి కోపంబునఁ దృణఖండం బతని కడ్డంబుగాఁ బట్టికొని పరాఙ్ముఖ యగుచు నిట్లనియె. 190

క. జనకునితనయను దశరథ,జనపతికోడల నరేంద్ర • చంద్రుం డగురా
మునిభార్య నన్నుఁ గవిసెద, వనుచిత్తము విడువు నీ క • నర్హం బగుటన్. 191

ఉ. కందినయన్యకాంతయెడఁ • గామము దక్కుము నన్నుఁ జేరరా
దందని మ్రానిపండులకు • నఱ్ఱులు సాఁతురె నీదుకోర్కి నీ
సుందరులందుఁ దీర్చికొను • చొప్పునఁ బోక ఖలుండ పాపముం
బొందెదు త్రోవఁ బోయి తుదిఁ • బోదు మదం బఱి కాలుప్రోలికిన్. 192

ఉ. నాపతి డాఁగురించి కుహ • నాగతి నన్నిటఁ దెచ్చి బంటవై
పాపము లేల యాడెదు నృ • పాలుఁడు సన్నిధి నున్న నానమ
చ్చాపవిముక్తశాతశర • జాలములన్ నిను నీకులంబు ను

దీపితశక్తితోఁ దలలు ద్రెంపక చంపక పోవ నిచ్చునే. 193

క. సిరిఁ జూపి నన్ను లోఁబడ, మఱిపెద నని చూచె దేల మనుజేశునిపైఁ
దిర మగునామది వాయదు, తరణిం బాయనితదంచితప్రభభంగిన్. 194

శా. ప్రాణంబుల్ వలతేని రామునకు నేర్పారంగ నన్నిచ్చి న
త్రాణుండై మను మట్లు గాక మదిలో దర్పించినం దద్రణ
క్షోణీయుక్తఖరాస్త్రసిక్తపటుదోస్స్థూణోగ్రబాణాసనా
క్షీణస్ఫారకఠోరఘోరశరముల్ చెండాడు నీకంఠముల్. 195

చ. వినయముతోడ నన్ను రఘువీరున కిచ్చి వినమ్రుఁ డైన నొం
డనియెడువాఁడు గాఁడు శరణాగతవత్సలుఁ డాదయాళుతో
ననువుగ సంధి సేసికొని యాదటమై బ్రదుకుండు నీవు నీ
జనములుఁ గ్రొవ్వి చచ్చుట విచారము గా దటు గాక తక్కినన్. 196

శా. పంకేజాసనుఁ జొచ్చినన్ జవమునం బాతాళముం దూఱినన్
లంకారాక్షసవంశవారిధిఁ గరాళజ్వాలజిహ్వాలమై
సంకీర్ణస్ఫుటవిస్ఫులింగపటలీసంచారమై ఘోరమై
కింకన్ రాఘవబాణబాడబముఖాక్షీణాగ్ని గ్రోలుం జుమీ. 197

వ. అనవుడు రావణుం డి ట్లనియె. 198

క. లలనలు పురుషుల దూఱఁగఁ, బలుకుట ప్రియపతుల యగుటఁ బైఁబడి వారిం
గలఁచుటకొఱకే విట్టులు, పలికిన సైరించి మనసు పట్టెదఁ దరుణీ. 199

క. అతివలకును దాక్షిణ్యము, వితతవిభూషణము నీకు వెదకిన నది లే
దతినిష్ఠుర వేవిధమునఁ, బతికిం బ్రియురాల వైతి పరుషప్రవచా. 200

ఆ. అతివఁ జంపఁ బాప మని యూరకుండిన, నోరికొలఁదు లాడె దార నన్ను
వనిత కింతవాతివాఁడితనం బేల, ప్రభుల నోట లేక పలుకు టేల. 201

క. న న్నింత మిగిలి పలికిన, ని న్నిప్పుడు చంప బ్రదుకు నెమ్మదితోడన్
రెన్నెల్లదాఁక మీఁదట, న న్నొల్లక యున్నఁ గిన్క నఱకుదు నిన్నున్. 202

క. అని పలికి సీతకావలి, వనితల నీక్షించి మీరు వసుధాతనయం
జన బుజ్జగించియైనను, ననువుగ బోధించియైన నదలిచియైనన్. 203

క. రెన్నెల్లలోన నాకుం, జె న్నొంద నధీనఁ గాఁగఁ జేయుఁడు మఱి కా
కున్న నిశాచరు లందఱుఁ, గ్రన్ననఁ జక్కాడి తినుఁడు ఘనపలలంబున్. 204

వ. అని యిట్లు జంకింప నతిభీత యగుసీతం జూచి యచ్చట నున్నగీర్వాణగంధర్వ
కాంతలు విషాదించుచు నయనభ్రూకుటిసంజ్ఞల నూరార్ప నద్దేవి కోపంబున
రావణుం గనుంగొని. 205

క. ఇనకులనాథుం డని మొన, ఘనసర్పముఁబోలె నిన్ను ఖండించి జవం
బున విహగేంద్రుఁడు భుజగిం, గొనిపోయెడుభంగి నన్నుఁ గొనిపోవుఁ దగన్.

ఉ. నావిభునాజ్ఞ లేకునికి నాతప మంతయు రిత్త యై చెడుం
గావున నిన్ను భస్మముగ గాఢతరోక్తి శపింప నిప్డు యు
ద్ధావని గిట్టి నిష్ఠురశరావలులం బరదారచోరు ని
న్నావసుధేశ్వరుండు పరిమార్పఁగ నిమ్మని పల్కెఁ బల్కినన్. 207

మ. కుటిలభ్రూకుటిధూమరేఖ లొదవం గోపాగ్నిసందీప్తుఁ డై
చటులాక్షిస్ఫుటవిస్ఫులింగచయసంచారంబు ఘోరంబుగాఁ
బటుబాహాకరవాలకీల లడరం బ్రస్ఫారహుంకారసం
కటనంతర్జనభీకరుం డగుచు లంకానాథుఁ డజ్జానకిన్. 208

క. కదియుచు నెడ ధాన్యమాలిని, కదిసి వెసం బట్టి పంక్తికంధర నీ కీ
సుదతియెడఁ గిన్క యేటికి, సదయుఁడ వగు మాఁడుదానిఁ జంపం జనునే.

క. అనుకూల గాక పెనఁగెడు, వనితయెడం గలదె సుఖము వలతే నాతోఁ
దనియఁగ రతులం దేలుము, చన నెంకఱు లేరు నీకుఁ జక్కనికాంతల్. 210

క. అన విని యల్లన నవ్వుచు, మనసిజసాయకవిభిన్నమానసుఁ డై యా
వనితయుఁ దానును మగుడం, జనె దశకంఠుండు గేళిసదనంబునకున్. 211

వ. అంత నద్దశకంఠుచేత నియుక్తలైన నక్తంచరభామినులు లందఱు జనకనందనపాలి
కేతెంచి మొగంబులఁ గోపంబు ముడివడం బరుషంబు లాడుచుండ నం దేక
జట యనునది యి ట్లనియె. 212

— రాక్షసాంగనలు సీతకు దుర్బుద్ధులు గఱపుచు బెదరించుట. —

క. చతురాస్యునకున్ మానససుతుఁడు పులస్త్యుండు పుట్టె సుతుఁ డతనికి స
న్మతి వొడమెను విశ్రవసుం, డతనికి రావణుఁడు పుట్టె నతివిక్రముఁ డై. 213

క. నాలవబ్రహ్మ దలంపఁగఁ, బౌలస్త్యుం డితఁడు నీకుఁ బతిగాఁ దగఁడే
పోలఁగ నామాటలు విని, పౌలస్త్యు వరింపు [1]భోగభాగిని వగుచున్. 214

వ. అనినఁ గుటిలభ్రూకుటిదుర్నిరీక్ష యగుచు హవిర్జట యనునది యి ట్లనియె. 215

క. మందోదరితో వేవురు, సుందరు లతిరూపవతులు శోభిల్లుచుఁ దన
మందిరమున నుండఁగ న, య్యందఱ నొల్లండు నీక యతిమోహితుఁ డై.

సీ. కింక నెవ్వఁడు సర్వగీర్వాణయుతుఁ డైన, యమరేంద్రునంతకు నాజి గెల్చె
నని నోడి యెవ్వని ననిమిషగంధర్వ, దానవోరగపతుల్ దనరఁ గొలుతు
రెవ్వనిదెస భీతి నినుఁ డెండ గాయఁడు, వీకతో వాయువు వీవ వెఱచు
జలదంబు లెవ్వని కులికి యింపారంగ, సురుచిరతోయముల్ గురియుచుండు
నెవ్వనికి బెగ్గలం బంది యెల్లతరులు, సురభిపుష్పవర్షంబులు సొరిదిఁ గురియు
నిట్టిరావణు వరియింప నేల యొల్ల, వేము నీకుఁ జెప్పినబుద్ధు లేల వినవు.

వ. అనియె నంత నఖిలరాక్షసభామలుఁ గోపాటోపంబున ని ట్లనిరి. 218

---

1 'భోగభామిని వగుచున్'. అ. ప్ర.

క. బాల జగత్పాలకభూ,పాలకదిక్పాలకాళిఁ § బఱపి తదీయో
త్తాలశ్రీలఁ గావలెదు, పౌలస్త్యునిపత్ని వగుట § భాగ్యము గాదే. 219

క. మానముతో మన నీకును, మానము గా కొక్కహీన § మానవుఁ గోరం
గా నేల రాక్షసేంద్రుని, మానిని వై మనుము నీవు § మన్ననతోడన్. 220

వ. అనిన విని బాష్పాకులలోచన యగుచు వైదేహి వారల కిట్లనియె. 221

క. మనుజు వరింపక మనుజాం,గన మనుజాశను వరించి § కాఱియవదు నే
వినఁగానిమాట లే విన, నను మ్రింగిన మ్రింగుఁ డింక § నరభుగ్వనితల్. 222

సీ. సగరుఁ గేశినివోలె § సౌదాసు మదయంతి,గతి వసిష్ఠుని నరుం § ధతివిభాతి
నిను సువర్చలభంగి § నింద్రుని శచిమాడ్కిఁ, జంద్రు రోహిణియోజ § సత్యవంతు
సావిత్రివిధమునఁ § జ్యవను సుకన్యక,యట్టులు నలు దమ § యంతిపోల్కిఁ
గువలు శ్రీమతిలీలఁ § గుంభసంభవుని లో,పాముద్రకై వడి § భక్తితోడ
రఘుకులాబ్ధిరాకాచంద్రు § రామచంద్రుఁ, గొలిచియేనుసమ్మతినుండి § వెలయుదాన
నానిజేశుఁడు రాజ్యవి § హీనుఁ డైన, నట్టివాఁ డైనఁగాని నా § కెట్టు లెన్న.

వ. అని పలుక నఖిలరాక్షసులు నధికక్రోధతామ్రాక్షు లగుచు నౌడు గఱచుచుఁ గ
టము లదర రాక్షసేశ్వరుం డగురావణు నేల యొల్ల వని పరుషవాక్యంబుల భ
ర్జించుచు ఖడ్గపట్టిసప్రాసాదు లంకించుచు శింశుపామూలంబుఁ జేరం జనుదెం
చి విటపపర్ణంబుల నొదిఁగినహనుమంతుం డూరక చూచుచుండ నుగ్రాకార
లయి కదియ నజ్జనకతనయ భయకంపితాంగి యగుచుఁ గన్నుల బాష్పాంబువులు
దొరఁగ శోకించుచుండ నందఱుం దిరిగివచ్చి గర్జించుచు భర్జించుచుండ నప్పు
డు దీనానన యగుచున్నజానకిం జూచి యతికుపిత యగుచు వినత యనునది యి
ట్లనియె. 224

క. వనమున జీవము విడిచిన,మనుజునిపైఁ గూర్మి యేల § మాకుం జూడఁ
ఘనబలుఁడుఁ బ్రియంవదుఁడును,ననుకూలుఁడు భోగభాగి § యధికుఁడు నగుటన్.

క. కాలము గడపఁగ నేటికిఁ, బౌలస్త్యుఁడు నీకు నెల్ల § పదవు లొనంగుఁ
లీలం బ్రసూనమాలా, చేలాభరణాంగరాగ § శృంగారిణి వై. 226

క. సరసిజభవునకు శారద, హరికిని సిరి రవికి సంధ్య § హరునకు నుమ ని
ర్జరపతికిని శచి వైశ్వా,నరునకు స్వాహా శిశిరాంశు § నకు దాక్షిగతిన్. 227

క. రక్షోవిభునకు నీ వతి, దక్షతఁ బత్ని వగు కాక § తక్కిన నిన్నుఁ
రాక్షసభామిను లందఱు, భక్షించెద రీక్షణంబ § పటుకోపమునన్. 228

వ. అనియె నంత నిటలతటగ్రంథిలకుటిలభ్రూకుటి యగుచు విశంకట యి ట్లనియె.

క. అనునయమున నతిపరుషత, నిను నొడఁబఱుపంగ లేము § నీకై దుఃఖం
బునఁ బడఁజాలము రావణుఁ, జనఁ గామించెదవో లేక § చచ్చెదో చెపుమా.

వ. అనుడు నతిఘోరప్రేక్షణదుర్ముఖ యగుచు హాయముఖ యి ట్లనియె. 231

క. వనితాన ప్తనహస్తము, లొనరఁగ నినుఁ గొల్వఁ బావనోద్యానములం
దనుపమభోగము లందుచు, దనుజేశునిఁ [1]జేరికొనుము ధన్యత వెలయన్.

క. వననిధి దాఁటుట వచ్చుట, యనిసేయుట చాల మనుట యది సమకొనునే
మనుజుఁడు నినుఁ గొనిపోయెడి, ఘనుఁ డెవ్వం డేము నీకుఁ గావలియుండన్.

మ. అని దేవారి జయించి నిన్ను నరుఁ డేయాసక్తిఁ గొంచేఁగెడిన్
దనుజాగారముఁ జొచ్చి పోదు ననుచిత్తం బేల వంటిల్లు సొ
చ్చినకుం దేటికి నీకుఁ బోక గలదే చింతించి నావాక్యముల్
విను మింకన్ విననున్న నీరుధిరముల్ వే క్రోలి నిన్ మ్రింగెదన్. 234

వ. అనునంత నయోముఖి యిట్లనియె. 235

క. మనమాటలు విన దింకన్, మన మీవనితను వధించి మాంసము దించుం
దనియఁగఁ గ్రోలఁగవలయును, మనకుం గొనిరండు మంచిమద్యము లీలన్.

వ. అనిన శూర్పణఖ యిట్లనియె. 237

క. పరఁగ నయోముఖి చెప్పిన,కరణిన్ ఖండించి దీనిక్రవ్యము దించున్
సుర ద్రావి నికుంభిల కే, నరిగెద వెసఁ గ్రీడతోడ నాడెద నెలమిన్. 238

వ. అనినం జండోదరి గేల శూలంబు ద్రిప్పుచు విదుర్చుచు నిట్లనియె. 239

క. త్రాసోత్కంపితకుచ యగు, నీసతిరుధిరంబు ద్రావి హృదయము వ్రత్తున్
గాసిల గ్రసింతు నసిఁ దలఁ, గోసి వెసం గండసిందు గుండెలుఁ దిందున్. 240

వ. అనినఁ బ్రతపన యిట్లనియె. 241

క. జడమతి యై మనమాటల, కొడఁబడ దిది యేల మనకు నుద్ధతి దీనిన్
మెడ దునిమివైచి నెత్తురు, గడు పారఁగఁ ద్రావి మాంసఖండముఁ దిందున్.

వ. అని యిట్లనేకప్రకారంబుల భయంకరాకార లైనరక్కసులు తర్జనభర్జనంబులఁ బరుషవచనంబుల [2]బెగ్గడిల్లం జేయఁ గుందియు వందియు ధరిత్రీపుత్త్రి కంపంబు నొంది నీలవేణి కృష్ణభుజంగియుంబోలెఁ దూల బాష్పధారలు కుచంబులఁ దొరఁగ నేడ్చుచు నేలం బడి పొరలుచు ధూళిధూసరితాంగి యగుచు లేచి పుష్పితాశోకశాఖాలంబనంబు చేసి గద్గదవాక్యంబుల నిట్లనియె. 243

క. నోసినడెందము వగులఁగ, నాసతి హారామచంద్ర హాలక్ష్మణ హా
కౌసల్య హాసుమిత్రా, పాసితి మి మ్మెల్ల దుఃఖభాజన నైతిన్. 244

క. ఖలుఁ డగురక్కసుచేఁ బడి, నిలుచుట జను లాడునడికి నిలయమ యైతిం
జెలువుని బాసినయప్పుడ, బలువిడిఁ బ్రాణములు వోక బ్రదికెద నకటా.

క. వలసినయప్పుడ మరణము, కలిగింపఁడు పాపజాతికాలుఁడు గరళా
దులవెంటఁ జావు దొరకదు, బలుగావలి యై నిశాటభామిను లునికిన్. 246

క. తిరముగ మును నాచేసిన,దురితం బెట్టిదియొ నాకు దుష్టనిశాటీ

1 జేసికొనుము. 2 బెగ్గలం బందియుఁ గుందియు.

పరివృతనై యిట్లతిదు,ర్భరదుఃఖము లందవలసెఁ బరదేశమునన్. 247

క. మాణిక్యభూషణధన,శ్రేణులు ప్రియహీన కేటి ప్రియములు నాకుం
బ్రాణేశ్వరుఁ బాసిననా, ప్రాణము లేమిటికి నాదు బ్రదు కేమిటికిన్. 248

క. నాకై పతి మును కృత్రిమ,కాకంబు విరాధు ఖరముఖక్రవ్యాదా
నీకంబుల శిక్షింపఁడె, వే కై కొని కనకమృగము వెంటం బోఁడే. 249

తే. కాన రాఘవుల్ విడుతురె కలయ వెదకి, నన్నుఁగానక వగల సన్న్యస్తశస్త్రు
లగుచుఁ దరుమూలములనిరాహారనిష్ఠఁ, దెగిరొ రావణుమాయల నెగులువడిరొ.

క. అట్టేటికి నగుఁ గావఁగ, గట్టిగ నేఁ డెల్లి వచ్చి గారవమున వా
రెట్టుల గొనిపోవంగల, రిట్టుల మగుబాహుశౌర్య మెంతయు నొప్పన్. 251

సీ. నాజాడ వెదకుచు నరనాయకుఁడు వచ్చి, విహగపుంగవుచేత విని కడంక
జలనిధి లంఘించి చన లంక భేదించి, దశకంఠుఁ జక్కాడి తలలు దునిమి
యుని వానిపలలంబులను భూతబలి యిచ్చి, లంక నీఱుగఁ జేసి లంకఁ గలుగు
దుష్టాసురశ్రేణిఁ దునియలు గావించు, విధవలై యింటింట వివిధగతుల
నెల్లరాక్షసభామలు నేడ్వఁ గలరు
లంక యేడ్పుల శవధూమసంకరములఁ
బృథులభస్మరాసులతోడఁ బ్రేతభూమి
యోజఁ గడు నమంగళ మయి యుండఁ గలదు. 252

—త్రిజటాస్వప్నవృత్తాంతము.—

వ. అని యిట్లనేకప్రకారంబులం జింతించుచుండ సీతం గదిసి కటము లదరఁ బండ్లు గీటుచు రక్షోభామ లీపాపజాతి క్రూరనిశ్చయ దీని భక్షింపుఁ డనుచు మిడుఁగుఱులు సెదరం గైదువు లంకించుచు జంకించుచున్నడఁ జేరువ నిద్రవోయినత్రిజట మేల్కని సంభ్రమంబున నోహో వేగిరపడ కుండుఁడు రాక్షసవినాశకరంబును రామునకు విజయకరంబును నగునొక్కస్వప్నంబు గంటి వినుం డని పలుక నారక్కసులు బెగ డందుచుఁ దిరిగి వచ్చి యది యెట్టికల వినిపింపు మనిన నాత్రిజట యిట్లనియె. 253

క. సామజసహస్రశోభితుఁ, డై మి న్నందుచు ఘనశిబికారూఢుం డై
రాముఁడు రుధిరము ద్రావుచు. భూమండల మెల్ల మ్రింగఁ బొడగంటిఁ గలన్.

క. శ్వేతాంబరములు చాలిచి, సీత నిజేశుండుఁ దాను సేమంబులతో
నాతతజలధిపరిక్షి, ప్తాతులితాచలముమీఁద నమరం గంటిన్. 255

క. ఇనశశుల సీత పరిమా, ర్జనమును గావింపఁ గంటి రాఘవుఁ డనుజుం
డును దాను వచ్చి భూసం,దనతోఁ బుష్పకము నెక్కి తనరం గంటిన్. 256

సీ. ధవళపుష్పాంబర తారహారము లొలి, ధరియించి సితచతుర్దంతదంతి
నడుమ రా రాముఁడు నలువార నవ్విభు,నంకోపరిస్థల మారఁ జేరి

జానకి ముందట సౌమిత్రి దమయన్న, వెనుకభాగంబున వెలయ నెక్కి
వడి నగ్గజేంద్రంబు వారి నందఱఁ గొంచు, సాంపార నీలంక సొరఁగఁ గంటి
మఱియు శుభ్రపుష్పాంబరసమహితుఁ డగుచు
రాఘవుం డష్టవృషభోఢరథము నెక్కి
యవనిజాలక్ష్మణులతోడ నధికమహిమ
నరుగుదేరంగఁ బొడగంటి నంతమీఁద. 257

వ. రావణుఁ డొక్కయుగ్గలి తిగువఁ బుష్పకంబుననుండి దిగువంబడను మఱియు ముండితశిరుండును గృష్ణాంబరధరుండును రక్తమాల్యానులేపనుండును ఖరయుక్త రథుండును నై దక్షిణపథంబున నరిగి గోమయహ్రదప్రవేశంబు సేయం గలఁగంటి మఱియుఁ గర్దమలిప్తాంగియుఁ గాళియు నగునొక్కవనిత రక్తవస్త్రంబు మెడఁగట్టి తిగువ రావణుండు యామ్యదిగ్భాగంబున కరుగం బొడగంటి వెండియు రావణుండు వరాహంబును నింద్రజిత్తు శింశుమారంబును గుంభకర్ణుం డుష్ట్రంబు నెక్కి యంతకదిగ్భాగంబున కరుగ రాక్షసులు రక్తమాల్యాంబరధారులై యాడుచుం బాడుచుం బ్రశంసించుచుఁ దైలంబు ద్రావుచు దక్షిణంబు వోవను లంక గరితురగసమాకులయును భగ్నప్రాకారతోరణయునై సముద్రంబునం బడను గంటి రాక్షసాంగనలు తైలపానంబులు సేయుచు భస్మీభూత యైనలంకలో మహాస్వనంబుల నగుచు నాడుచుం బాడుచు నికుంభకుంభకర్ణాదులతోడ రక్తవస్త్రులై పోయి గోమయహ్రదంబులోనం గ్రీడింపం బొడగంటి విభీషణుండు మంత్రిసమేతుండై యొక్కరుండును శ్వేతపర్వతసమారూఢుం డై యుండం గలఁగంటి నాకల నిక్కల రాముండు వచ్చి సకలరాక్షససమేతంబుగా రావణుం బరిమార్పఁగలండు గావున నానరేంద్రపత్నికి వెఱచి యుండుద మనుడు నారక్కస లద్దేవికిఁ బ్రణమిల్లి ప్రియవాదినులై యుండి రంత సీతయు రావణుండు మాసద్వయంబునం దన్ను హింసించెద నన్నపలుకులు దలపోసి భయం బందుచు ని ట్లనియె. 258

సీ. అఖిలబంధులఁ బాసి యన్యదేశమునఁ గ్రవ్యాదుచేఁ జావఁ బాలైతి నకట
హరిణాధమము వెంట నరిగి పైఁడిమృగమంచుఁ, బ్రాణేశు నేల పొమ్మంటి నకట
మముఁ బాపఁ గాలుండు మాయాకురంగమై, పసుపాటవులఁ గాడు పఱిచె నకట
తపముఁ బాతివ్రత్యదమశీలసత్యశౌచాదులు విఫలంబు లయ్యె నకట
ఘోరదుఃఖంబు లిబ్భంగిఁ గుడువకుండ
వేయివ్రయ్యలై హృదయంబు విరియ దకట
సకలమునులును సుత్తమసతులు నాకుఁ
దనర నిచ్చుదీవన లెల్లఁ దప్పె నకట. 259

వ. అని పలుకుసమయంబున నాసతికిం దనువున నానందపులక లెసఁగ రామచంద్రుండు ముందటఁ దోఁచిన ట్లయ్యె మఱియును. 260

తే. సీత కప్పుడు మంగళచిహ్నలౌదవె
నెడమదెసఁ జన్నుఁ గన్నును దొడయు భుజము
మొగి నదరఁ జొచ్చె రాహువిముక్తుఁ డైన
చంద్రుగతి వెల్గుచును ముఖచంద్రుఁ డొప్పె. 261

వ. ఆసమయంబున వైదేహివృత్తాంతంబును ద్రిజటవాక్యంబులును మఱియు సర్వం బును నెఱింగినహనుమంతుం డిప్పు డందఱు రాక్షసస్త్రీ లెఱింగియుండుట మెఱసి సీతతో భాషించుట కర్జంబు గా దొకవెరవున రామలక్ష్మణులను దద్బంధు జనంబులను బేర్కొని యీసతీరత్నంబునకు శ్రవణోత్సవంబుగాఁ దగినవాక్యం బులు పలికి ప్రసన్నఁ జేసి నావచ్చినకార్యం బెఱింగించెదఁ గా కవి విచారించి కొండొకదడవున కవసరం బైన నిట్లనియె. 262

—✿ మారుతి సీతకు రామాదులవృత్తాంతంబు వినిపించుచుం దన్నెఱింగించుట. ✿—

మ. హరకోదండవిఖండనుండు జనకక్ష్మాధీశుజామాత భా
స్కరవంశాగ్రణి జానకీప్రియుఁడు విశ్వామిత్రయాగాహితా
సురసంహారి విరాధకాలుఁడు ఖరాసుధ్వంసి మారీచసం
హరుఁ డన్యప్రమదాపరాఙ్ముఖుఁ డయోధ్యానాయకుం డాదటన్. 263

క. కాకుత్స్థకులగ్రామణి, లోకైకత్రాణకేళిలోలుఁడు పుణ్య
శ్లోకుఁడు సీతాశోకవి, మోకత్వరితహృదయుండు ముదమున నన్నున్. 264

క. సీతన్ వెదకం బంచిన, నేతెంచితి నబ్ధి దాఁటి యేను హనూమ
త్ఖ్యాతుఁడ రాఘవుదూతను, భూతలపతిదేవి నిచటఁ బొడగాంచెదనో. 265

వ. అని పల్కి మఱియు సవిశేషంబుగా నెఱింగించువాఁ డై యి ట్లనియె. 266

సీ. దశరథుం డనుపేరిధరణీశుఁ డొకఁ డాజ్ఞ, నెల్లభూచక్రంబు నేలె వెలయ
నలఘు లాతనికిఁ బుత్త్రులు రామలక్ష్మణ, భరతశత్రుఘ్నులు పరఁగఁ గలరు
వారి కగ్రజుఁ డైనయారాముఁ డనురక్తి, జానకీలక్ష్మణసహితుఁ డగుచుఁ
గైకవరంబునఁ గాంతారమున కేఁగి, మాయామృగము వెంట మసల కగుగ
రావణుఁడు సీతఁ గొనిపోవ రయము మెఱయ
మగిడి పర్ణశాలకు వచ్చి మగువ నచటఁ
గాన కడలుచు నిరువురుఁ [1]గానలోనఁ
గలయ వెదకుచు ఋశ్యమూకంబుఁ జేరి. 267

క. సుగ్రీవునితో సఖ్యము, దగ్రగతిం జేసి యతని కభిమతముగ న
త్యుగ్రుని వాలిం దునిమి నృ, పాగ్రణి కిష్కింధఁ బట్ట మర్కజుఁ గట్టెన్. 268

వ. ఇట్లు సుగ్రీవునకు సమ్మదం బాచరించి తత్పరస్పరంబుగా ననేకవానరకోట్ల సక లదిక్కులకుఁ వెదకం బనిచె నేను సంపాతివచనంబున భవత్సందర్శనోత్సుకత్వం

1. గలయ వెదకి, కడఁగి తిరుగుచు ఋశ్యమూకంబు.

బున సముద్రం బవలీల దాఁటి యీలంక నిశ్శంకఁ జొచ్చి యెల్లచోట్ల వెదకి నా
భాగ్యవశంబున నిన్నుఁ బొడగంటిఁ గృతార్థుండ నైతి వినుము. 269

క. సౌమిత్రియుఁ దానును నా, రాముఁడు నీసేమ మడిగెఁ ; రవిజుండును నీ
సేమ మడిగె వా రందఱు, సేమంబున నున్నవారు ; సేమమె నీకున్. 270

క. అనినఁ విని యాశ్చర్యం, బును బ్రియముం బెనఁగొనంగ ; మో మెత్తి మహీ
తనయ కనియె నంతికమున, ఘనతరుశాఖపయి నున్న ; కపికులవర్యున్. 271

వ. కని యుల్లంబు జల్లన నొల్లంబోయి యల్లన దేఁటి కలలోన వానరుం బొడగంటి
నిది దుస్స్వప్నం బని శాస్త్రంబుల వినంబడు నీచెడుగుకల నగుకీడు జనకరామసౌ
మిత్రులకును నాకుం గాక యుండుం గాక యని దీవించి దుస్స్వప్నదోషపరిహారం
బుగా వజ్రివాచస్పతిస్వయంభూహుతాశనులం బేర్కొని నమస్కరించి మగుడం
దెలివి నొంది యి ట్లనియె. 272

క. వేమఱుఁ దలఁచినతలఁపు, స్వేమఱుఁ బేర్కొన్నయదియు ; నిద్రం గల యా
వేమఱు రాముఁ దలఁతును, రాముని బేర్కొందు రామ ; రామాయనుచున్.

క. అనఘుని మత్ప్రియుఁ బాసిన, ఘనతరవిరహాగ్ని నెరయుఁ ; గతనను రక్షో
వనితలదారుణబాధల, నెనసిన పెనుభీతి నిద్ర ; యెన్నఁడుఁ గానన్. 274

వ. కాన యిది కల గాదు నాకన్నరాము స్తుతిపరాయణుం డగువానరేంద్రుండు రాము
దూతయ నిజంబ కా ని మ్మనుచుం బలికె నంతం దరుశాఖావతరణంబు సేసి
విద్రుమసమాననుం డగుహనుమంతుం డతిభక్తి నంతంతఁ బ్రణమిల్లుచు శిరం
బునం జేతులు మొగిచికొని వినయవినమితశరీరుం డై జానకి నాలోకించి ప్రియం
బార ని ట్లనియె. 275

క. చిరపుణ్య నీవు మలినాం, బర మిట్టులు గట్టి చాలఁ ; బరితాపముతోఁ
దరుశాఖాలంబిని వై, పొరిఁబొరిఁ గన్నీరు దొరఁగఁ ; బొగిలెద వేలా. 276

క. సురకామినివో విద్యా, ధరవరవర్ణినివొ రుద్ర ; తరుణివొ వసుసుం
దరివొ మరున్నారివొ కి, న్నరకాంతవొ యక్షసతివొ ; నాగాంగనవో. 277

క. దివిఁ జంద్రుఁ బాసి వసుమతి, కవిరళమతి వచ్చి యున్న ; యారోహిణివో
యవమాన మొంది రోషమున, వసిష్ఠుం బాసి వచ్చి ; నయరుంధతివో. 278

క. వినుతశుభలక్షణంబులు, గనుఁగొన నృప మహిషి వీవు ; గా నోపుదు వం
చన దశకంఠుఁడు గొనివ, చ్చినరాఘవుపత్ని వైన ; సీతవొ చెపుమా. 279

క. అన విని జానకి పావనిఁ, గనుఁగొని నాపేరు సీత ; ఘనపుణ్యుం డౌ
జనకునికూఁతుర దశరథ, జనపతికోడలను రామ ; చంద్రునిభార్యన్. 280

వ. అని పల్కి తా నయోధ్యను బండ్రెండేం డ్లనుపమభోగంబులు భోగించుటయుఁ
బదుమూఁడవయేఁడు దశరథుండు రామచంద్రుఁ బట్టంబు గట్ట నుద్యోగించు
టయుఁ గైక విఘ్నంబు సేయుటయు రామసౌమిత్రులతో వనవాసంబునకు

వచ్చుటయుఁ దన్ను రావణుం డపహరించి తెచ్చుటయుఁ దనపడుబన్నంబులును రెన్నెల్లమీఁద రావణుండు తన్నుం దునుమాడెద నన్నక్రూరభాషణంబులుం జెప్పిన హనుమంతుండు దుఃఖితాత్ముం డగుచు ని ట్లనియె. 281

సీ. కళ్యాణి నీ వేల । కడుదుఃఖ మందెదు, నీనాథుఁ డగురామ। నృపతి నిన్ను
వెదక సర్వదిక్కుల । వెదకంగఁ గడఁకమైఁ, బ్లవగవీరుల నెల్లఁ । బనిచినాఁడు
కాకుత్స్థకులవిభుల్ । కపికులనాయకుల్, నీవ ప్రాణములుగా । నిలిచినారు
నీయున్న తెఱఁ గేను । బోయి చెప్పినయప్డు, వడి లంకపై వచ్చి । విడిసి కన్క
స్వజనపుత్రభ్రాతృ। సచివయుతము
గాఁగ రావణుఁ జక్కాడి । కడిమి మెఱయ
ని న్నయోధ్యకుఁ గొనిపోవు । నెయ్యమెసఁగ
సకలసుఖముల నొందెదు । సమ్మదమున. 282

క. అని మ్రొక్కి భక్తిఁ జేరినఁ, గని బెగడుచు వీఁడు పంక్తి।కంఠుఁడు మాయా
వనచరుఁడై నన్నలఁపఁగఁ, జనుదేరఁగ నోపు ననుచు । సంశయమతితోన్.

క. అనద నుపవాసకృశ నిట, నను నేటికి దుఃఖపఱుప । నక్తంచర వ
చ్చినవాఁడ వీవు నిక్కపు,వనచరుఁడై తేని యిపు డ।వంచనమతివై. 284

ఉ. ఎట్టిఁడు నానిజేశుఁడు శు।భేక్షణ మెట్టిది సద్గుణోత్కరం
బెట్టిది రూపురేఖ లవి । యెట్టివి యంగవిశేషసౌష్ఠవం
బెట్టిది వర్ణలక్షణము । లెట్టివి లక్ష్మణుఁ డెట్టివాఁడు నా
కి ట్టని పోలఁ జెప్పినఁ గ।పీశ్వర యుండెద నమ్మి నెమ్మదిన్. 285

వ. నావుడు నద్దేవి మనస్సంశయంబు వాప నాసతీలలామకు విశ్వాసప్రత్యయసంతోషంబులు పుట్టింపం దలంచి హనుమంతుం డి ట్లనియె. 286

క. రాఘవుఁడు చారుమేచక,మేఘశ్యాముఁడు గృపాస।మేతుఁడు విబుధ
శ్లాఘాకలితుఁడు సమరా,మోఘాస్త్రుఁడు వికచపద్మ।ముఖుఁడును మఱియున్.

మ. రవిరోచిష్ణుఁడు భూసహిష్ణుఁడు రణ।ప్రస్ఫారనానాజయో
త్సవవర్ధిష్ణుఁడు సచ్చరిత్రుఁడు సుర।క్షాకేళివిష్ణుండు నా
హవవీరారినిరాకరిష్ణుఁడును స।త్యాలంకరిష్ణుండుఁ బ్రా
భవలక్ష్మీప్రభవిష్ణుఁడుం గుణగణ।భ్రాజిష్ణుఁడుం జిష్ణుఁడున్. 288

క. బ్రహ్మప్రార్థితజన్ముఁడు, బ్రహ్మాస్త్రప్రముఖదివ్య।బాణచయుండుం
బ్రాహ్మణభక్తిప్రవణుఁడు, బ్రహ్మవిదుఁడు బ్రహ్మచర్య।పరమవ్రతుఁడున్. 289

వ. జానకి విను నీదేవుం డగురామదేవుండు ధాతయు జగత్త్రాతయు లోకనేతయుఁ గర్తయు భర్తయుఁ గామక్రోధప్రహర్తయు సర్వభూతహితుండును రాజవిద్యావిశారదుండును వర్ణాశ్రమసీమాప్రవర్తకుండును వేదవేదాంగధనుర్వేదకోవి

దుండును సత్యసంధుండును బంధుప్రియుండు నాశ్రితవత్సలుండును బితృభక్తి
తత్పరుండును శీలదాక్షిణ్యసంపన్నుండును బహుశ్రుతుండు ననంతప్రతాపుండు
నతిగంభీరుండును మహాజవసత్త్వసంపన్నుండును మహేంద్రప్రతిమానదుర్జయుం
డును జంద్రసమాననితాంతకాంతుండును మారాకారుండును మహారథుండును
బృహస్పతిసమానబుద్ధియు యక్షేశసంకాశసర్వలోకరాజ్యధురంధరుండును సకల
గుణాకరుండును శత్రుభీకరుండును బరసుందరీపరాఙ్ముఖుండును దుందుభిస్వ
నుండును విపులాంసుండును మహాహనుండును మహాబాహుండును మహోర
స్కుండును గంబుగ్రీవుండును గూఢజత్రుండును సుతామ్రాక్షుండును స్నిగ్ధవ
ర్ణుండును సముండును సమవిభక్తాంగుండును సువిక్రముండును సులలాటుండును
త్రిశీర్షుండును బీనవక్షుండును జతుష్కిష్కుండును జతుర్దంష్ట్రుండును జతుర్గతి
యుఁ జతుర్లేఖుండును జతుష్కళుండును జతుర్దశసమద్వంద్వుండును త్రిస్థిరుం
డును త్రివ్యాప్తుండును త్రివళీయుతుండును త్రికాలజ్ఞుండును త్రితామ్రుండును
త్రిస్నిగ్ధుండును ద్విశుక్లుండును దశపద్మవంతుండును దశవిశాలుండును షడున్న
తుండును బంచస్నిగ్ధుండును నష్టవంశవంతుండు ననునివి మొదలుగా ననేకశుభ
లక్షణంబులు గలవు నాకన్నయవి నీకు విన్నపంబు సేసితి మఱియు సువర్ణవ
ర్ణుండు గాని సౌమిత్రియు నన్నిగుణంబులం దమయన్నచందంబువాఁడు నా
రాక కెదురుసూచుచు సముద్రతీరంబున నంగదాదు లనేకవానరులతోడ నున్న
వా రింక నీసేమంబు వేగంబ యెఱింగింప రామచంద్రునొద్దకుం బోవ వలయు
ని న్నట్లు జనస్థానంబునం గోల్పడి నీపోయినమార్గంబు వెదకుచు వచ్చి ఋశ్య
మూకంబు చేరి యచట సుగ్రీవునితో సఖ్యం బాచరించి నీప్రసంగంబు దడ
వుడు నతండు నీవు రావణుచేతం బట్టువడిపోవుచు లజ్జ నింకేటికిఁ దోడవు లనుచు
నీపై చేలకొంగున ముడియఁగట్టి భూనిక్షేపంబు సేయుచుం బోయినతోడవు లేఁ
గొనివచ్చి యిచ్చిన నందికొని భానునందనుండు రఘునందనులముందటం బెట్టిన
రామచంద్రుం డాతోడవు లంకోపరిస్థలంబునం బెట్టికొని బాష్పధారామగ్నుం డ
గుచు నక్కునం జేర్చికొని చూచి యాలింగనంబుసేసి తమ్ముఁడుం దానును బహు
ప్రకారంబుల విలపింప నేనును భానుజుండును నెట్టకేలకుం దేర్చి ప్రసన్నులం
జేసి తన్నియోగంబున నిన్ను నన్వేషింప వచ్చినరాఘవేంద్రునిదూతను సుగ్రీ
వునిసచివుండఁ బవనతనయుండ హనుమంతుం డనువాఁడ భవద్దర్శనోత్సాహం
బున సముద్రంబు దాఁటి లంక సొచ్చి సర్వంబును బరికించితి రావణుం
డిట వచ్చుట యెఱుంగుదు నిక్కంబు నీదాసుండ నమ్ము మనుచుం బాదం
బుల కెరఁగి లేచి వినయంబున నింక నేచింత వలదు నీనిజేశుండు సకలగుణాభి
రాముం డగురాముండు నీ కానవా లిచ్చినభద్రముద్రిక యవధరింపు మని
చేతి కిచ్చిన. 390

—✿ హనుమంతుఁ డానవాలిచ్చినయుంగరమును బుచ్చుకొని సీత చింతించుట. ✿—

క. తనువునఁ బులకము లెగయఁగఁ, గనుఁగవ నానందబాష్ప।కణములు గ్రమ్మం
గనుఁగొని లజ్జావనతా, ననయై తగ మఱియుఁ జూచి। నాథుఁడపోలెన్.

ఉ. అక్కునఁ జిక్కఁజేర్చి ముద।మారఁగ ముద్దిడి యింతగాల మే
నిక్కడ నిట్లయుండఁగ ని।జేశుఁడు నీవును నన్నుఁ బాసి మీ
రక్కడ నుండ నెట్లు మన।సాడె విభుం డట నన్ దలంచునా
నిక్కము చెప్పు నావలని।నెయ్యము భూపతి కెట్టిచందమో. 292

క. బాఁతిగ నిడ గ్రైవేయక, మై తోఁచెదు నాకు నాదు।ప్రాణేశునకుం
జేతం బెట్టఁగఁ గంకణ, మైతో కేయూర మైతొ। యచ్చటఁ జెపుమా. 293

క. నరపతికి నాకుఁ బరిణయ, మిరవారఁగ నాఁడు చేసి।తిప్పుడు దేశాం
తరమునఁ జిక్కిననన్నును, వరునిం గూర్పంగ నీవ। వచ్చితి కరుణన్. 294

వ. అని పలికి హనుమంతుం గనుంగొని. 295

క. శౌర్యఘనుండవు నానా, కార్యసమర్థుఁడవుఁ బ్రజ్ఞ।గలవాఁడవు నీ
వర్యమకులు లగురఘునృప, వర్యులసేమంబుఁ జెప్ప। వచ్చితి నాకున్. 296

క. నలు వొందితి బ్రదికితి నీ, వలనన్ రాఘవులకుశల।వార్తలు వింటిం
దెలియఁగ రఘుకులరక్షణ, మెలమిం గావింపఁ బుట్టి।తీవు కపీంద్రా. 297

క. అసహాయశూరుఁడవు నీ, వసమప్రజ్ఞుఁడ వుదాత్త।యశము బలముఁ బెం
పెసఁగఁగ ని మ్మెందును రా, క్షసభయములు నీకు లేవు। కపికులవర్యా. 298

క. కొంకక గోష్పదలీల వి, శంకటజలరాశి దాఁటి। సత్వరగతి నీ
లంకాపుర మంతయు ని, శ్శంకం ద్రిమ్మరితి వీవు। సామాన్యుఁడవే. 299

క. ఎన్నఁడు రాముఁడు రాఁ గలఁ, డెన్నఁడు గొనిపోవు నన్ను। నెన్నఁడు దుఃఖా
పన్నత లే కుండుదు నే, నెన్నఁడు సాకేతపురికి। నేఁగుదుఁ బతితోన్. 300

క. అన విని పావని సీతం, గనుఁగొని యిట్లనియెఁ దల్లి। ఘనచింతన్ వే
దనఁబడియెదు నీవిభుఁ డగు, జనపతి నీవలనఁ బ్రియుఁడు। సదయుఁడు నగుటన్.

సీ. నిన్నుఁ బాసినగోలె। నియతితో నంచిత, స్థండిలశయనుఁడై। యుండు నెపుడు
మధుసేవసేయఁడు। మాంసంబు ముట్టఁడు, నిద్ర యెన్నఁడుఁబోఁడు।నిద్రగన్నఁ
గల నిన్నుఁ బేర్కొనుఁ। గమనీయఫలపుష్ప, కాంతాదివస్తువుల్। గన్నయపుడు
హాసీత హాసీత।యనుచు మానము దూల, వలవంత లోఁ గుందు।వగలఁ బొగులు
వేఁడియూర్పులు నిగిడించు। విరహవహ్ని, వేఁగు నీపోకఁ దలపోయు। విన్నఁబోవు
వినుతవిక్రమకథలందు। వేడ్క లేదు, పత్ని చెఱపోయె నని లజ్జఁ। బలవరించు.

క. అనుచరి యగుమత్ప్రియతో, నెన వాసిననాదుజన్మ। మేటికి నాకుం
దను వేటికి మను వేటికి, ధను వేటికి దివ్యబాణ।తతు లేమిటికిన్. 303

వ. అనుచుం బ్రలాపించుచు మఱియు నెప్పుడు నీయంద చింతాక్రాంతుం డై యుం

డు నాచేత నీవృత్తాంతంబు విన్నయప్పుడ నాకంటెఁ బ్రబలు లైనయనేక వానరవీరులతోడ దండెత్తి వచ్చి పుత్రమిత్రభ్రాతలతోడ రావణుం బరిమార్చి నెయ్యం బార నిన్నయోధ్యకుం గొనిపోయెదు నంతదాఁక సైరింప లేకున్న వినుము. 304

క. వీఁ పెక్కి రమ్ము లంకా, ద్వీపముతోఁ గూడ నైన దేవీ నిను నే
నేపునఁ గొనిపో నోపుదు, నీపతికడ కబ్ధి గడచి నిమిషములోనన్. 305

క. ఈపనికి సంశయించిన, భూపక్షిమృగాదిరూపకములు పూనెద నే
రూపమున నైన నినుఁ గొని, భూపతిసన్నిధికి వేగ పోయెద జననీ. 306

ఉ. నావుడు సీత యెంతయు మనంబున సంతస మంది యిట్లనున్
నీ వతిసూక్ష్మగాత్రుఁడవు నిక్కువ మారఁగ నన్ను నేగతిన్
భూవరునొద్ద కెత్తికొని పోవఁగఁ జాలుదు వన్న నవ్వచుం
బావని నాదురూప మిదె భామిని గన్గొను మంచు నేపునన్. 307

క. జలనిధులు జానుదఘ్నం, బులుగాఁ గులగిరులు గజ్జపాడవులుగాఁ దా
రలు దలపువ్వులుగా దిక్కులు కడవం బెరిఁగెఁ గనకకుధరముభంగిన్. 308

వ. ఇట్లేచి ప్రళయకుపితభైరవాకారప్రకారం బగుతనయాకారంబు సీతకుం జూపి వజ్రదంష్ట్రాకరాళుండును దీప్తవహ్నిసన్నిభుండును బాలార్కతామ్రవక్త్రుండును మేరుమందరాకారుండును నై హనుమంతుండు సచరాచరాధిష్ఠితం బగులంకాద్వీపంబుతోడం గూడ నైన నిన్నెత్తికొని సురాసురాదు లడ్డపడినన్నైన మీఱి రామదేవుకడకుం గొనిపోయెద ర మ్మనుడు నద్దేవి పావనిం జూచి నీ వెంతకైన సమర్థుండ వగు టెఱుంగుదు ననుచు నిట్లనియె. 309

మ. మరుదుద్యద్గతి నన్ను నెత్తికొని భీమవ్యోమమార్గంబునం
దరుగన్ బ్రాణము లంతరిక్షమున నిర్యాతంబు లౌ నొండె ని
ర్భరవాతోద్ధతపాదఘాతముల నభ్రవ్రాతముల్ దూల సా
గరమధ్యంబునఁ గూలి గ్రాహతిమినక్రగ్రాస మై పోవుదున్. 310

వ. అట్లు గాక నన్నెత్తికొని నీవు సన దశముఖుం డెఱింగి పనుపఁ గ్రూరాకారు లైనరాక్షసులు శరశరాసనకరవాలశూలపరశుపట్టిసముసలముద్గరతోమరకుంతచక్రప్రముఖప్రహరణంబులఁ గీలాభీలంబుగాఁ గవిసి నొప్పింప నీవు నిరాయుధుండ వద్దురాత్ముల నెట్లోర్చెదవు నన్నెట్లు సముద్ధరించెద వాతుములసమరంబున నీకుం బ్రమాదంబు పుట్టెనేని సకలయత్నంబులు విఫలంబు లగు నీచేఁ దప్పి పడిననన్ను విశసించి రాక్షసులు భక్షింతురు కాన యత్తెఱం గలవడదు మఱియు నొక్కవిశేషంబు చెప్పెద నాకర్ణింపుము. 311

క. పరపురుషులతను వంటని, పరమపతివ్రతను నాఁడు పంక్తిగ్రీవుం
డురవడిఁ బెనంగి నన్నుం, బరవశ నై యుండఁ బట్టి బలిమిం దెచ్చెన్. 312

తే. అనుడు హనుమంతుఁ డమ్మాట § కాత్మ మెచ్చి, తల్లి నీపుణ్యశీలంబుఁ § దగవుఁ దపముఁ
జారుగుణములుఁ జెయ్వులుఁ § జాల లెన్స, విభున కిన్నియు వినిపింతు § వేడ్క నరయ.

తే. తడయ రాదింక నిచ్చట § ధరణిపతికిఁ, బోల నీయునికి సెప్పంగఁ § బోవవలయు
విభుఁడు నమ్మెడు తెఱఁగున § విన్నవింతు, నెఱుక కేమైన నానవా § లిమ్ము లెమ్ము.

సీత హనుమంతునితోఁ గాకాసురునివృత్తాంతము చెప్పుట.

వ. అని పలుక సీత హనుమంతుం గనుంగొని చిత్రకూటాచలపూర్వోత్తరపార్శ్వంబున ఫలదళకుసుమసమృద్ధం బైన తాపసాశ్రమం బొప్పు నా చేరువ సిద్ధాశ్రమంబు గలదు తత్సమీపంబున మందాకినీతీరంబున నొక్కయుద్యానారామం బభిరామం బగుచుండు నందు విహరించి జలకేళిం దేలి పరిశ్రాంతనై మదీశునంకశయ్యా శయనించితిఁ బరువడి నతండు మదంకశయ్యా శయనించి యుండ నొక్కకాకంబు వచ్చి నన్నాసక్తిం జూచి నాపయ్యెదకొంగు చండతుండాగ్రంబున నెడలించి కుచాంతరంబు నఖాగ్రంబున విదారించిన నే నొక్కయిషీకంబు వైచిన నది వోక చేరువన మేపు గొనుచుండఁ దత్కృతవ్యథ కే నేడ్చిన మేల్కని నగుచు నాకన్నీరు దుడిచి విభుం డుపలాలించి కొంతవడికి రక్తసిక్తం బగు కుచాంతరకాకనఖరేఖ నవలోకించి నిటలతటకుటిలభ్రుకుటి యగుచు నాశీవిషభీషణరోషోగ్రనిశ్వాసంబులు నిగిడించుచు ని ట్లనియె. 315

క. నాకినుక గోరి యెవ్వం, డీకృత్రిమ మాచరించె § నెవ్వాఁడు కుప్య
ద్భీకరతరవిషధరద, ర్వీకరసహకేళి సలుప § వేడుక సేసెన్. 316

వ. అనుచుఁ గెలంకులు పరికించుచున్నసమయంబున. 317

క. నా కభిముఖమై క్రమ్మఱఁ, గాక మ్మెడియంగ రాక § గనుఁగొని కిన్కం
గాకుత్స్థాన్వయనాథుఁ డి, షీకము మంత్రించి వైచెఁ § జెన్నఁటి కాకిన్. 318

వ. ఇట్లు మంత్రించి వైచిన నది బ్రహ్మాస్త్రం బగుచు. 319

చ. విడువక నీడవోలెఁ దన § వెంటనె మంటలు మింట నంటఁగాఁ
బిడుగులు పెల్లుగాఁ బడఁగ § భీమగతిం బఱతేర భీతితోఁ
వడిఁ గరటంబు లోకములు § వారక త్రిమ్మరి నిల్చి చూడ వె
న్నడి నది రాఁగఁ జూచి నర § నాథుని యొద్దకు వచ్చి మ్రొక్కుచున్. 320

క. అపరాధి నన్నుఁ గావుము, నృప నీశరణంబు గంటి § నిందితపాప
వ్యపగతుఁడ నైతి నావుడుఁ, గృపణపువిహగంబుఁ జూచి § కృప ని ట్లనియెన్.

క. విను నాబాణ మవంధ్యము, సన నీయంగ మొకఁ డిచ్చి § చను మన నగుఁ గా
కనుచుం దనలోచన మా, ఘనసాయకమునకు నిచ్చి § కాకము సనియెన్.

వ. ఇత్తెఱంగునం బూర్వచిహ్నితం బైన కుచాంతరక్షతంబును జెప్పి తనగండస్థలంబున రాముండు లిఖయించినమనశ్శిలాపత్త్రరేఖయు నెఱింగించి యంతమీఁద. 323

—సీత హనుమంతునికి శిరోమణి యానవాలిచ్చుట.—

క. చనఁ దనకొంగున ముడిచిన, సునిశితరుచి గలయనర్ఘ । చూడామణి యి
చ్చిన మ్రొక్కుచు నారత్నము, ననురక్తిం బుచ్చుకొని ధరాత్మజ కెలమిన్.

వ. ప్రదక్షిణపూర్వకంబుగా దండప్రణామం బాచరించి లేచి శిరంబునం జేతులు మొగిడ్చి యభివందనంబు సేసి దశస్యందననందనపదారవిందంబులు దనడెందంబున నిడికొని పవననందనుండు ప్రయాణోన్ముఖుం డగుటయు నవలోకించి యద్దేవి యి ట్లనియె. 325

క. రాముని కట నామ్రొక్కుగఁ, బ్రేమంబున నీవు మ్రొక్కు । భీమనిశాటీ
స్తోమముచేత నాపదు,బాములు సకలంబుఁ జెప్పు । బాగుగ మఱియున్.

క. తనసతి ఖలుఁ డొకఁ డుద్ధతిఁ, గొనిపోయిన నూరకునికి । గుణమే పతికిన్
వినఁగ నపకీర్తి గాదే, జను లాడరె ధర్మ మగునె । క్షాత్రము వలదే. 327

వ. అని పలుకు మని వెండియు. 328

క. జననిగతి నన్నుఁ జూచును, జనకునిచందమున రామ । చంద్రునిఁ జూచున్
జననీజనకులపంపునఁ, బెనుఁగానల మమ్ముఁ గొల్చి । ప్రీతిన్ వచ్చెన్. 329

వ. అట్టినాముద్దుమఱందితోడం గుశలం బడిగితి నని మఱియు సద్గుణనిధితో ని ట్లనుము. 330

క. కూడనిపరుసంబులు దను, నాడినయాఫలము గంటి । నను మింకను నా
కీడు దలంపకు మను మీ, కాడిక రాకుండ మెలఁగు । మను కృప పుట్టన్. 331

వ. రామలక్ష్మణసుగ్రీవాదులఁ గుశలం బడిగితి నను మింక నేచందంబున నైన నొక్కమాసంబుదాఁకఁ బ్రాణంబులు చిక్కంబట్టి యుండెద నను మెల్ల తెఱంగులుఁ జెప్పితి నివ్విధంబు లన్నియుం జెప్పు వేవేగ సకలసైన్యంబులతోడ రామదేవునిం దోడితెమ్ము కపికులచంద్రా నీ విటరాకకుం బ్రమోదంబు నొందితి గుణనిధివైన నీ వటఁ బోకకు ఖేదం బగుచున్నయది యనుచు బాష్పాకులలోచనయును దీనవదనయు నై యున్న జానకి నూరార్చి పవమానసూనుండు పునఃపునః ప్రణామంబులు సేసి వీడ్కొని యటఁ జనిచని మనంబున నూరక పోనేల కొంతపౌరుషంబు సూపెదం గాక యనుచు విక్రమక్రమోత్సాహం బెసంగ నవ్వనంబు నకుం గవిసి. 332

—హనుమంతుఁ డశోకవనభంగంబు చేయుట.—

చ. ఫలములు డుల్లిపోఁ జఱిచి । పర్ణము లన్నియుఁ ద్రుంచి వైచి కొ
మ్మలు నుఱుమాడి కుంజము ల । మందగతిన్ వెసఁ ద్రెంచి పాదపం
బుల వెస వేళ్లతోఁ బెఱికి । పువ్వులు రాలిచి డొల్లఁ దాఁచి పెం
దలిరులు నేలఁ గూలఁగ ల । తావితతుల్ విదలించి వెండియున్. 333

వ. ప్రళయకాలాభీలవాతూలంబులీల వృక్షంబులు విఱుగఁ దాఁచుచు కుంభత్సం

రంభదంభోళియుంబోలెఁ బర్వతశృంగంబులఁ బగుల వ్రేయుచుఁ జండమదోద్దండ శుండాలంబుచందంబునఁ గమలాకరంబులు గలఁచియాడుచుఁ గ్రూరావిర్భావదావపావకుండునుంబోలెఁ బ్రమదావనంబుల భస్మీకరించుచు నివ్విధంబున దారుణ విహారంబు సల్పుచుండ నందుఁ బొడమిన కాకోలకేకిశుకపికఘూకబకకులసంకులస్వనకోలాహలంబును భీకరదర్వీకరపుండరీకభల్లూకకంఠీరవభైరవకలకలంబును నాకర్ణించి లంకానివాసు లందఱుఁ గొందలపడి వెఱగుపడి పఱవ వారి నందఱం గనుంగొని లయకాలభైరవభీకరాకారుం డై దెస లద్రువ నార్చుచుఁ దోరణస్తంభంబు సేరె నిట సీతాసమీపంబున నిద్రించి యున్నరాక్షసవనితలు. 334

క. అప్పుడు దరువులు విఱిగెడు, చప్పుడు వడి నేలఁ గూలు చప్పుడుఁ బైపై
నుప్పర మెగసెడుపక్షుల, చప్పుడు నారవము లెసఁగు చప్పుడుఁ జెలఁగన్. 335

క. మిట్టిపడి లేచి వన మొగి, బట్టబయలు గాఁగఁ జెఱచు పవనతనూజుం
గట్టలుకఁ జూచి రక్కసు, లిట్టట్టుగఁ బాఱి సీత కి ట్లని రలుకన్. 336

క. ఎక్కడిమర్కటుఁ డిటకును, మొక్కలముగ వచ్చి నీదుముందట మాటల్
పెక్కులు ప్రేలి వెసం జని, స్రుక్కక వన మెల్లఁ జెఱుకఁ జొచ్చెం గడిమిన్.

వ. అని పలుక వారలకు సీత యి ట్లనియె. 338

క. మాయావులు రాక్షసు లే, మాయలు పన్నుదురొ నాదుమానము గలఁగం
జేయఁగ నాకుహకులయ, మ్మాయలు నా కెఱుఁగ వశమె మాయాప్రౌఢల్.

వ. మీ రెఱుంగుదురు గాక మీరాక్షసమాయలు పా మెఱుంగుఁ బాముకాళ్లితరుల కెఱుంగవచ్చునే యేనును మనంబునం గలంగుచున్నదాన నిది రాక్షసమాయ గానోపు ననవుడు నతివిస్మయభ్రాంత లగుచుఁ గొంద ఱత్తన్వియొద్దన యుండిరి కొందఱు భయంబునం బఱచిరి కొందఱు సంభ్రమంబునం బాఱి కంపంబు వొడమ రావణున కి ట్లనిరి. 340

చ. సురపతిదూతయో ధనదచోదితదూతయొ సీత రామభూ
వరుఁ డరయంగఁ బంప నిట వచ్చినదూతయొ వానరుం డొకం
డరుదుగ వచ్చి సీతకుఁ బ్రియంబులు వల్కి మహోగ్రమూర్తి యై
తరుతతు లన్నియుం జెఱిచెఁ దత్ప్రమదావన మెల్ల రిత్తగన్. 341

తే. ధరణిసుత యున్నశింశుపాతరువు నైనఁ
జెఱుపఁ డెపుడును జూడఁడు ప్రియముతోడ
వసుమతీసుత కుండ నివాస మగుట
నీడతో నామహీజంబు నిలుప వలసి. 342

క. సీతకడ కేము వెసఁ జని, నీతో భాషించి చనిన నీచుం డెవ్వం
డాతనిఁ జెప్పుము నావుడు, మాతోఁ దా నెఱుఁగ ననుచు మాయ [illegible]గెన్.

చ. ఘనతరఫాలపట్టికల ఘర్మకణంబులు గ్రమ్మ భీకరా

ననములు జేవుటింపఁగ ఘ।నభ్రుకుటిస్ఫుటకోపదీప్తుఁ డై
కనదురువిస్ఫులింగములు । కన్నుల రాలఁగ [1]నాఁడు దీటికొం
చెనుబది వేలరక్కసుల । నెక్కుడుశౌర్యము గల్గువారలన్. 344

వ. పనిచిన వారు నాటోపంబున శూలముద్గరతోమరపరిఘగదాముసలభిండివాలచక్రాదిసాధనంబులు కీలాభీలంబులుగా నడచి ముందట హనుమంతుం గనుంగొని.

క. మిడుతలు దావానలమునఁ, బడ వడిఁ బఱతెంచుకరణిఁ । బైపైఁ దనపైఁ
బుడమి వడఁక మేఘంబులు, సుడివడఁ గైదువులు ద్రిప్పుచుం బఱతేరన్.

శా. కాలవ్యాళకరాళవాల మొగిఁ జుక్కల్ రాల నభ్రావలుల్
దూలం ద్రిప్పుచు లోకభీకరతర।స్థూలాత్ముఁ డై యుద్ధలీ
లాలోలాగ్రహవృత్తి నార్చెఁ బెలుచన్ । లంకాగుహాగేహది
క్కూలానేకపకర్ణకోటరజగ।ద్ఘూర్ణప్రఘూర్ణంబుగన్. 347

క. బెగడిరి రక్కసు లప్పుడు, ఖగములు సుడివడుచుఁ బడియెఁ । గర్ణపుటంబుల్
వగులం దారలు రాలెను, దిగిభంబులు సోలి వ్రాలె । దిక్కులు వ్రీలెన్. 348

వ. ఇ ట్లద్భుతంబుగా నార్చి యి ట్లనియె. 349

ఉ. రాముఁడు లక్ష్మణుండుఁ గపి।రాజును బంపఁగ వచ్చినాఁడ నే
రామునిదూత మారుతి న।రాతికులఘ్నుఁడ మీర లెంత సం
గ్రామములోన నా కెదిరి । రావణకోటులు వచ్చినన్ శిలా
భూమిజవృష్టి ముంచి పొరి।వుచ్చి బలోద్ధతిఁ బేర్చి వెండియున్. 350

క. సురవైరిపురము గాలిచి, యరుగందుచు యాతుధాను। లందఱుఁ జూడన్
ధరణిజకు మ్రొక్కి పోయెద, శరనిధి లంఘించి రామ।చంద్రునికడకున్. 351

క. అనిన విని యతనిపరుష, ధ్వనికిన్ బెగడుచును యాతు।ధానులు సంధ్యా
ఘననిభు మారుతిఁ గనుఁగొని, ఘనసాధనకీల లడరఁ । గవిసిరి కడిమిన్. 352

క. వారిం గని హనుమంతుఁడు, తోరణనిక్షిప్త మైన।దుర్భరభార
క్రూరాయసపరిఘము గొని, ఘోరనిశాచరబలంబుఁ । గూలఁగ మోఁదెన్.

వ. ఇ ట్లవక్రవిక్రమంబు సలిపి గరుడహస్తగృహీతం బైనపన్నగంబుకరణిఁ దన కేలఁ బరిఘంబు గ్రాల గముల కెగయుచు గగనప్రచారుం డై యుండఁ గొందఱు బెగ్గలం బంది చూడఁ గొందఱు నింగికి లంఘించి శూలముద్గరప్రాసపరశ్వధంబుల వ్రేయుచుం బొడుచుచుం దన్నుఁ బరివేష్టింపం గనలి యింద్రుం డసురుల వజ్రప్రహతులం జేయుభంగి నారాతులఁ బరిఘంబుపాలు సేసి విజృంభించి యి ట్లనియె. 354

ఉ. ఎక్కుడుచేవ గల్గినయ।నేకవలీముఖు లోలిఁ గొల్వఁగా
నిక్కుడి కుగ్రసేనఁ గొని । యేపున భానుసుతుండు వచ్చు నిం

1 నాండ్లు దీటికొం.

కెక్కడిలంక మీకుఁ గల దెక్కడ రావణుఁ డుండువాఁడు మీ
రెక్కడివార లింక అకు నేర్పడఁ గాలము చేరె నావుడున్. 355

—ఆంజనేయుఁడు జంబుమాలిని మంత్రిసుతసప్తకంబుం జంపుట.—

వ. కొందఱు దిగ్భ్రమ నొకరొకరికిం జెప్పక దిక్కులకుం బాఱిరి కొందఱు బెగ్గలం బునం గొందలపడుచుఁ జేష్టలు దక్కి కూర్చుండి కనుంగొనుచుండిరి కొంద అుర వడి మేనులు చెమర్పఁ దలలు వీడం బాఱి రావణున కత్తెఱం గెఱింగింపం గోపం బున బొమలు గిలించుచుఁ బ్రహస్తపుత్త్రుం డైనజంబుమాలిం జూచి నీవు వోయి వనచరునిం బరిమార్చి రమ్మని నియోగించిన. 356

ఉ. మండితకుండలుండును సమంచితవాసవచాపతుల్యకో
దండుఁడు రక్తమాల్యపరిధానధరుండును భూరిఘోరదం
ష్ట్రుండు ఖరప్రదీప్తరథుఁడుం బటురోషనిరీక్షణుండు ను
ద్దండరణప్రచండభుజదండశరుండును నై బలోద్ధతిన్. 357

క. దిక్కరిశుండాదండన,దృక్కోదండగుణటంకృతిధ్వానంబుల్
దిక్కృతవనధిధ్వను లై, దిక్కులఁ బిక్కటిలి చెలఁగఁ దెంపున నడిచెన్. 358

వ. ఇట్లరుగుదెంచి శరాసారఘోరంబుగా సమీరకుమారుపైఁ గవిసి. 359

క. వదన మొకయర్ధచంద్ర,ప్రదరంబున నొంచి శిరము పటుతరకర్ణిన్
విదళించి రెండుబాహులు, పదినారాచముల నేసెఁ బవమానసుతున్. 360

క. ఉరుతరశరహతి నప్పుడు, తరుచరవీరునిమొగంబు తామ్రం బై వా
నరకరకరవిద్ధం బగు,శరదరవిందంబుపగిదిఁ జాలఁగ నొప్పెన్. 361

క. కనలుచు హనుమంతుం డొక,ఘనశిల వడిఁ బెఱికి వైచెఁ గ్రవ్యాదుని వై
చిన నారక్కసుఁ డాశిల, సునిశితవిశిఖదశకమునఁ జూర్ణము సేసెన్. 362

క. ఆలోఁ గ్రమ్మఱ నొకఘన,సాలము కపివరుఁడు పెఱికి జవమున వైవన్
లీల నిశాటుఁడు దానిన్, నాలుగుబాణములఁ ద్రుంచి నగచరవీరున్. 363

క. శిర మొకశరమున వక్షం,తర మిషుదశకమున భుజము దాఁకన్ శితని
ష్ఠురబాణపంచకంబున, నురవడి వాఁ డేసె విక్రమోద్ధతి మెఱయన్. 364

మ. భ్రుకుటిప్రస్ఫుటకోపనుం డగుచు నాస్ఫోటించి నక్తంచర
ప్రకరం బాతతభీతిఁ బాఱ వడి నద్భ్రవ్రాతముల్ దూల నం
తకుభంగిం బరిఘంబు ద్రిప్పి యురుదంష్ట్రన్ వ్రేసెఁ గ్రవ్యాదుమ
స్తకబాహూర్ధ్వజానుకార్ముకరథాశ్వశ్రేణి చూర్ణంబుగన్. 365

వ. ఇట్లు మహోగ్రంబుగా వైచి సకలరాక్షసుల నతిక్రమించి మారుతి తోరణ స్తంభంబు చేరె సమరవిముఖు లై నవారలచేత జంబుమాలిపాటు విని రావణుం డు రోషావిష్టుం డగుచు మరుత్సూనుమీఁదికి మంత్రిసుతసప్తకంబుం బనిచిన.

చ. అనలసమాన తేజులు మహామహవతారులుఁ గేతనోల్లస

త్కనకరథాధిరూఢులును గాంచనభూషణభూషితాంగులుఁ
ఘనధనురస్త్రధారులును గాఢబలాఢ్యులు నైనమంత్రినం
దను లొగి నేడ్వు రుద్ధతి మదంబులతో నరు దంద నార్చుచున్. 367

సీ. కమనీయమణిచిత్రకాంచనచాపముల్, శక్రచాపంబులచాడ్పు గాఁగ
సారెసారెకు లీల సారించుమౌర్వులు, పటుతటిల్లతికలపగిది గాఁగ
భీషణతరవాజిహేషోగ్రఘోషంబు, లురుగర్జితంబులకరణి గాఁగ
మేనుల నిగిడెడుమేచకరోచులు, దిక్కులఁ జీఁకట్లతెఱఁగు గాఁగ
భూనభోంతర మద్రువంగసేనతోడ, మేఘసన్నిభాకారముల్ మెఱయఁ దఱిమి
విపులగిరికల్పుఁ డగుకపివీరుమీఁదఁ, బరుషసాయకవర్షముల్ గురిసి రపుడు.

క. రక్షోభటపరివృతుఁ డై, వృక్షచరప్రవరుఁ డభ్రవిసరావృతుఁ డై
నక్షత్రపథమున సహ, స్రాక్షుఁడు గొమరారుకరణి నమరుచుఁ గడిమిన్. 369

వ. వారలశరవేగంబులు వారించి యమ్మహాసైన్యంబు దిరుగుడువడ బడలువడం జేసి కొందఱ నిర్ఘాతసమముష్టినిహతులం బొలియించియుఁ గొందఱం గరతలంబులం దలలు పఱియలుగాఁ జఱిచి మడియించియుఁ గొందఱఁ గాలదండోద్దండభుజాదండంబులం బడమోఁది పరిమార్చియుఁ గొందఱ నశనిసమస్పర్శనంబులైనపాదంబులం బడఁ దాఁచి వధియించియుఁ గొందఱఁ దీవ్రనఖంబుల వ్రచ్చి తెగటార్చియుఁ గొందఱ శిలాకఠినం బైనయురంబునం జదియ నదిమి చంపియుఁ గొందఱ నూరుప్రహారంబులం బ్రాణసంహారంబు గావించియుఁ గొందఱ మహాభైరవారావంబున గతాసులం జేసియు రథధ్వజవాజిరాజివివిధాయుధభూషణప్రకరంబు లాజిక్షోణిఁ గ్రిక్కిఱియ బహుభంగుల రూపడంచియు నివ్విధంబున దారుణరణవిహారంబు సల్పి విజృంభించిన హతశేషదోషాచరులు నలుగడలం బాఱి రావణున కెఱింగింపఁ గనలి యతండు యూపాక్షవిరూపాక్షదుర్ధరప్రఘసభాసకర్ణు లనుసేనానాయకులం జూచి యి ట్లనియె. 370

హనుమంతునితోఁ బోరి సేనానాయకపంచకంబు మడియుట.

క. ఏలోకంబునఁ గ్రోఁతుల, కీలావులు గలవె తొల్లి నే నెఱుఁగుదు నా
వాలిని జాంబవదినసుత, నీలద్వివిదాదు లగువనేచరపతులన్. 371

క. వారల కీమతియును ని, చ్చారూపము విక్రమంబు జవము నభస్సం
చారమును బలోత్సాహము, నారయఁగాఁ గలవె యీవనాటుం డరయన్.

తే. అలుక నాకుఁ గీ డొనరింప నాత్మఁ గోరి, తపముఘనముగఁ జేసి యుత్తపమువలన
నాకవిభుఁడు గల్పించిన లోకభయద, భూరిసత్త్వవిగ్రహమహాభూత మొక్కొ.

వ. అట్లు గాక. 374

క. సురమునిగంధర్వాదులు, కర మలుకన్ నన్నుఁ జెఱుపఁ గల్పించినభీ
కరకృత్య మహాఘనవన, చరరూపముఁ బూని రజనిచరుల నడంచున్. 375

వ. అదియునుం గాక. 376

క. అని నాకు నొడి యింద్రా, ద్యనిమిషు లొనరించినట్టి యుపకారం బే
యనుమానము లే దింకను, వనచరునిం బట్టి తేర వలయును మీరల్. 377

వ. కావున రథకరితురంగపదాతిబలంబులతోడం గూడి వివిధాయుధసంపన్నుల రై
యరుగుండు మీ రెదిరి యింద్రప్రముఖసురు లైన నిలువంగలరె య ట్లయినను
గేవలవానరుంగాఁ జూడక యతిప్రయత్నంబునఁ గదనంబు సేసి వానిం బట్టి తెం
డనవుడుఁ బతియాజ్ఞ శిరంబున ధరియించి హుతాశనప్రదీప్తమూర్తులును జతు
రంగబలపరివృతులును వివిధాయుధకలితులు నగుచు నరిగి మకరతోరణంబు
మీఁద నుదయాచలస్థుం డై నతపనునికరణి దేదీప్యమానుం డగుచున్నపవమాన
సూనుం గనుంగొని యఖిలదిశలు నస్త్రమయంబులుగాఁ బొదివి రానమయంబున
దుర్ధరుండు దలకడచి. 378

క. మారుతసుతు నయి దాయత, నారాచంబులు శిరంబు నాటించిన ది
క్పూరితముగ నార్చుచుఁ గపి, వీరుఁడు గగనమున కెగయ వెస దుర్ధరుఁడున్.

క. తో నెగసి బాణవర్షము, వానరుపైఁ గురియ దాని వారించి మరు
త్సూనుఁడు నింగి సెలంగ మ, హానిల మంబుదముఁ దోలునగ్గతిఁ దోలెన్. 380

వ. ఇట్లు దోలినం బోక వెండియు వాఁ డనికిం గదిమిన. 381

క. కడుఁబొడవు కెగసి యెక్కుడు, వడి దుర్ధరు తేరిమీఁద వనచరుఁ డుఱికిం
బడు గురవడి గిరిపైఁ బడు, వడువున రథసహితుఁ డగుచు వాఁ డిలఁ గూలెన్.

వ. ఇట్లు నేలం గూలి గతాసుం డైనదుర్ధరుం జూచి యూపాక్షవిరూపాక్షు లుగ్ర
కోపంబున. 383

చ. ఇరువురు నింగికిన్ నెగసి యెక్కుడుదర్పము లార భూరిము
ద్గరములు ద్రిప్పి వైచిన నుదగ్రత నుర్వికి డిగ్గి వాయుజుం
డురుతరసాలముం బెఱికి యుగ్రతఁ ద్రిప్పుచుఁ బాఱుతెంచి య
య్యిరువురఁ గూలనేసి పొలియించినఁ గన్గొని యాగ్రహంబునన్. 384

తే. ప్రఘసుఁ[1]డుగ్రంపుఁబ్రాసంబుఁ బట్టిసంబు, భాసకర్ణుఁడు శూలంబుఁ బరఁగఁ బూని
యలుక నొప్పింప రక్తసిక్తాంగుఁ డగుచుఁ, బవనజుఁడు బాలసూర్యునిపగిది నొప్పి.

క. తరుపన్నగమృగయుత మగు, గిరిశిఖరం బొకటి వెఱికి కినుకఁ దడరఁగ న
య్యిరువుర రజనీచరులను, ధరపైఁ బడి నుగ్గుగా నుదగ్రత వైచెన్. 386

వ. అ ట్లిరువురం బరిమార్చి శేషించినసైన్యంబునకుం గవిసి. 387

క. కరిహరిరథయోధులతోఁ, గరిహరిరథయోధతతులు క్రమమున నుగ్గై
ధరఁ బడఁ బొరిఁబొరి వ్రేయుచుఁ, దరుచరవీరుండు దఱిమెఁ దత్సైన్యంబున్.

1 డుఁగ్రఖురప్రాసపట్టిసంబు.

క. విఱిగినరథముల ధరఁ ద్రి, క్కిఱియఁ బడినకరటిఘటల నెమ్ములు నుగ్గై
యొఱగినహయములఁ బఱియలు, పఱియలుగాఁ ద్రెళ్లియున్నభటసంఘములన్.

—అక్షకుమారుఁ డాంజనేయునితోఁ బోరి చచ్చుట.—

వ. అమ్మహాహవం బద్భుతరసావహం బగుచు రుద్ధమార్గం బయి యుండం గనుంగొని యార్చుచు హనుమంతుండు తోరణాధిరూఢుం డయ్యె నట్లయ్యేవురు సేనానాయకులు బలంబులతోడఁ బొలియుట హతశేషులవలన విని సామర్షుండై రావణుం డక్షకుమారు నీక్షించినఁ గనుసన్న యెఱింగి కాంచనకార్ముకధరుం డై హుతప్రదీప్తానలుండునుంబోలె నేపారి సభామధ్యంబు వెడలి తండ్రికి దండప్రణామం బాచరించి ముకుళితకరుండై నిల్చిన నీవు పోయి యామర్కటాధముం బొలియించి రమ్మనిన నతండును యుద్ధసన్నద్ధుండై తప్తకాంచనమయంబును బాలసూర్యప్రభాశోభితంబును సమస్తాస్త్రశస్త్రపరివృతంబును రత్నమయధ్వజపతాకాభిరామంబు నతిమనోజవసత్త్వతురంగాష్టకయుక్తంబును వ్యోమగామియు నగునొక్కదివ్యస్యందనం బెక్కి మణిమయకుండలాంగదంబులు వెలుంగం దురంగశతాంగమాతంగవీరభటపరివేష్టితుం డై హయహేషాకరిబృంహిత రథనేమిస్వన వీరభట సింహనాదంబులు శంఖకాహళభేరీపణవాదివాద్యంబులతోడం గూడి రోదసీకుహరాంతరపూర్ణంబుగా నార్చుచు వచ్చి మకరతోరణంబునఁ గల్పాంతకాలాగ్నియుంబోలెఁ బ్రజ్వరిల్లుహనుమంతుం గనుంగొని విస్మయసంభ్రమాకులచేష్టుం డగుచుఁ గదిసి యతనివేగపరాక్రమంబులు వారించుచు మహీమధ్యదివాకరుండునుంబోలె వర్తించి సమరంబునకుం గంపింపక దుర్నివారుండై యున్నమారుతిం గని మూఁడువాఁడితూపుల ఫాలంబు నాటనేసి వెండియు నాటోపంబునఁ జాపంబు సారించుచు నొక్కయమోఘబాణంబు ద్రిప్పుచుం జనుదెంచిన. 390

మ. ధర గంపించెఁ బయోనిధుల్ గలఁగె వీతం బయ్యె వాతంబు భా
స్కరతేజం బడఁగెన్ గిరుల్ వడఁకెఁ జుక్కల్ రాలె నుల్కాసము
త్కరముల్ గూలె నభంబు మ్రోసె వడి భూతవ్రాతముల్ భీతిలెన్
నెరసెం జీఁకటి దిక్కులందుఁ బడియెన్ నిర్ఘాతసంఘాతముల్. 391

వ. అయ్యవసరంబున. 392

క. విషమబలుం డనిమిషవి, ద్విషుఁ డంచితహేమపుంఖవిషకలితాశీ
విషభీషణంబు లగుమూఁ, డిషువులు మస్తకము గాడ నేసెఁ గపీంద్రున్. 393

తే. అపుడు నెత్తుటఁ దోఁగినయత్తుల మర, మస్తకాలీఢబాణాంశుమంతుఁ డగుచు
నంచితాంశులచేత నొప్పారునంశు, మంతుకైవడి నాహనుమంతుఁ డెసఁగె.

మ. నరిఁ జాపంబు సురేంద్రచాపము ధనుష్టంకారముల్ గర్జలు

ద్ధురనానాయుధకీలజాలములు విద్యుత్స్ఫులింగంబులుం గారణాం
బరయుక్తాతుకవారివాహము హనూమత్పర్వతేంద్రంబుపై
శరవర్షంబులు పెల్లుగాఁ గురిసె నాశాకుడ్యముల్ దూలఁగన్. 395

క. అంత హనుమంతుఁ డెంతయు, నంతకుకోపంబుతోడ నక్షునిఁ గని క
ల్పాంతఘనధ్వని నఖిలది, గంతరపూర్ణంబుగాఁగ నార్చుచుఁ బెలుచన్. 396

క. పరుషతరక్రోధంబున, నరుణాక్షుం డగుచు మారుతాత్మజు నక్షుం
దురుతృణసంవృతకూపముఁ, గర ముద్ధతిఁ గరటి చేరుకరణిం జేరన్. 397

శా. ఆకీశప్రభుఁ డాగ్రహంబున మహోద్యద్వాయుసంరంభుఁ డై
యాకాశంబున కుద్ధతిఁ జెగయఁ గ్రవ్యాదుండుఁ దో నేఁగి నా
నాకాండావలు లేయ వానిఁ గడిమి న్వారింప వాఁ డాతతా
నేకాస్త్రంబుల నంతరిక్షము దురుత్ప్రేక్షంబుగా నేయుచున్. 398

వ. తదీయాశుగభిన్నభుజుం డగుచు హనుమంతుం డంత సన్నద్ధశరాసనుండును సమరోన్ముఖుండును మహారథశ్రేష్ఠుండును బలపరాక్రమదక్షుండును నగునక్షునిం జూచి బాలుం డని తలంప రా దితనిబలపరాక్రమంబులు సురాసురులకు మనోభయంబులు గావున వీని వేగంబ పరిమార్ప వలయు నని యవక్రవిక్రమో
త్సాహంబున. 399

క. పరుషతరహస్తతలమున, నురవడిఁ జఱవఁ దురగాక్షయుగసాయక కూ
బరములతోడను నుఱు మై, యరదము గగనమున నుండి యవనిం ద్రెళ్లెన్.

తే. రక్కసుం డల్లు నుగ్గైన రథము విడిచి, ఖడ్గకోదండపాణి యై గగనమునకు
నెగసె యోగపథంబున నియతితోడ, నొడలు డిగఁద్రావి దివి కేఁగుయోగిపగిది.

సీ. ఇట్లుగ్రుఁ డై మింటి కెగసినయక్షునిఁ, బక్షీంద్రుఁ డురగంబుఁ బట్టినట్లు
కడకాళ్లు వడిఁ బట్టి పుడమికి నేతెంచి, తొడవులు సెదరంగఁ దొడలు విఱుగ
నంగసంధులు వీడ నస్థులు నఱుముగా, భుజములు చదియంగ భూరిశిరము
పుఱియలుగా రక్తపూరముల్ గ్రక్కఁగ, వేమాఱు నేలతో వ్రేసి వ్రేసి
యంపశాదితోన నుఱుమాడి చంపి తన్ను
గరుడయక్షభూతములు నాఖండలాది
సురలు మానులు వెఱఁగంది చూడ విజయ
మంది తోరణమున కేఁగె ననిలసుతుఁడు. 402

వ. ఇట్లక్షుండు పొలియుట విని రావణుండు దనయంతరంగంబున దుఃఖాక్రాంతుం డై యెంతయుం జింతించి కొంతవడికి ధైర్యం బవలంబించి కోపసంఘటితభ్రుకుటీకుటిలుం డగుచు నింద్రజిత్తుం గనుంగొని. 403

క. అస్త్రధరశ్రేష్ఠుండవు, నిస్త్రింసుఁడ వఖిలనీతినిపుణుండవు ర

ఉస్త్రితవు నిర్జితసుమ, నస్త్రిదశేంద్రుఁడవు రిపువినాశనమూర్తీ. 404

చ. తనయ విరించిదత్తశరధన్యుఁడవుం రణకోవిదుండవుం
ఘనభుజవీర్యవంతుఁడవు గాఢతపఃపరిరక్షితుండవుం
వినుతతరప్రతాపుఁడవు విక్రమశాలివి నేను నీబలం
బనిమిషసేనఁ దోలి దివిజాధిపుఁ బట్టిననాఁ డెఱుంగుదున్. 405

క. ననుఁ బోలుదు బాహుబలం, బున నస్త్రబలంబునను దపోబలమునఁ గా
వున నిను లోకత్రితయం, బున నోర్వఁగ నెవ్వఁ డోపు భుజశౌర్యనిధీ. 406

వ. అని పలికి మఱియు నిట్లనియె జంబుమాలిప్రముఖు లైనరాక్షసవీరు లనేకాసీకం బులతోడం బోయి పొలిసి రిం కెవ్వరు పోయిన నవ్వనచరవీరునిచేతం బొలియు టయ కాని వానిం బొలియింప సమర్థులు లేరు నీ వసమానబలుండవు నీ కసా ధ్యం బెద్దియు లే దైనను రాజధర్మంబు సెప్పెద నస్త్రశస్త్రబలంబులు దక్కఁ దక్కినబలంబులఁ బని లేదు గావున వజ్రి వజ్రంబున మారుతం బాశుగమనంబున నగ్ని తీవ్రశిఖల జగద్విజయంబు నొందుపగిది నీవు నమ్మహావీరుం డగువానరుని బలపరాక్రమంబు లెఱింగి నిన్నెమఱక దివ్యాస్త్రప్రభావంబు సూపుచుఁ దగిన వెరవున వానిం జిక్కువఱిచి లోకంబులు మెచ్చ విజయంబు నొందు మనవుడు నయ్యింద్రజిత్తు ప్రదక్షిణపూర్వకంబుగాఁ దండ్రికి దండప్రణామంబు లాచరించిన నతండును గాఢాలింగనంబు సేసి విజయశ్రీ గైకొను మని దీవించి యనుప వీ డ్కొని తీవ్రదంష్ట్రముఖంబులు గరుడవేగంబులుఁ గలయాభీలతురంగంబులం బూన్చినయాదిత్యనిభం బగునొక్కరథం బెక్కి బధిరీకృతదిగ్వారణశ్రవణపుటం బుగా శుంభద్ధనుర్నిర్ఘోషంబు సెలంగించుచు నరుగఁ దద్భూరిఘోషం బాలించి హనుమంతుండు సమరోత్సాహంబున మహానాదంబుగా సింహనాదంబు సేయ నతం డమ్మహానాదంబు విని కోపాటోపంబునం గదియ నడచె నాసమయంబున.

క. ఉరగులు సిద్ధులు యక్షులుఁ, బరమర్షులు నటకుఁ జూడఁ బ్రముదితు లై వ
చ్చిరి మృగములు వాపోయెం, దిరిగి విహంగములు మ్రోసె దిక్కులు గలఁగెన్.

క. ఉరుతరవేగోద్ధతులును, నిరుపమబలయుతులు సమరనిశ్శంకులు ని
ష్ఠురబద్ధవైరులును నై, యిరువురుఁ జేరిరి సురాసురేంద్రులభంగిన్. 409

క. చేరి వడి [1]నింద్రజిత్తతి, దారుణబాణంబు లేయఁ దచ్ఛరవేగం
బారాముదూత వేగ ని, వారించుచు మింటి కెగయ వాఁ డొగి మఱియున్.

ఉ. ఆతతరత్నపుంఖసముదంచితరోచుల నేమిఘట్టనో
ద్ధూతరజోంధకారము విధూతముగా వినరద్గరుత్సము
ద్భూతసమీరఘాతములఁ దోయదమాలిక లోలిఁ దూల ని
ర్ఘాతనిపాతవేగపటుకాండపరంపర లేసె నేసినన్. 411

1 నింద్రజితుండును.

క. శరముల కెదురై నడచును, శరమండలిలోన నాడు శరలక్ష్యము గా
కురుతరజవమునఁ దిరుగును, [1]శరవేగ మడంచు గగనచరుఁడై మలయున్.

వ. ఇట్లిరువురు నొండొరులయంతస్సారం బెఱుంగక మత్సరంబునం బోరుసమయంబున నారావణి తనబాణంబు లమోఘంబు లయ్యును దనదేటున కగపడక లక్ష్యగోచరుండు గాక యద్భుతవిక్రమంబున మెఱయునప్పవమానసూనుం జూచి యతనిబలవేగంబుల కరు దందుచు నితం డవధ్యుం డజయ్యుం డని విచారించి యింక నూరక పోవుట కర్తవ్యంబు గా దనుచు నేకాగ్రచిత్తుం డై సమంత్రకంబుగా బ్రహ్మాస్త్రంబు వింట సంధించి బలుదెగగొని మింటం బెనుమంట లడర బెట్టేసిన. 413

క. అమరులు బెగడఁగ గగనాం, తమునను బఱతెంచి వాయుతనయుని నయ్య
స్త్రము బంధింపఁగ జవస, త్త్వము లెడలి విచేష్టుఁ డగుచు ధరణిం గూలెన్.

సీ. అటు గూలి తెప్పిఱి హనుమంతుఁ డల్లన, బంధంబు బ్రహ్మాస్త్రబంధ మగుటఁ
దనకో నెఱిఁగి మున్ను దన కబ్జగర్భుండు, వలఁతియై యిచ్చినవరము దలఁచి
బ్రహ్మేంద్రమారుతపాలితుం డగునాకు, నీయస్త్రబంధంబు పాయు నెంత
యని యాత్మనియతి బ్రహ్మాస్త్రమంత్రధ్యాన,ము నొనర్చి బంధవిముక్తుఁ డగుచు
నజునియానతియును గొంతయనుసరించి, రాక్షసులు పట్టికొనిపోవ రాక్షసేంద్రు
నొద్ద కేఁగి యతనితోడ నొనర మాట,లాడి చూచెదఁ గాక యం చలరుచుండ.

క. అలుకను రాక్షసు లందఱు, బలువిడిఁ బఱతెంచి చూచి భర్జించుచు మ్రో
కులఁ బావనిఘనసంధులు, బలువుగ బంధించి పట్టి పైపైఁ దివియన్. 416

వ. పావనియు రావణదర్శనకుతూహలుం డగుచు. 417

క. తనబంధ మూడు టెఱిఁగియుఁ, గనుకని రక్కసులచేతఁ గట్టుల నంత
ర్జనముల [2]నాటులఁ బోటులఁ, బెనుభర్త్సన వడుచు నధికభీతుఁడపోలెన్. 418

వ. ఉన్నహనుమంతుం గనుంగొని యితం డప్పుడ బ్రహ్మాస్త్రబంధవిముక్తుం డైనవాఁ డనుచు నింద్రజితుం డాశ్చర్యవిషాదంబులు పెనంగొన నంతరంగంబున.

ఉ. అక్కట యిట్టిలోకభయదాస్త్రముచేతను జిక్కఁడయ్యె వీఁ
డిక్కపి కన్యసాయకము లెంత దలంపఁగ నంచు లజ్జ నా
రక్కసుఁ డాసమీరసుతు రావణునొద్దకు మున్ను రక్కసుల్
గ్రక్కునఁ గట్టినట్టిపెడకట్టులతోడన తెచ్చి పెట్టినన్. 420

వ. అప్పు డుగ్రాకారుం డయి దశముఖుండు పదిముఖంబులఁ గోపంబు ముడివడ హనుమంతుం గనుంగొని. 421

ఉ. ఎక్కడిమర్కటుండొ తను నెవ్వఁడు వంచెనో యేమి సేయఁగా

---

1 శరవేగము లోర్చు. 2 గాట్లం బోట్లం.

నిక్కడ వచ్చినాఁడో వధి యింతము కాల్తము మొత్తిపుత్త మం
చెక్కుడుగిన్క రాత్రిచరు లిందును నందును బట్టి యీడ్చుచుఁ
స్రుక్కక వ్రేయుచుం బొడుచుచుఁ నిరసించుచు నుండ నయ్యెడన్. 422

క. రక్షోనాయకుఁ డుద్ధతి, వృక్షచర ప్రవరు రోష విస్ఫారితతా
మ్రాక్షులఁ జావనిఁ గిన్కఁ, వీక్షించె నతండు నాత్మ విస్మితుఁ డగుచున్.

సీ. తపనీయభూషణో దంచితరోచులు, సౌదామినులమాడ్కిఁ జాల మిగుల
రమణీయతనులిప్త రక్తచందనచర్చ, కలితసంధ్యారాగ కాంతి మెఱయ
మకుటనానారత్న మణిగణదీధితుల్, పర్జన్యకార్ముక ప్రభల నీన
భూరివక్షంబునఁ బొల్చుహారశ్రేణి, లలితబలాకాళి చెలువు నొలయ
భయదహుంకృతి గర్జల పగిదిఁ జెలఁగ, మేచకాభ్రంబుకై వడి మేను వెలుఁగ
దృష్టి కక్కజమూరెడు తేజ మెసఁగ, వాఁడిమగఁటిమితోఁ గడు వాలుమహిమ.

మ. పటువిస్ఫూర్జితపంక్తిమస్తకఫణి ప్రస్ఫారబాహోగ్రుఁడుం
గుటిలభ్రూకుటిభీమధూమచటుల క్రూరస్ఫులింగచ్ఛటో
ద్భటరోషాగ్నిశిఖాకులేక్షణుఁడుఁ బ్రోద్దష్టప్రలంబోష్ఠవి
స్ఫుటదంష్ట్రాళికరాళవక్త్రుఁడును జక్షుర్భీకరాకారుఁడున్. 425

ఉ. హాటకశైలశృంగనము దంచితజూటుఁడు రత్నచిత్రిత
స్ఫాటికభాసురాసనుఁడుఁ జారుదుకూలసమావృతుండు నై
జోటులు కంకణక్వణన శోభితపాణులు చేరి చామర
ల్వాటిగ వీవఁ బ్రాభవవిలాససమున్నతు లొప్ప నొప్పుచున్. 426

వ. నానారత్నవిచిత్రితంబును గాంచనమయంబును నైనయాస్థానమండపంబునఁ బ్రహస్తప్రముఖు లైనమంత్రులు పరివేష్టింప నమరసేవితుం డైనదేవేంద్రుని మాడ్కి దేదీప్యమానుం డై మెఱసి యున్నలోకవిద్రావణు రావణుం జూచి జగత్ప్రాణతనూభవుం డచ్చెరు వందుచు నంతరంగంబున. 427

క. ఈరూపము నీఘనభుజ, సారము నీధృతియు నిట్టి సౌందర్యము వి
స్ఫారోదారగుణంబులు, నీరాక్షసవిభుని కౌర యిట్లొప్పెడు నే. 428

క. పాతకవర్తియు రాక్షస, జాతుఁడుఁ గా కుండెనేని శక్రాదిసుర
వ్రాతంబున కధిపతి యై, యీతఁడు లోకంబు లెల్ల నేలం దగఁడే. 429

వ. అని విచారించువృక్షచరుని రోషతామ్రాక్షుం డగుచు నిరీక్షించి రాక్షసచక్రవర్తి ప్రహస్తున కిట్లనియె. 430

క. నిను నెవ్వఁడు పుత్తెంచెను, వన మేటికిఁ జెఱిచి తీవు వడి రాక్షసభం
జన మేల సేసి తెవ్వఁడ, వని యడుగుము నావుడుం బ్రహస్తుం డతనిన్. 431

క. కనుఁగొని తేజము చూడఁగ, వనచరమాత్రుఁడవు గావు వచ్చినపని వం
చనసేయక భయ మందక, వినిపించిన నిన్ను వేగ విడిపింతుఁ దగన్. 432

క. సురవరుఁడో దండధరుఁడో, వరుణుఁడో ధనదుండో దైత్యవరుఁడో నిన్నీ
పురి సొర దూతగఁ బంచిన, యురుబలుఁ డెవ్వాఁడు నాకు నొప్పఁగఁ జెపుమా.
వ. అనినం బ్రహస్తున కనిలజుం డిట్లనియె. 484

—హనుమంతుఁడు తనవృత్తాంతంబును రామునిప్రభావంబును రావణుతోఁ జెప్పుట.—

క. హనుమన్నాముఁడ మారుత, తనయుఁడ రఘురామదూతఁ దపనప్రియనం
దనునకు సచివుఁడ నిక్కపు, వనచరుఁడఁ సీత వెదక వచ్చితి నిటకున్. 485
క. దివిజారిదర్శనం బన్యవిధములఁ నాకు దొరక దని వనభంగం
బు వడిం జేసితిఁ జేసితి, బవరము నారక్షకోటికి బలములతోడన్. 486
చ. కరము విరించిచే వరము గాంచిననన్ను శరంబులఁ సురా
సురులకుఁ గట్టరా దవుటఁ జూ శరముక్తుఁడ నైతి లోకభీ
కరు దశకంఠు నొండుగతిఁ గాన నశక్యము గాన రాక్షసో
త్కరములచేతఁ గట్టువడి కన్గొనువేడుకతోడ వచ్చితిన్. 487
వ. అని పలికి రావణుం గనుంగొని. 488
క. ఇనజుఁడు నీతోఁ బుట్టువు, నినుఁ గుశలం బడుగు మనియె నృపతియు రవినం
దనుఁడును నీకును బుద్ధులు, దనరంగాఁ జెప్పు మనిరి తగవున నీవున్. 489
వ. వినుము దశరథుం డనురాజేంద్రునితనయుండు రామచంద్రుండు సీతాలక్ష్మణసమేతుం డై తండ్రియానతి వనవాసంబున కేతెంచి దండకారణ్యంబున దర్పితు లైనఖరదూషణాదులం దునిమి యచటం దనపత్నిఁ గోల్పోయి యనుజుండును దాను నెల్లదిక్కులు వెదకుచు ఋశ్యమూకంబు చేరి యచ్చట సుగ్రీవుతోడ సఖ్యంబు చేసి యతనికిఁ బ్రియంబుగా వాలిం దునిమి తద్రాజ్యంబున కధిపుంగా సుగ్రీవుం బట్టంబు గట్టి సీతాన్వేషణంబు సేయింపు మనిన సుగ్రీవుండును గరుడానిలవేగులును మహాసత్త్వసంపన్నులు నగుననేకవలీముఖకోట్ల సర్వలోకంబులు వెదకి సీత నరసి రం డని పనిచె నేనును రాఘవసుగ్రీవులయానతి సముద్రం బవలీల దాఁటి లంకాపురి సొత్తెంచి యంతట వెదకి యయ్యశోకవనికామధ్యంబున నున్నజనకరాజనందనం గాంచితి ధర్మవిరుద్ధంబును గులనాశకంబు నగుపరదారాపహరణంబు నీయట్టిబుద్ధిమంతులు గావింతురె ధర్మశీలుఁ డగువాఁ డనపాయసుఖంబులం బొందుఁ బాపశీలుండు వివిధాపాయదుఃఖంబు లనుభవించు నీవు పరకాంతం దెచ్చి పాపంబున కొడిగట్టి చెడ నున్నాఁడ వని పలికి మఱియును.
సీ. చరణాగ్రమున నీభుజాదర్ప మడఁచిన, ధూర్జటివిలు లీలఁ ద్రుంచి వైచె
వాలపాశంబున వడి నిన్నుఁ గట్టిన, వాలి నొక్కమ్మునఁ గూలనేసె
నని నిన్నుఁ జెఱఁగొన్నయర్జునుఁ బోరిఁగొన్న, పరశురాముని నాజి భంగపఱిచెఁ
గడిమిమై నొక్కఁడ ఖరదూషణాదులఁ, బదునాల్గువేవుర బారి నమరె
నమ్మహాధనుర్ధరున కె గ్గాచరించి, హరిహరబ్రహ్మశక్రాదు లైన నతని

భయదనిర్ఘాతసంఘాతపాతశాత, బాణఘాతహతులు గాక బ్రదుకఁ గలరె.

ఉ. ఉరవడి రాఘవాస్త్రతతు లుగ్రతరార్చుల మింట నంట నీ
కరము లురంబు నంగములుఁ గంఠము లాస్యము లంఘ్రు లూరులున్
శిరములు మర్మముల్ బరులుఁ జించుచుఁ ద్రుంచుచు నుచ్చిపాఱుచున్
మురియలు సేయుచున్ నిగుడ మూఁడుజగంబులు నాఁప నోపునే. 442

శా. శ్రేణీభూతము లై దిగంతముల విక్షేపించు సౌమిత్రిదో
ర్ద్రోణాగ్రోజ్ఝితరుక్మపుంఖకషణోద్భూతస్ఫులింగచ్ఛటా
క్షీణజ్వాలధురీణబాణములు వర్షింపంగ నీ వేల స
ప్రాణత్రాణశరీరు లై నిలుతురే బ్రహ్మాదులున్ మున్నటన్. 443

మ. తురగస్యందనమత్తవారణభటస్తోమంబుతోఁ గూడ నీ
పురి భస్మంబుగఁ గాల్చి సైనికసుహృత్పుత్త్రానుజశ్రేణి న
త్తురు గ్రక్కం బడ గ్రుద్ది చంపి మఱి మృత్యుక్రూరతం బట్టి నీ
శిరముల్ ద్రుంపఁగ నేన చాలుదు జయశ్రీలబ్ధి వర్ధిల్లఁగన్. 444

క. సుగ్రీవాదులయెదుట నుదగ్రగతిన్ నిన్నుఁ ద్రుంతు ననురఘుకుల వీ
రాగ్రణిప్రతిజ్ఞకతనఁ, దశగ్రీవుఁడ బ్రతికి తీవు చావక నాఁచేన్. 445

ఆ. అజునివరము నీకు నమరగంధర్వాసు, రాహియక్షరాక్షసాలిచేత
మడియ కుండఁ గాని మనుజవానరులచేఁ, గలనఁ జావకుండఁ గాదు వినుము.

క. ఘనుఁ డగురాముఁడు మనుజుం, డినజుఁడు వానరుఁడు గాన యియ్యిరువురచే
ననిఁ జావఁగలవాఁడవు, మనమున నామాట నమ్మి మతకరి వగుచున్. 447

శా. నీకంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
[1]కాకస్సంచయకాళరాత్రి గళబద్ధోదగ్రకాలాహి క
న్యాకారాంగతమృత్యువున్ జనకకన్యన్ వేగ యొప్పించి లో
కైకత్రాణుని రామునిం గనుము నీ కీబుద్ధి గా కుండినన్. 448

క. సీతా[illegible]ములకోప,స్ఫీతానలశిఖలు గలయఁ బేర్చుచు లంకా
భూతలప్రాంతము భస్మీ,భూతముగాఁ జేయు ననుడుఁ బొడమినకిన్కన్. 449

మ. కుటిలభ్రూకుటిభీమఫాలదశకక్రూరోరునాసాపుటో
ద్భటలంబోష్ఠహనుప్రకంపనరటద్దంష్ట్రాతిఘోరాస్యుఁ డై
పటుదృష్టిస్ఫుటవిస్ఫులింగములు పైపైఁ గ్రమ్మ నీకష్టమ
ర్కటునిం జంపుఁడు నా విభీషణుఁడు ధర్మం బొప్ప లంకేశుతోన్. 450

శా. ఈకోపంబున కగ్నియో వరుణుఁడో యీశానుఁడో వాయువో
నాకాధీశుఁడో యక్షనాయకుఁడో కీనాశుండో కోణేశుఁడో
యీకీశాధముఁ డెంతవాఁ డరయ వీఁ డి ట్లగ్గలే మాడినన్

---

1 కాకస్సంచరకాళరాత్రి.

నీకుఁ వధ్యుఁడు గాఁడు సైఁపు మదిలో నీ వింక లంకేశ్వరా. 451

క. దూతకు వధకంటెఁ గశా,ఘాతము ముండనము నంగకర్తన మంకం
బాతతదండము లెందును, దూత యవధ్యుఁ డని చెప్పుదురు ధర్మవిదుల్.

వ. అని పల్క రావణుండు విభీషణునిపల్కు లాదరించి. 453

క. తరుచరునకు వాలము ప్రియ, కర మగుటను వీనితోఁకఁ గాలిచి నక్తం
చరు లందఱుఁ జూడఁగ నీ, పుర మంతయుఁ గలయఁ ద్రిప్పి పుచ్చుం డనినన్.

వ. ఉద్ధతి రణకర్కశు లగురక్కసు లక్కపీంద్రుం గవిసి. 455

—✿ రక్కసులు రావణునాజ్ఞచే హనుమంతునితోఁకఁ గాల్చుట. ✿—

క. హనుమనివాలము పెరుఁగఁగ, ఘనతరకార్పాసపట్టకాశ్రేణులఁ గ
న్కనిఁ జుట్టి నూనె నానిచి, యనలం బిడి మండ నూఁది రజ్జులు నెగయన్.

ఉ. అప్పుడు శుష్కకాష్ఠనిచయజ్వలితాగ్నిసమప్రదీప్తుఁ డై
యొప్పుచుఁ గీలజాలకలితోన్నతవాలము రాక్షసాలిపై
నిప్పులు రాలఁ ద్రిప్పుచును నిండినసందడి వాయఁ జూఁడుచుం
దప్పక పౌరు లోలిఁ దనుఁ దద్దయు విస్మయ మంది చూడఁగన్. 457

క. రోమాంచావృతవపు వు,ద్దామాభ్రముభంగి మెఱయఁ దత్కీలోద్య
ద్భీమతరవాల ముగుసౌ,దామనిగతిఁ దనరఁ దనరి తరుచరుఁ డాత్మన్. 458

క. ఈకట్లు త్రెంచికొని యీ, నాకారులఁ జంపునపుడు నానారత్నో
నీకంబులు గల వేగతిఁ, జేకొని కడలేనిరణము సేయుదు నింకన్. 459

వ. కొంతతడ వేమైనఁ జేయ నిమ్ము సైరించెద మున్ను రాత్రి గానంబడనియీలంకా
పురంబునం గలయశేషవిశేషంబులు దివాసమయంబున నీరక్కసులు ద్రిప్పి
కొనిపోవం బోయి చూచెదం గాక యనుచుండ నంతలోఁ గాలకింకరభయం
కరాకారు లగునారాక్షసకింకరులు బలువిడిం గవిసి. 460

ఉ. ఉరవడి శంఖకాహళము లూఁదుచు దిక్కులు వ్రయ్య నార్చుచున్
బెరసి మృదంగనిస్సాణభేరులు ఘోషిల మ్రోయుచున్ భుజో
ద్ధురబలుఁ డైనవాయుసుతుఁ దోరపుమ్రోకుల బల్విగా మద
ద్విరదముఁబోలెఁ గట్టికొని వీథులఁ ద్రిప్పఁగఁ జూచి రక్కసుల్. 461

క. చని సీతో భాషించిన,వనచరునిం బట్టి తోఁక వడిఁ గాలిచి యం
గన పురిఁ ద్రిప్పుచు నున్నా, రనవుడు నాపల్కు శస్త్రహతిగతిఁ దాఁకన్. 462

వ. సీత యత్యంతదుఃఖాక్రాంత యై యాత్మ నతినిష్ఠ నగ్నిదేవు నుద్దేశించి. 463

సీ. నాజీవితేశుఁడు నావగ లుడుపంగ, వడి సముద్రము దాఁటి వచ్చునేని
పతి కృతజ్ఞుఁడు సత్యభాషావిశేషుండు, నతిపుణ్యచరితుఁడు నయ్యెనేని
గురుల కే శుశ్రూష కోరి చేయుదునేని, నఖిలసన్నుతసాధ్వి నైతినేని
తపము చేయుదునేని దమశమాన్విత నేని, నిరతశీలవ్రతనియత నేని

వెలయ భాగ్యవిశేషముల్ ǂ గలుగునేని, నీవు నాపయి సత్కృపాǂన్వితుఁడవేని
పరఁగ నగ్నిదేవుఁడ రామǂభక్తుఁడైన, మారుతాత్మజునకు శైత్యǂకారి వగుము.
క. అని జనకజ యనలప్రా, ర్థన చేయఁగ నంతటం బ్రǂదక్షిణశిఖ లే
పున నెగయఁ బ్రజ్వలించుచు, ననలుఁడు హనుమంతునకు హిǂమాంశుండయ్యెన్.
క. [1]ఆయెడ వాలాగ్రంబున, నాయతగతి మండుచున్నǂయయ్యనలము ప్రా
లేయముగతి నతిశీతల, మై యుండుట కరుదు నొంది ǂ యనిలజుఁ డాత్మన్. 466
క. రాముని సామర్థ్యముననో, భూమిజకారుణ్యముననొ ǂ పొందుగఁ బవనో
ద్దామసహాయంబుననో, నా మేను దహింప వీయǂనలతీవ్రశిఖల్. 467
వ. అనుచు సంతోషించి మహోత్సాహంబున. 468
చ. బలువుగ రక్కసుల్ దిగిచి ǂ పట్టినపాశము లెల్లఁ ద్రెంచికొం
చలఘురయంబుతో నెగసి ǂ యార్చుచు గోపుర మెక్కి యచ్చటన్
బలువిడి సూక్ష్మగాత్రుఁ డయి ǂ బంధము లన్నియు నూడ్చి యున్నతా
చలనిభదేహ మెప్పటి విǂశాలముగా ధరియించి యేపునన్. 469
క. మును తోరణమునఁ బెట్టిన, ఘనతరపరిఘంబు లీలఁ ǂ గ్రాలఁగఁ గేలం
గొని తనుఁ బట్టినదనుజుల, మునుకొని వడి నేలఁ గూల ǂ మోఁది వధించెన్.
క. వాలి యిటు విక్రమించి వి, శాలారుణవదనహారిǂజం బలరఁగ లాం
గూలాభీలజ్వాలా, మాలి యగుచు మెఱసె నంశుǂమాలియుఁ బోలెన్. 471
వ. ఇట్లు మెఱసి. 472
క. నా వాలంబున వెలిఁగెడు, పావకునకుఁ దృప్తి గాఁగఁ ǂ బైపైఁ గ్రవ్యా
దావాసము లాహుతులుగఁ, గావించెద నింక ననుచుఁ ǂ గపిపతి కిన్కన్.

—✿ హనుమంతుఁడు లంకఁ గాల్చుట. ✿—

ఉ. మింటఁ జటచ్ఛటధ్వనులు ǂ మేఘఘనధ్వను లై చెలంగ నిం
టింటికి దాఁటి వాలమున ǂ నేచినచిచ్చు దగిల్చి దిక్కు ల
న్నింటను విస్ఫులింగములు ǂ నిండఁగఁ జల్లుచు మంట లాకసం
బంటఁగ నుబ్బి యుగ్రత నǂమస్తగృహంబులు గాల్చుచున్నెడన్. 474
చ. అవె యివె పెన్బొగల్ నెగసె ǂ నక్కడ మండెఁ దొడంగె నల్లచో
నవె ఘనవిస్ఫులింగతతు ǂ లాకస మంటెడుఁ బేర్చునర్చు ల
ల్లవె హయశాలలన్ రథగǂజాయుధశాలల ధాన్యశాలలన్
ద్రవిణతనుత్రశాలలను ǂ రావణుపట్టపుసర్వశాలలన్. 475
వ. అనుచుం గళవళంబునఁ బౌరు లిట్టట్టును బఱవం జొచ్చి రట్టియెడ. 476
మ. అమరేంద్రాయుధసన్నిభంబు లయి ఫుǂల్లాశోకశాలాయసా
భము లై కింశుకలోహితప్రకరరాǂప్యస్ఫూర్తు లై హేమవి

[1] ఆయెడను మహోగ్రంబుగ, నాయతశిఖ నడరుచున్నǂయయ్యగ్నియుఁ బ్రాలేయ,

భ్రమధూమప్రతిమంబు లై వివిధవర్ణశ్రేణు లై సుద్యద్దమ్మా
మము లై రయోర్ధ్వకయింటిపై నెగసెఁ బెన్నదుచుండ సోగ్రధ్వనిన్. 477

క. భాసురధవళాభ్రనిభ, ప్రాసాదచయంబు లోలి రగఁ గాలిన
లాసక్తము లై మండుచు, భాసిల్లెం గనకశైలత్మఁ దలఁచిగిన్. 478

క. సముదనలకీల సర్వక్రమముల మండుచు మ[illegible]గ్నిఁ గాల్లవిత
ద్రుమతతులు కింశుకాశోకమహీజావలులుఁ స్వామిఘూతుఁడు నుండెన్. 479

క. గాలితనూజుఁడు మూర్త, జ్వాలియుఁబోలెన్ సేయఁ గొంటి
జ్వాలాజాలావృతుఁ డై, పౌలస్త్యవిమానపహౌత్తు కోపానటికెన్. 480

చ. సురుచిరహేమవజ్రమణిశుక్తిజకుట్టిమచారు రార్యు లుత్త
స్ఫురితవిమానరాజములు భూరితరార్చులఁ వెంగలి నైతినోం
బోరిఁబోరి నేలఁగూలెఁ గృతపుణ్యఫలానుభ[illegible]కీలలక్షం
చ్చర దివినుండి భూమిఁ బడుసిద్ధవిమానచయంబుకై వడిన్. 481

వ. ఇట్లార్చి పేర్చి వాతూలనందనుండు నిజవాలవ్యజనసంజాతమారుతసహాయుం
డును దత్పవనప్రవృద్ధానలప్రదీప్తుండు నగుచు మఱియు. 482

శా. కాలాభీలతరాగ్నికీలచయనిర్ఘాతంబు లింటింటిపైఁ
గూలన్ వాలము ద్రిప్పుచుం దిరిగ దిక్కూలంకషోగ్రస్ఫులిం
గాలోలచ్ఛట లుద్ధతిన్ నెగయ నుద్యద్భ్రమధూమంబు వా
తూలవ్యాప్తనభోంతరాళముగ మృత్యుక్రూరసంరంభుఁ డై. 483

క. రక్షోనాయకుఁ డప్పుడు, రాక్షసులుం దాను శోకరభసంబులతో
నక్షీణము లగుమంటలు, వీక్షించుచు నగరువెడలి వెలుపట నుండెన్. 484

క. కొందఱు ఘనధూమంబుల, సందడి నేదిక్కు వోవఁ జాలక మంటల్
గ్రందుగఁ గ్రమ్మెడువీథుల, యందు భయార్తులయి భ్రమసి రంగము లెరియన్.

చ. కవిసినధూమజాలములఁ గన్నుల నీళ్లలు గ్రమ్మ నేడ్చుచున్
యువతులు బాలవృద్ధులును నొండొరుచెట్టలు పట్టికొంచు నా
రవముగఁ జీరుచున్ గృహపరంపర వెల్వడి త్రోవ గాన కా
భవనగణాంగణంబులను బైపయి మ్రందిరి తీవ్రకీలలన్. 486

చ. పదములు వట్టుచుం దొడలు ప్రాఁకుచు నేచి కుచంబు లంటుచుం
బెదవులు చీఁకుచుం గరము పేర్చి కచగ్రహణంబు సేయుచున్
సుదతులయందు రాగములు సూపుచుఁ బావకుఁ డొప్పె నంతయున్
మదనసుఖోచితక్రియలు మక్కువఁ జల్పెడుకామికై వడిన్. 487

వ. మఱియు. నప్పుడు పానమదావేశంబున గేహంబులు వెలువడ నెఱుంగక తీవ్ర
కీలలం గాలి మ్రందువారును బ్రియకాంతలుఁ దారును రతిశ్రాంతు లై నిద్రించి
యుగ్రజ్వాలలు పొదివిన నట్ల పెనఁచికొని చచ్చువారును దమతమసొమ్ములు దేర

గృహంబులు సశేషముల్ గాని నాభీలార్చులు పేర్చిన నచ్చట గతాసు లైనవా రును నతిస్ఫీతహ్వేడ రామకథలు పట్టదిగఁ దాఁచి దిగంబరు లగుచుఁ బాఱువా రును విస్ఫులింగనలప్రా, ర్థన స్త్రకేశంబులు పట్ట వెతకుడిచి దులుపుకొనువారును శాలలు వెలువఢ్వాలించుచు, బఱచి నలుగడల ననలశిఖలు పొదువఁ దిరుగుడువడి పుడమిం బడుతుగ్రంబున, నాయపొండంబులుఁ గొమ్ములుఁ దోఁకలు గురుసులు దాఁ కఁ గాలి శైలాగ్రశీతల, మై యులినశుండాలంబులును బతంబులు కమలిన సుడివ డుచు ముడింగి యమునన్, భూమిసపారావతంబులును నంగారంబు లైన తేరులును బెనుమంట మఁబుననో, నామేనుశినయట్టాలకచిత్రయంత్రవ్రాతంబులును దునిసి పడిన కై దువులోషించి మహోత్తా లెగయ మండెడుధాన్యరాసులును జూర్ణంబు లైనవజ్రవైదూర్యుల్ దిగిచి స్ఫాటికపద్మరాగాదినానారత్నంబులును జిటిలిపడి పొడిపొడి యైనంద్రనీలనగశిఖరసౌధహర్మ్యాదులును బెనుముద్దలుగాఁ గరఁగి కూలినరజతకాంచనమయప్రాకారతోరణంబులును భస్మంబు లైనధ్వజాతపత్త్రం బులును గలయఁ గాలినబొక్కసంబులును గారాకులు దరికొని మండి ఛట చ్ఛటధ్వనుల మొదలంటఁ గాలి చాఁపకట్టుగాఁ బడినయుద్యానవనంబులును నై సర్వవస్తుశూన్యంబును గరాళజ్వాలాజాలావృతంబును నుద్ధూతభీమధూమస్తో మాలక్షితాంతరాళంబు నగుచు నశోభితం బై లంకాపురం బుండ నప్పు డుగ్ర కీలల మేనులు గాలఁ గనలి క్రూరాకారులు నుద్దీపితప్రతాపులు నగురక్షోవీరు లు కోపాటోపంబునం జేరి. 488

తే. [1]ప్రాసశూలపరశ్వధపట్టిసాసి,ముసలముద్గరపాణు లై మునుఁగ మునరి
రభసమునఁ దన్ను నొంపంగఁ బ్రబలశక్తి, వారి నందఱ వధియించె వాయుసుతుఁడు.

వ. ఇట్లు వనభంగంబును లంకాదహనంబు నొనర్చి తొడరినరాక్షసానీకంబునుం బరిమార్చి తన్ను గోపురశిఖరతోరణహర్మ్యగవాక్షంబుల నిలిచి రక్షోవీరు లాశ్చర్యభయంబులతోడం జూడ దేవగంధర్వసిద్ధవిద్యాధరకిన్నరకింపురుషముని గణంబులును సర్వభూతంబులును బరమసంప్రీతు లై ప్రశంసింపం జని సముద్రం బునం దనవాలానలం బార్పుచుండె నంత నిక్కడ సీతం గదిసి వీనుల కింపు సంపాదింప సరమ యి ట్లనియె. 490

చ. జనకజ నీవు తద్దయు విషాదము నొందుచు వాయుపుత్త్రుకై
మనమున నేల చింతిలెదు మారుతపుత్త్రుఁడు కట్టు లెల్లఁ దు
త్తునియలు గాఁగఁ ద్రెంచికొని దుష్టనిశాచరకోటిఁ గ్రొవ్వఱం
దునిమి సమస్తదిక్కులను దోర్బలసంపదఁ బేర్చి వెండియున్. 491

క. ఆభీలవాలకీలల, భూభృచ్చరపుంగవుండు పొరిఁబొరి నీలం
కాభవనము లన్నియు భ, స్మీభూతమ్ములుగఁ జేసి చేవ యొలర్పన్. 492

1 ప్రాసశూలాయుధాయసపట్టిసాసి.

క. సేమమున నున్నవాఁ డని, ధీమణి పల్క నుద్యదమృతోపమ మై
యామాట చెవులు సోఁకిన, నామోదము నొందుచుండె నవనిజ యంతన్.
క. తరుచరవరుఁ డప్పుడు భీ,కరశిఖ భస్మంబు గాఁగఁ గాలినలంకా
పుర మెల్లఁ గలయఁ జూచుచు, ధరణీసుత నాత్మఁ దలఁచి తల్లడపడుచున్.
క. కోపమున నకట యీలం,కాపుర మంతయు ఘనాగ్నిఁ గాల్చితిఁ బురిలో
భూపుత్త్రి యునికి దలఁపక, కాపేయము సేసి స్వామిఘాతుఁడ నైతిన్. 495
క. కోపులు గురువధ కోడరు, కోపులు పరనింద సేయఁ గొంకరు కోపం
బాపదల కెల్ల మూలము, కోపము పాపంబుపొత్తు కోపానలమున్. 496
క. విపులక్షమాజలంబుల, నుపశమ మొందింతు రార్యు లుత్తమబుద్ధిన్
వ్యపగతమతి నై నే నీ,విపరీతక్రమముఁ జేసి వెంగలి నైతిన్. 497
ఉ. భీమము గాఁగ నెల్లెడలఁ బేర్చినయాఘనవహ్నికీలలన్
భూమితనూజ కే మెడరు పుట్టెనొ యింక నృపాలుపాలి కే
నే మని పోదు భానుజున కే మని చెప్పుదుఁ జావు దక్క నొం
డేమియు లేదు నాకు మనుజేంద్రమనోరథకార్యఘాతికిన్. 498
వ. అనుచుఁ గొంతవడి చింతాక్రాంతుం డై మగుడఁ దెలివి నొంది. 499
క. భూసుతకు రామవిభునకు, దాసుఁడ నగునాదుమేను దరికొని శిఖలన్
గాసిల్లఁగ మును గాల్పం, డాసతి జగదంబ నేల యనలుఁడు గాల్చున్. 500
చ. అదియును గాక జానకిసమగ్రసతీత్వతపఃప్రభావసం
పద రఘురాముపుణ్యగుణపావనశీలపరాక్రమంబులం
గదియఁగ నెట్లు వచ్చు విభుకామిని నగ్నికి నాఁగ నంతలో
ముద మొదవంగ నింగి నట ముందట నేఁగెదుసిద్ధచారణుల్. 501
చ. అనిలతనూజునంతసముదగ్రబలుండు గలండె సర్వభూ
జనములు మెచ్చ భీకరనిశాచరకోటులఁ ద్రుంచి వైచి య
త్యనుపమశక్తి లంకఁ గలయంతయుఁ గాల్చె నొకండ సీతమై
యనలము సోఁక దించుకయు నాసతిభాగ్యవిశేష మెట్టిదో. 502
క. అనుడుం బావని యెంతయు, మనమున సంతోష మంది మఱి నే విభుమ
న్నన గంటి ననుచు నే చని, జనకజపాదముల కెరఁగి సన్నుతి నిలువన్. 503
క. వైదేహి చిత్తమునఁ గడు, మోదించుచు విభునిమీఁదిమోహంబున నా
భూదయితుప్రియునిఁ బావని, నాదటఁ బలుమాఱుఁ జూచి యనురాగమునన్.
క. అనిలుఁడు గరుడుఁడు నీవును, వననిధి దాఁటంగఁ జాలువారలు వేగం
బునఁ గడిమి నీవు దక్కఁగ, ననిమిషరిపుపురముఁ గాల్ప నన్యులవశమే. 505
క. భూమీశునిఘోరామికి, నీమెయిఁ దక్కొరులు గలరె నీయురుబంధ
స్తోమము నేగతిఁ బాసితి, సేమము నొందితె మహాగ్నిఁ జిక్కక యనఘా. 506

క. కదుఁ గ్రూరనిశాటుల నే, వడువున నిర్జించి యిటకు । వచ్చితి నా కీ
యెడ నుడువఁగ నిం కేగతిఁ, గడిఁదిసముద్రంబు నీవు । గడచెదు కడిమిన్.

క. నీయున్నయంతదడవును, బాయనిదుఃఖముల నెల్లఁ । బాసితి నింకన్
వాయుసుత నీవు వోయిన, నాయతదుఃఖములు నాకు । నయ్యెడిఁ దండ్రీ. 508

క. నేఁ డుండి యెల్లి పోదఁట, పోఁడిగ నొకచోట దప్పి । పో నుండు తగన్
నేఁ డైన శోకవహ్నిన్, మాఁడక యుండెద సహించి । మారుతపుత్రా. 509

క. అనవుడుఁ దల్లీ వగవకు, ఘనతరసైన్యములతోడఁ । గపిపతి సుగ్రీ
వుని రామలక్ష్మణుల వే, కొనివచ్చెద నిటకు నీదు । కోరిక లారన్. 510

వ. వచ్చి యవ్వీరవరుండు కింక నీలంకపై విడిసి యుద్దండకోదండపాండిత్య మమర.

ఉ. మండితవిస్ఫులింగవిష । మజ్వలితానలకీల లబ్జగ
ర్భాండము నిండ రామవసు । ధాధిపుఁ డేసెడు వజ్రసాధనా
ఖండితపంక్తికంఠఘన । కంఠపురాంతకశైలచాలనో
ద్దండబలప్రచండభుజ । దండవిఖండనచండకాండముల్. 512

వ. ఇట్లేసి యవక్రవిక్రమంబున. 513

ఉ. రావణుఁ ద్రుంచి లోకములు । ప్రస్తుతిసేయఁగ నిన్నయోధ్యకున్
భూవరపుంగవుండు గొని । పోయి మనోరథభోగసౌఖ్యముల్
వావిరిఁ బొందుచున్ నృపతి । వంద్యపదాబ్జము లొప్ప సర్వథా
త్రీవలయంబు నేలెడి మ । దిం దలఁ కొందకు మింకఁ బోయెదన్. 514

వ. [1]అని కండలితహృదయారవిందుండై పవననందనుండు దశస్యందననందనసుందర పదారవిందంబుల కందంద వందనంబులు సేసి యద్దేవి వీడ్కొని గమనోన్ముఖుం డగుచు సాలతాలహింతాలతమాలనీలోపవనంబుల బహులమంజులమంజరీరంజితలతాకుంజపుంజంబుల నాభీలసింహశార్దూలశుండాలస్థూలకోలవృకప్రముఖ మృగంబుల నానామునియక్షగంధర్వసిద్ధవిద్యాధరకిన్నరోరగసేవితకందరంబుల విచిత్రవర్ణంబులఁ జెలఁగునొక్కశైలం బెక్కి యుత్తరాభిముఖుం డై. 515

—✿ హనుమంతుఁడు మరలి సముద్రంబు దాఁటివచ్చుట. ✿—

మహాస్రగ్ధర. కనియెం గీశేశుఁ డంతన్ । గగనగతతరంగచ్ఛటోత్సేధి శశ్వ
ద్ఘనవేలాభీలకూలం । కషమకరముఖగ్రాహసంబాధి భూరి
ధ్వనిసంరంభప్రబోధిన్ । వరమణినికరవ్యాప్తనద్యాపగాత
త్యనురోధిన్ బాడబోష్ణాతతచటులశిఖాంతర్నిరోధిం బయోధిన్. 516

వ. కని మహోత్సాహంబున. 517

సీ. బిట్టూని కుప్పించు । పృథుపాదములవడి, శేషాహిఫణములు । సెదరి పాఱ
విపులోరుజవమున । విఱిగి తో నెగసిన, తరులు తారకముల । నొరియ నడువ

---

1 'అనుచుం బ్రణమిల్లి యద్దేవి వీడ్కొని గమనోన్ముఖుం డగుచుఁ బవనజుండు సాలతాల' వ్రా. ప్ర.

మొయిగాలిఁ గడలెత్తి మిన్నేటి గలఁగంగ, నురుమేఘమాలికలోలిఁ దూల
ఘనఘోషణం బన ఘనసింహనాదంబు, బ్రహ్మాండభాండంబుఁ బగులఁజేయ
బెదరి సింహతతులు బిలముల ఘోషింప, వితతశిఖరవితతి విఱిగి పడఁగ
సానుకందరములసంధులు వ్రీలంగఁ, బవనసరణి నెగసెఁ బవనజుండు. 519

సీ. అప్పుడు గంధర్వయక్షకిన్నరనాగ,విద్యాధరస్త్రీలు వెగడు నొంది
యంబరంబులు వీడ నాకల్పములు రాల,విభులతో నిలయముల్ విడిచి చనఁగ
శిరములు చదియంగ జిహ్వలు వెడలించి,విపులసర్పంబులు విషము లుమియ
జలధాతుచయములు సెలయేఱులై పాఱఁ,బెలుచ నాడెడుభంగిఁ జలనమొంది
యొగిశిలల్రాల ముప్పదియోజనముల,పొడవుఁ బదియోజనమ్ముల నడిమివలము
గలుగునగ్గిరి తరుమృగావళులతోడ, ధరణితలసమానంబుగా ధరణిఁ గ్రుంగె.

వ. ఇట్లద్భుతమహాకారుం డగుచుఁ బక్షంబులతోడిశైలంబునుంబోలె నాకాశమార్గంబున నభ్రభీషణఘోషంబుగా నార్చుచు మనోజవంబునం బఱతెంచు సమయంబున. 520

చ. అనిలజుసింహనాదరవ మచ్చుగ నంగదముఖ్యవానరుల్
విని పరమప్రియంబునను వృక్షము లెక్కియుఁ గొండ లెక్కియుం
గనుఁగొనఁ జాపముక్తపటుకాండసమత్వరఁ బాఱుతేరఁగా
ఘనుఁ డగుజాంబవంతుఁడు దగం గపివీరులతోడ ని ట్లనున్. 521

క. జనకజఁ బొడగన నోపును, హనుమంతుఁడు గానకున్న నతిగంభీర
ధ్వని యేల గల్గు మోదం,బున వచ్చుచు నున్నవాఁడు భూరిధ్వనితోన్. 522

క. అనునెడఁ [1]దన కూఁకటిగా, ఘనమైనాకంబు నిల్వఁ గని యగ్గిరి న
ల్లన కేల నంటుచుఁ వడి, హనుమంతుం డబ్ధి దాఁటి యచ్చెరువారన్. 523

ఉ. అంగదముఖ్యవానరులు హర్షసముద్గతరోమహర్షులై
యంగము లెల్లఁ బొంగ హృదయం బలరంగఁ జెలంగి చూడఁగా
నింగిఁ బతంగుభంగిఁ బ్రభ నిండి వెలుంగ మహేంద్రభూమిభృ
చ్ఛృంగము గ్రుంగఁ బెట్టుటికెఁ జేవ మహాశనిభీకరంబుగన్. 524

వ. ఇట్లుటికి యమ్మహేంద్రాద్రిపై నిలిచి తనరాకకు సంతోషించునంగదజాంబవంతులకు నమస్కరించి మధుమధురఫలాదివివిధోపాయనంబులు గొనుచుఁ బరివేష్టించి యాలింగనంబుల నభివందనంబుల నతిప్రశంసల నందఱు వనచరులు నన్యోన్యవిధంబులం బూజింపఁ బూజితుం డయి కంటి నగ్గుణాభిరాముం డగు రాముదేవిం బుణ్యాసమేత సీత ననవుడు నాపలు కమృతోపమానం బగుచు వీనుల కింపార మేనులు పొంగ వాలంబు లెత్తికొని గంతులు వైచుచు నార్చుచు బహుప్రకారంబుల వానరులు చెలంగ నప్పు డంగదుం గౌఁగిలించుకొని హను

1 బొడవుగ నుండట.

మంతుండు కరం బవలంబించి చని ద్వారంబు ప్రవేశించి యొక్కవిపులశిలాత
లంబున జాంబవత్పనసగజగవయగవాక్షులనడుమ నఖిలవనచరపరివృతుం డ
గుచు నాసీనుం డై యుండ నంగదుండు హనుమంతున కి ట్లనియె. 525

ఉ. క్షోణిఁ బయోధి దాఁటి యిటు చూడఁగ నెవ్వఁడు వచ్చు నీకు గీ
ర్వాణులు సాటి గారు రఘురాముఁడు రాఁగల సీతఁ గంటి మా
ప్రాణము లెల్లఁ గాచితి నృపాలశిఖామణిపాలికిన్ జగ
త్ప్రాణతనూజ నీదుతగుప్రాపునఁ బోయెద మిప్డు నెమ్మదిన్. 526

వ. అని పల్కె నంత జాంబవంతుండు హనుమంతున కి ట్లనియె. 527

ఉ. శరనిధి నెట్లు దాఁటితి నిశాచరుపట్టణ మెట్లు చొచ్చి తే
వెరవున సీతఁ గంటి పృథివీసుత యే మనెఁ గ్రూరరాక్షసో
త్కరముల నెగ్గిన్ మొఱఁగి క్రమ్మఱి వచ్చితి పోలఁ జెప్పుమా
తరుచరవీర నావుడు ముదంబున వారల కాతఁ డింపుగన్. 528

సీ. జడనిధి దాఁటుచో నడుమ మైనాకంబుఁ, గనుటయు సురస వచ్చినవిధంబు
సింహికాహింసయు సింధుని స్తరణంబు, లంకాభిముఖతయు లంక సొచ్చి
సీతఁ గాంచుటయును సీతతో భాషించు,టయు వనక్షతి సేయుటయు నిశాట
భటులఁ ద్రుంచుటయును బంధక్రమంబును, బంక్తికంధరుదూఱఁ బల్కుటయును
లీల బంధవిముక్తుఁ డై వాలవహ్ని, లంకఁ గాల్చుటయును నకలంకచరిత
సీతఁ గ్రమ్మఱఁ గాంచి భాషించుటయును, జెప్పనందఱు ముద మందిరి చెలఁగి రపుడు.

క. అంగద నిజసేనాజయ, సంగదుఁ డుద్దండసమరచండాహితవి
రాంగదుఁ డురుమణిమయకన, కాంగదుఁ డంగదుఁడు గపులనందఱఁ బల్కెన్.

క. జానకిఁ గానఁబోవక రఘు, భూనాయకు కడకు రిత్త పోవుట మెచ్చే
పూనిక మన మాసతిఁ గొని, రా నేఁగుద మబ్ధి దాఁటి రావణుపురికిన్. 531

క. మీ రేటికి మీపనుపున, వారిధి లంఘించి లంక వడిఁ జొచ్చెద నా
శారులఁ బొరివుచ్చెద ధా, త్రీరమణుని దేవి నేన తెచ్చెదఁ గడిమిన్. 532

చ. ప్రకటబలోద్ధతిం గడఁగి రావణి నాపయిఁ గిన్కఁ బావకాం
బకమును మారుతాస్త్రమును బాశుపతప్రదరంబు బ్రహ్మసా
యకమును నైంద్రబాణమును యామ్యశరంబును నేయ లెక్కసే
యక దశకంఠముఖ్యదివిజారుల నెల్ల వధించి వచ్చెదన్. 533

చ. పవనతనూజుఁ డొక్కరుఁడ బాహుబలంబున సర్వరాక్షస
ప్రవరులఁ ద్రుంప నోపు ఋషభద్వివిదుల్ గజుఁడున్ గవాక్షుఁడున్
గవయుఁడు మైందుఁడున్ నలుఁడు గాఢబలుల్ పనసుండు మేటియా
హవమున జాంబవంతుఁ జెనయం గలవీరులు లేరు గావునన్. 534

వ. మన మిందఱముం బోయి జనకనందనం గొని వత్తమొ కాక యేన పోయి తెత్తు

నో యనవుడు నంగదు వారించి జాంబవంతుం డతని కిట్లను మనల సుగ్రీవుండు సీతాన్వేషణంబు సేయుం బనిచె మనవచ్చినపని పావనికతన సఫలం బయ్యె లోకవిద్రావణుం డగురావణుని వధియించెద నని రణవిజయుం డగురాముండు ప్రతినపట్టినవాఁ డమ్మహాబలుం డకార్యం బనుష్ఠింపం గలవాఁడు మనము పోవుదము రం డనవుడు నౌఁ గాక యని హనుమత్పురస్సరంబుగా సమస్తవానరులు మేరుమందరమహీధరంబులుంబోలె మహోన్నతాకారంబున వెలుంగుచు మత్తశుండాలంబులుంబోలెఁ జండోద్దండగతి మించుచు నంబుదంబులుంబోలె నంబరంబు నాచ్ఛాదించుచు నేతెంచి ఫలదళకుసుమసమృద్ధం బగుచు నందనారామంబునుంబోలె నయనాభిరామం బగుచు సుగ్రీవమాతులుం డగు దధిముఖపాలితం బైనమధువనంబు ప్రవేశించి యంగదానుమతి నయ్యుద్యానతరుసంతానంబునకుం గవిసి. 535

—హనుమత్ప్రముఖవానరులు మధువనఫలాదులం దృప్తిఁ బొంది శ్రీరాముకడకు వచ్చుట.—

ఉ. పండులు పొట్టనిండఁ దిని పం డ్లవి మిక్కుట మైనఁ గ్రొవ్వునం
బందుల వాటు లాడుచును పైపయిఁ దేనియ లోలిఁ గుత్తుకల్
నిండఁగఁ గ్రోలి సోలుచును నిద్దురవోవుచు లేచి కొంద ఱు
చ్చండతఁ గిట్టి తేనియవసంతము లాడుచుఁ బొంగి వెండియున్. 536

చ. కనుకనిఁ దోఁక లెత్తుకొని కంతులు వైచుచు వీఁక నార్చుచున్
గునియుచుఁ బాడుచున్ నగసి కొమ్మల వ్రేలుచు నేలఁ గూలుచున్
ఘనతరు లెక్కుచున్ దిగుచుఁ గ్రమ్మఱఁ బ్రాఁకుచుఁ జెట్టుచెట్టుపై
కనువుగ దాఁటుచుం జెలఁగి యాడుచుఁ బాడుచు నోలవెట్టుచున్. 537

చ. పండినభూజ మెక్కి పరిపక్వఫలంబులు దించు నొక్కరుం
డుండఁగ వానిఁ ద్రోచి మఱియొక్కఁడు చేకొన వాఁడు వోయి తా
నొండొరుపంటి నెత్తికొని యుద్ధతిఁ బాఱఁగ వానిఁ దాఁకి యా
పం డొకరుండు పుచ్చుకొనఁ బైపడి యొక్కఁడు దాని మ్రింగుచున్. 538

ఉ. ఒక్కనివీఁపుపై కుఱికి యొక్కరుఁ డుండఁగ వానిమూఁపుపై
నొక్కరుఁ డెక్క వానితల నొక్కరుఁ డెక్కఁగ నోలి దొంతులై
దిక్కుల నాడఁగా నొకఁడు తీవ్రత వారలఁ గూలఁ దన్నఁగా
నొక్కఁడు వానిమూఁపులు మహోన్నతి నెక్కుచుఁ జీరుచుం దగన్. 539

చ. ఫలములు దించుఁ దేనియలు పైపయిఁ ద్రావుచుఁ బుప్పగుచ్ఛముల్
దులుచుచుఁ గాయ లెల్ల వడి డొల్లఁగ వ్రేయుచు లేఁజిగుళ్లు నా
కులు వెరఁ జాడి త్రుంచుచును గొమ్మలు దక్క సమస్తభూజముల్
బలువిడి గాసిచేసి బహుభంగుల నిట్టులు ద్రుళ్లుచున్నడన్. 540

వ. వనపాలకు లత్యంతకోపాటోపంబునం బఱతెంచి వనచరేంద్రుం డగుసుగ్రీ

వునివన మంతయు నుఱుమాడుచున్నవారనుచు నదలించి తోలుటయును హను
మంతుండు మును పటికిఁ బఱతెంచి పెఱవకుఁడు వలసినట్లు మధురసఫలాదు లనుభ
వింపుఁ డన నంగదుం డట్లు సమ్మతింపఁ గ్రమ్మఱ నవ్వానరులు వనంబుసొచ్చి వనపా
లకుల నఖంబుల వ్రచ్చియుఁ దన్నియుం బొడిచియుం గఱచియు బహువిధంబుల
నొప్పింప వారలు భయంబునం బఱచి దధిముఖున కత్తెఱం గెఱింగింపం గనలి
యుద్ధతిం బొరిగొందు ననుచుఁ గెరలి సాలతాలశిలాయుధు లగువనపాలకులుం
దానును వడిం బఱతెంచి కటంబులు నోష్ఠంబులు నదరఁ గొందఱ జంకించియుఁ
గొందఱ మోఁదియు నాక్రమింపం గినిసి హనుమత్ప్రముఖవానరు లరుగుదేర
నంగదుం డుద్ధతిఁ గోపోద్దీపితముఖుం డగుచు దధిముఖుం బట్టి మొగంబును
మోఁకాళ్లును గూడ నేలం బ్రామిన విసంజ్ఞుం డై తెలిసి తనయనుచరులం గూడు
కొని యతివేగంబున రామలక్ష్మణసహితుం డయి యున్నసుగ్రీవుకడకుం బోయి
దీనాననుండును ముకుళితాంజలియు నగుచు నమ్మువ్వురకు దండప్రణామంబులు
సేసినం జూచి సుగ్రీవుం డి ట్లనియె. 541

క. వెఱవకు లె మ్మెవ్వఁడు ని, న్నెఱుఁగక యిటు నొవ్వఁ జేసె | నీ వది నాతో
నెఱిఁగింపుము నావుడు న, త్తఱి దధిముఖుఁ డల్ల లేచి | తరణిజుతోడన్. 542

క. బలువిడి నంగదహనుమం, తులు మొద లగువృక్షచరులు | దుర్వారితులై
ఫలదళమధుశూన్యముగాఁ, [1]గలమధువన మెల్లఁ జొచ్చి | గాసిలఁ జేయన్.

చ. చని ఫలమూలపుష్పమధు|సంపద లొప్పఁగ వాలినాఁడు త
జ్జనకునినాఁడు నెన్నఁడును | సంచల మొందనియీవనంబు మీ
రనుచితభంగి నేల నుఱు | మాడెద రం చట నానవెట్టఁగా
నను నిటు మోఁది రన్న రవి|నందనుఁ డాత్మ నెఱింగి యి ట్లనున్. 544

క. ధరణిజఁ బొడఁగన నోపును, ధరణీంద్రనిభుండు వాయు|తనయుఁడు లోకో
త్తరుఁ డాతఁడు దక్కఁగ న, య్యరుదుం బని చేసి రాఁగ | నన్యులవశమే. 545

క. జనకజఁ గానకయుండిన, ననుపమతరబుద్ధిమంతు | లంగదముఖ్యుల్
మును దేవాసురులును గది, యనినావన మేల చొత్తు | రంతటిమీఁదన్. 546

క. వన మెల్లఁ బెఱికి దధిముఖ, వనపాలుర నిట్లు సేయ | వచ్చునె భూనం
దనఁ గనుఁగొని ముదమున వ, చ్చిన కతనన్ వార లేమి | చేసినఁ జెల్లన్.

క. అనవుడు లక్ష్మణుఁ డత్తెఱఁ, గినజు నడిగి తెలిసి నిక్క | మిట్టిద యంచున్
జననాయకుండుఁ దానును, ననురాగాంబుధిని నోల | లాడఁగ నంతన్. 548

వ. సుగ్రీవుండు దధిముఖుం గనుంగొని యింక నీ వేమియు వగవకు మంగదాదులు
రామకార్యనిర్వాహకులు గాన మనకు మాననీయులు నీ వింక. 549

చ. జవమున నేఁగి రామవిభు|సన్నిధి కంగదముఖ్యవానర

---

1 గఱచి మధువనంబు సొచ్చి.

ప్రవరులఁ దోడితెమ్ము వనపాలన మీవ యొనర్పు నా మహీ
ధవునకు నర్కపుత్త్రునకుఁ దద్దయు భక్తి నమస్కరించి యు
త్సవమున నేఁగి కేల్మొగిచి సర్వవనాటుల నాదరంబునన్. 550

క. ఇనజుఁడు మిముఁ దోడ్కొని ర, మ్మని ముదమునఁ బనిచెఁ గుమతినయి యే మిమ్ముం
గినిసితి ననుగ్రహింపుఁడు, చనుఁ డంచుం బలుక వారు సంతోషమునన్.

వ. ఆంజనేయపురస్సరంబుగా రామలక్ష్మణసుగ్రీవదర్శనకుతూహలచిత్తు లగుచు.

చ. కమియఁగ నింగికిన్ నెగసి కన్కని మ్రాఁకులఁ గూలఁ ద్రోచుచున్
భ్రమరులు వాఱుచున్ దెసలు వ్రయ్యఁగ నార్చుచు శైలశృంగముల్
దుముకుఁగ వీఁకఁ దన్నుచును ద్రోయదమాలిక లోలిఁ దూల వా
లము లొగిఁ ద్రిప్పుచుం గిలకిలధ్వను లిచ్చుచు వచ్చుచున్నడన్. 553

చ. జనవర చింత వోవిడిచి సమ్మద మందుము వారె వానరుల్
జనకజఁ గన్నవా రగుట సంతస మందుచు వచ్చుచున్నవా
రని యినజుండు వల్క నవ్వు డంగదముఖ్యులు వచ్చి రుత్సవం
బెనయఁగ రామలక్ష్మణమహీంద్రులకన్నులు చల్లసేయుచున్. 554

వ. ఇట్లు వచ్చి రామలక్ష్మణసుగ్రీవులకు నమస్కరించి హనుమంతుం బురస్కరించి
కొని యుండ నఖిలవనచరానుమతి నాంజనేయుం డి ట్లనియె. 555

క. కనుగొంటి సీత సేమం,బున నున్నది మిమ్ము భావమున నిడికొని వా
కున రామ రామ నృప యం,చును వెస మీరాక కెదురుచూచుచు నెపుడున్.

ఆ. వఱపు దాఁకి యున్నవల్లికై వడి వాడి, బాలచంద్రరేఖపగిది డస్సి
మధుపకలితపుష్పమాలికగతి మాసి, వసుమతీతనూజ వగలఁ బొగులు. 557

క. మనమున మీపైఁ గూర్మియుఁ, గనుఁగవ బాష్పములు మేనఁ గార్శ్యంబును జె
క్కునఁ గెంగేలును వదనం,బున దైన్యముఁ బాయ దెపుడు భూమిజ కధిపా.

క. ధరణిసుత యేకవేణీ, ధరయును నుపవాసకృశయుఁ దతఘోరతపో
నిరతయు భూశయనయు నై, పరితాపముఁ బొందు దైత్యభామలనడుమన్.

వ. అని విన్నవించి దేవా మీరు సుగ్రీవుతో సఖ్యంబు సేయుటయు మీగుణచరిత్రం
బులు శుభలక్షణంబులు నెల్లవిశేషంబులు వినిపింప నట్టికేలకు నమ్మిన
యజ్జనకతనయకు మీ రొసంగినభద్రముద్రిక యిచ్చిన నక్కునం జేర్చి శోకింప
మెల్లనఁ గొంతదడవున కేను బోధింపం దెలివి నొంది తనకుచాంతరగతకాకనఖ
రేఖలును నరసత మీరు నించినగండస్థలమనశ్శిలాపత్త్రరేఖలును దలఁపింపు మ
నియె మఱియు లక్ష్మణసుగ్రీవాదులకుశలం బడిగె మాఁడవమాసంబునఁ బ్రాణం
బులు నిలుప లే ననుచు మిమ్ము వేగం గొని ర మ్మని పలికె నని పలికి. 560

క. ప్రేమం గొంగునఁ బదిలము,గా ముడిచినదివ్యరత్నగణఖచితం బా
భూమీసుత యిచ్చినచూ, డామణి యిదె యనుచు రుచు లడర నిచ్చుటయున్.

—హనుమంతుఁడు సీత యిచ్చినశిరోరత్నము రామున కిచ్చుట.—

క. భూరిప్రభ నొప్పారెడు, నారత్నము నల్లఁ గేల నక్కున నిడికొం
చారాముం డనుజుండు మ, హారోదనము లొగిఁ జేసి రధికాతురతన్. 562

వ. అప్పుడు సుగ్రీవాదులు బోధింప నెట్టకేలకు శోకం బుడిగి రామచంద్రుం డిట్లనియె.

క. ఏదెసఁ జూచిన నాదెస, నాదృష్టికిఁ దాన యగుచు నామది నెపుడున్
వైదేహి పాయ దొండెడ, వైదేహిం గంటి మనుట వాదో నిజమో. 564

క. మును నిమిషాంతరమును సై, పనిమత్ప్రియ జలధిశైలబహుళాంతర యై
నను నెట్టు పాసి యున్నది, ఘనతరవిరహాగ్నిచేతఁ గ్రాఁగుచు నకటా. 565

క. జనకసుతఁ బాసి నిలువవు, దనువునఁ బ్రాణములు నాకుఁ దడయక యింకన్
జనకసుత యున్నచోటికి, ననుఁ గొని చని వగలు మాన్పు నగచరవర్యా. 566

వ. అనుచుం బ్రలాపించురామచంద్రు నూరార్చి హనుమంతుం డిట్లనియె. 567

క. అర్ణవము దాఁటి బహుభుజ, పూర్ణం బగుపంక్తికంఠుఁ బొరిగొని జగముల్
వర్ణనసేయఁగ నీవర, వర్ణిని గొని తేరఁ బోవవలయు నరేంద్రా. 568

క. అని పలికి జలధి దాఁటిన, తనవిక్రమ మాది గాఁగఁ దగువృత్తాంతం
బును సీతావృత్తాంతము, విన సర్వముఁ జెప్పె రామవిభుతో వెలయన్. 569

క. సురతరుణీకోమలతర, కరసరసిజపీడ్యమానకమనీయభవ
చ్చరణసరోరుహసేవా, కరణచణప్రమథనాథ గౌరీనాథా. 570

మాలి. నవనభుగభినంద్యా సర్వలోకైకవంద్యా
రవిశశిశిఖనేత్రా రమ్యరామార్ధగాత్రా
భువననివహనేతా భుక్తిముక్తిప్రదాతా
ప్రవిమలగుణసంగా భవ్యకోటీరగంగా. 571

గద్యము. ఇది శ్రీమదష్టభాషాకవిమిత్ర కులపవిత్ర భాస్కరసత్కవిపుత్ర మల్లికార్జునభట్టప్రణీతం బైన శ్రీమద్రామాయణమహాకావ్యంబునందు సుందరకాండము సర్వంబు నేకాశ్వాసము. 572

శ్రీ ర స్తు.

భాస్కర రామాయణము.

యుద్ధకాండము.

కర కరుణారుచిరవి
లోకనలీలావికాసకేలోల విపశ్చి
ల్లోకవివేకకలాశి
లోకుశలా మేరుధీర సాహిణిమారా. 1

వ. ఇట్లు హనుమంతుండు సీతావృత్తాంతం బెఱింగించుటకు హర్షవిషాదంబులు మనం
బునం బెనంగొనుచుండ రఘువరుం డిట్లనియె. 2

క. వినతాసుతునకుఁ బవనున,కును నితనికిఁ దక్క నొరులకుం జెల్లునె మున్
వననిధిని దాఁటి యవ్వలి,పని మఱి యెవ్వాఁడు దీర్చెఁ బావని దక్కన్. 3

ఉ. ఉత్తముఁ డేలుతేనిపని యొక్కరుఁ డయ్యును జేయు మధ్యముం
డత్తి యొనర్చుఁ గొఁడు గలయప్పుడు చాలియు నీచుఁ డెప్పుడుం
జిత్తము సేయఁ డత్తెఱఁగు సేయుటకై యసహాయశూరుఁ డ
త్యుత్తమభృత్యుఁ డీకపికులోత్తముఁ బోలుదు రెట్టు లెవ్వరున్. 4

వ. అని మఱియు రఘువరుం డాంజనేయుం గనుంగొని. 5

క. తమ్ముఁడ విను మేనును నా,తమ్ముఁడు లక్ష్మణుఁడు నీకతమ్మునఁ గాదే
క్రమ్మఱఁ గలుగుట రఘువం,శ మ్మిట రక్షింప నీక చనియె మహాత్మా. 6

క. ఉపకృతమతి నీకుం బ్ర,త్యుపకారము సేయ నెద్దియుం గల్గమి నీ
యుపగూహనంబు గైకొను, కపికుంజర యనుచుఁ దిగిచి కౌఁగిటఁ జేర్చెన్.

వ. ఇట్లు గారవించి సమీరకుమారా నీవు సీతావృత్తాంతం బెఱింగించుటకు సంతో
షంబును గడలిఁ గడచు తెఱం గెట్లు చెప్పెదో యనువిచారంబును బొడము
చున్న దనుచుఁ గొండొకసేపు డోలాయమానమానసుం డగుటయుం జూచి
సుగ్రీవుం డిట్లనియె. 8

శా. మాత్సర్యంబున నిమ్మహాకపివరుల్ మా తెందు లేకున్నవా
రుత్సాహంబున సేతుబంధమున కుద్యోగింతు గా కింక భూ
భృత్సింహుం డగునీకుఁ జింత దగునే పెల్లివు విల్లందికుం
భత్సంరంభము సూపినన్ నిలుతురే బ్రహ్మాదులుం బోరులన్. 9

క. క్షత్రియుఁడు మందుఁడైన ధ,రిత్రీప్రజ లోట చెడి చరింతురు జగదే

క త్రాణపరాయణ వినుఁ, శత్రులు భీతిల్ల నలుక నమకొల్పు మదిన్. 10
క. చిచ్చు చొరుఁ డన్న నురవడిఁ, జొచ్చెద మమరారిపురము సొచ్చెద మరులం
దెచ్చెదము దీనదశ కిటఁ, దెచ్చెద మవలీల దేవ దేవరదేవిన్. 11
క. ఓలిం దోఁచుచు నున్నవి, మేలుగ నెల్లెడల బహునిమిత్తంబులు భూ
పాల జయ మవశ్యము నీ, పాలిద నిక్కంబు లంకపై విడియు మికన్. 12
వ. అనిన విని నరేశ్వరుం డవ్వానరేశ్వరువాక్యంబుల కలరుచుఁ బవనతనయు
నుపలక్షించి. 13
ఆ. వరము వడసి యైన శరము ప్రయోగించి, వట్టఁజేసి యైనఁ గట్టి యైన
వనధి దాఁట నెట్లు వచ్చుఁబో దుర్గంబు, తెఱఁగు చెప్పు నాకుఁ దెలియ ననుడు.
శా. ప్రాకారంబు లగడ్త లట్టడులు యంత్రవ్రాతముల్ వప్రముల్
వాకిళ్లాయుధసంపదల్ గజము లశ్వంబుల్ రథంబుల్ భటా
నీకంబుల్ బహుకేతనాదులు మదిన్ నిర్మించిన ట్లుండు భూ
నాకం బప్పుర మేకొ యంతయును గానంబట్ట దెప్పట్టునన్. 15
ఉ. ఎక్కడఁ జూచినం బుడమి యీనెనొకో యన వేలు లక్షలుం
బెక్కుఁ గోటులుం గలిగి భీకరభంగులఁ గ్రొవ్వు లారఁగా
నుక్కునఁ దీరిన ట్లమరు నుగ్రపుమేనులయాతుధాను లొ
క్కొక్కని మెచ్చనట్టిభటు లుండుదు రొక్కొకవానివాకిటన్. 16
వ. మఱియు నన్నగరంబు పడమటివాకిటఁ గరాళశూలహస్తులై నపౌలస్త్యులు పది
వేవురును దక్షిణోత్తరద్వారంబులఁ జతురంగబలసమేతులై యొక్కొక్కలక్ష
యుం దూర్పుగవనిఁ జర్మకృపాణపాణులు పదిలక్షలును మధ్యమస్కంధంబున
సింధురబంధురం బగుసైన్యంబులో ననేకసహస్రంబులు నుండుదు రట్లున్న నేమి
మనయంగదమైందద్వివిదపనసనలనీలజాంబవంతులు కడంకం గడంగి లంకఁ ద్రికూ
టాచలంబులోన పెఱికి పేటాడం జాలుదురు దేవరసామర్థ్యంబు దలంప నది
యేమిదుర్గమంబు తగినముహూర్తంబునఁ బ్రయాణంబు సేయుదు గాక యని
హనుమంతుండు విన్నవించిన నన్నరేంద్రుం డినతనయుం గనుంగొని. 17
తే. నేఁడు రెండవఫల్గుని నిందురిక్క, గగనమణి నభోమధ్యంబు గదిసినాఁడు
నామనంబును నలరెడు నీముహూర్త, మొప్పు నిప్పుడు కదలిన నోడుదు రిపుల.
క. నలులక్షకపులతో ని, బ్బలములకును దెరువు వెట్టఁ బనుపుము నానా
ఫలమూలమధూదకములు, గలకందువ లరసి గమనకౌతుక మొప్పన్. 19

—రాముఁడు వానరబలంబుతోడ లంకకుఁ బ్రయాణ మగుట.—

వ. మఱియుం దగువారి వలయునెడల నడవ సేనానాయకుల నియోగింపు మనిన
నట్లు చేసి యతండు ప్రార్థించినం బార్థివనందనులు పవననందనవాలినందనుల
నెక్కి యైరావణసార్వభౌమాధిరోహణంబులు సేసినత్రిదశేంద్రకిన్నరేంద్రులతె

అంగున మొఱసి రప్పుడు తమతమసైన్యంబులతో గజగవయగవాక్షు లబ్బలంబు
ముండటను వృషభుండు వలపటను గంధమాదనుండు దాపట ననేకభల్లూక
యూథంబులతో సుషేణవేగదర్శిజాంబవంతులు సుగ్రీవపురస్సరంబుగా నడుమను
ముందఱ మైందద్వివిదాదులును బలసి కొలువ రఘువీరునగ్రభాగంబున వలీము
ఖులు పదికోట్లతో శతవలియును బిఱుంద నూఱేసికోట్లతో నతిబలార్కపనస
కేసరు లొక్కొక్క చెంగటను బొలిచిరి భరతదరీముఖజంఘుప్రజంఘులు బరవ
సంబు సేయునెలుంగులఁ జెలంగుచు నీలప్రయత్నంబునం గడంగి నడవం దొడంగి
రాసమయంబున. 20

చ. దిగిభము లొల్లఁ దూల జగతీతల మల్లలనాడ నాదిప
న్నగ మద్రువంగఁ దద్బహుఫణామణిఘట్టనఁ గూర్మరాజువె
న్నగల మహాట్టహాసముల నార్పుల దిక్కులు వ్రయ్య నొక్కపె
ట్టుగ నడవం దొడంగిరి కఠోరతరోద్ధతు లొప్ప నయ్యెడన్. 21

ఆ. అడవి చాఁపకట్టు వడి నుగ్గునూచమై, బయలుగాఁగ ధూళి [1]బయలప్రోఁగ
నడరి మన్ను మిన్ను నగచరు లిట్టట్టు, తిరుగ వైచినట్టితెఱఁగు దోఁచె. 22

ఆ. సేతుబంధనంబు సేయునంతకమున్న, జలధిపట్టు నవనితలము సేయ
నెగసె ననఁగ మఱియు నిగుడుచు ముంగలి, బలసముత్థరేణుపటలి యడరె.

ఆ. సీత నట్లుపేతు సేసి మిన్నక యున్క, నఖిలభూతములకు నధిపునల్కఁ
బట్టపగలు నింగి పడియె నా సేనార,జాంధకార మడర నపుడు కపులు. 24

చ. మదమునఁ దూఱి పాఱి పెనుమ్రాఁకులఁ బ్రాఁకుదు రిట్టునట్టు దాఁ
టుదురు లతాంతగుచ్ఛములు దుల్తురు ముందటిగండశైలముల్
పదములఁ బాఱఁ జిమ్ముదురు ప్రాంతమహీరుహశాఖలం బెనం
గుదు రొగి నుప్పరం బెగసి కూలఁగ దాఁతురు శైలశృంగముల్. 25

క. ఒక రొకరిమూఁపు లెక్కుదు, రొకనిపయిం ద్రొతు రొకని నొక్కఁడు దినుపం
డొకఁ డొడిసికొనఁగ నడుమన,యొకఁడది పడ నడువ నదియు నొక్కఁడ మ్రింగున్.

ఉ. పండినభూజముల్ పెఱికి పట్టి ఫలంబులు దించు నన్యుఁ డ
ప్పండులు వేఁడినం దనదు పం డ్లిగిలించు నొకం డొకండు చే
పం డటు చూప వాఁడు కరపల్లవ మల్లనఁ జాఁప మ్రింగి బ్ర
హ్మాండముఁబోలె నున్నతసయంగిలిఁ జూపుచుఁ బోయెఁ బొమ్మనున్. 27

వ. ఇత్తెఱంగునం దమజాతిచేష్టితంబుల దాశరథుల కింపొదవింప నెడనెడ మధుర
ఫలాదు లుపయోగించుచు నడచి సహ్యమలయాచలంబులు గడచి మహేంద్ర
మహీధరాధిరోహణంబు సేసి యనతిదూరంబున. 28

మహాస్రగ్ధర. కని రారాజన్యు లభ్రంకషబహులహరీఘట్టనోద్ధూతఫేనం

---

1 బయలు మ్రింగ.

బును గంభీరాతిఘోరాద్భుతరవబధిరీభూతరోదోంతరంబుఁ
ఘననక్రగ్రాహదర్వీకరమకరమహాకచ్ఛపానేకమీనం
బును జూడారంగరంగదుద్భువనపవనభుగ్భూనభోంతర్ధి వార్ధిన్. 29

వ. కని తదీయం బైనమహామహిమంబు గొనియాడుచుం జేర నరిగి నానాతరులతా
కుంజపుంజంబులం బొల్చువేలావనంబున విడిసి రప్పుడు. 30

సీ. పృథులహంసంబులు పెన్నురువులభంగి, వఱల వాలములు ప్రవాళలతల
కై వడిఁ జెలువార ఘనబాహుశాఖలు, బహుళవీచీపరంపరలకరణి
విలసిల్ల నుద్భటవీరసంచారముల్, కుటిలతరగ్రాహఘోరగతుల
చాడ్పున నొప్పార సందడి[1]పలుకుల, యులి వఖండధ్వనియోజ నిగుడ
వివిధవాహినీసంగతి వెలయ వినజు
నాజ్ఞ చెలియలికట్టయై యడర రామ
చంద్రునుదయ ముదంచితోత్సవముఁ జేయ
నొప్పెఁ [2]గపిబలోదధి వార్ధి కుద్ది యగుచు. 31

వ. తదనంతరంబ. 32

ఆ. జానకీవియోగసాగరమగ్నుఁ డై, రామచంద్రుఁ డుండఁ గా మనోజ్ఞ
భంగి నింకఁ దగునె పద్మినీభోగ మ, న్నట్లు గ్రుంకె నర్కుఁ డపరజలధి. 33

తే. ఇనతురంగరింఖాహతి నెసఁగునస్త, శైలధాతుశిలోద్ధూతధూళిపటల
మనఁగ నపరదిశాభాగమునకు వింత, చెలువు సేయుచు నెఱసంజ పొలుపుమిగిలె.

క. భూపాలకపరమేశ్వరు, కోపానలకీల లంటికొని కమలినలం
శాపతికీర్తియొకో యని, రూపింపఁగఁ [3]జీకువాలు గ్రోఁడసి నిండెన్. 35

క. వనచరనాయకసంఖ్యకు, వనజభవుఁడు బొట్టు లిడుచు వచ్చె నొకో నాఁ
గనదురుదీప్తుల గగనం,బున నొక్కఁడొకండ తోఁచెఁ బొడిఁ దారకముల్.

శా. గంగాతుంగతరంగపాండురమయూఖశ్రేణిని శ్రేణికా
భంగిన్ నింగికి నబ్ధికిన్ నడుమఁ బైపై నొప్పఁ బ్రాగ్భూమిభృ
చ్ఛృంగాగ్రంబు నలంకరించె సితరోచిర్మండలం బభ్రమా
తంగోదంచితకుందకందుకముచందం బొందిరమ్యాకృతిన్. 37

క. వెడవిలుతుకీర్తిజాలము, వడువునఁ జంద్రాతపంబు వాలుటయును ము
న్నడుకెత్తినడెందముతో, వడఁకాడెదుధైర్య మెడల వగలఁ బొగులుచున్.

వ. కౌసల్యానందనుండు సుమిత్రానందనున కిట్లనియె. 39

ఉ. రక్కసుచేతఁ బట్టువడి రాజనిభానన యేఁగునప్పు డే
దిక్కన నాస లేమి నలుదిక్కులుఁ జూచుచు భీతి నాథ నీ
వెక్కడఁ జిక్కి తంచు నెలుఁగెత్తి పొరింబొరి నన్నుఁ జీరుచుం

1 పలుకుల, య్యుదధిచండధ్వని. 2 గపిబలం బుదధికి నుద్ది యగుచు. 3 చీకువాయ.

బెక్కుదెఱంగులన్ వగలపెల్లునఁ దూలుచు నెట్టు లుండెనో. 40

ఉ. ఏ జనకాత్మజన్ దశరథేశ్వరుకోడల రామభార్యఁ జం
డోజనులార యడ్డపడ రోసురలార సురారి కంచు నం
భోజదళాక్షి శైలవనభూములు దాఁటుచు భీతి నేఁగుచో
నీజలరాశిఁ జూచి మది నెంత దలంకెనొ యేమి సేయుదున్. 41

సీ. వననిధి బంధించి చని లంక భేదించి, రాక్షసాధముపెన్నురంబు రయము
మెఱయనందండ క్రొమ్మెఱుఁగునారసముల, గ్రుచ్చియచ్చెరువారఁ గులిశఘోర
భల్లపరంపరల్ పరఁగించి ధనురాది, సాధనప్రకరంబు చక్కుచేసి
చేతులు ఖండించి శిరములు దునుమాడి, వెస వానిశోణితవృష్టిచేతఁ
బుత్రిపెసకుఁ బొగులు భూదేవియుడు కార్చి, తీవఁబోఁడి నెపుడు దెత్తునొక్కొ
చంద్రవదనవదనచంద్రిక నెన్నఁడు, దృక్చకోరతృష్ణఁ దీర్తునొక్కొ. 42

క. తోయధివీచులకు నిశా, నాయకరోచులకు నడుమ నాతను వున్నం
గాయజతాపం బాఱుఁ జు, మీ యటఁ గొనిపొమ్ము నను సుమిత్రాపుత్రా. 43

వ. అని పల్కి పురోభాగంబున. 44

క. వలరాజు ఖడ్గపుత్రిక, జళిపించిన తెఱఁగు దోఁపఁ జారులతాకో
మలపల్లవములు పొరిఁబొరిఁ, జలియించుటఁ జేసి విరహచకితుం డగుచున్. 45

క. మందానిలంబ నాపైఁ, బొందుగ సతిమీఁదఁ బొలసి పొలయుము నీచే
నొందుదుఁ దత్తనుసంగతి, చందురునం దట్లు దృష్టిసంగతి గలుగున్. 46

క. అని [1]కమ్మగాలిపొలపం, బునఁ దాలిమి దూలి పోవఁ బొవులుచు నున్నం
గని యవ్విభునుచితోక్తుల, ననుజుఁడు బోధించె నంత నక్కడ లంకన్. 47

—❁ రావణుండు మంత్రులతో మంత్రాలోచనము సేయుట. ❁—

తే. వాసవారాతి వేగులవారివలన, దాశరథులవృత్తాంత మంతయు నెఱింగి
పవనసుతుచేత నగ్గినపరిభవంబు, దలఁచికొనుచు నాస్థానంబు గలయఁ జూచి.

చ. ఒకకపి సాగరంబు కడు నుగ్రరయంబున దాఁటి వచ్చి స్రు
క్కక వన ముద్ధతిం బెఱికి కావలి యున్ననిశాటకోటి న
ఱకుఁ బరిమార్చి మత్పురముఁ గాలిచి క్రమ్మఱ నేఁగె లెక్కసే
యక హరిసేనతో విడిసి రంబుధి దాఁటఁగ నిప్డు రాఘవుల్. 49

ఉ. ఆవసుధేశు లింక మకరాలయ మేగతి నైన దాఁటి సు
గ్రీవపురస్సరంబుగ నొకగిన్ నడతెంతురు తప్ప దాహవం
బేవెర వాచరించిన జయింతుము చెప్పుఁడు మీరు నీతివి
ద్యావిదులుం దలంపఁ బరమాప్తులు నా కని పల్కి వెండియున్. 50

---

1 కమ్మదావిపొలపంబున.

తే. అఖిలసమ్మతిఁ గావించునదియు బహువి
చారములు దోఁప నం దొక్కసరణి నడపు
నదియు నాఁ గాదు నాఁ జేయునదియు నివ్వి
ధంబు లుత్తమమధ్యమాధమము లండ్రు. 51

ఆ. కాన మంత్రు లొక్కకార్య మందఱుఁ గూడి, నిశ్చయింపఁ డంబునిధిగడాక
మున్న రిపుల గెలిచి మూఁడులోకంబుల, కళుకు పుట్టఁజేయవలయు ననిన.

చ. కొలువున నున్నరక్కసులు ఘోరతరోద్ధతు లొప్ప ఖడ్గరో
చులు నిగిడించుచుం గనలుచూడ్కుల నొక్కట విస్ఫులింగముల్
వెలువడ భీకరభ్రుకుటివీచులు వీరరసాబ్ధికట్టపైఁ
బొలసినభంగి ఫాలములఁ బొల్పుగ నిట్లని రాసురారితోన్. 53

శా. లీలం గొంటి కుబేరుపుష్పకము బల్మిన్ గిట్టి [1]మువ్వెట్టులం
దూలం దోలితి వాసవాదిసురులన్ దోర్దండకండూతికై
కైలాసాచల మెత్తితివి విధమునన్ గర్వంబు సర్వంకషం
బై లోకంబులఁ జెల్ల నీ కొకఁ డసాధ్యం బెద్ది లంకేశ్వరా. 54

వ. అదియునుం గాక. 55

సీ. మయుఁడు బాహావిక్రమము చూచి తనకూఁతుఁ, దెచ్చి నీపట్టంపుదేవిఁ జేసె
జతురంగసహితులై సరిఁ బోరి వరుణాదు, లే పఱి నీవెట్టి కియ్యకొనిరి
పాతాళలోకంబుపైఁ జన్న వచ్చి ప,న్నగరాజు నీశరణంబు గనియె
నడరి కాంభీనసేయాదిదానవు లాహ,వక్రీడ కోడి నీవారలైరి
కాలదండభయంకరగతి నడంచు,నపుడు మృత్యువు నీయట్టహాసమునకు
బెగడె మఱియు నీచేఁ బడ్డబిరుదుమగల,లోనఁ గడిమి నెవ్వీరుఁ బోలుదురువీరు.

వ. అని పల్కి సభామధ్యంబునం గుటిలభ్రూకుటిదుర్నిరీక్ష్యుం డగుచుఁ గనలు నింద్ర
జిత్తుం గనుంగొని. 57

మ. జగదాభీలుఁడు మేఘనాదుఁడు మహాసామగ్రి మాహేశ్వరం
బగుయాగం బొనరించి లబ్ధవరుఁడై యస్వప్నసేనార్ణవం
బొగి బాహాద్రి మథించి యెల్లసిరిచే నొప్పారుజంభారిఁ జం
డగతిం బట్టినవాఁడు గాఁడె యితఁ డుండం జింత నీ కేటికిన్. 58

వ. అని వెండియు. 59

చ. పెఱుకుదుమే ఫణీంద్రువిషభీషణదంష్ట్రలు నేలఁ గ్రుంగఁ జే
సెఱుతుమె నింగి మ్రింగుదుమె చండదిశాగజదంతకాండము
ల్విఱుతుమె వారిధుల్ పుడిసిలింతుమె మందర మంగుటంబునం
జిఱుముదుమే జగంబు లఱచేతికిఁ దెత్తుమె రాక్షసేశ్వరా. 60

---

1 ముప్పెట్టునన్.

క. నరు లిరువురు గొందఱు వా, నరులం గూడికొని వచ్చి నరభోజనులన్
దురమునఁ జెనకుదురట యీ, యరుదులు వినఁబడియె నిప్పు డమరారాతీ.

వ. అని విజృంభించుసమయంబునఁ బ్రహస్తుం డనుసేనానాయకుం డిట్లనియె. 62

చ. తురగసమాకులంబు రథదుర్గమముం గరిభీకరంబుఁ దో
మరధనురాదిసాధనసమంచితవీరభటోద్భటంబు సొం
పరుదగ నీయనీకము నిరాయుధమైనపదాతిమాత్ర మా
హరిబల మెట్లు హస్తిమశకాంతర మారసి చూడ రెంటికిన్. 63

వ. అదియునుం గాక. 64

చ. అనిమిషదానవాదులకు నాజుల నీదెసఁ దేఱి చూడ రా
దనిన మనుష్యు లెవ్వరు దశానన నీ కది యట్లు లుండె నే
మనఁ గల దిప్డు నీచుఁ డగుమర్కటుఁ డొక్కఁడు వచ్చి లంకఁ గా
ల్చెనఁట జగం బవానరముఁ జేసికదా పదివేలు నైజముల్. 65

వ. ఏము ము న్నేమఱి యున్నతప్పు గల దనిన దుర్ముఖుం డనువాఁ డిట్లనియె. 66

క. తారాపథమున కెగసినఁ, బారావారమునఁ బడినఁ బాతాళము [1]దు
ర్వారగతిఁ బాఱి తూఱిన, బారిసమరి పుత్తుఁ గపులఁ బంపుము నన్నున్. 67

వ. అనిన వజ్రదంష్ట్రుం డనువాఁ డిట్లనియె. 68

మ. పురజిత్కైటభజిద్విరించియుతులై భూపాలు రేతెంచినం
బురదాహం బొనరించి పోయినమరుత్పుత్త్రుండు తొల్మ్రుద్దగాఁ
బరిఘావర్తవజాతవాతహతి సభ్రశ్రేణిఁ దూలించుచుం
బరిమార్తుం బరిపంథికోటి నిది నాపంతంబు లంకేశ్వరా. 69

తే. మఱియుఁ జెప్పెద విను మొకమతము భరతుఁ
డనికి నిటఁ దోడుపుత్తెంచె ననుచుఁ గపట
నరుల మై పోయి బహుసాధనముల వారిఁ
జంపి వచ్చెద మమరారి పంపు మమ్ము. 70

వ. అనినఁ గుంభకర్ణునికొడుకు నికుంభుం డనువాఁ డిట్లనియె. 71

క. సురకంటక విను రణమున, సురగణములతోడఁ గూడ సురపతి నైనం
బొరిగొనియెద నెక్కడివా, నరులున్ గీనరులు నేటినరులున్ గిరులున్. 72

వ. అనిన విని మహాపార్శ్వుండును మహోదరుండును ధూమ్రాక్షుండు నతికాయుం
డును మహాకాయుండు నగ్నికేతుండును రశ్మికేతుండును వజ్రదంష్ట్రుండును సు
ప్తఘ్నుండును సూర్యశత్రుండును నింద్రజిత్తు ననుమహావీరులైనమేటిరక్కసు
లొక్కట లేసి క్రొమ్మెఱుంగు లెగయఁ గైదువు లంకించుచు రావణుం జూచి
యిదె చని యన్నరుల వానరులం దునుముదుము పొడుతుము చెక్కుదుము వ్ర

1 దుర్వారముగఁ దూఱి పాఱిన.

క్కలుసేయుదు మనునివి మొదలగురోషపరుషభీషణభాషణంబులు గ్రందుకొన
నవష్టంభంబునం బలుకుచున్న నెట్టకేనియు వారి వారించి విభీషణుం డి ట్లనియె.

—విభీషణుండు రావణునకు నీతి చెప్పుట.—

క. వినుఁడు నిశాచరు లిందఱు, మనరా జారాజుదేవి మాయోపాయం
బునఁ దెచ్చె నింత సేయం, జనునే యీతప్పు రామచంద్రునితప్పే. 74

శా. ఆదుశ్చారిణి యైనశూర్పణఖ ఘోరాకారదుర్ధర్ష యై
వైదేహిం గని మ్రింగఁ బోక మొదలన్ వా రల్గిరే దానికై
కాదే పూని ఖరుండు పోయి మడిసెన్ గర్వంబునన్ రామునం
దేదీ పేర్కొనఁ దప్పు తప్పు మనయందే పో విచారించినన్. 75

క. తగవును ధర్మముఁ బలికిన, మగతన మది సెడునె వారు మనపంతములం
దెగిరే లేరే మీ ర,య్యగచరుఁ డటు సేయునప్పు డది య ట్లుండెన్. 76

తే. తొలుత మూఁ డుపాయంబులు గొలుపకున్నఁ
దుదిఁ గదా విక్రమోద్యోగ మదియు రిపుఁడు
మత్తుఁ డై యున్న నొరుచేత నొత్తఁబడిన
వీతబలుఁ డైనఁ జను నండ్రు నీతివిదులు. 77

వ. కావున రఘువరుం డప్రమత్తుండును విజిగీషుండు నధికబలసమేతుండు నగుట నెవ్వరికి నజయ్యుం డంతియకాదు ధర్మం బెచటవర్తించు నచటికి జయం బవశ్యంబు నగు నొక్కహనుమంతుండు మనల నెంతలుసేసె నిప్పు డమ్మహాత్మునిం గొల్చి యపారసత్త్వసంపన్ను లై నమేటివనచరవీరు లనేకు లనేకానీకంబులతో నరుగుదెంచినవా రింకను నిత్తెఱంగున వృథావైరంబు దగ దని పెక్కుహేతువులు సూపి చెప్పుచు ముకుళితకరకమలుం డై దశముఖుం గనుంగొని. 78

శా. రక్షోనాయక నిన్ను మమ్ము సచివవ్రాతంబు నీసేనల
న్రక్షింపన్ వల తేని పుచ్చు మరల న్వైదేహి న ట్లేచి యా
జిక్షోణిం దృణకల్పుఁ డై ఖరుఁడు ప్రక్షిప్తోగ్రకీలాదురు
త్ప్రేక్షం బై నరఘుక్షితీశశరవహ్నిం బాటు గం టేకదా. 79

వ. అనిన విని నిశాచరేశ్వరుం డతనినయనిష్ఠురోక్తులు చెవుల కింపుగామి దిగ్గన నాస్థానంబు వెడలి నిజనివాసంబున కరిగె నంత నందఱుం దమతమమందిరంబులకుం జనిరి విభీషణుండు మఱునాఁడు ప్రభాతసమయంబున. 80

ఉ. మంగళతూర్యనాదములు మానుగ మాగధసూతవందివా
క్సంగతమేదురంబు లయి క్రందుకొనం బెనుమంది గల్గి మా
తంగఘటానముత్కటమదద్రవనిర్ఝరపాతపంకిల
ప్రాంగణ మొప్పు నొప్పునమరారిగృహంబున కేఁగి మోసలన్. 81

క. అరదము డిగి చని యభ్యంతరమునఁ దగుమంత్రివరులు దనుఁ గొల్వ మణి

స్ఫురదురుసింహాసనమున, గరిమంబున నున్నయన్నఁ గని మ్రొక్కి తగన్. 82

వ. తన్నియోగంబున నొక్కపసిండిపీఠంబున నుండి కొండొకసేపునకుఁ బ్రసంగంబు దిగిచి యి ట్లనియె. 83

సీ. సీత [1]నీ విటకుఁ దెచ్చినయది మొదలుగా, హోమాగ్ను లపసవ్యధూమ మడర
విస్ఫులింగంబులు వెలువడు చునికిని, నొప్పక హవ్యము లుప్పతిల్లుఁ
బొరిసరీసృపములు పొడముఁ గుండంబుల, నిభములు మదధార లింక వనరుఁ
దురగముల్ గన్నీరు దొరఁగ డిల్లంబులై, యుండును వికిరరోమోద్గమంబు
లశ్వకరికలభాదులయందుఁ గానఁ
బడు గవంకుల వాపోవుఁ బట్టపగలు
మొగి వఱల్లిమహోత్పాతములకు శాంతి
చూడ నద్దేవి మరలఁ బుచ్చుటయ లెస్స. 84

క. ఇత్తెఱఁగు మంత్రు లంత,ర్వృత్తములం గనియుఁ జెప్ప వెఱతురు నీచేఁ
జత్తురు నొత్తురుగాక వి, పత్తియెడం దగదె హితము పలుకం దమకున్. 85

క. అనవుడుఁ గోపంబున ని, ట్లను నాతని కతఁడు వార లమరగణములం
గొనివచ్చిన నేఁ బుత్తునె, జనకజఁ బొమ్మీవు వలదు చక్కటి చెప్పన్. 86

క. రాముఁడునా నవ్వాఁడు సు,త్రాముఁడో వరుణుండొ జముఁడొ ధనదుఁడొ పటుసం
గ్రామక్రీడకు నాతో, నీమాటలు విడువు విడువ నేను మహీజన్. 87

వ. అని పల్కి మందిరద్వారంబు వెలువడి కనకరథాధిరూఢుం డై ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ నరదంబుచుట్టును జర్మకృపాణపాణులును ముందటఁ బిఱుందఁ గెలంకులం బరిఘగదాముద్గర భిండివాలశూలాదిసాధనంబులు కీలాభీలంబులుగా రక్షోవీరు లనేకులు బలసి కొలువ మాతంగతురంగాదుల నెక్కి సేనానాయకులును మంత్రులును జనుదేర నానారుచిరరత్నచిత్రితంబును విశ్వకర్మనిర్మితంబును బహుపిశాచరక్షితంబు నగునాస్థానమండపంబున కేతెంచి మణిఖచితసింహాసనాసీనుం డై మఱియుం దగువారిఁ గొలువారిం బంచి రప్పించి నిజనియోగంబున నందఱు నర్హపీఠంబుల నుల్లసిల్లఁ గొండొకసేపునకు నక్కొలువు గలయం గనుంగొని. 88

తే. నేఁడు మేల్కని చనుదెంచినాఁడు కుంభ, కర్ణుఁ డింతకు మున్నెఱుఁగండు సీత
నేను దెచ్చినయవ్విధమితని కింకఁ, దెలియనంతయు వినిపింపవలయు ననుచు.

క. శూర్పణఖముక్కు పోవుట, దర్పితుఁ డౌఖరుఁడు వడుట ధరణిజఁ దా నా
నేర్పునఁ దెచ్చుట పుర మన,లార్పిత మగుటయును వరుస నంతయుఁ జెప్పెన్.

వ. చెప్పి సభాసదులం గలయం గనుంగొని. 91

క. బృందారకు లింద్రునకును, నిందునకును దారకంబులె ట్టుల నా

1 సీత నీ విచటికిఁ జెఱదెచ్చినదిమొదల్, హోమా.

కుం దలఁప నీనిశాచరు, లందఱు నని పల్కి మఱియు నందఱతోడన్. 92

క. నరులకు వానరులకు సా,గర మెట్లో దాఁటవచ్చుఁ గార్యస్థితు లే
వెరవులొ కా దనఁగా రా, దరుదుగ నొకక్రోఁతి గాదె యంతలు సేసెన్. 93

క. కాన విచారింపుఁడు మన, మేరీతిఁ జరింపవలయు నెన్నివిధములన్
జానకి నటఁ బుచ్చక య,మ్మానవుల జయించు తెఱఁగు మంత్రప్రౌఢిన్. 94

వ. అని పలికి విజృంభించి. 95

మ. నరులే నన్ను జయించువారు మొదలన్ నాలావు మీ రాసురా
సురయుద్ధంబులఁ జూడరే రఘుకులాస్తోకప్రతాపాగ్ని నా
శరవృష్టిం జెడ నాఱిపోవుట మదిన్ సందేహమే చూడుఁడీ
యరుదుం జూపెద నెల్లి నేఁడ ధనురభ్రాడంబరం బొప్పగన్. 96

వ. అనిన విని కుంభకర్ణుం డి ట్లనియె. 97

శా. సీతం దెచ్చితి కార్యవేది వయి నీచే మున్ను సర్వంబు ని
ర్ణీతం బైనది యింక నేల చెపుమా నీకేవిచారంబు నీ
నీతిజ్ఞుల్ మును గాఁగ రాఘవధనుర్నిర్ముక్తనిర్ఘాతసం
ఘాతక్రూరశిలీముఖాగ్నిఁ బడి మ్రగ్గం బోదు గా కే మనన్. 98

తే. నీతిపథమునఁ గార్యంబు నిశ్చయించి, తగవు దప్పక సేయునతండు మీఁద
నిడుమఁ బొందఁడు ధర్మంబు విడిచి చొప్పు,దప్పి కావించునతఁడు సంతాపమొందు.

క. మొదల విచారింపక చే,యుదు రది తుది నొప్పకున్న ను క్కడఁగి ముదుం
గుదురు విను తులువ లప్పను, లొదవక చెడు [1]బూడ్ద నిడినహుతములకరణిన్.

ఆ. ఎఱుక లేక చపలుఁ డేవంకఁ దిగిచిన, నల్పమతులు వాని ననుసరింతు
రొక్కకొంగ పాఱ నున్నకొంగలు గూడ, నెగసి పాఱు చునికి తగవు గాదె.

వ. అదియునుం గాక. 102

తే. [2](ఆదిమధ్యాంతరహితుఁ డై నట్టివిష్ణుఁ
డసురకులవధార్థం బిట్టు లవతరించె
రవికులాంబుధిసోముఁ డై రామచంద్రుఁ
డురుబలుఁడు గాని సామాన్యనరుఁడు గాఁడు. 103

క. ఈవిధమున మును నారదు,చే వింటిం బంక్తికంఠ సీతను మరలన్
భూవిభునకు నర్పింపు శు,భావహ మయ్యెడిని మనకు నమరారాతీ. 104

వ. అనిన విని పదిమొగంబులు జేవుఱింప నున్నదశగ్రీవుకోపరసభావం బెఱింగి
మఱి యొక్కింతసేపునకుఁ గుంభకర్ణుం డి ట్లనియె). 105

శా. ఇం కీమాటలకుం బ్రయోజనము లే దీజీవనం బేటికిన్
లంకాదాహము విన్ననాయలుక యెన్నం బాఱు న ట్లుండె నా

1 బూది నిడిన. 2 ఈకుండలీకరణములోనిది కొన్నిప్రతులం గానిపింపదు.

హుంకారంబు సహింప నెవ్వఁడు గలం డుగ్రాహవక్రీడలం
గింకన్ గిట్టి వధింతు రాఘవుల సుగ్రీవాదులన్ మ్రింగుదున్. 106

ఆ. దాశరథులు సమరతలమునఁ జంద్రార్కు, లైన ననలవరుణు లైన ధనద
పవను లైన నాదుపరిఘుంబుపాలు గాఁ, గలరు గాక గెలువఁ గలరె నన్ను.

వ. అనిన నతనిపార్శ్వంబున నున్నమహాపార్శ్వుం డన్నిశాచరేశ్వరున కిట్లనియె.

ఆ. కాన జున్ను రేఁచి తేనియ సమకొన్నఁ, గ్రోలకున్నవాఁడు బేల గాఁడె
యువిదఁ దెచ్చి యూర కుండుదురే తామ్ర,చూడకేళి కింకఁ జొత్తుగాక.

ఉ. నిండిననీమనోరథము నేఁడు ఫలించినఁ జాలు మీఁద న
వ్వాం డని నిన్ను నోర్వఁ గలవాఁడు బలాధికుఁ డైనకుంభక
ర్ణుండును మేఘనాదుఁడుఁ గనుంగొన వజ్రము కేలఁ గ్రాల నా
ఖండలుఁ డెత్తివచ్చిన నఖండమదోద్ధతు లేన చూపెగన్. 110

క. కార్యం బిప్పుడు మనకుం, దుర్యోపాయంబ యున్నత్రోవలు బాహా
వీర్యవిరుద్ధము లవి జయ,ధుర్యులు గైకొనరు గాన దొడరుద మనికిన్. 111

వ. అనిన నతనిపలుకులకు సంతోషించి దశకంధరుం డిట్లనియె. 112

చ. కల దొకగోప్య మంబురుహగర్భుని గొల్వఁ జనంగఁ బుంజిక
స్థల యనునచ్చరం దగవు దప్పి రమించితి నొల్ల నాఁగ న
న్నలువయు నంత నంతయు మనంబునఁ గాంచి శపించె నన్ను న
న్యలలన బల్మిఁ బట్టికొనినఁ నష్ట శిరంబులు వ్రయ్య లై పడన్. 113

వ. అది కారణంబుగా నత్తెఱం గలవడదు రాఘవులం జంపినవెనుక నొకవిధంబునఁ
గోర్కి సఫలం బయ్యెడుఁ గాక నాకొలంది వా రెఱుంగరు గుహాంతరంబున
నిద్రించుకంఠీరవంబు మేలుకనుపం జనుదెంచు (చున్నభద్రదంతావళంబులుం
బోలె వచ్చు)చున్నా రని పలికి వెండియు. 114

ఉ. మింటికి మంటికిన్ నడుమ మిక్కుట మై దెస లెల్ల నొక్కపె
ట్టంటికొనం బ్లవంగకులభావలి మున్నగ నాశరాగ్నిక్రొ
మ్మంటలచేత రాముఁ డనుమత్తగజేంద్రము నేర్చి పుచ్చి ని
ష్కంటకలీల నత్తరుణిఁ గైకొని యేలెద ముజ్జగంబులన్. 115

వ. అనినం గుపితమానసుం డగుచు విభీషణుం డిట్లనియె. 116

మ. తగవే రజ్జులు నేఁడు నీదగుమహాస్థానంబులో నింతటం
బగవా రక్కడ స్రుక్కరే మనమహాపార్శ్వాదివీరోత్తము
ల్మిగులం బంతము లాడి తప్పదరె నిల్చెం బొమ్ము రారామునా
శుగవేగంబును వాలితమ్ముఁ డగునాసుగ్రీవుదోర్గర్వమున్. 117

వ. అనినఁ బ్రహస్తుం డతనిం గనుంగొని. 118

ఆ. వీరధర్మ మిట్లు విడిచి విభీషణ, రాజు నెదుట దాశరథులఁ బొగడఁ

బాడి యగున క్రోధి బ్రహ్మరాక్షసుఁ జేయ, వచ్చినాఁడ వెంత వారు వారు.

మ. అవనీనాథులరక్తపూరములు ముస్నాపోశనం బెత్తి జాం
బవదాదిత్యతనూభవప్రభృతులం బ్రాణాహుతుల్ చేసి యు
న్నవనౌకంబుల మ్రేచి మ్రింగి పిదపన్ బ్రహ్మాండభాండంబు బి
ట్టవియం ద్రేఁపక కుంభకర్ణుఁడు సనం డాఁకొన్నవాఁ డెంతయున్. 120

ఆ. ఇతనియంతదాఁక నెవ్వాఁడు రానిచ్చు, నొక్కఁ డొకఁడ వారి నుక్కడంపఁ
జాలియున్నవారు సమర్థులై యాతు,ధాను లొక్క నీవు దక్క వినుము.

వ. అనినఁ గుంభకర్ణానుజుండు కోపరక్తాననుం డగుచు నతనిం గనుంగొని. 122

మ. మగమాటల్ మన కేల నాఁ డలహనూమంతుండు లంకాపురం
బెగువం గాల్పఁగ నెందుఁ బోయితిమి నేఁ డెవ్వండు లజ్జింపఁ డే
తగవుం జెప్పఁడు సీతఁ బుచ్చు మనఁ డాధాత్రీశునుల్కాసమా
శుగవేగంబు దలంపఁ డింక నిదియుం జూడంగ నౌ నాజులన్. 12[illegible]

వ. అనిన నింద్రజిత్తు కర్ణశూలంబు లగునప్పలుకులకుం గనలి యి ట్లనియె. 124

క. పిఱికితన మెచట నలవడఁ, గఱచితొకో పగఱ నింతగాఁ జేసి మముం
వెఱపించె దిచటఁ గొందఱు, వెఱతురె నినుబోఁటివారె వీ రెవ్వారున్. 125

క. నాకముపై నేఁగి సురా,నీకంబులఁ దోలి యింద్రునిం జెఱదేనే
లోక మెఱుంగఁగఁ బ్రార్థన, వేకైకొని బ్రహ్మకొఱకు విడువని పిదపన్. 126

చ. అనిమొన దేవదానవసహస్రము లొక్కటఁ గూడి వచ్చినం
దునుమఁగఁ జాలు నావిపులదోర్బలలీలల కెవ్వఁ డోపు న
ప్పను లటు లుండనిమ్ము శలభంబులకై వడి మద్వరూథినీ
వనశిఖిపాలుగా రిపులు వత్తురు గా కిటు జంకె లేటికిన్. 127

తే. బలిమి మూఁడులోకంబులు గెలిచి దివిజ,సిద్ధయక్షాదికాంతలఁ జెఱలుగొన్న
యట్టిదశకంఠుతమ్ముఁడ వైననీకు, నీయధీరోక్తు లిటు నోరి కెట్లు వచ్చె.

సీ. నావుడు నమ్మేఘనాదున కతఁ డిట్టు, లను నీతికోవిదు లల్పు మూర్ఖు
బహుభాషి నుత్సుకు బాలు రహస్యంపుఁ,గార్యంబునప్పుడు గదియ నీక
నిరసింతు రెప్పుడు నీబుద్ధి యెంతయు, నవగుణంబుల కెల్ల నాలయంబు
గావున నీ వున్నకడ మంత్ర మూహించు,నీరాజు నేర్పున కేమికొఱఁత
పుత్రరూపంబు గైకొని పుట్టినట్టి, పగతుఁడవు గాక హితుఁడవే పతికి నిట్లు
తగవు వినఁజాల కేల మీతండ్రియట్ల, చిటిలిపడుచున్నవాఁడవు చెడఁ దలంచి.

తే. సురవరుఁడు గాఁడు కిన్నరేశ్వరుఁడుఁ గాఁడు
పావకుఁడు గాఁడు పితృలోకపతియుఁ గాఁడు
ఆహవక్రీడ నీకోడ నాదివిష్ణుఁ
డైనరాముని గెల్వ నీ కలవి యగున. 130

వ. అని పల్కి మఱియు నతండు పల్కుతుచ్ఛోక్తులు లెక్కసేయక దశానను నవలోకించి. 131

ఉ. ఏచిన తాటకం దునిమె § నెక్కుడువీరు విరాధు ఘోరనా
రాచముపాలు చేసె ఖరు § గ్రక్కున నుక్కడఁగించె నట్టిమా
రీచు వధించె నా రఘువ§రేణ్యు నెఱింగియుఁ జక్కగావు లం
కాచరయామినీచరులఁ § గాలము చేరిన నీకు శక్యమే. 132

క. వారితమకోలఁదు లెఱుఁగరు, బీరము లాడెదరు నీకుఁ § బ్రియములుగా నీ
వీరుల నీవ యెఱుంగుదు, వీరలపంతములు వినక § విను నామాటల్. 133

ఉ. (తాత పులస్త్యుఁడుం గనిన § తండ్రియు విశ్రవసుండు వైదికో
పేతము నిర్మలాచరణ § మీవును బ్రహ్మవు చెప్పవచ్చినన్
నీతివివేకముల్ దొఱఁగి § నిందకు నోర్చితి వేల దేవ ము
న్నీ తెఱఁ గెల్ల నొప్ప దని § యీవ యెఱుంగుదు చెప్ప నేటికిన్. 134

వ. అని మఱియు నిట్లనియె. 135

మ. జగతీనాథుఁడు నీనెపంబునఁ బుల§స్త్యబ్రహ్మవంశంబుపైఁ
దెగ నంభోధి గడాకమున్న కపు లు§ద్వృత్తిం ద్రికూటాద్రి పె
ల్లగిలం ద్రొవకమున్న లక్ష్మణుఁడు కీ§లాఘోరనారాచముల్
నిగుడం జేయకమున్న పుచ్చు మరలన్ § వేవేగ పృథ్వీసుతన్. 136

సీ. అనుడు నద్దశకంఠుఁ § డతని కి ట్లను విను, రోషంబుతో బిట్టు § రోఁజుచున్న
చటులోరగముతోడి § [1]సహనివాసమ్మున, కంటె నీతో నిట్టు § గలసి యునికి
కడుఁ గీడు హితునట్లు § కదియుచు శాత్రవ, మొకదెస జరపుచు § నోట లేక
పగవానిపక్షంబు § పలికెదు నీకంటె, నిక్కంపుఁబగవాఁడు § నెరయ మేలు
ధనము విద్య కీర్తి § దమలోన నొకనికిఁ, గలుగుటకు నసూయఁ § గ్రాలువారు
నెడరు వేచువారు § నెందు దాయాదుల, కారె కాన నమ్మఁ § గాదు నిన్ను.

క. ఉదకము నళినీపత్రము, గదిసియు నెరవైనయట్లు § కలయవు నీమా
హృదయములు గజస్నానము, తుది మఱి నీతోడిపొందు § దుష్టచరిత్రా. 138

క. నాపెంపున కిట్టు లసూయాపరతం జూడఁ జాల § కాదు చెఱుఁగనే
పోపో కులపాంసన యిం, కీపలుకులు పలికితేని § యేను సహింపన్. 139

వ. అని యిత్తెఱంగున దైత్యభర్త కర్ణకఠోరంబులుగాఁ దనపిన్నతమ్ముని దూఱఁ (బల్కుసమయంబునఁ గుంభకర్ణుం డంభోజసంభవుశాపవశంబున నిద్రాసక్తుండై ధర్మవిరుద్ధంబు లగుదశకంధరువాక్యంబులును నీతికార్యప్రరుచిరంబు లగు తమ్మునివచనంబులును మనంబునం దలపోసి యొండన నేరక దిగ్గున లేచి యన్నకుఁ బ్రణమిల్లి యాస్థానంబు వెడలి నిజమందిరంబున కరిగెఁ దదనంతరంబ నూ

1 సహవాసమునకంటెఁ గడఁగి నీతో నిట్టు.

రాక్షసేశ్వరుం గనుంగొని కర్ణభీషణంబులుగా) విభీషణుం డి ట్లనియె. 140

ఉ. అన్నవు తండ్రియట్ల విను మంత్రియ కా దటమీఁద రాజ వే
మన్నను జెల్లుఁగాక మణిమండనముఖ్యము లైన కానిక
ల్మున్నుగ సీత నిచ్చి జనలోకపతిం గని మమ్ముఁ బ్రోవు మీ
సన్నపుఁగార్యముల్ వలదు సంధియ మే లటు గాక తక్కినన్. 141

శా. జ్యాఘోషంబు నిరంతరం బగుచు మ్రోయం బెల్లు దంభోళిధా
రాఘోరాస్త్రపరంపరల్ దరఁగ లై రాజిల్ల వాపూరితా
మోఘావృత్తిఁ దనర్చురామధనురంభోరాశి దోర్విక్రమ
శ్లాఘాగాధము నేఁడు ముంచుఁ బెలుచన్ లంకాపురీద్వీపమున్. 142

తే. వలదు చాటితి నతఁడు నీకొలఁది గాఁడు, చేటుతఱి గాన నీ కిట్లు చెడ్డబుద్ధి
పొడముచున్నది నాశంబుఁ బొందనున్న, మేఘమునకు వికీర్ణంపు మెఱుఁగునట్లు.

ఉ. నీచెవి క్రిందఁ జేరి రజనీచరనాయక తుచ్ఛవాక్యముల్
నీచులు గన్కనిం బలుక నీ కవి పథ్యము లయ్యె నేగతిం
జూచిన నాహితోక్తులకుఁ జొన్పదు నీమది గాన [1]దుర్మదుం
డై చెడువానిపొంతఁ జన దండ్రు వసింపఁగ నీతికోవిదుల్. 144

వ. అదియునుం గాక. 145

సీ. నీ వెత్తఁ జాలని నీలకంఠునివిల్లు, పుడుకకై వడిఁ దున్మి ప్రోగు వెట్టె
నిలఁ గార్తవీర్యబాహులు వేయుఁ ద్రుంచిన, పరశురాముని నాజిభంగపఱిచెఁ
గైలాస మెత్తినఘను నిన్నుఁ గట్టిన, వాలి నొక్కమ్మునఁ గూల నేసె
నీపుత్త్రు వధియించి నీలంకఁ గాల్చిన, హనుమంతు నేలినయతని నేలె
నట్టిరాముతోడ ననసమానవైరంబు, పట్టి గెల్తు ననుట పడుచుబుద్ధి
చనదు సీత నిచ్చి శరణని రఘురాముఁ, గనుట మేలు చెడక మనుట మేలు.

వ. అనిన విని వికటభ్రూకుటిదుర్నిరీక్ష్యుం డగుచు రాక్షసేశ్వరుండు. 147

—రావణుఁడు విభీషణుఁ బరిభవించుట.—

చ. మెఱుఁగును గర్జితంబుఁ గలమేచకమేఘము పర్విన ట్లొఱం
బెఱికినవాలు కేల జళిపించుచు హుంకృతిభీకరంబుగా
నుఱికి యురంబు దాఁపఁ బిడు గుక్కఱఁ దాఁకినకొండభంగి బి
ట్టొఱగె నతండు మూర్ఛఁ దను నొందిన గద్దియనుండి భూస్థలిన్. 148

వ. ఇట్లు విభీషణుం దాఁచి భీషణరోషభాషణంబులు చెలంగఁ గేలం గరాళకరవా
లం బంకించునెడ నెడసొచ్చి దేవ మన్నింపు మనుచుఁ బ్రహస్తప్రముఖు లగు
వారు వారించి గద్దియకుం దెచ్చి రంతఁ గొంతదడవునకుఁ దెలిసి విభీషణుండు.

క. కామక్రోధమదంబులు, నీమనమున నిండి యుండ నిర్మలధర్మం

---

1 కర్మఠుం డై.

బేమూల నుండు రావణ, నామాటలు సెవులఁ జొచ్చునా నీ కింకన్. 150

వ. అనిన విని సైరింపక నిలింపారాతి ప్రహస్తునిం జూచి వీనిం గొలువు వెడలఁ
ద్రోవు మని పనిచిన నతండునుం గదిసి. 151

క. రక్కసులరాజు నీతోఁ, మిక్కిలి కోపించినాఁడు ǂ మిన్నక నీవుం
దక్కవు వెడనీతులు పో, మ్మిక్కడ నీయునికి పొసఁగ ǂ దింతటిమీఁదన్. 152

వ. అనిన నవ్విభీషణుండు సభామధ్యంబున నిల్చి రావణుం గనుంగొని. 153

చ. 'చనదు మహాద్విరోధ మని ǂ చక్కటి చెప్పిన నింతతప్పునం
గనలితి నీతిశూన్యులకుఁ ǂ గార్యము లేటికిఁ దోఁచు నిష్ఠు వే
యును బనిలేదు నీవలన ǂ నొప్పనినావచనంబు లెల్ల నీ
వనిమొన రాముచేఁ బడిన ǂ యప్పు డెఱింగెదు గాక పోయెదన్. 154

వ. అని పలికి వినతుం డై తనమంత్రులు నలనీలహితసంపాతు లనువారలు నలు
వురుఁ దానును గదాపాణు లగుచు నాస్థానంబు వెడలి యేకదండిత్రిదండు లగు
ననేకవృద్ధబ్రహ్మరాక్షసులు ధర్మకథ లుపన్యసింప వినుచు ధవళాంబరశోభినియై
చిత్రాసనంబున నున్నతల్లిపాలికిం జని నమస్కరించిన నక్కైకేశియు నతని
నవలోకించి. 155

ఆ. అన్న నీవు తగవు ǂ లన్నకుఁ జెప్పుచు, నున్నమాట లేను ǂ విన్నగోల
బెగడుచున్నదాన ǂ మొగ మొప్ప కున్నది, యేమి యెఱుఁగు చెప్పు ǂ వే తనూజ.

చ. అనవుడు నాతఁ డిట్లను ǂ దశాననుఁ డారఘునాథుదేవి వం
చనఁ గొనివచ్చి లోక మని ǂ శాచరలోకము సేయఁ బూనినన్
జనని కడంగి యే నతనిఁ ǂ జక్కటిమాటలఁ దేర్పువాఁడ నై
జనపతివిక్రమంబు ఖరు ǂ చావును బేర్కొని పెక్కుభంగులన్. 157

శా. మేలూహించుట సీతఁ బుచ్చుటయ చుమ్మీ యన్న నమ్మాటకుం
గాలం దాఁచి శిరంబు ద్రుంతు ననుచుం ǂ గౌక్షేయకం బుత్కట
జ్వాలాభీలము గాఁగ నెత్త సచివుల్ ǂ వారించి రుల్కాతతుల్
దూలం గ్రమ్మఁగఁ జూచి కొల్వువెడలం ǂ ద్రోపించినన్ వచ్చితిన్. 158

క. జననీ రఘుపతిఁ గొల్వం, బనివిని యెద నీవు తాల్మి ǂ పదిలించి మనం
బున దీనికి శోకింపకు, మనవుడు మూర్ఛిల్లి తెలిసి ǂ యాసతి సుతుతోన్. 159

చ. వినుము తనూజ నాకు మును ǂ విశ్రవసుం డెఱిఁగించినాఁడు మీ
జననము నష్ట మీఁద నగు ǂ సర్వము రావణకుంభకర్ణు లే
పున నొనరించు బాధ లొగిఁ ǂ బోయి నిలింపులు విన్నవింప న
ద్దనుజవిరోధి వీరలవ ǂ ధంబునకై జనియించె రాముఁడై. 160

క. దోషాచరవంశము ని, శ్శేషము గా కొంట రెంటఁ ǂ జిక్కినవారిం
బోషింప నీవ నిలుతు వి, భీషణ రఘురాముకరుణఁ ǂ బెంపు దలిర్పన్. 161

వ. కావున నీ వింక నాశరణాగతవత్సలు నాశ్రయింపం జనుము తండ్రీ మీతండ్రి తపోమహత్త్వంబున హరిహరహిరణ్యగర్భులు లోకపాలురు గ్రహతారకంబులు కులపర్వతంబులు సముద్రంబులు మహానదులు నుభయసంధ్యలును వేదంబులు వేదాంగంబులు నహోరాత్రంబులు నిన్ను రక్షింపనిమ్ము నెమ్మదిం బోయి రమ్మని దీవించిన నతండు నభివందనపూర్వకంబుగా జనయిత్రి వీడ్కొని మంత్రి సమేతుం డై గగనమార్గంబునం జన నక్కడ సుగ్రీవుం డనతిదూరంబునం గనుంగొని కపులతో నిట్లనియె. 162

మ. ఒకనక్తంచరపంచకం బదె కరాళోదగ్రహేతిద్యుతి
ప్రకరం బీక్షణభీకరంబుగఁ దటిద్భాభాసురం బైనమే
చకమేఘౌఘము పెంపు నొంది మనపై సంగ్రామగర్వంబునం
బ్రకటం బై చనుదెంచుచున్నది నభోభాగంబునం గంటిరే. 163

క. అని పలుకఁ దరులు గిరులుం, గొని యారక్కసుల నేలఁ గూల్చెద మనుచుఁ
వనచరులు సంభ్రమింపఁగఁ, గని యట నెలుఁగెత్తి కుంభకర్ణానుజుఁడున్. 164

ఉ. ఓకపివీరులార కరుణోదధి నీరఘురాము సర్వలో
కైకశరణ్యునిం గొలువఁ గా నిట వచ్చితి నొందు గాము నా
రాక మహాపరాధి యగు రావణుతమ్ముఁడ నే విభీషణా
ఖ్యాకుఁడ వీరు నాసచివు లర్కకులాగ్రణితోడఁ జెప్పరే. 165

ఉ. వంచన సీత నేల కొని వచ్చితి రావణ మిన్నకుండి రా
త్రించరవంశ మేల కడ తేర్చెదు భూసుత నింక వేగ మొ
ప్పించుట మేలు నా నతఁడు పెం పఱ నన్నొకనీచుఁబోలె భ
ర్త్సించుచుఁ గాలఁ దాఁచి నిరసింపఁగఁ బంచె సభాంతరంబునన్. 166

వ. అనిన విని వానరేంద్రుం డన్నరేంద్రున కిట్లను నిట్లేతెంచినవీరు రావణు వేగులవారు గాఁబోలు మనమర్మంబు లారయ వచ్చినారు రాక్షసులు మహాసాహసికులు గామరూపంబులు గైకొని వర్తింప నేర్తురు గాన నమ్మి వీరలఁ జొరనిచ్చు టుచితంబు గా దట్లుం గాక పగతుతమ్ముం డితని నెవ్విధంబునను వధియించుటయ కార్యం బనవుడు నారఘువరుండు ప్లవంగపుంగవులం గనుంగొని. 167

ఆ. రవితనూజుపలుకు లవినీతియుక్తంబు, లగున వైన సీతఁ దన్నతోడ
నలిగి వచ్చినాఁడొ యటుగాక సంధి కే, తెంచినాఁడొ మనకుఁ దెలియవలయు.

క. అనవుడు నినసుతుఁ డిట్లను, మనుజేశ్వర కరుణ మమ్ము మన్నించుతలం
పున నడిగెదు గాకీ వెఱుఁ, గని కార్యస్థితులు ముజ్జగంబులఁ గలవే. 169

వ. దేవా నీ వవధరించినయట్టిద కార్యం బనవుడు నప్పు డంగదుం డిట్లను గుణదోషంబులు విచారించి కదా కార్యనిశ్చయం బితండు శత్రుండు మిత్రత్వంబు భావింపం జన దనిన జాంబవంతుం డిట్లనియె. 170

తే. ఎట్టివాఁ డైనఁ బగఱపై § నెత్తినపుడు, విడిచి పోవున చుట్టంబు § నెడరు వేచి
యాతఁ డీవేళఁ దమవారి § నెల్లఁ బాసి, వచ్చినపుడ విచారింప § వలయు ననిన.

క. మొదల నొకవేగువానిం, గద లరయఁగఁ బనిచి పిదపఁ § గార్యము సేయం
బదిల మని పలికె శరభుఁడు పదపడి మైందుండు నట్ల § పలికెఁ బలుకుడున్.

సీ. హనుమంతుఁ § డిట్లను నధిప పంచినచారు, లేఁగియు నింగితం § బెఱుఁగ రితఁడు
దుష్టాత్ము నమ్మూర్ఖుఁ § దొఱఁగియ రాఁబోలు, నేఁ బట్టువడ్డప్పు § డితఁడు దూత
దండింపఁదగ దని § దశకంఠునకుఁ జెప్పి, నను నాఁడు విడిపించి § నాఁడు గాన
దోషాచరాకృతి § దోఁప దీతనియందు, నయమార్గవర్తియ § నాకుఁ జూడ
వాలిఁ జంపి మీరు § వనచరేశ్వరపట్ట, మినతనూభవునకు § నిచ్చు టెఱిఁగి
యన్నఁ బాసి రాజ్య § మర్థించి నినుఁ గొల్వ, వచ్చినాఁడు గాన § వచ్చుఁగాక.

మ. అటు గా కొండు దలంచి వచ్చిన తెఱం § గైనం గపిశ్రేణిముం
దటఁ జక్కం జనఁ బోల దెవ్వరికి నీ § తం డెంతవాఁ డన్న న
వ్వటుచూడామణిఁ జూచి రాముఁ డను నీ § వాక్యంబు లొప్పం గడుం
గుటిలుం డైన భయాతురుం డితనిఁ గై § కొందుం బ్లవంగోత్తమా. 174

ఉ. నావుడు లక్ష్మణుండు నర § నాథున కిట్లను దేవ మీరు సు
గ్రీవునివిన్నపం బవధ § రింతురు గా కపరాధి యైనమీ
రావణుతమ్ముఁ డీతఁ డఁట § రాక్షసమాయలు పెక్కు త్రోవ లే
త్రోవఁ దలంచి వత్తురొ వి § రోధులతో సహవాస మేటికిన్. 175

క. శరణార్థి నన్నమాటకు, ధరణీశ్వర యొండుమాట § దలఁపక యున్నం
బరిపంథి గాన యెట్లును, బరిహరణీయుండు నీతి § పథ మూహింపన్. 176

వ. అనిన నమ్మహీనాథుండు సుమిత్రాపుత్త్రు నవలోకించి. 177

క. మృగయుం డాఁకొని వచ్చినఁ, బగవాఁ డనుతలఁపు విడిచి § పరహితబుద్ధిం
దగిలి కపోతం బచ్చెరు, వుగ నాహుతి యయ్యె మాన § వుం డీఁ దగఁడే. 178

క. దీనుఁ గృతాంజలి నడిగెడు, వానిన్ శరణార్థిఁ జంప § వలవదు శత్త్రుం
డైన ననుకణ్వవచనము, మానసమునఁ [1]దలఁచి నీవు § మఱవకు మెపుడున్. 179

ఉ. అంతియ కాదు చాలి శర § ణాగతుఁ జేకొన కున్నవాఁడు ద
త్సంతతసంచితోగ్రదురి § తంబులు గైకొని వానికిన్ నిజా
త్యంతవిశుద్ధపుణ్యనిచ § యంబులు గోల్పడి నాకలోకవి
శ్రాంతివిదూరుఁ డై చను ధ § రం గలనాఁ డపకీర్తిపా లగున్. 180

ఆ. అభయదానమునకు § నశ్వమేధాదులు, వేయి నీడు గావు § విశదకీర్తు
లఖిలదిశల నెసఁగు § నార్తు రక్షించిన, నట్లు గాన సంది § యంబు వలదు. 181

క. ఇతఁ డనఁగ నెంత శరణా, గతుఁ డయినదశాస్యు నైనఁ § గాతున్ నాకుం

1 గొల్వ నీవు మఱియుం పరయన్.

బ్రతిన యిదె వేగ దోడ్తెం, డితనిం గైకొంటి నభయ మిచ్చితి నెమ్మిన్. 182

వ. అనినం గపినాయకుండు రఘునాయకుం గనుంగొని దేవా దేవరగుణంబులు విచారింప నిది యెంత మీ రనుగ్రహించినప్పుడ సర్వగుణసమగ్రుం డితండు మాకుం బ్రియసఖుండు నిష్టబంధుండును గా నర్హుండు మీ యడుగులు గొల్వఁ దోడ్కొని వచ్చెదముగాక యనుచుం దగినవానరవీరులతోడ నంబరంబున కెగసి తమరాక కెదురువచ్చునవ్విభీషణు నాలింగనంబు చేసి సముచితాలాపంబుల ముదం బాదవించుచు రామచంద్రుండు నీ కభయంబిచ్చె వత్తు గాక యనిన మంత్రిసమేతుం డై యతం డిలకు నేతెంచి యారాజపరమేశ్వరుపురోభాగంబున దండప్రణామంబు సేసి నిలిచి కృతాంజలి యగుచు ని ట్లనియె. 183

—విభీషణుఁడు రాముని శరణుచొచ్చుట.—

ఉ. అర్కకులాధినాథ శరణాగతవత్సల దేవ యాజగ
త్కర్కశుఁ డైనరావణునితమ్ముఁడ నయ్యు భవత్కటాక్షసం
పర్కమునం గలంకమును బాసితి ధన్యుఁడ నైతి నింక నీ
యర్కసుతాదులం దొకఁడ నైతిఁ గృతార్థుఁడ నైతి నావుడున్. 184

మ. కరుణం జల్లెడుచల్లచూపు నిగుడం గంభీరవాక్యంబులం
బరమప్రీతి జనింపఁగా విభుఁడు సంభావించి నక్తంచరో
త్తర లంకం గలయాతుధానులభుజాదర్పంబు నీ వేర్పడం
బొరి నా కంతయుఁ జెప్పు మన్న నతఁ డాభూపాలుతో ని ట్లనున్. 185

వ. దేవా దేవకంటకుం డగుదశకంఠుండు బ్రహ్మవరంబున సురాసురాదుల కజయ్యుం డతనియనుజుండు నా కగ్రజుండు నగుకుంభకర్ణుండు లావున రావణుకంటె నెక్కుడనం దగినశూరుండు దశగ్రీవున కగ్రతనయుం డింద్రజిత్తనువాఁ డభేద్యకవచుం డవార్యశరాసారుం డలక్ష్యగాత్రుండు నగుచుఁ జిత్రయుద్ధంబులు సేయం బ్రవీణుండు ప్రహస్తుం డనుసేనానాయకుండు విక్రమావష్టంభవిజృంభి యగు మాణిభద్రుం డనుగంధర్వుం దోలినవాలుమగండు జగత్కంపనుం డగునకంపనుండుఁ గుంభుండును నికుంభుండును మహోదరుండును మహాపార్శ్వుండు నతికాయుండును మహాకాయుండును నరాంతకుండును దేవాంతకుండు నగ్నికేతుండును రశ్మికేతుండును ననువారలు మహావీరులు దుర్వారబలగర్వంబుల నెవ్వరిం గైకొననివారు మఱియు నపారసత్త్వసంపన్నులగు దోషాచరభటులు పదివేలకోట్లు లంకానగరనివాసు లై నవా రనిన విని రఘువరుండు వీరరసావేశంబున. 186

క. లోకాలోకము గడచిన, నాకసమున కెగసి చనిన నబ్ధిం బడి ద
ర్వీకరలోకము సొచ్చినఁ, బోకార్తు దశాస్యు నతనిపురి నీ కిత్తున్. 187

తే. వేయునేల బ్రహ్మాదులు వెనుకఁ బెట్టి, కొన్ననిఖిలరాక్షసులతోఁ గూడ నతనిఁ

జంపి తా కే నయోధ్యకుఁ జనితినేని, [1]దశరథేశునడుగులకుఁ దప్పినాఁడ.
క. అనుడు ముద మంది వినయం,బున మోడ్పుంగేలుఫాళి మోపి యతం డి
ట్లను నోపినయ ట్లేనును, జనవర సమయింతు నన్నిశాచరుసేనన్. 189
వ. అనిన సంతోషించి రామచంద్రుండు లక్ష్మణుం గనుంగొని నీవు సముద్రోదకం బులు దెచ్చి లంకారాజ్యంబునకు విభీషణు నభిషేకంబు సేయుమని నియోగించె నాసమయంబున సుగ్రీవుం డి ట్లనియె. 190
చ. అనఘచరిత్ర మీకు శరణాగతరక్షకులవ్రతంబు మీ
సునిశితబాణజాలములచోఁకున కోర్వక వచ్చి తా దశా
ననుఁ డభయంబు వేఁడికొనినం దగ వె ట్లగు నన్న నవ్విభుం
డినసుతుఁ జూచి య ట్లయిన నిచ్చెద వాని కయోధ్య నావుడున్. 191
తే. అఖిలవానరవీరులు నయ్యనుగ్రహంబు గొనియాడి రంత నయ్యధిపునాజ్ఞ
నట్లు సౌమిత్రియును రాక్షసాధిపత్యమునకు నభిషిక్తుఁ జేసె నింపెనయ నతని.
వ. ఆసమయంబున సుగ్రీవహనుమంతు లవ్విభీషణుం జూచి సేనాసహితంబుగా నిన్నరేంద్రున కంబుధి గడచు తెఱం గెత్తెఱంగున గల్గు నీమతం బెఱింగింపు మనిన నతం డి ట్లను రామచంద్రుండు సముద్రప్రార్థనంబు సేసి లంకపై నరుగునది కార్యంబు నావుడు వార లవ్వాక్యంబులు విన్నవించిన రఘువరుండును లక్ష్మణానుమతంబున నొక్కరమ్యప్రదేశంబున నుదధిం గూర్చి నియతుం డై యుండె నంత శార్దూలుం డనువేగులవాఁ డింతయుం జూచి పోయి రావణున కి ట్లనియె.
క. దేవ విభీషణుఁ గడు సం,భావించి నిశాచరాధిపత్యమునకు నా
భూవల్లభుఁ డభిషిక్తుం, గావించెఁ బయోధి దాఁటఁ గలఁ డిటమీఁదన్. 194
క. వనచరసేనయు శతయో,జనవిస్తారంబు గలిగె జలనిధి కీ డై
పెనుపొందుచు నేదెసఁ జూ,చిన నరుదు భయంబుఁ జేయుఁ జిత్తంబునకున్.
క. రాఘవులును రణవిజయ,శ్లాఘాయుతు లసమసత్త్వసంపన్ను లురు
జ్యాఘాతకఠినబాహు ల,మోఘశిలీముఖులు సమరముఖవికచముఖుల్. 196
వ. కావున సామభేదదానంబులలో నొక్క తెఱంగు సేయునది కార్యం బనిన నద్దశముఖుండు శుకుం డనువానిం గనుంగొని. 197

—✿ రావణుఁడు శుకుం డనుదూతను బంపుట. ✿—

శా. సుగ్రీవుం డనువాఁడు మర్కటభటస్తోమంబుతో దుర్మదో
దగ్రక్రోధముఁ బూని రామునకుఁ దోడై వచ్చుచున్నాఁడు గ
ర్వగ్రస్తుం డతఁ డీవు వే చని వృథావైరంబు నీ కేల పం
క్తిగ్రీవుం [2]డురునో నరుం డురునొ బుద్ధిం జూడుమా యేర్పడన్. 198
వ. అని పల్కి నావచనంబులుగా వెండియు ని ట్లనుము. 199

1 దశరథేశ్వరునానకుఁ దప్పినాఁడ. 2 డురవో నరుం డురవో బుద్ధిం.

మ. కపినాథుండవు నీవు రాఘవుఁ డనం§గాఁ దాపసుం డాసురా
ధిపు మువ్వొట్టియుఁ గొన్న రాక్షసకులా§ధీశుండ నే నిన్ను ని
క్కపుఁదోఁబుట్టువు గా మదిం దలఁతు సఖ్యం బైన నాతోన పొం
దుపడుం గావున నేఁగు మీ వెడఁగుమ§ర్త్యం బాసి కిష్కింధకున్. 200

క. అటు గాకున్న సురాసుర,భటులకు రారాని లంక§పై నరులకు మ
ర్కటులకు రావచ్చునె యను, మటమీఁదం జూచికొంద § మంత తెలంగున్.

క. నావుడు నతఁ డాకకీరం, బై వెసఁ జని నింగి నిలిచి § యగచరపతితో
రావణుసందేశము గడు, [1]సావరమునఁ జెప్పి మరలి § చనఁ దోన కపుల్. 202

క. వడి నెగసి వాలములఁ గొని, వెడచఱువం జఱిచి దొంగ § వీఁడు మనకు లోఁ
బడియె ననుచుఁ బిడికిళ్లం, బడఁ బొడిచిరి పట్టి తెచ్చి § భానుజునెదుటన్. 203

క. అత్తెఱఁగున నొప్పింపఁగఁ, దత్తఱపడి రాముఁ జూచి § ధరణీశ్వర వీ
రె త్తెత్తి గుద్దుచున్నా, రి త్తఱిఁ గృపఁ జూడవే శు§భేక్షణ నన్నున్. 204

క. (అధిపతిపంపున వెఱవక, యధికంబుగ నిష్ఠురోక్తు § లాడిన నిచ్ఛా
విధిఁ బలికిన వార్తావహు, వధియించుట కర్జమే వి§వస్వద్వంశా.) 205

వ. అనిన విని రామచంద్రుండు విడిపించి పుచ్చుటయు వాఁడు నంతరిక్షంబున కెగసి సుగ్రీవా దశగ్రీవుతో నేమి చెప్పుదుం జెప్పు మనిన నతం డలుకనచ్చిలుకం గనుంగొని. 206

సీ. తలపోసి చూచినఁ § దా నాకు నవ్వాలిఁ, బోలిన యట్టితోఁ§బుట్టు వనుము
వసుమతీసుత నట్లు § వంచించి తెచ్చుట, మగఁటిమి గా దది § మఱవకు మను
లోక మరాక్షస§లోకంబుగాఁ జేయఁ, గపిసేనతో వార్ధిఁ § గడతు మనుము
లంకఁ ద్రికూటాచ§లముతోన మున్నిటఁ, బెఱికి పేటాడి వై§పింతు మనుము
యాతుధానరాజ్యంబున § కర్హుఁ డైన,మావిభీషణుఁ డలర లక్ష్మణుఁడు గడఁగి
భీకరాశుగసప్తార్చిఁ § బేర్చునర్చు, లెసఁగ నింద్రజిచ్ఛలభంబు § నేర్చు ననుము.

మ. విలు యూపంబు శరాళి దర్భతతి మా§ర్వీటంకృతుల్ మంత్రముల్
[2]గలితాసృక్ఛట లాజ్యధారలు నిమం§గ్రోణికల్ స్రుక్స్రువం
బులు గా రాముఁడు యాజకుం డయి సమి§ద్భూవేదిఁ గోపానలా
ర్చులతో నద్దశకంఠుఁ డన్పశువు వే§ల్చుఁ నిర్జరప్రీతిగన్. 208

క. దిక్కు గలదేని చను మను, మెక్కుడుదర్పమున జగము § లేఁచుట లింకం
జిక్కె నను పొమ్ము నీ వని, యక్కపిపతి పలుక నప్పు § డంగదుఁ డలుకన్.

తే. కపటచారుండు వీఁడు ని§క్కంపుదూత,గాఁడు వీనిఁ బో నీకుఁడు § కపులు వేగ
మగుడఁబట్టి తెండనవుడు § నెగిచి తెచ్చి,[3]పెలుచ నొప్పించుటయు వాఁడు§భీతుఁడగు

చ. ఇదె ననుఁ బట్టి తెచ్చి కపు § లేపునఁ గాలమ గేల బిట్టు నొం [చు.

1 'సావనమున' వ్రా. ప్ర. 2 'కలితాసృగ్ఘుర లాజ్య.' అ. ప్ర. 3 పెనఁచి నొప్పించుటయు.

చెదరు మొగంబు రాచెదరు చెట్టుప లూడ్చెద రిట్లు దూతలం
జదుపఁగఁ జూతురే నయవిశారద నావుడు రామునాజ్ఞకుఁ
వదలిరి వారు వానిఁ జని వాఁడును జెప్పె సురారి కంతయున్. 211

వ. తదనంతరంబ. 212

—శ్రీరాముఁడు దర్భశయనము చేయుట.—

సీ. ఎయ్యది బహురత్నహేమకేయూరాది,భూషణలక్ష్మికిఁ బొలుపు నొసఁగ
నెయ్యది మిథిలేశు నింట సిల్లడ యున్న,ధూర్జటివిలు లీలఁ ద్రుంచి వైచె
నెయ్యది సోయగం బెలరార వైదేహి, నేపథ్యరచనల నేర్పు మెఱసె
నెయ్యది సన్నుతు లెసఁగ నిచ్చలు గోస,హస్రప్రదాతృకం బగుచు వెలసె
నట్టిచే దలయంపిగా నవ్విభుండు, దర్భశయనుఁ డై వాసరత్రయము నియతి
నుండనిజమూర్తితోడఁ బయోధివచ్చి, తనకుఁబొడసూపకున్నఁ జిత్తమున నలిగి.

శా. కంఠే లక్ష్మణ నన్నుఁ గైకొనక రంగత్తుంగభంగంబు లొం
డొంటిం దాఁకుచుఁ బైపయిన్ నెగయఁగా నుద్వేల మై వార్ధి మి
న్నంటం బొంగెడు నంతకంత కిటు లీయ్యాటోప మింకింతు నా
వింటం బుట్టినబాణబాడబముచే వేవేగ వి ల్లీవనా. 214

క. క్షమయును బ్రియవాదిత్వము, శమమును నార్జవము దుర్విచారులు గడుఁ జా
లమిగా నూహింతురు లో,కము వెఱచుట బెట్టిదంబు గలుగుటఁ జుమ్మీ. 215

క. గుణహీను లైనవారల, గుణహీనులు మెత్తు రట్టికుత్సితుఁ డగురా
వణునిపొగుగువాఁడట యో,గుణములు గల విందు వెదక గుణరత్ననిధీ. 216

తే. అనుచు ధను వందికొని యుగాంతాగ్నికరణి
దురవలోకుఁ డై లోకముల్ దిరుగఁబడఁగఁ
జిటిలి పడుపిడుగులతోడి చిచ్చుఱమ్ము
లమ్మహాంబుధిమీఁద నందంద పఱపె. 217

వ. అప్పు డాశరపరంపరలు వారిపూరంబుపై నడరిన. 218

మ. విచలద్వీచులఁ గ్రొంబొగల్ నెగయఁగా వెన్వెంట బాణాగ్ని నం
బుచరవ్రాతము లిట్టు నట్టుఁ బఱవన్ భోగీంద్రలోకంబు వా
రచటం గచ్ఛపరాజు క్రిందు సొర నుద్యద్ఘూర్ణనాభీలకీ
లచయోద్ఘట్టనరోచులన్ జలధి గాలం జొచ్చె నచ్చిచ్చునన్. 219

తే. అపుడు సౌమిత్రి కడుభయ మంది దేవ
వలవ దిట్టులు సైరింపవలయు ననిన
నన్నరేంద్రుఁడు మఱియుఁ గెంపారుచూడ్కి
నిగుడ బ్రహ్మాస్త్ర మరిఁ బోసి తెగఁ గొనంగ. 220

శా. ఆకంపించె ధరిత్రి బిట్టవిసిన ♦ ట్లై మ్రోసె బ్రహ్మాండ మ
స్తోకధ్వాంతము గప్పె దప్పిరి గతుల్ ♦ సోమార్కు లుల్కాదురా
లోకం బయ్యె నభంబు దిగ్వివరము ♦ ల్దూలెన్ యుగాంతాభ్రముల్
వే కూలెం బొడలేక భూతములు ఱో ♦ లెం గూలె నిర్ఘాతముల్. 221

వ. ఆసమయంబున. 222

—✿ సముద్రుఁడు రామునకుఁ బ్రత్యక్ష మగుట. ✿—

సీ. అరుణసితాసిత ♦ హరితవర్ణంబులఁ, జటులఘోరానల ♦ చ్ఛటలు దెగడ
[1]జిహ్వాల నెగడెడు ♦ శిరములు గలమహా, ఫణులు ఫణామణి ♦ ఘృణులతోడఁ
జుట్టును విలసిల్ల ♦ సురసరిన్ముఖనదుల్, తమతమదివ్యరూ ♦ పములు దాల్చి
నూరెలఁ జెలువొంద ♦ సురుచిరబహుభూష, ణంబులు రక్తమా ♦ ల్యాంబరములు
మెఱయఁ గాంచననిభ మైన ♦ మేను పూని, సలిలమధ్యంబువలన న ♦ జ్జలధి వెడలి
యుభయపుష్పమాలిక మౌళి ♦ నమర నాన్ప, పాలుపాలికి నేతెంచి ♦ కేలుమొగిచి.

చ. నృపవర మున్ను లోకములు ♦ నిల్పినవాఁడవు నీవ కావె యా
దిపురుషుఁ డైనవిష్ణుఁడవు ♦ దేవహితం బొనరింప నిప్పు డీ
వపువు ధరించినాఁడవు భ ♦ వన్మహిమంబున భూతకోటి ని
క్కపు[2]గతి నుండఁ గావుము ఋ ♦ గం బెఱుఁగం గడసూప నేటికిన్. 224

క. సగరుఁడు మీకులవిభుఁ డ, జ్జగతీపతిపేర నేను ♦ సాగర మనఁగా
నెగడుదుఁ గావున నిట్టులుఁ, దెగఁ దగునె నరేంద్రచంద్ర ♦ తెగ యుడుపఁగ దే.

క. నామీఁద నేమి వైచిన, నే మునుఁగఁగ నీక యెగయ ♦ నెత్తుచు రా మీ
రామార్గంబున రం డని, సామోక్తులు పలుక నద్ద ♦ శరథాత్మజుఁడున్. 226

క. కరుణం గనుఁగొని తటినీ, శ్వర విను నాబాణ మేచట ♦ వంధ్యము గా దీ
వరసాధన మే నిం కె, వ్వరిపై నడరింతు ననిన ♦ వారిధి మఱియున్. 227

క. జననాథ [3]దృశ్యగుల్మం, బను పేరం బరఁగునొక మ ♦ హాగర్తము నా
కెనయఁగ నుత్తరభాగం, బున నుండు నగాధసలిల ♦ పూరం బగుచున్. 228

వ. అం దాభీలముఖంబులు గలుగురాక్షసు లుండి దుర్వారగర్వంబునం బల్మియుం జనుదెంచి మదీయాంబుపూరంబు ననేకగ్రాహకులంబుతోడ బలువిడిఁ గ్రోలుచుందురు రాదురాత్ములసమ్మర్దంబు నాకు సహింపరా కుండు నీ వీఘనకాండం బింక నయ్యవటంబుపై నడరింతుగాక యనుడు నాదుర్ధరధనుర్ధరుం డట్ల చేసిన.

చ. మిడుఁగుఱుమొత్తముల్ సెదర ♦ మింటఁ బొరింబొరి మంట లంట నె
క్కుడువడిఁ దచ్ఛరం బశని ♦ ఘోరగతిం బడి యన్నిశాచరుల్

---

1 జిహ్వాలు రెండువేల్ శరములు. 2 గతి నుండుఁ గాన తఱుఁగం బెరుఁగం గడచూప నేటికిన్. 3 'ద్రుమకుల్య' మని మూలము.

సుడివడి వ్రింద నమ్మడువు శోషిలఁ జేయుచు నేలఁ గాఁడి యు
క్కడ నహిలోకముం గడచి క్రమ్మఱఁ దూణికి వచ్చెఁ జెచ్చెరన్. 230

క. అంతటను దత్ప్రదేశం, బంతయు మరుదేశ మయ్యె నచటికి నబ్భా
కాంతుఁడు సరసఫలాంచిత,[1] కాంతార మ్మఖిలహితముగా వర మిచ్చెన్. 231

క. జల [2]మయ్యిషురంధ్రంబున, నిలకు రసాతలమువలన నెగయుట నాదు
స్థలి నది యిషు వనుపేరఁ, ఖిలకూపం బయ్యె నధ్వగహితం బగుచున్. 232

వ. తదనంతరంబ సంతుష్టహృదయుం డగుచు నయ్యాపగావల్లభుండు భూవిభుం గనుంగొని రఘువర మీతండ్రి దశరథుండు దేవాసురయుద్ధంబున నింద్రునకుం దోడువచ్చి సుర లసురులకుం గాక యోహటించినప్పుడు తనుగిరివర్షంబు గురియుచుఁ గడంగునాకుం దోడ్పడి కోదండపాండిత్యంబు మెఱయుచు గుదులు గ్రుచ్చిన ట్లుండఁ బలువుర నొక్కొక్కకోలం గూల నేయుచు నాగ్నేయాస్త్రం బేసి పేర్చుబలంబుల నేర్చి హతశేషు లైనబృందారకారాతులం దోలి విజయంబు గైకొని యున్నసమయంబున నాశతమఖప్రముఖు లైనదివిజులు పుత్రకాముం డై నయున్నరేంద్రునకు రామభరతలక్ష్మణశత్రుఘ్ను లనునామంబుల వెలయుచు మహాతేజు లగుతనూజులు నలువురు గలుగుదు రని వరం బొసంగి దివ్యరథంబు నమృతసంభవం బైన చూడామణియు ననేకరత్నసహస్రంబులు నిచ్చి వీడుకొల్పుటయు నమరసఖుండ నైననావలనం జెలిమివాటించి నన్నయోధ్యకుం దోడ్కొని చని యన్నగరంబున నొక్కమాసంబు నిల్పి వివిధప్రకారంబుల సంభావించె నమ్మహాత్మునియందు నాకుం జేయవలయు నెయ్యంబు నీయందుఁ జరితార్థం బైన నేఁ గృతార్థుండ నగుదు విశ్వకర్మపుత్త్రుం డగునలునిచేత సేతుబంధనం బొనరింపం జేయు మని యుపాయం బెఱింగించె నయ్యవసరంబున. 233

ఆ. నలుఁడు కేలుమొగిచి నరనాథ మాతండ్రి, విశ్వకర్మ మత్సవిత్రి కొసఁగి
నాఁడు కరుణఁ గర్మనైపుణ్యమునఁ దన,యట్టికొడుకు గలుగునట్టివరము. 234

ఉ. కావున నిమ్మహాంబునిధిఁ గట్టెద దేవరయాజ్ఞ వానరేం
ద్రావళి తోడుగా ననుడు నవ్వసుధేశుఁడు సంతసిల్లి సు
గ్రీవునిఁ జూచి సేతు వొనరింపఁగఁ బంపు నలుండు మున్నుగా
నీవు వలీముఖోత్తముల నెల్ల సరిత్పతివాక్యపద్ధతిన్. 235

చ. అనవుడు నాప్లవంగవిభుఁ డప్డు దరీముఖమైందజాంబవ
త్పనసుషేణనీలనలతారగజార్కగవాక్షగంధమా
దనగవయాంజనేయకుముదద్వివిదాంగదముఖ్యవీరులం
గనుఁగొని యిమ్మహార్ణవము గట్టుద మంచుఁ జనంగ నిమ్ములన్. 236

ఉ. మేటివలీముఖుల్ గడఁగి మేదిని యల్లలనాడ నుద్భటా

---

1 కాంతార మ్ముపహితమ్ముగా. 2 గలకూపం బయ్యె నధ్వగశ్రిత మగుచున్.

స్ఫోటన దాఁటుచుం జెలఁగుచుం బోరి నూఱులు వేలు లక్షలుం
గోటులు దాఁటు లై వడి నొకొండొకనిం [1]గడవంగ భూమిభృ
త్కూటములుం దరుల్ గిరులుఁ గొంచు రయమ్మున వచ్చి వారిధిన్. 237

క. వడి వైచుడు నంబుచ్ఛట, లుడుమార్గము గడవ నెగయ నుగ్రధ్వనితోఁ
బడుచు నవి మగుడఁ బొడమక, యడఁగెడుచందంబు చూచి యక్కపివీరుల్.

తే. మరలి జననాథుపాలికి నరుగుదెంచి, దేవ నిమ్నగావిభుఁ డన్నతెఱఁగు గాక
యేము వైచినతరులుమహీధరములు, మునుఁగుచున్నవితోడ్తోడవనధియందు.

క. అని విన్నవించుసమయం,బున నవ్విభుతో నదీవిభుం డిట్లను నీ
వనచరులు తరులు గిరులుం, గొనిరా నీనలుఁడు వైవఁ గ్రుంకక తేలున్. 240

ఆ. మొదట నొక్కతరువు మునిఁగిపోవక యుండ, నితఁడు వైవఁ బిదప నెల్లవారుఁ
దరులు గిరులు దెచ్చి దళముగాఁ దమతమ, వలసినట్లు గట్ట వైచు టొప్పు.

క. ఇంతకు మును వైచినయవి, యంతర్గ్రాహములు మ్రింగె ననవుడు నబ్ధ్యా
కాంతుండును నరు దందుచు, నెంతలు జలచరము లుండు నీగతి ననుడున్.

క. తిమి యన శతయోజనమా,త్రము గల దొకమీను దాని రఘువర యొకమీ
నము మ్రింగు మ్రింగు నమ్మ,త్స్యము నొకఝష మిట్లు గలవు దత్తద్గిలముల్.

క. [2]అయినను నంతంతకు న, మ్మెయి నుగ్రగ్రాహకులము మెలఁగఁగ నీపై
పయి నెగయువిచలవీచులు, వయిచినయవి తూలజడియ వడిఁ దెరయెత్తున్.

వ. అనిన నవ్వాక్యంబులకు సంతోషించుచుఁ బ్లవంగపుంగవు లార్పులు నింగిఁ జెలంగ దిశాముఖంబులకు బహుముఖంబులం జని పర్వతపాదపాదులం దెచ్చి రాసమయంబున నంబుధిచేత ననుజ్ఞాతుం డై రామచంద్రునాజ్ఞ శిరంబున ధరియించి విశ్వకర్మం దలంచి. 245

—వానరులు సేతువు గట్టుట.—

శా. విఘ్నేశాయ నమోనమో భగవతే వేదండతుండాయ ని
ర్విఘ్నక్షేమకృతే నమోస్తు భవతే విశ్వప్రభో యంచుఁ గ్రాం
చఘ్నజ్యేష్ఠుఁ బ్రసన్నుఁ జేసి నలుఁ డుత్సాహంబుతో నద్భుతో
పఘ్నధ్యానము గాఁగ నొక్కనగ మొప్పంగ వైచె నంభోనిధిన్. 246

ఉ. వైచిన నాకలోకమునవారికి వారిధిపంపు పూని దో
షాచరనాథుచేటు వినఁ జాటజలచ్ఛట లేఁగ దాను వే
వే చని చెప్పి వచ్చె నహివీరుల కన్నటు లూర్మి లొక్కపె
ల్లై చెదరంగ మునింగి వెస నగ్గిరి దేలెఁ గపీంద్రు లార్వఁగన్. 247

1 'గడఁబాఱుచుం గుభృత్కూటములుం.' వ్రా. ప్ర. 2 అయినను నది యొంతకేని మీయా... మెలఁగం గని పైపయి... వయిచిన నది తూలఁ జడియఁబడి తెరలెత్తున్.

తే. అప్పు డచలపాతంబున నబ్ధివలన
నెగయుసలిలచ్ఛటలతోన తగిలి పోయి
మణులు నక్షత్రపథ మంటి మగిడి పాయఁ
బంక్తిముఖుచేతునుల్కలపగిది వెలిఁగె. 248

చ. ఇలఁ గలకొండ లెల్లఁ గపు లేపున వే కొనివచ్చి పైపయిన్
నలువున నీ నలుండు బహునక్రమహామకరాదిసత్త్వముల్
పెలు కుఱి క్రిందికిం జన గుభిల్లు గుభిల్లున వైచి సందుసం
దులఁ దరుసంఘముల్ గదియఁ ద్రొక్కుచు సేతు వొనర్ప నమ్మెయిన్. 249

క. అందఱు నన్నిముఖంబుల, నందంద గిరిద్రుమాదు లచ్చలమున నీ
నందుకొనునలునియరుదుం,జందము గని మఱియు వృక్షచరులు గడంకన్.

క. శిరముల బాహాసంధులఁ, గరముల వాలముల భుజశిఖరములఁ గటీం
తరముల నయ్యైవెరవులఁ, దరులు గిరులుఁ దెచ్చి రధికదర్ప మెలర్పన్. 251

తే. అవియు నవలీల నందంద యందికొనుచు, నడవ గావించుచున్నయన్నలుని సేతు
కర్మకౌశల మీక్షించు గగనచరుల, కనిమిషత్వంబు చరితార్థ మయ్యె నపుడు.

ఉ. వీచులతాఁకునం బొడమి వెల్లువలై నవఫేనమాలిక
ల్రాచినరాముకీర్తు లొగి లంకకళంకముఁ బుచ్చి పైపయిం
ద్రోచినలీలఁ గూలములు దొట్టి నిలింపులఁ దొప్పఁదోఁచె నా
నాచలపాతజాతమకరాకరభీకరశీకరావళుల్. 253

వ. ఇవ్విధంబున. 254

క. అగచరులు నాఁడు పదునా, లుగుయోజనములనిడుపు బలువుగా నానా
నగశృంగపాదపాదుల, గగనచరుల్ పొగడ నడవఁ గావించు నెడన్. 255

క. నానగముఁ బెఱికి కట్టకు, వానరు లంభోధిలోన వైవక యుండం
దా నుండెదఁ గా పనుగతి,భానుం డస్తాచలంబుపై కేఁగుటయున్. 256

క. పని నేఁటి కింత చాలును, వనజాప్తుఁడు గ్రుంకె నెల్లి వలసినయట్టుల్
వనచరుల మెల్లఁ దొడఁగుద, మని సుగ్రీవుండు వలుక నగుఁ గా కనుచున్.

ఉ. కట్టకుఁ గాపుగా నిదుర గావఁగఁ జాలెడివారిఁ గొందఱం
బెట్టుచు వచ్చి వేలములఁ బ్రీతి ఫలాదులఁ దృప్తిఁ బొంది రే
పెట్టు పయోధిఁ గట్టుదుమొ యెప్పు ప్రభాతమొ యంచుఁ గోర్కికిం
బట్టగువేడ్క లుల్లములఁ బట్టుకొనన్ వెడ గూర్కి వేగినన్. 258

క. అగచరు లంబర మార్పులఁ, బగిలించుచు దిక్కు లెల్లఁ బరిగొని వగతో
నగములు ద్రుమములు నొండొరు,మిగులం గొనివచ్చి గుబ్బుమోయి నాళోనన్.

క. పెనుగాలి మహామేఘము, గొనివచ్చువిధంబు దోఁప ఘోరత్వరతో
నినజుఁ డొకశిఖరిశిఖరము, ఘనమార్గం బద్రువ గగనగతిఁ గొని వచ్చెన్. 260

సీ. గవ్యూతిమాత్రంబు గగనంబు గైకొన్న, వింధ్యాద్రిశిఖరంబు విఱిచి యొక్క
చే సుషేణుం డొక్కచేతన యిరువది, యోజనంబులకొండ నొనర వాయు
తనయుండు చుక్కలం దాఁకినపాడవునఁ, గల[1]దుర్ధరాచలాగ్రము సురేంద్ర
మనుమండుఁ దృణలీల మలయశృంగంబును, నీలుండు తద్ధరణీధరంబు
తిరిగి వచ్చి యున్న గిరులు మైందద్వివిదులు మహేంద్రకూటములు పెకల్చి
గజగవాక్షగవయగంధమాదనశరభులుఁ గడంకఁ దెచ్చి రలఘుభుజులు.

వ. మఱియు ననేకు లనేకపాదపాదులు దెచ్చుచుం గడంకలు మెఱయ నాఁడిరువదా
ఱుయోజనంబులుగట్టి యథోచితప్రకారంబున నారాత్రియుంబుచ్చిమఱునాఁడు.

సీ. పశ్చిమోత్తరపూర్వపాథోధిపర్యంత, మఖిలదిక్కులు నీవ లవలఁ జేసి
కొండలు మ్రాఁకులుఁ గోటానఁగోటులు, పృథివి బీఁటలువాఱఁ బెఱుకువారుఁ
దలల దొంతులు గాఁగ ధరియించి మురువుతో, విడివడి చేతులవిద్దెమనుచుఁ
దెచ్చువారును వీఁకఁ దే నేఁగువారును, వడిఁ దెచ్చి కట్టపై వైచువారుఁ
దెచ్చి తెచ్చి నడుమనిచ్చిపోయెడువారు, మూఁపుమూఁపుదాఁక మ్రొగ్గువారుఁ
గులిశనిహతి లేనికులగిరు లన మింట, నరుగుదెంచువారు నైరి కపులు. 264

ఉ. కొండఱు పన్నిదంబులకుఁ గొండలు చేతుల రెంట మింటితు
ట్టందుదదాఁక వైచి మగుడం బడ నొక్కొక కేలఁ బట్టుచుం
గందుకకేళి సల్పుదురు కన్గొన వచ్చి విమానపంక్తులం
గ్రందుగ నున్ననిర్జరపరంపర లోరసిలంగ నంతటన్. 265

తే. పూని తమతమకొనివచ్చు భూరుహముల, కాయగస రెల్ల వెఱఁజాడి తాయిఱప్ప
దెచ్చువారికి నోరూరఁదించు వత్తు, రెవ్వ రడిగినఁ బుడుకక నవ్వు లెసఁగ.

ఉ. ఒక్కఁడు దెచ్చుకొండ తల నుండఁగఁ మీఁదన యెత్తికొంచు నొం
డొక్కఁడు నింగికిన్ నెగసి యుర్వి చలింపఁగ దాఁటి క్రందునం
ద్రిక్కులువెట్ట నొల్లఁ జనరే యని క్రమ్మఱఁ బాఱి వాఁడు వే
ఱొక్కనగంబు పూని యరు దొండఁగ ముందట వచ్చువానికిన్. 266

ఆ. చేతికొండ యొకనిచే నిచ్చి తల నున్న, కొండదొంతి కుదురుకొన నమర్చి
మగుడ నడుగ వాఁడు నగచరుల్ నగ వానిఁ, గిక్కురించి పోయి ఛెక్కిరించు.

వ. ఇత్తెఱంగున మఱియుం బరిహాసప్రకారంబులు చెల్ల వానరులు గడంగి సేతువు
కట్టం దొడంగి రప్పుడు. 268

చ. వనచరసింహనాదముల వారనిపాదపశైలపాతని
స్వనముల మందరభ్రమణసంక్షుభితార్ణవలోకభీకర
ధ్వని దలఁపించుచున్ దెసలు ప్రయ్యలువాఱఁ జెలంగ నందు నిం
దును దిరుగంబడం దొడఁగెఁ దూలి తిమింగిలముఖ్యజంతువుల్. 269

---

1 ఇదియే 'దర్దుర' మని మూలము.

ఆ. మలయమారుతంబు । మర్కటాంగముల కిం, పారఁ బొలసి చెమట । లార్చుచుండ
భానుదీప్తు లడర । బయ లీక మేఘముల్, నీడసేయుచుండ । నిలిచినిలిచి. 270

ఉ. చెందిననేదలం దృణము । సేయుచు సేతువు గట్టి కట్టి మ
ధ్యందినవేళ నూఱటల । కాసలు సేయుచు వాడుమోములుం
బొందుపడంగ సాంద్రతర । భూరుహపంక్తులచల్లనీడలం
గందఫలాదిఖాద్యములు । గ్రక్కొని కొండొక నిల్చి వెండియున్. 271

ఉ. దట్టముగా ధరాధరవి । తానము లొడ్డుచు మీఁద మ్రాఁకులుమ్
మట్టలు వైచి కప్పుచు స । మస్థలి సేయుచు సూత్ర మోజకుం
బట్టుచుఁ దెట్టియ ల్దరులు । బల్వుగఁ జేర్చుచుఁ గట్ట రావడమ్
మట్టుచు యోజనార్ధశత । మాత్రము గట్టిరి నాఁడు వానరుల్. 272

ఉ. అంతఁ బయోజబంధుఁ డప । రాబ్ధికి దక్షిణసింధుబంధవృ
త్తాంతము సెప్ప నేఁగినక్రి । యం జనఁగాఁ గపిరాజునాజ్ఞ సే
పంతయుఁ గట్టివైతము సు । రారులదర్పము దీర్త మంచు వి
శ్రాంతు లొనర్ప నాత్మశిబి । రంబులకుం జనుదెంచి రయ్యెడన్. 273

ఉ. కంటికిఁ గూర్కు లేక దశ । కంఠునిచేఁ బడులోక మింక ని
ష్కంటక మయ్యె నా నుదధిఁ । గట్టఁగఁ దా నటఁ బంచె రాముఁ డి
[1]ట్లొంటక కాదు బెగ్గిలకుఁ । డో యని వేల్పులు సాట నెత్తు జే
గంట తెఱంగునం బొలిచెఁ । గైరవబంధుఁడు బంధురద్యుతిన్. 274

ఉ. ఆసమయంబునం గువల । యప్రియుఁ డల్లనఁ జల్లగాలికిమ్
బాసట యై శరీరముల । పై నటు లూనిన సేతుబంధనా
యాసపరిశ్రమంబు నిబి । డామలచంద్రికఁ బాయఁజేయ ని
ద్రాసుఖసక్తు లౌచుఁ బ్రమ । దం బలరార బలీముఖోత్తముల్. 275

సీ. కలలోనఁ గొఱఁతకుఁ । గులపర్వతంబులు, దెచ్చి [2]కట్టితి మని । మెచ్చువారు
లంక సొచ్చితిమంచు । హుంకారములు సెల్లఁ, గలవరించుచు బిట్టు । తెలియువారు
వీచులతాఁకున । నేచునర్ణవరవ, మడఁగి పోవఁగ గుఱు । పొడుచువారు
నిద్రమోఁ బెకలించు । నద్రులగతిఁ దోఁపఁ, జూచి చేతులు బయ । లూఁచువారు
గాల రాచువారు । వేలంబుచుట్టును, దిరుగువారు గట్ట । యరయువారు
నిదుర లుడిగి తరణి । కెదురుసూచుచు నుండు, వారు నగుచు రజని । [3]పూరగింప.

ఉ. తమ్ములలోన నీవు నొక । తమ్ముఁడ వంచు విరోధితమ్మునిం
దమ్ముని నింద్రనందనుని । దమ్మునిఁ జూచినచూపుఁ జూచెఁ గ్రొ
త్తమ్ములతమ్ము లైనకను । దమ్ముల నవ్విభు మేలు సూచుచుం
దమ్ములఁ జూతు నన్కరణిఁ । దమ్ములవిం దుదయాద్రిఁ దోఁచినన్. 277

---

1 ట్లొంటికిఁ గాదు. 2 సేతువుఁ గట్టి మెచ్చువారు. 3 పూరణింప.

వ. అంతఁ గపులు. 278

క. వనముల వనములభంగిన, గొనివత్తుము కొండలెల్లఁ గుంభిని వ్రయ్యన్
మునుముకొని పెఱికి తెత్తుము, వనరాశికి మిగిలెనేని వైతుము లంకన్. 279

ఉ. ప్రాఁకుదుమా త్రికూటశిఖరంబులమీఁదికి నెల్లవారు నొ
క్కూఁకున నంచు నున్నదశయోజనమాత్రము గట్లు గుండులున్
మ్రాఁకులుఁ దెచ్చి తెచ్చి యెడమం గుడి నిచ్చుచుఁ జుట్టుఁ బైపయిం
బ్రోకలు వెట్టుచుండ నటు పూర్ణముసేసె నలుండు సేతువున్. 280

వ. ఇట్లు దశయోజనవిస్తారంబును శతయోజనాయతంబును గా సేతువు గట్టి సిద్ధవిద్యాధరగంధర్వాదు లంబరంబునం గ్రందుకొనుచెలుంగులు సెలంగఁ బ్లవంగపుంగవుల నగ్గించుచు రఘుపుంగవుసామర్థ్యంబున కచ్చెరు వందుచు నీసేతువుం జూచినజను లపేతకల్మషులు నాయుష్మంతులుఁ బుత్రవంతులు నగుచు నుత్తమకీర్తుల నుల్లసిల్లుచుండుదు రని పలికి రంత నలుండు జలధిబంధనంబు తెఱంగు విన్నవించుటయు రామచంద్రుండు ముదితహృదయుం డగుచు సేనానాయకుం డగునీలునిం గనుంగొని సేనలఁ బయోధి దాఁటింపు మని నియోగించి సుగ్రీవుండును నంగదస్కంధాధిరూఢుండగులక్ష్మణుండును గొలిచిచనఁ దేరఁ బవనతనయు నెక్కి చనుసమయంబున. 281

క. వేయోఘంబులు వానర,నాయకులం గొని గదాకనద్బాహాసా
హాయక మమర విభీషణుఁ, డాయితమై మున్న దాఁటి యద్దరి నుండెన్. 282

చ. పెఱుకుదు మింక లంక నని పేర్చి కపీంద్రులు దిక్కు లార్పులం
బఱియలు సేయుచున్ భ్రమరి పాఱుచుఁ గేరుచుఁ గ్రొళ్లుదాఁటుచున్
మొఱములు వైచుచున్ నెగసి మేఘము లంటఁగఁ చు నబ్ధిలోనఁ బె
ల్లుఱుకుచు నీఁదుచున్ మునిఁగి యొండెడఁ దోఁచుచుఁ గట్ట చేరుచున్. 283

ఆ. ఎన్నఁ బెక్కు లగుచు నెక్కడఁ జూచిన, నడచువారు నడవఁ గడఁగువారు
విడియువారు మఱియు వీడెత్తువారు నై, నేల యీనినట్లు నిండఁబడిరి. 284

వ. ఇత్తెఱంగున దాఁటి దక్షిణతీరంబునం గలయ విడియ నాపగావల్లభుండు నిజనికేతనంబునకుం జని వలయునుపాయనంబులు గొనుచు నేతెంచి రఘువరుం గనుంగొని. 285

క. ఆజులకు నరుగునప్పుడు, రాజులు తొడి పూసి కట్టి రమణీయశ్రీ
రాజిల్ల వలయుఁ గావున, రాజోత్తమ తాల్ప నవసరము భూషాదుల్. 286

తే. అనుచుదివ్యంబులై చెలువారునంబ,రములుభూషణములుఁగవచములునాయు
ధములు నెలమిమై నిచ్చినదాశరథులు,వరుసఁగైకొనిధరియింపవార్ధిమఱియు.

క. వరుణుఁడు పూజార్థము దన,పురికిని మిముఁ బిల్వ నన్నుఁ బుత్తెంచె నరే
శ్వర విచ్చేయం దగు వ,త్తురు గా కని పలుక నతికుతూహలలీలన్. 288

వ. వరుణలోకంబునకుం జని సముచితప్రకారంబున నా ప్రచేతసుచేతం బూజితు
లగుచు మగిడి యేతెంచి రంత నక్కడ దశకంధరుండు. 289

—రాముఁడు సేతువు దాఁటి వచ్చుట విని రావణుఁడు మంత్రులతో నాలోచించుట.—

క. అర్ణవము గట్టి దిక్కులు, ఘూర్ణిల్లఁగ రిపులు లెక్కగొనక సువేలా
భ్యర్ణమున వచ్చి విడియుట, కర్ణాకర్ణిగ నెఱింగి కలఁగినమదితోన్. 290

సీ. కొలువున కేతెంచి కలయ మంత్రులఁ జూచి, వారితో నిట్లను మీరు నాకుఁ
బనులకుఁ గలవార లని చూతుఁ బ్రెగ్గడ, లగుచున్నమీ నేర్పుఁ దగవు లెస్స
జడనిధి బంధించి కడచి వచ్చిరి మర్త్యు, రీవార్త లరయంగ వేవు లేద
రాజు లేమఱియున్న రాజనీతిస్థితి, సచివు లేమఱి యుండు టుచిత మగునె
నేర కున్నారె కొంద ఱెవ్వారొ మమ్ము, నొల్లకున్నారు గాక నాఁ దల్లడిల్లి
1వారలందఱుఁ దల లటు వ్రాలవైవ, నింద్రజితుఁ డంతఁ దండ్రితో నిట్టులనియె.

ఉ. రాచగుణంబు పోవిడిచి రాజ్యము గోల్పడి వీడు వెల్వడం
ద్రోచినఁ జక్కవచ్చిన నరుండును గ్రోఁతులు నాఁగ నెంత దో
షాచరనాథ దీనికి విచారము మేలె యిటైన నట్లు భ
గ్నాచలపాటనక్షమము లైనభుజంబుల పెంపు దూలదే. 292

సీ. దిగ్విజయార్థినై దివిజసేనల గిట్టి, జంభారి నాగపాశములఁ గట్టి
తెచ్చితి జముక్రొవ్వు దీర్చితి వరుణు నోడించితి ధనదు నొడిచితిఁ గాల
కేయాదిదనుజుల గెలిచితిఁ గాద్రవేయుల నదల్చితి సోము నుష్ణధాముఁ
బఱపితి వసువులఁ బరిభవించితి మరుద్గణములఁ దోలితిఁ గడఁక మఱియు
నవనిపైఁ గలరాజుల నాజులందుఁ, గాందిశీకులఁ జేసితిఁ గడిమి నన్నుఁ
జెనయ నెవ్వఁడు గలఁ డేల చింత నీకు, నాశరార్చుల కెదురె వానరులు నరులు.

చ. గజుఁడును జాంబవంతుఁడును గాలితనూజుఁడు నంగదుండు స
ర్కజుఁడు సుషేణుఁడున్ మొదలు గాఁ గపికోటులు రామలక్ష్మణుల్
రజనిచరాధినాథ సమరంబున నీసుతుఁ డింద్రజిత్తుపె
న్భుజముల నుగ్గునూచ మయి పోయినవారలు గాఁ దలంపుమీ. 294

వ. అనినం బ్రహస్తుండు హస్తం బెత్తి వియత్తలంబున నదరులు సెదర ముసలంబుఁ
ద్రిప్పుచు నిట్లనియె. 295

చ. అనిమొన మేఘనాథుఁ జెనయం గలవీరుల మున్న గంటిమే
యనిమిషదానవోరగభటాదులయందును నిమ్మహాశరా
సనుకథ లెల్లనేల పెలుచన్ విలసన్ముసలంబు గ్రాలఁ బే
ర్చిననుఁ దేఱిచూడఁ గలరే కపులుం గడుఁ బేదమర్త్యులున్. 296

వ. అనిన ధూమ్రాక్షుం డిట్లనియె. 297

---

1 వారు దలలను వ్రాలవై చూరకున్న నింద్ర.

ఉ. ఏమఱిపాటు వేచి మన ✽ మిందఱుఁ బైపడి రాత్రివేళ శా
ఖామృగసేనఁ జొచ్చినమొ ✽ గంబునఁ జేతులతీఁట వో ధను
స్తోమరభిండివాలపర ✽ శుక్షురికాపరిఘాదిసాధన
స్తోమముపాలు చేసి బలి ✽ సూపుదమే ఘనభూతకోటికిన్. 298

వ. అనిన మహోదరుం డతనిపల్కులకుం గనలి యిట్లనియె. 299

సీ. రాఘవసుగ్రీవ ✽ రక్షితంబును మహా, వీరవానరపరి ✽ వేష్టితంబు
నగుఁ గాన దురవగా ✽ హం బగుఁ దద్బల, మనిన నీవెరవులు ✽ వినుఁడు సేతు
వొనరించుచో నొండె ✽ నుదధి దాఁటెడుచోట, వీడెత్తుచో నొండె ✽ విడియుచోటఁ
జనుగాక యప్పుడు ✽ శత్రులఁ జెఱుపంగ, నేమఱియున్న వా ✽ రెలమి మనల
కంటఁబడఁకఁ బ్రామి ✽ కడిమిఁ ద్రికూటాద్రి, యాక్రమించి రింక ✽ నధికభయము
సేయఁగలరు సకల ✽ సేనలతో వారిఁ, దాఁకి గెలుత మొండు ✽ తలఁపు లేల. 300

క. అనుడు నతికాయుఁ డిట్లనుఁ, జన దనక నిశాచరేశ ✽ జనకతనూజం
గొనివచ్చి తట్లు కేవల, వనితయె రామునకు మనకు ✽ వైరము గలదే. 301

క. దుష్టజననిగ్రహంబును, శిష్టప్రతిపాలనంబుఁ ✽ జేయుచు ధర్మా
విష్టుఁ డగురాజు చెడఁడు ని, కృష్టుం డగురాజధర్మ ✽ కృతిఁ జెడిపోవున్. 302

ఉ. వంచన నన్యకాంతఁ గొని ✽ వచ్చితి వచ్చినకోలెఁ జేటు సూ
చించుమహానిమిత్తములు ✽ చెప్ప ననేకము లింక నైన న
క్తంచరనాథ సామమునఁ ✽ గల్గెడుమే లది యొంట లేదు రా
త్రించరవంశనాశ మొన ✽ రింపక జానకి నిచ్చి పుచ్చవే. 303

రావణుఁడు శుకసారణు లను వేగులవాండ్ర వానరసేనఁ బరీక్షింపఁ బంపుట.

వ. అన నప్పలుకు లాదరింపక నిలింపారాతి శుకసారణులం గనుంగొని మీరు వారి మర్మంబులు సంగరోద్యోగంబులుఁ గల తెఱంగు లెఱింగి రావలయుఁ గపటరూపంబులు ధరియించి వానరవాహినిం బ్రవేశించి. 304

చ. తరుచరసేన సాగరము ✽ దాఁటినచందము వీటిపెంపు వా
నరభటు లున్నసొంపుఁ గపి ✽ నాయకు లాడెడుపంతముల్ దివా
కరసుతు తెంపు రాఘవుల ✽ గర్వము నొక్కొకవానిఁ గొల్చుపె
[1]న్నరవులసంఖ్యలుం గలయ ✽ నేర్పున నేర్పడఁ జూచి రండొగిన్. 305

క. అనవుడు వారలు మాయా, వనచరులై వీడు సొచ్చి ✽ వరుస మహీభృ
ద్ఘనవనశృంగగుహాంతర, వననిధితీరముల నున్న ✽ వానరబలమున్. 306

ఉ. ఇక్కడ నింద ఱింద అని ✽ యెన్నఁ దలంచియు లెక్క కెక్కదై
యెక్కడఁ జూచినం బుడమి ✽ యీనినకైవడి నిండి చూడ్కికిన్
వెక్కసపాటొనర్చుకపి ✽ వీరుల నారయఁగా విభీషణుం

1 'పెన్వెరసుల సంఖ్యలుం' అ. ప్ర.

దక్కపటక్రమం బెఱిఁగి యారజనీచరచారయుగ్మమున్. 307
వ. వనచరులచేతం బట్టించి కొనివచ్చి రఘుపతిముందటం బెట్టి యి ట్లనియె. 308
క. వీరలు శుకసారణు లను,వారలు దశకంఠువేగువారలు కపటా
కారములు పూని మర్మము,లారయుచుండుదురు తిరిగి యఖిలజగములన్. 309
వ. అని యతండు విన్నవించిన నన్నిశాచరులు భయకంపితాంగు లగుచుం గేలు
మొగిచి. 310
క. దేవా దూతలము దశ,గ్రీవుఁడు పుత్తేర నిట్లు కృత్రిమభంగిన్
దేవరసైన్యము చూడం,గా వచ్చినరాక తప్పు గల దని పలుకన్. 311
క. అల్లన నవ్వుచు సజ్జన,వల్లభుఁ డను దూత లయ్యు వధ్యులు మీరల్
ముల్లోకములకు డెందము,ము ల్లగుదశకంఠుతోడి ముచ్చల రగుటన్. 312
తే. అయిన నల్పుల మిముఁ జంపి నప్పు డేమి, గలుగునటుగాన వెఱవక బలమునోనరఁ
జూడవలయునంతయుఁ జొచ్చిచూచిపోయి,పంక్తికంధరుతోడనాపలుకుగాఁక.
క. క్షితిసుత నేలావునఁ దెచ్చితి నీ వాలావు సకలసేనలతో నా
జితఱిం జూపుచు నాశర,తతి కించుక సైఁపు మనుము దర్ప మెలర్పన్. 314
మ. దిననాథుం డుదయాద్రిశృంగమున కేతే నెల్లి మారీచర
క్తనిషిక్తం బగునాశరంబు మునుగా ధారాళమై ఘోరమై
ధనురభ్రంబునఁ బుట్టునంపజడిచేతం గూలు లంకాపురీ
ఘనసాలాదుల నేలమట్టముగ నాక్రంపింప నక్తంచరుల్. 315
క. అని పలికి వీడుకొల్పిన,వినతు లగుచు దేవ నీవు విజయశ్రీకై
కొను మనుచుఁ జక్క లంకకుఁ, జని చేతులు మొగిచికొని దశగ్రీవునితోన్.
వ. నిశాచరేశ్వరా యేము కపిసైన్యంబు సొచ్చి సర్వంబు నరయునెడ విభీషణుం
డెఱింగి మముఁ బట్టించి వనచరుల కొప్పించి రఘుపతిముందటం బెట్టించిన నమ్మ
హాత్ముండు కరుణించి విడిచి పుత్తెంచిన వచ్చితి మంతయు నంతకుమున్న చూచి
నారము విన్నవించెద మవధరింపుము. 317
ఆ. బాహుబలము నస్త్రబలము విచారింప, రాముతోడ సంగరమునఁ దొడర
వీరుఁ డెందుఁ గలుగనేరఁ డమ్మహాత్ము,ననుజుఁ జూచినపుడునట్ల తోఁచు.
చ. ఖరకరసూనుఁ డుగ్రబలగర్వితుఁ డాతనిఁ జెప్పనేల త
త్పరిసరవర్తులై గిరులతాత లనం గపియూథనాథు లు
ద్ధురగతి నున్నవారు రణదోహలు లందఱు యామినీచరే
శ్వర మనకం దొకం డొకఁడ చాలు నజయ్యులు వార లారయన్. 319
క. నాఁడు మనలంకఁ గాల్చిన,వాఁడును నీలుండు నలుఁడు వాలిసుతుండున్
వాఁడిమగలు సమరమునకు, మూఁడవకను లేనిరుద్రమూర్తులు వింటే. 320
వ. దశయోజనవిస్తృతంబును శతయోజనాయతంబునుగా సేతు వొనర్చి కడలి గడచి

దక్షిణతీరంబున వానరసైన్యంబు విడియుట నిక్కువం బక్కపిబలంబుల లెక్కింప
నలువకు నలవి గాదు రామలక్ష్మణసుగ్రీవవిభీషణరక్షితం బై సురాసురాదులకు
నభేద్యం బగుచుండు నొండువిచారంబు లుడిగి నీ వింక లంక నిరాతంకంబుగా
నేలం దలంచిన జనకతనయ నారామున కొప్పించుట కార్యం బని సారణుండు
పలికిన రావణుం డతనిం గనుంగొని. 321

క. సర్వజగంబులు బెదరఁగ, గర్వంబున దివిజదనుజగరుడోరగగం
ధర్వాదు లైన వచ్చిన, నుర్వీసుతఁ బుచ్చఁ బోదుతు నోడుతుం గడిమిన్.

చ. వికృతము లైనమర్కటులవేషము లక్కడ నీవు చూచి బీ
తు కుడిచి వచ్చి నోరికొలఁదుల్ పచరించెదు నానిశాతసా
యకములకుం బురందరుఁడో యంతకుఁడో వరుణుండో యక్షనా
యకుఁడో మనుష్యుఁ డైనయతఁ డాకపిసైన్యము దేవసైన్యమో. 323

వ. అనుచు బహుతాలోన్నతం బగునొక్కసౌధం బెక్కి చూడ్కులకు నక్కజం బగు
చున్నసైన్యంబు సూచి సారణుం గనుంగొని యివ్వానరవీరులం దెవ్వరు బలా
ధికు లెవ్వరు సమరోత్సాహంబు గలిగియుండుదు రెవ్వ రేకులంబువా రెవ్వ
రెంతబలంబున కధిపతు లెవ్వరు యూథపయూథపు లంతయు నెఱింగింపు
మనిన నతం డి ట్లనియె. 324

చ. తపనజుసేనముందట నుదగ్రబలోద్ధతు లై నలక్షయూ
థపు లదె చుట్టునుం గొలువఁ దా మనలం గనుఁగొంచు నంజన
ద్వీపమొకో నాఁగ గర్జిలుచుఁ దెంపునఁ గ్రాలెడువాఁడు నీలుఁ డ
క్కపికులనాథు రాత్రిచరకంటకుఁ గంటె నిశాచరేశ్వరా. 325

సీ. శాఖామృగేంద్రులు శంఖశతంబును, బద్మసహస్రంబు బలసి కొల్వఁ
గమలకేసరరోమకాంతిఁ జె న్నొందుచు, మేరునగోన్నతి మేను మెఱయ
దిగిభశుండాదండదీర్ఘభుజార్గళ,యుగము మీఁదికి నెత్తి యుగ్రభంగి
వాలంబు నేలతో వడి వ్రేయుచును లంక, దృష్టించి యోధులు దీడికొనుచు
వాఁడిమగఁటిమి నట్లున్నవాఁడు వాఁడు, వాలికొడు కంగదుం డనువాఁడు దేవ
కంటె కడిమి నితఁడు తండ్రికంటె నెక్కు, డర్బుదాచలమేలు నీయరిదిబిరుదు.

క. యువరాజ్యపట్ట మితనికి, రవితనయుఁడు గట్టినాఁడు రక్షోభటపుం
గవ యిక్కపిపుంగవునకు, బవరంబునఁ దోడు నాఁటిపావని కంటే. 327

ఆ. సేతుబంధనంబు సేసినజగజెట్టి, విశ్వకర్మకొడుకు విపులభుజుఁడు
నలుఁడు సంగరాంగణమున సేనాసమ,న్వితము గాఁగ నితనివెనుక నిలుచు.

క. వనచరులు వేయికోటులు, నెనిమిదియయుతములుఁ గొలువ సేపున సుతరుం
డనునాఁడు వాఁడె చెలఁగెడు, ననుపమబలయుతుఁడు చందనాద్రిఁ జరించున్.

క. పీతశ్యామలశోణ, శ్వేతబలము పేర్చుచున్నవీరునిఁ గంటే

శ్వేతుం డనువీరునిఁ గల, ధౌతాచలనిభుని యాతుధానకులేంద్రా. 329

చ. ధరణీతలంబు పెల్లడ్రువ దాఁటుచు దిక్కులు వ్రయ్య నార్చుచున్
హరు లొగి వేయిలక్షలును నన్నియె కోటులుఁ గొల్వ నట్లు భూ
ధరనిభ మైనమే నమరఁ దాల్చి వెలింగెడు వేగవంతుఁ డ
గ్గిరిచరవీరుఁ డర్కజుని కిం జెలి యీతఁడు రాక్షసేశ్వరా. 330

చ. కొలిచి ప్లవంగయూథములు కోటియు ముప్పదిలక్షలుం గెలం
కులఁ జెలఁగం బిశంగరుచి ఘోరపుమేను వెలుంగఁ జూడ్కి కు
జ్జ్వలుఁ డగువాఁడు రంభుఁ డనువాఁడు నిశాచరలోకనాథ ని
శ్చలమతి యేలు శైలములు సహ్యసుదర్శనకృష్ణవింధ్యముల్. 331

క. లంకాధిప పదికోటులు, బింకపువానరులు గొలువఁ బెల్లార్చి భుజం
బంకించునతఁడు కుముదుఁడు, సంకోచనశిఖరి నీప్రచండుం డుండున్. 332

క. నలువదికోటులు కపివీరులతో శరభుఁ డనువాఁడు రోదసి పగులం
బెలుచ నదె మల్లసఱచుచుఁ, జెలఁగెడుఁ బ్రాలేయనగము చెల్లు నితనికిన్.

క. రక్షోవల్లభ యేఁబది, లక్షలు యూథపులు గొలువ లలిఁ బనసుం డ
వృక్షచరాగ్రణి కెరలెడు, నీక్షించితె పారియాత్రమీతం డేలున్. 334

మ. తను శాఖామృగషష్టిలక్ష గొలువన్ ధారాధరధ్వానమో
యన గర్జిల్లెడు నల్లవాఁడె వినతుం డవ్వీరు శైలంబు మం
థనగం బంతియ సేనతోఁ గనలుచున్నాఁ డట్లు సక్రోధనుం
డనుశూరుండును వీఁడె వీఁ డునికి పర్ణాశాతటోగ్రాటవుల్. 335

ఆ. హరులు గామరూపధరులు డెబ్బదిలక్ష, లని నజయ్యు లైన యట్టివారు
గొలువ నడుమఁ జూఁడు కొండకైవడి నున్న, కపివరేణ్యుఁ గంటె గవయుఁ డతఁడు.

వ. అని పలికి మఱియు ని ట్లనియె. 337

క. స్కంధావారము మధ్య, స్కంధంబున నున్న సకలకపినాథులఁ ద
ద్బంధురసైన్యములను దశ, కంధర పరిపాటిఁ జూపఁగం జూడు మొగిన్. 338

తే. వృక్షపాషాణపాణులై వేనవేలు, యూథనాథులు దనచుట్టు నుండ వాల
రోమజాలంబు బాలార్కరుచులఁ గడవ, వెలుఁగునాతఁడు హరుఁ డనువీరవరుఁడు.

తే. నీలమేఘజాలంబులలీల మెఱయ
వెలుఁగుబలుమొత్తములతోడ నెసఁగునతఁడు
ధూమ్రుఁ డిమ్మేటి నర్మదాతోయ మెలమిఁ
గ్రోలుచును ఋక్షవంత మన్కొండ నుండు. 340

ఉ. కాటుకకొండలట్టిఘనకాయములం గలయూథపోత్తముల్
కోటులు చుట్టునుం గొలువ ఘూర్ణిలునీతఁడు జాంబవంతుఁ డ
న్పోటరి ధూమ్రుతమ్ముఁడు గనుంగొను మీతఁడు వజ్రకాజిఁ దో

డ్వాటోనరించి వేల్పులన § భం గనినాఁడు వరమ్ము లిమ్ములన్. 341

క. మాటికి మనప్పై నుఱుములు, చాటుచు వేగోటు లద్రి § చరులు గొలువ నా
స్ఫోటించి నేల కాలం, దాటించుచు నున్నవాఁడు § దంభుఁడు కంటే. 342

ఆ. ఒడలు యోజనంబు § నిడుపును బొడవునై, యుర్విఁ జేతు లూఁది § యున్నవాఁడు
వాఁడె ధనుఁడు వాఁడు § వాసవు నాజి జ,యించినాఁడు కపుల § కెల్లఁ దాత.

సీ. మేటిమర్కటులు వే § గోటిపద్మంబులు, గొలువఁ గల్పాంతవి § ఘూర్ణమాన
జలధరాడంబర § మొలయ నజాండంబు, వ్రయ్యఁ బెల్లార్చుచు § వాల మార్చు
వాఁ డింద్రజాలుఁ డ § న్వాఁడు సురాసుర,సంగరంబున దేవ § సైన్యమునకుఁ
దోడయి విక్రమ § క్రీడ సల్పినశూరుఁ, డీశానసఖునకు § నిష్టసఖుఁడు
గంధవహుని చెలికి § గంధర్వకన్యకుఁ, బుత్త్రుఁ డితఁడు ద్రోణ § భూధరేంద్ర
మేలుచుండు నెలమి § వాలునవ్వీరకుం,జరునిఁ జూచితే ని § శాచరేంద్ర. 344

క. శైలాకృతి మే నమరఁగ, వేలకులు కపులు గొలువ § వీరుఁడు గజుఁ డీ
వాలుమగఁడు హైమవతీ,కూలంబున శిశిరబీజ § కుధరం బేలున్. 345

క. వాతోద్ధూతమహాజీ,మూతముగతి దోఁప సేన § ముందట మనప్పై
నేతెంచుయూథపాధిపు,నాతనిఁ జూచితె ప్రమాథి § యనుకపినాథున్. 346

తే. ప్రకటబలులు గోలాంగూల § భటులు నియుత
శతము శతకోటియును దన్ను § నతులగతులఁ
గొలువఁ బొలుచునితఁడు గవా § క్షుండు మేరు
శైల మివ్వీరునెలవు దో § షాచరేంద్ర. 347

క. హనుమంతుతండ్రి కేసరి, యనువాఁ డదె పేర్చి వాల § మార్చుచు మనప్పైఁ
గనలెడుఁ గంటే యవ్వీ, [1]రునకుం బదివేలు వింటె § ద్రుమచరు లెలమిన్. 348

సీ. దంష్ట్రాచతుష్టయ § దారుణాననముల,నిశితోగ్రనఖముల § నిడుద లైన
లాంగూలముల నొప్పి § లాఁగలు వెలువడ్డ, కంఠీరవంబుల § కరణి వెలిఁగి
కనలుదవాగ్నుల § గతి విషజ్వాలలు, గ్రక్కుమహాపన్న § గములపగిది
జంగమాచలముల § చాడ్పున నొప్పారి, కదలనికాలమే § ఘములమాడ్కి
నద్భుతావకాశు § లైనవానరవీర,భటు లనేకు లట్లు § బలసి కొలువ
సమరమునకు వాలి § శతవలి యనువాఁడు,వాఁడె తిమురుచున్న § వాఁడు కంటె.

క. సూరెల వేగోటులు కపి,వీరులు గర్జిల్ల నట్లు § విలసిల్లెడునా
శూరోత్తముఁడు సుషేణుఁడు,తారుకొడుకు గామరూప § ధరుఁ డితఁ డధిపా.

తే. గంధమాదనోల్కాముఖ § క్రథనతార,పనసజంఘప్రజంఘార్క § భరతవృషభు
లనఁగ నేకైకయూథస § హస్రలక్షు, వరులు వా రాపదుంద్రు దు § ర్వారబలులు.

వ. మఱియు వింధ్యాచలవాసు లైనవానరవీరు లనేకానీకంబులతో దుర్వారబలం

---

1 రున కఱువదివేలు నేలు ఋక్షాచలమున్.

బులఁ గడంగి కయ్యంబునకుం గాలుద్రవ్వుచున్నారు లెక్కింప నలువకు నలవి
గా దని పలికె నప్పుడు శుకుండు రావణుం గనుంగొని. 352

క. ఒక్కొకటి వేయికోటులు, మొక్కలపుంగపులు గలుగు§మొన లవి ముయ్యే
డొక్కటఁ గొలువఁ బొలుచునా, రిక్కలఁ దాఁకినపొడువు దశరీముఖుఁ డధిపా.

సీ. శంఖంబు లేకవింశతిసహస్రంబులు, బృందంబు లవి రెండు § వేలనూర్లు
గలయులపెనుమొన § గాసిలి మనమీఁద, మొగ్గదుసుగ్రీవు§మూలబలము
గామరూపులు దేవ§గంధర్వులకు జనిం, చినయట్టివారు కి§ష్కింధవారు
వృతభూధరఘోర§వృష్టి లంకాపుర, గోపురాదులఁ గుప్ప§గూల్తు మనుచు
నాకసంబు దెసలు § నార్పుల నద్రువ ను, త్తాలతాలహతులఁ § దార లురుల
నేపుతోడ నాజి § కెదురుసూచుచు నున్న, వారు రాక్షసేంద్ర § వారు కంటె.

క. అందఱిలో మెఱసెద రదె, మైందద్వివిదు లనుకపికు§మారులు వీరల్
బృందారకసము లమృతము, నం దృప్తిం బొందినారు § నాఁ డజుదయచేన్.

తే. వారిచేరువఁ గనలెడు§వారు సుముఖ, విముఖు లీరేడుకోటులు § వృతచరులు
వారు మృత్యువుకొడుకు ల§పారబలులు, తండ్రికంటె బెట్టిదులు న§క్తంచరేంద్ర.

సీ. అలనాఁడు మనలంక § యవలీలఁ జుఱువుచ్చి, వడిఁ జన్నవాఁ డల§వాఁడు వాఁడె
కేసరితనయుండు § గిరిచరాగ్రేసరుం, డనిలతనూభవుఁ § డనఁగఁ బరఁగు
బాల్యంబునప్పుడు § బాలార్కబింబంబుఁ, బొడగని ఫల మను§బుద్ధి మూఁడు
వేలయోజనములు § వినువీథి కెగసి య, ట్లందఁజాలక యుద§యాద్రిమీఁద
హనువు నలియఁబడుట § హనుమంతుఁ డనుపేరు, గలిగెనితని కితఁడు§గామరూపి
జలధు లైనఁ గలఁపఁ § జాలు నవ్వీరులా, వజున కైన నెఱుఁగ § నలవి గాదు.

సీ. అక్కలి తెగలోన § హరువిల్లు విఱిచిన, యాజానుదీర్ఘ బా§హార్గళంబు
లమర నిందీవర§శ్యామకోమలకాంతి, నఖిలైకమంగళా§యతన మైన
యమ్మేను విలసిల్ల § నరవిందములచాయ, నచటెల్లఁ బచరించు§నట్లు దోఁప
నలరుచూపులు భాను§జాదుల నెమ్మోము, లలరింప ముకుళిత§హస్తుఁ డగుచు
మానవిభీషణుండు § దనవామభాగంబు, సేరి లంక తెఱఁగు § చెప్పఁ గేల
నమ్ము ద్రిప్పు నమ్మ§హాధనుర్ధరుఁ గంటె, రాముఁ డతఁడు సుమ్ము § రాక్షసేంద్ర.

క. ఇతఁడు ధనుర్వేదవిదుం, డతిరథుఁ డిక్ష్వాకువంశ్యు§లం దెల్ల జగ
త్త్రితయంబున లేఁ డితనికిఁ, బ్రతి బ్రహ్మాస్త్రాదిదివ్య§బాణప్రౌఢిన్. 359

సీ. మృగభాతిఁ బొలిచిన§మీమంత్రిమారీచు, పసిఁడిచర్మంబుపైఁ § బవ్వళించి
నీపేరు విన్నంతఁ § గోపించి మండెడు, మిత్రతనూభవు§మీఁద వ్రాలి
నిను వాలమునఁ గట్టి § వనధుల ముంచిన, వాలినందనునిపైఁ § గేలు మోపి
యలనాఁడు మీసుతు § నక్షునిఁ జంపిన, గాడుపుఁబట్టిపైఁ § గాలు సాఁచి
మొనసి నీదునహోదరి§ముక్కుసెవులు

మోటుపఱిచినఖడ్గంబె ప్రోలఁ గాల
ఖరునిఁ దునిమినశితసాయకంబు మొక్క
దీర్చుచున్నాఁడు కంటె వైదేహివిభుని. 360

చ. మెఱుఁగుపసిండిచాయ గలమేను వెలుంగ విశాలనేత్రముల్
గిఱిగొన లంకపైయలుకకెంపునఁ గోకనదచ్ఛదద్యుతిం
జెఱగొనుచుండ రామువలచే యనఁగాఁ దగియున్నవాఁడు ద
గ్గఱి కుడిదిక్కునందు రణకర్కశు లక్ష్మణుఁ గంటె రావణా. 361

సీ. కమనీయశతహేమకనకమాలిక యురస్స్థలమునఁ గ్రాల లక్ష్మణునిఁ గదిసి
మెఱుపుసొంపునఁ దనమే నొప్ప నట్లున్న, గిరిచరోత్తముని సుగ్రీవుఁ గంటె
యాజుల జయ మిచ్చు నాబిరు దారయ, వానరరాజ్యంబు వాలిఁ జంపి
యితనికి నారాముఁ డిచ్చినాఁ డీతఁడు, నేర్పునఁ గులమున నీతిఁ గీర్తి
బాహుబలమున జవమున సాహసమున
నధికుఁ డగుఁ గొండలందు హిమాద్రికరణి
నెల్లయూథాధినాథుల నేలుచుండుఁ
బంక్తికంధర కిష్కింధపట్టణమున. 362

క. విను మీతనిసేనం గల, వనచరభటసంఖ్య వర్గవర్గము లెల్లం
బెనురాశి సేసి కవిలెం, జన వ్రాసినవెరసుబడి నిశాచరనాథా. 363

చ. పొరిఁ బదిసున్నలున్ నెలయు బొట్టు మృగాంకుఁడు నేడుమిన్నులున్
ధరణియు మూఁడుబిందులు సుధాకరుఁడుం బదునేనునింగులున్
ధరయుఁ బురత్రయంబు హిమధాముఁడు నంబరసప్తకంబుఁ జం
దురుఁడు నభశ్చతుష్కము విధుండును గాఁ జను నంకమాలికల్. 364

వ. అది యెట్లం టేనిఁ గోటియు శంఖంబును మహాశంఖంబును బృందంబును మహా
బృందంబును బద్మంబును మహాపద్మంబును ఖర్వంబును మహాఖర్వంబును సము
ద్రంబును నోఘంబును ననం గల్గుమహాసంఖ్యలు నూటినుండి వరుస నొండొం
టికి లక్షగుణంబు లెక్క డగుచుండు నం దోఘంబును సముద్రంబును నూఱుఖ
ర్వంబులును వేయిమహాపద్మంబులును నూఱుబృందంబులును వేయిమహాశం
ఖంబులు నొక్కశంఖంబును వేయికోట్లు నై గణుతింపం బడు నిట్టిమహాబలంబు
లం గొని నీతో సమరంబుసేయ గర్జిల్లుచున్నవాఁ డవ్వీరుం డింతయు నెఱింగి చే
యం దగినకర్జం బాచరింపు మనిన రావణుండు. 365

ఆ. ఆనరేంద్రులతేజంబు భానుసూనుఁ, డున్నచందంబు వానరయూథపతుల
తెంపు నయ్యైబలంబులసొంపుమనసు, గలఁప శుకసారణులదిక్కుఁ గలయఁజూచి.

చ. అలుగ ననుగ్రహింపఁ బ్రభుఁ డైననిజేశ్వరునొద్ద నాప్తులున్
వలఁతులు నైనవారు పగవారి నుతింతురె దేవదానవా

దులకు నజయ్యుఁడై నను దుర్బలు లీనరవానరాధము
ల్కలన నెదుర్చువారఁట తలంకక నాకడనా వృథాకథల్. 367

క. చారులు మంత్రులు నిష్టులు, నేరుపు గలవారు ననుచు నేరక మిము ము
న్నారయ రక్షించినఫల, మూరఁగ మీవలన నిప్పు డది యేర్పడియెన్. 368

క. ప్రతిపక్షపక్షపాతులు, మృతికర్హులు మంత్రులైన మిముఁ గార్యబహి
ష్కృతులం జేయుట చంపుట, హితులరె మీ రింక నాకు నెట్లుఁ దలంపన్.

—రావణుండు శార్దూలాదిచారులను వానరసేన నరసి రా నంపుట.—

వ. అని పలికి మహోదరుం గనుంగొని వేగు పనుపం దగినవారలం బిలువం బంపు మనిన నతండు శార్దూలుండు మొదలగువార్తావహులం దెచ్చి ముందటం బెట్టుట యు వారిని రామవృత్తాంతం బరసి ర మ్మని నియోగింప వారును బ్రచ్ఛన్నమార్గం బున సువేలాచలంబున కరిగి వానరస్కంధావారంబు ప్రవేశించి యరయునెడ విభీషణుం డెఱింగి పట్టించి వనచరులచేత నొప్పించుచు రఘుపతిసన్నిధికిం దెచ్చు టయు నన్నరేంద్రుం డన్నిశాచరుల కి ట్లనియె. 370

ఉ. భూమితనూజ నట్లు గొని పోయినదుర్మద మింక కుండఁ దా
నేమఁట చేయు లావు గల రెవ్వరు దోడఁట చక్కఁ జాఁగి సం
గ్రామసమర్థుఁడై నడచుఁ గాక సమస్తసురావరోధబం
దీముదితాత్ముఁ దన్నుఁ గడ తేర్పక పోయెద రెట్లు రాఘవుల్. 371

చ. కనియెద రెల్లి రక్కసులు కన్నులపండువు గాఁగఁ బైపయిం
గనదురురత్నపుంఖకలికారుచిజాలనిరంతరంబులై
కనలుచు లంకపై నిగుడఁ గా దశకంఠకఠోరకంఠఖం
డనచణచండమార్గణగణస్ఫురణస్ఫుటవిస్ఫులింగముల్. 372

వ. అని పలికి విడిపించుటయు వారు లంకాపురంబున కరిగి రావణునకుం దమపరి భవంబు మొదలుగాఁ గలతెఱం గెఱింగించి వెండియు. 373

క. గరుడవ్యూహము గా వానరసేన నమర్చికొని రణక్రీడకు నా
ధరణిపతి వచ్చుచున్నాఁడు, దురవడి నట సీతఁ బుచ్చు టుచితం బింకన్. 374

మ. అటు గాకున్న మగంటిమిం గడఁగి బాహాటోప మేపార మ
ర్కటసైన్యంబు నెదిర్చి రాఘవుకనత్కాండప్రచండానల
చ్ఛట లొక్కింత సహింతు గా కనుడు రోషగ్రంథిలభ్రూకుటీ
కుటిలస్ఫారితభయంకరుం డగుచు రక్షోనాయకుం డి ట్లనున్. 375

క. తరుచరుల యేల వారికి, దురమున నింద్రాదిసురలు తోడై చనుదెం
తురు గా కే నందలఁ జము, పురమునకుం బుత్తుఁ గాక పుత్తునె సీతన్. 376

వ. అనుచు నిశాచరవీరులం జూచి మీ రారు మీబలంబులఁ గూడుకొని యుద్ధసన్న ద్ధుల రై యుండుం డని నియోగించుచు నంతఃపురంబున కరిగి విద్యుజ్జిహ్వుం

డనువానిం బిలిచి పరమరహస్యంబుగా నద్దశాననుం డతని కిట్లనియె. 377

క. శరములు నొకవిలు మాయా,శిరమును గొనిపోయి చూపి సీతా యిదె నీ
పురుషునిఁ జంపితి మని నీ,వెరవు మెఱయ వలయుఁ గపటవిద్యాచతురా. 378

వ. అని పలికి తాను నశోకవనంబునకుం జని. 379

తే. పలుచఁబాఱిననునుఁజెక్కు పాణిపంక
జమునఁ జేర్చి యుండంద బాష్పములు దొరఁగఁ
గూరువగలఁ గుందుచు నట్లు ఘోరరాక్ష
సీసురక్షిత యై యున్నసీతఁ జూచి. 380

క. నీకొఱకై యత్నంబు ల,నేకంబులు సేసి మొదల నెలనాఁగ నినుం
బైకొని వేడఁగ నన్నుం, గైకొన వై తెట్లు నింకఁ గైకొందు గదా. 381

ఉ. ఎవ్వరు దిక్కు నీకుఁ గల రేమిటి కింతచలంబు లోకముల్
మువ్వురుసం గలంచి తుద ముట్టినన న్నవధీరణంబునం
బువ్వులు దూపు లై నవెడ పోటరిబారికిఁ ద్రోచినట్టినీ
క్రొవ్వఱ నాఖరాంతకుఁడు గూలెఁ జుమీ సమరాంగణంబునన్. 382

క. ఇట మీఁ దెవ్వరికిం దె,ల్లటిగా నీ విట్టు లునికి లలనా నన్నే
లుట మూఁడుజగంబులు నె,క్కటి యేలుట గాదె రామకథ [1]మఱు మింకన్.

వ. వినుము తదీయవధప్రకారం బతండు కపులం గూర్చుకొని కడలిఁ గడచి దక్షిణ
కూలంబున విడిసె నని వేగులవారిచేత నెఱింగి యేను బ్రహస్తప్రముఖంబుగా
నిఖిలబలంబును గూర్చి పోటునకుం బనుచుటయు నర్ధరాత్రి వేళ నవ్వేలంబు సొచ్చి
పథపరిశ్రాంతి నిద్రాపరవశు లై యుండఁ బ్రచండగతి రక్కసులు పెక్కుముఖం
బులం గదిసి ముద్గరపరిఘపట్టిసప్రాసఖడ్గచక్రాదుల సుగ్రీవజాంబవదాంజనేయ
మైందద్వివిదముఖ్యు లైనబలీముఖుల వధియించిరి ప్రహస్తుండు మస్తకంబు ద్రుం
చి రామచంద్రు నస్తమితుం జేసె హతశేషు లైనవానరులును లక్ష్మణుండును
రయంబునం బాఱి సముద్రంబునం బడి రదె పురంబునం జెలంగెడు మదీయవిజ
యభేరీధ్వను లాకర్ణింపు మతనితలయుం దెత్తు రింతకు ననునంతలోన విద్యుజ్జి
హ్వుండును సంభ్రమంబునం బఱతెంచి రావణునకు మ్రొక్కి తన్నియోగంబునం
దన తెచ్చినశరశరాసనశిరంబులు సీతముందటం బెట్టి చనియె నంత నంతర్గ
తంబున. 384

చ. పవనతనూజుచేత వినఁబడ్డ విభాకరసూనుతోడి బాం
ధవము నిజంబు నిక్కమొకొ దైవము యీచెడువార్త యంచు బి
ట్టవిసినయుల్లముం దొరఁగుకన్నులు నై యటు లుండి పోల న
య్యవనిజ చూచి రామశిర మా నని మూర్ఛిలి వ్రాలె భూస్థలిన్. 385

1 నుఱు మింకన్.

క. నఱికినకదళీకాండము, తెఱఁగున నటు వ్రాలి తడసి § తెప్పిఱి మిను పై
విఱిగి పడినట్లు కదుని, వ్వెఱపడి మఱియు నటు సూచి § విహ్వల యగుచున్.

తే. నిష్ఠతోఁ బ్రణమిల్లి వ § సిష్ఠుచరణ,యుగళసంగతి గన్నయ § య్యుత్తమాంగ
మినకులోత్తమ నేఁ డిట్టు § లిద్దురాత్ము, మ్రోలనేల నుండెడిదఁట § ధూళి బ్రుంగి.

వ. అనుచు నాతల నిజాంకతలంబునకుం దిగుచుకొని. 388

ఉ. ఏచినయాఖరాదుల న § నేకుల నెక్కటి చంపి సంయమీం
ద్రోచితవాక్యపూజనల § నొంది జగంబు నలంకరించునీ
యాచిఱునవ్వుతోఁ డివద § నాంబుజమా యిది సప్తతంతుర
క్షాచణ తాటకాహరణ § శంసితశైశవ హా నరేశ్వరా. 389

చ. అకట నరేంద్రచంద్ర హరి § ణాధమముం గనుఁగొన్నయట్టిచూ
డ్కికి నిది పెద్ద గాదు నృప § కేసరి నిన్నిటు చూడ నేమి నో
మొకొ తొలుమేన నోచితి ర § ఘూత్తమ నాకొఱకై కదే కపి
ప్రకరము గూర్చితే నిటు ల § భాగ్యఁ గదే తుదిముట్టదే కదే. 390

సీ. ప్రాణేశ పతికి ము § న్నరలోక మరిగెదు, చెలువ లేతపములు § చేసి రొక్కొ
వల్లభ చూచితే § వైధవ్య మొక్కంత, వడి మైనఁ గైకొన § వలసె నాకు
నాథ నాతో నల్గి § నాఁడవే నను డించి, యొంటి నీ కిట్లేఁగ § నుచిత మగునె
జననాథ సహధర్మ § చారిణి గా నన్ను, మాతండ్రి యిచ్చుట § మఱవఁ దగునె
నీడఁ గన్నుమొఱఁగి § నృపవర బొందికిఁ, బోక గల్గు టెట్లుఁ § బొసఁగ దెందు
నేను నిన్నుఁ గూడ § నిదె వేగ వచ్చెద, నిమిషమాత్ర మధిప § నిలుతుగాక.

చ. జడధి మునింగి లక్ష్మణుఁడు § సావక పోయెనయేని నన్నుఁ గో
ల్పడినతెఱంగు నీమరణ § భంగియుఁ జెప్ప నయోధ్య నప్పు డే
వడువున శోకసంభ్రమర § వంబులు పుట్టునొ నిన్నుఁ గన్నయా
కడుపునఁ బుట్టుచిచ్చునకుఁ § గైక మనంబున సంతసిల్లఁగన్. 392

మ. ఇటు నాకంబున మామజియ్య మనచే § నీవార్త విన్నప్పు డ
క్కట మూర్ఛంబడి తేఱి లోఁ బొగులుచుం § గైకేయిదుర్భావ మిం
తటికిం దెచ్చెనె మత్కులంబు దురవ § స్థం బొందెనే యంచు ను
త్కటశోకంబునఁ దూలు నగ్రమహిషీ § దైన్యంబు చింతించుచున్. 393

క. అని పలికి పనవు నట్లా, ధనువును బాణములుఁ జూచి § తల యూఁచు నగుం
దనివి నని తె దైవమ యను, నన నేమియు నింక నేటి § కను నని మఱియున్.

ఉ. రావణ నీకుఁ బుణ్య మగు § రాముపయిన్ నను వైచి ఖడ్గధా
రావిధిఁ బుచ్చవే యనఁగ § రక్కసుఁ డొక్కఁడు పాఱుతెంచి దే
వా వెస నేమొ వాకిటికి § వచ్చినవాఁడు ప్రహస్తుఁ డన్న నొం
డై వడి నిప్పు ద్రొక్కినటు § లద్దశకంఠుఁడు సంభ్రమంబునన్. 395

వ. అరిగి రామువృత్తాంతం బంతయుఁ బ్రహస్తువలనం దెలిసి మంత్రిజనులుం దానును మంత్రాలోచనంబు సేసి సేనానాయకులం గనుంగొని మీరును మీ బలంబులతోడ సమరసన్నాహంబు మెఱసి రం డనుచు నియోగించె నక్కడ నక్కపటశరశరాసనశిరంబు లదృశ్యంబు లయ్యె నత్తెఱంగునకు సీత యాశ్చర్య భయంబులం బొరయ నంతకుమున్న రావణాగమనంబునకుఁ దొలంగి మఱుఁగు పడి యున్నసరమ చనుదెంచి సకలవృత్తాంతంబు నెఱుంగుట నద్దేవి కిట్లనియె.

ఉ. ఓచెలి యేటికిం దలఁక । నోడకు శోకము మాను రావణుం
డీచెడుమాయఁ బన్ని నిది । యెంతయు బొంకదె సర్వలోకర
క్షాచతురోద్ధతిం గడలి । గట్టి మహాకపిసేనతో సువే
లాచల మాక్రమించెఁ గమ । లానన రాముఁడు సేమ మారఁగన్. 397

క. ఆవిలు నమ్ములుఁ దలయును, నేవీ యటు గాక యున్న । నిదె కనుఁగొను మా
శావలయంబున నొకపెనుఁ, గావిరి [1]కపిసైన్యధూళి । గప్పినకతనన్. 398

చ. అదె కపివాహినిం గొని నృపాగ్రణి వచ్చుట కిప్డు సంభ్రమిం
చెద రవె దుందుభిధ్వనులు । జృంభితఘోటకహేషితంబు లు
న్మదగజబృంహితంబులు ర । ణత్పటునేమిరథస్వనంబులుం
జద లద్రువ న్నిశాచరుల । సందడిమ్రోఁతలు నయ్యెడుం బురిన్. 399

శా. క్షోణీపుత్రి విచార మేమిటికిఁ గా । కుత్స్థాన్వయగ్రామణిం
బ్రాణేశుం డగురాముఁ జూచెదవు నే । య్యం బార ని ట్లున్న నీ
వేణీబంధము నవ్విభుండు దనచే । వీడ్వంగ నత్యంతక
ళ్యాణస్ఫూర్తి వెలుంగునిన్నుఁ గని తె । ల్లం జేను నిం పొందెదన్. 400

ఉ. అక్కజపుం బ్రతాపమును । నంచితనీతియుఁ గల్గునీవిభుఁ
డెక్కడ దుర్మదాంధుఁ డగు । నీఖలుఁ డెక్కడ నెట్లుఁ బోలునే
దిక్కరితుండచండతర । దీర్ఘభుజార్గళుఁ డైనరామునా
చిక్కనివింటిమంటలకుఁ । జేరిన నింతక వీఁడు మ్రగ్గఁడే. 401

ఆ. కాక సందియంబు । గలదేని చింతింప, నేల రామచంద్రు । పాలి కరిగి
వార్త లరసి వేగ । వచ్చెదఁ బుచ్చుము, ఖగనగతి సుపర్ణుఁ । గడతు నేను. 402

వ. అనిన విని సంతోషించి సరమ నీ విద్దురాత్ముం డగురావణునుద్యోగం బెఱింగి రమ్మన నవ్వనిత యట్ల కాక యని చని యచట నంతయుఁ దెలిసి వచ్చి జనక తనయం గనుంగొని. 403

తే. వినుము నీరజానన దశా । ననుఁడుదాను, మంత్రివరులు నూహించిన । మంత్రవిధము
సమరమున గెల్చుఁ గాదేని । చచ్చుఁగాని, నిన్నుసంధి నీఁ డిది కార్య । నిశ్చయంబు.

క. దీనికి మదిఁ దలఁకకుమీ, భూనాయకుఁ డిద్దశాస్యుఁ । బొరిగొని తరుణీ

1 గవిసె నదె ధూళి గప్పినకతనన్.

వే నినుఁ గొని పోవు నయో,ధ్యానగరంబునకు బాహు ‡ దర్ప మెలర్పన్. 405

క. అనవుడు నవ్వాక్యంబులు, విని జానకి రామచంద్రు ‡ విజయంబు మనం
బునఁ గోరుచు మీఁ దెట్లో, యనుచుం దలపోయుచుండ ‡ నక్కడ నంతన్.

ఉ. వానరసింహనాదము ల ‡ వారితవార్ధిమహోర్మిఘట్టన
ధ్వానము మ్రింగుచుం దెసలు ‡ వ్రయ్యఁ ద్రికూటనగంబుతోన లం
కానగరంబు గ్రక్కదలఁ ‡ గా నురుగోపురరత్నపాత ము
ల్కానివహంబుపా టనఁ గ ‡ లంబుగఁ గ్రిందుకొనం జెలంగినన్. 407

వ. అమ్మహాకలకలంబు విని నిఖిలనిశాచరులు నిక్కడక్కడఁ గడవ నప్పుడు సంభ్ర
మాకులలోచనుం డై దశముఖుం డమాత్యుల నవలోకింప నంత వృద్ధమాత్రి
యు మాతామహుండును నైన మాల్యవంతుం డి ట్లనియె. 408

—❀ మాల్యవంతుఁడు రావణునకు నీతిమార్గము చెప్పుట. ❀—

తే. అఖిలవిద్యల శిక్షితుఁ ‡ డై సమస్త, నీతికళలందుఁ దుదముట్ట ‡ నేర్పు గలిగి
వలనుదప్పక వర్తించు ‡ వాఁడు పగఱ, గెలుచుఁ బొలుచు నైశ్వర్యంబు ‡ గలిగి వెలుఁగు.

క. సంధియు విగ్రహమును దశ,కంధర తఱి యెఱిఁగి చేత ‡ గార్యం బగు నా
సంధికి సస్థ్వాలు సములును, బంధురబలయుతులు వారు ‡ పార్ష్ణిగ్రాహుల్. 410

క. అధముఁ డనవలదు శత్రుం, డధికుఁడు విగ్రహము గొన్న ‡ యప్పుడు మన కే
విధమున సందియ మేల, ట్టిధనుర్ధరుతోడి పగ క ‡ డింది దలంపన్. 411

క. సురమునిగంధర్వాదులు, పరికింపఁగ ధర్మపక్ష ‡ పాతులు వా రా
నరనాథుజయము చూతురు, ధరణీసుత నిచ్చి పుచ్చఁ ‡ దగు మన కింకన్. 412

వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపుము. 413

క. ధర్మంబు సురలకొఱకు న,ధర్మం బసురులకు నై పి ‡ తామహుఁ డాదిం
నిర్మించినాఁడు దత్త, త్కర్మము లిరుగడలవారిఁ ‡ దగ రక్షించున్. 414

క. మనుజులు దివిజులపక్షము, మన మసురలదెసయ ‡ నగుట మనకు నధర్మం
బును వారికి ధర్మంబును, ననిశము విజయమును జేయు ‡ నమరారాతీ. 415

క. ధర్మంబుచేతఁ బొలియు న,ధర్మము గృతయుగమునం ద ‡ ధర్మమునం దా
ధర్మము దెగుఁ ద్రేతం యుగ,ధర్మ మెఱుఁగవలయు నీతి ‡ తత్త్వజ్ఞు లిలన్. 416

క. వ్యసనాసక్తుఁడ వై రా,క్షసవల్లభ నీవు మఱవు ‡ గైకొనుట దివౌ
కసులకు విచ్చలవిడి నిం, పొసఁగుచు జన్నములు సేయు ‡ చున్నారు మునుల్.

క. హోమానలమునఁ బొడమిన, ధూమంబులు దెసలు గప్పి ‡ దోషాచర తే
జోమాలిన్య మొనర్చెడి, జీమూతావళులచెలువు ‡ సేసెడిఁ గంటే. 418

ఆ. అధ్వరంబు లిప్పు ‡ డఖిలమునీంద్రులుఁ, దఱుచుగా నొనర్చ ‡ ధర్మ మెచ్చి
సందియంబు వలదు ‡ జయ మవశ్యము గల్గు, ధర్మవర్తి యైన ‡ దాశరథికి. 419

తే. నీరజాసను మెప్పించి నీవు గన్న, వరము లనిమిషాసురయక్షవరులవలన
భయము లేకుండ నంతియ పంక్తివదన, కపులనృపులచేఁ జాకుండఁగాదుసుమ్ము.

క. నాకుం జూడఁగ విష్ణుఁడు, లోకము రక్షించుకొఱకు లోలత రఘురా
మాకృతి గయికొన్నాఁ డటు, గా కున్న మనుష్యు లబ్ధిఁ గట్టెదువారే. 421

వ. అట్లుం గాక. 422

సీ. జంతువు లొం డొండు జాతుల నీనుట, పెల్లు గర్జిల్లుచుఁ బెను మొయిళ్లు
నెత్తురు గురియుట నిష్ఠురంబుగ శారికలు రొదసేయుట గములు గట్టి
నక్కలు నెలవుల నగరవీథులఁ బట్టపగలు వాపోవుట బలులఁ గాకు
లంటకుండుట గూబ లంతఃపురంబులు, సొచ్చుట సేనలు సొంపు చెడుట
గలిగియున్నదిమఱియును గ్మలియొకర్తు, శాతదంష్ట్రిలు బభ్రుకేశములుఁ గృష్ణ
దేహమును నట్టహాసప్రదీప్తముఖము, నగుచు లంకలోఁ దిరిగెడు నట్లు దోఁచు.

క. వికటఘనపిశంగాక్షుం, డొకముండితశీర్ష దేహుఁ డొడక యింటిం
టికి వచ్చి తొంగి చూచి వెదకినం బోడలేక యడఁగు దశముఖ వింటే. 424

వ. ఇట్టిమహోత్పాతంబు లనేకంబులు పుట్టుచున్నవి వృథావిరోధంబు విడిచి నావచనంబు లవధరింపుము. 425

శా. లంకారాజ్యము సేయుచున్ జగము లెల్లం దల్లడిల్లన్ నిరా
తంకక్రీడల నుండి యుండి పరకాంతం దెచ్చి తీకార్యమే
వంకం గీ డిది యేల పుచ్చు మరలన్ వైదేహి నీ కుండితే
నింకన్ నీదుకులాబ్ధిపై నిగుడుఁ జుమ్మీ రామునుగ్రాస్త్రముల్. 426

క. అని పలికి యతనిబొమముడి, గనుఁగొని మఱి యొండుఁ బలుకఁగా నోడి దశా
నన ముదుకఁ గాన మదిఁ దోఁచినచందం బగునో కాదో చెప్పితి నీకున్. 427

క. నావుడు నాఖలుఁ డిట్లను, నావిక్రమ మింద్రుఁ డెఱిఁగినం జాలు బలే
నీ వింక నొండు వలికిన, నావలనన్ మాన్యుఁడైన నగుము సహింపన్. 428

క. జడనిధి గట్టుటయును నొక, కడిమియ యని పగఱ నింతగాఁ జెప్పిన నే
విడుతునె సీతఁ దగవు ని, న్నడిగితినే నోరికొలఁది లాడెద విచటన్. 429

క. జనకుఁడు వెడలం ద్రోచిన, వనమునకుం గడిమి విడిచి వచ్చినవాఁ డా
మనుజుం డెటు రక్షోనా, థు నెదుర్చు సురాసురేంద్రదుర్జయు నన్నున్. 430

వ. అని పలికిన మాల్యవంతుండు నిరుత్తరుండై కొండొకసేపునకుం గొలువు వెడలి మందిరంబునకుం జన రావణుండు నమాత్యసమ్మతిం జతుర్థోపాయంబ కార్యం బనునిశ్చయంబున ననేకానీకంబులతోఁ బురంబు తూర్పువాకిటికిం బ్రహస్తుండు దక్షిణద్వారంబునకు మహాపార్శ్వమహోదరులును బడమటిగవనికి నింద్రజిత్తు నుత్తరగోపురంబున కేను మీరు ననుచు శుకసారణులం బలికి మధ్యమస్కంధంబునకు విరూపాక్షునిం బనిచి నిజనికేతనంబున కరిగె నంత నక్కడ రఘుపుంగ

వుండు సుగ్రీవప్రభృతులుం దానును మంత్రాలోచనంబు సేయునవసరంబునఁ
బ్రసంగం బగుటయు విభీషణుం డిట్లనియె. 431

తే. మూఁడులోకంబులకు నెడ్డ ముల్లువోలె, నున్నదశకంఠురక్షచే నొప్పు మిగిలి
దివిజదనుజదుస్సాధ్యమై తేజరిల్లు, చుండు లంకానగర మప్పురోత్తమమున.

క. అఱువదిలక్షలు రావణు, నుఱుబాహుబలంబువీరు లొగి నాలములం
గఱలెక్కనారు వారం,దఱు మూలబలంబుదొరలు ధరణీనాథా. 433

తే. కరులుఁ దేరులు వాజులుఁ గాల్బలంబు, వేయుఁ బదివేలు నిరువదివేలు లక్ష
వేలు గలలెక్కప్రోవది వినుము సార్ధకోటి భటులును గోటానఁగోటు లధిప.

క. తక్కననాయకబలమును, లెక్కింపఁ బితామహుండు లేఁ డనఁ దగుచుం
గ్రిక్కిఱిసి యుండుఁ బురిలో, దిక్కులఁ దమయంత నుప్పతిల్లినభంగిన్. 435

క. అం దెంతబలము గలిగిన, నెందఱు రథినులు లున్న నే మగు నీచే
నందఱితోఁ జను నాసంక్రందనరిపుఁ డనుజుఁ డైన ఖరునిం గూడన్. 436

—విభీషణమంత్రులు రావణువృత్తాంతంబు రామునకుం జెప్పుట.—

వ. అని చెప్పి నామంత్రులు లంకకుం జని వేగరసి వచ్చిరి రావణుండు సమరంబు
సేయువాఁ డై దుర్గరక్షణం బొనర్చుకొని యున్నవాఁ డత్తెఱంగు మీరు సమ్ము
ఖంబున నవధరింతురు గా కనుచు నయ్యనలసంపాతిప్రముఖుల నలువురం దెచ్చి
ముందటం బెట్టుటయుఁ బ్రణతులై కేలు మొగిచి వార లిట్లనిరి. 437

శా. దేవా దేవరబంటు వేగు పనుపన్ దేవారిపై డొక్కమా
యావిద్యాగతిఁ బక్షిరూపముల నయ్యం జొచ్చి యే మాదశ
గ్రీవుం డున్నతెఱంగు నందుఁ గలవారిం దత్పురద్వారర
క్షావిన్యాసముఁ జూచి వచ్చితిమి విస్పష్టంబుగా నంతయున్. 438

వ. అవ్విధం బవధరింపుము. 439

ఉ. బుద్ధులు మాల్యవంతుఁ డొగిఁ బోలఁగఁ జెప్పిన మండి నీ వనం
బద్ధపుమాట లాడిన నృపాలతనూభవ నేను బుత్తునే
యుద్ధ మొనర్తుఁ గా కనుచు నుద్ధతుఁ డై యతఁ డున్నవాఁడు స
న్నద్ధపదాతివాజిరథనాగసమాకులసైన్యకోటితోన్. 440

శా. గర్వస్ఫూర్తులు కాలమేఘములు నా గర్జిల్లుచున్ రాక్షసుల్
దుర్వారోద్ధతిఁ బంతముల్ పలుకఁగాఁ దోరంపుసైన్యంబుతో
నుర్వీచక్రము మ్రింగిపుచ్చు ననున ట్టున్నాఁడు లంకాపురీ
పూర్వద్వారమునం బ్రహస్తుఁడు ముదంబుం జేవయుం జూపుచున్. 441

క. పురిదక్షిణంపువాకిట, ధరణికి వ్రేఁగైనయట్టిదారుణదర్ప
స్ఫురణ మహాపార్శ్వమహో,దరు లనువా రున్నవారు దళములతోడన్. 442

చ. కడిఁదిమగంటిమిం దొడరి కయ్యమునం దనబాహుదర్ప మే

ర్పడ నమరేంద్రబాహువుల ♦ వట్టినరావణి రోషదీప్తుఁడై
[1]విడివడి మించు మంచిపటు ♦ విక్రమసంపద సొం పెలర్పఁ గాఁ
బడమటిదిక్కు వాకిట న ♦ పారబలంబులతో వెలింగెడున్. 443

ఆ. అమితబలసమేతు ♦ లయి శుకసారణు, లుత్తరంపుగవని ♦ నున్నవారు
దశముఖుండు నడ ♦ తా నుండువాఁడుగా, నిశ్చయించినాఁడు ♦ నృపవరేణ్య.

క. లక్షలుఁ గోటులు గుములై, రక్షోనాయకులు గొలువ ♦ రభసమున విరూ
పాక్షుఁడు గర్జిల్లెడు రణ,దీక్షితుఁడై మధ్యమప్ర ♦ దేశమునఁ బురిన్. 445

వ. అని పలికి నిశాచరవీరులసమరసన్నాహప్రకారంబు విన్నవించిన. 446

క. అతనికి నీతఁడు దగు వాఁ, డితనికి వాఁ డెక్కు డతని ♦ కీ డగు నాకు
త్రిసుతునకు నీ డగు నని యా,యతబలు లందఱును నోర్తు ♦ మని తలఁచి తగన్.

సీ. నిష్ఠురబలశాలి ♦ నీలుఁ డాదుర్మదాం,ధుఁడు ప్రహస్తుఁడు గాచు ♦ తూర్పుగవని
నతివీరభంగదుఁ ♦ డంగదుఁ డమ్మహా,పార్శ్వుఁడు లెసఁగు న ♦ వాచిగవని
నసహాయశూరుండు ♦ హనుమంతుఁ [2]డయ్యింద్ర,జిత్తుఁడు నిలిచెడు ప ♦ శ్చిమపుగవని
ననుజుండు నేను న ♦ య్యఖిలలోకద్రోహి, దశకంఠుఁ డుండును ♦ త్తరపుగవని
వనచరేంద్రజాంబ ♦ వద్విభీషణముఖ్యు, లైనమేటిదొరలు ♦ నఖిలబలము
వీటిచుట్టుఁ గలయ ♦ విడియుద మంచును, నృపవరేణ్యుఁ డనికి ♦ నిశ్చయించె.

వ. ఇట్లు కృతనిశ్చయుం డగుచు సుగ్రీవదశగ్రీవానుజులం జూచి సువేలాద్రిరోహ
ణంబు చేసి లంకఁ గలయం గనుంగొనవలయు నీరాత్రి దీని నెత్తంబునం
బుత్త మనుచు నధిజ్యశరాసనుండై లక్ష్మణుండును సుగ్రీవవిభీషణజాంబవదాంజ
నేయగజగవయగవాక్షగంధమాదనశరభశతవలిసుషేణసుర్ముఖప్రముఖులైన
వలీముఖయూథనాథులు దమతమబలంబులతోడను గొలిచిరా నమ్మహీధరోత్త
మం బెక్కె నాసమయంబున. 449

మ. అట మిన్నందినకొమ్మలుం గలిగి గ ♦ ర్జాడంబరం బంబర
స్ఫుటనాభీలముగాఁ దటిద్బహుళమై ♦ సొంపారునీలాంబుభృ
త్పటలంబో యన వప్రచక్రమునఁ బై ♦ పై నార్చుచుం గైదువు
ల్చిటిలం ద్రిప్పుచు నొప్పురక్కసుల నో ♦ లిం గాంచి రవ్వానరుల్. 450

వ. అట్లు గాంచి ఘననభోంతరాళం బద్రువ నార్చుచుం గలయ నవలోకించి. 451

తే. రజనిచరదుర్ణయార్జిత ♦ రాజ్యలక్ష్మి, [3]దొడిమ లేక వ్రేలుచు ♦ వెలిఁగెడు బెడంగొ
కాక ముక్కంటి గెలిచిన ♦ కడిఁదిపురము, లొక్కవీడుగ దశకంఠుఁ ♦ డెక్కినాఁడొ.

శా. ఈలంకాపురి క్రిందు దారి రవితే ♦ రేతేఁ బురచ్ఛాయ దాఁ
బోలం జొప్పడెఁ గాక మింట నొకవే ♦ ల్పుంబ్రోలు నాఁ బోలునే
సాలం బింత విశాలముం బొడవునే ♦ సౌధావళీగోపుర

1 విడు విడు మంచు మిట్టిపడువిక్రమ. 2 డయ్యింద్రజిత్తుఁడు నిలుచుపశ్చిమ. 3 దొడరులేక.

వ్యాలోలధ్వజచిత్రతోరణమహా౹యంత్రాదు లిట్లొప్పునే. 453

ఉ. నేఁటికి నొప్పఁ గాక రజ౹నీచరుపీ డెటు లైన నల్లి పో
దాఁటి కవాటముల్ విఱుగఁ౹దాఁచుచుఁ జేతులతీఁటవోవ మై
తీఁటలు వుచ్చి రక్కసులఁ౹దీర్చుట రాముఁ డొనర్పనున్న పె
న్వేఁటకు రావణాదిమృగ౹బృందము దార్చు టటంచు నార్చినన్. 454

క. వనజభవాండము సంధులు, కనుకని బిట్టవిసె నపుడు౹ఖరకరుఁడు నభం
బున నుండ నోడి క్రిందికిఁ, జనుచుండెడుభంగి నపర౹జలనిధిఁ గ్రుంకెన్. 455

చ. అవిరళతారకానిబిడ౹హారము లోలి ధరించి చంద్రికా
ధవళవినూతనాంబరము౹దట్టము గాఁగ ముసుంగువెట్టి కై
రవమధురస్మితం బమర౹రాత్రివిలాసిని యొప్పె శీతరు
క్ప్రవిమలరత్నదీపమును౹గల్గునజాండనికేతనంబునన్. 456

క. ప్రకటసుధాంశుగ్రహతా, రక మై యొకమిన్ను మింట౹రాయుచు నున్న
ట్లొకలంకయుఁ బాతాళము, నకుఁ గల్గినమాడ్కి నబ్ధి౹నడుమం దోఁచెన్. 457

వ. అంత నంశుమంతుం డుదయాచలంబు నలంకరించుటయు ననుచరు లయినవన
చరులు దమతమయూథంబులం దలకడచి లంకాపురంబునుపవనంబులకుం గవిసి.

క. మిడుతగమి గవియుతెఱుచునఁ, బొడసీడలు నెండతునియ౹ప్రోవులుఁ గలయం
బుడమిం దిలతండులగతిఁ, బడఁగా నుడువీథినుండి౹పఱచిరి పెలుచన్. 459

తే. ఇనకులీనుఁడు సర్వాస౹మేతుఁ డగుచు, యోజనద్వయవృత్తమై౹యొప్పునగ్ర
శిఖర మెక్కి వెలిఁగె లంక౹చేఁటుతెఱకిఁ, గానఁబడునా గ్రహప్రతి౹భానుఁ డనఁగ.

వ. ఆసమయంబున. 461

చ. కపులు ఫలోపజీవితులు౹గావున వారికి నాశ్రయంబు లం
ఘ్రిపముల యంచు రావణుఁ డొ౹గిం బెనుఁజిచ్చులు వైవఁ బంచె నా
నుపవనపాదపావళుల౹నుత్థితపట్పదరాజితోడ ద
ట్టపుఁజిగురాకు లెల్లెడ న౹డం గనుపట్టెఁ బురంబుచుట్టునున్. 462

క. వనచరసేనాలోకన, మున కచ్చెర లట విమాన౹ముల వచ్చిరి నా
ఘనచుంబిసౌధవలభులఁ, గనకరజతసాలభంజి౹కలు పొరిఁ దోఁచెన్. 463

ఆ. మర్కటధ్వనులకు౹మాఱుసెలంగుచు, నున్నకొండగుహల౹నుండ నోడి
పొడవులెక్కె ననఁగ౹గుడులపైఁ బసిఁడిసిం, గంపుఁగోడమ లొగిన౹గానఁబడియె.

మ. పరదారవ్యసనంబునం దలఁపు నా౹పైఁ బెట్టఁ డీపంక్తికం
ధరుఁ డిం కేటికి నాకు నీతఁడు భయా౹ర్తత్రాణకేళీధురం
ధర భూవల్లభ యవ్విభీషణసనా౹థం జేయ రమ్మంచుఁ ద
త్పురి చేసన్నలు సేసిన ట్లమరె ను౹ద్ధూతధ్వజశ్రేణికల్. 465

వ. అప్పు డప్పురంబునం గలవిశేషంబులు సవిశేషంబుగా నెఱుంగం దలంచి విభీష

ణు నవలోకించిన నన్నరేంద్రున కతం డి ట్లనియె. 466

ఉ. ఇమ్మెయి నూఱుయోజనము లీనగశృంగమునగ్రభూమియం
దిమ్మగ విశ్వకర్మ రచియించెఁ గనత్కలధౌతహేమసా
లమ్ములఁ జిత్రగోపురములన్ మణికల్పితమందిరాధిరా
జమ్ముల వింతశిల్పముల జా నగునీనగరీలలామమున్. 467

క. రమణీయరత్నములరుచి, నమరెడునది పంక్తికంఠునగరు నృపాలో
త్తమ యది దశయోజనవృ, త్తము వింశతియోజనాయతము నై యొప్పున్.

సీ. ఉడురాజబింబంబు నుల్లసమాడెడు, ముక్తాతపత్రముల్ మునుఁగువడఁగ
వెన్నెలఁ జల్లెడువింజామరంబులుఁ, గంకణఝంకృతుల్ గలయఁ బొలయ
గగనమణిస్ఫూర్తి గని మాఱుమండెడు, కోటీరరత్నముల్ కొమరుమిగుల
మెఱుఁగులదిక్కుల మిఱుమిట్లుగొలిపెడు, కైదువుల్ విస్ఫులింగముల నుమియ
మేచకాంబుద మెఱసంజ మెఱసినట్లు, చెందిరపుఁజాయపట్టులఁ జెలువు మించి
యుత్తరపుగోపురంబున నున్నవాఁడు, వాఁడె దశకంధరుఁడు రఘువంశవర్య.

ఉ. వానరసేనఁ జూడ నటె వచ్చినవాఁ డని చెప్ప నప్డు లో
లోనన గుబ్బతిల్లుశిఖిలోపల నాజ్యము వోసినట్టులై
భానుసుతుండు మండి గిరిపాఁ తగలన్ వెస దాఁటె మేఘసం
తానము దూల వజ్రపతనక్రియ నాదశకంఠుమీఁదికిన్. 470

— సుగ్రీవరావణులమల్లయుద్ధము. —

ఆ. దాఁటి యతనియురము దాఁచినమణులు న,ల్గడలఁ జెల్లచెదరు గాఁగ మకుట
పంక్తి విఱుగఁ జఱిచి పద్మభవాండంబు, సెలఁగునార్పుతోడ నిలకు నుఱికి.

ఉ. లావున దుర్మదంబు వెడలన్ నిను నాఁ డటు వాలబంధనం
భావనఁ జేసి పుచ్చినసమగ్రభుజాబలు వాలి నాసమి
త్కోవిదు నొక్కతూపునన కూల్చినరామునిబంట నేను సు
గ్రీవుఁడరా దురాత్మ రణకేళికి డిగ్గుదు గాక నావుడున్. 472

క. కూటము లురునిర్ఘాతము, పాటున భగ్నంబు లైనపర్వతముగతిం
గోటీరరహితుఁ డగుచు ని,శాటుండును నిలకు నుఱికె నలుకం జులుకన్. 473

క. ఉఱికి భుజాయుద్ధమునకుఁ, దఱిమినఁ గయిదువులు విడిచి దట్టించుచు బి
ట్టఱచేత నెత్తిఁ జఱిచిన, నొఱగి యొఱఁగి యతఁడు నతనియురమస్తకముల్.

లయవిభాతి. వడిఁ జఱువ నెత్తురులు వెడలి ముఖరంధ్రములఁ గడలుకొన జు
మ్మనుచు నొడలు వడఁగాడం
బడ కతఁడు పాదుకొని కదునలుకతో బొమలు ముడివడఁగఁ గన్గవల
మిడుఁగుఱులు రాలం

కడఁగి తనచేఁగమికిఁ దొడిఁబడఁగఁ బట్టుకొని పాదవుగను నెత్తి బలుపిడిఁ గుదియ వైవం
బడి మఱియు బంతికయిపడి నెగసి తన్నురము బెడిదముగఁ దాఁచి చను
నెడఁ బొడిచె ముష్టిన్.

క. పొడిచినఁ జిఱ్ఱున దిరిగెడు,వడితోడన యూప్లవంగవరుఁడు పొడిచి వీ
డ్వడఁ దిరిగె వాల మహీపతి,వడువునఁ గవ్వంపుగిరిజవం బొప్పారన్. 476

క. అప్పుడు పదఘట్టనముల,చప్పుడు బాహాస్ఫాలించుచప్పుడుఁ బెల్లై
నొప్పించుకఠిననిహతుల,చప్పుడుఁ జెవుడుపడఁ జెలఁగె సంరంభముగన్. 477

చ. బలువడి లాఁగులం బెనఁచి పట్టుచుఁ బట్టిన నూడిపోవుచుం
మలయుచుఁ దాఁకుచుం దిరిగి మర్మము లంటఁగ వ్రేయుచుం మహీ
స్థలిఁ బడఁ దాఁచుచుం గదియ జానువు లూఁదుచు ముష్టికూర్పరా
దుల వడి నొంచుచుం గడఁకతో నిటు లొండొరు మీఱి పెండియున్. 478

చ. చిత్రగతిం బెనంగి రిలఁ జెందుచుఁ గ్రిందును మీఁదు నౌచుఁ గ్రొ
న్నెత్రు ధరాపరాగముల నిల్ప ముహుస్తదుత్పతత్పత
ద్గాత్రములందుఁ బెంజెమట క్రమ్మఁగ నూర్పులు సంఘటింప గో
మూత్రకమండలీకరణముల్ మొదలైనవిశేషభంగులన్. 479

వ. ఇట్లు పెనంగి మఱియు మత్తదంతావళంబులకై వడిఁ గెరలి తాఁకుచు బెబ్బులుల తెఱంగునం బొంగి మ్రోఁగుచుఁ గసిమసంగినసింగంబులభంగి లంఘించి వ్రేయుచు నుగ్రశరభంబులపరుసున బెరసి నెత్తురులు రేఁచుచుఁ బ్రచండభేరుండంబులపగిది నెగసి పోవుచు విలయవలాహకంబులవిధంబున మీఁదఁ గ్రింద వడిం బడి సుడివడుచు నాఖండలుం డెఱుంగనికొండలకరణి మగుడ ధరణిం బడుచుఁ మహానాగంబులలాగునం బెనంగొని రోఁజుచు నతులగతుల మల్లయుద్ధవైదగ్ధ్యంబు నెఱయ మెఱయుసమయంబున. 480

శా. శుష్కీభూతము లైనకంఠబిలముల్ జొత్తిల్లఁ బైపై నసృ
జ్నిష్ఠ్యాసంబులు సెల్ల నార్పులు వడి న్భేదింప నాకుండ మ
స్తిష్కోద్గారము వీను లీనికొన నుద్వృత్తిన్ వడిం బోరి రా
కిష్కింధాధిపపంక్తికంధరు లధిక్షేపంబు లే పారఁగన్. 481

వ. ఇట్లు పోరిపోరి దగలు మిగిలినం బాసి నిలిచి రంత నినసుతుం డతనిం గనుంగొని.

ఉ. వంచన రాముదేవిఁ గొని వచ్చినయట్టులు గాదు రోరి న
క్తంచర నన్ను నాహవముఖంబున డాయుట లన్న నయ్యరే
క్రించ సహోదరుం గరముఁ గీడ్పడి మానవుచేతఁ బొంచి యే
యించుట గాదు లే నను జయించుట నీకు నటంచు నవ్వినన్. 483

క. అగు నింక మావిభీషణు, తగవును నివ్వ్యధమ యంచుఁ దఱిమినఁ బైపై
మగుడఁ దలపాటు వ్రేటును, నగపాటును బోటు నాటు నై యని సెల్లన్. 484

వ. మున్ను గలంగి తొలంగి యున్నయాతుధాను లందఱుఁ గూడుకొని. 485

శా. వీఁ డావానరసేనకుం బతి మహావీరుండు సుగ్రీవుఁ డ
న్వాఁ డీయొక్కఁడు పట్టువడ్డ మనపై నా రెవ్వ రేతేర రె
వ్వాఁడుం దక్కక తాఁక రం డనుచు నార్వ్వ నవ్వి కార్యంబుమై
నాఁ డై యక్కపిరాజు దాఁటె దివి మోవంగా సువేలాద్రికిన్. 486

మ. మగుడంగ దాఁటి నిల్చి తను మర్కటు లచ్చెరువంది చూడఁ గే
ల్మొగిచిన భూవిభుండు ధృతి మున్ను గదల్చినసందియంబు పో
నెగిచి ముదంబుతో నతని నిమ్ములఁ గౌఁగిటఁ జిక్కఁజేర్చె మె
చ్చుగ రణధూళిసమ్మిళితశోణితపంకము వక్ష మంటఁగన్. 487

ఉ. ఇట్టులు గారవించి మది నెవ్వరు నీయసహాయసాహసం
బిట్టులు సేయఁగాఁ దలఁతు రే యవిచారితకర్మ మందు నీ
కెట్టులు సెల్లెనో యనుచు నేము దలంకఁగ నీవు నాకు నై
యట్టులు సిక్కనం బిగప నయ్యెడు మే లది నేల చెప్పమా. 488

ఉ. అక్కడ నీకుఁ గీడొదవినట్టిద యైన సబాంధవంబుగా
రక్కసుఁ జంపి రాత్రిచరరాజ్యవిభూతి విభీషణుండు పెం
పెక్క నయోధ్య మాభరతుఁ డేలఁగ నే నియమించి దేహముం
దక్కెడువాఁడ నైతి నుచితస్థితి వేగిరపాటు లొప్పనే. 489

క. నావుడు ని ట్లను నాసు, గ్రీవుఁడు నరనాథ మీరు గినిసిన నా కా
దేవద్రోహిం గని రో, షావేశము రాక యున్నె యె ట్లయినఁ దుదిన్. 490

వ. అనిన విని సంతోషించి యారఘుపుంగవుం డంత లక్ష్మణుం గనుంగొని యింక లంకమీఁదఁ దడయక విడిసియ వలయు వివిధప్రకారంబుల సురమునుల కపకారం బాచరించున క్తంచరులనాశంబునకై మహోత్పాతంబులు వొడముచున్నయవి కృష్ణరక్తపరివేషభీషణంబును బరిస్ఫురితతారకంబును నగుమార్తాండమండలంబువలన మంటలు దెగిపడియెడు ననేకరాక్షసరూపంబులు గయికొని మేఘంబులు నెత్తురుసిలికెడుఁ బ్రపాతవేగంబున నగశృంగంబులు విఱిగికూలెడు దినకరాభిముఖంబు లగుచు సృగాలంబులు వాపోయెడు నిట్టిదుర్నిమిత్తంబులు గానంబడుటయ కాక నాకు నాంగికంబులు నాస్త్రిక్యంబులు నగుశుభసూచకంబు లెన్ని గల వన్నియుం గలిగియున్నయవి మనకు జయం బవశ్యంబు నగు ననుచు నయ్యచలంబు డిగ్గి సన్నద్ధకవచుండును గాంచనసూత్రనిబద్ధతూణీరుండును నధిజ్యధనుర్ధరుండును బాణపాణియు నై తాను ముంగలను సుగ్రీవవిభీషణులు గెలంకులను సైన్యంబునడుమను సుమిత్రానందనుండు పిఱుందను జాంబవత్ప్రము

ఖయూథాధిపతులు చుట్టునుగా నడిచె నప్పుడు. 491

మహా. బలపాదోద్ధూతధూళీబహుళపటల మస్పష్టదిగ్భాగ మయ్యెన్
వలమానోత్తాలవాలవ్యజనవిరళ మై వ్రంత మిత్తేర్పడం జూ
డ్కులకుం బంటించున ట్లై కొని నిగిడి పురీగోపురోత్తుంగసౌధా
లి లలిం గప్పెం దదభ్రోల్లిఖశిఖరమణు ల్మిన్కుమిన్కంచుఁ దోఁపన్. 492

వ. ఇట్లు ధరాపరాగనిరంతరరోదోంతరంబుగా నడచునన్నరేంద్రుతోడం గూడ దుర్వార వేగంబున. 493

చ. ఉరుతరవాలభోగుల భుజోర్మ్ముల నొప్పుచుఁ బొంగి మింటితో
నొరయుచుఁ బెల్లు దిక్తటము లొత్తుచు నద్రుల భూరుహంబులం
బొరిఁబొరిఁ గూలఁ ద్రోచికొని పోవుచు నంతయు ముంచికొంచు న
చ్చెరువుగఁ బోయి వెల్లివిరిసెం గపివాహిని లంకచుట్టునున్. 494

క. అప్పుడు పదియోజనముల,విప్పున గాడ్పునకు దుష్ప్రవేశం బనఁగా
నప్పురము దిరిగి రాముని,చెప్పినకందువల నట్లు సేకొని విడియన్. 495

వ. రఘుపతినియోగంబున లక్ష్మణవిభీషణు లయ్యైవాకిళ్ల నిలువ నీలునకు మైంద ద్వివిదుల నంగదునకు ఋషభగజగవయగవాక్షగంధమాదనులను హనుమంతునకుఁ బ్రమాథిప్రజంఘులను గోటికోటిసంఖ్యాకంబు లైనకపిసైన్యంబులతోడఁ దోడుగా విడియించి మఱియును దగినయెడల వలయువలీముఖవీరులం జాలించుచు నింద్రజిద్రావణరక్షితంబు లగుగవంకులకు మధ్యంబున మధ్యగుల్మంబున సుపర్ణానిలసమానబలసంపన్నులు ముప్పదియాఱుకోట్లు యూథాధిపతులు బలసి మలయ సుగ్రీవజాంబవంతుల నునిచి తారు ననేకానీకంబులు మెఱయ నుత్తరద్వారంబున నరేంద్రుకెలంకులఁ గడిమిం బొలిచి నిలిచి గాసమయంబున.

సీ. దుర్వారకల్లోలగర్వితాంబుధితోన, రాక్షసాంగనలగర్భములు గలఁగ
బొరిఁ ద్రికూటాద్రిగహ్వరములతోన న, క్తంచరభటులడెందములు పగుల
[1]సురగేంద్రదుర్భరధరణీభరముతోన, లంకాపురంబుసాలములు వడఁక
నస్తోకతరతారకస్తోమములతోన, గోపురంబులమణుల్ గుప్పగూల
బిట్టురవి తేరిహరులు నిట్టట్టుఁ బఱవ, దిగ్గజంబులు బెగడంగ దెసలసంధు
లవియ రోదోంతరాళంబు సెవ్వుడుపడఁగ,వీఁకమై నార్చి రందంద వృక్షచరులు.

తే. ఆర్చి గిరిశిఖరంబులు నంఘ్రిపములుఁ,గొనుచుఁ గదియ రక్కసులును గుంతఖడ్గ
కార్ముకప్రముఖాయుధకలితభుజులుఁ,గవచధారులునయి కోటఁ గలయనలమ.

అంగదునిరాయబారము.

వ. అప్పుడు రఘుపుంగవుండు రాజనీతివిద్యావిశారదుం డగుట విభీషణానుమతి

1 సురగేంద్రదుర్ధరధరణీధరముతోన.

నంగదుం బిలిచి నీవు రావణుసమీపంబునకుం బోయి నావచనంబులుగా నతని
తోడం బలుకునప్పలుకులు విను మనుచు ని ట్లనియె. 499

మ. కడిమిం బోరికి శూరతం గడఁగి రా కాదేని వైదేహి నేఁ
గడవం దెచ్చితిఁ దప్పు గావు మని లంకారాజ్య మొప్పించి వె
ల్వడి ప్రాణంబులు గాచికొంచు దివిజాల్పంతోషముం బొంద నె
య్యెడ కైనం జను మావిభీషణుఁడు రా జివ్వేటికిఁ రావణా. 500

చ. కపటము వన్ని జానకి నకల్మఁ దెచ్చినయట్టిపాపక
[1]ర్మవుఁబోడువం దనూజహితమంత్రిసమేతముగా దశాస్య మ
ద్విపులశిలీముఖజ్వాలనదీర్ఘతరార్చుల నేర్తు నిన్ను నీ
తపమున కట్లు [2]మెచ్చినవిధాతృఁడు వచ్చిన నెందుఁ జొచ్చినన్. 501

వ. అనిన విని తారానందనుండు తారాపథంబున కెగసి రెండవవైశ్వానరుండునుం
బోలె మండుచుం జని నిశాచరు లచ్చెరు వంది చూచుచుండఁ బౌలస్త్యునాస్థాన
మంటపంబున డిగ్గి సాహంకారుం డగుచు నాదశకంధరు నవలోకించి. 502

చ. తెఱ నిడి నీమదం బడఁగఁ జేసినయగ్గను వేయిచేతులున్
నఱకి భుజావిజృంభణముననం గడుఁ బేర్చినజామదగ్న్యువిల్
విఱిచినరాముబంటు వినవే నను నంగదు సర్వగర్వమున్
నెఱి సెడ నాల్గువారిధుల నిన్నటు ముంచినవాలిపుత్త్రుఁడన్. 503

వ. అని పలికి రఘువరుండు దనవచనంబులుగా నీతోడ నాడు మన్నవచనంబులు
వినుము. 504

మ. కడిమిం బోరికి శూరతం గడఁగి రా కాదేని వైదేహి నేఁ
గడవం దెచ్చితిఁ దప్పు గావు మని లంకారాజ్య మొప్పించి వె
ల్వడి ప్రాణంబులు గాచికొంచు దివిజాల్పంతోషముం బొంద నె
య్యెడ కైనం జను మావిభీషణుఁడు రా జివ్వేటికిఁ రావణా. 505

చ. కపటము వన్ని జానకి నకల్మఁ దెచ్చినయట్టిపాపక
ర్మవుఁబోడువం దనూజహితమంత్రిసమేతముగా దశాస్య మ
ద్విపులశిలీముఖజ్వాలనదీర్ఘతరార్చుల నేర్తు నిన్ను నీ
తపమున కట్లు మెచ్చినవిధాతృఁడు వచ్చిన నెందుఁ జొచ్చినన్. 506

వ. అని పలికిన. 507

శా. భుగ్నభ్రూకుటిభీకరుం డగుచు నాస్ఫోటించి బాహార్గళా
లగ్నక్రూరతరోరుఖడ్గరుచిజాలంబుల్ గనావిస్ఫులిం
గాగ్నిజ్వాలలు గన్ను లీనికొన లంకాధీశుఁడుం గ్రోధని
ర్మగ్నుం డై వడి వీనిఁ బట్టుఁ డనఁగా రాత్రించరుల్ బల్విడిన్. 508

1 ర్మపుఁబోడవుం. 2 మెచ్చినవిధాతృనిఁ జొచ్చిన నెందుఁ.

సీ. నలువురు తనుఁ బట్ట నవ్వుచు నవ్వాలి,సుతుఁడును విక్రమస్ఫురణ మమర
నొక్కనిమెడ [1]వాల మురివెట్టి యొక్కనిఁ, బెలుకుఱ డాకాలఁ బెనఁచి పట్టి
యిరుగేలఁ దక్కనయిరువురఁ గొని వాయు,వేగంబుమై నుడువీథి కెగసి
యుండుండి ప్రాణము లంతరిక్షమునన, పోవునట్లుగ వారిఁ బుడమి వైచి
పరుషలీలఁ గులిశభగ్నహిమాచల, విపులశృంగపాతవిధము దోఁపఁ
గొలువుమేడ విఱిగి కూలంగఁ దాఁచుచు, నరుగ మఱియు నద్దశాననుండు.

చ. వెనఁ జని పోవ నీ కడరి వీని వధింపుఁ డనంగ రక్కసుల్
ముసలగదాధనుర్విశిఖముద్గరతోమరభిండివాలప
ట్టిసపరిఘాదులొక్కరవడిం గొని చుట్టును ముట్టి నొంప న
య్యసమబలుండు ముష్టికఠినాహతులం [2]బగతాడనంబులన్. 510

క. బలువిడి మెఱయఁగ వక్షం,బులుఁ దలలుం బగిలి వారిబొందులు సుడిగొం
చిలఁ గూలఁ జూచి వనచర, నిలు నిలు మని ఖరునికొడుకు నింగి సెలంగన్.

క. సుఖరుం డనువాఁ డార్చుచు, ముఖమునఁ గ్రోధాగ్నిశిఖలు ముడివడఁగ శిలీ
ముఖపంచకమున నుదురు వి,శిఖదశకంబునను నురముఁ జేతులు నొంపన్.

ఉ. వాలము ద్రొక్కఁబడ్డఫణివల్లభుకైవడి నల్గి వాని నా
భీలకఠోరముష్టిహతి భిన్నశిరస్కునిఁ జేసి శోకచిం
తాలసమానసుం డయి దశాస్యుఁడు సూడఁగ నేలఁ గూల్చి య
వ్వాలిసుతుండు వచ్చి రఘువంశ్యున కేర్పడఁ జెప్పె నంతయున్. 513

క. చెప్పిన రాముఁడు కపివర, చెప్పినపనికంటె మిగులఁ జేసితి కార్యం
బిప్పగిదిఁ జేయ నొరులకుఁ, జొప్పడ దని పలికి రక్కసుల గెలుఁ డింకన్. 514

వ. అనిన విని యుద్ధసన్నద్ధు లగుచుఁ గడంగి రంతఁ గుముదశతబలిసుషేణులు పదియు నేఁబదియు నఱువదియును గోట్లు మర్కటభటులం గొని పూర్వపశ్చిమద్వారంబులకుఁ ద్రోచి నడచిరి మఱియు బలసమేతుం డై పనసుండు కుముదుపిఱుందన తఱిమె సుగ్రీవుం డనేకయూథాధిపతులతో నుత్తరపుగోపురంబునకుఁ గవిసెఁ గోటిగోలాంగూలవీరభటులు బలయ గవాక్షధూమ్రులును మంత్రిపరివృతుం డగువిభీషణుండును రఘువరుకెలంకు లలంకరించిరి గజగవయశరభగంధమాదనులు దిరిగివచ్చుచుం బురిఁ గొలుపఁ గపులు పాషాణపాదపాదుల నగ్గలు పూడ్వం దొడంగి రట్టియెడ రావణుండు సేనానాథులం గనుంగొని మీరును మీ బలములతోఁ బురంబు వెడలి వానరులఁ బరిమార్చి రండు పొం డనుచు నియోగించిన. 515

శా. హేషాబృంహితనేమిదుందుభిముఖానేకధ్వనుల్ గ్రందుగా
భూషారత్నమరీచికానికర మంభోజాప్తదీప్తిచ్ఛటో

---

1 వాలమునఁ జుట్టి. 2 గడు నబ్బలంబులన్.

న్మపాడంబరలీలఁ బ్రోవఁ బడగల్ మింటఁ బలద్విట్పురీ
యోషాహ్వానవిడంబనాగతిఁ గరం బొప్పారఁగా నయ్యెడన్. 516

సీ. పృథులాంకుశంబుల బిగువులు డించినఁ, గొంకక జాడించు కుంజరములు
కింకిణుల్ మొరయలం కియల కోడక మెండు, కొనుచుఁ గరాళించు ఘోటకములు
హస్తులగదురున కడరి నిల్వక క్రేళ్లు, సనుహాయంబులమణి స్యందనములు
తేరికిఁ గరికిఁ బోఁ దెరు వీక హేవాక, కలితులై కెరలు మొక్కలపుభటులు
నురువు లురువువెడఁద నోళ్లతోడుత మోర, లెత్తికొనుచు వేఁదు ఱెత్తినట్టు
లుబ్బు రేఁగి యున్న యుష్ట్రములును సేన, కుగ్రలీలఁ జేయు చుండఁ గడఁగి.

మ. బలధూళీపటలాంధకారము దిశాభాగంబునం బైపయిం
గలయం బర్వుచు శర్వరీవిభవముం గావింప నాభీలహే
తుల నానావిధవిస్ఫులింగములు ఖద్యోతాయమానంబులై
వెలయం బెల్లునిశాచరుల్ వెడలి గుర్వీచక్ర మల్లాడఁగన్. 518

క. వెడలి గజఘటలు గుఱ్ఱపు, దడములతండంబులును రథంబులగము లే
ర్పడఁగ భయంకరగతితో, నడర నజాండంబు తఱుచుగూర్పులఁ బగులన్.

—మొట్టమొదట వానరులకును రాక్షసులకు నయినసంకులయుద్ధము.—

సీ. ముసలగదాఖడ్గముద్గరతోమర, పరశుపట్టిసకుంత పరిఘచక్ర
భిండివాలాదులు పెన్నదరుల సీన, నట్టహాసంబులు నౌడుకఱచు
దంష్ట్రాలముఖములు దారుణగతిఁ జేయ, మృత్యుదేవత నైన మ్రింగిపుచ్చఁ
జాలుదు రనఁ జాలి చండభుజాదండ, విస్ఫూర్తు లెసఁగంగ వీఁకఁ దాఁకి
కడిమిఁ దమమీఁద బల్విడిఁ గపులు గురియు, విపులపాషాణపాదపవృష్టిదూల
నర్ధచంద్రభల్లంబు లందంద పఱపి, మిన్నుదెఱపి గావించుచు మెఱసి రపుడు.

క. ఏసియు వైచియుఁ బొడిచియు, వ్రేసియు నిరుదెసలవారు వెస నని లీలం
జేసిరి విజయము గైకొను, నాసాసల సిద్ధచారణాదులు వొగడన్. 521

వ. ఇట్లు యుగాంతవిఘూర్ణమానమహార్ణవంబుల శ్రేణి సేయుచుం బొంగి నిర్మర్యాదంబుగా నిరువాఁగునుం గలయ బెరయ నందు నింద్రజితుం డంగదునిఁ బ్రజంఘుండు సంపాతిని జంబుమాలి హనుమంతుని మిత్రఘ్నుండు విభీషణునిఁ దపనుండు నలుని నికుంభుండు నీలునిఁ బ్రహస్తుండు సుగ్రీవుని విరూపాక్షుండు లక్ష్మణుని నగ్నికేతురశ్మికేతుసుప్తఘ్నయజ్ఞకోపులు నలువురు రాముని వజ్రముష్టి మైందుని నశనిప్రభుండు ద్వివిదునిఁ బ్రతపనుండు గజుని మహోదరుండు సుషేణుని మకరాక్షుండు జాంబవంతునిఁ గుంభుండు ధూమ్రుని నరాంతకుండు పనసుని దేవాంతకుండు గవాక్షునిఁ ద్రిశిరుండు శరభుని నకంపనుండు కుముదుని సారణుండు ఋషభు నతికాయుండు రంభవినతులను ధూమ్రాక్షుండు కేసరిని శుకుండు వేగదర్శిని మహాపార్శ్వుండు గంధమాదనుని విద్యుజ్జిహ్వుండు శతబలినిం దలపడి

రింద్రజిత్తు గద వైవ నంగదుం డదియ కై కొని యమ్మేఘనాథురథకూబరంబు
విఱుగను రథ్యంబు లొఱగను సారథి సమయను నంకించి వైచెఁ బ్రజంఘుండు
బాణత్రయంబున నొంప సంపాతియుఁ బెనుమద్ది నాదోషాచరుం దొడిఁబడ
నడిచె జంబుమాలి కలితస్యందనుం డై శక్తి నురంబు రయంబునం దాఁకింప
హనుమంతుం డారథంబుమీఁదికి లంఘించి హస్తం బెత్తి క్రుంగం జఱిచె మిత్ర
ఘ్నుండు శితశరంబు లవయవంబుల గ్రుచ్చిన నొచ్చి విభీషణుండు ముసలంబున
నారాక్షసునివక్షంబు వగిలంచెఁ దపనుండు కులిశఘోరాస్త్రంబుల నంగంబు
జర్జరితంబు గావించిన నలుం డింద్రతరుతాడనంబున నాక్షపాచరుబాహుదండం
బులు చదిపె నికుంభుండు తరణికిరణంబుల విడంబించుసహస్రమార్గణి నడ
రింప నీలుండు నిజపాదహతిం బడినశతాంగచక్రంబు గొని తత్సూతుకంఠనా
ళంబు ద్రెంచెఁ బ్రహస్తుండు భల్లంబునఁ జేతిసాలంబు ఖండింప సుగ్రీవుం డత్త
రుశాఖాఖండంబున నయ్యాతుధానుమస్తకంబున మస్తిష్కంబు సూపె విరూపా
క్షుండు పుంఖానుపుంఖంబుగా నేయుచుం గదియ లక్ష్మణుండును రత్నచిత్రి
తంబు లగుశిలీముఖంబుల నన్నిశీథినీచరు వారించె నగ్నికేతు రశ్మికేతు సుప్త
ఘ్న యజ్ఞకోపులు బహుప్రదరంబులు పఱప రామచంద్రుం డర్ధచంద్రాస్త్రం
బులు నాలుగింట నన్నలువురతలలు ద్రుంచె వజ్రముష్టి కరవాలంబున నం
సపీఠంబు విదళింప మైందుండు నయ్యామినీచరుం బిడికిటఁ బడఁబొడిచె నశని
ప్రభుం డురుశరంబులు నిగిడింప రక్తసిక్తశరీరుం డై ద్వివిదుం [1]డచలపాతంబున
నవ్విభావరీచరు సోలించెఁ బ్రతపనుండు శూలంబున బరివోడువ గజుండు
హింతాలంబున నారజనీచరు వెగడుపఱిచె మహోదరుండు నుదుట న
క్కున నారాచంబులు మూఁడునైదు నాటింప సుషేణుండు గండశైలంబున
నాత్రియామాచరుయుగ్యంబులను రథచోదకునిం జదిపె జాంబవంతుండు
వృక్షక్షేపణంబునం గెరలింప మకరాక్షుండు చండకాండంబుల నాభల్లూక
పతిఫాలభుజామధ్యంబులు భేదించి యతనిచేత విరథుం డై తొలంగెఁ గుంభుం
డు జము తెఱంగునం గసిమసంగి వనచరుల మ్రింగ ధూమ్రుం డద్రిశృంగ
ద్రుమంబుల నన్నిశాచరువిజృంభణం బడంచె నరాంతకుం డంపవాన గా
వింపఁ బనసుండు శమీతరువర్షంబున నన్నక్తంచరు ముంచె దేవాంతకుండు
బలుదెగ గొని కంకపత్రపంచకం బొక్కట దేహాంతరంబునం జొనిపి తన్ను ల
క్షించి వైచినమధూకంబు నెడ నేడుదూపులఁ దునిమి తొమ్మిదింట మర్మం
బు లంట నేయఁ [2]బంటింపక గవాక్షుండు శిఖరిశిఖరంబున నారక్కసు స్రుక్కిం
చెఁ ద్రిశిరుండు దోమరంబున శిరంబు నొప్పింప శరభుండు కనలి సప్తపర్ణం
బున నారాత్రించరుం డెక్కినకుంభికుంభస్థలం బవియించె నకంపనుండు పరిఘ

---

1 డచలకూటంబున. 2 బంటుతనంబు డింపక గవాక్షుండు.

ప్రహారంబున నొప్పింప మోఁకాళ్లు నేల మోవం బడి రక్తలోచనుం డగుచుఁ
దోన యెగసి కుముదుండు కఠినముష్టి నాతుపాచరు నిశ్చేష్టితుం జేసి చెలంగెన
మరసమాహూతుం డై భూరిభూరుహంబున ఋషభుండు వ్రేయం జేయునది లేక
సారణుండు నారిదెగినవింటితోడన పిఱిందికి నోసరించె నతికాయుండు సాయ
కపరంపరలు గప్ప రంభవినతులు పాషాణపాదపంబుల నమ్మహాబలుబలంబు
లం గూల్చిరి ధూమ్రాక్షుండు శింజిని మ్రోయించుచు బలుగోల లెనఁగింపఁ
గేసరి శిలాదారుపాతంబుల నాతని మూర్ఛపుచ్చె శుకుండు మెఱుంగుములుకు
లు నెఱకులు నాటింప వేగదర్శి యతుల వేగంబునం దదీయశతాంగవరూథంబు
నుగ్గునూచంబుగా గుప్పించి నొప్పించి యుఱికె మహాపార్శ్వం డుభయపార్శ్వం
బులనమ్ములెమ్ములఁ గీలింప గంధమాదనుండుత్తాలతాలంబున నమ్మేటిని శాటునా
టోపంబు దూలించె విద్యుజ్జిహ్వుం డనలజిహ్వాభీలాంబకంబులం బొదువ శతబలి
యొక్కవిశంకటం బగునశ్వకర్ణంబున నాశాత్రించరుం దెరల్చె మఱియుఁ దక్కన
వలీముఖులును సర్వశర్వరీచరులు నచ్ఛలంబునం బెనఁగి రాసమయంబున. 522

మ. వరుసం దేరుల శూరు లై పెనఁగియున్ - వైరథ్యముం బొందుచుం
గరటిస్కంధము లెక్కి [1]డీకొలిపియుం - గ్రం దై కరుల్ దూలఁగాఁ
దురగారోహకు లై కడంగియు హరుల్ - దోడ్తోఁ బడం గాల్వు రై
సరిఁ బోరాడియుఁ గై దువుల్ సమయ ము-ష్టాముష్టికిం జొచ్చియున్. 523

ఉ. నొచ్చియుఁ బోక వానరుల - నొంచియు మా ఱొనరింప మూర్ఛకున్
వచ్చియుఁ గ్రమ్మఱం దెలిసి - వచ్చి కడంగియు దిక్కు లార్పులన్
వ్రచ్చియు మూఁకలం జమరి - వైచియుఁ దత్తరుతాడనాదులం
జచ్చిరి మేటిరక్కసులు - చండమదోద్ధతి నప్డు వెండియున్. 524

సీ. ఇరువాఁగుబెరయంగ - నెగయు పెంధూళుల, తఱుచు మేఘంపు మొ - త్తముల తెఱఁగు
సారథు లిలఁ గూల - నరిఁ [2]బాఱు తేరుల, మ్రోఁతలు పెన్నుఱు - ముల విధంబు
నమ్ము లేదినరథు - లంకించి వడి వైచు, చక్రాదు లుజ్జ్వలా - శనులపోలుపు
శుండాలములనుండి - జోదులు తొరఁగించు, వాలంపజాలంబు - వానవడువు
ఖడ్గరోచులు మెఱుఁగుల - గతియుఁ గుంభ, కలితమౌక్తికములు వడ - గండ్లచాడ్పు
నెత్రువఱద లేర్లపగిది - నెఱయ మెఱయ, నని పయోధరసమయంబు - ననుకరించె.

వ. మఱియు వివిధప్రకారంబుల నమ్మహాహవం బద్భుతరసావహం బై నిరంతరం
బగుటయు. 526

క. ఇరుదెసలవారు నితరే, తరజయకాంక్షలఁ బెనంగఁ - దనబింబము ప
ద్దెరువులుగ విరియ నీఁక నని, యరుగుకరణిఁ దరణి గ్రుంకె - నాసమయమునన్.

ఉ. వేల నతిక్రమించి లయ - వేళ మహాబ్ధివిలోలమీనక

---

1 డీకొలుప నుగ్రం బై కరుల్ ప్రొగ్గఁగా. 2 దూలుతేరుల.

ల్లోలకరాళమై జగము ‖ లోఁగొన వచ్చినమాడ్కి ఖడ్గజి
హ్వాలభుజాభుజంగవల‖నాకులముం బటహాదినిస్వనా
భీలము గాఁ గడుం గడఁగి ‖ పేర్చి నిశాచరసేన త్రోచినన్. 528

క. నంజ వొడ తెంచె నిఁకమీఁద,దం జీఁకటి లావు యాతు‖ధానుల కనుచున్
శింజిని మ్రోయించుచు రఘు,కుంజరుఁడు వెసం గడంగి ‖ ఘోరాస్త్రములన్.

ఉ. వాహనసూతయోధరథ‖వర్గము లొక్కటఁ గుప్పఁగూర నా
రోహకపాతముల్ వెరయ ‖ మ్రోయుచు దంతులు మ్రొగ్గ వాహసం
దోహము లాశ్వికాంగముల‖తోడఁ బొరింబొరిఁ గూలఁ గైదువుల్
బాహులు మున్నుగాఁ దునిసి ‖ బల్విడిఁ గాల్వురు ద్రెళ్ల నేయుచున్. 530

చ. అడరి వధింప నప్పుడు ద‖దాశుగవేగము సైఁప కందఱున్
వడి సెడి యొక్కదిక్కునకు ‖ వచ్చుచుఁ గూడి తగంగ వెండియు
న్నిడుతలు సిచ్చువాతఁ బడి ‖ నీఱగుకైవడి నప్డు మంటలం
దొడిఁబడి ప్రుందఁగా సమర‖దోహలులై కపులం దెరల్చుచున్. 531

వ. శుకసారణవజ్రదంష్ట్రమహాకాయమహాపార్శ్వమహోదరులు గాలమేఘంబులుం బోలె గర్జిల్లుచు శరాసారఘోరంబుగా నొక్కటం దనపయిం గవియ నవ్వీరశేఖరుండు దదవసరసంధ్యారాగరక్తంబు లగునుత్పలంబులుంబోలెఁ గ్రోధారుణితలోచనంబు లలర నయ్యార్యవ్వర నాఱుబాణంబుల నొప్పించి తొలఁగించి మఱియు లీలావిక్రమంబులు సలుపం దొన వానరులుం గడంగి. 532

క. ఆఁకరముతోడ నప్పెను,మూఁకలపై కుఱికి కఠిన‖ముష్టినిహతులన్
మ్రాఁకుల శిలలను బీనుఁగు,ప్రోకలు గావించి [1]రపుడు ‖ పొడవడక వడిన్. 533

క. అంగదుఁ డొక్కమహాగిరి,శృంగముఁ గొని పెలుచ [2]నింద్ర‖జిత్తుపై నంతన్
నింగి సెలఁగ నార్చుచుఁ గది,యంగ నదృశ్యుఁడయి చనియె‖నాతఁడు నంతన్.

ఉ. దిక్కులు మాయుచుం గలయఁ ‖ దెల్పులు మాపుచు మిన్ను గప్పుచుం
జెక్కు లొకండుగా ముసుఁగుఁ ‖ బెట్టుచుఁ జూడ్కుల కందకుండ నే
యిక్కలుఁ దోఁపకుండఁ దల ‖ మెక్కుచు మున్నగు సైన్యధూళితోఁ
గ్రిక్కిఱియం దమం బడర ‖ రెండు దెఱంగులవారు నొండొరున్. 535

శా. ఓరీ శాత్రవుఁ డెవ్వఁ డెవ్వఁ డనుచున్ ‖ హుంకారఘోరంబుగా
రారా యంచు మిమున్ హరించుహరి నే‖రా యంచు నేరా నిశా
చారిం గీశకులాళి నంచు వెసఁ గే‖శాకేశి వర్తింపఁ దెం
పారం బోయి రెలుంగునిక్కులకు న‖య్యాశ్చర్యపుంజీఁకటిన్. 536

తే. తొడినమణికంకణాదుల ‖ వెడలుదీప్తు
లోమధులు గాఁగఁ దెఱచునో ‖ ల్లుగ్రగుహల

1 వారిఁ జొడ వడఁగింపన్. 2 నింద్రజిత్తునిమీఁదన్; ఇంద్రజిత్తుఁడనియే వ్రాఁతప్రతులం[illegible]డిని.

దారయ జంగమాద్రులభంగిఁ ద్రోచి రాత్రి
చరులు గ్రింగఁ జొచ్చిరి వనచరుల నపుడు. 537

శా. ఖద్యోతంబులభంగిఁ బుంఖమణు లాకాశంబునం దోఁపఁగా
విద్యుద్వేగమహాశిలీముఖముఖావిర్భూతదీప్తుల్ భయా
పాద్యుల్కాగతిఁ జూపఁ జూపె ధరణీపాలుండు నాలో ధను
ర్విద్యానైపుణిఁ జిచ్చుటంపఱఁ దమోవిధ్వంసముం జేయుచున్. 538

సీ. మురిసినమణిమయముకుటపంక్తులు ప్రభాలీఢదిగ్దీపమాలికలు గాఁగఁ
గూలినదళితేభకుంభమౌక్తికతతు, లిచ్చినపువ్వుదోయిళ్లు గాఁగఁ
బడి ప్రోవులై యున్నబహుగాత్రఖండముల్, రచితమహోపహారములుగాఁగఁ
గలయంగ మడువులుగట్టినగజఘోట, కాదిరక్తములు మద్యములు గాఁగ
నట్లు పూజ నొందియుఁ దనియక మహాసి
దంష్ట్రియును నటద్భూతబేతాళయుతయు
నగుచు నంతకంతకు నేచె నతులగతులఁ
గాళరాత్రియుఁబోలె నక్కడిఁదిరాత్రి. 539

వ. అంత నంతకుమున్న కయ్యంబున వంచించి చని లంక సొచ్చి యింద్రజిత్తుం
డంతర్గతంబున. 540

శా. దంభోళిద్యుతిదుర్నిరీక్ష్యుఁ డగుచుం దర్పంబునం బేర్చునా
జంభారిం జెఱగొన్నయేఁ గలుగఁగా శాఖామృగశ్రేణిచే
నంభోరాశికి లంకకుం గలిగె దైన్యం బింక మద్బాహుసం
రంభం బేటికిఁ జెల్లుఁ గాక రఘువీరఖ్యాతి లోకంబునన్. 541

వ. అనుచు జయోపాయంబుఁ జింతించి దారుణంబైనయొక్కమారణకర్మం బాచరిం
చువాఁడై రక్తమాల్యాంబరోష్ణీషాదులు ధరియించి హోమశాలకుం జని వి
హితప్రకారంబున దానవగురూపదిష్టం బగునాథర్వణతంత్రం బనుష్ఠింపఁ గుండ
మధ్యంబునం బ్రదక్షిణార్చులఁ బేర్చుననలంబున దివ్యభూషణభూషితం బయి
యవధ్యం బగునశ్వచతుష్టయంబుతోడ వివిధాయుధభరితం బగునొక్కపసిండి
రథం బెగసినం గైకొని సమరసన్నాహంబున మెఱసి రథారోహణంబు సేసి
రాక్షసులం గనుంగొని. 542

—❀ ఇంద్రజిత్తు మాయాయుద్ధం బొనర్చుట. ❀—

చ. రణమున నుగ్రసాయకపరంపర భానుకులం బరామల
క్ష్మణము జగం బవానరము గా విలునేర్పును మద్భుజావిజృం
భణమును జూపి తండ్రిమదిఁ బట్టినచింతఁ దొలంగఁబెట్టి శూ
ర్పణఖకు నట్లు పాటిలినబన్నము నీఁగుదు నేఁ డవశ్యమున్. 543

క. అనుచు నలక్షితరథుఁ డై, ఘనమార్గంబునకు నెగసి కార్ముకధరుఁ డై

మును మిడి రజనీచరవాహినిఁ గూల్చుచు నున్నయన్నరేంద్రులఁ గనియెన్.

క. కని మాయావిద్యాబలమున నీరంధ్రముగ మేఘములు నీహారం
బు నొనర్చి మున్ను గవిసిన, పెనుఁజీఁకటి దళము సేసి భీకరలీలన్. 545

స్రగ్ధర. కల్పాంతామోఘమేఘాక్రమణ మలవడన్ గాఢనిర్ఘాతభీతిం
గల్పింపం జాలుకీలోద్గమబహుళకనత్కాండముల్ భూరిభూభృ
త్కల్పాకారంబు లారం గడఁగుకపివరుల్ క్రందుగాఁ గూల శౌర్యా
కల్పుల్ సుగ్రీవముఖ్యుల్ కరవిగతభుజాగర్వులై యుండ నేసెన్. 546

క. ఏసి నిశాతశరంబులఁ, గౌసల్యాతనయు నొంచి కవచం బఱువుల్
సేసి గవాక్షితవక్షుం, జేసెఁ దదనుజుం బ్లవంగసేన దలంకన్. 547

తే. అప్పు డారాఘవులు ననేకాశుగములు, వింట నందంద పెనుమంటలంట నిండు
తెగలు గావించి నిగిడింప నిగిడి మగిడె, నమ్మహాబలుఁ డున్నచో టంద లేక.

ఉ. వెండియుఁ జండకాండములు వే కొని రావణి బాహుదండకో
దండవినిర్గతాస్త్రము లుదగ్రగతిం బఱతేరఁ దగ్గరు
న్మండలజాతమారుతనినాదమునిక్కుకు నేసి వానిచే
ఖండములై కరం బరుదుగా నవియుం బడ రోషదీప్తుఁడై. 549

శా. ఆస్ఫోటించి తటిల్లతోల్లసదురుజ్యావల్లితో విల్లు ర
త్నస్ఫూర్తిన్ వెదచల్లఁ బెల్లు వరబాణశ్రేణు లేసెన్ వతం
ససూర్జన్నవభూరిపుంఖమణు లోజం జేయ రాముం డవా
ర్యస్ఫీతస్ఫుటవిస్ఫులింగవిసరవ్యాపారఘోరంబుగాన్. 550

సీ. అమ్మహాశరములు నందంద పఱతెంచు, కాండముల్ నఱకుచు[1]గఱులు గాలి
యుల్కలై రాలఁగ నుడుమండలము దాఁకి, వంచనఁ దొలఁగు రావణికిఁ దప్పి
చని మింటిమీఁదికి సకలభూతములును, భయ మందఁ దిరుగుడు వడి నిశాట
సైన్యంబుపైఁ బడి చతురంగములఁ గూల్ప, వెస హతశేషులు విఱిగి పాఱి
లంక సొచ్చిరి దానికిఁ గింక వొడమి, తఱిమి యమ్మేఘనాదుండు తఱుచుటంప
సోన గావించి వానరసేన నెల్ల, ముంచి మాయాబలంబున మించి మఱియు.

చ. ఒకదెస నార్చు నవ్వుఁ జను నొక్కదెసం దనుఁ జెప్ప నడ్డ యొం
డొకదెస శింజినీధ్వని మహోగ్రముగా నెసఁగించు మించు సా
యకతతు లింతలోపలన యంతల నింతల నొక్కపెల్లుగా
నొకదెస నేయు ఘోరకులిశోద్ధతపాతము దోఁపఁ బైపయిన్. 552

వ. అప్పుడు కపులు కల్పావసానసమయసంభూతజీమూతనిరంతరవారిధారాడంబరం
బున నంబరంబున్రోయుందొరఁగుశరంబులఁ గుప్పలుగొనంగూలువారును మార్గ
ణమార్గం బలక్షితంబైనఁ జేయునది లేక యొండొరుమఱుఁగున నొదుఁగువారును

1 ఁగఱులు గాఁడి యుల్కలు.

వసర్గళనిర్ఘాతవేగంబునం బడునాయతసాయకంబుల నొక్కొక్కటఁ బలువురు గుదులుగ్రుచ్చిన ట్లుండ నిల నొఱగువారును గీలాకరాళంబులై కవియుకంకపత్త్రంబులకుఁ గాక మాతంగతురంగకళేబరంబులు ముసుంగుకొనం దిగుచువారును నిశితనారాచంబులు శిరోమధ్యంబునం బడి యఱకాల వెడలి నేలఁ గీలుకొన్న నిలువునన గతాసు లగువారును మొదలం గదనంబునకుం దెచ్చుకొన్నమహాచలశృంగాదులు బలువిడిం బడుబాణజాలంబులకు మఱువుగా నొడ్డువారును వివిధవిశిఖాసారంబు ఘోరంబుగా నంతకంతకుం దఱిమిన వెఱచఱిచి విఱిగి పడినయరదంబులక్రిందు లీఁగువారును నమోఘపాతంబు లగునాశుగంబులు నిగుడ మున్నుఱుంగునిక్కలకుం గాలికోలందులఁ జని గిరిగహ్వరంబులు సొచ్చువారును నాభీలవాలవిక్షేపంబులం బుంఖానుపుంఖంబులై కూలుకోలలఁ దూలంజదియువారును ముఖకమలంబులు ముంపకుండ నఖండకాండప్రవాహంబులకుం గాలదండప్రచండంబు లగునుద్దండభుజాదండంబులు సేతువులుగా నమర్చువారును నిత్తఱిం దరణి పొడసూపిన బిసనాళనాళీకంబు లుపాయనం బిత్తు మనుటకుం దగి శిలీముఖోన్ముఖంబు లగుపాణితలంబు లాపుంఖస్యూతంబులై మెఱయ మెఱయువారును దరువులు మస్తకోపరిభాగంబునం ద్రిప్పుచుం గరకాపరంపరలతఱుచునం బడునిషువుల పెల్లడంచువారును నంపజడి కోర్చి ధైర్యం బవలంబించి నిశ్చలులై యుండువారును నింగికి లంఘించి నడుమన మెఱుంగుములుకు లవయవంబు లందుఁ గొన్న సుడివడుచు మగుడం బుడమిం బడువారును మఱియు ననేకప్రకారంబులం జిచ్చు లుమియుచు వచ్చునంపపరంపరలకుం గాక తిరుగుడువడువారును నై రయ్యవసరంబున. 553

తే. దాశరథులు భల్లార్ధచంద్రాశుగములు, పఱపిపఱపి రక్కసుఁ జేయు బాణతతుల
నఱికి వైచుచుఁ దారు వానరబలంబు, నోపినట్లు రక్షించుచు నుండి రపుడు.

వ. ఆసమయంబున సుమిత్రాపుత్త్రుండు. 555

సీ. ముందట వనచరు లందంద ప్రోవులై, పడుచున్నదారుణభంగి సూచి
తీఱనికోపాగ్ని యాఱక పొగులుచి, త్తమునందుఁ బృథువిషాదంబు వొడమ
మనుజేంద్ర చూచితే మనకొఱకై వచ్చి, వీ రిట్లు జడిగొన్న విశిఖవృష్టి
శోణితంబున రణక్షోణిఁ దెప్పలుగట్టి, యూరక కూలుచు నున్నవారు
మహితచాపదండసహితుఁడై యీగతి, నెసఁగునితని నిప్పు డెవ్విధమున
గెలుచువెరవు మనకుఁ గలుగ దిమ్మాయకుఁ, బ్రతివిధాన మెఱుఁగఁబడదుగాన.

శా. బ్రహ్మం బే యని చూడ వీఁడు కుహనాపారీణుఁ డేదిక్కునన్
బ్రహ్మాండంబున డాఁగినాఁడొ తెలియన్ రా దింక నీలంకకై
బ్రహ్మాస్త్రం బడరించి పించ మడఁతున్ రాత్రించరశ్రేణి నా
బహ్మాదుల్ వెనుకైన నే నని సుమిత్రానందనుం డన్నతోన్. 557

చ. పలికిన నానరేంద్రుఁ డనుఁ బార్థివపుత్త్ర యొకండు నేసినం
బలువురమీఁద నింత దలఁపం దగ దట్టులు గాక నిద్రమై
నొలసియుఁ దమ్మ నేమఱియు నున్నడ వధ్యులె శస్త్రపాణులై
నిలువనివారిఁ జంపఁ దగునే రణధర్మము నీ వెఱుంగవే. 558

క. సమయము గా దిది బ్రహ్మా,స్త్రమునకు మన మిప్పు డన్నిశాచరు మాయా
తిమిరతిరోహితు నారసి, సమయింపం జాలున ద్రిచరయూథపులన్. 559

వ. పనుచునది కార్యం బనుచు నతని వారించి ఋషభశరభాంజనేయగజగవయ
గవాక్షద్వివిదనీలాంగదసానుప్రస్థు లనువారిం జూచి మీరు వీని వధియించి రం
డని నియోగించిన. 560

ఉ. వారును దిక్కు లొక్క మొగి వ్రయ్యఁగ నార్చుచు మీఁది కేఁగి వీఁ
డారయఁ దారకాగ్రహసమాకృతిఁ గైకొనినాఁడొ సర్వసం
హారము సేయ వీఁ డొకరుఁ డయ్యెనొ కా కనునంతలోనఁ ద
ద్ఘోరశరాళిచేత ధరఁ గూలి రతండుఁ జెలంగి వెండియున్. 561

—❀ ఇంద్రజిత్తు నాగపాశములచేత రామలక్ష్మణుల బంధించుట. ❀—

క. నాలుకలు గ్రోయునుగ్ర,వ్యాళశిలీముఖము లొక్క వరుస నభోభూ
గోళాంతరాళము విష,జ్వాలాభీలముగ నేయ జవమున నవియున్. 562

మ. కలయం బూచినకింశుకంబులగతిన్ గాత్రంబు లస్త్రక్షతం
బులఁ జెన్నారుచు నున్నదాశరథులన్ ఘూత్కారఘోరంబుగా
గళబాహార్గళమధ్యమోరుయుగజంఘాకాండకాండాసనం
బుల నంటం బెనఁగొంచు దుస్సహదశం బొందించి బంధించినన్. 563

క. బెగ డందిరి సుర లప్పుడు, జగతీస్థలి మేను వైచి సౌమిత్రి యెటుం
దెగనిరణశ్రాంతిం గను, మొగిచెనొకో నాఁగ బెట్టు మూర్ఛం జెందెన్. 564

ఉ. మున్నరగాస్త్రనిగ్రహము ముట్టియుఁ గొండొకధైర్య మూఁతగా
నున్ననరేంద్రుఁడున్ మఱపు నొందినతమ్మునిఁ జూచి యేఁగతిం
బన్నగబంధమోక్షమును పాయ మెఱుంగక వెచ్చ నూర్చుచుం
గన్నులబాష్పగుచ్ఛములుఁ గ్రమ్మఁగఁ గ్రమ్మఱ మూర్ఛవచ్చినన్. 565

క. ఇల నొఱగె నట్లు భుజగం,బులు పెనఁగొన రాముఁ డాదిపురుషుం డయ్యున్
బలి మును బంధించినయా,ఫల మొకమైఁ గుడువ కేల పాయు ననంగన్. 566

వ. అంత సుగ్రీవసుషేణహనుమద్ద్వివిదనీలాంగదసుముఖప్రముఖు లధికసంభ్రమం
బులం బఱతెంచి వారిం జూచి శోకింప విభీషణుండు బోధించుచుండె నింద్రజిత్తుం
డును రాఘవులు దనచేతం దెగినవారకా నిశ్చయించి గర్జిల్లుచు లంకకుం జని
రావణుం గనుంగొని. 567

మ. రణరంగంబున నేఁడు నాదుభుజదర్పం బొప్ప నుద్యద్ధను

ర్గుణనిర్ఘోషజడీకృతశ్రవణమున్ ఘోరోదంతరాకీర్ణమా
ర్గణవర్షంబుఁ బతత్ప్లవంగబలముం గాఁ జేసి యారామల
క్ష్మణులం జంపితి నాగపాశములఁ జిక్కం గట్టి లంకేశ్వరా. 568

క. అనవుడు సంతోషంబున, విని నందను గారవించి వీడ్కొల్పుటయుం
దనమందిరమునకు జయధ్వను లులియఁగ నేఁగె సమ్మదంబున నతఁడున్.

శా. అంతం బంక్తిముఖుండు నున్మదమనోజావస్థచేఁ దూలుచుం
జింతింపం దొడఁగెన్ మహీసుత పతిస్నేహార్త యై చచ్చునో
కాంతాచేష్టిత మింద్రజాలము ననుం గైకొన్న భోగేచ్ఛమై
నంతర్వృత్తి మెఱుంగ రా దనుచు మోహాపోహలోలాత్ముఁ డై. 570

వ. ఇట్లు చింతించి. 571

సీ. త్రిజట రప్పించి యుత్తలవతో నిట్లను, నీల్గిరి రాఘవు లింద్రజిత్తు
చేత నీ వార్త చెప్పి తోడ్కొనిపోయి, వసుమతీతనయకు వారిఁ జూపి
చిరకాలపరిచితస్నేహంబు మోహంబు, సేసెనేనియుఁ దేర్చి చెలిమిఁ గలసి
నిక్కంబులై తోఁచు నెయ్యంపుఁ జెయ్వులు, నుపచారములుఁ బతులున్న యపుడ
కాని వెనుకఁ జేత కాంతారచంద్రిక, భోగములకె కాదె పుట్టినారు
నెలఁత లట్లు గాన నీ వింక నిలంక, నేలురాజు సేంద్రు నేలు మనుము. 572

వ. అని పలుక నన్నిశాచరియు నశోకవనంబునకుం జని వైదేహి కత్తెఱం గెఱిం
గించిన. 573

క. [1]దిగులుపడి బిట్టు డెందము, పగులం బడి మూర్ఛ నొంది ప్రాణము లోడలం
దెగినట్లు నేలఁ బడి య, మ్మగువయు నొకవడికి మూర్ఛ మగుడం దెలిసెన్.

ఆ. డెప్పరంబు గదిరి డెందము శోకాగ్ని, సుట్టుముట్టి తాల్మి సుడివడంగ
నశ్రువారి వెలి వెల్లార్చుచందమున నందంద యడలు చున్న యతివఁ జూచి.

శా. విద్యుజ్జిహ్వుఁడు మాయ వన్ని తలయున్ విల్లుం గదా చూపె నీ
యుద్యోగంబును సట్ల కావలయుఁ గాకొం డేల యా రాముఁ డా
పద్యుక్తుం డగునా విషాద ముచితంబా చూతుగా కాధను
ర్విద్యాపారగు సాయకాగ్నికణవద్విక్రాంతిపాథోనిధిన్. 576

వ. అని మఱియు ననేకవిధంబుల బోధించి దేవీ నీవు రామలక్ష్మణులం బ్రచ్ఛన్నప్ర
కారంబునఁ దదీయక్షేమం బరసివత్తుగాక పోదము రమ్మనుచుం బుష్పకం బెక్కిం
చుకొని యెగసి మనోజవంబునం జని విగతమాయాజలధరజలాదికంబును దార
కాగణప్రభాభాసితంబును జంద్రరేఖాతిలకితప్రథమదిశాముఖంబును నటత్క
బంధబంధురంబును నగునభోభాగంబున నిలిచి కపిసైన్యంబునడుమ సుగ్రీవాం
గదజాంబవదాంజనేయవిభీషణప్రముఖపరివేష్టితులును విశిఖవికీర్ణవీతకవచులు

1 దిగు లనుచు బెట్టు.

ను బఱితతూణబాణాసనములును రక్తధారాధౌతధూళిధూసరితాంగులును నాగపాశబద్ధులును విచేష్టితులు నై యున్న యన్నరేంద్రనందనులం జూపినం జూచి నిమీలితలోచన యగుచు. 577

సీ. ఉల్లంబు జల్లన నొదవుతల్లడమున, నొకమూర్ఛ గవిసిన నొయ్యఁ దెలిసి
నివ్వెఱపడి తెంపు [1]నిశ్చయమున సాధ్వి, తలయూఁచి దైవంబుతెగవు మెచ్చి
చిత్తంబు నాటినచెయ్వులు దలపోసి, కనుఁగొనలను నశ్రుకణము లొలుక
నొగి దృష్టి కాసయు నోటయుఁ బాటిలఁ, బరిణతస్నేహానుబంధ మొందఁ
దెగువ మోముసఁ జేట్పాటు మిగులమఱియుఁ, జూచి పాణిపంకజమును శోకశుష్క
కంఠనాళాంతరమున గద్గదిక నెగులు, గొను నెలుంగున నత్తి యజ్జనకతనయ.

—❀ నాగపాశబద్ధు లగురాఘవులం జూచి వగచుసీతను ద్రిజట యూఱడించుట. ❀—

ఉ. ఓరఘునాథ పుణ్యచరిత్రోజ్జ్వల చాపకళాకలాపశి
క్షారమణీయ దివ్యశరజాలపరిశ్రమశస్తహస్త నీ
వీరణశయ్యఁ గన్మొగుచు నుర్విపడఁ జూచియు నున్నదాన నా
కూరిమి నూచి యిట్లు నృపకుంజర దీనికి నన్ను నేమనన్. 579

ఉ. వల్లభుపేర నిట్లుయినవార్త సెవిఁ బడునంతలోన బి
ట్టుల్లము వ్రయ్యలై యొడల నుండక ప్రాణము లేఁగ నేని భూ
వల్లభ కూర్మిగాక విధవాత్వము సైఁపఁగలేక చిచ్చులోఁ
[2]ద్రెళ్లుటయో యటే తగవు దీర్పక తక్కుదురే కులాంగనల్. 580

ఉ. అక్కట పత్నికోర్కికొఱకై వనభూమికిఁ బుత్రుఁ బుచ్చితిం
దెక్కలిసత్య మింతటికిఁ దెచ్చెఁ గదే నను నంచుఁ దండ్రి నీ
దిక్కున మక్కువం దనదుదేహము దక్కెను గాక తాల్మిమైఁ
జిక్కను రాతిడెంద మగు సీతయటే యిఁకఁ జెప్ప నేటికిన్. 581

వ. అని శోకించి సౌమిత్రిం గనుంగొని. 582

శా. అన్నా లక్ష్మణ భ్రాతృవత్సల దురంతాయాసఖిన్నుండ వ
య్యున్నిద్రారహితుండ వై యకట మున్నుగ్రాటవీభూములం
దన్నుం గొల్తు గదన్న నేఁడు రణశయ్యన్ భూవిభుం డుండఁగాఁ
గన్నాఁగం దగునయ్య నీనిదురకుం గాలం బయోధ్యం గదా. 583

చ. అనుచు విషాద మంది హృదయం బగలం బఱిదిక్కు గ్రమ్మఱం
గనుఁగొని నాకునై కడలిఁ గట్టితి నాథ మహాత్మ నిగ్రహం
బనుచిత మెందు నుత్తముల కట్టిది గా దయినం బ్లవంగవా
హినులు గలంగఁ గట్టువడితే రిపుచే గుణరత్నసాగరా. 584

1 నిశ్చయముగ నిల్చి తలయూఁచి. 2 ద్రెళ్లుదురేయటే-ద్రెళ్లుటయేయొడం-దగవు.

చ. ఇది యొక బ్రహ్మకల్ప మిటు § లెన్నఁడొకో పదునాలుగేడులుం
దుది గను నెల్లసేమములతోఁ గొడు కెప్డొకొ వచ్చు నంచు నీ
కెదురులు సూచుచుం దినము § లెన్నుచు నాసల నున్నతల్లికిం
హృదయకుకూలవహ్ని యగు § నీదెసశోకము దీఱదే కదే. 585

సీ. నాఁడు లాక్షణికులు § నన్నుపలక్షించి, యంఘ్రితలముల రేఖాంబుజంబు
లుజ్జ్వలకాంతి ని § ట్టుల్లసిల్లుచు నున్కిఁ, బట్టాభిషేకంబు § భర్తతోడఁ
జెలువుగా నీయింతి § సేయించుకొను నిఖి,లాంగకంబులు లక్షణాంచితములు
గావున సౌభాగ్యకలితయు నైదువ,యుం బుత్రిణియు నయి § యొప్పు ననిరి
మద్గురులు వసిష్ఠాదులు § మహితకీర్తి,యుతు లరుంధతిమొదలైనసతులు నాకు
నిచ్చుదీవనలును నట § యెల్లవారి, వాక్యములుఁ దప్పెఁ జూచితే § వసుమతీశ.

వ. అనుచు విలపింపం దగువాక్యంబుల శోకంబు వారింపఁ దలంచి త్రిజట యద్దేవి నవలోకించి. 587

చ. చెలువ కనుంగొనంగ శవచిహ్నము లేమియు లేవు ప్రాణము
ల్దొలఁగిన నంగకాంతు లిటు § దోఁప వనాయక మైనసైన్యము
ల్నిలువవు వారె సూరెల బలీముఖవీరులు గంటె కంటె దా
పలిదెసఁ గంటఁ జంటను శుభస్ఫురణం బదె నీకు నొప్పెడున్. 588

క. అంతియ కా దీపుష్పక, మింతీ విధవ లగువార § లెక్కినఁ జన దో
క్కింతయుఁ గావున నెమ్మోయి, సంతోషమ నీకు నా కసత్యము లేలా. 589

క. తేఱుదురు రిపుల నిప్పుడ, మీఱుదురును గడిఁదిమూర్ఛ § మెయి ని ట్లున్నా
రాఱని తేజంబులతో, నీఱు పయిం గవిసి యున్న § నిప్పులుఁబోలెన్. 590

వ. అనుచుం దగువాక్యంబుల శోకంబు వారించి మరలి యశోకారామంబునకుం దోకొని చనియె నంత నిక్కడ రఘువీరుండు. 591

క. సోలినచిత్తము దనలో, మేలుకనం దోన తెలివి § మెయికొనున ట్లు
న్మీలితనయనసరోరుహుఁడై లక్ష్మణుఁ జూచి దుఃఖ§తాత్ముం డగుచున్. 592

సీ. అకట యీయుత్తముఁడనుదినంబును నాకుఁ, బరిచర్య లొనరింపఁ § బరమభక్తి
వనభూములకు జటా§వల్కలంబులు పూని, యేతెంచి యం దెన్ని § నెక్కుడైన
దుఃఖంబులకు నోర్చి § తుది వచ్చి రిపులచే, బాహుబలమ్ము నస్త్ర§బలము నడలి
విశిఖక్షతంబుల § వెడలు పెన్నెత్తుటఁ, దొప్పఁదోఁగినమేను § ధూళి బ్రుంగి
తూలి విన్నఁబాటి § యీలంకపఱగడ, నున్నవాఁడు సూచు § చున్నవాఁడ
నేను నిట్టిదైన్య § మింక నన్నేమందు, నాలికొఱకు ననుజుఁ § గోలుపడితి.

క. ప్రాణసఖుఁడై నలక్ష్మణు, ప్రాణంబులు లేమి సీత § పని యేటికి నా
ప్రాణము లేటికి నేటికి, బాణాసనదివ్యబాణ§భారము నాకున్. 594

చ. అకట విరోధిసన్నిధిఁ బ్రియానుజు నిట్టులు డించి యే నయో

ధ్యకు నెటు లేఁగువాఁడ నటఁ § దల్లులుఁ దమ్ములు నన్నుఁ జూచి యే
మొకో ముఖచేష్ట రెయిందుగతి § నున్నది లక్ష్మణుఁ డేల రాఁడు నీ
వొకఁడవు వచ్చు టే మనిన § నుత్తర మే మని యిత్తు వారికిన్. 595
ఆ. ఇనుఁడు వడిన నబ్ధు § లింకిన మేరువు, పెల్లగిల్లిన నగ్ని § చల్లనయిన
నేమఱదు సుమిత్ర § నామీఁదివాత్సల్య, మట్టితల్లి వగలఁ § బెట్టవలసె. 596
వ. అని పలికి సుగ్రీవాదులం గనుంగొని. 597
శా. ఏనా యొక్కటఁ జాపముల్ మెఱయఁగా § నేపారునయ్యగ్రజుం
డేనా యస్త్రము లేయునంతవడిలో § నిర్వీరుఁ డాధానసం
ధానాకర్షణమోక్షణక్రమ మని § ర్ధార్యంబుగా నేయుఁ దో
ర్దో నేనా యొకవింట నిట్టివిలుకాఁ § డుం జిక్కె నింకే మనన్. 598
ఉ. అంధున కైనచంద్రునుద § యంబు తెఱంగు సుమీ మదీయహృ
ద్బంధుఁ డితండు లేనివసు § ధాసుత నా కది యేల బంధని
ర్బంధము వాసినం దనువుఁ § బాయుదు భానుజ సేనఁ గొంచుఁ గి
ష్కింధకు నేఁగు నాపలుకు § సెల్లదు నీవును బో విభీషణా. 599
క. ఈసకలయూథనాథులు, సేసినలావునకు సంత § సించితి మీరుం
బాసి చనుఁడు మము నిటుగాఁ, జేసినదైవంబు గడవఁ § జెల్లునె నాకున్. 600
తే. అనుచు విలపింప నిఖలయూ § థాధిపతుల, యాననంబులు బాష్పధా § రాకులంబు
లగుచుఁ బరిభవవ్రీడమై § నల్లనాలె, మంచు దొరఁగఁ గైవ్రాలుప § ద్మములకరణి.
వ. అప్పుడు విభీషణుండు గదాపాణియై సేనామధ్యంబునం దదీయరక్షణంబుకొఱకుఁ
జరియించుచుం దన్నుఁ జూచినదూరస్థు లింద్రజిత్తుం డనుతలంపునం బఱవ నె
లుంగెత్తి వెఱవకుం డనుచు వారి వారించుచు నయ్యోగముల నచట నచటం గ
లంగి తొలంగకుండ నుదారోక్తుల ధైర్యంబు దలకొల్పుచు రామచంద్రసమీ
పంబునకుం జనుదెంచి సుగ్రీవుం గనుంగొని. 602
క. దొర లుత్సాహము విడుచుట, వెరవే భయశోకములకు § వేళ యగునె మీ
రు రణంబున కుద్యోగిం,తురుగా కని పలుక నంగ § దుం డిట్లనియెన్. 603
సీ. ఇది కార్య మగు నైన § నిప్పుడు రాఘవు, లురగాస్త్రబద్ధులై § యున్నవారు
మార్తురసన్నిధి § మన కింక నేగతి, యో వీరి నేమఱ § కుండ వలయు
నీరాత్రి వేగిన § నేన మీపనుపున, వెసఁ గోటతలుపులు § విఱుగఁ ద్రోచి
యెవ్వారిఁ బోనీక § యింద్రజిద్రావణ, సహితంబుగా నిశా § చరుల నెల్లఁ
బ్రలయపవనంబు నీలాభ్ర § పటలిఁ దోలు, నట్లు తోలుచుఁ బీఁచంబు § లడఁచి పుత్తు
మత్తసామజాదులరక్త § మాంసతతులు, భూతబలి యిత్తు వసుమతీ § పుత్రిఁ దెత్తు.
మ. అని పల్కం గపినాథుఁ డి ట్లనియెఁ దా § నవ్వీరుతో వీరలం
గొని కిష్కింధకు నేఁగు నే నళమిత § క్రోధాగ్నిచే రావణా

దనిశాటాటవి నేర్చి రాముజయకీర్తిస్తంభమై యుండ నం
దన యీలంక విభీషణుఁ నిలిపెదఁ ధాత్రీసుతం దెచ్చెదన్. 605

వ. అనిన విని సుషేణుండు సుగ్రీవాదులం గనుంగొని మున్ను నేను సురాసురుల
తెఱం గెఱుంగుదు సమరంబున ధనుర్విద్యావిశారదు లగునసురులు సురల నిట్ల
బాణపాశంబుల బంధించినయప్పుడు నొచ్చినవారి సురగురుండు దివ్యౌషధమం
త్రంబుల రక్షించుచుండు మనకుఁ దదాచరణంబ శరణంబు దుగ్ధసముద్రంబు
నుత్తరభాగంబునం జంద్రద్రోణపర్వతంబులు గల వందు విశల్యాసావర్ణ్యసంధాన
సంజీవకరణులు గల వయ్యౌషధంబులు దేర హనుమంతుండు సమర్థుం డితని
నప్పనికిం బనుచునది కార్యం బనుచు నందఱు విచారించుసమయంబున నంత
వృత్తాంతంబు నంతర్గతంబునం దెలిసి పరమహితోపదేశంబు సేయువాఁడై మం
దాకినీతీరంబున నుండి దేవర్షిపుంగవుండు. 606

—నారదమహాముని రామచంద్రునొద్దకు వచ్చుట.—

సీ. మహనీయకాంచనమౌంజీసమేతమై, జిగిఁ జెల్వ మగుమృగాజినముతోడఁ
బరిలిప్తపాండురభసితరజోధూళి,తము లైన బ్రహ్మసూత్రములు వెలయఁ
గరనఖచంద్రికాకలితమై నిర్మల,స్ఫటికాక్షమాలిక ప్రజ్వరిల్లఁ
బుణ్యతీర్థోదకపూర్ణమై దీప్తిమం,డలిఁ బొల్చుమణికమండలువు వెలుఁగఁ
బల్లజడలకెంపు బాలార్కరుచి పెంపుఁ, గడవ రామచంద్రుకడకు వచ్చె
రమ్యకాంతిజితశరన్నీరదుండు వీ,ణావిశారదుండు నారదుండు. 607

క. వచ్చినతనుఁ గపిపుంగవు, లచ్చెరువడి చూడ నమ్మహాపదకు మదిఁ
నొచ్చుచుఁ బ్రదక్షిణముగా, వచ్చి నిలిచి యన్నరేంద్రవర్యునితోడన్. 608

శా. దేవా దేవహితంబు గా నజుఁడు ప్రార్థింపం గృపాశాలివై
యావిష్ణుండవు పొందినాఁడవు మనుష్యత్వంబు సామాన్యున
ట్లీ వీదుర్దశఁ దూలు టేమి మహిమం బిట్లుండ సర్వాత్మునిఁ
భావింపం దగుఁ గాక నీకుఁ దగునే బంధవ్యథం జెందఁగన్. 609

వ. అని మఱియుఁ దదీయం బైనమహామహిమం బెఱింగించువాఁడై యి ట్లనియె.

సీ. ఎవ్వనిపొక్కిట నీరేడుజగములు, పన్నినవిధుఁ గన్నపద్మ మలరు
నెవ్వనియురమున నిందిరసవతియై, చిరలీలఁ గౌస్తుభశ్రీ వెలుంగు
నెవ్వనిచేతుల హేతు లారఁగ గదా,కరవాలశంఖచక్రములు మెఱయు
నెవ్వనియంఘ్రి ము న్నిడిపాపములఁ బాపు,గంగ పుట్టినపుణ్యకథలఁ బొల్చు
నట్టిపరమపురుషుఁ డైననారాయణుఁ, బుండరీకనయను భుజగశయనుఁ
జిన్మయాత్ము హరి హృషీకేశుఁ గేశవు, నిను భజింతు రఖిలమునులు సురలు.

క. నీకంటెఁ బరముఁ డెవ్వఁడు, లోకంబుల లేఁడు రామ లోకత్రయర
క్షాకరణనిపుణ శాశ్వత, వైకుంఠ సమస్తవేదవాదాతీతా. 612

క. మధుకైటభసూదన ధర, ణి ధరింప ననంతమూర్తి । నెగడుదు దుగ్ధాం
బుధిఁ బవ్వళింతు వసియిం, తధికతపోనిష్ఠ బదరి । కాశ్రమభూమిన్. 613
క. మచ్ఛమయి సోమకుఁడు మును, ముచ్చిలి వేదములు గొనుచు । మున్నీరు సొరం
జొచ్చి పరిమార్చి మగుడఁగ, నచ్చదువులు దెచ్చినాఁడ । వచ్యుత లీలన్. 614
తే. విశ్వవిశ్వంభరాచక్ర । విపులభరము, గిరులుఁ గరులు శేషుండును । గ్రింద నిలిచి
తాల్ప నీవు సర్వమున కా । ధారమగుచుఁ, గమఠమైయున్నవాఁడవు । కమలనాథ.
క. అనుపమవరాహమూర్తిం, దనరి హిరణ్యాక్షుఁ దునిమి । దంష్ట్రాశిఖరం
బున ధరణీచక్రము నె, త్తినవాఁడవు నీవ కావె । దివ్యచరిత్రా. 616
సీ. దీర్ఘకరాళోగ్ర । తీవ్రదంష్ట్రారుచుల్, దిగ్దంతిదంతదీ । ధితులఁ గ్రమ్మ
వివృతఘోరానన । వివరంబు రోదసీ, కుహరాంతరాళంబు । గొలఁది సూపఁ
జండాట్టహాసంపుఁ । జప్పుడు సాగర, మేదురధ్వానంబు । మ్రింగికొనఁగ
నిప్పులు వడి రాలు । నిష్ఠురాలోకన, మినమండలస్ఫూర్తి । నినుమడింప
ఘనసటోద్ధూతవాతూల । ఘట్టనమునఁ, బర్వతావళి దూలఁ గం । బమున వెడలి
రభసగతి గిట్టి పట్టి హి । రణ్యకశిపు, మున్ను చీరిననరసింహ । మూర్తి వీవ.
క. జనవర వామనరూపము, గొని యదితికిఁ బుట్టి యింద్రు । కొఱకై బలిబం
ధన మొనరించి త్రివిక్రముఁ, డనఁగా నుతికెక్కినాఁడ । వాదియుగమునన్.
తే. కరసహస్రంబు దునుమాడి । కార్తవీర్యుఁ, జంపి ముయ్యేడువరుసల । సకలనృపులఁ
జమరి మఖవేళ నేల క । శ్యపున కిచ్చి, ముదము నొందినపరశురా । ముఁడవు నీవ.
క. సగరతనూజుల భస్మం, బుగ నఱువదివేవురం ద । పోధనముఖ్యుం
డగుకపిలుఁడవై పలికిన, ఖగరాజధ్వజుఁడ వీవ । కావే దేవా. 620
ఉ. మూఁడుగుణంబులన్ వరుస । మూర్తులు మూఁడు ధరించి లోకముల్
మూఁడు రచింపఁ బెంప లయ । ముం బొరయింపఁగఁ జాలుదేవుఁ డ
న్వాఁడవు నీవ నీవ సుర । వర్గముఁ బ్రోవఁ బురందరుండవై
నాఁడవు నీవ ధర్ముఁడవ । నం బితృవర్గము నేలువాఁడవున్. 621
సీ. గగనంబు శిరమును । గాయత్రి శిఖఁ జంద్ర, దివసేంద్రు లక్షుల । దిశలు చెవుల
నజుఁడు ఫాలంబును । నగ్ని మోమునుఁ దొలి, చదువు లూర్పుల సర । స్వతి రసజ్ఞఁ
ద్రిదివంబు గళమును । దివిజులు భుజములఁ, బ్రణవ మక్కును సరి । త్పతులు కుక్షి
నశ్వులు జంఘల । నవని యంఘ్రిల మునుల్, రోమాళి మిత్రావ । రుణులు దొడల
ధర్ముఁ డుల్లమును స । దాగతి బలమును, నాశ్రయించి యుండ । నఖిలమయుఁడ
వై వెలుంగు దీవు । నీవు గానిది లేదు, భూతసృష్టియందు । భువనభరిత. 622
చ. అనుపమ మిట్లు నీమహిమ । మంతయు నిం కటు గాన నీదువా
హన మగువైనతేయుని మ । హాబలశాలిఁ దలంపు మొందు న
య్యనఘుఁడు దుర్నివారగతి । యై విలసిల్లు నతండు దక్క న

న్యనకు నశక్య మీఘనతరోరగబంధము మాన్ప రాఘవా. 623

వ. అని యిట్లు బంధమోచనోపాయం బుపదేశించి యాశీర్వదించుచు నమ్మహాను
భావుం డంతర్హితుం డయ్యె నంత రఘువరుండును దనదివ్యజ్ఞానంబున భావించి
సుపర్ణుం గలంచిన దుగ్ధసముద్రంబునుత్తరంబుననుండి. 624

—గరుత్మంతుఁడు రామునిసన్నిధికి వచ్చుట.—

సీ. కుప్పించునురవడిఁ గుంభిని వడిఁ గ్రుంగి, సర్పాధిపతితలల్ సదియ నదుమఁ
నెగయునూఁకున మీఁది కెత్తిపాటినతరు,శ్రేణులు చుక్కలఁ జెదర నడువ
నెఱకలు జాడించుచేపునఁ గడలెత్తి, నేఁడువారాసులు నెడము లొత్తఁ
బఱచుబల్వడి నభ్రపంక్తులు సుడిగొంచు,వలయంపుఁగొండ యవ్వలికిఁదూలఁ
బర్వతములు వడఁక బ్రహ్మాండకోటర, మద్రువ గగనవీధి నరుగుదెంచె
రఘుకులేంద్రబంధవిఘటనత్వరితాంత,రంగుఁ డగుచు నవ్విహంగవిభుఁడు.

క. అప్పుడు గరుడుని ఱెక్కల,చప్పుడు దూరమున నెఱిఁగి స్థిరింపఁగ లే
కప్పనలు విడిచి రాఘవు, లొప్పఁగ భుజగంబు లొక్కయురవడిఁ బఱచెన్.

వ. ఇట్లు బంధమోచనంబు సేయుచు నతండు నన్నుఁ బ్లవంగపుంగవు లచ్చెరువంది
కనుంగొనఁ బ్రభాభాసురం బగునంగంబు వెలుంగ నవనీతలంబున నవతరించి
యన్నరేంద్రనందనుల నభివందనపూర్వకంబుగాఁ గదిసి గరుడంచలంబున నంగ
సమార్జనంబు సేయుచు గారవించిన. 627

క. అప్పుడు బాణక్షతములు, గప్పి శరీరములు తొంటికంటెను గాంతిం
జెప్ప బలోత్సాహముతో, నొప్పారుచు నవ్విహంగమోత్తముతోడన్. 628

క. భూవల్లభుఁ డిట్లను మము, నీ వీయాపదకుఁ బాపి నేర్పార సుహృ
ద్భావం బిటు గావించితి, గావున దశరథుని రఘువుఁ గా నినుఁ దలఁతున్.

ఉ. నావుడు వైనతేయుఁడు మనంబున సంతస మంది దేవ దే
దేవరబంట రావణు వధించెదు నీవు సమస్తదేవభూ
దేవహితార్థ మిట్లరుగుదెంచితి గాన జయం బవశ్యముం
గావుత మంచు నెయ్య మెసఁగం దగ వీడ్కొని యేఁగె నయ్యెడన్. 630

సీ. తరుశిలాపాణులై తరుచరవీరులు, సింహనాదంబులు సెలఁగ సమర
కేళికి లంకవాకిళ్లకు వడిఁ బాఱ, రావణుఁ డమ్మహారావమునకు
మది విస్మయం బందిమంత్రుల రప్పించి, యదె వింటిరే దిక్కు లద్రువ నచటఁ
గపు లార్చుచున్నారు గ్రమ్మఱ నిది యేమి, చిత్రమొ వా రింద్రజిత్తుచేతఁ
దెగినవార్త మనము తెల్లంబుగా విన్న,వార మనుచు నికటవర్తు లయిన
వారి నంతదెఱఁగు నారసి రాఁ బంచె, నుదయశిఖరి నినుఁడు నొప్పె నపుడు.

క. వెసఁ జని వారును బురవ,ప్రసమారోహణము సేసి రాఘవులసము
ల్లసితస్థితియును సుగ్రీ,వసురక్షిత మగుచు నొప్పువనచరబలమున్. 632

క. చూచి చనుదెంచి యారజ,నీచరపతితోడఁ జెప్ప - నివ్వెఱపడి లో
నేచినవంతం బొరలుచు, నీచందము దాశరథుల - కెట్లొకొ కలిగెన్. 633

క. కడిమిమెయి మేఘనాదుఁడు, కడఁదిభుజంగాశుగములఁ - గట్టినకట్టుల్
వడి వైనతేయుకైవడి, నెడలించినయట్టివీరుఁ - డెవ్వఁడొకో. 634

—ధూమ్రాక్షునియుద్ధము.—

వ. అనుచు నతండు కుపితమానసుండై ధూమ్రాక్షుం గనుంగొని నీవు సమస్తసేనా
సహితంబుగా సమరంబున కరుగు మనిన నన్నిశాచరుండు మ్రొక్కుచు నాస్థా
నంబు వెడలి నిజనియోగంబున బలాధ్యక్షులు మత్తమాతంగతురంగాదులం
గైకొని వచ్చి కెలంకు లలంకరింప నప్పుడు తోమరపరశుపట్టిసప్రాసాయసదండ
భిండివాలశూలభల్లప్రముఖప్రహరణంబులు గీలాభీలంబు లగుచుండఁ బ్రళయ
మేఘాడంబరంబుగతి గర్జిల్లుచు రక్షోనాయకులు నడవ వృకసింహాముఖంబు
లయినవేసడంబులం బూన్చినయొక్కపసిండితేరిపైఁ బొలిచి హేషితబృంహిత
ప్రభృతిశబ్దసంకులంబును భూషణమణికిరణపరిభూతబాలాతపంబును భూసము
ద్ధూతధూళిధూసరితదిశాముఖంబును గరికలభదానఫేనిలవేలాపంకిలప్రదేశం
బును సాతపత్రచ్ఛన్ననభోభాగంబు నగుచు నుండం బ్రచండగతిం జనునప్పు డెడ
నెడఁ గంకకాకగృధ్రంబు లుపరితలంబునం దిరుగ నులూకంబులు సిడంబుల
నూఁకువలుగాన గొడుగులమీఁదఁ బెనుమొయిళ్లు నెత్తురు సినుక మింటనుండి
యొక్కకబంధంబు పురోభూమిం బడ నిట్లు దుర్నిమిత్తంబు లనేకంబులు గని
యుం దలంకక లంకాపురగోపురంబు వెడలి నడచె నప్పుడు. 635

క. ఉభయబలంబులు నాశ్చ,ర్యభయంబులు చేయ నార్పు - లడర యుగాంత
క్షుభితార్ణవములవిధమున, రభసంబుగఁ దాఁకి రపుడు - రాత్రించరులున్. 636

ఆ. వృక్షచరులు [1]వారి - వివిధాయుధంబుల,చేతఁ జాల నొచ్చి - శిలలఁ దరుల
సంగరాంగణంబు - సమతలంబై యుండ, నలుకఁ గూల్చి రందు - నందు మఱియు.

చ. రథముల నేమిమోఁకతల ధ - రావలయం బద్రువంగఁ దోలుసా
రథులతలంపు లెట్లటుల - రథ్యము లోజకు వచ్చి మెచ్చఁగా
రథులు గడంగ వానరులు - మ్రందియు వానరు లేపు చూప నా
రథములు సారథుల్ రథులు - రథ్యములుర్ రణవీథి మ్రగ్గియున్. 638

ఉ. మావఁతు లోలి డీకొలుప - మత్తగజంబులు పోవుత్రోవలం
బ్రోవులుగట్టుచుం గపుల - బొందులు గ్రందుగ జోదు లేయున
స్త్రావళిఁ దూలియుం గపు లు - దగ్రబలోద్ధతి విక్రమింప నా
మావఁతులుర్ గజంబులును - మ్రందఁగ జోదులు తోన కూలియున్. 639

చ. తురగారోహకు లెక్కుడుంగడఁకమై - దోస్స్తంభశుంభద్గదా

---

[1] బారి వివిధా... నలుకఁ గూల్చి రంగు హరులు మఱియు.

కరవాలాదులఁ గ్రొమ్మెఱుంగు లెగయంగా వీఁకఁ బెన్మూఁకలం
దెరలం జేయఁగ మర్కటాంగములు పృథ్విం బెల్లుగాఁ ద్రెళ్లియుఁ
వరుసన్ మర్కటు లోలిఁ ద్రోలఁ దురగవ్రాతంబుతో దొర్లియున్. 640

చ. తమతమపేళ్లు సెప్పుచు నదల్పులతో నిరువాఁగువారు ను
ద్దమగతి నిట్లు పెన్గదలఁ దండము లాయుధశైలశృంగసం
ఘములు పరస్పరాహతులఁ గ్రందుగ మేనులు ద్రెస్సి వ్రస్సి తు
త్తుము రయి రక్తపూరములఁ దోఁగి ధరం బడఁ బోరుచున్నడన్. 641

క. తనబలము విఱిగి పాఱుటఁ, గనుఁగొని ధూమ్రాక్షుఁ డలుక గంభీరఘన
ధ్వని దట్టించుచు రెట్టించిన తెంపారం బ్లవంగసేనలఁ దాఁకెన్. 642

క. తాఁకి వివిధాయుధంబుల,మూఁకలపెల్లడఁచి ధనువు మ్రోయించుచు బ
ల్వీఁకం బటుశరజాలం, బాఁకగొనక పఱపె భూనభోంతర మద్రువన్. 643

చ. వడి నవి మేను లొక్కమొగి వ్రచ్చుచుఁ ద్రుంచుచు నుచ్చిపాఱుచుం
దొడలు మెడల్ దలల్ బరులుఁ దోఁకలు బాహులు బాహుమధ్యము
ల్నడుములు జంఘ లంఘ్రులు లలాటము లంసము లాననంబు లే
ర్పడక పడం బ్లవంగభటపంక్తులఁ గూల్చి తెరల్పఁ జొచ్చినన్. 644

శా. ఆమ్రం బొక్కటి పూని మారుతసుతుం డంకించి వీఁకన్ సమి
త్సామ్రాజ్యోచితజైత్రఘోష మమరం జండాట్టహాసంబుతో
ధూమ్రాక్షుం గని వైచె వైచుటయు నద్దోషాచరుం డల్క నా
తామ్రాక్షుం డయి దానిఁ ద్రుంచె నడుమం దోడాల భల్లంబులన్. 645

ఉ. అక్కపిపుంగవుం [1]డొకమహాగిరిశృంగము వైచె వైచఁగా
నొక్కటఁ దేరు సూతుఁడును యుగ్యములం బడి నుగ్గు గాఁగ న
ట్లుక్కఱి విల్లు వైచి యతఁ డుర్వికి దాఁటఁగ వృక్షపాణి యై
రక్కసులన్ వడిం దలలు వ్రక్కలు వాఱఁగ వ్రేసి చంపుచున్. 646

సీ. దారుణగతిఁ బొల్చి తనచేత ము న్నట్లు, విపులశిలాహతి విరథుఁ డయ్యుఁ
గడిమిమైఁ దనభద్రకటకంబు లొప్పచేఁ, బెనుగద మణిమయస్ఫీతవలయ
దీప్తులు సుడివడఁ ద్రిప్పుచుఁ బఱతెంచి, యార్చుచు వైచిన నది ప్రకోష్ఠ
నిష్ఠురహతిఁ బోక నెత్తిపైఁ బడి తుమురై పోవ శిర మొగ్గి యట్టు లలుక
భుజయుగోత్పాటితాచలభూరిశిఖర,పాతమున వాని నిర్గతప్రాణుఁ జేసి
సింహనాదంబు చేసె దిక్సింధురముల,చెవులు వగుల నవ్వానరసింహుఁ డపుడు.

వ. అట్లకృతాంతకుచేత ధూమ్రాక్షుండు వడిన హతశేషు లయినదోషాచరులు గవులు వెనుదగులఁ గనుకనిం బాఱి లంక సొచ్చి రంత నంతవృత్తాంతంబు విని రావణుండు క్రోధమూర్ఛితుం డగుచుఁ గొండొకసేపునకుం బ్రహస్తుం గనుంగొని

1 డొకమహాశిలఁ గ్రమ్మఱ వైచె.

నీ వకంపను సేనానాయకుం జేసి పనువు మతండు సమరప్రియుండు నస్త్రవిద్యా
విశారదుండు నతిధీరుండు దళంబుల నడపింపను మోహరంబు దీర్పను బొడువ
నొడువంగ డువెరవు గలవాఁడు నదియ కాదు మదీయజయంబు గోరుచుండు
వానరబలంబులం బరిమార్చి రామలక్ష్మణసుగ్రీవుల గెలుచు నవశ్యంబు నని
పలికిన నతండు నట్లు పనుపఁ గైసేసికొని వివిధాయుధభరితంబును బతాకాభిశోభి
తంబును నగునొక్కమహారథం బెక్కి చతురంగబలసమేతుండై దుర్నిమిత్తంబులు
పెక్కులు గనియును జలింపక గడిమిం గడంగి. 648

—❀ అకంపనునియుద్ధము. ❀—

సీ. అందంద మొరయుతూర్యాదిశబ్దములకు, సంభ్రమద్గ్రాహమై జలధి గలఁగ
మెఱయుకైదువులక్రొమ్మెఱుంగులతాఁకున, నుష్ణదీధితిదీప్తి లోహటింప
బలభరంబునఁ గ్రుంగఁబడునుర్విమ్రోఁతకు, ఫణులాదికూర్మంబుఁ బడఁకుఁ దూఱ
నెరయు పెంధూళికి నింగి నిండినవేల్పు, తెఱవలు ముసుఁగులు దిగిచికొనఁగఁ
దొడినకంకటములఁ దొడవుల విలసిల్లు, మణులఘృణుల దెసల మాఁగు విఱియఁ
గెరలి నడచె నిట్లు కృతనిలింపాధిప,కంపనుండు నగు నకంపనుండు. 649

క. నడచి మొనచేయ నాయిత,పడి విడువిడు మనుచు నున్నప్లవగబలంబుల్
వడిఁ గదియ రెండుమొనలకుఁ, గడునచ్చెరు వయిన క్రందుకయ్యం బయ్యెన్.

ఉ. అప్పుడు దిక్కులొక్కమొగి నార్పుల ప్రయ్య ధరాపరాగము
ల్గప్పుట నైనచీఁకటి దళం బయి చూడ్కులు గప్పఁ గందువ
ల్దప్పుచు శాతహేతిరుచుల్ వెడ ద్రోచిన డాసి వ్రేసి తల్
జెప్పుచు నేను దా ననక చేరిన నెవ్వరి నైనఁ జంపుచున్. 651

ఉ. రోదసి వెత్రిగా శరగరుత్పతనాహతిఁ దూలి నెత్తుట
న్మేదిని దోఁగి మట్టువడి నెట్టన ధూళి యడంగఁగా శిలా
పాదపపాతముల్ బెరయ బాణముఖాయుధఘోరదృష్టిఁ గ్ర
వ్యాదబలీముఖుల్ గురిసి రాజితలంబు సమస్థలంబుగన్. 652

వ. ఇట్లుభయబలంబులవారును భుజాసంరంభవిజృంభణంబు లంతకంతకు నద్భుతా
వకాశంబు లగుచుండం బ్రచండగతిం బోరుచున్నసమయంబున. 653

క. కుముదాంజనేయమైందులు, ద్రుమములు గొని గముల కుఱికి దోషాచరసై
న్యము వీనుఁగుఁబెంటలుగా, సమయింపఁగఁ జొచ్చి రసమసమరక్రీడన్. 654

క. వారికిఁ దోడ్పడి తక్కిన,వారుం దరుచరులుఁ గూడి వారక పోరల్
వారణరథహయపంక్తుల,వారము తనమ్రోలఁ బెల్లు వసుధం ద్రెళ్లన్. 655

ఉ. చూచి యకంపనుం డలుకసొంపునఁ గన్నులఁ గెంపు దోఁపఁగా
నేచి ధనుర్గుణంబు మొరయించుచు సూతునితోడ నిట్లనుం
ద్రోచిరి వీఁక వానరులు దూలిరి రక్కసు లింక నీవు వే

వే చన నిమ్ము తేఁ శర§వృష్టిని ముంచెద శత్రుసేనలన్. 656

సీ. అన విని కోలఁదికి § నతఁడు యుగ్యంబుల,పగ్గముల్ నడలించి § పట్టి నేమి
ఘట్టనంబున భూమి § గంపింప వానర,బలముపై నరదంబుఁ § బఱపి పెలుచ
నిగుడుచో మగుడుచో § నేర్పులు మనసున,కరుదును మెచ్చుగా § నతులగతుల
సారథ్య మొనరింపఁ § జండకాండంబుల,గగనంబు గప్పుచుఁ § గపుల విపుల
గాత్రఖండము లోలిమైఁ § గలన నిండు,నట్లు గావించి కడిమిమై § నతిశయిల్లెఁ
[1]దనధనుఃకలాకౌశల§మునకు రజని,చరులు సంతసిల్లఁగ నన్ని§శాచరుండు.

వ. ఇట్లు విజృంభించిన. 658

శా. వానిం జూచి బలీముఖుల్ పఱవఁగా § వారించుచుం బోక తాఁ
బై నమ్ముల్ వడుచుండఁ గొండ§పగిదిం బాటింప కాలో మరు
త్సూనుం డున్నతశైలశృంగమున నా§స్ఫోటించి వే వైచుడున్
దానిం జూర్ణము సేసె వాఁడు నరు కం§దం బెక్కుభల్లంబులన్. 659

లయవిభాతి. మఱియు నొకమద్ది వెసఁ § బెఱికికొని మేనివడి§విఱిగి తరు లభ్రములఁ
§ జఱచియటు పాఱం
బఱచి హనుమంతుఁ డెడఁ§దఱుముబలు మొత్తముల § కుఱికి యరదంబు లఱి
§ముఱి ధరణిఁ ద్రెళ్లం
గఱచు రుధిరచ్ఛటలు § వఱదగొనఁ గుంభములు § పఱియలయి కుంజరము
§ లొఱలుచుఁ బడం బె
ల్లఱి హరులు డొల్ల భటు § లొఱఁగ రథముల్ సెదర§మఱువు లఱువుళ్లగుచుఁ
§ బఱిపఱిగ మోఁదెన్. 660

తే. ఇట్లు చతురంగబలములు § నేపడంగ,నయ్యకంపనుఁ డందంద § యలుక వొడమి
ఘోరబాణంబు లీరేడు § గొని యురంబు, గాఁడిపాఱఁగ నేసె న§క్కపివరేణ్యు.

ఉ. ఏయుడు నొచ్చియైనఁ జలి§యింపక మోటుల భగ్నశాఖమై
పోయినమద్ది వైచి యొక§భూరిమహీధర మెత్తి యార్పుతోఁ
దోయదమాలికల్ దెసలఁ § దూలఁగఁ ద్రిప్పుచుఁ బాఱుతెంచి య
వ్వాయుసుతుండు వ్రేసెఁ దల § వ్రక్కలువాఱి పడంగ రక్కసున్. 662

ఆ. అపుడు కాలదిశికు§లయి నిశాచరులు వా,నరులు దోల లంక§తెరువు వట్టి
తలలు వీడఁ బఱచి § రిలయెల్లఁ గంపింప,నొక్కమ్రోఁతయగుచు§దిక్కు లద్రువ.

—మహాకాయుండు యుద్ధమునకు వచ్చుట.—

వ. ఇట్లు ధూమ్రాక్షాంతకుచేత నకంపనుండు దెగుట విని రావణుండు గనలి మహాకా
యుం జూచి నీవు సైన్యసమేతుండవై చని వనచరవధం బొనర్పు మని పనుప

1. దనధనుఃకౌశలమునకుఁ దదనుచరులు, సంతసిల్లంగ నన్నిశాచరవరుండు.
2. పడవైచుచుం జనఁగ ఘుంభద్వేగుఁడై యామరుత్సూనుండు.

నతండు నాస్థానంబు వెడలి జవసత్త్వంబులు నెఱయం బూనినపిశాచముఖంబు
లగుతురంగంబులు వేయి మెఱయం గనత్కనకదండమండితం బగుమయూరకే
తనంబు గ్రాలఁ గఠోరకార్ముకప్రముఖాయుధంబులు వెలుంగ మహాబలులు చక్ర
రక్షకులై రక్షోవీరు లేవురు బలసి రా రత్నరచితకింకిణీమాలికలు మొరయ నే
మిరవభైరవంబుగాఁ దేరు సారథి తెచ్చిన నెక్కి పుడమి నెడములేకుండ నిండి కరి
తురగరథపదాతులు పరివేష్టింప నలరుచుం గవచధారణాదిసన్నాహంబునం
బొదలి దక్షిణద్వారంబున. 664

శా. ఘంటాకాహళశంఖదుందుభిమృదంగధ్వానముల్ దిక్కులె
న్నింటన్ నిండి యుగాంతవాతకలనానిస్సీమభీమోర్మ్ములొం
డొంటిం దాఁకఁ దనర్చునర్ణవమునత్యుగ్రంపుమ్రోఁతం గడు
న్నింటం బర్వినసైన్యధూళి నినరశ్మిం గప్పుచున్ వెల్వడన్. 665

సీ. నీరదంబులు వన్ని నెత్తురు గురిసె నక్కలు సేనలోపలఁ గలసి నడచెఁ
బోరిఁబోరి వాహనంబులు మొగ్గ సికతాస,మేతమై మారుత మెదురువీచెఁ
బఱతెంచి గ్రద్దలు పడగలపై వ్రాలె, నెడనెడఁ గైదువు లెడలి పడియె
వడి లులాయంబులు వలపలిదెస దాఁటెఁ, బృథివీబిలంబులఁ బిల్లు లఱచె
నిట్లు మఱియు నెన్నిగాని యుదుర్నిమి,త్తములు గనియు వినియు సమరకాంక్ష
వాఁడు లెక్కగొనక వానరసేనల, నంపవాన ముంతు ననుచుఁ దఱిమి.

చ. నడచి రణక్షితిం బొలిచినం గపిసైన్యము నార్చి త్రోచె న
ప్పు డుభయసైనికుల్ బెరసి పోరఁ దొడంగిరి దోర్బలంబు లే
ర్పడఁ దమపేరుఁ బంతమును వాడి యగల్చుచు సర్వభూతము
ల్వడఁక శరాదిసాధనశిలాతరుపాతము లార నయ్యెడన్. 667

ఉ. త్రెస్సినజంఘలుం దొడలు దీర్ఘభుజార్గళముల్ గళంబులున్
వ్రస్సినమూఁపులుం దలలు వక్షములున్ బరులున్ మహాస్త్రము
ల్డుస్సినకర్ణముల్ నడుములున్ నిటలంబులుఁ బ్రక్కలున్ శిరో
నిస్సరదస్రపూరములు నిండ రణస్థలిఁ గూలుచుండఁగన్. 668

క. కరి కరితోడం దురగము, దురగముతో రథము రథముతోడను నక్తం
చరు నక్తంచరుతో వన,చరవీరులు వ్రేసి వ్రేసి సమయించునెడన్. 669

ఉ. దుర్జయులై నిశాచరులు దోర్బలసంభ్రమలీల లొప్పఁగా
గర్జితఘోరమేఘములకై వడి నందఱు నొక్కలావునం
దర్జనముల్ చెలంగ నిపతచ్చటులాశనినిష్ఠురాశుగ
స్ఫూర్జితవిస్ఫులింగములు చూడ్కుల కోట యొనర్ప నేయుచున్. 670

క. మఱియు గదాఖడ్గాదుల,మెఱుఁగు లడర విక్రమించి మించి తెరల్పం
బఱచిరి కపు లంగదుఁ డ,త్తఱి నిలునిలుఁ డనుచు నిలిపి తరుచరబలమున్.

క. తలఁ గొలుప ఋషభగజశత, వలిపనసగవాక్షపృథు లవారితబాహా
బలము నిగుడంగ మగుడఁ, దలఁకొన నత్తారకొడుకు తలకడచి పడిన్. 672

చ. వగుసఁ దరుప్రహారముల వాజుల నొంచుచుఁ బడ్డ తత్కళే
బరములు నుగ్గు గాఁగ రథపంక్తుల వ్రేయుచు గుండు లెత్తి స
త్వరగతిఁ గుంభముల్ వగుల దంతుల వైచుచు దంతకాండముల్
గురుసులఁ గూడి రాఁ దిగిచి ఘోరనిశాచరకోటి మోఁదుచున్. 673

క. తక్కినవానరవీరులు, నొక్కుమ్మడిఁ గడఁగి [1]సంగరోత్సాహము పెం
పక్కజము గాఁగఁ దొడఁగిరి, రక్కసులుం బోర మత్సరంబునఁ బెనఁగన్.

ఉ. అంగదుఁ డంత నంతకసమాకృతిఁ జేర్చి శతాంగము త్తమా
తంగతురంగసంఘము లుదగ్రతరాంఘ్రిపతాడనంబులం
దుంగనగాగ్రపాతములఁ దోరపుమ్రోఁతలు సెల్లఁ ద్రెళ్ల మ్రొ
గ్గం గడుఁ బెల్లు డొల్ల భుజగర్వము సూపె విశృంఖలక్రియన్. 675

సీ. దంతావళోత్క్షిప్తతరులీలఁ గడకాళ్లు, వడిఁ గేలఁ గొని వీచి వైచివైచి
పక్వపతత్తాళఫలభంగిఁ గ్రుంగ మ, స్తకములు దలములఁ జఱచిచఱచి
గాజులపేళ్లు రోఁకలిదాఁకుగతి దోఁప, ముంజేత నంగముల్ మోఁది మోఁది
బొందు లద్రులమాడ్కిఁ బ్రోవులై పడఁ బవి,స్పర్శనిష్ఠురముష్టిఁ జదిపిచదిపి
కాలపాశసంకాశోగ్రవాలవల్లి, మెడల నురివెట్టి నేలతో నడిచి యడిచి
సానుదృఢజానుహతుల వక్షములు నలిపి,నలిపి చెలఁగునవ్వాలినందనునిఁ జూచి.

క. కైదువులు విడిచి పదహతి, మేదిని గంపింప భీతిమెయిఁ బఱచిరి క్ర
వ్యాదులు వనచరు లార్వ మ,హోదధిఁ బడ లంకసొరఁగ నొక్కయురవడిన్.

వ. అంత మహాకాయునిమంత్రులు వజ్రనాభరుధిరాశకాలదంష్ట్రకాలకల్పవపాశ శతమాయధూమ్రదుర్ధరు లనువారు ననుజుం డగుమహానాదుం డనువాఁడునుం బేరెలుంగులు సెలంగ నిశాచరుల మగుడం బురికొల్పికొని కీలాకరాళశూలంబులు మెఱయం దఱిమినం బృథుండు వజ్రనాభుని గవాక్షుండు రుధిరాశుని ఋషభుండు గాలదంష్ట్రునిఁ బనసుండు కాలకల్పుని గజుండు వపాశుని శతబలి శతమాయునిఁ గ్రోధనుండు ధూమ్రుని మేఘపుష్పుండు దుర్ధరు నంగదుండు మహానాదమహాకాయులను మఱియు మహావీరు లయినవానరులు దక్కినరక్కసులను దలపడ నుభయబలంబులుఁ బరస్పరహతులం గుసుమితకింశుకవనంబుల విడంబించుచు ఘోరప్రకారంబులఁ బోరుచుండునయ్యవసరంబున. 678

సీ. వజ్రనాభుఁడు పృథు వడి నేడుగోలల, నుదు రేసి నెఱఁకులు నూట నొంచి
తత్కరోత్క్షిప్తభూధరశృంగముల నెడఁ, బది వ్రక్కలై పడ భల్లనిహతి
నఱకినఁ జూచి యన్నగచరవీరుండు, నరదంబు నుగ్గుగా నలుక నుఱికి

1 సంగరోత్సాహంబుం దక్కక పోరఁ దొడంగిరి.

భుజదండహతిసూతుఁ § బొరిగొని హయముల, మర్దించి విలుద్రుంచి § మఱియు వాని
కడిఁదిశూలఘాతమునకుఁ § గలఁక లేక, శిరము దాటించి యన్నిశా § చరుని నొడిసి
కాలు వట్టి మీఁదికి నెత్తి § నేలతోడ, నొడలు గుల్లలతిత్తిగా § నుదికి చంపె.

క. మగఁటిమి రుధిరాశుఁడు బలు, దెగ గొంచును వింటిమ్రోఁత § దెసలంట భుజా
యుగళము నోనేసి గవా,క్షు గవాక్షితవక్షుఁ జేసె § ఘోరాస్త్రములన్.

సీ. ఏచి వెండియుఁ దరుల్ § వైచిన వాఁ డవి, యమ్ములఁ దునుమాడి § యతని మూర్ఛ
వో నేసి యాతఁడు § భూరిసాలము వైవ, నదియు ఖండించి ఘో § రాశుగములు
పదిటను నవ్వీరుఁ § బరవశుఁ గావించి, యగచరావళిఁ ద్రుంప § నంతలోన
వార లిర్వురుఁ దేఱి § వడి నార్చి రందు గ,వాక్షుఁడు గిరిశృంగ § హతి రథంబు
విఱిచి తనపాటునకుఁ దప్ప § నుఱికి వాఁడు, ఖడ్గపాణియై యేతెంచి § కదిసి తన్ను
వ్రేయ నంకింపవక్షుంబు § వ్రేసి చంపెఁ, బడిన పరిఘ మొక్కటి గొని § కడిమి మెఱయ.

క. ఐరావతకులజం బగు, వారణతిలకంబు నెక్కి § వడి ఋషభునిపై
ఘోరగతిఁ గాలదంష్ట్రుఁడు, ధీరాటోపంబుతోడ § దీకొలుపుటయున్. 681

ఉ. పట్టక మున్న పై కుఱికి § పాణితలంబునఁ బూన్చి కుంభముల్
బి ట్టవియంగ వ్రేసి యది § బిమ్మిటితో నొకవింటిపట్టు గీ
పెట్టుచు వెన్క కేఁగఁ గెడ § పెం గరలుంఠితతద్విషాణసం
ఘట్టనఁ జేసి దాని మద § గర్వ మడంగఁ బ్లవంగసింహుఁడున్. 682

చ. అరుదుగఁ గాలకల్పుఁడు మ § హాశనికల్పము లైన బాణముల్
పసువడి నేయుచుం బనసు § పై నడరం బనసుండు నార్పుతో
నరదము నుగ్గుగా నతిర § యంబునఁ దాఁచి కఠోరముష్టిని
ర్భరహతి వానిఁ గూల్చె రుధి § రంబులు ముక్కున నోరఁ గ్రక్కఁగన్. 683

క. అలిగి వపాశుఁడు వానర, బలములఁ బొరిగొనుచు గజుఁడు § పై వైచు మహా
శిల లెడఁబడ నేయుచు న,బ్బలువీరునిఁ దోన నొంచెఁ § బదిబాణములన్. 684

చ. బలువిడి నొంచి మించి పటు § బాణము లే డుర ముచ్చిపాఱ నై
దళికము దూఱ నేసి నిఖి § లాంగకముల్ గొన నేయ నమ్మహా
బలుఁడు సుపర్ణవేగమునఁ § బాఱి నిశాచరురత్నకుండల
జ్వలితశిరంబు వే పెఱికి § వైచె నభంబు సెలంగ నార్చుచున్. 685

ఆ. గజునిమీఁద [1]మత్త § గజలీల శతమాయుఁ, డడర నడరెఁ బరిఘ § హస్తుఁ డగుచు
నతఁడుఁ బనసవృషభ § శతవలిప్రముఖులు, తోన తరులు గిరులుఁ § బూని నడవ.

వ. అప్పు డారాక్షసుండునుం దనమాయాబలంబున శరశక్తిగదాచక్రపరిఘముసల తోమరభిండివాలప్రముఖప్రహరణంబులం గవుల నుడివడ బడలువడం జేయుచుఁ దనమీఁద నంగదుం డనేకయూథపసహితుం డై కురియు నుత్తాలసాలాదిపాదపం

1. నంత గజలీల···డలుక నడరె···నతఁడు···ప్రముఖులతోన మసను లగలఁ బూని కడఁగ.

బులం గత్తివాతిదూపులం దునుమాడి తోడన గవాక్షుండు గిరిశృంగంబును
వృషభుండు వృక్షంబును బనసుండు గండశైలంబును గజుండు పరిఘంబును శత
వలి శతాంగచక్రంబును గ్రోధనుండు తోమరంబును వైవ నవియును దెగ నేసి
విజృంభించుచుం బురోభాగంబున నున్న యనేక బలీముఖుల శిలీముఖంబులం బొలి
యించుచుండఁ గ్రోధంబునం గ్రోధన మేఘపుష్పులు ధూమ్రదుర్ధరులరథంబుల
కుఱికి కులిశసమస్పర్శంబు లగు కరతలంబులం దలలు వగులఁ జఱచి చంపినం
గనుంగొని ధనుర్గుణంబు మొరయించుచుఁ గోపాటోపంబున. 687

సీ. ఒక్కొక్కతూపున నొక్కట నూర్వుర, నొక్కలావున గ్రుచ్చి యొక్కమాటు
మూఁడును బదియు నక్షమ్ములు గొని సంధించి, కోల నొక్కొక్కనిఁ గూల నేసి
యిషువు లైదైదుల నింద్రుమన్నునిఁ దొమ్మిదింట గవాక్షుఁ బదింటఁ బృథుని
నేడిట ఋషభుని నిరుమూఁట గజు రెండు,పదులఁ బనసు గృధ్రపత్రమైన
చండకాండ మొకట శతవలి నొప్పించి, శతసహస్రసంఖ్య లతులగతుల
సాయకములు పఱపి చంపుచుఁ గపిసేన, బాణమారుతమునఁ బాఱ నూఁదె.

క. ఆయెడఁ గొండలు గపులు ప,లాయనముగఁ దారకొను కలంతయు వ్రీడం
జేయ జయోపాస్తు మృతి, ర్వాయన యూథపులు నిలిచి వైచిరి శిలలన్.

ఉ. వైవఁగ వాఁడు భల్లముల [1]వారిఁ దెరల్చి సహస్రమార్గణిక
వేవుర వీరులం గెడపి వెండియు మండుచుఁ గోల నొక్కనిం
గా వెన నల్లయూథపులఁ గన్కొని నేసి చెలంగి యొత్తె నా
శావియదంతరం బద్రువ జైత్రవిశృంఖలవృత్తి శంఖమున్. 690

క. ఉరవడి నప్పుడు పైఁబడి, పరిగొని పృథుఁ డాయుధములఁ బడగ గజుండుం
హారుల గవాక్షుఁడుఁ బనసుం,దురథంబును మాతు ఋషభుఁడుం బొలియింపన్.

సీ. శతవలి నిర్ఘాతసమముష్టి శతమాయుఁ, బెలుచమస్తకము నొప్పింప మఱియుఁ
గ్రొవ్వాలుఁబలుకయుఁ గొనిమీఁదికెగయఁగ,నొకనిఖడ్గంబుదాఁ నొడిసికొనుచు
నెగసి [2]రాక్షసుఁడ యొం దేఁగెదు నిలుమంచుఁ దలపడి పోరుచోఁ దనదు వ్రేటు
ఖేటంబుచేఁ దప్పఁ గీశకొమ్మని యురస్స్థలము వ్రేసిన నడఁ దప్పఁ దొలఁగి
శిరమునకుఁ జూపి దిగువ లక్షించి వ్రేయఁ
దొడలు తెగి వాఁడు గరుడునితుండనిహతిఁ
బడుమహాఫణిగతి సుడివడుచు వచ్చి
నేలఁ దలక్రిందుగాఁ బడి ధూళి బ్రుంగె. 692

వ. ఇట్లు శతమాయుండు గూలినం బ్లవంగపుంగవులు చెలంగి రక్షోబలంబుల వధియిం
పఁ దదీయవిజృంభణంబునకుం దనమంత్రులపాటునకు రోషవిషాదంబులు వొడమ
నసురజనహాయుం డగుమహాకాయుం డింద్రచాపకల్పం బగుధనువు సారించుచు సా

1. వాని నడంచి. 2. రక్కస యొక్క తేఁగెదు.

గఁ జూచి యమోఘబాణంబుల సుగ్రీవాంజనేయప్రముఖవలీముఖులయు రాఘవులయుఁ బ్రాణంబులు గొనియెదం దేరు వోవనిమ్మని నియోగించిన వాఁడును యుగ్యంబులపగ్గంబులు వదలి యట్ల చేయ బలువిడిఁ దరుచరులు గురియుమహాపాషాణపాదపంబులు శరపరంపరల నుగ్గుసేయుచుఁ గాంచనపుంఖంబులు వెలుంగ వివిధవర్ణంబులు గలుగుమయూరపత్రచిత్రితంబు లగుశిలీముఖంబులు నిగుడ మిడుతపరి గవియున ట్లంబరంబు నాచ్ఛాదించుచు బలువలలం బడినపులుఁగుల తెఱంగున నద్రిచరుల దైన్యంబు నొందించుచు ఘోరప్రకారంబున. 693

అంగదుండు మహాకాయుం జంపుట.

మ. భ్రమదాలాతముకై వడిం బసిఁడిచాపం బాతఁ డాకృష్టి వే
గమునం జూడ్కికిఁ దోఁప వెండియుఁ దటిత్కల్పోరుమార్వీవిరా
వ మఖండం బగుచుండ సాంద్రశరకాండవర్షంబుచేతం బతం
గము 1లెట్టయి కూల నేసెఁ గపులం గాండప్రకాండాహతిన్. 694

ఉ. అయ్యెడ వృక్షఖండనిచయంబులుఁ బర్వతకూటకోటిపై
న్వ్రయ్యలుఁ గృత్తవానరశిరశ్చరణాదులు నేమిఘట్టనం
గ్రయ్యలు గట్టి యున్నరుధిరస్థలులుం బతితాస్త్రపంక్తులుం
గయ్యపునేల నుగ్రగతిఁ గానఁబడం దఱుచయ్యె నంతయున్. 695

క. వ్రేలిడ నెడ లేకుండఁగఁ, గోలలు గాత్రములఁ గాఁడి కుసుమితవాతా
స్ఫాలితరక్తాశోకాం,దోళనగతిఁ బొల్చి రసమయతో యూథపతుల్. 696

శా. వారిం జూచి ముహూర్తమాత్రము శరవ్రాతంబు సైరింపుఁడీ
మీ రే నొక్కఁడఁ జూని వీని రణభూమిం గూల్తు నాపాలివాఁ
డీరాత్రించరుఁ డంచు వాలితనయుం డేఁ దున్నయ ట్లున్నమై
ఘోరాస్త్రంబులు వో విదిర్చికొనుచుం గ్రోధాతిరేకంబునన్. 697

క. నిడు పౌకయోజన మగుశిల, వడిఁ గొని యోరోరి దీనివాటునఁ బొడియై
పడి తనుచు వైవ వాఁడును, నడుమన భల్లములఁ ద్రుంచె నాశైలంబున్.

క. వక్ష మొకట నుదు రొక్కట, దక్షిణభుజ మొంట రెంట దట్టించుచు నా
వృక్షచరవీరు నేసె న,లక్షితసంధానహస్తలాఘవ మొప్పన్. 699

ఆ. అట్టు దూల నేయ నాతండు మనసిల, కఱచి ధైర్య మూఁత గాఁగ నిలిచి
నిటలతలముగంటి నెత్తురు మోముపైఁ, దొరఁగ నల్లఁ గేలఁ దుడిచికొనుచు.

ఉ. వాలుమగంటిమిం గడఁగి వారక సాలరసాలతాలహిం
తాలముఖద్రుమంబుల రణం బొనరింప నతండు తత్కరో
న్మూలితచాలితోత్థితసముజ్ఝితవృక్షము లొక్కమాటు బ
ల్గోలలఁ ద్రుంచి వైచి నెఱకుల్ వడిఁ దూఱఁగ నేయ నయ్యెడన్. 701

1 లె టటన.

తే. మొదలఁ బిడుగు వ్రేసినవానిఁ బిదపఁ గొఱవిఁ, జూఁడినట్లన్నకును నెడసొచ్చి మూఁడు
నేడునమ్ముల నదరంట నేసి దర్పమున మహానాదుఁ డార్చె నవ్వనచరుండు.

క. కనలి యొకగండశైలము, గొని తేరికి వైవ వానిఘోరగదాఘు
ట్టన నదియు రాలి పొలియుట, గని పై కుఱికె విలు విఱిచి గ్రక్కున నతనిన్.

క. తల యొడిసి పట్టి గగన, స్థలి జిఱజిఱఁ ద్రిప్పి రక్తధారలు మెదడుం
బెలుచ వెలి కుఱుక లోనె,మ్ములు నుగ్గుగ నేలతోడ మోఁది వధించెన్. 704

క. అంత మహాకాయుఁడు గడు, నంతస్తాపంబు సేయ ననుజునిపాట
త్యంతక్రోధముఁ బెనుపఁగ, నంతకుగతిఁ గదిసి గుదియ నంగదు వ్రేసెన్. 705

సీ. వ్రేయ నవ్వీరుండు వివశుఁ డై పడ నద్రి,చరు లది చూచి పాషాణవృక్ష
వృష్టిని దను ముంప వెస గవాక్షునిఁ బది,శరములఁ బృథు నైదుసాయకములఁ
గ్రోధను నేఁబదికోలల వృషభు నె,న్మిదిపదులమ్ముల మేఘపుష్ప
గజుని నేనూఱంబకమ్ముల శతవలి, బాణత్రయమ్మునఁ బనసు నేడు
మార్గణముల నొంచి మఱియును నొక్కొక్క,ములికి నెల్లకపులముడుఁగ నేసె
నంతలోనఁ దెలిసి యంగదుండును గదా,పాణి యగుచు రథముపైకి నుఱికె.

చ. వికటవిశంకటభ్రుకుటివీరరసోద్భటవీచివిస్ఫుర
ద్వికృతి నటింపఁ గట్టలుక వేయిహయంబుల సూతుఁ జంపి కా
ర్ముకమును గేతనంబు రథమున్ వితథంబులు చేసి వైచి సీ
నక మెడలించి నెత్తి పెలుచన్ దగ వ్రేయుచు దాఁటె నుర్వికిన్. 707

మ. విరథుం డై రజనీచరుండును గదావిస్ఫూర్తు లారన్ వసుం
ధరకున్ గ్రక్కున దాఁట నొక్కొకనిదోర్దండప్రహారంబు లొం
డొరుబల్విల్లితరేతరప్రహతు లన్యోన్యప్రహింసల్ పర
స్పరధిక్కారము లొప్ప వారికి మహాసంగ్రామ మయ్యెం దగన్. 708

ఉ. అప్పుడు దీప్తహేమవలయద్యుతు లాకస మంటఁగా గదల్
ద్రిప్పుట లెత్తి వ్రేయుటలు దీవ్రగతిం బయి దాఁటి పోవుటల్
తప్పఁ దొలంగుటల్ బహువిధంబుల నొంచుట లార్చి వ్రేసినం
[1]జిప్పలువాఱ నొగ్గుటలుఁ జెల్లఁగ నిద్దఱుఁ బోరి రుద్ధతిన్. 709

క. మఱియుఁ దముఁ బొదువుమూర్ఛల, తెఱపులఁ గైకొనుచు వారు దెగఁ బోరి గదల్
విఱిగి పడ బాహుయుగ్మము, నెఱపఁ దొడంగిరి కడంగి నిష్ఠురభంగిన్. 710

క. అత్తఱి నెగసినధూళి వి,యత్తలభూభాగమధ్య మంతయుఁ గప్పం
దత్తిమిరతిరోహితు లై, మత్తద్విరదములకరణి మలసి బెరయుచున్. 711

క. పొడుచుచు వ్రేయుచుఁ బట్టుచు, విడుచుచుఁ గ్రొవ్వేసక మెసఁగ వెసఁ దాఁకుచు బ
ల్విడిఁ దిరిగి మడమ దాఁచుచుఁ, బడవైచుచుఁ గ్రిందమీఁదఁ బడుచు నెగయుచున్.

---

1. జిప్పలు వోవ మొగ్గుటలు.

శా. హాహాకారములారఁగా నుభయసైన్యశ్రేణు లగ్గించును
త్సాహోక్తుల్ ఘనపాదఘట్టనలు నుద్యత్పాతముల్ హుంకృతుల్
బాహాస్ఫాలనముల్ మహాహతులు శుంభద్గర్జనల్ తర్జనో
గ్రాహూతుల్ వికటాట్టహాసములు మ్రోయం బోరి రత్యుద్ధతిన్. 713

వ. ఇత్తెఱంగునం బోరి వెండియు. 714

ఉ. శోణితధారలం బుడమి జొత్తిలఁ గూర్పరజానుముష్టిదోః
పాణితలప్రకోష్ఠనఖపాదశిరఃకరభోగ్రఘాతము
ల్ప్రాణములం గదల్పఁగఁ జలంబున ధైర్యము నిక్కఁ బెక్కు వి
న్నాణము లొప్పఁగా సరిఁ బెనంగ నలుం డెలుఁగెత్తి యిట్లనున్. 715

ఉ. వాలితనూజ దోర్బలజవంబుల వాలికి నెత్తు వత్తు నీ
వాలమునన్ భవజ్జనకుఁ డట్టిమహోద్ధతుఁ డైనదుందుభి
న్లీల వధింపఁడే యితని నీవును నింక వధించి దిక్కులన్
వాలినతండ్రికీర్తులకు వన్నియవెట్టుదు గాక నావుడున్. 716

తే. పొంగి లంఘించి యక్కపిపుంగవుండు, రక్తధారలు వదనరంధ్రముల వెడలఁ
జటులతర మైన మహాశనిస్పర్శ మయిన, పాణితలమున నడినెత్తిఁ బగుల వ్రేసె.

క. వ్రేటునకు వాఁడుఁ బిడికిటఁ, బోటుగొనం గిట్ట పట్టి పొరిఁ బ్రాణంబుల్
పేటెత్త నెత్తి మృతి క, ప్పా టొక్కఁడ చాల నేలఁ బడవైచి వడిన్. 718

క. ఉర మెక్కి పశువుఁ జంపిన, కరణిం జెయి గాలు మాఱు గదలుప నెమ్మై
వెర వెడలఁ బొదివి వానిం, బరుషగతిం జంపి భూతబలి గావించెన్. 719

వ. అట్లు మహాకాయుండు పొలిసినం గనుంగొని వనచరులు సింహనాదంబులు సే
యుచు నిశాచరులం దోలి వాలినందనుం గొనియాడుచుఁ దత్పరస్పరంబుగా
రామచంద్రుసమీపంబునకుం జనుదెంచి సమరవృత్తాంతంబంతయు విన్నవించిన.

ఉ. ఆవసుధేశుఁ డంగదుని నప్పుడు కౌఁగిటఁ జేర్చి యట్లు సం
భావన మొప్ప నంచితకృపామతిఁ జూడఁగ లక్ష్మణుండు సు
గ్రీవుఁడు వాయునందనుఁడుఁ దక్కినవారును గారవించి రం
దావిజయంబు పెంపు గొనియాడి విభీషణుఁ డప్పు డిట్లనున్. 721

క. జననాథ మహాకాయుం, డు నిశాచరభటులలోఁ గడుం బ్రబలుం డా
ఘనభుజుఁడు నచ్చినప్పుడ, యనిఁ జచ్చినవాఁడు సూ దశాస్యుం డింకన్. 722

వ. అనిన విని రాముండు సంతోషంబున నుండెనంత లంకాపురంబున. 723

తే. దీనవదనులుశోణితదిగ్ధతనులు, నైనిశాచరుల్ వడిఁ బాఱి యట్లు కయ్య
మునమహాకాయశతమాయముఖ్యులయిన, రక్కసులపాటు చెప్పిన రావణుండు.

ఉ. కోటవులవేఁడిమిం గడచుఘోరపుఁబల్కులు కర్ణరంధ్రముల్
చుఱచుఱ దాఁకి పాఱి మదిఁ జూఁడిన మోములు వాంచి మిన్నుపై

నొఱగినయట్టిచందమున నొక్కఁడుఁ బల్కక కొంతసేపు ని
వ్వెఱపడి తూలుచుండెఁ బృథివీస్థలిఁ జూడ్కులు నిల్పి కొల్వునన్. 725

క. అద్దశముఖుఁ డట్లొందువి, పద్దశ పరికించి తెచ్చఱవడి మంత్రులు దా
రెద్దియును బల్కకుండిరి, పెద్దదడవు వింజ మాఁక పెట్టినభంగిన్. 726

వ. అంత దిగ్గనం గొలువువిరిసి యంతఃపురంబున కరిగి. 727

చ. పరిభవచింత చిత్తమున బల్వగొనం దలపోఁతలన్ వగల్
గరుసులు దాఁట నించుకయుఁ గంటికిఁ గూరుకు రాక శయ్యపైఁ
బొరలుచు లేచుచున్ మరలఁ బొందుచుఁ గూర్కకభంగి నవ్విభా
వరిఁ గ్రమియించె రావణుఁ డవారితశోకసమాకులాత్ముఁ డై. 728

వ. ఇట్లు వేగించి ధైర్యంబు దెచ్చుకొని నిజనికేతనంబు వెడలి రథారూఢుం డై సమస్తమంత్రులు సామంతులుఁ గొలువ నరిగి కోటచుట్టు నున్నసైన్యంబులం గనుంగొనుచు నయ్యెగుల్మంబులం దగినయెడలకు వలయువారిం బయికాపు లుండ నియోగించి కొలువు చొచ్చి కొండొకదడవునకుఁ బ్రహస్తు నవలోకించి.

తే. ఏను గుంభకర్ణుండును నింద్రజిత్తు, నీవు నికుంభుడుఁ దక్క నిట్లు పురము
బలసి విడిసినకపిసేనఁ బాఱఁ దోల, నన్యు లింకెవ్వరును గల్గ రట్లు గాన.

ఉ. నేఁడు బలంబు నెల్లఁ గొని నీవు మహోర్చులఁ బేర్చుచిచ్చుచే
మాఁడినకాననంబుగతి మర్కటసైన్యము సొంపు దూల నీ
వేఁడిమి సూపి యూథపులవిత్తడఁగం దునుమాడి వైవుక్రొ
వ్వాఁడిశరంబులం గడిమి వాలినవాలితనూజుఁ డాదిగన్. 731

శా. నిస్సాణంబులదుస్సహధ్వనులచే నీసేన లందంద రో
దస్సంధుల్ వగిలించుచున్ నడువఁగాఁ దత్సంభ్రమం బోర్వ కం
తస్సారంబులు దక్కి పాఱుదురు సుత్రామాదు లైనన్ భవ
న్నిస్సీమప్రకటప్రతాపమునకు న్నీ రెంతవా రారయన్. 732

చ. అమితబలాఢ్య నీకు విజయంబు నిజం బటు గాక నీదుచి
త్తమున నజయ్యు లానృపులు తా రని యున్న మదీయబాహుశౌ
ర్యము గడుఁ దూల వారికి ఖరాదులచావులు దక్కిపోవఁ గ
ష్టమునకు నోర్చి సంధికి నొడంబడఁ జెప్పిన నట్ల చేసెదన్. 733

వ. అనినఁ బ్రహస్తుఁ డి ట్లనియె. 734

క. అస్తోకమతులచేత స, మస్తముఁ బరికించి యుక్త మగుసామ ముప
న్యస్తం బయి మనచేత ని, రస్తం బయినది కదా దశానన మొదలన్. 735

క. మెచ్చగున సాహసానకు, వచ్చినతఱి సంధి మనలవారలకొలఁదుల్
నిచ్చయము సేసి యిటువలెఁ, జొచ్చితి మన కింక నొండుచొప్పులు గలవే.

శా. నీచే మన్నన గన్నదానికిఁ దగన్ నేఁ డాజి విద్యున్నట

జ్యాచంచద్ధనురభ్రముక్తవిశిఖాసారంబు ఘోరంబుగా
వీచీబంధురరక్తసింధువులు గావింతుం బ్లవంగాంగముల్
వే చెండాడుదుఁ దెత్తుఁ దీనదశకుం దేవే యేల భూపాలురన్. 737

క. ధనములపైఁ దనయులపై, వనితలపై బంధుమిత్రవర్గముపైఁ [1]బు
ట్టినప్రియమునకంటెను నీ, కనిఁ బ్రాణము లిచ్చునదియ కడుఁబ్రియ మధిపా.

—✿ ప్రహస్తుండు నీలునితో యుద్ధముచేసి చచ్చుట. ✿—

వ. అని పలికి బలాధ్యక్షులం జూచి మీరు సర్వసన్నాహసమేతులరై సేనలం గొని
రం డని నియోగించిన వారు నట్ల కావింప నప్పంక్తికంధరు వీడ్కొని పటహాది
మహాభైరవారావంబులు సెలంగం జనుదెంచి. 739

సీ. నేమిఘట్టనముల నేల వ్రక్కలుసేయఁ, గడఁగుచంచమునఁ జక్రంబు లెనఁగఁ
గరువలిజవమును గడచను నన్నట్లు, తరళితగతుల రథ్యములు మెఱయ
భానుబింబము నుద్దిపట్ట నూఁకించుపొ,ల్పున నహిధ్వజము నాలుకలు గ్రోయ
నితరరవంబుల నెల్ల నుల్లసమాడు, క్రియ మణిరణితకింకిణులు మొరయ
[2]సోమరశ్ములు హిమధాముగశ్ములచెల్వ, గెలువ సూతుఁ డప్పుడెలమిఁ దేరు
పన్ని తేర నెక్కి బలములతోఁ బ్రహస్తుండు వెడలె లంకతూర్పుగవని.

క. వెడలి మహోత్పాతము లెడ, నెడఁ బెక్కులు గనియు వానినింతయుఁ గొన కె
క్కుడువడి సేనాభరమునఁ, బుడమి వడంకాడ నతఁడు పోరికి నడచెన్. 741

వ. అప్పుడు. 742

క. జననాథుండు విభీషణుఁ, గనుఁగొని యీవచ్చుసమరగర్వితుఁ డెవ్వాఁ
డనిన నితండు ప్రహస్తుం, డనువాఁడు సమస్తసేన కధిపతి వీటన్. 743

ఉ. మూఁడవభాగ మీబలసమూహము రావణుసేనలోన నే
నాఁడు దశాస్యుఁ డీతనిన నచ్చి మదోద్ధతవృత్తి నుండు నె
వ్వాఁడును నింతచెల్లుబడివాఁడు నరేశ్వర లంకలోపలన్
లేఁ డితఁ డెప్పుడున్ సమరలీలల ముక్కునబంటి వజ్రికిన్. 744

తే. అనఁగ నసిగదాముసలచక్రాదిసాధ,నములు మెఱుఁగులు వాఱంగ నలిఁ జెలంగి
యామినీచరుల్ ద్రోచిన నద్రిచరులు,వీఁక నార్పులతో వచ్చి తాఁకి రపుడు.

సీ. ఏనుంగు లడరిన నెనఁగుబొందులు రూపు,సెడి నల్గడలఁ జెల్లచెదరు గాఁగ
నరదంబు లురవడి నడరినపట్టులఁ, బీనుంగుపెంటలు పెల్లు గాఁగ
నారిది ఘోటకములు సొచ్చినచోటుల, నవయవభేదంబు లరుదు గాఁగఁ
గాల్వు రొక్కుమ్మడిఁ గడఁగినతావుల, నెత్తురువఱదలు నెఱపు గాఁగ
రక్కసులు విక్రమింప మర్కటులు గడఁగి, విపులపాషాణపర్వతవృక్షవృష్టి

---

1 బుట్టినప్రియము దైవకంటెను, ననిఁ బ్రాణము లిచ్చునది ప్రియము నా కధిపా. 2 సోమ
రశ్ముల హిమధాము.

హాతులఁజతురంగబలసమూహములుపెక్కు,మడియరణకేళిసల్పిరిసమచ్చరమున.

వ. అంతఁ బ్రహస్తునిమంత్రులు నరాంతకుండును గుంభహనుండును మహానాదుం
డును సమున్నతుండు నను నలువురుఁ జెలంగుచుం బ్లవంగబలంబుల నమయింపం
దొడంగిన. 747

సీ. ద్వివిదుండు గిరిశృంగతీవ్రపాతంబున, నేల నరాంతకుఁ గూలవైచెఁ
దారుండు దారుణతరలీల నిరుగేలఁ, గొని సాలమునఁ గుంభహను వధించె
జాంబవంతుఁడు శిలోచ్చయమున వక్షము, నలిపి మహానాదుఁ బొలియఁజేసె
దుర్ముఖుం డనువాఁడు దోర్బలమెసఁగ స,మున్నతుఁ దరువున మోఁది కెడపె
నిట్లు విక్రమించు నేపు ప్రహస్తుండు, సూచి కపిబలంబు సుడివడంగ
గగన మంపగములఁ గప్పుచుఁ గోదండ,గుణము మొరయఁ బేర్చి రణ మొనర్చె.

క. పెల్లుగ నటభల్లాదుల,డొల్లుతలలుఁ జిక్కువడి పదభుజాజంఘల్
వెల్లువ లగుశోణితములు, డ్రెళ్లుశరీరములు నుగ్రరేఖం జేయన్. 749

మ. హరివీరావయవంబు లోలి రథరథ్యాపార్శ్వభాగంబులం
దఱుచై యుండ ఘనాస్రపంకములు మేదఃఫేనముల్ వక్త్రితా
మరసశ్రేణులుఁ గృత్తమస్తకవపుర్మత్స్యంబులుం గల్గి నె
త్తురుటేఱుల్ శరవృష్టిచే నొదవె నద్దోషాచరుం డేయఁగన్. 750

స్రగ్ధర. ఆలోఁ బుంఖానుపుంఖం బగుచు మథనవేళార్ణవాకీర్ణవీచీ
జాలశ్రీలట్టు పైపై శరము లడరఁగా సైఁచి కట్టల్కతోడన్
నీలుం డుత్తాలసాలాన్వితభుజ మెసఁగ స్వ్రేఁకమైఁ దాఁకి వాజుల్
వ్రాలన్ సూతుండు గూలన్ రథము వితథమై వ్రగ్గ విల్ దూల మోఁదెన్.

వ. ఇటు విరథుం జేసినఁ బ్రహస్తుండును ముసలహస్తుం డగుచు నిలాతలంబున కుఱి
కి తఱిమె నప్పు డవ్వనచరనిశాచరు లిరువురు నుభయబలంబులవారును దత్ప్ర
హారంబులకు మెచ్చుచు నచ్చెరువంది కనుంగొనుచుండం బ్రచండభంగిం గడంగి.

క. బలువులులపగిది మదగజ,ములకై వడి దృప్తసింహములచందమునం
గలయఁబడి పోరఁ దొడఁగిరి, బలరిపువృత్రులకు వారు పాటి యనంగన్.

చ. అనమున నట్లు పోరుసమయంబున రక్కసుఁ డల్కతో మహా
యసముసలంబు హేమవలయద్యుతు లారఁగఁ ద్రిప్పి వీఁకమై
నొస లవియంగ వ్రేయఁ గడు నొచ్చియు నాతఁడు వానిఁ గ్రమ్మఱన్
వన మఱఁ జేతివృక్షమున వక్షము బల్విడి వైచె నార్చుచున్. 754

ఉ. దానికి మాఱొనర్ప భయదక్రియ రోఁకలి రెండుచేతులం
బూనఁగ వెండియుం గనలి భూరిమహీధరశృంగ మెత్తి య
వ్వానరపుంగవుండు వెస వైచుడు వానిశిరంబు వ్రక్కలై
ఫేనిలరక్తపూరములు పెల్లుగఁ గ్రక్కుచు వ్రాలె నేలకున్. 755

క. తరుగిరివర్షము గురియుచు, హరివీరులు వెనుకఁ దగులు నప్పుడు లంకా
పురి తెరువువట్టి పాఱిరి, ధరణీతల మద్రువ యాతుధానులు భీతిన్. 756

వ. ఇట్లు ప్రహస్తుండు పడినం జూచి రామలక్ష్మణులును సుగ్రీవాదులును నీలు నుచితవాక్యంబులం గొనియాడి రంత నక్కడ రావణుండు నంతవృత్తాంతం బెఱింగి మాతులవధప్రకారంబునకు శోకించి పరాజయక్రోధంబున నాస్థానంబు గలయం గనుంగొని. 757

ఉ. ఇట్టి తెఱంగులుం గలిగెనే మనవీటికి నాఁడు వాసవుం
దొట్టి నిలింపసైన్యములఁ దోలినవీరవరుం బ్రహస్తు నేఁ
డెట్టకొ చంపె నీలుఁ డని యీగతిఁ గ్రోఁతులచేతఁ బోయి నా
చుట్టలు సేనలుం బడఁగఁ జూచెదఁ జూచితిరే నిశాచరుల్. 758

క. నావా రనిఁ బడి రోడిరి, నా వారనిపగలఁ బొగుల నాకుం జనునే
దేవారికిఁ దేజము గల, దే వారికి నిట్లు సెల్ల నిచ్చినమీఁదన్. 759

క. ఏన చని పట్టిపోయిన, కానలఁ గార్చిచ్చు కాల్చుకైవడి మద్బా
ణానలమున నానరులను, వానరులను నీఱుసేసి వచ్చెదఁ గడిమిన్. 760

మ. చతురంగంబులు పన్ని తెండు జవనాశ్వంబుం బతాకాభిశో
భితముం జాపశరాదిసాధనచయస్ఫీతంబు గావించి మీ
రతివేగంబునఁ దేరు తేరఁ జనుఁ డుద్ధత్తుల్ దగఁ మీఱు నా
యితమై రండు సమస్తసైన్యములతో నేపారఁగాఁ బోరికిన్. 761

వ. అని పలికి సమరంబునకు నరుగువాఁడై నిశ్చయించునంత నంతియు నెఱింగి మందోదరి యంతఃపురంబు వెడలి యూపాక్షుండు మొదలగుమంత్రులం గొని ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ ముందట నెడగల్గి కొంద ఱాయుధపాణులతోడ నతికాయుండు నడవ నేతెంచి చిత్రధ్వజమాలికలం బొలిచి కనత్కనకసోపానశోభితంబు లగు నెనుబది తెరువులు గలిగి యున్న యాస్థానమండపంబుఁ జొత్తెంచి దౌవారికులు జడియ మస్తకన్యస్తహస్తు లగుచు రక్షోవీరు లోనరింప గద్దియం గదిసిన నద్దశాననుం డాదరంబున నద్దేవి నర్ధాసనాసీనం జేసి వచ్చిన దొరల నర్హపీఠంబుల నుండ నియోగించి తదాగమనప్రయోజనంబు దెలియు తలంపున. 762

—రావణునకు మందోదరి నీతి చెప్పుట.—

క. వనితా నీవును వీరును, జనుదెంచినకార్య మేమి చందమొ నాకుఁ
వినిపింపు మనిన నమ్మయుఁ, దనయు దశగ్రీవుతోడఁ దా నిట్లనియెన్. 763

క. న న్నధిప నీవు పెద్దయు, మన్నించుటఁ జనవు మెఱసి మంత్రులఁ గొని యే
విన్నపము సేయ వచ్చితి, విన్నం గుల మెల్ల బ్రతుకు విశ్రుతలీలన్. 764

తే. కలన ధూమ్రాక్షుఁడాదిగాఁ గలుగువీరు, లద్రిచరులచేఁ బొలియుట కలిగి నీవు

వారిపై నత్తిపోనున్న వార్త కేను, వెఱచి వచ్చితి మఱియొండు తెఱఁగు గాదు.
శా. రాముం బుణ్యగుణాభిరాముఁ ద్రిజగద్రక్షైకదీక్షాగురున్
సామాన్యక్షితినాథుఁ గాఁ దలఁచి తత్సామర్థ్య మూహింప కా
భూమీశాగ్రణిదేవి నుత్తమసతిం బూతవ్రతన్ నీకుల
క్షేమం బొల్లనిభంగిఁ దెచ్చితి [1]ప్రభుశ్రీ నింత గర్వాంతురే. 766
చ. ఇనకులనాథు మున్ను వినమే మన మట్టిఖరాదులన్ రణం
బునఁ దునుమాడఁడే యొకఁడ పూని విరాధుఁ గబంధుఁ దాటకా
తనయు వధింపఁడే వినుము తక్కిన వేయును నేల యమ్మహా
వనచరు నొక్కతూపునన వాలిఁ బరాక్రమశాలిఁ గూల్పఁడే. 767
ఉ. ఆరసి చూడ లక్ష్మణుఁడు నమ్మహితాత్మునియట్టివాఁడ దు
ర్వారబలాఢ్యు లాకపులు వారలలావులు మున్ను మీఁగు గ
న్నారును వేయునేల నరనాయకుఁ డల్పుఁడు గాఁడు భూతసం
హార మొనర్ప నైనఁ గలఁ డల్గిన [2]వాలియ సాక్షి దానికిన్. 768
క. సౌమిత్త్రి గొల్చిరా వన, భూమికిఁ దనతండ్రియాజ్ఞ భూసుతతోడన్
రాముఁడు సనుదెంచినవాఁ, డీమిషమున సురల మునుల నెల్లను బ్రోవన్.
ఆ. కాన విగ్రహంబు కార్యంబు గాదు నీ, తిజ్ఞు లయినవారి తెరువు దలఁచి
వలయువారిఁ బుచ్చు వలయు సామమునకు, రాముకడకు మనకు రాక్షసేంద్ర.
చ. ఇదియ మతంబు మంత్రులకు హేమమహామణిముఖ్యవస్తువు
ల్మొదలుగ సీత నాసకల లోకశరణ్యున కిచ్చి పుచ్చి న
మ్మది మముఁ బ్రోవు [3]మీవనితమాటలు దోఁచితి గాక నీతికో
విదుఁడు విభీషణుండు మును వేఱువిధంబులఁ జాటి చెప్పఁడే. 771
మ. అతికాయుండును మాల్యవంతుఁడును యూపాక్షుండు నీమువ్వురున్
మతిమంతుల్ మన కెంతయున్ హితులు సామం బొప్పఁ గావింప నే
రుతు రచ్చోన విభీషణుండు నయధుర్యుం డున్నవాఁ డాతఁ డే
గతి నైనన్ సమకొల్పఁ జాలుఁ దను నైక్ష్వాకుండు మన్నించుటన్. 772
చ. సమరమునందు శాత్త్రవులె చత్తు రనం జన దాత్మహానియున్
సమకొను గెల్పు సందియము సన్నుతి కెక్కినసామభేదదా
నము లవి యుండఁగా మొదల నాలవవెంట సమస్తబంధునా
శమునకు నోర్చి రాజు లిటు సాహసవృత్తిఁ దొడంగు టొప్పునే. 773
క. మనవారలు ధూమ్రాక్షుం, డు నకంపనుఁడుం బ్రహస్తుఁడు మహాకాయుం
డును లోను గాఁగ సమరా, వనిఁ జచ్చిరి దీన నేమి వచ్చెం జెపుమా. 774
ఉ. ఒక్కఁ డొకండ దిక్పతుల నోర్చినవాఁగు ప్రహస్తముఖ్యుల

1. ప్రభుస్త్రీ. 2. వార్ధియ. 3. నీ వతనిమాటలు.

య్యెక్కుడువీరు లాహవమహీస్థలి శత్రులచేత నీగతిం
జిక్కుట చూచియుం జలము సేసెద వింతకు మున్ను వారిలో
నొక్కరుఁ డైన వీరిగతి యూథపుఁ డీల్గినవాఁడు గల్గెనే. 775

ఆ. వెర వెఱింగి కార్తవీర్యునితోఁ గార్య,సిద్ధికొఱకు సంధిఁ జేసికొనవె
పరశుజితసహస్ర[1]బాహు రాముని మీఱు, రాముఁ డేల తగఁడు సామమునకు.

ఉ. ఎట్టు ఘటిల్లు సంధి గడు నెగ్గొనరించినన్ను నేల చే
పట్టు నతండు నా వలదు ప్రాంజలి నైయె తనుఁ గన్నమీఁద ని
ట్టట్టనువాఁడు గాఁడు శరణాగతవత్సలుఁ డమ్మహాత్మతోఁ
బుట్టువు లక్ష్మణుండు దలపోయ గుణాఢ్యుఁడు మీఱఁ డన్నకున్. 777

క. సింధురరథఘోటకభట, బంధురబలతతులు సుతులు బంధులుఁ దెగినన్
సంధికి రిపు లొల్లరు దశ,కంధర పద నిదియె సంధికార్యంబునకున్. 778

క. ఎన్నివిధంబుల నైనం, దన్న కదా కావవలయుఁ దాఁ గల్గినమీఁ
ద న్నిఖిలము గల దని హిత,పు న్నీతియుఁ దగవు భయము పుట్టఁగఁ జెప్పెన్.

వ. ఇట్లనేకప్రకారంబుల నమ్మయుతనయ చెప్పిననయనిష్ఠురోక్తులు మనసునం బెట్టక
నిట్టూర్పు నిగిడించి కొండొకసేపు విచారించి రావణుండు. 780

ఉ. నీవు హితోక్తు లీపగిది నీతిపథంబునఁ బెక్కు చెప్పి తా
త్రోవకు నేగతిన్ మనసు దూఱదు మున్ను సురాసురాదులం
జేవ లడంచి లావునఁ బ్రసిద్ధికి నెక్కిననేను లోకపా
లావలి నవ్వ నవ్వనచరాశ్రితు నేగతిఁ గాంతు మానవున్. 781

ఉ. [2]తోలితి నింద్రు నగ్ని యము దుష్టనిశాచరు నబ్ధినాథునిన్
గాలిఁ గుబేరుఁ దక్షు నఖండబలంబులఁ ద్రుంచి మించి నే
వాలితి నేల మేలితి ధ్రువంబుగ నేఁబదిలక్ష లేండ్లు నేఁ
డాలము వచ్చినం గడఁగి యంగన నిచ్చిన నన్ను నవ్వరే. 782

చ. ఎఱిఁగి యెఱింగి మున్నతఁడె యెగ్గొనరించెను దానికై కదా
చెఱగొనివచ్చితిం బిదప సీత వృథాకథ లింక నేల పెం
పఱ బ్రదు కింత తీయనె ఖరాదులచావున కేమి చింత నీ
మఱఁదలిబన్న మేపగిది మాననియీఁగుదు సంధిచేసినన్. 783

క. రాముని కే మ్రొక్కిన సు,త్రామాదులు నాకు వెఱతురా యిం కిట నీ
వేమియుఁ జింతింపకు సం,గ్రామం బొనరింతు నృపులఁ గపులం ద్రుంతున్. 784

తే. చెలువసీతనూభవునింద్రజిత్తుఁ జెనయు,వాఁడుమూఁడులోకములందు లేఁడునాకు
నింతవిలుకాఁడు గలుగంగ నంతరాదు, తలఁక వల దని దేవి లోపలికి ననిచి.

వ. అనంతరంబ దశాననుండు చింతాకులమానసుం డగుచుఁ గొండొక విచారించి

---

1. బాహుని మీఱినరాముఁడు 2. ఈపద్యము కొన్నిప్రతులం గానిపించెడిని.

ధైర్యోత్సాహంబులు దెచ్చుకొని రాక్షసుల నవలోకించి. 786

ఆ. కంచుకంబు లూడ్చి § కాలోరగంబు లుత్కటవిషంబు లెగయఁ § గవియుకరణి
దొనలువెడలి నాదు§తూపులు మిడుఁగుఱు, లెగయ రాముమీఁద§నిగుడునేఁడు.

చ. ఎఱిఁగి యెఱింగి మృత్యువుపయిం జనుదెంచునె యెట్టివాఁడు ని
ట్లుఱక సురాసురాదులకు § నొట్టినచిచ్చగుచున్న నన్ను నె
త్తెఱఁగున నోర్వ వచ్చునొకొ § తెంపున రాముఁడు వచ్చెఁగాక నేఁ
డెఱిఁగెదు గాక నాకొలఁది § యెక్కుడుమాటలు వేయు నేటికిన్. 788

— రావణుఁడు యుద్ధసన్నద్ధుఁడై వానరసేనం గవియుట. —

క. అని పలికి శైలజీమూ,తనిభాకృతు లైనయాతు§ధానులు గొలువం
గనకాచలశృంగోన్నతిఁ, దనరురథోత్తమము నెక్కి § దారుణభంగిన్. 789

సీ. శంఖభేరీముఖ§సంకులధ్వనుల లో, కాలోకగుహలసిం§హములు బెదర
రథనేమిహయఖుర§రయసముద్ధూతమ,హీరేణుపటలి [1]మి§న్నేఱు గలఁగ
నానాచమూభార§నమ్రభూవలయక,చ్ఛపమునఁ గులాద్రుల§పాఁతు గదలఁ
[2]భటభుజోద్భాసిత§బహుహేతిరోచుల, వేల్పుటింతులకును § వెఱపు వెఱుఁగ
సూతవందిమాగధజన§స్తుతులుఁగలయ, వివిధజయకేతువులుఁ గ్రాల § వెడలెలంక
యుత్తరద్వారమున దర్ప § మొప్ప [3]దివిజ, రాజవిద్రావణుం డగు§రావణుండు.

క. వెడలి కడ లడరువారిధి, వడువున నడపడక మ్రోయు§వానరసేనం
బొడగని నడవఁగ నబ్బలు, విడి గనుఁగొని రఘువరుండు § విస్మితుఁ డగుచున్.

వ. విభీషణుం జూచి మనమీఁద నిత్తెఱంగున నేతెంచుమహాసైన్యంబువాఁ డెవ్వం
డవ్వీరు లెవ్వరెవ్వ రనిన నిట్లనియె నట్లు నీలుచేతం బ్రహస్తుఁడు గూలినం బౌల
స్త్యుండు మాతులవధాభిమానంబు మానసంబునం బూని తాన సమరంబుసే
యువాఁడై వచ్చుచున్నవాఁడు నాదృష్టిపథంబునం బడినవారి దేవర కెఱింగించెద.

తే. నడవు గోపంబు గలకొండ § నాఁగఁ గలిత, దాననిర్ఝరార్ద్రం బగు§తనగజంబు
లీల నంకుశాహతిఁ గెరలించుచున్న, వాఁడు యూపాక్షుఁడనువాఁడు§ వసుమతీశ.

ఉ. ఉరుతరహేమదండరుచి § నొప్పుచు సింహపతాక మింటితో
నొరయఁగ రోహిణాచలస§ముజ్జ్వల మైనరథోత్తమంబుపై
నరుదుగఁ జాప మింద్రధను§రాకృతి నెత్తి చెలంగుచున్నపో
టరి యతఁ డింద్రజిత్తనికి § డాయరు వీని సురాసురాదులున్. 793

మ. వితతోల్కాతతు లక్షు లీనఁగ నొడల్ § వింధ్యాద్రియుంబోలె న
ద్భుతరేఖం దనరార వీనులు జడీ§భూతంబులై యుండ ను
ద్యతకోదండ మతిప్రచండముగ మ్రో§యం జేయున త్తేరివాఁ
డతికాయుం డనువాఁడు వీఁ డతిబలుం § డాలంబులన్ రాఘవా. 794

---

1 మున్నేఱు. 2 బటుభుజోచ్చాలితబహు. 3 నఖిలదేవవిద్రావణుండు.

క. మేదురతరాట్టహాసము, రోదసిఁ బగులంగ నట్లు । మ్రోఁగుచు ఘంటా
నాదితరథుఁ డగువాఁడు మ,హోదరుఁ డనుయాతుధానుఁ । డుర్వీనాథా. 795

తే. సంజమొగులునిద్దంపుఁగెం। జాయమేను
గలుగుతురగరత్నము చిత్ర। గతుల మెఱయ
వడి మహాశనివడుపున । వచ్చునన్ని
శాతకుంతహస్తుండు పిశాచరాజు. 796

క. నిశితత్రిశూలరోచులు, దిశలకు నెసఁగించుమృగపతిసమారూఢుం
త్రిశిరుఁ డనువానిఁ గంటే, దశకంఠునిసుతుఁడు వీఁడు । ధరణీనాథా. 797

ఆ. ఉరగరాజకేత। నోజ్జ్వలమై వచ్చు, తేరిమీఁద విల్లు । ద్రిప్పుచున్న
భూరిమేఘసన్ని। భుఁడు కుంభుఁ డనువాఁడు, కుంభకర్ణుపెద్ద। కొడుకు వీఁడు

క. ధూమధ్వజలాంఛన మగు, భీమధ్వజ మొప్పుదేరఁ । బృథుపరిఘముతో
ధూమలతాయుతశిఖవిధ, మై మండెడు నదె నికుంభుఁ । డనువాఁ డనికిన్. 799

ఆ. కేల విల్లు గ్రాలఁ । గీలాకరాళాగ్ని, దీప్తమైనపసిఁడి। తేరు సూతుఁ
డార్చి తోల వచ్చు। నతఁడు నరాంతకుఁ, డనఁగ నని బ్రసిద్ధుఁ। డయినవాఁడు.

క. తను నానాఘోరమృగా, ననములభూతములు రథము । నలుగడఁ గొలువం
దనరునతఁడు దేవాంతకుఁ, డనువీరుఁడు పంక్తికంఠు। నాత్మజుఁ డితఁడున్. 801

క. మఱియు రథదంతిహయముల, మెఱయుచుఁ గైదువులు వాఁడి। మెఱుఁగుల నీనం
దఱుచుగ గర్జిల్లెడునం,దఱు రక్షోనాథువీటఁ । దగియెడువీరుల్. 802

సీ. కీలితస్యందన। కింకిణీరవములు, ఘననేమినినదంబుఁ । గ్రందుకొనఁగ
మహనీయభూషణ। మణిగణస్ఫూర్తులుఁ, జటులాయుధార్చులు । సందడింప
నద్భుతభ్రుకుటిరే। ఖాభీలలీలయుఁ, [1]గార్ముకోచ్చాలన। గతియుఁ బెరయఁ
జారుమౌక్తికసిత। చ్ఛత్రచంద్రికయును, గర్వాట్టహాసంబుఁ । గలయఁబడఁగఁ
గనకదండప్రచండకే। తనము గ్రాలఁ, గాలనిభమూర్తు లయినర। క్కసులనడుమ
[2]వాఁడితేజంబుతో వచ్చు। వాఁడు లోక,కంటకుం డైనయద్దశ। కంఠుఁ డధిప.

క. నేఁ డనికిఁ దాన వచ్చిన,వాఁడు మహావీరు లైన। వారలతో నీ
వేఁడిమి ఘనశరవృష్టిం, బోఁడిమి దూలంగ నార్చి । పుచ్చఁగ వలయున్. 804

చ. అన విని యమ్మహీరమణుఁ । డచ్చెరు వందుచుఁ బంక్తికంధరుం
గనుఁగొని యిట్లనుం బ్రథల। క్రందున రూప మెఱుంగరానిసూ
ర్యునిగతి నొప్పుతేజమున । నుజ్జ్వలుఁ డై యిటు లున్నవాఁ డితం
డనఘచరిత్రుఁ డైన జగ। మంతయు నేలెడువాఁడు గాఁ దగున్. 805

క. అక్కజపువీరు లారయఁ, ద్రిక్కినరక్కసులు వారి। దిక్కున ధర్మం
బొక్కటియు లేమి దైవము,చక్కటి యేగతిరాయి కాని । సంగ్రామమునన్. 806

1 గార్ముకహేలనగతియు. 2 'వాఁడితేజంబుతో నిట వచ్చు లోక' అ. ప్ర.

వ. అని పలికి లక్ష్మణసమేతుం డై కవచధారణాదిసన్నాహంబునం బొలిచి నిలిచినం దరుచరు లందఱు శిలావృక్షహస్తు లయి నింగిఁ జెలంగునార్పులతోడం గడంగి రప్పు డప్పౌలస్త్యుండును సమస్తనిశాచరులం గనుంగొని యేన రాఘవుల వానరుల వధించెద మీర లిందఱుం జూడుం డనుచు నిలువ నాజ్ఞాపించి నూఱుండు దేరు దోలఁ శింజిని మ్రోయించుచు శరాసారఘోరంబుగాఁ గవిసిన. 807

చ. కనుఁగొని భానుసూనుఁ డలుకన్ నగశృంగము రెండుచేతులం
గొని దెస లార్పులం బగుల ఘోరరయంబున మేఘమాలికల్
గనుకనిఁ దూల వైచె దశకంఠుఁడుఁ దోడన దానిఁ దప్తకాం
చనమణిచిత్రపుంఖశరసంఘమునం దునుమాడి వెండియున్. 808

ఉ. కాలభుజంగకల్ప మగు కాండ మమర్చి మహోత్కటాశని
జ్వాలలు వాఱ నేయుటయు వక్షము బల్విడి నుచ్చి పాఱ మూ
ర్ఛాలసుఁ డై విశాఖవిశిఖాహతి వ్రస్సినక్రౌంచశైలముం
బోలెఁ జలించి యత్తరణిపుత్త్రుఁడు వ్రాలె సురారు లార్వఁగన్. 809

వ. ఇట్లు సుగ్రీవుండు మూర్ఛిల్లినం జూచి ఋషభ గజ గవయ గవాక్ష సుదంష్ట్ర నల జ్యోతిర్ముఖులు ముఖంబులం గోపంబులు ముడివడఁ బ్రచండగతిఁ గొండ లొక్కటం గొని వైవ దశగ్రీవుండు నవి నడుమన వెడఁదవాతితూపులం దునుమాడి వారి నేద్వుర నొక్కొక్కమెఱుంగునారసంబునం జచ్చిన ట్లుండఁ గెడపి మఱియు విజృంభించి. 810

మ. అరుదుందూపుల గ్రుచ్చె వానరులఁ బెల్లన్యోన్యసంఘట్టనం
బరుపజ్వాలలు భూరజస్తిమిరముం బాపంగ నుదగ్రరు
ద్ధరుదాభీలరయంబు నిర్జరవిమానశ్రేణిఁ దూలింప ని
ష్ఠురమార్వినదంబు సాగరరవాటోపంబు భంజింపఁగన్. 811

వ. అప్పుడు. 812

క. శరములు నిగిడెడు తెరువులు, పరికించి యెఱుంగ లేక పైపైఁ బడియుం
దెరలియు మరలియు నొచ్చియుఁ దరుచరు లొగి విఱిగి వచ్చి తనవెనుకఁ జొరన్.

శా. ఉర్వీనాథుఁడు వారిదైన్యమున కోహో యంచుఁ జంచద్ధను
ర్నిర్వీసారణ సేయ ని ట్లను సుమిత్త్రాపుత్త్రుఁ డి ట్లేచునీ
గర్వాంధున్ శరవృష్టి ముంచి మనపై గర్జిల్లునీసేనలన్
సర్వంబుం గడతేర్చి పుచ్చెద ననుజ్ఞాతుండ నే నావుడున్. 814

ఉ. వీఁకకు మెచ్చి నవ్వి రఘువీరుఁడు [1]తమ్ముని జూచి వత్స వే
తాఁకు దశాస్యు నేమఱకు తచ్ఛరమార్గము లస్త్రసంపదం
దేఁకువఁ బెద్ద యై యతఁడు దేవగణాదులతోడఁ బోరి ము

1. తమ్ముని తెంపుఁ జూచి వే.

క్కాఁకలుఁ దేఱినాఁడు బలుగయ్యములం దని పల్కి వెండియున్. 815

వ. మహాధనుర్ధరు లయిన వారికిఁ బరాస్త్రప్రయోగంబులు నరాతులు ప్రయోగించి
నం బ్రతివిధానంబు లొనర్చు తెఱంగులు నెఱింగి దృష్టిముష్టిసంధానస్థిరత్వదృఢ
త్వంబులు మెఱయం జిత్రకలాకలాపనైపుణ్యంబులు సూపవలయు ననుచు నుచి
తోపదేశంబుసేసిన నలరి వినయంబున నన్నచరణంబుల కెరఁగి దశముఖున కభి
ముఖుం డై కడంగునెడ నతని వారించి సమీరనందనుండు. 816

—రావణహనుమంతులయుద్ధము.—

క. రక్షోనాథున కెదు రై, దక్షిణభుజ మెత్తికొనుచు ధరణి చలింపన్
వృక్షచరు లార్వ నశనిస, దృక్షత్వరఁ బాఱుతెంచి తెంపునఁ బలికెన్. 817

మ. మును బృందారకదానవోరగముఖుల్ ముబ్బాములం బడ్డవా
రని నాచే నని యుండు దోరి కుటిలవ్యాపార వేడ్కం బరాం
గనలం జూచినయట్లు గా దిదియుఁ జక్కం జూడుమా తెంపు మే
కొన నీ కెత్తినకాలదండ మగునాయుద్దండదోర్దండమున్. 818

చ. వెఱచినఁ బోవ నీ ననిన వింశతిబాహుఁడు నవ్వి యోరి న
న్వెఱవక ప్రేయు మున్ను మఱి నిన్ను వధించెద నన్న బంట వౌ
ఱెఱుఁగుదు లేర ముచ్చిలి మహీసుతఁ దేఁ జనునే దురాత్మ నీ
వెఱుఁగవె నన్ను [1]నక్షకుపడియిం దొలుప్రేటలనాఁడు చెల్లదే. 819

ఉ. అంచు రథంబుపై కెగయ నల్కఁ గలంబుగఁ బెన్నురంబు న
క్కంచగుఁ డెత్తి వేసిన నతండు చలించుచు వానిపైకి లం
ఘించి పవిప్రచండ మగుకేలన మాఱొనరింప మూర్ఛ త
న్ముంచిన వ్రాలె వాఁడును గనుంగొని యార్చిరి నింగి నిర్జరుల్. 820

తే. అంతనద్దశకంధరుం డంతఁ దొన, తెలిసి హనుమంతుఁ జూచి నీబలము మెచ్చ
వచ్చె నీదుప్రేటునఁ బంక్తివదనుఁ డమర, వైరిప్రేతలోకముఁ జూచివచ్చె నౌర.

క. నావుడుఁ గపివరుఁ డిట్లను, రావణ యిది యేటివ్రేటు ప్రాణములోడన్
నీవుండఁగ నిట్టులు నా, లా వేమి నుతించె దేను లజ్జింప నిసీ. 822

క. అని పలికి యింకఁ బిడికిటఁ, గొను మొకపో టనిన నతఁడుఁ గొను మంచు నురం
బున కెత్తి వొడువ నప్పా, వని రక్కసు లార్వ నేల వస మఱి వ్రాలెన్. 823

వ. ఇట్లు విసంజ్ఞుం డై పడినహనుమంతుం గనుంగొని చెలంగుచు రావణుండు ప్రహ
స్తాంతకుపైఁ దేరు దోలించి మహోరగసంకాశంబు లగుశిలీముఖంబులు పరఁ
గింపఁ జలియింపక యతండును లంకామలయశిఖరిశిఖరంబు పెఱికి చద లద్రు
వం బూఁచి వైచిన. 824

ఉ. ఏడువెడందతూపుల సుకేంద్రవిరోధియు దానిఁ దోన తు

1. నక్షకుని కే పఱఁగాఁ దొలుప్రేటు లాడఁగన్.

న్నాడఁగ నంతలోనఁ బవనాత్మజుఁడుం దెలివొంది కయ్యపుం
బాడి దలంప శత్రుఁ డొకపాల్పడి యుండఁగ వానిపైఁ జనం
గూడదు తప్పెఁ దప్పె నని కోల్తల గోరుచు నుండె నత్తఱిన్. 825

సీ. వెండియు నీలుండు వివిధవృక్షంబులు, పెఱికి పైపై వైచినఁ బెలుచ వానిఁ
బంక్తికంఠుఁడు పెక్కుభల్లసంహతులచేఁ, గ్రొక్కారుమేఘంబు కొండనిండ
బలువాన గురిసినపగిది నమ్ములఁ గప్ప, నప్పు డవ్వీరుండు నల్పగాత్రుఁ
డై దిక్కులద్రువంగ నార్చుచు లంఘించి. మొగి ధనుఃకోటిపై ముకుటపంక్తి
పైఁ [1]బతాకపై గొడుగుపై బహువిచిత్ర, భంగి దాఁటుచు లక్షింపఁబడక తప్పి
పడక వ్రేటు పోటున కగపడక లీల, సలిపె నుభయసైనికులు నాశ్చర్య మంద.

ఉ. అంత నిశాచరేంద్రుఁ డనలాస్త్రము నారి సమర్చి యోరి నీ
కంతు లడంగిపోవ నినుఁ గాలునిఁ గూర్చెద నంచు నేయ మే
నంతయు నర్చులం గమర నాకపివీరునిఁ గప్పె నాశరం
బంతియ కాని జీవమున కల్గదు తత్పితృశక్తి గావునన్. 827

వ. ఇట్లు మహాస్త్రజ్వాలావృతుం డగుచు నీలుండు. 828

శా. తాఁకెం జిచ్చదె సచ్చె వీఁడు రిపుచేతం జూడుఁ డంచున్ దెసల్
సోఁకం బెద్దయెలుంగునం దరుచరస్తోమం బొగిం బల్కఁగాఁ
దోఁకం బుట్టినమంట యుల్కపగిదిం దోపంగఁ బెన్మ్రోఁతతో
మోఁకా లూఁదుచు నేల మోవఁ బడియెన్ మూర్ఛాదశామగ్నుఁడై. 829

ఆ. అతఁడు వడినఁ జూచి యార్చుచు మేఘంబు, పగిదిఁ దేసుమ్రోయఁ బంక్తిముఖుఁడు
సంగరాభిముఖుని సౌమిత్రిఁ జటులలం, కారఘోరచాపుఁ గదిసి నిలిచి 830

—✿ రావణలక్ష్మణుల యుద్ధము. ✿—

ఉ. పుట్టల రోఁజుచున్ నిదురవోవుమహాహులభంగిఁ దూఁగులం
బెట్టిన మ్రోఁగుచున్నయవి పెక్కుదినంబుల కేని నాజు లే
పట్టున లేక నా కినుకఁ బడ్డజటాయువునీఁకలం గఱుల్
గట్టినక్రొత్తబాణములు కాంచనపుంఖములన్ వెలుంగుచున్. 831

చ. కుడువవు కట్ట వన్నపయి కూరిమి నీవిధి ద్రిప్పి తేరఁగా
నడవుల నాకలంబు దిని యంతట నుండక చిచ్చువాతికిన్
మిడుత గడంగుచందమున మృత్యుముఖం బగునాదుచూడ్కికిన్
వడిఁ జనుదెంచి [2]నాతెరువు వచ్చితి చచ్చితి గాక నావుడున్. 832

క. నిను నీవ పొగడుకొనియెదు, ఘను లాత్మస్తుతికి నవ్వ గర్వాకుఁ జొర రే
ధనువు గొని యుండ రజ్జుల, పని యేటికి వత్తుగాక బవరంబునకున్. 833

సీ. అని లక్ష్మణుఁడు వల్క నద్దశకంధరుం, డే డుగ్రబాణంబు లేయుటయును

1 బతాకపై గొడుగులపై విచిత్ర. 2 తీతెఱుఁగు వచ్చితి.

గనుఁగొని యాతఁడు గరుడతుండాహతిఁ, బడగలు దెగిపడ్డపన్నగముల
గతి గానఁబడ నవి ఖండంబులుగ నేల, వంకకోలలఁ ద్రుంచివైచి మఱియు
మిడుఁగుఱు లెగయంగ మిడుతలతఱచుగా, నుడుమార్గ మద్రువంగ నుగ్రభంగి
మెఱయఁ బింజపింజ గఱచుచుఁ బాఱ నం, దంద పఱపు మెఱుఁగుటంపగములు
నడుమ నఱకి వైచి నానాశిలీముఖ, వృష్టి నతనిఁ గప్పి విక్రమించె. 884

ఉ. దానికి నద్దశాననుఁడు తద్దయు విస్మయ మంది తాను న
మ్మానవవీరుఁ జేయుశరమండలి ద్రుంచి విరించిదత్తకా
లానలకల్పబాణహతి నాతనిఫాలము నొంచె మూర్ఛకుఁ
లోనయి చాపముష్టి వదలుం గనుమూఁతయుఁ గల్గునట్లుగన్. 885

వ. ఇట్లు విసంజ్ఞుండై కొండొకవడికిం దెలిసి రఘువీరానుజుండు. 886

క. విలు నడిమికిఁ దెగిపడ నొక, బలుతూ పడరించి మూఁడుబాణమ్ము లుర
స్థలి దూఱ నేయ మూర్ఛా, కులుఁడై యతఁ డట్టకేలకుం దెలిసి వెసన్. 887

చ. జలరుహజన్ముచేఁ గనినశక్తి కరంబునఁ బూని ధూమసం
జ్వలితపటుచ్ఛటచ్ఛటరవప్రచురజ్వలనోద్భటచ్ఛటా
కులముగ వైవఁ బైఁ బఱపుకోలలఁ జిక్కక వచ్చి బిట్టురః
ఫలకము దూఱినం బడియెఁ బర్వినమూర్ఛ నతండు భూస్థలిన్. 888

వ. ఇట్లు పడినం గనుంగొని సౌమిత్రిం బట్టికొనిపోవువాఁడై యన్నిలింపారాతి తేరు డిగ్గనుఱికి కదిసి యవ్వుడుకఱచి పొదివి యెత్తశక్తిపాతసమయంబున నరాతిదుర్ధరంబుగా వైష్ణవాంశమహాతేజంబు ప్రవేశించుటం జేసి యిట్టట్టుం గదల్పం జాలక కైలాసశైలం బెత్తినభుజదండంబులు బెండువడం బెనంగునెడ హనుమంతుండు పఱతెంచి నిశాట విడువిడువు మనుచుం దిరిగిపడం బిడికిట వక్షంబు పొడిచి సురగణంబు లార్వ నన్నరేంద్రనందనుం గొని రామచంద్రు సమీపంబునకుం జనియె నమ్మహాశక్తియు నతని విడిచి మగిడి వచ్చె రావణుండునుం దెలిసి రథారూఢుండై పొలిచె నాసమయంబున. 889

క. జననాథుఁ డనికిఁ గడఁగఁగ, హనుమంతుఁడు కేలు మొగిచి యవనీశ దశా
ననుఁడు రథి గాన మే వా, హన మయ్యెద నీకు ననిన నగుఁ గా కనుచున్.

తే. అతనివెన్నెక్కి యైరావతాధిరూఢుఁ, డైనజంభారి చెలువున నగ్గలించి
శింజినీఘోరటంకృతుల్ సెలఁగ నన్న, రేంద్రనందనుఁ డెలుఁగెత్తి యిట్టులనియె.

—రామరావణుల ప్రథమయుద్ధము.—

ఉ. నాకు మహాపకారము మనంబున నోడక చేసి తింక నే
లోకము దూఱువాఁడవు వెలుంగుచు నీవెనువెంట నాశరా
నీకము వచ్చినం దులువ నిన్నిట నెవ్వరు గాచువారు ది
క్కాకమలాసనప్రభృతు లైన వధింపక రాముఁ డేఁగునే. 842

క. నీవా రైనఖరాదుల, త్రోవయె నీ కనిన నధిక రోషముతో నా
రావణుఁడు విల్లు మ్రోయం, బావకపటుబాణపంక్తిఁ బావని నేసెన్. 843

వ. అప్పు డారఘువీరశేఖరుండు గన్నుఁగవఁ గెంపు నిగుడం గనుంగొనుచు నప్పౌ
లస్త్యుం గదిసి. 844

ఉ. ఒక్కట నారిఁ బోసి వివిధోగ్రశరంబులఁ దేరిచక్రముల్
చెక్కలు సేసి పైపొడవు చిందఱవందఱ లాడి వాజులన్
ప్రక్కలు వాపి సూతుఁ బడ వైచి పతాక దళించి కైదువుల్
చక్కఁగఁ ద్రుంచి యెల్లి పలుచందములం బొలియించి వెండియున్. 845

తే. అశనిసంకాశ మగునొక్క నిశితశరము, గొని రయంబున నురమేసి కొంకఁ జేసి
యర్ధచంద్రబాణమునఁ దీవ్రార్చు లడరఁ, దోన కోటీరపంక్తియుఁ ద్రుంచివైచె.

వ. ఇట్లు రావణుండు పరిభవింపంబడి కోఱలు వెఱికినమహాసర్పంబు తెఱంగున దర్పం
బుడిగి మనంబున. 847

చ. వరుణునిపాశముం ద్రిదశవల్లభువజ్రముఁ గాలుదండమున్
సురలసమస్తశస్త్రములుఁ జూచినవాఁడన కాదె యీరఘూ
త్తరువిశిఖంబులంతబెడిదంబులు గావని నాకు నంచు మై
విరవిరవాఱఁ జే నడలి విల్లు పడం గని రాముఁ డిట్లనున్. 84?

ఆ. ఇంతదాఁకఁ గయ్య మినసుతాదులతోడఁ, జేసి యలసినట్టు చేష్ట దక్కి
యున్నవాఁడ వగుట నిన్నింక నే నేయ, డప్పి దీర్చుకొని కడంగు మనిన.

క. మీఱినభయమున రాముని, దేఱి కనుంగొనఁగ నోడి ధృతి కడుఁ దూలన్
వేఱొకని తేరిపైఁ బడి, పాఱి యతఁడు లంక సొచ్చెఁ బాగులు బెగడన్. 850

వ. అంత నమ్మహీకాంతుండును సౌమిత్రిమిత్రనందనాదుల విశల్యులఁ జేసి యురయు
చుండె రావణుండును బరాజయఖిన్నమానసుం డగుచు నాస్థానంబు సొచ్చి వచ్చి
సింహాసనంబున నుండి కొండొక చింతించి రాక్షసుల నవలోకించి. 851

సీ. నలినగర్భునిచేత నాకన్నవరము సు, రాసురగంధర్వయక్షసిద్ధ
విద్యాధరాదులవంట నేభయమును, లేకుండ నింతియ లెక్కగొనక
నరుల వానరుల నేనాఁడు వాక్రువ్వన, యటు గాన నేఁ డింత లయ్యె మనల
గెలిచినయలదశగ్రీవుండు మర్త్యుల, కుగ్రాహవక్రీడ నోడె ననుచు
నాకు నొవ్వనిదిక్పతుల్ నవ్వ నట్లు, పూని చేసినతప మెల్ల బూడ్దఁ గలయ
నిట్టిదురవస్థఁ బొందితి నేమి సెప్పఁ, గలదు కుంభకర్ణుని మేలుకనుపుఁ డింక.

ఉ. నిర్జరదానవాదుల నణిం దృణరూపముగాఁ దలంచున
తూర్జితబాహువీర్యుఁ డతఁ డుండఁగ నన్యులఁ బంచి రాఘవుల్
దుర్జయు లంచుఁ జిత్తమునఁ దూలఁగ నేటికి నిన్నిభంగులం
గర్జము నూడఁగా నిడియ కాలము దెల్పఁగ నమ్మహాబలున్. 853

కుంభకర్ణుని మేల్కొలుపుట.

వ. అని పనిచిన యూపాక్షమహోదరు లాదిగా రక్షోవీరు లనేకంబు లగుభోజ్య వస్తువులు గొని చని పుణ్యగంధప్రవాహతరంగితద్వారంబును సముంచితకాంచనకుట్టిమంబును మాణిక్యదీపకళికాభిరామంబును యోజనత్రయవృత్తంబును నైనతదీయశయనగృహమహాద్వారంబుం బ్రవేశించి పురోభాగంబున. 854

సీ. శ్వాసమారుతవేగవశమున ముకుఁగ్రోళ్ల, వెలికి లోనికి జంతువితతి వాఱఁ
బోరి గుఱుపెట్టుచోఁ బొగరించురవమున, గహ్వరవివరంబు గలయఁ జెలఁగ
ఘుటఘుటాయితదంతకోటిఘట్టనఁ గల్గు, వదనవిక్రియఁ గాపువారు బెదర
గీర్వాణసంగరక్రీడలు వాక్రుచ్చు, కలవరింతల భూతగణము గలఁగ
భూరిఘూత్కృతు లురగేంద్రబుద్ధిఁ జేయ, నుగ్రగతి నిద్రవోవుచునుండఁ గాంచి
రద్భుతాకారసమరాట్టహాసదళిత, ఘోరదిక్కుంభికర్ణు నక్కుంభకర్ణు. 855

ఉ. కాంచి నిగుడ్చునూర్పుబలుగాలి మొగంబున సోనరించి శం
కించుచుఁ జేరి చేరి తమకించుచుఁ దెచ్చినపచ్చిమాంసముల్
గాంచనపర్వతోన్నతముగాఁ బెనుప్రోవిడి మద్యభాండముల్
డించి మహారవంబుగఁ బఠించిరి తద్విజయాంకగీతముల్. 856

తే. అంతఁ దెలియకున్న నార్పులు బొబ్బలుఁ, బరుషభంగి బెరయఁ బటహమురజ
శంఖకాహళాదిసంకులరావముల్, మొరయఁ జేసి రొక్కమొత్తి గాఁగ.

ఉ. ఆనినదంబు లంకఁ గలయంతయు నిండి మహోగ్రసాగర
ధ్వానము మ్రింగ వెండియు నతండు వొగర్చుచు నున్నఁ జూచి త్తో
నురుడిండిమప్రముఖతూర్యరవంబులు మ్రోయుచుండఁగా
వీనులక్రింద బిట్టు పదివేవురు రాక్షసు లార్చి రేపునన్. 858

సీ. అంత లేవకయున్న నచలశృంగములు పై, నెత్తి వైచియు నోలి నినుపగదలు
గుదియలురోఁకండ్లుఁ గొనివీఁక మోఁదియుఁ, బిడికిళ్లఁ బొడిచియుఁ బృథులహస్త
తలములఁ జఱచియు దంతావళంబులఁ, గొలిపి మట్టించియు ఘోటకముల
మేను ద్రొక్కించియు మీసలు దిగిచియుఁ, గాఱుల నిఱికియు గర్దభముల
మహిషములమీఁదఁ దోలియు మఱియు నాసి, కాబిలంబుల నూర్పులు గడలుకొనఁగ
జెరమలొక్కలావున నొత్తి చెవులలోనఁ, గూల్చిరుడికెడి తైలంపుఁ గుంభశతము.

వ. ఇవ్విధంబున నందఱు నిశాచరులు మేలుకనుప నెట్టకేలకు నద్దశగ్రీవానుజుండు.

చ. తెలిసి మహాసమీరగతి దీర్ఘతరం బగునూర్పు పుచ్చి బా
హులు ఫణిరాజభోగతులితోగ్రతఁ జాఁగఁగ నీల్గి బాడబా
నలశిఖమాడ్కి వక్త్రగుహ నాలుక దోఁపఁగ నావులించి దీ
ప్తు లడర విచ్చె నూతననభోమణిమండలచండనేత్రముల్. 861

ఆ. అంత రజనిచరులు నత్యంతభక్తిమై, హస్తయుగము మొగిచి యంతనంతఁ

బాసి నిలువ శయ్య నాసీనుఁ డగుచు న,ప్వీరుఁ డిట్టు లనియె వారిఁ జూచి.

శా. నన్నుం గార్యములేక మేలుకనుపం డ్నక్తంచరేంద్రుండు ము
న్నెన్నండుం బనుపండు [1]మార్పడఁగ నయ్యింద్రాదు లుద్వృత్తిమై
నున్నారో మనతోడ దానవులు దారొండేని విరోధించిరో
సన్నంపుంబని గాదు చూడ నది యోచింగం బెఱింగింపుఁడా. 863

వ. అనిన యూపాక్షుం డిట్లను రాఘవులు వనచరులం గూడుకొని సముద్రంబు గట్టి కడచి వచ్చి మనపురంబు దిరిగిరా విడిసి మహాభయంబు సేయుచున్నవారు నేఁడు పంక్తిగ్రీవుండు సంగ్రామంబున రామున కోహటించి పరాజయదైన్యంబు సహింపంజాలక నిన్ను మేల్కనుపం బనిచె మఱియును గలుగువిశేషంబు లతనిచే తన వినం దగు ననుచు విన్నవించిన. 864

ఉ. మానవగూఢరోషశిఖ మండఁగ నూఁదినచంద మై కనుం
గోనల విస్ఫులింగములు ఘోరగతిం జెదరంగఁ దీవ్రకం
ప్తాగ్నినిబిడోరురోచులు గడల్కొన నాడులు దీడికొంచు నే
మీ నరు లిట్లు క్రొవ్వి పులిమీసల నుయ్యేల లూఁగఁ జూచిరే. 865

క. అన్నరులఁ గపిబలంబుల, మున్నాఁకలి వోవ మ్రింగి ముఖమున మఱి మా
యన్నం గొలువఁగ వచ్చెద నన్న మహోదరుఁడు పల్కె నాతనితోడన్.

వ. మిమ్ము మేలుకనిపి తోడి తెమ్మని రాజు మమ్ముం బనిచినాఁడు మీకు నతండు సెప్ప వినవలసినకార్యంబులు గలిగి యుండు నారగించి విచ్చేయుదురు గాక యనిన ముఖప్రక్షాళనాదికృత్యంబులు సలిపి మున్నమర్చినపచ్చిమాంసరాశికి మద్యభాండంబులకుం దోడు పదికోటెనుఁబోతులు ముయ్యేడ్గురు మనుష్యులు నేనూఱజంబులు వేయివరాహంబులు రెండువేలు చరణాయుధంబులు దావాగ్ని తృణంబునుంబోలె నమలి యారెండువేల ఘటంబుల [2]పిశితాసవంబులుఁ బెక్కుకడవల నెత్తురుఁ ద్రావి రక్షోభటపరివృతుండై రాజమార్గంబున మిన్నందినపాడవునం బొలిచి దశముఖునాస్థానంబునకుం జనుదేర లంకవెలి నున్న బలీముఖులు గనుంగొని భీతిం బఱవ రఘువరుండును ధనుఃపాణి యగుచు విభీషణున కిట్లనియె.

సీ. ఇది యేమహాభూత మీయద్భుతం బేమి, నక్తంచరోత్తమ నాకుఁ దెల్పు
మనుడు దశగ్రీవుననుజుండు నాకగ్రజుఁడు గుంభకర్ణుఁ డతిశూరుఁ డితఁడు
రక్కసులం దెల్ల నెక్కుడులావును, ఘనతరదేహంబుఁ గలిగి యుండు
జననాథ యితనికి సహజశక్తియ కాని, తపమునఁ గన్నశక్త్యంబు గాదు
జనన మైనయపుడ జంతుకోటుల మ్రింగ, వాసవుం డెఱింగి వచ్చి వజ్ర
ములుక వైవ దాని కడల కివ్విగుండు, ధరణి యద్రువ నతని దంతి కెగిరి.

క. తద్దతనువు దాకి మొదలికి, జన విఱిగినదానిదంతశకలంబు వెసం

1. మాత్సులచిరో యింద్రాదు లుద్వృత్తులై. 2. శిశిరాసవంబులు.

గొనియురము వ్రేయ నింద్రుం, డనిమిషయుతుఁడగుచుఁ బాఱె § యజునకుఁ జెప్పన్.

క. ధాతయుఁ దనసమ్ముఖమున, కీతనిఁ బిలిపించి చూచి § యేమీ నిన్నుం
మీతండ్రి విశ్రవసుఁ డిటు, భూతద్రోహంబు సేయఁ § బుట్టించెనొకో. 870

తే. అనుచుఁ గోపించి చచ్చినక్రియట్లు నిద్ర, వోవుచుండు నీవని పల్క § నావులింత
లడరఁ బెనుమ్రబ్బువొడమిన § నపుడ వ్రాలె, నంత నద్దేవుకడకు దశ § శాస్యుఁ డరిగి.

క. తనపెట్టినచె ట్టైవ్వఁడు, ననుకంప దొఱంగి పెఱుకు § నా ఫలకాలం
బున నెంతతప్పు గలిగిన, మనమున సైరింపఁ దగదె § మనుమఁడు గాఁడే. 872

క. అప్పుడు వెడలినమీఁపలు, కెప్పాటను దప్ప దింక § నీనిద్దుర వీఁ
డెప్పుడు దెలియు విహారం, బెప్పుడు గను భోజనాదు § లెప్పుడు పలుపున్. 873

తే. అనినఁనప్పితామహుఁడిట్టు § లనియె నాఱు, నెలలకొక నాఁడు భోజనా § దులకుఁ దెలియు
నాఁడు వీఁడజయ్యుఁడురి త్త § నాఁడు దెలుప, బలిమిఁ దెలియునాఁ డీతని § బలము దూలు.

చ. అన నతఁ డాతనిం బురికి § నప్పుడ తెచ్చి మహాగుహాంతరం
బున జతనంబుతో నిదుర § వోవఁగ రక్ష యొనర్చి మున్ను మే
ల్కనుపక యుండు నెంతపని § గల్గిన నేఁ డిటు తెల్పినాఁడ నీ
కనితల నోడి పాఱె సమ § రయంబున కోడక సాహసంబునన్. 875

వ. నేఁడు జాగరదినంబు గాదు గావున నితండును దేవరచేతఁ జచ్చు నవశ్యంబు నంత కివ్వనచరులు బెదరకుండ నిది యొక్క దారుయంత్రం బని మనవీటం జాటం బంప వలయు ననిన నన్నరేంద్రుండు నీలునకుఁ దత్ప్రకారం బానతీ నతండును నట్ల కావించి ఋషభశరభాంజనేయగంధమాదనమైంద ద్వివిదకుముదపనసనల సుషేణధూమ్రజాంబవత్ప్రముఖంబుగా దళంబుల గవంకులకు నడపించె నచ్చటఁ గుంభకర్ణుండుఁ బురాంగనావిరచితమంగళోపచారంబు లెడనెడఁ గయికొనుచు నాస్థానంబు సొత్తెంచి యన్నచరణంబుల కెరఁగి తదీయనియోగంబున నర్హాసీనం బునం బొలిచి కొండొకదడవున కి ట్లనియె. 876

క. నను నిట్లు మేలుకనుపం, బనిచితి నిను నల్గఁ జేసి § ప్రాణము లిపు డొ
ల్లనివాఁడు దేవ యెవ్వం, డనవుడు నయ్యనుజుతోడ § నతఁ డి ట్లనియెన్. 877

క. అద్రిచరసేనఁ గొంచు స, ముద్రము బంధించి కడచి § మువ్వురునఁ ద్రికూ
టాద్రి బలసి యున్నా రదె, ముద్రితలంకాకవాట § ముగ దాశరథుల్. 878

ఉ. ఇందుఁ బ్రహస్తుఁ డాదిగ న § నేకులు రాక్షసు లాహవంబునం
దందిరి పేర్కొనం బరఁగు § మర్కటవీరుఁడు నన్నవాఁడు లేఁ
డం దొకఁడుండు నా కిటు మ § హాబలశాలివి నీవు గల్గ నం
క్రందనుఁ జీరికిం గొనని § గర్వము సర్వముఁ దూలె నే మనన్. 879

స్రగ్ధర. శస్త్రాస్త్రప్రౌఢిఁ దూలం § జమరుము నరులం § జంపు శాఖామృగాలిన్
విస్రస్తం జేయు నన్ను § న్నొనఁ జను మనికి § న్నేళ గా కుండియుం ర

తుస్త్రీశార్థంబు నిన్నెఱుకపఱుప వలసె లంకాచక్రుల్ [1]బాలవృద్ధా
స్త్రస్త్రీశేషంబుగా నందఱుఁ బొలిసినవెన్కన్ జయం బేల నాకున్. 880

—✿ కుంభకర్ణుఁడు రావణునకు నీతి చెప్పుట. ✿—

వ. అనిన నవ్వైశ్రవణుండు రావణుం గనుంగొని. 881

తే. మీఁదికార్యమే నను మీమంత్రసమయంబు, నందఁ జెప్పి పోయినాఁడఁ గాదె
తగవు మాని మేరఁ దప్పి మోహంబునఁ, జేసి తా ఫలంబుఁ జేరె నిపుడు.

శా. కామక్రోధమదాతిరేకమున నేకగ్రాహివై యుండు ని
న్నేమార్గంబునఁ దెల్పవచ్చు నధికుండై డగ్గఱ సైఁచుం బర
స్త్రీ మాయం గొనివచ్చు టేతగవు నీచేఁ గాక సామంతమి
త్రామాత్యాదులు నేఁడు శాత్రవులచేనా చచ్చి రూహింపఁగన్. 883

ఆ. మొదల వలయువిధము పిదపఁ గావించుట, తుది నొనర్చు దానిఁ దొలుతఁ జేత
సంధివిగ్రహాదిసమయజ్ఞు లగునీతి, శాస్త్రవిదులు నడచుసరణి గాదు. 884

వ. రాజులకు ధర్మార్థకామంబు లర్హకృత్యంబు లందిద్ది దొడంగిన నితరబాధకంబు
గాకుండ నాచరించుటొప్పు నట్లు చొప్పడకున్న దేశకాలంబు లెఱింగి ప్రబల
త్వదుర్బలత్వంబులు చింతించి గరిష్ఠంబగు నవిధంబు పట్టవలయుఁ ద్రివర్గసిద్ధికిఁ
బరమకారణంబు నీతియు దానికి నితాంతమంత్రపర్యాలోచనంబును దదనుష్ఠా
నంబును గృతసమయరక్షణంబును విశేషపరిజ్ఞానంబును మిత్రభావవివేకంబును
ననం గల్గునై దుద్యోగంబు లవయవంబులు మంత్రుల మనుచు వృథాభిమానం
బున నర్థశాస్త్రతత్త్వంబుల నెఱుంగని మొఱకులు చనవున బీఱువోవం బలు
కుదురు కాదేని హితులట్ల యనుకూలశాత్రవంబు జరపుదు రీరెండుదెఱంగులవా
రలం దెలిసి కార్యవ్యవహారంబుల రహస్యబాహ్యులం జేయనివానిసమస్తకృత్యం
బులు నిరర్థకంబులు గావున సామదానభేదదండంబులు క్రమంబునం గావింపందగి
యుండ మొదల నపాయబహుళం బగుచతుర్థోపాయంబున కనుమతించి నీవారు
నీవును ముంగొంగునఁ జిచ్చు ముడిచికొన నపేక్షించినారెవ్వాఁడు విహితమార్గ
మ్ము విడిచి వర్తించు నమ్మూఢుండు తనయత్నంబు లెల్ల విఫలంబులై పోవం జెడి
పోవునని నయనిష్ఠురంబుగాఁ బలికిన బొమలుముడివెట్టుచు నద్దశగ్రీవుండిట్లనియె.

ఆ. పెద్దవాఁడ నాకుఁ బెంపు దూలఁగ నాకు, నీతి గఱప నేల నీకు నిపుడు
పగఱవలన నయినభయము వాపుట దక్క, నొండుమాటలాడ ననుచితముగునె.

చ. అనిన నతండు గేల్మొగిచి యన్నకు నిట్లను నొక్కనాఁడు మే
ల్కని వనభూమి నేమెలఁగఁగా నట నారదుఁ డంబరంబునం
జని చని తాన నాకడకు సమ్మద మారఁగ వచ్చినం గనుం
గొని యెటునుండి రాక మునికుంజర నా కెఱిగింపు నావుడున్. 887

1. 'బాలవృద్ధార్తస్త్రీ' అనియుం గలదు.

వ. మేరుశైలంబున దేవసభనుండి రాక విను మచటివృత్తాంతంబు లోకంబులకు మీరు సేయునపకారంబులు సహింపం జాలక హరిహరహిరణ్యగర్భులు లోకపాలురు దివాకరప్రభృతిగ్రహంబులు మరుద్వసుగంధర్వగుహ్యకగరుడోరగప్రముఖామరగణంబులు నఖిలమునులునుం గూడి విచారించుసమయంబున బృహస్పతి వేల్పులెల్ల విన రావణుం డింద్రు భంగించె హుతాశను నోటువుచ్చె నంతకుం బఱపె వరుణుం బరిభవించె జగత్ప్రాణు ధిక్కరించెఁ గుబేరు నాక్రమించెఁ జంద్రాదిత్యుల తేజంబు లడంచె యజ్ఞంబులు చెఱిచె నందనోద్యానంబు పెఱికె దివ్యాంగనలం జెఱలువట్టె మఱియు ధర్మాత్ముల ననేకులం జంపె నింక వానివధోపాయంబు చింతింపుఁడనినం బితామహుండు మదీయవరంబున వాఁడు సురాసురుల కజయ్యుండు నరవానరులచేతం జచ్చు నది గారణంబుగా విష్ణుండు దశరథునకుఁ బుత్రచతుష్టయంబుగా జనించు నిలింపులు తనుచరులై జనియించి యాతనికిఁ దోడ్పడుం డనుచు నంతర్హితుం డయ్యె నంత నందఱుం దమతమ మందిరంబులకుం జని రని యమ్మహానుభావుండు చెప్పినాఁడు గావున రామచంద్రుండు నారాయణుండు బలిముఖులు బర్హిర్ముఖు లిది నిక్కువంబు నన్ననుగ్రహించి విగ్రహంబు విడిచి సీత నిచ్చి పుచ్చి రాక్షసకులంబును లంకను రక్షింపుము మనకొలుచు బ్రహ్మకు నుపాస్యుం డగునద్దేవదేవునకు నమస్కరించిన నేమి కొఱంత యన్న నట్టికర్ణకఠోరంబు లైనకుంభకర్ణువచనంబులకుఁ గొండొక తడవు వితర్కించి. 888

ఉ. అక్కట నీకు నిట్లు భయ మందఁగ నేటికి వచ్చె రాఘవుం
డెక్కడ దేవతామహిమ యెక్కడ నారదువార్త వోవ ని
మ్మిక్కథ లేల విష్ణుఁ డన నెవ్వఁడు వేలుపుమేన నుండఁగా
మ్రొక్కనివాఁ డాతనికి మ్రొక్కుదునే మనుజత్వ మొందినన్. 889

క. విను రాముఁడు విష్ణుం డా, తనితమ్ముఁడు లక్ష్మణుండు దా నలజిష్ణుం
డినసుతుఁడు భర్గుఁ డైనన్, వనరుహగర్భుండు జాంబవంతుం డైనన్. 890

ఉ. నీ విటు విన్నవాఁడవఁట నిక్కము గాఁ దన నాకు నేటికిన్
దేవహితంబుగా మనుజదేహము గైకొని వచ్చుటం బ్రతి
జ్ఞావిధి చొప్పడన్ మనలఁ జంపక విష్ణుఁడు రిత్తవోవునే
వేవురు చెప్పినం గృపణవృత్తి కొడంబడ నీను జానకిన్. 891

ఉ. వామనమూర్తి యై మొదల వచ్చి పదత్రయమాత్ర మర్థి యై
భూమి నొసంగ వేఁడి పరిపూర్ణమనోరథుఁ డయ్యె నంతఁ బో
కామహితాత్ముఁ డైనబలి నంటఁగఁ గట్టి రసాతలంబున
న్బా మఱఁ ద్రొచునట్టిఖలనాపరు సంధికి నమ్మవచ్చునే. 892

ఆ. కాన విష్ణుఁ డైనఁ గానిమ్ము రాముతో, విగ్రహంబె కాని వినయ మొల్ల

ననికిఁ జాలుదేని ♦ చను చాలవేని నీ, పోటు వచ్చె నిదురఁ ♦ బోవఁ బొమ్ము.
చ. వెఱచిన నే మనం గలదు ♦ వే చను మెన్నఁడుఁ జావు లేదు ని
న్నెఱిఁగి యెఱింగి నిద్రితుని ♦ నెవ్వరుఁ జంపరు నీకు నేమ మెం
దఱు రిపు లెత్తి వచ్చిన మ ♦ దం బడఁగించెద నేన విష్ణునిం
బఱపెద విష్ణులోకములు ♦ భస్మము సేసెదఁ గీర్తి మించెదన్. 894
క. మును నాకు నోడి పోయిన ♦ యనిమిషు లఁట గ్రొత్తు లైన ♦ నఁట లా వెక్కన్
మనుజాళిను నోర్వఁగ హరి, మనుజుఁ డయ్యెనఁట యిట్టి ♦ మాటలు గలవే.
తే. జనకసుత లక్ష్మి రాముండు ♦ వనజనాభుఁ, డగుట నిక్క మెఱింగియు ♦ నితని చేత
బవరమునఁ గూలికై వల్య ♦ పదము నొంద, సీతఁ దెచ్చితి నింకేమి ♦ సెప్పఁ బొమ్ము.
చ. అనవుడుఁ గుంభకర్ణుఁడు దశా ♦ స్యుఁ గనుంగొని దేవ నీమనం
బునఁ బరితాప మేటికిని ♦ బొందెదు వెన్నును సామ మొల్లవే
నను వెనఁ బంపు రాఘవుల ♦ నామ మడంచెద భానుసూనుము
ఖ్యనిఖిలవానరావళుల ♦ నాఁకలి వోవఁగ మ్రింగి పుచ్చెదన్. 897
క. వారిధిఁ గలఁచెద వసుధ వి, దారించెద దిక్కరులమ ♦ దం బడఁచెద నే
మేరువుఁ బెఱికెదఁ గూల్చెదఁ, దారాహిమధామతీక్ష్ణ ♦ ధాముల నెల్లన్. 898
క. పోడగాన రాఁడు రణమునఁ, బడఁడు గదా పంక్తికంఠ ♦ పరిపంథులపై
నడరి విభీషణుఁ డేని, న్నడిగెద నెఱిఁగింపు మనఁగ ♦ నతఁ డిట్లనియెన్. 899
క. కొలువున నా కప్రియములు, వలికిన నే నలిగి తన్నఁ ♦ బదహతిఁ జేయన్
నలువురు మంత్రులతో నిలు, వెలువడి రఘురాముశరణు ♦ వేడఁగఁ జనియెన్.
వ. అనిన నతం డొక్కింత విచారించి దేవా సహోదరస్నేహంబున నీవు మన్నిం చుటం జేసి విన్నవించితి నిటమీఁద నాచేయుసంగ్రామం బవధరింపుము శూల హస్తుం డయి నీయనుజుండు కడంగిన శూలికిం దక్కఁ దక్కొరుల కేల సహిం పం జొప్పడు నరవానరు లెంతవారే నాయుధంబులు ధరింపక భుజాయుధంబు నన వారిం బరిమార్తు ననుచు విజృంభించి పలుక మహోదరుం డిట్లనియె.
చ. [1]హరి గిరి వహ్ని గిహ్ని మఱి ♦ యంతకు గింతకు దైత్యు గిత్యు వా
ర్వరు గిరు గాడ్పు గీడ్పు ధన ♦ వల్లభు గిల్లభు రుద్రు గిద్రు నం
గరమున నోర్చినట్లు దశ ♦ కంధర నీకు జయింప వచ్చునే
సురనగధీరు నుగ్రరణ ♦ శూరుఁ బయోధిగభీరు రాఘవున్. 901
మ. ప్రబలుం డెంతయు రాముఁ డారణకళా ♦ పారంగతుం డెల్ల బా
హుబలం బొక్కఁడ నమ్మి పోఁ దలఁచునీ ♦ యుత్సాహ మేనీతి స
ర్వబలోపేతుఁడ వై కడంగి రిపుగ ♦ ర్వస్ఫూర్తి వారింపు దై
వబలం బున్నటు లుండెఁ బౌరుషముతో ♦ వం బోక యుక్తం బగున్. 902

1. ఈపద్యము కొన్నిప్రతులం గానిపించెడి.

చ. అనవుడు వానిమాటలకు । నాతఁ డదల్చుచు నన్నతోడ ని
ట్లను శరదంబుదంబు క్రియ । నాడెడుగర్వము లిప్పు డేటికి
న్విని యెదుగాక నీ వధిప । నీచెవు లారఁగ నేఁడు నన్ను ము
న్నని మనవారి నందఱ శ । రార్చుల నేర్చినరాము నోర్చెదన్. 903

వ. అని పలికిన నారావణుండు సంతోషించి నీయంతవీరుం డెవ్వం డేను మదీయ
కార్యసిద్ధి బుద్ధిం దలంచి నిన్ను మేలుకనుపం బంచితి నాకుం బ్రియంబు సేయను
నీకుం బేరు సేకొనను నిదియ సమయం బసహాయశూరుండ వగు దైనను సేనా
సమేతుండ వయి చను మనుచుఁ దాను బూనినమణిహారం బతనిఁ బెట్టి మఱి
యు ననేకదివ్యాంబరాభరణంబు లిచ్చి గారవించి వీడ్కొలుపుటయు నతనికిం
బ్రణమిల్లుచుఁ బ్రదక్షిణంబుగా వచ్చి బహువిధాశీర్వాదంబులు సూతవందిమా
గధస్తోత్రంబులు వినుచుఁ దదాస్థానమండపంబు వెడలి సంధ్యాభ్రతిరోహితమ
హీంధరంబు తెఱంగునం గాంచనకవచధారణంబున ధనుశ్శతపరిణాహంబును సప్త
శతవ్యాయామప్రమాణంబును నైనమేను వెలుంగ సహస్రభారాయసకల్పితం
బును దేవదానవభయంకరంబును నద్భుతానలచ్ఛటోద్గారకరాళంబును గనక
నకాలంకృతంబును రక్తమాల్యాభిశోభితంబును నింద్రాయుధసముజ్జ్వలంబును
ననేకప్రాణిశోణితదిగ్ధంబును నగుశూలంబు కేలం గ్రాలఁ గరవాలభిండివాలప్ర
ముఖప్రహరణంబుల నదగులు సెదర మాతంగతురంగాదిబలంబులతోడ రక్షో
భటులు రా శంఖభేరీముఖతూర్యరవంబులు క్రందుకొనం జమూసముద్ధూతధూళి
ధూసరితదిశాముఖుం డగుచు నద్దశముఖానుజుం డెడనెడఁ బెక్కుదుర్నిమిత్తం
బులం గనుంగొనియు వానిఁ గైకొనక లంకాప్రాకారంబుఁ జెంగగొని నిజదర్శన
భయంబున వానరులు పెనుగాలిం దూలుమేఘంబులుంబోలెఁ గనుకనిం బఱవఁ
బ్రళయభైరవాడంబరంబున నార్చె నాసమయంబున. 904

—కుంభకర్ణునియుద్ధము.—

క. కొందఱు మూర్ఛం జెందిరి, కొందఱు డెందములు పగులఁ । గూలిరి భీతిం
గొందఱు దిగ్భ్రమ నొందిరి, కొందఱు రఘువీరు వెనుక । కుం జనిరి కపుల్. 905

క. నిండం బూచినకింశుక,షండంబులపగిది నుభయ । సైన్యములు శిలా
కాండప్రముఖప్రహరణ,చండహతులు నమరఁ దుముల । సమరం బయ్యెన్. 906

ఉ. అత్తఱిఁ గుంభకర్ణుఁడు భ । యంకరహుంకృతితో మహాశిలా
వృత్తకఠోరవక్షమున । వృక్షచరావలి వైచు శైలముల్
దుత్తుము రై వడిం జెదరి । తూలఁగఁ దాఁకె నుదగ్రవృత్తి ది
గ్భిత్తినిపాతనోగ్రగతి । కిం దగ నార్చుచుఁ దీవ్రకోపుఁ డై. 907

వ. ఇట్లు సమయింపం దొడంగిన దదీయవిజృంభణంబు సైరింపం జాలక. 908

చ. కదిసినభీతి వానరులు । కన్కనిఁ బాఱియు గహ్వరంబులం

దొడిఁగియు వాఁగుప్రంతఁ బడి యుండియుఁ జచ్చినయట్లు లుండియుం
జెదరి పయోధి సొచ్చియును సేతువు పట్టియు దైన్య మొంద నం
గదుఁడు చలింప కత్తెఱఁగు గన్గొని తా నెలుఁగెత్తి యి ట్లనున్. 909

ఉ. పాఱకుఁ డేల పాఱెదరు ప్రాణము లెన్నఁటి కింక నీగతిం
బాఱిన భూతముల్ నగవె పార్థివనమ్ములు వీనిపై వడిం
బాఱెదునంతదాఁక ధృతి పట్టఁ దగుం దశదిక్కులం గొనల్
మీఱెదుమీఁయశంబులకు మే లగుపెంపు దలంపుఁ డీయెడన్. 910

ఆ. పలువు రొకని కిట్లు పాఱిన నే మను,వారు మనకుఁ బూని వచ్చువారు
పాఱి లోకనిందఁ బదుకంటె ననిఁ జచ్చి, బ్రహ్మలోకపదముఁ బడయు టుఱదె.

క. తాతలతండ్రులసమర,ఖ్యాతులు సెఱుపకుఁడు రాముఁ డనిలోఁ దనము
త్రాత యగుధాత గాచిన, నీతనిఁ దునుమాడు మగుడుఁ డిందఱు ననుడున్.

చ. ఎఱిఁగి యెఱింగి జీవమున కెగ్గు దలంచి దవానలంబులో
నుఱుకుదురే రణంబు తెరు వొల్లము దుర్ణయుఁ డైనవీనితో
నుఱక పెనంగ మాకుఁ జలమో ఫలమో తగ నీవు నిట్టు లీ
మొఱకుఁదనంబు దక్కి మిట ముందర నీఁగుద మంతభంగమున్. 913

క. అనిన విని మఱియు నడ్డము, సని నిలుపక నిలిచి వృక్షచరులును మది నూ
ల్కొని పెద్దశిలలుఁ దరులుం, గొని యార్చుచు నొక్కపెట్టఁ గోత్తలసేయన్.

సీ. అప్పుడు పౌలస్త్యుఁ డధికరోషంబునఁ, బేర్చి హా రందంద పెలుచ వైచు
నచలశృంగంబులు నంఘ్రిపంబులు శూల,మునఁద్రుంచితనమీఁద నసునుఁగఁబడఁ
బలువుర గుదులుగా బలువిడి గ్రుచ్చుచు, నెత్తురువఱదలు నేల నిండఁ [గఁ
బీనుఁగుపెంటలు ప్రేవులపోవులు, మస్తిష్కపటలముల్ మానసమున
కరుదుసేయుచుండ నట్టహాసంబులఁ, గర్ణపుటము లవియఁ గపిబలంబుఁ
బ్రళయసమయకుపితభైరవభైరవా,డంబరమున నుబ్బడంచి మఱియు. 915

ఉ. ఒక్కొక ప్రేటునం బుడమి నొక్కట నూఱులు వేలు మొత్తముల్
గ్రిక్కిఱియం బడల్పడఁ బొరిఁ గద వ్రేయుచు బాహువీథికిం
జిక్కినఁ గౌఁగిటం బదియఁ జేయుచు మ్రింగుచు విక్రమింపఁగా
నక్కడ నిక్కడఁ నిలిచి రత్తఱి గుంపులుగట్టి వానరుల్. 916

క. ద్వివిదుఁ డొకగండశైలము, జవమునఁ గొని యురము వైవఁ జలియింపఁడ వై
శ్రవణుఁ డది మిట్టిపడి బి, ట్టవుల రథావలులఁ గరుల హరులం జదిపెన్. 917

ఉ. ఘోరశరంబులం దలలు గుంభినిఁ బెల్లుగ డొల్ల సేయుచుం
[1]దేరులు యామినీచరులు దీవ్రగతిం బఱపంగ వానరుల్
భూరుహపాణు లై కదిసి భూరిబలోద్ధతు లొప్ప నార్చుచుఁ

1 దేఱినయా···గతిఁ నడపంగ.

వారణముల్ వరూథములు వాజులుఁ గాల్బురుఁ బైపయిం బడన్. 918

చ. అనిలతనూజుఁ డొక్కగిరి హస్తయుగంబునఁ బూన్చి కైకసీ
తనయుని వైచె నాతఁడును దానికి నించుక స్రుక్కి యంతలో
నన ఘనశూల మెత్తి కరినం బగువక్షము నొంప సైఁప క
వ్వనచరవీరుఁ డద్భుతరవంబున ఊలుచు వ్రాలె భూస్థలిన్. 919

క. నీలుఁ డది నూచి మండుచు, శైలంబున వైవ దాని శతఖండములై
తూలి కపులపైఁ బడ నా,భీలత నారక్కసుండు పిడికిటఁ బొడిచెన్. 920

వ. అప్పుడు నలశరభవృషభగవాక్షగంధమాదనులు గదిసి పాషాణపాదపప్రహారంబుల నొంపఁ జలింపక జానుముష్టిప్రకోష్ఠపాణితలపరిరంభణంబుల నయ్యేవురం జచ్చిన ట్లుండఁ గెడపి విజృంభించి మఱియు నిఖలబలీముఖులఁ దెంపునం దనపైనుఱికి పొదువం దరుతిరోహితం బగుమహామహీధరంబుచందంబు విడంబించుచు వారి నందఱం బట్టి పాతాళసన్నిభం బైనతనకంఠబిలంబున దిగవైచి మ్రింగుచుం దప్పిచని నాసాకర్ణకోటరంబుల వెడలువారి నొడిచి కొని చదియ నమలుచుఁ గరాళదంష్ట్రాంతరాళంబుల వెడలి పడినవారిం గాల నేలఁ జమరుచు సమరక్షోణి మేదోమాంసశోణితమేదురప్రదేశంబుల నెఱయ మెఱయం బ్లవంగబలంబులం దోలుచు నిట్లు [1]కాలాంతకాకృతి నద్దశగ్రీవానుజుండు చరింప సుగ్రీవుండు గనుంగొని. 921

మ. పటుశూలంబునఁ గీలజాల మెసఁగం బైపైఁ దలం బై సము
ద్భటనేత్రాంచలవీథులన్ మిడుఁగుఱుల్ వాఱంగ నందంద మ
ర్కటయూథాధిపు లార్చి వైచునగవృక్షశ్రేణులం బేర్చుచుం
జటులాస్ఫోటనఁ గుంభకర్ణశిఖ మత్సైన్యంబు ని ట్లేర్చునే. 922

సీ. అనుచు నున్నత మగునచలాగ్ర మొక్కటి, కొని వెసఁ బఱతెంచి కోప మెసఁగ
నిలిచి యోరాక్షస నెట్టన నాసేన, నధికుండ వై గెల్చి యనము మిగిలి
యున్నాఁడ వింక నీయుగ్రభంగికిఁ దగ, సన్నంపువారితో సమర మేల
వచ్చితి నిదె నాదువా టోర్వు నీ వన్న, నక్తంచరుఁడు సాల నవ్వి నీవు
బ్రహ్మనుమఁడ వెఱుకయుఁ బౌరుషంబుఁ, గలఘనుఁడ వేటికిని వృథాగర్జనములు
వైతు గాకని పల్కుఁ దద్వాక్షు మతఁడు, వైచె దానికిఁ జలియించి వాఁడు నదరి.

శా. జ్వాలాజాలము మిన్ను ముట్టికొనఁగా శాఖామృగాధీశుపై
శూలం బాతఁడు వైచెఁ దోడన మరుత్సూనుం డెడం బట్టి మ్రోఁ
కాలం బెట్టి చెలంగి దాని విఱువం గట్టల్క మూర్ఛాలసుం
గా లంకామలయాద్రిశృంగనిహతిం గావించె నయ్యర్కజున్. 924

వ. అప్పుడు విసంజ్ఞుం డై పడినయంభోజమిత్రసంభవుం గుంభకర్ణుండు గదిసి మూఁ

1 కల్పాంతకాలాకృతి.

పునం బెట్టికొని నిశాచరు లార్వ గంధర్వసిద్ధచారణాదివియచ్చరు లచ్చెరువంద
లంకాభిముఖుం డై చన నంతయుం జూచి ధీమంతుం డగుహనుమంతుండు చిం
తాక్రాంతుం డగుచు నంతర్గతంబున. 925

చ. ఇటు రవిసూతిఁ బట్టికొని యీతఁడు పోవ నుపేక్షసేసి యే
నటఁ జని యేమి సెప్పుదు నృపాగ్రణి కిప్పుడు వీనితోడ నె
క్కటిసమరంబు సేసి కడఁకన్ విడిపింతునొ దుర్జయుండు మ
ర్కటవిభుఁ డెట్లునుం దెలిసి రాఁ గలఁ డాతని తెంపు సూతునో. 926

క. వానరులు సంతసిల్లుదు, రే సీతని కడ్డపడిన నిది గార్యం బౌ
నైన నపకీర్తి గావున, మానధనుఁ డితండు సన్ను మది నే మనునో. 927

ఆ. కాన వేగపడుట కార్యంబు గా దని, విగతసంజ్ఞు లైనవృక్షచరులఁ
దేర్చుచుండె నట్లు దేవారితమ్ముఁడు, లబ్ధవిజయుఁ డగుచు లంక సొచ్చె. 928

మ. తనమీఁదం బురకామినీజనులు సౌధశ్రేణులం బొల్చి సూ
తసపుష్పాంజలు లోలిఁ జల్ల నగుచుం దద్రాజమార్గంబునం
జన సుగ్రీవుఁడుఁ దేటి వాని ఘనసాసాకర్ణముల్ తీవ్రదం
తనఖాగ్రంబులఁ ద్రెంచికొంచు మగుడన్ దాఁటెన్ మదోద్యద్గతిన్. 929

వ. అప్పుడు కుంభకర్ణుండు వికర్ణనాసాముఖుండును శోణితదిగ్ధాంగుండును విషాద
రోషాకులుండు నగుచు నంతర్గతంబున. 930

చ. చెలియలిముక్కు వోయె నను సిగ్గున నెగ్గొనరించి రాముతో
వలవనివైర మెత్తుకొని వారక పోరుచు నున్నయన్నకుం
దులువలు నవ్వ నేమొగముతోఁ బొడసూపుదు నింక నమ్మహా
బలుఁ డగుభానుసూను జనపాలుర మ్రింగెదఁ గాక పోయెదన్. 931

క. అని తలఁచి మగిడి సైన్యాధ్వను లులియఁగ నేఁగుదెంచి వడిఁ దలపడియెన్
వనచరులతోడ నప్పుడు, దన కూఁటట యగుచు యాతుధానులు దఱుమన్.

ఉ. అత్తఱి రెండుసేనలకు నచ్చెరు వై సమరంబు సెల్ల ను
ద్వృత్తి నతండు పేర్చి పరవీరభటగ్రసనంబు సేయుచుం
గుత్తుకబంటిగా నటులు గ్రోలిన నెత్తుట మిన్ను దాఁకి యు
న్మత్తదశన్ నిశాచరుల మర్కటులం బొరి మ్రింగఁ జొచ్చినన్. 933

మ. ఉరమేడమ్ముల నేసి లక్ష్మణుఁడు పై నొండొండ నారాచముల్
పరపం దోడన రాముఁడుం గడఁగి యప్పౌలస్త్యువక్షంబునం
దరుదారం గులిశప్రచండ మగురౌద్రాస్త్రంబు గీలించి వే
శరవర్షంబులఁ గప్పె నాతతధనుష్టంకారఘోరంబుగన్. 934

క. అతఁ డయ్యిరువుర బాణా, హతుల ముఖజ్వాల లెగయ నద్రిచరపర
శ్శతముల రూపడఁచుచు నద్భుతముగ యూథాధిపతులఁ దోలుచు రాఁగన్.

క. కనుఁగొని సౌమిత్రి నరేంద్రునితో ని ట్లనియె వీఁడు । క్రోధావేశం
బున మ్రింగెడుఁ దనవారల, మనవారల రక్తపాన।మత్తుం డగుచున్. 936

ఉ. ఇక్కపు లెల్ల నిత్తఱి మ।హీధరసన్నిభ మైనవీని మే
నొక్కటఁ బ్రాఁకి నొంప బహు।యూథభరంబునఁ జిక్కఁబోలు నా
గ్రక్కున వారు పాఱి మును।గంబడ నెక్కిన బిట్టు దూలి న
ల్దిక్కులఁ గూల గాత్రము వి।దిర్చె నతండు మదద్విపాకృతిన్. 937

సీ. అది సూచి భూనాథుఁ । డనుజసమేతుఁ డై, సుగ్రీవముఖ్యులు । చుట్టు బలసి
కడుగట్టిమొనలతో । గాసిల్లఁ గన్నులఁ, గెంజాయ వొడమంగఁ । గినుకతోడ
విల్లు మ్రోయించుచు । విక్రమక్రీడకుఁ, గడఁగ నుజ్జ్వలగదా।కలితహస్తుఁ
డగుచు విభీషణుఁ । డండఱఁ దలమీఱి, యనికి నేతెంచిన । నలరి కుంభ
కర్ణుఁ డి ట్లనుఁ దమ్ముఁడ । కదిసి నన్ను, వ్రేయు సోదరస్నేహంబు । విడువు నీవు
యామినీచరాన్వయబీజ।మంకురింప,కుండ రామునికృప లంక । నుండఁ గలవు.

క. ధర్మానుపాలనం బతి, నిర్మలమతిఁ జేయుచుండు । నిత్యోన్నతస
త్కర్మఫలసిద్ధి సేకుఱు, ధర్మ మెచట నుండు నచట । దైవము నుండున్. 939

క. మనవంశము రక్షించుట, కినవంశజ నాశ్రయింప । నేతెంచితి గా
వున రక్షణీయుఁడవు నీ, వనఘాత్మ తొలఁగి చూఁకు । మటు మీఱయన్నన్.

చ. అనవుడుఁ గేలు మోడ్చి యతఁ । డాతనిఁ జూచి దశాస్యుఁ డట్లు సే
సినకొఱగామిఁ బాయవల।సెన్ మిము నందఱ నిట్లు రాక నా
కనుచిత మెట్లుఁ దప్పు గల । దంచు నొకింత దొలంగి సంగరా
వని గద మోపి మోము దిగ।వైచి విషాదము నొందుచుండఁగన్. 941

సీ. కోపచేష్టాఘోర।కుటిలోరుదంష్ట్రల, మిడుఁగుఱుల్ వాఱంగ । మిన్ను దాఁకి
పరుషగర్జితమున । బ్రహ్మాండకోటర, మవిసిన ట్లద్రువఁ గ।ల్పావసాన
సంభూతజీమూత।సంభ్రమంబునఁ బేర్చి,భూతములకు భయా।ద్భుతము లొదవఁ
దనమేని నెత్తురు । దావాగ్నిశిఖఁ బోలు,నాలుక నందంద । నాకికొనుచు
నెదురుపడినవారి । నెల్ల మ్రింగుచు నేడ, దాశరథులబాణ।తతులు గొన్న
లెక్కగొనక సమర।లీలావిజృంభణ, మంతకంత కెసఁగ । దనుజుఁ గడచి. 942

మహాస్రగ్ధర. హరిసేనం గుంభకర్ణుం । డని దిగిభనిభో।గ్రాకృతిన్ రాముకోలల్
బరిగోలల్ వోలె రేపన్ । బలువిడి నిగుడుం । బట్టు నందంద మట్టుం
బొరి వ్రేయన్ నుగ్గుసేయుం । బొడుముఁగఁ జదుముం । బ్రోవులై ప్రేవు లుండన్
ధర నొత్తున్ మీఁది కెత్తుం । దలలు నమలు ను।ద్యద్గతిన్ వీచివైచున్. 943

వ. మఱియు ననేకప్రకారంబుల వనచరుల నమయించుచు సమరవిధి విశృంఖలవృత్తిం జనుదేర రఘుకులదీపకుండు గోపంబునఁ జాపంబు సారించుచు నప్పౌలస్త్యుం గనుంగొని. 944

క. ఆదిక్కు ననకు వేగమ, నాదిక్కున కేఁగుదెమ్ము | నక్తంచర పో
రాదు నను మిగిలి విను బ్ర,హ్మాదులలోకములు సన్న | నైన వధింతున్. 945

—శ్రీరాముఁడు కుంభకర్ణుం జంపుట.—

క. అన విని కోపాటోపం,బున మర్కటభటులడెంద | ములు బిట్టవియం
బెనునవ్వు నవ్వి పరుష,ధ్వని నజ్జననాథుతోడ | వాఁ డిట్లనియెన్. 946
తే. వీఁడు గుంభకర్ణుఁడు సుమ్ము | విక్రమంబు,[1]దూల నీచేతఁ బడ విరా | ధుండు గాఁడు
ఖరుఁడు గాఁడు మారీచుఁడు | గాఁడు మనుజ,వర కబంధుండుగాఁడల్ల | వాలిగాఁడు.
మ. ఇదె నీతో సమరంబు సేయుటకునై | యేతెంచి యున్నాఁడ నా
గద నెవ్వాఁడు సహించువాఁడు దివిష | ద్గంధర్వదైత్యాదుల
న్మద మేదించితి దీన నన్నుఁ గపిసై | న్యంబెంత నీయస్త్రసం
పదయున్ నీవిలునేర్పుఁ జూచి మఱి ద | ర్పం బొప్ప నిన్ మ్రింగెదన్. 948
క. అనుచుం బఱతేర మహా,శనివేగము లయినఘోర | శరములు వాలిం
దునిమినబాణము మునుగాఁ, గ నరేంద్రుం [2]డేసి వాఁడు | కంపింపమికిన్. 949
చ. మఱియును బైపయిం బఱపు | మార్గణవర్గము లొక్కమ్రోఁతతోఁ
దఱుమ నమోఘమేఘజల | ధారలు వారిధి డిందుచందమైఁ
గఱు లఱివోవ వానిపుల | కవ్రజకంటకితాంగయష్టిపై
గిఱిగొని లో నడంగఁ దొడఁ | గెం గపు లచ్చెరువంది బెగ్గిలన్. 950
క. అప్పుడు మెఱుఁగులు సుడివడఁ, ద్రిప్పుచు గద నడుమ నిగుడు | తీవ్రాశుగముల్
దప్పఁగ జడియుచుఁ గన్నుల, నిప్పు లురుల నతఁడు గదియ | నృపపుంగవుఁడున్.
క. వాయవ్యాస్త్రము గొని వల,చేయి దునుమఁ జెలఁగువాని | సింహధ్వనితో
మ్రోయుచు నది వడిఁ బడియె గ,దాయుత మై యచటికపివి | తతి రూపడఁగన్.
వ. ఇట్లు వికలహస్తుం డగుచు నప్పౌలస్త్యుండు. 953
ఆ. కులిశపాతభగ్న | కూట మయ్యును జూడ్కి, కరుదు సేయునద్రి | కరణిఁ దోఁచి
యున్నకేల నొకమ | హోత్తాలసాలంబు, పెఱికికొనుచు నతఁడు | బీఱువోక. 954
క. అభీలాకృతిఁ బఱతే, నాభుగ్నభ్రుకుటి యగుచు | నైంద్రమున విభుం
డాభుజముఁ గూలనేసె మ,హాభుజగము గరుడతుండ | హతిఁ గూలుగతిన్. 955
క. వడి నదియును దనమునుమునఁ, బడిన మహాశిలలు పగులఁ | బాదపవితతుల్
పొడిగాఁగ నుభయసేనలు, నడఁగఁ జదిపికొనుచు డొల్ల | నాలో విభుఁడున్.
చ. కనుఁగొని యర్ధచంద్రవిశి | ఖంబుల రెంటను గాళ్లు రెండు వే
తునిమి భయంకరాకృతి వి | ధుం గబళింపఁ గడంగు సైంహికే
యునిగతి మింటికిన్ నెగయు | నుజ్జ్వలపుంఖశరాళి నించె న
ట్టన వికటాట్టహాసము ల | డంగఁ దదాననగహ్వరంబునన్. 957

1 దూలి నీవాతఁ బడ. 2 జేసి వానిఁ గంపింపఁగన్.

సీ. దానికి మూర్ఛిల్లు । తఱి భానుకిరణసం, కాశంబుఁ బవనవే । గంబు బ్రహ్మ
దండచండము నింద్ర । దత్తము నగుకోల, వక్షంబు గొని పాఱి । వసుధఁ గాఁడ
నిగిడించి తోడన । నిర్ఘాతగతిఁ బొల్చు, యామ్యాస్త్ర ముగ్రార్చు । లడరఁ బఱపి
పర్వతకూటని । భం బైనతలఁ ద్రుంప, నదియు లంకాసాల । హర్మ్యపంక్తిఁ
[1]గూలఁ ద్రోచికొనుచుఁ । గొఱలురక్తము నంబు, జంతుకోట్లు గ్రోల । జలధి మునిఁగె
నద్భుతంపుమ్రోఁత । నాతనిమేనును, బడియెఁ గోటికపులు । పుడమిఁ జదియ.
క. పడి కుంభకర్ణుశిర మ, ప్పుడు జలములు గ్రోలఁ బృథుల । బుద్బుదములచే
ప్పుడు దోడ్తోడం బొడమెను, బడబాగ్నిఁ బయోధి యుడుకు । పట్టె ననంగన్.
ఉ. అంత వలీముఖుల్ సురగ । ణాదులు భూగగనాంతరాళ మె
క్కంతర మై పయిం దఱుచు । టార్పుల రాముఁ బ్రశంససేయువా
క్యంతతులం జెలంగఁగ నిశాచరు లుర్విఁ జలింపఁ బాఱి ర
త్యంతభయంబుతోడ విగ । తాయుధు లై తల లూడ లంకకున్. 960
వ. అట్లు పాఱి కుంభకర్ణునిపాటెఱింగింప రావణుండు బిట్టు మూర్ఛిల్లి తనతనయు
లు దేవాంతకుండును నరాంతకుండును ద్రిశిరుండు నతికాయుండును మహో
దరుండును మహాపార్శ్వుండు నయ్యవస్థం జూచి శోకించుచుం దెలుప నెట్టకేల
కుం దెలిసి దెసలు సెలంగఁ బేరెలుంగున. 961
ఉ. హా రిపువీరదర్పహర । హా ఘనవిక్రమకేళిలోల హా
శూరవరేణ్య నీ కిటులుఁ । జొప్పడునే ననుఁ బాయ నింక లం
కారజనీచరావళికిఁ । గావలి యెవ్వనిబాహుదండ మె
వ్వా రిటమీఁద నాకుఁ గల । వారు రణంబునకుర్ మహాబలా. 962
క. అకట సురేంద్రునివజ్రము, నొకచీరికిఁ గొనవు కపిబ । లోగ్రాటవిఁ బా
వకుభంగి నేర్చి నరనా, యకుసాయకవృష్టి నెట్టు । లాఱితి తండ్రీ. 963
ఉ. ఆలములోన భూతబలి । యైతె నిశాచరవీర నిర్జరుల్
గేలిగొనం బుల స్త్యకుల । కేతువ రామశరానిలంబున
న్వ్రాలితె కై కసీతనయ । నాదగుదక్షిణబాహుశాఖ భూ
పాలుఁడు ద్రుంచెనే యిటు వి । పద్దశఁ ద్రోచితె నన్నుఁ దమ్ముఁడా. 964
క. ఇదె నీవు ననిన భీతి, న్లెద రెల్లనిశాచరులు ని । లింపులు లీలం
జదల విహరించెదరు ప్రాఁ, కెద రార్పులతోడఁ గోట । గిరిచరవీరుల్. 965
ఆ. ఇంక నీవు లేని । యీలంక నా కేల, సీతచింత యేల । జీవ మేల
సంగరమున నిన్నుఁ । జంపినరామునిఁ, జంపఁ దగదు గాక । చావఁ దగదె. 966
ఈ. అప్పుడు సర్వకార్యవిదుఁ । డైనవిభీషణుఁ డన్నిభంగులం

---

1 కూలఁద్రోచుచుఁ జని శిరః♦కోటరంబు, జంతుకోటులఁ గ్రోలుచు ♦ జలధి మునిఁగి, నద్భు
తపుమ్రోఁతగా వచ్చి ♦ యతనిమేను, పడియెఁ బదికోటియగచరుల్ ♦ పుడమిఁ జదియ.

చెప్పఁడె చాటి మీఁద నగుచేటు నయజ్ఞులమాట లేటికిం
దప్పు నవజ్ఞమై నకట ధర్మపరుం డగునట్టివాని కే
నొప్పమి సేసి తత్ఫలము నొందితి నిందకు నైతి నేమనన్. 967

వ. అనుచు ననేకప్రకారంబుల విలపింపఁ ద్రిశిరుం డిట్లనియె నీవాక్యంబులు నిక్కంబు లగునైనను గడచనినదానికి శోకం బేల మూఁడులోకంబులు గెలువం జాలునీయట్టిమహావీరుండు ప్రాభవంబు దూల నుత్సాహంబు విడుచు టేవెరవు నీవు కైదువు ధరియించిన సురాసురాదులు సన్యస్తశస్త్రు లగుదురు రాముఁ డన నెంత నాకు బ్రహ్మదత్తంబు లైన శరశరాసనశక్తికవచంబులు నశ్వసహస్రయుతం బగు దివ్యరథంబును గలవు నన్నుం బంపు నీపగ దీర్చెద ననిన నతికాయదేవాంతక నరాంతకు లట్లు పలుక నప్పౌలస్త్యుండు నిరస్తశోకుం డగుచు నక్లేశమనస్కులు నంతరిక్షచరులు మాయావిశారదులు వివిధాయుధప్రవీణులు జవసత్త్వసంపన్నులు దేవదర్పఘ్నులు విజయగర్వితులు లబ్ధవరులుఁ గీర్తికాములు నయి సంగ్రామంబునకు వేడ్కయు వెరవునుం గలయక్కొడుకుల బహుప్రకారంబుల మన్నించి వీడ్కొలిపి మహోదరమహాపార్శ్వులఁ దోడు పనుప నయ్యార్వురు నేన నేన రిపుల రూపడంతు ననుచు గర్జిల్లుచు వెడలి రందు మహోదరుం డైరావతకులంబునఁ బుట్టినసుదర్శనం బను నేనుంగును నరాంతకుండు వెలిమావును దక్కననలువురు నరదంబులను నెక్కి ధవళచ్ఛత్రంబులు మెఱయఁ గ్రూరగ్రహంబులుంబోలె వెలుఁగొందుచుఁ జతురంగంబులతోడఁ గడంగి నడచుసమయంబున.

—✿ దేవాంతకనరాంతకమహాపార్శ్వాదులయుద్ధము. ✿—

సీ. మదసౌరభంబులు మధురింప నెడఁ జేయు, గంధవాసనలకు గర్వ మొసఁగఁ
జెన్నొందుపుష్కరశీకరోత్కరములు, దుహినయంత్రములకుఁ దోడుపడఁగఁ
గర్ణవ్యజనములు ఘనతాళవృంతరా, జికిఁ బూని మేనులచెమట లార్ప
దానలీలాహూతతరుణాళిఝంకృతుల్; నూతగీతములకు సొంపొనర్పఁ
గరులు నాయుధశాలలకరణిఁ జారు
[1]మణిమయస్యందనమ్ములు మహితరేఖ
లమర లఘుచిత్రగతులఁ జెల్వారుహరులు
జమునిచెలు లనఁ దగుభటుల్ నందడింప. 969

చ. వెలిగొడుగుల్ శరద్ఘనవిలాసము దోఁప నంబర
స్థలి మెఱయం గిరీటమణిజాలమరీచులు భానుదీప్తులన్
గెలువఁగ విస్ఫులింగపటుకీలలు కైదువు లీన సేనతో
వెలువడి రార్పులన్ దెరలు ప్రేలఁగఁ జేయుచు నన్నిశాచరుల్. 970

చ. అద్భుతసింహనాదముల నబ్ధి గలంగఁ బ్లవంగవీరులున్

1 మణిమయస్యందనమ్ముల మహితసేము, లమితలఘుచిత్ర.

హృద్భరితోగ్రకోపముల నేచి శిలాతతు లెత్తికొంచుఁ జం
చద్భిదురప్రచండగతిచండము చొప్పడ వీఁకఁ దాఁకి ర
త్యుద్భటవైరిహుంకృతులతోఁ దొడరన్ వికటాట్టహాసముల్. 971

వ. అంత నుభయబలంబులు గలయ బెరయుసమయంబున. 972

సీ. అరదంబు లడరిన నశనివేగోద్ధతు, 2లుఱ మీఁద నుఱుముగా నుఱుకువారు
దంతులు ద్రోచినఁ దాలసాలాదుల, మొగదప్ప బలువిడి మోఁదువారు
నాశ్వికు లఱిమిన హయములకడగాళ్లు, వెసఁ బట్టి నేలతో వ్రేయువారుఁ
గాల్వురు గడఁగిన ఘనముష్టినిహతులఁ, గీలాలములు గ్రక్కఁ గెడపువారు
మఱియుఁ దఱుచు మొనలు దఱిమిన నందంద, శిలలుఁ గురియువారు నలుఁగులొడిసి
పాఱవైచువారుఁ బటుదంతనఖకేళి, సలుపువారు నైరి శైలచరులు. 973

చ. అఱిమి విభావరీచరులు నమ్ములమర్మము లాడునేటులన్
గఱులు మునుంగఁ దూలు సెలకట్టియవాటులఁ గుంతశూలముల్
దఱుచుగఁ దాఁకుపోటుల గదాపరిఘాదుల వ్రేటులన్ మొనల్
పఱిపఱిగా బలీముఖులపాటులుఁ జెల్లఁ బెనంగి రయ్యెడన్. 974

క. తరుచరరజనీచరులొం, డొరుచేతులయాయుధములు నుర్వీజములుం
బొరి నొడిసికొనుచుఁ బోరఁగఁ, బరస్పరాహతుల నవియు భగ్నము లయ్యెన్.

ఆ. రిక్తహస్తులైన నక్తంచరులు వృక్ష, చరునిఁ బట్టి వృక్షచరునితోడ
వ్రేసి వ్రేసి సమరవీథి విశృంఖల, లీలమైఁ జరింప లెక్కగొనక. 976

ఉ. ఏపునఁ గిట్టి యేనుఁగున నేనుఁగు వైచుచు వాజి వాజిచే
రూపడఁగంగ మోఁదుచును రోదసి మ్రోయ రథంబుపై రథ
క్షేప మొనర్చి తుత్తుమురు చేయుచు రక్కసుతోడ రక్కసుం
బ్రోపడ వ్రేయుచుం గపులు పోరుచు నుండఁగ నన్నిశాచరుల్. 977

వ. అర్ధచంద్రక్షురప్రభల్లప్రముఖశిలీముఖంబుల బలీముఖులు బహుముఖంబులం గురి
యుశిలాతరుషండంబులు ఖండించుచుఁ దఱుమ నుభయసైనికులు నితరేతరహ
తుల మూర్ఛలకు డాసియుఁ దోన పాసియుఁ బరస్పరజయేచ్ఛలం జలంబు లెక్కఁ
బెనంగి రత్తుములసమరంబునకుం బొంగి నింగి నిర్జరు లార్చి రానమయంబున.

సీ. విఱిగినరథములు నొఱిగినహయములుఁ, గ్రందుగాఁ ద్రెళ్లిన కరటిఘటలుఁ
దఱుచుగాయము లొప్పఁ దెఱపులు లేకుండఁ, బడిననిశాటులుఁ బ్లవగభటులుఁ
బుఱియలు పఱియలై యుఱికినమస్తిష్క, పంకముల్ బహురక్తపల్వలములు
నఱికినతరుశిలల్ నఱుమైనకైదువుల్, గిఱిగొన్నగొడుగులుఁ గేతనములుఁ
గలయఁ బ్రేవులప్రోవులుఁ గలిగియున్కి, నధికదుర్గమమగుసంగరాంగణమున
నార్చి తురగంబుఁ బఱపి నరాంతకుండు, శైలచరసంతతిఁ గూల్చె శక్తివైచి.

చ. మఱియు విచిత్రవల్గనసమక్రియ ఘోటక మొప్ప నబ్ధిఁ బెం

జొఱ దఱియంగఁ జొచ్చుగతిఁ జొప్పడ వానరసేనఁ జొచ్చి పై
నఱిముఱి వైచుపాదపశిలావలిఁ బ్రాసము ద్రిప్పి తప్పిపోఁ
జఱచుచు విస్ఫులింగములు సల్లుమొనం బోరిఁ దట్టిపుచ్చుచున్. 980

లయగ్రాహి. [1]వ్రేటు భుజదండములఁ బోటు ఘనముష్టి నగకూటములఖండముల
వాటు లఱచేతం,
జాటుగొన డగ్గఱువనాటభటులం దనదుపోటు మునుగాఁ బెలుచ గీట
డఁచుచుం బై,
పాటుఁ దలపాటు నగపాటుఁ గనునాఖచరకోటి మది నచ్చెరువుపాటొదవ
వీటం,
బాటి గలపోటరుల మేటిగములం గదనపాటవము సెల్ల విటతాటనము
సేయన్. 981

క. మును కుంభకర్ణు నురవడిఁ, గనుఁగొని వడిఁ బాఱినట్లు కపు లధికభయం
బునఁ బాఱిరి సుగ్రీవుని, వెనుకకు నద్దాశకంఠి వెంటం దగులన్. 982

ఉ. అప్పుడు భానుసూనుఁడు నంగదుఁ జూచి కుమార సైన్య మీ
చొప్పునఁ బాఱుచున్నయది చూచితె వీనిమదం బడంతు గా
కిప్పుడు నీవు నావుడు దినేంద్రుఁడు మేఘచయంబుఁబోలె నే
ర్పొప్పఁగ సేన వెల్వడి మహోగ్రగతిం బఱతెంచి ముందటన్. 983

క. నిలువఁబడి యోరి కడున, ల్బులఁ గొండఱఁ జంపి మనములో గర్వింపఁ
వల దిదె నాయుర మదె నీ, వలచేతం బ్రాస మెత్తి వైవు మనవుడున్. 984

తే. అట్టహాసంబుతోఁ బ్రాస మలుకఁ బూఁచి
రక్కసుఁడు వైవఁ దనపెన్నురంబు బిట్టు
దాఁకి యది తుత్తునియ లయి ధరణిఁ బడినఁ
గేలి దోఁపంగ నవ్వె యవ్వాలిసుతుఁడు. 985

క. వడి నెగసి హస్తతలమునఁ, బిడుగుగతిం జఱువ నెత్రు పెల్లై గ్రుడ్డుల్
మిడిసి తల పగిలి తురగము, నడునాలుక గఱచికొని రణస్థలిఁ బడియెన్. 986

ఆ. వాజి వడినఁ బడక వాఁడు పై లంఘించి, కఠినముష్టి మస్తకంబు వగులఁ
బొడువ నొడలు దడియ వెడలు నెత్తుటితోడఁ, దొడరుమూర్ఛ గవిసి తోన తెలిసి.

క. వాలితనూజుఁడు పిడికిట, వ్రీలఁగ నెఱంబుఁ బొడువ వెన రోఁజుచుఁ గీ
లాలము ముక్కున వాతం, గూల నతఁడు గూలి తన్నుకొనుచుం జచ్చెన్. 938

వ. అట్లు నరాంతకుండు గూలినం బ్లవంగపుంగవులు సిద్ధచారణాదులుం జెలఁగుచు
నంగదు నగ్గించు నెలుంగులు నిశాచరులభయశోకారావంబులు ఘనాభోంతరా

---

1 వ్రేటు భుజదండమునఁ బోటు ఘనముష్టినగకూటమునఖండమునవాటు నఱచేతం బోటుగొన దగ్గఱువనాటభటులం దఱటువాటు మునుగాఁ.

ళంబు గ్రందుకొన నత్తెఱంగునకుం గ్రోధాభిమానంబులు మానసంబున నిండ దేవాంతకుండు పరిఘం [1]బంకించుచు నడవఁ దోడన త్రిశిరుండు తేరు దోలుచు మహోదరుండు గజంబు డీకొలుపుచుం గదిసి రప్పు డప్పౌలస్త్యులం గనుంగొని.

క. ఒకఘనవృక్షము కపినాయకసూనుఁడు పెఱికి వైచె నార్చుచు దేవాం
తకుపయి నడుమన త్రిశిరుఁడు, శకలంబులు సేసె దాని శరసంఘములన్.

సీ. అది యట్లు వమ్మైన నమరేంద్రమనుమఁడు, వెండియుఁ గడుమండి విపులశిలలు
భూరిభూరుహములుఁ బోరిఁబోరిఁ గురియంగ, లఘుగతి వాఁడు భల్లములనవియుఁ
ద్రుంచుచుఁ గ్రొవ్వాఁడితూపుల నవ్వీరు, నవయవమర్మంబు లదర నేసె
దేవాంతకుండు నద్దన నచ్చుపాదపా,దులు పరిఘంబునఁ దూల జడిసి
కొనుచుఁ బఱతెంచెఁ దద్ఘాతమునఁ [2]గరల్చి
యోసరించిన భ్రాతృవ్యయుగమునకును
దోడుపాటొప్పఁ గరిఁ ద్రోచి తోమరముల
నురము నొప్పించె నొగి మహోదరుఁడు గడఁగి 991

ఉ. అంత మహోగ్రవేగమున నక్కపిసింహుఁడు సింహలీల న
ద్దంతికి దాఁటి బిట్టొఱల దట్టనతో నఱచేత వ్రేసి త
ద్దంతము బల్విడిం బెఱికి తఱి మును రేఁచి తొలంగి యున్న దే
వాంతకు డాసి వ్రేసె వడఁ గాడుచు నెత్తురు గ్రక్కునట్లుగన్. 992

చ. పడివడి యాన మీల్కఱచి పట్టుచు వాఁడును నెట్టకేలకుఁ
వడిగొని బాహుగర్వ మొదవం బరిఘంబున నేసె నాతఁడుఁ
[3]ముదుసులు నేలమోవఁ బడి మూర్ఛకు ముఁ నెగయంగఁ బుంఖముల్
గడవ లలాట మేసె నలుకం ద్రిశిరుండు నిషుత్రయంబునన్. 993

క. అత్తెఱఁగు సూచి కదును,ద్వృత్తి దిశావలయ మద్రువ దేవాంతకుఁ డె
న్నొత్తిలి యార్చుచుఁ గడఁగె మరుత్తనయుఁడు సమరపరుషరోషం బెసఁగన్.

క. అంగదుఁ డట్టులు నొచ్చుట, కుంగనలుచు ననిలసుతుఁడు కొండతునియ వై
చెం గత్తివాతితూపున, నింగలములు సెదరఁ ద్రిశిరుఁ డెడ నది త్రుంచెన్. 996

వ. ఆసమయంబున.

మ. పరిఘం బుద్ధతిఁ జండతుండగతి నొప్పం బొల్చు దేవాంతక
ద్విరదంబుం గని పొంగి నింగి హనుమత్సింహంబు దాఁటెం గృశో
దరముం జాలితదీర్ఘవాలము బలోద్దామైకవేగంబు భీ
కరదంష్ట్రాలముఖంబుఁ బెన్నఖములుం గన్పట్టఁ గట్టల్కతోన్. 997

సీ. అమరారిసుతుఁడు దానతులవేగంబునఁ, బరిఘంబు మెఱుఁగులు వాఱఁ ద్రిప్పి

---

1 బంకించుకొనుచుఁ ద్రిశిరుండు. 2 దరల్చి యోసరించినసోదరయుగళమునకును. 3 ముదుసులు...ము న్నెనయంగ.

బలువిడి వైవ నప్లవమానసూనుండు, కులిశకఠోరప్రకోష్ఠనిహతి
భగ్నంబు సేయుచుఁ బఱతెంచి ఘనముష్టి, వడినెత్తినడునెత్తి వ్రయ్యఁబొడువ
నురురక్తధారల నోడ లెల్ల జొత్తిల్ల, మెడ గ్రుంగ వీనుల మెదడు వెడల
నిడువెడందజిహ్వ నడుకొనఁ బండులు, గఱచి వెలికి గ్రుడ్డు లుఱుక సమర
రోషఘటితకుటిలభీషణభ్రుకుటిప, తాకతోన తిరిగి ధరణిఁ బడియె. 998

వ. ఇట్లు దేవాంతకుఁడు పడినం గోపించి. 999

క. నీలునివక్షము ద్రిశిరుఁడు, వాలమ్ముల నుచ్చిపాఱ వడి నేసెం ద
జ్జాలకములఁ బటుసాయక, జాలములు మహోదరుండు జవమున నేసెన్. 1000

ఆ. అతఁడు నవశుఁ డగుచు నాలోనఁ దెలివొంది, వడి నగంబుఁ బెఱికి వైవ శిరము
పగిలి గజముతలయుఁ బఱియలై యమ్మహో, దరుఁడు దానితోన ధరణిఁ బడియె.

మ. త్రిశిరుం డాతనిపాటు సూచి మదిలో దీపించుకోపంబుతో
[1]నశనిస్ఫీతము లైనపాతములుగా నంగందఁ దా వేగ తీ
వ్రశరవ్రాతము లాంజనేయునిపయిన్ వర్షించె నవ్వీరుఁడున్
దశనాగ్రంబులు దీఁడుచున్ వయిచె నుత్తాలాద్రికూటంబునన్. 1002

క. అది తునియ నతఁడు నుగ్ర, ప్రదరంబులు పఱపి మఱియుఁ బావనిమీఁదం
జన లద్రువ నేసె నప్పుడు, చిదురలు గా నాప్లవంగసింహుం డంతన్. 1003

ఉ. తేరికి దాఁటి చండగతిఁ దీవ్రనఖంబులఁ బెల్లుగా నస్ర
గ్ధారలు నేలఁ గూలఁ దురగంబుల వ్రచ్చి తొలంగి భీకరో
ల్కాకరయ మార శక్తి గొని లక్షితవక్షము వైచె దాని న
మ్మారుతి కేలఁ బట్టి నడుమం దునుమాడిన వాఁడు వెండియున్. 1004

క. ఉఱక తనశక్తి పొలిసిన, నొఱఁ బెట్టినవాలు పెఱికి యుడుపథమునకున్
మెఱుఁగు లెగయ జళిపించుచు, నుఱికి మరుత్తనయువక్షు మురవడి నేసెన్.

ఉ. ఆతఁడు దానికిం గనలి హస్తతలంబునఁ బూఁచి మేటిచ
ట్రాతికిఁ బాటిగాఁ దగువెడందయురస్థ్సలి వ్రేసి మూర్ఛమైఁ
జేతికృపాణమున్ విడువఁ జేసి విజృంభణ మొప్ప రాక్షస
వ్రాతముఁ దోలఁ జొచ్చె ననివారణఁ దత్కరవాలహస్తుఁ డై. 1006

వ. అట్లు వినంజ్ఞుం డగుచుఁ దెలిసి నిశాచరుండు హనుమంతుం గనుంగొని. 1007

క. వడి నెగసి వచ్చి వక్షము, బెడిదం బగుపిడుగుఁబోని పిడికిటఁ బొడువం
బొడమినమూర్ఛం గరువలి, కొడుకు గడుం దూలి తేఱి కుపితుం డగుచున్.

మ. ప్రకటమదోద్ధతిం గడఁగి పంక్తిముఖాత్మజుపైకి లెక్కసే
యక వెస దాఁటి ఘోరకులిశాహతి నింద్రుఁడు విశ్వరూపుమ
స్తకమును ద్రుంచినట్టు లడిదంబున నొక్కటఁ ద్రుంచెఁ దత్త్రిమ

1 నశనిస్ఫీతముగా వెసం దఱుముచున్ నంగంద.

స్తకి వడి భీకరభుగ్నకుటిలచాపకలాపలలాటపట్టికన్. 1009

ఆ. మస్తకంబు లట్లు మహనీయబహురత్న, రచితకుండలములరుచులఁ బొల్చి
ధర నలంకరింపఁ బారి రక్తధారలు, గురియఁ ద్రిశిరుఁ డాజిఁ గూలె నపుడు.

శా. కీశశ్రేణులసింహనాదములఁ గిష్కింధావిభుం డుబ్బ యా
కాశం బందఁగ నందు వేల్పుగములం గ్రందై హనూమత్ప్రశం
సాశబ్దంబులు నింగి ముట్ట రజనీచారుల్ భయం బంది రా
దాశగ్రీవి రణస్థలిం బడిన నార్తధ్వానముల్ సేయుచున్. 1011

వ. అవ్విధం బంతయుం జూచి విషాదరోషంబులం బొందుచు మహాపార్శ్వుండు.

క. అమరాసురదర్పఘ్నియుఁ, గమనీయసువర్ణవలయకలితయు దిగిభా
భ్రమలీమసయును నగునొ, క్క మహాగదఁ గొనుచు గవిసెఁ గపినాథునకున్.

క. వడి నట్లు గవియ నతనికి, నెడసొచ్చి చెలంగి ఋషభుఁ డెదురై నిలిచెం
గడఁగి నిశాచరుఁడును న, బ్బెడిదపుగదఁ బూన్చి వైచె బెన్నుర మవియన్.

చ. ఋషభుఁడు దత్ప్రహారము సహింపక మూర్ఛిలి యెట్టకేల కు
న్మిషితవిలోచనుం డగుచు నెత్తిపయిం బడ మోఁదె నాసుర
ద్విషుఁ డన కెత్తునగ్గదయ వే కొని నెత్తురు వాఱ నాసికా
సుషిరములం బొరింబొరి వసుంధరఁ గూలఁగ సోలుచుం బడెన్. 1015

వ. ఇట్లు మహాపార్శ్వుండు వడినఁ బుడమి నాయుధంబులు వైచి నిశాచరులు పఱవ నతికాయుండు కోపంబునఁ జాపం బెత్తి నారి మ్రోయించుచు వనచరబలంబు మీఁదఁ దేరు దోలించినం గలంగి వనచరులు కుంభకర్ణుండు మగుడఁ బ్రాణంబులు వచ్చి వచ్చెనో కో యనుచుం బాఱి రామచంద్రు వెనుకఁ జొచ్చిన నవ్వీరుండు వారి వెఱవకుండు వెఱవకుం డనుచు విభీషణుం గనుంగొని. 1016

శా. విల్లాఖండలచాపతుల్యముగ మౌర్వీరేఖ సౌదామినీ
వల్లిం బోలఁగ మేను మేఘవిపులత్వం బొంది శోభిల్లఁగా
నెల్లం జంద్రిక మించు నీరథమువాఁ డెవ్వాఁడు దిగ్భిత్తులం
బెల్లల్ రాలెడు నిష్ఠురస్తనితగంభీరాట్టహాసంబునన్. 1017

తే. కేతనాగ్రంబుపై సైంహికేయుఁ డమర, బహుతురంగముల్ పూనిన పసిఁడితేరు
నగ్నికీలలు నిగుడు సర్వాయుధములు, నొప్ప నుజ్జ్వలుఁడై వచ్చుచున్నవాఁడు.

చ. అన విని యాతఁ డీతఁడు దశాస్యునకుం దనయుండు ధాన్యమా
లినికి జనించినాఁడు భుజలీలల రావణుఁ బోలువాఁడు వీఁ
డనికిఁ గడంగినప్పుడు సురాసురముఖ్యులుఁ దల్లడింతు రీ
ఘను నతికాయుఁ డండ్రు ఘనకాయమునుం గలవాఁడు కావునన్. 1019

వ. రఘువరా విను మితం డచలనిష్ఠం బరమేష్ఠి నారాధించి యవధ్యాశ్వసహస్రం
బగు నరదంబు నవార్యంబు లగు నేకాస్త్రంబుల వెలుంగుతూణీరంబు లిరువది

యును బదునెనిమిది శరాసనంబులుఁ బిడిపట్టుహస్తచతుష్టయంబు నిరువది చేతులుం గరకరాళకరవాలంబులు రెండు నభేద్యకవచంబును బడసినాఁడు వీఁడు తురగకరిరథారూఢుం డైనప్పుడు ఖడ్గకంపణకార్ముకసమరంబులం బ్రవీణుం డిమ్మహాబాహుం డస్త్రధరశ్రేష్ఠుండు నార్యసేవానురక్తుండును బహుశ్రుతుండును నీతిశాస్త్రకోవిదుండు ననం బ్రసిద్ధుం డితనిభుజబలంబున లంక నిరాతంకం బై యుండు వీని బాణంబుల వజ్రప్రముఖదివ్యాయుధంబులు నిష్ప్రభంబు లైనవి కావున దేవ మీ రివ్వీరునం దధికయత్నంబు సేయునది కార్యం బని చెప్పె నాసమయంబున.

క. మిడుతగమి వాఱుతఱుచున, నుడుమార్గము నిండి పాఱు । నుగ్రాస్త్రములన్
మిడుఁగుఱులు రాలఁ గపులను, సుడివడి వడిఁ బాఱ నేయు । చుం గట్టల్కన్.

క. ఘననేమిఘట్టనధ్వని, వనధిధ్వానంబు నడఁప । వడిఁ జాపజ్యా
నినదంబు దాని లోఁగొన, వనచరబల మతఁడు సొచ్చి । వ్రచ్చెం గడిమిన్.

ఆ. అప్పు డార్పు లెసఁగ । నందఱు నతనిపై, నుక్కు మెఱసి వచ్చి । యూథపతులు
మార్కొనంగ నందు । మైందద్వివిదనీల,శరభకుముదు లద్రి । చరులు గడఁగి.

క. తరులును గిరిశృంగంబులు, నురవడిఁ గొని మీఁద వైవ । నురుభల్లములన్
మురియలు సేయుచు [1]నయ్యు,చ్చరకొడుకు ధనుఃకలావి । శారదుఁ డగుచున్.

క. ఒక్కొక నెఱనారసమున, నెక్కుడువడి వారియురము । లేసి నిలుపుచున్
స్రుక్కించెం గరలాఘవ, మక్కజముగఁ గోలఁ గోల । నందఱు కపులన్. 1025

వ. అట్లు విక్రమించి గర్జించినం బ్లవంగపుంగవులు చేయునది లేక కంఠీరవభైరవారావంబు విన్నకురంగంబుల తెఱంగు నొంది రప్పౌలస్త్యుండును జేర నేతెంచి రఘువరుం గనుంగొని. 1026

మ. శరచాపంబులు గేలఁ బూని రథి నై । సంగ్రామ మర్థించి భూ
వర నీపై నిదె వచ్చినాఁడ మొదలన్ వారాశిపై వాలిపై
ఖరుపై నేసినకోల లేయు మిటఁ జక్కం గమ్ము నాయమ్ము లిం
కొరుపైఁ బాఱవు దేవదానవజయో । ద్యోగాభిమానంబునన్. 1027

—✿ లక్ష్మణుం డతికాయునిఁ జంపుట. ✿—

ఉ. నా విని లక్ష్మణుండు నర । నాథున కడ్డము చొచ్చి నిల్చె రో
షావిలమానసుం డయి కు । లాచలగహ్వరదిగ్దిగంతదం
తావళకర్ణకోటరవి । తానవియద్భరితంబుగా గుణా
రావము సేయుచుం బటుశ । రంబు గరంబున నల్లఁ ద్రిప్పుచున్. 1028

తే. అప్పు డవ్వింటిమ్రోఁతకు । నఖిలరజని,చరులు భీతచేతస్కు లై । సంభ్రమింప
నద్దశాననతనయుఁడు । నరుదుతోఁడి, మెచ్చుమనమునఁ బొడమ సౌ । మిత్త్రిఁ జూచి.

ఉ. పిన్నవు మున్ను గయ్యములు । పెక్కు లెఱుంగవు దివ్యబాణసం

---

1 వారాత్రించరకొడుకు.

పన్నని నన్ను నోర్తు నని బాణములున్ విలుఁ గేలఁ బూని మీ
యన్నకు నడ్డమై నిలిచి తౌ నవు నంతన పంత మెక్క నిన్
మన్నన సేసితిం దొలఁగు మా యతికాయుఁ డెఱుంగు నల్పులన్. 1030

శా. ప్రాణంబుల్ వలతేని రాముదెస సౌభ్రాత్రంబు వోఁబెట్టి నీ
బాణశ్రేణులతోడఁ దూణయుగమున్ బాణాసనంబున్ రణ
క్షోణిం బెట్టి తొలంగు నాపటుశరస్తోమంబు రా కుండ ని
ద్రాణక్రూరభుజంగముం దెలుపుయత్నం బిట్లు నీ కేటికిన్. 1031

శా. కేలం బుంఖమణిప్రభన్ మెఱయఁగాఁ గీలోద్గమాభీలలీ
లాలోలం బయి నీదుప్రాణములు గ్రోలన్ నాలుకల్ గ్రోయుచుం
గాలవ్యాళముఁబోలె నున్నయది చక్రం జూడు నాసాయకం
బాలం బెక్కడ మర్త్యుఁ డెక్కడ భుజాహంకార మిం కేటికిన్. 1032

వ. అనిన విని సక్రోధంబుగా నవ్వి యవ్వీరుం డి ట్లనియె. 1033

క. అధముఁడు దనుఁ దాఁ బొగడిన, నధికుఁడు గాఁ డల్పుభంగి నాత్మశ్లాఘా
విధికిఁ జొరఁ డుత్తముం డ, వ్విధ మెప్పుమిఁ జేయుటను వివేకవిహీనా.

ఆ. విల్లు గేల నుండ వీటిఁ బోయినవట్టి, మాటలందుఁ గలదె మగతనంబు
శస్త్రబలము సూపఁ జాలక వినువాఁడు, లజ్జఁ బొంద రిత్తరజ్జు లేల. 1035

క. ఇదె విలునమ్ములుఁ గొని నీ, యెదురను నిలుచున్నవాఁడ నే విద్యాసం
పద వాసికి నెక్కిన నీ, మదిఁ గలగర్వంబుఁ జూపుమా సర్వంబున్. 1036

ఉ. వంచన నన్యకాంతఁ గొని వచ్చినతుచ్ఛుని మీఁద శాననుం
గొంచెపువానిఁగాఁ దలఁచుకొ మ్మిట నల్పులు లేరు విన్ము న
క్తంచర బాహువిక్రమము గాక శరీరమహత్త్వ మేటి కూ
హించినఁ గొండ యెంత పిడు గెంత నినుం దెగటార్చి పుచ్చెదన్. 1037

ఆ. పక్వతాళఫలముభంగి నీతల గూల్పఁ, బిన్నతనము నీదు పెద్దతనము
నీవ కనియె దిట్లు నీ కేను మృత్యువై, వచ్చినాఁడ ననికి వత్తు గాక. 1038

వ. అని పలుకునమయంబున. 1039

ఉ. కాంచనపుంఖమై వెలుఁగు కాండము మంటలు వాఱ వింట సం
ధించి గరుత్సమీరమున దిక్కులు మ్రోయ నిశాచరుండు ద
ట్టించుచు నల్కతోడ నిగిడించిన దాని వెడందతూపునం
ద్రుంచుచు రాముతమ్ముఁడును దోడన యేసె లలాట మొక్కటన్. 1040

ఆ. రక్కసుండు నిటలరక్తచ్ఛటోద్గమ, మద్భుతావకాశ మగుచు మెఱయ
హరుని వైష్ణవాస్త్రహతి మంట లెగసిన, త్రిపురగోపురంబు తెఱఁగు నొందె.

వ. ఇట్లు విక్రమించిన దశకంఠనందనుండు దశస్యందననందనుం గనుంగొని. 1042

క. విలుకాఁడ వౌదు నన్నుం, జలియింపఁగఁ జేసి తిట్లు శస్త్రప్రౌఢిం

గలఁగి తొలంగక నాతో, [1]నిలిచి రణము సేసినపుడ నిను నే మెత్తున్. 1043

తే. అనుచు నొక్కటియును మూఁడు నైదు నేడు, గాన నేకసాయకములు ఘనపథమ్ము
నిండ నిగిడించె ఘర్మప్రచండకిరణు, కిరణజాలప్రసారవిస్ఫురణ మమర. 1044

వ. అవియు నవ్వీరుం డర్ధచంద్రాస్త్రంబులం ద్రుంచిన. 1045

క. కనలి నిశాచరుఁడు మహా, శనికల్పం బగుచు వెలుఁగు శర మొక్కటి వే
కొని బలుతెగఁ బెన్నురమునఁ, జొనిపి సుమిత్రాతనూజు స్రుక్కం జేసెన్.

తే. బాణహతి నించుకయ డిల్లపాటు గలిగి, తోనతిరమైనధైర్యంబుతోడఁ బొలిచి
తొరఁగునెత్తుటనొడలెల్లఁ దోఁగనట్లు, [2]నెఱనునోఁగొన్నయక్కోలఁ బెఱికివైచి.

శా. నిండం గీలలు గ్రమ్మ రాఁ గొమరుఁ డాగ్నేయాస్త్రి ముద్దండదో
ర్దండాటోపము సూపఁ జండతరకోదండప్రకాండంబుఁ జే
ర్పం డంకారభయంకరాయతధనుర్జ్యావల్లి సంధించెఁ బ్ర
హ్మాండం బెల్ల వెలుంగ ఘోరముగ రౌద్రాస్త్రంబుఁ బౌలస్త్యుఁడున్. 1048

చ. ధనువుల సిట్లు బాణములు దారుణలీల నమర్చి బద్దెగల్
గొని నిగిడింప రెండుఁ బ్రతికూలగతిం గులిశద్వయంబుచా
డ్పునఁ బఱతెంచి మంటలు మిడుంగుఱులుం జెదరంగఁ దాఁకి వే
పొనుపడి భస్మమై పొలిసి పోయెఁ బరస్పరతుల్యశక్తులన్. 1049

క. దోషాచరుఁ డప్పుడు పై, నైషికబాణంబు వఱప నైంద్రాస్త్రమునన్
రోషాకులుఁ డగుచు మహా, భీషణగతి లక్ష్మణుండు పెలుచం ద్రుంచెన్. 1050

శా. ఆయేటుం దనకోలపాటుఁ గని యామ్యాస్త్రంబు సంధించి వాఁ
డేయం గ్రమ్మఱ నమ్మహాభుజుఁడు లో నేపారుకోపంబుతో
వాయవ్యాస్త్రముచేత దాని నడుమన్ వారించుచుం గప్పె వి
లోక్మియం బెల్లగుచిత్తజల్లుగతిగాఁ గ్రొవ్వాఁడిబాణంబులన్. 1051

ఆ. అవియు వానిదివ్యకవచంబుపైఁ బడి, బిట్టు మొనలు దునియ మిట్టిపడిన
మఱియు నలుక నేసె నెఱనారసములను, గంకటమున కవియుఁగాక చెదరె.

వ. అట్లు కవచంబు భేదింపం జాలక విస్మితుం డగుచుండ వాయుదేవుండు సనుదెం
చి యిది యనన్యాస్త్రభేద్యంబు బ్రహ్మాస్త్రప్రయోగంబున వీని వధియింతు గా
కనుచు నుపదేశించి చనియె నంత నాసుమిత్రాపుత్త్రుండును. 1053

క. బ్రహ్మకు డాక న్నదరఁగ, బ్రహ్మాండము ప్రభలు నిండ బలుపుట్ట మహా
జిహ్మగము వెడలుగతి నా, బ్రహ్మాస్త్రముఁ దూణిఁ దిగిచి పటువేగమునన్.

చ. నిరతముగాఁగ వింటఁ దొడి నిండు దెగన్ వడి నేయ నమ్మహా
శర మెడమాఱుసేయునిషుశక్తిగదాదులఁ గాల్చుచున్ భయం
కరగతిఁ బాఱి రక్కసునికంఠము ద్రుంచెను మేరుశృంగము

1 జలిపి రణము నిలిచినపుడ ♦ చాలఁగ మెత్తున్. 2 నెఱఁకు లోఁగొన్న.

న్దారయుపసిండిబొమ్మికముకతో డిశిరంబు వసుంధరం బడన్. 1055

వ. ఇట్లతికాయుండు గూలినం బ్లవంగపుంగవులు సిద్ధచారణాదులు నుచితవాక్యంబుల సౌమిత్రిం గొనియాడి రతం డరుదెంచి యన్నచరణంబులకుం బ్రణమిల్లిన నమ్మహాత్ముండు గాఢాలింగనపూర్వకంబుగా నమ్మునిఁ గారవించె నంత హతశేషులయిన దోషాచరులు విఱిగి పాఱి లంకఁ జొచ్చి సమరవృత్తాంతం బెఱింగించిన రావణుండు శోకమూర్ఛితుం డై కొండొకదడవునకు బాష్పాకులలోచనుం డగుచు మంత్రులం గనుంగొని. 1056

క. కదనంబున ధూమ్రాక్షుండు, మొదలుగఁ గలరాక్షసో § త్తములు శస్త్రకళా
విదు లహితులచేతం బొలి,సెదరే యిటు పోయి పోయి § సేనలతోడన్. 1057

ఉ. నాసుతుఁ డింద్రజిత్తు కద § నంబునఁ బన్నగపాశబద్ధులం
జేసిన నిర్జరాదులకుఁ § జెల్లదు వీడ్వడ వట్టికట్టులుం
బాసి పరాక్రమించెదరు § పంక్తిరథాత్మజు లింక వీరితో
నీ సొనరించువీరవరు § నెవ్వనిఁ గాన జగత్త్రయంబునన్. 1058

తే. మున్ను నాదాడి కెప్పుడు § మూసియుండు, దివిజపురివాకి లిప్పుడు § దెఱచినారు
లంక ఘటితకవాటమై § పొంక మడఁగి, యుండ రిపు లిట్టు లుండ నే § నున్నవాఁడ.

క. నడు రేయి సంజవడున,ప్పుడు వేగడు వేళఁ జొచ్చి § పోటునకు రిపుల్
గడఁగుదురు మీరు నాయిత,పడి యుండుం డెల్లవారు § బలములతోడన్.

వ. అని పలికి యంతఃపురంబునకుం జని చింతాకులమానసుం డై నిట్టూర్పు నిగిడించిన మేఘనాదుండు తండ్రి కి ట్లనియె. 1061

ఉ. ప్రాకృతునట్లు నీవు ధృతి § పట్టక ప్రాభవ మెల్లఁ దూలఁగా
శోకముఁ బొందె దాలముల § శూరులు చచ్చుట లింత వింతలే
నీకొడు కింద్రజిత్తు రజ § నీచరనాయక దివ్యసాయకా
నీకముతోడ వీఁడె పగ § నీఁగఁ గలండు విచార మేటికిన్. 1062

తే. దివిజదనుజయక్షాదులఁ § దృణముసేయు,నాశరాగ్నులు సైఁప వా § నరులు నరులు
నెంతవా రింతఁ జింతింప § వింక నైన, రాజధర్మంబు పరికింపు § రాక్షసేంద్ర.

—✿ ఇంద్రజిత్తురెండవయుద్ధము. ✿—

క. అని నేఁడు దాశరథులను, వనచరసైన్యంబుఁ గూల్చి § వచ్చెద సంక్రం
దనముఖ్యులు వెను కైనను, విను నాదుప్రతిజ్ఞ యనుచు § వీడ్కొని కడిమిన్.

వ. చతురంగబలసమేతుం డై ధవళచ్ఛత్రచామరంబులు మెఱయ శంఖభేరీమృదంగాదితూర్యరవంబులు భూనభోంతరాళంబు నిండం బ్రచండగతి లంకానగరంబు వెడలి సమరభూమి నుచితప్రదేశంబునం దేరు డిగ్గి తనచుట్టును గరితురగాది సైన్యంబుల నుండ నియోగించి యగ్నిప్రతిష్ఠాపనంబు సేసి మంత్రతంత్రకలాపంబులు నెఱయ మెఱయ విహితప్రకారంబున. 1065

క. శరములు నెత్తురుచీరలు, శరపత్త్రావళులుఁ దాడిసమిధలు నసితో
మరపరిఘాదులు వేల్వఁగ, నరుదుగ మండుచుఁ బ్రదక్షిణార్చులతోడన్. 1066
ఉ. ఆహుతు లగ్ని యందుకొన నచ్చుపునల్లని మేఁకపోతుఁ బూ
ర్ణాహుతి సేసి బ్రాహ్మ మగు నస్త్రవరేణ్యము నిష్ఠతోడ నా
వాహనచేసి చాపశరవర్గరథాన్వితుఁ డై నతన్ను నం
దాహుతిగాఁ దలంచుకొని యాహవకేళికి నుత్సహించుచున్. 1067
చ. రథసహితం బదృశ్య మయి రాక్షసరాజసుతుండు తారకా
పథమును బొంద శూలములుఁ బ్రాసములుం బరిఘంబులుం బర
శ్వథములు భిండివాలములు శక్తులు లోనగునాయుధంబులం
బృథురుచు లారఁ దాఁకి రతిభీమగతిం గపిసేన రక్కసుల్. 1068
ఆ. తరులు గిరులుఁ గొంచు హరులుఁ గడంగిన, నధికతుములసమర మయ్యె నపుడు
మింటితుదనడంగి మేఘనాదుండును, ఘోరబాణవృష్టి గురియఁ దొడఁగె.
క. గిరు లశనిహతిం గూలిన, కరణిం బొరి నతనిచండకాండాహతి వి
స్వరముగ నాపోవుచుఁ గూ, లిరి భూభాగం బద్రువ బలీముఖవీరుల్. 1070
చ. మఱియును బై పయిం బఱపుమార్గణవర్గము లంబరంబునన్
గిఱిగొనుచుం బ్రచండగతిఁ గీలలు వాఱఁగ వచ్చి వక్షముల్
దెఱపులు సేయుచున్ మెడలు ద్రెంచుచుఁ బొట్టలు సించుచుం దొడ
ల్వెఱుచుచు మస్తకంబు [1]లగలించుచు నిట్లు వధింపఁ జొచ్చినన్. 1071
క. నానాభంగుల మెఱయుచు, వానరయూథపులు వృక్షవర్గము రక్ష
స్సేనపయిఁ గురియ నలుఁగుల, వానఁ గలంచెం బ్లవంగవాహిని నెల్లన్. 1072
వ. అప్పుడు సుగ్రీవాంగదగంధమాదనజాంబవదాంజనేయసుషేణమైందద్వివిదగజగవయగవాక్షకుముదాక్షకుముద హరిరోమ కేసరి వేగదర్శి విద్యుద్దంష్ట్రసూర్యప్రభదధిముఖజ్యోతిర్ముఖప్రముఖు లైనబలీముఖవీరుల నభిమంత్రితగదాశూలప్రాసాదిప్రహరణంబులఁ దూలనేయుచుఁ దరణికిరణసంకాశంబు లగుమహాశుగంబులఁ దమ్ముఁ గప్పి నొప్పింపఁ దదీయశరవేగంబు సహింప కచ్చెరు వందుచు రఘువరుండు లక్ష్మణుం గనుంగొని నేఁడు శత్రుండు బ్రహ్మాస్త్రంబు నాశ్రయించుటం జేసి యెవ్వరికి నజయ్యుం డయ్యె నయ్యస్త్రంబు మనకు మాననీయం బగుంగాక యని యుపదేశించుచు. 1073
చ. కడిమి నతండు బ్రహ్మవరగర్వమునం బొడలేక మింటిలో
నడఁగి విచిత్రవేగమున నాశుగజాలము లంతకంతకున్
జడిగొనఁ జేయుచుం బ్లవగసైన్యము దైన్యము నొంద నీగతిం
గడపెడు నే రణాంగణము గ్రిక్కిఱియం బడి రెల్లవీరులున్. 1074

1. లు దళించుచు.

సీ. అని కడుఁ జింతింప నతఁడు వెండియు గంధ,మాదను ముయ్యాఱు మార్గణముల
వృషభనీలాంగద ద్వివిదసుగ్రీవుల, ముప్పదేనేసియ మ్ముల మహోగ్ర
శరములఁ బదిటను జాంబవంతుని మైందు, బాణసప్తతి నస్త్రపంచకమున
[1]గజునిఁ దొమ్మిదిసాయకమ్ముల నలు నేసి, పటుశిలీముఖపరంపరల దెసలు
నాకసంబు నిండ నందంద పఱపుచు, యూథపతుల నెల్ల నుర్విఁ గూల్చి
సకలభూతతతులఁ జండాట్టహాసంబు, చేసి చేసి బెదరఁ జేసి చేసి. 1075

చ. ఉఱుముచుఁ గాలమేఘము మహోగ్రతగాశనిపాతఘోర మై
మెఱయు తెఱంగు దోఁప నట మింటఁ బొరింబొరిఁ జాపటంకృతుల్
గిఱిగొనుచుండ నద్దెసలఁ గీలలు వాఱుశరంబు లేసి క
న్దెఱవనిమూర్ఛ గాఁగ జగతిం బడనేసె నృపాలసూనులన్. 1076

వ. ఇట్లు విక్రమించి మేఘనాదుండు సింహనాదంబు సేయుచు లంకకుం జనిన బ్ర
హ్మాస్త్రమంత్రజపంబున నస్త్రపాతంబునకుం దప్పినవిభీషణుండు దదాచరణశర
ణుం డైనహనుమంతుం గనుంగొని. 1077

చ. పడిరి విరోధిచేత నిటు పార్థివసూనులు సేన లన్నియున్
మడిసెఁ బ్లవంగయూథపులు మందున కొక్కఁడు లేఁడు సూడఁగాఁ
బొడవడకుండ నుగ్రగతి భూస్థలిఁ గూలిరి జాంబవంతుఁ డె
య్యెడఁ బడినాఁడొ కార్య మతఁ డెల్లదియుం గనుఁ జావకుండినన్. 1078

చ. ఇఱుముకొనం దొడంగె దెస లేచినచీఁకటి నంచుఁ జేతులం
గొఱవులు పట్టి క్రుమ్మరుచుఁ గొండొకప్రాణము లున్న బాణముల్
వెఱుకుచుఁ బెంట లై పడినకపీనుఁగులం గలయంగఁ జూచుచున్
నెఱఁకులఁ జండకాండములు నిండినయూథపుఁ గాంచి రొక్కెడన్. 1079

క. కని కదిసి విభీషణుఁ డి, ట్లనియె విభీషణుఁడ నేన జాత్మజ ప్రాణం
బున నున్నాఁడవె మనవా, రనిఁ గూలిరి మేఘనాదునమ్ములవానన్. 1080

చ. అఱువదియేడుకోటు లరయన్ సురసంభవు లైనయూథపుల్
నఱు మయి రన్యజాతులు రణంబునకుం గలవీరు లెంద ఱం
దఱుఁ బడి రమ్మహాబలుఁడు దత్తవరుం డని బ్రహ్మవాక్యమున్
గుఱిచి విసంజ్ఞ నొందిరి రఘుక్షితినాథులు నేమి సెప్పుదున్. 1081

వ. అనిన విని యెట్టకేలకు నెలుంగు దెచ్చుకొని రక్షోవీర నిన్నెలుంగున నెఱింగితిం
గన్ను లమ్ములుగొనుటం దెఱవరాదు హనుమంతుండు బ్రదికెనో యే మయ్యె
నో చెప్పవే యతనిసేమం బనవుడు నప్పౌలస్త్యుండు. 1082

క. ధరణీనాయకు లుండఁగ, హరిపతి సుగ్రీవుఁ డుండ నంగదముఖ్యుల్
తరుచరు లనేకు లుండఁగఁ, గరువలిసుతు నడుగ నేమికారణ మార్యా. 1083

---

1. 'దొమ్మిదిబలుసాయకమ్ముల నలు నేసి' అ. ప్ర.

వ. అనిన జాంబవంతుం డిట్లనియె. 1084

చ. రజనిచరేంద్రు కయ్యమున రావణనందనుబాణవృష్టి న
క్కజముగ నందఱుం దెగినఁ గ్రమ్మఱఁ బ్రాణము లెత్తు నంజనా
త్మజుఁ డతఁ డొక్కఁడుం గలుగఁ దక్కినవీరులతల్లు లెల్ల సు
ప్రజలు నజీవులున్ మృతులు భానుసుతాదు లతండు దప్పినన్. 1085

వ. అని పలుక నాంజనేయుండు గోత్రనామంబులు సెప్పి నమస్కరించుటయు నభి
నందించుచుఁ దన్నుఁ బునర్జాతుంగాఁ దలంచుకొని జాంబవంతుం డిట్లనియె.

శా. తండ్రింబోలెఁ జరించు నెవ్వఁడు విశుద్ధఖ్యాతి వంశోత్తరుం
డం ద్రాపుణ్యుని భూతకోటులకు నట్లాధార మై యున్కి మీ
తండ్రిం బంకజసంభవాదులు జగత్ప్రాణుండు నా రే మముం
దండ్రీ యెత్తుదు గాక నీవును విభుల్ దక్కెవ్వ రిక్కార్తికిన్. 1087

క. క్రిక్కిఱియ సమరతలమున, నిక్కయివడిఁ బడినమమ్ము నెప్పటి వడయం
దక్కినవెర వెద్దియు లే, దొక్కఁడు దివ్యౌషధప్రయోగము దక్కన్. 1088

క. వాయుసుత మేఘనాదుని, సాయకములఁ దెగినకపుల సప్రాణుల భూ
నాయకసుతులను బ్రదుకం, జేయం గొనివత్తుగాక సిద్ధౌషధముల్. 1089

వ. తదీయమార్గంబు విను మిక్కడలి గడచి చక్క నుత్తరాభిముఖుండవై చనం జన
హిమవంతం బక్కొండ కాకడ బహుకూటశోభితం బగు హేమకూటం బన్న
గంబున కవుల ఋషభాచలంబు దాని కాదిక్కున మేగు వాగ్గ్రావగ్రామణి కద్దెసఁ
గైలాసం బాశిఖరికులశేఖరంబున కట నధికదూరంబున శృంగవంతం బగ్గిరి కుత్త
రోత్తరంబులై నీలశ్వేతకనకాకరంబు లనుశైలంబులు నుత్తరలవణసముద్రంబు
ను శాకద్వీపంబును క్షీరసాగరంబును బొలుచు వానిం గ్రమంబున నతిక్రమించి.

ఉ. సంద్రము దుగ్ధబిందువులు సల్లెడునుత్తరతీరభూస్థలిం
జంద్రనగంబు ద్రోణగిరిసందున నొప్పు మహోదయాద్రి యం
దింద్రునియాజ్ఞఁ బెం పెసఁగు నెట్టనిపువ్వులఁ బచ్చపండులం
జంద్రమరీచులం దెగడుచల్లనియాకుల నోలి నోషధుల్. 1091

వ. అవియు నమ్మహీధరంబు దక్షిణశృంగంబున విశల్యకరణియు సంధానకరణియు
సావర్ణ్యకరణియు సంజీవకరణియు నన నాలుగుదెఱంగు లై వెలుంగు మఱియు
నొక్కవిశేషం బెఱింగించెద నాకర్ణింపుము. 1092

ఉ. ఈరజనీచరేంద్రుపురి కేఁబదిలక్షలయోజనంబులం
దార లధిత్యకాతరువితానలతాంతములో యనంగఁ బెం
పారుచు నుండు నయ్యచలమందుల మందులు రాత్రి వేళలం
దారయ శక్తిమంతము లహస్సమయంబుల శక్తిహీనముల్. 1093

క. కావున నీ వీరాతిరి, వేవెడునీలోనఁ బోయి వెస నౌషధముల్

దేవలయుఁ బోయి రమ్మని, దీవించుచు వీడుకొలుపఁ దిర మగు వేడ్కన్.

—✿ హనుమంతుండు సంజీవనిఁ దెచ్చుట. ✿—

క. వే చని చేయుదు నిప్పని, కేచింతయు నేటి కనుచు నేతెంచి నట
ద్వీచీసంఘట్టనమున, వాచాలం బైనలవణవారిధిచెంతన్. 1095

క. అమరుసువేలము గని వేగమ యాగిరి యెక్కి రాముకార్యము నిర్వి
ఘ్నముగం జేయం గృపసేయుము భూధర నాకు ననుచు నుత్సాహమునన్.

ఉ. పుట్టినవిక్రమస్ఫురణఁ బొంగినమే నతిఘోరభంగికిం
[1]బట్టుగ నేపుమై నిలిచి బాహులు సాఁచి మహాట్టహాసనం
ఘట్టన లంక గ్రక్కదలఁ గాఁ గపివీరుఁడు దాఁటె [2]దాఁటునన్
మెట్టినకొండ గ్రుంగఁబడి మేదిని బీఁటలువాఱ మింటికిన్. 1097

క. వడి దాఁటుమేనిగాలిం, గడలెత్తి పయోధి మ్రోయఁగా మేఘంబుల్
సుడిగొనుచుఁ జెదరి దిక్కులు, గడవఁ బఱవం బ్రచండగతి నటు చనుచున్.

చ. కలధౌతాద్రితటాంతరిక్షమునఁ జక్కం బాదముల్ మీఁదుగాఁ
దలక్రిందై కరపద్మముల్ నుదుట నంగదం బొంద జేపెట్టుచున్
లలి నాశంకరుశైలముం గడచి [3]బాలస్వేద మాస్యంబుపై
వలియం గ్రమ్మఁగఁ గ్రమ్మఱం దిరిగి పోవం బోవఁగా ముందటన్. 1099

మ. అమృతాంశుద్యుతిజాలశీతలవికీర్ణాంభఃకణస్యందమై
చెమటార్పన్ వలిగాలి దాఁగ నెదురన్ క్షీరాబ్ధిఁ గాంచెన్ నగో
త్తమమంథక్షుభితాంతరంగము దరద్దైత్యారిశయ్యాభుజం
గము నుత్తుంగతరంగముం గృతవియద్గంగాపరిష్వంగమున్. 1100

క. కని యాజలధికి మ్రొక్కుచుఁ, జని యుత్తరతీరభూమి సరి మూఁడద్రుల్
ఘనవీథి దాఁకి యుండఁగ, వినువీథిం జేర నరిగి వికసితముఖుఁడై. 1101

క. కెలఁకులఁ జెన్నగునీనగములు చంద్రద్రోణశైలములు మధ్యమునం
బొలుచు నిది యౌషధాచల, మలఘుతరద్యుతుల వెలుఁగు నవి యాతీఁగల్.

క. అనుచు నగోపరిభాగంబునకుం జనుదెంచి వాయుపుత్రుం డచటన్
మును వెలిఁగెడునాలతికలు, కనుఁగవకుం దోఁపకున్నఁ గడు విస్మితుఁడై.

సీ. కొండొక చింతించి కొండతో నిట్లను, హనుమంతుఁ డనువాఁడ నఖిలలోక
[4]కంటకుఁ డగుదశకంఠుని దెగటార్చ, నాలంకపై దొర లట్లు విడిసి
సంగరక్రీడల శత్రువీరులచేతఁ, బోటుఁ బడి తూలి పుడమిఁ బడిన
వారి నందఱఁ దేర్ప వలసినమందులు, నీయందుఁ గలుగుట నిక్క మెఱిఁగి
వచ్చినాఁడ నింక వంచన యేటికి, నెలమి నౌషధంబు లిత్తుగాక

1. బట్టగుమూఁపునై నిలిచి. 2. దాపునన్ మెట్టిన. 3. ఫాలస్వేద.
4. కంటకు దశకంఠుఁ గడతేర్ప లంకపై, విడిసిన యారఘువీరుబంట, సంగర.

రాజవృషభుఁ డై నరాముని కార్యము, పేక్షణీయమే నగేంద్ర నీకు. 1104

క. ప్రాలేయాద్రియు మేరువుఁ, గైలాసముఁ జూడ కేను గార్యాతురతన్
శైలోత్తమ వచ్చితి నీ,పాలికి నన్నునుపు మనినఁ బటురోషమునన్. 1105

క. ఏమీ మందులు గొనిపో,నా మర్కట నీవు వచ్చినాఁడవు [1]నగితిన్
బో మహి నీ వెవ్వఁడవు, రాముం డన నెవ్వఁ డేల రాముఁడు నాకున్.

క. నాకనివాసులు నింద్రుఁడు, నాకడఁ బదిలంబు చేసినమహౌషధముల్
మీ కేటికి దొరకొను నివి, నీ కిచ్చుటకంటె నాకు నేరము గలదే. 1107

క. లాఁతిఁ గని యిచటిక్రోఁతులు, [2]కూఁత లిడున్ నిలువవలదు కూయక పోపో
క్రోఁతులకుఁ గాయొ పంపో, బ్రాఁతిగ నాతేనె పెఱయొ పరమౌషధముల్.

వ. అనిన విని కోపాటోపంబున నట్టహాసంబు చేసి. 1109

క. ఓరి కఠినాత్మ నన్ను వి,చారింపవు నీవు రామచంద్రు నెఱుంగన్
మేరువవో హిమగిరివో, గౌరీపతినిలయ మైనకైలాసమవో. 1110

క. దిట్టతనంబున గర్వ, మ్మిట్టుండఁగ నిన్నుఁ బెఱికి దేఁ గొని పోదుం
బెట్టెదు రఘుపతిముందటఁ, బెట్టిన నెఱిఁగెదవు గాక ప్రియమున రామున్.

చ. అనుచు నుదగ్రసాను వగు నన్నగ మాయతబాహుశాఖలం
బెనఁగొనఁ బట్టి లావుమెయిఁ బెట్టినపాదము లూఁది మూఁపు లే
పున నెగయించి ఘోరగతిఁ బొంగినవాలము మీఁది కెత్తి మ్రోఁ
గినబలదర్ప మొప్పఁ బెఱికెం బృథివీస్థలి వ్రయ్య నయ్యెడన్. 1112

సీ. కనుఁగొని ముందటఁ గాపున్న గంధర్వు, లాయుధపాణు లై యలుకతోడ
నోరోరి వానర యోటలేకీ విల్లు, దివిజనాయకునాజ్ఞ ధిక్కరించి
క్రొవ్వున నిక్కొండఁ గొనిపోవుచున్నాఁడ, వెట పోవవచ్చు మా యెదుర నీకు
ననుచు నొక్కుమ్మడి నందంద దిక్కులు, పగులంగ నార్చుచు బరవసమున
వచ్చి తాఁకిరి తాఁకినవారి నచటఁ, గడిమిఁ దెగటార్ప నొల్లక కాలపాశ
తులితవాలమారుతమునఁ దూలఁ దోలె, నల్పతరతూలికలభంగి ననిలసుతుఁడు.

ఉ. అప్పుడు దోఁచునోషధుల నద్రి వెలుంగుచు వేయిధారలన్
వి ప్పగుచక్ర మై మెఱయ వెన్నునికై వడి నేఁగుదేరఁగాఁ
దప్పక చూచి రావణివిదారణదారుణబాణవృష్టికిం
దప్పినవానరుల్ దెసలు తల్లడిలం గడువీఁక నార్చుచున్. 1114

క. ఆహవభూమి నిశాచర,దేహంబులు వెదకి వెదకి తెచ్చి మహోగ్ర
గ్రాహములు మ్రింగ బాహుబ,లాహంకృతి వీచివైచి రంబుధిలోనన్. 1115

క. ఆలోన సముద్రంబు ను,వేలాద్రియుఁ గడచి వచ్చి వెరవున డించెన్
లీలాలసగతి నతఁ డా, శైలము గపిసేననడుమ సన్నుతు లెసఁగన్. 1116

1. గాఁ బో వీవహి. 2. లిడం కూఁత వ్రేలవలదు.

వ. ఇట్లు మహౌషధంబులు దెచ్చి మూర్ఛల మునింగియున్న యన్న రేంద్రనందను
లకు సుగ్రీవాదులకు నాంజనేయుండు నమస్కరించె నాసమయంబున. 1117

చ. మెలఁగెడునౌషధానిలము § మెల్లనిసోఁకున మర్మసంధులన్
బలువిడిఁ గొన్నశస్త్రములఁ § బాసి శరీరము లొప్పఁ బ్రాణము
ల్నెలకొని కాలు సేయి గద § లించుచు నూర్పులు పుచ్చి లోచనో
త్పలములు విచ్చి చూచి రొగిఁ § బర్విసమూర్ఛలు దేఱి రాఘవుల్. 1118

తే. తరుచరావలియు విశల్య § కరణివలన, నెఱఁకులాడినయలుఁగులు § పెఱికిపోయి
తుడిచినట్టుల గంట్లును § నడఁగి మేని,గనియ లన్నియు సంధాన § కరణి నదికి.

క. సావర్ణ్యకరణి నమ్మ్యె,పావనతనుకాంతు లెసఁగఁ § బ్రాణంబులు సం
జీవనిచే నెలకొన ని,ద్రావస్థలఁ బాసినట్టు § లమరెం జూడన్. 1120

సీ. అప్పుడు సుగ్రీవుఁ § డాదిగా నగచరు, లినసుధాంశులభంగి § నెసఁగి వెలుఁగు
పార్థివసుతులకుఁ § బ్రణమిల్లి హనుమంతుఁ, గొనియాడి రా రాజ § కులవిభుండు
పవననందనుఁ జూచి § పాకశాసనునాజ్ఞ, నెమ్మితో మనకు మ § న్నింప వలయు
నీకొండఁ దొంటిచో § నిడిరమ్ము నావుడు, వెస నాతఁ డట్ల కా § వించి వచ్చె
నంత నుదయాద్రిమీఁదికి § నరుగుదెంచె, దాశరథులముఖారవిం § దంబు లలరఁ
గపులు మగుడఁ బ్రాణంబులు § గలిగి వెలుఁగు, కడఁకఁ జూడ నే తెంచిన § కరణిఁ దరణి.

చ. నగచరనాథుఁ డంత రఘు § నాథుఁ గనుంగొని కుంభకర్ణుఁ డా
దిగఁ గలవీరు లెల్లఁ గడ § తేఱి రనేకులు శూరశూన్య మీ
నగరము లంక నింకఁ గద § నం బనుమాటలు సిక్క నేగతిన్
మొగియఁడు పంక్తికంఠుఁడు స § ముద్ధతిఁ బెంపఱి యుద్ధకేళికిన్. 1022

ఆ. కాన నేఁటిరాత్రి § గాకుత్స్థకులవీర, కపుల నెల్ల లంక § గాల్పఁ బనుపు
మనిన నానరేంద్రుఁ § డట్ల నియోగించె, సకలవృక్షచరుల § సమ్మదమున. 1023

ఉ. అంత నిశాచరేంద్రపుర § మంతయుఁ గాల్పఁ బ్లవంగవీరు ల
త్యంతకుతూహలంబున ది § నాంతము గోరఁగ నంతరిక్షగో
ళాంతరవీథి శోభిలుచు § నంబుజబంధుఁడు వారుణాంబుధి
ప్రాంతము సేరె జక్కవలు § పశ్చిమభాగము సూడ నోడఁగన్. 1124

ఆ. అట్లు సేరి యంత § కంతకు నరుణిమం, బెసఁగ నస్తశిఖరి § కెరఁగి క్రుంకె
నింక మంట లడరు § లంక నిట్లనుభంగిఁ, బరఁగె సంజకెంపు § పశ్చిమమున.

క. ఘనముగ సంధ్యారాగము, నినుపార నిషిద్ధవేళ § నిద్దురవోవం
గని కమలంబుల నగువిధ,మునఁగుముదములొయ్యనొయ్య § మూతులువిచ్చెన్.

క. దిక్కాంతలు గాటుకఁ గదుఁ, బిక్కటిలం గరవటమునఁ § బెట్టినగతి నీ
ది క్కాది క్కనకుండఁగ, నక్కజ మగునంధకార § మఖిలముఁ గప్పెన్. 1127

వ. ఇత్తెఱంగున రోదోంతరంబు నిరంతరధ్వాంతం బగుటయుఁ గనుంగొని. 1128

—✿ వానరులు లంకఁ గాల్చుట. ✿—

క. ఏపునఁ గొఱవులు గొని లం,కాపురగోపురము లెల్లఁ గపులుం గోపా
టోపమునఁ గదిసి యక్కడఁ, గాపున్ననిశాటకోటిఁ గడతేర్చి వడిన్. 1129

క. తలుపులు తుత్తునియలుగా, బలువిడిఁ బడఁదాఁటి చొచ్చి పటువేగమునం
బెలుకుఱఁ బట్టి వధించిరి, తల లూడఁగఁ బాఱ నెగిచి దౌవారికులన్. 1130

చ. అదటునఁ గోట సొచ్చి కపు లార్చుచుఁ జిచ్చులు వైచి రెల్లచో
నడ రథశాలలం గవిసె నగ్నులు ఘోటకశాల లెల్లఁ బె
న్నదరులు దంతిశాల లటు లాకస మంటినమంట లాపగల్
గదిసెను ధాన్యశాలలను గర్వ మడంగిరి పో నిశాచరుల్. 1131

క. పొగలుచు మిడుఁగుఱు లెగయఁగఁ, బొగలు నభోంతరము నిండ భూరిజ్వాలల్
దెగిపడి దరికొనఁగ భుగుల్, భుగు లనుచుం గాలఁజొచ్చెఁ బురిమందిరముల్.

ఉ. ఇంక బలీముఖుల్ బలసి రెక్కడిరావణుఁ డేటిలంక పొం
డింకెను మేఘనాదునకు నీహనుమంటలతోఁడిచిచ్చు ల
భ్రంకషశాతకుంభశిఖరం బగుమోసలఁ గంటి రెట్లు నా
వంకఁ జరింప దగ్ని యవి వారి విభీషణుపుణ్యగేహముల్. 1133

ఉ. [1]శ్రీనుతమూర్తి యైనరఘుశేఖరు తేజముఁబోలెఁ బర్వుచున్
భానుసహస్రమండలవిభాసిసముగ్రతరప్రకాశుఁ డై
మానుగ మింటితో నొఱయుమంటలు దిక్కులఁ గ్రమ్మ నుగ్రవై
శ్వానరుఁ డేపుతో నెసఁగె వానరరోషసముత్థుఁడో యనన్. 1134

మ. పొగ లెచ్చె న్నెగయుం గృశానుఁ డచటన్ భూవార్చి యై మండు మా
నుగ భీతిల్లినవాఁడపోలెఁ [2]గదియు న్మున్వారివాహాంగ మై
తగ వూహింపక నాశహేతు వగుధూర్తవ్రాత మాత్మీయహా
నిగ వర్తించునకాదె లోలుఁడు జగన్నింద్యుం డగుం జూడఁగన్. 1135

క. వితతాగ్నిఁ గరఁగి పిండీ,కృతము లయినచారుకనకగేహంబులు వి
శ్రుతహాటకగిరితటవి,చ్యుతఘనతరశిలలభంగిఁ జూడఁగ నొప్పెన్. 1136

మ. కనదభ్రంకషతుంగసౌధములపైఁ గాంతాసమేతంబుగాఁ
దనివోవన్ సురతోపభోగముల నిద్రాపారవశ్యంబుఁ బొం
దినదైత్యేంద్రులు మ్రగ్గ నగ్ని వికసద్దీప్తోష్మలుం డై వెసం
గనలెన్ రామునివాలిచందమున లంకాత్రాససంపాది యై. 1137

సీ. ప్రళయకాలమునాఁడు బలువేదిమేరువు, బహుభంగి వ్రక్కలై పడియెనొక్కొ
సంవర్తసంభ్రాంతజలదముక్తంబులై, మెఱుపులు గిఱిగొని మెఱసె నొక్కొ

---

1 ఈఘట్టమువఱకు హులిక్కభాస్కరకవివిరచితము. ఇదిమొదలు కడవఱకు వేదగిరినాయనిం గారిప్రేరణమున నయ్యలార్యుఁడు రచియించినది. 2 వడి మున్ను వారివాహాంగమై, తగ వూహింపఁగ.

భర్గలలాటంబుఁ బాసి కృశానుండు, చదల నుద్ధతితోడఁ బొదలె నొక్కొ
సలిలంబు ద్రావవే సతిబాడబము వచ్చి, పురవరం బురవడిఁ బొదివె నొక్కొ
యింక నీచిచ్చుబారి కేవంక నొదుఁగ, వచ్చు నెక్కడ వెరవుతోఁ జొచ్చువార
మనుచు నక్కడనక్కడ నసురు లెల్ల, దిక్కు గానక తమలోనఁ దిరుగఁబడఁగ.

మ. శరదభ్రంబులతోడ సాటి యగుప్రాసాదంబులున్ హేమసుం
దరగేహంబులు రత్నరాజియుతనూత్నస్తంభసంభారగో
పురముల్ మండపచైత్యముల్ ధనగృహంబుల్ దుర్గమాట్టాలకో
త్కరముల్ గాలి మహీస్థలిం బడియె నుగ్రం బైనయాచిచ్చునన్. 1139

సీ. ఘనసారచందనకస్తూరికాగురు, కుంకుమాదులు గాలెఁ గొలఁది మిగుల
వజ్రవైదూర్యప్రవాళముక్తాపద్మ, రాగమహానీలరాసు లగలె
వెలలు సేయఁగరానివివిధచీనాంశుక, చిత్రాంబరాదులచెలువు దీఱె
సొలవక ము న్నున్నసొమ్ములతోడన, భాండగేహంబులు భస్మ మయ్యె
విపులధాన్యగృహంబులు[1]వెలయు నెఱిన, పూర్వవస్తునిచయములపొలుపుగనలె
సుభటవర్మంబులొక్కటసొబగుమాలెఁ, గరటితురగేంద్రరాజిపక్కెరలు మ్ర

క. అసిముద్గరకుంతశరే, ష్వసనపరశ్వథగదామహాతోమరప [గ్గె.
ట్టిసములు గాలెను దైత్యులు, వస మఱి వగనొంది పొగిలి వనరుచు నుండన్.

క. వదలక పెనుఁబొగ కన్నులఁ, బొదివినఁ జీకాకుపడుచుఁ బొగులుచు శోకా
స్పదులై ముందఱఁ గానక, యుదితాగ్నికి శలభవృత్తి నొందిరి దైత్యుల్. 1142

సీ. సొరిది మద్యము గ్రోలి చొక్కెడివారును, బలునిద్రచేఁ దొట్రుపడెడువారు
లలనాగ్రభుజలతాలంబితవస్త్రులుఁ, గార్ముకముద్గరఖడ్గధరులు
భామలఁ గూడి తల్పముల నిద్రితులును, బుత్రదారలఁ దేరఁ బోవువారు
బొగ సుట్టుముట్టినఁ బోలేనివారును, గరమును బిమ్మిటి గదియువారు [వారు
జేరఁగారానిసెగ దాఁకి చిక్కువారుఁ, బొదలుమిడుఁగుర్లతాఁకునఁ బొగులు
నైనదైత్యులు పదివేవు రగ్నియందుఁ, బండుటాకులకైవడి భస్మ మైరి.

క. మణికనకకలితమందిర, గణములు దరికొనినపావకముచేఁ గనలెం
బ్రణుతదవానలవృతరో, హణగిరిశృంగములపోల్కి యనుమతిసేయన్. 1144

తే. అనలదందహ్యమానంబు లగుచు నేలఁ, [2]గూలె రత్నవిచిత్రితగోపురములు
కులిశసాధనుదంభోళిఁ గలయవ్రాలు, కుధరకూటము లెనయునఁ గొమరుమిగుల.

క. రమణీరమణీయమణి, క్రమశుభకాంచీరవములుఁ గంకణఝంకా
రములును నూపురకనినా, దములును నొకమాత్రఁ బొలిసె దహనునిచేతన్.

క. నలిఁ గాలి పగులురత్నం, బులు జీవము లెగయుభంగిఁ బొరి నెగసె మహో
జ్జ్వలవిస్ఫులింగములు ను, ల్కలుఁబోలె దశాస్యునాశలక్షణ మొదవన్. 1147

1. వెలయు మఱి యపూర్వ. 2. గడచె రత్నవిచిత్రితగృహచయములు.

శా. విభ్రాంతద్విరదేంద్రఘోటకరవావిఖ్యాతనాదంబు గా
లాభ్రాదభ్రరవంబుతో నొరయుచున్ వ్యాధూతమంథానశై
లభ్రాంతిక్షుభితాంబురాశికరణిన్ లంకాపురం బాత్తర
క్షోభ్రాజిష్ణుత లేకయున్ వెలిఁగె సంక్షోభీకృతాగార మై. 1148

చ. ఘనతరనిక్వణం బొదవఁ గాలుచుఁ దోరణముల్ మహేంద్రనీ
లనిచయమేచకంబులు విలగ్నమహాగ్నిశిఖాళిచేఁ దటి
త్సనితసముల్లసజ్జలదసంఘముఁ బోలుచు హేమసానుమం
డనశుభనీలభూధరవిడంబన [1]మొప్ప వహించునట్లుగన్. 1149

తే. పరఁగఁ బాలిండ్లపయ్యెద పరికొనంగ, ఘనకబరికాభరంబును గమరిపోవఁ
బ్రియులబిడ్డల నుడివడఁ బిలిచిపిలిచి, దానవీచయ మంతంతఁ [2]దఱలఁ బాఱె.

సీ. సరభసోత్థితభృంగపరిశూన్యగతి నున్న, కటముల ధూమంబు గలయఁ బర్వ
దానజంబాలితాలానంబు లందంద, విఱిచి శాలలలోను వెడలి వచ్చి
యుపరాంగలూనలగ్నాందూనినాదంబు, లులియఁ గ్రంతలు వట్టి కలయఁ బాఱి
కర్ణతాలోత్థితోద్దీర్ణమారుతమున, నగ్ని యభ్రంకషాప్తిఁ బొదలఁ
[3]దిరుగఁ జొచ్చెఁ గరులు దిక్కులు గానక, బృంహితంబు లొదవఁ బృథువిషాద
మంది తొట్రుపడుచు నందంద కన్నీరు, దొరఁగ నిర్ఝరాంకగిరులఁ బోలె.

వ. అంత మర్కటులపయిం బేర్కొని మార్కొను దైత్యులును వనచరుల వధింపం గడంగురక్కసులును నపత్యంబులు సిక్కె నని గేహంబుల కరుగుదానవులును సమాక్రందనంబులతో బాలకులు వెంటఁజను దేరం బఱచునిశాటులును జనిచని నడుమ దహనదాహంబున నీలుగుయాతుధానులును నాసురీజనంబుల నోడకుఁ డోడకుం డనుచుఁ బాణిపల్లవంబులు బలువుగా నవలంబించి యొండుదెసల కరుగ నచ్చో నప్పుడ మెండుకొనిమండుచు నెదురువచ్చుచందంబునకుం గృశానుం డక్కృశార్చియై యేర్చిన రూపుచెడుదైతేయులును గోటఁ బ్రాఁకి యగడ్తల కుఱికిచనుచుఁ గపివీరులచే సమయువారును బాఱుచుం దాఱుచు దశవదనునవినయంబు దూఱుచుం బ్రేలుచు శిఖాహతిం గాలుచు శాఖామృగంబుల నిందించుచు దందహ్యమానాజ్యతైలగుడాదిద్రవ్యంబులకుఁ బొగులుచుఁ బగిలి విశీర్ణంబు లై యున్నరత్నరాసులకు వగచుచుం దమతమపాలిదైవంబుల కేడ్చుచు దౌర్భాగ్యంబులకుం బొక్కుచుఁ బ్రాణంబులు గలిగె నింతియ చాలు ననుచు ధైర్యంబులు సిక్కం బట్టుచుఁ బుత్రమిత్రకళత్రపితృభ్రాత్రాదివినాశంబునకు శోకించుచు విధిచేఁతకుం దిట్టుచుఁ దడఁబడఁ బుడమి మొత్తుచు నక్కడక్కడ నీభంగి బహుప్రకారంబులం దిరుగుడువడిరి తదనంతరంబ. 1152

1. శోభన మొప్పనట్లుగన్. 2. 'దరలి చేర.' అ. ప్ర. 3. దిగులు సొచ్చి కరులు దిక్కుఁ గానక దీనబృంహితంబు. ... గన్నీరు దొరఁగు.

చ. నురిఁగెడువారి గొందులకుఁ జొచ్చుచు డాఁగెడువారి నుద్ధతా
తురమునఁ బాఱువారి నతిదూరము లేఁగినవారిఁ గ్రంతలం
దిరిగెడువారి [1]మాటుకొని త్రిమ్మరువానిని బట్టి కీశు లు
ద్ధురగతి మంటలోపలను ద్రోతురు విక్రమదుర్నివారు లై. 1153

చ. అంత ననంతసాహసు లహంకృతితో డుత రామలక్ష్మణుల్
సంతతశింజినీరవవిశంకటకార్ముకహస్తు లౌచు రో
దోంతర మెల్ల నిండ నహిమాంశుసమద్యుతిబాణకోటులన్
సంతమసం బడంచిరి నిశాచరలోకవినాశకారు లై. 1154

క. భూనాథతనయులపటు,జ్యానిర్ఘోషంబు బహునిశాచరకోటి
ధ్వానంబు నార్తరవమును, వానరనిస్వనముఁ గూడి వడి నొకటయినన్.

మ. కదలెన్ భూమి గలంగె వార్ధులు వడిం గంపించె నాకంబు వే
చదిసెన్ శేషునిమస్తకంబులు దిశాచక్రంబు భేదిల్లె ను
న్మదదిగ్దంతులు మ్రొగ్గె నాదివరకూర్మంబుం గడున్ స్రుక్కెఁ బెం
పదరెన్ ధైర్యము దక్కెఁ గాలగళుచిత్తాంభోరుహం బత్తఱిన్. 1156

క. ఆరాముచాపనిర్గత,ఘోరాస్త్రచ్ఛటలఁ గూలె గోపుర మంతం
బౌరందరదంభోళి,స్ఫారాహతిఁ జేసి వ్రాలుశైలమపోలెన్. 1157

క. గృహముల విమానముల నతి,బహుళము లగురామబాణపంక్తులు గొన స
న్నహనములు గలిగె దివిజని,వహములకు[2]ను విక్రమోత్సవ మ్మొదవంగన్.

వ. అంతఁ దపనతనయుండు బలీముఖుల కిట్లనియె. 1159

చ. గవఁకుల వెళ్లురక్కసులఁ గావలివారలలోన నొక్కనిన్
జవమును బీరమున్ మెఱసి చంపక పోవఁగ నిత్తురేని రా
ఘవుచరణంబు లాన యనుకంప యొకింతయు లేక వాని నేఁ
దవిలి ప్రశాస్యుఁగాఁ దలఁతుఁ [3]దప్పిది సైఁపఁగనోప నావుడున్. 1160

క. కోఱవులు సేతులఁ గొని కొం,దఱు లంకాగోపురంబు దడయక కదియన్
నెఱి మండెడునడగొండల,యొఱవు దలఁపఁ బట్టు గలిగె నూహింపంగన్.

వ. తదనంతరంబ. 1162

శా. ప్రోథాఖండలదోగుదీరితపవిప్రవ్యక్తగర్జారవ
వ్యూఢం బై విలయోత్థశూలిహతథక్కోద్దీర్ణ మై పర్వుచున్
రూఢం బై నకపీంద్రనాయకచమూరోషోత్థితధ్వాన ము
ద్గాఢం బై వినిపించినం గినిసి యుద్యత్క్రోధదుష్ప్రేక్షుఁ డై. 1163

ఉ. కుంభనికుంభులం బనిచెఁ గ్రూరతరాత్ముల సంగరక్రియా
రంభతృణీకృతామరుల రాజితకర్కశకార్ముకోగ్రదో

1 'దాఁటుకొని.' అ. ప్ర. 2 నభిక్రమోత్సవం. 3 దప్పిఢి సైఁపఁగరాదు నావుడున్.

స్తంభుల జంభవైరిపవి§దంభవిజృంభణులం బ్రకల్పితా
లంభులఁ గుంభకర్ణసుతు§లన్ దశకంఠుఁ డకుంఠవీర్యులన్. 1164

—కంపనుఁడు మొదలగురాక్షసులు వానరవీరులతోఁ బోరి చచ్చుట.—

చ. ఘనుని నిలింపకంపనునిఁ § గంపనునిన్ శరలూనవైరిజం
ఘుని నభయుం బ్రజంఘుని వి§ఘూర్ణితభీషణవృత్తశోణితా
క్షుని నలశోణితాక్షుఁ గరి§ఘోటకకోటిశతాంగపంక్తిసం
జనితమహీప్రకంపముగ § సత్వరులై కదలంగఁ బంచినన్. 1165

క. చాంపాభ్యసనోపమితవి,రూపాక్షుఁడు చక్రసమవి§రూపాక్షుఁడు సా
టోప మగుబలము గొలువ వి,రూపాక్షుఁడు గదలెఁ జూడ్కి § రోషం బొదవన్.

చ. పరశుగదామహేష్వసన§పాశకృపాణికభిండివాలము
ద్గరశితశూలపట్టిసవి§కస్వరకుంతకరాళపాణులై
దురధిగమప్రతాపపరి§దూషితనిర్జరులాజిదుర్జయుల్
పొరయఁగ వాద్యఘోషములు § భూషణదీప్తులు నోలిఁ గ్రాలఁగన్. 1167

వ. కల్పాంతసమయంబున విడివడి మెఱసి గర్జిల్లుజీమూతంబులపగిది వివిధాస్త్రప్ర
భలు నిగుడ నార్చుచుఁ గవియునక్తంచరులపైఁ బ్రచండులైనప్రభంజనులుం
బోలె మర్కటులు మార్కొని వీఁకం దాఁకి రట్టియెడ. 1168

క. గిరులఁ దరులఁ బిడికిళ్లను, సురరిపులం బ్లవగు లేచి § సుడివడఁ జేయన్
శరముద్గరాసిగదలం, దిరుగుడువడఁ జేసెఁ గపుల § దితిజబలంబుల్. 1169

క. అలుకమెయి [1]వానరేంద్రులఁ, దలపడి వడిఁ దూలనేసె § దైత్యబలంబుల్
గలఁచియుఁ గఱచియు విఱిచియు, బలువుగఁబొడిచియునుబగఱఁ§బఱపిరి కపులున్.

చ. వడిగొని వానరోత్తము ల§వారితవిక్రమసాహసాంకులై
పిడికిట నుద్ధతిం బొడువ § బీరము దక్కి నిరస్తజీవులై
పుడమిపయిన్ వడిం బడిరి § పూర్వనిలింపులు వజ్రసంహతిం
దడయక గండశైలములు § ధారుణిఁ గూలెడుచంద మేర్పడన్. 1171

క. నక్తంచరచండధను,ర్ముక్తములై నిశితభల్ల§ములు వడితోడన్
రక్తము చవిచూడక యు,త్సిక్తములై శైలచరుల§జీవముఁ గ్రోలెన్. 1172

క. ఆరాక్షసులును లంకా,ద్వారంబులు గాచి యున్న§తరుచరసేనన్
ఘోరాహవమునఁ బఱపిరి, భూరేణువు నింగి మ్రింగి § పొరిఁబొరిఁ బెఱుగన్.

చ. విఱిగినయాత్మసేనఁ గని § వీరుఁడు కేసరియుం బృథుండునున్
మఱి హరిరోముఁడుం గినిసి § మత్తగజంబులమాడ్కి వృక్షముల్
పెఱికి నిరర్గళంబుగ ని§లింపవిరోధులమీఁద వైవ డ
గ్గఱిరి నిశాటు లస్త్రపరి§ఘచ్ఛురికాశితశూలహస్తులై. 1174

1 వానరేంద్రులతలలు వడిం దూలసేసె దైత్య.

లయగ్రాహి. ఒక్క మొగి వీరతతి యొక్కఁడుచు తెంపు గలయక్కజపువీరు లగు
రక్కసులు మిన్నుం
దిక్కు లదృవంగ వడి నొక్కటిగ నార్చుచును జిక్కువడ వానరుల లెక్క
గొన కాజిన్
నిక్క మగుసారమున మొక్కలము సేయుచును దిక్కరులసత్త్వముల
ధిక్కరణలోఁ డన్
నిక్కరణసీధువులఁ జొక్కి యరివాహినుల కెక్కి నిశితాస్త్రములఁ జిక్కు
వడఁ జేయన్. 1175

సీ. నిష్ఠురకరవాలనిశితంబు లై యున్న, ఘోరనఖంబులఁ జీరి చీరి
పిడుగులకంటెను బెడిదంబు లై యున్న, పిడికిళ్ల నదంద పొడిచి పొడిచి
భిదురధారలభంగి భీమంబు లై యున్న, కఠినదంతంబులఁ గఱచి కఱచి
చటులంబు లై నసంపెటలతాఁకులఁ బోలి, వఱలుతలంబులఁ జఱచి చఱచి
మొనసివాలంబులార్చుచు మోఁదిమోఁది, దర్పమొదవంగఁబదములఁదన్నితన్ని
తరులు గిరులును బై పయిఁ గురిసికురిసి, కపులుపొలియించిరప్పుడుగడఁగి రిపుల.

చ. నిలు నిలు పోకు పోకు రజనీచర యెందుఁ జనంగవచ్చు నా
బలముఁ జలంబునన్ మెఱయఁ బట్టి వధించెద నిన్ను రూఢదో
ర్బల మెసఁగంగ నంచు నరిభంజనుఁ డొక్కరుఁ డొక్కరుండు పే
రలుకమెయిన్ వనాటుఁడు నిరంకుశుఁ డై పలుకున్ రణస్థలిన్. 1177

చ. వనములయందుఁ గ్రుమ్మరుచు వాఁగుల వంతల నీరు ద్రావి పం
పెనసినపండు గాయ గన రేమియు నైనను నేటి తించు జీ
వనమున నుంట యొప్పునది వానరులార రణంబుసేఁత మీ
కనుచిత మంచుఁ బల్కిరి నిశాటు లుదగ్రబలాగ్రహంబునన్. 1178

క. పొడుచుచుఁ బట్టుచుఁ దన్నుచు, నొడుచుచుఁ జంపుచును నిట్టలొకఁడొకఁడు వెసం
గడిమి మెయిఁ గపియు నసురయు, వడిఁగొని పోరిరి [1]యుదీర్ణవారక్రము లై.

క. పదుర నెనమండ్ర నొక్కటఁ, బొదివిరి వానరుల నసురపుంగవులు వెసం
జదిపిరి వనచరు లాక్రియ, నదితిజులం బట్టి బహురణక్రమ మొదవన్. 1180

ఉ. కూలినదంతులం బడినఘోటములన్ నఱు మైనశస్త్రులన్
వ్రాలినకేతనంబులను వావిరి దక్కినచామరంబులన్
రాలినభూషణాళిఁ జెదరం బడి యున్నశతాంగకోటి నా
భీలత నొందె నారణము భీమనిశాచరనాశశంసి యై. 1181

శా. ఆసౌత్రామిజుఁ డంగదుండు ఘనబాహావిక్రముం డాహవో
ల్లాసవ్యగ్రతతోన కంపనుపయిన్ లాంగూల మల్లార్చి వి

1 'యుదీర్ణవరవిక్రము లై.' అ. ప్ర.

త్రాసుం డై చనుదెంచి తాఁకె బ్రతిఘూ§రక్తాంతదృఙ్మండల
శ్రీ సొంపార నఖర్వవిక్రమగుణో§త్సేకానుభావంబునన్. 1182

క. హరియును గుంజరమును ఖగ,వరుఁడును గాకోదరుండు § వడిఁ బోరు క్రియన్
హరివరుఁడు కంపనుఁడు ను,ద్ధురభుజబలదర్ప మెసఁగఁ § దొడరిరి పెలుచన్.

క. గద వాఁ డంగదు వ్రేయం, జదికిలఁబడి లేచి యొక్క § శైలము రోషం
బొదవ వడితోడ నేసిన, నది యాతని నుగ్గుచేసె § నసురులు బెదరన్. 1184

వ. అంత. 1185

ఉ. క్రోధనుఁ డేఁగుదెంచి కపి§కుంభిపతిన్ గద వ్రేయ నుద్ధత
క్రోధముతో నతండు నొక§కొండ వడిం బడవైచె వాఁడు దు
స్సాధకఘోరముష్టిహతి § శైలము చూర్ణముచేయ వెండియున్
భూధర మెత్తి వానిరథ§ముం దురగంబుల నుగ్గుచేసినన్. 1186

వ. క్రోధనుండును గరవాలంబు [1]నొడ్డనంబును గొని లాఘవంబున ధరణికి లంఘించి యార్చుచుం బేర్చినం జూచి దుందుభివైరిసంభవుండు సంరంభంబున విజృంభించి సింహనాదంబు సేసి సైంహికేయుండు చందురుం బొదువుచందంబున నరవాయి గొనక కరవాలంబుఁ దిగిచి పుచ్చుకొని యలికంబు వగులనడిచి [2]యపరిమితవిన్యాసవిరచనావిశేషంబుల వ్రేసి వానింగాలుప్రోలికిం గాఁపుపుచ్చి యెదురులేక యసమసమరసాహసముత్సాహంబుననమరవైరులసమయించుచున్నంగని శోణితాక్షుం డరదంబు వఱపి బెడిదంబు లగుతూపులు పరఁగించిన నతండు దద్రథంబున కుఱికి కోదండంబు ఖండింప వాఁడును బోఁడిమి వాటించి వాఁడిమి మెఱసి యసిచర్మధరుం డై యుప్పరవీదికి నెగసిన దెప్పరంబునం దోడ నెగసి వానిం బొదివి పెనుమూర్ఛనొందించె నంత నతిసత్త్వరులై ప్రజంఘుండును యూపాక్షుండును బఱతేర మైందద్వివిదు లనువానరాధిపు లిరువురు నంగదునకు సాహాయ్యకం బొనరింప నట శోణితాక్షుండుం దేఱిన నమ్ముగ్వురుదానవులకు వానరత్రయంబునకుం బోరు ఘోరం బయి వర్తిల్లె నందు. 1187

క. అంగదమైందద్వివిదులు, సంగరమునఁ దరులుఁ గిరులు § సరిఁ గురియింపం
బొంగి శరంబులఁ ద్రుంచిరి, భంగపడక దైత్యవరులు § బలములు వొదలన్.

క. ఎడపక మైందద్వివిదులు, వడిఁ బాదపవృష్టి దుర్ని§వారతఁ గురియన్
నడుమన త్రుంచెను గద గొని, యుడుగక యాశోణితాక్షుఁ § డుద్ధతలీలన్.

మ. అసి లీలన్ జళిపించుచున్ గురుతరా§హంకారుఁ డై సంగరో
ల్లసనం బొప్పఁ బ్రజంఘుఁ డార్చుచు బలా§లంకారుఁ డై వచ్చినం
బ్రసరత్సాహసుఁ డంగదుండు సముద§గ్రస్ఫూర్తితో మద్ద్రుమా
ననమానోద్ధతి వైచియుం బిడికిటన్ § సాటోపుఁ డై డాఁటినన్. 1190

1 'నడ్డనంబును' అ. ప్ర. 2 యు ఫలితవిన్యాసవిరచనావిశేషంబున.

చ. అడిదము నేల వైచి సముదగ్రత సంగదు నాప్రజంఘుఁడుం
బిడికిట బిట్టుగాఁ బొడువ విమ్మిటిపోవుచుఁ దేటి కన్నుల
న్నిడుఁగుఱు లుప్పతిల్ల నతినిష్ఠురవృత్తి శిరంబు నుగ్గుగాఁ
బొడిచిన నంత వాఁడు మృతిఁ బొందెఁ గపీశ్వరు లుబ్బి యార్వఁగన్. 1191

క. పినతండ్రి చావు గని యు, ద్ధనుజుఁడు యూపాక్షుఁ డంతఁ దరవరి గొనుచుం
దనరథము డిగ్గి సింహ,ధ్వని యెసఁగ ద్వివిదుఁ దాఁకె దర్ప మెలర్పన్.

క. కోపాటోపము గదురఁగ, యూపాక్షు నతండు [1]పొడిచి యురవడిఁ బట్టెన్
రూపఱ సింహము గలభము, నేపారఁగఁ బొదువుభంగి నిద్ధబలుం డై. 1193

మ. అనుజుం డుద్ధతి శోణితాక్షుఁడు రణవ్యగ్రాగ్రహోదగ్రుఁ డై
చను దేరంగ లయాంతకోపముఁడు వక్షంబుం బొరిం దాఁచినన్
ఘనసత్త్వాఢ్యుఁడు మేను జిట్ట దిరుగం గా మూర్ఛచే వ్రాలినం
జనియెన్ వే విడిపించి యద్భుతభుజాశ్లాఘానసముల్లాసి యై. 1194

మహాస్రగ్ధర. చటులోద్ధత్యంబుతోడన్ శరభసగతి యై చండకోదండసత్త్వో
ద్భటుఁ డత్యుగ్రప్రతాపప్రతిహతదివిజప్రాభవుం డేఁగుదేరం
గుటిలభ్రూవిక్రియాసంక్షుభితదనుజుఁ డై ఘోరముష్టిన్ శిరంబుం
[2]ద్రుటితంబుం జేసి యార్చెన్ ద్రుతగతి నద్రువన్ దోన దిగ్గాల మెల్లన్.

వ. ఇట్లు ద్వివిదుండు శోణితాక్షుం దెగటార్చె నంత యూపాక్షుండు మైందుతోడం
బోరునవసరంబున. 1196

ఉ. బల్లిదుఁ డైనవానరుఁడు బాహుబలంబునఁ బట్టి యుద్ధతిం
బ్రల్లదుఁ డైనరక్కసునిపక్కలు వ్రక్కలు గాఁగ నేలతో
గుల్లలతిత్తిగా నుదికి ఘోరవధం బొనరించి యుల్క సం
ధిల్లఁగ నార్చె దైత్యులు మదిన్ భయ మంది కలంగఁ బాఱఁగన్. 1197

తే. క్రోలుపులిఁ గన్నమృగములఁ బోలి కన్న
గతులఁ బాఱుచు నున్నరక్కసులఁ జూచి
మగుడఁ బెట్టుటకై వారిబెగడు దెలిపి
నిలువఁబడి యున్నవానరబలముఁ గాంచి. 1198

—సుగ్రీవుండు కుంభునిం జంపుట.—

సీ. దర్వీకరాధీశదర్పహం బగుచున్న,విపులసారం బైనవిల్లు దాల్చి
[3]కమనీయమణిమయకనకాంగదప్రభా,విలసనంబులు దెసల్ గలయఁ బర్వఁ
దరువంగఁబడుసముద్రము మ్రోఁతవడువున, శింజినీటంకృతుల్ చెలఁగఁజేసి
రోదోంతరవ్యాప్తి రూఢ మై నీరంధ్ర,బాణపరంపరాభరము నిగుడ

1 నొడిచి...నేపారఁగఁ బట్టుభంగి. 2 ద్రుటితం బైపోవఁ జేసెం దెస లద్రువఁగ నందీకృతాశేషుఁ డౌచున్. 3 కమనీయతరకనత్కనకాంగద.

మఘవదురుచాపచంచలామహాదుదగ్ర, గర్జితాసారములు గలఘనముపోలెఁ
కుంభుఁ డేతెంచె నద్భుతారంభుఁడగుచుఁ, గపులు గలఁగంగ నసురులు గడఁగి
మ. హయరింఖాపుటకోటిపాటితధరోద్యద్రేణుజాలంబుల [యార్వ.
న్వియదాశాంతర మంతయున్ వరుసతో నిండంగ నానాగతి
ప్రయుతస్యందననేమిఘోష మొదవన్ రక్షోగణోపేతుఁ డై
భయదుం డై వడిఁ దాఁకె వానరుల కుంభద్వేగసంరంభతన్. 1200
క. శరసంధానవిశేషము, దురమునఁ దెలియంగరాక తూణీరముఖాం
తరమునఁ దనయంతన చను, కరణిగ నతఁ డేసె నిశితకాండముల వడిన్.
తే. ఒలసి యాఁకొని పుట్టలోనుండి వెడలు, కాలసర్పంబులో యనఁ గడఁగి యతని
దొనలు వెలువడి శరము లుద్దురతఁ బేర్చి, యొగిఁ గపీంద్రులప్రాణవాయువులఁ గ్రోలె.
శా. ఆకర్ణాంతవికృష్ట మై కనకదీవ్యత్పుంఖరోచిశ్ఛటా
లోకం బై కపిదుర్నిరీక్ష్యగతి యై లోలప్రభావల్లరీ
వ్యాకోచస్థితి నేగుఁదెంచి బెడిదం బై యున్నకుంభాస్త్రము
త్సేకోదగ్రతఁ దాఁకినన్ ద్వివిదుఁడుం జె య్వోది మూర్ఛిల్లినన్. 1203
వ. మైందుండు దనతమ్ముం డగుద్వివిదుండు కుంభబాణపీడితుం డగుట సూచి కనలి యొక్కమహాశిలయెత్తికొనిపఱతెంచినఁ గుంభకర్ణనందనుం డేనుశరంబులనమ్మహోపలంబు పగుల నేసి యొక్కసునిశితం బగుసాయకంబున మైందువక్షం బుచ్ఛిపో నేసిన వాఁడు నది మర్మభేదకం బగుటం జేసి పడినఁ దారేయుండు విగతచేతనులై పడియున్నతనమామలం బొడగాంచి భుజైకసహాయుండై యెదుర్కొనిన నెనిమిదిశరంబులు నిగిడించి మఱియును బెక్కుదూపుల నొప్పించిన నిరుదెసలం గానంబడుకాండంబుల శిలలమృగంబు ననుకరించుచుఁ బాషాణపాదపంబులు పఱపిన నద్దనుజుండును బ్రచండటంకపరశుసమవిశిఖషండంబులం బొడి చేసియుఁ దుమురుగావించియు రెండుబాణంబుల బొమలు బె ట్టేసిన. 1204
ఉ. ప్రన్ననిదైనధాతుఝురరంజన నొప్పుమహాద్రికై వడిం
గన్నులు రెండునున్ మునుఁగఁ గాఱెడునెత్తురు వాలిపుత్త్రుఁడున్
సన్నుతలీలఁ బోఁ దుడిచి సాలము వైచినఁ ద్రుంచి తూపులన్
భిన్నునిఁ జేసె రక్కసుఁడు పెల్కుఱి యాతఁడు మూర్ఛవోవఁగన్. 1205
సీ. అంత వానరసైన్య మెంతయు భీతిల్లి, కొంత యంగదుఁ గాచికొనియెఁ గొంత
రామున కెఱిఁగింప రఘుకులోత్తంసుండు, [1]వాలితనుజునకు వనటఁ బొగిలి
భల్లూకనాయకప్రముఖులఁ బంపిన, వారు శిలావృక్షధారు లగుచుఁ
గ్రోధంబు గదురంగఁ గుంభుపై నడిచిన, వాఁడిబాణంబుల వాఁడు పఱపఁ
దఱిమి కదియలేక తలఁకిన వారలఁ, జూచి యేపు రేఁగి సూర్యసుతుఁడు

1 వాలితనూభవువలనఁ బొగిలి.

కుంభుఁ డాఁకె వేగ । కుంజరేంద్రముమీఁది, కెగయుసింహ మనఁగ । నెదురులేక.

ఆ. తరణిసంభవుండు । తరులును శిలలును, గిరులు మీఁద వైవ । సరకుగొనక
వాని నెల్లఁ ద్రుంచె । వాఁడిశరంబుల, గర్వ మెసఁగఁ గుంభ । కర్ణసుతుఁడు.

క. చండతరకాండములు మా, ర్తాండాత్మజుమీఁద వైవఁ । దలఁకక యతఁడున్
ఖండించెఁ గుంభు ఘనకో, దండము దుర్వారబాహు । దర్పం బెసఁగన్. 1208

వ. రవినందనుండు సగౌరవంబును సక్రోధంబును సవిస్మయంబునుంగాఁ గుంభున
కి ట్లనియె. 1209

శా. బాహాసారము ప్రాభవంబు బలముం । బ్రౌఢత్వమున్ సంగరో
త్సాహంబున్ విపులప్రతాపము ధను । స్సాహిత్యచాతుర్యమున్
మాహాత్మ్యంబును నీక యొప్పు నెటు లన్నన్ దానవాధీశ నా
తో హేలాగతిఁ బోరి తీవు సరిగా । దుర్వారతాశాలి వై. 1210

చ. చటులతరాస్త్రజాలముల । శైలచరావలి రూపుమాపి సం
ఘటితసుశక్తి వైననిను । గర్వము దూలఁగఁ బట్టి యొప్పునం
బటుతరముష్టిఘాతమునఁ । బ్రాణము లంగముతోడఁ బాసి యు
త్కటగతి వేగ నీ కరుగఁ । గాలునిప్రోలికిఁ ద్రోవ సేసెదన్. 1211

క. సుగ్రీవుపలుకు విని యతఁ, డాగ్రహమునఁ దేజరిల్లు । నాజ్యాసారో
దగ్రుఁ డగుదహనుకైవడి, నుగ్రాహవకౌతుకాధి । కోత్సాహుం డై. 1212

సీ. ఉద్ధతాకారత । నురవడి నేతెంచి, భాస్కరనందనుఁ । బట్టికొనిన
నిరువురు గంధసిం । ధురములగతి ఘూర్ణ, మదసిక్తగాత్రులై । కదిసి పోరి
రురగనాథులుఁబోలె । నూర్పులు నిగుడంగఁ, జరణఘట్టనమున । ధరణి గదల
నార్పులఁ గమలభ । వాండంబు భేదిల్ల, రేణుజాలముల వా । రిధులు గలఁగ
నంత సుగ్రీవుఁ డాకుంభు । నదరి పట్టి
త్రిప్పి యంబుధిలో వైవ । నుప్పతిల్లె
జలము మి న్నంది మందర । శైలపాత
భరము దోఁపంగ జలచరో । త్కరము [1]గలఁగ. 1213

క. తడయక యాకుంభుఁడు న, జ్జడనిధిలో వెడలి వచ్చి । సక్రోధుం డై
వడి సుగ్రీవునివక్షము, పిడుగుం దడఁబఱుపఁ జాలు । పిడికిటఁ బొడిచెన్. 1214

చ. మెఱయుచు నున్నవజ్రహతి । మేరుతటంబున [2]రాలునమ్మిడుం
గుఱు లన విస్ఫులింగములు । కుంభునిముష్టివిఘట్టనంబునన్
వఱలుచు వానరోత్తముని । వక్షమునన్ వెడలెన్ సముద్ధతి
న్మెఱయుప్రతాపపావకవి । నిస్సృతహేతికణంబులో యనన్. 1215

వ. దానికిం గినిసి వానరేంద్రుండు కాలాంతకుకాలదండంబుంబోని యుద్దండభుజా

1. శిల్ల. 2 తళ్లునమ్మిడుంగు.

దండం బెట్టి కాంతిన్యాపహసితభిదురం బగుతదీయోరస్స్థలంబు పిడికిటం బొడి
చినఁ గుంభుండు గతప్రాణుం డై ప్రశాంతార్చి యైనకృశానుండునుంబోలె
వేఁడిమి దక్కి పుడమిం బడినం జూచి రక్కసులు దిక్కు లద్రువ ధరణి గ్రక్కదల
దిక్కు గానక చిక్కువడి తనమఱువు సొచ్చిన. 1216

హనుమంతుండు నికుంభునిం బరిమార్చుట.

సీ. ఘనతరక్రోధాగ్ని కలుషంబు లై యున్న,కన్నుల నిప్పులు గడలుకొనఁగఁ
జటులదంష్ట్రాప్రభా పటలంబు లిరుగెలం,కులఁ జామరచ్ఛాయ లలవరింప
రోదసీకుహరంబు మేదురితంబుగాఁ, బంబినసింహనాదంబు సెలఁగ
భూరిమణిస్వర్ణ భూషిత మయి గంధ,కుసుమార్చితంబు నై ఘోర మైన
పరిఘ ద్రిప్పికొనుచుఁ బఱతెంచె గిరులును, గుతల మద్రువఁగా నికుంభుఁ డంతఁ
జండ మైనకాల దండంబు దాల్చిన,దండధరుఁడపోలె మండికొనుచు. 1217

మ. పరిఘభ్రాంతిఁ జలించె భూమి పగిలెన్ బ్రహ్మాండభాండంబు వే
తిరిగెం దగ్గ్రహతారకాచయము భేదిల్లెన్ దిశాచక్రముల్
విరిసెన్ గోత్రమహీధరంబులు వడిన్ విచ్చెన్ సురేభంబులుం
బొరి వంచెం దల లాభుజంగపతి సంభూతాతిభారంబునన్. 1218

క. అనుగతి దోఁచుచునుండఁగ, నినసుతునకు వాయుపుత్త్రుఁ డెడసొచ్చిన న
ద్దనుజుఁడు తద్వక్షంబున, ఘనపరిఘము ద్రిప్పి వైచెఁ గడుసత్త్వుఁ డై. 1219

ఆ. పరిఘ కఠిన మైన పావనివక్షంబు, దాఁకి తునుక లయ్యెఁ దత్క్షణంబ
కుటిలుఁ డయినవాని కూరిమియునుబోలె, గాలిఁ దూలుతరువుఁ బోలె నపుడు.

క. [1]పాలివోవనిధైర్యంబున, బలియుండు నికుంభుఱొమ్ముఁ బగులఁగఁ బొడువన్
నిలువక నెత్తురు గాఱఁగ, [2]నిల నొకయూవంత సోలి తేఁపున మఱియున్.

ఉ. హర్షము నొంద దానవు లహంకృతితోడ నికుంభుఁ డుద్ధతా
మర్షత వాయుపుత్త్రు నసమానబలంబునఁ బట్టి యెత్తను
త్కర్షము గల్గి పావని యుదగ్రతతో విడిపించికొంచు దు
ర్ధర్షుఁడు వాని నొంచె సమరస్థలి వానరు లుబ్బి యార్వఁగన్. 1222

ఉ. నెట్టన వాయుసూతి రజనీచరు నుద్ధతిఁ బట్టి నేలతో
బిట్టుగ వ్రేసి యెమ్ములు విభిన్నము లై పడ మేను నుగ్గుగా
మెట్టుచు ఱొమ్ముపై నిలిచి మించి వడిన్ మెడ ద్రిప్పి చేతులం
దట్టి శిరంబు ద్రుంచి సముదగ్రత నార్చె ననూనతేజుఁ డై. 1223

ఆ. దివియు భువియు దెసలుఁ బవిలినగతి మ్రోయ, నిహతశేషు లైన నిర్జరారు
లరిగి రావణునకు నంతయు నెఱిఁగింపఁ, బరమశోకరోషభరితుఁ డగుచు.

మ. ఖరుపుత్త్రున్ మకరాక్షుఁ బిల్చి సముదగ్రస్ఫూర్తి యై పల్కె ను

1. 'పాలివోవనిధైర్యమున న,నిలసుతుఁడు నికుంభవక్షమెడలఁగఁ బొడువన్' 2 నిల నొకసేపంత,

ద్ధురలీలం జతురంగసేన గొలువన్ దుస్సాధదోస్సారని
ష్ఠుర[1]భావోచితకార్ముకుండ వయి విస్ఫూర్జద్గతిం బోయి వా
నరులన్ రాఘవులన్ వడిం దునిమి యానందంబు గావింపుమా. 1225

—మకరాక్షుఁడు రామునితో యుద్ధముచేసి చచ్చుట.—

క. అని దశకంఠుఁడు పంచినఁ, బనివిని యెద ననుచు లేచి ప్రణమిల్లి ముదం
బున వెడలి [2]సజ్జరథుఁడై, దనుజులు వినఁ బలికె నధికదర్ప మెలర్పన్. 1226

క. దుర్ధర్షవృత్తి మీరు ధనుర్ధరులై కవిసి రణవినోదంబున సం
స్పర్ధమెయి మర్కటావలి, మూర్ధంబులు దునుముఁ డేచి ముదమున నేనున్.

ఉ. రావణుపంపునం దివిరి రాఘవులన్ రణభూమిఁ గూల్చి స
ద్భావముతోడఁ దండ్రిపగ పన్నుగఁ దీర్పఁగఁ గంటి నేఁడు సు
గ్రీవునిఁ జంపి యూథపుల గీటడఁగించి మహాశరార్చులన్
దావమపోలెఁ గీశసముదాయవనంబుల నెల్ల నేర్చెదన్. 1228

వ. అని కదలునవసరంబున. 1229

మ. ఘనదంతావళబృంహితంబులుఁ దురంగవ్రాతహేషామహా
స్వనితంబుల్ రథనేమిఘోషములు రక్షస్సింహనాదంబులున్
వనధిధ్వానగభీరదుందుభివిరావంబుల్ బృహచ్ఛంఖని
స్వనముల్ దిక్కులఁ బిక్కటిల్లఁ గదలెన్ వాఁ డుగ్రుఁడై యేపునన్. 1230

క. దుశ్శకునంబులు గనియును, నిశ్శంకతఁ గదియ యామినీచరతతికిన్
దోశ్శక్తి మెఱసి పృథుతే, జశ్శత్రు[3]బలంబుతోడ సరిఁ బోరయ్యెన్. 1231

తే. కొండలును ఱాలుఁ దరువులుఁ గొనుచు వచ్చి
దానవులమీఁద వైచిరి తఱిమి కపులు
వాని నన్నింటిఁ దునుమాడి రా నిశాటు
లురుశరంబుల నొకమాత్ర నుత్సహించి. 1232

సీ. ఘనగదాహతుల నొక్కట నుగ్గు గావించి, తలలు గూలఁగ నడిదముల వ్రేసి
యురుశక్తిహతి మేను లుచ్చిపోవఁగ నేసి, తఱిమి యందంద కుంతములఁ బొడిచి
భీమతరంబైన తోమరంబుల నొంచి, భిండివాలంబులఁ బిండిచేసి
ముసలపాతంబులఁ గసిబిసి గా మొత్తి, సునిశితోద్యతపరశువుల నఱకి
మారిమసఁగినకైవడి బారిసమరె, ఖరతనూజాతుఁ డీభంగిఁ గరుణ లేక
దానికోర్వక వడిఁబాఱె వానరాలి, యుబ్బియసురలు మిన్నంది బొబ్బలిడఁగ.

చ. కనుఁగొని రాఘవేశ్వరుఁడు కారుణికాగ్రసరుండు గావునన్
వనచరులార పాఱకుఁడు వారక నేఁ గలుగంగ మీకు నీ
పెనుబెగ డేల యంచు నతిభీషణుఁడై యని నిల్చి దైత్యులం

---

1. బాణార్చితకార్ముకుండ. 2. సజ్యరథుఁడై. 3. భయంబుతోడ.

దునిమియు నుగ్గుచేసియును దోలియు రూపఱఁ జేసె నత్తఱిన్. 1234

వ. ఖరనందనుం డతనిపై నతిత్వరితంబున నరదంబు పఱపించి కదిసి రోషారుణిత నయనుం డై యిట్లనియె. 1235

శా. వీరాగ్రేసరు నస్మదీయజనకున్ విఖ్యాతసత్త్వున్ ఖరుం
బోరం జంపితి నామనం బెరియ నేప్రొద్దున్ నరాధీశ నా
నారక్షస్తతి నేచి చంపితిచటన్ నాపాలిభాగ్యంబునం
జేరన్ వచ్చితి వెందుఁ బోయెదవు నాచేఁ జిక్కి తింకన్ వెసన్. 1236

ఉ. తండ్రికి సూడుపట్టక వృథాస్థితి నుండితి నింట నిందతో
మండ్రె మహాస్త్రసాధనులు మానము దూలినవాని సజ్జనుం
డండ్రె సభాంతరంబుల మహాత్ములు నేలినవారు వానిఁ జే
కొండ్రె యటుండ మున్న సమకూఱెను నేఁ డది నాకుఁ జేయఁగన్. 1237

క. మనిచెద నామానాంగము, నినిచెద భువనములఁ గీర్తి నిష్ఠురగతితో
ననిచెద నిను జముప్రోలికి, నునిచెదఁ బౌలస్త్యు సుఖము లోగిఁ బొందంగన్.

ఆ. ఖడ్గశక్తి నైనఁ గద నైనఁ జేతుల, నైన వింట నైన నరసి చూడఁ
గడఁగి నీకుఁ బోరఁగా నేర్పు మిక్కిలి, యెందుఁ గలదు దాని నేఱికొనుము.

మ. అనినన్ రాముఁడు వానికిట్లనియెఁ గ్రవ్యాదాధమా ఘోరమ
ద్ధనుచ్ఛృంఖలతీవ్రబాణపటలిన్ దర్పంబు దూలించెదన్
విను నీ కీపలుమాట లేమిటికి దోర్వీర్యంబు గల్గంగ ని
న్ననుమానం బొకయింత లేకిపుడ యుగ్రాజిన్ వడిం గూల్చెదన్. 1240

వ. అనునంత ఖరనందనుండు నిశితబాణసహస్రంబులు వఱపి యంబరంబు దీటుకొల్పిన.

క. చండమకరాక్షుశరములు, ఖండించె రఘూద్వహుండు ఖరబాణములన్
మెండుకొని వైనతేయుఁడు, తుండనిపాతముల నహులఁ దునిమినమాడ్కిన్.

సీ. గరుడఖేచరసిద్ధగంధర్వు లాదిగా, నరుదెంచి యచ్చోట వంది చూడ
నిరువురకోదండగురుతరజ్యానాద, మడరి బ్రహ్మాండంబు బడలువఱుప
దోషాచరేంద్రునితూపులపెనుమంచు, రామార్కుఁ డస్త్రకరములఁ జెఱుప
నరనాయకాంబుదశరకరకావృష్టి, లీల నక్తంచరశైల మోర్చి
రోదసీగర్భగోళంబు మేదురముగ, శరచయంబుల నారామచంద్రుఁ బొదువఁ
గోప మెసఁగిన నాన్నృపకుంజరుండు, వెడఁదతూపున నాదైత్యువిల్లు దునిమి.

క. ఎనిమిదితూపుల సారథిఁ, దునిమియు నన్నిటన మఱియుఁ దురగంబులఁ ద
ద్ఘనరథముతోన త్రుంచిన, దనుజుండును విరథుఁ డగుచు ధరణికి నుఱికెన్.

వ. అంత. 1245

శా. క్రుద్ధ్యద్దానవముక్తశూల మధికక్రూరారవం బై వియ
న్మధ్యం బెల్ల వెలుంగుచుండఁ ద్రిశిరోనాగోపమం బై దృఢా

సాధ్యం బై చనుదేరఁ ద్రుంచెఁ బతియుగ్ । శస్త్రత్రయం జేసి తా
సాధ్యుల్ రాము నుతించి రప్పుడు నరే।శవ్రాతచూడామణిన్. 1246

చ. అడరుచు దానవుండు ప్రళ।యాంతకుఁడై వడిఁ దన్ను నుగ్రుఁడై
పిడికిట బిట్టుగాఁ బొడువ । భీషణుఁడై చనుదేర రాముఁడుం
దడయక పావకాస్త్రమున । దైత్యునివక్షముఁ గాఁడ నేసినం
బడియె నతండు భూమిపయిఁ । బ్రాణము మున్నును దన్నుఁ బాసినన్. 1247

క. హతశేషు లైనరక్కసు, లతిరయమున లంక కరిగి । యంతయు రక్షః
పతి కెఱిఁగించిన శోకా,వృతుఁడై కోపించి పలికె । వృత్రారిహరున్. 1248

చ. ప్రణుతపరాక్రమాన్వితుల । బాహుబలోద్ధతు లైనరామల
క్ష్మణులను వానరాధిపుల । సాహససంపదఁ జేసి యోర్వఁగా
రణమున నీవు దక్క మఱి । రాక్షసుఁ డెవ్వఁడు గావునన్ మహా
క్వణనము మీఱ దైత్యవర।వాహిని గొల్వఁగ నేఁగు ముద్ధతిన్. 1249

వ. అని దశకంఠుండు నియోగించిన. 1250

—❀ ఇంద్రజిత్తుమూఁడవయుద్ధము. ❀—

శా. రక్షోనాయకనందనుండు సమరా।రంభోగ్రుఁడై వాహినీ
లక్షల్ వే చనుదేర సత్వరవిలో।లత్సైంధవస్యందనం
బక్షీణోగ్రత నెక్కి రేణుసముదా।యాంధీకృతామర్త్యుఁడై
సాక్షాదంతకుఁడో యనం గదలె నా।శాచక్ర మల్లాడఁగన్. 1251

చ. సుత్రామారిశిరంబుమీఁదఁ దనరెం । జూడం గడుం బాండుర
చ్ఛత్త్రం బున్నతశైలశృంగ మనఁ జం।చచ్ఛారదాభ్రంబుతో
మైత్త్రిం జేయుచుఁ గుంచె లోలి నిగుడన్ । మాద్యన్మరాళోల్లస
ద్గోత్రాధీశసమత్వ మేర్పడఁగ న।స్తోకానుభావంబునన్. 1252

క. ఉత్తరపుగవను వెల్వడి, యుత్తఱి నరదంబు డిగ్గి । యారణభూమిన్
మొత్తములై దనుజులు దను, నిత్తెఱఁగునఁ గాచికొనఁగ । నెంతయుఁ గడఁకన్.

వ. అక్కడఁ ద్రికోణాకృతిగా నొక్క వేదిక దక్షిణపథంబుగాఁ గావించి శ్మశానాగ్ని యందుఁ బెట్టి ప్రజ్వలించి రక్తమాల్యాంగరాగాంబరాభరణుం డై యచ్చేరువ ఖట్వాంగధ్వజమ్ములు నిల్పి కపాలాసనుం డై కంకాలంబులు పరిధులుగాఁ జేసి దక్షిణపుదిశయందు నలాబూపాత్త్రలయందు నినుపపాత్త్రలయందును నల్లనిమేని వానినెత్తురు మజ్జయుం [1]బోసి నిలిపి మానంబునలుపుచు [2]నాథర్వణమంత్త్రంబులు గ్రమంబుగా నుచ్చరించుచు స్రుక్స్రువంబులు దాల్చి తాడిసమిధలును దిలలును సర్షపంబులును సక్షీరంబుగా నాజ్యంబును మానుషి యగువసయును హోమంబు గావించుచుండ ధూమంబు భూనభోదిగంతరాళంబులం బొదువ నాదహన

1. సురయుం బోసి. 2. నాథర్వణవేదంబు లగుమంత్త్రంబులుచదివి విక్రమంబుగానుచ్చరించుచు.

మధ్యంబున. 1254

సీ. మృత్యువుజిహ్వతో మేల మాడెడునసి, దాల్చి కపాలపాత్రంబు వట్టి
బాడబార్చులఁ బోలుపల్లవెండ్రుకలును, జండప్రకాశదంష్ట్రాయుగంబు
మెఱవ మండుచు నున్నమిడిగ్రుడ్లు గనలంగఁ, బెను పైనపునుకలపేర్లు గలిగి
యట్టహాసమున వియచ్చరు లదరంగ, మెట్టినఁ బుడమియు బిట్టు గ్రుంగఁ
గృత్యయే తెంచియాయుగ్రకృత్యఁ బలికెఁ, బంపుమెయ్యదియైన నేఁదెంపుతోడ
నిపుడ చేయుదు ననవుడు నింద్రజిత్తు, తేరు వడి నెక్కి శక్తితో దివికి నెగసె.

క. మఱి దైత్యులు లంకకుఁ గ్రమ్మఱి చనినను దాశకంఠి మదమునఁ గపులన్
నుఱుమాడఁ జొచ్చెఁ దూపుల, నెఱయ నదృశ్యత్వ మొంది నిష్ఠురలీలన్.

క. వడి రాలవాన గురిసినఁ, దడఁబడఁ బడుఖగము లనఁగఁ దరుచరులును బెం
పెడలి చెడ విఱిగి నేలం, బడి కూలిరి శక్రజిత్తుపటుబాణములన్. 1257

తే. రావణాత్మజుఁ డేసె నారాచతతులఁ, గపులు గొండలు నెత్తురు గాఱఁ గూలి
తెఱచు జేవులు సెలయేళ్ల నొఱపు గలిగి, యున్నకొండలచందంబునోజ దోఁప.

శా. సుస్వారాస్త్రమహాపరంపర తమస్తోమంబు గావింపఁ గ్రొ
త్త్యాస్ఫీతాంగసమగ్రనీలిమయుఁ దక్షద్ధ్వాంతంబు రెట్టింప మా
యాస్థాతిం బొడచూప కాతఁడు ధనుర్జ్యావల్లరీసాంద్రనా
దాస్ఫోటంబున నిశ్చయింపఁ బడె నత్యాసన్నభావంబునన్. 1259

ఉ. ఇంచుక గాలికిం జొరవ యీక దిగంతనభోంతరంబులన్
ముంచిన దైత్యబాణములమొత్తము లేచిన నిచ్చఁ బోరు గా
వించు తెఱంగు లేమిఁ గపివీరులు ముందఱఁ గానరైరి వా
రించు తెఱంగు నేరక పొరింబొరిఁ గూలిరి వీతసత్త్వులై. 1260

సీ. పిడుగులలోఁ గావు పొడతేవు ఘనము లుల్కాసహస్రంబులోఁ గావు ధరణి
[1]యడలదు కాలసర్పావళులోఁ గావు, పాతాళవివరంబు బయలుపడదు
ఖరమైనముక్కంటికంటిమంటలోఁ గావు, జగదవసానంబుజాడ లేదు
కాలకూటార్చులోఁ గావు [2]మందరగోత్ర,మానితాంభోరాశి గానఁబడదు
మొదల తెఱుంగరాదు మునుకొని పుట్టిన,చొప్పు దెలియరాదు చూడ నెచట
నని కపీంద్రు లిట్టు లాజిఁ దల్లడ మంది, రింద్రజిత్తుతూపు లేపు మాప. 1261

వ. అంతఁ బవనసుతాంగద నలనీలజాంబవత్పనస గజగవయగవాక్ష గంధమాదనాది కపియూథపోత్తములు శిలాపాదపశైలంబుల నాకాశంబు నిరవకాశంబు గావించియు నతనిం గానరైరి వాఁడును వాని నన్నింటిని దుముఱుచేసియు నొంచియుఁ బొడిచియు వ్రేసియు నేసియు మఱియు వానరకోటిదశకంబు గీటడంచిన నిహన్యమానమానసులై వనచరులు రామచంద్రుమఱువు సొచ్చునమయంబున

1.చక్రంబయడలదు సర్పావళులఁ గావు. 2.మంథరసూత్రమానితాహీనుఁడు గానఁబడఁడు'. అ.ప్ర.

ననిలదేవుండు సనుదెంచి యల్లన ని ట్లనియె. 1262

మ. ఉరుసత్త్వుం డగువీఁడు మాయల నజస్రయ్యుం డేరి కే నింక నాం
గిరసం బైనయమోఘబాణమున నాకృత్యం బెడం బాపు భూ
వర వాఁ డంతన కానవచ్చు ననుడుం బైశంబ యారాఘవుం
డరుదారంగఁ దదస్త్రమేసె విధిపూర్వాసక్తిగా నత్తఱిన్. 1263

క. వనజాప్తాన్వయునస్త్రం,బునఁ గృత్యయు నొక్కమాత్రఁ బొలిసిన వేగం
బునఁ గానఁబడుచు దైత్యుఁడు, తనయరదముతోడ వచ్చి ధరపై నిలిచెన్.

వ. అంత. 1265

సీ. అష్టాదశాస్త్రంబు లాగంధమాదనుపై నేసి తొమ్మిదిబాణములను
నలు నొంచి యేడుగోలల మైందు ద్వివిదునిఁ, గీలించి యైదింట నీలుఁ బొదివి
శతవలి మూటను [1]బాతము దప్పఁగఁ జేసి, గవయుఁ బండ్రెంటను గడఁక నొంచి
యేడింట నేడింట నేపున నంగదు, గొనకొని కపులను గుదులు గ్రుచ్చి
డెప్పరంబు గాఁగ డెబ్బదిశరములు, నినిచె రామచంద్రు ననుజు మేనఁ
బ్రహ్మాండ మెల్లఁ బగులంగ నార్చుచు, మేఘనాదుఁ డిట్లు మెఱసి పోరె.

శా. ఉచ్చార్యత్వవిజృంభమాణదృఢచాపోన్ముక్తభల్లీకృతో
ద్యచ్ఛ్రీ నెంతయు మించి రాఘవభుజాదర్పోద్యమన్యక్క్రియా
సచ్ఛ్రీయఃకుతుకంబునం బొలిచె [2]విశ్వవ్యాప్తిమద్భీమలో
లచ్ఛ్రిత్యర్థ్వసుదుస్సహధ్వనితలీలాభూతజీమూతుఁడై. 1267

వ. ఇట్లు కపివాహినీచక్షురంధ్రీకరణపటువిశిఖాంధతమసంబు గావించిన. 1268

సీ. హనుమంతుఁ డద్రియు నంగదుం డుపలంబు, శక్తి నీలుండును సర్జకంబు
నలుఁడు సుగ్రీవుండు నగపరంపరలును, జయశాలి యవ్విభీషణుఁడు గదయు
ననలుఁడు [3]ఘనపనసావనీరుహమును, సంపాతి తాలవృక్షమును నితర
కపియూథపులు మహాఖదిరాదితరువులు, సౌమిత్రి యినుమూఁడుసాయకములు
రామచంద్రుండు మూఁడునారాచములును, శరభజాంబవదాదులు శైలతరులు
నొక్కపరి మీఁదనడరింప నురుశరముల, నుఱక యన్నింటి రావణి నుఱుము సేసి.

తే. ఒలసి మేనులు నువ్వగింజలకు నైనఁ, దెఱపి లేకుండ శరములు దీటుకొలిపి
ప్లవగచక్రము నంతయు బడలుపఱిచి, యేఁగి లంకకుఁ గ్రమ్మఱ నింద్రజిత్తు.

క. అంతయుఁ దన కెఱిఁగించిన, నెంతయు దశముఖుఁడు గినిసి యి ట్లనియె మహా
సంతాపదహనతప్త,స్వాంతోత్థితధూమజాలసాదితతనుఁడై. 1271

చ. కొలఁదికి మీఱువానరులఁ గూలిచి వచ్చితి నంచు నేపునం
బలుమఱుఁ జెప్పనేల నినుఁ బంపుట యూరక [4]వచ్చుచుంట కే

1. జలము డింపక నొంచి గవయు. 2. శశ్వద్వ్యాప్త్యుగ్రఘువద్భ. 3. మహాదసనావనీరుహమును.
4. వచ్చుపొంటికే.

నిలుతురె నీ యెదుర్చునెడ నిర్జరు లాదిగఁ గ్రోఁతు లెంత మ
ర్త్యులయును లేమిచెప్ప వశిఁ ద్రుంపుము పొమ్ము జయించి రమ్మొగిన్.

మ. అనినన్ రావణి తండ్రి వీడుకొని ము న్నాకుంభకర్ణాదివీ
రనికాయంబులు గూలె నింక ననిలో రాముం దదీయానుజున్
ఘనబాహాయుగశక్తి గెల్వఁగ నశక్యం బంచు మాయాబలం
బున నోడింపఁగ నుత్సహించి కదలెన్ భూరిప్రతాపంబునన్. 1273

—ఇంద్రజిత్తు మాయాసీతను జంపుట.—

శా. మాయాసీత నమర్చికొంచును మహాసత్త్వోపేంద్రవ్రజా
శ్వీయస్యందనబృందభీమపలభుక్సైన్యైకసాహాయ్యక
ప్రాయుం డై కదలెం బ్రచేతసునిదిగ్భాగంబునం దంతలోఁ
బాయం జొచ్చిరి వానరుల్ భయపరిభ్రాంతాత్ము లై యత్తఱిన్. 1274

శా. హేలోత్పాటితశైలుఁ డై యనిలజుం డేతేరఁగాఁ జూచి నీ
వేలా వచ్చెద వృద్ధతిం గపులతో నీజానకిం జూడుమా
యాలోలాక్షికతంబునం గలిగె మా కీపాట్లు ఖడ్గంబునన్
వే లీలం దల ద్రెవ్వ వ్రేసెద రణోర్విం బూజ యీ నట్లుగన్. 1275

చ. పులికడఁ జేరి యున్నమృగిపోలిక నస్రులు గ్రమ్మ దేరఁగాఁ
దలఁకుచు హా రఘుప్రవర దాగుణుఁ డై యిదె యింద్రజిత్తు న
న్నలయక చంపఁగాఁ దొడఁగె నాథ ననున్ విడిపించి కావఁగాఁ
గలఁపఁగదయ్య నాఁగ నతిదర్పితుఁ డై తల పట్టి యీడ్చినన్. 1276

చ. అనిలజుఁ డంత ని ట్లనియె నాతని కోరి దురాత్మ యక్కటా
దనుజుఁడ వైన నేమి యతిదర్పమునన్ సతిఁ జంపఁగూడునే
యనయము విశ్రవస్సునకు నారయ మన్మఁడ వౌదు వెప్పుడుం
గనికర మేది దైత్యులకుఁ గట్టిఁడిధర్మ మెఱుంగవచ్చునే. 1277

మ. అనుచుండం బ్రహసించి కైకొనక వాఁ డంకించి ఖడ్గంబునం
దునిమెం గ్రతవజానకీశిరము వే తూలంగ వాతూలనం
దన నీయేలిక యైనరామునకు నీతన్వీవధం బంతయుం
జని వేవే యెఱిఁగింపు మన్న విని నా సామీరి శోకార్తుఁ డై, 1278

వ. ధైర్యం బవలంబించి పురోభాగంబున నక్షిగతుం డగుకృతాపరాధు నింద్రజిత్తు నక్షిగతుంగాఁ దలంచి నలుదెసలం బఱచువనచరానీకంబు ననూనయించి మరల్చినం దద్బలంబు గృతసన్నాహం బై మహీధరమహోపలమహీరుహాదిసనాథం బై పరివేష్టింపం బవమానసూనుండు నొక్కమహాపాషాణంబు మేఘనాదునరదంబుపై వైవ నతండు మేఘనాదంబు ననుకరించుసింహానాదంబు సెలంగ రథంబు తొలంగం బఱపి తప్పించిన నది నేలం బడినం గపిబలంబును | బిరుసున

రాక్షసానీకంబుపైఁ బాదపాదివర్షంబులు గురిసినం జెదరి పఱచుచున్న నిజసై
న్యంబుదైన్యంబు మాన్చి రావణతనయుండు పరిఘపరశుపట్టిసప్రాసశూలముద్గ
రాదిసాధనంబులం గపులఁ గాందిశీకులం జేసె నంత నాంజనేయుం డలసి సాల
సినశాఖామృగేంద్రుల నివర్తించి వారల కిట్లనియె. 1279

క. మీ రేల యిచట నిలువఁగఁ, బో రేల నరేంద్రుకడకుఁ బో రేల విభుం
జేరితిఁ జెప్పం జరవుద, మారీతిన యుంచుఁ బోయి రట రావణియున్. 1280

ఉ. నిఘ్నతతోడ వీరు కృతనిశ్చయులై చని రింక నేను ని
ర్విఘ్నమునన్ నికుంభిలఁ బ్రవీణత శత్రువినాశకృత్క్రియో
పఘ్నత హోమకృత్యము వినాభావముతో నొనరింతు నంచు జం
భఘ్నునిషూదనుం డరిగెఁ బ్రస్ఫురదర్కసమానతేజుఁడై. 1281

ఆ. అభిచారికక్రియారంభుఁడై వాఁడు, నురుతరార్చి వీతిహోత్రుఁ బ్రీతిఁ
బలలశోణితాదిబహువిధాహుతులచే, నమరఁ దృప్తుఁ జేయునవసరమున.

సీ. పశ్చిమదిగ్భాగబహుళనినాదంబు, విని రామచంద్రుండు వెఱఁగుపడుచు
ఋక్షనాయకుఁ బిల్చి యిట్లను హనుమంతు,నకుఁ గీడు గల్గెనో నామనంబు
దలఁకెడు నీ వేగి దానిఁ దథ్యంబుగా, నరసి రమ్మని పంప నాతఁ డపుడ
భల్లూకశతకోటిబలములతోఁ గూడి, పడమటి కరుగుచో నడుమఁ గనియె
వచ్చువాయుసుతునిఁ జెచ్చెర నాతండు, నింద్రజిత్తుచేత నెల్లఁ జెప్పి
నేను రాఘవులకు నెఱిఁగించి వచ్చెద, నీవు గదలకుండు మిచట ననుచు.

ఉ. వచ్చుచునున్న వానిఁ గని వారిజబాంధవవంశసంభవుం
డిచ్చ మెయిం దలంచె నిపు డీతనిచందము వేఱు గావునం
గ్రచ్చఱఁ గీడు చెప్ప నొకకర్జము దోఁచెడు నంచు నాతఁడుం
జెచ్చెర రావణాత్మజుఁడు సీత వధించినజాడ చెప్పినన్. 1284

ఉ. అశనినిపాతఘోరతరమైననిజప్రియభామపాత మ
ద్దశముఖసూతి చేసె నని తత్క్షణమాత్రమునన్ విచేష్టుఁడై
దశరథరాజనందనుఁడు ధారుణిపైఁ బడి మూర్ఛ నొందె దు
ర్దశతనుఁడై సమీరహతి వ్రాలినభూమిరుహంబుచాడ్పునన్. 1285

క. హరిసేన వగలఁ బొగులఁగ, నెరియుచు లక్ష్మణుఁడు దుఃఖ మెడలింపంగా
నరుదెంచి తొడలమీఁదట, నిరవుగ రాఘవుని నునిచి యిట్లని పలికెన్.

ఉ. సముచితధర్మవర్తనము సల్పుచు సత్యదృఢప్రతిజ్ఞ ను
త్తముఁ డగునీకు నిట్టి వితతం బగుకీడు జనించె నక్కటా
యమలినధర్మమార్గము జయాస్పద మం డ్రది నేఁడు వైపరీ
త్యము నిటు లొందె సజ్జనుల కాపదలున్ సమకూఱె నీగతిన్. 1287

మ. భజనీయుం బనుచింత లేక మదిలోఁ బ్రాజ్యాక్షమారాజ్యముం

ద్యజనీయంబుగఁ జేసి కాఱడవులం ÷ దద్భంగి వర్తింపఁగా
నిజమై యాపురుషార్థముం గలుగునే ÷ నిక్కంబు కాదే పుర
స్థజగన్మానితవస్తువుల్ విడిచినన్ ÷ సౌఖ్యంబు సిద్ధించునే. 1288

క. ధనహీనుఁ డైనపురుషున, కనయముఁ జెడుఁ గార్యసిద్ధు ÷ లన్నియు గ్రీష్మం
బున సెలయేఱులక్రియ బహు,ధనుఁ డైన నభీష్టసిద్ధి ÷ తథ్యము వొందున్.

సీ. అతండె పురుషుండు ÷ నతిగుణాన్వితుఁడును, భాగ్యవంతుండును ÷ బండితుండు
సర్వసంపన్నుండు ÷ సరసుండుఁ గులజుండు, శూరుం డుదారుండు ÷ సువ్రతుండు
మాననీయుండును ÷ మహితచారిత్రుండుఁ, బ్రాజ్ఞుండు జగదేక÷పూజ్యతముఁడు
సకలకలావంతుఁ ÷ డకలంకమతిశాలి, రూపింపఁగా శుభ÷రూపయుతుఁడు
మిత్రు లతనికి బంధులు ÷ [1]మేటిసఖులు
ఘనయశఃఖ్యాతిబలధర్మ÷కామములును
బరమసౌఖ్యంబు లుపభోగ÷భవ్యములును
ధనికుఁ డెవ్వఁడు మిక్కిలి ÷ ధరణిలోన. 1290

క. ఎదిరికి వచ్చినరాజ్యము, మదిమది నటు గోలుపోయి ÷ మానము దూలం
జదు రేది కాననమునకు, ముదమునఁ జనుదెంచుకంటె ÷ మోసము గలదే.

వ. అది యట్లుండె. 1292

మ. నికృతిప్రోద్ధతుఁ డైనరావణునకున్ ÷ సీచేతఁ జా కుండ న
త్యకలంకం బగుసచ్చరిత్రమున నిత్యాసక్త యై యున్నజా
నకికిం గూడనిచావు గల్గె నవసా÷నం బైనఁ దప్పింప నే
రికి శక్యంబును గాదు దైవఘటనా÷రిష్టంబు సామాన్యమే. 1293

క. అనుచును శోకావేశం, బునఁ బొగులుచు లక్ష్మణుండు ÷ భూపుత్రి యెడం
బెనువగలఁ బొందురఘుపతి, ననునయమునఁ దేర్చు చున్న÷యానసమయమునన్.

శా. కాలోత్తాలపయోదమధ్యగతశ÷క్రస్పర్ధి యై సాహసా
భీలాస్త్రాళిను లేఁగుదేర నడుమం ÷ బెంపొరుమ త్తద్విప
శ్రీలీలన్ దశకంధరానుజుఁడు వ÷చ్చెన్ రాఘవుం గానఁగాఁ
బ్రాలేయాంచితపద్మతుల్యవిగళ÷ద్బాష్పాంబుసిక్తాననున్. 1295

చ. కని యది యేమియో యనుచుఁ ÷ గారణ మారయఁగాఁ దలంచి చ
య్యన నరుదెంచి రాఘవన÷రాధిపుచంద మెఱుంగ వేఁడి య
ల్లన తను వంతతో నడుగ ÷ లక్ష్మణుఁ డిట్లను నింద్రజిత్తు దా
ననిమొన సీతఁ జంపె నని ÷ యాహనుమంతుఁడు చెప్పె నావుడున్. 1296

శా. భూనాథోత్తమ సీతచావరయఁగా ÷ బొంకౌట తథ్యంబు మా
యానిష్ఠాతుఁడు మేఘనాదుఁ డనపా÷యప్రౌఢిఁ దా హోమతం

1 మేలుసఖులు...ఖ్యాతిబలవర్ధకాముకులును...డెవ్వఁడు వానిని ధరణిలోన.

త్రాణసత్త్వము నిర్వహింపఁగ నుపాయం బిట్టు చింతించె దే
వా నాపల్కెడి నమ్ము ధీరునకు నీ వంతం బడం బోలునే. 1297
క. కావున వేలిమి విఘ్నము, గావింపఁగ వలయుఁ గపినికాయము నెల్లన్
రావించి వేగ పనుపుము, భూవల్లభ తడవు సేఁత పోల దరయఁగన్. 1298
శా. గృధ్రోలూకగరుత్సమీరవిచలత్కేతువ్రజంబుల్ గల
త్త్వధ్రిచ్ఛేదవివల్గనోద్ధతహయవ్రాతంబు దైన్యోపసీ
దద్ధ్రీస్వీభవదార్ద్రదానజలమాతంగంబు గాఁ బోరిలో
సధ్రీచీనతఁ దాల్పఁగాఁ బనుపుమీ సౌమిత్రితో సైన్యముల్. 1299
చ. గొనకొని హోమకృత్యము నికుంభిలయం దొనరించు చున్నయ
ద్దనుజునిఁ గూల్ప లక్ష్మణు నుదగ్రతఁ బంపుము వేగవత్కన
త్కనకమనోజ్ఞపుంఖశరతాడితుఁ జేయుఁ బ్రచండమూర్తియై
మొనసి నఖంబులన్ హరి సముద్ధతిమైఁ గరిఁ ద్రుంచుచాడ్పునన్. 1300
మ. వినుమా రాఘవ దాశకంఠి మును దోర్వీర్యం బఖర్వంబుగా
నొనరింపంగఁ దలంచి చేసెఁ దప మత్యుగ్రంబుగా దాన మె
[1]చ్చినవాఁ డై సరసీజయోని వెస నిచ్చెం గామగాశ్వంబు లిం
పొనరన్ బ్రహ్మశిరోస్త్రముం దగ నజయ్యం జేరికిం బోరులన్. 1301
ఉ. కీశచమూసమేతముగఁ గింకను లక్ష్మణుఁ డాజిలోన నా
కీశనిషూదనుం గదిసి దేపునఁ దూపులపాలు చేయఁ గీ
నాశనివేశనంబునకు నమ్మినకాఁ పగుపక్తికంఠుఁడున్
నీశరవృష్టి నీల్గు నిది నిక్కము గాఁగఁ దలంపు మాత్మలోన్. 1302
వ. అనిన విని దశరథనందనాగ్రజుం డనుజున కిట్లనియె. 1303
చ. అరయఁగ మేఘమండలమునందుఁ దిరోహితుఁ డై నభానుతో
నొరయుచు మాయలం దనరి యుద్ధము సల్పెడు మేఘనాదుతో
దొరయఁగ లేరు దిక్పతులు దోర్బల మొప్పఁగ నీవు వాని ను
ద్ధురతరసాయకావలులఁ ద్రుంచి వధింపుము తెంపు పెంపునన్. 1304
చ. జయ మొసఁగున్ రమావరుఁడు శంకరుఁడున్ సుఖ మిచ్చు నగ్నియున్
నియతము దేజ మొప్పఁ గరుణించుఁ జిరాయురుపేతుఁ జేయు బ్ర
హ్మయు నని పెక్కుదీవనల నాపతి తమ్ముని గారవించె వే
డ్కయుఁ గృపతోడి నెయ్యము బెడంగున ముప్పిరి గాఁగ నెంతయున్. 1305
మ. హరుచాపం బనఁ జోలువిల్లు నశనివ్యాఘాతబృందంబుతో
నరిఁ జేయం దగుసాయకంబులు నుదంచద్భీమనక్తంచరో
త్కరముం గూలుపఁ జాలుఖడ్గము సముద్యద్వజ్రసంఘాతభా

1 చ్చినవాఁ డౌచు సరోజయోని.

స్వరసారం బగుజోడుఁ దాల్చి తనరెన్ సౌమిత్రి చూడం గడున్. 1306

మ. అనపాయం బగురామచంద్రునియమోఘాశీర్వచోవిభ్రమం
బున నత్యంతముఁ దేజరిల్లుచు మహాభూరిప్రతాపంబుచే
ఘనుఁడై శారదచండభానుకరణిం గ్రవ్యాదసేనాతమో
హననుం డై కపివక్త్రపద్మములకున్ హర్షంబుఁ బెంపారఁగన్. 1307

ఉ. అన్నకు మ్రొక్కి నిల్చి వినయంబున రాఘవునాజ్ఞ నెంతయుం
బ్రన్ననయించి విష్ణుఁడు సుపర్ణుని నెక్కినమాడ్కి వేడ్కతోఁ
బన్నగ వాయుసూతిపయిఁ భాతిఁ దనర్చుచు లక్ష్మణుండు మే
రూన్నతశృంగదేశమున నొప్పుమృగేంద్రునిఁ గ్రేణిసేయుచున్. 1308

—లక్ష్మణుఁడు వానరసైన్యముతో నికుంభిలకుఁ బోవుట.—

క. కదలె రభసమున ధర గ్రక్కదలఁగ శేషుండు [1]శిరము లల్లన వంపం
బదిలంబు లేక కూర్మము, చదికిలఁబడ దిగ్గజములు సరి మ్రొగ్గతిలన్. 1309

క. గోలాంగూలబలంబులు, వాలము లల్లార్చ జాంబవత్ప్రముఖమహా
భీలతరభల్లయూథము, కోలాహల మొదవఁ గదలెఁ గోటులసంఖ్యల్. 1310

క. చటులతరసమయజయలం, పటపటుతరబాహుదండభాసురశైలో
త్కటకోటికూటపాటన,నటనం బొనరంగఁ గదలె నగచరబలముల్. 1311

క. శుండాలసములును దటి,న్మండలనిభులై నబుభుక్షు నగచరవీరుల్
మెండుగఁ గదలిరి కాటుక,కొండలలోఁ గలయుపసిఁడికొండ లనంగన్. 1312

తే. ఉగ్రవేగులు ముప్పదియోజనములు, నొక్కనిమిషంబులోపల నుక్కుమిగిలి
కదియఁ దరువులు వడిఁ జాఁప కట్టువడియెఁ, బాదఘట్టనఁ బొడియయ్యెఁ బర్వతములు.

వ. అంత.

సీ. ధీరసత్త్వంబుల దిగ్గజంబుల కైన, సిగ్గు పుట్టించెడి సింధురములు
గతివిశేషంబుల శతమఖుతురగంబుఁ, దలవంపఁ జేయుసైంధవగణంబుఁ
జటులజవంబునఁ జండభానుని తేరు, సరకుసేయనిమహాస్యందనములు
భూరిపరాక్రమంబున సింహముల తెంపు, కలిమి మెచ్చనియట్టికాల్బలంబు
బృంహితంబులు హేషలుఁ బృథులనేమి,సింహనాదంబు లందంద సెలఁగ ఘోర
సమరసన్నద్ధమైనరాక్షసబలంబు, రమణ ముందటఁ బొడగాంచె రాజసుతుఁడు.

క. వడిఁ దటిమిగొనుచు నదియును, నడతెంచెన్ వెల్లివిరిసి నాదము లెసఁగన్
జడనిధుల మీఱి కపులను, సుడిగొలుపుచు నసమసమరశుంభద్గతి యై. 1315

చ. దరువులుఁ గొండలుం బెఱికి దారుణభంగి నిశాటకోటిపైఁ
గురిసిరి వానరాధిపులు కుప్పలుగా నట రాక్షసాళియుం
బరశుగదాస్త్రముద్గరకృపాణములన్ వడి మర్కటేంద్రులం

---

1 దలలు గదలుప సరసన్.

బోరిఁ గడవంగఁ జొచ్చె సురశత్రుబృందము లుబ్బుచు స్రుక్కుచుండఁగన్. 1316
చ. అదలుపులం బ్రచండ మగునార్పుల లంకయు నీవలావలై
కదలినభంగిఁ దోఁపఁ బరిఘంబుల నీఁటెల ముద్గరంబులన్
గదలను భిండివాలముల గ్రక్కునఁ గూల్చుచు వాఁడితూపులన్
గుదులుగ గ్రుచ్చె నాదితిజకోటి వనాటులఁ జేటుపాటుగన్. 1317
ఉ. గ్రక్కున వానరాధిపులు గర్వమునం దమలావు పెంపున
న్లెక్క యొకింత లేక యతినిష్ఠురతం గడకాళ్లు వట్టి యో
దిక్కునఁ దారలై చదలఁ ద్రిప్పుచు వీచి వధించి రేపునన్
ముక్కులఁ గన్నులం జెవుల మోముల నెత్తురు లొల్క దైత్యులన్. 1318
శా. ఖేలద్విక్రమ మైనదైత్యబలముం గీశావలిం గిన్కతోఁ
గేలన్ వ్రేయుచుఁ దూపు లంగములలోఁ గీలించుచుం దెంపునం
గాలన్ మట్టుచు నిట్టు నట్టుఁ గదలం గానీక యుద్వృత్తిఁ గీ
లాలంబుల్ దొరఁగంగ నొక్కవడి నేలం గూల్చెఁ బెల్లార్చుచున్. 1319
క. ఎరగలి యెండినయడవుల, దరికొనుచందంబు మిగుల దర్పము పెరుఁగన్
హరిసేన గడఁగి దైత్యులఁ, బొరిమార్పఁగఁ జొచ్చె ముష్టి భూరుహగిరులన్.
ఆ. శైలతటము దాఁకి సలిలప్రవాహంబు, మిగులజవము దక్కి మగిడి పాఱు
కరణి దైత్యబలము కపినికాయంబుతోఁ, దెగువఁ బోడిచి యోడి తిరిగిచనిన.
చ. పదిలముతోడ నాహుతులు పావకులో హరివైరి నూటతో
మ్మిది దగ వేల్చి యంతటను మిక్కుటమై కపు లేఁగుదెంచినం
బదరుచు స్రుక్కునివంబు లటు పాఱఁగవైచి రథంబుపై రణో
న్మదసముదగ్రవృత్తి నురుమాయుఁడు నిల్చెఁ బ్రతాప మేర్పడన్. 1322
సీ. కోపంబు గదిరినఁ గొలుముల కెన యైన, కన్నుల నిప్పులు గడలుకొనఁగ
మెఱుఁగారుకోఱల మించులు గదురంగ, నతిభీషణంబుగా నవుడు గఱచి
పెనుపొందఁగా మృత్యుభీషణభ్రూలతా, విభ్రమం బగు చున్నవిల్లు దాల్చి
కడఁగి కాలాంతకుకడగంటిచూడ్కులఁ, దలఁపించుశరములదర్ప మెసఁగ
గుణవినాదంబు లెల్లదిక్కులను నిండఁ, బద్మజాండంబు నొక్కటఁబగుల నడువ
రౌద్రమున వచ్చునయ్యాదిరుద్రుఁ డనఁగ, నిట్టులేతెంచె నేత్తెఱ నింద్రజిత్తు.
వ. వచ్చి తోరంబు లగుశరాసారంబుల రోదోంతరంబు నీరంధ్రంబు గావించి
కపిసేనకుం గవిసి. 1324
ఉ. కట్టలుకం బ్రచండతరకాండము లొక్కొకనందు నేపునం
గట్టలు గాఁగ నేసి తమకం బొదవం గడుదుర్నివారుఁడై
చట్టలు చీరియుం దొడలు చక్కలు చేసియుఁ జెండి వైచియుం
బొట్టలు సించియున్ మెడలు బోరనఁ ద్రుంచియుఁ బో రొనర్పఁగన్. 1325

వ. అయ్యవసరంబున ననిలనందనుం డొక్క మహామహీధరంబు వెఱికి కదిసి దానవులం జదుపుచు వ్రేయుచుం బడలుపఱుచుచుం గసిమసంగి బారిసమరునప్పుడు గినిసి యొక్కమొగిం జుట్టుముట్టి శూలపరశుకరవాలపట్టిసప్రాసపరిఘభిండివాలచక్రశరముష్టికరతలప్రహారంబుల నొప్పించిన నవి గైకొనక వారల సమయించుచున్నం గని మేఘనాదుం డాంజనేయున కభిముఖుం డై తనసారథి నరదంబు వఱప నియోగించిన వాఁడు నట్ల చేయ నిజానుజాతవధంబు దలంచి బహువిధాయుధంబులు పరఁగించి క్రమ్మఱి యవశిష్టం బగుహోమంబు సంపూర్ణంబు సేయం దలంచి యరిగిన నెఱింగి విభీషణుండు సౌమిత్రి నచటికిం దోడ్కొనిపోయి వానిహోమంబు సూపి యి ట్లనియె. 1326

సీ. మున్ను వీఁ డిచ్చోన § మునుకొని హోమంబు, నలిపి భూతములకు § బలులనొసఁగి
సంప్రాప్తకాముఁడై § సంగ్రామమున నదృ,శ్యాకారుఁడై పేర్చి § యమరనాథు
నోడించెఁ బలుమాఱు § నోలి దిగీశుల,తోన కావునఁ గడు § దుర్జయుండ
యిదె కంటె యిప్పుడు § నీహుతాశనులోన, నరుదార వెడలెడి § నురురథంబు
రక్తలోచనాంగ § రాగమాల్యాంబర,కవచములును నసిత § కాయుఁ డైన
సూతుతోడ రక్త § సురుచిరాశ్వములతో, [1]నగ్నివర్ణభాతి § ననుకరించి. 1327

ఉ. ఈరథ మెక్కి వీఁడు రణ § మేపునఁ జేయఁగ వచ్చెనేని బృం
దారకనాథముఖ్యు లగు § దానవవైరులు నిల్చి గెల్వఁగా
లే రది గావునన్ నృపని § లింపకులాధిప యింతలోన నీ
ఘోరశరాబ్ధి ముంచి వడిఁ § గూల్పుము విక్రమ మొప్ప నావుడున్. 1328

చ. ప్రణుతపరాక్రమార్కుఁ డగు § రాజకుమారమృగేంద్రుఁ డవ్విభీ
షణుపలు కంతయున్ విని న § సారశరాసనచారుశింజినీ
రణనముచేత రోదసి వి § రావము నొందఁగ దిక్తటాత్తవా
రణములు మ్రొగ్గతిల్లఁగ ధ § రావలయంబు వడంకునట్లుగన్. 1329

వ. నిశితప్రచండకాండసహస్రంబులు పరఁగించి సమాహ్వానంబు సేసినం బరిత్యక్తహోమవిధికలాపుం డై. 1330

ఆ. అంత నగ్నివర్ణ § మయినరథం బెక్కి, ఘోరుఁ డైనయంత § కుండపోలె
నరుగుదెంచి పలికె § నవ్విభీషణుఁ గాంచి, యింద్రజిత్తు రోష § మినుముడింప.

క. పినతండ్రి వయ్యు నక్కట, కనికర మొకయింత లేక § కడఁగి వధింపం
బనిచెదవు మానవాధము, నను గెలువఁగ వశమె దేవ § నాథున కయినన్.

క. పొం దైనబంధువర్గము,పొం దొల్లక యన్నతోడి § పొత్తు విడిచి చే
రం దగనిమనుజుఁ జేరుట, నిందకు నొడికట్టి తివు § నీచచరిత్రా. 1333

వ. అనిన నప్పలుకులు విని విభీషణుం డతని కి ట్లనియె. 1334

---

1 నగ్నివర్ణజాతు.

చ. పరులధనంబు కొంచుఁ బర భామలఁ బట్టుచు విప్రులన్ మునీ
శ్వరుల వధించుచుం ద్రిదశ వర్గముతోడుత విగ్రహించుచుం
గరుణ యొకింత లేనిదశ కంఠుని చెయ్వులఁ జేసి నామనం
బెరియుచునుండ నిప్డు ధర ణీశ్వరు రాఘవు నాశ్రయించితిన్. 1335

చ. నిను వధియించు లక్ష్మణుఁడు నీ వెట కేఁగిద వింక నోరి నీ
కును నిటఁ దొంటికై వడి ని కుంభిలకుం జొరరాదు మిన్ను సా
చ్చిన జలరాశిలోపల వసించిన దిక్కులయందు డాఁగినన్
వెనుకన వచ్చి కూల్చు నృప వీరుని బాణ మమోఘ మై వెసన్. 1336

వ. అనినఁ బంక్తికంధరనందనుండు గినిసి యిట్లనియె. 1337

చ. నమలెదఁ గాలమృత్యువును నామ మడంగఁగఁ బట్టి కాళ్ల చేఁ
జమరెద బాడబానలముఁ జండత భైరవు రూపుమాపెదన్
సమయఁగఁ జేసెదన్ విబుధ సంఘము నెల్ల నవక్రవిక్రమ
క్రమమున భద్రకాళిఁ గడ కాలన మట్టక నొక్కవేల్మిడిన్. 1338

ఉ. పంతముతోడ దిక్కరులఁ బన్నుగఁ జేతులఁబట్టి తాఁకులా
డింతు నె యేడువార్ధులఁ గ డిందిమగంటిమిఁ జొచ్చి రొంపి గా
వింతు నె నింగియున్ భువియు వేడుకఁ దాళముచేసి బిట్టు వా
యింతు నె కొంకులేక వడి నీభువనంబులు మ్రింగిపుత్తు నే. 1339

శా. ఓహో చాలును బెక్కుపంతములు శౌర్యోద్వృత్తిమై నున్న నా
బాహాసత్త్వము నీకుఁ గానఁబడఁగా బాణావలిన్ వానర
వ్యూహంబుం బొలియించి రామువిజయో ద్యోగంబు మాయించెదన్
హాహాకారము పుట్టఁజేసెద నిలింపాధీశలోకంబునన్. 1340

—✿ ఇంద్రజిల్లక్ష్మణులయుద్ధము. ✿—

మ. అనుచుం జేరఁగ వచ్చి లక్ష్మణ వృథాయాసంబు నీ కేల వే
చను మెచ్చోటికి నైన నీతరమె దోస్సారంబునం బోరఁగా
నను మున్నీవు నెఱుంగు దారయఁగ నా నాగాస్త్రపాశంబు లే
పున బంధించిన వన్నియున్ మఱచితే మోహంబునుం గల్గనే. 1341

క. నాకార్ముకముక్తము లై, భీకరబాణములు నిన్నుఁ బిడుగులఁబోలెన్
వేకూల్చి తనివి సల్పుం, గాకోలూకోగ్రజంబుకంబుల కాజిన్. 1342

క. అన విని లక్ష్మణుఁ డిట్లను, గనునట్లుగ నెదుర నిల్వఁ గాలేక మమున్
గనుమొఱఁగి పాడి దప్పుచు, నని చేసిన నిన్ను శూరుఁ డండ్రే చెపుమా.

క. ఉరుబలుఁడ వయ్యుఁ దస్కర, చరితంబునఁ బొడిచి తీవు చటులాస్త్రమునన్
ధరఁ గూల్తు నిన్ను ననవుడు, నరుదెంచి యుదంచితాట్టహాసం బొదవన్.

క. కోపంబు గదుర దృఢతర, చాపము తెగనిండఁ దిగిచి శరములు గురియన్

భూపసుతుఁ గాఁడి మఱియును, నేపున ధరఁ జొచ్చి చనియె నంతయు వడితోన్.

వ. మఱియు మూఁడేసి యంతం బోవక నిశితశరపరంపరలు నిగిడింప నవియు నత నియంగంబులందుల శోణితంబునం దడియక భూవివరంబు సొచ్చె నంత రుధిరధారాసిక్తాంగుం డై సధాతునిర్ఝరం బైన ధరాధరంబునుంబోలె సౌమిత్రి సక్రోధుం డై చండభానుని కెదురు మందునట్టి నిశితకాండంబున వానివక్షంబు గాఁడ నేసిన రుధిరోద్గారం బొదవ మూర్ఛిల్లి యంతన తెలిసి. 1346

మ. రభసోదంచితసింహనాదము ధనుర్జ్యారావముం వజ్రస
న్నిభబాణౌఘవిఘట్టనధ్వనితముం నీరంధ్ర మై కల్పసం
క్షుభితోగ్ర[1]తరాంతకప్రహసితక్రూరక్రమం బై వెసం
నభముం దిక్కులు భూమియుం బగిలెనో నాఁగం బ్రవర్తిల్లఁగన్. 1347

ఉ. లావును విక్రమంబును బలంబును బీరము నొప్పఁ దేజముం
జేవయు మత్సరంబుఁ దమకించి తమికింకయు నొక్కరూపుగా
రావణుకూర్మినందనుఁడు రాఘవుతమ్ముఁడుఁ బోరి రుగ్రసం
భావనతోడ బాణశతపాటితవిహ్వలితోరుగాత్రు లై. 1348

చ. అరయ ననూనమైనవిజయంబుఁ బరాజయముం సమంబు లై
పరువడితోడ నివ్వటిల భానుకులుండును దాశకంఠియుం
దిర మగుసత్త్వభుత్వమున ధీరత నొచ్చెము లేమిఁ జెందుచుం
సరసిజమిత్రుచందమును జందురుచందముఁ దాల్చి రంతయున్. 1349

సీ. పెనుమంచు గవిసిన మునిఁగి కానఁగరాని, భూధరంబులతోడిపోల్కి గలిగి
మిగులదట్టము లైన మేఘమండలముల, నడిమిచంద్రార్కులబెడఁగు గలిగి
ప్రథితమహాయనపంజరంబులలోని, వరమృగేంద్రంబులకరణి గలిగి
యొగిఁ బ్రమాదంబున [2]నోదంబులోఁ జిక్కు, సామజంబులతోడిసాటి గలిగి
దశరథాత్మజుండు దశకంఠసూనుండు, మొగిఁ బరస్పరాస్త్రములను జేసి
యతితిరోహితాంగు లై తమస్సంఛన్న, పరపదార్థము లనఁ బఱపు దక్కి.

వ. మఱియును. 1351

క. ధీరోద్ధతు లురుగర్జా, ధారులు నరదైత్యరాజతనయులు బాణా
సారములు దఱిమి కురియుచు, ధారాధరము లనఁగా నుదారక్రము లై.

క. రవికిరణంబులు దూఱక, పవనునకుం జొరవ లేక బాణావలిచే
నవిరళతిమిరము గవిసెను, భువనోదర మెల్ల నిండఁ బృథుసంచర మై. 1353

మ. బలగర్వంబుల వీఁడు లోకములకుం బాటిల్లుహృచ్ఛూల మై
బలభిద్భేదము సేసె వీనిఁ దగ నీబాణానలోగ్రార్చులన్
శలభప్రక్రియ నీఱు సేయు మని కీశవ్రాతముల్ పెక్కుభం

1. తరాట్టహాసహసిత. 2. నోదంబులోపలఁ బడుగజంబులతోడి పాటి గలిగి.

గుల దీవించిరి రాఘవానుజు బలోగ్రుఁ వీరచూడామణిన్. 1354

క. బాహాసారము నురుస, న్నాహంబును జాపనైపుణంబును విజయో
త్సాహంబు మెఱయ లక్ష్మణుఁ, డాహవమునఁ దేజరిల్లు నరుఁడుఁ బోలెన్.

సీ. చెలువారు జయలక్ష్మి చేయూఁతగాఁ గగు, విలసితకార్ముక మలవరించి
విక్రమశ్రీ కంఠవిపులగుణం బైన, గొనయంబు [1]సారణంబును నొనర్చి
నీరంధ్రసాంద్ర [2]మౌర్వీరనాదంబునఁ, దిగిచి కర్ణాంతంబు తెగకుఁ దార్చి
పుంఖానుపుంఖమై పొరిఁ గమయంతన, వెడలె నా నర్చుల వింటఁ బేర్చి
వడి రసాతలభాగంబు వెడలి వచ్చి, కడఁగి కన్నుల విషములు గ్రక్కునట్టి
కాలభీషణభుజగుల కంటె బెడిఁగ, మైనతూపులు సౌమిత్రి పూని యేసె.

చ. గిరిశుఁడు నంధకాసురుఁడుఁ గేసరియుం మదసింధురంబు నా
హరియును వృత్రుఁడుం ఖగకులాధిపుఁడుం భుజగంబు నేపుతో
నురవడిఁ బోరు చందమున నుద్ధతవిక్రముఁ డైన మేదినీ
శ్వరతనయుండు దైత్యకులవర్యతనూజుఁడుఁ బోరి రుగ్రతన్. 1357

లయ. చండతరసారవినుతుం డగుసమీరతనయుండు ఫణిరాజభుజదండములు గ్రాలన్
మెండుకొని రక్కసుల గుండె లగలం బొడిచి కొండలను మ్రాఁకులను నిండఁ బడఁగా ను
ద్దండముగ గీటడఁచి దండి గలదానవుల నొండెడకుఁ బాఱఁ గని చెండి తనసత్త్వో
చ్చండిమకు సాటిగ నఖండరణవిక్రముఁడు చండకరుభంగి నరిచండుఁ డయి క్రాలెన్.

చ. మఱియు విభీషణుండు దన మంత్రులుఁ దానును గూడి నేపునం
దఱిమి నిశాతహేతివితతస్ఫురదస్త్రము లేసి దైత్యులం
నుఱుముచు రూపుమాపుచును నొంచుచుఁ ద్రుంచుచుఁ బేర్చి కంఠముల్
నఱకుచు నొక్కపెట్టును రణంబునఁ గూల్చె నుదగ్రమూర్తియై. 1359

ఆ. ఇంద్రజిత్తు మునుప నెంతయుఁ గోపించి, యతని మీఁద వాఁడు వితతశరము
లేసి వాయుసూను నేపున నొప్పించి, చిత్రగతుల రాజపుత్త్రు నొంచె. 1360

వ. సౌమిత్త్రియు నమిత్త్రకులనిషూదనంబు లగుశరంబుల నతనికాండంబుల ఖండిం
చుచు నర్ధచంద్రాననంబు లగుశిలీముఖంబుల వానికార్ముకంబు దునిమి దశవిశి
ఖంబుల నురస్స్థలి గాఁడ నేసి చటులజవంబు లగుఘోటకంబులం జతుశ్శరంబుల
నొప్పించి యభ్రంకషం బగు కేతనంబు పంచసాయకంబుల నఱికి యొక్క శరం

1. సారణంబున నమర్చి. 2. మూఁడులోకంబులు మునుమిడి కలఁగంగ, నరసింహనాదంబు. వరుసఁ జేసి.

బున సూతుశిరంబు డొల్ల నేసి సింహనాదంబు సెలంగించిన నవ్వీరుండు వాలి
వానివిక్రమంబున నాక్రమించి తాన సారథ్యంబునుం బ్రవర్తించుచు నుల్కాస
మానంబు లైనశరంబులు కోపంబున నతనిమేనఁ గీలుకొల్పిన నమ్మేటిమగం
డు గండుమిగిలి ఘోరనారాచధారాసారంబుల గాఢంబుగా నొ నేసిన వాఁడు
సొమ్మసిల్లి యంతన తెలిసి యాత్మగతంబున. 1361

చ. హరి ననలుం గృతాంతు దనుజాధిపు నవ్వరుణుం సమీరుఁ గి
న్నరవరు నీశ్వరుం బహురణంబుల గెల్చితి నోటలేక యి
న్నరుఁ డిటు నన్ను నొంచెడు ఘనంబుగఁ దూపులఁ గాల మెవ్వరుం
దిరుగఁగఁబెట్ట లేరు విధిత్రిప్పలు [1]దప్పి చనంగ నేర్చునే. 1362

ఆ. అనుచు నాత్మలోన నచ్చెరు వందుచుఁ, దనబలావసానమునకు వగచి
నిగుడుకోపమునను నిట్టూర్పు లెగయఁగ, నెఱకులాడ నేసె మఱియు నతఁడు.

సీ. కడువాఁడితూపులఁ గడఁగి విభీషణు, ఘనలలాటస్థలి గాఁడ నేసి
నిశితాగ్ర మై యున్న విశిఖంబు గొని రాజపుత్త్రునురం బుచ్చి పోవ నేసి
నెఱిమూఁట మూఁటఁ గ్రమ్మఱ వారి నొంచి వా, తూలనందను నటు తూలఁ జేసి
నింగియుఁ బుడమియు నిశితాస్త్రముల నించి, యేదిక్కుఁ దానయై యెదురు లేక
ప్రల్లదంబున బ్రహ్మాండభాండ మెల్లఁ, బగుల నార్చిన దశకంఠుపట్టి వక్షు
[2]మేనుదూపుల లక్ష్మణుఁ డెగువ నేసె, సోలి [illegible]లోన తెలివొంది శూరవరుఁడు.

క. నాగాస్త్ర మింద్రజిత్తు ప్రయోగింప నుదగ్రవిక్రమోద్ధతశత్రు
ప్రాగల్భ్యము సైరింపక, సాగరగంభీరఘోషసమనాదుం డై. 1365

ఉ. కాలవిలోలదీర్ఘతరకాయము లై విగళన్మహావిష
జ్వాలలతోడిధూమములు వావిరి దిక్కుల నెల్లఁ బర్వఁగా
నాలుక లోలిఁ గ్రోయుచు ఘనస్ఫుటనిశ్శ్వసితానలంబులం
దూలిచె దేవయానములఁ దోరము లైనభుజంగసంఘముల్. 1366

క. గరుడాస్త్ర మంత నురవడి, నరనాయకతనయుఁ డేసె నానాస్త్రమహా
స్ఫురణంబు దూలి పోవఁగ, దరహసితము మోమునఁ గ్రమ్మఁ దళుకొత్తంగన్.

సీ. పక్షవిక్షేపజపవనవేగంబున, విఱిగి వృక్షంబులు వెనుకఁ దూలఁ
దోయధిసలిలంబు పాయ యిచ్చినయంత, ఫణిరాజలోకంబు బయలుపడఁగ
గ్రహమండలముఁ దారకాచక్రమును దమ, గతిదప్పి విభ్రాంతిఁ గలఁగి పఱవఁ
దునుక లై చెదరిన తోయదంబులలోన, దివిజయానంబులు దిరుగువడఁగ
ఖరము లగుమహానఖరముల ముక్కులఁ
జీరి పొడిచి బిట్టు చించి త్రుంచి
యక్కజంబు గాఁగ నహిసమూహము నెల్ల

1. ద్రిప్పఁగ నేరవచ్చునే. 2. మైదఁతూపుల లక్ష్మణుఁ డగలఁజేయ, సోలి.

సమయఁ జేసె విహగసముదయంబు. 1368

తే. అమరవైరియు నటుకుబేరాస్త్రమేయ, భానుకులదీపకుఁడు యామ్యబాణమేసె
నడరి దివ్యశరంబుల నసుర వఱవఁ, బ్రతిశరంబుల నతఁడును బరిహరించె.

శా. చాపాభ్యాసవిశేష మిం పొదవ నుత్సాహంబు నాయోధనా
టోపంబుం జలముం నిలింపతతిచూడ్కుల్ చూఱవట్టం జయ
వ్యాపారంబుల మించి యొండొరులదివ్యాస్త్రంబులం ద్రుంచుచుం
గోపం బారఁగఁ బోరి రిద్దఱును దిక్కూలంకషధ్వాను లై. 1370

ఉ. పెల్లుగఁ బెద్దసేపు రణభీషణలీలఁ జెమర్చి డస్సియు
న్బల్లిదుఁ డైన రాజవరనందనుపై రణశాంతి మాన్పఁగా
ఫుల్లసరోజగంధములపొత్తు వహించుచు గంధవాహుఁడుం
జల్లఁదనంబు మీఁద వెదచల్లుచు నింపుగ వీచె మెల్లనన్. 1371

శా. విల్లాకర్ణము గా వెసం దిగిచి మౌర్వీరావ మేపారఁగా
భల్లంబుల్ పరఁగించి రోష మొదవం బ్రహ్మాండభాండంబు భే
దిల్లం బెట్టుగ నార్చి పేర్చి ప్రళయోద్వృత్తాంతకాకారుఁ డై
మొల్లం బైనబలంబునం బొలిచె [1]సమ్మూర్ఛత్ప్రతాపంబునన్. 1372

సీ. కడఁగి కానన మేచు కార్చిచ్చు కైవడి, మిగుల నుద్ధతిఁ దనమేను వెంచి
జయలక్ష్మివిహారశైలంబు లన నొప్పు, గలయంసములు దలకడచి పెరుఁగ
మేరుసారం బగుమేటిచాపము దాల్చి, శక్రుచేఁ గొన్నయస్త్రంబు దొడిగి
మూఁడులోకము లింక మోదించుఁ గావుత, మని పల్కి మఱియును మనములోన
రామచంద్రుండు సద్ధర్మరతుఁడ యేని, సీత సుచరిత్ర సాధుత్వశీల యేని
వెలయ దైవంబు కృపనాకుఁ గలిగెనేని, యిది మహేంద్రాదిసురులకు హితమ యేని.

క. అని దశరథభూవరనం, దనుఁ డేకాగ్రతఁ దనర్చి దర్పం బెసఁగం
దనదృష్టి రాక్షసేంద్రుని, తనయునిపై నిలిపి యేసెఁ దచ్ఛరవరమున్. 1374

వ. అదియును నిర్ఘాతసంఘాతపాతభయానకం బై ప్రచండచండకరశతావిర్భావం బై
మణిచిత్రితపుంఖప్రభామండలమండితం బయి సుపర్ణోదీర్ణతూర్ణం బై ప్రళయ
దహనదాహావహం బై మహావిషోదగ్రభుజంగరాజభీషణం బై యనేకముఖంబుల
మండుచుఁ జదలును దెసలును బుడమియుం బగులం బఱతెంచి. 1375

ఉ. అనుపమ మైన తేజము మహత్త్వమునుం జవముం బ్రతాపముం
దనరఁగఁ గ్రొమ్మెఱుంగు లొగి దట్టము లై తొరఁగంగ నుద్ధతిం
గొనకొని హేమచారుమణికుండలమండిత మైన యింద్రజి
త్తునితల తత్క్షణంబునన త్రుంచి ధరం బడఁగూల్చెఁ బెల్లనన్. 1376

క. మొరసెం దుందుభు లుత్తఱిఁ, బోరిఁ గురిసిరి పుష్పవృష్టి బృందారకులుం

1. సమ్మోదప్రతాపోగ్రుఁ డై.

నరి నాడిరి సురసతులును, సరసంబునఁ [1]బొగడె నంతఁ జారణతతియున్.

తే. అపరవారాశిలోఁ గ్రుంకు నర్కుఁ డనఁగ, నాజితలమున నా దైత్యుఁ డస్తమించి
యధిక తేజోమయాత్ముఁడై యాత్మణంబ, పరమవైష్ణవసాయుజ్యపదము నొందె.

శా. ఆసౌమిత్రియు నంత వానరనికాయంబుల్ ప్రశంసింపఁగా
నాసామీరియు నావిభీషణుఁడు నత్యాసన్నులై రా జయ
శ్రీ సొంపారఁగ వచ్చి సంభ్రమయుత స్నేహంబుతో నన్నకుం
జేసెన్ సన్నతి రక్తశోభితగళత్స్వేదానువిద్ధాంగుఁడై. 1379

ఉ. నిక్కువ మైనకూర్మి గల నిండుమనంబున రాఘవేశ్వరుం
డక్కునఁ జేర్చి లక్ష్మణు నిజాంకముపై నిడి మోదబాష్పముల్
చెక్కుల నిండ గద్గదిక చెన్నసలారఁగఁ బల్కె వేడ్కతో
నక్కమలాప్తసూను నసురాధిపుఁ గన్గొని ధీరనాదుఁడై. 1380

మ. ఘనమాయుం డగునింద్రజిత్తు ననిలోఁ గాలుండపోలెన్ వడిం
దునిమెన్ లక్ష్మణుఁ డింక నేదశముఖున్ గోర్వ్యర్య మేపారఁగా
ననిలోఁ గూల్చెదఁ జేర్చి యీనడుమ దైత్యానీకముం బట్టి నె
ట్టనఁ జో నీక వధింపుఁ డొక్కమొగిఁ గట్టల్కం గపివ్రాతముల్. 1381

వ. అనియె నంత. 1382

సీ. హతశేషులైన యాదితిజులు లంకకుఁ, జని దశాననుఁ గాంచి సభయు లగుచు
దనుజకులేంద్ర నీతనయుండు రణమునఁ, బ్లవగకోటుల నెల్ల బారిసమరి
మనలంకఁ గాల్చినమారుతాత్మజు నొంచి, యవ్విభీషణు మేన నధికశస్త్రి
చయములు గీలించి చటులబలుండైన, సౌమిత్రితోడుతఁ జాలఁ బ్రొద్దు
సమరలీల సల్పి చండప్రతాపుఁడై, ఘోరభంగిఁ జేర్చి కొంతవడికిఁ
బ్రథితలక్ష్మణాస్త్రపావకజ్వాలల, శలభవృత్తిఁ దాల్చెఁ బొలుపు దక్కి. 1383

—✿ ఇంద్రజిత్తుచావునకు రావణుండు దుఃఖించుట. ✿—

వ. అని విన్నవించిన. 1384

చ. విని విన నంతలోన తనవీనులు వ్రయ్యఁగ మేను దుర్విషం
బునఁ బరివీత మైనక్రియఁ బొల్పగలం బ్రళయాపతన్మహా
శనిహతిఁ బొందుచాడ్పున నిశాతతరక్రకచంబుకోఁతలం
దునిసినభంగి నెమ్మనము దూలఁగ వ్రాలె నతండు భూస్థలిన్. 1385

చ. తెలియక కొంతసేపునకుఁ దేటి డెసల్ పరికించి చూచి మి
క్కిలి యగుశోకవేగమునఁ గీడ్పడి సాహసధైర్యవిక్రమం
బులు జయలక్ష్మితోఁ దొలఁగి పోయినచందము దోఁప నెంతయుం
బెలుకుటి పెక్కుభంగి విలపించె దశాననుఁ డీక్రమంబునన్. 1386

1. బొగడి రంతఁ జారణపతులున్. 2. ధీరతాత్ముఁడై.

ఉ. హా జగదేకవీరవర | హా కులసాగరపూర్ణచంద్రమా
హా జితలోకపాలగణ | హా భుజగేంద్రలసన్మహాభుజా
హా జనితప్రభావయుత | హా సమరార్ణవకర్ణధార నీ
తేజము విక్రమంబు ఘనధీరతయుం దెగటార్చె నక్కటా. 1387

సీ. విలసితం బైననీ | విపులప్రతాపంబు, భానుతేజమునకుఁ | బాయుత్రోవ
యుతాతరం బైననీ | యుత్సాహసంపద, పరఁగ జయశ్రీకిఁ | బట్టుకొమ్మ
యనుపమం బైననీ | ఘనతరక్రోధంబు, వీరులధైర్యంబు | వీడుకోలు
గురుబలం బైననీ | యురుభుజాయుగ్మంబు, శేషభోగీంద్రుని | సిగ్గుపాటు
అట్టి నీపెంపు లెచ్చోట | నడఁగిపోయె, సమరకౌశల మెక్కడ | సమసిపోయె
నస్త్రశిక్షయు నేభంగి | నడఁగిపోయె, మాయలన్నియు నెచ్చోట | మాయమయ్యె.

సీ. సురకులాధీశుని | సొంపెల్లఁ దూలించి, కడఁగి పావకుఁ బట్టి | కాలఁ జమరి
యేచి కృతాంతుని | గేవు రూపఱఁ జేసి, నిర్‌ఋతిసత్త్వంబును | నేలఁ గలిపి
వరుణుని శౌర్యంబు | వఱిపాలుగఁ జేసి, యనిలుని యుద్ధంబు | నంటఁ గట్టి
ధననాథునిధులను | దక్కొలుగాఁ గొని, శూలిఁ గాఱడవుల | పాలు చేసి
మెఱసి వీరలయువిదలఁ | జెఱలఁ బట్టి, జగము లన్నిటి నెక్కట | బెగడుపఱచి
[1]యొప్పనాపట్టి యెచ్చట | నున్నవాఁడొ, వెలమి సొంపార నిమ్మల | కేల రావు.

మ. అకటా భాగ్యము లేమిఁ జేసి సుతుమా | యాసంప్రయోగంబునుం
బ్రకటం బైనబలంబు బాహుయుగళీ | ప్రవ్యక్తసారంబు నై
జికసన్నాహము శస్త్రశస్త్రవిభవో | న్మేషంబు నేభంగి నా
రక పోయెన్ విధిచేతఁ జిప్పఁ దిరుగన్ | రావంట దా మిథ్యగా. 1390

చ. తలఁచిన నిప్డు నావలనఁ | దప్పొకయింతయు లేదు నీకు ని
ట్టులుగఁగ నేల తొంటివిన | యంబును భక్తియు నెందుఁ బోయె స
న్నులజడిపాలు చేయఁ దగు | నయ్య రయంబున రాఁగదయ్య నీ
కలుషత మాని రాగమునఁ | గౌఁగిటఁ జేర్పఁగదయ్య పుత్త్రకా. 1391

శా. సాగ్రోగ్రుఁడ వైనసీకతమునన్ | సంగ్రామరంగంబులో
నారామముం బొలియించి కీశపతి సై | న్యంబున్ వెసం గూల్చి లం
కారాజ్యంబు తిరంబుసేయుదు ననం | గా నింతలో దుష్టదై
వారంభంబున నిట్టికీ డొదవె వీ | తాధారతం జెందితిన్. 1392

క. ఉరుబాహుబలము గల్గియు, వెరవిడి నై తేరకాని | విధమున నకటా
కరుణ యెదలోనఁ గలఁపక, దురమున జమువాతఁ జిన్నఁ | ద్రోచితి పుత్రా.

క. నా కెవ్వరు దిక్కింకను, శోకాంబుధిఁ గడతు నెట్లు | శూరతమై భూ
లోకాధిపసుతు ననిలోఁ, నేక్రియ నిర్జించువాఁడ | [2]నెట్టిది తెలియఁగున్. 1394

1. యుంటిక యెచ్చోటనో పట్టియున్నవాఁడ, లేమి సొంపార. 2. నెట్టి తెలింగో.

క. అని తలమునిఁగినవగలం, దను మఱచి దశాననుండు ధరపై మూర్ఛి
ల్లిన నంత మంత్రివర్గము, సనయంబునఁ దెలిపి పలుక సంరబ్ధుం డై. 1395
తే. తెలిసి యేదిక్కుఁ జూచె నా దివిజవైరి, పఱచి రద్దెస దనుజులు భయము నొంది
చటులతన్ముఖనిశ్శ్వాస జవనపవన, ధూతు[1]లగుమాడ్కి లఘుతూల భాతి గలిగి.
చ. కుటిలభ్రూకుటిలత్వధూమపటలీ క్రూరంబు దుర్లక్ష్యాగ్ర
స్ఫుటలౌహిత్యకరాళకీలలహరీపూరంబు లోలద్విశం
కటనిశ్శ్వాససమేధితం బగుసమగ్రక్రోధసప్తార్చిచే
జటిలుం డై దశకంఠుఁ డంతఁ బలికెం జండాహవోల్లాసి యై. 1397
మ. నినుపారం దప మాచరించి గిరిశు న్మెప్పించి శస్త్రాస్త్రము
ల్గొని శక్రాదిసురేంద్రదుర్జయుఁడ నై లోకంబులన్ నాదుశా
సనమార్గంబున నిల్పి యుద్ధముల దుస్సాధుండ నై ఘోరదుః
ఖనినాదంబులు లేక యుంటి నవిభంగప్రాభవం బొప్పఁగన్. 1398
క. తనయుల మిత్రుల భృత్యుల, ననుజుల ననిఁ గూల్చె రాముఁ డవనీసుతకై
దనుజు లెట దానవులభో, జన మగునరు లెచట నిట్టిచందము గలదే. 1399
క. శిలలు సలిలములఁ దేలెడుఁ, జలమున నరు లసురవరులఁ జంపెదరు ప్లవం
గులు పను లొనరించెడు గు,టిల మయ్యెం గాలగతియు దెప్పర మొదవన్.
వ. అని మున్నింద్రజిత్తుండు మాయాసీతం దునిమె నది బొంకగుటం జేసి యిప్పు డది
గాఁ నిజంబ కావించెద నని రోషంబున దశముఖంబులం బొమలు ముడివడ [2]దం
ష్ట్రామండలంబులు గనల నుల్కలుంబోలె లోచనంబుల మిడుంగుఱు లురులఁ
జంద్రహాసంబుఁ గేలఁ దాల్చి పదవిన్యాసంబులం బుడమి గ్రుంగ వృద్ధప్రధానవ
ర్గంబు లిది యనుచితం బనుచుండ నాగ్రహంబున. 1401

రావణుఁడు సీతఁ జంపఁ బోవుట.

సీ. పెరిఁగినయాఁకటి పిల్లున బెబ్బులి, వడి బాలమృగిఁ బట్ట వచ్చుకరణిఁ
గోపంబు గదిరిన ఘోరమై సింహంబు, కరిణిఁ గాటింపఁగఁ గదియుపగిది
మదము గ్రాలంగ సామజయూథనాథుండు, గమలినిఁ బెటాడఁ గడఁగుమాడ్కి
గరళంబు మొగమునఁ గ్రమ్మ భుజంగమ, మడరి శారిక మ్రింగ నరుగుభంగిఁ
గరుణలేక మిగులఁ గఠినాంతరంగుఁడై, రభస మొదవఁ జేరె రావణుండు
పరమసాధ్వి రాముభార్య భయంబున, డెంద మదరి తల్లడిల్లుచుండ. 1402
వ. అయ్యవసరంబున. 1403
క. వడి వీచుగాడ్పుతాఁకున, బుడమిం బడుకదళిపోల్కి భూనందన త
ల్లడ మంది యొఱగె నిఁక నీ, వడువున దశముఖునిసిరియు వ్రాలు ననంగన్.

1. లఘుతూలజాలవిభాతిఁ గలఁగి. 2. దంష్ట్రాగ్రంబులు దాటించుచు నుల్కాపాతంబులుంబోలె లోచనంబుల.

ఉ. వ్రాలి నిజాంతరంగమున వారనిశోకముచిచ్చుపెల్లునం
బ్రేలుచు దైత్యనాథుఁ గని బిమ్మిటిఁ బొందుచు దిక్కులేమికిం
జాలఁగఁ బొక్కుచున్ వగల సందడిచిక్కులఁ జిక్కి యెంతయుం
దాలిమి దక్కి సీత వితతం బగుకంపము నొంది యిట్లనున్. 1405

ఉ. చలమున రావణుండు వడిఁ జాపఁగ నుగ్రత వచ్చె నాత్మజుం
డిలిగినశోకవేగమున నెంతయుఁ గోపము పట్టలేక వీఁ
డలిగిన వాసవాదిసురు లైనను నోర్తురె నన్నుఁ గావఁగాఁ
గలరొకో దిక్కు మృత్యుముఖంబునఁ జిక్కితి నెల్లభంగులన్. 1406

చ. గొనకొని యల్లనాఁడు పగ గొన్నవిధంబున నోటలేక నా
లినచల మొప్ప నూరు వెడలించి వనంబులపాలు చేసి యీ
దనుజునియింట నిట్టిచెఱఁ దార్చితి వేర్పడ నింత చేసియుం
దనియక చంపఁ దెచ్చితివి దారుణచేష్టితఁ బాపదైవమా. 1107

చ. [1]కరమును బాపజాతి నయి కట్టిఁడినై తగునాకతంబునన్
ధరణివిభుండు రాఘవుఁడు తమ్ముఁడు దాను ననేకభంగులం
బొరిఁబొరి నిట్టియాపదలఁ బొందుచు నుండుటఁ జేసి యాత్మలోఁ
[2]బురపురఁ బొక్కుదుం దనదుపూర్వకృతంబు దలంచి స్రుక్కుదున్. 1408

చ. కడవఁగ రానినెవ్వగలక్రందున నుండుటకంటె వీనిచే
నడిదపుధారపాలు వడి ప్రాణము లిమ్మెయి నొక్కమాత్రలో
విడిచెద నెల్లజన్మముల వీరుఁడు రాముఁడ నాకు భర్త య
య్యెడు మని యాత్మలో నిలిపె నిశ్వగు రాఘవు నేకచిత్తయై. 1409

వ. అంత నచ్చేరువ నున్నదానవులు తమలో ని ట్లనిరి. 1410

మ. మది ఘోరం బనుచింత లేక కడుదుర్మానంబునం జేరె ను
న్మదుఁడై యింతి వధింపఁగా దనక యన్యాయంబు మైకొన్న నా
పద లేతెంచుట కేమి సందియము పాపం బిట్లు చేయం దలం
చి దశాస్యుండు దురాగ్రహంబునకుఁ జొచ్చెం గీడు వాటిల్లదే. 1411

క. వల దని మానుప నెవ్వరు, గల రిక్కడ ననఁగ నంతఁ గడఁగి సుపార్శ్వుం
డలుక శమింపఁగ ని ట్లని, పలికెన్ దశముఖుని నీతిపథధర్మమునన్. 1412

ఉ. తాత పులస్తి నీకు గుణధాముఁడు విశ్రవసుండు తండ్రి నీ
వాతతవేదశాస్త్రములు సాంగముగాఁ దగ నభ్యసించి వి
ఖ్యాతిగ ధర్మమార్గములయందుఁ బ్రవీణుఁడ వయ్యు నక్కటా
నాతి వధింపఁగాఁ దగునె న్యాయము దప్పినఁ గీడు పుట్టదే. 1413

1. కరమును బాపజాతియను గట్టిఁడియన్నగు నా. 2. బురపురఁ బొక్కుచుందుఁ దనపూర్వ... స్రుక్కుచున్.

ఉ. ఆలములోఁ నరేంద్రసుతుఁ డాత్మజుఁ గూల్చిన మాఱుసేయఁగాఁ
జాలక శోకరోషములసంగడి కోర్వక రావణుండు దు
శ్శీలమునం బ్రచండగతి సీత వధించె ననంగ నిట్టి నిం
దాలయమైనదుర్యశము నందుదురే యిది నీకుఁ బాడిరా. 1414

క. [1]ఎల్లి రణంబునఁ గోపం, బెల్లను రాఘవులమీఁద నింకఱు నెఱుఁగం
జెల్లింపు మనుచు మగుడను, బల్లిదుఁడై తోడితెచ్చెఁ బంక్తిగ్రీవున్. 1415

ఆ. మఱవరానిపుత్త్ర మరణశోకాబ్ధిలో, మునిఁగి తెలిసి రోషఘనతరంగ
తతులహతులఁ జేసి దరిచేరుకై వడి, మలసి రావణుండు కొలువు చొచ్చె.

సీ. రోషాధిదేవతారుధిరోపహారపా, త్రలభంగి నెఱ్ఱ కన్నులకుఁ దెచ్చి
ముడివడ్డబొమలచే మొగములు ఘనగుధ, విలయార్కమండలము లనఁ దనరి
దిగ్గజాధిపదంతదీర్ఘంబు లగుచున్న, కోఱలఁ గ్రొమ్మెఱుంగులు వెలుంగ
రదనఘట్టనములఁ బొదలినమిడుఁగుఱు, గము లోలి మిన్నెల్లఁ గలయఁ బర్వ
జగము లన్నియు నొక్కట సమయఁ జేయ, నప్పళించుకృతాంతుని ననుకరించి
కలయ రాక్షసకోటులఁ బిలిచె నిట్లు, ఘోరవారాశినాదంబు తేటపడఁగ.

ఉ. లెండు నిశాటులార యవలీలమెయిన్ బహుసైన్యయుక్తులై
పొండు ప్రతాప మేర్పడఁగ బోరిన రాఘవులన్ వధించి వే
రండు నిరర్గళం బగుపరాక్రమ మింపెసలార నంత నా
ఖండలముఖ్యనిర్జరులగర్వములుం బొలివోవఁ జెచ్చెరన్. 1418

వ. అని యాజ్ఞాపించు నవసరంబున. 1419

క. కరితురగరథపదాతి, స్ఫురణంబులు చెలఁగ భూనభోవలయదిగం
తరములు నిండఁగ నార్చుచు, సురవైరులు గూడి రాజి శుంభద్గతులై.

క. పటుభేరీభాంకృతులును, బటహానినాదములు శంఖబహురావంబుల్
కటుకాహళనాదంబులుఁ, జటులములై పర్వె నోలి జగములు నిండన్.

—✿ మూలబలముల యుద్ధము. ✿—

సీ. బృంహితంబులతోన పృథులఘంటారావ, ములు పదిదిక్కులఁ గలయఁ బర్వ
ఖురపుటధ్వనులతోఁ బరపైన హేషిత, ఘోషముల్ భూధరగుహలు నిండ
[2]ఘనతరకింకిణీస్వనములతోఁ గూడ, నేమిశబ్దంబులు నింగి ముట్ట
నిగిడినశింజినీనిస్వనంబులతోన, సింహనాదంబులు చెలఁగుచుండ
గజములశ్వంబులరథముల్ కాల్బలంబు, పుడమియీనినచాడ్పునఁ బొలుపుమిగిలి
యెన్నఁగా గోచరము గాక యేపు మీఱి, లంక వెలువడె నంతయు శంక లేక.

తే. ఇంతసేనకుఁ బోరంగ నిమ్ము చాల, దారణస్థలిఁ గావున వారిరాశిఁ
గలను గావింపఁ బూనినకరణి నెగసెఁ, జదలు మ్రింగుచుఁ బెల్లైనసైన్యరజము.

1. ఎల్లిటిరణమున 2. ఖరధుర్యకింకిణీ.

క. ఆవానరబలవారిధిఁ, ద్రావఁగ లంకాబ్ధి వెడలె దర్పం బెసఁగన్
దేవారిబాడబాగ్నులు, వావిరి శస్త్రార్చు లేచి వడి మండంగన్. 1424

మ. ఘనవాలమ్ములు దాఁకి చుక్క లురులంగా నుద్యమత్పాదఘ
ట్టనలన్ ధారుణి గ్రుంగ శైలములు చూర్ణన్ నేలపై వ్రాల లం
ఘనచాతుర్యము నింగి క్రిందుపఱుపంగా వానరానీకముం
గినుకం బొంగుచు నేఁగుదెంచి వడిఁ దాఁకెన్ వీఁకమై నత్తఱిన్. 1425

మ. దివిషద్వైరులమీఁద వానరవరుల్ దెంపారఁ గోరంబుగా
నవనీజంబులు పర్వతంబు లసమానానేకపాషాణము
ల్దివి నీరంధ్రముగా వెసం బఱపి ధూళీజాలముల్ నేల బి
ట్టవియంగా నెరయించి పేర్చిరి రణవ్యాపారపారీణులై. 1426

మ. దనుజానీకము నాగ్రహంబున భుజాదర్పానురూపంబు గాఁ
దనువుల్ దాల్చినయంధకారములచందంబుల్ గడున్ వింతగా
ధనురాద్యాయుధరోచు లొలిఁ జదలన్ దట్టంబులై పర్వఁగాఁ
జనుదెంచెం దటిదుజ్జ్వలాసితఘనశ్లాఘైకజంఘాలమై. 1427

లయగ్రాహి. అంట వడిఁదాఁకి యదరంటఁ బడవ్రేసి పెనుమంట లెగయం జటి
చిదంటతన మొప్పన్, వెంటఁబడి పట్టుకొని గొంటుతన మేర్పడఁగ గంటివ
డఁ దాఁచుచు మగంటిమి దలిర్పన్, వెంటిగొనఁగా నులిచిమింటికెగయన్ వయి
చి మంటఁ లయం గజదిపిబంటుతన మిల్లై, వెంటఁ దనరాఁ రగనుగంటకితులై
విబుధకంటకులు వానరులు నొంటిమెయిఁ బోరన్. 1428

సీ. రాత్రిసీకబరీభరంబులచాడ్పున, విపులాంధకారంబు విరియఁబాఱ
దానవీహారముక్తాఫలంబులక్రియఁ, బొరిఁబొరిఁ దారలపొలుపు దొలఁగ
నసురీముఖోజ్జ్వలహాసంబులై వడి, నిండారువెన్నెలనిక్క దక్క
నక్తంచరీలోచనంబులపోలికి, నసితోత్పలంబులపసను బొలియఁ
గపులముఖములతోఁగూడఁ గమలచయము
లొలి వికసింప నభ్రంబు నొఱపుతోన
జనపతులనెమ్మనములు ప్రసాద మంద
నుదయశైలంబుపైఁ దోఁచె నుష్ణకరుఁడు. 1429

వ. అంత నయ్యుభయబలంబులుఁ దలపడునప్పుడు కొండలపాటులం జదియువారును దరువులవ్రేటుల వ్రాలువారును గండశైలంబులతాఁకున గుండుగిలువారును ముష్టివిఘట్టనంబుల బిట్టవిసిపడువారును జానుఘాతంబుల రోఁజువారును జరణతాడనంబుల మరణంబు నొందువారును గులిశకఠినమస్తకాభిఘాతంబుల నురంబులు పగులువారును బార్ష్ణిఘాతంబులఁ బంచత్వంబు నొందువారును గూర్పర

ప్రహారంబుల నూర్పులకుఁ బాయువారును నాభీలవాలకాలపాశంబులఁ బొడవడంగువారును ఖరనఖరవిదారణంబులం గూలువారును గరవాలంబులఁ ద్రెళ్లువారును దారుణదంతనిపీడనంబులఁ దెరలువారును గడకాళ్లు వట్టి వీచివైచినం జదియువారును నగురాక్షసులును, దైత్యనికాయంబులగదాఘాతంబులఁ గదల లేనివారును ముసలంబులమోఁదులం గసిబిసియగువారును ముద్గరంబుల మూర్ఛిల్లువారును భిండివాలంబుల గుండెలవియువారును దోమరంబుల నామం బడంగువారును బరశువుల నజికంబడువారును గరవాలంబులఁ దుత్తునియ లగువారును గుంతంబుల గుదులై కూలువారును గటారుల మర్మంబులు విచ్చి త్రెళ్లువారును జక్రంబుల ఖండితు లగువారును భల్లంబుల లూనమూర్ధు లగువారును నైయున్నబలీముఖులును గలిగి, మఱియును దెగినచరణంబులును దునిసినజంఘలును విఱిగినతొడలును రెండై యున్నమధ్యంబులును బగిలినయురస్స్థలంబులును మురిసినమణిబంధంబులును బరిచ్ఛిన్నంబు లగుకూర్పరంబులును నికృత్తంబు లగుభుజమూలంబులును విపాటితంబు లగుశిరంబులును గలిగి యవిచ్ఛిన్నరుధిరప్రవాహంబు తరంగిణియును శరకుంతఖడ్గంబులు మీనంబులును గళేబరంబులు మకరంబులును శిరస్త్రాణంబులు గమఠంబులును దుమురులైనభూషణమణిసమూహంబు లిసుకయు వికీర్ణంబు లగుమస్తకంబులు పుండరీకంబులును బ్రకీర్ణకంబు లగుప్రకీర్ణంబులు హంసలును విలోలంబు లగుకేశసముదాయంబులు శైవాలంబును మేదోమాంసమస్తిష్కపటలంబు కర్దమంబునుం గా నిట్లపూర్వంబును మహాఘోరంబును నగుసంగ్రామరంగంబున. 1430

తే. గిరులు గిరులును గరులును § గరులు హరులు
హరులు శరభములును వర§శరభములును
గండభేరుండములును భే§రుండములును
బోరుకై వడి నిరువాఁగుఁ § బోరె నెలమి. 1431

చ. కరిఁ గరితోడ వ్రేసి తుర§గంబును నొక్కతురంగమంబుతోఁ
బొరిగొని తేరు తేరిపయిఁ § బొల్పగలించి యదల్చి దైత్యు నొ
క్కరునిపయిన్ మఱొక్కరుని § గ్రచ్చఱఁ దాఁచి వధించి రిట్లు వా
నరులు వివర్ధమానజయ§నాదతిరోహితరోదసీకులై. 1432

చ. చలముం జేవయు బీరముల్ బిరుదులున్ § సంరంభముల్ సాహసా
చలభావంబులుఁ బంతముల్ నెఱపుచున్ § శస్త్రాస్త్రజాలంబులం
గలయం గప్పుచుఁ ద్రుంచుచున్ నుఱుముచున్ § ఖండించుచుం జీరుచుం
బెలుచం జంపెను వానరాలిఁ బలభు§గ్బృందంబు దుర్వారమై. 1433

సీ. రథులు గుఱ్ఱములు సా§రథులును రథములుఁ, గూలంగఁ గొండలు § గుప్పిగుప్పి
యారోహకులతోన § యగ్గజంబులు ప్రగ్గ, సాలవృక్షంబులఁ § జదిపి చదిపి

రౌతులతోన తురంగముల్ చదియంగ, నడరుచుఁ బిడికిళ్లఁ బొడిచిపొడిచి
వరపదాతుల ఘనవాలాగ్రములఁ గట్టి, తిగిచి జీవము పోవఁ ద్రిప్పిత్రిప్పి
తన్ని చీరి కఱచి తాటించి యొండొంటి, తోన విసరి వైచి దోర్బలంబు
మెఱసి పోరి రిట్లు నెఱయఁగఁ బ్లవగులు, మిగుల నమరగణము పొగడుచుండ.

లయవిభాతి. తఱిమి వెన రక్కసుల వెఱచఱవఁ బట్టుకొని పఱిపఱిగ వే తలలు నుఱిపి యవలీలన్
నుఱుములుగఁ ద్రొక్కి వడి నెఱఁకు లగలం జదిపి నెఱి చెడఁగ నెమ్ము లొగి విఱిగి తునియంగాఁ
బఱపి గజబృంహకముల కుఱికి ఘనదంతములు పెఱికి తెగిమోఁది మద ... మఱిగి ధర మ్రొగ్గన్
నెఱపి తురగమ్ములకుఁ జఱు కొదవ నెత్తురులు వఱద లయి పాఱఁ గవు లుఱక సమయింపన్. 1436

క. ఏచినబలములతో రజనీచరులుం జలము గలిగి నిష్ఠురతరనా
రాచములు మునుఁగ నేసిరి, చూచుసురల్ దల్లడిల్ల స్రుక్కక హరులన్.

మ. పరిఘప్రాసకఠోరకోణపరశుభ్రాజిష్ణుశూలాస్త్రము
ద్గరచక్రక్రకచోగ్రశక్తిముసలోద్యద్భిండివాలాసితో
మరభల్లాతతఖేటపట్టిసకచర్మప్రోద్యమత్కార్ముక
క్షురికాద్యాయుధహస్తులై దితిజు లస్తోకప్రభావంబునన్. 1437

ఉ. వ్రేసియుఁ జీరియుం బొడిచి వీచియు గ్రుచ్చియుఁ జించి త్రుంచి బి
ట్టేసియుఁ గూల్చియుం బగుల నెమ్ములు రాల్చియు గ్రుచ్చి నుగ్గుగాఁ
జేసియుఁ గంఠముల్ దునిమి చిందఱవందఱ గాఁగఁ దోలినం
గీశులు భీతిఁ బొంది తమకించుచు రాఘవుమఱువు సొచ్చినన్. 1438

—శ్రీరాముఁడు మూలబలంబుల నుగ్గాడుట.—

చ. వెఱవకుఁ డంచు వానరుల వీరవరేణ్యుఁడు పల్కి కిన్క పెం
పెఱుకపడంగఁ గన్నుఁగవ నించుక యెఱ్ఱఁదనంబు తోఁపఁ గ్ర
చ్చఱఁ దనక్రేవ నున్నఘనచాపము దాల్చి యసంభ్రమంబునం
జెఱునగ వొప్పఁగా వితతశింజినిరావము చేసె నత్తఱిన్. 1439

మహా. కుతలం బట్టిట్టు వీఁగెం గులగిరు లొఱగెం గూర్మనాథుండు గ్రుంగెం
జతురంభోధుల్ గలంగెన్ సకల మగుదిశాచక్ర మల్లాడె దిగ్దం
తితతుల్ చెల్వేది మ్రొగ్గెన్ దినమణి యదరం దేరు దప్పంగఁ బాఱెన్
దితిజానీకంబు లెల్లన్ ధృతి సెడి బెదరం దేజముల్ మాయఁ జొచ్చెన్. 1440

క. పెనుమంచు గవియుచందం,బున శరములు దఱుచు పఱవ భూగగనంబుల్
చన నిశ్చయింప నరుదుగ, ఘనతిమిరము పొదివె దిశలఁ గలయఁగ నంతన్.

క. గిఱిగొన్నయంపకోలల, తఱుచున దానవులు తెరువు। దప్పుచు రామున్
నెఱియూరఁ గానఁగా లే, కఱిముఱి గా విఱిగి చెదరి। రందఱుఁ బెలుచన్.

క. చాపాభ్యాసప్రౌఢిమ, చూపఱు మెచ్చంగ రాజ।సూనుఁడు దైత్యా
టోపంబు పెంపు దూలఁగఁ, దూపులు గీల్కొలిపె సమర।దుర్దమలీలన్. 1443

మ. నిమిషార్ధంబున నబ్బలంబు గలయన్। నిస్సీమబాణాళి భూ
రమణుం డేసిన రోమకూపముల దు।ర్వారంబుగా నాటి దు
ర్గమభావంబున నంబరంబు దెసలుం। గానంగ రాకుండఁ గ
ప్పె మహాధ్వాంతము దుర్విభేదగతితో। భీమత్వసంపాది యై. 1444

క. అనిఁ గూలుదితిజతతియా, ర్తనినాదము రామవిభుశ।రంబులు వే నిం
డినఁ బట్టక వడిఁ బగిలెడు, వనజభవాండంబురవము।వడువునఁ దనరెన్. 1445

క. పరివేషమధ్యగతుఁ డగు, తరణిక్రియన్ మండలీకృ।తస్థిరచాపాం
తరమున రఘుపతి పొలిచెను, వరకరసాయకసహస్ర।వలయము మెఱయన్.

సీ. నిడుదబాణంబులు। నెఱఁకులు నాటినఁ, గాలుసే యాడక। సోలువారుఁ
బహునారాచాది।పరిపీడితాంగు లై, వసమఱి యూరక। వనరువారుఁ
క్రూరార్ధచంద్రాస్త్ర।కృత్తోరుబాహు లై, మునుకొని మురముర।మూల్గువారు
నురుసాయకంబుల। నురములు పగిలిన, మొనసి నెత్తుటిఁగ్రోన। మునుఁగువారు
సోలసిమూర్ఛిల్లియొక్కింత।దెలియువారుఁ, దెలిసి కైదువులంకించి।నిలుచువారు
నిలిచి యెప్పటి పోరంగ।నిగుడువారు, నిగిడి జమునిల్లు చేరఁగ। మొగియువారు.

వ. అయిరి మఱియును. 1448

తే. ఒక్కశరమునఁ బెక్కండ్ర। నుక్కడంచుఁ
బెక్కుతూపుల నొక్కని। స్రుక్కఁ గూల్చు
ఘోరశరములఁ గొందఱ। గుదులు గ్రుచ్చు
నస్త్రశయ్యలఁ గొందఱ। నడఁగ నునుచు. 1449

ఆ. చెలఁగి కృషికుఁ డొక్క।చేనుచేయఁగఁ బూని, తఱుచుటడవి గలయఁ।దఱిమి నఱక
నొక్కటొకటి మీఁద।నొగిఁ గూలుచాడ్పునఁ, బడుగుఁ బేకపగిదిఁ।బడిరి రిపులు.

చ. చలమున నస్త్రపాణు లయి। జన్యతలంబున మానవాధిపు
న్గలిచెద మంచు వచ్చి చొర। నేరక దట్టము లైన రాముపై
న్మలుకులపాలివార లయి। మోతుముఁ [1]జుబ్బనచూఱ గాఁగ దై
త్యులు నొకమాత్రలో నిలిగి। రుగ్రరణంబున నిర్వ్యధంబునన్. 1451

వ. మఱియు రఘునాథుండు సాయకంబులం దలలు నఱకియు మెడలు ద్రుంచియుఁ
జేతులు ఖండించియు నురంబులు వ్రచ్చియు నుదరంబులు చీరియుఁ దొడలు దు
మురుచేసియు జంఘలు విఱిచియుఁ జరణంబులు గుత్తులకుం ద్రెంచియు మర్మం

1. వచ్చిన చూఱ గాఁగ.

బులు నొప్పించియుఁ జర్మంబులు సించియు బొమిడికంబులు పగిలించియు ధను
రాదిసాధనంబులు నుగ్గుసేసియు గొడుగులు గూల్చియుఁ గిరీటమణులు రాల్చి
యుఁ జామరంబులు ద్రుంచియుఁ గేతనంబులు దునుమాడియు విహరింపఁ బును
కలతునుకలుఁ బ్రేవులప్రోవులు నెమ్ములయిమ్ములును మెదళ్లకుదుళ్లును బీనుంగు
లైనయేనుంగులును జిల్లునం దిరిగి కూలుగుఱ్ఱంబులును మనోరథంబులతోన
భగ్నంబు లగురథంబులును నొక్కండ కావించి యుగావసానసమయసమవర్తి
యుంబోలె విజృంభించిన. 1452

చ. ఇదె రఘుపుంగవుం డెదిరె । నెక్కడికిం జనవచ్చు నింక న
ల్లదె రఘునాథుబాణతతి । యక్కడివాఁ డెట కేఁగనొక్కొ నాఁ
డిదె యదె వచ్చెఁ బోయె మఱి । యెప్పటి ముంగర నున్నవాఁడు వే
చదుపఁగఁ జొచ్చె నంచు దను।జప్రవరుల్ గలయంగఁ బాఱఁగన్. 1453

ఆ. సమరదుర్జయుండు । సమ్మోహనాస్త్రంబు, మెఱసి దనుజకోటి। మీఁదఁ బఱపె
నెదిరిఁ దమ్ము నాజి। నెఱుఁగక [1]తమలోన, బ్రమసి పోరి కులుకు। క్రమము దోఁప.

వ. సమ్మోహనం బగునగ్గాంధర్వాస్త్రంబుసామర్థ్యంబునం జేసి. 1455

చ. ఒకఁడు పదుండ్రు నూర్వురు స।ముద్ధతి వేవురు నొలి లక్షలుం
బ్రకటముగాఁగఁ గోట్లు నయి । రాఘవుఁ డాహవభూమి దైత్యసై
నికులకుఁ గానఁగాఁబడియె । నిక్కువమై బహుసంగరక్రియా
ధికనిపుణత్వ మేర్పఱిచి । ధీరత నెక్కుడఁ జూడఁ దానయై. 1456

వ. పదునాలుగువేలుగుఱ్ఱంబులను బదునెనిమిదివేలు మత్తగజంబులను లక్షరథంబు
లను రెండులక్షలు మహావీరరాక్షసులను నొక్కనిమిషంబున సమయించి యార
సాతలంబుగా ధరాతలంబున మస్తిష్కమాంసాస్థిమహారాసులు గావించి యు
ల్కాసహస్రసమంబులై తేఱిచూడఁ దరంబుగాక తటిద్వల్లీనిభంబులై మిడుఁ
గుఱ్లు వెదచల్లుచు నురవడిం దాఁకురఘుపుంగవుశరంబుల కోర్వక హతశేషు
లయినయాతుధానులు గవు లార్వ లంక సొచ్చిన. 1457

క. సురవిద్యాధరకిన్నర, గరుడోరగయక్షసిద్ధ। గంధర్వాదుల్
సరసిజహితవంశధురం, ధరు రాము నుతించి రెలమిఁ । దత్తద్భంగిన్. 1458

—లంకాపురస్త్రీలు శ్రీరామపరాక్రమంబు గని చింతించుట.—

ఉ. అంతట లంకలోనఁ దగ । నక్కడ నక్కడ వాడవాడలం
గ్రంతలఁ గ్రంతలన్ నిలిచి । క్రచ్చఱ మూఁకలుగట్టి క్రవ్యభు
క్కాంతలు విస్మయంబు నధి।కం బగుశోకముఁ బొంది యాత్మలో
నెంతయుఁ దూఱఁగా వగచి । యి ట్లని పల్కిరి పెక్కుభంగులన్. 1459

మ. తరుణీ చూచితివే రఘూద్వహుభుజా।దర్పంబు నీచంద మి

2. పడియును, బ్రమసి పోరు గలుగుక్రమము.

ధరణిం గంటిమె వింటిమే త్రిజగతీధౌరేయభావంబు ను
ద్ధురకోదండసమగ్రకౌశలము నస్తోకప్రభావంబు సం
గరచాతుర్యము నస్త్రసంపదయు నుగ్రస్ఫారవిక్రాంతియున్. 1460

చ. అరుదుగఁ జెప్పనైనఁ దడవయ్యెడు రాముఁడు విల్లువట్టినన్
దురమునఁ దిట్టినట్టు గతదోర్బలులై రజనీచరుల్ పొరిం
బొరి నిమిషార్ధమాత్రమునఁ బొల్పును రూపును దప్పి సంగర
స్ఫురణము దూలి వే పొలిసి పోయిరి కాలునిప్రోలు సూడఁగన్. 1461

క. వరవారణాయుతంబులు, నురుతరజవతురగవివిధయూథశతంబుల్
గురురథసహస్రములుఁ గాల్వురలక్షలుఁ గూలె రాఘవునిరణలీలన్. 1462

శా. వాలాగ్రంబునఁ బంక్తికంఠుని వెసన్ వ్రాలంగ బంధించి నా
నాలీలం జతురంబురాసుల నసూనస్ఫూర్తిమై ముంచి యు
ద్వేలం బైనభుజాబలంబున జగద్విఖ్యాతుఁ డై యున్న యా
వాలిం గూలిచె నొక్కబాణమున దుర్వారుం డితం డెన్నఁగన్. 1463

క. పుష్కలకరుణాసంధా,విష్కరణము తేటపడఁగ వేడుకతోడన్
దుష్కరముగ రవితనయుం, గిష్కింధకు రాజుఁ జేసెఁ గేవలనరుఁడే. 1464

సీ. కమలజాండము నొక్కకడి చేసికొని మ్రింగ
నగుదెంచుచున్న కాలాంతకుండొ
జగము లన్నియు నొక్కమొగి నమలింపంగ
మెయికొని గమకించుమృత్యువొక్కొ
భూతకోటుల నెల్లఁ బొరిఁబొరి నొకమాత్ర
రూపఱఁ జేయునారుద్రుఁడొక్కొ
కమలగర్భుఁడు వినోదమునఁ జేసిన వచ్చు
పోలుపైన[1]జంత్రంపుబొమ్మయొక్కొ
యనఁగ నింద్రాదిసురులకు మనసులోనఁ, గలయ నాటినశల్యంబుకరణి నున్న
కుంభకర్ణునిరణమునఁగూల్చె నితఁడు, కులిశహస్తుండు కుధరంబుఁగూల్చుపగిది.

మ. కులగోత్రప్రతిమానసారుఁ డనియుం గోదండపాండిత్యని
శ్చలసత్త్వుం డనియున్ భుజంగకులరాజస్ఫీతదృప్యద్భుజా
ర్గళరూపుం డనియున్ రఘుప్రవరు నాకర్ణించియున్ నేరమిం
జల మొక్కింతయు డింపఁ డిట్లు దనకున్ శక్యంబు గా కుండఁగాన్. 1466

చ. అతులపరాక్రమాప్రతిము నయ్యతికాయుని మేఘనాదు న
ప్రతిహతశౌర్యభూషణుఁ [2]డపారబలుం డగులక్ష్మణుండు సం
తతశితబాణపూరముల దర్ప మడంచి వధించె వానరుల్

1. యంత్రంపుబొమ్మ. 2. నిరర్గళసత్త్వుఁడు లక్ష్మణుండు.

దితిజులఁ బట్టి కూల్చెదరు దేవబలంబునఁ జేసి యెంతయున్. 1467

క. సుతులు మృతు లయిరి తమతమ, పతు లీల్గిరి సోదరులును బడి రని లంకన్
వితత మగువగలఁ బొగులుచుఁ, బ్రతిహతమతి నున్నయట్టి ప్రమదాజనముల్.

క. తనపాలిమృత్యుదేవతఁ, గొనివచ్చినమాడ్కిఁ బాపకుటిలాత్మకుఁ డై
యనయమున సీతఁ దాఁ దెచ్చిననాఁటం గోలెఁ జేటు చేకుఱఁ జొచ్చెన్.

తే. గుణగణోత్తరుఁ డగువిభీషణునిపలుకు, వినక చెడియెను దశకంఠుఁ డనయవృత్తి
విధికృతంబునఁ జెడ నున్నవేళలందు, బుద్ధిఁ బరికింప కూరక పోలియుఁ గాదె.

తే. ఎంతవాఁనియుఁ దగబుద్ధిమంతుఁ డయ్యు, మెఱయ నయవిధి దప్పక మెలఁగి చేయు
నేర్పుగలఁడయ్యుఁ జెడువేళ నిహతమతికిఁ, దవిలి సద్బుద్ధు లెవ్వియుఁ జెవులఁ జొరవు.

క. అమరాజయ్యులు దితిజులు, సమరంబున నాఁడునాఁడు సమయుచు నుండన్
సమకొనఁడు సీతఁ బుచ్చఁగ, బ్రమసియొకో యకట యిట్టి పాపము గలదే.

వ. అని మఱియుఁ బెక్కుభంగులఁ బలుకుచు వగచుచుఁ దనదుర్వ్యసనంబుల దూఱుచు స్వజనమరణశోకంబులం దాఱుచు నున్నపురనక్తంచరీజనంబులకలకలం బాకర్ణించుచు లంకావల్లభుండు రోషశోకపరాభవంబులు ముప్పిరిగొన సంవర్తానలుభంగిఁ గనలుచు యుగాంతసమయసముత్థితద్వాదశార్కమండలంబు లొక్కటి యైనచందంబునం బ్రకామంబున దురవలోకుం డగుచు కల్పాంతకుపితుం డగుఫాలాక్షుపగిది దుస్సహుం డై మత్తవేదండగమనుం డగునున్మత్తుని సింహసంహననుం డగువిరూపాక్షునిఁ బిలిచి మీర లపరిమితవాహినీసమేతుల రయి సమరంబునకుం జనుండు నాకు నొక్కజైత్రం బగురథంబు దేరం బనుపుం డని తానును యుద్ధసన్నద్ధుం డయి. 1473

—✿ రావణుఁడు రెండవమాఱు యుద్ధమునకు వచ్చుట. ✿—

సీ. నేఁ డాజిలోపల నృపకుమారులఁ బట్టి, శరపరంపరలచే సమయఁ జేసి
వివిధమహాభూతబేతాళడాకినీ,గణము లన్నియు సన్నుఁ బ్రణుతి సేయఁ
బలలంబు నెత్తురు బహువిధమస్తిష్క, మేదఃప్రపూరంబు మేదురముగ
బలు లిచ్చి వనచరబలనికాయంబున, కాయఖండంబులు గలయ దెసలఁ
గాకజంబుకకౌశికకంకగృధ్ర,ములకు నెంతయుఁ దృప్తిగా ముదము మీఱఁ
జల్లుఁ బోరాడి బహుపిశాచములు మెచ్చఁ, జంచి చీరెద నొంచెదఁ జెదరిపఱవ.

క. నిస్సీమాభిక్రమమున, దుస్సహనిరపాయవిపులదోస్సారమునన్
నిస్సహశరశక్తుల నే, దుస్సాధుఁడఁ జక్రి కయిన ధూర్జటి కయినన్. 1475

శా. గీర్వాణాధిపుఁ డస్మదున్నతధనుఃక్రేంకారరావంబునన్
గర్వం బేది తొలంగఁ బాఱి ముఖరంగద్బాణధారాహతిన్
దుర్వారప్రథితప్రతాపశిఖినిర్ధూతార్చి యై యార్చినన్
సర్వాంగీణసమగ్రకంపమున నాశంకార్తుఁ డై పాఱఁడే. 1476

ఉ. దండధరుండు మున్ను దన । దండము నాపయి వైవ నుద్ధతి
న్నొండుచు వచ్చుదానిఁ గని । నాద మెలర్పఁగఁ బట్టి క్రమ్మఱం
జండతరంబుగా నతని । సైరిభనాథుని వ్రేసి వాని ను
ద్దండతఁ గిట్టి నేలఁ బడఁ । దన్నిననాతు సమానుఁ జూపుఁడా. 1477

చ. వననిధినాయకుండు మును । వారక పాశము మీఁద వైవ [1]దా
నన వల వైచి వాని జత । నంబుగ మద్రథకేతుయష్టితో
డన తగులంగఁ గట్టి వికటభ్రుకుటీకుటిలాస్యవిస్ఫుర
ద్దనుజులు సేయుతర్జనలఁ । దాలిమి దూలఁడె నిర్విచేష్టుఁడై. 1478

చ. బెగడక శూల మెత్తుకొని । భీమతరంబుగ నోర మంటలుం
బొగలును గ్రమ్ముదేర మును । బోరన మృత్యువు వచ్చి తాఁకినన్
దిగు లొదవించి పెద్దగదఁ । ద్రిప్పుచు నొంచి ధరిత్రిఁ గూల్చి పె
ల్లుగ నెడలించి నాలుక వి । లూనము సేయక కాచి పుచ్చితిన్. 1479

క. సుగ్రీవుని దగ నొంచి య, సుగ్రీవుం జేయువాఁడ । సుస్పృధాస్త్రములన్
[2]నిగ్రీవునిఁగాఁ జేసెద, నుగ్రాహవసంప్రధార । ణోత్సాహమునన్. 1480

వ. అని రణవ్యగ్రాయమానచేతస్కుం డై. 1481

సీ. చండభానుప్రభా । మండలంబులఁ బోలు, కుండలంబులచేతఁ । గొమరు మిగిలి
దిగ్దంతికరదండ । దీర్ఘహస్తంబునఁ, గమనీయమణిమయాం । గదము లమరఁ
దపనీయగిరితట । విపులవక్షంబునఁ, దారహారంబులు । దళుకు మిగుల
నుదయాద్రిశిఖరస । మున్నతశిరముల, దశకిరీటంబులు । దనరుచుండఁ
బరశుపట్టిసకరవాల । పరిఘశూల, చక్రకార్ముకతోమర । శక్తికుంత
సాయకాదికసాధన । సహితుఁ డగుచు, ననుపమేయత దశకంఠుఁ । డొనరె నంత.

సీ. పక్వమై పగిలెడు । బ్రహ్మాండ మనఁ బటు, పటహనిక్వణము లు । త్కటము గాఁగ
ఘూర్ణమానార్ణవ । ఘుమఘుమాయితము లై, భేరినాదముల్ । బిట్టు మ్రోయ
దట్టించులయభై । రవాట్టహాసము క్రియ, శంఖనాదంబులు । సరవి నిగుడ
సంవర్తఘనము । క్తచటులాశనులఁ బోలి, కాహళరవములు । గలయఁ బర్వ
సమరకౌతుకమునఁ । జతురంగసేనలుఁ, దన్ను బలసి కొల్వ । దశముఖుండు
నురుజవంబుతోడ । నుత్తరద్వారంబు, నందు వెడలుచున్న । యవసరమున.

మ. వసుధామండలి సంచలించెఁ గలయన్ । వారాశి ఘూర్ణిల్లె నా
కన మెల్లం బొరిఁ గప్పెఁ జీకటులు దిక్చక్రంబు గంపించె న
శ్వసమూహంబులు మ్రొగ్గె మత్తకరటి । వ్రాతంబు దూలెన్ రథా
త్తసమస్తాంగము భగ్నమై పడియె నుత్పాతప్రవేగంబుగన్. 1484

మ. కురిసెన్ నెత్తురువాన మేఘగణముల్ । క్రవ్యాశనిస్తోమముల్

1 దానన దలవైచి. 2 విగ్రీవు నొందఁ జేసెద.

దోరఁగెఁ మిన్నక జంబుకవ్రజములుం । గోణ్ణోన వాపోయె ని
ష్ఠురభంగిం బడియెన్ మహోల్కలు పరిక్షోభంబుగా గాలియుం
బరుషప్రక్రియ వీచె శర్కరిల మై । ప్రత్యంతదేశంబునన్. 1485

వ. అంత నిశాచరచక్రంబు కార్చిచ్చు కాననంబునకుం గవియుకరణిఁ గపినికాయం బునకుం గవిసి యరవాయిగొనక కరవాలంబుల ఖండించి గదలఁ జదిపి ముస లంబుల విసరివైచి కూల్చి యత్తలంబుల నత్తి వియత్తలంబునకుఁ బోఁ జిమ్ము చు ముద్గరంబుల మొగ్గరంబులు విరియఁ గట్టుచుఁ బంతంబు లొదవఁ గుంతం బులఁ బొడుచుచు నంకుశంబులఁ గొంకుగొనక నొప్పించుచుఁ దోమరంబుల భీ మరంధ్రంబులు సేయుచుఁ బట్టిసంబుల గిట్టి పట్టి సమయించుచుఁ గఠారంబులఁ గ ఠోరంబుగా గ్రుచ్చుచుఁ గుఠారంబుల హాహారంభంబుగా నఱకుచుఁ బరిఘంబులఁ బరిఘట్టనంబు సేయుచుఁ [1]దలపాటు దలంపక తలపాటుసేయు వనచరులునుం దల పడి సాలంబులు వైచియు రసాలంబులు గురిసియుఁ దాలంబులు పఱపియు హిం తాలంబులు వేసియుం గుద్దాలంబులు నిగిడించియుఁ దమాలంబుల నొప్పించి యుఁ గృతమాలంబుల స్రుక్కించియు పనసంబుల పసము డింపక మోఁదియు ఖదిరంబులఁ జర్జరంబులుగాఁ గొట్టియు నక్షంబుల వక్షంబులు నొగిలించియుఁ బర్వతంబుల గర్వతంత్రంబులు వాపియు నుపలంబుల నుపలంఘనంబులు దప్పిం చియుఁ దలప్రహారంబులఁ దలలు పగిలించియు [2]విజృంభించునవసరంబున.

శా. ముల్లోకంబుల కెల్లనాఁ డెడఁగలో । ముల్లైనపౌలస్త్యులన్
భల్లంబుల్ వడి వెల్లిగొల్పి సమర । ప్రారంభవేల్లద్ధను
ర్వల్లీజ్యాఘననాదమేదురనభో । రంధ్రంబుగాఁ గీశులన్
భల్లానీకము నొల్లఁబోవ శరసం । తల్లంపటాస్ఫాటఁ దై. 1487

తే. అడరి యొక్కొక్కనిశితసా । యకము వఱపి
నిక్క పెక్కండ్ర నొక్కట । నుక్కడంచి
కుఱుశరంబులఁ గొందఱ । గుదులు గ్రుచ్చి
నిమిషమాత్రన కపిసేన । నెఱయఁ ద్రుంచె. 1488

క. తరువులు దునుకలుసేయుచు, గిరివరముల నుగ్గుసేసి । కీశబలంబుల్
వెరవారఁ బంచమడఁచుచు, శరములు నిగిడించె భువియుఁ । జదలును నిండన్.

వ. గంధమాదనుఁ బంచవిశిఖంబులఁ బ్రత్యేకంబ నలనీలపనసులను దశాశుగంబుల ద్వివిదు షడస్త్రంబుల వినతు సప్తసాయకంబుల మైందుఁ బంచమార్గణంబుల గజుని సప్తరోపంబులఁ గుముదునిం బంచపృషత్కంబుల శరభుని బంచాశత్ప్రద రంబులం దారక్రతుల నేకైకకలంబంబున నంగదునిఁ బదిబాణంబుల నాంజనే

1. నున్నం దలపాటు దప్పక తలపాటు చేయువానరులును.
2. దంతంబుల ముష్టిఘాతంబులఁ బాదంబుల వాలంబుల దైత్యసమూహంబుల నొప్పించి విజృంభించు.

యుని వింశతిశస్త్రంబుల గవాక్షు దశనారాచంబులఁ గ్రథను నవతిభల్లంబుల
నొప్పించి మఱియు వివిధప్రకారంబుల నంపగములు నించుచుండ. 1490

—సుగ్రీవుఁడు విరూపాక్షోన్మత్తులఁ జంపుట.—

సీ. శిరములు దెగిపడ ధర మ్రగ్గువారును, మొగిఁ బాదములు ద్రెవ్వ మ్రొగ్గువారు
జంఘలు విఱిగినఁ జనలేనివారును, నూరులు నుగ్గైన నొరగువారు
నడుములు రెండైనఁ బడి చచ్చువారును, నురములు పగిలినఁ దెరలువారుఁ
గరములు దునిసిన మురువు దప్పినవారుఁ, బొట్టలు చీలినఁ దొట్టువారు
నోలి నెత్తురుటేటిలోఁ దేలువారు, మొనసి మాంసపురొంపిలో మునుఁగువారుఁ
జేతులాడక యూరక చిక్కువారు, వెడఁదపోటులఁ బ్రాణముల్ విడుచువారు.

క. అనిలోన దానవేశ్వరు, ఘనశరముల కోర్వలేక కపిసైన్యంబుల్
కనుకనిఁ బఱవఁగఁ గని యా, యినసూనుఁడు మఱుడ నిల్పె నెంతయుఁ గడఁకన్.

శా. హేలోత్పాటితశైలుఁడై కపికులాధీశుండు సుత్రామసుం
డాలోదారగతిక్రమంబున నిరూఢక్రోధుఁడై వచ్చుచో
నాలోనం గుపితాంతకుం డన విరూపాక్షుండు దా వచ్చి యా
భీలత్వంబున వానిమీఁదఁ బఱపెన్ భీమాస్త్రముల్ చెచ్చెరన్. 1493

చ. అనిమొన వానిఁ గైకొనక యగ్గిరితోడన లాఘవంబునన్
దనుజుని తేరిపైఁ గుఱికి తద్రథసారథితోడ మావులం
దునియలు సేయ వాఁడు విరథుం డయి భూమికి వచ్చి బాణముల్
సొనుపుచు నంత నొక్కకరిఁ జొప్పడ నెక్కి యుదగ్రవేగుఁడై. 1494

చ. వడిగొని తీవ్రబాణము లవార్యపరాక్రమసాహసంబు లే
ర్పడఁ గపికోటిపైఁ బఱపఁ బన్నుగ మేఘము వృక్షపంక్తిపైఁ
బడ వడగండ్లు రాల్చుక్రియ బాహుయుగంబులతీఁట వోవఁగా
సుడివడ దంతి డీకొలుపుచుం దనుజుం డసమానవేగుఁడై. 1495

ఉ. అక్షతవిక్రమం బొదవ నాజి వినోదము సల్ప నవ్విరూ
పాక్షు వధింప నర్కసుతుఁ డాత్మఁ దలంపఁగ నంతలోన హ
ర్యక్షముఁ బోలుచుం గ్రథనుఁ డక్కపివీరుఁడు దంతికుంభముల్
వృక్షమునన్ వడిం బగుల వ్రేసెఁ బరాసుత నొందునట్లుగన్. 1496

మ. అది నేలం బడునంత దైత్యుఁడు గదాహస్తాఢ్యుఁడై పాసి యు
న్మదలీలం జనుదెంచి యాక్రథను దుర్మానంబునం దాఁక నే
ర్పు దలిర్పన్ రవిసూనుఁడుం గినిసి యార్పుల్ నింగి ముట్టంగ దు
ర్మదుఁడై శైలము వైవ బాణములఁ గ్రమ్మం జేసెఁ జూర్ణంబుగన్. 1497

తే. [1]దైత్యుఁ బెడకాలమఱియును దాఁచెవాఁడు, నడిదమున వ్రేసె నిద్దఱు నవనిఁ దూలి
తేఱి యొక్కట వడి లేచి తెంపుమిగిలి, బలిమిఁ బోరిరి గజముల భంగి దోఁప.

సీ. మల్లయుద్ధము సేయ మదిఁ గోరి యిద్దఱుఁ, దివురుచు విడుచుచుఁ దెఱపి గొనుచుఁ
బెడ కేల వ్రేయుచుఁ బిడికిటఁ బొడుచుచుఁ, బుడమిపైఁ బడఁ దాఁచి యెడసి పాసి
కడిమి మీఁదికిఁ జిమ్మి కరములఁ దట్టుచుఁ, గాళ్లఁ గన్నుచును మోఁకాళ్లఁ జదిపి
బలుగేల వ్రేసినఁ బడుబంతికయి వడి, నెగసి [2]లాగము గొని యేవు మిగిలి
దైత్యుఁ డర్కసూనుఁ దలమునఁ జఱచిన, సోలి తెలిసి పేర్చి సురలు వొగడ
నురము వ్రేసె వాఁడు నొగి నెత్తురుమియుచుఁ, గొండయొఱగు భంగిఁ గూలె నంత.

క. మద మఱి దైత్యులు పాఱిరి, ముదమునఁ గపు లార్చి రంత మొగములు గనలం
ద్రిదశేంద్రవైరి గని తన, మదిఁ గోపం బొదవఁ బలికె మానము వెలుగన్.

శా. ఆసామర్థ్యము దూలిపో నిట విరూపాక్షుండు గూలెన్ గదా
ప్రాసాదంచితులైన దైత్యులనిలో భస్మంబులై పోయి ర
త్యాసక్తిం బ్లవగాలి పెల్లుఱికి ప్రౌఢాహంకృతిన్ సేనలన్
గాసింబెట్టెడి నీకుఁ జూడ నగునే కారింపఁగాఁ బోలదే. 1501

చ. అన నున్మత్తుఁడు నుత్సహించి సమరవ్యాపారసన్నద్ధుఁడై
యనిలోఁ గూలినయన్నఁ జూచి ఘనరోషాయత్తుఁడై రామభ
ద్రునితోఁ బోరఁ దలంచి వానరబలస్తోమంబు బాణావలిం
దునిమెం జించె వధించెఁ గూల్చెఁ బఱపెం దూలించెఁ జెండెన్ వడిన్. 1502

శా. ఆలోనన్ రవిసూనుఁ డాదనుజుపై నంకించి రోషంబునన్
శైలం బొక్కటి వైవ వాఁడు విశిఖాసారంబునం గూల్చినన్
లీలన్ వానిరథంబుపై కుఱికి యక్లేశంబునన్ సూతు న
శ్వాలిన్ విల్లును ద్రుంచి యార్చె ఘనగర్జాడంబరస్పర్ధియై. 1503

వ. అంత నయ్యిద్దఱుఁ బరిఘగదాహస్తులై తలపడి మహోరగంబులక్రియ నిట్టూర్పులు నిగిడించుచుం బ్రస్వేదసిక్తాంగులై మదకుంజరంబులక్రియం బ్రవర్తించుచు సమరసముత్సాహపులకితగాత్రులై కంఠీరవంబులకరణిఁ బ్రహారంబులఁ దలలు పగిలి నెత్తురుగాఱ నడజేవుఱుఁ గొండలచాడ్పున లంఘనలాఘవంబులు గలిగి గరుడులచందంబు దోఁప సింహనాదంబుల జీమూతంబులకైవడిఁ బరస్పరంబు జంఘల నొప్పించుచు జానుప్రదేశంబుల నొగిలించుచు నూరుల భేదించుచుం గటిప్రదేశంబులఁ బగిలించుచు నుదరంబులఁ గలంచుచు నురంబుల నగలించుచు బాహుల స్రుక్కించుచుఁ గంఠంబులఁ జఱుచుచుఁ జరణంబుల బిట్టడుచుచు ఫాలతలంబుల నలంచుచు శిరంబుల నెత్తురు జొత్తిల్ల మొత్తుచు సోలుచు వ్రాలుచుఁ దెలియుచు మలయుచుఁ దేఱుచు మీఱుచుఁ గేరుచు నితరేతరజ

---

1 దైత్యుఁ బిడికిట రవిజుండు దాఁచె. 2 లాఘము గొని.

యుకాంతు లినుమడింపఁ జలంబు డింపక తెంపు సొంపిరివోవ మండలక్రమభేదం
బులు సూపుచుం బెద్దసేపు పోరి. 1504

సీ. కరికరాయతమహా కరముల ముసలంబు, వెస దానవుఁడు ద్రిప్పి విసరివైవ
దాన సుగ్రీవుఁడు ధరఁగూలి వెస లేచి, పరిఘంబు వానిపైఁ బఱపెఁ బెలుచ
వాఁడును శితకర వాలంబు వైచిన, వడి వచ్చు దానిన యొడిసి పట్టి
జళిపించి పెల్లార్చి సైన్యంబు చెలఁగంగ, దితిజాధమునితల ద్రెవ్వ వైచె
మణికిరీటహేమ మయచారుకుండల, మండితంబు నగుచు మంట లెగయ
నవనిఁ ద్రెళ్లె రోహి ణాచలశృంగంబు, వజ్రనిహతిఁ జేసి వ్రాలుకరణి. 1505

—సుపార్శ్వుఁ డంగదునిచే మడియుట.—

క. విఱిగి నిశాటులు రావణు,మఱువున కేతేరఁ జూచి మనమునఁ గోపం
బెఱుకపడ సుపార్శ్వుఁడు వడిఁ, బఱపెన్ వానరులమీఁదఁ బటువిశిఖంబుల్.

క. వడితోడ గాలి వీవఁగఁ, బడలువడం దొరఁగుతాటిపండులక్రియఁ గ్రొ
వ్వడర సుపార్శ్వుఁడు శరములఁ, బడనేసెం గపులతలలు పఱవులు గొనఁగన్.

ఉ. వాలిన తెంపుసం గినిసి వాలితనూజుఁడు వానితేరిపైఁ
దేలి యదల్చి ముద్గరము తీవ్రతి నేసిన వాఁడు నేలపైఁ
వ్రాలిన నొక్కకొండ వడి వైచిన సారథితోఁ గుఱ్ఱముల్
దూలెను నుగ్గునూచమయి తోడన వాఁడును దేఱి చెచ్చెరన్. 1508

క. పదితూపుల నయ్యంగదుఁ, బ్రదరత్రయమున సరోజబంధుతనూజున్
బెదరంగ నైదుకోలలఁ, బొదివె గవాక్షుని నుగ్రభూరిబలుం డై. 1509

ఆ. వాలిసూనుఁ డలిగి వానిం బరిఘమున, మోఁదఁ గదలలేక మూర్ఛవోవఁ
జెఱకుఁగోల పెల్లు విఱిచినక్కైవడి, మించి దైత్యువిల్లు ద్రుంచివైచె. 1510

క. తెలిసి పరశువున వక్షఃస్థలి వ్రేసిన నంగదుండు చలియించుచు భూ
స్థలమున వెస మూర్ఛిల్లెం, బెలుచన నక్తంచరుండు బెట్టుగ నార్చెన్. 1511

చ. అడరుచు నంతలోఁ దెలిసి యంగదుఁ డంతకృతాంతుకైవడిన్
వడి నరుదెంచి బిట్టు ఘనవక్షము వజ్రసమానముష్టిచేఁ
బొడిచిన దైత్యపుంగవుఁడు బోరన నెత్తురు లోలిఁ గ్రక్కుచుం
బడియెఁ గతాసుఁ డై ధరణిభారమునన్ వెసఁ గ్రుంగునట్లుగన్. 1512

వ. అట్లు విరూపాక్షోన్మత్తసుపార్శ్వులు కూలినం గినిసి దశముఖుండు. 1513

శా. కోపాటోపము మోములన్ ముడివడన్ ఘోరాంతకాకారుఁ డై
యాపౌలస్త్యుఁడు రక్తలోచనవినిర్యద్విస్ఫులింగోగ్రుఁ డై
పైపై నూర్పులు గ్రమ్మఁ గోఱలరుచుల్ భాసిల్లఁగా సంగర
వ్యాపారంబున దుర్నిరీక్ష్యవిభవుం డై సూతుతో ని ట్లనున్. 1514

ఉ. నేరుపు నశ్వశిక్షణవినిర్ణయముం దన రారునట్లుగాఁ

దేరు రయంబునం బఱపు తీర్చెద నాపగ యెల్ల నెమ్మెయిం
బోర వధింతు రాఘవుల భూరుహసాధను లైన వానరుల్
బీరము దక్కి దిక్కులకుఁ బెల్కుఱి పాఱఁగ నెల్లభంగులన్. 1515

మ. అతితుంగధ్వజయష్టి మిన్నొరయ నశ్వానీకలోలక్షుర
క్షత మై భూమిరజంబు పై కెగసి యర్కస్ఫూర్తి మాయింప నూ
ర్జిత నేమిధ్వని దిక్కులందుఁ బెరుఁగం జిత్తానుకూలోల్లన
ద్గతి యై క్రాల రథంబు సూతుఁడు సముద్దామంబుగాఁ దోలినన్. 1516

సీ. పటహకాహళశంఖపటునినాదంబులుఁ, జటులకార్ముకకృష్ణజ్యారవంబుఁ
గుటిలరాక్షసకోటికోలాహలంబులుఁ, గరటిఘటానీకఘనరవములు
వలమానఘోటకవరహేషితంబులు, నిష్ఠురరథనేమినిస్స్వనములు
సూతమాగధజయస్తుతివిరావంబులు, మంజులమంజీరశింజితములుఁ
గలయ బెరయఁ బంక్తికంఠుఁడు సనుదేరఁ, గపులు లయకృతాంతుఁ గనినయట్లు
తలఁకి పఱచి రంతఁ బులిఁ గాంచి మృగములు, బెదరి పాఱుభంగిఁ బెంపుదక్కి.

చ. కనుఁగొని రాఘవేశ్వరుఁడు కన్గవ నెఱ్ఱఁ జేసంబు దోఁపఁగా
ధను వవలీలఁ బుచ్చుకొని ధారుణి తల్లడ మందఁ జాసగు
ల్వినుతులు సేయుచుండఁగ నిలింపులు సంతస మంది చూడఁగా
మునుకొని బాణవర్షమున ముంచె నభోవలయంబు దిక్కులున్. 1518

— రామరావణులద్వితీయయుద్ధము. —

ఉ. తేఁకువ పెంపు గల్గి జగతీతలనాథుఁడు పంక్తికంఠుఁడుం
దాఁకిరి బాణపంక్తి వితతంబుగ దేవవిమానకోటిపైఁ
జోఁకఁగఁ గ్రొమ్మెఱుంగు లొగి సొంపు వహించుచు నుండ వేడుకన్
మూఁకలు రెండు నుగ్గతవినోదము నొంది చెలంగి చూడఁగన్. 1519

మ. మింటం బర్వుచు జృంభమాణగరుదుష్మంబు లై పేర్చి యొం
డొంటిం దాఁకుచుఁ దొట్టి మిట్టిపడి యత్యుగ్రంబు లై గోపురన్
మంటల్ దిక్కుల నిండ నెంతయు ననామాస్యంబు లై చూపు లే
వెంటం బాఱఁ దొడంగె దైత్యనృపదోర్వీర్యంబు లేపారఁగన్. 1520

క. ఇరువుర బాణములు దిగం,తరములుఁ బుడమియును మిన్నుఁ దలముగఁ బొదువన్
గురుతరతిమిరము గవిసెం, బర పగుసడు రేయి వోలెఁ బరువడితోడన్. 1521

మ. నలినీబాంధవుఁ డస్తమించిన ననూనం బై తమం బెల్లచోఁ
గలయం బర్విన భంగి [1]సంతసమయాకారంబు చందంబుగా
గెలువన్ దైత్యుఁడు దామసాస్త్రము ప్రయోగించెం బ్లవంగేంద్రు లం
ధులమాడ్కిన్ మును గానలేక ధరణిం దోఁట్లో [2]వెసన్ మ్రొగ్గఁగన్. 1522

1. సంతమస మాకారంబు. 2. మూసుంగన్ వెసన్.

సీ. కెందమ్మితేకులయుందంబు గలిగిన, కనుఁగవ రోషాగ్ని గడలుకొనఁగ
దండభృత్పురవరద్వారతోరణ మన, మొగమునఁ బెనుబొమముడి దలిర్ప
గరళకంధరవృషస్కంధాంసయుగళంబు, ఘనతరంబుగఁ దలకడచి పెరుఁగ
సౌదామినీలతాసమమైనగోనయంబు, సారించి దైత్యుల సమయఁజేయఁ
బదులు నూర్లు వేలుఁ బఱఁగించెఁ దూపులు, పిడుగుఁదునియ లనఁగఁ బెల్లుగడఁగి
వెలయ నేర్చియున్నవిలువిద్య మెఱయుచు, వివిధగతుల నెఱసె వీరవరుఁడు.

క. ఇనకులుఁ డేసినశరములు, దునిమె దశాననుఁడు గడఁగి దుర్దమశక్తిన్
వనసింధురంబు బలువడి, వనరుహనాళంబు ద్రుంచి వైచినకరణిన్. 1524

క. దశముఖుఁడు దఱిమి తూపులు, దశరథనందనునిమీఁదఁ దఱుచుగఁ బఱపెన్
నిశితార్ధచంద్రశరముల, విశకలితము లయి పడంగ వెస నతఁ డేసెన్.

క. ప్రతిలోమకూపములపై, నతులితగతిఁ దనర మనుకులాధిపుఁడు శర
ప్రతతులు రావణుమేనం, జతురంబుగఁ గీలుకొల్పె సంరబ్ధుండై. 1526

క. రౌద్రాస్త్ర మేసి రిరువురు, రౌద్రరసం బొదవ రెండు రభసమునఁ గృతో
పద్రవము లగుచు నొక్కట, నుద్రేకము లుడిగి పడియె నురుజవ మెడలన్.

వ. అంత దశరథతనయదశకంఠు లకుంఠితవిక్రమం బొప్పఁ గంఠీరవంబులచాడ్పునం బరస్పరవిజయసముత్కంఠితు లయి కృతాంతభ్రూవిభ్రమంబులు గలచాపంబులఁ దదీయకటాక్షపాతంబులం బోనిమహోగ్రసాయకంబులు పఱపుచు సముద్రంబులచందంబున ఘూర్ణిల్లుకోదండంబులవలనం గల్లోలంబులం బోనిభల్లపరంపరల వెల్లిగొల్పుచుఁ బైపైఁ దిమిరంబులు గల్పించుచు రేలుం బగళ్లు నొక్కొక్కముహూర్తంబునఁ గావించుచుండ నంత లంకావల్లభుండు ఘోరనారాచపరంపరల రాముఫాలభాగంబు గంటి చేసిన నతండు నిందీవరదామంబు దాల్చువిధంబునం దనరి కోపించి రవికరంబులం బోని వేఁడిమిగలవాఁడికోలల వానికంకటంబు చించి నొప్పించిన. 1528

ఆ. సర్పముఖము లయినశరములు నృపుమీఁద, నేసి యార్చె దానవేశ్వరుండు
వాని నడుమఁ దునియఁ గా నేసె రఘుపతి, పరఁగుచున్న నిశితభల్లతతుల.

ఆ. అసురాస్త్ర మంత నాదైత్యుఁ డేసిన, నడరి యేఁగుదెంచె నంబరమున
జడధివెడలివచ్చు బడబాగ్నికైవడి, నంబుదంబువలని యశనిపగిది. 1529

సీ. ప్రాకటంబుగఁ బుండరీకాననంబులు, వఱలఁగఁ బంచాస్యవదనములును
భీకరాకృతి దోఁప సూకరాస్యంబులు, వరమహోరగతుల్యవక్త్రములును
జటులదంతావళసన్నిభముఖములు, విపులోగ్రభేరుండలపనములును
భల్లూకభీషణబహుళముఖంబులు, శరభసముత్కరాస్యములు మఱియు
గాకకంకగృధ్రకౌశికజంబుక, శునకముఖము లైనఘనశరముల
నొక్కమాత్రలోన నుర్వీశతిలకుండు, వాని నెల్లఁ ద్రుంచి వైచి యార్చె.

శా. మాయాగ్రేసరుఁ డైనరావణునిదుర్మానంబు దూలన్ యుగ
ప్రాయోదారభుజుండు రాఘవుఁడు శుంభద్వేగుఁ డై పేర్చి నో
పాయత్తం బగుమానసంబున జయవ్యాసక్తి రాజిల్ల నా
గ్నేయాస్త్రంబు సమంత్రకంబుగఁ బ్రయోగించెం బ్రయోగించినన్. 1532

సీ. తఱుచుగా గిఱిగొన్న మెఱపులు నెఱపుచుఁ, దోరంపుధూమకేతువులఁ బోలె
నుగ్రతేజముతోడ నుల్కల నీనుచుఁ, బెల్లుగాఁ బిడుగులు వెల్లిగొల్పి
బహుభేదభాస్వరగ్రహములఁ బోలుచు, వితతోగ్రతారకాతతుల మీఱి
భానుమండలకోటిభాసురాననము లై, విలయాగ్నిముఖము లై కలయఁ బర్వి
జానకీజానియాగ్నేయసాయకములు, పొగలి రావణుశరములఁ బొలియఁ జేసె
వైదికాగమపరిశుద్ధవాక్యతతుల, నోజ నక్కినసౌగతయుక్తు లనఁగ. 1533

క. ఆసుర మాగ్నేయమునన్, గాసిం బొందిన సమస్తకపివరులు సము
ల్లాసంబు నొంది యార్చిరి, త్రాసము రాక్షసుల కొదవ ధరణి వడంకన్.

మ. మయమాయామయశక్తినిర్మితము భీమప్రాభవంబున్ మహో
రయసంపజ్జితవాతచక్రము సురత్రాతాసురానీకదు
ర్జయసంరంభము భానుబింబసమతేజం బైనయస్త్రంబు భూ
రియశోధాముఁడు రావణుండు సమగ్రోద్రేకంబుతో నేసినన్. 1535

చ. పరశుగదాకృపాణశరపట్టిసముద్గరశక్తికుంతతో
మరవరభిండివాలముల మంటలు నొక్కట నుప్పతిల్ల నం
బరమును దిక్కులుం గలయఁ బర్వుచు నుగ్రభుజంగమండలో
ద్ధురగతి నేఁగుదెంచె వడితోడ నుదారశరంబు చెచ్చెరన్. 1536

శా. దుర్వారక్రమవిక్రమంబు పెరుఁగన్ దోర్వీర్య మేపారఁగా
గీర్వాణుల్ దివి మెచ్చి యచ్చెరువడం గేలిగతిన్ వీఁకతో
నుర్వీచక్రము గ్రుంగఁ బాదయుగ మత్యుల్లాసి యై యూఁది గాం
ధర్వాస్త్రంబు నరేంద్రుఁ డేసెఁ గపిబృందం బుబ్బి గర్జిల్లఁగన్. 1537

క. ఆయస్త్రనిహతి నప్పుడు, మాయామయసాయకంబు మాయం బయ్యెం
దోయదపటలము దుస్సహ, వాయువుచే విరిసి పాఱువడువున నంతన్. 1538

ఉ. రావణుఁ [1]డేయ నుగ్ర మగురౌద్రశరంబునఁ దోఁచె మింట నా
నావిధభానుమండలఘనద్యుతిపుంజము లైనచక్రముల్
పావకసన్నిభంబు లగుబాణము లుగ్రభుజంగమంబులున్
వావిరి సింహముల్ బహురవం బొదవన్ జనియించె నత్తఱిన్. 1539

క. మించినయాచక్రాదుల, నంచితదివ్యాస్త్రనిహతి నన్నియుఁ దూలం
ద్రుంచె రఘుపుంగవుఁడు రా, యంచ మృణాళములు ద్రుంచునాక్రియ దోఁపన్.

1. తేసె నుగ్ర మగు···శరం బరివోసి మింట.

సీ. మిక్కిలి కోపించి యక్కజంబుగ దశకంఠుఁడు రాముపైఁ గడఁగి యార్చి
నిశితనారాచముల్ నిగిడించి మర్మముల్, నొప్పింప రాముండు దెప్పరముగ
మంచుముంచినమాడ్కి నించుక యెడలేక, భూనభోవివరంబు మునుఁగ నేసె
నెఱఁకులు దూలంగ నిష్ఠురాస్త్రంబులు, మేదురంబులుగాఁగ మేన గ్రుచ్చెఁ
బరఁగ నిరువురు నన్యోన్యబాణహతులఁ, బుష్పితాశోకకింశుకస్ఫురణ గల్గి
శాల్మలీతరుసముదగ్రశైలలమ్మృగము, లనఁగ నొప్పిరి జయకాంక్ష లినుమడింప.

వ. అయ్యవసరంబున గిరిగుహాకుహారంబు వెడలి వచ్చుమృగేంద్రంబు ననుకరించు
చు నంభోధరమండలంబు పాసి చనుదెంచుదంభోళిం బోలి సాగరంబు వెడలి
యేతెంచుబడబానలంబుమాడ్కిఁ బాతాళవివరంబువలన, నరుగుదెంచుమహా
నాగంబుపగిదిఁ బ్లవంగబలమధ్యంబువలన నేఁగుదెంచి విక్రమోద్ధతతేజోదృష్టి
భీషణుండై లక్ష్మణుం డెదచొచ్చి యొక్కభల్లంబునం గనత్కనకమణికుండలమం
డితం బగుతత్సారథిమస్తకంబు దునిమి మేరుసారం బగుతదీయకార్ముకంబు నొ
క్కసాయకంబునఁ ద్రుంచి యభ్రంకషం బగుకేతనం బొక్కయర్ధచంద్రసాయ
కంబునం గూల్చి యతివిశాలకఠినం బగునశకంఠువక్షంబు పంచవిశిఖంబుల
నొప్పించె నంత విభీషణుండును నీలజీమూతనీకాశంబులును బర్వతప్రమాణగా
త్రంబులును నగురథతురంగంబుల నొక్కటఁ జదియ గదవ్రేసిన విరథుండై లం
కేశ్వరుండు మహీధరోపరిభాగంబున నుండి లంఘించుశరభంబుచాడ్పున నిల
కుఱికి నిలిచి. 1542

మ. స్ఫుటరోషంబున నవ్విభీషణునిపై భూవిభ్రమాడంబరో
త్కటుఁడై పంక్తిముఖుండు శక్తిఁ బఱపన్ దంభోళిసంరంభసం
ఘటనాకారత నేఁగుదేరఁ గని యుగ్రస్ఫూర్తి సౌమిత్రి దాఁ
బటుబాణత్రయ మేసి త్రుంచెఁ నది భూభాగంబునన్ వ్రాలఁగన్. 1543

సీ. జంభారిచే నున్న దంభోళికై వడి, మెఱుఁగుఁదీగలు మిఱుమిట్లుగొలుప
నీలకంఠునిచేతి శూలంబుచాడ్పున, మంటలు దోఁత్తోన మింటఁ బొదలఁ
గాలాంతకునిచేతి కాలదండముఁ బోలెఁ, జూపఱకును దేఱి చూడరాక
జలజలోచనుచేతి చక్రంబువడువునఁ గడునమోఘం బయి కడలుకొనుచు
మయవినిర్మితమై మహామహిమఁ దనరి భూరిమాంసాస్త్రములనోలిఁ బూజనొంది
పూని విజయైకసాధనమైనశక్తి, వడి విభీషణుపై వైవ నడరె నతఁడు. 1544

చ. అనయము నెల్లనాఁడు శరణాగతరక్షకుఁడై నవానికిం
దను నభయంబు వేఁడినఁ బ్రదంపడి కాచుట ధర్మ్మవే కదా
యని రఘునందనావరజుఁ డారజనీచరనాథుతమ్మునిన్
వెనుకకుఁ ద్రోచి నిల్చి పటువీర్యమునన్ విశిఖంబు లేసినన్. 1545

శా. విల్లుం గోలలుఁ దాల్చి నీవు భువిలో వీరుండపోలేన్ సమీ

క్రోల్లాసంబున నవ్విభీషణునకై యూహింప కేతెంచుచోఁ
జెల్లింపం దగు నీకు నీప్రతిన నాచేఁ జావు సిద్ధంబు నీ
పెల్లెల్లం బొలియించు శక్తి యని సుస్ఫీతంబుగాఁ బల్కుచున్. 1546

రావణునిశక్తిచేత లక్ష్మణుండు మూర్ఛఁ బొందుట.

సీ. ప్రళయోగ్రమార్తాండపరివేషమండల, దీప్తులు సుడివడఁ [1]ద్రిప్పివైవ
నష్టఘంటానాద మవనిభూధరగుహా, గర్భగేహంబులఁ గలయఁ బర్వఁ
గల్పాంతపావకకల్పమహాజ్వాల, లంబరంబుననుండి యవులఁ జనఁగ
శేషభోగీశ్వరజిహ్వాకరాళ మై, చనుదేరఁగా రామచంద్రుఁ డప్పు
డడరి సౌమిత్రి చావకుండెడు మనంగఁ, గపులహాహారవంబులు గలసిబెరయ
శరములన్నియుఁ జదుపుచుశక్తి వచ్చి, యురము గాఁడిన లక్ష్మణుండుర్విఁ గూలె.

చ. బలపరిణాహసంపదయు బంధురబాహుసమగ్రశక్తియుం
బొలిసిన నిర్విచేష్టుఁ డయి భూస్థలిపైఁ బడె సంశయంబునన్
నిలువక కూలుమేరుధరణీధరమో యనఁ గూర్మితమ్మునిం
దరలక చూచి నెమ్మనము తాలిమి దూలఁగ రామభద్రుఁడున్. 1548

చ. వనజదళాగ్రభాగముల వావిరిఁ గ్రమ్ముహిమంబుచాడ్పునం
గనుఁగవ నశ్రుబిందువులు గాఱఁగ డెందము తల్లడిల్లఁగా
బెనువగచిమ్మచీఁకటులఁ బెల్లు వివేకదినేశమండలం
బునఁ దొలఁగంగఁ ద్రోచి గుణభూషితధైర్యసఖావలంబుఁ డై. 1549

చ. వనరుహమిత్రసన్నిభునివక్షము పెల్చిన దూఱి భూమి గాఁ
డినఘనశక్తియుం బెఱుక డెప్పర మైనఁ గపీంద్రు లూరకుం
డినఁ జనుదెంచి రోషము నటింపగ వే పెకలించి త్రుంచె నే
పున వినతాసుతుండు ఫణిపుంగవముం దునుమాడుకైవడిన్. 1550

శా. ఆలోనన్ రజనీచరేశ్వరుఁడు కర్ణాంతోపసర్పద్గుణా
భీలుం డై ఫణిరాజసన్నిభధనుర్భీమత్వసంపాది యై
కీలాలంబులు మేనఁ గ్రమ్మ తొరఁగం గీలించె నారాచము
ల్భూలోకాధిపుమీఁద మత్సరకరాళుం డై రణవ్యగ్రతన్. 1551

మ. కరకావర్షము లద్రియోర్చుకరణిన్ గర్వాంధనక్తంచర
స్ఫురదస్త్రంబులు లెక్కసేయక జగత్పూర్ణానుభావుండు భూ
వరుఁ డామారుతకూర్మినందనుని భాస్వత్సూనునిం గాంచి సం
గరసంరంభరసంబు వెల్లివిరియం గా వారితో నిట్లనున్. 1552

చ. గొనకొని శోకవేగమునకున్ సమయం బిది గాదు విక్రమం
బున కగు వేళ గావునఁ బ్రభూతభుజాయతశక్తి చూపెదన్

1. దీర్చి త్రిప్పి.

మునుకొని మీఁర లిందఱును మోసము నొందక మించి నేర్పుతో
నొనరఁగఁ జేరి కాచుకొని యుండుఁడు లక్ష్మణు నేకచిత్తులై. 1553

సీ. రమణీయ మగుమహీరాజ్యంబు వోనాడి, యడవుల నిడుమలు గుడిచి డస్సి
దండకావనములో నుండి ప్రాణమ్ములకంటెఁ బ్రియం బైనకాంతఁ గోలు
పోయి వియోగార్తిఁ బొంది మీతోఁ గూడి, వాసవనందను వాలిఁ జంపి
వారాశి బంధించి వడితోడ లంఘించి, నెట్టన నీలంక చుట్టుముట్టి
కడఁగి యనిలోనఁ బెక్కురక్కసులఁ ద్రుంచి,కుంభకర్ణాదివీరులఁ గూల్చి యింద్ర
జిత్తు వధియించి మదమునఁ జెలఁగునంత,నిట్టియాపద చనుదెంచె నివ్విధమున.

క. నాకన్నులయెదురం బడి, గోక్రియ మెయిమెయిన బ్రదికి నేఁగెడు నింకన్
లోకంబు లెల్ల సుఖముం, జేకొనఁ జిత్తమున వేడ్క సిద్ధింపంగన్. 1555

క. నీచాతుర్యఁ డైనయీరజ, నీచరుతో నాదుయుద్ధనిపుణత వేడ్కం
జూచుచు నుండుఁడు విస్మయ,గోచరులై మీఁర లెలమిఁ గుతుకితమతులై.

తే. మీఁర లిందఱు వినుచుండ మెఱసియొక్క, ప్రతినచేసెద దుర్వారబాహుశక్తి
నరయ నేర్చినవిలువిద్య నేర్పు గలిగి, పోరొనర్చెద సురకోటి పొగడుచుండ.

సీ. వనరుహబాంధవవంశంబునందు నే, జననంబు నొందుట చనునదేని
ధర్మశీలుండ నై నరవరాధీశ్వరునకు, నాత్మసంభూతుండ నయితినేని
వనిలోన నేపున నాదశకంఠుండు, నెఱి దప్పి పాఱక నిలిచెనేని
తగవును సత్యంబుఁ దగుభంగి నేర్తును, వగలని ప్రీతిఁ జల్పుదునదేని
రాముఁడొండెను భువిలోన రావణుండు,నొండె నింతియ యిరువురు నుండు[1]ట్లు
గలుగనేర్చును గావునఁ గడఁగి వీని, నేపు మాపెదఁ దూపుల ప్రేఁపు లెగయ.

—రావణుఁడు రామశరవిద్ధుం డై కాందిశీకుం డగుట.—

మ. అని యారాఘవుఁ డంత రోషవివశోగ్రాకారుఁడై వింటినే
ర్పును దోస్సారము నొక్కరూపుగ వెసం బుంఖానుపుంఖంబుగాఁ
గనదస్త్రంబులు రాక్షసేశ్వరునిపైఁ గల్పాంతదంభోళిగ
ర్జనసంరంభము లేర్పడం బఱపె నూర్జత్సత్త్వసంపన్నుఁడై. 1559

క. ఇరువుర బాణావళు లం,బరతలమునఁ గలయ నిండఁ బర్వుచు నితరే
తరహతులఁ జేసి నేలం, దొరఁగె మహోల్కాసమానదుస్సహరుచులై.

శా. ఆనక్తంచరరాజరాఘవులదృప్యత్స్ఫారబాణాసన
జ్యానిర్ఘోషములం గలంగె జలధుల్ సర్వంసహాచక్రముల్
దూనం బై కదలెం గులాచలములుం దోస్స్థాన వ్రీలం బడెన్
హీనత్వంబు భజించి వంచె భుజగాధీశుండు మూర్ధంబులన్. 1561

సీ. మండలీభూతకోదండుఁ డై పైపయిఁ, జండకాండంబులు మెండుకొలిపి

1. టట్లుఁ గలుగ నేర్చుఁగా.

చండాంశుదీధితి।మండలంబులఁ జోలు, వేఁడిచూడ్కులు మీఁద। వెల్లిగొలిపి
యన్యోన్యధిక్కార।నాదివాక్యంబుల, నూతనస్థితితోడ। నూలుకొలిపి
సింధుగంభీరోగ్ర।సింహనాదంబుల, నోలి భూతములకు। జాలిగొలిపి
దశరథాత్మజుండు। దశకంధరుండును, హరులు గాడ్పులును। నదరి పొగడ
నేపు మిగిలి చూడ। నిరువురుఁ దుల్యులై, కోరి పోరి రిట్లు। కొంతసేపు. 1562

వ. అంత నతికఠోరంబు లగురామునిబాణపాతంబుల జర్జరీభూతసర్వావయవుం డై కుసుమితపారిభద్రంబు ననుకరించుచు సర్వతోధికంబులై పఱతెంచుసీతావల్లభు ఘోరనారాచధారలఁ గోర్వక దశశిరంబులకేశకలాపంబులు వెన్నునం దూల మణిమకుటదశకం బెడలిపడ నిలువంబడినం బరిధానాంచలంబు సమరతలంబునఁ గేతనపటాకారం బమరింప ధరణి గంపింప ననహ్యవిక్రమం బైనసింహంబుఁ బోడగాంచి పఱచుకుంజరంబుచాడ్పున నసురులుబెదరఁ గపు లార్వఁ గాందిశీకుం డై లంకేశ్వరుండు మగిడి లంకఁ జొచ్చి యంతఃపురంబున కరిగి సేద దీర్చుకొని డెంగంబుతల్లడం బుడిపికొని లజ్జ యుజ్జగించి మందోదరి రావించి పెద్దయుం బ్రొద్దు చింతించి యి ట్లనియె. 1563

స్రగ్ధర. ప్రౌఢాహంకారయుక్త।ప్రథితగురుభుజా।ప్రాభవోదారసార
వ్యూఢోరస్కుండు చాపా।భ్యుపగమచతుర।తోర్జితుం డాజిఁ బ్రత్యా
లీఢస్థానోగ్రుఁ డై శూ।లిక్రియ నతికరా।ళీభవల్లోచనశ్రీ
గాఢుం డై రాముఁ డత్యు।త్కటగతి శరముల్। గాఁడ నొప్పించె నన్నున్.

ఉ. నీతిరహస్యసారకృత।నిర్ణయబుద్ధివివేకశాలి సం
ప్రీతి మెయిన్ విభీషణుఁడు। పెక్కువిధంబుల నాహితంబు నం
స్ఫాతి దలిర్పఁ గోరి మును। వల్కిన చందము లాత్మ మేలు నా
నైతి వివేకశూన్యమతి। నై తలపోయక వారిజాననా. 1565

చ. ఘననిభుఁ గుంభకర్ణుని న।కంపను విక్రమశాలి నింద్రజి
త్తుని నతికాయు శౌర్యవిను।తుం డగుకుంభు నికుంభునిం బ్రహ
స్తుని నభయున్ నరాంతకునిఁ। ద్రుంచిరి యానరవానరాధము
ల్మనమునఁ గిన్కయున్ వగయు। లజ్జయు నిప్పుడు నాకు నయ్యెడిన్. 1566

సీ. బలభేది వ్రేసిన।కులిశంబునకు నోర్చి, యనలునిశక్తి గై।కొనక జముని
దండంబు సైరించి। దైత్యేంద్రుఖడ్గంబు, సరకుసేయక పేర్చి। వరుణుచేతి
పాశంబునకుఁ జిక్క।వడక ప్రభంజను, భంజించి ధననాథు।బాహుగదకుఁ
దలఁకక యీశాను।దారుణశూలంబు, లెక్కసేయక తొల్లి। యుక్కుమిగిలి
గరుడసిద్ధసాధ్య।గంధర్వయక్షుల, గెలిచి యున్ననాకు। బలము దూల
నొక్కనరునిచేత। నోటమి సిద్ధించె, నిట్టిపోరు లెన్నఁ। డే నెఱుంగ. 1567

క. పిడుగులకంటెను మిక్కిలి, బెడిదము లై వచ్చురాము।భీమాస్త్రంబుల్

నుడిగొని నెఱఁకులు నాటఁగ, వడి దప్పక నిలిచి యోర్చువాఁడుం గలఁడే.

క. తురగములమీఁద మదకుంజరములపై రథములందుఁ జదలను ధరణీ
ధరములయందును రక్తాకరమందు నృపాలుఁ డపుడు గానంబడియెన్. 1569

తే. అదరి యెయ్యెడిచూచిన నదియ నాకు, రాఘవాకృతియై తోఁచు రణములోన
నిపుడు రామసహస్రంబు లెల్లచోట్లఁ, గానవచ్చుచు నున్నవి కమలనయన.

సీ. కావున నే నింకఁ గందర్పదర్పఘ్ను, భసితాంగరాగసంభరితగాత్రు
భుజగకులాధీశభూషణభూషితుఁ, గమనీయశశిఖండకలితమౌళి
నీలజీమూతవినీలసత్కంఠు, సునిశితవరమహాశూలహస్తు
నభ్రగంగాసలిలార్ద్రజటాజూటు, శైలజాముఖచంద్రచలచకోరు
దేవదేవు నభవుఁ ద్రిణయనుఁ ద్రిపురాంతకరు వరేణ్యు వరదుఁ బరమధాము
నజరు నాదిమధ్యమావసానరహితుఁ, గొలుతు నాత్మ భక్తి నెలకొనంగ.

సీ. మును నాదుసంగీతమును మెచ్చి వరమిచ్చె, నగసుతానాథుండు నాకుఁ బ్రీతి
నరులకు నీ వోడునప్పుడు ననుఁ గూర్చి, హోమంబు విధితోడ నొనరఁ జేయఁ
దివిరి గ్రక్కున నొక్క దివ్యరథం బందు, జనియించు నురుజవాశ్వములతోడఁ
గమనీయ మగుమహాకవచంబు మాహేశ్వ, రం బగుదివ్యచాపంబు గలుగు
నదుమ విఘ్నంబుగాకుండ నడిచె నేని, జయము చేకుఱు ననయంబు సంగరముల
ననియెఁ గావున నేఁడు నా కట్లు చేయ,వలయు నీవగ దీర్పంగ వలనుగలుగ.

—మందోదరి రావణునకు హితము చెప్పుట.—

వ. అని స్నానంబు సమాచరించి హోమంబు యథాపూర్వంబుగాఁ బ్రవర్తించి భూసురుల కనేకధనంబు లొసంగి రక్తమాల్యాంబరాభరణయజ్ఞోపవీతాలంకృతుండై పరమేశ్వరాలయంబున కరిగి యచ్చో నచ్చుపడ నొక్కవేదిక నిర్మాణంబు సేసి దర్భసమాస్తరణంబు గావించి సర్వతోధికంబుగాఁ దనకు రక్షణార్థంబు నక్తంచరులఁ బెక్కండ్ర నియోగించి హోమంబు ప్రవర్తింప సమకట్టునిజవల్లభుం డైనలంకానాథునొద్దకు నేతెంచి సింహకృశోదరి యైనమందోదరి యి ట్లనియె. 1573

మ. అకటా చాపవిశేషకౌశలము మాయాకృత్యపాండిత్యముల్
వికటాస్త్రావలిపెంపు దుర్దమభుజావీర్యాదిసామగ్రియుం
బ్రకటాడంబరఘోరసైన్యములశుంభచ్ఛక్తియుం గల్గి యూ
రక నీ కీమునివృత్తి నొందఁ దగునే రక్షోగణాధీశ్వరా. 1574

క. హేలావిక్రమ మొనరఁగఁ, గైలాసనగేంద్ర మెత్తి ఘనవిఖ్యాతిం
ద్రైలోక్యంబుల నుద్ధతిఁ, గ్రాలినహస్తములు గలుగఁగా భయ మేలా. 1575

సీ. నీవు గోపించిన నిర్జరాధిపుఁ డైనఁ, గుంభినీధరములగుహల నడఁగు
దహనుండు వేఁడిమిదళముచూపఁగ లేఁడు, పద్మబంధుఁడు దపింపంగ వెఱచుఁ

కడఁగి సదాగతిఁ గదలఁగ బెగడొందుఁ, దోయరాశియు నుబ్బి మ్రోయనోడు
పొలుపేది జముఁడును బొడసూపఁ దలఁకును, వసుమతీస్థలి వడవడవడంకు
నరయ నీపేరు వినుమాత్ర నిలువలేరు, సురమహోరగగంధర్వవరులు నాజిఁ
జెలఁగి వైరుల శక్తి నిర్జింతు గాక, తాపసత్వము నీ కేల దనుజనాథ. 1576
క. నీ కింత బెగడు గలిగిన, లోకోత్తరుఁ డయినరాములోలాక్షి వనం
జేకొని తెత్తువె తెచ్చితి, వీకార్పణ్యంబు నొంది నిం కేమిటికిన్. 1577
క. రాముఁడు సమస్తజగత్పతి, రాముఁడు గాంభీర్యధైర్యరాజితసుగుణో
ద్దాముఁడు దనుజానీకవి,రాముఁడు సామాన్యుఁ డగునె రాక్షసనాథా. 1578
మ. పురుహూతుండో కృశానుఁడో శమనుఁడో పూర్వామరాధీశుఁడో
వరుణుండో యనిలుండొ యక్షపతినా నవ్యుండొ యీశానుఁడో
దొరయన్ నీకు రఘూద్వహుం డలుకచే దోర్వీర్యమున్ వింతగా
ఖరునిం గూల్చినవాఁడు నీ వెఱుఁగవే యేరంగుగా శక్యమే. 1579
క. మునిచంద్రము విడు మింకను, మునుపటితాలిమి సహింపు మోహంబున నె
మ్మనమున ధైర్యము విడిచిన, నిను నగరె సురాసురులు నిర్జరవైరీ. 1580
ఆ. పెక్కుమాట లేల నిక్కువం బగుపల్కు, వినుము భుజబలంబు వెలయుచుండఁ
బగఱ నొంచు టొప్పుఁ బంతనంబున, విమల మయినయశము వెలయఁగలదె.
క. అని మందోదరి చెప్పిన, విని దైత్యుఁడు సిగ్గు నొంది వెలఁదియుఁ దానుం
జనె నభ్యంతరమునకును, మనమున జయకాంక్ష మిగుల మల్లడిగొనఁగన్.
ఉ. అత్తఱి రాముఁ డుగ్రసమరాంగణధాత్రిని గూలి నెత్తుటన్
జొత్తిలి ధూళి గ్రుంగి వివశుం డగుతమ్ముని జూచి నెమ్మనం
బుత్తలపాటు నొంద మది నోర్వక ధైర్యము దూలి పోవఁ బై
నెత్తినపెల్లునవ్వగల నిట్లనుచున్ విలపించె దీనుఁడై. 1583
ఉ. ఆలములోన దైత్యులఁ గృతాంతునికై వడి నుగ్రభంగి బా
ణాలి నిమేషమాత్రఁ దెగటార్చి ప్రియం బొనరింతు నిచ్చలున్
వాలుమగం డితం డనఁగ వాసికి నెక్కి దశాస్యుశక్తిచే
నేలకు వ్రాలి మేల్కనని నిద్దుర నొందితివయ్య తమ్ముఁడా. 1584
ఉ. చండమృగేంద్రభల్లవృకసైరిభసూకరపుండరీకభే
రుండతరక్షుశల్యపటుఘోషమహాశరభోగ్రమత్తవే
దండవిభీషణాటవులఁ దద్దయు నన్ను భరించి దీర్ఘదో
ర్దండసమగ్రసార దిగఁ ద్రావి చనం దగునయ్య యిక్కడన్. 1585
చ. ఘనభుజ నీవు నేను మును కానకు నైచను దెంచి యిక్కడన్
నిను నిటు గోలుపోయి ధరణీతలరాజ్యము సౌఖ్యశక్తియున్
జనకజయుం బ్రవృత్త మగుసంగరకృత్యము నేటి కింక జీ

వన మిది మేల కూడ నిదె । వచ్చెదఁ దమ్ముఁడ కూడ నీఁ గదే. 1586

చ. అడవికి వచ్చునాఁడు నయ । మారఁగ నిన్ దగ నప్పగించె నా
కడలుచు నేను నట్ల యగు । నంటి నయోధ్యకు నింక నేఁగఁ ద
ల్లడమున నిన్నుఁ గాన కొగి । లక్ష్మణుఁ డేఁ డనుచున్ సుమిత్ర న
న్నడిగిన నేమి చెప్పుదు దశాననుచే ననిఁ గూలె నందునే. 1587

క. ననుఁ బాయలేక యడవికిఁ, జనుదెంచి పరాసుఁ డయ్యెఁ । జయ్యన యే నీ
తనిఁ గూడఁ బోవకుండిన, నను జనులు కృతఘ్నుఁ డనరె । నానాథంగిన్.

క. ఎలనాఁగలుఁ జుట్టంబులుఁ, గలుగుదు రెచ్చోట నయినఁ । గర మరుదారం
దలఁప సహోదరు నెలమిం, గలుగఁగ నెచ్చోటఁ బడయఁ । గాఁ దర మగునే.

వ. అని బహుభంగుల విలపించుచు నెవ్వగలం బొగులుచు బాష్పధారాసిక్తాననుం డగురఘువీరుం గనుంగొని డెందంబువంత దొలంగించుచు సాంత్వనపూర్వకంబుగా సుషేణుం డి ట్లనియె. 1590

తే. తగునె యీ క్రియ రఘుకులో । త్తంస వగవ
నరయ దేవర యెఱుఁగని । యదియుఁ గలదె
సర్వకార్యములకు వినా । శకర మయిన
శోక ముడుగుము ధైర్యంబు । ప్రాకటముగ. 1591

శా. మేనం బ్రాణము లున్న వీతనికి ను । స్నేహక్రియాసుందరం
బై నేత్రద్వయ మబ్జపత్రసదృశం । బై యున్న దాస్యంబు రా
కానీహారకరోపమంబు గరయు । గ్మంబుం బ్రవాళ ప్రతీ
తానూనచ్ఛవి నొప్పుచున్నయది వీ । తాసుత్వ మిం చున్నదే. 1592

తే. నిద్ర నొందినచందంబు । నెరయ నితని,హృదయపంకజ మల్లన । యదరుచున్న
దినకులేశ్వర నావాక్య । మెలమి నమ్ము,మితఁడు సప్రాణుఁడై యుంట । యింతనిజము.

సీ. అని హనుమంతుతో । నాసుషేణుం డను,జాంబవంతుఁడు మహౌ । షధులవిధము
మును నీకు నెఱిఁగించె । మునుకొని సావర్ణ్య,కరణియు సంజీవ । కరణియు మఱి
సంధానకరణి వి । శల్యకరణి దెచ్చి, సౌమిత్రి బ్రతికింపు । సరభసమున
లవణపయోరాశి । లంఘించి యాకుశ,ద్వీపంబు దాఁటి యు । ద్వేల మయిన
పాలవెల్లి గడచి । యోలి నుత్తరమునఁ, బరఁగు ద్రోణచంద్ర । గిరివరమ్ము
లమృత మచట నుండు । నందు నీమందులు, గలవు రాత్రులందు । వెలయుచుండు.

వ. అక్కడ గంధర్వరాజులు పెక్కండ్రు తద్దివ్యౌషధంబులు గాచుకొని యుండుదురు వారలతోడఁ బోరు గలుగు మఱియు నడుమఁ గామరూపధరులు వివిధమాయావిశారదులు నగువిభావరీచరులతోడం గయ్యంబు ప్రవర్తిల్లు నప్రమత్తుండవయి యరుగు మిచటికి మూఁడులక్షలు నిరువదివేలుయోజనంబులు నీకు రాకపోకల నినుమడించు. 1595

తే. ఒగి విభావరి యవసాన । మొందకుండ, రవియు నుదయాద్రిమీఁదికి । రాకమున్న
యింతలోనన రమ్ము క । పీంద్రతిలక, తడవుసేసినఁ గార్యంబు । దప్పిపోవు.
క. ఆకులు మిక్కిలి తెల్లన, ప్రాకటముగ వానిపండ్లు । పచ్చన పుష్పా
నీకమ్ము లరయ నెఱ్ఱన, నీ కెఱుఁగించితిని వాని । నిజ మగుచిహ్నల్. 1597
శా. ఈచందంబున నానుషేణుఁ డన ధా । త్రీశుండు సామీరితో
నీచే నీపని సిద్ధిఁ బొందు టిది దా । నిక్కంబు వే పొమ్ము ర
మ్మా చిత్రమ్ముగ నాకు సోదరుని ని । మ్మా ద్రోణశైలంబు దె
మ్మా చిత్తంబు ప్రమోద మొందఁగ నసా । మాన్యప్రభావోదయా. 1598
క. సోదరుల మేము నలువుర, మైదవతోఁ డగుదు వీవు । ననయముఁ జేతో
మోదంబు మిగులఁ గలుగుఁ, నాదెసఁ గృపసేయవయ్య । నగచరవర్యా.
మ. అని యారాముఁడు పల్క నాతఁడు [1]సమ । గ్రానందుఁడై యుబ్బి యా
ర్చినఁ గంపించెను లంక వార్ధి గలుషిం । చెన్ దిక్కు లల్లాడె భూ
మి నగంబుల్ చలనంబు నొందెఁ బగిలెన్ । మి న్నంతలోఁ బుష్పవృ
ష్టి నిలింపుల్ గురియించి రోలి మొరసెన్ । జెల్వారఁగా దుందుభుల్. 1600
వ. అంత హనుమంతుండు మేదినీకాంతున కిట్లనియె. 1601
శా. సప్తద్వీపసముద్రముద్రితమహీ । [2]చక్రంబునన్ వేగఁ బ
ద్మాప్తుండుం బొడతేకమున్న యనుమా । త్రార్ధంబునన్ వత్తు నే
నాప్తుండం గలుగంగ నౌషధగిరి । వ్యాప్తిన్ దా నెంత సం
[3]ప్రాప్తప్రాణునిఁగాఁ దలంపవె యమో । ఘారంభు నీలక్ష్మణున్. 1602
క. అనవుడు నాతని నుపగూ, హనమున మన్నించి రఘుకు । లాధిపుఁడు ముదం
బున నాశీర్వాదంబులు, మన మారఁగ నొసఁగె ననుప । మానప్రీతిన్. 1603
సీ. హరి శిర మాదిత్యుఁ । డాననపద్మంబు, శశి మనోవృత్తియు । శైలతనయ
కటియు వాయువు వీఁపు । కామారి వాలంబు, నగ్ని పాకంబులు । నబ్జభవుఁడు
మతిఁ బాశహస్తుండు । మహనీయశక్తియుఁ, బంకజనాభుండుఁ । బాణియుగము
గజముఖుఁ డుదరంబుఁ । గడఁకతో నెప్రొద్దుఁ, గాతురు నినుఁ బ్రీతిఁ । బ్రోతురెపుడు
ననిన నుత్సుకుఁడై యాతఁ । డడరియుబ్బి, వినయసంభ్రమసద్భక్తి । వివశుఁడగుచు
వీరశేఖరుపాదార । విందములకు, నెరఁగి వానరకోటులు । నెలమిఁ జెలఁగ. 1604

—✿ హనుమంతుఁడు రెండవసారి సంజీవనిఁ దేఁబోవుట. ✿—

సీ. శేషాహి వ్రేఁగున । శిరములు వంపంగ, నవనీధరంబుపై । నడ్గు నూఁది
సురరాజకరికర । స్థూలహస్తంబులు, మింటితో నొరయంగ । మీఁది కెత్తి
వాసుకి కెన యన । వాలినవాలంబు, పెఱిగి చుక్కలతోడ । నొరయుచుండ

1 "సమగ్రారంభుఁడై. 2 చక్రంబు వేగంబ పద్మా. 3 సంప్రాప్తప్రాణుఁ దలంపు లక్ష్మణు నమోఘారంభసంభావనా". అనియే వ్రా. ప్ర.

మేరుశైలంబుతో మేలమాడెడిమేని, [1]మెఱుఁగుల మిఱుమిట్లు గిఱికొనంగ
నదు మొకింత వంచి మెడయు సంకోచించి, నెగసెఁ దోన గిరులు నెగసి వెంటఁ
దగిలి పఱవ నభ్రతటినీజలంబులు, గలఁగి దిశలఁ గడచి కడలుకొనఁగ.

చ. సరసిజనాభముక్త మగుచక్రముకైవడి దుర్నిరీక్ష్యుఁడై
[2]సరభసవృత్తి గంధవహుచాడ్పున నేఁగుచుఁ గాంచె మేదినీ
ధరములుఁ గాననంబులు నదంబులుఁ బుణ్యనదుల్ మహాసరో
వరములు నూళ్లుఁ [3]బల్లెలును వాసికి నెక్కిన దేవభూములున్. 1606

క. అట వేగరు లగువారలు, పటురయమున నేఁగుదెంచి పంక్తిముఖున క
చ్చటిరాముకార్యగతు లు,త్కటమున నెఱిఁగించి రతఁడు తల్లడ మందన్.

క. విని యాచారులఁ బోవం, బనిచి విచారించి విగతపరిహాసుం డై
చనుదెంచెఁ జంద్రహాసము, గొని యల్లన కాలనేమిగృహమున కంతన్. 1608

ఆ. అర్ధరాత్రసమయ మగుట నచ్చో నున్న, కాంత లెల్ల నతనిఁ గాంచి కాలుఁ
డరుగుదెంచె ననుచు నంతంత నడఁగంగ, నెఱుఁగనట్ల పోలె నిల్లు చొరఁగ.

చ. వినయముతో నెదుర్కొని ప్రవీణతమైఁ దగఁ గాలనేమి యా
దనుజకులాగ్రగణ్యునకుఁ దద్దయుఁ బెంపున నర్ఘ్యపాద్యముల్
మన మలరంగ నిచ్చియు సమాదరణంబునఁ గేలు మోడ్చి యి
ట్లనియెఁ దదీయమానసమునందుఁ గుతూహల ముప్పతిల్లఁగన్. 1610

క. నడురేయిఁ బిలువఁ బంపక, కడుకొని నీ వరుగుదెంచుకత మెయ్యది యేఁ
దడయక చేసెద నోపిన, నెడపక నీరాక నాకు నెఱిఁగింపు తగన్. 1611

వ. అనిన దశముఖుం డతని కిట్లనియె. 1612

చ. అనుజుఁడు నాదుశక్తిఁ దెగటాఱినచోఁ బ్రతికింపఁ బూని నేఁ
డనిలజుచేత రాముఁడు మహౌషధశైలము దేరఁ బంపినం
జని యెదు నాతఁ డిప్పుడు ససంభ్రముఁడై వడి వాని నీవు చం
పిన నది మేలు వైరిగణభీషణబాహుబలంబు చొప్పడన్. 1613

క. ఏ వెంట నయినవిఘ్నము, గావింపుము భానుఁ డుదయగతుఁ డగునేనిజ
జీవింపఁడు విమతుం డది, గావున నాకోర్కి దీర్పఁగాఁ దలకొనుమా. 1614

సీ. ఆద్రోణగిరిక్రేవ నడవిలో నొకసరో,వరము దేవాసురవిరచితంబు
గల [4]దందులో మహాగ్రగ్రాహియదియుండి, వడిమ్రింగు వనగజావలులనయిన
దానికి వెఱచు సుత్రాముండు నీశుండు, నైనను నరయ వనాటుఁ డెంత
మసలక యాహనుమంతు నాకొలనిలోఁ, జొచ్చునట్లుగఁ జేయు సురుచిరముగ
నీవు దప్ప నాకు నీవేళ నెవ్వఁడు, తెఱఁగుతోడఁ గోర్కి దీర్చువాఁడు

---

1. మెఱుఁగులకుప్పలు గిఱిగొనంగ. 2. సరభస మైనయాకసముచాడ్పున. 3. పట్నములు.
4. దందులో మహాగ్రాహి మకరి యుండు, నది మ్రింగు వనగజహారుల నైన.

చనుము కార్యసిద్ధి సమకూరఁ జేయుము, దనుజవంశతిలక ! యనిన నతఁడు.

ఉ. దేవర యానతిచ్చుపని దీర్చెద నేర్చినభంగి నీదుసం
భావన లన్నియుం బడితిఁ బాలుగఁ జేయుట నాకు మంచిదే
యేవిధి నైన దేహముల కెల్లవిధంబులఁ జేటు గల్గుటం
జీవితకాంక్ష గా దయినఁ జెప్పెద నొక్కటి నీకు నేర్పడన్. 1616

క. నేరమి మాయామృగ మయి, మారీచుఁడు నీకు వెఱచి మానవపతిదు
ర్వారశరంబునఁ గూలు వి,చారము నా కొదవఁ జొచ్చె శక్రారాతీ. 1617

మ. ఖరు నాదూషణుఁ దీవ్రసత్త్వుఁ ద్రిశిరుం గర్వాంధు నక్షుం భుజా
స్ఫురణాఢ్యుం డగుకుంభకర్ణుని నికుంభుం గుంభు నమ్మేఘనా
దు రణోగ్రుం మకరాక్షు దుర్దమబలుం ధూమ్రాక్షునిం బేర్చి చం
పిరి పెక్కండ్రు గపీంద్రులుం నరులు నీపెంపెల్ల వే తూలఁగన్. 1618

మ. సుతులం దమ్ముల మిత్రులం సుభటులం సొంపారఁగా నాజిఁ జం
పితి వింకేటికి లంక దమ్మునకు సంప్రీతిం సమర్పించి భూ
సుత నారామున కిచ్చి తాపసుఁడ వై శోకంబు పెల్లార్చి రా
జతశైలంబున కేఁగు మిక్కిడి వృథాసంజీవనం బేటికిన్. 1619

ఉ. ఓపితివేని బాహుపరిఘోన్నతితో సరిఁ బోకు మొండె నా
టోపదురంతరాఘవశరోరశరాగ్నులయందు మ్రగ్గి [1]దు
ష్పాపపదంబు నాఁ బరఁగు సన్నుతవిష్ణుపదంబు నొందు మీ
యాపద నిస్తరింపఁగ నుపాయము లెక్కడి వింక రావణా. 1620

మహాస్రగ్ధర. అనినం దుర్వారరోషవ్యతికరకలుషోదగ్రనేత్రానలీసం
జనితోద్దామస్ఫులింగస్థగితదశదిశాచక్రుఁ డై వక్త్రనిర్య
ద్ఘనధూమస్ఫారజీమూతపటలగుచిరధ్వాంతుఁ డై చంద్రహాసం
బున వ్రేయంగాఁ దలంచెం భ్రుకుటికుటిలుఁ డై పూర్వదేవేశుఁ డంతన్.

క. మది నీకుఁ గోప మేటికి, నిదె వెసఁ జనుచున్నవాఁడ నిప్పుడ యనుచుం
బదములకు నెరఁగి వీడ్కొని, కదలెం మారీచసుతుఁడు గ్రక్కునఁ జదలన్.

వ. అంత నద్దశముఖుండు క్రమ్మఱి వచ్చి యంతఃపురంబు సొచ్చి సెజ్జపయి మేను వైచి నిర్భరచింతాభరపారావారనిర్మగ్నుం డై యుండె నంత నక్కడఁ గాలనేమియును. 1623

— మారీచసుతుం డగు కాలనేమి రావణుపంపున మాయాతపస్వి యగుట. —

సీ. చంపకసహకారజంబీరపాటల,నారంగపున్నాగనారికేళ
తాలతమాలహింతాలకేసరపూగ,మందారకురవకమాతులుంగ
కర్ణికారాశోకఖర్జూరకృతమాల,ఘనసారచందనపనససాల

---

1. దుష్పాపహరంబు నా.

సప్తపర్ణ పలాశ సర్జరసార్జున,వటసల్లకాశోక కుటజతరువు
లెలమి సాంపార వేదశాస్త్రేతిహాస,పఠనములు రత్నమయదీప భరితగుహలు
వల్కలంబులుసుహుతపావకములొప్పఁ, గలుగునాశ్రమమొక్కటి కడఁగిచేసె.

సీ. వల్లరీవలమాన ఝల్లరీఝుంకార,వల్లకీకలనాద వేల్లితంబు
వరకుహూకంఠీర వస్ఫారకంఠీర,వత్రస్తపథికేభ వలయితంబు
శుకశారికారబ్ధ సురుచిరశ్రుతితర్క,మూలవచోయుక్తి ముఖరితంబు
శింజానమంజీర మంజుగుంజితహంస,సారసోత్సుకసార సారసంబుఁ
బ్రాజ్యమంత్రస్వరయుతదీ ప్రాజ్యహోమ,ధూమధూసర కేసర ద్రుమవిభాగ
మాహుతీరితశిఖిశిఖా వ్యాకులంబు, నైనయాశ్రమమండల మది దనర్చె.

క. భాస్వరవిశాలతరకా, [1]ర్తస్వరతోరణవిరాజితమ్మును ఘనవే
దస్వరముఖరితనభము వి, కస్వరబహువిటపివల్లికాకలితంబున్. 1626

క. తమలోన సహజ మగువై,రము దక్కి మృగేంద్రకుంజరంబులు శార్దూ
లమృగములు బర్హిణభుజం,గమములు మక్కువలు గలిగి కడు నొప్పారన్.

సీ. నిక్కి మూఁపులు వంచి ముక్కుపైఁ దనదృష్టి, నిలిపి నిశ్చింతత నెలకొనంగ
జప మంచు నొకపాటి నెప మిడి పలుకుచు, జపమాలపూసలు జరపి జరపి
జడలును రుద్రాక్ష లొడలివిభూతియుఁ, బొచ్చె మేమియులేక యచ్చుపడఁగ
ఘనతపోవ్రతములఁ గడు డస్సి కృతకపు,శ్రమమున మిక్కిలి యమరియున్న
కాలనేమిచేతఁ గమనీయతర మైన,యాశ్రమంబు సూచి యనిలసుతుఁడు
యిది మహాద్భుతంబు [2]గగనే వనంబొకో,యిచటమున్ను గాన మేమియొక్కొ.

క. ఎక్కడిపాలసముద్రం, బెక్కడియాపసిఁడికొండ యెక్కడివిపినం
బెక్కడిద్రోణమహీధర, మక్కట మార్గంబు దప్పె నతిరభసమునన్. 1629

మ. అనుమానింపఁగ నేల యీద్విజునిచే నధ్వక్రమం బేర్పడన్
విని యే నేఁగెద నంచు డిగ్గి ఫలముల్ వీక్షించి కాంక్షించి కో
పనశీలుర్ మును లంచు నుగ్రతరశాపత్రస్తుఁ డై మాని య
మ్మునికిం జాఁగి నమస్కరించి పలికెన్ మోదంబు సంధిల్లఁగన్. 1630

ఉ. మారుతసూతి నేను హనుమంతుఁడ రాముఁడు పంపఁగాఁ బయో
వారిధి కేఁగుచో నొదవె వావిరి యై జలతృష్ణ నాకు నీ
చేరువఁ దోయముల్ గలవె చెప్పుఁడు నావుడు నవ్వి యిట్లనున్
ధీర కమండలూదకము తృష్ణ సనం దగఁ ద్రావు మేర్పడన్. 1631

వ. అమృతోపమానంబులు రసవంతంబులు నగుఫలంబు లుపయోగించి యీరా
త్రి యిచ్చట నాసమీపంబున నిద్రాసుఖం బనుభవింపు మేను భూతభవిష్య
ద్వర్తమానంబు లగుమూఁడుకాలంబులు నెఱుంగుదుఁ దపోబలంబున రాఘవు

1. ర్తస్వరతోరణవరణవిరాజితమును వేద. 2 యేమునివన మొకో, యచట...గాన నేమి.

కృత్యంబు సమస్తంబును నా కధిగతంబు. 1632

సీ. ఆరాముసుందరి నాసీత దశకంఠుఁ, డచ్చుగా వంచించి తెచ్చుటయును
దన్నిమిత్తంబునఁ దగ వాలి వధియించి, కడఁగి సముద్రంబు గట్టుటయును
లంకచుట్టును బెనులగ్గపట్టుటయును, గొనకొని దితిజులఁ గూల్చుటయును
ఘననాదుఁడును గుంభకర్ణుండుఁ బడుటయు, శోకించి కోపించి సురవిరోధి
శక్తి వ్రేసి కూల్ప సౌమిత్రిఁ దజ్జీవ,నార్థ మరుగుదెంచె దరయ నీవు
గాన లేరు ధర్మహీనులు నను నీకుఁ, గానఁబడితిఁ బుణ్యఘనుఁడ వగుట.

చ. చెలువుగ రామకార్యములు సేయుట మా కది లెస్స యౌషధా
వలు లవలీల నీకుఁ గనవచ్చువిధంబుగ దివ్యమంత్రముల్
నలి నుపదేశ మిచ్చెద వనంబున నిక్కడ నట్టిమందులుం
గల వవి వాని రేపకడఁ గైకొని పోఁగుము లంక కిమ్మెయిన్. 1634

ఆ. విను నిమేషమాత్రమునకంటె వేగంబ, లంక కరుగునట్టిలావు గలుగు
నాదుమంత్రశక్తి నయమున ననవుడుఁ, బలికెఁ గ్రమ్మఱంగఁ బవనసుతుఁడు.

మ. అట రామానుజుఁ డీల్గి యుండ నిట నన్యాయంబు నాయున్కి య
క్కట నోరాదునె నాకుఁ బండ్లు దినఁగాఁ గన్నొమ్మిడ్చి నిద్రింప మి
క్కుట మీతృష్ణ కమండలూదకము సంకోచంబునుం గాన యి
చ్చట వాపీతటినీనదంబు లలరున్ సంప్రీతితోఁ జెప్పవే. 1636

క. కడ లేనినీసుకరుణం, గసుపారఁగ నీకు ద్రావి కదలెదఁ గడఁకం
దడ వయినఁ బ్రొద్దువోడుచున్, మడియును సౌమిత్రి మఱియు మగుడఁడు విప్రా.

వ. అనిన నమ్మాయాతాపసుండు దరహసితవదనుండై యిట్లను మదీయాశ్రమంబు నకుఁ బూర్వభాగంబున నొక్కదివ్యసరోవరంబు గలదు నీ వందుల కేఁగి యమృతతులితంబు లగుతత్పుణ్యసలిలంబులు యథేష్టంబుగాఁ గ్రోలుము నీవు ననంతసత్త్వసంపన్నుండ వయి యొప్పెద వద్దివ్యౌషధంబులు నీకుం బొడసూపు నరుగు మని తనకూటశిష్యగణంబులచేతం ద్రోవ చూపించినం గపివరుండును గరళమిళితం బగు తేనియం బోలునమ్మునిపలుకులు విని యజ్జలాశయంబు గాంచి.

—హనుమంతుఁడు ధాన్యమాలిని యున్నకొలంకునకుఁ బోవుట.—

చ. మదనునియాటపట్టయిన మావులజొంపములందు మ్రోయుతు
మ్మెదలు తదీయశింజినికి మిం చొదవింపఁగ రాగసంపదు
న్మదపికకూజితంబులును మన్మథకీర్తన సేయుచుండ నై
పొదలఁగ ముగ్ధవాక్యశుకపోతకసంశ్రయశాఖశాఖ మై. 1639

సీ. మలయమారుతమున మలయుపూఁదీఁగల, విరులనెత్తావులు వెల్లిగొనఁగ
మానక తొరఁగెడు మకరందరసములు, కాలువ లై భూమిఁ గలయఁ బాఱఁ
దేఁటిమొత్తంబులు తెఱవలతోఁ గూడి, వలరాజుబిరుదులు వఱలఁ బాడఁ

బొలుపార నెగసినపుప్పొడి వనలక్ష్మి,కమనీయ మగుమేలుకట్టనంగఁ
దలిరుటాకులు మరుతూపుటలుఁగు లనఁగఁ
గోరకములు వనపులకాంకురము లనఁగ
వనవసంతుఁడు శాసించువన మనంగఁ
దిరిగి వచ్చినతరుపంక్తిఁ బరఁగుదాని. 1640

చ. తిలకితకాంతి నొప్పు గలతీఁగల నుయ్యెల లూఁగురాజహం
సలఁ జెలువారుదానిఁ గలసారసరాజితమత్తకూజితం
బులఁ బొలుపారుదాని నలిపోతకమేదుర[1]గుంజనాదసం
కుల మగుదానిఁ గ్రౌంచబకకోటియుతం బగుదాని నెంతయున్. 1641

చ. కనకసరోజజాలములఁ గైరవషండములన్ వికస్వర
స్వనమధుమత్తషట్చరణసంయుతనీలసరోరుహంబులన్
జనితతరంగరంగదలిచంచలహల్లకజాలకంబుల
న్వనజముఖీవిలోలనయనచ్ఛవిమీనకదంబకంబులన్. 1642

క. చెలువారుదాని నున్మద,కలహంసనినాదవిహగకలకలమధుపా
వలిగుంజితపికకోలా, హలసారసగీతచిత్తహర మగుదానిన్. 1643

సీ. కామినీకమనీయగతివిభ్రమస్పర్ధి, రాజహంసీరాజిరాజితంబు
మానినీవక్షోజమండలాసూయాఢ్య, వలమానచక్రవాకలసితంబు
లలనాజనభ్రూవిలాసాపహాసిత, రంగరంగద్భంగసంగతంబు
నారీవిలోచననవకాంతితస్కర, వికసదుత్పలవనవిలసితంబు
ఫుల్లకైరవమకరందపూరితంబు, మీలితాంబుజగతభృంగమిథునయుతముఁ
గూలతరుపతితకుసుమలాలితంబు, నగుసరోవర మల్లన యతఁడు మ్రోల.

మ. కని సమ్మోదముఁ బొంది వాయుజుఁడు దృక్పంకేజముల్ మూసి య
ల్లన యాలోనికి డిగ్గి పైకలఁక గేలం బాయఁగాఁ ద్రోచి యే
చినతృష్ణం దనివోవ [2]నుద్ధతమహాజీమూతమో నాఁగఁ గా
ననమాతంగముఁబోలెఁ దోయము లనూనప్రేమతోఁ ద్రావఁగన్. 1645

చ. సరసమనంబునం దనివి చాలక దుస్తరదుర్భవోగ్రసా
గరమున మున్గి దుర్విషయగాధరసంబులు గ్రోలువాని మా
య రభస మొంది మ్రింగుక్రియ నాతనియంఘ్రియుగంబు పట్టె ని
స్సరదురువేగ యై మకరి శాపవిముక్తియ కోరుకై వడిన్. 1646

మ. ప్రకటగ్రాహము దన్నుఁ బట్టె నని విభ్రాంతాత్ముఁ డై చూచి తా
మకరిం గాఁ బరికించి [3]యుగ్రతరసోన్మాదంబునం జేర్చి వా
లకతోరాశని దానిపండ్లు డులిచెన్ లంకేశలోలద్యశ

1 మంజుగానసంకుల. 2 'నుద్ధతమహాజీమూతమో' అ. ప్ర. 3 యుద్ధురతరోన్మాదంబునం.

శ్శకలప్రక్రియ దోఁప మారుతి మహాసంరంభసంపన్నుఁడై. 1647
ఆ. అడరి వైనతేయుఁ డహిఁ జీరుకైవడిఁ, బరుషకంటకాదిభరిత మైన
మకరిజిహ్వఁ ద్రుంచె మారుతతనయుండు, కఠినసునిశితాగ్రకరరుహముల.
చ. అదియును నంతఁ బోవక రయంబున నాఁగి మహాగ్రహంబునన్
బ్రిదులఁగ నీక పట్టుకొని భీకరదుస్సహశాపరోగశాం
తిద మగుదివ్యభేషజము తేఁకువతోఁ గొనుభంగి మ్రింగె న
న్మదుఁ డగువాయునందను నమానుషపౌరుషసత్త్వసాహసున్. 1649
సీ. అది దన్ను మ్రింగుచో నాతఁ డిట్లను నాత్మ, నేమి సేయుదు నింక నెద్ది తెఱఁగొ
జననాథుకార్యంబు చందమిం కెట్లొకొ, తెగటాఱవలసెనో దీనిచేత
వనజాప్తసుతుఁడును వనచరావలితోడఁ, బొలియునో నాజాడ పొందు లేక
[1]మేనితోఁ బాయునో మిథిలేంద్రతనయయు, మనువంశ్యకీర్తియు మడియునొక్కొ
యని విచారించి నేర్పున నడరి దీని, కుక్షిలోపల వడిఁ జొచ్చి కూల్తు ననుచుఁ
దనువు సన్నముగాఁ జేసి తఱిమిచొచ్చె, నంధకూపములోపల నడఁగునట్లు.
క. కడుపారఁగ నాహారము, పడసితి నని ఘోరమకరి ప్రముదం బెసఁగన్
జడములలోనికి నరిగెం, గడయక పవమానకూర్మితనయుం డంతన్. 1651
క. నరములు ప్రేవులు నెమ్ములు, వెరవారఁగఁ ద్రెంచి త్రుంచి విఱిచి యుగ్ర
స్ఫురణమున లోన నిండిన, గరళముచందమున నొవ్వఁ గా రాకున్నన్. 1652
ఉ. ఉగ్రతర మైనవేదనకు నోర్వక భీకర మైనవక్త్రగ
హ్వరము రయంబునం దెఱవ వావిరి భీకరనక్రకూర్మిక
గ్దురసముపేత మై జలము దొట్టుచు వచ్చిన వాత నించెఁ బొం
పిరి దగ వాయునందనుఁడు ప్రేవులప్రోవులముద్దఁ జెచ్చెరన్. 1653
చ. నెఱఁకులు దాఁకి నొప్పి వడి నెమ్మనముం దిగులొందఁ సంధులున్
నుఱుముగఁ బార్శ్వభాగములు నుగ్గుగ నెత్తురు గ్రమ్మ నెమ్ములున్
విఱుగఁగ మాంసపూరములు వే నెఱయంగ నరంబు లన్నియున్
నెఱి దెగిపోవ నమ్మకరి నిల్వఁగ నోర్వక సంచలించుచున్. 1654
వ. పైపయిం బ్రవర్తిల్లుమూర్ఛ నొందుచు దుశ్చికిత్సం బగుమహావ్యాధియుం
బోలె సముద్రోదరగతం బగుబడబానలంబు ననుకరించుచు మందిరాంతరజాజ్వ
ల్యమానపావకునివిధంబునఁ బరిఖాంతర్లీనమహోరగంబుకైవడిని గర్భకుహ
రవర్తి యైనయతనివిజృంభణంబున నోర్వక తదీయచరణనఖరతలప్రహారముష్టి
విదారణవాలఘట్టనంబులు సైరింపం జాలక యొఱలుచు నిది నాకు నఱుగునా
హారంబు గాదు దీన మరణంబు సిద్ధం బగు నని వెగ డొందుచున్నంతఁ బ్రాభంజని
యమ్మహోగ్రగ్రాహిరుధిరప్రవాహంబుల సిందూరితజలం బగుతత్సరోవరతటం

1 మేనితోఁ బాసెనో మిథిలేంద్రసుతయును, మనువంశకీర్తియు మడిసెనొక్కొ.

బునకు దానిం జేర్చి వ్రచ్చి వెడలివచ్చి. 1655

చ. తిమిరచయంబు వాసి చనుదెంచిననూతనభానుఁ బోలి రా
హుముఖవినిర్గతామృతమయూఖుఁ డనం దగి యొప్పె సాంద్రర
క్తమునఁ బరీతుఁ డై యతివికస్వరశుద్ధతరాంతరంగుఁ డై
సముదితబాడబానలవిసారిశిఖావృతవార్ధిఁ బోలుచున్. 1656

సీ. వనభూమిఁ జూడంగ ననయంబు నేతెంచి, వఱలుజలాధిదేవత యనంగ
వాసవుఁ బెడఁబాసి వచ్చినసురలోక,లాలిత్యయుతరాజ్యలక్ష్మి యనఁగ
వలరాజుతోఁ డుత నలిగి సంకేతమునఁ, దిరిగి యాడెడురతీదేవి యనఁగ
సలిలవిహారంబు సలుపంగ నరుదెంచి, చెలువారుకాననశ్రీ యనంగఁ
జెలఁగుకన్నులుఁ జన్నులుఁ జిన్నిమొగము, గలువతేకులచెన్ను జక్కవలయన్ను
నిండుచందురుచందంబు నెరయ గెలిచి, మానినీత్వంబు గైకొన్నమకరిఁ గాంచె.

శా. ఆలోనన్ మణికాంచనోజ్జ్వలవిమానారూఢ యై విస్ఫుర
ద్రోలంబాలకహేమబంధురచలద్దోర్మూలవిద్యుల్లతా
జాలంబుల్ వెసఁ దొంగలింపఁగ నురోజద్వంద్వకుంభంబులన్
లీలం బయ్యెద మాటుసేయుచును బల్కెం బ్రీతిపూర్వంబుగన్. 1658

ఉ. అంబుజమిత్రతేజ పవనాత్మజ కీశపతీ భవత్ప్రసా
దంబున నాకుఁ బూర్వకృతదారుణశాపవిముక్తి గల్గె నే
నుం బురుహూతునొద్ద కిదె నూతన నై చనుచున్నదాన నీ
కుం బరమార్థవృత్తి సమకూరఁగ నొక్కటి విన్నవించెదన్. 1659

సీ. వలనుగా నీసరోవరమున మకరి నై, యుండుట యారావణుం డెఱింగి
మాయావి యైనయామారీచనందనుఁ, బంపిన వీఁడు దపస్విరూప
మున వచ్చి నాచేత నిను వధియింపఁగ, బుత్తేర నేతెంచి పూని నీవు
నలిఁ బట్టువడియును బలసిద్ధుఁడవు గాన, విడిపించికొంటివి తడయ కిపుడు
వీని నమ్మ వలదు వేవేగ దెగఁ జూడు, మరయ నిదియుఁ గృత్రిమాశ్రమంబ
యిచటి కుత్తరమున నేపారుదుగ్ధాబ్ధి, త్రోవ నీకు నిదియ ద్రోణగిరికి. 1660

ఉ. అనినన్ విస్మయ మంది యిట్లను ముదంబారంగ సామీరి యీ
ఘనగంభీరజలాశయంబున మహోగ్రగ్రాహి వై యుండి చ
య్యన దివ్యాంగన వైతి వెట్టులు మనోజ్ఞాభాషణప్రక్రియ
న్వినిపింపం దగు నేని చెప్పఁ దగు నన్నింద్రాబ్జపత్రేక్షణా. 1661

—✿ ధాన్యమాలిని తనపూర్వవృత్తాంతము హనుమంతునకుఁ జెప్పుట. ✿—

వ. అనినం ద్రిదశకాంత దనపేరు ధాన్యమాలిని యని చెప్పి. 1662

ఉ. తొల్లి మనోజ్ఞలాస్యమునఁ దోషితుఁ డై గిరిశుండు వేడ్క నం
దిల్లఁగ నాకు నిచ్చెఁ దగుదివ్యవిమానము దాని నెక్కి నే

ఎల్లజగంబులుం గలయ నించుకమాత్రన సంచరించి యు
త్ఫుల్లసరోజషండములఁ బొల్పగునీసలిలాశయంబునన్. 1663

మ. జలకేళీరతి నున్న నాకడకు రాజద్దివ్యతేజుండు ని
శ్చలదుస్సాధతపోధనుం డెలమితో శాండిల్యుఁ డేతెంచి సం
చలితాత్ముం డయి నన్నుఁ జూచి మదనాస్త్రవ్రాతపాతవ్యథా
[1]కలితుం డై పలికెం బ్రియోక్తుల సరాగస్వాంతుఁ డై యేర్పడన్. 1664

మ. తరుణీ నాదెస నిల్పు మించుక దయార్ద్రం బైననీచూడ్కి సుం
దరమందస్మితకాంతి నెమ్మొగమునం దళ్కొత్తఁగాఁ బల్కు ని
ర్భరవక్షోజయుగంబు నాయురముపై రాగిల్లఁ బైకొల్పు దు
ర్ధరకందర్పదవాగ్ని యార్పఁ దరమే తన్వంగి నా కెమ్మెయిన్. 1665

సీ. జిగిఁ దళుకొత్తునీచెక్కులు పలుమాఱు, చుంబింప వేడుక సురుచిరముగఁ
బవడంపుఁగెంజాయఁ బరఁగిన కెమ్మోవి, యమృతంబు గ్రోలంగ నాస మీఱఁ
జిక్కనిపయ్యెదఁ బిక్కటిల్లెడుచన్నుఁ,గవ నాయురంబునఁ గదియ నదుమఁ
దిరిసెంపుఁబువ్వులఁ దెగడుదోర్వల్లరీ, [2]యుగమునఁ గౌఁగిటి గొనరఁ జేర్పఁ
దలఁపుకోర్కులు పరిపాటి దప్పెనేని, మదనుతూపులు నన్నేల మనఁగనిచ్చుఁ
బ్రాణరక్షణ మరయంగఁ బరమధర్మ, మని యెఱుంగవె యుత్ఫుల్లవనజవదన.

వ. అనిన నమ్మునీంద్రునిపలుకులు విని యల్లన యి ట్లంటి. 1667

చ. అరయఁగ సర్వసిద్ధులకు హానికరంబులు నెల్లభంగులన్
దురితపదైకమూలములు దుష్టతరంబు లధర్మమూలముల్
సురతసుఖాభిలాషములు సూరులు మెచ్చరు వీని నీకు దు
ర్భరతరభవ్యదుశ్చరతపఃఫల మాఱడిఁ బుచ్చఁ బాడియే. 1668

క. అని పలికిన శాండిల్యుఁడు, మనసిజశరపీడ్యమానమానసుఁ డై యి
ట్లనియెం దపమును జపమును, నినుఁ గవయుట సుమ్మి బుద్ధి నిక్కువ మబలా.

చ. మదనునిపూవుటమ్ము లొగి మర్మము లాడిన మేనఁ బ్రాణముల్
మదిఁ బరికింప నిల్వ వనుమానము లే దది కారణంబుగా
ముదమున నిన్నుఁ జెంది తపముల్ సుకృతంబు ఘటింప నోపుదున్
బ్రదికిన సర్వసిద్ధులును బన్నుగఁ బొందఁగవచ్చు నుగ్మలీ. 1670

చ. చటులసదర్పదర్పకభుజంగమదష్టుఁడ నైతి నాకు న
క్కట యని పల్లవాధరవికస్వరసాంద్రసుధారసంబు ను
త్కటముగ నిచ్చి మన్పు మతిదారుణమన్మథదావపావక
స్ఫుటితుఁడ నైతి మేలె తలపోయఁగ నీ కిది ధాన్యమాలినీ. 1671

వ. అని యివ్విధంబున. 1672

1. కలితుం డై...సరాగుం డై ప్రియం జేర్పడన్. 2. యుగము నాకౌఁగిటి.

చ. పలుమఱుఁ బెక్కుచందములఁ బల్కు మునీంద్రునిఁ బల్కితిన్ రజ
స్వల నది గాన మూఁడుదివసంబులుఁ దాలిమిమై సహింపఁగా
వలయుఁ గృతాభిషేక నయి వచ్చెద నాలవనాఁడ యిప్పుడన్
దలఁపఁగఁ బొందఁ గాదనినఁ దాపసముఖ్యుఁడు సమ్మతించినన్. 1673

వ. అంత నేనును గంధమాదనభూధరంబున కరిగితి నిట శాండిల్యుండు తద్దివసత్ర
యంబు యుగత్రయంబుగాఁ బుచ్చు చుండు నెడఁ బ్రథమదివసంబునాఁటిరాత్రి
యందు దశగ్రీవుండు దిగ్విజయంబుసేసి సేనాసమేతుం డయి వచ్చి యామహీ
ధరంబుపయి విడిసిన. 1674

సీ. బలములదండడిఁ బర్వతాగ్రముమీఁది, తోరంపుశిల లెల్ల దొర్లిపడఁగ
సింధురఘనతరస్కంధకషణములఁ, గలుచుగాఁ దరువులు విఱిగి కూల
గుహాలలోపల నున్నకుంజరవైరులు, గోలాహలంబున జాలిగొనఁగ
సామజభేరుండశరభశార్దూలాది, తతులు భయంబునఁ దల్లడిల్ల
హరిణచయములు బెగడొంది తిరుగఁబడఁగ
భుజగకులములు వడి బిలంబులు సొరంగఁ
దలఁకి పక్షిగణము నభస్స్థలికి నెగయ
నిర్ఝరావళి మిక్కిలి జర్ఝరముగ. 1675

ఆ. అంత దశముఖుండు నాగంధమాధన, శైలతటములందు సరసవృత్తిఁ
దిరిగి తిరిగి పువ్వుఁదీఁగలఁ బొదరిండ్ల, నెమ్మనంబు చెలఁగ నిలిచి నిలిచి.

చ. శ్రుతు లొడఁగూడ నింపు మది సొంపు వహింపఁగ మంద్రమధ్యతా
రతిలకితంబుగా సకలరంజనరాజిత మైన గేయ మేఁ
జతురతతోడఁ బాడుచుఁ బ్రసన్నత నుయ్యాల లూఁగి యాడఁగా
నతులితశౌర్యధాముఁడు దశాననుఁ డక్కడి కేఁగుదెంచినన్. 1677

చ. కనుఁగొని జాతసంభ్రమవికారభయాకులితాంతరంగ నై
తనువు సమీరకంపితలతాగతిఁ దల్లడ మంద దీర్ఘలో
చనసరసీరుహంబులకు సంతమసం బొదవంగ నున్నా
కనియె విభావరీచరకులాధిపుఁ డంగజరాగమత్తుఁ డై. 1678

శా. లంకానాథుఁడ సర్వరాక్షసకులాలంకారభూతుండ ని
శ్శంకుండన్ సమరంబులం దురుభుజాసారోగ్రుఁడన్ వాసవా
తంకాపాదనదక్షసాహసమహోదగ్రుండ నే నన్ను మీ
నాంకుం డిప్పుడు నీదునేత్రవిశిఖవ్యాలీఢుఁ జేసెన్ వెసన్. 1679

చ. తవిలి ప్రియంబుతో నవసుధారసపూరము గల్గుమోవి నేఁ
జవిగొని మెచ్చుచున్ వలుఁదచన్గవ యక్కునఁ జేర్పఁ గోరెదం
గవయుము నన్ను మన్మథునిగాఢశరంబులఁ జాక మున్న యో

పవనవిధూయమానవరపంకజపత్రవిశాలలోచనా. 1680

క. అనిన రజస్వలఁ బరతంత్ర నను గవయంగ నీకుఁ దగ దని పల్కన్
దనుజపతి పరవశుం డై, యను నాతోఁ దమకపడుచు నతిలాలసుఁ డై. 1681

చ. పొలవక మద్యపానమునఁ జొక్కినయ య్యెలనాఁగలున్ రజ
స్వలలుఁ బరాంగనల్ గలుగ సంతస మందుదుఁ గాన నాకు మి
క్కిలి గడులెస్స యంచుఁ దమకించుచు వాఁడు రమించె దీర్ఘికా
జలజిని మత్తసింధురము సంభ్రమ మొంది నలంచుకైవడిన్. 1682

వ. అంత. 1683

శా. నాగేంద్రప్రతిమానహస్తుఁ డసమానప్రాభవోద్యన్మరు
న్నాగేంద్రప్రథితోగ్రవిగ్రహుఁ డనూనభ్రాజమానప్రతా
పాగణ్యుండు విశాలవక్షుఁడు కఠోరాకారుఁ డై నాకు స
ద్యోగర్భంబున నుద్భవించె నతికాయుం డింద్రవిద్వేషి యై. 1684

వ. దశముఖుండు వానిం దోడ్కొని చనియె నంత వాసరత్రయావసానసమయంబు
నఁ గృతస్నాన నయి సంప్రాప్తశరీరశుద్ధిసాధిమ నై ధౌతపరిధానాభరణాంగరాగ
మాల్యాలంకృత నై మునివల్లభుమ్రోల నిలిచి యల్లన యిట్లంటి. 1685

క. కృతపుణ్యశీల దివసత్రితయంబును గడచె నేఁడు దివిరిన వేడ్కన్
రతిసుఖము నీకు నీ వచ్చితి నన్నుఁ బరిగ్రహింపు చిత్తం బలరన్. 1686

వ. అనినంత. 1687

క. నాచందము శాండిల్యుఁడు, సూచి వివేకించి యకట పొలవక కడుదు
ష్టాచరణ నాకుఁ బ్రతికూలాచరణము సేయ నుచిత మగునే నీకున్. 1688

సీ. నామందిరంబులోనన యుండి వంచించి, యెవ్వనిఁ బొందితి వింతి చెపుమ
శఫరాక్షి నీవయస్సారస్య మెవ్వఁడు, మనమున బెగడక కొనియె నేఁడు
మగువ యెవ్వఁడు వచ్చి మదమున నీకచగ్రహణంబు గావించి కడఁగి పట్టె
నెలనాఁగ యిచటికి నెవ్వఁడు చనుదెంచి, కామాంధుఁ డై నిన్ను గాసిచేసెఁ
దగవు నీవు నిచటఁ దప్పితి గావున, నీజలాశయమున నోజ దక్కి
యడరి ఘోరమకరి వై యుండుమని యుగ్రశాప మిచ్చె నాకుఁ గోప మెసఁగ.

మ. అనురాగంబున నిన్నుఁ బట్టుకొని కామాయత్తుఁ డై గాసిచే
సినదుష్టాత్ముఁడు పుత్రసోదరసుహృత్సేనాసమేతంబుగా
ననిలో శత్రుచయంబుచేఁ బొలియు నన్యాయోదయత్పాతకం
బున నంచున్ ఘనశాప మిచ్చెఁ బ్రతిఘాస్ఫూర్జత్స్ఫులింగాక్షుఁ డై. 1690

సీ. ఎనయంగ దర్పజితేంద్రియత్వములకు, ననుభోగరతినిస్పృహత్వములకు
విదితమహామోహవిజ్ఞానములకును, ననురాగవైరాగ్యఘనతలకును
ఘోరతపస్సాలోభదూరతములకును, జనసంగమరహసచతురతలకు

గురుతరాహంకార।[1]వరశాంతతలకును, మదలౌల్యరుచిరాప్ర।మాదములకుఁ
నొక్కచోట నునికి । యెక్కడ సిద్ధించుఁ, దిమిరమునకు నుదిత। తేజమునకుఁ
జటులపావకునకు।సలిలపూరమునకు, నెందు నరసి చూడఁ । బొందు గలదె.

చ. పరహితసత్యశీలకుల।భావదయాశమధర్మపుణ్యస
చ్చరితవివేకబుద్ధిభయ।సత్త్వగుణంబులు లేమ లున్నయా
పొరువునఁ బోవు చర్మమయ।పుత్త్రికలం దొకయింతసౌఖ్యముల్
దొరకునె మోసపోయి కడు। దూషితచిత్తుఁడ నైతి నక్కటా. 1692

క. నిరయమున కేఁగు తెరువులు, సురలోకము తెరువు గాని।చొప్పలును మహా
దురితంబులపొలిమేరలు, పరికింపఁగ నింతు లెందుఁ । బ్రవ్యక్తముగన్. 1693

వ. అని వితర్కించుచున్న యమ్మునివరునిం జూచి వడవడవడఁకుచు ముకుళితకర
కమల నై యిట్లంటి. 1694

చ. నిరుపమసత్కృపాకలిత । నే నపరాధిని గాను వాఁడు దు
ర్భరభుజసారుఁ డై బలిమిఁ । బట్టి పరాభవ మొందఁజేసె మీ
రురవడి శాప మిట్లుగ మ।హోగ్రత నిచ్చితి రింక నాకు దు
స్తర మిది వార్ధికై వడిఁ బ।దంపడి దీని విముక్తిఁ జేయరే. 1695

వ. అనిన ననుకంపాభరితుండై నావచనం బమోఘంబు గావున నిది యనుభవనీయం
బ కొంతకాలంబునకు దశరథపుత్త్రుం డగురామునిపనిఁ బూని హనుమంతుం
డిందులకు వచ్చు నతనిచేత నీకు శాపవిముక్తి యగు నని యానతిచ్చి యాశాండి
ల్యుండు గంగాతటంబున కరిగె నట్ల నేడు నీప్రసాదంబున నేను కృతార్థ నైతిం
బోయివచ్చెద నని జగత్ప్రాణనందను దీవించి మెఱుపునుంబోలె నప్పుడ యంత
ర్ధానంబు నొందిన నతండును జమత్కృతియమానచిత్తుం డై క్రమ్మఱి కాలనేమి
సమీపంబునకు వచ్చిన వాఁ డిట్లనియె. 1696

క. నీ వీమడువున సలిలము, ద్రావెద నని పోయి యెంత । తడసితి వట సం
జీవని నీ కుపదేశము, గావించెద వలతు వేనిఁ । గైకొను మెలమిన్. 1697

—•• కాలనేమి హనుమంతునిచేఁ జచ్చుట. ••—

క. వెరవారఁగ శిష్యుఁడ వై, గురుదక్షిణ పెట్టు మనినఁ । గోపం బెసఁగన్
గురుదక్షిణ యిదె కొమ్మని, యురవడితో నురము పొడిచె । నురుతరముష్టిన్.

క. ఘనముష్టిఘాతమున నద్దనుజుఁడు దండాభినిహత।దర్వీకరకో
పనుఁ డై యెగయుచు నాపా,వనివక్షస్స్థలము వ్రేసె । వడి ఖడ్గమునన్. 1699

చ. చటులనిశాతఖడ్గశర।ఘాతనుఁ డై పవమానసూతి యు
త్కటగతిఁ జీరి వ్రేసి వడిఁ । దన్నిటలంబునఁ దాఁచి యార్చి నీ
కెటఁ జనవచ్చు నాయెదుట । నిప్పుడ నిన్ బొలియింతు నంచు ను

1 వరశాంతులకుఁ బ్రభుమద.

ద్భుటముగఁ బల్కి దానవుఁడు § పక్షిశరీరము దాల్చి గ్రక్కునన్. 1700

క. ఎఱకలగాడ్పున నొగి వెడ, చఱువఁగ వడి వీచి యతని § శాతనఖములం
జఱచుచుఁ జీరియు ముక్కునఁ, గఱచియు నొప్పించె వాఁడు § గరువలిసుతుఁడున్.

శా. ఆటోపంబున వానిఁ బట్టి పరుషో § ద్యన్ముష్టిఘాతంబునం
ద్రోటీపాటన మాచరించి భుజగ § స్థూలోగ్ర వాలంబునం
దాటించెన్ వడి నేల వ్రేసి చదిపెన్ § దర్పంబు గ్రక్కించె నా
స్ఫోటం బొప్పఁగ ఱెక్క లెల్ల విఱిచెన్ § శుంభత్సమారంభుఁ డై. 1702

వ. అంత వాఁడు సింహాకారంబు దాల్చి. 1703

చ. వికటసటావిపాటితన § వీనవలాహకుఁ డై మహాప్రభా
వికసితదంష్ట్రికాగ్రముల § వీరుని నాహనుమంతు గ్రుచ్చి సా
యకములఁ బోనిగోళ్ల నద § రంటఁగఁ జీరి రవంబు సేసినం
జకితము లయ్యెఁ దద్విపిన § సామజయూథము లెల్ల నత్తఱిన్. 1704

ఉ. ఇద్ధపరాక్రమాంచితుఁ డ § హీనబలాఢ్యుఁడు సింహరూపసం
సిద్ధవిభావు నద్దనుజుఁ § జేరి మహాశనిఁ బోలుముష్టి న
త్యుద్ధతి బిఱువోఁ బొడిచె § నూర్జితగర్జితతర్జనక్రియా
రుద్ధదిగంతుఁ డై యుదిత § రోషలసచ్ఛరభంబుచాడ్పునన్. 1705

[1]క. కేసరితనయుఁడు వడి న,క్కేసరిచరణములు శిరముఁ § గెరలుచు నడుమన్
గాసిగ నప్పుడు దునుకలు, సేసియుఁ దనవాల మెత్తి § చెలఁగుచు నడిచెన్.

వ. అంత నద్దానవుండు. 1707

శా. సుగ్రీవుం డయి చేరి యిట్లను మరు § త్సూనుం బ్లవంగేశ యీ
వ్యగ్రత్వంబు దొఱంగు లక్ష్మణుఁడు స § త్యం బార జీవించె ద్రో
ణాగ్రావంబున కేఁగ నేటి కసమా § నప్రీతితో రమ్ము దుః
ఖగ్రాహ్యంబులు మందు లేల ధరణీ § కాంతాజ్ఞ నే వచ్చితిన్. 1708

తే. అనినమతిమంతుఁడగుహను § మంతుఁడతనిఁ, దెలియనారసికాకుంట § తెలిసియిచటి
కర్కసంభవుఁ డేటికి § నడరి వచ్చు, ననుచు నాగ్రహనిగ్రహా § వ్యగ్రుఁ డగుచు.

ఉ. ఓరి నిశాచరాధముఁడ § యుగ్రసముద్ధతి మాయలాఁడ వై
సారము లేమిఁ జేసి పలు § చందపురూపులు దాల్చి యీక్రియం
బోరొనరింప వచ్చితివి § పోయిన నిన్నిఁకఁ బోవ నిత్తునే
దూరము గాదు కాలుపురి § త్రోవ యటంచు నుదగ్రమూర్తి యై. 1710

శా. తాలోత్తాలకరాళదుస్సహభుజా § దండంబునన్ వ్రేసె నా
భీలప్రాభవదుర్నివారగతి యై § భీమాసురోరస్స్థలీ
శైలోపాంతము దాన దానవుఁడు ని § స్సత్త్వాత్ముఁ డై సోలి కీ

1 ఇట నడుమ నీపద్యము వ్రాఁతప్రతులఁ గాన్పట్టుచున్నది.

లాలౌఘంబులు నోరఁ గ్రమ్మఁగ విశా§లధ్వానుఁ డై గ్రక్కునన్. 1711
సీ. అంతన శతశృంగుఁ § డై నిర్జరారాతి, గర్జిల్లి సముదగ్ర§కార్ముకంబు
దాల్చి కర్ణాకృష్ట§దారుణశరజాల,ముల నాంజనేయుని § ముంచెఁ బెలుచఁ
జదిపె వాలంబున § సాయకావలి నెల్ల, నవలీల నలయక § పవనసుతుఁడు
మఱియు మర్మంబులు§నెఱియంగ నొప్పించె, రాత్రించరుండు నా§రాచములను
దన్ని చీరి కఱచి § తాడించి పిడికిళ్లఁ, బొడిచి చఱిచి యెత్తి § పుడమి వైచి
మొగము పగుల వ్రేసి § [1]మ్రోఁకాళ్ల ఘట్టించి, వక్షు మెడలి పగుల§వాయుసుతుఁడు.
క. సామజరాజుకరంబునఁ, దామరసము ద్రెంచుభంగి § దర్పోద్ధతుఁ డై
సామీరి బాహుయుగమున, నామనుజాశనుని యుత్త§మాంగముఁ దునిమెన్.
తే. అనుపమానైకఘోరమా§యాబలాను,కలితు మారీచతనయునిఁ § గాలనేమి
నగణితస్థితిఁ గాలుని § నగరి కనిచి, కీశనాథుండు వెస ద్రోణ§గిరికి నరిగె. 1714
ఉ. సింధురవైరివిక్రమణ§శీలి యతండు పరిభ్రమింప సౌ
గంధికసంగబంధురిత§గంధసమీరణశాలి యై మను
త్సింధుమనోజ్ఞశీకరవ§శీకరణాచరణాభిరాముఁ డై
గంధవహుండు వీచె నెన§కంబున నాత్మజుమీఁద మెల్పునన్. 1715
వ. అంత ననిలసుతుండు. 1716
ఉ. ద్రోణము గాంచె నిర్జరవ§ధూజనమంగళగేయవిస్ఫుర
ద్ద్రాణము దీపరాజిరుచి§రస్ఫురదోషధసత్త్వకల్పిత
త్రాణము రత్నదీధితివి§రాజితహాటకసానుమండలీ
క్షోణము నభ్రచుంబిగురు§కూటవికస్వరధాతుశోణమున్. 1717
వ. అనిలతనయుం డమ్మహీధరారోహణంబు సేసి దావదహనజ్వాలాదంగహ్యామా
నంబులఁ బోని కనత్కనకకటకంబులు గనుంగొనుచు సౌదామనీదామసముద్దా
మంబు లగుహేమలతావితానంబులు సూచుచుఁ దారకితం బగుశరన్నభోభా
గంబు ననుకరించుచుఁ బతితతరుకుసుమం బగుమహేంద్రనీలస్థలంబు లాలోకిం
చుచు నవశోణితరణాంగణవికీర్ణగజకుంభపతితముక్తాఫలంబులుం బోలె ధాతుమ
యసానుతలంబుల వేణుమూలపతితంబు లగుమౌక్తికంబులు సూచి మెచ్చుచు
సుషేణుండు చెప్పినయభిజ్ఞానంబు లుపలక్షించి యమ్మహౌషధంబులు డగ్గఱునం
త నని యదృశ్యత్వంబు నొందిన నప్పర్వతంబున కిట్లనియె. 1718
సీ. ఓమహీధరరాజ § యుర్వీశపతి యైన, దశరథరాజనం§దనునియాజ్ఞ
సమకూర్ప వచ్చితి § సర్వలోకములకు, హిత మైనసత్కార్య § మెల్లభంగిఁ
గావున నీయందుఁ § గలిగినదివ్యౌష,ధంబులు నా కిమ్ము § తడయ కిపుడు
వలయు నే వడిఁ బోవ § వంచింప నీ కేల, పెంపుతోడుతఁ గరు§ణింపు మనిన

1 మొగిఁ గాళ్ల దట్టించి.

నాధరాధరుండు ఽ నతిగర్వితుండపోలెఁ, దన్ను సరకుగొనక ఽ దర్ప మొదవ
నవినయమున నమ్మహాశాపధు లీకున్న, నలిగి పలికె నంత ఽ ననిలసుతుఁడు. 1719

మ. ప్రియముల్ చెప్పిన నన్నుఁ గైకొనక దర్పించిట్లు [1]జాల్మత్వదు
ర్ణయశీలంబున నూరకుండితివి క్రూరత్వాత్మ దుర్బుద్ధి వై
దయయున్ ధర్మము సత్యమున్ గుణములున్ ఽ దాక్షిణ్యముం గల్గ వా
రయ నెందుం గఠినాత్ములందు నముదగ్రగ్రావ శైలాధమా. 1720

మ. అని యుక్ష్యోత్పటురోమకూపవివరౌఘావిర్భవద్విస్ఫులిం
గనికాయంబులు గూడి మింటఁ గలయంగాఁ బర్వ మండంగ రో
ధనసర్వంకషతేజుఁ డై చటులనాదన్యక్కృతాంభోధర
ధ్వని నార్చెన్ వెస సప్తలోకకుహరవ్యాప్తిక్రియాపాది యై. 1721

చ. ఒఱగె వసుంధరాస్థలి మహోరగనాథుఁడు గ్రుంగెఁ గూర్మముం
దఱలె నభంబు మ్రోసె సురదంతులు మ్రొగ్గె దిగంతరంబు ల
త్తఱి నదరెన్ మరుత్సుతుఁడు ఽ దర్ప మెలర్ప నహార్య ముద్ధతిం
బెఱుకఁగ గోత్రశైలములు ఽ పెల్లగిలెం గలఁగెం బయోనిధుల్. 1722

క. వ్యాళేంద్రతులిత మగుతన, వాలమ్మునఁ జుట్టి పెఱికె ఽ వానరపతి యా
శైలము మును మందరగిరి, హేలోత్సాహమునఁ జక్రి ఽ యెత్తినమాడ్కిన్.

వ. ఇట్లు దశయోజనవిస్తారంబును బంచయోజనాయతంబును నగునమ్మహీధరంబు పెఱికి యెత్తి యార్చునవసరంబునం జిత్రసేనాదిగంధర్వులు ద్రయోదశకోటిసంఖ్యాతు లై పరస్సహస్రంబు లైనమొనలు దీర్చి పరశుగదాముద్గరపట్టిసప్రాసముసలకుంతభిండివాలకరవాలాదిమహాసాధనంబులక్రొమ్మెఱుంగులు గనల నతని వీక్షించి వీఁడు నాఁడు గొనిపోయినదొంగ యెప్పటి ననుదెంచె వీనిఁ గృతాంతగోచరుం జేయుద మని యిట్లనిరి. 1724

—✿హనుమంతునితో గంధర్వులు యుద్ధముచేయుట.✿—

మ. ఇది నీ కేటికి మేరుభూధరసమం ఽ బీయద్రి దేవవ్రజా
స్పద మిం దుండుదు మేము గాపు త్రిజగత్సంజీవనాఢ్యంబు నీ
వది యిచ్చోటన పెట్టు తక్కిన మదగ్రానేకశస్త్రాలిచే
బ్రదుకన్ వచ్చునె యన్న నాతఁడు రణారంభోన్ముఖుం డై వడిన్. 1725

సీ. దట్టించి యంఘ్రులఁ ఽ దన్ని నఖంబులఁ, జీరి తలంబులఁ ఽ జిక్కఁబఱిచి
పెడకేలఁ బొలియించి ఽ పిడికిళ్ల నొప్పించి, మోఁచేతిపోటులఁ ఽ బీఁచ మడఁచి
కఱచి వాలంబునఁ ఽ గట్టి యంబుధి వైచి, శైలతటంబునఁ ఽ జదియ వ్రేసి
కడకాళ్లు పట్టి యుత్కటముగా వడిఁ ద్రిప్పి, యొకనితో నొక్కని ఽ నొగిని జఱిచి
కడఁగి కారింపఁ గొందఱు ఽ పుడమిఁ బడిరి, వెఱచి కొందఱు గనుకనిఁ ఽ బఱచిర పుడు

1 జాడ్యత్వదుర్ణయ.

మూర్ఛనొందిరి కొందఱు మూఁకగట్టి, కొంద ఱారక భ్రమ మొందిరందులోన.

తే. తల్లడించుచు మింట గంధర్వవరులు, నీకుఁ దెరువులు శుభములై నెరయుఁగాక
యీయుపక్రమ మేరికిఁ జేయఁ దరమె, కొండ గొనిపొమ్ము వానరకులలలామ.

క. అని గంధర్వులు తొలఁగిన, ననిలతనూజుఁడు మహీధరాన్వితభుజుఁ డై
తను సిద్ధసాధ్యగణములు, వినుతింపఁగ గగనవీథి వెలుఁగుచు నరిగెన్. 1728

—భరతునిదుస్స్వప్నము.—

చ. భరతుఁడు నాఁటిరాత్రి యశుభం బగునక్కలలోనఁ గాననాం
తరమున రామలక్ష్మణులు తైలనిషిక్తశిరస్కులై సుదు
స్తర మగుపంకమధ్యమునఁ దద్దయుఁ జిక్కి కృశాంగులై మహో
ద్ధురగతి నేడ్చుచున్ వితతదుఃఖము నొందుటఁ గాంచి భీతుఁ డై. 1729

చ. తడయక మేలుకాంచి కల దారుణ మం చెదఁ జింత నొంది త
ల్లడమున వెల్లి వచ్చి వికలత్వము నొందుచు దుర్నిమిత్తముల్
గడుకొని చూచి మేను వడఁకం బటుధైర్యము దూలిపోయి వెం
పెడలి బహుప్రకారముల నిట్లనుచుం దలపోయు నాత్మలోన్. 1730

ఉ. నక్కలు గూయఁ జొచ్చె గగనంబున నుల్కలు రాలఁ జొచ్చె నే
దిక్కున నైన ధూమములు దీటుకొనం గవిసెన్ ధరిత్రియున్
గ్రక్కతిలంగఁ జొచ్చె నధికంబుగ నొక్కత ముక్తకేశ యై
మిక్కిలి యేడ్చుచున్నయది మీఁదటికీ దది యేమి పుట్టునో. 1731

ఉ. రాముఁడు లక్ష్మణుండును ధరాసుతయున్ బలుకాననంబులం
దేమివిధిం జరించిరొకొ యేవిధిఁ బొందిరొ యేమి యైరొకో
యామహనీయకీర్తులకు నాపదలున్ వెనఁ గల్గునొక్కొ యిం
కేమి తెలంగొ దీనికి సమీహిత మెయ్యదియొక్కొ దైవమా. 1732

క. పదునాల్గువత్సరమ్ములు, దుదముట్టఁగ వచ్చె నేఁడు తుదగా గురుస
మ్మదముగ వార్తయు వినరా, దది యేమియొ తెగిరొకో కృతాంతుని చెయిదిన్.

క. కృతయజనతపోదాన, వ్రతజప[1]తీర్థోపవాసవరసుకృతంబుల్
కృతమతి నిచ్చితి రామున, కతులితముగఁ గలుగ నభ్యుదయ మనుచు వెసన్.

చ. అనఘుఁడు భూసురోత్తముల నాగమవిత్తములైనవారి రాఁ
బనిచి యనేకదానజపపావకతర్పణధర్మశాంతు లిం
పొనరఁగ వేదచోదితనియోగముతో నొనరించి నెమ్మనం
బున [2]దురపిల్లి నెవ్వగలఁ బొందుచుఁ గుందుచు నుండ నత్తఱిన్. 1735

మ. ఉదయద్భాస్కరమండలోల్లసితకాయుం డుగ్రసంవర్తని
ర్యదుదగ్రానితుల్యసత్త్వుఁ డురుధైర్యాతీతశైలుండు భా

1. తీర్థాధివాసవర. 2. దురటిల్లు నెవ్వగలఁ బొందుచు వందురుచుండ.

తి దలిర్పం బవమాననందనుఁడు నందిగ్రామముం గాంచె భా
స్వదమేయద్యుతిపూరితాఖిలదిశాచక్రుండు సంభ్రాంతుఁడై. 1736

మ. ఘనసంకాశశరీరు వల్కలజటాకల్పుం దపోనిష్ఠితున్
వనజాతాయతచారునేత్రు భరతున్ వాతాత్మజుం డచ్చటం
గని యారాముఁడు లక్ష్మణుం డిలిగినం గాంతాలలామంబు సీ
తను నచ్చోటనె డించి వచ్చెనొకొ యుద్యద్దుఃఖభారంబునన్. 1737

సీ. అరసి చూచెదఁగాక యని యాత్మఁ దలపోసి, యక్కట రఘురాముఁ డట్టివాఁడె
ధర్మదయాసత్యధనుఁడు ధీరోదాత్తుఁ, డచలేంద్రగురుధైర్యుఁ డనుజునింతి
నర్కతనూజాతు నావిభీషణుఁ గపి,వీరుల దిగనాడి పేరు చెఱిచి
చనుదెంచునే దశాననుఁ బోరఁ గూల్పక, యీకానితలఁ పేల నాకుఁ బుట్టె
దాశరథిఁ బోలు నితఁ డొక తాపసుండు,గలుగఁబోలును నిజమని కడఁకతోడ
లఘుజవంబునఁ బావని లంక కరుగఁ, గనియె నప్పుడు భరతుండు గగనవీథి.

ఉ. రాజకుమారశేఖరుఁ డరాతిభయంకరుఁ డభ్రవీథి వి
భ్రాజితతేజుఁడై యరుగుపావనిఁ జూచి యుదగ్రవిక్రమో
ద్వేజకమైనభూత మిది దీని శరంబునఁ గూల్తు నంచుఁ దా
రాజధరోరుకార్ముకకరాళతరాలఘుచాపధారి యై. 1739

క. నిలిచినతఱి నశరీరిణి, పలికెన్ నీ కరయ నాప్తబంధుఁ డితనిపై
నలుగ వలదు కరుణింపుము, బలవదమోఘాస్త్రజాల భరతనృపాలా. 1740

మ. అని వీతెంచినఁ గైకయీతనయుఁ డత్యాశ్చర్యనిర్మగ్నుఁడై
ధనువుం దూ పుపసంహరించి రఘునాథక్లేశముల్ మాన్పఁగా
మన మారం బరమేశ్వరార్చన లసామాన్యంబుగాఁ జేసి స
జ్జనగోష్ఠిం దగ నిల్చి యుండె భయదస్వప్నప్రసంగంబునన్. 1741

చ. కనియెఁ గపీంద్రుఁ డంత ఘనగర్జననిస్వనవీతనిద్రమున్
ఘనతిమినక్రచంక్రమణకల్పితవీచికదంబభద్రముం
గనదురురత్నరాజిభుజగవ్రజసంచరణాతిరౌద్రమున్
జనితమరాళఫేనవిలసన్నవముద్రము నాసముద్రమున్. 1742

—✿ మాల్యవంతుఁడు రాక్షసబలంబులుం దాను హనుమంతుని నడ్డగించుట. ✿—

వ. అంత దశవదనుపంపున మాల్యవంతుండు సమగ్రబలసంపన్నులును వివిధమా
యావిశారదులును సమరకర్మదుస్సహులు ననేకాయుధోపేతులు నయినయను
వదికోట్ల రాక్షసులతో నొక్కటం గదిసి జలరాశిమధ్యంబునఁ గపివీరునిఁ బో
నీక పొదివిన నతండు విద్యుల్లతావేల్లితంబులును విజృంభితదంభోళిసంరంభంబులు
నూర్జితగర్జితంబులు నగుజీమూతంబులు గా శంకించి భీషణవివిధాస్త్రసింహనా
దంబుల నక్తంచరులుగా నెఱింగి గగనవీథిం బదఘట్టనంబులు లేమింజేసి నిశ్శబ్దం

బగుసంగరంబు ప్రవర్తించె నప్పుడు శరంబులఁ గీలించియు గదల వ్రేసియు భిండి
వాలంబుల వైచియు శక్తులఁ బఱపియుఁ జక్రంబులఁ బ్రయోగించియుఁ గత్తళం
బుల నొత్తియు బరిఘంబులఁ బరిఘట్టించియు ముసలంబుల మోఁదియుఁ గుం
తంబులఁ బొడిచియు గోణంబుల విసరివైచియు నంకుశంబుల నాటియుఁ గఠా
రంబుల నాటియుఁ గుఠారంబుల నఱకియు నిట్లనేక ప్రకారంబుల నొప్పింప నతం
డు నాజ్యాహుతులం బ్రవర్ధమానతేజుం డగుజాతవేదు ననుకరించి యనూన
సత్త్వంబునం బేర్చి మహార్ణవంబునం దిరుగునాదిమీనంబునుంబోలెఁ గాననం
బునం గనలుమహానలంబుచాడ్పునఁ దుంగమదువు సొచ్చి కలంచుమదకుంజరం
బుపగిది హరిణంబుల బెగడువఱచుపుండరీకంబుమాడ్కి సర్పంబులదర్పం బడం
చువైనతేయునివిధంబున వాలంబున నసురులఁ జుట్టిపట్టి త్రిప్పి వారాశిలో వైచి
యుఁ జరణతాడనంబుల మరణంబు నొందించియుఁ బార్ష్ణిఘాతంబులం బడలు
వఱిచియుఁ బాదాగ్రంబులం దట్టుచు జానుఘాతంబులం గూల్చుచుఁ బార్శ్వ
ప్రహారంబులం బొలియించుచు నున్నం గనుంగొని యంత నమ్మాల్యవంతుండు.

మ. దివిజానీకము దల్లడిల్లఁగ సముద్దీప్తప్రతాపోగ్రుఁ డై
శ్రవణోపాంతనిషణ్ణకార్ముకవరజ్యానాదభూయిష్ఠుఁ డై
పవమానాత్మజుమీఁద వేయిశరముల్ భాస్వత్కరాభంబు లా
ర్చి వడిం గీల్కొలిపెం బ్రచండవిపులార్చిస్తోమభీమంబు గాన్. 1744

వ. అంత హనుమంతుండు. 1745

శా. లీలావిక్రమ మేర్పడన్ రణకరాళీభూతుఁ డై భోగిరా
జాలోలం బయి ధూమకేతనసముద్యద్దీధితిం బొల్చునా
వాలం బార్చుచు వాని నన్నియును దుర్వారంబుగాఁ ద్రుంచె ను
ద్వేలాతిప్రథమానమానసహజస్థేమానుభావంబునన్. 1746

చ. తలకొని మాల్యవంతుతల దన్ని సమీరసుతుండు దావియ
త్తలమున కంత బిట్టెగసెఁ దానును దానవవీరుఁ డస్రధా
రలు దొరఁగంగ సొమ్మసిలి రౌద్రరసం బొదవంగఁ దేఱి య
గ్గలముగ నేసెఁ గీశుపయిఁ గాలునిచూపులఁ బోలుతూపులన్. 1747

క. ఆలమున ననిలతనయుఁడు, వాలంబున విల్లు విఱువ వడితో వాఁడున్
శూలమున బిట్టుపొడిచెన్, ఫాలముననురుధిరధార పఱపుగఁ దొరఁగన్. 1748

తే. మఱియు శూలముమారుతాత్మజునియురము, గాఁడ వైచిననాతండు గడఁగిపట్టి
యంఘ్రియుగమున నవలీల నడరి విఱిచె, నిక్షుదండముఁ బోలంగ నింతలోన.

చ. గద గొని వైచె దానవుఁడు గంధవహాత్మజుమీఁద నేపుతో
నది చమదెంచి తాఁకెఁ జటులాశని శైలముఁ దాఁకుచాడ్పునం

గదలక [1]నిల్చి కాలుగతిఁ గన్నుల నిప్పులు రాల నుగ్రుఁడై
పదముల బిట్టు తన్నె నరిభంజనవిక్రమసార మేర్పడన్. 1750

వ. అంత నమ్మాల్యవంతుండు మారుతి కిట్లనియె. 1751

మ. వినతానందను నెక్కి వారినిధిలో విష్ణుండు నాతోఁడఁ బో
రొనరింపం గలుషించి నే ననుపమానోదగ్రబాణంబు లే
సిన నిల్పోపక కాందిశీకుఁడయి పాఱెం బోరికిన్ నీతరం
బె ననున్ సంగరభూమిలో గెలువఁ గాపేయుంబునం జాకుమీ. 1752

క. ఈగిరి నాపంపున నీ, సాగరమున వైచి పొమ్ము చంప ననుచు ర
క్షోగణవీరుఁడు వానర, నాగేంద్రునిమీఁదఁ బఱపె నవశితశక్తిన్. 1753

తే. కడఁగి యొక్కట విస్ఫులింగములగములు
మింటఁ జెదరంగ వడిఁ బెనుమంట లెగయ
వచ్చునాశక్తిఁ బొడగాంచి వాయుసుతుఁడు
చెలఁగి పదములఁ దునుకలు సేసి యార్చె. 1754

సీ. అంతట నమ్మాల్యవంతుండు గోపించి, కాళికటాక్షప్రకాశ మొనరు
కరవాల మంకించి కదిసి వక్షస్స్థలి, వ్రేసిన నది వేగ విఱిగి పడిన
వజ్రసంహననుండు వాయుతనూజుండు, వాలపాశంబున వానికంఠ
మొగిఁ జుట్టి వైనతేయుఁడు భుజంగము పట్టి, త్రిప్పుకైవడి వడిఁ ద్రిప్పి మింటఁ
బెక్కుమాఱులు వెస వీచి త్రైక్కసంగ, వదల వారిధిలోపల వైవ నతఁడు
ముక్తకేశాంబరోజ్జ్వలభూషుఁ డగుచుఁ, బడి రసాతలమున కేఁగె బలము దక్కి.

క. జితకాశి యైనయమ్మా, రుతసూనునియుగ్రమైనరూపము గని ని
ర్గతసాధనులై దితిజులు, హతశేషులు లంకలోని కరిగిరి వెలుచన్. 1756

క. గెలుపుగొని వాయుతనయుఁడు, బలవిక్రమభూతి యొదవ బాహాదండో
జ్జ్వలదివ్యభూధరుండై చెలఁగుచు వడి నరిగె గగనసీమ వెలుంగన్. 1757

చ. స్ఫుటతరదివ్యరత్నఘృణిశోభిమహౌషధభూధరప్రభా
పటలము మింటిపై నిగుడఁ బ్రస్ఫురదగ్నిరుచిచ్ఛటావిశం
కటుఁ డగువాయుసూనుఁడు వికస్వరుఁడై చనుదేర రాఘవుం
డిట సరసీజబంధుఁ డుదయించెనొ యంచుఁ బరీతశోకుఁడై. 1758

మ. రణలక్ష్మీరతిసక్తుఁడై యలసి నిద్రాణత్వముం బొంది [2]స
ప్రణతప్రక్రియ దోఁప నప్పుడు గతప్రాణుండు నా భీమరా
వణసంప్రేరితశక్తిఁ గూలి హతనిశ్శ్వాసానిలుండై నల
క్ష్మణు నాత్మానుజుఁ జూచి యి ట్లనియె నిక్ష్వాకుప్రభుం డార్తుఁడై. 1759

---

1. నిర్వికారుఁ డయి కన్నుల. 2 'సత్ప్రణుతప్రక్రియ.'

—రాముఁడు ద్రోణాద్రిప్రభం గాంచి యరుణోదయకాంతి యని శంకించి చింతించుట.—

క. నగరాజధీర లక్ష్మణ, విగతస్నేహుండ వై వివేకింపక నన్
దిగనాడి నీకుఁ బోవఁగఁ, దగునే నా కేది దిక్కు తమ్ముఁడ చెప్పుమా. 1760

క. రూపింప నెల్లవారికి, నేపారఁగఁ బ్రొద్దు వొడువ నీసమయమునన్
నాపాలఁ బ్రొద్దు గ్రుంకెను, బాపపుదుఃఖాబ్ధిలోనఁ బడఁ బా లయితిన్. 1761

క. నీరాక కెదురుచూచు చ, హోరాత్రము నగలఁ బొగిలి యుండుసుమిత్రం
జేరి యడుగ నే మనియెద, నేరీతి మొగంబుఁ జూతు నెక్కడఁ జొత్తున్.

క. భరతున కే మని చెప్పుదు, సరసుఁడు నీతమ్ముఁ డయినశత్రుఘ్నునితో
నిరవుగ నే క్రియ బొంకుదు, గురుతరదుర్యశము నొంది కుందఁగ వలసెన్.

తే. అన్న దిగనాడి నను శరణన్న నేను, లంకఁ బట్టము గట్టితి శంక మాను
మని విభీషణుఁ బలికితి నదియుఁ దప్పె, నిల నభాగ్యుల కెందును గలదె పెంపు.

మ. కమలాప్తుం డుదయాద్రిచేరువకు నిక్కం బారయన్ వచ్చె ని
త్తిమిరంబున్ విరియంగఁ జొచ్చెఁ గలయన్ దిగ్భాగముల్ నిర్మల
త్వము నొందెన్ గ్రహతారకాతతులభాస్వత్స్ఫూర్తియుం దప్పె నే
నమరన్ లక్ష్మణువెంట నేఁగెద ననస్యహ్యం బిచ్చుటన్ నిల్వఁగన్. 1765

వ. అని సుగ్రీవున కిట్లనియె. 1766

ఉ. బంధుఁడ వై తలిర్చుచు నపారబలీముఖసేనతోడుతన్
సింధువు గట్టి రక్కసులఁ జీరికిఁ [1]గొక వధించి తీవు నీ
బాంధవ మెల్లప్రొద్దుఁ దలఁపం దగు నాత్మ మహాత్ము మింకఁ గి
ష్కింధకుఁ బొమ్ము భానుసుత కీశబలంబులు నీవు నావుడున్. 1767

చ. రవిసుతుఁ డంతయుం దెలిసి రాముని కిట్లను భూమిపాలక
ప్రవర విచార మేమిటికిఁ బన్నుగ నాలవజాము సొచ్చె న
ప్లవనసుతుండు వచ్చు నరిభంజన శోకము మాను మింక నా
ప్లవగవరుండు వోవుపని పన్నుగ విశ్వసనీయమే కదా. 1768

వ. అనినయనంతరంబ నిబిడప్రభామండలదుర్నిరీక్ష్యుం డయి హనుమంతుండు ప్రజ్వలన్మహౌషధీదీధితిభాసురం బగునాద్రోణనగంబు ధరియించి యేతెంచిన నఖండచండతేజోమండలం బనఁ దేజి చూడ రాకుండినఁ గపివీరులు భీతిల్లి పరవశు లై యుండ రఘూద్వహుం డయ్యవసరంబున మార్తాండుం డని శంకించి.

సీ. ప్రలయకాలోదగ్రభర్గుచండంబునఁ, గంటిమంటలు [2]మింటఁ గలయఁ బర్వ
రోమకూపంబుల భీమంబుగా విస్ఫులింగకణంబులు నింగి కెగయ
బ్రహ్మాండ మంతయు భగ్నంబుగాఁ జేయ, నప్పళించుతలంపు లుప్పతిలఁగ
నమరకులాధిపప్రముఖదిక్పాలుర, మసలక లీల భస్మంబుసేయఁ

1. గోరక వంపి తీవు. 2 గూడి కలయఁ బెరుఁగ.

బూనుకై వడి రఘురాజపుంగవుండు, తఱిమి జగములు విగతసత్త్వములుగాఁగ
జలధు లేడునునొక్కటఁ గలఁపఁజూచు, విధమునొందుచు నుద్ధత వేగుఁ డగుచు.

సీ. ద్రోణాఖ్యశిఖరికై దూర మేఁగినకపి, రాజలలామంబు రాకమున్న
రణభూమిఁ బడినలక్ష్మణుఁడు లేవకమున్న, ఘనమనోరథసిద్ధి గాకమున్న
యన్వయంబున కాదియయ్యును బగవానిఁ, గలసి నాకార్యంబు తలఁపులేక
కట్టిఁడితనమున ఖరకరుఁ డుదయించు,చున్నవాఁ డుద్ధతి నుచిత మేది
యరయఁ గల్లరి గావున సదరి నాఁడు, దివ్యశరమునఁ బడఁగూల్తు దివిజులడర
వసుమతీతల మే నరాక్షసముగాఁగఁ, జేయుదును నాకుఁ గలదె యజేయ మెందు.

వ. అని పలికి. 1772

శా. ఆస్ఫోటించి పరాక్రమించి భయదవ్యాపారసన్నద్ధుఁడై
విస్ఫూర్జల్లయకాలదావదహనావిర్భావమూర్తిక్రమ
ప్రస్ఫీతుండయి వీరరౌద్రరససంరంభంబునం బొల్చి యు
గ్రస్ఫారప్రథితప్రతాపతపనైకత్వప్రతిష్ఠాత్ముఁడై. 1773

చ. పరఁగఁ బినాకమందుకొను ఫాలవిలోచనుమాడ్కి రాఘవుం
డురుతరసంభ్రమం బొదవ నూర్జితచాపముఁ దాల్చి పావకో
ద్ధుర మగురౌద్రసాయకము దుర్దమశక్తి దలిర్పఁ జేర్చి భా
స్కరు నొకమాత్ర నేలఁ బడఁగా వెస నేయఁ దలంచునత్తఱిన్. 1774

వ. జాంబవత్సుగ్రీవవిభీషణాదులు సంభ్రమంబునం బఱతెంచి వినయవినమితశిర
స్కులై ఫాలభాగరచితకరసంపుటులై యొక్కనికయి భువనత్రయంబుఁ జెఱు
పం జన దని మఱియు ని ట్లనిరి. 1775

సీ. రఘువంశవర నీవు రౌద్రాస్త్రమందిన, సురసిద్ధసాధ్యఖేచరభుజంగ
గంధర్వులాదిగాఁ గడుభయంబునఁబొంది,[1]యొగి దిక్కులకుఁ బాఱుచున్నవార
లతిశయోల్కాతతి నంబరస్థలి రాలి, పగులుచందంబున బడలువడియె
ధర గ్రక్కదలఁజొచ్చె ధరణీధరంబులు, వ్రాలుచు నున్నవి వార్ధు లెల్లఁ
గలఁగుచున్నవి గావునఁ గడఁగి దీని, సంప్రయోగంబు వల దింక జనవరేణ్య
దివ్యశైలంబుతోఁ జనుదెంచుచున్న,వాఁడు భానుండపోలె నవ్వాయుసుతుఁడు.

క. వరదివ్యౌషధలతికా, స్ఫురితం బగుద్రోణశిఖరి భుజబల మెసఁగం
గరువలితనయుఁడు దెచ్చెడు, సరసిజమిత్త్రుండు గాఁడు సౌజన్యనిధీ. 1777

వ. అఖండత్త్వేశారవపూరితాశాంతరుం డగుటం జేసి తపనుండు గామికి విచికిత్స వ
లదు పావనియ యగు నని పల్కి యమ్మహాత్మున కెదురుగాఁ గపులం బనుపు
మనవుడు. 1778

మ. దళదిందీవరచారుకాంతివిలసద్గాత్రుండు కౌతూహలా

1. యొదిఁగ దిక్కులఁ బాఱుచున్న.

మలఫుల్లత్సరసీజనేత్రుఁ డపరిమ్లానప్రసాదాననో
జ్జ్వలసంపూర్ణసుధాకరుండు రవిరాజద్దివ్యతేజుండు భూ
పలలాముండు కడంకతోఁ నెనుసుగాఁ బంపెం బ్లవంగావలిన్. 1779

శా. అంతన్ భూమికి వచ్చుభానుఁ డన నత్యాశ్చర్య మొప్పన్ హనూ
మంతుం డాదట నేఁగుదెంచి కడు రమ్యస్ఫూర్తి యై మేదినీ
కాంతాగ్రేసరుఁ డుత్సహింపఁగఁ బ్లవంగశ్రేణి మోదింపఁ ద
త్ప్రాంతన్యస్తగిరీంద్రుఁ డై సవినయవ్యాపారసంరంభుఁ డై. 1780

సీ. ఇట్లను రఘునాథ యేఁ బోయి దివ్యౌషధంబులు తద్ధరాధరమునందుఁ
బరికించి కానక గిరియ తెచ్చితి నిది, యవధరింపుము వేడ్క నవని నాథ
మును మీరు పంచినఁ జనఁగ నేతేరంగ, నడుమ విఘ్నంబులు నాకుఁ గలిగె
మసలుట తప్పగా మదిలోనఁ దలఁపకుఁ, డనిన రాముఁడు వత్స యనిలతనయ
నీకుఁ దప్పులు గలవయ్య నీకతమున, దినకరాన్వయ మరయఁ బ్రతిష్ఠ నొందె
నన్నుఁ గాచితి వనుజప్రాణములఁ బడసి, తింక నీఋణ మెన్నఁ డేనెట్లు దీర్తు.

వ. అనునయ్యవసరంబున భానునందనుండు సుషేణున కిట్లనియె. 1782

తే. ఎలమి సాంపార భూధర మెక్కి నీవు, నామహౌషధివల్లరి యరసి తెచ్చి
దాన సౌమిత్రి బ్రతికింపు తడయ కిపుడు, కౌతుకామృతపూరంబు గడలుకొనఁగ.

—విశల్యకరణిచే లక్ష్మణుండు పునర్జీవితుఁ డగుట.—

చ. అనిన సుషేణుఁ డంతఁ బ్లవగావళితోఁ జనుదేర సత్వరం
బున మణిజాలహాటకవిభూషితసానుతలంబు సాలచం
దనసహకారసుందరముఁ దామరసాంకసరోవిరాజితం
బును రమణీయశృంగ మగుభూధరరత్నము నెక్కి యిట్లనున్. 1784

సీ. ఇచట నింద్రుండు దిగీశులతోఁ గూడి, లోలుఁ డై యమృతంబు గ్రోలు వేడ్క
నిక్కడఁ ద్రైలోక్యహితముగా రాహువు, తల చక్రమునఁ ద్రుంచె దానవారి
చెలువంబు లగుమహాజీవనౌషధలతలు, లిచ్చోటఁ గల వని యచ్చుపడఁగ
వానరావలి కెల్ల వరుసతోఁ జూపుచుఁ, జతురుండు గాంచె విశల్యకరణి
యనువుతోఁ దుత నది పుచ్చుకొని మహీధ, రావతరణంబు వేగ సమాచరించి
ఘనతరస్థితి సంప్రయోగంబు సేయ, నాక్షణంబునఁ జూడ నత్యద్భుతముగ.

క. గతవేదనుఁ డై సుప్తో, త్థితునిక్రియన్ లక్ష్మణుండు దెలిసి సముజ్జీ
వితుఁ డై గ్రక్కున లేచెం, బతిమనమున సంతసంబు పరువడిఁ బెరుఁగన్.

మ. అమితప్రాభవ మొప్ప నేఁగి నిరపాయప్రౌఢితో సర్వవి
ఘ్నములున్ లావున నిర్వహించి ఘనదోర్గర్వంబు నిండార న
శ్రముఁ డై యేలినవానికార్యము లుదారస్ఫూర్తితోఁ దీర్చె ను
త్తముఁ డీమారుతి యంచు వానరులు మోదం బంది యగ్గింపఁగన్. 1787

మ. ధరణీకాంతుఁడు రాముఁ డత్తఱి సముద్యత్కౌతుకాయత్తుఁ డై
పరమానంద[1]రసామృతంబుకరణిన్ బాష్పాంబువుల్ గన్నులం
దొరఁగంగాఁ బులకాళికంచుకితగాత్రుం డై నరేంద్రుండు సో
దరునిం గౌఁగిటఁ జేర్చె నిత్యసహజార్ద్రస్నేహభూయిష్ఠుఁ డై. 1788

చ. అమలచరిత్ర సంభృతదయారసపూర్ణ సుషేణ నీప్రసా
దమున సహోదరుం బడసి ధన్యుఁడ నైతి సుమష్కరోపకా
రము గలనీకు నేమియుఁ జిరంబుగఁ బ్రత్యుపకారపూరణ
క్రమ మది నాకుఁ దోఁప దది గల్గునె యేమిట నిర్వహింపఁగన్. 1789

వ. అనియె నంతఁ గపివీరులు కౌతుకాయత్తాంతరంగు లై రామలక్ష్మణసుగ్రీవాను
మతంబునఁ దన్మహీధరారోహణం బాచరించి బహువిధమణిశృంగంబులు గనుం
గొనుచు నతిమధురమధురసంబులు గ్రోలుచు నభ్రామరుచిభూమరుచిరఫలరసంబు
లాస్వాదించుచు నమృతసోదరంబు లగుపానీయంబులు ద్రావి విగతశల్యక్షతవే
దను లై క్రమ్మఱి యవతరించి రంత రాఘవుం డమానుషతేజుం డగుపవమాన
తనూజున కిట్లనియె. 1790

తే. తొల్లి యుండినచోటనె ద్రోణశైల, మునిచి రమ్ము రయంబున ననుడు నట్ల
కాక యని యాగిరీంద్రంబు గడఁకఁ గొనుచు, నంబరంబున నురవడి నరుగునపుడు.

— స్థూలజంఘాదిరాక్షసులతో హనుమంతుఁడు యుద్ధము సేయుట. —

క. రాక్షసులు వాయుసంభవు, వీక్షించి యుదగ్రరోషవివశాత్మకు లై
రక్షఃపతి కెఱిఁగించిన, నాక్షణమున దశముఖుండు నతిరభసమునన్. 1792

వ. స్థూలజంఘ మహానాద మహాదంష్ట్ర మహోదర స్ఫోల్కాముఖ మహావీర్య చతుర్వ
క్త్రశంఖకర్ణ హస్తికర్ణ మేఘవర్ణ చిత్రాద్రు లగున క్తంచరులఁ బెక్కండ్ర నియో
గించి మీర లిందఱుం జని యప్పవమానతనయుఁ బట్టికొని యతనిచేత శైలం
బు సాగరంబునఁ బడ వైపింపుఁ డొండెఁ గాదేని వానిఁ దెగటార్చి చనుదెం డని ని
యోగించి యెవ్వండేని నిట్టిపరాక్రమంబు సేయు నతనికి నర్ధరాజ్యం బొసంగుదు
నిది యమోఘం బనిన వారలు ననేకవరూథినీసహస్రంబులతోఁ గదలి నానాప్ర
హరణపాణు లయి దేవాసురరూపంబులు దాల్చి కదిసి యురవడిం దాఁకి జీమూ
తంబులు శైలంబుఁ బొదువుపగిదిఁ బొదివి యాగ్రహంబున నహంకారహుంకా
రంబు లులియ నార్చి యి ట్లనిరి. 1793

మ. ప్రవరానేకమహాస్త్రదుర్జయభుజప్రఖ్యాతులన్ దేవదా
నవులన్ శూరుల మమ్ముఁ గైకొన కనూనస్ఫూర్తితోఁ గొండ గొం
చవలీలం జన నెట్లు వచ్చు నవివేకా యత్తచిత్తుండ వై
దివి నిం కెక్కడి కేఁగ శక్యము మదాంధీభూతదుష్టాశయా. 1794

1. రసంబుఁ జిల్కుకరణిన్.

మ. అనినం బావని వారికిట్లనియె సాహంకారుఁడై మిమ్ముఁ గై
కొనఁగా నెంతటివారు గర్వమునఁ బెక్కుల్ వల్కఁగా నేల యే
పున నాముందట నిల్చి మీకు మెయిమైఁ బో వచ్చునే యంచుఁ బెం
చె నుదగ్రం బగువాల ముద్ధతమహార్చిస్తోమభీమంబుగన్. 1795

ఉ. వాసుకిభోగభీకరము వాసవదంతికరోపమంబు వి
త్రాసితభూతమండలము దర్పితదానవగర్వదారణో
ల్లాసము ధూమకేతనవిలాసము నిత్యసముల్లసజ్జయా
వాసము నైనవాయుసుతువాల ముదగ్రతఁ బేర్చె నంతయున్. 1796

సీ. శూలిఫాలానలాభీల మై మండుచు, నురవడిఁ గొందఱ నూగి దహించి
కాలదండాతికరాళ మై యడరుచుఁ, గ్రూరతఁ గొందఱఁ బారిసమరి
హాలాహలచ్ఛటోత్తాల మై పెరుఁగుచు, నేపునఁ గొందఱ రూపుమాపి
వ్యాళోగ్రమృత్యుపాశావార్య మై చేరి, సొలవక కొందఱఁ జుట్టి తాచి
కఠిననిర్ఘాతసంఘాతఘాతజాత, వేదనాపాదనానూనవిదిత మగుచుఁ
జక్రిచక్రక్రమక్రియావక్రగతుల, వాయునందనువాలంబు వాలె నిట్లు.

శా. అంధీభూతము లయ్యె భూతములు ద్రాసాయత్తచేతస్కు లై
గంధర్వుల్ గలఁగంగఁ బాఱిరి కులగ్రావంబు లల్లాడె ది
గ్బంధంబుల్ శిథిలత్వ మొందె వసుధాభాగంబు గంపించెఁ బ్రా
క్సంధానంబులు దప్పె లోకముల కుత్సాదంబు సంధిల్లఁగన్. 1798

క. పదములఁ దన్నుచు గర్జా,స్పదహుంకారముల బడలుపఱచుచు నత్యు
న్మదమున మూర్ఛల ముంచుచు, నదయతఁ బోసీక పొదివి యదటడఁచె వెసన్.

తే. వచ్చి పొదివినయాసురవారిదములు, వేయివిధముల నెల్లెడ విరియఁ బాఱ
భూరిబలుఁ డైనపవమానపుత్త్రుఁ డొప్పె, భాసురద్యుతిశారదభానుఁ డనఁగ.

చ. విజయముఁ బొంది విష్ణుపదవీథి నిరావరణప్రసన్నుఁ డై
నిజతనుకాంతి యెల్లెడల నిండఁ గళాపరిణాహశాలి యై
రజనికరుండుఁబోలె నభిరామదరస్మితపూర్ణచంద్రికా
రజనిచరాస్యపద్మనికరంబులయుల్లసనంబు దూలఁగన్. 1801

క. పోవుచు నానందితుఁ డగు,పావనిపై సిద్ధగణసుపర్వులు గురుసం
భావనలఁ బుష్పవర్షము, వావిరిగాఁ గురిసి రంబువాహములగతిన్. 1802

ఉ. మానితవేగుఁ డైనపవమానతనూజుఁడు వీతఖేదుఁ డై
మానుగ ద్రోణశైల మసమాననిరూఢి దలిర్పఁ బ్రాక్తన
స్థానమునందు నిల్పి రఘుచంద్రునియొద్దకు వచ్చె నుల్లస
న్మానసవేగుఁడో యన నమానుషదైవికసత్త్వసంపదన్. 1803

క. మనుజపతికి సౌమిత్రికి, నినసుతునకుఁ గ్రమముతోడ నెఱఁగి వినతుఁ డై

తనపూర్వవృత్త మెల్లను, వినిపించెం గపివరుండు వేడుక యొదవన్. 1804

వ. తదనంతరంబ రామసౌమిత్రిరవితనయులు తదీయప్రసంగంబు లాకర్ణించి విస్మయం బంది యిది యనన్యసుకరంబు నీక చేయంబోలు నింతియ యని హర్షోత్కర్ష పులకితశరీరు లయి యతని నుపగూహనంబుల సంభావించిన నుబ్బి కాననచరు లందఱుం దమలోనఁ బరస్పరాలింగనసుఖంబు లనుభవించి హనుమత్సుషేణుల నగ్గించి లంకాపురసౌధజాలంబులం బ్రతిధ్వను లెగయ సింహనాదంబులు సేసి చెలంగు చుండునాసమయంబున. 1805

చ. వెలయఁ గలాఢ్యుఁ డైనశశి వేడుకఁ జేయురతోత్సవంబునన్
లలితరుచిస్ఫురద్గగనలక్ష్మి మనోహరహారమౌక్తికం
బులక్రియ నున్నతారకలు పూర్వసురాధిపుభాగ్యచిహ్నముల్
దొలఁగినమాడ్కి దృష్టిపథదూరము లయ్యెఁ గ్రమక్రమంబునన్. 1806

చ. ఘనతరదానకర్దమితగండమతంగజకల్పు లై మహా
స్వనగళదంబుసాంద్రతరవారిదబృందముఁ బోలుచున్నయ
ద్దనుజులశౌర్యసాహసమదస్ఫుట[1]సంతమసంబుతోన నేఁ
గె నతిభృశాంధకారము వికీర్ణతరం బయి యెల్లదిక్కులన్. 1807

చ. కమలము లొప్పె వానరనికాయముఖాంబుజరాజితోన య
క్కుముదగణంబు పెంపడిగె ఘోరనిశాటమనంబుతోన ఘూ
కములమదంబు దూలె దశకంఠసముద్ధతితోన చక్రవా
కము లనురాగ మొందె నధికంబుగ రాముసముద్యమంబుతోన్. 1808

సీ. ఘనతమిస్రోన్మత్తకరిరక్తజలములఁ, జెలువారఁ దోఁగినసింహ మనఁగఁ
బూర్వపయోరాశిఁ బొందున నుండక, వచ్చుబాడబమహావహ్ని యనఁగఁ
బ్రథమాద్రిశృంగంబుపైఁ దెచ్చి పెట్టిన, ఘనపద్మరాగైకకలశ మనఁగఁ
బ్రాచీవధూకరపల్లవతలమునఁ, గొమరారువిద్రుమగుచ్ఛ మనఁగ
భానుఁ డుదయించె రాఘవమానవాధిపతిమనోరథపరిపక్వఫల మనంగ
భూరితేజంబు వెలుఁగంగ భువనభవనతిమిరహతిఁ జేయఁజాలినదీప మనఁగ.

వ. అంతఁ గాల్యకరణీయంబు లగుసద్విధులు నిర్వర్తించి. 1810

ఉ. మందరశైలధీరుఁ డసమానగభీరగుణాంబురాశి ని
ష్యందిసుధారసామలదయాపరిపూర్ణవిలోచనుండు సా
నంద[2]మనోహరుండు ఘననవ్యముఖేందువిలాసుఁ డై దశ
స్యందననందనుండు ప్రియమారఁగ లక్ష్మణుతోడ నిట్లనున్. 1811

ఉ. ఈసునఁ జేసి దానవకులేశుఁడు భీకరశక్తి వైవ ను
ల్లాసము దక్కి లావు వికలత్వము నొందఁగ నేల వ్రాలి ని

---

1. 'సంతమసంబు నా నడంగె నతి' అ. ప్ర. 2. కళామనోహరుఁడు నవ్య.

శ్వాసము పెంపునుం దఱిఁగి ǂ సంచలనాదులు దప్పి నీవు నేఁ
జేసినయిట్టిభాగ్యమున ǂ జీవము నొందితివయ్య క్రమ్మఱన్. 1812

ఆ. నాకు నీవు లేని ǂ నగరంబు రాజ్యంబు, సుఖము జయము భూమి ǂ సుతయు నేదుకు
నేమి కార్యమునకు ǂ సౌమిత్రి నావుడు, మ్రొక్కి పలికెఁ గేలు ǂ మొగిచి యతఁడు.

మ. అనఘా నీ కిటు లానతీఁ దగునె బాహా ǂ సత్త్వ తేజఃప్రభా
వనిరూఢత్వము లుండ దీనునిగతిన్ ǂ వర్తింతురే దండకా
వనభూమిన్ మును నీవు సన్మునుల వి ǂ శ్వాసంబుతోఁ బల్కి న
జ్జనసంఘంబులు మెచ్చఁ జేసినప్రతి ǂ జ్ఞల్ విస్మృతిం బొందునే. 1814

క. ధరణిని గృతప్రతిజ్ఞా, పరిపాలనదక్షుఁ డెందుఁ ǂ బరమోత్కృష్టుం
డరయంగ నిదియ ధర్మువు, పురుషునకుం బరిగణింప ǂ భూరిప్రాభవ. 1815

క. శరణాగతపరిపాలన, పరమవ్రతపరుఁడ వనుచుఁ ǂ బాటించి భవ
చ్చరణములు గన్నశుభతర, చరితు విభీషణుని మఱవఁ ǂ జనునె నరేంద్రా.

చ. ఇనుఁ డపరాద్రికూటమున ǂ కేఁగక మున్న యెదిర్చి చంపు మ
ద్దనుజుని వాఁడు నీయెదురఁ ǂ దార్క్ష్యుని నెందుభుజంగమంబుచా
డ్పున మృగరాజుఁ జేరుకరిఁ ǂ బోలుచు నుద్ధతహేతిపావకం
బునఁ బడి కాలునాశలభ ǂ పోతముభంగి నశించు గ్రక్కునన్. 1817

తే. కమలమిత్రుండు కరములఁ ǂ దిమిర మడఁచు
పోల్కి శరముల రావణుఁ ǂ బొదివి చంపు
మాజిఁ బడి యున్నయాతని ǂ యాననములు
సూడ వేడుక య య్యెడు ǂ శూరతిలక. 1818

క. తమ్ముఁడు సెప్పినవచనము, లిమ్ముగ నంగీకరించి ǂ హృదయములోనన్
సమ్మదము నొంది ఘనసమ, రమ్మున కుద్యుక్తుఁ డయ్యె ǂ రాఘవుఁ డంతన్.

వ. దశముఖుండును రాఘవునధ్యవసాయంబు సర్వంబు నెఱింగి పవననందనుప్రభా
వంబు దలపోసి డెంగంబు గల్లడిల్లం బరాక్రమశౌర్యసాహసక్రమంబులు దిగనా
డి కులగురుండును నీతిశాస్త్రనిర్ణయకుశలుండును బరమమాయోపాయవేదియు
నగుశుక్రసమీపంబున కేతెంచి దైన్యరసంబు మొగంబుల నిండి దైవాఱ సా
ష్టాంగనమస్కృతు లొనర్చి దశనిటలతటసంఘటితదశకరపుటుం డై గద్గదస్వరం
బున ని ట్లనియె. 1820

—✿ రావణుఁడు శుక్రాచార్యులతో యోచించుట. ✿—

సీ. లంకాపురంబుపై ǂ శంక యింతయు లేక, భానుజాదికపీంద్ర ǂ సేనతోడ
విడిసి లగ్గలువట్టి ǂ విడువక పోరుచు, సుతుల సోదరులను ǂ హితుల భటుల
నందఱ సమయించె ǂ నతిదుర్నివారుఁ డై, రణమహోగ్రుం డై న ǂ రాఘవుండు
విచ్చలవిడి మందు ǂ చిచ్చులోపలఁ బడు, మిడుతలఁ బోలుచు ǂ మిడుక లేక

యుతని బాణాగ్నిమంటల నడఁగిచనిరి, కుంజరంబులు రథములు ఘోటకములుఁ
గాల్బలంబులు నానాఁటఁ గలయఁ బొలిసెఁ, జొచ్చి యొకఁడును బ్రదికి చొప్పు లేదు.

క. ఏ చందంబున బ్రదుకుదు, నే చొప్పున నడచువాఁడ నెఱిఁగింపు తగన్
నీ చెప్పినట్ల చేసెద, నీచే మద్రాజ్యపదము నిలుచు మహాత్మా. 1822

వ. అనిన శుక్రుం డిట్లనియె. 1823

మ. సమరక్షోణితలంబునందుఁ బగఱన్ సాధింపఁగా దివ్యమం
త్రములుం దంత్రములున్ మహౌషధులు దథ్యం బార నుండంగ నీ
కు మనస్తాప మిదేల యేఁ గలుగ రక్షోనాథ నీశత్రుసం
ఘము ప్రాణంబులు దాల్చి యాజి నిలువంగా నోపునే చెప్పుమా. 1824

చ. ఉరుతర మైనధైర్యమున హోమము నీకు నపేతవిఘ్న మై
జరిగిన దివ్యఖడ్గశరచాపరథాశ్వములున్ మణిప్రభా
గురుతరవిస్ఫురత్కవచకుండలముల్ ప్రభవించు నగ్నిలో
నరుదుగ వానిఁ దాల్చి విమతాలి జయించెద వీవు నాజిలోన్. 1825

క. కొను మీవరమంత్రంబులఁ, జను మింటికి హోమవిధియుఁ జలుపు మనిన న
ద్దనుజపతి వానిఁ గొని పురి, కనురాగం బొదవ వచ్చె నతిరభసమునన్.

క. నలి నగరవరణదుర్గం,బులు జతనము సేసి దనుజబృందమ్ముల ని
మ్ముల నుండఁ బనిచి తలుపులు, బలుపుగఁ బెట్టించి దెసలు పరికించి వెసన్.

శా. ఉద్యత్సత్త్వతృణీకృతత్రిదశు మాయోపాయరూఢక్రియా
మాద్యత్సాహసు నంతకప్రతిము దుర్మానాంధు నస్త్రౌకసం
పద్యుక్తుం జతురంగచక్రసహితున్ బాహోద్ధతుం జేరువన్
విద్యుజ్జిహ్వుని నుంచె హోమవిధినిర్విఘ్నత్వసాకాంక్షుఁ డై. 1828

—✿రావణుఁడు పాతాళహోమము చేయుట.✿—

వ. స్నానాదికక్రియలు నిర్వర్తించి పాతాళంబుఁ బోని గుహాగర్భంబు మృత్యుముఖగ
హ్వరంబు సొచ్చు క్రియం బ్రవేశించి రక్తస్రగనులేపనపటాలంకృతుం డై గంధ
కుసుమాక్షతార్చిత మైనవేదికయందు యథావిధి ననలంబు ప్రతిష్ఠించి హో
మీయంబు లగుపాత్రలు సంస్కరించి తత్సమీపంబున నస్త్రపరిధులు సేర్చి బి
ల్వభల్లాతకకరంజంబుల సమిధలుఁ దత్ఫలంబులును సర్షపాగురుగుగ్గులు దూర్వలు
ను దధిమధుఘృతరక్తసురలును బ్రవాళపాయసదర్భలును గాకగృధ్రకంకశ్యేన
కురరభల్లసర్పంబులును ఛాగమీనమకరకచ్ఛపమేషంబులును ధాతురసంబు
లును గర్పూరకుంకుమచందనకుసుమంబులును గేశంబులును వేల్చుచు నిశ్చల
నియమంబున హోమంబు సేయునంత. 1829

శా. పాతాళోపమగహ్వరాంతరమునం బైపై మహాధూమసం
ఘాతంబుల్ ప్రభవించి భీషణభుజంగస్తోమదృప్యద్విష

ప్రాతానూనము లై యుగాంతజలదారంభంబు లై విస్ఫుర
ద్ద్యోతోద్ధూతము లై నభంబు గలయన్ వ్యాపించె భీమంబుగన్. 1830

ఉ. ఓలిన ధూమమండలము లుగ్రతఁ బేర్చి నభంబుఁ గప్పఁ బా
తాళములోననుండి సముదగ్రత వచ్చి రవిం దమోఘ్ను నా
భీలత నొక్కమైఁ బొదువు భీకరసంతమసంబులో యనం
గాలకరాళగాత్రులయు కాళిశిరోరుహసోదరంబు లై. 1831

చ. అలఁగిరి సేంద్రదిక్పతు లహంకృతి దప్పిరి సిద్ధచారణుల్
గలఁగిరి యక్షకిన్నరులు కంపము నొందిరి నందనౌకసుల్
నలఁగిరి దివ్యకామినులు నాశముఁ బొందిరి ఖేచరేంద్రులుం
దలఁగిరి సన్మునీశ్వరులు దల్లడ మందిరి వానరేశులున్. 1832

క. ఆసమయంబునఁ గడుసంత్రాసమున విభీషణుండు దశముఖుహోమో
ల్లాసితధూమంబులు గని, కౌసల్యాతనయుఁ బల్కెఁ గడురభసమునన్. 1833

సీ. నినుఁ బోరిలోపల నిర్వహింపఁగ లేక, తద్దయు విముఖుఁ డై దశముఖుండు
తివిరి యాశుక్రోపదిష్టమార్గంబున, విజయార్థి యై యదె వేల్చుచున్న
వాఁడు చూచితె నభోవలయంబు పటుధూమ,బహుళకదంబకపిహిత మగుచు
నున్న దిప్పుడు మహాహోమంబు నిర్విఘ్న, మై యథావిధిఁ బూర్ణమయ్యె నేని
కులిశచక్రపినాకహస్తులకు నైన, దుర్జయుం డగుఁ గావునఁ దొడరి వేగ
మతనితద్విధి కంతరాయంబు సేయఁ, బనుపు వానరవీరుల బరవసమున. 1834

వ. అనిన మనుకులకేతనుండు పవనసుతగంధమాదనాంగదమైందద్వివిదపనసశరభతారగజగవాక్షగవయవినతధూమ్రజ్యోతిర్ముఖనలనీలశతవలిక్రోధనకుముదవేగదర్శిగోముఖప్రముఖు లయినమహాబలీముఖవీరులఁ బదికోట్ల నియోగించిన వారు పాదపపాషాణపర్వతపాణు లై వియన్మార్గంబున నరిగి లంక సొచ్చి ఘూర్ణమానార్ణవోద్దీప్తు లయి గర్జత్పర్జన్యసమూర్జితు లై సింహనాదంబుల దిక్కులు పిక్కటిల్లం జద లద్రువం బుడమి బడలువడం దఱిమి. 1835

మ. నగసంకాశమహాశరీరులు మరున్నాగోపముల్ వానరుల్
నగరోపాంతము సేరి రక్షకుల నున్మార్గంబునం గూల్చి బి
ట్టుగ దౌవారికులన్ వధించి సమరాటోపంబునన్ బాహుగ
ర్వగరిష్ఠాసురభంజనోత్సవకృతవ్యాపారపారీణు లై. 1836

సీ. పృథుశాలలం దున్న రథముల నేలతో, విఱుగంగ నురవడి వ్రేయువారు
విపులగేహస్థితద్విపరాజకుంభముల్, పొరిఁబొరిఁ బగులంగఁ బొడుచువారు
మందురావలి సొచ్చి మహితాశ్వములఁ బట్టి,చదియంగ నేలతోఁ జఱచువారు
నాయుధాలయముల కతిరయంబున నేఁగి, వివిధాస్త్రవితతులు విఱచువారు
భాండగృహములలోనున్న బహుధనములు,సరకు సేయక మొగిఁ బాఱఁజల్లువారు

గోలఁదికెక్కిన సౌధముల్ గోపురములు, ధరణిపైఁబడ వేడుకఁ దాఁచువారు.

ఉ. రావణుఁ బట్టి తెం డనుచు రాక్షసులన్ వడి మోఁదువారు దు
ర్భావుఁడు వానిఁ జూపుఁ డని బాధలఁ బెట్టుచువారు వాఁడు నే
తావున నున్నవాఁడొ ప్రకటంబుగ మాకెఱిఁగింపుఁ డంచు బా
హావరశక్తియుక్తులు వనాటులు విక్రమలీల నల్పఁగన్. 1838

చ. తలఁకుచు నాండ్రు బిడ్డలును దగ్గయి నేడ్వఁగ నిండ్లు చొచ్చి యి
ట్టలముగ దైత్యవీరులఁ గడంగి వడిన్ వెడలంగ నీడ్చి త
ల్లులు వగ నొంది కుందఁ దలలుం జరణంబులుఁ గూడఁబట్టి భూ
తలమున వ్రేసి చంపి రతిదారుణచేష్టితులై నవానరుల్. 1839

లయవిభాతి. కదలుకొను రౌద్రమునఁ గడఁగి సమరోత్సవము వెడపడక యుండ
నొగి నడుముకొని శక్తిం
గడఁబడక పేర్చి వడి నడుగు లిడు వేగమునఁ బుడమి పెను వ్రయ్య లయి
బడలువడి క్రుంగన్
జడిసి చనురక్కసుల నొడిసి వెసఁ బట్టుకొని నడుము లగలం జఱచి తో
డరి తల లూడం
బొడిచి పెను నెత్తురులు మడువులుగఁ బాఱఁగను బెడిదముగ వానరులు
సుడివడక పోరన్.

ఉ. భీతకరీంద్రదీనతరబృంహితనాదములం దురంగమ
వ్రాతవికీర్ణహేషితవిరావములన్ శిశువృద్ధకామినీ
జాతనితాంతరోదనవిసర్పిరవంబుల దుఃఖవిక్రియో
పేతము గాఁగ లంక వడి నేడ్చుచు నున్నదివోలె నుండఁగన్. 1841

తే. సురిఁగి భయమున గొందులు సొచ్చువారు, నెగిచి పఱతేర నందుల కేఁగువారు
నరుగ వానరు లెదురైనఁ దెరలువారు, నైరి దితిజులు మద మఱి యంతనంత.

చ. పతిహిత మాచరింప నతిభవ్య విభీషణుభార్య సాధుస
మ్మతసుచరిత్ర యాసరమ మానుగ వే చనుదెంచి యెంతయుం
జతురత వాలిసూనునకు సమ్మతిగాఁ గరసంజ్ఞఁ జూపె న
ద్దితిజుఁడు వేల్చుగహ్వరము ధీరులు వానరు లుత్సహింపఁగన్. 1843

—అంగదాదివానరులు రావణుహోమము చెఱుచుట.—

వ. అంగదుండును సమ్మదసంరంభరోషంబులు ముప్పిరిగొన రావణుం డున్నగుహా
ద్వారంబు సేర వచ్చి. 1844

క. ఆవాకిట నున్నఘనగ్రావం బవలీల నుగ్గుగాఁ దన్ని మహా
రావంబు సెలఁగ లోపలి, కావాలితనూజుఁ డేఁగి యంతటిమీఁదన్. 1845

ఉ. రావణుఁ గాంచె నం దురుతరస్ఫుటసాయకజాలవిద్రుతై

రావణు సిద్ధఖేచరసురప్రమదాజనగర్భగోళవి
స్రావణు సద్భుజాతులితరాజతశైలవిభక్తశక్తివి
ద్రావణు లోకపాలకనిరాకరణప్రవణైకరావణున్. 1846

క. ఘనుఁడైన రామచంద్రుని, పనుపున జయభద్రుఁ డింద్రభంజనుఁ గదిసెన్
మును హారుఁడు దక్షునొద్దకుఁ, బనిచిన వడి నరుగువీరభద్రుఁడపోలెన్. 1847

వ. అంత. 1848

క. దనుజాధిపుఁ బొడగంటిని, జనుదెం దని యతఁడు పిల్వ సంరంభముతో
ననిలసుతుఁగూడి చొచ్చిరి, వనచరు లాగహ్వరంబు వసుమతి వడఁకన్.

క. గుహఁగాచియున్నదనుజులఁ, బహుభంగుల బొరినమరి ప్లవగులు బాహా
బహుమానంబునఁ బేర్చిరి, మహనీయజయాభిరామమహిమాస్పదులై. 1850

వ. అంత నంగదాదులు గూడి యొంటిమెయి హోమంబు సేయుభీమాసురనాథునకుఁ దోడు వేల్చువారపోలెఁ దిరిగివచ్చి యున్నసమిధలును బరిధులును గలశంబులును గరిమకరహయసృగాలకృకవాకుకుర్కురోష్ట్రమస్తకంబులును దధిరుధిరఘృతక్షీరపాత్రలును ననలకుండంబున వైచి వెఱచఱచి యుఱవం బొదివి పట్టి కట్టి పరిచారకులను నంద పడవైచి దశముఖుచేతిస్రుక్స్రువంబులు పుచ్చి పాఱవైచి తలప్రహారముష్టిఘట్టనంబులు సేయ నచలుం డైయచలంబుఁ బోలె నున్నం గని కినిసి యంగదుం డంతఃపురంబున కరిగి. 1851

సీ. కిసలయవిన్యస్తకేతకీద్యుతి దోఁపఁ, జేతిపైఁ బలుచని చెక్కు సేర్చి
కమలదళోపాంతగళితహిమంబు నాఁ, గనుఁగవబాష్పముల్ గడలుకొనఁగ
నుపరక్తుఁడై యున్నయుడురాజుక్రియ మోము, చెలువంపునిగ్గులు దొలఁగిపోవ
వేఁడియూర్పులచేతఁ బోఁడిమి చెడి యున్న, లలితోష్ఠరుచిరపల్లవము వాడ
వగలఁ గందినదేహంబు వడఁకు దెల్పు, హారవల్లరి పలుమఱు నదరుచుండ
విరులదండలఁ బెనఁగొన్నవిపులకేశ, పాశ మంసస్థలంబునఁ బర్వ తూల.

క. వెర వేది చిన్నఁబోయిన, తరుణులు దను బలసియుండ దద్దయ దుఃఖా
తుర యగుమందోదరి సుర, వరవైరివధూటిఁ గాంచె వాలిసుతుండున్. 1853

వ. కని కదియంబోవునప్పు డజ్జోటి యచ్చటినిశాటీగణంబులతో నిట్లని చెప్పివగచుచు.

చ. కలనను గుంభకర్ణముఖగర్వితవీరసహోదరాలియుం
బొలిసె సురేంద్రజిత్ప్రముఖపుత్త్రులుఁ గూలిరి బంధుకోటిభృ
త్యులుఁ దెగటాఱి రింక మఱి యొక్కఁడ తక్కె దశాననుండు దాఁ
జలమున రాము గెల్తు నని సంగరలీలకుఁ గాలుద్రవ్వెడిన్. 1855

క. అనిలోన రామచంద్రుని, దనతరమే గెలువ నింక దశముఖుఁ డకటా
మన నొల్లఁడు మనుజేంద్రుం, డనయము మడియుండు హరిహరాదుల కయినన్.

మ. అని శోకించుచు సాంద్రబాష్పపటలవ్యాప్తాస్యయై బంధురా

మినులుం దానును దాటకాదనెనసౌమిత్రిప్రభావంబులన్
ఘనదోర్గర్వబలీముఖేంద్రబలముం గంపంబుతోఁ జెప్పెఁ గొం
చును భావిప్రళయంబు చూపుచు భయోదస్తోకత్వ ముప్పొంగఁగన్. 1857

—అంగదుఁడు రావణునొద్దకు మందోదరి నీడ్చి తెచ్చుట.—

వ. ఉన్నయత్తఱి నయ్యంగదుండు సింహంబు కరిణిం బొదువుకై వడి సైంహికే
యుండు సుధాధామమండలిం జేరుపగిదిఁ గదిసి కరివరంబు సశైవాలంబుగాఁ
గమలినిఁ దిగుచుమాడ్కి మందోదరిఁ గచగ్రహణంబు సేసి తివిచిన. 1858

మ. చెలువం బై చలతారకారుచిలసత్సీమంతముక్తాఫలం
బులు రాలెం గమనీయగాత్రలతికాపుష్పంబులో నాఁగఁ గుం
తలముల్ దూలె ముఖాబ్జభృంగము లనం దన్వంగిరత్నాఢ్యకు
ణ్డలముల్ జాఱె దశాస్యమంగళపరిక్షీణాక్రమం బేర్పడన్. 1559

ఉ. రావణనాశలక్షణపరంపర లేర్పడఁ దెల్పునట్టి యు
ల్కావలి నాఁగ భూషణసమంచితరత్నము లెల్ల దుల్లఁ గం
గ్రేవల సాంజనాశ్రు లపకీర్తిఝురంబులుఁబోలెఁ గ్రమ్మ బా
హావలయంబు లూడి పడె దానసురదోర్బలరూఢులో యనన్. 1860

సీ. వరునికౌఁగిలి లేనివగఁ జన్నుఁగవ బాష్పకణములు నాహారమణులు దొరఁగ
దశకంఠవిజయావధానరావముతోన, మణిమేఖలాస్వన మణఁగిపోవ
దనుజేంద్రుచెడుట కేడ్చినభంగి నూపురంబులు వింతమ్రోఁతతోఁ భూమిఁబడఁగ
వాసవారాతిగర్వగ్రంథికై వడి, సరవితో నీవియు సడలి జాఱ
దానవాధిపునిలుకడ దప్పినట్లు, పదసరోజయుగము దొట్రుపడుచు నుండ
దితిజనాథునిదర్పంబు దీఱుపగిది, వెలఁది కౌఁదీఁగ యెంతయు నులియ నపుడు.

మ. దనుజశ్రీఁ దల వట్టి యీడ్చుకరణిం దన్వంగికేశగ్రహం
బొనరం జేయుచు నంగదుం డసురకాంతాదీర్ణసంక్రాంతరో
దనరావంబులు నింగి ముట్ట సురకాంతాహర్షనాదంబు లో
లిన తోఁపంగ నలంఘ్యవిక్రమకరాళీభూతరోషంబునన్. 1862

వ. అరుదెంచి కురరియుంబోలె రోదనంబుసేయుమందోదరి నవిశంకుం డై ముంద
ఱికిఁ దెచ్చి సాట్టహాసావలేపంబుగా లంకావల్లభు నవలోకించి యిట్లనియె.

శా. మాయాకృత్యవిశారదుం డయినయామారీచుతోఁ గూడి య
న్యాయప్రక్రమవృత్తివై వనములోనన్ రాము వంచించి చౌ
ర్యాయానంబున నోర్చి రూఢతరబాహాశక్తి వోనాడి దై
న్యాయత్తుండవ పోలెఁ దెచ్చితివి నీ వాధారుణీనందనన్. 1864

ఉ. నే నిదె బాహుసత్త్వమున నిక్కి నిశాచరు లెల్లఁ జూడఁగాఁ
బూని నిరర్గళక్రమవిభూషితవిక్రమసాహసంబుతో

మానిత మైననీమగువ మానుగఁ దెచ్చితిఁ జూడు మిప్పు డో
దానవనాథ చూపు భుజదర్పము లెన్నఁటి కింక డాఁపఁగన్. 1865

వ. అనియెనంతమందోదరి భయలజ్జాశోకపరాభవరోషపరీత యై రావణున కిట్లనియె.

మ. వనభూమిన్ మనువంశరాజతిలకున్ వంచించి యజ్జానకిం
గొని యేతెంచుట యెంతశౌర్య మని నీకుం జెప్పచందంబునన్
నను నీదైత్యులు సూచుచుండఁగ నమోఘనస్ఫూర్తితోఁ బట్టి తె
చ్చెను నీయొద్దకు నీవనాటుఁడు భుజస్థేమావలేపంబునన్. 1867

మ. అని యింద్రాదులఁ జీరికిం గొనక మాయాచాతురీవర్తనం
బున దుస్సాధత నుగ్రసాహసులలోఁ బూర్వాభిగణ్యుండు నా
తనయుం డుండిన నిట్లు సేయఁ దరమే దర్పంబునన్ వీని క
త్యనఘాచారుఁడు దుర్జయుండు నను నీయందాఁక రా నిచ్చునే. 1868

ఉ. చి చ్చొడిగట్టి తెచ్చుక్రియ సీత నరణ్యములోన నుండఁగాఁ
దెచ్చినపాప [1]మయ్యదియుఁ ద్రెక్కొని కాల్పక పోవ నిచ్చునే
యిచ్చ వివేకనీతిపథహీనత నార్యహితోపదేశముల్
మెచ్చక యింత చేసితివి మిన్నక పోవు కృతాపరాధముల్. 1869

చ. కృత మిది కార్య మెల్లఁ బరికించిన సిద్ధియు లేదు గావునన్
గతజలసేతుబంధనముకై వడిఁ జూడ నిరర్థకంబు దీ
నతఁ బగవానిచేఁ బడిననాదెసఁ జూడవు వీని భస్మసా
త్కృతముగఁ జేయ నేల తమకింపవు రాక్షసలోకనాయకా. 1870

ఉ. శంక యొకింత లేక త్రిదశద్విషు రావణుకూర్మిసుందరిం
గొంకక వానరుం డొకఁడు గ్రొవ్వున ముందల వట్టి యీడ్చె నీ
లంకకు నేది దిక్కనఁగ లక్షిత మై ఘన మైనదుర్యశః
పంకము నిన్ను ముంచె నుదపానము నేనుఁగు ముంచుచాడ్పునన్. 1871

సీ. విశ్వాత్ముఁ డీశుండు వెలయంగ నుండుకై,లాసపర్వత మెత్తి వాసికెక్కి
ధారాళమదదిశాదంతిదంతంబులు, కేలిమైఁ దునుమాడి కీర్తి మించి
పోర నింద్రాదులఁ బోనీక వడిఁ బట్టి, మన్నించి విడిచినమహిమఁ దనరి
చంద్రహాసాదికసాధనసామగ్రిఁ, బృథులసారంబు లై పెంపు మిగిలి
యుండునీభుజముల వేడ్క లొదవ నర్థిఁ, బారిజాతప్రసూన మింపార ముడువఁ
బడినమామకకుంతలభార మిట్లు, బలిమిఁ గాననచరుచేతఁ బట్టఁబడియె.

ఉ. మానము లజ్జయున్ విడిచి మందబలంబున హోమనిశ్చల
ధ్యానపరాయణుండ వయి తాపసవృత్తిఁ జరించి రాఘవుం
బూని జయింపఁ గోరు టిది పోలదు తద్ఘనకార్ముకచ్యుతా

---

1. మేల యది ద్రెక్కొని.

నానాశిలీముఖానలమ।హోగ్రతరార్చులఁ గాలు మేర్పడన్. 1873

క. మాయలు మంత్రంబులుఁ బని, సేయవు నీ కింక నింద్ర।జిత్తునితోడం
బోయె నవి యెల్ల విజయో,పాయము హోమమునఁ గలదె । పరికింపంగన్.

ఉ. బాహుబలంబు రామనర।పాలునిముందటఁ గొంతసేపు సో
త్సాహతఁ జూపి తత్ప్రదర।దారుణపావకకీలలందుఁ బూ
ర్ణాహుతి గమ్ము చయ్యన ను।దగ్రత దక్కిన సీత నిచ్చి సం
దేహము మాని పార్థివప।తిఁ శరణొందినఁ గాచు నెమ్మెయిన్. 1875

వ. అనిన విని దశవదనుండు రోషదహనదారుణధూమవిభ్రమంబు లగుభ్రూభం
గంబులు వికటంబు లయి యుండ నభియాతిం గనుంగొని సప్రేమకరుణంబు
లగుచూడ్కుల మందోదరిం జూచి దూరావధూతాహుతి యై మూర్తం బైన
రౌద్రంబుంబోలె సశరీరం బగుభయానకంబు ననుకరించుచుం గరవాలం బంకిం
చి యంగదుభుజాంతరంబు బిట్టు వ్రేసి జీవితేశ్వరి విడిపించిన నదియును వికీ
ర్ణకేశకలాప యై బాష్పధారాసిక్తదుకూలసంశ్లేషవిభక్తగురుపయోధర యై
యేడ్చుచు నంతఃపురంబున కరిగె నిట వాలినందనుండు ప్రహారమూర్ఛాపరాధీ
నుం డై వ్రాలిన. 1876

తే. పొంగి కోపించి పవమాన।పుత్త్రుఁ డంత, మదము దూలఁగ రావణు।మస్తకములు
మొనసి వజ్రంబుఁ బోలెడి।ముష్టిఁ బొడిచెఁ, బొదలి నెత్తురు ధారలై । చెదరి పఱవ.

ఆ. అంతలోనఁ దెలిసి । యంగదుఁ డస్రంబు, ధార లొలుక లేచి । ధాతుశైల
మనఁగఁ గోప మడరి । యాదైత్యుఁ దలమున, భూరిసత్త్వ మెడలి।పోవ వ్రేసె.

శా. ఆదైత్యేంద్రుఁ డఖర్వవిక్రమకళా।హంకార ఘోరాట్టహా
సోదీర్ణధ్వను లుప్పతిల్ల నియమో।ద్యోగాంతరాయోద్యమ
క్షేదుం డై గద వ్రేసె నంగదుని ను।ద్దీప్యద్బలామ్రేడిత
ప్రాదుర్భావదురంతదుష్ప్రసహ శుం।భత్సాహసోల్లాసి యై. 1879

క. బిట్టలిగి సమరకాంక్షుం, బుట్టినయుత్సాహ మొదవఁ । బొంగి యసుర దా
నెట్టన డగ్గఱి మారుతు, పట్టిఁ దట్టించి వ్రేసెఁ । బటుఖడ్గమునన్. 1880

శా. ప్రద్యోతప్రతిమప్రతాపవిభవ।ప్రాగల్భ్యసంపన్నతా
విద్యోతుం డగురావణుండు గపులన్ । వీక్షించి దర్పంబున
న్ఖద్యోతంబులుగాఁ దలంచి యసమా।నప్రౌఢశస్త్రావలీ
విద్యాపాటవ మొప్పఁ బోరె సమరో।ర్వీకంపసంపాది యై. 1881

వ. ముసలంబున నీలునిఁ బరిఘంబున నలుని నంకుశంబున గజుని శక్తి శతబలిని
ముద్గరంబున మైందునిఁ దోమరంబున ద్వివిదుని గదాఘాతంబున గవాక్షునిఁ
గుంతంబున గంధమాదనుని నొప్పించిన వారును దుర్వారు లై సింహనాదం

బులు సెలంగ నతని ముష్టితలప్రహారపార్ష్ణిఘాతవాలపాతనఖదారణదంతనిపీడ
నాదుల నొప్పించి కృతకృత్యు లై నిజసేనలం గూడుకొని నరపాలుపాలికి వచ్చి
రంత హనుమంతుండు రాఘవునకు మ్రొక్కి ముకుళితకరకమలయుగళుం డై
యి ట్లనియె. 1882

ఉ. దేవరపంపునం జని యుదీర్ణసముద్ధతి లంక సొచ్చి యా
రావణుహోమకృత్యము నిరాకృతి నొందఁగఁ జేసి దుష్టదై
త్యావలి రూపు మాపి విహితస్థితి నేర్పడ విన్నవింపఁగా
భూవర యేఁగుదెంచితిమి పొల్పుగఁ గర్జము లానతి మ్మొగిన్. 1883

వ. అని పలికిన. 1884

క. రాఘవుఁడు దైత్యహోమము, మోఘత నొందుటకుఁ జాల మోదించి జయ
శ్లాఘాయుక్తుల నాహవ, లాఘవయుతులం బ్లవంగులం గొనియాడెన్. 1885

వ. అంత నక్కడ. 1886

మ. దనుజాధీశుఁడు హోమవిఘ్నమున నుద్యత్త్రాసుఁ డై నిర్వికా
రనిరూఢాకృతి వైరివీరవిజయారంభంబుతో నేఁగి న
మ్మనమున్ మేనును గందఁ గుందుసుదతిన్ మందోదరిం గాంచి యి
ట్లనియెన్ సాంత్వనపూర్వవిక్రమరసవ్యాపారఘోరంబుగన్. 1887

శా. నీ వీభంగి మృగాక్షి వందఁ దగునే నే నుండఁగా నుగ్రబా
హావీర్యంబున రామలక్ష్మణులఁ గీశాధీశులన్ జాతవై
రావేశంబునఁ గూల్తుఁ బూర్వకృతకర్మాగ్రానురోధంబునన్
దైవాయత్తము లెన్ని చూడఁ దరమే తప్పింపఁగా నుగ్మలీ. 1888

ఆ. రణములోన నేఁడు రాఘవుఁ జంపుదు, నొండె నతనిచేత నుగ్రశస్త్ర
నిహతి నొందువాఁడ నిక్కవ మిది యిందు, నందియంబు లేదు చపలనయన.

క. ననుఁ బోర నతఁడు చంపిన, జనకజ వధియించి నీవు సరభసగతి వై
యనలప్రవేశకృత్యం, బొనరింపుము వేడ్కతోఁ బయోరుహనయనా. 1890

వ. అనిన వల్లభుపలుకు లాకర్ణించి మందోదరి యి ట్లనియె. 1891

—✿ మందోదరి రావణునకు రామునిమహత్త్వము చెప్పుట. ✿—

మ. రఘురాముల్ రణభూమిలో గెలువఁగా రా కుంట తథ్యం [1]బతం
డఘుదూరుండు కడిందివీరుఁడు ప్రభావాఢ్యుండు పూజ్యుండు లో
లఘునాస్త్రక్రమవేది లోకనతతశ్లాఘార్హసచ్చేష్టితుం
డు ఘనప్రాభవదూరితాసురవరాటోపానుభావుం డిలన్. 1892

---

1. బు లోలఘునాస్త్రక్రమవేది లోకనతతశ్లాఘార్హసచ్చేష్టితుం, డఘుదూరుండును మేరుధీరుఁడు నయవ్యాపారపారంగతుండు ఘనప్రాభవ.

ఉ. ఊర్జితభవ్యవిక్రమమ।హోన్నతుఁ డాయతబాహువైభవో
పార్జితవీరశబ్దుఁ డన।పాయబలుండు రఘూద్వహుం డనిన్
నిర్జరసిద్ధయక్షరజ।నీచరగుహ్యకఖేచరాలికిన్
దుర్జయుఁ డాతనిన్ గెలువ। ధూర్జటి యైన నశక్తుఁ డారయన్. 1893

ఉ. మానమదాతిరేకఘన।మత్సరహీనయతీంద్రవిస్ఫుర
న్మానసరాజహంసు నన।మానుఁ బరాభవదూరు నూర్జితా
మానజగత్ప్రపూర్ణమహి।మస్ఫురణున్ హరి నాదిపూరుషున్
మానవరాజరూపధరు। మానవమాత్రునిఁ గాఁ దలంచితే. 1894

మ. శ్రుతిచోరుం డగుసోమకుండు భువన।క్షోభంబు గావించి యూ
తతకల్లోలవిలోలవారినిధి న।ద్యద్దర్పుఁ డై చొచ్చినం
గృతకోదంచితమత్స్య మై యతఁ డతి।క్లేశాత్ము నాక్రవ్యభు
క్పతి మర్దించి తనర్చెఁ దొల్లి నిగమా।గణ్యానుభావుం డొగిన్. 1895

మ. భ్రమణామందరయోగ్రమందరగిరి।ప్రవ్యక్తపాషాణవి
క్రమణాపాకృతపృష్ఠభాసురమహా।కండూతివిభ్రాంతుఁ డై
కమఠాకారము దాల్చి మున్ను విలస।త్కారుణ్య మేపారఁగా
నమృతం బిచ్చె దయార్ద్రుఁ డై యతఁడు దే।వానీకముల్ గ్రోలఁగన్. 1896

మ. అవలీలన్ రజనీచరాధిపు హిర।ణ్యాక్షున్ వెసం గూల్చి య
ర్ణవదుర్వారతరాంబుమధ్యమనిమ।గ్నన్ ధారుణీదేవి ది
వ్యవరాహాకృతి యై యతండు లలిత।వ్యాపారుఁ డై యెత్తె ను
ద్భవనాశాదివిదూరుఁ డుజ్జ్వలమహా।దంష్ట్రాగ్రభాగంబునన్. 1897

సీ. వికటసటాకోటి।విదళితాంభోదుఁ డై, కుటిలాగ్నిమయనే।త్రఘోరుఁ డగుచుఁ
జటులనిశ్వాససం।చలితకులాద్రి యై, భానుకోటిప్రభా।భాసి యగుచు
నఖిలదిక్కూలంక।షాయతహస్తుఁ డై, తర్జనగర్జనో।దగ్రుఁ డగుచు
నట్టహాసవిదారి।తాజాండభాండుఁ డై, దివ్యాయుధస్తోమ।దీప్తుఁ డగుచు
నాతఁ డుగ్రత నరసింహుఁ। డై హిరణ్య,కశిపువక్షము ఖరతర।కరరుహములఁ
జీరి ప్రహ్లాదు నుత్తమ।శీలుఁ గాచె, భువనరక్షణశిక్షణ।ప్రవణుఁ డగుచు. 1898

క. నుతదివ్యమూర్తి ఖర్వా,కృతి యై యాతండు మున్ను। కృతకవటుఁడు నం
దితభువనుఁడు నక్తంచర,పతి నుద్యత్సత్యయుక్తు। బలి బంధించెన్. 1899

మ. ప్రవరోదారతరప్రభావసహజ।ప్రాగల్భ్యుఁ డై నిర్ఘృణా
తివినోదంబున జామదగ్న్యుఁ డగుచుం। ద్రిస్సప్తకృత్వంబుగా
నవలీలం దునుమాడె హైహయముఖ।క్ష్మాధీశులన్ భీకరా
హవరంగంబున వజ్రసన్నిభకుఠా।రాభీలదోస్సారుఁ డై. 1900

తే. చటులభుజగర్వవిక్రమ।సాహసమునఁ, దఱిమి చేకొన్నధారుణీ।తలము నెల్ల

విమలతర మైననిస్పృహ-త్వమునఁ జేసి, భవ్యతముఁ డైనకశ్యప-బ్రహ్మ కిచ్చె.

క. దశకంఠ నిన్నుఁ జంపఁగ, దశదశమఖరక్షనైక-తత్పరమతి యై
దశరథసుతుఁ డై పుట్టెను, దశశతకరదీప్తి శౌరి - తథ్యము సుమ్మీ. 1902

క. ఆతనిమహానుభావము, లాతనిభుజయుగళమహిమ - లాశౌర్యబల
ఖ్యాతులుఁ దగ వర్ణింపఁగ, నాతరమే పెక్కు లేల - నలువకు వశమే. 1903

శా. విశ్వామిత్రుమఖంబు గాచుటకునై - వి ల్లంది బాల్యంబునన్
విశ్వామిత్రపథంబు నొందినమహా-వీరోద్ధతం దాటకన్
విశ్వత్రాణము సేయఁ బూని సమరో-ర్విం గూల్చె లీలాగతిన్
విశ్వాధ్యక్షుఁ డితండు నీ వెఱుఁగవే - [1]వీరోత్తమగ్రామణీ. 1904

క. మారీచుఁ బాఱఁదోలి యు,దారబలుం డగుసుబాహు - దర్పోద్ధతునిన్
శూరుని నొక్కటఁ గూల్చెను, బోర నితఁడు పిన్ననాఁడ - పృథుబాణమునన్.

క. క్షణమాత్రలోనఁ గ్రూర, క్షణదాచరవరుల నోర్చి - సవనరచితర
క్షణుఁ డయినయితనికి విచ, క్షణుఁడు మునీంద్రుండు దివ్య-శరముల నొసఁగెన్.

మ. జననాథుల్ గురుబాహువీర్యసహితుల్ - సజ్యంబుగాఁ జేయఁ జా
లనిభూతేశుశరాసనంబు నవలీ-లం ద్రుంచినన్ మెచ్చి య
జ్జనకుం డాతని కిచ్చె భూమితనయన్ - సాధ్వీలలామంబు సీ
త ననూనప్రియపూర్వకంబుగ సమా-ప్తప్రస్ఫురత్సంధుఁ డై. 1907

చ. చలమున నిన్నుఁ బట్టి చెఱ-సాలను జొప్పినకార్తవీర్యుచే
తులు దునుమాడి కూల్చినసు-దుర్జయు ధూర్జటిశిష్యు భార్గవున్
బలమునఁ జీరికిం గొనక - బ్రాహ్మణుఁ డౌటను నొండు సేయఁగాఁ
దలఁపక పుణ్యలోకములు - దప్పఁగఁ జేసె నమోఘబాణుఁ డై. 1908

వ. జనకునియోగంబున నజ్జనకజాసౌమిత్రిసహితుం డై వనంబునకుం జనుదెంచి
జటాజినవల్కలధరుం డై యుండి వెండియు దండకాటవియందు. 1909

మహాస్రగ్ధర. ఘనుఁ డాజిం ద్రుంచె నత్యు-త్కటవికటబలా-క్రాంతదేవావరోధుం
గనదుగ్రోదారశూల-గ్రథితబహువిధా-కారసత్త్వానురోధున్
జనితత్రాసాత్యుదంచ-జ్జలనిధిజలద-స్ఫారనాదావరోధున్
హననప్రోద్యద్విరోధున్ - యతిమునిసురని-త్యాపరాధున్ విరాధున్. 1910

మ. అనపాయప్రథితప్రభావభుజగో-ద్యద్వాలపాశంబునన్
నిను బంధించి చతుస్సముద్రముల న-స్నిద్రస్థితిన్ ముంచి వా
లినసత్త్వంబున నొంచి వే విడిచి యా-లీఢప్రభావక్రమం
బున రూఢుం డగువాలిఁ గూల్చె జవవ-ద్దుర్భామైకబాణంబునన్. 1911

క. మానవనాథుండు జన,స్థానంబుననుండి బాహు-దర్పితుల బలా

1. వీరోత్తమాగ్రేసరుఁ.

నూనుల ఖరదూషణులం, బో నీక వధించి త్రిశిరు।పొంక మడంచెన్. 1912
తే. వాలిఁ బొలియించి కిష్కింధ।వానరేంద్రుఁ, గరుణ సుగ్రీవుఁ బట్టంబు।గట్టినట్లు
నిన్నుఁ బొలియించి యీలంక। నీతిశాలి, యగువిభీషణునకు నిచ్చు।నవ్విభుండు.
క. రామునిపరాక్రమము సంగ్రామోదగ్రతయు వివిధ।ఘనతరశస్త్ర
గ్రామకుశలతయు నెఱిఁగియు, నేమియొకో యెఱుఁగనేర।వే మనవచ్చున్.
చ. శలభగతి౯ రఘూద్వహుని।సాయకపావకహేతిరాశిలోఁ
బడఁ బడి కాల నేమిటికి। భాసురరాజ్యముతోడ సీత ని
మ్ములఁ దగ నిచ్చి సంసరణ।మోహము భోగము లెల్ల మాని కా
నల మునివృత్తి నుండుదము। నా కిది దోఁచినచొప్పు వల్లభా. 1915
క. పతితోడ ననుగమించుట, సతికిఁ బరమధర్మ మండ్రు। సజ్జనులు దగ౯
శ్రుతిచోదితాచరణములు, మతిఁ దలఁచిన నుభయలోక।మహితము లెందున్.
తే. నీవు రణమున నీల్గిన। నిక్కువంబు, నాకు నీతోడియనుగమ।నంబు లేదు
జనకువరమున మరణంబు। జరయు నన్నుఁ, జెంద వెన్నఁడు నేనేమి।సేయుదాన.
చ. సరసమనోరథాధిగమ।శాలి విభీషణుభార్య యైనయా
సరమయు రాముపత్ని యగు।జానకియుం దగఁ జెప్పకృత్యముల్
పరువడిఁ జేయఁగా వలయుఁ। బన్నుగ నోప ననంగ రాదు కిం
కరిగతి నుండఁ బా లయితిఁ। గర్మఫలంబులు దప్పిపోవునే. 1918
వ. అనిన విని నిశాచరవల్లభుండు నిజవల్లభ నూరార్చి యి ట్లనియె. 1919
చ. అనుజుల భృత్యులం బ్రియుల। నాత్మజులం దగునట్టిమంత్రుల౯
మునుకొని [1]యుద్ధరంగమున। ముందటఁ జావఁగఁ ద్రోచి పుచ్చి యే
మని సుఖవృత్తి గోరెద ని।రర్గళవిక్రమసాహసంబుపెం
పున రఘురాముతోఁ దొడరి। పోరెదఁ గూల్చెద నొండెఁ జచ్చెదన్. 1920
క. శతమన్యుప్రభృతిహరి, త్పతివిజయప్రథితబాహు।బలగర్వితు మ
త్సుతు నింద్రజిత్తుఁ జంపిం, చితి నా కేమిటికి బ్రదుకు। చింతింపంగన్. 1921
మ. సురవిద్యాధరకిన్నరోరగవర।స్తోమంబుల౯ గెల్చి యు
ద్ధురత౯ సన్మునుల౯ వధించి సుమహా।దోషాతిరేకంబునం
బరకాంతావలిఁ బట్టితెచ్చి యెపుడుం। బాపంబు గావించునే
వెరవార౯ ముని నైన నవ్వరి రణో।ర్వి౯ భీతి నా కేటికిన్. 1922
క. నీ వేల నాకు నశ్వర, జీవం బది యేల భోగ।సిద్ధులు నీలం
కావాస మేల నిశ్చయ, భావితనాశాంగ మేల। పంకజవదనా. 1923
సీ. జంభారిదోస్స్తంభ।దంభోళిఘాతంబు, దహనుబాహాశక్తి।తాడనంబు
దండధరోద్దండ।దండనిపాతంబు, దైత్యేంద్రఖడ్గవి।దారణంబుఁ

1. 'యుద్ధశాహితుల ముందట. అ. ప్ర.

బాణహస్తోదగ్రపాశబంధంబు సమీరణకేతనప్రేరణంబు
యక్షనాయకగదావిక్షేపణంబును, హరుశూలహతి నోర్చి యడరు నేను
నన్నుఁ గావు మనుచు నరు నెట్లు వేఁడుదుఁ, దెచ్చినట్టిసీత నిచ్చు టెట్లు
భరితచంద్రహాసబలము గల్గుచునుండ, నింతదీనవృత్తి యేల నాకు. 1924

క. పరమార్థ మొకటి చెప్పెద, నిరపాయపదైకలబ్ధి నిశ్చితమహిమో
త్తర మైనపొందు పడయఁగ, నరుడుగ నాకిరవు గలిగె నంబుజవదనా. 1925

చ. ఎఱుఁగుదుఁ బద్మబాంధవకులేశుఁడు పంకజనాభుఁ డౌట యే
నెఱుఁగుదు మున్న యిందిర మహీసుత యై తనరారుసీతగా
నెఱుఁగుదు నాకు రాఘవమహీశునిచేతివధక్రమంబు ని
ల్లెఱిఁగియు ముక్తిఁ బొందఁగ నభీష్టము గల్గుట నింత చేసితిన్. 1926

చ. ధరణితలేశదివ్యశరదత్తసుదుర్లభముక్తికామినీ
పరిణయమంగళోత్సవము భాగ్యమునం జనుదెంచెఁ గాన య
త్యురుతర మైనయాశుభముహూర్తము తప్పక యుండ నేఁగి నే
నిరతిశయానుభావపదనిశ్చలసుస్థితిఁ బొంది యుండెదన్. 1927

చ. అమితబలుండు రాఘవుఁడు యాజకుఁ డై నఁ దదస్త్రవహ్నిసా
క్ష్యమున మదీయసాంద్రతరకాండశతాహుతు లొప్ప వేల్చి మో
దమునను ముక్తికాంత నిరతంబుగ మంగళలీలఁ బెండ్లి యై
విమలతదీయభోగపదవిశ్రుతసౌఖ్యనిరూఢిఁ బొందెదన్. 1928

వ. అని సమరసన్నాహవ్యగ్రాయమానచిత్తాభినివేశసంపాదితమోక్షసుఖలీలానుభవ
లాలసుం డై కదలిపోవ సమకట్టి మందోదరిం జూచి మఱియు ని ట్లనియె.

సీ. కరిరాజుతోఁ బాయు కరిణిచందంబున, గురుమరాళము లేని సరసిఁబోలె
సుభగభృంగము లేని చూతమంజరి క్రియ, మిహిరుతోఁ బాయుపద్మిని యనంగ
వరవసంతుఁడు లేని [1]వనలక్ష్మికై వడి, [2]ధృతిఁ దరువును బాయుతీఁగ యనఁగ
హిమధాముఁ జూడని కుముదినిచాడ్పునఁ, బ్రద్యుమ్నుఁ బాసిన రతి యనంగఁ
దోయజానన నీవు నాతోడఁ బాసి, పుణ్యమంగళచేష్టితస్ఫురణ దక్కి
యుచితసౌభాగ్యహీనవై యుండు మసిన, నువిద సిగ్గున నూరక యుండె నపుడు.

—రావణుఁడు యుద్ధమునకు వెడలుట.—

వ. తదనంతరంబ నిజసహచరి వీడ్కొని చరణవిన్యాసంబున ధరణి గ్రక్కదల నుద
గ్రప్రత్యగ్రమహాగ్రహంబున దురవలోకుం డై బహిరాస్థానసదనాంతరవిన్యస్తమ
హోచ్చతరమణిహేమమయసింహాసనాసీనుం డై రోహిణశైలోపరిగతకాలజీ
మూతంబు ననుకరించుచు గర్జావిభ్రమంబుగా ప్రస్థానభేరి వ్రేయ నాజ్ఞాపింపఁ
దదనంతరంబ. 1931

1. వనరాజికై వడి. 2. ద్రుమముతోఁ బాసినతీఁగఁ బోలి.

సీ. రోదసీకుహరంబు § మేదురం బై యుండ, దిగ్గజశ్రేణియు § మ్రొగ్గతిలఁగ
ధారుణీచక్రంబు § తల్లడ మందంగఁ, బృథుగోత్రశైలముల్ § పెల్లగిల్ల
సప్తార్ణవంబులు § సరవితో ఘూర్ణిల్ల, దినమణి గతి తప్పి § తిరుగఁబడఁగఁ
గొనకొని సురకోటి§గుండెలు పగులంగ, శేషాహివీనులు § చెవుడుపడఁగఁ
నగలి బ్రహ్మాండభాండంబు§పగిలెననఁగఁ, బ్రళయరుద్రుండు వాయించు§పటహమనఁగఁ
బిడుగులొక్కట వడిమ్రోయు§పెల్లుదోఁప, భీషణంబుగఁ బ్రస్థాన§భేరి మ్రోసె.

మ. సమరోల్లాసకుతూహలాదరసమం§చద్విక్రమాడంబరా
సమరోషజ్వలనస్ఫులింగలహరీ§సంఛన్నదిగ్భాగుఁ డై
యమరోత్సాహము దక్క నుద్ధతమహా§హంకారగర్జారవ
క్రమరోచిష్ణుఁడు జిష్ణుఁ దుష్ణకిరణ§భ్రాజిష్ణుతేజంబునన్. 1933

మ. స్ఫురదుద్యద్ధళమస్తకార్పితఖరాం§శుప్రఖ్యసన్మౌలిబం
ధురుఁ డై రత్నపరిష్కృతాంగదలస§ద్దోస్తంభుఁ డై దివ్యభా
స్వరకర్ణాభరణాఢ్యుఁ డై రుచివిరా§జత్తారతారావలీ
తరళోదంచితతారహారధరుఁ డై § దైత్యేంద్రుఁ డొప్పెం గడున్. 1934

చ. హరి మొదలైనదిక్పతుల§యాకృతులం దనరారి యున్నయా
బిరుదులఁ గ్రాలుపెండియముఁ § బెం పగురత్నమయూఖచారునూ
పురమును వామపాదమునఁ § బొల్పు వహింపఁగ సాంధ్యవారిదాం
బరములు దాల్చె రావణుఁడు § భాస్వదుదారతరప్రతాపుఁ డై. 1935

వ. చంద్రహాస ప్రాసతోమరఖడ్గభిండివాలశరాసనముసలముద్గరగదాపరిఘపట్టిసశూలపరశుకఠారగోణచక్రాదిప్రహరణసమేతబాహుదండంబులు దేజరిల్లఁ దివిరి షోడశచక్రసంఘటితంబును బటుతరకోటిద్వయఘంటాకలితంబును భల్లూకచర్మవర్మసమాచ్ఛాదితపవనజవనతురంగసహస్రవాహ్యమానంబును గాలకేతునమాఖ్యాకసూతనియమితంబును రాహుశిరశ్చిహ్నితకేతనత్రయవిరాజమానంబును నగుమహారథంబు వైకుంఠరథారోహణంబు సేయువడువున నారోహించి రాకానిశాకరమండలోపమానమహనీయాతపవారణదశకంబు దనరంగమలగర్భవాహనమరాళవిలాసాపహాసిప్రకీర్ణకంబులు వెలయ భేరీపటహఢక్కామృదంగకాహళశంఖనినాదంబు లులియఁ గరటిఘటాఘోటకకోటిరథస్తోమపదాతివరసహస్రంబులతో వెడలునవసరంబున. 1936

మ. కదనోత్సాహరసంబు వెల్లివిరియం§గా నట్టహాసస్ఫుర
ద్వదనోదగ్రమయూఖవేల్లితమహా§దంష్ట్రాకరాళీభవ
ద్వదనోత్తాలవినిర్యదుగ్రదహన§జ్వాలాపరీతాభుఁ డై
కదలెన్ వీరుఁడు ఖడ్గరోముఁడు సమ§గ్రప్రాభవవ్యగ్రతన్. 1937

శా. అభ్రాంతాహిమధామధాముఁడు యుగాం§తాబ్ధిస్వనత్కార్ముకా

దభ్రాహీనభుజాతిభీముఁడు సముద్యద్రత్నభూషాసమా
హాభ్రాజిష్ణుఁడు [1]జిష్ణుఁ డూర్జితబలాహంకారఘోరుండు జ
న్యాభ్రాంతాత్ముఁడు సర్వరోముఁ డసమానారంభుఁ డై యేఁగెఁ దాన్. 1938

చ. కదలె ననూనవేగరథకాంచనకేతనకాంతిజాలముల్
చదలఁ గ్రమంబుతోఁ బొదల సజ్యశరాసనరత్నహస్తుఁ డై
యుదితతటిన్మహేంద్రధనురూర్జితమేఘముఁబోలె వీరవై
రిదళనకౌతుకం బొదవ వృశ్చికరోముఁడు గర్జితోగ్రుఁ డై. 1939

ఉ. మండలితోగ్రచాపరుచిమండలనిర్గతసాయకప్రభా
మండలచండసత్త్వుఁ డభిమానధనుండు సువర్ణవిస్ఫుర
త్కుండలమండితుండు పటుదోర్బలశాలి లయోత్థితాగ్నివ
ర్ణుం డగునగ్నివర్ణుఁడు వినోదగతిం గదలెన్ ససైన్యుఁ డై. 1940

క. హరిసైన్యకాననంబుల, దరికొని కాల్పంగ వచ్చుదహనములగతిన్
వరశస్త్రార్చులు గ్రాలఁగ, నరుదెంచి రుదగ్రు లై నిశాటులు పెలుచన్. 1941

క. తరుచరులుఁ దరులు గిరులును, గురుభూధరశృంగతతులుఁ గొని రణకేళిం
బరిణతమతు లయి తాఁకిరి, ధరణిపరాగంబు లెగసి తరణిం గప్పెన్. 1942

క. కోలాహలంబు లొప్పఁ గ, రాళగదాకుంతశితపరశ్వథపరిఘా
భీలకరవాలభీషణు, లై లీలం బొడిచి రసురు లాకపికోటిన్. 1943

సీ. మదసత్త్వరణకర్మమహితమహోత్తుంగ,కుంజరేంద్రముల డీకొలిపికొలిపి
ఖురకోటిపాటితక్షోణితలోద్ధత,ప్రథితాశ్వవరములఁ బఱపి పఱపి
రవిరథాతిశయాళురథనేమినిస్వనో,ద్ధురశతాంగంబులఁ దోలి తోలి
హర్యక్షదుస్సహశౌర్యగుణాకల్ప,ఘనపదాతులఁ బయిఁ జొనిపి చొనిపి
దైత్యనాథులు నలువురు దర్ప మెసఁగ
దిశలుఁ జదలును దూపుల దీటుకొనఁగఁ
గ్రమముతోడుత సింహనాదములు బెరయ
భూరిజవమునఁ గపులతోఁ బోరి రెలమి. 1944

సీ. కలితలీలాకందుకక్రీడనక్రియ, వరమహీధ్రము లెత్తి వైచి వైచి
తర్జించి ఘనకశాతాడనస్థితి మహా, వృక్షజాతంబుల వ్రేసి వ్రేసి
కులిశసమాఘాతఘోరారిదుస్సహ,కూర్పరహతులను గూల్చి కూల్చి
నిష్ఠురనారాచనిశితోగ్రచటులదు,ర్వారనఖంబుల వ్రచ్చి వ్రచ్చి
యార్పు లొదవ సమితినేర్పులు మెఱయుచు
బలముఁ గినుకతోడి చలము మిగులఁ
గపులు పోరి రమరరిపులు భీతిల్లంగ

---
1. దూధవిక్రమబలా.

నఱిమి తోడుతోడఁ ƒ దఱిమికొనుచు. 1945

వ. అసిగదాప్రాసతోమరభిండివాల ముసలముద్గరపరిఘపట్టిసపరశుశూలచక్రశరంబు
లు ప్రయోగించి నొంచియుఁ ద్రుంచియుఁ జించియు వ్రచ్చియు గ్రుచ్చియు వ్రే
సియు నేసియుఁ దలలుదునిమియుఁ గరంబులునఱకియుఁ జరణంబులుద్రెంచియుఁ
దొడలు నలంచియు నురంబులు భేదించియు నుదరంబులు చీరియుఁ బ్రక్కలు వ్ర
క్కలునేసియు నుదగ్రు లగుయాతుధానులపయిం గవిసి మర్కటులును నగంబు
లు గురియించుచు గిరిశృంగంబులు వైచుచు నరదంబులకు లంఘించి బిరుదులు
సెలంగ రథసారథిరథ్యంబు లొక్కటఁ జదియ మోఁదుచు నుప్పరవీదికి దెప్ప
రంబుగా నెగసి నతురంగు లై నరాహుతులు సమయఁ గుప్పించి యుఱుకుచు నర
వాయిగొనక యాధోరణనివహంబుతోన రణపరిణతవారణంబులు సమంబు
గాఁ జదియఁ గొండలు వైచుచు నదల్చి కదల్చి తరునివహంబులం బదాతుల
యుక్కు స్రుక్కించుచు నరదం బరదంబుతోడ వీచివైచి తెగటార్చుచు నేనుంగు
నేనుంగుతో వైచి పీనుంగు గావించుచు ఘోటకంబుఁ బట్టి యన్యఘోటకంబు
తోఁ దాటించి కారించుచు సుభటుం బటురయంబునం బట్టి యితరసుభటుతోఁ
జఱచి వధించుచుఁ గఱచియుఁ జఱచియుఁ బొడిచియు నొడిచియు నిట్లనేకప్ర
కారంబులం బోరు సల్పుచు మఱియును. 1946

చ. ఉరుతరముష్టిఘాతముల ƒ నుగ్రనఖంబుల నోలి దైత్యులం
బొరిఁబొరిఁ గూలఁగాఁ బొడిచి ƒ పొంకము దక్కఁగఁ జీరి తన్ని వి
స్ఫురదురువాలపాశములఁ ƒ జుట్టి వెసన్ దివి వీచివైచి ని
ష్ఠురరదనంబులం గఱచి ƒ శుంభదుదగ్రతఁ బేర్చి వానరుల్. 1947

చ. కడిమిమెయిన్ నిశాచరుల ƒ గ్రక్కున మింటికి వీచి వైచినం
బిడుగులుఁబోలె నుద్దవిడి ƒ బెట్టిదు లై పొలియింపఁ బూని పైఁ
బడఁ జనుదేరఁ జూచి పటుƒబాహుబలంబునఁ బేర్చి యార్చుచుం
బిడికిటిపాలు సేసి యతిƒభీమముగా సమయించి రత్తఱిన్. 1948

సీ. ముదితవానరఘనƒముష్టిఘాతంబున, నొఱలుచుఁ బడి కూలుƒనురుగజములు
దీప్రకపీంద్రతƒలప్రహారంబులఁ, గొలఁది మీఱఁగ వ్రాలుƒఘోటకములుఁ
గుపితహరిక్షిప్తƒకుధరపాతంబుల, నఱిమురి యైనశƒతాంగగణము
నుద్ధతశాఖామృƒగోద్ధూతతరుహతిఁ, దల లొగిఁ జదియుపƒదాతిచయముఁ
గలిగియుండియుఁ దఱుఁగనిƒకడఁకఁ బెరుఁగ,నమరకుతుకము మనమునƒనందడింప
భూపరాగంబు నభమునఁ ƒ బొదలి నెరయ, భూపరాగంబుసైఁపకƒయేపు రేఁగి.

క. దానవులు గవిసి యురవడి, వానరులన్ లెక్కగొనక ƒ వరతరనిశితా
నూనవివిధాస్త్రసంహతి, నోనాటఁగ నేసి రతివిƒనోదస్థితితోన్. 1950

ఆ. మస్తకములు చిదిమిƒహస్తముల్ దునుమాడి, పదయుగములునఱకిƒప్రక్కలొలి

ప్రక్కలించి మేను చెక్కి వక్షస్స్థలి, పటుతరాస్త్రతతులఁ బగులనేసి. 1951

వ. రక్కసులు భీమతరంబుగాఁ బోరునవసరంబున, 1952

ఉ. దానవభూషణాయుధశతప్రతిబింబితచారుబింబుఁడై
మానుగ నుష్ణరోచి నిజమండలభేదవిశంకమానుఁడై
మానుపఁ బూని వచ్చుక్రియ మంజుసముద్ధతరోపరోధనం
స్థానవిశేషసంపద నుదంచితుఁడై తనరారె నంతయున్. 1953

ఉ. వానరదానవాశ్వరథవారణధూతవసుంధరాతలా
లూనపరాగ మంబుదములో యన మింటికిఁ బోయి పోయి సో
పానపరంపరారుచిరభంగులభంగి సుయోధనిర్జరీ
యానసమాగతంబులకు నాయితమై విలసిల్లె నత్తఱిన్. 1954

ఉ. లోలనిశాటసాయకవిలూనములై సముదగ్రహుంక్రియా
భీలత నొప్పి యుత్థితకపిప్రకరస్ఫురదుత్తమాంగముల్
లాలితలీలతోఁ ద్రిదశులం గలయం జనుదివ్యమూర్తులం
బోలఁగ వేడ్కతో ననుపఁ బోవువిధంబున నుండెఁ జూడఁగన్. 1955

ఉ. భీకరవానరాధిపవిభిన్నతురంగమతంగజానురా
నీకము లూర్జితాస్త్రమయనిర్గతదుర్గమవార్ధిలోన ను
త్సేకము దక్కటక్ మునిఁగి తేలుచు నొప్పెఁ బయోధిఖేలనా
స్తోకసముద్యమన్మకరదుష్టభుజంగఝషంబులో యనన్. 1956

సీ. పెడకేల నొప్పించి పిడికిళ్లఁ దాడించి, పార్ష్ణిఘాతంబుల బడలువఱిచి
గిరులు పైఁ బడవైచి తరువులఁ బడమోఁది, దంతవ్రజంబులఁ దఱిమి కఱచి
మోఁచేతులను నొంచి మోఁకాళ్ల గట్టించి, కఠినతలంబులఁ గదిసి చఱచి
కచరుహంబులఁ జీరి చరణాగ్రములఁ దాఁచి, పటువాలనిహతుల భంగపఱిచి
బిట్టు మీఁది కెగసి నెట్టన నార్చుచు, నశనులో యనంగ నసురవరుల
శిరముతోన మేను చిదిసిపోవఁగ నుబ్బి, యుఱికి చంపి రిట్టు లుఱక కపులు.

శా. తుండాగ్రంబులఁ బట్టి మత్తకరులన్ దోర్గర్వమేపార ను
ద్దండప్రాభవలీలఁ ద్రిప్పి వడితో ధాత్రీస్థలిన్ వ్రేసి యు
చ్చండప్రస్ఫుటవిక్రమంబున నుదంచత్స్యందనానీకినీ
తండంబుల్ వడి నుగ్గుసేసిరి కపుల్ దైత్యాంతకృచ్ఛౌర్యులై. 1958

క. హరిదళితకరటికుంభో,త్కరనిఃసృతతారమౌక్తికము లెగయుచు నం
వరణాగతసురకాంతా,గురుకుచకుంభములమీఁద గొనకొని పడియెన్. 1959

చ. చటులమహాశనిప్రతిమచండిమధామములై చలద్విశం
కటవిలయాగ్నిహేతితతికల్పములై మిహిరాంశుమండలో

కూటరుచిరంబు లై పరఁగి దానవయూథశిలీముఖంబు లొ
క్కట వడితో బలీముఖులగాత్రము లుచ్చి పగిల్చె ధారుణిన్. 1960

మ. కలహోదంచితకీశముక్తవిపులగ్రావంబు లేతెంచుచో
బలవద్విక్రము లైనదానవులు శుంభన్ముష్టిసంతాడనం
బుల లీలాగతి నుగ్గుగాఁ బొడిచినం భూమిస్థలిం బ్రాలె ను
జ్జ్వలదంభోళిసముద్ధతాహతిగళత్సంధిక్రమం బేర్పడన్. 1961

సీ. మాతంగధారాళమదజలౌఘంబుల, భూతలంబు ననూపభూత మైనఁ
దురగసముద్ధూతఖురపుటంబుల రేణు,పటలంబు లెగసి నభంబు వొదువ
మిన్నేఱు గలఁగినమీనజాలంబులు, పరిచయస్థితి దప్పి తిరుగఁబడఁగ
నక్తంచరోదగ్రనారాచజాలంబు, పృథురజోధ్వాంతంబుఁ బెరుఁగఁజేయఁ
జేరి చలమున వానరశ్రేణి పేర్చి, కుధరకూటంబు లగములు గుప్పి గుప్పి
నిరతిశయముగ నార్పులు నింగిముట్టఁ, గుప్పగూల్చె నిశాచరకోటి నపుడు.

వ. అట్టియెడ మనోరథంబులతోన భగ్నంబు లగురథంబులును మహోత్సాహంబుల తోన పొలియుమదగజంబులును సమరవ్యగ్రతలతోన సమయుజవనతురంగంబులు నుద్భటత్వంబులతోన కూలుసుభటనివహంబునుం గలిగి, కోదండంబులఖండంబులును రణమండలాగ్రపతితంబు లగుమండలాగ్రంబులును శోణితపంకఘనంబు లగునపఘనంబులును బరశుభాంగప్రచ్ఛన్నంబు లగుపరశువులును దీప్రాసంబు లగుప్రాసంబులును గులగులలై పడుకిరీటంబులును డొల్లుతలలును బగులువఱంబులును దునియుచరణంబులును జెదరుమాంసరాసులును గుప్పలుగొనుమెదళ్లును బ్రోవు లగుప్రేవులును దునుక లగుపునుకలును జొత్తిల్లునెత్తురులును సంధిభగ్నంబులగు నెమ్ములునుగలిగి, యొక్కొక్కయెడ నిలిచిననిలువున నిష్క్రాంతజీవు లయి ప్రతిభటులకుం బ్రతిఘటించుక్రియ భయానకరసంబు దొలఁకాడఁ [1]బొలుచువారును, సముత్పాటితశిరస్కు లయ్యుం బూర్వపరిచయవశంబున సమరసన్నద్ధు లగువారును, భ్రుకుటికుటిలంబులును విలూనంబులు నగునన్యోన్యమూర్ధంబులఁ గరంబుల నవలంబించి యస్తవ్యస్తంబుగాఁ బూర్వప్రదేశంబున నునుచువారును నాడుకబంధంబులునై యొప్పి, మేదంబు లాస్వాదించిమాంసంబులు నవిచూర్చి యస్థిగతంబు లగుమజ్జలు పీల్చి రక్తంబులు గ్రోలి బాలకులఁ దనిపి జల్లుఁబోరాడుచు నీఁదుచుఁ దేలుచుమునుఁగుచు నొండొడలఁబొడచూపుచుం దమ వారలఁ బిలిచి మూఁకలు [2]గట్టుచు నాపానంబులు సలుపుచు దానవవానగుల ఫాలపట్టంబుల నున్నపరాక్రమాద్యుపన్యాసంబులు గలయకురపంక్తులు సదివి మెచ్చుపిశాచబేతాళడాకినీభూతకోటిచేతం బూరితం బయి యరణ్యంబునుం బోలె నుద్దండపుండరీకసనాథం బై హేమకూటంబునుంబోలె సంస్థితానేకగంధ

1. నిలుచువారును. 2 గట్టి యుపాయనంబులు సలుపుచు.

ర్వ్యాకలితం బై వసంతమాసంబునుంబోలె వికీర్ణశిలీముఖం బై వర్షానమయంబు
నుంబోలెఁ గలుషకీలాలప్రవాహోపేతం బై నభోభాగంబునుంబోలె నుద్దామ
సహస్రకరాధిష్ఠానం బై శరత్సమయంబునుంబోలె శరాసనవిభ్రాజమానం బై
సముద్రంబునుంబోలె ననేకవాహినీసమాకులం బై వియత్తలంబునుంబోలె
దృశ్యచిత్రాభరణాభిరామం బై పాతాళంబునుంబోలె మహాహేయాన్వితం బై
రుద్రవిలసితంబునుంబోలె నిహతగజాసురం బై యాసంగ్రామంబు ఘోరం
బయి ప్రవర్తించె మఱియును. 1963

సీ. రథయానపాత్రంబు § పృథుచక్రకమఠంబు, శవమకరంబును § శయభుజంగ
మురుతరచామరోత్క § రఫేనవితతి తు,రంగతరంగంబు § రాజదస్త్ర
బడబాగ్నిదుర్గంబు § బహురత్నసహితంబు, సంభ్రమావర్తంబు § సామజాద్రి
కలితంబు డాకినీ § గణహాసఘోషంబు, సాంద్రశోణితపూర § సలిలమయము
నగుచు నబ్ధిఁబోలె § నతిదుస్తరంబు న,గాధతరము దుర్వి § గాహ మంత
రహితపార ముదిత § రసవాహినీకంబు, దుర్నిరీక్ష్యగతి ను § దీర్ణ మయ్యె. 1964

ఉ. ఆసమయంబునందుఁ బవ § నాత్మజుఁ డంతకుఁ బోలి రాక్షస
త్రాసకరాట్టహాసమున § దారుణుఁ డై సురసిద్ధకిన్నరో
ల్లాసము నివ్వటిల్ల నతి § లాఘవలంఘనవిక్రమక్రియా
భ్యాసవిశేష మొప్పఁగ ర § యంబున నయ్యసిరోముఁ దాఁకినన్. 1965

—ఖడ్గరోముఁడు హనుమంతునిచేఁ జచ్చుట.—

చ. అతనికి దైత్యుఁ డిట్లనియె § నందుల కెక్కడి కేఁగె దీవు ని
ర్జితహరి నైన నన్ను [1]ననిఁ § జేరఁగ శూలికి నైన శక్యమే
దితిజులఁ జంపినట్టిపగ § దీర్చెద నిన్ బొలియించి భూతసం
తతి దనియంగ సద్బలివి § ధానము సల్పెదఁ గీర్తి నిల్పెదన్. 1966

మ. అనిసం గోపదవానలంబు ఘనదై § త్యాభాషితాజ్యార్పణం
బున నత్యంతముఁ దేజరిల్ల నసుహృ § ద్దూర్భాజవజ్రోత్పాటనం
బు నుదగ్రం బగుశౌర్యమారుతమునం § బొల్పొంది నిర్ఘాతఘో
రనినాదంబున వానిమీఁది కుఱికెన్ § రౌద్రాతిరేకంబునన్. 1967

క. కరవాలము లగునత్తం,చరరోమములందు మునిఁగి § చలశోణితని
ర్ఝరధార లొలుక మూర్ఛా,పరవశుఁ డై తెలిసి యంతఁ § బావని కడఁకన్.

క. రోమాసినిర్గతుం డై, యామారుతసూతి సింహి § కాత్మజసుమహా
భీమాననంబు వెడలున,భోమణిక్రియ నొప్పె నుదిత § భూరిద్యుతి యై. 1969

మ. కులగోత్రోపమశైల మెత్తి గమనో § గ్రుం డై హనూమంతుఁ డా
ఖలనక్తంచరుమీఁద వైవ వడితో § ఖండించె వాఁ డుగ్రరో

---

1. వరిఁ జెందఁగ.

మలసత్ఖడ్గసముద్ధతాహతుల భీమప్రాభవం బేర్పడన్
బలభిద్భేదనశక్తియుక్తుఁడు దురాపస్ఫూర్తినిర్వాహుఁడై. 1970

మ. వెస ఖండించు నదల్చుఁ ద్రుంచుఁ జఱచున్ వ్రేయున్ పడిం జీరు నీ
రసతో నొంచుఁ బరాభవించుఁ గలఁచున్ రౌద్రంబుతోఁ దాఁకు వె
క్కసపాటొందఁగ వ్రచ్చుఁ జించుఁ బొడుచుం గారించుఁ దూలించు రూ
పుసెడం జేయు నలంచు గ్రుచ్చుఁ జిదుముం బో నీక కీశావలిన్. 1971

చ. మఱియును దానవుండు హనుమంతు మహోద్భటవృత్తిఁ దాఁకి పై
కుఱికి తనూరుహాసిహతి నొంచుచు బిట్టుగఁ గౌఁగిలించి క్రి
క్కిఱిసినపోటులన్ మిగులఁ గీడ్పడ నెత్తురు గ్రమ్మఁ జేసి యి
ద్దఱు నవలీలఁ బోరి రతిదర్పితులై సమరోత్సవంబుతోన్. 1972

ఆ. అనిలతనయుఁ డంత నాగ్రహోదగ్రుఁడై, యెలమిఁ బెద్దకొండ యెత్తి తెచ్చి
దైత్యుమీఁద వైచె దానవ వాఁడును, జమునిప్రోలు చూడఁ జనియె నపుడు.

మ. అటఁ గాలాహినికాశరోమములతో నాసర్పరోముండు ప్ర
కటనత్వంబున వానరప్రతతులం గారింపఁగాఁ జూచి యు
ద్భటవేగంబున నంగదుండు విజయస్తంభంబు నాఁ జాలి యు
త్కటసత్త్వం బగుబాహుదండమున నాదైత్యేశ్వరున్ వ్రేసినన్. 1974

—❀ సర్పరోమవృశ్చికరోములయుద్ధము. ❀—

మ. వికటోద్దీప్తతనూరుహాహివదనావిర్భూతఘోలద్విష
ప్రకరాగ్నుల్ వడిఁ జుట్టుముట్టి చగలం బర్వంగ రోషించి ద
ర్పకరాళుం డగునంగదుం బొదివి శుంభద్వేగుఁడై వ్రేసె ను
త్సుకులై దైత్యులు మెచ్చి చూడఁ బ్లవగక్షోభంబు గావించుచున్. 1975

మ. అది సైరింపక వాలినందనుఁ డమోఘారంభసంరంభుఁడై
మదిఁ గోపం బొదవంగ దానవశిరోమధ్యంబు ముష్టిస్ఫుర
ద్భిదురాపాతమునం బగిల్చి విజయోద్రేకంబునం గూల్చె నే
ర్పొదవం ద్రొక్కి శిరంబు [1]ద్రుంచె జలదానూనోల్లసద్ధ్వానుఁడై. 1976

ఉ. వృశ్చికరోముఁ డంతఁ బరిపీతదురాపవిషాగ్నివిస్ఫుర
ద్వృశ్చికరోముఁడై భయదవేషమునం గపిరాజసేనలన్
నిశ్చలవృత్తి నొంచి యతినిష్ఠురశూరతఁ దాఁకి తాఁకి తే
జశ్చటులాత్ముఁడై పఱపెఁ జండభుజాయుధదుర్నిరీక్ష్యుఁడై. 1977

క. నీలుండు సాంబుతోయద,నీలుఁడు గోపించి యామినీచరుతోడం
గేళీగతిఁ దలపడియెను, వ్యాళేంద్రముఁ గవియునాగవైరియుఁబోలెన్. 1978

క. దుస్సహతరరోషోత్కర, నిస్సరదురుగరళవహ్నినిష్ఠురగతిచేఁ

---

1 నూనోల్లసద్ధ్వానుఁడై.

దుస్సహుఁ డై వడిఁ బోరెను, దుస్సాధుం డైన నీలుతోఁ బటుశక్తిన్. 1979

తే. తఱిమి నీలుండు వైచిన తరువు విఱిచి, దానవేశుండు ఘనచేతిదళము మెఱసి
యడరువానరుఁ బిడికిటఁ బొడిచె నతఁడు, గినుక మిక్కిలి తొడరిన మనసుతోడ.

మ. అవలీలం గరువమ్మెయిం బెఱికి క్రవ్యాదాధముం జేరి య
ద్దివిజుల్ సంతస మంది చూడఁగ భయాంధీభూతు లై రక్కసుల్
భువి నిశ్చేష్టత నుండ భూతనివహంబుల్ సంభ్రమింపంగ ను
ద్దవడిం ద్రిప్పి యదల్చి వ్రేయఁ బడియెన్ దైత్యుండు వీతాసుఁ డై. 1981

వ. తదనంతరంబ. 1982

సీ. కల్పావసాననిష్కాంతమహావహ్ని, దానవరూపంబు దాల్చెనొక్కొ
జగములన్నియు వేడ్కఁ జవిచూడ వచ్చిన, జలపాయి యైన కృశానుఁడొక్కొ
విశ్వేశుఫాలంబు వెడలి యేతెంచిన, దర్పకాంతకుఁ డైన దహనుఁడొక్కొ
దశకంధరోత్కృష్టదారుణక్రోధాగ్ని, పరిణామగుణపరిపాకమొక్కొ
యనఁగ రోదోంతరం బెల్లఁ గనదుగాత్ర, నిర్గతార్చు లుదగ్రత నిండి పర్వ
హరికులాటవి గాల్పంగ నాగ్రహించి, యగ్నివర్ణుండు చనుదెంచె నార్పులొదవ.

వ. ద్వాదశచండకరమండలంబు లైక్యం బొందినగతి నైరమ్మకసహస్రంబు లేకీభావంబు నధిగమించుకరణి సర్వతేజంబుల యద్వైతంబు క్రియ వచ్చుచున్న నిశాటుం గనుంగొని కుంభకర్ణశైలాశని యగు రఘువీరుండు వీఁ డెవ్వండు వీని పే రేమి దశాననునాజ్ఞ దహనుం డరుగుదెంచుచున్నవాఁడో యని తన్నడిగిన విభీషణుం డి ట్లనియె. 1984

శా. స్ఫారాగ్నిప్రతిమాంగకీలములచే శైలంబులం గాల్చుచూ
యారంభైకసహాయుఁ డిద్ధసమరవ్యాపారదక్షుండు దు
ర్వారోదంచితబాహువీర్యుఁడు సుపర్వద్వేషిసేనావలీ
వీరాగ్రేసరుఁ డగ్నివర్ణుఁ డితఁ డుర్వీనాథచూడామణీ. 1985

వ. అనువసరంబున వాఁడు ప్రచండక్ష్వేళానాదంబు సెలంగఁ గపులమనంబుల దిగులు చొరంగఁ జటులనిశ్వాససమీరణసంధుక్షితనిజాంగదహనప్రభామండలుం డై కర్ణాంతోపసర్పదుదీర్ణకార్ముకమౌర్వీఘోషంబున సురలమనంబులు గలంగ సావలేపాట్టహాసపురస్సరవీరాలాపంబుల నమ్మేటిమగండు రామునకుం గినుక పొడమ ధరణీకంపంబుగా నరదంబు వఱపి యతిరయంబునం బఱతెంచి యెదిర్చె.

—అగ్నివర్ణుఁడు రామునితో యుద్ధముచేసి కూలుట.—

ఉ. వాఁడు నిమేషమాత్రమున వజ్రకఠోరతరంబు లైనక్రూ
ర్వాఁడిశరంబు లేసియు నవక్రపరాక్రమలీలఁ జూపుచుం
బోఁడిమియున్ రణోద్ధతియుఁ బొంపిరిపోవఁగ భూమిభర్తకు
న్వేఁడిమి చూపె నంతయును నెమ్మన మచ్చెరువందునట్లుగాన్. 1987

ఉ. రాముఁ డుదగ్రభల్లమున రాక్షసువి ల్లునుమాడ వాఁడు సం
గ్రామకలావిచక్షణుఁడు ఖడ్గము దాల్చి యదల్చి వచ్చినన్
భూమివిభుండు దాని వడిఁ బోల్పుగఁ జూర్ణముసేయ వాఁడు దా
భీమగదాకరాళుఁ డయి పేర్చి కృతాంతుఁడపోలె నెంతయున్. 1988

చ. కుటిలమహోర్జితత్వమునకున్ రణవిక్రమరూఢశక్తికిం
బటుతరసాధనప్రవణభాసురయుక్తికి సాగ్రహోక్తికిం
జటులతరప్రతాపయుతసాహసరక్తికి మెచ్చి రాముఁ డు
త్కటగతి వారుణాస్త్రము సదర్పముగాఁ దొడిగెన్ నిశాటుపై. 1989

చ. జలదము లుప్పతిల్లఁగ విశంకటకోటితటిల్లతాసమా
కులితదిగంతరాళ మయి ఘోరతరాశను లోలిఁ గ్రాలఁగాఁ
జెలఁగుచు నగ్నిరూపమునఁ జెన్ను వహించునిశాటుఁ డాఁకినం
బొలు పఱి వాఁడు నంతఁ దెగి పోయె సురారులు దల్లడిల్లఁగన్. 1990

చ. ప్రణుతమహాప్రభావజితభానుకృశానుఁడు బాహువిక్రమ
ప్రణమితలోకపాలకుఁడు బంధురదిగ్గజదంతఘట్టన
వ్రణకిణజాలదుర్జయతరస్ఫుటవక్షుఁడు ఘోరసంగరాం
గణమున నగ్నివర్ణుఁ డటు గ్రక్కున రాఘవుచేతఁ గూలినన్. 1991

సీ. విలయకాలానలావిలధూమతతిక్రియ, వికటభయానకభ్రుకుటి దనరఁ
జటులదంష్ట్రాకోటిజటిలాంశుమండలి, విపులార్కదీప్తితో వియ్యమంద
దహనకుండోపమమహాదక్షినివహంబు, క్రమమున నుల్కాశతమును నీన
దశవదనోదగ్రదంతంబు లన్యోన్యఘట్టన విస్ఫులింగములు నెఱపఁ
బ్రహ్మగర్భాండభాండంబుపగులనడువ, నంబురాసులు నేడు నొక్కంత చేయఁ
దలఁచుకైవడి దట్టించి దశముఖుండు, గినుక పెరుఁగఁగ రాముతో ననియె నిట్లు.

శా. నాసామర్థ్యము నీ వెఱుంగ వనిలో నక్తంచరశ్రేణి ను
ల్లాసం బొందఁగఁ గూల్చి నిక్కెదవు వేల్లచ్చాపనిష్క్రాంతబా
ణాసారంబున నీప్రతాపదహనవ్యాసంబు నే నార్చెదం
ద్రాసోపేతులఁ జేసెదం ద్రిదశులన్ దర్పక్రియాశాలి నై. 1993

చ. గెలిచితి నిర్జరాధిపునిఁ గీడ్వడఁ జేసితి జాతవేదునిం
గలఁచితి నాపరేతవిభు గ్రక్కున నొంచితిఁ గోణపేశునిం
దలఁకక వ్రేసితిన్ వరుణు దట్టునఁ బట్టితి నాసదాగతిన్
బలమునఁ గొట్టితిన్ ధనదుఁ బాఱఁగఁ దోలితి వానిమిత్రునిన్. 1994

మ. బలదర్పంబుల మించి సర్వభువనప్రఖ్యాతిగా నద్రిజా
లలనుండుం బ్రమథామరాలియును లీలం గూడి యుండంగ నా
కలధౌతాచల మెత్తి బాహుపరిఘాగ్రస్తంభకూటంబులం

దు లసత్సౌధముఖంగి నిల్పితి యశ§స్తోమోపమానంబుగన్. 1995

సీ. మన్నామమంత్రంబు § మానుగా యమదూత,చటులభూతగ్రహో§చ్చాటనంబు
మత్ప్రతాపప్రౌఢి§మహిమ గంధర్వయక్షాదిక గహనదా§వానలంబు
మద్భుజావనములు § మహనీయజయలక్ష్మి, విహరించునుద్యాన§విపులతరులు
మత్కోపవేగంబు § మత్తారికులశైల, పక్షపాతనిపాత§పవివరంబు
అట్టినాలావు దలపోయు§ననువు లేక, నిఖిలరక్షణపర యగు§నీతి లేక
ఘనతరం బగుసద్వివే§కంబు లేక, పో రొనర్పంగ వచ్చితి § బుద్ధి దప్పి. 1996

చ. దురమున నూర్జితస్థితి నె§దుర్కొని తీవ్రశరప్రకాండముల్
పరువడిఁ దోడ నేసి భుజ§బంధురసత్త్వము సూపి పోరుమీ
నరవర భీతి నొందక ఘ§నం బగుమచ్ఛరకోటి దాఁకినన్
సురుఁగక బీటువోక వడి § స్రుక్కక తూలక నిల్చియుండుమీ. 1997

ఆ. ఒగి నరణ్యపథము § నొందియు ననరణ్య,పథము నొంద నేల § పార్థివేంద్ర
నీవు నాభుజముల§లో వెలుంగవె భయా,శ్రితశరణ్యు నన్నుఁ § జేరి బ్రదుకు.

వ. అనియె నయ్యవసరంబున. 1999

ఉ. మానమదాతిరేకమును § మచ్ఛరముం జలముం దలిర్ప న
ద్దానవరాజశేఖరుఁడు § తద్దయుఁ బల్మరు నిట్లు పల్కఁ జో
వీనులు సోఁకినన్ నృపతి§వీరవరేణ్యుఁడు నవ్వుఁ గిన్కయున్
మానుగ నాననాంబురుహ§మండలిఁ దోఁపఁగఁ జూచి యి ట్లనున్. 2000

ఉ. భూమనిజానుభావపరి§భూతసురాసుర నీవు సెప్పఁగా
నేమిటి కింతవాఁడ వగు § దిం దనుమానము గల్గ నేర్చునే
నీమహనీయశౌర్యమును § నీకమనీయసమగ్రధైర్యమున్
నీమహిమానుషంగమును § నేఁ బరికించి యెఱుంగుదుం జుమీ 2001

శా. వీరుం డాకృతవీర్యసూనుఁడు భుజా§విఖ్యాతశౌర్యంబునం
గారాగారమునందు ము న్నెలమిమైఁ § గాపుంచె నుద్దామన
త్స్వారాసారుఁడు వాలి వాలి సుమహా§సత్త్వుండు దుర్వారతం
వారావారములందు ముంచె [1]నిను శుంభద్విక్రమారంభుఁ డై. 2002

తే. బహుముఖంబులుబహువిధ§భాషణముల, కరయఁ గారణ మనవుడు§ననియెనంత
బహుభుజంబులుబహుతర§ప్రాజ్యసత్త్వ,మునకుఁ గానఁగవచ్చిన§మూల మనుచు.

మ. వినతానూను నెదుర్చుభోగిపగిదిన్ § వీరోగ్రహర్యక్షనా
థునిపై వచ్చుమదద్విపంబుకరణిన్ § దుర్దాంతదర్పంబున
న్మనుజాధీశు నుదగ్రతం గదిసె నా§నక్తంచరేంద్రుండు నే
పున మార్తాండునిఁ జేరురాహుపగిదిన్ § భూరిస్ఫురత్సత్త్వుఁ డై. 2004

1. శుంభద్విక్రమాడంబరుఁ.

—రామరావణుల తృతీయయుద్ధము.—

చ. రథవరనేమిఘట్టనతు।రంగఖురక్షతధూళి గ్రాలఁగాఁ
బృథివి పగిల్చి [1]బంగరపుఁ।బింజలయమ్ముల లీల నేయుచుం
గ్రథనతలాతినిష్ఠురత । రాఘవుఁ డెంతయు మెచ్చునట్లుగాఁ
బ్రథితసముద్ధతిన్ మెఱసి । రాక్షసముఖ్యుఁడు పోరె నంతయున్. 2005

మ. జలదాకారుఁడు రాఘవుండు విపుల।జ్యానాదగర్జారవా
కులితానేకకులాచలుం డయి చల।త్కోదండపాండిత్య మి
మ్ములఁ జెంపారఁగ బాణవర్షముల నం।భోజాసనాండంబు నిం
డ లసద్విక్రమ మొప్పఁగాఁ గురిసె నీ।డంబోక యాదైత్యుపైన్. 2006

చ. పటుతరసాహసుం డగునృ।పాలకుఁ డేయుశిలీముఖంబు లో
క్కటవడితోడ నేఁగి దశ।కంఠుముఖాంబుజషండమున్ సము
త్కటభుజకాననంబును ను।దంచితహృత్కమలాంతరంబుఁ బ్ర
స్ఫుటతరభంగిఁ జెండె సుర।పూగము సంతస మంది చూడఁగన్. 2007

మ. అసురాధీశ్వరుఁ డేయుబాణములు స।ర్పాకారఘోరంబులై
విసరత్తీవ్రవిషానలంబు లెగయన్ । విఖ్యాతఫూత్కారని
శ్వసితారావము భూనభోంతరముఁ బ।ర్వం జేరఁగా వచ్చి య
వ్వసుధావల్లభుపైన తేయువిశిఖ।వ్రాతంబులం దూలఁగన్. 2008

క. ఆగ్రహమున భువనత్రయ,నిగ్రహకరుఁ డైనయామి।నీచరుసుమహా
ద్విగ్రహము గాఁడ నేసెను, విగ్రహదక్షుఁడు రఘుప్ర।వీరుం డలుకన్. 2009

క. క్షుణ్ణారితూణసుషిరని,షణ్ణాస్త్రభుజంగములు । జనపతి మేనన్
షణ్ణవతిసంఖ్య నేసె వి,షణ్ణత యొదవంగ రాక్ష।సప్రభుఁ డంతన్. 2010

చ. రథగతుఁ డై తనర్చి సమ।రంబు నుదగ్రతఁ జేయురావణుం
బృథివిఁ బదాతి యై యరివి।భీషణుఁ డై యని నిల్చురాఘవుం
బృథుతరవిస్మయక్రమము । [2]పెం పొనరంగను జూచి దక్పతి

1. 'హేమమయపుంఖశరంబుల' వ్రా. ప్ర. 2. 'పొంపిరివోవఁగఁ జూచి'. వ్రా. ప్ర. ఈకవి బుకారముతోడ నుకారమునకు యతిమైత్రి పాటించినట్లు చూపట్టుచున్నది. ఈకాండము నకు 1895-వ పద్యమునఁ 'గృతకోదంచితమత్స్యమై యతఁ డతిక్రూరాత్ము నాక్రవ్యభుక్పతి' అని యున్నది. 'అతిక్రూరాత్ము' ననుటను 'అతిక్లేశాత్ము' నని పండితులు దిద్దిరి. 1980-వ సీసమున 'వరవ సంతుఁడు లేనివనలక్ష్మికై వడి, ద్రుమములతోఁ బాసినతీఁగఁ బోలి' అని యున్నది 'ధృతిఁ దరు వును బాయుతీఁగ యనఁగ' నని మార్పఁబడినది. 2005 వ చంపకమునఁ 'బృథివి పగిల్చి హేమమయ పుంఖశరంబుల' నని యున్నది. ఇది 'పగిల్చి బంగరపుఁబింజలయమ్ముల' నని మార్పఁబడెను. 2011వ చంపకంబునఁ 'బృథుతరవిస్మయక్రమము పొంపిరివోవఁగ' నని యున్నది 'క్రమము పెంపొనరంగ' నని మార్పఁబడెను.

ప్రథముఁడు పల్కె మాతలికిఁ । బ్రస్ఫుటసాంద్రదయార్ద్రచిత్తుఁ డై. 2011

—శ్రీరామునకు నింద్రుఁ డంపిన మాతలి రథము దెచ్చుట.—

ఆ. త్రిదశహితము గోరి । ధీరాగ్రగణ్యుండు, పూని దైత్యుతోడఁ । బోరు సలుపు
చున్నవాఁడు నీవు । నుచితత్వ మేర్పడ, రథము గొంచుఁ బొమ్ము । రాముకడకు.

వ. అని సంక్రందనుం డానతిచ్చినయనంతరంబ. 2013

సీ. కింకిణీమాలికా । ఝుంకారముఖరంబు, సురుచిరనవరత్న । శోభితంబుఁ
దటిదుజ్జ్వలోచ్చ కే । తనదండసహితంబు, గురుతర వైదూర్య । కూబరంబు
జలజలోచనచక్ర । చక్రసన్నద్ధంబు, నతుకసంకలిత । తాక్షయుగము
దుస్సహానిలవేగ । తురగోహ్యమానంబుఁ, దరుణార్కబింబసుం । దరము నగుచు
విమలవజ్రకల్ప । కమనీయకంకట, దివ్యచాపతూణ । దీప్తశస్త్ర
సహితమైనరథము । జవమునఁ గొనివచ్చి, మొనసి రామచంద్రు । మ్రోలమెఱయ.

వ. ధరణీస్థలంబున నిలిపి ముకుళితకరకమలుం డై రఘువీరు నవలోకించి యి ట్లను దేవా దేవనాయకునాజ్ఞం జేసి మీకడకుం బనివింటి నీదివ్యం బగువారవాణంబును గృపాణంబునుం జాపశరాయుధశస్త్రంబులు నంగీకరించి సంక్రందనస్యందనగతుండ వై నిశాచరాధము నిర్జింపు మనవుడు విభీషణునసుమతంబునం బ్రదక్షిణపూర్వకంబుగా నద్దివ్యరథంబునకుం బ్రణమిల్లి వానరముఖకమలంబులు వికసింప నిశాచరమనఃకుముదంబులు ముకుళింప సహజతేజఃపుంజంబున నసురాంధకారంబు విరియఁ గౌసలేయదివసకరుం డద్దివ్యశతాంగపూర్వాచలారోహణంబు సేసి. 2015

ఉ. శారదనీరదప్రతిమ । చారువిమానము లెక్కి నాకసం
చారులు యక్షసిద్ధగణ । సాధ్యమహోరగకిన్నరుల్ మహో
దారమనస్కు లై మనుజ । దానవనాథులపోరు సూడఁగాఁ
గోరి కుతూహలంబు లొడఁ । గూడఁగఁ జెచ్చెర నచ్చి రిమ్ములన్. 2016

సీ. పంచాస్యయుగళంబుఁ । బాథోధియుగ్మంబు, ఘనగిరిద్వంద్వము । గగనయుగము
భాస్కరద్వయమును । బావకద్వితయంబుఁ, గవిసి పోరుచు నున్న । గతి దలిర్ప
[1]మెఱయంగ నంతంత । మేఘగంభీరత, సమతుల్యు లగుచును । సరభసమున
సామజభేరుండ । శరభోరగంబులు, సప్రతిభటము లై । సంగరంబు
సల్పునట్లుగ నిరువురుఁ । జలము బలము
మెఱయ నన్యోన్యజయకాంక్ష । మిగులుచుండ
రఘుకులాంబుధిచంద్రుండు । రావణుండు
నొరసి ప్రేల్మిడిఁ దలపడి । రుక్కు మిగిలి. 2017

1. సామజభేరుండ । శరభోరగంబులు, సప్రతిభటము లై । యనిఁ గడఁగి
వృత్రేంద్రులును ఫాల । నేత్రగజాసురుల్, చటులతరాహవ । సంభ్రమంబు, సల్పు.

శా. జ్యాఘోషంబులు దిక్కులందు నిగుడన్ ౹ జన్యక్రియాచాతురీ
శ్లాఘాయుక్తులు రామరావణులు గర్జాతర్జనాడంబరా
మోఘాపాతశిలీముఖంబుల లనన్మోదంబులం బేర్చి మ
ర్మాఘాతంబులు సేయు చుండిరి ఘనాహంకారహుంకారులై. 2018

శా. నిర్ఘాతప్రతిమానవేగయుతముల్ ౹ నిర్యత్ప్రకాశచ్ఛటా
దీర్ఘాపాతము లుగ్రభానుకిరణోద్దీప్తంబు లుద్యన్మహా
నిర్ఘోషంబులుఁ గల్పపావకశిఖోన్నిద్రంబులై విష్టపాం
తర్ఘాతం బొదవం దదీయశరజాతంబుల్ దనర్చెన్ వెసన్. 2019

చ. దొనలకుఁ జేయి సాఁచుటయుఁ ౹ దూపులు గొంటయు లాఘవంబునన్
గొనయమునం దమర్చుటయుఁ ౹ గూర్చుటతోఁ దెగవాపి లక్ష్యభే
దన మొనరించుచందమును ౹ దథ్యముగాఁ బరికింపరాక యే
పున వెలయంగఁ బోరి రిటు ౹ భూపలలాముఁడు రాక్షసేంద్రుఁడున్. 2020

మ. జననాథాగ్రసరుండు దైత్యవరుఁడున్ ౹ సవ్యాపసవ్యంబులం
బొనుపొందం దగ విండ్లు దాల్చి యెలమిం ౹ బుంఖానుపుంఖంబుగా
ఘనమార్గంబును దిక్కులుం బుడమియుం ౹ గప్పంగ ని ట్లేసి రే
పున నాటోపము లుప్పతిల్లఁగ భుజాభూయిష్ఠసత్త్వంబులన్. 2021

వ. మఱియు నేకదశశతసహస్రాయుతలక్షకోటిప్రభృతిసంఖ్యాకశరంబు లేయుచు నక్షీణతూణీరులై మర్మంబులు నొప్పించియు వర్మంబులు సించియుఁ జరణోరూదరవక్షఃకరాంసకంఠలలాటంబులు నొప్పించియు రథ్యంబుల నేసియు సారథులం దూలించియుఁ గేతనంబులఁ ద్రుంచియు నిట్లు వివిధగతుల మెఱసి పోరునవసరంబున నుభయస్యందనతురగఖురక్షతరథనేమిఘట్టనసముద్ధూతం బగు రేణుపటలంబు రాయిడి కోర్వక పుడమి మింటికి వలనపోవుచందంబున నెగసి జవనశరశతశాత్కారజనితపవనవిస్తారితంబై సమీకాలోకనాయాతానేకకామినీనికాయచికురకుంకుమస్థానకం బన నిలుచుచు వియన్నదీసలిలంబు పంకిలంబు గావించి యందున్న కనకకమలంబులకుఁ బంకజత్వంబు సార్థకంబు గావించుచు నిరాలంబం బగునంబరంబునం జను చున్న రవితురంగంబులకు నతిసాంద్రగాఢం బగుటం జేసి విశ్రామంబు సేయుచుం దత్స్యందనచక్రపరిభ్రమణవేగానురోధంబునం బరివేషభ్రాంతి నొందించి నీరంధ్రం బగునంధకారంబు సంపాదించుచు నుండ నుభయసైనికులు నివ్వెఱఁగంది చూచుచు నత్యాశ్చర్యంబుగా నాయకజయంబు గోరుచుండిరి తదనంతరంబ. 2022

శా. కోలం గోలయుఁ దాఁకి పెల్లగయుచుం ౹ గ్రుద్ధోరగోద్యద్విష
జ్వాలాభీలతరస్ఫులింగలహరీసంఛాదితాభ్రాంతది
క్కూలోపాంతములై కులాచలమహాకూటాగ్రసంస్థానలీ

లాలోలస్థితి నెంతయుం దనరె వేల్లద్విక్రమప్రక్రియన్. 2023

వ. అట దశముఖుండు దైవతాస్త్రంబు ప్రయోగించిన. 2024

చ. మలయుచుఁ జెక్కుచందములఁ మండుచు మ్రోయుచు ధూమజాలకం
బులు గలిగించుచున్ వడి నభోవలయంబున నిండి పర్వుచున్
దలముగ విస్ఫులింగములు[1] లతానల మై చనుదేర రాఘవుం
డలయక దాని నేసి యనలయంబును శాంతము సేసె గ్రక్కునన్. 2025

వ. మఱియును రావణుండు గాంధర్వాస్త్రం బేసిన. 2026

మహాస్రగ్ధర. అదియున్ సాంద్రాంధకారవ్యతికరభయదం బై చలద్ధూమరేఖా
విదితం బై కాలజిహ్వావిపులభయద మై విస్ఫురత్కాలమేఘా
స్పద మై విభ్రాంతినిద్రాభరపరవశతాపాది యై యేఁగుదేరం
బదిలుం డై రాఘవుండుం బ్రతివిశిఖమునం బ్రచ్యుతిం బొందఁ జేసెన్. 2027

క. అక్షతపౌరుషనిధి హ, ర్యక్షపరాక్రముఁడు మహదహంకృతితోడన్
రాక్షసబాణం బేసెను, రాక్షసకులవల్లభుండు రామునిమీఁదన్. 2028

ఉ. మీఱినకోఱలున్ మిగిలి మింటికిఁ బర్విసపల్లవెండ్రుకల్
తేఱినమిట్టగుడ్డులు [2]సుదీర్ణతరం బగునట్టిసాహసం
బాఱని తేజమున్ దెసలనంటినచేతులు లోకరాజిలో
నేఱిన మేటిరూపముల నెంతయుఁ బేర్చి రాక్షసుల్ వడిన్. 2029

వ. అంత. 2030

శా. నిష్కంపప్రథితానుభావుఁడు ధనుర్నిష్క్రాంతమౌర్వీరవా
విష్కారంబుగ వైష్ణవాస్త్ర మసహ్యద్విభ్రాంతిగా నేసె శో
చిష్కేశుండు శిఖాగ్రచుంబితవియత్సీమంతుఁ డై మండ ధా
నుష్కాగ్రేసరురూఢిఁ జూపుచు రణానుష్ఠానశిక్షారతిన్. 2031

వ. అయ్యస్త్రంబుచేత నాసురాస్త్రతేజంబు తరణికిరణంబులచేత నంధతమసంబు
వాయుపగిదిం బ్రతిహతం బైన. 2032

క. శుష్యన్నిలింపముదముగఁ, బుష్యద్రజనీచరేంద్రభూరిరవుం డై
హృష్యత్పులకాంచితుఁ డై, దూష్యాశయుఁ డహిశరంబు దొడిగినమాత్రన్.

సీ. వెలరారుపొగగలవిషములు గ్రక్కుచు, ఫూత్కారనాదముల్ పొలుపుమిగులఁ
దఱచుగా ఘోరనేత్రముల మంటలు గ్రమ్మఁ, జూడామణిప్రభల్ చుట్టుముట్ట
భీకరదుర్గమానేకముఖములతో, వాసుకిభోగభావంబు లగుచు
నిశితదంష్ట్రాకోటినిష్ఠురత్వంబుగఁ, దార్క్ష్యుని బెగడించు[3]దలము గలిగి
దెసలు నంబరంబుఁ దెఱపి లేకుండఁగఁ, గప్పె భుజగతతులు గరుడకేతుఁ

1. లతానల మై చనుదేర. 2. సు దిగ్మతరం బగునట్టహాసమున్, ఆఱని. 3. నిశితదంష్ట్రారాతి నిష్ఠురత్వంబులఁ, దార్క్ష్యుని భేదించు తలము.

డైనరాముఁగెలువ § నరుదెంచుకై వడి, వచ్చి పొదువ నున్న § వలను చూచి.

క. భూవరుఁడు పన్నగాస్త్రము, పై వచ్చుచునున్నఁ జూచి § పటుతరశక్తిన్
భావించి గారుడాస్త్రము, వావిరిగాఁ దొడిగి యేసె § వసుధ వడఁకన్. 2035

సీ. చటులపక్షానిల§చలితమహాశైల, విపులాంగములు వెను§వెంటఁ బర్వఁ
గులిశోగ్రపటుచంచు§కోటిపుటంబుల, ఘనభుజంగంబులఁ § గఱచి త్రుంచి
చలనఖరోదగ్ర§చరణతాడనముల, విరిసి మేఘంబులు § దొరఁగి పొలియ
భుజగకులంబులఁ § బొదివి చంపఁగఁ బూని, భూకంప మొదవించి § ప్రాకటముగ
గారుడాస్త్రజనిత§గరుడగణంబులు, మింట సిద్ధసురులు § మెచ్చి చూడ
రావణప్రయుక్త§[1]మై వచ్చునస్త్రంబు, పొలుపు నిమిషమాత్రఁ§బొలియఁజేసె.

వ. రావణుండును దీవ్రంబు లగుమార్గణంబులు పైపయిం బఱపిన వాని నిశితభల్లంబుల విశకలితంబులు గావించి రాఘవుండు దుర్వారదహనదైవత్యం బగు మహాస్త్రంబు ప్రయోగించిన. 2037

శా. ఊష్మవ్యాహతిదగ్ధపత్రసురరా§జోద్యానధాత్రీజమై
గ్రీష్మోదంశుసహస్రరశ్మిశితభూ§రిజ్యోతిరుత్సిక్తమై
భీష్మాక్రాంతిదురంతధూమపటలీ§స్ఫీతాంతదిక్చక్రమై
శుష్మప్రాభవ మొప్పె నంతయును ర§క్షోనాథదర్పఘ్నమై. 2038

వ. అంతఁ దమిస్రాచరకులాగ్రగణ్యుండు వారుణాస్త్రంబు ప్రయోగించిన. 2039

శా. కాళీమూర్తికరాళకాలరుచియై § గర్జోర్జితంబై మహా
భీలేరమ్మదభీమమై ఘనతటి§ద్భిన్నాఖిలాశాంతమై
వ్యాలోలాశనిపాతదుష్ప్రసహమై § యంభోదబృందంబు నా
[2]నాలోనం గరిహస్తధారజలమై § యార్చెం దదస్త్రాగ్నులన్. 2040

వ. అంత రఘువరుండు సమీరదైవత్యం బగునస్త్రంబు ప్రయోగించిన. 2041

మ. కులశైలేంద్రగుహావిసర్పిసుమహా§ఘోరైకభాంకారమై
చలవేగోద్ధృతభూరుహానుగతమై § సర్వంసహాకంపియై
జలధిస్ఫారపయఃప్రపూరలహరీ§సంక్షోభసంపాదియై
కలయం బోవఁగ వీచె నభ్రతతి నుగ్రంబై తదస్త్రం బొగిన్. 2042

వ. అంత దశముఖుండు వారణాపత్యం బగుమహాస్త్రంబు ప్రయోగించిన. 2043

మ. తెలియన్ వారిధి యున్నదీశతసప§క్షీభూతదానాంబుశై
వలినీచంద్రకితాంబురాశిజలమై § వాలాహిదుష్ప్రేక్ష్యమై
చలహస్తాగ్రవిలూనదేవతటినీ§చంచత్సువర్ణాబ్జమై
బలసెన్ వారణసంఘ మస్త్రజనిత§ప్రఖ్యాతినిష్పన్నమై. 2044

వ. అట నరేంద్రసింహుండు నారసింహం బగునస్త్రంబు ప్రయోగించిన. 2045

---

1. రౌద్రాహిశస్త్రంబుపొలుపు. 2 గాలీ-వ్యాలీ-హస్తసమానధారజలమై.

మ. చటులోద్వృత్తినటావిపాటితవిరాజత్సాంద్రజీమూత మై
పటుకోటీనఖపాటితేభగణకుంభస్రస్తముక్తాఫలో
ద్భటలోలచ్ఛరణాగ్ర మై విపులనాదత్రాసితాశాగజో
త్కట మై సింహచయంబు హస్తిసమితిం గారించె నిస్సీమతన్. 2046

వ. అంత. 2047

తే. విలయనిష్క్రాంతపావకవిపుల మగుచు, మిగిలియెగసినమంటలు మిన్నురాయ
నుల్లమున దేవనివహంబు తల్లడిల్ల, ననియె దైత్యుండుశితశూల మడరి తాల్చి.

మ. ఘనకోదండమునేర్పు మీఱ విశిఖగ్రామంబునత్కౌశలం
బును నీ వేర్పడఁ జూపు మింక ననిలో భూరిప్రతాపంబు నే
వును గర్వంబును దూలిపోవ నిపుడీ పొల్పొందుశూలంబు ని
న్నును నీసోదరుఁ గూల్చు నిక్కువము నన్నుర్వన్ గెల్వ నీశక్యమే. 2049

వ. అని మిన్నంది మహాగ్రహవ్యగ్రాయమానుం డై. 2050

ఉ. పూని యడల్పి వైచె నది భూరిజవంబున నుగ్రపావకా
నూనశిఖావలీజటిలితోద్ధత మై లయకాలరుద్రసం
ధానసమావహం బగుచుఁ దద్దయుఁ బేర్చినశూల మంత న
ద్దానవవంశవర్ధనుదగ్రతఁ జూపుచు వచ్చెఁ బెల్చనన్. 2051

క. నరవరుఁడు దానిపై శిత,శరములు గురియింప వాని సరకుగొనక యు
ద్ధురమున నొక్కటఁ గూల్చుచు, నురవడిఁ జనుదేరఁ జూచి యుద్ధతి మఱియున్.

ఉ. అంచిత మైనకూర్మి నమరాధిపుఁ డెంతయు వేడ్కతోడఁ బు
త్తెంచినశక్తిఁ బుచ్చుకొని ధీరత వైచిన భానుమండలో
దంచిత మై నిశాటభయదం బయి దేవముదావహంబు నై
త్రుంచె దశాస్యశూలమును దుర్దమ మై యది వచ్చి వ్రేల్మిడిన్. 2053

వ. దశకంఠుండును వితథీభూతదివ్యసాధనుం డై సటాసముత్పాటనకుపితం బగుకంఠీరవంబుచాడ్పునఁ గరాళత్వేళాపూరితదిక్కుహరుం డై విస్ఫారంబు సెలంగఁ బ్రళయాభ్రంబపోలె నశనికోటిదారుణంబు లై ననిశితశరంబులు గురిసి దశవిశిఖంబుల రాఘవు నన్నియ శరంబుల మాతలిని వివశత నొందించి యొక్కనిశితభల్లంబున మణికాంచనమండితంబును నభ్రంలిహాగ్రంబును నప్రతివిహారంబును సమీరణలోలపటవిరాజమానంబును నగుకేతుదండంబు గపులు నిలింపులు నులుక సమరవైరు లలర నవనిం బడవయిచి. 2054

చ. మఱియును దైత్యుఁ డన్నృపకుమారుని నుగ్రశిలీముఖంబులన్
నెఱఁకులు దూఱనేసి ధరణీస్థలి గ్రక్కదలంగఁ దేరిపైఁ
బఱపి యురోలలాటతటబాహులు నాటఁగఁ గీలుకొల్పి త
త్తఱపడఁ జేసె దేవసముదాయము నెల్ల నుదగ్రవృత్తి మై. 2055

స్రగ్ధర. కర్ణాంతాకృష్టచాపగ్రథితశరశతాక్రాంతదిక్చక్రవాళో
దీర్ణధ్వాంతంబు సిద్ధత్రిదశజనమనస్స్వస్త్యపాయంబుగా స
ప్తార్ణోధిధ్వానధీరాయతగుణనినదాహంక్రియాయుక్తుఁడై సం
పూర్ణత్రాసాతిఘాతస్ఫుటితులఁ గపులం బొల్పు దూలంగ నేసెన్. 2056

మ. నృపకంఠీరవుఁ డంత సంగరకళానిష్ణాతరక్షోధిప
ద్విపముం జూచి సహింపఁ జాలక సముద్వేలాస్త్రకోటీనఖా
గ్రపరిచ్ఛేదము నూపి రోషదహనాక్రామచ్ఛటాభీముఁడై
విపులోదంచితనాదమేదురవియద్వీథీకుఁడై క్రాలుచున్. 2057

క. మండలితకనద్ధనుకో,దండంబున వెడలుబాణతతి నొప్పించెన్
మెండుకొని దైత్యు నవనీ,మండలనాథాత్మజుం డమందత్వరుఁడై. 2058

క. దానవజీమూతం బా, మానవనాథాద్రిమీఁద మానక నారా
చానూనవృష్టి గురియం,గా నిశ్చలవృత్తి నుండెఁ గడు రమ్యుండై. 2059

క. క్రందుకొని భూమిపతిసం, క్రందనుఁడు దశాననాద్రి గదలఁగ బాణా
స్పందితదంభోళి నిగుడ, నందంద యదల్చి కదిసె నతినిష్ఠురతన్. 2060

మ. దశకోదండము లొప్పఁ దాల్చి సుమహాదర్పంబునన్ మించి య
ద్దశకంఠుండు దురాగ్రహంబు గదురన్ ధాత్రీతలాధీశుపై
దశదిగ్భిత్తులు వ్రీల నార్చుచు సమిద్ధారేయతాశాలి దు
ర్దశఁ బొందన్ నిశితాస్త్రముల్ పఱపె విత్రస్తప్లవంగంబుగాన్. 2061

ఉ. ఏకధనుర్ధరుం డగుమహీశకుమారుఁడు రాముఁ డుద్ధతో
త్సేకముఁ జారుపక్రమము ధీరతయున్ భుజలాఘవంబునుం
బ్రాకటశస్త్రకౌశలముఁ బ్రాభవముం దనరారునట్లుగా
నాకపతీశవైరిపయి నారసముల్ గురియించి నొంచినన్. 2062

చ. మదమును మానమున్ విపులమత్సరమున్ బలు పైనకోపమున్
హృదయమునందు నెక్కొనఁగ నేడ్తెఱఁ జూపుచుఁ బేర్చి యార్పులం
త్రిదశులు బీఱువోయి పడఁ దేఁకువ దప్పక మించి వీఁకతో
వదలక యేసె బాణములు వారిజమిత్రకులావతంసుపై. 2063

సీ. ఉల్కాసహస్రమహోదగ్రశరముల, రణపటిష్ఠుం డగురాము ముంచి
విస్ఫులింగోపమవిపులసాయకములఁ, బురుహూతుహయములఁ బొదుఁగ నేసి
దిననాథకరజాలతీవ్రబాణంబులఁ, జొలవక సుత్రామసూతు నొంచి
సౌదామనీదామసమవిశిఖంబుల, మహితశతాంగంబు మఱుఁగుపఱిచి
కనకకేతనంబు గానరాకుండంగ, నోలి శస్త్రసమితి గీలుకొలిపి
మఱియు నొవ్వఁ జొనిపె మానవాధిపుమేన, నిశితశస్త్రసమితి నెఱఁకు లగల.

వ. అయ్యవసరంబున. 2065

—శ్రీరామునియొద్దకు నగస్త్యమహాముని వచ్చుట.—

చ. నిరతిశయప్రభావుఁ డగు। నిర్జరవైరిశరాళి వేఁడిమిం
బరవశుఁ డైనరామనర। పాలకుపాలికి దివ్యఘోరదు
శ్చరసుమహత్తపోవిభవ। శాలి యగస్త్యుఁడు బంధురప్రభా
భరజితభాస్కరుండు ముని। భవ్యదయానిధి వచ్చి యిట్లనున్. 2066

సీ. నీదివ్యతత్త్వంబు। నిఖిలాగమంబులు, మానుగా వెదకియుఁ। గానలేవు
నీభవ్యసన్మూర్తి। నెరయ సంయమిచిత్త, తామరసంబులఁ। దగిలియుండు
నీదీప్తికణములు। నిక్కంబు పరికింపఁ, బావకుం డిందుండు। భాస్కరుండు
నీమహామాయాతి। నిబిడవిలాసంబు, జగదుద్భవస్థితి। క్షయకరంబు
విశ్వమయుఁడ వీవు। విశ్వాత్మకుఁడ వీవు, విశ్వవిభుఁడ వీవు। విష్ణుమూర్తి
వీవు సర్వభువన। హితము సేయఁగఁ బూని, నరుఁడ వైతివయ్య। నలిననేత్ర.

వ. కావున నీమహనీయానుభావంబు నెఱుంగఁ జతుర్ముఖ పంచముఖ షణ్ముఖసహస్ర
ముఖులకు నయిన నలవిగా దది యట్లుండె నిపుడు నీవు మానుషభూమికాపరిగ్ర
హంబున నటించుటం జేసి సర్వజ్ఞుండ వయ్యు నెఱుంగమి దాల్చుచున్నవాఁడవు
గావున సర్వలోకగురుండవు నీకు నొక్కటి యుపదేశించెద ననుట [1]బేలతనం బై
నను నవధరింపుము జయప్రదంబు నిఖిలైశ్వర్యమంగళసౌఖ్యావహంబును సక
లదురితదూరీకరణచణంబును నగు నాదిత్యహృదయం బనుపుణ్యమహాస్తవంబు
సాదరంబుగాఁ బఠియింపుము మీవంశంబునకు నాద్యుం డయినభువనలోచను
నాదిత్యు నారాధింపుము నీకు జయంబు సమకూరు నని చెప్పి యరిగిన నవ్వి
భుండు సర్వదేవమయుం డగుభానుమంతుం బూజించి యనంతతేజోవిరాజమా
నుం డై సంగరోద్యోగంబునం బ్రతిఘటించి కోపించి నిలిచిన. 2068

స్రగ్ధర. భూతంబుల్ దల్లడిల్లెం। బుడమియుఁ గదలెన్। భూధరంబుల్ వడంకెన్
భీతిల్లెన్ దిగ్గజంబుల్। బెదరిరి విబుధుల్। బెల్లుగా మ్రోసె నబ్ధుల్
వే తూలెన్ శేషుఁ డంతన్। వెఱచెఁ గమఠుఁడున్। వ్రీలె దిగ్భిత్తు లెల్లం
బాతాళంబుం గలంగెన్। బవనుఁడు నిలిచెం। బాఱె దైత్యవ్రజంబున్. 2069

వ. అయ్యవసరంబున. 2070

మ. జననాథాగ్రసరుండు రాఘవుఁడు చం। చత్కార్ముకజ్యామహా
ధ్వనినక్తంచరరాజముక్తివనితా। వైవాహికారంభసం
జనితోదంచితతూర్యరావముగతిన్। సంధిల్లఁగాఁ బూఁచి యే
పున బాణత్రయ మేసి మేన నలికం। బుం గ్రుచ్చె మూఁడమ్ములన్. 2071

తే. అంతరుధిరంబు దొరఁగఁ గం। గసురవిభుఁడు, రామశరఘాతమధుమాస। రమణఁ జేసి
పుష్పితాశోకతరువుతోఁ। బోలి యొప్పెఁ, గులిశహతమైన జేవుఱుఁ। గొండ యనఁగ.

1. బేలుఁదనము; పెలుచఁదనము.

తే. కోపపావక[1]తీవ్రప్ర § తాపుఁ డగుచుఁ, జాపకౌశల మమరంగ § నేపు రేఁగి
ధరణినాథువిపులభుజాం § తరమునందు, వేయిశరములు నిగిడించె § వివిధగతుల.

క. పరువడి రుధిరము దొరఁగఁగ, నరుడుగఁ దనరారె నినకు § లాధిపుఁ డంతన్
సురరిపునాశము సెప్పుచు, సరి నెత్తురు గురియు చున్న § జలదముఁ బోలెన్.

చ. పొరిఁబొరిఁ బంక్తికంధరుఁడు § భూవరు నేసినఁ గాఁడి పాటి యు
ద్ధరగతి నేల నాటి యతి § తూర్ణము లై భుజగాలి భీతిసం
చరమతిఁ జూచుచుండఁగ ర § సాతలిఁ జొచ్చె నజస్రపాపమే
దురత నుదగ్రబాణము ల § ధోగతి నొందినమాడ్కి నారయన్. 2075

వ. రాఘవుండును దశవదనకఠోరబాణపరంపరాసారజర్జరీకృతశరీరక్షతనిష్ఠ్యూతధా
రాళకరాళరక్తసిక్తుండై మండలీకృతకోదండనిర్యాతంబులును సంతమనసంపా
దకంబులును సమాచ్ఛాదితచండకరప్రకాశంబులును నీరంధ్రీకృతదిక్తటంబులు
ను గనకపుంఖమండితంబులు నగునిశితప్రదరంబులు వఱపినం జేయునది లేక
నివ్వెఱఁగంది శరగ్రహణాకర్షణసంధానమోక్షణాదులందును బరాధీనుండై యు
న్నం గనుంగొని దరహసితచంద్రికాసముల్లసితవదనచంద్రుండై రామచంద్రుం
డు పేర్కొని పిలిచి రావణున కిట్లనియె. 2076

మ. తగునే స్రుక్కఁగఁ జెక్కుపంతము లొగిన్ § దర్పంబుతో నాడి యి
ట్లు గడున్ నివ్వెఱఁ గంది యుండఁగ భుజా § టోపంబు దా నెందుఁ బో
యె గుణంబుల్ దలపోయ కాదుదువు నీ § వీభంగిఁ బో ల్పేదినన్
నగరే నీసరివార లిందులకు నో § నక్తంచరాధీశ్వరా. 2077

మ. మును మీ యన్నఁ గుబేరు గెల్చి సుమహో § మోదంబునం బుష్పకం
బును మానింపక పుచ్చుకొంటి వతిమా § యాదక్షతం గానలో
నను నాతమ్మునిఁ గన్మొఱంగి యిది య § న్యాయంబు నా కట్లు భూ
తనయం దెచ్చితి నీవు వింశతిభుజా § తర్కింపఁగా శౌర్యమే. 2078

క. నాకన్నులయెదురం బడి, నీ కెక్కడి కేఁగవచ్చు § నిష్ఠురగతిఁ బో
నీక పొలియించువాఁడం, జేకూరెం గోర్కి నాకు § జితబలభేదీ. 2079

తే. పాటి పోయినఁ బో నీక § పట్టి కూల్తు, నాతతాయివి సమరారి § నైననిన్ను
నంబుజాననహరిహరు § లడ్డమైన, నిజము సుమ్మిది యోరజ § నీచరేశ. 2080

వ. నీమాంసశోణితమేదోమస్తిష్కంబుల భూతతృప్తి గావింతు నని పలుకుచున్న
యవ్వసుధావల్లభు నవలోకించి లంకావల్లభుండు సాగ్రహంబుగా ని ట్లనియె.

చ. గొనకొని యుద్ధరంగమునఁ § గొందఱు రాక్షసులన్ వధించి యే
పునఁ గడు విఱ్ఱవీఁగెదవు § పోటరి నంచు ని దెంత పెద్ద యి
వ్వనచరసేనఁ గూడుకొని § వచ్చి సముద్రము దాఁటి క్రొవ్వునన్

---

1. తీవ్రతాటోపుఁ డగుచు.

నను వెఱపింపఁ జూచెదవు నా కిది గణ్యమె రాజనందనా. 2082
సీ. వల్మీకమునకు నవ్వాసవగిరికిని, రాజిలంబునకు నురగవిభునకుఁ
గలవింకమునకును ఖగకులాధిపునకుఁ, బల్వలంబున కకూపారమునకు
ఖద్యోతమునకు నాప్రద్యోతనునకును, హరిణపోతమునకు హరిపతికిని
మశకజంతువునకు మదసింధురమునకు, నక్షంబునకుఁ గల్పవృక్షమునకు
నెట్లు నీకును నాకును నెనయ నగుట, యట్ల కావున నీతోడ నడరి పోర
సిగ్గు గదిరెడు నైన నిస్సీమవృత్తి, దొరయవలసెను దలపాటు దొరకుకతన.
చ. అమరులఁ జీరికిం గొనక యక్షుల నుక్కడఁగించి బల్మిమై
జము నదలించి ఖేచరభుజంగుల గ్రక్కునఁ దూలపుచ్చి లో
కము లవలీల గెల్చి యధికం బగుకీర్తికి నెక్కి మానవా
ధము సరిఁ జేసి పోరుదునె దర్పముఁ బెంపును రిత్తపుత్తునే. 2084
మ. పటుబాహాబలశక్తి నేర్పడ ధనుర్బాణంబులం దాల్చి మ
ర్కటకోటిం దునుమాడి మారుతసుతుం గారించి సుగ్రీవుఁ బ్రా
కటశక్తిం బొలియించి వాలితనయుం గాలాలయుం జేసి యీ
అట నే నొందెద నిన్ను నీయనుజుఁ దీఱఁ జేసి నిశ్చింతతన్. 2085
మ. ఒగి బాహాబలయుక్తుఁ డైనయతికాయుం గుంభకర్ణుణ్ మహా
నగభిద్భేదను నింద్రజిత్తు ననిలోనం గూల్చి నీ వుండఁగాఁ
బగ సాధింపక లంక సొత్తునె ధనుఃపాండిత్య మేపారఁగా
మగపంతంబున మీఱువాఁడ [1]విజయామ్లానస్థితిం బేర్చెదన్. 2086
మ. అని కల్పాంతకృతాంతుకైవడి నుదగ్రాటోపకోపమ్మునన్
జనితోత్సాహరసంబునం బొలిచి చంచత్కార్ముకజ్యాగళ
ద్ఘనదివ్యాస్త్రము లేసె రాఘవుపయిం గ్రవ్యాదనాథుండు గ
ర్జనతో నార్చుచు నేచి యుగ్రమగతిన్ సవ్యాపసవ్యంబుగన్. 2087
శా. క్షోణీచక్రము సంచలింపఁగ రథక్షోభంబు గావించి గీ
ర్వాణుల్ తల్లడ మంద నుగ్రదహనజ్వాలావలీవిస్ఫుర
ద్బాణశ్రేణులు లీలమైఁ బఱపె నద్ధాత్రీశుపై నుల్లస
త్ప్రాణోదగ్రత రావణుండు విజయోత్సాహాతిరేకంబునన్. 2088
క. జనపాలకనందనుఁ డవి, తునుమాడి నిజాస్త్రసమితిఁ దోడ్తోడన త
ద్ఘనకోదండపటుత్వము, ననురూపము గాఁగఁ బోరె నమరులు మెచ్చన్.
క. కులిశసమానశరంబులు, బలువిడిఁ గురియించె రామభద్రునిమీఁదం
జలముకొని దైత్యనాథుఁడు, విలయోత్థితవారివాహవిపులస్వనుఁ డై. 2090
క. మఱి కాలాహిశరంబులు, దఱుచుగఁ బైఁ బఱపి దెసల ధరణిని జదలన్

1. విజయోన్మాదంబునం బేర్చెదన్.

గిఱిగొని చీఁకటి ముంపఁగ, నెఱి దప్పక పోరు యామినీచరుఁ డలుకన్.

శా. క్షోణీమండలనాథసూనుఁడు నదత్కోదండుఁ డై దీర్ఘదృ
క్కోణోపాంతములందుఁ గెంపు గదురం గోపించి వల్మీకవ
త్తూణీరోదరనిర్గతాహివిశిఖస్తోమంబులన్ ముంచినన్
వేణీభూతము లై దశాస్యుఁ బొదివెన్ విధ్వంసనాయత్తతన్. 2092

ఉ. భర్మవిచిత్రపుంఖశితబాణపరంపర లేసి గ్రక్కునన్
వర్మము సించి యుద్ధవిడి వజ్రకఠోరశిలీముఖంబులన్
మర్మము లుచ్చిపోఁ జొనిపి మానక ఫాలమునందు గ్రుచ్చినన్
దుర్మదుఁ డైన రావణుఁడు దూలె రథంబునఁ గొండకై వడిన్. 2093

వ. అయ్యవసరంబున. 2094

తే. కాలకేతుండుభీతిల్లి కణఁకతోడఁ, దొలఁగఁగొనిపోయె నరదంబు దురమునకును
నఱిమి పోటుల నెత్తురు వఱద పుడమి, నడరు పెంధూళి నొక్కట నడఁగఁజేయు.

తే. రామబాణపరంపరారమణిచేత, నట్టు లాలింగ్యమానుఁ డై యసురవిభుఁడు
సాంద్రతర మైనపారవశ్యంబు నొంది, తెలిసి యల్లన గనువిచ్చి దెసలుచూచి.

వ. అసురవిభుం డరదంబుపై గ్రక్కున లేచి నిలిచి జగంబులు మ్రింగ నప్పళించు
మృత్యువుంబోలె నకాండప్రళయసంభ్రాంతకృతాంతాకృతి యై యాగ్రహించి
మనంబున లజ్జాసంభ్రమరోషంబులు ముప్పిరిగొన ధూమచ్ఛటాజటిలభ్రూభఁ
గవలయుం డై కరాగ్రన్యస్తంబు లగుధనురాదిసాధనంబు లెప్పటియట్ల యు
వరించి సన్నద్ధకంకటుం డై శిథిలమణికిరీటంబులు పొందుగా నిలిపి సారథిఁ
జూచి యి ట్లనియె. 2097

మ. శరసంధానవిశేషవత్త్వము భుజాసారంబు మాయాక్రియా
పరిపాకంబుఁ బ్రతాపముం గలుగఁగాఁ బాటింప కి ట్లీవు నా
యరదం బేల తొలంగఁ దెచ్చితివి యీయాలంబు దా నెంత యీ
ధరణీపాలుఁడు నవ్వఁ జేసితివి నిందాదుస్థితిం బొందితిన్. 2098

క. హరిదహనశమనరాక్షస, వరుణమరుద్ధనదశూలివరగంధర్వా
సురయక్షులయుద్ధంబుల, నిరవుగ నాలావు నీవు నెఱుఁగుదు కాదే. 2099

క. ఎఱిఁగియు సాహసమతి వై, మఱలింపఁగఁ దగునె రథము మానవపతికిన్
వెఱతును నే నాతని ననిఁ, బఱపెద నాలావుపెంపు బడి మఱచితివే. 2100

వ. అనినం గాలకేతుండు రావణున కిట్లనియె. 2101

ఆ. మున్ననేకయుద్ధముల నీకు సారథి, నైతి నింతబెడిద మైనసమర
మెఱుఁగ నీవు చిక్కి యిబ్బంగి వ్రాలిన, నిట్లు సేయ వలసె హీనవృత్తి.

వ. మూఢత్వంబును భ్రమత్తత్వంబును రథచోదనాక్షమత్వంబును భీరుత్వంబును
బొంది కావించుట గాదు సారథు లగువారలకు రథికుండు పరిపంథిబాణపీడితుఁ

దై మహార్హ్యాయత్తుం డయిన రథంబు దోలంగం గొనిపోవుట పరమధర్మం బది యునుంగాక యిత్తురంగంబు లతిమాత్రరణంబున నాయస్తంబులై రథవహనం బునం దక్షమంబు లగుటం బరికించి సేదదేర్పవలయుటం జేసి యిట్లు దెచ్చితి రథికు నుత్సాహదర్పేంగితహర్షఖేదదైన్యాదైన్యపారవశ్యబలాబలనిమిత్తంబు లగుదశ లక్షణంబులం బరికింప వలయు నవి నీయందుం గొన్ని గానంబడుటం జేసి యిట్లు గావించితి నింతట నేమికొఱంత సముత్సాహంబుతో నాయుష్మంతుండ వయి పగఱ గెలుతువుగాత మనిన నతనివలన సంతసిల్లి యెచ్చట రాముం డున్నవాం డచ్చటికి రథంబు రయంబునం బఱపు మని దశకంఠుండు పలికిన నతండును.

సీ. నేమిఘట్టనముల | భూమి విదీర్ణమై, పాంసురూపమున న|భంబు వారంగ
దురగసముద్ధత|ఖురతాడనంబుల, వసనమహీరాజు|శిరము లదర
రాహుధ్వజము సూచి | రవి తల్లడంబునం, దొల్లింటిగతి దప్పి | త్రోవబడంగ
గర్ణదుశ్శ్రవమహా|కఠినసినాదంబు, జగదండమండలిం | బగులంజేయం
గాలకేతుండు దనచేర్పు|కలిమి మెఱసి
యసురనాథున కుత్సాహ | మతిశయిల్లం
దలంపుకొలందులు గడవంగం | దఱిమి పఱపె
నురుశతాంగమునురవడి | సురలు గలంగ. 2104

తే. అంజనాచలసన్నిభుం | డసురవిభుండు, ధన్వియై హేమభూష|ణోదారరుచుల
నింద్రచాపంబు మెఱుంగులు|నేపు గలిగి, కాలజీమూతమోనాంగ | గానంబడియె.

మ. హరిచక్రానుపమాన వేగగతి న|త్యంతంబు దుష్ప్రేక్ష్యమై
గరుడోద్దామసమానమానసజయో|గ్రస్ఫారవేగంబునన్
ధరణీమండలి సంచలింపంగ సము|ద్యద్భ్రాంతి దైత్యేంద్రున
య్యరదం బుద్ధతి నేగుదేరంగ న|రేంద్రాధీశ్వరుం డిట్లనున్. 2106

శా. కంటే మాతలి పంక్తికంఠురథ ము|గ్రస్ఫూర్తిమై సంచల
ద్ఘంటానాదము లద్రిగహ్వరమహా|గర్భంబులం గ్రమ్మంగా
మింటం బర్వెడు కేతనాంశువులయు|న్మేషంబుతో వచ్చె నా
వెంటన్ నీయరదంబునుం బఱపుమా | వేగంబు రెట్టింపంగన్. 2107

వ. అనిన నమ్మాతలియు నుల్కాపాతాతిభూమిత్వంబు లలవడ నతిరభసంబుగా నపసవ్యగతి సంక్రందనస్యందనంబు నయ్యాతుధానుపైం బఱపిన. 2108

శా. గీర్వాణారి దురాగ్రహంబునం ద్రిలో|కీభీకరాకారుండై
గర్వగ్రంథి దృఢంబు సేయుచు దిశా|కంపంబుగా నార్చుచున్
దోర్వీర్యంబున మించి దివ్యశరముల్ | దోడ్తో ధరాధీశుపైం
బర్వం బెల్లుగ నేసెం గుండలితచా|పప్రౌఢిమాసక్తిమై. 2109

క. రథముపయి నేసి వడి సారథిపయిం గురియుచు మహేంద్ర|రథ్యంబులపైం

బృథులగతిఁ బఱపి రాముం, బ్రథనోగ్రుం బొదివె నిశితబహుబాణములన్.

క. సురవైరిసాంద్రబాహో, త్కరములచే మునిఁగి యొప్పె ధాత్రీపతి మే
దురమేచకజీమూతాం, తరితుం డగుభానుపగిదిఁ దత్క్షణమాత్రన్. 2111

చ. పవనుఁడు తూలజాలములఁ బన్నుగఁ బాయఁగ వీచుచాడ్పునన్
జవమున మేదినీపతి నిశాచరబాణమహాపరంపరల్
తవిలి వినోదివై విరియఁ దట్టి యుదగ్రతఁ దేజరిల్లె నం
త విగతధూముఁడై కనలు దావకృశానునిమాడ్కి నెంతయున్. 2112

శా. ప్రత్యాలీఢవిశేషసంస్థితికళాపారీణతన్ రాఘవుం
డత్యారూఢసమీకరాగమున నుద్యద్బాణజాలంబు లా
దైత్యాధీశునిమేన గ్రుచ్చిన సముద్దామస్ఫురత్ప్రాభవో
ద్వృత్త్యారంభమునన్ శిలీముఖము లుర్వీనాథుపై నించినన్. 2113

సీ. సముదగ్రతరజయస్తంభంబు నా వింట, మించిననారి సారించి మెఱసి
కమలసంభూతాండగర్భగోళము నిండ, ఘనతదీయధ్వాన మినుమడింప
శక్రదత్తామోఘశక్తి వే సంధించి, విడిచినఁ బవికోటి వితతు లొదవ
శతసహస్రాయుతసముదాయములఁ బేర్చి, దహనార్కసంపాతిమహిమ దెగడి
సురలు సెలఁగంగ దానవవరులు గలఁగ, రామశరములు దైత్యునురస్స్థలంబు
గాఁడి నెత్తుటఁ దడియక కనదుదార, సురుచిరోల్కలకై వడిఁ బరఁగి పఱచె.

వ. కొన్ని సీతామహాదేవికి రామువిజయంబు సెప్పఁగతి లంకకుం జనియెఁ గొన్ని యింద్రాదులకు రావణవధంబు గాఁగలదని యెఱింగించుక్రియ నాకసంబున కరిగెఁ గొన్ని దిక్కాంతలకు లోకంబులకు సేమంబు గల్గు నని నివేదించుకరణిఁ దమపకంఠంబులకుం బోయెఁ గొన్ని యిటమీఁద సుఖంబున నుండఁ గలవారని యురగులకుఁ గుశలవార్త ప్రకటించుమాడ్కిఁ బాతాళంబున కేఁగెఁ గొన్ని దశాస్యసర్వావయవసంధమర్మంబులు గాఁడె మఱియు నీరంధ్రంబులై రఘువీరుశరంబులు నిగుడం దొడంగిన. 2115

మ. అమరద్వేషి శరంబు లేసిన నసూర్యంపశ్యశైలోదర
స్థమహాగహ్వరగర్భనిర్భరమహాధ్వాంతప్రభావచ్ఛిదా
క్షమతేజంబునఁ గ్రాలి దిక్కులు వెలుంగంగా లలాటాంతరా
ర్యమసాహస్రసమంబులై పొదివె నుద్యద్వేగసంపద్గతిన్. 2116

వ. ఇతరేతరజయకాంక్షలినుమడింపం జలంబును బలంబును గదిరి యెదిరి స్రుక్కక యుక్కుదక్కక యుభయబాణంబులుం బరస్పరభేదనంబు నొందుచుండ నన్యోన్యతర్జనవాక్యంబులు రోదోంతరంబు నిండ నేకైకసక్రోధశోణాలోచనమయూఖచ్ఛట లకాలసంధ్య గావింప సదృశసాహససంపాదనసమరవ్యాపారబలశౌర్యశస్త్రచాతుర్యులై యొక్కనిమిషార్థంబు నుడుగక నిద్రాదివ్యవహారం

బుల నొందక క్రమక్రమప్రవర్ధమానభుజలాఘవు లై సప్తాహోరాత్రంబులు
సమరంబు సలిపిరి తదనంతరంబ. 2117

ఉ. దానవుతేరిపైఁ గురిసెఁ దద్దయు నెత్తుటివాన మేఘముల్
మానక యశ్వవాలముల మండుచు నిప్పులు రాలె నంత ర
క్షోనివహంబులోఁ దిరిగి ఘోరత నక్కలు గూయఁ జొచ్చెఁ బై
పై నిల వ్రాలెఁ గేతువులు పర్వె రజంబులతోడిధూమముల్. 2118

క. నలుపులుఁ గెంపులుఁ బీతం,బులుఁ దెలుపులు హరితవర్ణములు నై నకరం
బులు గల్గి భాస్కరుఁడు చి,త్రలసద్ఘనధాతుయుక్తధరముం బోలెన్. 2119

సీ. ప్రతికూలుఁడై వీచెఁ బవనుండు రజముతో, నుల్కలుఁ బిడుగులు నోలిఁ బడియెఁ
గాకగృధ్రోలూకకంకాదిఖగములు, నసురేంద్రుతలలపై నాడఁదొడఁగె
నాగి ముక్తకేశి యై యొకజోటి పలుమఱు, నరదంబుచేరువ నరిగె నంత
నేఁడు నీ వీల్గుట నిక్కువం బని పల్కె, నశరీరిణియును భూతావలియును
దిక్కులెల్లఁ బొదివెఁ దిమిరసమూహంబు, మింట నడరె రజము మిక్కుటముగ
నిల ప్రకంప మొందె నెంతయుఁ దొలునాఁటి,యట్టులాడఁ జొచ్చె నంతనంత.

క. మునుకొని యాక్రియ నెంతయు మునుముగ నగుదుర్నిమిత్తములు సూచిమనం
బున నాస విడిచి ధైర్యం, బనుమిత్రుని నూఁదిపట్టె నసురుఁడు కడఁకన్.

చ. గిరితరుజాలహస్తు లగు కీశులుఁ బట్టినభిండివాలము
ద్గరకరవాలశూలపరిఘప్రభృతిప్రతిభాసమాను లై
పరఁగినదైత్యవీరులును బాయక పోరెడుపోరు మాని చి
త్తరువున నున్నభంగి విదితంబుగ నిశ్చలవృత్తి నుండఁగన్. 2122

చ. కుటిలపరాక్రమప్రవణుఁ గుత్సితచేష్టితగర్వితున్ సము
త్కటదురితాలవాలు నతిదర్పితునిన్ రజనీచరాధముం
జటులనిశాతఘోరశరజాలములం బొలియింపు మంచు నొ
క్కటఁ బలికెన్ రఘూద్వహుని గ్రక్కున వేడుకఁ బంచభూతముల్. 2123

చ. ఎనయఁగ దుర్నిమిత్తము లనేకములుం బొడగాన వచ్చినం
దననిధనంబు సిద్ధ మని దైత్యుఁడు శూరత నేపు రేఁగె న
మ్మనుజవరుండునుం దనకు మంగళసూచనచిహ్న లేర్పడం
గని విజయంబు నొందుటకుఁ గౌతుకి యయ్యె నిజాంతరంబునన్. 2124

చ. రజనిచరుండు రాముఁడుఁ బరస్పరనిర్జయలాలసాత్ము లై
భుజబలసత్త్వసంపదలు భూరిశరంబులపెల్లుఁ బ్రాభవం
బు జగదభీష్టదప్రధనభూతియుఁ జూపుచుఁ బోరి రేపునన్
గజపతియున్ మృగాధిపుఁడుఁ గంపము నొందక పోరుకైవడిన్. 2125

మ. వికసత్తేజము నొంది పెంపెసఁగు నుర్వీనాథుశస్త్రాలి మ్రు

త్యుత్కటాతుచ్ఛటఁ బోలి యుగ్రగతి దైత్యుం డాఁకెఁ దత్తీవ్రసా
యకజాలంబులు రాముపై జయరమాపాంగచ్ఛవిం బర్వె ను
త్సుకుఁ డై నారదుఁ డుబ్బి యాడఁగ సురస్తోమంబు మోదింపఁగాన్. 2126

లంకానాథకులాచలంబు సమరశ్లాఘాసముద్యద్బలా
లంకారం బగుసాహసంబున విలోలత్సాయకగ్రావముల్
హుంకారంబున రామచంద్రహరిపై నుత్సాహ మేపార ని
శ్శంకుం డై కురిసెన్ లసద్భుజవనస్ఫారచ్ఛవిం బేర్చుచున్. 2127

అర్ధచంద్రాకృతి నడరెడుతూపులు, నెఱిభుజంబులమీఁదఁ బఱపి పఱపి
నాగదంష్ట్రోదగ్రనారాచజాలంబు, ఘనభుజాంతరములఁ జొనిపి చొనిపి
పవికోటిసంకాశభల్లపరంపర, గురుఫాలతలముల గ్రుచ్చి గ్రుచ్చి
శూలోపమానత్రిశూలబాణంబుల, నుదరపార్శ్వములందుఁ బొదివిపొదివి
దర్పశాలి యైనదైత్యునిఁ దూలించి, క్రమముతోఁ దురంగమముల ముంచి
సూతుఁ డైనకాలకేతుని సోలించి, తేజరిల్లె నాజి రాజవిభుఁడు. 2128

పరిఘ గదా పరశ్వథ ముసల ముద్గర చక్ర శూల భిండివాల కరవాల పట్టిస తోమర
ప్రాసంబులు ఖరాంతకుపైఁ బఱపి దశాస్యుండు సింహనాదంబు సేసిన నవ్విభుం
డన్నియు నశ్రమంబున నర్ధచంద్రబాణంబుల [1]నిత్యుదండఖండనంబుగా ఖండించి
నిరంతరగభీరసాయకాసారంబుల నద్దానవవీరు వెఱచఱవం జేసిన నతండును
గినుక గదుర రథయానపాత్రకర్ణధారుం డై సంగరసాగరంబునం బ్రవర్తింపఁ
బ్రతికూలంబుగాఁ గుంభకర్ణభంజనప్రభంజనుండు సుడివడం జేయుచుండెఁ దద
నంతరంబ. 2129

సుత్రామునిహయములపై, ధాత్రీపతిమేనఁ గేతుదండంబునఁ ద
జ్జైత్రశతాంగముమీఁద వి,చిత్రశరము లేసె నసురశేఖరుఁ డంతన్. 2130

అన్యోన్యాస్త్రవిఘట్టనధ్వనులు నుగ్రాటోపలీలోల్లస
జ్జన్యాడంబరనాదముల్ తురగహేషాఘోషముల్ తర్జనో
పన్యాసక్వణనంబులున్ విపులచాపజ్యారవంబుల్ యుగాం
తన్యాయంబు దలిర్పఁ బేర్చెఁ ద్రిజగత్కంపంబు సంధిల్లఁగాన్. 2131

ఇరువురుఁ బోరి పోరి యితరేతరముక్తనిశాతసాయకో
త్కరములు మేన నాటిన నుదగ్రతలుం బటుబాహుదర్పముల్
వరశరసంధిలాఘవము వారి యొక్కట నుజ్జగించి డె
ప్పర మగునొప్పిఁ గొంతవడి పన్నుగ నూరక నిల్చి రాజిలోన్. 2132

బోరనఁ గ్రొమ్మెఱుంగులు నభోవలయంబునఁ బర్వుచుండఁగా

---

1. నిత్యుదండభంజనంబుగా భంజించి నిరం.

భూరమణుండు నంత సురబృందము లౌనట మెచ్చ విస్ఫుర
త్స్ఫారతరార్ధచంద్రముఖసాయక మొక్కటి యేసి కూల్చె దే
వారిరథధ్వజత్రయము నత్తఱి మ్రోయుట యద్భుతమ్ముగాన్. 2133

క. లోకత్రితయజయస్తం, భాకృతి[1] గతిఁ గేతనత్రయము విఱిగిన ను
ద్రేక మొదవంగ రాముం, బ్రాకటముగ నొవ్వ[2] నేసెఁ బలలాశి యటన్.

చ. బలువిడిఁ గర్తరిక్రకచభల్లము లేసి నిమేషమాత్రలోఁ
దలలును జేతులుం దునుమఁ దత్క్షణమాత్ర మహాద్భుతంబుగా
మొలచినఁ జూచి రాఘవుఁ డమోఘతిఁ దూపులు దాఁకవొక్కొ యు
క్కొలఁదులఁ దాఁకినం దెగవొకో యని యచ్చెరువందె నంతయున్. 2135

తే. మఱియు నెప్పటి దునుమాడె మానవేంద్రుఁ
డవియుఁ దొల్లింటికై వడి సడరి మొలచెఁ
బదిశిరంబులు నిరువది బాహువులును
నధిపుమనమునఁ గమసందియంబు గదిరె. 2136

తే. ముసలకరవాలపట్టిసముద్గరాసి, బాణకార్ముకకంకణ ద్భాసితంబు
లగునచేతులు మణికిరీటాభిరామ, కుండలములగు శిరములుఁ గూడ మొలచె.

ఆ. ధీరుఁ డయినన్నృపతి ఘోరభల్లంబులఁ, ద్రుంపఁ దొడయ కంతఁ దేలి మొలచెఁ
దాళదీర్ఘబాహుతతులును రోహణ, శిఖరమణికిరీటశిరము లొప్ప. 2138

సీ. బాణాసనవ్యగ్రపాణి యై రాముఁడు, పఱఁగింపఁ బఱచునా భల్లతతులు
పవనపథంబున బలువిడి మ్రోయుచు, నురవడిఁ దాఁకఁగ నొక్కమొగిన
కీలు దప్పించినక్రియ నూడిపడుచున్న, శిరములుఁ గరములుఁ జెలువు మిగిలి
మణికుండలప్రభామండలంబులు, భానుమండలంబులుఁబోలె మెండుకొనుచు
భుజగరాజభోగపృథులతరాయత, భుజకదంబకములు పొలుపు మిగిలె
వెఱచి యంతనంత వేల్పులు దమపుష్ప, కములుఁ దాఁకఁ దొలఁగి కలయఁబఱవ.

క. తెగునెడ నెత్తురు నొప్పియు, మొగి నేమియుఁ గానరాక మున్న శిరంబుల్
యుగసన్నిభహస్తము లెడ, తెగక నిమిషమాత్ర మొలచు దృప్యద్గతితోన్.

ఉ. ఉన్నవి యున్నయట్ల తల లుర్వికి డిగ్గ శిరఃప్రవాహముల్
ము న్నొకసారె నిండుదెగ మోపినసాయక మట్లయుండఁ జాఁ
గె న్నెఱిఁదూపువెల్లి యని ఖేచరకోటి నుతించె నంచితో
త్పన్నదశాస్యరాఘవతపఃకరలాఘవచిత్రసంపదల్. 2141

ఉ. [3] త్రెవ్వెడుగంటులం గురువు దేఱెడునెత్తురు రాకమున్న యో
నొవ్వియు నేవికారము మనోగతిఁ జెందకమున్న సాయకం

---

1 యాగుకేతన. 2. శితశరంబుల నేసెన్. 3 ఇది యెఱ్ఱాప్రెగడవారిపద్య మని వ్రాఁతప్రతులు గొన్నిట నున్నది.

బవ్వలఁ బోకమున్న మకుటాగ్రవిఘట్టనరాణ మొప్పఁగా
నువ్వన నుప్పతిల్లె నసురోద్వహమూర్ధచయంబు గ్రక్కునన్. 2142

తెగుతలలు మీఁది కురవడి, నెగయుతలలుఁ బడెడుతలలు నేర్పడ ధరణిన్
మొగిఁబడెడుతలలుఁ గలుచై, గగనము ధరణియును నిండఁ గప్పెం దోఁప్తోన్.

తునిసి మీఁది కెగసి ఘనసత్వజవములఁ, బోలుపు మిగిలి మున్ను పూనినవైవ
నున్న యాయుధములు పన్నగ రఘువీరు, పయిఁ బ్రసక్తి వైచు బాహుతతులు.

పటువడి రాముఁ డేయుశితభల్లములం దెగి తచ్ఛిరఃపరం
పర లొగి నుప్పతిల్లుచు నభస్స్థలి నాఁ జనుధగ్రకాళి ని
గ్ఘర మగుకౌతుకం బొసవ బన్నుగఁ దాల్చుకపాలమాలికా
స్ఫురణములం గసర్చెఁ బ్రఘుశోణితసూత్రనిబంధనస్థితిన్. 2145

అలయక కన్నుఁదెప్ప యుఁడు సంతవిళంబము లేక రాముఁడొం
డలలును జేతులుం దునుమ దైత్యవిభుండును విస్మయంబుగాఁ
గలఁపడి భూమిపాలుఁ పలు దిట్టముగాఁ బఱపెన్ శిలీముఖం
బులు సురసిద్ధసాధ్యులు నభోవలయంబునఁ బిచ్చలింపఁగన్. 2146

విచ్ఛాయ నొందక వేఁడక తప్పక, కనుఱెప్పవెట్టక కడఁక చెడక
హాసంబుఁ బాలియక త్రాసంబు నొందక, యూపులింతలు లేక చేవ వెలయ
భ్రూభంగరుచులును భూరిధిక్కృతులును, నుగ్రవీక్షణములు నాగ్రహములు
భూరివిరావముల్ బొబ్బలు నార్పు లహంకారములు బహుహుంకృతులును
గలిగి దనుజుతలలు గలయుచుండ మహోగ్ర, మొనసి ముదముతోడ ముచ్చటాడు
రామభద్రుఁ డెగడు రావణు నుతియించు, సురలఁ గోపముడరఁ జూచు మెచ్చు.

ఆర్పులు నింగి ముట్టఁగ నుదగ్రతరం బగుకిన్కతోడ ని
ట్టూర్పులు సందడింపఁగ సముజ్జ్వలదంష్ట్రల క్రొమ్మెఱుంగులున్
దర్పముతోడి చూడ్కులు నుదారము లై నిగుడంగ మూర్ధముల్
నేర్పడ వంగఁ ద్రుంచె ధరణీపతి సత్వరభల్లసంహతిన్. 2148

కుప్యద్రామవిముక్తతీవ్రవిశిఖక్షుణ్ణంబు లై యెంతయున్
దృప్యద్రావణమస్తకంబులు మనోద్రేకంబునన్ భానుమ
ద్దీప్యన్మండలలక్షితంబు లగుచున్ దేవావలిం ద్రాసవై
యాప్యాలంబము నొందఁజేసె విజయారూఢారవారంభతన్. 2149

తెగి యెదురై తనర్చి చనుదెంచుశిరం బది చూడ నెంతయున్
నెగడె నరేంద్రచంద్రుపయి నెక్కొని యున్నదురాగ్రహంబునం
బగఁగొని మ్రింగఁ బూని హతభావముతో నరుదెంచుచున్న రా
హుగతి వియత్తలంబునఁ బయోదవినీలిమభాసమాన మై. 2150

గరుడధ్వజుఁ డగురాముని, నురవడితోఁ గఱవ వచ్చునురగములగతిం

బరువడిఁ దెగిపఱచు నిశా, చరుకరములు దెఱపి యీక చదలం బొలిచెన్.

క. కరము లనుకంబములసాం, పరయంగా నిలిపి నిలిపి యనురాగమునన్
శిరము లనుసరసిజంబుల, విరచించినతోరణములు వెలసెం జదలన్. 2152

చ. రవికులశేఖరుం డయిన రాముశరంబులఁ దద్విలూనదా
నవకరమస్తకంబులు నినాదచలద్బహుకాకకంకఘూ
కవిహగముల్ నభంబు వెసఁ గప్పినఁ జీకటి పర్వె రేయునుం
బవలును సంధ్యయుం దెలియఁ బ్రస్ఫుటభావము లేక యెంతయున్. 2153

శా. ఈచందంబున భాస్కరాన్వయకులాధీశుండు పెంపార దు
ష్టాచారుం డగుపంక్తికంధరునితో నారూఢుఁడై పోరి బా
హాచంచద్బలవిక్రముం డయినదైత్యాధీశునిం గూల్పఁగా
నేచొప్పుం దలపోయ లేక విజయోపేతాంతరంగంబునన్. 2154

శా. వీనిం బోలునిశాచరుల్ గలరె యీవిశ్వంబునన్ వీనిస
త్త్వానూనస్థితిఁ జూడ నచ్చెరువు బాహాశక్తియున్ వింత శ
స్త్రీనైపుణ్యము గ్రొత్త సంగరతలస్థేమంబు దా వేఱు నే
వీనిం జంపఁగ లేనొకో యకట నావీర్యోద్యమం బేటికిన్. 2155

మ. తలలుం జేతులుఁ ద్రుంచి వేసరితి నుద్యత్ప్రౌఢిమైఁ బోరి దో
ర్బలముం జేవయుఁ జూపి యే విసిగితిం బ్రత్యర్థి నేచొప్పునన్
గెలువన్ వచ్చును వీని శస్త్రములచేఁ గీడ్పాటు వాటిల్లదో
విలయం బారయ వీని నొందదొకో భావింపంగ నేచందమో. 2156

ఆ. అనుచుఁ జింతనొంది యాత్మలోఁ దలపోసి, చేయునదియు లేక చిన్నఁబోయి
యలసి యున్నఁ జూచి యవ్విభీషణుఁ డిట్టు, లనియె రాముతోడ వినతుఁ డగుచు.

చ. ప్రముదితమానసుం డయిన బ్రహ్మవరంబున వీనినాభియం
దమృతము కుండలాకృతి మహత్త్వమునం దగ నుంటఁ జేసి మూ
ర్ధములును జేతులుం దెగియుఁ దత్క్షణమాత్రన పుట్టుచున్న వీ
క్రమమునఁ జావు లే కునికి కారణ మి ట్లెఱుఁగంగఁ జెప్పితిన్. 2158

ఉ. ఎక్కడఁ బట్టి వీనిపయి నేసెదు తూపుల నెంతఁ బోరినం
జిక్కఁడు వీడు మూర్ధములఁ జేతులఁ ద్రుంచుట కేదిమాన మీ
రక్కసునాభిఁ బావకశరంబు ప్రయుక్తము సేయు మంతటం
దక్కక యింకిపోవు నమృతం బొకమాత్ర నరేంద్రశేఖరా. 2159

మ. మదమానంబులు దూలి రావణుఁడు భీమప్రౌఢి వో నాడి న
మ్మదియుం దక్కి నిరాశజీవుఁ డగు నాత్మన్ నీవు దొల్లింటిచొ
ప్పు దలిర్పన్ నిశితాస్త్రజాలముల నాస్ఫోటంబునన్ నూటతొ
మ్మిదిమాఱుల్ దలలుం గరంబులు బలోన్మేషంబునం ద్రుంచినన్. 2160

వ. మఱి పోలియుంగలవాఁ డని చెప్పిన రఘువీరుండు రోషానలవివర్తంబుం బోనిపా
వకదైవత్యం బగు బాణంబు మంత్రపూర్వకంబుగా సంధించి యేసి తదీయనాభి
యం దున్నయమృతంబుఁ దదనలంబున కాహుతిచేసి చక్రీకృతచాపమండలుం
డై తొంటికైవడి మఱియు నూటతొమ్మిదిమాఱులు దలలును జేతులు నశ్ర
మంబునం దునిమిన. 2161

సీ. గరుడమహోరగగంధర్వు లార్చిరి, ధీరతఁ గపులు మోదించి రెలమి
మొగి మస్తకంబులు దెగినవేగంబున, నొక్కట రుధిరంబు లుప్పతిల్ల
దావపావకశిఖాతతిసమావృత మైన, నడగొండకైవడి నదరి పేర్చి
శోణితజలసేకశోణ మై యున్నయా, రాక్షసాధిపుశరీరంబుమీఁదఁ
దల దనర్చె మిగులఁ దరుణాతపక్రాంత, తటవిరాజదుదయధారుణీధ
రంబుమీఁద నొప్పురవిమండలముక్రియ, దృష్టిదుస్సహోగ్రతేజ మగుచు.

మ. అకటా యెవ్వరు ము న్నెఱుంగనిమదీయం బైనమర్మంబు వీఁ
డు కృతఘ్నుం డయి చెప్పెఁ గూల్తు నని యాటోపంబు దీపింపఁ గో
పకఠోరుం డయి శక్తి వైవ నది భూపాలుండు భల్లంబులన్
శకలీభూతత నొందఁ జేసె విపులజ్వాలౌఘముల్ పర్వఁగాన్. 2163

వ. యంత్రకూటముఖంబులన్ వెడలుసహానంబునడువున రామశిలీముఖవిలూనకం
ఠనాళవివరంబులవలన నుప్పతిల్లి సహజరోషమహాపావకంబుంబోలె నిష్క్రమ
ణంబు నొందుచున్నయంతర్గతప్రతాపంబు ననుకరించుచు నొక్కయనూనంబైన
తేజంబు రావణశిరంబులవలన వెలువడి యతిజవనపవననిహతం బగుదీపంబుపో
లెఁ బొలిసిన నద్దానవుండు నేకశిరంబున రామచంద్రు నవలోకించుచుఁ గరద్వ
యావశిష్టుం డై కులిశభగ్నశృంగంబులు గలిగి వనగజవిలూనపాదపం బై యేక
ద్వికూటతాలంబులం బొలుచుశైలంబుపగిది నుత్పాటితసటం బగుకంఠీరవం
బుక్రియ నపనీతదంష్ట్రం బగుమహానాగంబుచాడ్పున నపహృతకాలదండుం
డగుకృతాంతుకైవడి విభ్రష్టమహాశూలాయుధుం డగురుద్రుభంగిఁ గానిపించి
విజృంభణంబు దక్కియు ధైర్యం బవలంబించి. 2164

ఉ. రాజితధాతునిర్ఝరధరాధరసన్నిభుఁ డైనదానవుం
డోజ దలిర్పఁ దొంటిక్రియ నున్నతచాపము దాల్చి భానుమ
త్తేజము లైనబాణములు దిక్కులఁ బిక్కటిలంగ సత్వరుం
డై జగతీశుపైఁ బఱపె నార్చుచుఁ జూడ్కుల మంట లొల్కఁగన్. 2165

చ. ఇనకులరాజశేఖరు నహీనసమానమహాశరాసనం
బున వడి నుప్పతిల్లుశరపూగవిషానలకీల లొక్కపె
ట్టునఁ జనుదెంచి సాహసకఠోరతఁ బేర్చినదైత్యుఁ దాఁకెఁ బై
కొని విపులోల్క లుగ్రగతిఁ గూడి మహీధ్రము గ్రమ్ముచాడ్పునన్. 2166

చ. ఇరువురు నేయుబాణము లహీనజవంబునఁ బర్వుచుం బర
స్పరపరిఘట్టనోత్పతితపావకదగ్ధఘనచ్ఛదంబు లై
యురవడి దక్కి యుండియును యోధనమంచితహస్తలాఘవ
స్ఫురితవిశేషసంపదలఁ బొల్పుగ లక్ష్యము దాఁకు నెంతయున్. 2167

శా. ధీరోదాత్తవరేణ్యుఁ డైనపతియు న్ధీరోద్ధరుం డైనర
క్షోరాజన్యుఁడు మేరుసారనినదత్కోదండు లై సాగరో
దారోర్మిప్రతిమానసాయకము లుద్దామంబుగా నేయుచో
నీరంధ్రత్వము నొందె నాకసము శూన్యీభూతసప్తాశ్వ మై. 2168

క. కంఠీరవఘనసత్త్వుఁ డ,కుంఠితవిక్రముఁడు చటులకోదండుఁడు సో
త్కంఠత నటించునద్దశ,కంఠునిపైఁ గురిసె నిశితకాండములు వడిన్. 2169

తే. జగము లన్నియు నొకతలఁ జటులసత్త్వుఁ, డైనదశకంఠుఁ డొకతల యనఁగ నదియ
నిజముగావించుకైవడి నృపవరుండు, నుచితసంస్థితి నొకతల నునిచె నలమి.

క. తలలుం జేతులుఁ దునిసినఁ, బొలివోవనిధైర్యమొంది భుజయుగళంబుం
దలయొకటి దక్కియుండియుఁ, జలమున నయ్యసుర పోరె జనవిభుతోడన్.

సీ. ఉత్సాహశౌర్యసముత్సుకుం డై చారు, ధైర్యసామగ్రిచేఁ దరలఁబడక
విపులచాపము దాల్చి వెరవు దప్పకయుండి, బాణసంధానంబుపఱవు చెడక
నెలకొని తేరిపై నిలుకడ పాటించి, యేపారునాగ్రహ మినుమడింప
విపులతరం బైన వేదన దలఁపక, సింహనాదంబున చేవ గలిగి
కుటిలచేష్టుఁడు పంక్తిముఖుండు లేని,తలలుఁ జేతులు నున్నట్లు దర్ప మెసఁగి
యనమడింపక సాహస మెసక మెసఁగఁ, బేర్చి రాఘవుతోఁ బోరొనర్చుచున్న.

ఉ. మాతలి సూచి యిట్లనియె మానవనాయక యీదురాత్ము ని
ర్ధూతవిభావుఁ జేసి వడిఁ ద్రుంపుము దొల్లిటిభంగిఁ గ్రమ్మఱం
జేతులు మస్తకంబులును జెచ్చెర వీనికి నుప్పతిల్లునో
యీతటి నూరకుండఁ దగ దేవునఁ జంపుట మేలు సూడఁగన్. 2172

క. కావున బ్రహ్మాస్త్రమున న్, రావణుఁ దెగటార్పు మదరి రాఘవ సురలం
బ్రోవుము సమస్తజగములఁ, గావుము భూతముల నెల్లఁ గరుణింపు తగన్.

వ. అనినయనంతరంబ రఘువంశదీపకుం డగురాజన్యనందనుండు మున్ను తాను యజ్ఞరక్షణముదితుం డగువిశ్వామిత్రుచేత విధిపూర్వకంబుగాఁ బడసినపైతామహాస్త్రంబు వినయాదరభక్తిపురస్సరంబుగాఁ దలంచి పుచ్చుకొని. 2174

మ. అపధూమానలతేజుఁ డానృపతిప్రత్యాలీఢసంస్థానుఁ డై
విపులోదన్వదుదీర్ణఘోష యగుమౌర్విం గూర్చి బ్రహ్మాస్త్రమ
భ్రపథం బందినక్రొమ్మెఱుంగు లొదవం బ్రవ్యక్తి నొందించుచుం
ద్రిపురారాతియుఁబోలె దుర్జయతరస్థేమాభిరామంబుగాన్. 2175

చ. హరి మొదలైననాకపతు లందఱు సంతసమంది చూడఁగా
నరవరుఁ డుగ్రకోపభరణంబున దైత్యునురస్స్థలంబుపై
వెరవుగ దృష్టి నిల్పి పటువిక్రమ మొప్పఁగ నేసె నేసినన్
బరుసన నభ్రవీథి వెసఁ బర్వుచు మండుచు దుర్నివార మై. 2176

సీ. విలయార్క మండలావిర్భావ మొదవంగ, సంవర్తపావకచటుల మగుచుఁ
గులిశమహాయుధకోటిసంకాశ మై, కాలదండాయుతాభీల మగుచుఁ
జటులచక్రసహస్రసన్నిభస్ఫురణ మై, రుద్రశూలోదగ్రరుచులు నిగుడ
నిర్ఘాతసంఘాత నిష్ఠురపాత మై, ఫణిరాజసముదాయభయద మగుచు
సప్తమారుతదుర్వారజవము గలిగి, దానవస్తోమహృదయసంత్రాస మొదవ
శతముఖుఁడు మొదలైనదిక్పతులు మెచ్చ, నతినిరర్గళ మైనబ్రహ్మాస్త్ర మడరె.

మ. కులగోత్రంబులు గ్రుంగె నంబుధులు సంక్షోభించె నిద్ధాత్రియుం
జలనం బొందె హరిద్గజంబు లదిరెన్ సర్వాన్వయేశుండు ని
ట్టలమై యోర్వక వీఁగెఁ గూర్మపతి వ్రీడం బొందె సర్వాంబు ని
ట్లు లయారంభముఁ జెందుమాడ్కిఁ దలఁకెన్ డోలాయమానస్థితిన్. 2178

వ. ఉభయపార్శ్వములందు వసువులును ముఖంబునందు దహనతపనులును బక్షం
బులయందుఁ బవనుండును నడుమ రుద్రులును దేజరిల్ల సకలసురవందనీయంబు
ను సర్వసిద్ధసాధ్యగంధర్వపూజ్యమానంబును నిఖిలదానవమదాంధకారమా
ర్తాండమండలంబును గరిరథతురగపదాతిజీర్ణకాననదవానలంబును బరిఘప్రాస
ముద్గరాదిసాధనజీమూతప్రచండమారుతంబును బరిపంథిసేనాబహువ్యూహభే
దనంబు నగునద్దివ్యశరోత్తమంబు భూతంబులును సురలును జయజయధ్వనులు
సేయఁ జనుదెంచి యింద్రాదిదిక్పతులవజ్రాదిసాధనంబులం బగులనిరావణును
రస్థ్సలంబు గాఁడి తదీయప్రాణంబులు గ్రోలుచుం బుత్రి యగుసీతనిమిత్తంబు వ
గచువసుమతికి రాక్షసాధము వధియించితి నని చెప్పం బోవుపగిది భేదించికొని
పాతాళంబు సొచ్చి నిమిషార్ధమాత్రంబునం గ్రమ్మఱి రాముతూణీరంబు సొచ్చెఁ
దదనంతరంబ. 2179

ఆ. బ్రహ్మకులజుఁ డైనరావణుఁ జంపిన, యఘము వాపికొనఁగ ననఘుఁ డైన
రాముఁ జెందె ననఁగ రభసంబుతో నస్త్ర, మడరి దానయ చొచ్చెనంతలోన.

శా. రామాస్త్రక్షతరక్తధార లొలుకన్ రక్షోవిభుం డంత సు
త్రామోదంచితవజ్రభిన్న మగుగోత్రక్ష్మాధరంబో యనన్
భూమిం గూలె శరాసనంబు శిథిలీభూతత్వ మొందంగ ను
ద్దామాక్రందము సేయుచున్ విగళితాంతస్సారసంచారుఁ డై. 2181

మ. ధరణీభూధరదిగ్గజాహిపతు లుద్యత్త్రాసు లై క్రుంగి రు
ద్ధురభీతిన్ హతశేషదైత్యగణముల్ దూలెం బ్రమోదించె వా

నరయూథంబులు సిద్ధసాధ్యసురు లాఽనందించి రేపార న
చ్చరలుం గౌతుక మొంది యాడిరి సముఽచ్చద్గేయహృద్యంబుగాన్. 2182

చ. తోరఁగుచు నున్న తేనియలఁ ఽ దోఁగి విధూతపరాగజాలధూ
సరరుచిఁ బొల్చియున్నమదఽషట్పదముల్ చనుదేర సాంద్రబం
ధురతరగంధసంపదలఁ ఽ దోరము తో పెనుఁబుష్పవర్షముల్
గురిసిరి రామచంద్రుపయిఁ ఽ గుప్పలు గాఁగ నిలింపు లింపునన్. 2183

మ. మొరసెన్ దివ్యమృదంగవాద్యములు సఽమ్మోదంబుగా గంధమే
దుర మై చల్లనిగాలి వీచె దెసలుం ఽ దోడ్తోన నాకంబు [1]సుం
దరనైర్మల్యము నొందె భూతములు నుఽద్యత్ప్రీతిమైఁ బేర్చె ది
క్కరినాదంబులు మించె భద్రము సమఽగ్రం బయ్యెఁ జంచద్గతిన్. 2184

వ. అంత లంకానాథాంతకుం డగురామభద్రుండు రోదోంతరంబునం బిక్కటిల్లి మం
దరమథ్యమానాంభోరాశిగభీరఘోషసమం బగుసురగరుడోరగకిన్నరఖేచరయ
క్షగంధర్వవిద్యాధరసిద్ధసాధ్యగుహ్యకజయజయధ్వను లాకర్ణించుచు విభీషణ
సుగ్రీవజాంబవదాదిదనుజవానరభల్లూకనాథులు సేయుసాధువాదంబుల లజ్జావ
నతవదనుం డై. 2185

మ. భుజసామర్థ్యము నివ్వటిల్ల నెలమిన్ ఽ భూమీశ్వరుం డీగతిం
ద్రిజగత్కంటకుఁ గూల్చి దివ్యసహజఽస్థేమానుభావంబునన్
విజయశ్రీ విలసిల్ల సంభృతసముఽద్వేలస్ఫురత్కీర్తి యై
రజనీనాథసమగ్రసారవిభవఽప్రాగల్భ్యసంపన్నుఁ డై. 2186

సీ. ఘోరవిక్రముఁ డైనఽతారకాసురుఁ గూల్చి, మహనీయుఁ డయినకుఽమారుఁ బోలి
విపులసత్త్వుం డైనఽవృత్రాసురునిఁ ద్రుంచి, యొప్పారునాపురుఽహూతుపగిది
రౌద్రాత్ముఁ డైనహిఽరణ్యకశిపుఁ జంపి, చెలువారునన్నరఽసింహుకరణి
నతిమాత్రబలుఁ డైనఽయంధకాసురు నొంచి, శోభిల్లుచున్నయాఽశూలిమాడ్కిఁ
బంక్తికంఠునిఁ దెగటార్చిఽభానుకులుఁడు, సమ్మదంబునఁ దనజయఽస్తంభ మొనర
ధరఁ బ్రతిష్ఠించుకై వడిఽ ధన్వరత్న, మిచ్చెఁ దమ్మునిచేతికిఽ నెసక మెసఁగ.

చ. రణమునఁ గొండపోలె రఘుఽరాముశరంబునఁ గూలి యున్నరా
వణుఁ గని శోకవేగఘనఽవారినిధుల్ దను ముంప నావిభీ
షణుఁ డతిదీనుఁ డై యడలుఽ సైఁపఁగఁజాలక చేరవచ్చి త
త్క్షణమున విన్ననౌచుఁ బలుఽచందములన్ విలపించె నేడ్చుచున్. 2188

—రావణుమరణమునకు విభీషణుండు శోకించుట.—

శా. అన్నా యోదశకంఠ ఘోరసమరఽవ్యాపారనిత్యత్వసం
పన్నత్వంబున రూఢికెక్కి విలసఽద్బాహాబలప్రౌఢిచే

1. సుం, దరసైర్మల.

నౌన్నత్యంబున మించి దైవగతిఁ దుర్నీత్యుచ్ఛ్రిత్తి వై నేఁడు వి
చ్ఛిన్నాశేషశిరఃకరుండ వగుచున్ నీదగ్గతిం గూలితే. 2189

మ. సురలక్ష్మీకచకర్షణప్రవణముల్ శుంభద్రణోత్సిక్తముల్
హరశైలోద్ధరణప్రచండబలముల్ హర్యక్ష[1]దుస్సాధముల్
హరిదంతద్విరదేంద్రదంతదళన[2]వ్యాపారఘోరంబు లై
కర మై యున్నకరంబు లిప్పుడు పతంగశ్రేణిపా లయ్యెనే. 2190

క. సురతరుకుసుమశ్రేణీ,సురుచిరమృదుతల్పమధ్యశోభిత మగునీ
యురుతరదేహం బిప్పుడు, పరుసనిసంగ్రామభూమిఁ బడఁ బాలయ్యెన్. 2191

తే. అర్కమండలతులితంబు లై విపక్ష, తిమిరజాలకభేదనక్షమము లైన
విమలదీధితిమణికిరీటములు నేఁడు, సడలి యంతంత నుగ్గు లై పుడమిఁ గూలె.

క. ఎనసినగురువిక్రమమున, ఘనతరభుజరాజిసత్త్వగౌరవముల న
త్యనుపముఁ డగునీతో నెన, యనఁ జాలినవారు జగములందుఁ గలారే. 2193

సీ. నయశాలి వై యుండి నరనాథుసుందరిఁ, దెచ్చి యీయాపదఁ దెచ్చికొంటి
వల దని చెప్పినఁ జలమున నబ్భంగి, నామాట లేమియు నమ్మ వైతి
మనువంశనాథుని మనుజుఁగాఁగఁ దలంచి, భూమినందన నిచ్చి పుచ్చవయితి
రామునితోడి వైరస్థితి యేప్రొద్దు, మాను మన్నను నీవు మాన వైతి
నీతిహితములు సేకొన నేర వైతి, తెలిపి చెప్పినఁ బ్రొవ్వునఁ దెలియ వైతి
చెడుట నిక్కమనినను నుడుగ వైతి, [3]తెగువ నాగ్రహబుద్ధియు దింప వైతి.

క. పరకాంతలు తల్లులుగా, నిర వందఁగఁ దలఁపకున్న నిహముం బరమున్
దొరఁకొనును మేలు గలుగును, దొర యండ్రే వాని బుధులు దుష్టుం డనరే.

క. ఘనతరదుర్మానముచే, ననయంబును గలుగునీస్వయంకృతదోషం
బున నింత పుట్టె నేఁ జెప్పినపలుకులు దప్పవయ్యెఁ బిదప నరసినన్. 2196

క. అని శోకించుచుఁ దాలిమి, మనమున నెలకొనమిఁ జేసి మానము దూలన్
ఘనమూర్ఛ మునుఁగుఁ దెలియుం, దనుజేశుఁడు శోకవహ్నితప్తాత్ముం డై.

క. ఇనుఁడు ధరఁ బడియెఁ జంద్రుఁడు,మునిఁగెం దిమిరమున నగ్ని మొగి హిమ మయ్యెం
గనకాద్రి యొఱగె ననుక్రియ, దనుజాధిప పొలిసి తిట్లు దర్పము దూలన్.

శా. సారస్కంధము శౌర్యమూలము విరాజద్బాహుశాఖంబు దు
ర్వారోదారధృతిప్రవాళమతి దీప్యత్కోపపుష్పంబుఁ బా
పారంభైకఫలంబు నై పరఁగుదైత్యాధీశవృక్షంబు దా
నీరూపంబున రామహస్తి విఱిచెన్ హేలాసముల్లాసి యై. 2199

చ. కరయుగదంతదుర్జయము గర్వమదాంధము ఘోరచాపదు

---

1. దోస్సారముల్. 2 వ్యాపారఘోరాతిను, మ్కరముల్ నీదుకరంబు. 3. తేఁటపడయు నా
గ్రహాపుబుద్ధిఁ ద్రిప్పవైతి.

ర్భరతరదుస్సహాక్రమముఁ § బద్మజవంశసముద్భవంబు ని
ర్జరతరుషండఖండనవి § శాలతరం బగుదైత్యరాజసిం
ధురపతిఁ గూల్చె రాముఁ డను § దుర్జయసింహము బాణదంష్ట్రిమై. 2200

ఆ. నిబిడవిక్రమార్చి § నిశ్వాసధూమంబు, సాహసేంధనంబు § సత్ప్రతాప
మయినరావణాగ్ని § యారామజలదంబు,చేత నార్పఁబడుట § సిద్ధ మయ్యె.

వ. అనునయ్యవసరంబున. 2202

సీ. మొనసి మందోదరి § మొదలైనదశకంఠు, వెలఁదు లత్తఱి లంక § వెడలి వచ్చి
పదయుగంబులు దొట్రు § పడ నీవిబంధంబు, లెడలంగ మేఖలల్ § సడలి పడఁగ
ఘనకుచంబులభార § మున నడుములు వీఁగ, భూషణావలు లూడి § పుడమి నెరయ
బాష్పపూరంబులఁ § బయ్యెదల్ దడియంగఁ, జికురభారము వీడి § చిక్కువడఁగ
దీనరోదనరవములు § దెసలునిండ, మొగములుదరములురములు § మోఁదికొనుచు
మున్నెఱుంగని నెవ్వగ § మునిఁగి పొగిలి, చెలఁగుమురిపపునడపుల § చెలువు దక్కి.

ఉ. ఓదశకంఠ యోరమణ § యోరజనీచరచక్రవర్తి నీ
వీదశఁ బొందఁ బాలయితి § వీరణరంగమునందు మాకు నిం
కేది తెఱంగు నెక్కడికి § నేఁగుదు మెవ్వరు దిక్కు నిట్టిని
ర్వేదపయోధి ముంచితివి § విశ్రుతవిక్రమవర్యభూషణా. 2204

మ. అని శోకించుచు వచ్చి వచ్చి నిహతా § శ్వానీకభీత్యావహం
బును నిర్భిన్నమహామతంగజము వి § స్ఫూర్జత్కిరీటాంచితం
బును విచ్ఛిన్నశతాంగసంకులము[1]లో § లద్భూరిరక్తార్ణవం
బును వీతాసువనాటరాక్షసగణా § పూర్ణంబు నై యెంతయున్. 2205

వ. మఱియుఁ గూలినసింధురంబులును నెరసినవిభిన్నకుంభికుంభముక్తాఫలంబులు నొఱగినగుఱ్ఱంబులును దునిసినతదీయచరణంబులును బెరసినతురంగపల్యయనంబులును బడలుపడినయరదంబులును జూర్ణితంబు లయినచక్రంబులును దునుకలయిననొగలును వ్రాలినపదాతులును బగిలినతలలును వ్రక్కలయినప్రక్కలు నామూలలూనంబు లయినకరంబులును విచ్ఛిన్నంబు లగుచరణంబులును నికృత్తంబు లగుజానుభిత్తంబులు నూరుఖండంబులుం గలిగినరాక్షసకపివీరులును గలిగి, భగ్నకరవాలంబులును జెదరియున్నగదలును దఱుచైనముద్గరంబులును బ్రస్తృతంబు లగుముసలంబులును గలయంబడియున్నవిండ్లును సంకులంబు లయినబాణంబులును దుములంబు లయినప్రాసంబులును దుమురు లైనతోమరంబులును దట్టంబు లైనపట్టిసంబులును నాభీలంబు లైనశూలంబులును దళితంబులైనచక్రంబులును శకలితంబు లయినభిండివాలంబులును జూర్ణితంబు లైనపర్వతంబులును బొడి యైనపాషాణంబులును నింతింతలై విఱిగి పడినతరువులును వడిం బఱచురక్త

1. సుద్భూతారిరక్తార్ణవంబు.

మహానదులును నందువడింబడియరుగుకరటితురంగశతాంగశకలసుభటకళేబరంబులును నొండొంటిపయిం బడి చచ్చినచతురంగసముదాయంబులు రాశీభూతంబులైనపిశితంబులును గర్దమీకృతంబులగుమేదోమాంసంబులును వికీర్ణంబులగునెమ్ములును జచ్చియుఁ జేతియాయుధంబులు విడువనివీరయోధులును నిలిచినిలువునం బ్రాణంబులు విడిచియుఁ గూలక నిలిచియున్నమహాశ్చర్యశూరులును భ్రుకుటికుటిలవదనులై యీల్గినమహావిక్రాంతులును రక్తమాంసలోలుపకాకకంకోలూకగృధ్రాదివిహంగంబులును, వృకజంబుకంబులునుం గలిగి కపాలపాత్రలును ధ్వజయూపంబులును జతురంగపశుసముదాయంబులును శరకుశవ్యతికరంబులును రుధిరపూరాజ్యంబులును మాంసాదిహోమద్రవ్యంబులును దూణస్రుక్స్రువంబులును శీర్ణభూషణమణిదహనంబులును గలిగి, యజ్ఞాయతనంబుంబోలె, చామరమరాళంబులును దోమరకరవాలతరంగంబులును రథచక్రకూర్మంబులును యుగ్యమీనంబులును గరిమకరంబులును బతితసుభటవదనకమలంబులును దదీయలోచనకుముదంబులును రక్తాంబుపూరంబును గలిగి సరోవరంబునుంబోలెఁ బున్నాగపూగమండితంబును గదళీకాకలితంబును శిలీముఖవిలసితంబును బహుపలాశసమీచీనంబును నై యారామంబునుంబోలె, శతాంగసంకులంబయ్యు [1]నేకాంగశరీరిసమన్వితంబును, గంధర్వబహుళం బయ్యును రాక్షససంవృతంబును, బుండరీకశతాకీర్ణం బయ్యును గృష్ణసారవ్యాప్తంబును, సుపర్ణశోభితం బయ్యును నాగేంద్రసదనంబును నై యున్నరణరంగంబునందు. 2206

సీ. కరిశైలములు వైచి ꜰ ఘనరక్తవారాశి, గట్టిగా సేతువు ꜰ గట్టికట్టి
లంకచందము సేసి ꜰ లగ్గలు వట్టుచు, నాజి గెల్చితి మని ꜰ యార్చియార్చి
యులిగినదైత్యుల ꜰ నిలిపి చిక్కితి రంచుఁ, బొనుపైసకినుకతోఁ ꜰ బొడిచిపొడిచి
తరువులు గొని తెచ్చి ꜰ యరదంబు లురవడిఁ, బొడిపొడిగాఁ జేసి ꜰ పొంగిపొంగి
కోర్కిఁ గ్రోఁతులకైవడిఁ ꜰ గొన్నియెడల, లలివినోదము లీక్రియఁ ꜰ జలిపిచలిపి
యొగిన భూతంబు లిబ్భంగి ꜰ నుల్లసిల్లెఁ, జేరిరామునివిజయంబు ꜰ కోరికోరి.

సీ. ఎలమిఁ జచ్చినగజంꜰబుల నెక్కి యదలించి, యుద్వృత్తిమైఁబోరꜰనుత్సహించి
పడినగుఱ్ఱంబులఁ ꜰ బట్టి యల్లన వేడ్క,నడలక యాజికి ꜰ నడరఁ జూచి
రథములు పొందించి ꜰ రమణతో నీడ్వంగ, రణము గావింపంగఁ ꜰ గణఁక నేచి
దారుణోదగ్రపꜰదాతులై యార్చుచుఁ, గదియఁ చందంబున ꜰ నెదురులేక
దైత్యవరులు పోదివి ꜰ దర్పంబు నిండారఁ, గపులమీఁది కుఱికి ꜰ కవియునట్టి
చందమొదవభూతꜰసముదాయములుగొన్ని,యాగ్రహించుఁజెలఁగుꜰనడరునవ్వ.

ఉ. తొట్టినబాణముల్ దొలఁగఁ ꜰ ద్రోచి ప్రియం బొదవంగ దోయిటం
బట్టి [2]కవోష్ణశోణితము ꜰ భామలు దారును గ్రోలి క్రోలి యే

1. ననేకాంగశీరసమన్వితంబును. 2. నవోష్ణశోణితము.

పట్టునఁ దారలై పిశితపంకములోఁ బడి మున్గి మున్గి లోఁ
బుట్టినయుత్సవం బొదవ బోరన నార్చుచుఁ బెక్కుభంగులన్. 2209

మ. ఎనయం బందువుసేయఁ గల్గెఁ గుతుకం బేపారఁగా నేఁడు ద
ప్పిన లే దెన్నఁడు నిచ్చ వచ్చుగతిఁ దృప్తిం బొంది మోదింత మం
చు నరేంద్రున్ వినుతించువానరబలస్తోమంబు నగ్గించు భూ
తనికాయంబులు డాకినీయుతము లై దర్పాతిరేకంబునన్. 2210

ఆ. తనివినొంది త్రేఁచుఁ దద్దయు ముదమున, సొక్కి నావులించు సోలియాడుఁ
బాడుఁ దమ్ము మఱచుఁ బరమమోదంబున, నొందు నుబ్బు నార్చు నుల్లసిల్లు.

సీ. కడుపార నెత్తురు ఘనముగాఁ గొని త్రావి, దెక్కులు నెరయంగఁ బుక్కిలించు
బలలఖండంబులు పడఁతుక విచ్చుచో, నొల్లఁ బెట్టకు మని మోఁకిలించు
మేదురం బగుచున్న మేదంబుచవిగొని, యడరినసిద్ధుర నావులించు
మస్తిష్క మండంద మనమారఁగాఁ దిని, [2]నెలకొన్న యెఱుఁగమిఁ గలవరించు
మునుఁగుసీఁదుఁ దేలు మోదించుఁ గ్రీడించుఁ, ద్రుళ్లు గంతులిడుచుఁ దూలియాడు
సరసమత్తితోడఁ జల్లుఁబోరాడుచు, భూతసమితి యిట్లు పొలుపు మిగిలి.

క. జానకి నా క్రియఁ దెచ్చిన, దానవపతి మంచివాఁడు తగ వరయంగా
దానికి నయి పోరాడిన, మానవపతి యట్టివాఁడ మది నూహింపన్. 2213

క. అని భూతావలియును డా,కినులుఁ బిశాచములుఁ గౌతుకితమానసు లై
ఘనసంగ్రామంబున ని, ట్లనయంబును గ్రీడ సల్పు నాక్షణమాత్రన్. 2214

సీ. రఘునాథఘోరశరంబులు విరులచే, నెఱి రచించినయట్టిపఱుపు గాఁగ
మణికనకాంగదమహిత మై తెగిపడి, తనరుబాహువు లుపధానములుగఁ
[2]దోరంపుగంటులఁ దొరఁగునెత్తురు హరి,చందనోద్యంచితచర్చ గాఁగ
దట్టమై పర్వినధరణీపరాగంబు, చెలువారఁగాఁ గప్పుచీర గాఁగఁ
గాకజంబుకవృకఘూకకంకగృధ్ర,గణము సముచితపరిచారకత్వ మెనయ
వీరలక్ష్మివిహారంబు వెలయఁ జల్పి, దీర్ఘనిద్రావశంబునఁ దెలివి దప్పి. 2215

తే. విజయలక్ష్మిమహోదగ్రవిరహదహన,భూరిసంతాపదగ్ధుండపోలె నంత
రామచంద్రోదయంబున రమణదక్కి,ధరణిఁబడియున్న రాక్షసేశ్వరునిఁగాంచి.

క. సమదగజరాజవిదళిత,ద్రుమముపయిన్ వ్రాలులతల [3]దొరయుచు రఘుభూ
రమణహతుఁ డై నరావణు,రమణులు పైఁబడిరి శోకరయహతమతు లై.

క. కరిరాజుతోడఁ బాసిన,కరిణులగతి భానుఁ బాయుకమలినులక్రియన్
వెరవేది రమణుఁ బాసిన,తరుణులు[4]బ్రతు కేమి చెప్పఁ దలపోయంగన్. 2218

వ. అంత దహనుం బాసి యవసానంబునొందుచిదురుశిఖలపగిదిఁ దపనుం బాసి వచ్చి

---

1. నెలకొన్నయఱగమిఁగళవళించు. 2. దోరంబుబొట్టులఁ దొరఁగు. 3. తోఁనెనయుచుభూరమణ. 4. తలఁచేమిలెస్స దలపోయంగన్.

చరించుశూన్యాయమానలైనసాయంతనమరీచులయట్లు నిశానాథుం బాసి ధూసరకాంతులయినతారలపోల్కి జలదమండలంబు విడిచివచ్చి క్రమ్మఱుసీదత్ప్రకాశ లగుతటిల్లతలచొప్పున నతిదీనభావంబు గలిగి ప్రతిపదస్ఖలచ్చరణపల్లవలును ప్రపదసక్తమణిమేఖలాకలాపసూత్రలును నావిష్కృతనాభీమండలశ్లథనీవీదుకూలలును గమనాయాసఖేదజనితనిశ్వాసవేగపౌనఃపున్యప్రకటీభవద్వళితరంగలును భిదురహారయష్టిమణిప్రతినిధి [1]విసూత్రముక్తావళిశంకాపాదినిరంతరనిర్యద్బాష్పకణికాసమాచితపీనస్తనభారనిర్వహణాసహిష్ణుభంగభీరుశాతమధ్యలును స్రస్తపరిధానోపలక్ష్యమాణనవనఖరేఖోచ్ఛూనతా సంపాదికరకిసలయముహుస్తాడనపీడ్యమానోరస్స్థలీదృశ్యలును నిరంతరవిరహవేదనాకృశీభూతబాహాలతావిభ్రష్టమణివలయలును నిజపతినిధనభూనిర్దేశాసకృల్లక్ష్యమాణకనత్కనకకమ్రబాహుమూలలును జిరంతననిబంధనక్లేశవిముక్తిలాభచ్ఛిన్నకంఠగుణకలాపలును నవవైధవ్యదీక్షోపదేశజ్ఞాపకనిపతత్కుండలలును బాష్పధారోచ్ఛ్వసితకస్తూరికాపత్రలతాకల్పకపోలభాగలును శోకవేదనోష్ణసముచ్ఛ్వాససమ్లానబింబాధరపల్లవలును భూయోభూయస్సముత్పతత్ఖేదశ్వసితసముజ్జృంభమాణనాసికాపుటలును నయనోత్పలనిర్గతసాంజనబాష్పధారాసారరోలంబలును ప్రస్వేదజాలసిక్తరుచిరాళికసక్తవిలులితాలకలును జరమభాగవిలంబమాననితాంతమందారదామబంధురనినదషట్పదనిర్విశేషవేణికలు నగుచు హానాథ హావీర హాదశానన యనుచు.

—రావణాంతఃపుర స్త్రీలవిలాపము.—

చ. అడలుచు నెత్తుటం దడియు నంగముఁ గౌఁగిటఁ జేర్చు నొర్తు పైఁ
బడి వగ నొందు నొర్త మెడ బాహులచేఁ దవిలించు నొర్తు సొం
పడరఁగ మోము సూచి యనయంబును మోహము నొందు నొర్త పెం
పెడలి పదాంబుజంబులపయిం బడు నొర్తి విషాదవేదనన్. 2220

చ. తలఁచినఁ జూడ మావలనఁ దప్పొకయింతయు లేదు పిల్చినం
బలుకవు దీనవృత్తి బహుభంగుల మ్రొంద నుపేక్షచేసినన్
నిలుచునె మేనఁ బ్రాణములు నిన్ను నిమేషముఁ బాయనేర్తుమే
యలుగఁగ నేల నీకు దనుజాధిప కన్నులు విచ్చి చూడవే. 2221

క. వెఱవవు నీ వెవ్వరికిని, వెఱ పరయఁగ నీకు వెఱచు వీరత్వమునం
బఱపితివి లోకపాలుర, మెఱసితివి జగంబులందు మేటి యనంగన్. 2222

శా. హా నీ విక్రియ నొక్కమాత్రఁ బృథుబాహాశక్తిఁ బోనాడి దు
ర్మానోద్రేకము గోలుపోయి రణశూరత్వంబు దూలంగ శ
స్త్రానూనోచితకౌశలంబు చెడి మాయాప్రౌఢియుం దక్కి యీ
దీనత్వంబున మర్త్యుచేఁ బొలిసితే తేజోనలం బాఱెనే. 2223

---

1. సూక్ష్మముక్తావళి.

వ. సురవిద్యాధరకిన్నరోరగగంధర్వపన్నగయక్షపక్షిసిద్ధాదుల నెల్లఁ జీరికిఁగొనక చంద్రహాసైకసహాయుండ వై పరమేశ్వరలబ్ధవరప్రసాదానుభావంబున నెదురు లేక దుస్సాధుండ వై చటులసమరవ్యాపారపారీణత్వంబున నెగడియున్ననీవు నొక్కతాపసవేషంబు దాల్చిననరునిచేత మరణంబు నొందితివి మమ్ము నరయం గలవార లింకెవ్వరు గలరు. 2224

క. వీటేఁడితనంబు వెట్టుచు, దూఱం బని లేదు నిన్నుఁ ద్రొల్లిటిచెయువుల్
దీఱవు వివి యనుభవింపక, వే ఱొండునె పూర్వజన్మవివిధకృతంబుల్. 2225

క. అని యిట్లు పెక్కుభంగుల, మనమున వగ వెల్లివిరియ మానసము దూలన్
ఘనతరనవవైధవ్యం,బునఁ బొగులుచు నుండునంత భూరివ్యథతోన్. 2226

—❀ మందోదరీవిలాపము. ❀—

వ. అద్దనుజనాథునియగ్రమహిషి యగుమందోదరి యిట్లనియె. 2227

ఉ. హా నక్తంచరరాజశేఖర సముద్యత్సాహసాడంబరా
హా నిస్సీమపరాక్రమక్రమ జితేంద్రాదిప్రభావోన్నతా
హా నాగేంద్రసమానబాహుపరిఘా హా వీర హా రావణా
హా నాథా ననుఁ బాయ నీకుఁ దగునే హా చంద్రహాసాయుధా. 2228

ఉ. మూఁడుజగంబు లోలి నొకమూలకుఁ దెచ్చి యుదగ్రవృత్తిమైఁ
బోఁడిమి నాఁడునాఁటికిఁ బ్రభూతముగా నుదయింపఁ బోరులన్
వేఁడిమి యెల్లవేల్పులకు వేయివిధంబులఁ జూపి క్రక్కునన్
నేఁ డొకమర్త్యుచేత రజనీచరరాజలలామ కూలితే. 2229

చ. హరి మొదలైనదిక్పతుల కందఱకున్ సమకూరెఁ గోర్కి వా
నరయుతుఁడైనరామనరనాథుకతంబున నవ్విభీషణుం
డరుదుగ లంక యేలఁ గలఁ డవ్విభునక్కరుణానుభావతం
బరభయచింత లేక సులభస్థిరరాజ్యసుఖానుషక్తిమై. 2230

క. నెట్టన వానరు లంబుధి, గట్టినయానాఁడు మొదలు గా రాముఁడు దా
గట్టిగ మనుజుఁడు గాఁడని, పుట్టెన్ నామది భయంబు పొలు పెడలంగన్.

ఉ. శ్రీతరుణీసమగ్రరతిశీలుఁడు సత్త్వరజస్తమోగుణా
తీతుఁడు చక్రపాణి నిను ధీరమతిం దెగటార్చ వానరీ
భూతదివౌకసుల్ గొలువఁ బొల్పుగ మర్త్యశరీర మొంది వి
ఖ్యాతిగ నట్లచేసె నిది యన్యులకుం బొరిఁ జేయ శక్యమే. 2232

సీ. ఆజనస్థానంబునందు ఖరాదుల, నురమున రాముఁడు దునుముటయును
శంకింప కసురులఁ జంపి లంకాపురి, కపియొక్కరుఁడు మున్ను గాల్చుటయును
గుంభకర్ణాదుల ఘోరాజిలోపలఁ, గ్రొవ్వఱఁ గ్రమమునఁ గూల్చుటయును
దివిషదీశుల కైనఁ దే రానిద్రోణాద్రి, మించినకడిమిఁ దెప్పించుటయును

నిట్టు లరసి చూడ నిన్నియు దుష్కరములు నమానుషములు చలము మాని
రమణతోడ సీత రామున కిమ్మని, చెప్పుమాట లెల్లఁ జెవులు సొరవు. 2233

క. భాసురశీలఁ బతివ్రత, నాసీతం దెచ్చి తీవ హంకారమునం
జేసినపాపంబులు దోఁ, జేసేఁతం గుడుచు టింత సిద్ధము కాదే. 2234

తే. శుభచరిత్రుండు నిక్కము శుభము నొందుఁ, బాపశీలుండు పాపంబు పరఁగ నొందు
గుణగణోత్తరుఁ డా విభీషణుఁడు బ్రదికెఁ, గలుషలోలత నీ కిట్లు పోలియవలసె.

సీ. కమనీయతర మైన కైలాసగిరియందు, సలలితమందరాచలమునందుఁ
జారుసుఖావహామేరుశైలమునందుఁ, బర పైన హిమమహీధరమునందు
రమణీయ మగు చైత్రరథవనాంతమునందు, మనమార నందనవనమునందు
బహువిభ్రమోచితపాతాళములయందు, రమణ నాకాదిలోకములయందు
నేను సీతోడ దివ్యవిమాన మెక్కి, వివిధభంగుల విహరింతు వేడ్క లెసఁగ
భూరిభుజసార నీ విట్లు పొలియుకతన, నవ్వైధవ్య మొందంగ నాకు వలసె.

క. సురతరుజకుసుమసురుచిర, పరిమళభరభరితశిశిరపరిమిళితలస
న్మరుదలసచలితసరసిజ, సురసరిదుదవిహృతిబహుళసుకృతము వొలిసెన్. 2237

క. [1]జనకుఁడు దాను మయుం డని, ఘనభుజుఁడు దశాననుండు గాంతుం డనియుం
దనయుండు శక్రజి త్తని, మనమున గర్వింతు నట్టిమానము పొలిసెన్. 2238

క. లలి నీ వింద్రియముల మును, గెలిచి జగత్త్రయము నోలి గెలిచితి వని యా
చలమున నవి నిను గెలిచెను, దలఁపఁగఁ బగ దీర్చునట్లు దానవనాథా. 2239

చ. అనయము సర్వజంతువుల కారయ [2]లక్ష్యవిహీన మై ఘటిం
చినమరణంబు లేకునికి సిద్ధము గావున నీకు మేదినీ
తనయనెపంబునం గలిగె దారుణమృత్యువు దాఁ బరాంగనా
జనములమీఁదిమక్కువ లసంశయముల్ నిధనైకమూలముల్. 2240

క. జనకునిపాపపువరమున, ననయము నిను ననుగమింప నను వది లేకు
న్నను నిలువవలసె నకటా, తనపతితోఁ బాయు బ్రదుకు తరుణికి నేలా. 2241

క. నామీఁద నీకుఁ గలిగిన, యామచ్చిక లామహావిహారములు గడుం
బ్రేమపుమేలపుఁబలుకులు, నే మయ్యెనొ యెందుఁ బోయె నెఱిఁగింపు తగన్.

క. పతిచావు వినినయప్పుడ, యతివలు ప్రాణములు విడువ [3]రఁట యది హార్ద
వ్యతికరమే తలపోసినఁ, బతిదైవత యైనసతియ బహుమతి నొందున్. 2243

సీ. నేఁ డర్కకరములు నిర్భయంబుగ లంక, సొచ్చి విచ్చలవిడి సోలయఁ జొచ్చెఁ
బవనుండు ననుదెంచి పయ్యెదకొంగులు, లీల మై లలిఁ గదలింపఁ దొడఁగె
నుడిగముల్ సేయుట లుడిగి గంధర్వులు, నొగి నంతసంబున నున్నవారు

---

1. జనకుఁడు దానవనాథుఁడు,··· గాంతుఁడు నాకుం, దనయుండు. 2. చిహ్నవిహీన మై.
3. రది హార్దవ్యతికరమే·· బహుమతి నొందున్.

పరఁగ నెప్పటిహావిస్ఫ్రాగ్యకముల్ చెంద[1]గాం,చుటను దివౌకులస్సుక్కు దీరె
యక్షకిన్నరగుహ్యకస్యాతుధాన, పక్షిఖేచరచారణాపన్నగాదు
లరయనూఅటఁ బొందిరక్త్యనుపమాన,సమ్మదామృతరసపూరసహితులగుచు.

వ. మదీయజనకుం డైనమయుండును మహితమాయానుతి యగుమారీచుండును హితోపదేశగుణవంతుం డగుమాల్యవంతుండును బరమార్థభాషణుం డగువిభీషణుండునుస్వామిభక్తిపవిత్రు లగుమిత్రులును భవదేకశరణ నగునేనును జెప్పినట్టిహితవాక్యంబులు వినవయితి వది యేల తప్పు నని యడలుచు డెందంబున నెవ్వగ నివ్వటిల్ల సైరింపంజాలక పయిం బడి మూర్ఛిల్లి తెలిసి పతిహస్తంబులు తన యురస్థలంబునం గదియించుచుఁ దదీయకపోలసమాఘ్రాణంబు సేయుచుఁ దన్మస్తకంబులు దనయంకంబునం దిడుచు విశిఖవిశకలితం బగుతదీయోరస్థలంబునందుఁ దనయురం బదుముచు నో యసురేశా మదిరామదఘూర్ణాయమానసేత్రకమలంబులును జాటువాక్చతురంబులును మందస్మితసుందరంబులును గనత్కనకమణికుండలమండితంబులును మత్పేతలలితాధరామృతంబులును మద్విరచితహరిచందనకస్తూరికాఘనసారసుచిరతిలకలలాటంబులుం గలుగు మొగంబులు వాంచి నాకు మొగమీక మొగమోట దక్కం దగునే దిక్కరికరాకారంబులును బందీకృతబృందారకసందోహదారకచభారమందారకుసుమమకరందబిందుపరాగరాగరూషితంబులును సకలసురాసురవిజయమహాక్రతుయూపంబులును గైలాససముద్ధరణవిలాసవిలసితంబులును మదీయకబరీసురభికుసుమసురభీకృతకరరుహంబులును త్రిభువనవిజయశ్రీవిహారాగారమూలస్తంభంబులును సమస్తప్రహరణకృతశ్రమంబులును వీరలక్ష్మీవేణికాభిరామజ్యాఘాతకిణశ్రేణిసనాథంబులు నగుకరంబులు రామశరనికృత్తంబు లై నేలం గూలెఁ గుంఠీకృతవజ్రపాణిప్రముఖదిగీశసురాసురదివ్యాస్త్రంబును దళిత్తైరావణాదిహరిత్కరిదంతకాండప్రకాండంబును నతివిపులంబును నగునురస్థలం బత్యంతరణశ్రీపరిరబ్ధం బయ్యె నక్కటా సీయట్టిశూరాగ్రేసరునకును [2]నిట్టివిధంబు గలిగె నింక నెవ్వరి ననవచ్చు నాతోఁగూడి వీరె చూచితే విజితచతుర్దశభువనుండును రాక్షసకులసార్వభౌముండును నగునీదుకాంత లంతిపురంబు వెడలి సకలజనంబునుం జూడ నిట వచ్చియున్నవారు వీరల నభ్యంతరంబులకుం బోం డని వీడ్కొలుపం దగదే పవనాతపస్పర్శంబు లనుభవింపని మేనులకు నిప్పు డవి దొరకొనియె నెట్లు సైరింపవచ్చు నానతి లేక వచ్చినారని కినిసి యీాశ పలుక నొల్లవొకో యని మఱియు ననేకవిధంబుల విలపించుచున్నమండోదరిం జూచి విభీషణుం డడలు గడలుకొన బాష్పపర్యాకులనయనుం డై యేడ్చుచు గద్గదస్వరంబున ని ట్లనియె. 2245

1. గాంచుటకు దిక్పాలురసుక్కు దీఱె. 2. నిట్టినిధనంబు... నెవ్వరి నమ్మవచ్చు.

సీ. దశకంఠవారాశి § దశరథాత్మజసాయ, కేద్ధబాడబమున § నింకిపోయె
రావణభూజంబు § రాఘవవాతూల, వీజనంబున నేఁడు § విఱిగికూలె
లంకేశదహనుండు § లక్ష్మణాగ్రజకాల, [1]జలదపృషత్కవర్షముల నాఱెఁ
జాలస్త్యరవి మహీ § పాలపశ్చిమమహా, దుస్తరాంబుధిలోన § నస్తమించె
ననుచు నేడ్చుచు [2]దురపిల్లు § నతనిఁ జూచి, యతివలందఱు విపులశో § కాంబురాశి
మునిఁగి దరిఁజేర నేరక § మొనసి కరుణ, పుట్టునట్టుగ నేడ్చిరి § పుడమిఁ బొరలి.

వ. అప్పు డవ్విభీషణుం గాంచి మందోదరి సోపాలంభంబుగా ని ట్లనియె. 2247

ఆ. చాలుఁ జాలు వగవఁ § గాలంబు గా దిది, లంక చేరె [3]రాజ్య § లక్ష్మి కేరెఁ
గోఱఁత తీఱె నెల్ల § కోర్కులు సమకూఱెఁ, దుట్టు వాసె నింక § దొసఁగు లేదు.

ఆ. అఖిలబంధురహిత § మైనరాజ్యముసేఁత, కంటె నరసిచూడఁ § గలదె మేలు
మొడరు వేచి చెఱుచు § నేవకాఁ డగువాని, కంటె మేలుసూవె § కాలయముఁడు.

క. దనుజాధిపుఁ జంపించితి, తనిసితివే సంతసంబు § దలముయ్యె నయో
మనుజేశమిత్ర నీ కిటు, గినియక దశకంఠుఁ డేమి § కీ డొనరించెన్. 2250

వ. అనిన లజ్జావనతవదనుం డై పలుకక మిన్నకుండె నంత. 2251

ఉ. మానుప రాని నెవ్వగల § మ్రంది దురంతవిషాదవేదనన్
మానము దూలిపోవ నన § మానదయారస ముట్టునట్టుగా
మానక యేడ్చుదైత్యపతి § మానవతీజనులన్ విభీషణున్
మానవరాజశేఖరుఁడు § మానుగ ని ట్లని పల్కె నత్తఱిన్. 2252

క. వగవంగ వలదు నీ వీ, మగువల నూరార్చు ధైర్య § మహిమాత్ముఁడ వై
తగుభంగి నాదుమాటలు, విగతార్తత నాదరించి § విను మసురేంద్రా. 2253

క. వైరులఁ జంపుదు రొండెను, వైరులచేఁ జత్తురొండె § వరజన్యములన్
వీరులజయాపజయములు, నారయ సమవృత్తి నుండ § వనిరి మహాత్మల్.

ఉ. ఈతఁ డశేషదిక్పతుల § నేపడఁగించె నుదగ్రవృత్తి మై
నీతఁడు సప్తలోకముల § నేలె నిరంకుశశాసనాఢ్యుఁ డై
యీతఁడు సర్వదానవుల § నేర్పడ నేలె నుదీర్ణసారుఁ డై
యీతఁ డసాధ్యుఁ డేరికి న § హీనపరాక్రమశాలి యెల్లెడన్. 2255

శా. బాహావిక్రమగర్వితాప్రతిమది § క్పాలస్ఫురత్సైన్యస
న్నాహాడంబరశారదాభ్రపటలీ § నాశానిలప్రస్ఫుటో
గ్రాహోపూరుషికాతినిష్ఠురతర § వ్యాహారనాదక్రియా
మోహీభూతసమస్తవిష్టపుఁడు న § మ్మోదింప నర్హుం డిలన్. 2256

శా. నీరంధ్రప్రథితప్రతాప మొదవన్ § నీయన్నచందంబునం

1. జలదపుష్కరవర్ష § సమితి నాఱెఁ. 2. దుఃఖిల్లు. 3. రాజ్యలక్ష్మి గలిగెఁ, గోఱఁత లెల్లఁ దీఱెఁ గోర్కులు దలకూడె, దొట్టు వాసె.

బోరం గాఁ దరమే తదీయసమరస్ఫూర్జద్విలాసంబు గ
న్నారం జూచితి గాదె విక్రమకలావ్యాపారవిఖ్యాతి మ
న్నారే యీతనిసాటిశూరు లసమానస్థైర్యసామగ్రులన్. 2257

మ. తడఁబా టించుక లేక యుల్లసితబాహాదర్పోద్ధతుం డై యనిం
బడునందాఁకఁ బ్రవర్ధమానవిభవప్రఖ్యాతిమైఁ బేర్చి నే
ర్పడరం బోరె నితండు విస్మయరణవ్యాపారనిష్ణాతుఁ డి
య్యెడ నీదానవరాజు మెచ్చఁదగుఁ గా [1]కీదుర్దశన్ శోచ్యుఁడే. 2258

చ. గెలు పది యేల పోరఁ బరికింప జయంబుఁ బరాజయంబునుం
దురితగతిన్ ఘటించు నది తొల్లియ నిశ్చయ మా నిశాటుగో
ర్బలమును విక్రమంబు రణపాటవమున్ బహుదివ్యసాధనం
బులకుశలత్వ మచ్చెరువుఁ బొల్పుగ నీక్రియఁ జావు మేలకా. 2259

వ. కావున. 2260

చ. నిలుకడ గల్గి సాంగముగ నిశ్చితశాస్త్రనిరూఢితోడ నీ
వలయక ధైర్యకౌతుకసమగ్రుఁడ వై భవదగ్రసూతికిన్
నెలకొని యున్న భక్తివిధినిర్ణయ మొప్పఁగ నగ్నిసంస్క్రియ
ల్సలుపుము లెమ్ము పొమ్ము సకలంబును జేయుము వేడ్క నావుడున్. 2261

ఉ. ఈతని కగ్నిసంస్కరణ మేటికి నెక్కడిసోదరుండు నా
కీతని ముట్టఁ గూడునె మహీసుత దేవరయింతిఁ దెచ్చె వీఁ
డాతతపాపశీలుఁ డగు నాగమచోదితపశ్చిమక్రియా
ఖ్యాతికి నర్హుఁడే నయవిగర్హితచేష్టుఁడు మాననీయుఁడే. 2262

—విభీషణుఁడు రావణునకు నగ్నిసంస్కారాదులు చేయుట.—

వ. అనిన విని రఘువరుండును నద్దశాననుండు నీచెప్పినయంతకుం గలఁడైన నింక వం
దనీయుండ కాని నిందనీయుండు గాఁడు వైరంబు లామరణాంతంబులు గావున నిత
నితోడిమాత్సర్యంబు నాకు లే దితండు దురితదూషితుం డయ్యును సంగరక్రి
యామరనదీనిర్మగ్నుం డగుటం జేసి ప్రక్షాళితసకలమహాపాతకపంకుం డయ్యెం
గావున నితనికి నౌర్ధ్వదైహికక్రియలు వైదికతంత్రోక్తక్రమంబున నిర్వర్తింపు
మనిన నట్ల కాక యని రాక్షసులచేత నగ్నిత్రయంబు దెప్పించి శకటారోపితచం
దనాగురుప్రభృతిసురభీంధనంబులును ముక్తామణిప్రవాళంబులు గైకొని నిశా
చరులు నను దేర మాల్యవత్ప్రముఖమంత్రిననాథుం డై [2]ప్రాశునయను లై నయ
గ్రజన్ము లేతేరఁ బతాకాభిశోభితసువర్ణశిబికయందు దశముఖు నునిచి తూర్య
ఘోషంబు లులియం జని సురభీంధనరచితం బగుచితి ప్రజ్వరిల్ల నధ్వర్యుసహి
తుండై విభీషణుండు మేధ్యం బగుపశువు వేల్చి పృషదాజ్యపూర్ణం బగుస్రువంబు

1. కీదుర్దశాశోచ్యుఁడే. 2. ప్రాకృతు లై నయగ్రజన్ము.

వామభాగంబున దక్షిణహస్తంబున జుహువును సవ్యకరోపరిభాగంబున ధ్రువయు నాహవనీయయు నిడి[1]నాసికయందు స్రువయును గరంబులఁ బ్రాసితయును శీర్షభాగంబున జమసంబును బాదంబుల శూర్పంబును సమంతనిపాత్రయు దరంబునను దధిఘృతకుశపూర్ణపాత్రియు శమ్యయుం దత్పదంబునం బెట్టి ముసలోలూఖలంబులు నరణ్యుత్తరారణులు నవశిష్టపాత్రంబులు నూరుప్రదేశంబునఁ బెట్టి యాహవనీయంబు పూర్వంబున దక్షిణాగ్ని దక్షిణంబున గార్హపత్యంబు పశ్చిమంబునందు నునిచి మఱియు విధేయంబులు సమాచరించి యథాక్రమంబున నగ్రజునకు నిర్వర్తితాగ్నిసంస్కారుం డై యనంతరకరణీయంబులు ననుష్ఠించి క్రమ్మఱి వచ్చి రామభద్రునకు దండప్రణామం బాచరించిన నవ్విభుం డతనిం గౌఁగిలించి సంభావించి యూఱడించి కరుణాకటాక్షసుధారసం బతనిమీఁదఁ జిలికి సౌమిత్రిం గనుంగొని యిట్లనియె. 2263

ఆ. నీవు లంక కరిగి నేఁడు విభీషణు, సకలదానవేంద్రసార్వభౌమ
భావ మంద లంకఁ బట్టంబు గట్టుము, నా ప్రతిజ్ఞ నిండ నమితవైరి. 2264
వ. అని యానతిచ్చుటయు. 2265
క. రమణమెయిఁ బాకశాసన, సముఁ డగురఘువంశతిలకు శాసనమున సం
భ్రమమున నతండు సంపద, నమరావతిఁ బోలులంక కరిగి రయమునన్.
సీ. బలవైరిపురిఁ గ్రిందుపఱుపంగఁ జాలిన, లలితసౌధంబుల చెలువు గలిగి
యేడులోకంబులు నింతియ యనుమాడ్కిఁ, బఱపైన సప్తవప్రములు గలిగి
రోహణాద్రియ పెక్కురూపు లై యున్నట్లు, క్రీడాచలంబుల క్రేళ్లు గలిగి
మేరుశైలంబుతో మేల మాడెడునట్టి, కనకగేహంబుల కలిమి గలిగి
యోలి దెసలకడల మూలల చెంగట, నొదిఁగి యున్నసురమదోత్కటములఁ
దెగడుకరులఁ గలిగి దినమణితేజీల, కంటె నొప్పుతురిక గములు గలిగి. 2667
ఆ. అనుపమానరత్నకనకగేహంబుల, నెగడుదైత్యనాథు నగరు సొచ్చి
నరవరేణ్యుఁ డంత సురగిరిప్రాంతంబు, సేరుశీతరోచి చెలువు గలిగి. 2268

విభీషణపట్టాభిషేకము.

క. మానవపతినందనుఁ డట, నానాతీర్థాంబురాశి నదులజలంబుల్
వానరవీరులచేత న, నూనతఁ దెప్పించె గురుసముల్లాసమునన్. 2269
సీ. సంచితమణిమయస్తంభాభిరామంబు, బహువిచిత్రవితానభాసురంబు
ఘనసముత్తేజితకనకవేదికమును, సాంద్రపల్లవహేమకమ్రకుంభ
ముపకంఠగతమదద్విపసంకులంబును, బుణ్యాంగనాగేయపూరితంబు
మంగళతూర్యాదిసంగీతముఖరంబు, వందిమాగధజనానందితంబు
నై మనోజ్ఞ మైన యాస్థానమండపం, బమర నందు రత్నహైమతుంగ

1. నాసికయందు స్రుక్కును గర్ణంబులయందు ప్రాశియు.

భవ్యసింహాయుక్తభద్రపీఠంబున, నునిచె దానవేంద్రు నుత్సహించి. 2270

క. వారిపురోహితమంత్రులు, దారమతిఁ సంతసిల్లఁ దద్దయు వేడ్కన్
భూరమణావరజుఁడు ప్రియ, మారఁగ నభిషిక్తుఁ జేసె నయ్యసురేంద్రున్.

చ. తరణియు శీతదీధితియుఁ దారలు శేషుఁడు నాదికూర్మమున్
ధరణియు రామునత్కథయుఁ దథ్యముగాఁ గలయంతకాలమున్
దిరముగ లంక యేలు మని దీవన లిచ్చె నిశాటభర్తకున్
గరుణ దలిర్ప లక్ష్మణుఁడు గౌతుకసమ్మదనిర్భరాత్ముఁడై. 2272

వ. అని లక్ష్మణుం డానతిచ్చిన సంప్రాప్తలంకాసామ్రాజ్యుండై విభీషణుండు వివిధ మంగళోపకరణమహనీయమణిభూషణాదులు గొనుచు లక్ష్మణానుచరుండై వచ్చి సవినయంబుగ మ్రొక్కి రామాభిధానుం డగునారాయణునకు సమర్పించిన.

మ. అనఘుం డర్కకులప్రదీపుఁడు ప్రమోదాయత్తుఁడై శక్రసూ
తున కాదివ్యవిభూషణాంబరము లస్తోకోత్సవం బొప్ప ని
చ్చి నయం బారఁగఁ బల్కి వీడ్కొలుప సుస్ఫీతాశ్వసాహస్రకే
తనసర్వాంగకశతాంగుఁడై యరిగె నాతం డింద్రునిం గొల్వఁగాన్. 2274

వ. అయ్యవసరంబున. 2275

క. తనచేరువ ముకుళితకర, వనజుం డగువాయుసుతుని వదనేందురుచిన్
వనచరచకోరపంక్తుల, కనురాగము నివ్వటిల్ల ననియెం బ్రీతిన్. 2276

ఉ. లంకకు నేఁగి సీత నకలంకపవిత్రచరిత్రఁ గాంచి ని
శ్శంకితవృత్తి దా గెలుపుచందము దైత్యులు చచ్చుచందమున్
గొంకక పోరుచందము నకుంఠితసంగరకేళినిర్గతా
తంకు దశాస్యుఁ గూల్చినవిధంబును వేగమ చెప్పి రావనా. 2277

వ. అనిన. 2278

క. జనపతియానతిఁ బావని, దనుజులు దనుఁ జుట్టి కొలువఁ దత్పురమెల్లం
గనుఁగొనుచు సీత యుండెడు, వనవాటికఁ జేర నరిగె వలయితగతి మై. 2279

క. కూజత్పికాలపచ్ఛుక, రాజితగుంజద్ద్విరేఫరవయుతబహుధా
త్రీజాతజాతలత, భ్రాజితవనసన్నికర్షభవ్యతఁ దనరన్. 2280

క. కీలితవిచిత్రతరమణి, జాలకహాటకవితర్దిసంభృతసుమహో
త్తాలతరశింశుపాతరు, మూలనిషణ్ణన్ మహీజ ముద మలరంగన్. 2281

క. వినయాదరసంభ్రమములు, మనమునఁ బెనఁగొనఁగ భయనమంచితభక్తిం
జనుదెంచి కాంచె ముందట, జనకసుతన్ రాముదేవి సాధుచరిత్రన్. 2282

సీ. చెలువేది పవలింటిశీతాంశుకళవోలె, ఘనధూమవృతదీపకళికవోలె
మలినవస్త్రచ్ఛన్నమణిశిలాకయుఁబోలె, నవహిమాకులమైననలినిఁబోలెఁ
కదుపుతోఁ బాసినకొదమజింకయుఁబోలె, వాడువాఱిననవవల్లిఁబోలెఁ

బవనాభిహత మైనక్రొబాలకదళిఁ బోలె, లీనకర్దమమృణాళికయుఁ బోలె
వగలఁ బొగులుచు వలవంత నందికుంది, చేరుగడ లేమిఁ జెక్కిటఁ జేయిసేర్చి
యాత్మవల్లభు రాముని నాత్మలోన, నిలిపి యొుండు దలంపక చెలఁగుసాధ్వి.

చ. పులులకు లోఁగియున్నమృగిఁ బోలికిఁ బాములలోన నున్నలేఁ
జిలుక యనంగ సింహములచెంతను హస్తినిభంగిఁ జేదుటీఁ
గెలకడ నున్నకల్పలతకేళి మహీసుత ఘోరదైత్యకాం
తలనడుమం దమశ్శ్రితరదష్టసుధాకరరేఖచాడ్పునన్. 2284

క. వనరేదుజానకిఁ గని పద,వనజములకు నెఱఁగి భక్తివశమున వినయా
వనతుఁ డయి మ్రోల నున్నం, గని తలఁచి యెఱింగి సీత కడుమోదమునన్.

ఆ. జనకునాజ్ఞఁ బూని సామ్రాజ్య మొల్లక, యడవి కేఁగుదెంచి నట్టివిభుఁడు
కుశలియే యుదారగుణసముద్రుండునా, మఱఁదిసుఖమునొందిమెఱయునయ్య.

వ. అనవుడు. 2287

—హనుమంతుఁడు సీతకు రామునివిజయంబు చెప్పట.—

ఉ. రాముఁడు లక్ష్మణుండును దిరంబుగ నెమ్మది నున్నవార లు
ద్దాముఁడు భానుసూతియును దైత్యవిభుండు విభీషణుండు ని
స్సీమవిభూతి వాలెద రశేషకపీంద్రులు నిర్భరప్రమో
దామృతవార్ధిఁ దేలెద రపాయము లేమియు లేవు జానకీ. 2288

శా. కైలాసాచలచాలనోద్ధతభుజాగర్వాంధు నింద్రాదిది
క్పాలాపాకరణస్ఫుటాధికరణప్రాగల్భ్యసంపన్ను ను
ద్వేలాడంబరదుస్సహాదికరణస్థేమానుభావస్మయుం
బౌలస్త్యుఁ దశకంఠుఁ జంపె నతిశుంభత్ప్రౌఢి రాముం డనిన్. 2289

క. అతికాయుఁ డై తనర్చిన,యతికాయుని మేఘనాదు ననిలో నపరా
జితబలుఁడు లక్ష్మణుఁడు వి,శ్రుతగతిఁ దెగటార్చె నస్త్రశుంభద్గతి నై. 2290

ఉ. అంబరవీథి వచ్చి నిశితాయుధనిర్గతవిస్ఫులింగకా
డంబరు లై నిరంతరజటాలసటాలసదేణరాజఘో
రాంబుదనాదమేదురవియత్కకుబంతరు లై నదైత్యులం
బంబినకింకఁ జంపి రురుబాహులు వానరు లాజి నుగ్రు లై. 2291

ఆ. నీదువల్లభుండు మోదంబు నిండార, లంకలోన గతకలంకచరితు
నాదశాస్యునను జు ననఘు విభీషణుఁ, బట్ట మమరఁ గట్టెఁ బద్మనయన.

క. నీయంత నున్నగతి నిర,పాయంబుగ నూఱడిల్లు మరయఁగ లంకా
శ్రీయుతరాజ్యము రఘుతన,యాయత్తము గాదె సందియం బిం దేదీ. 2293

ఉ. నీరధి గట్టి రామధరణీపతి తమ్ముఁడుఁ దాను లంకపై
దారుణకోపుఁ డై విడిసి దానవకోటులఁ బంక్తికంతునిం

బోర వధించి నిన్నుఁ గొనిపోవఁ గలం డని మున్ను నీకు నే
ధీరతతోడఁ జెప్పినప్రతిజ్ఞలు వచ్చెఁ జుమీ మహీసుతా. 2294

వ. అనునయ్యవసరంబున. 2295

ఉ. వేదనఁ బాపయిం దొరఁగువెచ్చనికన్నులనీరు సాంద్రస
మ్మోదము కల్మిఁ జల్లనయి మున్కొని క్రమ్మఁ గృశాంగయష్టియుఁ
మేదుర మై తనర్పఁగ సమీహితరోమసముద్గమంబున
న్మేదినిపట్టి రామవిభు నెమ్మదిలో నెలకొల్పి సోలుచున్. 2296

క. కపివీర నీవు చేసిన,యుపకారంబునకు సామ్య మొదవంగాఁ బ్ర
త్యుపకృతి సేయఁగఁ దరమే, విపులత్రిజగత్ప్రదానవిధులును సరియే. 2297

చ. పతిహితముం బ్రతాపము నుపాయము శౌర్యము ధైర్యముం సమీ
హితకరణక్షమత్వము నహీనజవంబుఁ బరాక్రమంబు నం
చితవినయంబు నీతియు వశిత్వముఁ దేజము నీక యొప్పు మా
రుతసుత నీకు ధారుణి నొరుల్ సరివత్తురె వారి మెత్తురే. 2298

సీ. నీకతంబునఁ గాదె నృపకులాధీశ్వరుం, డెలమి నావృత్తాంత మెల్లఁ దెలిసె
నీప్రసాదమునఁగా నెరయంగ సౌమిత్రి, ప్రాణముల్ భూపతి పడయ నేర్చె
[1]నిండి దైవాఱిన నీదయచేతఁగా, పరఁగ నేఁ జావక బ్రతికి యుంటి
దుస్తరం బైనపాథోరాశి యెవ్వఁడు, నీవు దప్పఁగ దాఁట నేర్చువాఁడు
రమణ నీ వనుయానపాత్రముఁ జేసి, భూతలేశ్వరుఁ డాపదంభోధి దాఁటె
నెన్నిచూచిన నీఋణ మెట్లు దీఱు, ఘనయశోధామ మా కేడుగడయు నీవ.

వ. అనిన హనుమంతుండు లజ్జావినయవినమితుం డై యి ట్లనియె. 2300

శా. తల్లీ మీ రిటు లానతిత్తురె భవద్దాసుండ మీయాజ్ఞ నేఁ
జెల్లింపం గలవాఁడ మీయభిమతశ్రీ కింత [2]పాత్రుండ ను
త్ఫుల్లత్సత్కరుణుండు భూవిభుఁడు నన్ బోల్పార మన్నించుచోఁ
దెల్లం బైనబలంబునం బరఁగితిం దేజంబునం బేర్చితిన్. 2301

తే. పుణ్యభాగిని భవదీయభూరిశుద్ధ, మహితసాధ్వీత్వసుచరిత్రమహిమఁ జేసి
పరఁగ నెల్లెడ శుభము లప్రతిహతంబు,లయ్యె నిక్కువ మంభోరుహాయతాక్షి.

వ. అని తత్సమీపంబున నతిభయంకరాకారలు [illegible]తివికటదంష్ట్రావికటవదన
లు నతివృత్తోన్నతస్తిమితతారలోహితకపిలాదివర్ణనేత్రలుఁ బరుషతర్జనవచనలు
నగురాక్షసాంగనలం జూచి కోపించి యుగ్రాకారుం డై యి ట్లనియె. 2303

చ. పెలుచనినిన్నుఁ జేరి వెఱపించుచు నూరక యొగ్గు లాడుచుం
గొలఁదికి మీఱ నుగ్రగతిఁ గ్రొవ్వునఁ బాపము నాక చంపఁగా

---

1. నిండఁ దైఁ బాఱిననీకృపామృతమునఁ బరఁగ. 2. పాత్రుండ నే, ఫుల్లాంతఃకరణుండు భూవిభుఁడు.

నలుగుచుఁ బెక్కుచందముల నప్పటి కప్పటి కేడిపించుచుం
గలఁచుచు నున్నయీదనుజకామినులం దెగటార్చి పుచ్చెదన్. 2304

మ. అనినన్ జానకి పల్కె నిట్టు లిది యన్యాయంబు వీ రందఱుం
దనుజాధీశునిపంపు సేయుటకునై దట్టించుచో వీరలం
దనుమాడం దగునయ్య వాతసుత మత్పూర్వోగ్రకర్మంబు ద
ప్పునె వీ రేమిటివార లింతు లెదురే పాల్పడి నీముందటన్. 2305

వ. అని తొల్లి యొక్కశార్దూలంబు వినుచుండ భల్లూకంబుచేతం జెప్పంబడినయది
గల దాకర్ణింపుము. 2306

క. [1]వెఱవక చేసినపాపము, మఱియొక్కఁడు పుచ్చుకొన సమర్థుఁ డగునె క్ర
మ్మఱఁ దనకె కుడువవలయును, మఱలదు వెనువెంట వచ్చు మానుప నగునే.

క. సమయంబు రక్షణీయము, సమయము లంఘింపఁ గీడు సమకూరు నిలన్
సమయంబు దప్పి నడవరు, సమవృత్తిని సత్పురుషులు సన్నుతమతులై.

ఆ. తనదుతొంటిజన్మమునఁ జేయుపాపంబు, శుభము నయినఁ బిదపఁ జొలవ కెలమి
ననుభవింప వలయు నది యెన్నివిధములఁ, లేఁడు గీడు సేయువాఁడు దనకు.

వ. కావున నిరపరాధినులు నిజస్వామివచనపరాధీనలు నగు వీరలం గరుణింపు మిప్పు
డు రావణనిధనంబు వినియు నన్నుం దొంటిక్రియఁ దర్జించుచున్నవారే యని
మఱియు ని ట్లనియె. 2310

చ. ఒకనిమిషార్ధమైన నిట నూరక జీవితనాథు వేడ్కఁ జూ
డక నిలువంగ లే నతివిడంబన మైనను నిర్వహింప ను
త్సుకమతి నున్నదాన నృపసూనున కింతయు విన్నవింపు పొ
మ్ము కపివరేణ్య నీ వనిన మోదితుఁడై తదనంతరంబునన్. 2311

క. చని రామున కప్పలుకులు, వినిపించినఁ గొంతవడి వివేకించి మనం
బునఁ జింతించి క్రమంబున, దనుజాధిపుతోడ ననియె ధాత్రీపతియున్. 2312

ఉ. దానవవంశభాస్వదవతంస విభీషణ నీవ యేఁగి య
జ్జానకి నాదుపంపునఁ బ్రసన్నమతిం దగుభంగి మంగళ
స్నానము సేయఁబంచి విలసన్మణిభూషణదివ్యవస్త్రమా
ల్యానుపమాంగరాగముల నర్థి నలంకృతఁ జేసి తేవనా. 2313

వ. అని పంచిన నతండును సహర్షుండై లంక కరిగి యంతఃపురంబుఁ బ్రవేశించి
నిజాంగనలకుఁ దద్వృత్తాంతం బంతయుం జెప్పి పంచిన వారలు సీతకడకుం జని
మ్రొక్కి దేవీ నీవల్లభుం డగురఘువల్లభుపంపున విభీషణుండు మమ్ము నీసమ్ము
ఖంబునకుం బుత్తెంచెఁ గావున నీవును దద్వచనానురూపంబున మంగళస్నానం
బాచరించి విలసన్మణిభూషణాంగరాగమాల్యాంబరంబులు దాల్చి భవజ్జీవితే

1. మఱియొకఁడు చేయుపాపము, మఱొకఁడు దాఁ బుచ్చుకొన సమర్థుఁ డగునె.

ద్వారుపాలికి విజయంచేయు మనిన జానకి వారల కిట్లనియె. 2314

క. స్నానాంగరాగమాల్యా, నూనాంబరభూషణంబు లొల్ల మదీశుం
గానంగ నిట్ల వచ్చెద, నే ననవుడు వార లిట్లనిరి జానకితోన్. 2315

క. కృతపుణ్యశీల విను నీ, పతియానతి సేయు మనినఁ బడఁతుకయును న
మ్రతమున జలకమున నవా, మృతధౌతశశాంక రేఖ మించు దెగడుచున్.

క. మొదలనె చెలువము నెల వగు, ముదితకుఁ బునరుక్తభావము లగుతొడవు లా
సుదతీమణిఁ జెందుట నొ, ప్పిదమునకుం బాత్ర మయ్యెఁ బెంపు దలిర్పన్.

క. అవిరళమణిభూషణముల, నవనితనూజాత యుజ్జ్వలాంబర యై చా
రువిమలతారలు గలిగిన, నవచంద్రిక గల్గురాత్రి నాఁ దనరారెన్. 2318

క. దానవసుందరు లత్తఱి, జానకి నందలముమీఁద సమ్మద మొదవం
గా నునిచి శారదాభ్రవి, లీనత నేపారుచంద్రలేఖయుఁ బోలెన్. 2319

వ. సగౌరవంబుగాఁ దెచ్చిన. 2320

చ. రజనిచరేశుఁ డత్తఱి ధరాసుతకుం బ్రణమిల్లి ముదంబున్
నిజ మగుభక్తియున్ భయము నివ్వటిలం దగ వేత్రవిస్ఫుర
ద్భుజుఁ డయి క్రందు మాన్పుచుఁ బ్రభూతనిశాచరసేవ్యమానుఁ డై
విజితదశాస్యుఁ డై రఘువీరునకుం బ్రణమిల్లి యి ట్లనున్. 2321

విభీషణుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పించుట.

ఉ. దేవర పంపునన్ వరసతీతిలకం బగుసీతఁ దెచ్చితిం
గావున నీదుదర్శనము కాంతకు నీఁదగు వేడ్క నావుడున్
భూవరుఁ డంత దైన్యమును మోదముఁ గోపము నొంది జాతచిం
తావిలమానసుం డయి రయంబున జానకిఁ బిల్వఁ బంచినన్. 2322

సీ. దానవాధీశుండు జానకిఁ దోడ్తెచ్చు, నప్పుడు చలవేత్రహస్తుఁ డగుచు
సందడి జడియుచు నందంద దైత్యులఁ, గపుల నొక్కుమ్మడిఁ గడఁగి ద్రోయ
ఘూర్ణాయమానమహార్ణవఘోషంబు, ననుకరించుచు మహానినద మొదవ
విని కోసలేంద్రుండు కనుకని వీరలఁ, గలయ నొప్పింపంగ వలవ దుడుగు
వింత లెవ్వరు మన కిందు వీరి నీవు, భీమవేత్రాహతుల నడ్డపెట్ట నేల
కోరి విచ్చలవిడిఁ గనుఁగొండ్రు గాక, చూచునంతన యెగ్గేమి శుద్ధచరిత.

క. చీరలు దగుగృహములుఁ బ్రా, కారములును దగినతెరలుఁ గాపులు మఱువే
నారీజనులకు సమ్యగు, దారం బగుచరిత మొందు దప్పింపంగన్. 2324

క. వ్యసనంబులఁ బరిణయముల, ననమము లగుసంగరముల యాగంబులఁ బ్రో
ల్లసదుత్సవముల మఱువులు, బిసరుహనయనలకు వలదు పృథులవిచారా.

వ. కావున నిది సంగ్రామంబు పరికించిన వ్యసనంబును నగు నింతియ కాదు విజయ
మహోత్సవంబు వర్తిల్లుచున్నయది విశేషించియు మత్సమీపంబునందు దూ

పణీయం బెద్దియు లేదు సానుజమిత్త్రుండ నగునన్నుం జూచుఁగాక తోడ్త మ్మన
వుడుఁ దద్వచనానంతరంబ ముందట సతీజనశిరోభూషణం బగుభూనందనం
దెచ్చి నిలుప నియోగించిన. 2326

మ. ఇనసూనుండును వాయుపుత్త్రుఁడు ధరాధీశానుజుండుం బ్లవం
గనికాయంబులు రాముపల్కులు దదాకారంబునుం జేష్టలుం
గని పత్నీనిరపేక్షుఁ డై యకట భూకాంతుండు చూడంగఁ గో
పనభావంబున నున్నవాఁ డని మదిం భావించి చింతింపఁగన్. 2327

సీ. తొంగలిఱెప్పలఁ దొంగలించుచు సిగ్గు, నునుఁజూడ్కి నడుగుల నూలుకొనఁగ
సరిఁ గూడి తిరిగెడుగరువతనంబున, నిలుకడమైఁ బెంపు నెలకొనంగ
నుపవాసముల డస్సి యున్నయాకొఁదిఁగ, నిలువరించెడులావు వెలితిపడఁగఁ
బెద్దగాలమునకుఁ బ్రియచంద్రుఁ గాంచుట, ఘనసమ్మదాంబుధి గడలుకొనఁగ
దుఃఖ మనియెడుచెఱుపునఁ దొరుఁగునలుఁగు
లనఁగఁ గన్నీరు ధార లై యతిశయిల్ల
బెరుఁగునడలునఁ దనముకుఁజెరమ లగరఁ
దనుతలోదరభావంబు ఘనత నొంద. 2328

క. నయమార రామచంద్రో,దయము మనోజ్ఞత్వ మొంద ధాత్రీతనయా
హ్వాయచంద్రకాంతపుత్త్రిక, ప్రయతస్వేదాపదేశ భరమునఁ గరఁగెన్. 2329

ఆ. అంత సీత యేడ్చె నెంతయు నిట్లని, యడలు నిలుపలేక యార్యపుత్త్రి
నిన్నుఁ బాయఁజేసె నిన్నిదినంబులు, నాపురాకృతోగ్రపాపఫలము. 2330

ఆ. నృపతి తనదుమ్రోల నిస్సహాఖేదంబు, నొంది యేడ్చుసీత నుగ్రదృష్టిఁ
జూచి కెంపుపెంపుచూడ్కుల మొలతేర, నిగ్రహోక్తిఁ బలికె నాగ్రహమున.

క. అవమానవైరు లనియెడి, యవనిజములఁ బెఱికి వైచి యభిమానమునం
దివిరితి దైవాఱించితి, భువనముల ననింద్యకీర్తిభూమామృతమున్. 2332

ఉ. పౌరుషముం బ్రతాపమును బాహుబలంబుఁ బ్రతిజ్ఞయుం బ్రియం
బార ఫలింపఁ జేసితి మదాంధనిశాచరమర్దనంబునం
గ్రూరత నిన్ను మున్ను చెఱ గొంచరు దెంచినపంక్తికంధరుం
బోర వధింపఁ గంటిఁ బరిపూర్ణమనోరథసిద్ధిఁ బొందితిన్. 2333

సీ. నీనిమిత్తంబుగ వానరస్నేహంబు, వాలిఁ జంపుటయును వాయుసుతుఁడు
నినుఁ జూడ వచ్చుటయును బ్లవంగులఁ గూడి, సేతువు బంధించి సింధునాథు
దాఁటుట యీలోనఁ దమయున్నయుద్ధతి, నీవిభీషణుఁ డాశ్రయించుటయును
నితనికి నీలంక యిచ్చెద ననుటయు, వెలయ నిప్పరిచుట్టు విడియుటయును
వాలి దుర్జయుఁ డైనరావణునిఁ జంపి, నెరయ నీచెఱ విడిపించుకొలఁకుఁ జూవె
నేఁగృతార్థుండ నిక్కంబు నేఁడు నాకుఁ, గోర్కు లేపార సఫలతఁ గూడెనిపుడు.

క. మానం బఱయఁగఁ బ్రాణన, మానము మానంబు నఖుఁడు మానమె ధనముల్
మానము విడుచుటకంటెను, మానుగఁ బ్రాణములు విడువ మంచిది తలఁపన్.

క. ఆమానము గాచుటకయి, యీమానము లైన చెయ్వు లేపారంగా
నామహనీయతఁ దగ నిను, నే మగుడం దెచ్చు టెల్ల నింతియ కాదే. 2336

వ. కావున నీయందు నాకుఁ బరిగ్రహబుద్ధి లేదు పురుషునకుఁ బ్రతిజ్ఞాపరిపాలనంబ పరమధర్మంబు సుచరితతీర్థోదకంబులఁ దుర్యశఃపంకంబు గడిగి పరమయశస్సుకృతంబు గూడఁబెట్టుటయ పరమార్థంబు సుధాసాగరశుద్ధం బైనయిక్ష్వాకువంశంబునం బ్రభవించినరాజన్యులు గాంభీర్యౌదార్యౌన్నత్యాదిగుణంబులు పాటించి లోకాపవాదంబునకు నోడి పరిత్యాజ్యం బయినచోఁ దమశరీరంబు నయిన విడుతు రనినఁ దదితరంబు లెంత నీ విన్నిదినంబులు పరదారాభిమర్శకుం డగురావణునింట నుండుటం జేసి నాకు విడిపింప కుండుట లోకంబులయందు యశోలజ్జామానచ్యుతు లవ్వుం గావున నీచందం బనుష్ఠింపవలసె నింతియ కాని నీవలన మాకు నెయ్యంబు లేదు ని న్నొల్ల నీవు వలసినచో నుండు మని మఱియు ని ట్లనియె. 2337

ఆ. ఇంతి వినుము పురుషుఁ డెట్టివాఁ డయినను, బరునియింట నున్న పడఁతి మగుడఁ
బ్రాకృతుండపోలెఁ జేకొన నేర్చునే, యింతకంటె నింద యెద్ది గలదు. 2338

క. ఘనతరసౌందర్యము గల, నినుఁ జూచి దశాననుండు నిశ్చలమతి యై
మనసిజరాగము నొందక, మనమున ధైర్యంబు గలిగి మనలునె చెప్పుమా.

తే. భరతలక్ష్మణశత్రుఘ్నతరణిసూను, వాలినందనదానవవరులలోన
నీమనంబున కెవ్వఁడో నెఱిఁ బ్రియుండు, వానిఁ జేకొను మిప్పుడు వనిత యనిన.

సీ. క్షితిపాలుకోపలోహితదృష్టిపావక, భూరిశిఖాహతిఁ బొగిలి పొగిలి
రామునిష్ఠురవాక్యభీమాస్త్రములు లోన, వఱలఁ గాఁడిన బిట్టు వడఁకి వడఁకి
[1]కాంతానుచితనియోగవిషమహావ్యాప్తి, మూర్ఛిల్లి యెంతయు మునికి మునికి
నరలోకపాలకపరిహారపవనంబుచేఁ దూలి పమురీతిఁ జెదరి చెదరి
తనశరీరంబులోనన తా నడంగు, కరణి దెస లేనివెరవున ధరణి సొచ్చు
పగిది స్రుక్కుచు నప్పటిపరమమోద, మెల్లఁ బోనాడి విన్నయై యెల్లఁబోయి.

ఉ. కన్గొని వేఁడిబాష్పములు గ్రమ్మి పయింబయిఁ బర్వ భీతి యై
నదరుచు విన్నయై నహృదయంబునఁ బొల్పగు హారయష్టి ప
య్యెద దడియంగఁ గానఁబడి యంచితనిర్మలరత్నభూతలం
బదుచితదృశ్యమానమణిధామసముజ్జ్వలభాతి దోఁపఁగన్. 2342

వ. గద్గదస్వరంబు గదుర ని ట్లనియె. 2343

మ. తగునే న న్నిటులాడ నీకు నవవైదగ్ధ్యం బై ననద్యస్త్రనా

1. కాంతానుచితయోగగరళమహావ్యాప్తి.

దిగుణౌఘంబుల శుద్ధి నా నెఱుఁగవే తెంపాడ యుక్తంబె సా
రగరిష్ఠుండవు నీవు దుశ్శ్రవవిచారవ్యక్తిదూరీకృతం
బగువాక్యంబుల నొంప నేల యకటా యన్యాయసంసక్తనే. 2344

చ. అనయము ధాత్రికిం దనయ నై యెలమిన్ మిథిలేశుఁ డైనయ
జ్జనకుఁడు పెంపఁగాఁ బెరిఁగి సమ్మద మందఁగ నీకుఁ బత్ని నై
యినకులుఁ డైనయాదశరథేశ్వరుకోడల నైననాకు ని
ట్లనుచితపాపకృత్యములయందుల వేడ్కలు గల్గనేర్చునే. 2345

ఆ. నృపకులాగ్రగణ్య నీవు బాలుఁడ వైన, నాఁడు బాల నైననాకరంబుఁ
బట్టినాఁడ [1]వదియుఁ బాటిసేయవు దీని, కగ్నిసాక్షి యగుట యరయఁదగదె.

మ. మదధీనం బగుజీవితంబును మనోమానానురాగంబులుం
ద్వదధీనంబులు సేసి యన్యజనచింతాదూర నై తావకా
భ్యుదయం బెప్పుడుఁ గోరుచుండ నిట నీ వుగ్రంబుగాఁ బల్క వ్ర
య్యదు కంటే హృదయంబు వజ్రకఠినం బై యున్న దిప్పట్టునన్. 2347

తే. పాపరతుఁ డైనదైత్యుచేఁ బట్టువడిన
యపుడు లంకాపురంబులో నడఁచునపుడు
పరమదుర్భాషణంబులు పలుకునపుడు
జనకులాధీశవర నాకుఁ జావ తగవు. 2348

చ. పురుషులు నమ్మరేని సమపాల్తులచేష్టితచిత్తవర్తనం
బరయుట దప్పు గాదు మనుజాధిప యుత్తమ కాన నీ వొగిం
బరుసనిపల్కు పల్క వినఁ బా లయితిన్ సభలోన నక్కటా
శరములఁ బోలువాక్యములు సైఁతురటే సతు లింత క్రొత్తురే. 2349

చ. నరవర నీవు చిత్తమున నమ్మనివాఁడవ యేని మున్న న
న్నరయఁగ మారుతాత్మభవు నంపినయప్పుడ నీతలంపుచొ
ప్పరుదుగ నాకు నేర్పడఁగ నాతనిచే నెఱిఁగింతు వేని నే
నెరియుచుఁ బ్రాణముల్ విడుతు నిప్పుడు నన్నిటు లాడఁగూడునే. 2350

వ. అని లక్ష్మణు నవలోకించి యేడ్చుచు ని ట్లనియె. 2351

ఉ. లక్ష్మణ చూచితే యనఘలక్షణలక్షిత నైననన్ను దు
ర్లక్ష్మచరిత్రఁ బోలె వికలస్థితిగా భవదగ్రజుండు దా
సూక్ష్మనిశాత మైనమతిఁ జూడక ఘోరవచోమహోగరు
త్పక్ష్మలితేక్షణాస్త్రములఁ బాల్పడఁ జేయుచు నున్నవాఁ డొగిన్. 2352

సీ. పరవృత్తచేష్టితగభావేంగితంబులు, సూచి తెలియు దీవు శుద్ధచరిత
యౌదార్యగంభీరతౌన్నత్యధైర్యాది,గుణముల నెంతయుఁ గొమరుమిగిలి

---

1. నదియు పాటిసేయుము దీని.

యాగమలౌకికవ్యవహారములయందు, నరయ నీ వెఱుఁగనియదియుఁ గలదె
నను నీవు దగఁ జిన్ననాఁటనుండియుఁ జూచు, చుండుదు విట యెగ్గులున్న వయ్య
యొగి మహీపతి యప్పటనుండి పలుకు, ననుచితంబులు మాన్పంగ ననువు లేదె
పరుషదుశ్శ్రవభీషణభాషణములు, నీవు దయ మాలి విన నెట్లు నేర్చితయ్య.

క. మీ రింత నమ్మకున్నను, గారవ మేపార నన్నుఁ గరుణించి మహో
దారం బగుసొదఁ బెటుఁడు, ధీరమతిం జొత్తు నందుఁ దిర మగుకడఁకన్.

—సీత యగ్నిప్రవేశము చేయుట.—

చ. కలఁగక జాతవేదసుముఖంబున నెంతయు శుద్ధురాల నై
నలువయు శూలియుఁ హరియు నన్ను వెసం గొనియాడునట్లుగాఁ
గొలవక మీరు మెచ్చుగతిఁ జొచ్చెదఁ జిచ్చు మదీయభర్తక
న్నల వగునంతమీఁద శుభశీలత ధారుణి నాశ్రయించెదన్. 2355

మ. అనినం దల్లడ మంది లక్ష్మణుఁడు దైన్యాయత్తచేతస్కుఁ డై
తనలోనం దలపోసి ఖేద మొదవన్ ధాత్రీపతిం జూచి య
జ్జనపాలాగ్రణి సన్నచేసిన నుదంచద్వేగ మేపార నే
చినమంటల్ మొగి మిన్నుముట్ట సొద పేర్చెన్ సీత మోదింపఁగాన్. 2356

తే. పరమపావని యగుసీత పరఁగ నేఁడు, చెలఁగి నాయందుఁ జొచ్చుటఁ జేసి మిగుల
ననఘశీలుండ నయ్యెద నని ముదంబుఁ, బొందు కై వడి మిన్నంది పొదలె నగ్ని.

వ. తదనంతరంబ. 2358

క. తల వాంచియున్న భాస్కర, కులపతికిఁ బ్రదక్షిణించి గుణతరకీలా
కుల మగుసొద చేరంగా, సలలితగతి నేఁగుదెంచి జానకి యంతన్. 2359

చ. వినయముతోడ మ్రొక్కి యరవిందనిభానన వేడ్క వీతిహో
త్రునకుఁ బ్రదక్షిణంబు సనుదెంచి కృతాంజలి యై త్రిలోకపా
వన గతసర్వభావన నివారితకల్మష సర్వనిర్జరా
నన సకలక్రియాధికరణప్రవణాభినివేశ పావకా. 2360

చ. స్థిరమతులార యోసకలదిక్పతులార సురేంద్రులార కి
న్నరవరులార సర్పకులనాయకులార మునీంద్రులార ఖే
చరవరులార యక్షగణచారణగుహ్యకసాధ్యులార వి
స్ఫురదినచంద్రులార వరభూతములార యెఱింగి యుండుఁడా. 2361

క. మీ రిందఱుఁ [1]దగుకరిగాఁ, గోరుచు నే నున్నదాన గురుహితమతి నా
చారిత్రం బేచందం, బేరూపము దాని మీర లెఱుఁగుదు రరయన్. 2362

వ. కావున వాఙ్మనఃకాయకర్మబుద్ధీంద్రియతదర్థంబులం జేసి నిమేషకాష్ఠాకళాక్షణ
ముహూర్త యామ సంధ్యాహోరాత్రపక్ష మాస ర్త్వయన వత్సరపరిగణితంబు

1. 'దగుసుటిగా' అనియే ప్రా.ప్ర.

లగుకాలంబులు సాక్షిగా స్వప్నాద్యవస్థలయందును జ్ఞానాజ్ఞానంబులయందును మద్వల్లభుం డగురఘునాథునకుం దప్పుట లేదు. 2363

క. చాయగతి నాదుచిత్తము, పాయక రఘునాథునంద § పరఁగునయేనిన్
న్యాయము దప్పక దహనుఁడు, ధీయుక్తిన్ నన్నుఁ గాచు § ధృతియొడఁగూడన్.

తే. దుష్టకల్మషబుద్ధి నై § దోషముననను, జనకులాధీశునకుఁ దప్పి § సచ్చరిత్ర
మొదలి నడుచుట గలిగిన§సీక్షణంబ, చెలఁగి నను నగ్ని భస్మంబు§సేయుఁగాత.

మ. అనుచున్ నిశ్చలచిత్త యై రఘుకులేం§ద్రాయత్తచింతావశం
బునఁ దాత్పర్యము గల్గి నిర్మలలస§ద్బుద్ధిప్రసాదంబు పెం
పున నభ్రంకషకీలుఁ డై కనలుచున్ § భూరిప్రభుం డైనయ
య్యనలుం డుప్పతిలంగఁ జొచ్చె నిరపా§యస్నేహరాగంబునన్. 2366

ఆ. అనఘమంత్రపూత § మైనయాజ్యాహుతి,పగిది ధరణిపుత్రి § పడియె నంతఁ
దేజ మెసఁగ నగ్ని§దేవుండు మిన్నంది, మహితశిఖలు గలిగి § మండఁ జొచ్చె.

ఉ. లోలవిలాసఖేలనవి§లోచనమీనము లాననాబ్జముల్
లాలితబాహువల్లరిమృ§ణాళములుం బృథుకేశభారశై
వాలము నొప్ప సీత యన§వద్యపవిత్రచరిత్రవిస్ఫుర
చ్ఛీల కృశానునందు సర§సీగతిఁ జూడఁగ నొప్పె నంతయున్. 2368

చ. పవడపురాశిలోనినవ§భర్మశలాకయుఁబోలెఁ జారుప
ల్లవములకుప్పలో నిడిన§లాలితచంపకదామమట్లు ర
క్తవనజరాజిహంసి యనఁ§గా నరుణాభ్రములోన నున్నయా
నవశశిరేఖఁబోలె దహ§నస్థిత [1]యయ్యె విదేహకన్య దాన్. 2369

వ. అప్పుడు పతివ్రతాశిరోమణి యగుసీత దహనశిఖావృతయై యున్నం గనుంగొని దానవాంగనలు శోకింప నిశాచరులు దుఃఖింపఁ గపులు సమాక్రందనంబులు సేయ సుగ్రీవుండు బెగ్గిల విభీషణుండు పారవశ్యంబు నొంద నంగదుండు విన్నఁదనంబు సెంద హనుమంతుండు ఖేదింప లక్ష్మణుండు వగలం బొగుల రాఘవుం డవాఙ్ముఖుం డై నిర్వేదింప సుర లనుచితం బన సాధ్యు లన్యాయం బన యక్షు లనుపేక్షణీయం బన గంధర్వు లద్భుతం బన మహోరగంబులు తగ దనఁ జరాచరంబులు దృశ్యాదృశ్యంబులు నగుభూతంబులు దల్లడిల్ల మహాభూతంబు లాక్రోశింప నక్కోలాహలంబు లోక్కపెట్ట నొదవిన. 2370

సీ. ప్రమథులు నను దేర § బాలేందుధరుఁ డైన,మూఁడుగన్నులవేల్పు§మున్నుగాఁగ
జగములసృజియింపఁ§జాలి యాద్యుం డైన,చతురాస్యుఁ డగుపద్మ§సంభవుండు
గమనీయవికసిత§కమలపత్రము లన, వేయికన్నులు గల§వేల్పుతోడు
వహ్ని కాలాసుర§వరుణానిలశ్రీద, శూలహస్తులుఁ గూడి § సురుచిరముగ

1. యై మిథిలేంద్రకన్య దాన్.

గరుడసిద్ధసాధ్యϟగంధర్వఖేచర, యక్షపక్షినాగϟయాతుధాను
లాదిగాఁగఁ బుష్పϟకారూఢు లయి రాము, దీరఁ జూడ నేఁగుϟదెంచి రెలమి.
క. అత్యాదరమున రాముఁడు, ప్రత్యుత్థానంబు సేసి ϟ భక్తి యెసఁగ న
న్నాత్యాదివిధు లొనర్చెం, బ్రీత్యుత్కర్షాతిరేకϟబృంహితతనుఁ డై. 2372
వ. తదనంతరంబ. 2373
క. అంభోవాహంబులు నిఖిలాంభోధులుఁ గూడి మ్రోయుϟననువునఁ బృథుసం
రంభమున లోకపాలురు, గంభీరార్థముల ననిరి ϟ కాకుత్స్థునకున్. 2374

—✿ ఇంద్రాదిదేవతలు రాముని స్తుతించుట. ✿—

శా. నీతత్త్వం బెఱుఁగం దలంపఁ దగ వర్ణింపంగ శక్యంబె మా
చేతఃపద్మగృహంబులన్ మెఱఁగి యక్షీణానుభావంబునన్
భూతాదిప్రకృతిప్రపంచరచనాϟభూమవ్యవస్థానసం
జాతప్రౌఢిమ గల్గి యుండుదువు చంϟచద్విభ్రమాదభ్రతన్. 2375
శా. వేదాంతంబులయందు నీ వొకఁడ వై ϟ వేద్యస్థితిం బొంది లో
కాదిత్వంబున నొప్పి సంసృతిపదార్ϟయత్తాతిదూరుండ వై
రోదోంతంబు సమాక్రమించి గురుచిϟద్రూపంబు నీ వై బహు
ప్రాదుర్భావము నొంది యుండుదువు శుంϟభత్ప్రాభవస్ఫూర్తి వై. 2376
వ. స్థూలసూక్ష్మగురులఘుకఠినమృదువ్యక్తావ్యక్తరూపారూప గుణాగుణ సన్నాసన్న
సరసనీరసత్వాదిరూపంబులు నీవ కాక యన్యథాభావం బెఱుంగ మవి నిర్వర్తక
ప్రవర్తనం బై విలసించు. 2377
తే. నీవు నారాయణుండవు ϟ నీరజాక్ష, శంఖచక్రగదాశార్ఙ్గϟశాలి వీవ
యేకశృంగవరాహంబ ϟ వీవ దేవ, యక్షరం బగు బ్రహ్మంబు ϟ నరయ నీవ.
తే. నీవు విశ్వంబులోపలϟనరయఁ గలవు, తలఁప విశ్వంబు నీయందϟనిలిచియుండు
వెలయ విశ్వంబునకు నీకుϟవేఱు గలదె, నిజము సర్వంబుఁ దలఁపంగϟనీవ కావె.
సీ. ఆరయ రూపనాϟమాదిభేదంబుల, విశ్వంబునం దెల్ల ϟ వెలయు దీవు
కావున నిట నీవు ϟ కానిది యెద్ది యీ, కమలసంభవసృష్టిఁ ϟ గలదు దాని
నే మెఱుంగుట లేదు ϟ నీ వాదిమూర్తివి, నీనిజరూపంబు ϟ నిక్కవముగఁ
దెలియ నెవ్వఁడు చాలుϟదృష్టిగోచరుఁడవు, కాకుండియును నెప్డుϟగలవు నిన్నుఁ
దలఁచునాతండు పుణ్యుండు ϟ ధన్యతముఁడు
నొగి నుతించినయాతండు ϟ యోగ్యతముఁడు
వెలయఁ బొడగన్నయాతఁడు ϟ విదితయశుఁడు
సకలలోకంబులకు నెల్ల ϟ సాక్షి వీవ. 2380
వ. భూమ్యాదిలోకంబులును సప్తసాగరంబులును సప్తద్వీపంబులు నుపద్వీపంబు
లుఁ బృథివ్యాదిభూతంబులును మేరుహిమవదాదిమహాగిరులును గాలవిశాఖాహ్న

వీప్రముఖపుణ్యనదులును మానసాదిసరోవరంబులును నందనచైత్రరథాదినానావనంబులును మృగపక్షిసరీసృపతిర్యగ్జాతిసత్త్వంబులును మనుప్రభృతిరాజలోకంబులును నారదాదిదివ్యతపోధనులును మహేంద్రాదిదిక్పతులును జిత్రసేనాదిగంధర్వులును మాణిభద్రాదియక్షులును శేషవాసుకిప్రముఖనాగకులంబును హిరణ్యకశిపుప్రముఖదైత్యకులంబును ద్వాదశభాస్కరులు నేకాదశరుద్రులు నష్టవసువులు నశ్వులును నక్షత్రగ్రహతారకాగణంబులును బితృదేవతలును నిమేషాదికాలంబులును యుగమహాయుగకల్పంబులును మంత్రతంత్రంబులును యజ్ఞాంగంబులును నాగమంబులును శాస్త్రంబులు నేకాద్యనేకసంఖ్యలును మఱియు నవ్యంబులు ననంతకోటిబ్రహ్మాండంబులు నీకుక్షియందడంగియుండు నీ వెంత గలవో యట్టినీవు యమనియమాద్యష్టాంగయోగపరాయణు లగుపరమయోగీంద్రులమనంబుల వర్తింతువు భవదీయం బగుమాయాప్రపంచంబున మోసపోయి కాదె యనిత్యంబులుఁ దాత్కాలికసుఖలేశాభాసకంబులును సకలదుఃఖైకాయతనంబులును నిరర్థైకహేతువులు నగుసాంసారికబంధంబులం దగులువడి మానవులు విఱుగడ లేకున్నవా రవిద్యాపరాధీనులై యున్నవారలకు నీపరతత్త్వం బెఱుంగం బోలునె రాగాదిరసానుప్రవేశ [1]దృఢీకృతం బగు నజ్ఞానగ్రంథి వదల్పనేరక వివిధజన్మాదుల నొందుచుఁ [2]దదీయక్లేశంబు లనుభవించుచున్నవారు నిన్నెఱుంగునతఁడు నిన్ను ముట్టువాఁడు నీయంతవాఁడ యగు నిన్ను నిట్టివాఁ డని వర్ణింపఁ దరంబు గాదు. 2381

మ. భువనంబుల్ మనుపంగఁ బూని సుమనః✽పూగంబులం గావఁగా
రవివంశోత్తముఁ డైనయాదశరథేం✽ద్రశ్రీమహాపుణ్యగర్భ త్రకుం
బ్రవరానందము గల్గ నందనుఁడ వై ✽ భాసిల్లునారాయణుం
డవు నీ వారయ మర్త్యమాత్రుఁడవె యీ✽థప్రాభవా రాఘవా. 2382

శా. పాతివ్రత్యగుణంబు సుస్థిరమతిం ✽ బాటించి కళ్యాణస
చ్చేతోవృత్తిఁ దనర్చి లక్షణములం ✽ జెల్వొంది శుద్ధక్రియో
పేతప్రక్రియ యైనజానకి భవ✽త్ప్రేమానురూపంబుగాఁ
బ్రీతిం బుట్టినయాదిలక్ష్మి దలఁపం ✽ బృథ్వీతలాధీశ్వరా. 2383

చ. అకట యుపేక్ష సేయఁ దగు✽నయ్య రఘూద్వహ మందుచున్నపా
వకమునఁ దత్సతీత్వగుణ✽వైభవ మొప్పఁగ నుండునట్టిజా
నకి నిటు చూచుచుండఁ దగు✽నా పిలిపింపఁగదయ్య సాధ్వి నూ
రక చెడనాడ కేల యను✽రాగదయామృతదృష్టిఁ జూడవే. 2384

క. వనజేక్షణ నారాయణ, నిను నీ విట మఱవఁదగునె ✽ నిర్దయమతి వై
జనకసుత నుపేక్షింతురె, మనుజేశ్వర మమ్ము నెలమి ✽ మన్నింపఁగదే. 2385

1. ద్రఢీకృతం బగునజ్ఞానగ్రంథి గదల్ప. 2. దదీయక్లేశంబు లనుభవించువారు.

మ. అని యావేలుపు లిట్లు పల్కి మదిలో । నత్యంతమున్ సంతసి
ల్లి నరేంద్రుండు సమంచితాదరసమా । లీఢాశయుం డై లస
ద్వినయానమ్రశిరస్కుఁ డై దశనకాం । తిజ్యోత్స్నలన్ దేవచి
త్తనవీనోత్పలసంచయంబులు ప్రమో । దం బందఁగా నిట్లనున్. 2386

క. మీరు నను బెక్కుభంగుల, నారాయణుఁ డనఁగ వలదు । నరుఁ డనఁ దగు నే
నారయ దశరథరాముఁడ, నీరేరుహలోచనుండ । నే తలపోయన్. 2387

వ. అని పలికిన. 2388

ఆ. అనఘుఁ డైన దశరథా । త్మజువచనంబు, విని మనంబులోన । వేడ్క నిగుడ
వనజసంభవుండు । వసుమతీపతికి ని, ట్లనియె సాంత్వవినతు । లమరునట్లు.

— బ్రహ్మ రాముని స్తోత్రము సేయుట. —

తే. వేయిగన్నులు వెలుఁగంగ । వేయిదలలు, వేయిచరణంబు లింపార । వివిధరూప
ధరుఁడ వై యుండు దచ్యుత । సరసిజాక్ష, శార్ఙ్గచక్రగదాధర । జలజనాభ.

సీ. నే నీదుహృదయంబు । నీజిహ్వ భారతి, నీరోమకూపముల్ । నిర్జరాలి
నీనిమేషము రాత్రి । నీసమున్మేషంబు, దివము నీపలుకులు । దెలియ శ్రుతులు
నీసముచ్ఛ్వాస మ । నిలము నీకన్నులు, ప్రాలేయభానుండు । భాస్కరుండు
నీరోష మనలుండు । నీప్రసాదము సుధాం, భోరాశి నీపదం । బులు ధరిత్రి
నీశిరంబు నభము । నీమహాస్తంబులు, దెసలు నీదుమూర్తి । త్రిభువనములు
లోకమయుఁడ వీవు । లోకాధిపతి వీవు, లోకనుతుఁడ వీవు । లోకభరిత.

సీ. మేదినీశ్వర మున్ను । మీనంబ వై నీవు, వెదకి తెచ్చితివయ్య । వేదసమితిఁ
గాకుత్స్థకులదీప । కమఠంబు నీ వయి, యమృత మిచ్చితి వేడ్క । నమరతతికి
క్షితిభృదుత్తమ నీవు । కిటిరూపధరుఁడ వై, ధరణి యెత్తితి సము । ద్దామశక్తి
నరవరాధిప నీవు । నరసింహమూర్తి వై, రాక్షసోరస్స్థలి । వ్రచ్చితయ్య
వామనత్వంబు ధరియించి । వఱలి నీవు
ముజ్జగంబులు చేకొంటి । మూఁడడుగులఁ
బరశురాముఁడ వై భూమి । పతుల నెల్ల
నరవి ముయ్యేడుమాఱులు । చంపితయ్య. 2392

క. ఆనీవు జగద్ధితముగ, మానుషవేషంబు దాల్చి । మహిమోన్నతిమె
మానుగ దశముఖుఁ జంపితి, దానవసేనావిరామ । దశరథరామా. 2393

క. రాఘవ నీబలవీర్య, శ్లాఘావిక్రమవిశేష । సందర్శనముల్
మోఘములు గావు ఘనవిభ, వౌఘములకు నాస్పదంబు । లుర్వీనాథా. 2394

వ. అనునయ్యవసరంబున విశ్వమయుండును విశ్వైకసాక్షియు విశ్వపావనుండును
నగు వైశ్వానరుండు సముత్తాలాభీలజ్వాలావళీదహ్యమానంబు లగునింధనంబు

బులు పాయఁ ద్రోచి యస్వేదబిందుజాలాంచితయు నమ్లానవదనపంకజయు న
క్లిష్టతనువల్లికయు నతాంతలతాంతమాలికయు ననవసన్నాంగరాగయు ననాహ
తదుకూలయు ననిర్ధూతకేశకలాపయు నకంపమూర్తియు నవిచ్ఛిన్నహారా
ద్యలంకారయు నవిపాయానసూయాదత్తపుణ్యాంగరాగగంధబంధురమూర్తి
యు నై తొంటిక్రియ నున్నం గనుంగొని కపులు నసురులును సబాష్పనయను
లై నృపతి కిప్పురంధ్రీరత్నంబు నిన్నియెగు లాడం దగ దన వసుమతీదుహిత
యగుసీతను రఘునాథుసన్నికర్షంబునకు నెత్తికొని తెచ్చి ముందఱ నిల్పి యి
ట్లనియె. 2395

—•• అగ్నిదేవుఁడు సీతమహత్త్వము చెప్పి రామున కొప్పించుట. ••—

చ. రఘుకులదుగ్ధవారినిధి-రాజ భవత్సతి దూషితక్రియా
లఘుచరితానుషక్తమెయి - లౌల్యము దాల్చి చరింప నేర్చునే
యఘములు జానకిం దలఁచి-నంతనె నాశము నొందు నీకు ని
ట్లు ఘనతరాగ్రహంబునఁ గ-డుం జెడ నాడుటఁ జూడ యుక్తమే. 2396

క. పసచెడవు మేనిమెఱుఁగులు, గసుగందవు క్రొవ్విరులును - గనుఁగవ ధూమ
ప్రసరమున నెఱ్ఱఁబాఱదు, వెసఁ దలచీరయును నట్ల - వెలయుటఁ గంటే.

ఉ. దైవము ప్రాణమిత్త్రుఁడును - దాత సఖుండును జీవితార్థముల్
నీవుగ వాఙ్మనఃకరణ-నిశ్చయబుద్ధిశరీరదృష్టిసం
భావితవృత్తి నేమఱక - పన్నుగ నిన్నె తలంచు నన్యదు
ర్భావన లేదు భూమిసుత - భవ్యచరిత్రపవిత్ర భూవరా. 2398

చ. చపలాత్ముం డగుదానవాధిపతియా-జ్ఞన్ వచ్చి నక్తంచరుల్
కృప యొక్కింతయు లేక యుగ్రగతి జం-కింపంగ నోలిం బ్రలో
భపువాక్యంబులు పల్కి బిట్టు వెఱపిం-పన్ నొవ్వఁగా నాడినన్
విపులస్వాంతమునం గలంగఁబడ దు-ర్వీకన్య రాజోత్తమా. 2399

క. శుచి నై జగములకుఁ బరమ, శుచిత్వ మొనరించు నే వ-సుమతీతనయా
రచితప్రవేశమునఁ గడు, శుచి నైతిఁ గృతార్థభావ-సుభగుఁడ నైతిన్. 2400

సీ. మందారభూజంబు - మరగినభృంగికిఁ, బిచుమందశాఖపైఁ - బ్రేమ గలదె
లలి మానసంబున - మెలఁగెడుహంసికి, వెలయఁ బల్వలముపై - వేడ్క గలదె
మలయద్రుమంబున - మలయుభుజంగికి, బర్బూరతరువుపై - [1]వలపు గలదె
భాస్కరోదయమున - భాసిల్లుపద్మిని, కిందుకరస్పృష్టి - నెలమి గలదె
రాజితానేకసద్గుణా-రామ రామ, ధర్మపాలనపరమ నీ-ధర్మపత్ని
యైనసాధ్వికి సీతకు - నన్యునందుఁ, గూర్మి యేచందమున సమ-కూడునయ్య.

ఉ. కావున నీవు నాపలుకుఁ - గైకొనఁగాఁ దగుఁ గాదు నాక సం

1. ఁబరపు గలదె.

భావనతోడ నచ్చరిత భాసుర మైనమహీసుతన్ దిగీ
శావలి సంతసిల్లఁగఁ బ్రియం బొదవంగఁ బరిగ్రహింపు రా
జీవహితాన్వయాభరణ సింధుగభీర గుణైకభూషణా. 2402

వ. అని సీత నొప్పించి విన్నవించిన. 2403

క. ఆపావకువచనంబులు, భూపాలకమౌళి విని ప్రభూతస్ఫుటచిం
తావరుఁ డై తనయాత్మ ని,రూపించుచు నట నిరుత్తరుం డై యెలమిన్.

వ. ఒక్కింత విచారించి హిరణ్యగర్భవిరూపాక్షులుం బురుహూతప్రముఖదిక్పతు
లును గంధర్వయక్షోరగాదులును మునులును వినుచుండ దశనచ్ఛవివ్యాజంబు
నం దనయశంబు సకలహరిదంతరాళంబులు నిండ ధీరధారాధరోదారనాదంబు
న సందర్శనాగతస్కందమయూరంబు మత్తకలాపం బై యద్భుతనర్తనం బొన
రింప నిట్లనియె. 2405

చ. సురనదివోలె భూమిసుత శుద్ధమనోజ్ఞచరిత్ర శీలబం
ధురతరచిత్త దా నెఱుఁగుదున్ భయభక్తులు గల్గి నాయెడం
దిర మగుకూర్మి నెంతయుఁ బ్రతీత్యయ కావున నీమృగాక్షియం
దరసిన లేదు దోషము సదాదరణీయగుణాఢ్య యెల్లెడన్. 2406

క. నలకూబరుశాపంబున, బలిమిమెయిన్ రావణునకుఁ బరకాంతల ని
మ్ములఁ గవయరామి యెఱుఁగుదుఁ, గలచి పతివ్రతలఁ జేరఁగాఁదర మగునే.

చ. జలజిని శీతభానురుచిసంగతిచే వికసింపనేర్చునే
వెలయఁగ నాకుముద్వతి రవిద్యుతివేఁడిమి నుల్లసిల్లునే
నెలకొని పాఱునిర్ఝరిణి నీరధిఁ జేడ్పడి పాసిపోవునే
నిలుకడ తప్పి సీత యతినీచపువృత్తికి వేడ్కసేయునే. 2408

చ. ఘనతరదోషుఁ డై నదశకంఠుఁడు దాఁ గొనిపోయి జానకిం
దనవనభూమిలో నిలుపఁ దద్దయుఁ గాముకుభంగి రాఘవుం
డనుచితవృత్తిఁ దెచ్చె ననయుం బపకీర్తికి నోడఁ [1]డన్మహీ
జనులమహాపవాదమును సైఁపక చేసితి నింత యుత్తటిన్. 2409

శా. సందేహంబులు మానె నన్నియు మనస్సంతాపముం దీఱె నా
నందానూనపయోధి వెల్లివిరిసెన్ నాకోర్కి సేకూరె భూ
నిందావాదము లెల్లఁ బాసె మదియున్ నిశ్చింతభావస్థితిం
బొందెన్ సంస్తవనీయకీర్తి నయుతిం బుణ్యాతిరేకంబునన్. 2410

మ. భవదాజ్ఞామహిమాతిభూతి నెలమిం బాటించి నే జానకిం
బ్రవరప్రీతిఁ బరిగ్రహించితిఁ గృపాపర్యాప్తసత్కాంతి న
త్యవదాతం బగుచూడ్కి నాదెసఁ బ్రియం బారంగ నూల్కొల్పి గా

1. దంచు భూజనుల.

రవ మొందం గరణీయ మేది నయ మాఁకరం జెప్పఁడా చేసెదన్. 2411

—శివుఁడు రాముని స్తుతించుట.—

వ. అనిన. 2412

ఆ. రాజతాచలైక । రాజితనిలయుండు, రాజరాజసఖుఁడు । రాజమౌళి
రాజమౌళి యైన । రాజీవహితవంశ, రాజమానుఁ డైన । రాముఁ బలికె. 2413

క. నీకు సరి గలరె రాఘవ, లోకపరిత్రాణభరణ । లోలుఁడవు పర
శ్లోకచరిత్రుఁడవు సురా, నీకభయాపహృతిమాన । నీయుఁడ వెందున్. 2414

చ. సురలకు గుండెతల్లడము । [1]శూరులడెందములోనికొట్టు ఖే
చరతతికంటిలో[2]నలుసు । సాధ్యులకొంగున నున్నచిచ్చు భూ
సురులకు నెల్లనాఁడు మెడఁ । జుట్టినపాము మునీంద్రకోటిపైఁ
బొరిఁ బడ నున్నయాఁపిడుగుఁ । బొల్పఱఁజేసితి వీవు రాఘవా. 2415

వ. కుంభకర్ణమేఘనాదాతికాయమహాకాయాదు లగుమహాసురుల [3]నసంఖ్యేయుల నజేయులం దెగటార్చి ప్రాజ్యం బగుస్వారాజ్యంబు నిష్కంటకంబు గావించి సకలభువనంబులు నిరాతంకంబులుగాఁ బావనంబులు సేసి తింక నీవు కృతకృత్యుండవు కరణీయవిశేషం బెద్దియు లే దయినను జేయవలయునది యెయ్యది యనిన భవజ్జనని యైనకల్యగుణసాకల్య యగుకౌసల్యయు నీకుఁ బరమభక్తుండు ననురక్తుండును శుభచరితుండు నగుభరతుండు నాతనిజనయిత్రి యైన కేకయరాజపుత్త్రియు భవద్వనవాసైకసహచరుండును రణాగ్రచరుండును నగులక్ష్మణుతల్లి పోషితమిత్ర యైనసుమిత్త్రయు వీరశత్త్రుఘ్నుం డగుశత్త్రుఘ్నుండు నితరబంధువర్గంబులు నీదర్శనంబుఁ బ్రతీక్షించుచున్నవారు గావునం బరాయోధ్య యగునయోధ్య కరిగి వారల యథాక్రమంబున సంభావించి సకలప్రధానప్రజానురంజనంబుగా రాజ్యంబు సేయుచు హయమేధముఖంబు లగుమఖంబు లనేకంబులు నిర్వర్తించి సముచితదక్షిణాప్రదానంబుల మహీసురులం దనిపి సుఖంబు లనుభవింపు మని మఱియు ని ట్లనియె. 2416

క. నీజనకుఁడు దశరథుఁ డదె, నీజయమున కాత్మ మెచ్చి । నిర్జరతతిచేఁ
బూజితుఁ డై వరపుష్పక, రాజితుఁ డై వచ్చినాఁడు । రాఘవ కంటే. 2417

క. ముదమున సావరజుఁడ వై, మది నుల్లాసంబు నిగుడ । మహితస్థితి న
భ్యుదయమ్ము నెదుర్కొనుగతి, సదయుని దశరథునిఁ గనుము । సదమలచరితా.

క. అనినన్ భక్తిముదంబులు, పెనఁగొనఁ బులకించి మించి । పెరిఁగినకడఁకన్
జనవిభుఁడు సానుజుం డై, జనకునకు నమస్కరించె । సంభ్రమలీలన్. 2419

వ. నందనద్వయంబును దనకుఁ బ్రణామం బాచరించినం దిగిచి గ్రుచ్చి కౌఁగిటం

1. 'సూరులడెందము' అ. ప్ర. 2. కసవు. 3. 'అజేయుల' ననియే శక్యార్థమునఁ గవి ప్రయోగించియున్నాఁడు.

జేర్చి మూర్ధఘ్రాణంబు సేసి పుత్త్రస్పర్శముఖావలోకనసుఖంబు సురలోకసు
ఖాతిశాయిగాఁ దలంచుచు ని ట్లనియె. 2420

సీ. త్రైలోక్యరక్షణదక్షు మహాప్రాజ్ఞు, శూరధురంధరు శుభచరిత్రు
నిన్నుఁ బట్టముగట్ట నెఱయ నాయిత మయ్యుఁ, బాపపుఁగైకేయి పలుకు లట్లు
విని కాననమునకు వేవేగ పంపితిఁ, గీడ్పాటు మై వివేకింప నైతి
రాజవై సుఖలీల రాజ్యంబు సేయంగ, హీనపుణ్యత జూడఁ గాననైతి
నాకవాసి నయిన నన్ను నీశోకాగ్ని, కడఁగి యెల్లప్రొద్దుఁ గ్రాఁచుచుండు
వెరవిఁడితనమునకుఁ బురపురఁ బొక్కుదు, స్త్రీపరత్వమునకు సిగ్గువడుదు.

క. నీముఖసందర్శనమున, నామది వగ లెల్లఁ బాసె నరనుతగుణ నిన్
రామ యని పిలుచుభాగ్యం, బీమహి లేదయ్యె నాకు నినసమతేజా. 2422

ఉ. మంజుగుణాధివాస పరమప్రియశుద్ధచరిత్రతోఁ బ్రజా
రంజనతత్పరుండ వయి రక్షణశిక్షణదక్షతన్ ద్విష
ద్భంజనకృత్య మేమఱక బాహ్యవిపక్షజయంబు గల్గి యి
క్కంజహితాన్వయంబు సవికాసముగాఁ బ్రభవింపఁ జేయుమీ. 2423

వ. అని తనమ్రోల ముకుళితకరకమలుం డయి యున్నసుమిత్త్రాపుత్త్రునిం జూచి
యి ట్లనియె. 2424

ఉ. రామునిఁ గొల్చి నీ విటు లరణ్యములందుఁ జరించి విక్రమ
శ్రీమహనీయకీర్తి విలసిల్లితి నీ విటమీఁద నెంతయుం
బ్రేమము భీతియుం గలిగి పెంపుగ నన్నకు భక్తి సేయుమీ
యీమహితాత్ముఁ డారయ మహీపతిమాత్త్రుఁడు గాఁడు పుత్త్రకా. 2425

వ. అని పలికి తనకు మ్రొక్కి లజ్జాత్రాసభక్తినమ్రవదన యై యున్నమైథిలిం గ
నుంగొని సస్నేహబహుమానంబుగా ని ట్లనియె. 2426

తే. ఉద్భవానుగృహీతోర్వి పురుచరిత్ర, విహసితారుంధతివి సంప్రవేశపూత
హవ్యవాహవు శుభచిహ్నభవ్య వీవు, పరమకళ్యాణి నినుఁ బోలు పడఁతు లేరి.

క. నీతగునడవడి యెఱిఁగియు, నాతనయుఁడు భువనసమితి నమ్మికకై యా
దైతేయగృహస్థితిసం, భూతం బగుసందియంబుఁ బోరిఁ బెడఁ బాపన్. 2428

ఆ. నిన్ను నొవ్వఁబలికె నీచేఁ బ్రమాణంబు, గొనియెఁ గాని నమ్మకునికిఁ గాదు
తల్లి నీవు తెటతెల్లమి సేసితి, మనమునందు నతనిఁ గినియ వలదు. 2429

క. పతి దైవము సతులకుఁ దాఁ, బతియ పరాయణము పతియ పరమహితుండుం
బతిశుశ్రూషాపర యగు, సతివసుమీ పరమపూజ్య యఖిలజగములన్. 2430

ఉ. శ్రీమహనీయమూర్తుల నశేషజనస్తవనీయకీర్తులన్
భూరిగుణాభిరాములఁ బ్రభూతభుజాబలశక్తిధాములన్
రామునిఁ బోలుపుత్త్రులఁ బరార్థచరిత్రుల సత్పవిత్రుల

స్థిమహితాత్ములం గనుము § నీ వని దీవన లిచ్చె న త్తఱిన్. 2431

—ఇంద్రునివరంబున మృతవానరులు పునర్జీవితు లగుట.—

చ. అనునెడ నింద్రుఁ డి ట్లనియె § నంబుజలోచన నీవు మాకుఁగా
మనుజుఁడ వై జనించి యతి§మానుషశక్తి వహించి పోరులన్
దనుజులఁ ద్రుంచి మాతగుప§దంబులు వేడ్కఁ దిరంబు సేసి జీ
వనములు నిల్పి కాచితివి § వారిజబాంధవవంశవర్ధనా. 2432

సీ. నీనిమిత్తంబున § నిర్జరావలిఁ గూడి, నాకాధిపత్యంబు § నాకుఁ గల్గె
నీప్రభావంబున § నెఱి హవిర్భాగంబు, లంచితస్థితి సంభ§వించె నాకు
నీప్రసాదంబున § నిఖిలదిక్పతులును, దమతమరాజ్యప§దములు గనిరి
నీదయామృతదృష్టి § నిగిడిన నిక్కంబు, పాతాళవాసులు § బ్రదికి రెలమి
మాకు నెంతయుసమకూరె§మంగళంబు, తోయజాక్షులతోఁగూడి§తొంటిపగిది
గలిగెఁ గ్రీడింప నెమ్మది § నెలమి మిగుల. [1]నీవ శరణంబు రాఘవ§నిక్కమరయ.

వ. పరిపూర్ణసుగుణాభిరాముండును నిష్కాముండును బూరితభక్తమనోరథుండును జగన్నాథుండును జనార్దనుండు నగు నీకు వరంబు లిచ్చెద నంగీకరింపు మ మట [2]చేలతనం బయినను నీకుం బ్రియంబు లయినవాని నడుగు మిచ్చెద ననిన రామచంద్రుం డి ట్లనియె. 2434

చ. నెఱయఁగ నీప్రసాదమున § నిర్జరలోకలలామ నాకు నే
కొఱఁతయు లేదు కోరఁ దగు§కోర్కియు నెద్దియుఁ గాన నైన నా
కొఱకు రణంబునందుఁ గపి§కుంజరు లీల్గినవారు వీరలన్
మఱలఁగ వేడ్క నిచ్చుటయ § మన్నన దీనన సంతసిల్లుదున్. 2435

చ. కపివరు లున్నచోట్లఁ గల§కాలము నెందు ఫలించి వన్యపా
దపములుఁ గందమూలములుఁ § దద్దయు నొప్పఁగఁ బద్మవిస్ఫుర
ద్విపులసరోవరంబులు న§దీనదముల్ దనరారునట్లుగాఁ
గృప [3]దలఁకొత్త నిమ్ము నవ§గీతమహోదయ విస్ఫురద్దయా. 2436

వ. అనవుడు. 2437

తే. ఇనకులోత్తముపలుకులు § విని సురేంద్రుఁ, డంతరంగంబులోపల § సంతసంబు
నిండి దైవాఱ నంబుద§నినద మొదవు, భంగి ని ట్లని రాఘవుఁ § బలికె నంత.

ఉ. ఘోరరణంబులోనఁ బడి § కూలినవానరు లెల్ల తూగని
ప్రారతిఁ బొంది నెమ్మదిఁ బ్ర§దంపడి మేల్కనుభంగిఁ [4]బ్రాక్తను
స్కారబలంబులం దనరి § ప్రాణములం దగ నొంది యుద్ధత
స్మేరత నెంతయున్ మిగిలి § చేవఁ దలిర్తురుగాక యెమ్మెయిన్. 2439

1. నీవ రాఘవ శరణంబ యెల్ల నాఁడు. 2. చేలుఁదనంబు- చెలుచఁదనంబు. 3. దిలకించి యిమ్మనపరీతమహోదయవిస్ఫురద్దయన్. 4. ప్రాప్తసంస్కారబలంబులం.

క. సురుచిరఫలభరితము లయి, తరువులు విలసిల్లఁగాఁ § దద్దయు నదులున్
సరసిజములఁ దనరుసరో,వరములుఁ గడు నొప్పు సకల§వానరుల కనన్. 2440

చ. చటులనిశాచరాయుధవి§శంకటఘాతకృతవ్రణంబు లు
త్కటగతిఁ గానరాక సము§దంచితవేదనపేరు లేక యొ
క్కట వడి నిద్రమేలుకను§క్రైవడి వానరకోటి లేచెఁ బ్ర
స్ఫుటముగఁ బ్రాణముల్ మగుడఁ § బొంది సమగ్రమహాబలోన్నతిన్. 2441

క. సురపతిపనుపున మంద్ర,స్ఫురదురుగర్జితము లులియు § భూరిఘనంబుల్
సరసత్వ మొనర గిరిచర,వరవాహినిమీఁద నమృత§వర్షము గురిసెన్. 2442

ఆ. ఔర్వవహ్నిఁ బోలు§నాఁకలి గలకుంభ,కర్ణుఁ డుగ్రభంగిఁ § గడఁగి మ్రింగ
నణఁగి జమునిపురికి § నరిగినవానరుల్, దక్క నితరు లెల్ల § దక్కి రపుడు 2443

చ. కనకమయంబు లై మనము§కంటె జవంబున నొప్పి యిచ్చు వ
చ్చినకడ కేఁగ నోపినప్ర§సిద్ధవిమానము లెక్కి వేల్పు లె
ల్ల నలినగర్భునిం గొలిచి § లక్ష్మణపూర్వజు సన్నుతించుచుం
జనిరి నిజాలయంబులకు § సమ్మదవారిధి నోలలాడుచున్. 2444

వ. అంత. 2445

చ. అంచితభక్తిమై నినకు§లాధిపుఁ బల్కె విభీషణుండు నా
సంచితపుణ్య మెట్టిదొకొ § సంతస మారఁగఁ గోర్కె లెల్ల సి
ద్ధించె భవత్ప్రసాదమున § దేవర నన్ గరుణించి లంక కే
తెంచిన నేఁ గృతార్థుఁడ సు§ధీజననందిత లోకవందితా. 2446

వ. అనవుడు రఘువీరుం డి ట్లనియె. 2447

క. తరణిసుతుఁడు మొద లగువా,నరులకు సత్కారవిధు లొన§ర్పుము వీరల్
పరమసుఖోచితు లతిబహు,చిరతరసంగ్రామఖేద§శీలను లరయన్. 2448

మ. భరతుం డక్కడ సాంద్రవల్కలజటా§భారంబుతో నుండ మా
కరయంగా మణిభూషణాంబరములం § దాసక్తి యొప్పారునే
పౌరి భోగింప మనంబు మైకొను నె యా§పుణ్యాత్మునిం జూడఁగా
నరుగం గౌతుక మాచు నున్నయది దై§త్యాధీశవంశాగ్రణీ. 2449

వ. అనిన నవ్విభీషణుం డట్ల కాక యని కమనీయంబు లగుకనకమణిభూషణంబులు మహనీయంబు లగునంబరంబులు నతిస్వచ్ఛంబు లైనయధికారులచేత మంగళతూర్యఘోషంబులు మొరయ రయంబునం దెప్పించి భయభక్తిసమన్వితుం డై నైసర్గికప్రణయంబు తేటపడ గంధాక్షతంబు లిచ్చి రామలక్ష్మణులకుఁ బరమసాధ్వి యైనసీతకుం గట్టనిచ్చి ముందట ముకుళితకరకమలుం డై యున్న నతనిం జూచి దశకంఠారి యి ట్లనియె. 2450

క. మా కింకఁ దడవుసేయక, సాకేతపురంబునకును § జనవలయును మా

రాకకు నెదుళ్లుసూచుచుఁ, బ్రాకటగతి నుండువారు । పౌరులు ప్రీతిన్. 2451

క. గిరులు వనంబులు నదులు ని,తరపురఖేటములు వేగ । దాఁటఁగవలె నీ
తెరువు కడుదవ్వు నేఁ డిట, వరవిభవా కదలిపోవ । వలయును మాకున్.

వ. అనవుడు విభీషణుండు రామున కిట్లను మీరు నేఁడ పూర్వప్రహారార్ధంబునన
యయోధ్యకు విజయంచేయునుపాయంబు గల దవధరింపుము. 2453

చ. విపులబలుండు దైత్యకుల । వీరుఁడు తొల్లి రణంబునన్ ధనా
ధిపుని నుదగ్రతన్ గెలిచి । తెచ్చినపుష్పక మున్న దిక్కడం
దపనరథాతివేగ మది । తార్క్ష్యుని మెచ్చదు కామగంబు నీ
విపు [1]డురురూఢి నెక్కి సుఖ । వృత్తి నయోధ్యకు నేఁగు మంచుఁ దాన్. 2454

క. అంత రఘూద్వహునమతి, సంతసమున దైత్యరాజు । చలదురుఘంటా
సంతతరవ ములియఁగఁ దదు,పాంతమున విమాన మనిచె । నవ్విభుఁ డలరన్.

సీ. కమనీయపద్మరాగ । ప్రభామండలి, బాలాతపస్ఫూర్తి । బయలుపఱుప
లాలితహరినీల । జాలాంశుపటలంబు, గలయంగ దెసలఁ జీఁ । కట్లుగొలుప
రమణీయచంద్రకాంత । మణిప్రభావలి, నిండువెన్నెలవెల్లి । నిగ్గు లుమియ
మరకతరత్నాంశు । మంజరీసంహతి, రవితురగవ్యక్తి । రచన చూప
వజ్రవైడూర్యమౌక్తికా । వలులరుచులు, వరుస దిగ్భిత్తితటముల । వన్నె వెట్ట
రజతసౌవర్ణవేదికా । వ్రజము శార,దాభ్రములమీఁదిమెఱుపుల । నలమికొనఁగ.

వ. మఱియు గగనమహోరగనిర్ముక్తనిర్మోక[2]పట్టచ్ఛేదలలితంబు లగుకేతనంబు
లును సుధాకరుకరంబులం గూడఁబెట్టి యమృతంబునం గసటువోఁ గడిగి విరచి
తంబు లైనయట్లు శోభిల్లుచు [3]పినద్ధంబు లైనచామరంబులును మయూరాధిష్ఠి
తంబు లగురోహణగిరిసానుతలంబులం బోలువిచిత్రాస్తరణంబులు గలవేదిక
లును దదీయరచనావిశేషవిస్మితు లయి కదలక చూచుచున్నయచ్చర లనం బో
లుచుమణిసాలభంజికలసొంపారురత్నస్తంభంబులును విద్యుత్సహస్రంబులు దె
చ్చి గట్టిపఱిచి తేటపడ రచించి రన నొప్పు మిగులుకనకకుట్టిమంబులును సుర
ధనుశ్శతంబులు గరఁగి నిర్మించినట్లు విలసిల్లువివిధమణిభిత్తులును గలిగి సమా
నద్ధఘంటాసహస్రగంభీరఘోషతిరస్కృతజీమూతగర్జితంబును నై విశ్వకర్మ దన
నేర్పు మెఱయఁ జేసినపుష్పకంబుఁ జూచి సంతసిల్లి రఘునాయకుండు సుగ్రీవా
దులం జూపి రావణావరజున కిట్లనియె. 2457

చ. తడయక వీరిలావున నుదారగతిన్ జలరాశి గట్టి పెం
పడరఁగ దాఁటి యుద్ధతి వి । జయచ్చరు లచ్చెరు వంద లంకపై
విడిసి నిశాటకోటి భుజ । వీర్యమునం దెగటార్చి రావణున్

---

1. విపుడు నిరూఢి... నేఁగు మీశ్వరా. 2. 'పటలతులితంబు లగుపక్షచ్ఛదకేతనంబులును'
అ. ప్ర. 3. నవంబు లైనచామరంబులును.

వడి నవలీలమైఁ దునిమి వైచితి [1]నేచితి ముజ్జగంబులన్. 2458

ఉ. కావున వీరలం దగినగారవ మొప్పఁగఁ బ్రేమతోడ సం
భావనసేయు మంచితశుభస్ఫుటభూషణరత్నహేమవా
సోవిలసత్పదార్థములసొంపు వహింపఁగఁ గట్టనిమ్ము శో
భావహభవ్యసంపదల నందఱఁ దృప్తులఁ జేయుమా యనన్. 2459

క. తదనంతరంబ దైత్యుఁడు, సదమలభూషాదిదానచతురాశయుఁ డై
ముదమారఁగ సుగ్రీవుఁడు, మొద లగువానరుల నెల్ల ముదితులఁ జేసెన్.

—రాముఁడు పుష్పకం బెక్కి యయోధ్యకుఁ బోవుట.—

ఉ. సీతయుఁ దాను దమ్ముఁడును జేరఁగవచ్చి ప్రసూనగంధము
ఖ్యాతులితార్చ లిచ్చి వినయంబున మ్రొక్కి ప్రదక్షిణించి యా
భూతలనాథశేఖరుఁడు పుష్పక మెక్కె శచీముఖాంతకో
పేతముగా సురేశ్వరుఁడు హేమనగేంద్రము నెక్కుచాడ్పునన్. 2461

ఆ. రాజరాజశైలరాజతనయలతోఁ, రాజఖండధరుఁడు రాజతాద్రిఁ
బొలుచుభంగి ననుజభూమిజోపేతుఁడై, పుష్పకంబుమీఁదఁ బొలిచె విభుఁడు.

వ. పర్యాప్తమనోరథసిద్ధి యైనయమ్మహావీరుండు సుగ్రీవుండు మొదలయినవానరు
లం గనుంగొని యిట్లనియె. 2463

క. దిక్కుల నెల్లఁ బొగడ్తకు, నెక్కినయక్కజపుఁగడిమి నేపారెడుమీ
రిక్కడ నుండియు మీమీ, యిక్కువలకుఁ జనుఁడు వానరేశ్వరులారా. 2464

ఆ. అన్నఁ బాసి నన్ను నాశ్రయించినవిభీ, షణుని లంకలోన [2]జయ మెసంగ
దనర రాజుఁ జేయఁ గనుట మీలావునఁ, గాదె నాకుఁ గలిగెఁ గడమపడక.

క. అనినఁ గృతాంజలు లై యా, వనచరయూథపులు రాఘవక్షితిపాలుం
గనుఁగొని కడునక్కఱ ని, ట్లనిరి కుతూహలకళానమంచితమతు లై. 2466

సీ. దేవరఁ గొల్చి యేతెంచి భూరమణికి, భూషణం బైనమీపురము సూచి
చెలువార మీయభిషేకంబు గనుఁగొని, భరతశత్రుఘ్నులఁ బరఁగఁ గాంచి
వినయంబుమై భవజ్జనయిత్రులకు మ్రొక్కి, సరయూజలంబులఁ జల్లులాడి
కన్నులపండువు గావించి మాజన్మ, కర్మముల్ సఫలంబు గా నొనర్చి
మఱి కృతార్థవృత్తి మరలెద మనవుడు, జానకీధవుండు సంతసిల్లి
వారి నాదరించి వల నైనసత్కృపఁ, జూచి మందహాసశోభి యగుచు. 2467

వ. తపనతనయపవనసుతవాలిసూనులును జాంబవత్సుషేణగంధమాదనాదు లగు
వానరభల్లూకయూథపులును విభీషణప్రభృతిదానవులును రా సమ్మతించినం దద
నుజ్ఞాతు లై కౌబేరం బగుయానం బెక్కి రంత సమ్మహోత్సుచిత్తం బెటింగి యుద్ది
వ్యవిమానంబు ధరణిపతితసముత్పతత్సురలోకదృశ్యంబుగా దివికి నెగసి విస్తృత

1. గాచితి ముజ్జగంబులన్. 2. సంగతంబు దనర.

పక్షమరాళయూథసమూఢంబై సానులీలాచలశారదనీరదంబై సమేరునగంబు
గతిం దేజరిల్లుచు వలయీభూతనిజప్రభాపటలశోభితంబై యపూర్వగతి గల
భానుమండలంబుం బోలె నొప్పు నద్దివ్యవిమానంబునందుఁ గుబేరుండునుం బోలె
నొప్పారునారాజపరమేశ్వరుండు వైదేహిం గనుంగొని యిట్లనియె. 2468

—రాముఁడు పుష్పకాధిరూఢుండై పూర్వవృత్తాంతములు సీతకుఁ జెప్పుచుం బోవుట.—

చ. చెలువుగ విశ్వకర్మ విరచించెఁ ద్రికూటముమీఁద లంక ను
జ్జ్వలతరసౌధరత్నగృహజాలములుం దనరారుకోటలున్
విలసితగోపురంబులు నవీనవనంబులు నిద్ధసంపద
ల్గలిగి మనోవినోదవిమలస్థితి నున్నది సీత చూచితే. 2469

మ. అని మేదోరుధిరాస్థిమాంససముదాయాపూరితంబై ఘన
స్వనబేతాళపిశాచభూతనివహవ్యాప్తంబు నిష్క్రాంతజీ
వననక్తంచరవానరేంద్రకరటివ్రాతాదికీర్ణంబునై
జనితత్రాసమహారణంబు గమలాక్షీ చూచితే ముందటన్. 2470

చ. త్రిదశులఁ జీరికింగొనక తేజమునం దగ మించి సంతతా
భ్యుదయము నొంది బాహుపరిఘోద్ధతి శంకరుశైల మెత్తి న
మ్మది భువనాధిపత్యమున మానితుఁడైన దశాననుండు నా
కదనమునందుఁ గూలె నిటఁ గంజదళాయతచారులోచనా. 2471

ఉ. వానరవీరసంహతుల వావిరి మ్రింగుచు నుగ్రవిక్రమా
నూనబలాతిభూతి విభవోన్నతిఁ బేర్చి యెదిర్చి యుద్ధత
ధ్వానజితాంతమేఘుఁ డగుదానవవీరుఁడు కుంభకర్ణుఁడుం
దా నిట మత్ప్రయుక్తసముదగ్రశరంబులఁ గూలె జానకీ. 2472

క. ఇక్కడఁ దగ నీలునితో, నక్కజముగఁ దాఁకి యాప్రహస్తుఁడు దనుజుల్
స్రుక్కఁగ విబుధులు నిక్కఁగ, గ్రక్కున జముప్రోలి కరిగె రణసంస్థితుఁడై.

క. విద్యున్మాలిపయోదము, విద్యున్మాలాస్త్రవితతివిభవము పెడఁగా
నుద్యత్సుషేణపవన, ప్రోద్యద్గతి రూపుమాసి పొలిసె మృగాక్షీ. 2474

ఉ. ఏచినసాహసం బొదవ నెంతయు నుద్ధతి నింద్రజిత్తు మా
యాచతురత్వ మేర్పడ నిరంకుశవిక్రముఁడై సమస్తదృ
గ్గోచరవృత్తి లేక మము ఘోరగతిం బటునాగపాశసం
కోచితబద్ధగాత్రబలకుంఠితశీలురఁ జేసె నిక్కడన్. 2475

ఆ. అతిబలోగ్రమైనయతికాయసింహంబు, గడఁగి కపినికాయకరులఁ జంపఁ
జండసత్త్వమైనసౌమిత్రిశరభంబు, దునిమె నిచటఁ బేర్చి తోయజాక్షి.

క. వికటాకారము గల్గిన, వికటభుజంగంబు దర్పవిస్ఫురితబాహా
ప్రకటాంగదతార్క్ష్యునిచే, నికటస్థలిఁ గూలె నిచట నీరజవదనా. 2477

ఉ. దిక్కరిదంతఖండనరతివ్యపనీతసమగ్రశౌర్యులై
ధిక్కరణాదికృత్యకరదీకృతదిక్పతిచిత్తశల్యులై
తక్కవ గానిబాహుబలదర్పము దూలిన వీతసత్త్వులై
చిక్కి మహేంద్రజిత్తు సమసెం బటులక్ష్మణబాణసంహతిన్. 2478

వ. రోషారుణాహిమకరాక్షుం డగుమకరాక్షుండును ఘనప్రభాజితాగ్నికేతుం డగు నగ్నికేతుండును సంగ్రామాకంపనుం డగునకంపనుండును మృత్యుసహోదరుండపోలె మహోదరుండును కులిశమహాపార్శ్వుం డగుమహాపార్శ్వుండును మహీదేవాంతకుం డగుదేవాంతకుండును గిన్నరాంతకుం డగునరాంతకుండును నిసర్గప్రకాశజితాగ్నివర్ణుం డగునగ్నివర్ణుండును దపఃప్రసాదితవిరూపాక్షుం డగు విరూపాక్షుండును బొలిసినచోట్లివి యవి యని చెప్పుచు. 2479

చ. కడఁగినవేడ్క నభ్రనదిఁ గౌఁగిటఁ జేర్పఁగఁ బూనుకై వడిన్
విడువక మింటితో నొఱయువీచిభుజంబుల నొప్పి సంతసం
బడరెడుభంగి మ్రోయుచు నుదంచితఫేనము నవ్వుగాఁగ నొ
ప్పెడు నదె సాగరుండు గడుఁ బెంపునఁ బేర్చుప్రియుండుఁ బోలుచున్. 2480

ఉ. సేతువుఁ జూచితే యబల సింధువుమీఁద మదీయసఖ్యశో
హేతువు సర్వజంతుసముదీర్ణమహాదురితవ్యపక్రియా
కేతువు విశ్వకర్మసుతకీశపరాక్రమకేళివిస్ఫుర
త్కేతువు మోదితత్రిదశకిన్నరగోపతిరాజకేతువున్. 2481

ఆ. సేతుబంధ మనఁగఁ జెలువారుతీరంబు, పుణ్యతమము లోకపూజితంబు
పరమపావనంబు పాతకహరణంబు, మత్కృతంబు చూడుమా మృగాక్షి.

క. [1]ఈదివ్యక్షేత్రమున మ,హాదేవునిసత్ప్రసాద మందితి మును నే
నీదారి నరుగుతఱి నో, వైదేహీ కంటె భక్తవత్సలునిఁ బ్రభున్. 2483

చ. లలితగతిన్ మరుత్సుతుఁడు లంకకు వచ్చుచు నుండునత్తఱిన్
జలనిధి గ్రక్కునన్ వెడలి సమ్మదలీల సపర్యసేసి యి
మ్ముల విలసిల్లునన్మణిసమూహహిరణ్యాలసత్తటీసము
జ్జ్వలము హిరణ్యనాభ మనుశైలముఁ జూచితె లోలలోచనా. 2484

సీ. ఇది యివ్విభీషణుఁ డే తెంచి మముఁ బొడ,గన్నచో టుత్ఫుల్లకమలనయన
కోరి యంబుధి వేఁడఁ గుశశయనుండనై, యుంటి నిక్కడ సువర్ణోజ్జ్వలాంగి
బ్రహ్మాస్త్ర మంబుధిపైఁ బ్రయోగించితి, నిచ్చోట నిల్చి నే నిందువదన
వాలి నొక్కమ్మున వసుధపైఁ గూలంగ, నేసితి నిక్కడ నిగురుఁబోఁడి
విపుల మగుచున్ననీతోడివిరహమునను, వారిదవ్రజపరిముక్తవారిలేశ
ములకుఁ దల్లడమందుచు నలసియలసి, వనిత నేనుంటి నీమాల్యవంతమందు.

1 ఇది వ్రాఁతప్రతులం దఱచుగాఁ గనుపట్టదు.

క. పుల్లానేకానోకహ, వేల్లత్సముదగ్రగహన§వీథీవిలస
ద్భిల్లీవృత యై యున్నది, యల్లదె కిష్కింధ చూడు § మనవుడుఁ బ్రీతిన్. 2486

చ. అనఘచరిత్ర తారమొద § లైనకపీంద్రసరోరుహాక్షు లా
వనచరకోటికామినులు § వావిరి నందఱు నేఁగుదేరఁగా
మనమున సంతసం బొదవ § [1]మానితసంస్థితిమై నయోధ్యకుం
జనఁ గడువేడు కయ్యెడుఁ బ్ర§సన్నమతిం బిలిపింపు వారలన్. 2487

చ. అన విని రాముఁ డిట్లనియె § నర్కతనూభవ నీవుఁ గీశులుం
జని లలనాసమేతు లయి § సమ్మద మొప్పఁగ రండు విభ్రమం
బొనరఁగ నాత్మ వేడ్కపడు§చున్నది భూమితనూజ నాదునె
మ్మనమును నట్ల యున్నయది § మానుగ వారలఁ దోడితె మ్మొగిన్. 2488

వ. అనిన సుగ్రీవుండును గపిసనాథుండై కిష్కింధకుం జని వానరులనెల్ల నిజదార సమేతుల రయి రయంబునం జనుదెండని నియోగించి తా నంతఃపురంబు సొచ్చి తారావల్లభముఖి యగుతారం గాంచి కోసలేంద్రునాజ్ఞయు భూనందనకోర్కియు నెఱింగించిన నామృగాక్షి సంజాతకుతూహల యై సపత్నీవర్గంబునుం దాను నలంకృత యై సకలవానరవధూసమేతంబుగా నున్న నన్నిజసుందరిం దోడ్కొని వచ్చి రాఘవులకుం బ్రణమిల్లె నాకాంతలుం బ్రణత లై జానకియనుమతంబున విమానం బెక్కిన నది యతిరయంబున నరుగ రాఘవుండు ఋశ్యమూకశైలంబు సేరం జని వైదేహిం గాంచి యి ట్లనియె. 2489

ఉ. లోకముదావహం బతివి§లోలమదోద్ధతవర్తివానరా
నీకము రత్నరాజిరమ§ణీయతటీరుహచిత్రపాదప
శ్రీకముఁ జారుతుంగబహు§శృంగశిరోధిగతస్ఫురద్దిగా
లోకము మత్తకుంజరవి§లూనమధూకము ఋశ్యమూకమున్. 2490

ఉ. చూచితె యీగిరీంద్రముఁ బ్ర§సూనలతారతభృంగనాదసం
సూచితపుష్పచాపగుణ§శోభితమంజురవంబు నిందు శు
ద్ధాచలితాంతరంగుఁ డగు§నర్కతనూభవుతోడి మైత్రి సా
మోచితవృత్తిఁ జేసితిఁ బ§యోరుహపత్రవిశాలలోచనా. 2491

క. గాలివడి నొరయుచును ను,త్తాలము లై పెరిఁగి మిన్ను § దాఁకి పరఁగునా
తాలమ్ము లేడు నొక్కటఁ, గూలఁగ నేసితి శరమునఁ § గువలయనయనా. 2492

సీ. కరిణీసమన్విత§కాననసింధుర, భూరిదానోదక§పూరితంబు
శబరీపయోధర§చందనోత్థితవీచి, ధవళితరక్తాబ్జ§కువలయంబుఁ
దీరసంరూఢమ§హీరుహపుష్పసౌ, రభ్యవాసితవారి§రమ్యతరముఁ
దటతరులంబిల§తాడోలికారూఢ, ముదితనదత్పక్షి§ముఖరితంబుఁ

1. 'మానితసుస్థితిమై. అ. ప్ర.

దరళవిభ్రమవనదేవతావిహార, మమృతకరబింబనిర్గళదమృతమయము
పగిదిఁ దనరుచునున్న పంపాసరోవ,రంబుఁ జూచితె పరిపూర్ణరాజవదన.

శా. సీతోఁ బాసి యసహ్యదుఃఖ మొదవన్ నే నిక్కడన్ విస్ఫుర
చ్చేతోజాతశిలీముఖప్రతతులం జె ల్వేది మూర్ఛిల్లుచో
శీతోదంచితశీకరోల్లసితవీచీపద్మగంధంబుతో
వీతెంచెం బవనుండు మోహాలహరీవిస్పష్టతాపాది యై. 2494

చ. దల మగుచున్ భవద్విరహతాపము మిక్కుట మై తనర్చినం
దలిరులఁ బువ్వులం దగినతల్పము నా కొనరించి లక్ష్మణుం
డలయక తాపశాంతి బిసహారపరీతుఁడ నైన మెల్పునన్
లలితనవీనవారిజదళంబుల నల్లన వీచె నుగ్మలీ. 2495

మ. తరణిన్ మ్రింగి కృశానుఁ దేజమున నుద్యద్వృత్తి నోడించి సా
గరమున్ దాఁటి నిశాటులం దునిమి లంకాదాహి యై నీదువా
ర్త రతిన్ మా కెఱిఁగించి లక్ష్మణుని నుద్యజ్జీవుఁ గావించి సు
స్థిరతం గ్రాలెడువాయుజుండు మముఁ గాంచెన్ సీత యిచ్చోఁ దగన్. 2496

క. ఘనతరతపమునఁ గృశ మగు,తనువునఁ దనరారి సత్యధర్మస్థిత యై
మునివృత్తి నున్నశబరిం, గనుఁగొంటిమి యిచట విమలకమలదళాక్షీ. 2497

క. సూకరకరిమహిషంబులఁ, బ్రాకటముగఁ బట్టి మ్రింగి బహుసత్వములం
జేకొలఁది నమలునాభయ,దాకారుఁ గబంధు నిచట నడిచితి మబలా. 2498

మ. వడి నక్తంచరరాజు నిన్నుఁ గొనిపోవన్ వానిఁ బో నీక లా
వడరన్ వచ్చి జటాయు వుగ్రగతి నుద్యత్క్రోధుఁ డై పోరి పెం
పెడలం దద్గురుచంద్రహాసహతిచే నీల్గెన్ రణారంభ మే
ర్పడ నిచ్చోట విశీర్ణలూనవిగళత్పక్షాంగుఁ డై మైథిలీ. 2499

చ. చటులస్యందనదంతివాజిసముదంచద్భీమనక్తంచరో
ద్భటవృత్తిన్ ఖరదూషణత్రిశిరు లుద్యత్క్రోధు లై వచ్చి యు
త్కటమత్కార్ముకముక్తబాణములచేతన్ గ్రక్కునం గూలి రి
చ్చట నేపారఁగఁ జూడుమా యిది జనస్థానంబు లోలేక్షణా. 2500

ఆ. రాక్షసేంద్రుఁ డైనరావణుచెలియలి,ముక్కుసెవులు పట్టి మొదలు గదియ
లాఘవంబు మెఱయ లక్ష్మణుఁ డేపార, నిచటఁ ద్రెంచెఁ గాదె యిందువదన.

శా. మారీచుండు దశాస్యుకోర్కి యొదవన్ మాయామృగం బై నిజో
దారస్ఫారశరీరకాంతి వనమధ్యం బెల్ల నిండన్ ననుం
జేరన్ వచ్చి క్రమంబుతోడ నెలయించెన్ వాని నేనత్తఱిన్
ఘోరాస్త్రంబునఁ గూల నేసితి మహాక్షోభంబుగా నిక్కడన్. 2502

మ. మన మారం దగ నీవు పుత్రులగతిన్ మన్నించి కుంభోదకం

బునఁ దత్త్రిక్కయఁ బ్రేమనిర్భరగతిం । బొల్పొందఁగా నాఁడు పెం
చినచూతంబులనీడ బాలమృగముల్ । సేమంబుతో నుండ నిం
డినలచ్చిం దనరారుపంచవటిఁ గం । టే ధారుణీనందనా. 2503

క. మనకట్టినయుటజం బదె, ఘనమాయావేది పంక్తి । కంఠుఁడు వడిఁ దా
నిను నిచ్చటఁ గొనిపోయె, న్వినువీథిని దివిజు లడల । నీరజవదనా. 2504

వ. ఇదె చూచితే విమలచరితంబున సుతీక్ష్ణుం డగుసుతీక్ష్ణునాశ్రమం బిల్వలవాతాపిదవానలకాలమేఘంబును జులుకితపయోరాశియు [1]వామనీకృతవింధ్యాచలుండు నురరీకృతనహుషుండును నిజోదయప్రసాధితసకలజీవనుండును నగు నగస్త్యమహామునిపుణ్యాశ్రమం బదె హుతవహాహుతశరీరుం డగుశరభంగు తపోవనం బల్లదె పుత్రీకృతపురుషత్రయుండును దాదృగ్విధప్రభావమహితానసూయాపరిగ్రహుండును నగునత్రిమహామునీంద్రుపుణ్యాలయం బిది యిచ్చోట నీకు ననసూయ పుణ్యనిత్యసౌరభ్యం బగునంగరాగం బొసంగె నల్లదె కంటివే యారభమాణనవోటజంబులును విరచ్యమానవల్కలంబులును సంవర్ధ్యమానబాలపాదపంబులును బరిపూజ్యమానాతిథివర్గంబులును విప్రకీర్యమాణనీవారబలులును హూయమానవైశ్వానరంబులును సంతర్ప్యమాణపితృదేవతంబులును శుకశారికాపఠ్యమానేతిహాసంబులును మూలబధ్యమానవేదికానోకహంబులును హోమధూమవ్యాప్యమాననభోభాగంబులును నగుతత్పుణ్యతపోవనంబు లని చూపుచు. 2505

ఆ. జనపదాపనీత । జనఘనస్త్యానాస్థి, విస్రదుస్సహుండు । వీరతముఁడు
రాక్షసాధముఁడు వి । రాధుండు నాచేతఁ, బొలిసె నిందుఁ దాను । బువ్వఁబోఁడి.

క. వానరసంచయభల్లూ, కానీకవరాహసైరి । భాకులవివిధా
నూనతరుచిత్రకూటం, బై నెరసినచిత్రకూట । మదె కనుఁగొంటే. 2507

ఆ. దురితదూరుఁ డైన । భరతుండు ననుఁ దెంచి, రమణమై నివృత్త । రాజ్యకాంక్షుఁ
బరమభక్తి నన్నుఁ । బ్రార్థించి పాదుకల్, గొనుచు నరిగె నిచటఁ । గుటిలకేశి.

క. క్షోణీరమణికి నమరిన, వేణీ యనం దగినయమున । వీక్షించితివే
క్షీణీకృతాఘసలిల, శ్రేణీయుత జహ్నుకన్యఁ । జెలువుగఁ గంటే. 2509

క. హరులకుఁ బుట్టినగతి ది, క్కరులకు జనియించినట్టు । ఘనసత్త్వములం
బరఁగిననిషాదులం గడు, నెరసినగుహుఁ డున్నశృంగి । బేరము సుమ్మీ. 2510

క. మహనీయచరితశీలుఁడు, బహుమానమునన్ నిషాద । భటపరివృతుఁ డై
గుహుఁ డిక్కడ ననుఁ గాంచెను, బహుశస్త్రిఫలోపహార । బంధురకరుఁ డై.

క. పలుయూపంబుల నస్మ, త్కులనృపయాగములఁ జెప్పు । కూలంబులచేఁ
జెలువారుచు నతిపావన, జల యగుసరయూనదిం బ్ర । సన్నతఁ గంటే. 2512

1. ధారుణీకృతవింధ్యా.

చ. సురనదివీచులం దడియుశృంగములం దనరారుమేడలన్
సురతసుఖంబుచే నలసి పోలి ప్రియం బగుచల్లగాలిచేఁ
బరమముదంబునం జెలఁగుపౌరులచేఁ దగ నెల్లకాలముం
బరఁగునయోధ్య సూచితివె పంకజపత్రవిశాలలోచనా. 2513

వ. అని యీరాజధాని యస్మత్కులనృపక్రమపాలితమై యొప్పుచున్నది యిప్పురి
కిం బ్రణమిల్లు మని జానకి నియోగించినం బ్లవంగనక్తంచరులు చూచి యచ్చె
రువడుచు. 2514

సీ. దిగ్గజోపమమదద్విపదాననిర్ఝర,దుర్దినాయితభూమిదోహలంబు
హరితురంగోపమహరిఖురక్షతహేమ,కుట్టిమోత్థితరేణుగూహితంబు
జితమనోజవహయోగ్గితమణిస్యందన,విస్తారితాదిత్యవిపులరథము
నన్యోన్యవిభవాపహాసిమహాయోధ,శరభపంచాననసంకులంబు
సురవధూపమసుందరీశోభితంబు, గనకమందిరధృతమేరుగౌరవంబు
నిప్పురోత్తమ మెంతయునొప్పు ననుచుఁ, జూచి సంతసమందిరి సాధ్వు లలర.

ఎ. అంత. 2516

—✿ శ్రీరాముఁడు భరద్వాజాశ్రమంబు చేరుట. ✿—

ఉ. రాజితపుష్పితక్షితిజరాజిసమన్వితమైనయాభర
ద్వాజమునీంద్రునాశ్రమము దవ్వులఁ గాంచి రఘూద్వహుండు తే
జోజితభానుయాన మయి సొంపెసలారెడుపుష్పకంబు వి
భ్రాజితలీల నిల్పె ననుభావపదస్థితి నంబరంబునన్. 2517

ఉ. ఆవిభుఁ డంత నీలజలదాకృతి నల్లన డిగ్గి శాంతస
త్త్వావృతమైనయమ్మునివరాశ్రమ మెంతయు మెచ్చి చూచుచుం
బావనహోమగంధయుతభూసురధూమము గ్రోలి సోలుచుం
బావకకల్పతేజుఁ డగుభవ్యమునీంద్రునిఁ గాంచె వేడుకన్. 2518

క. వినయాదరసంభ్రమములఁ, జనుదెంచి మహామునీంద్రుచరణంబులకున్
జనలోకవిభుఁడు మ్రొక్కెను, ఘనభక్తిని నిలిచి ఫాలఘటితాంజలియై. 2519

క. అమ్మునివలన విభుండు ప్రి,యమ్మున దీవనలు వడసి హర్షోత్కర్షో
త్కమ్మయినచిత్త మలర ర,యమ్మున ని ట్లనియె సవినయాదరమతియై. 2520

క. పదునాలుగేఁడ్లు నిండెం, దుదిఁ బంచదశమ్ము నిదియె తోఁతెంచె దయా
స్పద నీసందర్శనమున, సదమలగతి నాకు సంతసము సమకూరెన్. 2521

మ. తమలో వైరము దక్కి యెంతయుఁ బ్రమోదం బంది యుష్మత్సమీ
పమునం గ్రుమ్మరి సత్క్రియాప్రహితదర్భగ్రాససంవర్ధ్యమా
నము లై యున్నమృగవ్రజంబు లసమానవ్యాధముక్తాశుగా
దిమహాబాధలు లేక యున్నవె తపోధీనాశయప్రక్రియన్. 2522

చ. వరసుతనిర్విశేషపరి§వర్ధిత మై రుచిరామృతైకసా
దరఫలభార[1]పూర్ణ మయి § సంభృతపల్లవపుష్పయుక్త మై
పర పగునీడలం దనరు§పాదపబృందము తీవ్రమారుత
ద్విరదజనాద్యుపద్రవవి§ధిం జెడిపోవక యొప్పుచున్నదే. 2523

క. స్నానాదిక్రియలకుఁ దగి, మానుగఁ బితృతర్పణక్ర§మములకుఁ [2]దగ నిం
పూనినసలిలాశయము ల,నూనము లై సంతతంబు § నొప్పుచు నున్నే. 2524

చ. జపములు హోమకర్మములు § జన్నములున్ నియమంబులున్ మహా
తపములు నాగమాధ్యయన§తత్పరభావము లాశ్రమాగతా
దిపరిచితార్హణక్రియలు § దేటపడన్ భవదాశ్రమంబునన్
వ్యపగతవిఘ్నవృత్తిఁ దన§రారునె సంచితసత్తపోధనా. 2525

ఆ. అనిన సంతసిల్లి §యమ్మునీంద్రుఁడు రామ,ధరణిపతికి ననియె § దంతకాంతి
దెసలఁ బర్వ చంద్ర§దీధితిఁ దెగడంగ, నోలిఁ బులకితాంగ§శాలి యగుచు.

చ. జనవర నీప్రసాదమున § సర్వము భద్రము మాకు సంతతం
బును గతవిఘ్నదోషముగ § భూరితపోవిభవంబు గల్గెనీ
వనయము [3]శాసితుండ వయి § సాయుధహస్తుఁడ వై నఁ జాలదే
ఘనతరధర్మసచ్చరిత§గౌరవముల్ విలసిల్ల నెంతయున్. 2527

క. నీపాదుక లొగి ముందట, నేపారఁగ నిడి ప్రమాద§హీనాశయుఁ డౌ
భూపతి యగుభరతునిచే, గోపాయిత మబ్జజాండ§గోళం బెల్లన్. 2528

క. లలి నీ వడవికి నరిగిన, వెలయఁగ నీనడుమ నైన§వృత్తాంతంబుల్
దెలిసితి విమలజ్ఞానో,జ్జ్వలదీపముమహిమకలిమి § జలజదళాక్షా. 2529

క. వనవాసము దగ నిండిన, నినకుల నీ వెట్టకేని § నేతెంచితి మా
మన మలరఁగ నేఁ డిక్కడ, ఘనరాగముతోడ నుండఁ § గావలయుఁ జుమీ.

క. [4]రేపకడ యెల్లి యెమ్మెయి, మాపనుపున నరిగి భరతు § మానితచరితున్
రూపితతాపసజనవే, షోపేతుం జూడవలయు § నుర్వీనాథా. 2531

క. నరపాలలోకశేఖర, వర మిచ్చెద వేఁడు మనిన § వసుధాపతియుం
గర మనురాగంబునఁ దన,కరములు ముకుళించి పలికె § గౌరవ మెసఁగన్.

క. సాకేతపురముచుట్టును, నైకతరుల్ యోజనత్ర§యాయామము లై
ప్రాకటఫలమధునిష్యం,దాకల్పము లై తనర్ప § నానతి యీవే. 2533

ఆ. అనిన నట్ల కాక § యని ముని పల్కిన, మధురమధురసార్ద్ర§మంజుమంజ
[5]రీఫలాదివల్ల§రీరమ్యదృశ్యంబు, లై నగంబు లెల్ల § నతిశయిల్లె. 2534

---

1. పూర్ణసముదంచితపల్లవపుష్ప. 2. గతి యై పూనిన. 3. శాసకునకు శాసితుం డని యీకవి ప్రయోగము. 4. 'రేపకడసెల్లి సెమ్మెయి' అ. ప్ర. 5. రీఫలతరువల్లరీ... లై వనంబు లెల్ల నతిశయిల్లె.

— రాముఁడు హనుమంతుని భరతునొద్దకుఁ బంపుట. —

వ. తదనంతరంబ జానకీజాని పవనతనయు నవలోకించి చేరం బిలిచి నీవు శృంగిబేర
పురంబున కరిగి నాకుఁ బ్రియసఖుం డగుగుహునికి మదాగమనంబు సెప్పి
తన్ముఖవిదితపథుండ వై నందిగ్రామంబున కేఁగి భరతుం గాంచి తదీయేంగితమనో
భావచేష్టితవచనంబు లెల్ల నెఱింగి మద్వృత్తాంతంబు నివేదించి రమ్ము పొమ్మనిన
నతండు కామరూపి గావున మానుషరూపధరుం డై కదలి శృంగిబేరపురంబు
నకు వచ్చి యందు. 2535

సీ. ఘనతరవ్యాయామకర్కశాకారుని, దిగ్దంతికరమహాదీర్ఘహస్తు
శైలతటాభవిశాలతరోరస్కు, మహితసమున్నతమాంసలాంసు
ననవరతకృతచాపాభ్యాసనిష్ణాతు, విఖ్యాతతనుభావవృత్తమధ్యుఁ
గనదురుజ్యాఘాతకఠినస్ఫుటాంగుళిఁ, జటులారిభయదోగ్రసమరదక్షు
శీలశుద్ధసత్త్వు సేవాసమాగత, శబరసేవ్యమానుఁ జారుకీర్తి
కాంతుగుహుని నంతఁ గాంచె హనూమంతుఁ, డధికమోదనిర్భరాత్ముఁ డగుచు.

ఉ. అంతఁ బుళిందసైన్యపతు లందఱు నచ్చెరువంద నాహనూ
మంతుఁడు సేరవచ్చి యసమానకుతూహల మొప్పఁగా మహీ
కాంతుని రాక యాశబరకాంతుని కేర్పడఁ జెప్పి వానిచే
నెంతయుఁ బూజ నొంది యట యేఁగె నుదగ్రమనోజవంబునన్. 2537

వ. చని సరయువు దాఁటి నందిగ్రామంబు సొచ్చి. 2538

సీ. కపిలసమున్నద్ధవిపులజటాభాను, ధృతవల్కలాజినోర్జితశరీరు
భసితత్రిపుండ్రకభాసితోజ్జ్వలఫాలు, రుద్రాక్షమాలికాభద్రమూర్తి
నసమాగ్రసంభవవ్యసనకృశీకృతు, శీలితతరుఫలమూలనిరతు
హితమంత్రిగణపురోహితయోగిమునిజన,పరివృతు నరవేషధరగిరీశు
నగ్రవిన్యస్తతత్పాదుకార్చనాఢ్యు, భువనరక్షణదక్షిణబుద్ధిమహితుఁ
బరమపావనచారిత్రు భరతుఁ గాంచి, మ్రొక్కి పావని నిలుచుండె ముదముతోడ.

వ. భరతుం డతనిం గనుంగొని పూర్వపరిచయంబు లేకుండియు నాత్మీయబుద్ధిం జేసి
సస్నేహంబుగ ని ట్లనియె. 2540

ఉ. ఎక్కడనుండి వచ్చితిట యెవ్వరివాఁడ వి టెందుఁ బోయె దీ
విక్కడి కేఁగుదేరఁ గత మెయ్యది తావకనామ మెద్ది ని
న్నిక్కము చూచుచుండ మది నెయ్యము పుట్టుచునున్న దెంతయుం
గ్రక్కున నీసమాగమనకారణ మంతయు నాకుఁ జెప్పుమా. 2541

చ. అనవుడు ఫాలభాగఘటితాంజలి యై కపియూథనాథుఁ డి
ట్లను రఘునాథుబంటఁ బవనాత్మజుఁడన్ హనుమంతుఁడన్ జగ
ద్ఘనుఁ డగుభూమిభర్త నను గారవ మొప్పఁగఁ బంప నర్థితో

నినుఁ బొడగాన వచ్చితి న§నిందితవర్తన వైరికర్తనా. 2542

క. సీతాలక్ష్మణయుతుఁడై, భూతలపతి దుర్గగహన§భూముల భువన
ఖ్యాతిగఁ జతుర్దశాబ్దము, లాతతగతిఁ బుచ్చి వచ్చె § ననఘచరిత్రా. 2543

ఉ. ఆతతపుణ్యశీలుఁ డన§పాయసమంచితసత్యపాలన
స్ఫీతుఁడు శీలవృద్ధజన§సేవకుఁ డాభరతుండు భక్తివి
ఖ్యాతి మదీయపాదుకల§యందుఁ గృతక్షితిభారుఁ డైనవాఁ
డాతనిసేమ మారసి ర§యంబున రమ్మని పంప వచ్చితిన్. 2544

మ. అనినన్ సంతస మంది కర్ణపుటపే§యం బైనవాక్యామృతం
బున సౌహిత్యము నొంది యశ్రులహరీ§పూర్ణాక్షుఁ డై కంపితాం
గనతుం డై పులకించి కోర్కు లొదవం § గా నుబ్బి యాలింగనం
బొనరించెన్ భరతుండు వాయుసుతుఁ జి§త్తోద్యత్ప్రమోదంబుగాన్. 2545

వ. అంత నతనికి భరతుండు గోసహస్రంబును గ్రామశతంబు నుత్తమతురంగసహస్రంబును మత్తదంతావళసహస్రంబును మణిమయభూషణంబులును రమణీయలావణ్య లగురమణులను ధనకోట్లునుం బసదనంబు లొసంగి యిట్లనియె. 2546

సీ. తండ్రిపంపున ధరా§తలరాజ్య మది మాని, తాపసవేషంబు § దాల్చి యడవి
కరిగి చతుర్దశ§హాయనంబులు నెట్టు, జరపె దినంబులు § జరపినట్టు
లెచ్చోట నేక్రియ § నిచ్చమై వర్తించె, నాదట నెయ్యది § యాచరించె
నిప్పుడు భూమీశుఁ § డెక్కడ నున్నవాఁ, డంతయు నెఱిఁగింపు § మమలచరిత
నమ్మనయ్యెడ నీమాట § నరవరేణ్యుఁ, డరుగుదెంచుట నిక్కమే § యనినఁ జారు
మందహసితంబుతోఁ బవ§మానసుతుఁడు, భరతు నేర్పడ వినుమని § పలికె నంత.

—హనుమంతుఁడు భరతునితో రామువనవాసాదివృత్తాంతంబు చెప్పుట.—

చ. అనయము భూవిభుండు ముద§మారఁగఁ బట్టముఁ గట్టఁ బూని మీ
జననివరంబులం గరుణ § సాలక రాము నరణ్యభూమికిం
జను మనినన్ జటాజినవి§శంకటవల్కలముల్ ధరించి యా
జనకసుతాసుమిత్రభవ§సంయుతుఁ డై వెస నేఁగి కానకున్. 2548

సీ. అట పాదచారి యై § యారాఘవుఁడు చిత్ర,కూటంబు సేరినఁ § గోసలాధి
పతి సంస్థితుం డైన § భరత నీ వప్పుడు, రప్పింపఁబడి మహీ§రాజ్య మొల్ల
నని రాముఁ బ్రార్థింప § జనపతి రాకున్నఁ, దత్పాదుకలు దాల్చి § ధరణి యేలు
తలఁ పేమియును లేక § తాపసవేషంబు, గైకొంటి విచ్చోటఁ § బ్రాకటముగ
నీప్రసంగ మీవు § నెఱుఁగుదు వటమీఁద, వెలఁది లక్ష్మణుండు § వెనుక నరుగ
దానవోగ్ర మైన§దండకాటవిని వి,రాధుఁ జంపెఁ గడఁక § రామవిభుఁడు. 2549

వ. అంత సాయంతనసమయంబున శరభంగునాశ్రమంబు సేరి తపోధనుల నూఱడించి జనస్థానంబునకుం జని విచ్ఛిన్నశూర్పణఖాకర్ణనాసుం డై ఖరదూషణత్రిశిరః

ప్రముఖచతుర్దశసహస్రరాక్షసులం జంపె నంత శూర్పణఖానివేదితస్వజనవృత్తాంతుం డై పౌలస్త్యుండు మాయాదక్షుం డైనమారీచుం దోడ్తేర నద్దానవుండు మృగరూపంబు ధరించి రామాశ్రమంబునకుఁ జనుదెంచి. 2550

సీ. అంతంతఁబొడసూపు । నడఁగుఁ జేరువ నేఁగుఁ, బొదలీఁగు నిలుచును । బెదరుఁ గలఁగుఁ
గదలుఁ గ్రమ్మఱివచ్చు । నెదురుగా నేతెంచు, మగిడి యుప్పరవీది । కెగయు దెసలు
సూచును దరువులు । సొచ్చి లేఁదలిరులు, చవిచూచు దర్భలు । చప్పరించు
మృగయూథములఁ గని । [1]మెగయుచు నల్లన, గొమ్ముల నంగంబు । గోఁకికొనుచు
నున్న నట్లు మృగంబు న । య్యువిద చూచి, దీనిఁ దెమ్మన్న నజ్జగ । తీవిభుండు
చటులశరచాపహస్తుఁ డై । చనియె నట్ల, యతనితమ్ముఁడు లక్ష్మణుఁ । డరిగె నంత.

క. మునివేషంబున జానకిఁ, గొనిపోవఁగఁ బంక్తిముఖుఁడు । ఘోరాకృతి యై
చనుదెంచి యజ్జటాయువు, దనుజపతిం దాఁకి కూలెఁ । దద్ఘనహేతిన్. 2552

తే. ఆజటాయువు నిర్జించి । యసురవిభుఁడు, సింధునాథుని లంఘించి । సీతఁ గొనుచు
లంకలోపల వనభూమి । శంక లేక, యునిచె నెమ్మదిఁ దత్సతి । నుత్సుకతను.

వ. అంత దాశరథులు సీతను వెదకుచువచ్చి దశాననహేతిహతపక్షీంద్రప్రకటితజానకీవృత్తాంతులయి గోదావరీతటంబునఁ గ్రుమ్మరుచుం గబంధువధియించి తన్నియోగంబున శబరిం గాంచి పంపాతీరంబున నన్నుం గని సంభావించి ఋశ్యమూకాద్రియందు సుగ్రీవునితో బద్ధసఖ్యులయి వాలిం బొలియించి తత్పదంబునఁ సుగ్రీవు నునిచి యంగదు యౌవరాజ్యంబున కభిషిక్తుం జేసి రంత భానుసూనుండును సీత వెదకం గపులఁ బనుప నేనును సంపాతివచనంబున నుల్లంఘితసాగరుండ నయి లంకయందు సీత నీక్షించి రామదత్తం బైనయభిజ్ఞానం బిచ్చి యప్పురంబు దహించి హతరాక్షసుండ నయి మగిడి రామునకుఁ దద్వృత్తాంతంబు సెప్పినం గపిసేనాసమేతుం డై సముద్రతీరంబున విడిసిన. 2554

సీ. అంత రావణు దిగ । నాడి విభీషణుఁ, డర్కకులాధీశు । నాశ్రయించె
వానరోపేతుఁ డై । వారాశి బంధించి, వీరుఁడు లంకపై । విడిసి కుంభ
కర్ణాదిదైత్యులఁ । గడతేర్చి రావణుఁ దెగటార్చి జగములఁ । దేజ మెసఁగ
దైత్యరాజానుజుఁ । దత్పురాధిపుఁ జేసి, సరసిజగర్భాది । సురులచేతఁ
దగినవరములు గొని యట । దశరథేశుఁ, గాంచి ప్రణమిల్లి యగ్నిము । ఖంబునందు
శుద్ధయగు సీతఁ గయికొని । శుభవిమాన, మెక్కి రాక్షసవానరో । పేతుఁ డగుచు.

తే. వచ్చి రఘుపుంగవుఁడు భర । ద్వాజుపావ, నాశ్రమంబున నున్నవాఁ । డనఘచరిత
యఖిలపౌరుల కానంద । మతిశయిల్ల, నెల్లి నిక్కువ మిక్కడి । కేఁగుదెంచు.

క. అనవుడు నాతనిపలుకులు, విని మిక్కిలి సంతసిల్లి । వేడుక శత్రు
ఘ్నునిఁ గాంచి పలికె నుగ్గత, ఘనతరసమ్మోదబాష్ప । కణములు దొరఁగన్.

1. యగలించు నల్లన.

చ. తడయక నీ వయోధ్యకు ము‡దంబున నేఁగి మహోత్సవంబు పెం
పడరఁగఁ జాటఁ బంపుము ప్రి‡యంబున సౌధములందు వీథులం
బడగలుఁ దోరణావళులు ‡ భాతి దలిర్పఁగఁ గట్టఁ బంపు మీ
యెడ నెడలేక భద్రము ల‡నేకములున్ విలసిల్లునట్లుగాన్. 2558

ఆ. అమల మయినరాఘ‡వాస్థానగృహమున, సింధుబంధనాది‡చిత్రకథలు
వ్రాయఁ బంపు దేవ ‡ వసుమతీసురమంది,రము లలంకరింప ‡ రమణఁ బంపు.

క. రాముఁడు దశముఖుఁ బోరిగొని, శ్రీమహితుం డెల్లి వచ్చు ‡ సిద్ధ మనుచుఁ ద
ద్భూమీశుల నిట ర మ్మని, వే మనుజులఁ బంపుమా ప‡విత్రచరిత్రా. 2560

వ. అనిన శత్రుఘ్నుండు సని జననీవర్గంబునకు రాఘవాగమనంబు చెప్పి యధికారి పురుషుల రప్పించి సాకేతపురనందిగ్రామమధ్యపథంబు సవరం జేసి కస్తూరికాఘన సారమిళితచందనరసంబున నపనీతరజంబు గావించి [1]శోభితార్థంబుగాఁ గ్రొవ్విరులు నెఱపి పొడయెండయుఁ బొలయనీక కేతనంబులు గట్టించి తత్ప్రదేశంబు లలంకరింపం బంపుం డని నియోగించినయనంతరంబ. 2561

సీ. ఘనసారచందన‡కలితజలంబుల, లలి మణివేదిక ‡ లలుకువారుఁ
దారాగణోదార‡తారమౌక్తికములఁ, బెంపార ముగ్గులు ‡ పెట్టువారు
మణిమరీచులు నభో‡మణిదీధితులఁ గప్ప, నెలమిఁ గేతనతతు ‡ లెత్తువారు
సుకుమారపిప్పల‡చూతపల్లవములఁ, గడఁగి తోరణములు ‡ గట్టువారు
సౌధవాతాయనంబుల ‡ సరస వెడల, మంచిధూపంబు లెలమి న‡మర్చువారుఁ
జారుమంగళధీరఘో‡షము లువెలయ, మించితూర్యములొగినివా‡యించువారు.

వ. అంత ననంతసేనాసహితసేనాపతిదండనాథులును నానాపురాణేతిహాసకుశలులగు పౌరాణికులును జతురామ్నాయచతురు లగుమహీసురులును ఘృష్టి జయంత విజయ సిద్ధార్థ ధర్మపాలాశోకమంత్రిపాలసుమంత్రప్రముఖు లగుమహామాత్యులును మారజిక వాంశిక వైణిక వైణవిక గాయక నర్తకాదు లగుకుశీలవులును లావణ్యసాగరసముద్ధృతలక్ష్మీప్రతియాతనంబు లగుశరీరంబుల నొప్పువారవిలాసినులును వందిమాగధులును హస్తిపకసారథిపదాతివరసహస్రంబులును బంధుమిత్రధాత్రీపాలబాలవృద్ధులును జనుదేర శిబికాందోళికాకర్ణిరథగజవరాశ్వోష్ట్రాదియానారూఢు లయినవారలచేతం బరివేష్టితుం డయి కౌసల్యాకైకేయీసుమిత్రాసమేతంబుగా శత్రుఘ్నుండు పంచమహాశబ్దంబు లులియ వచ్చి భరతునకు మ్రొక్కి నిలిచియున్నఁ దవసరంబున. 2563

క. ధర గదలఁ గొండ లగలఁగ, వరరథహయగజపదాతి‡వర్గస్థితి భూ
వరులు గొలువంగఁ గదలెను, భరతుం డానందసార‡భరితాత్ముం డై. 2564

క. మానుషరూపంబునఁ బవ,మానతనూజుండు దనరి ‡ మంజులదంతా

1. శుభ్రద్వయసమంబుగాఁ గ్రొవ్విరులు.

మానరుచి నిగుడ నిట్లను, భానుకులప్రవరుఁ డైన భరతునితోడన్. 2565

శా. కంటే ముందట మింట నూర్జితగతిక్రాంతాఖిలాశాంత మై
ఘంటాఘర్ఘరికానినాద మొదవం గా సాంద్ర తేజంబు లే
వెంటం బాఱఁగఁ జారుహేమమణిదీప్త్యధిక మై వచ్చె ము
క్కంటిం బోలు నృపాలుపుష్పకము వేగక్షిప్తపక్షీశ మై. 2566

—✿ భరతుఁడు రాము నెదురుకొనుట. ✿—

క. వనవాసపరిక్లేశం,బున నెంతయు డస్సి వల్కభూషితతనుఁ డై
యనుజన్మసేవితుం డగు, జనకసుతాసహితు రామచంద్రునిఁ గంటే. 2567

వ. అని సుగ్రీవజాంబవత్సుషేణులను విభీషణాదులను జూపిన నతండు పరమానందంబునం బొంది యద్దివ్యవిమానంబు గనుంగొని నమస్కరించి ప్రాచీశైలోపరిభాగంబున నొప్పుపద్మబాంధవుమాడ్కి నిజప్రకాశదీప్తదిగ్వలయుం డై యున్న యారాఘవుం జేరి సాష్టాంగనమస్కృతి సేసి యగ్రజుచేత నాలింగితుం డై యతం డంకపీఠంబున నునిచి నఖాగ్రంబులఁ గపోలంబులు పుణికి యానందాశ్రుతిరోహితనయనుం డై విఘ్నీభూతతద్దర్శనుం డగుటయు మ్రొక్కి మ్రొక్కి పునః పునరాలింగితుం డై తదనంతరంబ. 2568

క. అకలంకుఁ డయినలక్ష్మణు,నకు ధరణీతనయకుం బ్రణామము సేసె
వికచాననుఁడై నామముఁ, బ్రకటించుచు భరతుఁ డంతఁ బ్రముదితుఁడగుచున్.

వ. విభీషణసుగ్రీవజాంబవదంగదాదుల నాలింగనంబు సేసి వార లటమున్న నరరూపధరు లై యుండుటం జేసి మనోహరాకారు లగువారలకుశలం బడిగి తదనంతరంబ విభీషణుం గనుంగొని. 2570

క. దనుజాధిప నీకతమున, మనుజాధిపుఁ డని [1]గతప్రమాదుం డై యే
పున మిగిలినదశకంఠునిఁ, దునుమాడె నుదగ్రశస్త్రదోర్వీర్యములన్. 2571

తే. అనియె వేడుక శత్రుఘ్నుఁ డరుగుదెంచి, దశముఖాచలవజ్రపాదముల కెరఁగి
పంబి లక్ష్మణునకుఁ బ్రణామంబు సేసి, ముదమునొందుచు సీతకు మ్రొక్కె నెలమి.

క. పతినిధనంబునఁ గృశ యై, హతపాదపవల్లికరణి నాత్మజశోకా
వృత యగుకౌసల్యకు భూ,పతి సాఁగి నమస్కరించె భక్తిభరమునన్. 2573

క. చన్నుల మొగిఁ బాలొలుకఁగఁ, గన్నులబాష్పములు దొరఁగఁగాఁ దల్లినమా
సన్నుఁ డగుకొడుకుఁ గౌఁగిటఁ, జెన్నగునెయ్యమునఁ జేర్చి చెలఁగెం బ్రీతిన్.

ఆ. తనరఁ గేకయేంద్రతనయకుఁ బ్రణమిల్లి, యట సుమిత్ర కెరఁగి యవనివిభుఁడు
ననుపమానతత్తదాలింగనాదిసం,భావనలఁ దనర్చె భానుకులుఁడు. 2575

ఉ. అత్తఱి సీత యత్తలకు నందఱకుం దగ మ్రొక్కి యున్న వా
రత్తరళాక్షి నెత్తి ప్రియ మారఁగఁ గౌఁగిటఁ జేర్చి సాధ్వి నీ

---

1. గతప్రమాదుం డై.

యుత్తమసచ్చరిత్రమున యుద్ధమునన్ రఘువల్లభుండు దాఁ
దత్తదుదగ్రదానవులదర్ప మడంచె విపద్విదూరుఁడై. 2576

వ. అంత. 2577

క. సోదరవనితాయుతుఁడై, మోదంబున నవ్వసిష్ఠమునిపతివిలస
త్పాదముల కెరఁగి గురువిన,యాదరములతోడ మానవాధిపుఁ డెలమిన్.

ఆ. తలఁచినపుడ నీవు తడయక రమ్మని, పూజచేసి ధనదుపుష్పకంబు
నృపతి వీడుకొల్పె నెఱి నుత్తరమునకు, నరిగి యాఱుబేరు నాశ్రయించె.

చ. దురితవిదూరుఁడై నభరతుండు కృతాంజలియై వసుంధరే
శ్వరుఁ డగురాముతో ననియె సప్రణయాదరభక్తినమ్రుఁడై
తిరముగ నేఁటిదాఁక భవదీయపదంబులయందు ధారుణీ
భర మిడి నీదురాజ్యము విభావమునం బరికించితిం దగన్. 2580

క. దేవరయానతి తప్పక, యీవరపాదుకలు గొలిచి యిల్లూ రనుసం
భావనతో నిలఁ గాచితి, నేవెంటం దప్పు లేక యినసమతేజా. 2581

చ. అని తనయిష్టదైవతము లై తనరారుచు నున్నపాదుకల్
గొని చనుదెంచి భక్తి నొడఁగూడఁగ మంగళతూర్యనాదముల్
ఘనముగ మ్రోయుచుండ దశకంధరవైరిపదంబులందుఁ బెం
పునఁ బ్రమదంబుతోఁ దొడిగి భూనుతపుణ్యచరిత్రుఁ డిట్లనున్. 2582

క. గిరిగజఫణిరాజులచే, ధరియింపఁగఁ దగినధరణిభారమ్ము దగం
గరికలభము రాజిలమును, ధరియింపఁగ నెట్టు లోపు దానవభేదీ. 2583

క. అవిరళ మయి భువనంబులఁ, గవియునభేద్యోద్ధతాంధకారము నెఱుపన్
రవి దక్కఁగ ఖద్యోతము, వివరింప సమర్థ మగునె విశ్రుతచరితా. 2584

సీ. దివసకృత్యము లెల్ల దివసాంతమున నీదు,పాదుకలకు విన్నపంబు సేసి
కాని నిద్రింప మహీనాథ [1]యిల్లూరు,సొమ్మును నేమఱుఁ జొప్ప లేద
యవధరింపుము ధాన్యభవనముల్ కోశగృ,హమ్ములుఁ గరిరథహయపదాతి
వర్గముల్ నీప్రభావంబున దశగుణి,తంబు లై యున్నవి ధర్మవృత్తిఁ
దప్పి శాసింపఁ బ్రజల నుదారవృత్తి, నున్నవారలు బాధల నొంద రెలమిఁ
బ్రాకటేప్సితసంసిద్ధి నాకుఁ గలిగె, ననఘవృత్తి కృతార్థుఁడ నయితి నేఁడు.

ఉ. కావున నీవ ధారుణికిఁ గర్తవు భర్తవు [2]శాసితుండవుం
గావఁగఁ బ్రోవ దక్షుఁడ వఖండితశాసనవైభవాదినం
భావనతోడ నీభువనభారము నెల్ల వహించి సర్వమో
దావహ మైనరాజ్యముఁ బ్రియంబునఁ జేకొను మిద్ధపౌరుషా. 2586

---

1. యిల్లూరసొమ్మని యేమఱుఁ జొప్ప లేక. 2. 'శాసితుం' డనియే శాసకపర్యాయముగా ఈకవిప్రయోగము.

సీ. నేఁడు నాకోర్కులు నివ్వటిల్లఁగ నయో,ధ్యకుఁ బోవవలయును ధరణినాథ
యీనారచీరలు నీజటాభారంబు, విడిచి యీతాపసవేష ముడిగి
మహనీయరాజార్హమంగళాలంకార,ములు దాల్చి సాంద్రప్రమోద మెసఁగ
మాన్యబాంధవమిత్రమంత్రివర్గంబుల, చిత్తాభిలాషముల్ చెలువు మిగులఁ
గరము గన్నులపండువుగా సమస్త,జనులువిప్రులుమునులు నుత్సాహమొంద
నెఱయ నావిన్నపమ్మును నీవు ప్రీతి, నవధరించుట యొప్పగు నవనినాథ.
వ. అనవుడు [1]భక్తిప్రణయపూర్వకంబు లగుభరతుపలుకులకు సంతసిల్లి యంగీకరిం
చిన శత్రుఘ్నుపనుపునం బ్రసాధకులు వచ్చి భరతపూర్వకంబుగా రామలక్ష్మ
ణులజటాభారంబు లల్లన వెరవుతోడ విడిచి యతిసురభితైలాభ్యంజనం బాచ
రించిన నిర్వర్తితోద్వర్తను లయి మంగళాభిషేకం బవధరించి సహవర్తిసుగ్రీ
వాదివానరేంద్రవిభీషణాదినక్తంచరాభిషేకు లై తదనంతరంబ. 2588
తే. శేషనిర్మోకనిర్మలస్ఫీతపట్ట,వస్త్రములు దాల్చి హరినీలవర్ణుఁ డైన
రామచంద్రుండు విమలశారదపయోద,పరివృతాసితశైలంబుభాతిఁ దనరె.
క. నును వెన్నెలఁ దడఁబఱిచెడు,ననులేపన మమర నలఁది యాతతశోభా
జనితాలంకృతి నెంతయుఁ, దనరినతొడవులు ధరించె ధరణీపతియున్. 2590
క. భరతుఁడు నాసౌమిత్రియుఁ, దరణిజుఁడును దైత్యవిభుఁడుఁ దక్కినవారుం
వరభూషణాంబరాదుల, నురుతరశోభావిభూతి నొప్పిరి మిగులన్. 2591
తే. దశరథేశ్వరుతరుణులు ధరణిసుతకు, నిబిడనిర్భరహార్దంబు నివ్వటిల్లఁ
జెలువు దళుకొత్తఁ జేయూరఁ జేసి రెలమిఁ, గారవంబునఁ దగునలంకారవిధులు.
శా. సుగ్రీవాదికపీంద్రకాంత లెలమిన్ శోభావహాకల్పసా
మగ్రీభాస్వరమూర్తు లౌచు నపరిమ్లానోత్సవశ్రీకరో
దగ్రస్మేరముఖంబులం దనరి యుద్యచ్చంద్రరాజత్ప్రియా
మాగ్రస్ఫారరుచిం దలిర్చి రట దీవ్యద్రత్నహారోన్నతిన్. 2593
వ. అంత శత్రుఘ్నుపనుపున సుమంత్రుండు సజ్జంబుగా రథం బమర్చి తెచ్చిన. 2594
క. సురరాజు వరుణహస్తం, బరుదారఁగఁ బట్టి యెక్కననువున ధాత్రీ
వరుఁడు భరతుచే యూఁదుచు, సురుచిరగతి నరద మెక్కెఁ జూపఱు లలరన్.
క. తనకంటె మును వసిష్ఠుం, డనుపమశోభనముహూర్త మరయుటకై యె
క్కె ననూనరథము మంగళ,జననమహామంత్రపఠనచతురాననుఁ డై. 2596
క. విలసన్మణిరంజిత మై, జలజాహితచారుబింబసమ మై దుగ్ధా
బ్ధిలసత్ఫేనసదృశ మై, పలితం బగుతెల్లగొడుగు భరతుఁడు పట్టెన్. 2597
క. కమలాసనహంసద్వయ,విమలము లగుచామరములు వేడుకతోడన్
యము లొగి వీచిరి పుంజిత,హిమధామకరంబు లన మహీపతి కెలమిన్. 2598

1. భరతుభక్తిప్రణయంబులకు సంతసిల్లి.

తే. భూధరంబునఁ దనరారు భూతపతియుఁ, బోలె నత్తఱి రాజున్న పుంగవుండు
చారుహిమధామమండలసదృశ మైన, రథ మధిష్ఠించి వెనుకన రమణఁ గదలె.

క. శత్రుంజయనామక మగు, గోత్రాచలసదృశ మైన కుంజరపతి నా
మిత్రసుతుఁ డెక్కి కదలెను, సుత్రాముఁడపోలె విభవశోభితుఁ డగుచున్.

క. అందలము లెక్కి వానర,సుందరులు ప్రియంబుతోడ వసుమతీసుత నా
నందమునఁ గొల్చి చనిరి పు,రందరుసతిఁ గొల్చువిబుధరమణులుపోలెన్.

చ. అడవులలోనఁ గొండలఁ బ్రయాణము నాక సుఖైకలీలమై
నిడుమలఁ బొంది ధైర్యమున నెంతయు వంతల కోర్చి నేఁడు మా
కొడుకులు పుణ్యశీల యగుకోడలు నిమ్ముయి వచ్చి రంచుఁ జొ
ప్పడర మహీశుభార్యలు ప్రియంబున నేగిరి హృష్టచిత్తలై. 2602

క. కర్ణాంతాయతనేత్ర సు,వర్ణసువర్ణోజ్జ్వలాంగి వరమణిభూషో
దీర్ణ యగుజనకనందన, కర్ణిరథ మెక్కి కదలెఁ గౌతుక మెసఁగన్. 2603

—రామునియయోధ్యాపురప్రవేశము.—

వ. అంతఁ బౌరులు యథోచితవాహనంబు లెక్కి పరివేష్టింప నానాభృత్యులుం బరిచారకులు నంతంతం జనుదేర విజయాదిమంత్రివర్గంబు సుగ్రీవాదివానరపరాక్రమంబులు దనవలన వినుచుం జనుదేరఁ బురోహితవిప్రవర్గంబులు ముందటం జన నుభయపార్శ్వంబుల గజారూఢులై వాలితనయపవనతనయు లరుదేర రథాధిష్ఠితుం డగువిభీషణుండు చరమభాగంబున నడవ నెడనెడ ననేకాశీర్వాదంబులు సేయువిప్రజనులవాక్యంబులు నిగుడ సేతుబంధనాదిప్రసంగంబులు సంకీర్తించు వందిమాగధాదులస్తుతివచనంబులు బెరయ భేరీభాంకారంబులుఁ బటహపటుఘోషంబులుఁ గాహళబహుళరవంబులును దిక్కుహరస్పర్ధిఢక్కానిక్వణంబులును మృదంగమంగళరవంబులును శంఖవిరావంబులును డోలికాధ్వానంబులును గాంస్యమయతూర్యనిస్వనంబులు వివిధనాళీభేదారావంబులును మత్తసింధురబృంహితంబులును జటులఖురపుటదళితధరాతలతురగహేషితంబులును బ్రసర్పిస్యందననేమిధ్వనులును బ్రహృష్టసుభటోద్భటకలకలంబులును సందర్శనాగతపురజనకోలాహలంబులును నొక్కటయి బోరుకలఁగ రఘునాథునిరథాగ్రభాగంబున వృద్ధపురంధ్రీవర్గంబు ముఖవిన్యస్తనవామ్రపల్లవాశ్వత్థకిసలయపూర్ణసువర్ణకలశహస్త లయి మంగళగానంబులు సేయుచు నడవ నంతంత దూర్వాక్షతకుసుమలాజలు మీఁదఁ జల్లుచుం బౌరకామిను లరుగఁ దారాగణసహితుం డైనచంద్రుండునుంబోలె విలసిల్లుచు రామచంద్రుండు నిజరాజధాని యగు నయోధ్యానగరంబుఁ బ్రవేశించె. 2604

ఆ. అంతఁ బౌరు లెల్ల నక్కడ నక్కడ, సంతసంబు నొంది జలజమిత్ర
కులపవిత్రుఁ డైనకోసలేశ్వరుఁ జూడ, నరుగుదెంచి యతిరయంబుతోడ. 2605

వ. తమలో నిట్లనిరి. 2606
సీ. ఆలిమాటలకు భూపాలుండు వీరల, బేలయై యడవికి § నేల పంపెఁ
దనయులతోఁ బాసి § తల్లు లేక్రమమున, నుల్లంబులను నోర్చి § యుండిరొక్కొ
యంటినఁ గందెడు§[1]నంగంబు గలసీత, యలయక వనముల § మెలఁగె నెట్లు
కొడుకునకై యిట్టి§ఘోరంబు సేసిన,యింతి యాకైకేయి § యేమి గనియె
విమలమంగళచరితులు § వీరు లేని,పురములోపల నిలువంగఁ § బోలు నెట్లు
మనకుఁ దొల్లింటిపుణ్యంబు§మహిమఁ జేసి, సొలవ కెప్పటి వీరలఁ § జూడఁగలిగె.
క. తనపిన్ననాఁడ తాటక, దునిమెం గౌశికుమఖంబు § దొలఁగక కాచెన్
మనసిజహరువిలు విఱిచెను, మునుకొని యాజామదగ్న్య§ముని భంజించెన్.
తే. తండ్రి పంపున నడవికిఁ§దపసియగుచుఁ, జని విరాధునిఁ దునుమాడి§దనుజసమితిఁ
గూల్చి సుగ్రీవుతోఁ దగఁ§గూర్మి చేసి, వాసవాత్మజు నతిశూరు§వాలిఁ దునిమి.
క. సింధుగభీరుఁడు వారిధి, బంధించి సమగ్రకీశ§బలసహితుం డై
సంధానుకూలముగ దశ,కంధరుఁ దెగటార్చి నితఁ డ§కంపితబలుఁ డై. 2610
క. జనకునిపనుపున నడవికిఁ, జనునప్పుడు నేఁడు మగిడి § జనతతు లలరం
జనుదెంచునపుడు నానన,వనజముకుచి యొక్కరూప § వర్ణింపంగన్. 2611
తరల. ఘనభుజాయుగశక్తిమైఁ ద్రిజగంబులన్ సురరాజుఁ గై
కొనక మాయల దుర్జయుం డయి § క్రూరసాహసచేష్టలం
దనరుశూరుని మేఘనాదుని § దర్పమంతయుఁ దూలఁగాఁ
దునిమి తేజము నొందులక్ష్మణుఁ § డోయజానన చూచితే. 2612
మత్తకోకిల. పాపచేష్టితుఁ బంక్తికంధరుఁ § బాసి యారఘురామునిన్
భూపతిన్ శరణంబు సొచ్చెఁ బ్ర§భూతసద్వినయంబునం
బ్రాపు గల్గి సమగ్రపుణ్యవి§భావ యొప్పగువాఁడు లం
కాపురీపతి యైనదైత్యుని§కాయవల్లభుఁ జూచితే. 2613
పృథ్వీవృత్తము. ఇతండు హరిసూనుసోదరుఁ డ§హీనసత్త్వోద్ధతుం
డతం డరయ వాలినందనుఁ డు§దారశీలుండు వాఁ
డతుల్యబలపౌరుషుం డురుభు§జార్జితారాతి యూ
ర్జితప్రకటకీర్తి కాంతుఁడు సు§షేణుఁ డబ్జాననా. 2614
క. వనరాశి దాఁటి జానకిఁ, గని లంకానగర మెల్లఁ § గాలిచె నీతం
డనిలోఁ గూలినలక్ష్మణు, మనిచెన్ సంజీవి దెచ్చి § మహితబలుం డై. 2615
క. ఇలపైఁ గలశైలంబుల, జలనిధి బంధించి విపుల§సారము పేర్మిన్
లలి లంకకు నడపించిన,నలుఁ డితఁడు విశ్వకర్మ§నందనుఁ డబలా. 2616
క. జగములఁ గలవీరులలో, నెగడినవాఁ డితనిపేరు § నీలుఁడు ఘోరం

1. వందంబు గల.

బగురణములోఁ బ్రహస్తుం, దెగటార్చె ననూనమైన। తేజం బెసఁగన్. 2617

క. తారావల్లభసమరుచి, తారావల్లభుఁ డితండు । దానవసేనా
పారావారౌర్వానల,సారభుజుం డర్కజుండు । చంచలనయనా. 2618

చ. అని ముద మంది పౌరజను । లందఱునుం దమలోన నిట్లు పెం
పొనరఁగ వేడ్కఁ జెప్పుకొను।చుండఁగ రాఘవుఁ డింద్రగేహముం
డననమపూర్ణవైభవవి।డంబన మై తనరారుచుం గన
త్కనకమయాలయాతిసము।దంచితరాజగృహంబు సొచ్చినన్. 2619

క. పరమానందామృతరస, భరితాంతఃకరణు లగుచుఁ । బౌరు లమందా
దరు లై తమతమయిండ్లకు, నరిగిరి రవివంశవల్ల।భాశ్రితకరు లై. 2620

వ. అంత ననంతప్రసాదసుందరుం డగురఘునందనుండు భరతశత్రుఘ్నులం జూచి మణికనకరమణీయంబు లగుమందిరంబులు గలిగి యుపకంఠస్ఫీతపల్లవితకుసుమితఫలితతరువాటికాశోభితం బగుస్థలంబున సుగ్రీవునిం దత్సమం బగుప్రదేశంబున విభీషణుని విడియించి నలనీలాంగదహనుమత్సుషేణజాంబవదాదులకుం దగినవీడుఁబట్లు చూపి సముచితభక్ష్యంబులు యథోచితంబుగా సమకూర్చి రం డని పంచిన వార లట్ల చేయం దరణితనయాదులు మనోనురూపమజ్జనభోజనాదుల నపనీతప్రస్థానఖేదు లయి సుఖం బున్నంత భరతుండు మందస్మితచంద్రికాసముల్లసితవదనచంద్రుం డై సుగ్రీవున కి ట్లనియె. 2621

ఉ. స్వీకృతపుణ్యశీలుఁడు వ।శీకృతసర్వనిలింపనాథుఁ డూ
రీకృతధర్మమార్గుఁ డుర।రీకృతనీతివిశారదుండు దూ
రీకృతదుష్టచేష్టుఁ [1]డు స।రీకృతదానవవల్లభుండు మో
ఘీకృతవీరవైరి సుము।ఖీకృతధీరుఁడు రాఘవుం డిలన్. 2622

క. శరణాగతవత్సలునకుఁ గరుణామృతమానసునకు । ఘనతరతేజ
స్స్ఫురణాపరిణతమయునకుఁ, జరణానతరక్షకునకుఁ । జతురాత్మునకున్. 2623

క. క్షితినాథశిఖామణికిని, జితవైరికి భక్తలోక।చింతామణికిం
దతకాంతినిశామణికిని, బ్రతీతతేజోనుభావ।భరదినమణికిన్. 2624

క. రాజీవగళాక్షునకును, రాజితబహుధర్మనిరతి।రణదక్షునకున్
రాజితపృథువక్షునకును, రాజసదృక్షునకుఁ బతికి । రామున కెలమిన్. 2625

క. పట్టము కౌతూహలమునఁ, గట్టంగా వలయు నెల్లి । కమనీయగతిన్
నెట్టన సంభారంబులు, గట్టిగ నాయితము లయ్యెఁ । గమలాప్తసుతా. 2626

తే. ఘననదీశతతీర్థోద।కములు నబ్ధి, వారిపూరంబుఁ దెప్పింప । వలయుఁ గాన
వానరేంద్రులఁ బంపుము । వలనుగాఁగ, నుదయవేళకుఁ జనుదేర । నోజచేసి.

ఉ. అనినన్ సంతస మంది భానుతనయుం । డత్యాదరోల్లాసి యై

1. డుపరీకృతదానవ.

మన మారంగ మనోజవం బొదవ నక్రన్మానైకసత్త్వాద్యధీ
ను నుదగ్రుం డగుజాంబవంతుని సుషేణుల్ వేగదర్శిం గ్రమం
బున గంగాదికపుణ్యతీర్థసలిలంబుల్ దేరఁగాఁ బంపుచున్. 2628

వ. గవాక్షుం బూర్వసముద్రంబునకు ఋషభు దక్షిణాంబుధికి నలుం బశ్చిమపయోధికి హనుమంతు నుత్తరపారావారంబునకు నరుగ నియమించి వారలచేతికిం గనకకలశంబు లిచ్చి పంపిన వార లతిత్వరితగమనంబునం [1]దత్తీర్థనదీపరికలిత పుణ్యసలిలంబులుం జతురుదన్వదుదకంబులుం దేరం జనిన. 2629

—ప్రాతస్సాయంకాలములవర్ణనము.—

ఆ. మత్కులీనుఁ డైన మనువంశపతి యెల్లి, యతులరాజ్యపదము నందు నాకు
నింకఁ దడవుసేయ నేటికి ననుభంగి, నస్తశిఖరిఁ జేరె నర్కుఁ డంత. 2630

చ. ఉరుతరకుంకుమారుణపయోధర యై కరసక్తభాసురాం
బర యగుపాశహస్తుదెస భానుఁడు చేర దృఢానురాగసుం
దర యగుతూర్పు దాల్చె నుచితస్థితి లేనిదపోలె నన్యునిన్
మరగినయింతి కాంతులకు మానుగఁ బశ్చిమగన్యయే కదా. 2631

చ. రవివరబింబ మూర్ధ్వగతరశ్మిక మై పరిలంబమాన మై
వరుణహరిద్వధూటి తగ వారిధితోయము చేఁదు వేడుకం
గరపరిముక్త మైనకనకంపుఘటం బనఁ జక్రవాకికా
విరహకృశానుకూట మన వీక్షణదృశ్యత నొందె నంతయున్. 2632

చ. తరువులయందుఁ బల్లవపదస్థితి నద్రులయందు ధాతుబం
ధురగతి నంగనాజనపృథుస్తనమండలిఁ గుంకుమంబు నై
పరఁగుచు సాంధ్యశోణిమ విభాసుర మై జలనాథదిక్తట
[2]ద్విరదముకుంభసంభవనవీనగళద్రుధిరంబు నాఁ దగెన్. 2633

తే. విపులతర మైనకమలినీవిరహ మంది, పల్లవారుణభాసురపటల మమర
నంగజాగ్నికి [3]నోర్వనియట్లపోలె, వనజినీపతి వారాశి మునిఁగె నంత. 2634

చ. చెలు వగుభంగిఁ గించిదవశిష్టనిమీలనవారిజాస్య యై
జలజిని భానుమద్విరహసంభృతఖేదయపోలె విన్న నై
చలదురుసౌరభోచ్ఛ్వసితసంకుల యై ప్రవిశన్మధువ్రతా
[4]విలరవ ముప్పతిల్లఁగ నవీనదశాంతర మొందె నంతయున్. 2635

క. కవ వాసినకతమున జక్కవ లంతను విరహదాహకలితమనములం
బవలింటికూర్మి దలఁచుచుఁ, బొవులుచుఁ గాసారకూలభూముల నుండెన్.

చ. లలితగతిన్ గళంబులు మరలంచి తనూరుహజాలమధ్యమం

1. దత్తీర్థనదీపంచకశతపుణ్యసలిలంబులు. 2. ద్విరదదళకుంభసంభవనవీనగళద్రసరాజి నాఁ దగెన్. 3. నోర్వమినట్లుపోలె. 4. విలపము లుప్పతిల్లఁగ.

బుల నిడి యింపుతో దివసభుక్తమృణాళము లైనరాజహం
సలు వరటాసమేతముగ సంభృతనిద్రల నొప్పి నిమ్నగా
పులినపరార్ధ్యతల్పములఁ బొందునఁ బొందుగ నుండె నెల్లెడన్. 2637

ఆ. సురతనాటకంబు దొరఁకొన రాతిరి, కరపుటమునఁ జల్లువిరు లనంగ
నెఱసె నంబరమున నెఱిఁ దారకలు వియ, జ్జలధిఁ బెరుఁగు ఫేనసమితి యనఁగ.

చ. తన కరయంగఁ దండ్రి యగు తామరసప్రియుఁ డంతరించినన్
మనమున శోకవేగ మది మానుపఁజాలక ఖిన్నమూర్తి యై
వెనుకన వచ్చు నయ్యమున వీచులఁ బోలుతమంబు లెల్లచో
మునుకొని నిండఁ బర్వె నతిమోహతరస్థితిభాసమాన మై. 2639

శా. పాతాళంబుననుండి వచ్చెనొ నభోభాగంబునందుండి సం
ఘాతవ్యగ్రత నేఁగుదెంచెనొ దిక్చక్రంబునందుండి యు
ద్జాతం బై యరుదెంచెనొక్కొ యనఁగా సర్వంకషం బై తమో
జాతం బంతఁ బదార్థదర్శనవినాశస్థేమ మై పర్వినన్. 2640

చ. అమితలసత్ప్రకాశ మల రార నదృశ్యత నొంది పోవుఁ దే
జము దగ లేక యున్నరథసంబున నప్పుడ తోఁచు నింద్రజా
లము దగ నేర్చుచందమున లాఘవవృత్తి వహించుచున్నయా
తిమిరము రాకపోకలు మఱిం బరికింప నశక్య మేరికిన్. 2641

వ. అంత వివేకశూన్యం బగురాజుచిత్తంబునుంబోలె సమీకృతనీచానీచపదం బై కల్పావసానంబునుంబోలెఁ గ్రోడీకృతబ్రహ్మాండం బై కుకావ్యంబునుంబోలె ననభివ్యంజితపదార్థం బై వధూచేష్టితంబునుంబోలె ననిశ్చితతత్త్వం బై శబ్దావబోధరహితకృతవాక్యబంధంబునుంబోలె సాశంకీకృతపదవిన్యాసం బై సూచిభేద్యం బగునంధతమసంబు కవచితగజాజినం బగుహరశరీరంబుగతిఁ గజ్జలపటలంబు నిగిడింపంబడినయట్లు భువనంబుం బొదువునవసరంబున. 2642

చ. కలువలవిందు జక్కవలగాలము తమ్ములకెల్ల వైరి చు
క్కలచెలికాఁడు చోరతతికన్నులనొప్పి తమంబుగొంగ జా
రులపెనుఁగాలిసంకలియ [1]రుద్రునిపువ్వు సుధాహ్రదంబు వె
న్నెలయనుతీఁగదుంప రజనీకరుఁ డొప్పె సురేంద్రుదిక్కునన్. 2643

చ. కుముదిని నవ్వె నత్తఱిఁ జకోరము గ్రొవ్వెఁ గరావరుద్ధ మై
కమలిని స్రుక్కె వారినిధి క్రిక్కిన నిక్కె సమస్తచంద్రకాం
తములు కరంగె మన్మథుఁ డుదగ్రతఁ బొంగె వియోగిబృందమా
నములు దొలంగె దస్యులమనంబు కలంగెఁ గ్రమక్రమంబునన్. 2644

సీ. నెలకొన నమృతంబు నిండారఁ బోసిన, గొమరారురాజతకుంభ మనఁగ

1. 'రొక్కపుమేటి' అ. ప్ర.

చిరకాలసంభృతవిరహపాండుర మైన, వరయామినీవధూవదన మనఁగఁ
పాలసముద్రంబుఁ బాసి వచ్చినసుధా, గురుతరసారంపుఁగుప్ప యనఁగ
వలరాజు శృంగార మలవడ వీక్షింప, నమరింపఁ దగునిల్వుటద్ద మనఁగ
వెలయు రామునియభిషేకవిధికి ద్రిదశ, కాంత లెత్తినమౌక్తికకలశ మనఁగ
జీవలోకంబు మిక్కిలి చెలఁగిచూడ, మిగులఁజంద్రుండు నభమునఁ బొగడ నెగడె.

వ. అంత. 2646

చ. తిమిరముఁ బాపి యంబుజతతిన్ వికసింపఁగఁ జేసి చక్రవా
కములకుఁ బొం దొనర్చి పరికల్పితదిగ్వలయప్రకాశుఁ డై
కుముదిని నిద్రవుచ్చి పరికుంచితచంద్రమరీచిజాలుఁ డై
సముదితుఁ డయ్యె భాస్కరుఁడు సర్వజగజ్జనబోధకారి యై. 2647

ఆ. కపివరేణ్యు లంత గౌతమీనది దాఁటి, సలిలపూర్ణకనకకలశహస్తు
లై రయంబుతోడ నరుదేర భాస్కరా,త్మజుఁడు భరతుఁ బలికె మనము చెలఁగ.

ఉ. తీర్థజలంబు గొంచు నరుదెంచిరి వీరె కపీంద్రు లింక నీ
వర్థి మునీంద్రులం బురజనావళులన్ ధరణీసురేంద్రులం
బార్థివబృందముం బిలువఁ బంపు రఘూద్వహుమంగళాభిషే
కార్థము నిర్వహింపు జగదభ్యుదయం బొడఁగూడునట్లుగన్. 2649

మ. అని సుగ్రీవుఁడు పల్కినన్ భరతుఁ డుద్యన్మోద మొప్పం బురీ
జనులన్ విప్రుల రాజులన్ మునుల శశ్వత్ప్రీతి రప్పించినన్
ఘనగంభీరతదీయఘోషము చలత్కల్లోలమాలోల్లస
ద్వనధిధ్వానముపోలె నిండె నట దిగ్వ్యాప్తంబునన్ భూమియున్. 2650

వ. అట భరతుశాసనంబున వసిష్ఠుండును విజయుండును జాబాలియుఁ గశ్యపముని యును గాత్యాయనుండును గౌతముండును వామదేవుండును భరద్వాజుండును గణ్వుండును నగస్త్యుండును మొదలుగాఁ గలతాపసోత్తములు చనుదెంచి రంత రత్నస్తంభనిర్మితంబును విచిత్రవితానశోభితంబును బినద్ధలంబమానవివిధమణి మాలికాకీర్ణంబును రత్నకుడ్యభాసమానంబును జంద్రకాంతకుట్టిమంబును ననూనామ్రాశ్వత్థపల్లవతోరణభాసమానంబును [1]నగుచతుష్కంబునందు మధ్యవిన్యస్తభద్రపీఠంబున బహువిధతూర్యమంగళఘోషంబు లులియ వంది మాగధస్తుతులు బెరయఁ బౌరజనసమ్మోదాలాపంబులు నెఱయఁ బుణ్యాంగనాభద్రగీతంబులు చెలంగ విప్రజనాశీర్వాదంబులు నిగుడ ద్వారోపాంతవిన్యస్తపూర్ణకలశసనాథం బగుమణిమండపంబు ప్రవేశించి యందు సీతాసమేతుం డగురామభద్రు నునిచి యవాంకురదూర్వాంకురప్లక్షచూతాదిమంగళౌషధీసనాథంబు లగుకలశోదకంబుల ఋగ్యజుస్సామాథర్వణమంత్రంబుల నభిషేకంబు,

1. నగుచతుఃస్తంభమంటపమధ్యవిన్యస్తభద్రపీఠంబున.

చేయునంతఁ గన్యకామహామాత్యమూలభృత్యమాగధులు నైగములు నభిషే
కించునవసరంబున.

—✿ శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము. ✿—

ఆ. అమరలోకవిభుఁడు | యముఁడును వరుణుండు, యక్షనాయకుఁడును | హర్ష మొనఁగఁ
జెలఁగి రాఘవాభి | షేకంబు చూడంగ, వచ్చి రఖిలవిబుధ | వరులతోడ. 2652

ఆ. మంత్రసంయుతంబు | మంత్రనిబద్ధ మై, ఫాలమందు హేమ | పట్ట మమరఁ
జలజటాంశుకపిల | శశిఖండుఁ డగుభర్గు, పగిది నపుడు రామ | భద్రుఁ డొప్పె.

గీ. శతముఖుఁడు సౌరభాంగి, కృతనందనమధుపగణప | రిష్కారమహో
ర్జితకనకపద్మమాలిక, యతనికిఁ బుత్తెంచెఁ బ్రీతి | ననిలునిచేతన్. 2654

ఆ. మహితనిఖిలరత్న | మయ మగుహారంబు, నమరువేడ్కతోడ | నమరవిభుఁడు
నెలమిఁగూర్మిమిగుల | నిచ్చిపుత్తెంచిన, మఱియు ననిలుఁడొసఁగె | మనుజపతికి.

ఉ. అంచిత మైనకూర్మి నమ | రాధిపుఁ డల్లు సమీరుచేతఁ బు
త్తెంచినరత్నహారము ధృ | తిన్ ఘనశీలుఁడు రాఘవుండు పా
టించి ధరించి పొందు ఘటి | యించిన నుజ్జ్వలతారకాలిచే
మించినయభ్రమండలము | మీఱె మనోహరదివ్యమూర్తి యై. 2656

తే. కంఠలగ్నకనక | కమలమాలికచేతఁ, దనరెఁ జూడ నంత | ధరణివిభుఁడు
చక్రవాకమిథున | సంగతిచే నొప్పు, వరకళిందజాప్ర | వాహ మనఁగ. 2657

ఆ. మహితపద్మరాగ | మణికిరీటము దాల్చి, యుదయదర్కమండ | లోదయాద్రి
యనఁగఁ బొలిచెఁ ద్రిజగ | దభ్యుదయస్ఫూర్తి, మూర్తి వైభవప్ర | మోద మెసఁగ.

వ. అంత రాఘవుండు వసుమతీదేవోత్తములకు ముప్పదికోట్లసువర్ణంబులును లక్ష
గుఱ్ఱంబులును నన్నియ మదగజంబులును గోటిపరిగణితంబు లగుసవత్సధేను
గణంబులును దాసదాసీజనంబులును బహువిధసస్యసమగ్రంబు లగుమహాగ్ర
హారంబులును ననేకాభరణంబులును నొసంగె నమ్మహోత్సవంబున. 2659

క. ధర సస్యసమితిఁ బొలిచెను, దరువులు గుసుమఫలరాజిఁ | దనరారెఁ దగన్
విరులు సుగంధము లయ్యెను, బరువడి నెయ్యెడల నధిక | భద్రము లయ్యెన్.

క. వననిధిగంభీరుం డగు, జనపతికులశేఖరుండు | సమ్మదలీలం
గనకమయపుష్పమాలిక, నినతనయున కిచ్చె నాతఁ | డిచ్చం జెలఁగన్. 2661

సీ. కమనీయమణికన | త్కనకాంగదంబులు, ముదితచిత్తునకు నం | గదున కిచ్చె
నరఘమాలాకార | హారినీలమాలిక, ఘనతరాత్మునకు నీ | లునకు నిచ్చె
మరకతమాణిక్య | మహనీయదామంబు, మానుగా మారుతా | త్మజున కిచ్చె
బద్మరాగారుణ | ప్రాలంబ మేపార, ననఘాత్మునకు సుషే | ణునకు నిచ్చె
నంత వేడుక వీరు వా | రనక రామ, ధారుణీపతి కపులకు | వేలువేల
యమలభూషణచారుది | వ్యాంబరములు, గౌరవముమిగులంగఁ జి | త్తముగ నొలఁదినిచ్చె.

క. ధనదానుజుఁ డగుదైత్యుని, మనమున విస్మయము గదుర మన్ననతోడన్
మనుజపతి గట్ట నిచ్చెను, దనుజులఁ గరుణించి సముచితం బగుపూజన్. 2663
చ. అమృతకళాంశుతుల్య మగుహారము రాముఁడు సీత కిచ్చె నా
రమణి ధరింప నొల్లక కరంబులఁ దాల్చి నిజేశుఁ జూడ భూ
రమణుఁడు నింతి కన్నెఱిఁగి రాగముతో నగుఁ గాక యన్న న
క్కమలదళాక్షి వాయుజునికంఠమునం దగిలించె వేడుకన్. 2664
క. ఆముక్తాహారంబున, నామారుతసూతి శారదాంబుదనిచితం
బై మెఱయుమేరుగిరిగతి, భూమివిహారమున జనులు పొగడఁగ నెగడెన్.
క. మందరధీరుఁడు రాఘవుఁ, డంగదుఁ గరుణించి చూచి హర్షామృతని
ష్యంది యగుప్రియము పలుకుచు, మందస్మితవదన మమరమతి యి ట్లనియెన్.
చ. అనయము మీకతంబునఁ బ్రయాసము నొందక యొక్కమాత్రలో
వననిధిఁ గట్టి దాఁటి యనివార్యబలుం డగుపంక్తికంధరుం
దునిమితి నెల్లరాక్షసులఁ ద్రుంచితి మించితి నీజగంబునన్
నినిచితిఁ గీర్తి రాజ్యపదనిష్ఠితవృత్తిఁ దనర్చితిం దగన్. 2667
క. నెఱినీతియు ధర్మంబును, మఱవక నాతోడికూర్మి మానక మర్మం
బెఱుకపడ నీక మతి నే, మఱక సుఖం బుండి యప్రమాదుల రగుఁడీ. 2668
వ. అని హితోపదేశంబులు మఱియునుం జేసి మీమీదేశంబులకుఁ జనుం డని
యాలింగనప్రియాలాపమందస్మితకరుణాతరంగితకటాక్షవీక్షణాదుల సంభావించి
సుగ్రీవాంగదపవనసుతాదు లగుప్లవంగయూథపులను విభీషణాదిరాక్షసులను
జాంబవదాదు లగుభల్లూకనాయకులను వీడ్కొలిపిన వారలు కృతప్రణా
ము లై నిజనివాసంబులకుం జనిన. 2669
ఉ. విశ్రుతకీర్తి యైనరఘువీరుఁడు ధర్మనయానయాదులం
బ్రశ్రయధైర్యశౌర్యగుణభాసురుఁ డై నిరపాయవృత్తి వ
ర్ణాశ్రమపాలనంబులు ప్రయత్నముతో నొనరించుచున్ [1]సమో
పాశ్రయుఁ డై జగత్త్రయనియామకశాసన మొప్పఁ జేయుచున్. 2670
సీ. ధర్మార్థకామముల్ దమలోన నొండొంటిఁ, బెంపుసొంపార బాధింప నీక
పంచాంగమంత్రంబు పరిపాటి దప్పక, తగుమంత్రిపక్షపాతంబు గలిగి
[2]ప్రణిపాతముఖగుణప్రథితప్రయోగంబు, సేయుచుఁ దత్ఫలశ్రీఁ దనర్చి
శక్తిసిద్ధిత్రయసంప్రాప్తి భవ్యుఁ డై, విజితారిషడ్వర్గవిమలుఁ డగుచు
సంచితప్రవృద్ధి సప్తాంగముల మించి, చతురుపాయయుక్తి వితతి నొంది
యాతతవ్యసనములందు సంగతి లేక, యేలె ధరణి రాఘవేశ్వరుండు. 2671
మ. నిరతిశయమహాభావమున నీతియు ధర్మపదైకనిష్ఠయున్

1. సమాశ్రయుఁ డై. 2. పణబంధముఖగతప్రథిత.

హేయకర్మాన్యాయ।హింసాపరాభవ,కరణంబులును బాల।మరణములును
బ్రజ లెఱుంగకుండఁ। బ్రథమానశాసన,పాకశాసనుండు। లోకగురుఁడు
దండ్రిపోలె మిగుల।దయతోడఁ గాచుచుఁ, బరఁగ రామవిభుఁడు। ధరణి నేలె

క. సారాచారోదారుఁడు, వీరేంద్రుఁడు పదునొకొండు।వేలేండ్లు నిజా
జ్ఞారంభ మొదవ నిత్య,స్మేరయశస్స్ఫూర్తి నేలె। మేదిని యెల్లన్. 2680

క. ఈరామాయణసంహిత, సారమతిన్ వినిన వ్రాయఁ। జదివిన దురితా
పారజలరాశిఁ గడతురు, ధీరులు ధర్మార్థకామ।దీపితవృత్తిన్. 2681

ఆ. [1]ఎవ్వఁ డెద్దిగోరి। యిక్కథ విను వ్రాయు, నాతఁ డదియ పడయు। నర్థితోడ
ననఘుధర్మవైభ।వాయురారోగ్యముల్, గలుగు నొక్కమాత్రఁ। జెలఁగిచదువ.

చ. అమర వాల్మీకిభాస్కరమ।హాకవి చెప్పఁగ నున్నయుద్ధకాం
డముతరువాయి చెప్పెఁ బ్రక।టప్రతిభామణిఁ దప్పలార్యస
త్తమసుతుఁ డయ్యలార్యుఁడు గృ।తస్థితి నార్యులు మెచ్చునట్లుగా
హిమకరతారభాస్కరమ।హీవలయస్థిరలక్ష్మి చేకుఱన్. 2683

ఉ. ఆగమసత్యవేద్య దివి।జాధిపమానసహృద్య సంతత
శ్రీగరిమాభిరామ పరు।షీభవదాసురభీమ [2]నిస్సర
ద్రాగయుతీంద్రసాధ్య విన।తత్రిదశాఖిలసాధ్య సుస్థిరా
భోగమహానుభావ బహు।భూతిదనిర్మలభావభావనా. 2684

క. ప్రణమన్మరుదీశశిరో, మణిఘృణివిమలాంబుధౌత।మానితచరణా
గణనాతిగగుణశరణా, గణలోకకృతాధికరణ। కరుణాభరణా. 2685

మాలిని. కనకకుధరచాపా। కల్పకల్యాణరూపా
వనజనిలయవంద్యా। వారిజాతాభినంద్యా
జననవిలయదూరా। సర్వనిష్పన్నహారా
మనసిజహరనేత్రా। మంగళోద్యచ్చరిత్రా. 2686

గద్యము. ఇది శ్రీశాకల్యమల్లకవిరవిరాహు నృసింహవర జొప్పలార్యనందనోభయ
భాషాకవితావిశారద శారదాచరణకమల పరిచరణపరిలీఢమానసాయ్యలార్య
విరచితం బయిన శ్రీరామాయణమహాకావ్యంబునందు యుద్ధకాండశేషంబు సర్వము.

తెలుగు విజ్ఞాన సమితి గ్రంథాలయం

[illegible]సీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత
[illegible] శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

1. ఎవ్వఁ డెద్దిగోరి। యెక్కడ విను నాతఁ, డదియ పడయు సందియంబు లేదు
ననఘుధర్మవైభ।వాప్తులఁ గలుగును, జగతి నొక్కమాత్రఁ జదువఁగనిన. 2. నీరసద్రాగ